శ్రీః

శ్రీభాష్యమ్

(శ్రీభగవద్రామానుజవిరచితమ్)

శారీరకమీమాంసాభాష్యే ద్వితీయోధ్యాయః

రెండవ అధ్యాయము

శ్రీ అహోబిలమఠం ఆస్థానవిద్వాంసులు, శ్రీనృసింహప్రియసంపాదకులు
దేశికదర్శనచూడామణి, న్యాయశిరోమణి, పురిశై నడాదూర్
శ్రీభాష్యసింహాసనం, శ్రీభాష్యసారామృతవర్షి
శ్రీ.ఉ.వే.కృష్ణమాచార్యర్ స్వామి
రచించిన

సుఖబోధినీ

అనే తమిళవ్యాఖ్యానానికి
ఉ.వే.శ్రీమాన్ మహామహోపాధ్యాయ, ప్రవచనశిరోమణి
శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు
శ్రీభాష్యం శ్రీనివాసరామానుజదాసుడు
చేసిన తెలుగు అనువాదము

2016

విజ్ఞాపనము

శ్రీమతే రామానుజాయ నమః

జగత్సృష్టి, సంహారము, మొదలైనవాటిని చేసే పరమాత్మయొక్క స్వరూపాన్ని ప్రత్యక్షం, అనుమానం, మొదలైన ప్రమాణాలచేత తెలియబడటం సాధ్యం కాదు. అధ్యాత్మశాస్త్రమని చెప్పబడే శ్రుతి, స్మృత్యాదులవల్లనే దానిని తెలుసుకొనవచ్చును. వాటిలో వ్యాసభగవానుడు వ్రాసిన బ్రహ్మసూత్రములు పరమాత్మను తెలుపటానికి ప్రధానమైన శాస్త్రముగా భావించబడుతున్నది. దానికి ద్వైతము, అద్వైతము, విశిష్టాద్వైతము అనే సిద్ధాంతాలకు ప్రవర్తకులైన ఆచార్యులు వ్యాఖ్యానములు చేసియున్నారు. వాటిలో శ్రీరామానుజులు కటాక్షించిన శ్రీభాష్యం విశిష్టాద్వైత సిద్ధాంతానికి ప్రధానము. అంతేకాదు, పలువురు పరిశోధకులచేత most logical commentary అని కొనియాడబడిన వ్యాఖ్యానము.

శ్రీభాష్యము నాలుగు అధ్యాయములు గలది. మొదటి అధ్యాయము జగత్కారణమైన పరమాత్మ స్వరూపాన్నిగురించిన్నీ, రెండవ అధ్యాయంలో ఆ పరమాత్మని గురించి చెప్పబడేదే ప్రమాణసిద్ధమనిన్నీ, మూడవ అధ్యాయం ఆ పరమాత్మని పొందటానికి సాధకమైన భక్తియోగమునుగురించిన్నీ, నాలుగవ అధ్యాయము ఆ పరమాత్మను పొందినట్లైతే లభించే పురుషార్థమును గురించి చెప్పును. దీనినే ఆచార్యులు తమ శిష్యులకు కాలక్షేపాలలో ఉపదేశిస్తున్నారు.

శ్రీమదిత్యాది ఇంజిమేడు శ్రీమదళగియశింగర్‌వద్ద కాలక్షేపమైన శ్రీమాన్ పురిశై కృష్ణమాచార్య స్వామి తమ ఆచార్యుడు కటాక్షించిన విషయాలని చక్కగా గ్రహించి దానిని ఉపదేశిస్తూ వచ్చేరు. ఎంతోమంది శిష్యుల ప్రార్థనని మన్నించి నాలుగవ అధ్యాయం కాలక్షేపం చెప్పుతున్నపుడు దానిని గురించి చెప్పడమే తరువాయిగా శిష్యులు దానిని గ్రంథరూపంలో ప్రచురిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని ప్రార్థించగా, నాలుగవ అధ్యాయం మొదట సుఖబోధిని అనే పేరుగల వ్యాఖ్యానముతో ప్రచురించేరు. అది చాలా ఉపయోగకరం కావటంతో తరువాత మిగిలిన అధ్యాయాలని కూడా అలాగే గ్రంథరూపంలో ప్రచురించేరు.

శ్రీ ఉ.వే. పురిశై కృష్ణమాచార్యస్వామివారు మన సంప్రదాయానికి చెందిన ఆచార్యశ్రేష్ఠులలో ప్రసిద్ధమైన స్వామి. వారు న్యాయ, మీమాంస, వేదాంతాది శాస్త్రములను బాల్యంలోనే అధికరించి అందులో చాలా లోతైన జ్ఞానం గలవారు. వారు శ్రీ అహోబిలమఠంలో వేంచేసియున్న ఇంజిమేడు శ్రీమదళగియశింగర్‌వద్ద గ్రంథకాలక్షేపంచేసి, దానిలో మంచి జ్ఞానాన్ని సంపాదించేరు. కాలక్షేపం చేసిన తరువాత శ్రీమదళగియశింగర్ సాయించిన విశేషార్థాలను అన్నింటినీ వ్రాసియుంచి, విశ్రాంతసమయాలలో వాటిని చూచి చింతనచేసి మంచిపాండిత్యాన్ని పొందేరు.

వారివద్ద ఎంతోమంది శిష్యులు సంప్రదాయగ్రంథములను సేవించి ధన్యులైనవారు ఉన్నారు. శిష్యులప్రార్థనప్రకారం నడుచుకొన్న నాలుగవ అధ్యాయాన్ని మొదట ప్రకాశింపజేసేరు. మొదట శ్రీభాష్య సూత్రం, అవతారిక, శ్రీభాష్యంలో చెప్పబడియున్న పూర్వపక్షానికి వివరణము, ఆ తరువాత ఆ హేతువులకు

సమాధానం, సిద్ధాంతవిశేషార్థాలు ఇట్లా అన్నివిషయాలనూ తమిళంలో వ్రాసి ప్రచురించేరు.

ఆ ప్రచురణలకు మంచి ఆదరణ ఉన్నది. దాసునికి శ్రీమాన్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తి రఘునాథాచార్యస్వామివారు కటాక్షించిన ప్రథమాధ్యాయం, నాలుగవ అధ్యాయం, వారు ప్రసాదిస్తూన్నప్పుడు అదేసమయంలో వాటిని డి.టి.పి చేసి అచ్చుకావటానికి తయారుచేసిన అదృష్టం కలిగింది. వారు వ్యాఖ్యానం కటాక్షించటం అంటే అది కాలక్షేపానికి ఏమాత్రం తీసిపోకుండా ఉండినది. అటువంటి అదృష్టం దాసుడికి కలగటం దాసునికి మా ఆచార్యులైన శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యులవారి, మా కులదైవం శ్రీనివాస పెరుమాళ్ళ కటాక్షములే కారణం. శ్రీమాన్ పురిశై కృష్ణమాచార్యులవారి సుఖబోధిని అధ్యయనం చేస్తున్నప్పుడు వారి వివరణం శ్రీమాన్ రఘునాథాచార్యులవారి వివరణంవలెనే చాలా విశదంగా ఉండటం గమనించి, వారి వ్యాఖ్యానం తమిళంలో ఉండటంచేత తెలుగులో ఉంటే ఇంకా మరికొంతమందికి ఉపయోగిస్తుందనే భావనతో రెండవ మూడవ అధ్యాయములను మాత్రము తెనిగించటానికి దాసునికి భగవత్ప్రోత్సాహం కలిగింది. దానితో రెండవ అధ్యాయం పూర్తి చేయటానికి ఆరంభించేడు. ఈ సుఖబోధినీవ్యాఖ్యానాన్ని తెలుగులోకి అనువదించటానికి ప్రీతితో అంగీకరించి అనుమతిని ప్రసాదించిన శ్రీమాన్ జగన్నాథ-స్వామివారికి, ఇంకా సుఖబోధినీ ట్రస్టు అధికారులకు నా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను. మా ఆచార్యులైన శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యుల వారు, దాసునికి శ్రీభాష్యం విషయావగాహనకి కాలక్షేపం సాయిస్తే, తమ రచనలద్వారా దాసునికి శ్రీభాష్యంలో రుచిని పెంచి ఇంకా ఇంకా దానిమీద కృషిచేయించిన మహాపండితులు శ్రీమాన్ శ్రీ.న.చ.రఘునాథాచార్యులవారు. మా ఆచార్యులు, శ్రీమాన్ రఘునాథాచార్యస్వామివారు, మా కులదైవం శ్రీనివాస పెరుమాళ్ తప్పకుండా దాసుని అనుగ్రహించి, ఈ రెండవ అధ్యాయంకూడా పూర్తిచేయగలిగేటట్లు తగిన సాధనసంపత్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాడు.

ఈ ఆంధ్రీకరణంలో దొర్లిన దోషములు దాసుని అజ్ఞానంచేత వచ్చినవిగా భావించి విజ్ఞులు పండితులు క్షమించి వాటిని పరిగ్రహించుతారని ఆశిస్తున్నాను. విశేషములన్నీ కూడా శ్రీమాన్ మా ఆచార్యులు శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యులవారు, శ్రీ.న.చ. రఘునాథాచార్యులవారు, శ్రీమాన్ పురిశై కృష్ణమాచార్యులవారి కటాక్షములుగా పాఠకులు గ్రహించగలరని మనవి చేసుకుంటున్నాడు.

09-10-2013. శ్రీభాష్యం శ్రీనివాసరామానుజదాసుడు.

శ్రీమాన్ పురిశై కృష్ణమాచార్యులవారి తమిళంలోని ముందుమాటకు తెలుగులో అనువాదము

శ్రీః

శ్రీభాష్యమ్ – ద్వితీయాధ్యాయము.

శ్రియఃకాన్తాయ కల్యాణనిధయే నిధయేర్థినామ్।
శ్రీవేఙ్కటనివాసాయ శ్రీనివాసాయ మఙ్గళమ్॥

అఖిలభువనజన్మస్థేమభఙ్గాదిలీలే – వినతవివిధభూతవ్రాతరక్షైకదీక్షే।
శ్రుతిశిరసివిదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే – భవతు మమ పరస్మిన్ శేముషీభక్తిరూపా॥

విజ్ఞాపనము

శ్రీభాష్యమందు రెండవ అధ్యాయము అవిరోధాధ్యాయము. ఇందు స్మృతిపాదము, తర్కపాదము, వియత్పాదము, ప్రాణపాదము అని నాలుగుపాదములు చెప్పబడుచున్నవి. వీటిలో మొదటిపాదమందు కపిలాది స్మృతులను తీసికొని చేయబడిన విరోధపరిహారము చెయ్యబడుచున్నది. రెండవ పాదమందు స్వపక్షరక్షణకై పరపక్షప్రతిక్షేపమును చేయుచున్నారు. మూడవ పాదమందు తమపక్షమందు విప్రతిషేధాది దోషగంధమును లేదని స్పష్టముచేయుటకు బ్రహ్మకార్యతయా అభిమతచేతనాచేతనాత్మక ప్రపంచమునకు కార్యతాప్రకారము శోధనము చేయబడుచున్నది. నాలుగవపాదమందు జీవోపకరణములైన ఇంద్రియములకును ముఖ్యప్రాణమునకును ఉత్పత్తి మొదలగు ప్రకారమును శోధించుచున్నారు.

అనేకములైన శ్రీకోశములలో భగవద్రామానుజవిరచితమైన శ్రీభాష్యము, శ్రీ శారీరకమీమాంసా భాష్యము– శ్రీభాష్యము అనిన్నీ, బ్రహ్మసూత్రభాష్యము అనిన్నీ అచ్చువేయబడినవి. శ్రుతప్రకాశికాసహితశ్రీభాష్యము అని కొన్ని అచ్చువేయబడియున్నవి. దాసుడు దీనిని శ్రీభాష్యమ్ – శ్రీ శారీరకమీమాంసా భాష్యమందు రెండవ అధ్యాయము అని అచ్చువేయుచున్నాడు. శ్రీభగవద్రామానుజవిరచితశ్రీభాష్యమనియే అచ్చువేయవలెనని కొందరు అభిప్రాయమును వెలిబుచ్చిరి. దాసునియొక్క అభిప్రాయమును ఇక్కడ విజ్ఞాపనము చేయుచున్నాను. శ్రీవేదాంతదేశికులు తమ అధికరణసారావళిలో మొదటి శ్లోకమున "సత్యైకాలంబిభాష్యం యతిపతి కథితం" అని కటాక్షించియున్నారు. ఈ శ్లోకమునకు వ్యాఖ్యానమును వ్రాసిన శ్రీమాన్ అహోబిలమఠం జీయర్‌స్వామి "సత్యైకాలంబి – శంకరాదిభాష్యం హి బ్రహ్మైకమేవ సత్యభూతమ్। తద్వ్యతిరిక్తం తదీయకల్యాణగుణపర్యన్తం కృత్స్నమపి పూర్వోక్తమర్థజాతం అసత్యభూతం ఇత్యవలమ్బ్య ప్రవృత్తమ్। అతః తద్వ్యావృత్తమిత్యర్థః। భాష్యమ్ – నిర్విశేషిత

సూత్రత్వం బ్రహ్మసూత్రస్య లక్షణాపూర్త్యా సర్వసంమతమ్। తద్వత్ భాష్యలక్షణపూర్త్యా భగవద్రామానుజ భాష్యస్యైవ భాష్యశబ్దముఖ్యార్థత్వం ఇత్యాశయేన కేవలం భాష్యమ్ ఇత్యుక్తమ్। విశేషణాభావేపి కేవల భాష్యశబ్దేన నిర్దేశార్హమితి యావత్। యతిపతి కథితమిత్యాది తు నిరూపితస్వరూపవిశేషణమ్। అఖిలభువనేత్యారభ్య ప్రవృత్తం శ్రీభాష్యం ఇత్యర్థః।" అని సాయించటాన్నిబట్టి వ్రాయబడినది. అనగా – సూత్రము అనినచో సూత్రమునకు చెప్పబడిన లక్షణము పూర్ణముగా తగియుండుటచే బ్రహ్మసూత్రమునే చెప్పును. ఇతరసూత్రములను గౌతమసూత్రము, పాణినిసూత్రము, కాణాదసూత్రము అని, సూత్రములను రచించిన మహర్షుల పేర్లను చేర్చియే చెప్పుదురు. ఇచ్చట వ్యాససూత్రము అని చెప్పుట లేదు. బ్రహ్మసూత్రము అనియే అన్నిమతములవారును చెప్పుచున్నారు. బ్రహ్మసూత్రభాష్యమును ఇతరులు చెప్పునప్పుడు బ్రహ్మసూత్ర శంకరభాష్యము, బ్రహ్మసూత్ర మధ్వభాష్యమనియే చెప్పుచున్నారు. అట్లే అచ్చొత్తింపబడినవిగూడ. భాష్యలక్షణము పూర్ణముగా అమరి యుండుటచేత మన భాష్యమును శ్రీభాష్యమనియే చెప్పుదురు. శ్రీభాష్యము భగవద్రామానుజులచే కటాక్షింపబడినది అని తరువాత చెప్పుటచే నిరూపితస్వరూపవిశేషణమైనది. ఇతరభాష్యములవలె స్వరూపనిరూపక ధర్మమైనదికాదు అని శ్రీదేశికుల మనోభావమును శ్రీమదళకియ సింగర్ చక్కగా వివరించి కటాక్షించుట గమనీయము. ఈ శ్రీసూక్తులననుసరించియే శ్రీభాష్యము(శ్రీభగవద్రామానుజ విరచితము) అని అచ్చువేయు చున్నాను. ఇది శ్రీ శారీరక మీమాంసాభాష్యము గనుక, దానినికూడ తరువాత చూపబడినదని విజ్ఞాపనము చేయుచున్నాను.

విధిరహోబలవానితి మే మతిః అని ఒక కవి ఉవాచ. వేరొక కవి 'సోమరులు, మొదలుపెట్టిన కార్యమును సరిగ్గా పూర్తిచెయ్యలేక 'భగవత్సంకల్పమే, ఇంటి పరిస్థితులు సరిగ్గా లేవు' అనంటారు, "దైవేన దేయమితి కాపురుషా వదన్తి" అని రెండవ కవి అంటాడు. నేను మొదట చెప్పిన కవిస్థితిని ఆదరిస్తాను. రెండవ అధ్యాయము, రెండు సంవత్సరాలకు పూర్వమే అచ్చయి ప్రకటింపబడవలసినది. రెండు సంవత్సరాలకి పూర్వమే ఒకటి, మూడు, నాలుగు పాదాలు కంపోజ్ అయి మూడు ప్రూఫులు సరి చూడటం కూడా అయింది శరీరారోగ్యం బాగు లేకపోవటంచేత రెండవ పాదం వ్రాసి పూర్తిచేయటానికి ఒక సంవత్సరం పూర్తిగా పట్టింది. తరువాత కంపోజ్ చెయ్యటానికి ఇచ్చినపుడు మొదట కంపోజ్ చేసినదంతా కంప్యూటర్‌లో చెరిగిపోయింది. తిరిగి మళ్ళీ చెయ్యవలసివచ్చింది. మళ్ళీ వ్రాతప్రతిని వెతికి ఆరుమాసాలలో ఇవ్వటం జరిగింది.అందుచేత విధిరహో బలవానితి మే మతిః అన్నవాక్యం అనుభవపూర్వకంగా చెప్పుతున్నాను.

విదివాయ్‌క్కిన్ఱు కాప్పారార్ అన్నారు నమ్మాళ్వార్. భగవానుడు ఒక కార్యాన్ని పూర్తిచెయ్యాలని సంకల్పిస్తే అది అతడిచేతకూడా అడ్డుకోబడదు. ఆయన సత్యసంకల్పుడుకదా! ఈ వ్యాఖ్యానాన్ని కార్తీకమాసం పూర్వాషాఢానక్షత్రంనాటికి (జీయర్‌స్వామివారి 100వతిరునక్షత్రసందర్భానికి సిద్ధంచేయాలని) వ్రాత పూర్తి చేసేను. వికృతిసంవత్సరం కార్తీకమాసం (1950వ సంవత్సరం నవంబర్ మాసం). నృసింహప్రియ ప్రూఫ్ దిద్దటం కైంకర్యంలో దాసుడిని ఇంజిమేడు అళకియసింగర్ నియమించేరు. అప్పుడు "ఈ కైంకర్యంలో మిమ్ములను ఎందుకు నియమించటం జరిగిందో తెలుసునా? పత్రికలో ఎంతోమంది పండితులు వ్యాసాలను

వ్రాస్తారు. దానిని పలుసారులు మీరు చదివినట్లైతే మీకు జ్ఞానాభివృద్ధి కలగటానికి" అని వారు సాయించేరు. శ్రీనృసింహప్రియ కైంకర్యములో యాభైయవ సంవత్సరం పూర్తి అవుతుంది. ఈ కార్తీకమాసంలో శ్రీభాష్యం రెండవ అధ్యాయానికి వ్యాఖ్యానము వ్రాసి పూర్తి చేయటం భగవత్కృపచేతను, అస్మదాచార్యసార్వభౌముల కృపచేతను అని భావించి భావించి పరమసంతోషమును పొందేను.

దాసుడు ఇంజిమేడు శ్రీమదళగియశింగర్, దేవనార్విళాగం శ్రీమదళగియశింగర్ సన్నిధులలో శ్రీభాష్యాదిగ్రంథకాలక్షేపాదులను గావించియున్నందున ఆ మహాత్ముల అనుగ్రహవిశేషముచేత ఈ వ్యాఖ్యానము వ్రాయటం జరిగినది. ఈ ఇద్దరు అళగియశింగరులు దాసుడి విషయంలో కటాక్షించిన అనుగ్రహవిశేషానికి దాసుడు వారికి సమర్పించే కైంకర్యము పరమాత్మకూడా కనుగొనలేడు అనేవిషయం అకించనుడనై, అనన్యగతికుడనై అనుసంధించుకొని అనన్తప్రణామములను సమర్పించుకొని కృతార్థుడనగుచున్నాను. రెండు మాసములు గడచి శరణ్యుడి సంకల్పప్రకారంగా ఇంజిమేడు శ్రీమదళగియశింగరుల తిరునక్షత్రమహోత్సవం సందర్భంలో విక్రమనామసంవత్సరపుష్యదశమీ ఉత్తరాషాఢానక్షత్రం బుధవారమునాడు ఈ పుస్తకం ప్రకటితమైతోంది.

శ్రీమద్వేదమార్గేత్యాది పరమహంస పరవాక్కోట్టై శ్రీమదాండవన్ శ్రీగోపాలదేశికమహాదేశికులు దాసుడు మొట్టమొదట వ్రాసిన నాలుగవ అధ్యాయవ్యాఖ్యానాన్ని కటాక్షించి చాలా సంతోషించి శ్రీముఖమును అనుగ్రహించేటప్పుడు "ఇదేవిధంగా శ్రీభాష్యమంతటికీ వ్యాఖ్యానం వ్రాయాలి" అని నియమించేరు. తరువాత మూడవ అధ్యాయాన్ని, ఇంకా మిగిలిన భాగాలను కటాక్షించి సంతోషించటంచేత శ్రీభాష్యసారామృతవర్షి అనే బిరుదును పెద్ద సదస్సులో దాసుడు ఎదురుచూడని విధంగా అనుగ్రహించేరు. తరువాత రెండవ అధ్యాయమును ఆలస్యం లేకుండా వ్రాయాలని పదేపదే అనుగ్రహిస్తూ వచ్చేరు. ఈవిధంగా అవ్యాజమైన వాత్సల్యంతో అనుగ్రహిస్తూవచ్చిన పరమహంసేత్యాది పఱవాక్కోట్టై శ్రీమదాండవన్ శ్రీపాదములకు దాసుడు అనంతమైన ప్రణామములను విజ్ఞాపించ బాధ్యుడనైనాను.

కాళిదాసు

"ఆపరితోషాత్ విదుషాం నసాధుమన్యే ప్రయోగవిజ్ఞానమ్।
బలవదపి శిక్షితానాం ఆత్మని అప్రత్యయం చేతః॥"

అన్నాడు. అట్లు ఈ వ్యాఖ్యానం ఎన్నో వ్యాఖ్యానగ్రంథములని చూసి జాగ్రత్తగా వ్రాసియున్నాను. అయినా, దీనిని అచ్చొత్తించినపుడు వయఃప్రయుక్తముగా వచ్చిన అనవధానంచేత దోషాలను సరిగా శోధించలేనందున అక్షరదోషాలను సరిదిద్దకుండ ఉండిపోవటం గమనించేను. అర్థములను ఉపపాదించి వ్రాసేటప్పుడు తప్పులుంటే వాటిని దిద్ది తెలియచేయవలెనని ప్రార్థిస్తున్నాను. దోషాలను చూపించి తెలియచేసినందుకు ధన్యవాదాలను సమర్పించుకుంటాను.

మాతృకను కంపోజ్ చేయటానికి తగినవిధంగా వ్రాసియిచ్చి, నా కుడి భుజంగా ఉన్న పరమసాత్వికులు

శ్రీభాష్యగ్రంథకాలక్షేపాదులు చేసినవారు శ్రీ. ఉ.వే. వేంకటేశ అయ్యంగార్ (ఆదంబాక్కం), రెండవసారి కంపోజ్ చేసేటప్పుడు నా శ్రమని తెలుసుకొని నావద్ద శ్రీభాష్యాదిగ్రంథాలను సేవించిన అంతేవాసి (సమీపగృహంలో నివసించే) శ్రీ ఉ.వే. ముకుందగిరి అనంతపద్మనాభాచార్యులు (మీమాంసా శిరోమణి, ఎం.ఏ.,, ఎమ్ ఫిల్) ప్రూఫ్ దిద్దేరు. అంతేకాక, శాస్త్రపరిచయంలేనివారు సులభంగా శ్రీభాష్యాన్ని సేవించటానికి తగినట్టుగా సంధి, అక్షరములను విడదీసి పదాలను విడదీసి ఇచ్చేరు. వీరు పుస్తకం బాగా అచ్చయి రావటానికి పలుసారులు ప్రెస్సుకి వెళ్ళుతూ పరిశ్రమించేరు. వీరికి సకలక్షేమములు కలుగవలెనని శరణ్యుని ప్రార్థిస్తున్నాను.

ఈ వ్యాఖ్యానాన్ని శీఘ్రంగా వ్రాసి పూర్తిచేయటానికి ప్రేమతో మళ్ళీమళ్ళీ నిర్బంధించి, సుఖబోధిని వ్యాఖ్యానాన్ని అచ్చొత్తింపటానికి సుఖబోధినీట్రస్టును ఏర్పరిచి భగవద్భాగవతాచార్యభక్తిని నింపి, నిండుకుండగా నిదానంతో తలపెట్టిన కార్యాలను పూర్తిచేయగలవారైన శ్రీమాన్ శేషాద్రి అయ్యంగార్ (టి.వి.ఎస్ ఇంజనీరు) (గారుడశైలం) సుఖబోధినీ ట్రస్ట్ ద్వారా మూడవ అధ్యాయంవలెనే రెండవ అధ్యాయాన్నికూడా అచ్చొత్తించటానికి కావలసిన ద్రవ్యమును ఇచ్చి అచ్చొత్తించేరు. ఈ స్వామికి సకలసంపదసమృద్ధిని ఆయురారోగ్యములను అభివృద్ధిని శ్రీనృసింహుడు అనుగ్రహించ ప్రార్థించుచున్నాను.

ఎన్నో ప్రయాసలతో దీనిని అచ్చొత్తించి ఇచ్చిన శ్రీమాన్ నారాయణన్‌గారికి (వి.కే.ఎన్. ఎంటర్‌ప్రైజెస్ యజమానులకు)ముందుముందు వేదాంతగ్రంథములు అచ్చొత్తించాలని భగవానుడు అనుగ్రహించవలెనని ప్రార్థించుచున్నాను.

విక్రమ, తైమాసం ఉత్తరాషాఢ. పురిశై నడాదూర్ కృష్ణదాసుడు.

24-1-2001.

శ్రీమతే రామానుజాయనమః

సత్సంప్రదాయ పరిరక్షణ సభ

16-4-523, శివనగర్, వరంగల్ - 506 002

వ్యవస్థాపకులు, శాశ్వతాధ్యక్షులు

మహామహోపాధ్యాయ, కవితార్కికకేసరి, శాస్త్రరత్నాకర, ఉభయవేదాంతమహోదధి

ఉ.వే.శ్రీమాన్ డా॥ శ్రీ.న.చ.రఘునాథాచార్యస్వామివారు

ఫోన్: 0870-2435999, సెల్: 9849133137

కార్యదర్శి

శ్రీమాన్ ముడుంబై శ్రీరంగాచార్యులు

సెల్: 9949542040

తేదీ- 22-7-2016

శ్రీభాష్య వైభవము

భగవద్రామానుజులు ప్రసాదించిన శ్రీభాష్యము, "అవిస్తృతాస్సుగంభీరాః రామానుజమునేర్గిరః" అని శ్రుతప్రకాశికాచార్యులవారిచే ప్రశంసింపబడినట్లు, సర్వజనశిరోధార్యమైనది. కాశ్మీరదేశవాసినియైన సరస్వతీదేవిగూడ ఈ ప్రబంధమును శిరసావహించి ప్రశంసించినది.

ఉత్తరభారతములో సుప్రసిద్ధిని చెందిన శ్రీస్వామినారాయణసంప్రదాయమువారు, మరియు శ్రీరామానంద సంప్రదాయమువారును ఈ శ్రీభాష్యము పరమప్రామాణికమని యెంచి, తదనుసారముగానే తమతమ సిద్ధాంతములను ప్రవర్తింపజేసుకొనియున్నారు.

ఈ మహాప్రబంధములోని విశేషములను సామాన్యజనులకందించు సంకల్పముతో తమిళనాడులోనున్న శ్రీ. ఉ.వే. పురిశై నడాదూర్ కృష్ణమాచార్యులవారు "సుఖబోధిని" అనుపేరుతో లలితమైన తమిళభాషలో శ్రీభాష్యవ్యాఖ్యానములను ప్రకటించిరి. ద్రవిడదేశస్థులకు ఆ గ్రన్థములు శ్రీరామానుజసిద్ధాన్తసారమును విశదముగా ఆవిష్కరించినవి.

ఇట్లుండగా, శ్రీమాన్ ఉ.వే.శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులవారు ఆ తమిళగ్రంథమునకు సాక్షాదనువాదమును ఆన్ధ్రభాషలో వ్రాసి, తెనుగువారికిగూడ ఆ శ్రీరామానుజసిద్ధాంతసౌరభమును అందించుట అత్యన్తము అభినందనీయము. ఈ అనువాదగ్రన్థరచనద్వారా శ్రీమాన్ శ్రీనివాసాచార్యులవారు "శ్రీభాష్యం" అను తమ గృహనామమును సార్థకపరచుకొనిరి. వీరి కృషి ప్రశంసనీయమైనది. ఇది కేవలము అనువాదమువలె గాక స్వతంత్రగ్రన్థమువలె సాగుటచే పాఠకులకు సుగ్రహమైనది. మాకు అంతరంగమిత్రులైన ఈ స్వామివారి గ్రన్థము శ్రీరామానుజసిద్ధాంతవిశేషజిజ్ఞాసువులకు అవశ్యపరిగ్రాహ్యము అని హృదయపూర్వకముగా సాధువాదరూపముగా ఈ నాలుగు మాటలు వ్రాయుచున్నాము.

ఈ గ్రన్థము శ్రీరామానుజదివాకరుల అవతారసహస్రాబ్దికి అరుణోదయమువంటిది.

స్వస్తి శ్రీర్దిశతాత్

శ్రీ.న.చ.రఘునాథాచార్యః

శ్రీః

శ్రీ శ్రీనివాసపరబ్రహ్మణే నమః

కృతజ్ఞతానివేదనము

మనభారతదేశంలో ఎన్నో మతాలున్నాయి. వాటిని అవైదికమతాలనీ, వైదికమతాలనీ రెండువిధాలుగా మన పూర్వాచార్యులు విభజన చేసేరు. చార్వాకులు, బౌద్ధులు, జైనులు మొదలైనవారు వేదాన్ని ప్రమాణంగా తీసుకొనలేదు. అంచేత ఆ మతాలు అవైదికమతాలు అని అనబడతాయి. ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత మతాలు వైదికమతాలు.

శ్రీశంకరులవారు అద్వైతమతాన్ని స్థాపించేరు. శ్రీరామానుజులు విశిష్టాద్వైతమతాన్ని వెలికి తెచ్చి ప్రకటింప జేసేరు. శ్రీమధ్వాచార్యులవారు ద్వైతసిద్ధాంతాన్ని స్థాపించేరు. ఈ మూడుమతాలూ కూడా వ్యాసమహర్షి ప్రసాదించిన శారీరకమీమాంసాసూత్రాలని అనుసరించి వచ్చినవే. ఈ ముగ్గురు మహానుభావులూ వాటికి భాష్యాలని ప్రసాదించేరు. వాటిలో శ్రీరామానుజులవారు ప్రసాదించినదానిలోని ప్రామాణికతకీ, వేదప్రతిపాద్యమైన సిద్ధాంతాన్ని వెలికితీసి ప్రకటించిన దానివిశిష్టతకీ మురిసిపోయి, సాక్షాత్తూ సరస్వతీదేవి ఆ భాష్యాన్ని అక్షరాలా నెత్తిన పెట్టుకొని "శ్రీభాష్యం" అని నామకరణం చేసినది. పాశ్చాత్యవిద్వాంసులు కూడా దీన్నే the most logical work on Vyasa's Brahmasutras అని వ్రాసేరు.

ఉపనిషత్తులలోనున్న వాక్యాలు భేదవాక్యాలని కొన్ని ఉన్నాయి. మరికొన్ని అభేదవాక్యాలు. అంటే బ్రహ్మానికీ జీవుడికీ ప్రకృతికీ భేదం ఉన్నదని చెప్పేవి కొన్నివాక్యాలైతే, మరి కొన్ని అభేదాన్ని చెప్పేవన్నమాట. శ్రీశంకరభగవత్పాదులవారు అభేదాన్ని (అంటే జీవుడికీ, బ్రహ్మానికీ ఐక్యాన్ని చెప్పేవి) చెప్పే వాక్యాలే ముఖ్యప్రమాణాలని, భేదాన్ని చెప్పే వాక్యాలని గౌణాలుగానూ భావించి, వారు అద్వైతసిద్ధాంతాన్ని వ్యాసులవారు చెప్పుతున్నారని వ్యాఖ్యానించేరు. శ్రీమధ్వాచార్యులవారు భేదవాక్యాలనే ప్రమాణాలుగా తీసుకొని, అభేదవాక్యాలని గౌణాలుగా భావించి ద్వైతమతస్థాపనం చేసేరు.

శ్రీభాష్యకారులైన రామానుజులు ఉపనిషద్వాక్యాలన్నీ ప్రమాణాలే తప్ప అందులో కొన్ని ప్రమాణాలుగానూ, మరికొన్ని అముఖ్యమైనవనీ భావించటానికి అంగీకరించక, వారి అపారమేధాసంపత్తితో, అన్నివాక్యాలూ ఒకే విషయాన్ని – అంటే బ్రహ్మమూ, జీవప్రకృతులూ అపృథక్సిద్ధాలనీ, జీవప్రకృతులు బ్రహ్మానికి శరీరమనీ, బ్రహ్మం శరీరి అనీ, అందువల్లనే బ్రహ్మానికీ, జీవప్రకృతులకీ ఐక్యాన్ని చెప్పటం జరిగిందనీ, బ్రహ్మానికీ, జీవప్రకృతులకీ ఉండే సంబంధం శరీరశరీరిసంబంధమనీ చెప్పుతున్నాయని స్థాపించేరు. శరీరవాచిశబ్దాలన్నీ శరీరిపర్యంతం చెప్పేవే అని సోపపత్తికంగా వివరించి స్థాపించేరు. ఆ విధంగా, వారు వేదవ్యాసులవారు ప్రతిపాదించిన బ్రహ్మసూత్రాలు పరబ్రహ్మం చేతనాచేతనవిశిష్టమైనదని చెప్పుతున్నాయని స్థాపించగలిగేరు.

"జగచ్ఛరీరకః పరమాత్మా శారీరః, తస్యైష ఏవ శారీర ఆత్మా ఇతి శ్రుతేః, తం కాయతి, ప్రతిపాదయతీతి శారీరకం బాదరాయణప్రణీతం శాస్త్రమ్" అని పెద్దల వాక్యం. అంటే జగత్తుని శరీరంగా గల పరమాత్మ శారీరుడు, అతడిని ప్రతిపాదించే శాస్త్రం శారీరకశాస్త్రం, బాదరాయణులు ప్రసాదించిన శాస్త్రం శారీరకశాస్త్రం అనబడుతోంది అని అర్థం. నాలుగు అధ్యాయాలతో ప్రతీఅధ్యాయానికీ నాలుగేసి పాదాలతో ఉన్నదీ శాస్త్రం. వాటిలో మొదటి అధ్యాయం సమన్వయాధ్యాయమనీ, రెండవ అధ్యాయం అవిరోధాధ్యాయం అనీ, మూడవది సాధనాధ్యాయమనీ, నాలుగవది ఫలాధ్యాయమనీ చెప్పబడుతున్నాయి. శ్రీభాష్యానికి శ్రుతప్రకాశిక అనే వ్యాఖ్యానం ముఖ్యమైనది. ఇంకా మరికొన్ని వ్యాఖ్యానాలూ ఉన్నాయి. ఇవి అన్నీ సంస్కృతంలో ఉన్నాయి.

కొంత సంస్కృతాన్ని అభ్యసించి, శ్రీభాష్యంలో ప్రసాదించబడియున్న అర్థాలను తెలుసుకొనాలని ఆశించిన ఆస్తికులైన తెలుగువారు సులభంగా తెలుసుకొనటానికి శ్రీభాష్యగ్రంథాన్ని కొంతభాగాన్ని మన ఆన్ధ్రభాషలో శ్రీ.న.చ.రఘునాథాచార్యస్వామివారు సమగ్రమైనవిధంగా అందజేసిన మహానుభావులు. వారు శ్రీభాష్యవ్యాఖ్యానాన్ని శ్రుతప్రకాశికావిశేషాలతో అందిస్తున్నపుడు దాసుడు వారికి వ్రాయసకారుడయే అదృష్టం దాసునికి పూర్వజన్మసుకృతంవల్ల కలిగింది. ఆ సమయంలోనే దాసుడు శ్రీమాన్ పురిశై నడాదూర్ కృష్ణమాచార్యస్వామివారి సుఖబోధిని(శ్రీభాష్యానికి తమిళంలో వ్యాఖ్యానం) చదవటం తటస్థించింది. వారి వివరణశైలికూడా శ్రీ న.చ.వారి వ్యాఖ్యానంవలె చక్కగా అందరికీ అర్థం అయే విధంగా ఉండడంతో దాసుడిని ఆకట్టుకొన్నది. అప్పుడే దాసుడు దీన్ని తెలుగులో అనువదించి అందరికీ అందిస్తే బాగుంటుందనే ఆలోచనవచ్చి, దానిని కార్యరూపంలోకి తీసుకురావటం జరిగింది. శ్రీ కృష్ణమాచార్యస్వామివారు అప్పటికే పరమపదించి ఉండడంచేత, వారిని సంప్రదించి ఆంధ్రీకరణానికి అనుమతిప్రదానం పొందటం ఎలాగా అని ఆలోచిస్తున్న సమయంలో మా అంతర్జాలమిత్రులు శ్రీమాన్ ఒప్పిలి అప్పన్ వరదాచారి శడగోపన్ స్వామిని అనుమతిప్రదానానికి పురుషకారం చేయమని ప్రార్థించటం జరిగింది. ఆయన సహృదయంతో వారి మిత్రులైన శ్రీమాన్ పురిశై జగన్నాథన్ స్వామి(శ్రీమాన్ కృష్ణమాచార్యులవారి సుపుత్రులు)వారికీ, అహోబిల మఠాధికారులైన శ్రీమాన్ సంపత్ స్వామి మొదలైనవారికి ఈ విషయం తెలిపి, దీని ఆంధ్రీకరణానికి అనుమతిని ప్రసాదింపచేసేరు. అంతేకాక, శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు అహోబిలమఠానికి ఆస్థానవిద్వాంసులు అనీ, వారి రచనను తెలుగులో తీసుకువచ్చి ప్రకటింపచేయటం ఈ రామానుజసహస్రాబ్ది ఉత్సవాలలో రామానుజులవారికీ, కృష్ణమాచార్యులవారికీ తగిన విధమైన జ్ఞాపికే అవుతుందనీ తప్పక ఈ గ్రంథాలను ప్రకటింపచేయండనీ దాసుడికి ప్రోత్సాహాన్ని అందించేరు. అట్టి సహాయసహకారాలందించిన శ్రీమాన్ వరదాచార్యస్వామివారికి దాసుడు ఆజన్మమూ కృతజ్ఞుడైయున్నాడు. ఆంధ్రీకరణానికి అనుమతిని ప్రసాదించిన శ్రీమాన్ జగన్నాథాచార్యస్వామివారికీ, సుఖబోధినీ ట్రస్ట్‌వారికీ, శ్రీమాన్ సంపత్‌స్వామికీ దాసుడి బహుముఖకృతజ్ఞతలు. ఆ సమయంలో శ్రీ శ్రీ శ్రీ 46వ పట్టం

శ్రీమదழగియ శింగరులు హైదరాబాదు వేంచేసేరు. దాసుడు వారితో ఈ విషయాన్ని విన్నవించటం, వారు ప్రకటనకు ఆమోదముద్రవేయటం జరిగింది. వారి కటాక్షానికి పాత్రునిగా అవగలిగిన భాగ్యాన్ని దాసుడికి ప్రసాదించిన శ్రీ అழగియసింగరుల తిరువడి– త్తామరలపై దాసుడిప్రణామసహస్రాన్ని సమర్పించు కుంటున్నాడు. ఈ గ్రంథప్రచురణ హైదరాబాదు అహోబిలమఠం తరఫున చేపడుతామని శ్రీమాన్ నీలమేఘంస్వామి ఉదారంగా పూనుకున్నారు. వారికి దాసుడి కృతజ్ఞతావందనసహస్రాలు.

ఈవిధంగా దాసుడి కృషి ఒక పుస్తకరూపం దాలుస్తోంది. దాసుడికి ఇటువంటి కృషిచేయటానికి తగిన అర్హతకి మూలకారణం మా ఆచార్యులు శ్రీ.ఉ.వే. శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారు. వారు అమూల్యమైన శ్రీభాష్యగ్రంథ కాలక్షేపాన్ని సవివరంగా ప్రేమతో దాసుడికి అనుగ్రహించేరు. అటువంటి దివ్యమైన జ్ఞానాన్ని ప్రసాదించినవారి శ్రీపాదాంబుజాలపై దాసుడు అనవరతమూ కృతజ్ఞతను అర్పించుకో గలగటమే దాసుడు చేసుకొన్న సుకృతం.

ఈ కృషిని ఆమోదించి మంగళాశాసనాన్ని ప్రసాదించిన శ్రీమాన్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తి రఘునాథాచార్యస్వామివారికి నా కృతజ్ఞతలు చెప్పటానికి నాదగ్గర మాటలే లేవు. వారికి ఎలా కృతజ్ఞతలు చెప్పినా అవి వారి కటాక్షానికి సరితూగేవికావు. తమవద్దనే దాసుడిని ఉంచుకొని ఆణిముత్యాలవంటి తమ శ్రీసూక్తులను దాసుడికి అనుగ్రహిస్తూ మా ఆచార్యులవారు శ్రీభాష్యాన్ని అధికరించటానికి అధికారాన్ని ప్రసాదిస్తే, దానిలోని స్వారస్యాలను ఆస్వాదించగల శక్తిని దాసుడికి అడుగడుగునా కల్పించిన శ్రీ రఘునాథాచార్యస్వామివారి తిరువడిత్తామరలపై దాసుడి వందనసహస్రాలని అర్పించటం తప్ప వేరువిధంగా కృతజ్ఞతని ప్రకటించటానికి మార్గమే లేదు. నేను ఈ గ్రంథాలను తెలుగులో అనువదిస్తూండగా, మధ్యమధ్యను వాటిని చదివి ఆస్వాదించి, దాసుడికి ఈ అనువాదంలో ముందుకు వెళ్ళేందుకు ఒక స్ఫూర్తిని కలిగించిన మా సోదరుడు శ్రీభాష్యం శ్రీనివాసకూ, మా అల్లుడు శ్రీమత్కోయిల్‌కందాడై వేంకటరామాచార్యులకూ శ్రీనివాసుడు సకలసంపదసమృద్ధిని ఆయురారోగ్యములను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీరామానుజసిద్ధాంతజిజ్ఞాసువులు దాసుడి ఈ అనువాదాన్ని స్వీకరించి, దీన్ని ఆదరిస్తారని ఆశిస్తాను. చివరగా చిన్న విన్నపం – ఇందులో ఉన్న విశేషాలను దాసుడు మాతృకకు దీటుగా, సరిగా అందించలేని లోపం ఏదైనా ఉంటే, అది దాసుడి అసమర్థతే. విజ్ఞులైన జిజ్ఞాసువులు దానిని మన్నించి దాసుడి తప్పులని మన్నించి దాసుడికి సరిదిద్దుకొనే అవకాశాన్ని కల్పించి, ఈ గ్రంథాన్ని దయతో ఆమోదించి దాసుని ఆశీర్వదించమని విన్నవిస్తూ,

24-07-2016 రామానుజదాసుడు

హైదరాబాదు శ్రీభాష్యం శ్రీనివాసరామానుజదాసః.

విషయసూచిక

ద్వితీయాధ్యాయే ప్రథమ(స్మృతి)పాదః

స్మృత్యధికరణమ్ ॥ 2-1-1 ।

1. స్మృత్యనవకాశదోషప్రసఙ్గ ఇతి చేత్ న అన్యస్మృత్యనవకాశదోషప్రసఙ్గాత్ ॥ 2-1-1 — 2
2. ఇతరేషాం చ అనుపలబ్ధేః । 2 - 1 - 2 — 12

యోగప్రత్యుక్త్యధికరణమ్॥ 2-1-2

1. ॥సి.సూ.॥ఏతేన యోగః ప్రత్యుక్తః ॥ 2 । 1 । 3 ॥ — 13

।విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3

1. న విలక్షణత్వాత్ అస్య తథాత్వం చ శబ్దాత్ । 2-1-4 ॥ — 15
2. అభిమానివ్యపదేశస్తు విశేషానుగతిభ్యామ్ । 2-1-5 ॥ — 21
3. దృశ్యతే తు ॥ 2-1-6 — 22
4. అసత్ ఇతి చేత్ న ప్రతిషేధమాత్రత్వాత్ ॥ 2-1-7 — 23
5. అపీతౌ తద్వత్ప్రసఙ్గాత్ అసమఞ్జసమ్ ॥ 2-1-8 — 24
6. న తు దృష్టాన్తభావాత్ ॥ 2-1-9 — 28
7. స్వపక్షదోషాచ్చ ॥ 2-1-10 — 35
8. తర్కాప్రతిష్ఠానాదపి ॥ 2-1-11 — 36
9. అన్యథాऽనుమేయమితి చేత్ ఏవమపి అనిర్మోక్షప్రసఙ్గః ॥ 2-1-12 — 36

శిష్టాపరిగ్రహాధికరణమ్ ॥ 2-1-4

1. ఏతేన శిష్టాపరిగ్రహా అపి వ్యాఖ్యాతాః ॥ 2-1-13 — 38

భోక్త్రాపత్త్యధికరణమ్ ॥ 2-1-5

1. భోక్త్రాపత్తేః అవిభాగశ్చేత్ స్యాల్లోకవత్ ॥ 2-1-14 — 40

ఆరమ్భణాధికరణమ్ ॥ 2-1-6

1. తదనన్యత్వం ఆరమ్భణశబ్దాదిభ్యః ॥ 2-1-15 — 44
2. భావే చ ఉపలబ్ధేః । 2-1-16 — 89
3. సత్త్వాచ్చ అపరస్య ॥ 2-1-17 — 91
4. అసద్వ్యపదేశాత్ నేతి చేత్ న ధర్మాన్తరేణ వాక్యశేషాత్ యుక్తేః శబ్దాన్తరాచ్చ ॥ 2-1-18 — 91
5. పటవచ్చ ॥ 2-1-19 — 94
6. యథా చ ప్రాణాదిః ॥ 2-1-20 — 94

ఇతరవ్యపదేశాధికరణమ్ ॥ 2-1-7

1. ఇతరవ్యపదేశాత్ హితాకరణాది దోషప్రసక్తిః ॥ 2-1-21 — **95**

2.	అధికం తు భేదనిర్దేశాత్ ॥2-1-22	97
3.	అశ్మాదివచ్చ తత్ అనుపపత్తిః ॥ 2-1-23	99

ఉపసంహారదర్శనాధికరణమ్ ॥ 2-1-8

1.	ఉపసంహారదర్శనాత్ న ఇతి చేత్ న క్షీరవత్ హి ॥ 2-1-24	103
2.	దేవాదివత్ అపి లోకే ॥ 2-1-25	105

కృత్స్నప్రసక్త్యధికరణమ్ ॥ 2-1-9

1.	కృత్స్నప్రసక్తిః నిరవయవత్వ శబ్దకోపోవా ॥ 2-1-26 ॥	106
2.	శ్రుతేస్తు శబ్దమూలత్వాత్ ॥ 2-1-27	108
3.	ఆత్మని చైవం విచిత్రాశ్చ హి ॥ 2-1-28	109
4.	స్వపక్షదోషాచ్చ ॥ 2-1-29	113
5.	సర్వోపేతా చ తద్దర్శనాత్ ॥ 2-1-30	114
6.	వికరణత్వాత్ న ఇతి చేత్ - తదుక్తమ్ ॥ 2-1-31	115

ప్రయోజనవత్త్వాధికరణమ్ ॥ 2-1-10

1.	న ప్రయోజనవత్త్వాత్ ॥ 2-1-32	116
2.	లోకవత్తు లీలాకైవల్యమ్ ॥ 2-1-33	117
3.	వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్ తథాహి దర్శయతి ॥ (2-1-34)	118
4.	న కర్మావిభాగాదితిచేన్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ ॥ 2-1-35	120
5.	సర్వధర్మోపపత్తేశ్చ ॥ 2-1-36	121

ద్వితీయాధ్యాయే ద్వితీయః (తర్క)పాదః

రచనానుపపత్త్యధికరణమ్ ॥ 2-2-1

1.	రచనానుపపత్తేశ్చ నానుమానం ప్రవృత్తేశ్చ ॥ 2-2-1	127
2.	పయోఽమ్బువచ్చేత్ తత్రాపి ॥ 2-2-2	138
3.	వ్యతిరేకానవస్థితేశ్చ అనపేక్షత్వాత్ ॥ 2-2-3	140
4.	అన్యత్ర అభావాచ్చ న తృణాదివత్ ॥ 2-2-4	150
5.	పురుషాశ్మవత్ ఇతి చేత్ తథాఽపి ॥ 2-2-5	151
6.	అఙ్గిత్వానుపపత్తేశ్చ ॥ 2-2-6	153
7.	అన్యథా అనుమితౌ చ జ్ఞశక్తివియోగాత్ ॥ 2-2-7	153
8.	అభ్యుపగమేపి అర్థాభావాత్ ॥ 2-2-8	153
9.	విప్రతిషేధాచ్చ అసమఞ్జసమ్ ॥ 2-2-9	154

॥ మహద్దీర్ఘాధికరణమ్ ॥ 2-2-2 ॥

1.	మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమణ్డలాభ్యామ్ ॥ 2-2-10 ॥	164
2.	ఉభయథాఽపి న కర్మాతస్తదభావః ॥ 2-2-11	167

3. సమవాయాభ్యుపగమాచ్చ సామ్యాదనవస్థితేః ॥ 2-2-12 ॥ 168

4. నిత్యమేవ చ భావాత్ ॥ 2-2-13 170

5. రూపాదిమత్త్వాచ్చ విపర్యయో దర్శనాత్ ॥ 2-2-14 171

6. ఉభయథా చ దోషాత్ ॥ 2-2-15 172

7. అపరిగ్రహాచ్చ అత్యన్తం అనపేక్షా ॥ 2-2-16 172

సముదాయాధికరణమ్ ॥ 2-2-3

1. సముదాయ ఉభయహేతుకేఽపి తదప్రాప్తిః ॥ 2-2-17 173

2. ఇతరేతరప్రత్యయత్వాత్ ఉపపన్నమితి చేత్ న సఙ్ఘాతభావానిమిత్తత్వాత్ ॥ 2-2-18 177

3. ఉత్తరోత్పాదే చ పూర్వనిరోధాత్ ॥ 2-2-19 ॥ 179

4. అసతి ప్రతిజ్ఞోపరోధో యౌగపద్యం అన్యథా ॥ 2-2-20 180

5. ప్రతిసంఖ్యాఽప్రతిసంఖ్యానిరోధాప్రాప్తిః అవిచ్ఛేదాత్ ॥ 2-2-21 181

6. ఉభయథా చ దోషాత్ ॥ 2-2-22 183

7. ఆకాశే చ అవిశేషాత్ । 2-2-23 183

8. అనుస్మృతేశ్చ ॥ 2-2-24 184

7. అసతః అదృష్టత్వాత్ ॥ 2-2-25 188

8. ఉదాసీనానామపి చైవం సిద్ధిః ॥ 2-2-26 189

ఉపలబ్ధ్యధికరణమ్ ॥ 2-2-4

1. నాభావ ఉపలబ్ధేః ॥ 2-2-27 190

2. వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్ ॥ 2-2-28 194

3. న భావః అనుపలబ్ధేః ॥ 2-2-29 194

సర్వథా అనుపపత్త్యధికరణమ్ ॥2-2-5

1. సర్వథానుపపత్తేశ్చ ॥ 2-2-30 195

ఏకస్మిన్నసంభవాధికరణమ్ ॥ 2-2-6

1. న ఏకస్మిన్ అసంభవాత్ ॥ 2-2-31 198

2. ఏవం చ ఆత్మాకార్త్స్న్యమ్ ॥ 2-2-32 204

3. న చ పర్యాయాదపి అవిరోధః వికారాదిభ్యః ॥ 2-2-33 204

4. అన్యావస్థితేశ్చ ఉభయనిత్యత్వాత్ అవిశేషః ॥ 2-2-34 205

పశుపత్యధికరణమ్ 2-2-7 ॥

1. పత్యుః అసామఞ్జస్యాత్ ॥ 2-2-35 206

2 అధిష్ఠానానుపపత్తేశ్చ॥ 2-2-36 210

3. కరణవచ్చేన్న భోగాదిభ్యః ॥2-2-37 211

4. అన్తవత్త్వం అసర్వజ్ఞతా వా ॥ 2-2-38 212

ఉత్పత్త్యసమ్భవాధికరణమ్ ॥ (పాంచరాత్రాధికరణమ్) ॥ 2-2-8

1. ఉత్పత్త్యసమ్భవాత్ ॥ 2-2-39 213

2. న చ కర్తుః కరణమ్ ॥2-2-40 214

3. విజ్ఞానాదిభావే వా తత్ అప్రతిషేధః ॥ 2-2-41 214

4. విప్రతిషేధాచ్చ ॥ 2-2-42 218

<u>ద్వితీయాధ్యాయే తృతీయః (వియత్)పాదః</u>

వియదధికరణమ్ ॥ 2-3-1

1. న వియదశ్రుతేః ॥ 2-3-1 229

2. అస్తి తు ॥ 2-3-2 231

3. గౌణ్యసంభవాచ్ఛబ్దాచ్చ ॥ 2-3-3 232

4. స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్ ॥ 2-3-4 233

5. ప్రతిజ్ఞాऽహానిరవ్యతిరేకాత్ ॥ 2-3-5 233

6. శబ్దేభ్యః ॥ 2-3-6 234

7. యావద్వికారం తు విభాగో లోకవత్॥ (2-3-7 235

8. ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః॥ 2-3-8 236

9. అసంభవస్తు సతోऽనుపపత్తేః ॥ 2-3-9 236

తేజోऽధికరణమ్ ॥ 2-3-2

1. తేజోऽతస్తథా హ్యాహ ॥ 2-3-10 237

2. ఆపః ॥ 2-3-11 238

3. పృథివీ ॥ 2-3-12 238

4. అధికారరూపశబ్దాన్తరేభ్యః ॥ 2-3-13 239

5. తదభిధ్యానాదేవ తు తల్లిఙ్గాత్ సః ॥ 2-3-14 240

6. విపర్యయేణ తు క్రమోऽత ఉపపద్యతే చ ॥ 2-3-15 ॥ 241

7 అన్తరా విజ్ఞానమనసీ క్రమేణ తల్లిఙ్గాదితి చేన్నావిశేషాత్ ॥ 2-3-16 ॥ 241

8. చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్ తద్వ్యపదేశో భాక్తస్తద్భావభావిత్వాత్ ॥ 2-3-17 243

ఆత్మాధికరణమ్ ॥ 2-3-3

1. నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః ॥ 2-3-18 244

జ్ఞాధికరణమ్ ॥ 2-3-4

1. జ్ఞోऽత ఏవ ॥ 2-3-19 250

2. ఉత్క్రాన్తిగత్యాగతీనామ్ ॥ 2-3-20 255

3. స్వాత్మనా చోత్తరయోః॥ 2-3-21 256

4. నః అణుః అతచ్ఛ్రుతేః ఇతి చేత్ న ఇతరాధికారాత్ ॥ 2-3-22 256

5. స్వశబ్దోన్మానాభ్యాం చ ॥ 2-3-23 257

6, అవిరోధశ్చన్దనవత్ ॥ 2-3-24 258

7. అవస్థితివైశేష్యాత్ ఇతి చేన్న అభ్యుపగమాత్ హృది హి ॥ 2-3-25 258

8. గుణాద్వా ఆలోకవత్ ॥ 2-3-26 259

9. వ్యతిరేకో గన్ధవత్ తథా చ దర్శయతి ॥ 2-3-27 259

10. పృథగుపదేశాత్ ॥2-3-28 260

11. తద్గుణసారత్వాత్ తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్ ॥ 2-3-29 260

12. యావదాత్మభావిత్వాచ్చ న దోషస్తద్దర్శనాత్ ॥ 2-3-30 261

13. పుంస్త్వాదివత్ తు అస్య సతోభివ్యక్తియోగాత్ ॥ 2-3-31 262

14. నిత్యోపలబ్ధి అనుపలబ్ధిప్రసఙ్గ అన్యతరనియమో వాన్యథా ॥ 2-3-32 263

కర్త్రధికరణమ్ ॥ 2-3-5

1. కర్తా శాస్త్రార్థవత్త్వాత్ ॥ 2-3-33॥ 265

2. ఉపాదానాద్విహారోపదేశాచ్చ ॥ 2-3-34 ॥ 269

3. వ్యపదేశాచ్చ క్రియాయాం న చేన్నిర్దేశవిపర్యయః ॥ 2-3-35 ॥ 270

4. ఉపలబ్ధివదనియమః ॥ 2-3-36 ॥ 271

5. శక్తివిపర్యయాత్ ॥ 2-3-37 ॥ 271

6. సమాధ్యభావాచ్చ ॥ 2-3-38 ॥ 272

7. యథా చ తక్షోభయథా ॥ 2-3-39 ॥ 272

॥ పరాయత్తాధికరణమ్ ॥ 2-3-6 ॥

1. పరాత్తు తచ్ఛ్రుతేః ॥ 2-3-40 ॥ 273

2. కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధా అవైయర్థ్యాదిభ్యః॥ 2-3-41 ॥ 274

॥ అంశాధికరణమ్ ॥ 2-3-7 ॥

1. అంశో నానావ్యపదేశాత్ అన్యథా చాపి దాశకితవాదిత్వం అధీయత ఏకే ॥ 2-3-42 ॥ 279

2. మన్త్రవర్ణాత్ । 2-3-43 284

3. అపి స్మర్యతే ॥ 2-3-44 285

4. ప్రకాశాదివత్తు నైవం పరః ॥2-3-45 286

5. స్మరన్తి చ॥ 2-3-46 287

6. అనుజ్ఞాపరిహారౌ దేహసంబంధాత్ జ్యోతిరాదివత్ ॥ 2-3-47 288

7. అసంతతేశ్చ అవ్యతికరః॥ 2-3-48 ॥ 289

8. ఆభాస(సా) ఏవ చ ॥2-3-49 289

9. అదృష్టానియమాత్ ॥ 2-3-50 290

10. అభిసంధ్యాదిష్వపి చైవమ్॥ 2-3-51 290

11. ప్రదేశభేదాత్ ఇతి చేత్ న అన్తర్భావాత్॥ 2-3-52 291

ద్వితీయాధ్యాయే చతుర్థః (ప్రాణ)పాదః

ప్రాణోత్పత్త్యధికరణమ్ ॥2-4-1

1. తథా ప్రాణాః ॥ 2-4-1 293

2. గౌణ్యసంభవాత్ తత్ప్రాక్ శ్రుతేశ్చ॥ 2-4-2 296

3. తత్పూర్వకత్వాద్వాచః॥ 2-4-3 297

సప్తగత్యధికరణమ్॥ 2-4-2

1. సప్తగతేర్విశేషితత్వాచ్చ ॥ 2-4-4 297

2. హస్తాదయస్తు స్థితేఽతో నైవమ్॥ 2-4-5 298

ప్రాణాణుత్వాధికరణమ్ ॥ 2-4-3

1. అణవశ్చ॥ 2-4-6 300

2. శ్రేష్ఠశ్చ ॥ 2-4-7 302

వాయుక్రియాధికరణమ్ ॥ 2-4-4

1. న వాయుక్రియే పృథగుపదేశాత్ ॥ 2-4-8 303

2. చక్షురాదివత్తు తత్సహశిష్ట్యాదిభ్యః ॥ 2-4-9 304

3. అకరణత్వాచ్చ న దోషస్తథా హి దర్శయతి ॥ 2-4-10 305

4. పఞ్చవృత్తిః మనోవద్వ్యపదిశ్యతే ॥ 2-4-11 306

శ్రేష్ఠాణుత్వాధికరణమ్ ॥2-4-5

1. అణుశ్చ ॥ 2-4-12 ॥ 307

జ్యోతిరాద్యధిష్ఠానాధికరణమ్ ॥2-4-6

1. జ్యోతిరాద్యధిష్ఠానంతు తదామననాత్ప్రాణవతా శబ్దాత్ ॥ 2-4-13 ॥ 309

2. తస్య చ నిత్యత్వాత్॥ 2-4-14 311

ఇంద్రియాధికరణమ్ ॥ 2-4-7

1. త ఇన్ద్రియాణి తద్వ్యపదేశాత్ అన్యత్ర శ్రేష్ఠాత్ ॥ 2-4-15 312

2. భేదశ్రుతేః వైలక్షణ్యాచ్చ ॥ 2-4-16 313

సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణమ్ । 2-4-8

1. సంజ్ఞామూర్తిక్లృప్తిస్తు త్రివృత్కుర్వత ఉపదేశాత్ ॥ 2-4-17 314

2. మాంసాది భౌమం యథాశబ్దమితరయోశ్చ ॥ 2-4-18 322

3. వైశేష్యాత్తు తద్వాదస్తద్వాదః ॥ 2-4-19 325

***

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీభాష్యమ్

శ్రీ భగవద్రామానుజవిరచితమ్

శ్రీ శారీరకమీమాంసా భాష్యే

ద్వితీయాధ్యాయే

ప్రథమః పాదః (స్మృతిపాదః)

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీభాష్యము

శ్రీ భగవద్రామానుజవిరచితమైన

శ్రీ శారీరకమీమాంసా భాష్యమందు

రెండవ అధ్యాయము

శ్రీమాన్ ఉ.వే. పురిశై నడాదూర్ కృష్ణమాచార్యస్వామిచేత

ప్రసాదింపబడిన

సుఖబోధినీ వ్యాఖ్యానమునకు

శ్రీమదిత్యాది శ్రీమాన్ ఉ.వే. మహామహోపాధ్యాయ

శ్రీభాష్యం అప్పలాచార్యులవారి శిష్యపరమాణువైన

శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులచే

తెలుగులో అనువదింపబడిన

సుఖబోధిని.

మొదటి పాదము (స్మృతిపాదము)

॥ స్మృత్యధికరణమ్ ॥ 2-1-1 ॥

॥సి.సూ.॥ స్మృత్యనవకాశదోషప్రసఙ్గ ఇతి చేత్ న అన్యస్మృత్యనవకాశదోషప్రసఙ్గాత్ ॥ (2-1-1)

ప్రథమేఽధ్యాయే ప్రత్యక్షాదిప్రమాణగోచరాత్ అచేతనాత్ తత్సంసృష్టాత్ తద్వియుక్తాచ్చ చేతనాత్ అర్థాన్తరభూతం నిరస్తనిఖిల అవిద్యాది అపురుషార్థగంధమ్ అనన్తజ్ఞానానన్దైకతానమ్ అపరిమిత ఉదార గుణసాగరం నిఖిలజగదేకకారణం సర్వాన్తరాత్మభూతం పరంబ్రహ్మవేదాన్తవేద్యం ఇత్యుక్తమ్। అనన్తరం అస్యార్థస్య సంభావనీయ సమస్తప్రకారదుర్ధర్షణత్వప్రతిపాదనాయ ద్వితీయోఽధ్యాయ ఆరభ్యతే॥

॥స్మృత్యధికరణము ॥ 2-1-1 ॥

॥సి.సూ.॥ స్మృత్యనవకాశదోషప్రసఙ్గ ఇతి చేత్ న అన్యస్మృత్యనవకాశదోషప్రసఙ్గాత్ ॥ 2-1-1 ॥

సూత్రార్థము:- స్మృత్యనవకాశదోషప్రసఙ్గః ఇతి చేత్= (బ్రహ్మకారణవాదమును అంగీకరించినచో) కపిలస్మృతి ఫలము కలిగినదనుటకు అవకాశము లేకపోయినది అను దోషము వచ్చును. ఎందుకనగా- **అన్యస్మృత్య నవకాశదోషప్రసఙ్గాత్ =** (ప్రధానకారణవాదమును అంగీకరించినచో) మనువు మొదలైన అనేకములైన ఇతరస్మృతులు ప్రయోజనముగలవిగా నుండుటకు అవకాశము లేకపోయియుండునను దోషము వచ్చును గనుక, **న**= వెనుక చెప్పిన వాదము కుదరదు.

సంగతి:- మొదటి అధ్యాయమందు ప్రత్యక్షాదిప్రమాణములకు గోచరమగు అచేతనప్రకృతికంటెను, ఆ అచేతనప్రకృతితో చేరియున్న బద్ధచేతనులకంటెను, ప్రకృతిసంబంధమును తొలగించుకొనియున్న ముక్తులకంటెను, అర్థాంతరభూతము - విలక్షణము, తొలగించబడిన నిఖిలములైన అవిద్యాదిదోషగంధమైనదియు, అనన్తమైన జ్ఞానము, ఆనందములకు స్థానమైయున్న, అపరిమితమైన ఉదారగుణములకు సాగరమువంటిదిగను నిఖిలజగదేక కారణముగను సర్వాంతరాత్మభూతమైయున్న పరబ్రహ్మము వేదాంతములచే తెలుపబడుచున్నదని చెప్పబడినది.

ప్రత్యక్షాదిప్రమాణగోచరాత్ అచేతనాత్ అనుపదములచే ఈక్షత్యధికరణార్థము సూచింపబడినది. తత్సంసృష్టాత్ తద్వియుక్తాత్ చ చేతనాత్ అను పదములచే ఆనందమయాధికరణము సూచితమైనది. అర్థాన్తరభూతమ్ - వేరైనది అనగా విలక్షణమైనది అని తెలియచేయుచున్నారు. నిరస్తనిఖిల అవిద్యాది అను పదములచే, ముక్తవ్యావృత్తికొరకు నిరస్త నిఖిల అవిద్యాద్యపురుషార్థగంధం అని కటాక్షించిరి. అనంత జ్ఞానానందైకతానం అని ధర్మిస్వరూపమును చెప్పు చున్నారు. నిఖిలజగదేకకారణం అని ఆకాశాదులకును నిమిత్త, ఉపాదాన ఉభయవిధకారణమును ఆ పరబ్రహ్మమేనని చెప్పుచున్నారు. జగత్తునకు కారణమనగా, మొదటచెప్పిన హేయప్రత్యనీకత్వము ఉపపన్నముకాదే అను ఆక్షేపము వచ్చుననుటను సర్వాన్తరాత్మభూతమనుపదముచే ఖండించుచున్నారు.

ఇక అనంతరమ్- తరువాత అని ఆరంభించి రెండవ అధ్యాయమందు చెప్పబడు విషయమును చెప్పు చున్నారు. మొదటి అధ్యాయమందు చెప్పబడిన అర్థములకు చెప్పబడు విరోధములను తొలగించుటకు ఈ రెండవ అధ్యాయము ఆరంభింపబడుచున్నది. వివిధ ప్రకారములుగ నాలుగుపాదములలో వేరువేరు విధములుగా చెప్పబడు విరోధములు వివక్షితములు. మొదటి అధ్యాయమందు అయోగ, అన్యయోగ వ్యవచ్ఛేదములతో వేదాంతవాక్యములకు బ్రహ్మకారణత్వము వాక్యతాత్పర్యపర్యాలోచనచే సమర్థింపబడినది. రెండవ అధ్యాయమందు వేదబాహ్యులు చెప్పు తర్కవిరోధమునకు

॥స్మృత్యధికరణము ॥ 2-1-1 ॥

ప్రథమమ్ తావత్ కపిలస్మృతివిరోధాత్ వేదాన్తానాం అతత్పరత్వమాశఙ్క్య తన్నిరాక్రియతే॥ కథం స్మృతివిరోధాత్ శ్రుతేః అన్యపరత్వమ్? ఉక్తం హి, "విరోధేత్వనపేక్ష్యం స్యాత్" (పూ.మీ. 1-3-3) ఇతి శ్రుతి విరుద్ధాయాః స్మృతేః అనాదరణీయత్వమ్। సత్యమ్; "ఔదుమ్బరీం స్పృష్ట్వా ఉద్గాయేత్" ఇత్యాదిషు స్వత ఏవ అర్థనిశ్చయసంభవాత్ తద్విరుద్ధా స్మృతిః అనాదరణీయైవ; ఇహ తు వేదాన్తవేద్యతత్త్వస్య దురవబోధత్వేన పరమర్షిప్రణీతస్మృతివిరోధే సతి, అయమర్థ ఇతి నిశ్చయాయోగాత్ స్మృత్యా శ్రుతేః అతత్పరత్వోపపాదనం అవిరుద్ధమ్। ఏతదుక్తం భవతి - ప్రాచీనభాగోదితనిఖిలాభ్యుదయసాధనభూత అగ్నిహోత్రదర్శపూర్ణమాస జ్యోతిష్టోమాది కర్మాణి యథావత్ అభ్యుపగచ్ఛతా శ్రుతిస్మృతి ఇతిహాసపురాణేషు "ఋషిం ప్రసూతం కపిలం"

పరిహారము చెప్పబడుచున్నది. అనగా, చిదచిద్విలక్షణమైన బ్రహ్మమునకు జగత్కారణత్వమును స్థూణానిఖనన న్యాయముచే (వేసిన పందిరి రాటను-స్తంభమును కదల్చి, మరియొకసారి మట్టినిపోసి దిమ్మిసకొట్టి దానిని గట్టిపరచుట) దృఢపరచుటకు బ్రహ్మజగత్కారణత్వపక్షమందు చెప్పబడు సర్వప్రకారదోషపరిహారముకొరకు రెండవ అధ్యాయము ఆరంభింపబడుచున్నది అన్నమాట.

విషయము - మొదటి అధ్యాయమందు నిరూపితమైన కారణత్వము విచారింపబడుచున్నది.

సంశయము- "సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్" ఇత్యాదివాక్యములు ప్రధానము స్వతంత్రకారణము- అబ్రహ్మాత్మకమైన ప్రధానమే కారణమని చెప్పుచున్నవా? లేక చిదచిద్విలక్షణమైన బ్రహ్మమే కారణము అని చెప్పుచున్నవా? కపిల, మన్వాది స్మృతులలో పరస్పరవిరుద్ధత ఉండుటచే సంశయము కలుగుచున్నది.

మొదటి అధికరణమందు కపిలస్మృతికి విరోధముగా ఉండుటచే వేదాంతవాక్యములు బ్రహ్మమును జగత్కారణముగా చెప్పుచున్నదని చెప్పుట కుదరదని ఆక్షేపించి దానిని నిరాకరించుచున్నారు.

అయ్యా! కథమ్ స్మృతివిరోధాత్ శ్రుతేః అన్యపరత్వమ్? - స్మృతికి విరోధముగా నుండుటచే శ్రుతికి వేరువిధముగా అర్థమును చెప్పవలెనని ఎట్లు చెప్పుచున్నారు? అని నిందించుచున్నారు. పూర్వమీమాంసలో 'విరోధే తు అనపేక్ష్యం స్యాత్ అసతి హి అనుమానమ్' (1-3-2) అని శ్రుతిప్రాబల్య అధికరణములో ప్రత్యక్షశ్రుతివిరుద్ధమైన స్మృతివచనము అనాదరణీయమనిగదా చెప్పబడుచున్నది! అసతి హి అనుమానమ్- అసతి -ప్రత్యక్షవిరోధే హి స్మృతిమూల శ్రుత్యనుమానమ్- ప్రత్యక్షశ్రుతివిరోధము లేనందుననేకదా స్మృతిమూలమైన శ్రుతి యొక్క అనుమానము ప్రమాణమగును అని అర్థము. అనగా ప్రత్యక్షశ్రుతికిని స్మృతికిని విరోధము వచ్చినచో స్మృతియనునది ఆదరింప తగినది కాదని నిర్ణయము గనుక కపిలస్మృతికి విరోధముగా నుండుటచే శ్రుతిప్రమాణముచే బ్రహ్మమునకు జగత్కారణత్వము చెప్పుట కుదరదని ఆక్షేపించుచున్నారు. అందుచే స్మృతివిరోధముచే శ్రుతికి అన్యపరత్వము చెప్పబడుచున్నది అని ఈ అధికరణమును ఆరంభించుటకు ప్రసక్తియే లేదని ఆక్షేపించుచున్నారు. "సత్యమ్" అని ప్రారంభించుచు దీనికి అర్థాంగీకారముగా సమాధానము చెప్పుచున్నారు. అనగా, శ్రుతివిరోధమున్నచో స్మృతియనునది ఆదరింపతగినది కాదని అంగీకరింతును. ఇచ్చట విశేషముండుటచే ఈ న్యాయమును ప్రయోగించుటలేదు. "ఔదుమ్బరీం స్పృష్ట్వా ఉద్గాయేత్" (మేడిచెట్టును ముట్టుకొని ఉద్గానము చేయవలెను) అని శ్రుతి చెప్పుచున్నది. "ఔదుంబరీం సర్వా వేష్టయిత్వయా"(మేడిచెట్టును వస్త్రముచే చుట్టవలెను, వేష్టనము చేయవలెను) అని స్మృతి చెప్పుచున్నది. స్మృతిలో చెప్పినట్లు మేడిచెట్టును వస్త్రముచే చుట్టుట జరిగినచో శ్రుతిలో చెప్పినట్లు చెప్పినట్లు చెట్టును ముట్టుకొని గానము

(శ్వే.5-2) ఇత్యాదివాక్యైః ఆప్తత్వేన సంకీర్తితేన పరమర్షిణా కపిలేన పరమనిఃశ్రేయసతత్సాధనావబోధిత్వేన ఉప నిబద్ధస్మృత్యుపబృంహణేనవినా అల్పశ్రుతైః మన్దమతిభిః వేదాన్తార్థనిశ్చయ అయోగాత్, యథాశ్రుతార్థగ్రహణే చ ఆప్తప్రణీతాయాః సాంఖ్యస్మృతేః సకలాయా ఏవ అనవకాశప్రసంగాచ్చ స్మృతిప్రసిద్ధ ఏవ అర్థో వేదాన్తవేద్య ఇతి బలాత్ అభ్యుపగమనీయమ్ ఇతి। న చ వాచ్యం బ్రహ్మైకకారణత్వవాదినీనాం ఏవం సతి అనవకాశదోషప్రసఙ్గ ఇతి; ధర్మప్రతిపాదనద్వారేణ(ద్వారా) ప్రాచీనభాగోపబృంహణ ఏవ సావకాశత్వాత్। అస్యాస్తు కృత్స్నాయాః తత్త్వప్రతిపాదనపరత్వాత్ తథాఽనభ్యుపగమే నిరవకాశత్వమేవ స్యాత్। తదిదమాశఙ్కతే- స్మృత్యనవకాశదోషప్రసఙ్గ ఇతి చేత్ ఇతి -

---

చేయుట కుదరదు. ఈ రెంటిలో దేనిని చేయవలెను అను ప్రశ్న వచ్చినపుడు శ్రుతివాక్యము ప్రబలము. శ్రుతికి విరుద్ధముగానున్న స్మృతిని స్వీకరించుటకుదరదు అని పూర్వమీమాంసలో చెప్పబడియుండుటను అంగీకరించుచున్నాము. అచ్చట చెప్పబడిన శ్రుతికి స్మృతినిరపేక్షముగా స్మృతిని అపేక్షించకనే అర్థమును చెప్పుటసాధ్యమే గనుక శ్రుతికి విరుద్ధముగానున్న స్మృతిని ఆదరించరాదుగదా! వేదాంతార్థమును స్మృతియొక్క అవసరము లేకనే నిర్ణయించుట సాధ్యము కాని పక్షమున స్మృతిసహాయముతోనే అర్థనిర్ణయము చేయవలెను. అనేకములైన శాఖలయందున్న వేదాంతవాక్యముల ఉద్దేశ్యము ఏతత్త్వమును చెప్పుటయో మందమతులైన మనకు సాధ్యముగాదుగనుక కపిలమహర్షి రచించిన స్మృతిసహాయముతోనే వేదాంతవాక్యములకు అర్థనిర్ణయము చేయవలెను. ఋషిం ప్రసూతం కపిలం మహాన్తమ్ అని ప్రస్తుతింపబడిన మహర్షిచే రచింపబడిన కపిలస్మృతికి విరోధమున్నచో 'వేదాంతవాక్యములకు ఇది అర్థము' అని అర్థమును నిర్ణయించుట సాధ్యము కాదుగనుక స్మృతిచే శ్రుతికి అతత్పరత్వ ఉపపాదనము విరుద్ధము కాదు. శ్రుతికి ఇది అర్థము అని నిశ్చయించినతరువాతనే శ్రుతికి విరుద్ధమైన స్మృతిఅనునది అనాదరణీయమని ఎట్లు చెప్పుదురు? అదే స్వతః- సహజముగా మనకున్న జ్ఞానముతో సులభముగా అర్థమును నిశ్చయించలేనప్పుడు, స్మృతిని అపేక్షించవలసియుండును. మొదటి అధ్యాయమున చెప్పబడిన తర్కముచేత అర్థము నిశ్చయింపబడినదని మీరు చెప్పుచున్నారు. దానినిగురించి చెప్పవలసినదిలేదు. వచనవిరోధమున్నచో న్యాయము దుర్బలము. కనుక స్మృతిచే ఒక విధముగా అర్థమును నిశ్చయించినచో దానికి విరుద్ధమైన తర్కములు ఆభాసములగును. కనుక స్మృతివచనవిరుద్ధమైన న్యాయముచే శ్రుత్యర్థమును నిర్ణయించుట సాధ్యముకాదు. స్మృతితోనే అర్థమును నిర్ణయించవలెను. ఈ అర్థమును దృష్టిలోనుంచుకొనియే 'స్వత ఏవ అర్థనిశ్చయ సంభవాత్, వేదాంతవేద్య తత్త్వస్య దురవబోధత్వేన' అని సాయించియున్నారు.

అయ్యా! కపిలులు పరమఋషి అని చెప్పుటకు ఏమి ప్రమాణము? వారు పరమఋషిగనే యున్నను బృహస్పతిచే చేయబడిన లోకాయతమతము ఎట్లుఆదరింపతగనిదో అట్లే కపిలస్మృతియును ఆదరింపతగనిదే. స్మృతియొక్క అపేక్ష శ్రుతికి లేదు. న్యాయముచేతనే స్మృనిరపేక్షముగనే అర్థనిర్ణయమైనందున వేరొకదానిని శ్రుతి అపేక్షించుటలేదు అను ఆక్షేపము వచ్చునని సాయించుచున్నారు ఏతదుక్తం భవతి అని. పూర్వమీమాంసలో సకలశ్రేయస్సాధనముగా ఒప్పుకొనబడిన అగ్నిహోత్ర, దర్శపూర్ణమాస, జ్యోతిష్టోమాది కర్మలను యథావిధిగా అంగీకరించినవారై, శ్రుతి, స్మృతి, ఇతిహాస-పురాణములయందు ఋషిం ప్రసూతం కపిలం వంటి వాక్యములచే ఆప్తులుగా చెప్పబడిన పరమఋషియైన కపిలులచే పరమశ్రేయస్సును ఇయ్యగలది ఏది అనియును, దానిని పొందుటకు సాధనము అనగా ఉపాయము ఏది అనియును బాగుగా తెలుసుకొని బోధించిన సాంఖ్యస్మృతిలేకపోయినచో దానిని వివరించుశాస్త్రము లేక అల్పజ్ఞానులైన

॥స్మృత్యధికరణము ॥ 2-1-1 ॥

తత్రోత్తరమ్ – న అన్యస్మృత్యనవకాశదోషప్రసఙ్గాత్–ఇతి। అన్యా హి మన్వాదిస్మృతయో బ్రహ్మైకకారణతాం వదన్తి – యథాऽऽహ మనుః "ఆసీదిదం తమోభూతమ్" (మను.1–5) ఇత్యారభ్య, "తతః స్వయంభూర్భగవాన్ అవ్యక్తో వ్యఞ్జయన్నిదమ్। మహాభూతాదివృత్తౌజాః ప్రాదురాసీత్ తమోనుదః॥" (మను.1–6) "సోऽభిధ్యాయ శరీరాత్ స్వాత్ సిసృక్షు ర్వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్॥"(మను1–8) ఇతి। భగవద్గీతాసు చ, "అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా"(గీ.7–6), "అహం సర్వస్య ప్రభవో మత్తః

మందబుద్ధులమైన మనకు వేదాంతార్థమును నిశ్చయించసాధ్యము కాదు. మనకు తెలిసిన పండితోత్తములు వచించిన, యథార్థమైన అంతరార్థములను తెలుసుకొనక, దానిలోనున్న అర్థమునే తెలుసుకొనుదుమనినచో, ఆప్తులైన కపిలులచే రచింపబడిన సాంఖ్యస్మృతి పూర్తిగా ఉపయోగించువారు, అభ్యసించువారులేనందువలన ఉపయోగములో లేకపోవుటచే కపిలస్మృతిలో చెప్పబడిన ప్రధానమైన అర్థమే వేదాంతముచే అనగా ఉపనిషత్తులచే తెలుపబడుచున్నదని బలాత్ అభ్యుపగమనీయమ్ – అవశ్యము అంగీకరింపబడవలెనని సాంఖ్యులు చెప్పుదురు.

మేము ఇట్లుచెప్పుటచేత బ్రహ్మమునే జగత్కారణముగా చెప్పు మన్వాదిస్మృతులకు అనవకాశదోష ప్రసంగ మనునది – వాటిని ఉపయోగించకపోవవలసివచ్చునే అని శంకించనవసరము లేదు. మన్వాదిస్మృతులు ధర్మములను ప్రతిపాదించు పూర్వమీమాంసకు ఉపబృంహణములు గనుక సావకాశత్వము అనగా ధర్మములను తెలుపుట అను ఉపయోగము ఉన్నదని అర్థము. కపిలస్మృతి అంతయు తత్త్వమునే ప్రతిపాదించుటచేత, దానికి వేరుప్రయోజనము లేదు గనుక, దానిప్రకారము తత్త్వనిర్ణయము చేయకపోయినచో, కపిలస్మృతియనునది ఏవిధముగను ఉపయోగ పడక పోవును. అనగా నిరవకాశత్వమే ఉండును. ఇట్లు సూత్రకారులే పూర్వపక్షమును స్మృత్యనవకాశదోషప్రసఙ్గః ఇతి చేత్ అని సాయించుచున్నారు.

సిద్ధాంతము– ఈ ఆక్షేపమునకు ***న అన్యస్మృత్యనవకాశదోషప్రసఙ్గాత్*** అని పరిహారమును కటాక్షించు చున్నారు. కపిలస్మృతితప్ప ఇతరములైన మన్వాదిస్మృతులన్నియు బ్రహ్మమొక్కటే జగత్తునకు కారణమని చెప్పుచున్నవి. మనువు ఇట్లు చెప్పుచున్నాడు – *"ఆసీత్ ఇదం తమోభూతం అప్రజ్ఞాతం అలక్షణమ్। అప్రతర్క్యం అవిజ్ఞేయం ప్రసుప్తమివ సర్వతః॥ తతః స్వయంభూః భగవాన్ అవ్యక్తో వ్యంజయన్ ఇదమ్। మహాభూతాది వృద్ధౌజాః ప్రాదురాసీత్ తమోనుదః॥ యోసౌ అతీంద్రియగ్రాహ్యః సూక్ష్మః అవ్యక్తః సనాతనః। సర్వభూతమయః అచిన్త్యః స ఏష స్వయం ఉద్బభౌ। సోభిధ్యాయ శరీరాత్ స్వాత్ సిసృక్షుః వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జ ఆదౌ తాసు వీర్యం అపాసృజత్"* (మను 1–15,6,8).

ధర్మాన్ నః వక్తుమర్హసి – మాకు ధర్మములనుగురించి ఉపదేశించవలెనని మహర్షులు ప్రార్థించగా, మను భగవానుడు ధర్మములను వారికి ఉపదేశించుచున్నారు. వర్ణాశ్రమధర్మములు భగవదారాధనరూపములు. వాటిని ఆరాధ్యుడైన భగవానునిగురించి తెలుసుకొనక అనుష్ఠించలేముగనుక, మొదట ఆరాధ్యుడైన భగవానుని స్వరూపమునుగురించి "ఆసీదిదం తమోభూతమ్" అని ఆరంభించి ఏడుశ్లోకములలో చెప్పుచున్నారు. పరమాత్మకు పరమకారణత్వమును చెప్పుటకు వేదాంతములలో అనగా ఉపనిషత్తులలో సృష్టికి పూర్వము ప్రళయమును చెప్పియుండుటచే మొదట ప్రళయమును చెప్పుచున్నారు. సుబాలోపనిషత్తులో చెప్పబడినట్లు "ఆసీత్ ఇదం తమోభూతమ్" అని. 'ఇదం తమోభూతం ఆసీత్'. "పృథ్వీ అప్సు లీయతే" అని పృథివ్యాదులకు తమకారణమందు లయమును వైయధికరణ్యేన ఉపనిషత్తులో చెప్పబడినది. అయినను, సత్కార్యవాదమును ముఖ్యముగా చెప్పవలెనని అభిప్రాయముతో సామానాధికరణ్యేన – ఇదం తమోభూతమ్–

అనినారు. ఇదం– ఇప్పుడు మనము చూచుచున్న ఈ జగత్తు అనునది– తమోవస్థను పొందియున్నది. తమసి లీయతే అని శ్రుతిలో చెప్పబడినదానికి అర్థము తమోऽవస్థమైన కారణము కంటికి తెలియదుగనుక అట్టి వస్తువు లేదనియే చెప్పవలెను. ఒక వస్తువు ఉన్నచో అది కంటికి కనబడును. తెలియలేదు అను కారణముచే ఆ వస్తువు శశవిషాణము, గగనకుసుమము వలె లేదని చెప్పవలెను. "యదిస్యాత్ –ఉపలభ్యేత – యతో నోపలభ్యతే అతో నాస్తి" అని యోగ్యానుపలబ్ధిచే నిరస్తశంకసంభవించగా, దానిని వ్యావర్తించుచున్నది అప్రజ్ఞాతం అను పదము. ప్రకృష్టం జ్ఞానం అపరోక్షజ్ఞానం, తేన విషయీకర్తుం అశక్యమ్ – దానిచే కంటితో ప్రత్యక్షముగా చూచుట కుదరదు అని అర్థము. అయోగ్యత్వాత్ అనుపలబ్ధిః– వస్తువు లేదుగనుక అనుపలబ్ధి అనునది లేదు. అనగా కంటితో చూచుటకు యోగ్యత లేనిదిగనుక అనుపలబ్ధి అని అర్థము. దీనికి కారణము అలక్షణము అనుచున్నారు. ఒక వస్తువు రూపముగలదైయున్నచో, కంటికి తెలియును ఈ వస్తువనునది రూప, రస, గంధ, స్పర్శాది గుణములు లేనిది. అందుచే దానిని చూచుటకు శక్యము కాదు. కార్యములలో రూపాదిమత్త్వదర్శనాత్ (కార్యములలో వస్తువులను రూపమున్నదిగా చూచుటచే.) కారణమందు రూపములేక కార్యమందు రూపమున్నదిగనుక కారణముకూడ రూపాదిగుణవిశేషమున్నదిగా అంగీకరించవలెను. కనుక అలక్షణము. గుణశూన్యమని చెప్పుట ఉపఎన్నముగాదన్నచో, అప్రతర్క్యమ్. ప్రతర్కః అనగా బాహ్య తర్కః, తత గోచరభూతమ్– బాహ్యవిషయములలో మనము చెప్పు తర్కమునకు గోచరముకానిది. లేక అప్రజ్ఞాతమ్ అని ప్రత్యక్షగోచరముకాదు అని చెప్పుటచే అప్రతర్క్యమ్ – అనుమానమునకు గోచరముకాదు అని చెప్పబడినది. తమః (పరే) ఏకీ భవతి అను వాక్యమందు చెప్పబడినట్లు అవిభాగావస్తత్వం – విడదీసి చెప్పుటకు సాధ్యముకాని అతిసూక్ష్మమైన అవస్థను తమస్సు పొందియుండుటను, అవిజ్ఞేయమ్ అని చెప్పుచున్నది. విజ్ఞానమ్ – విభాగేన జ్ఞానమ్. పాలలో నీళ్ళను కలిపినచో పాలను నీళ్ళను ఎట్లు విడదీసి చూచుట సాధ్యము కాదో అట్లే పరబ్రహ్మమునుండి తమస్సును వేరుగా చూచుటకు సాధ్యము కాని అవస్థను పొందియున్నది అని అర్థము. ఇట్లైనచో, స్వరూపైక్యమును చెప్పుచున్నదని అర్థమా? అన్నచో, కాదు. ప్రసుప్తమివ సర్వతః – మనము నిదురించునపుడు అంతర్యామిగానున్న పరమాత్మనుండి పృథగ్వ్యవహారానర్హావస్థ మాత్రమేగాని స్వరూపైక్యము ఎట్లు లేదో, అట్లే చిదచిదాత్మకమైన జగత్తునకు పరమాత్మనుండి పృథగ్వ్యవహారానర్హమైన కలయికేతప్ప స్వరూపైక్యములేదు అని అర్థము. నిద్రలో అన్నివిధములుగను సామ్యముయొక్క వ్యావృత్తిని సర్వతః అను పదము తెలుపుచున్నది. ప్రకృత్యధికరణ మందు "సుషుప్తౌ ఏకదేశలయః। అత్ర తు సర్వ లయః' ఇత్యర్థః అని కటాక్షించియుండుట గమనీయము.

ఇక రెండవ శ్లోకమునకు అర్థమును చెప్పుచున్నాము. తతః= సృష్టికాలము ప్రాప్తమగుటతో, స్వయంభూః = భగవానుడైన శ్రీమన్నారాయణుడు భగవానునికి కారణాంతరసద్భావకృత ఉత్పత్తి ప్రళయములు లేవని తెలుపుటకు స్వయంభూః అనుచున్నారు. పరమకారణమునే స్వయంభూశబ్దము చెప్పును. స్వయంభూశబ్దము నారాయణునే చెప్పును. భారతమందు "పురా నారాయణోదేవః స్వయంభూః ప్రపితామహః" అని ఆరంభించి, "తతః స భగవాన్ తోయే బ్రహ్మాణమ్ అసృజత్ స్వయమ్" అనియు, మోక్షధర్మమందు "నారాయణో జగన్మూర్తిః" అని ఆరంభించి "తతః తేజోమయమ్ దివ్యం పద్మం సృష్టం స్వయంభువా। తస్మాత్ పద్మాత్ సమభవత్ బ్రహ్మా వేదమయో నిధిః॥" అనియు, ఆశ్వమేధికపర్వమున "విష్ణురేవ ఆది సర్గేషు స్వయంభూర్భవతి ప్రభుః" అనియు చెప్పియుండుట గమనించవలెను. కనుక స్వయంభూ శబ్దము నారాయణునే చెప్పును. దేవతావిశేషమును నిర్ణయించుటకును, కారణత్వోపయోగిగుణపౌష్కల్య జ్ఞాపనార్థము భగవాన్ అని చ శబ్దము ప్రయోగింపబడినది. "తత్ర పూజ్యపదార్థోక్తిః పరిభాషా సమన్వితః। శబ్దోऽయమ్

సర్వం ప్రవర్తతే"(గీ.10-8), ఇతి చ। మహాభారతే, "కుతః సృష్టమిదం సర్వం జగత్ స్థావరజఙ్గమమ్। ప్రలయే చ కమభ్యేతి తన్మే బ్రూహి పితామహ॥"(శాంతి.మో.2.3.4) ఇతి పృష్ట ఆహ, "నారాయణో జగన్మూర్తిః అనన్తాత్మా సనాతనః"ఇతి॥ తథా "తస్మాత్ అవ్యక్తముత్పన్నం త్రిగుణం ద్విజసత్తమ" ఇతి, "అవ్యక్తం పురుషే బ్రహ్మన్ నిష్క్రియే సంప్రలీయతే" ఇతి చ। ఆహ చ భగవాన్ పరాశరః, "విష్ణోః సకాశాత్ ఉద్భూతం జగత్ తత్రైవ చ స్థితమ్। స్థితిసంయమకర్తాఽసౌ జగతోఽస్య జగచ్చ సః"(వి.పు.1-1-31) ఇతి। ఆహ చ ఆపస్తమ్బః "పూః ప్రాణినః సర్వ ఏవ

నోపచారేణ అన్యత్ర హి ఉపచారతః॥"అని ప్రమాణము చెప్పుచున్నది. ఇదం వ్యంజయన్- వ్యష్టిరూప కార్యజాతమును వ్యంజయితుమ్- వ్యంజింపచేయుటకును, మహాభూతాది వృత్తౌజాః- వ్యష్టికారణమైన పృథివ్యాదిమహాభూతములు, ఆదిశబ్దముచే వాటికి కారణభూతమైన మహదహంకారములను గ్రహించవలెను. తేషు - ప్రవృత్తసంకల్పజ్ఞానరూప తేజస్సులు. తదర్థమ్ అవ్యక్తః ప్రాదురాసీత్- దానికొరకు అవ్యక్తము సృష్టింపబడినది. అనగా పూర్వము అవిభక్త తమశ్శరీరకుడైన భగవానుడు నారాయణుడు వ్యష్టిసృష్టికి కారణమైన తన్మాత్ర, అహంకారములను సృష్టించుటకు స్వసంకల్పముచే విభక్తతమశ్శరీరకమైన అక్షరావస్థను పొంది అవ్యక్తావస్థప్రకృతిశరీరకునిగా అయ్యెనని అర్థము.

మూడవ శ్లోకమునందు సమష్టి వ్యష్టి సృష్టులనుగురించి సూక్ష్మముగా చెప్పి, నాలుగవ శ్లోకమందు సమష్టిని వేరుగా సోఽభిధ్యాయ అని చెప్పుచున్నారు. అభిధ్యానమ్= సంకల్పము. స్వరూపమే సమష్టి, వ్యష్టి రూపముగా పరిణమించినదనినచో, చెప్పబడిన నిర్వికారత్వ, నిర్దోషత్వాదులకు విరోధము వచ్చును గనుక, శరీరాత్ స్వాత్- తనయొక్క శరీరమునుండి సృష్టించెను అనిరి. శరీరశబ్దముచే తమో అవ్యక్తావస్థం చిత్ సంశ్లిష్టం- చేతనునితో కలసియున్న అచిద్వస్తు చెప్పబడుచున్నది. సిసృక్షుః వివిధాః ప్రజాః - (వ్యష్టిసృష్టయే ఇత్యర్థః) వ్యష్టిసృష్టిని చేయుటకొరకు.

అప ఏవ ససర్జాదౌ (మను. 1. 8) అప్పు(జలము)లను మొదట సృష్టించెను. అప్ శబ్దము అండకారణమైన సమస్తతత్త్వమును చెప్పునదిగా గ్రహించవలెను. పృథ్వీమయమైన అండమునకు పూర్వమున్న కారణము అప్‌గనుక, దానిని మొదట చెప్పుచున్నారు. "తా ఇమా ఆపః, తత్ హిరణ్యం అండం అభవత్" అను శ్రుతిలోని అప్‌శబ్దమునకు వివరణమైన ఇచట చెప్పబడిన అప్‌శబ్దముయొక్క అర్థము పూర్వమే "మహాభూతాని వృత్తౌజాః". ఇది మొదటిదగుటచేత చెప్పబడినది. అపఏవ అన్నదానిలోని ఏవకారముచే త్రివృత్కరణముచేయబడని అప్పుచెప్పబడినది. అనగా, త్రివృత్కరణమును వ్యావర్తించుచున్నది. "తాసు వీర్యం అపాసృజత్" వీర్యము త్రివృత్కరణముచే సృష్టించబడిన అండోత్పాదన శక్తిని అప్పులలో పెట్టెనని అర్థము. త్రివృత్కరణము చేయబడని మహాభూతములు అన్నమును సృష్టింప సమర్థములు కావు. అందుచే త్రివృత్కరణమును చేసెనని చెప్పుటను ఇచ్చట అనుసంధించుకొనవలెను.

భగవద్గీతలో "అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా"(7-6) (నేను సమస్తప్రపంచమునకును ఉత్పత్తి-కారణముగను, లయకారణముగను ఉన్నాను), "అహం సర్వస్య ప్రభవః మత్తస్సర్వం ప్రవర్తతే"(10-8) (నేను అన్నింటికిని ఉత్పత్తికారణమైనవాడను. అంతయు నావలననే ప్రవర్తించుచున్నది.)అని చెప్పబడియుండుటను గమనించ వచ్చును. మహాభారతమందు "కుతస్సృష్టం ఇదం సర్వం జగత్ స్థావరజంగమం ప్రళయే చ కమప్యేతి తన్మే బ్రూహి పితామహ!"(శాంతి.మోక్ష. 2. 3. 4) ఓ తాతా! ఈ స్థావరజంగమమైన జగత్తు అంతయు ఎవనినుండి సృష్టింపబడినది? ప్రళయకాలమందు ఎవనిలో లయమును పొందుచున్నది? అనువిషయమును నాకు చెప్పుము అని ప్రశ్నించుటయు, పితామహుడైన భీష్ముడు - "నారాయణో జగన్మూర్తిః అనన్తాత్మా సనాతనః" (నారాయణుడు జగత్తును శరీరముగా

గుహాశయస్య అహన్యమానస్య వికల్మషస్య" (ఆప.ధర్మ.22-6) ఇత్యారభ్య, "తస్మాత్ కాయాః ప్రభవన్తి సర్వే స మూలం శాశ్వతికః స నిత్యః(ఆప.ధర్మ.23-1-2)ఇతి।

యది కపిలస్మృత్యా వేదాన్తవాక్యార్థవ్యవస్థా స్యాత్, తదా ఏతాసాం సర్వాసాం స్మృతీనాం అనవకాశత్వరూపో మహాన్ (అయం) దోషః ప్రసజ్యేత। అయమర్థః - యద్యపి వేదాన్తవాక్యానాం అతిక్రాన్తప్రత్యక్షాది

గలవాడు, సర్వాంతర్యామియైనవాడు) అని చెప్పుచున్నాడు. "తస్మాత్ అవ్యక్తం ఉత్పన్నం త్రిగుణం ద్విజసత్తమ" (పరమాత్మనుండి సత్వము, రజస్, తమస్ అను మూడు గుణములుగల అవ్యక్తము - ప్రకృతి సృష్టమయ్యెను.)అనియు, "అవ్యక్తం పురుషే బ్రహ్మన్ నిష్క్రియే సంప్రలీయతే" (అవ్యక్తము పరమపురుషునియందు లయమును పొందుచున్నది) అనియు చెప్పబడినది.

పరాశరభగవానుడు చెప్పుచున్నారు - "విష్ణోస్సకాశాదుద్భూతం జగత్ తత్రైవ చ స్థితమ్। స్థితి సంయమకర్తా అసౌ జగతోऽస్య జగచ్చ సః"(వి.పు.1-1-31) (ఈజగత్తు విష్ణువునుండి సృష్టింపబడినది. వానియందే ఉన్నది. వానిచేతనే రక్షింపబడుచున్నది. వానిచేతనే వెనుకకు తీసికొనబడుచున్నది. అందుచే జగత్తును అతడే)

ఆపస్తంబులు చెప్పుచున్నారు.- "పూః ప్రాణినః సర్వ ఏవ గుహాశయస్య అహన్యమానస్య వికల్మషస్య" (ఆప.ధ.22.6) గుహాశయస్య- గుహాశబ్దము ప్రకృతిని(శరీరమును) చెప్పుచున్నది. ప్రకృతినుండి వేరుగా విడదీయ సాధ్యముకానట్లు దానితో కలసియుండుటచే గుహాశయుడు అని ఆత్మను చెప్పుచున్నది.శరీరమును వేరుచేసి నశింప చేసినను ఆత్మను నశింపచేయుట సాధ్యము కాదని అహన్యమానస్య అను పదము చెప్పుచున్నది. అతడు వికల్మషుడు అనగా నిర్లేపనుడు - కల్మషములు అంటనివాడు. ఇట్టి ఆత్మకు "సర్వ ఏవ ప్రాణినః"= బ్రహ్మాదిస్తంబపర్యన్తమైన ప్రాణాదిమత్తైన సంఘాతములు, పూః= పురము, శరీరము ఉపయోగస్థానము. "పరమేష్ఠీ విభాజః తస్మాత్ కాయాః ప్రభవన్తి సర్వే స మూలమ్ శాశ్వతికః స నిత్యః" (ఆప.ధ.ప్ర1-8,ఖం.23.సూ27) (..సత్యజ్ఞానాదిస్వరూపుడైన ఆ ఆత్మయనువాడు పరమేష్ఠీ= పరమే స్వరూపే తిష్ఠతి ఇతి పరమేష్ఠీ. విభాజః= విభజతి ఆత్మానం దేవమనుష్యాదిరూపేణ- నానాశరీరానుప్రవేశేన ఇతి విభాక్ తస్మాత్ విభాజః. నిమిత్తభూతుడైన వానినుండి "సర్వే కాయాః"= దేవమనుష్యాది శరీరములు, ప్రభవన్తి= కలుగుచున్నవి. స= అతడు, మూలమ్= ప్రపంచసృష్టికి మూలకారణము. సః= అతడు నిత్యుడు. అవినాశి= నాశము లేనివాడు, శాశ్వతికః= ఏకరూపుడు, వికారములు లేనివాడు.) దీనివలన అన్ని అచేతన శరీరములను భగవానుడు సృష్టిస్తున్నాడని ఆపస్తంబులు భావించుచున్నారని అనుకొనకూడదని చెప్పుటకు పూః ప్రాణిః అని వెనుకటి సూత్రమునెత్తుకొనిరి. ఇందుచే చేతనాచేతనములన్నియు భగవానునిచే సృష్టింపబడినవేనని ఆపస్తంబులు భావించిరని చూపబడుచున్నది. కపిలస్మృతిని ఉపయోగించి వేదాంతవాక్యార్థవ్యవస్థను చేసినట్లైతే, తదా= అప్పుడు వెనుక చెప్పిన మన్వాదిస్మృతులకు అనవకాశత్వరూపమైన పెద్దదోషము వచ్చును. నను= ఉప బృంహణమును అపేక్షించలేదు గనుక, కపిలస్మృతి ఉపేక్షింపబడుచున్నదని చెప్పకూడదు. మన్వాది స్మృతులు పూర్వకాండంలో చెప్పబడినవాటికి ఉపబృంహణములు. కనుక వాటికి సావకాశత్వము చెప్పబడినది. కపిలుడు అప్పుడు అనుటకు ప్రమాణమును చూపబడినది. ఇట్లుండగా, కపిలస్మృతిని వదలి స్మృత్యంతరములను ఉపబృంహణములుగ గ్రహించుటకు కారణమేమి? అను శంక ఉదయించగా - అయమ్ అర్థః అని ప్రారంభించి సమాధానమును చెప్పు చున్నారు. యద్యపి వేదాంతవాక్యములు ప్రత్యక్షాది ప్రమాణములచే తెలియని అర్థములను ప్రతిపాదించుచున్నవి,

॥స్మృత్యధికరణము ॥ 2-1-1 ॥

సకలేతరప్రమాణసంభావనా భూమిభూతార్థప్రతిపాదనపరత్వాత్ తదర్థవైశద్యాయ అల్పశ్రుతానాం ప్రతిపత్తౄణాం తదుపబృంహణం అపేక్షితమ్, తథాపి తదర్థానుసారిణీనాం ఆప్తతమప్రణీతానాం బహ్వీనాం స్మృతీనాం తదుపబృంహణాయ ప్రవృత్తానాం అనవకాశత్వం మా ప్రసాఙ్క్షీత్ ఇతి శ్రుతివిరుద్ధార్థా కపిలస్మృతిః ఉపేక్షణీయా। ఉపబృంహణం చ శ్రుతిప్రతిపన్నార్థవిశదీకరణమ్। తచ్చ విరుద్ధార్థయా స్మృత్యా న శక్యతే కర్తుమ్।

కనుక అల్పశ్రుతులచే వేదాంతవాక్యముల అర్థములను విశదముగా తెలుసుకొనుట సాధ్యముకాదు. అందుచే అల్ప శ్రుతులు ఉపబృంహణముల సహాయముతోనే వాటి అర్థములను తెలుసుకొనవలెను అనుటచేత ఉపబృంహణములు అపేక్షింపబడుచున్నవని మీరు చెప్పుచున్నారు. తథాపి, అట్లైనను వాటి అర్థములననుసరించిన కపిలులు తప్ప మన్వాది ఆప్తతములచే ప్రణీతములైన ఉపబృంహణములను వేదార్థవిశదీకరణార్థము ప్రవృత్తములైన అనేకస్మృతులకు అనవకాశదోషము సంభవించకూడదని శ్రుతికి విరుద్ధమైన అర్థములు ప్రతిపాదించుచున్న కపిలస్మృతి ఉపేక్షింపబడవలెను.

ఆప్తులు అనగా వారు యథావస్థితవస్తుదర్శులుగ – ఒక వస్తువును ఉన్నదానిని ఉన్నట్లుగనే తెలుసుకొనిన వారుగ, ఉండవలెను. అంతేకాక, యథాదృష్టార్థవాదులుగను ఉండవలెను. చూచినదానిని చూచినట్లుగనే చెప్పవలెనుగాని దానిని మార్చియో చిలవలు పలవలు చేర్చియో చెప్పకూడదు. ఈవిధమైన వారే ఆప్తులనబడుదురు. "ఆప్తతమశబ్దస్య అయం భావః – యథావస్థిత వస్తుదర్శిత్వం, యథాదృష్టవాదిత్వం చ ఇతి ద్విధా ఆప్తిః॥" ఇచ్చట "ఋషిం ప్రసూతం కపిలం మహాన్తమ్" అనుటచే కపిలులకు ఋషిః మంత్రద్రష్టారః అని మంత్రద్రష్టలను దర్శించినవారుగను, అతీంద్రియార్థములను కొన్నింటిని తెలసినవారుగను మహర్షిత్వము ఉపపన్నమగుచున్నది. మన్వాదులు మాత్రము "యద్వై కించ మనుః అవద త్తద్భేషజమ్"(యాజు–2–3) మనువు దేనిని చెప్పినను అది సంసారమను వ్యాధికి మందనియు, "సహోవాచ వ్యాసః పారాశర్యః"(పరాశరుల కుమారుడగు వ్యాసులవారు చెప్పిరి) అనియు, అంతను యథాస్థితముగా చూచియు, చూచినదానిని చూచినట్లే చెప్పుటయు చేయుచున్నారన్నచో, మన్వాదులు ఆప్తతములగుచున్నారు. కపిలులు పెద్దవారు అన్నచో, ఆప్తులు అని యర్థమే తప్ప ఆప్తతములు కారు. ఉపబృంహణమనగా అది శ్రుతి ప్రతిపాదించినదాని అర్థమును విశదీకరించునదిగా నుండవలెను. శ్రుతివిరుద్ధమైన అర్థమును ప్రతిపాదించు స్మృతి ఎప్పటికిని ఉపబృంహణము కానేరదు.

కనుక శ్రుతికి విరుద్ధమైన అర్థమును చెప్పు కపిలస్మృతి ఉపేక్షింపతగినది. శ్రుతివిరుద్ధార్థాః– న్యాయానుగృహీత శ్రుతికి విరుద్ధమైన అర్థము అని తాత్పర్యము. ఈ అర్థమును వివరించి చెప్పుదుము. సాంఖ్యులు "నహి వచనవిరోధే న్యాయః ప్రవర్తతే" (స్మృతికి విరోధముగా ఉన్న న్యాయము దుర్బలము)అందురు. అనగా న్యాయానుగృహీతమైన (అనుసరించియున్న) శ్రుతికంటెను, స్మృత్యనుగృహీతమైన శ్రుతి ప్రబలము అనుచున్నారు. ఇట్లు చెప్పుట సరికాదు. న్యాయవిరుద్ధస్మృత్యనుగృహీతశ్రుతికంటెను న్యాయమునకు విరోధములేనిదియు, స్మృతిని అనుసరించి యున్నదియునగు శ్రుతి ప్రబలము. అనగా న్యాయముననుసరించకుండ స్మృతికిమాత్రము తగియున్న శ్రుతికంటెను న్యాయము, స్మృతి– ఈ రెంటికిని తగియున్న శ్రుతి ప్రబలము అని తాత్పర్యము. "ఋషిం ప్రసూతం కపిలం మహాంతం" అని చెప్పబడిన కపిలమహర్షియొక్క స్మృత్యనుగృహీతశ్రుతికంటె, ఆప్తతములైన మహర్షులచే ప్రసాదింపబడిన స్మృతికి తగినట్లున్న శ్రుతియనునది ప్రబలము. ఏకస్మృత్యనుగృహీత శ్రుతికంటెను బహుస్మృత్యనుగృహీతశ్రుతి ప్రబలము – గొప్పది. కనుక ఆప్తతములచే ప్రసాదింపబడిన న్యాయానుగృహీతానేకస్మృత్యనుగృహీతశ్రుతి, ఆప్తులనిమాత్రము చెప్పదగిన

న చ ఏతాసాం స్మృతీనాం ప్రాచీనభాగోదితధర్మాంశవిశదీకరణేన సావకాశత్వమ్; పరబ్రహ్మభూత పరమ పురుషారాధనత్వేన ధర్మాన్ విదధతీనాం ఏతాసాం ఆరాధ్యభూతపరమపురుషప్రతిపాదనాభావే సతి తదారాధనభూతధర్మప్రతిపాదన అసంభవాత్। తథా హి పరమపురుషారాధనరూపతా సర్వేషాం కర్మణాం స్మర్యతే, "యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః॥"(గీ. 18-46), కపిలమహర్షిచేత ప్రసాదింపబడిన న్యాయవిరుద్ధమైన ఏకస్మృత్యనుగృహీతశ్రుతికంటెను ప్రబలము అని తాత్పర్యము. వేరొక దోషమును చెప్పుచున్నారు- "ఉపబృంహణం చ శ్రుతిప్రతిపన్నార్థవిశదీకరణమ్"- (ఉపబృంహణమనునది శ్రుతిలో లభించదగిన అర్థమును వివరించి చెప్పునది). అది శ్రుతికి విరుద్ధమైన అర్థమును చెప్పు స్మృతిచే సాధ్యము కాదు. విరుద్ధార్థతయా న్యాయానుగుణస్మృత్యనుగృహీతమైయున్న శ్రుతికి విరుద్ధమైన అర్థమును చెప్పు స్మృతి ఉప-బృంహణము కానేరదు అని అర్థము. దీనిచే కపిలస్మృతికి ఉపబృంహణానుపపత్తి చెప్పబడినది.

మన్వాదిస్మృతులకు సావకాశత్వము చెప్పుటకు సమాధానమును "న చ ఏతాసాం" అని ప్రారంభించి చెప్పుచున్నారు. పూర్వకాండలో చెప్పబడిన ధర్మాంశ-కర్మలనుగురించి వివరించిచెప్పుటచే మన్వాదిస్మృతులకు సావకాశత్వము చెప్పుట సరికాదు. పరబ్రహ్మరూపపరమపురుషారాధనత్వేన (ఆరాధనముగా) ధర్మాన్- కర్మలను విధించు ఈ స్మృతులు ఆరాధ్యుడైన పరమపురుషుని ప్రతిపాదించలేదన్నచో, (పరమపురుషునివిషయముగురించి ఈ స్మృతులు చెప్పలేదన్నచో) భగవదారాధనభూతకర్మప్రతిపాదకము సంభవించనే సంభవించదు. అనగా, ఆరాధ్యుడైన భగవానునిగురించి తెలుసుకొనిన తరువాతనే కదా అతడిని ఆరాధించుటను గురించిన కర్మలను చెప్పుట సాధ్యము! ఆరాధ్యుడు లేక ఆరాధనమగు కర్మలనుగురించి చెప్పుట వ్యర్థముగాదా?

అస్థిరమైన కర్మలు కాలాంతరమందు సంభవింపగలఫలమును ఇచ్చుట సద్వారకముగనే -అనగా మరియొకదానిద్వారానే, ఇచ్చును. ఈ విషయమందు కృష్యాదులకు అంకురాదిద్వారకత్వవత్ సాగుచేయువానికి ధాన్యము మొలక ఎత్తి దానిద్వారానే పంట చేతికందినట్లు యాగాదికర్మలకు చేతనద్వారా లేక అచేతనమైన అపూర్వము ద్వారా ఫలము లభించునని చెప్పుచున్నవా? లేక రాజసేవ మొదలైనవి చేయుటచే దానిచే సంతుష్టుడైన చేతనుడైన రాజు ఫలమును ఇచ్చుటవలె ఇచ్చుటకూడ, ఈతడు చేయు కర్మలచే సంతుష్టుడైన చేతనుడు ఫలమును ఇచ్చుచున్నాడా? ఒకడు చేయు కర్మకు ఫలము అచేతనునిద్వారానా లేక చేతనునిద్వారానా అని ప్రశ్నకు తాత్పర్యము. సర్వఫలములును లభించుచున్నవా? చేతనునిద్వారానే లభించుచున్నవని శ్రుతి చెప్పుచున్నది. అనగా "స ఏవ ఏనం భూతిం గమయతి" (వాయుదేవతను ఉద్దేశించి యాగమును చేయుటచే యాగముచే ఆరాధింపబడి, సంతసించిన ఆ వాయుదేవత ఈ కర్మను చేసినవాడు కోరిన ఐశ్వర్యమును ఇచ్చుచున్నాడు) అని శ్రుతి స్పష్టముగా చెప్పుచున్నది. అచేతనము ఫలమును ఇచ్చుచున్నట్లు చెప్పినచో, శ్రుతిచెప్పునది ఉపపత్తిమత్తు కానేరదుగనుక చేతనుడే ఫలమునిచ్చుచున్నాడని చెప్పవలెను. అనగా సర్వకర్మసమారాధ్యుడైన పరమాత్మ శ్రీమన్నారాయణుడే అన్నిఫలములను ఇచ్చుచున్నాడు. కనుక మన్వాది స్మృతులు పూర్వకాండమందు చెప్పబడిన కర్మలనుగురించి ఉపబృంహణము చేయునని చెప్పినను కర్మలచే ఆరాధింపబడు ఆరాధ్యుడైన పురుషునియు ఆ స్మృతులు చెప్పుచున్నవని వెనుక మన్వాదిస్మృతులను చెప్పి విశదముగా వివరించియున్నారు. ఇక కర్మలు భగవదారాధనరూపములు అను విషయమందు స్మృతిప్రమాణములను చూపుచున్నారు. "యతః ప్రవృత్తిః భూతానాం యేన సర్వం ఇదం తతమ్। స్వకర్మణా తం అభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః॥" (భ.గీ. 18-46) (ప్రాణులయొక్క

"ధ్యాయేన్నారాయణం దేవం స్నానాదిషు చ కర్మసు। బ్రహ్మలోకమవాప్నోతి న చేహావర్తతే పునః॥"(దక్ష స్మృతిః), "యైః స్వకర్మపరైః నాథ నరైః ఆరాధితో భవాన్। తే తరన్త్యఖిలామేతాం మాయాం ఆత్మవిముక్తయే॥" (వి.పు. 5-30-16) ఇతి। న చ ఐహికాముష్మికసాంసారికఫలసాధనకర్మప్రతిపాదనేన ఏతాసాం సావకాశత్వమ్; యతస్తేషామపి కర్మణాం పరమపురుషారాధనత్వమేవ స్వరూపమ్। యథోక్తమ్, "యేప్యన్యదేవతాభక్తా యజన్తే శ్రద్ధయాऽన్వితాః। తేऽపి మామేవ కౌన్తేయ! యజన్త్యవిధిపూర్వకమ్॥ అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ। నతు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే॥"(గీ.9-23-24)ఇతి; తథా, "యజ్ఞైస్త్వమిజ్యసే నిత్యం

ఉత్పత్తి, స్థితి వ్యాపారములన్నియు ఎవని అధీనములో, ఎవనిచే ఇదంతయు వ్యాపించబడియున్నదో, చుట్టబడియున్నదో, ఆ సర్వేశ్వరుని (నన్ను) తనకు విధింపబడిన వర్ణాశ్రమధర్మములచే బాగుగా ఆరాధించి, నాయొక్క అనుగ్రహముచేతనే నన్ను పొందుట అను స్థితిని పొందుచున్నాడు. ఇవన్నియు నాచేతనే వ్యాపింపబడియున్నవి). "అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా। మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ॥"(భ.గీ) మొదలైనవాటిచే చెప్పబడినది. "ధ్యాయేత్ నారాయణం దేవం స్నానాదిషు చ కర్మసు। బ్రహ్మలోకమవాప్నోతి న చ ఇహ ఆవర్తతే పునః"(దక్షస్మృతి) (స్నానాదికర్మలను అనుష్ఠించునపుడు నారాయణుని ధ్యానించవలెను. దానిచే బ్రహ్మలోకమును పొందుచున్నాడు. తిరిగి జన్మ అనునది వానికి లేదు). "యైః స్వకర్మపరైః నాథ నరైః ఆరాధితో భవాన్। తే తరన్తి అఖిలామేతాం మాయాం ఆత్మవిముక్తయే॥"(వి.పు.5-30-16) (ఎవరు తమ కర్మానుష్ఠానములచే భగవానుడైన మిమ్మును ఆరాధించుదురో, వారు సర్వపుణ్యపాపకర్మలనుండియు విడిపింపబడుచున్నారు) (మోక్షమును పొందుటకొరకు)

అత్ర అయం అభిప్రాయః- పూర్వభాగము ఉపబృంహణపరముగా ఉన్నను, మన్వాదిస్మృతులు కర్మారాధ్యుడైన భగవానుని ప్రతిపాదించుటయే ఆశయముగా గలవి. ఉపనిషద్భాగోపబృంహణపరమై యుండుటచేతనే ఇతరవిషయములను ప్రతిపాదింపకుండుటచే నిరవకాశమైన ఇతిహాసపురాణములు భగవానుని ప్రతిపాదించుట యందే అధికమైన ఆశయముగలవి. ఇతిహాసపురాణములలో చెప్పబడు యాగాదికర్మలు భగవదుపాసనాంగముగా చెప్పబడినదిగా గ్రహించవలెను. ధర్మశాస్త్రములలో బ్రహ్మకీర్తనము - పరమాత్మనుగురించి చెప్పుట - కర్మలచే ఆరాధింప బడువాడు పరమాత్మయే అని తెలుపుటకొరకే.

ఫలాభిసంధిరహితముగా చేయు కర్మలు భగవదారాధనరూపములగును. కర్మలు ఫలమునిచ్చుట అనగా, భగవదారాధనరూపముగా లేనిచో, కర్మలనుగురించి చెప్పు శాస్త్రమునకు బ్రహ్మమును గురించి చెప్పుటలో తాత్పర్యములేదను ఆక్షేపము రాగా, "న చ ఐహికాముష్మిక" ఇత్యాదినా సమాధానము చెప్పుచున్నారు. పూర్వకాండమును గురించి ఉపబృంహణములైన ఈ స్మృతులకు ఐహిక, ఆముష్మిక, సాంసారిక, ఫలసాధనమైన కర్మలను చెప్పుటయే ఆశయముగా గలవి. అందుచే సావకాశత్వము సార్థకమగుచున్నది. బ్రహ్మమునుగురించి అవి చెప్పుప్రసక్తిలేదని చెప్పుట సరికాదు. ఎందువలననగా ఐహిక, ఆముష్మిక సాధనమైన కర్మలకును పరమపురుషారాధనత్వమే స్వరూపము. ఈవిషయమును శ్రీకృష్ణభగవానుడే భగవద్గీతయందు కటాక్షించుచున్నాడు.

"యేప్యన్యదేవతాభక్తాః యజన్తే శ్రద్ధయాన్వితాః। తేపి మామేవ కౌన్తేయ! యజన్తి అవిధిపూర్వకమ్॥" "అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ। న తు మాం అభిజానంతి తత్త్వేన అతః చ్యవన్తి తే॥" (భ.గీ.9-23,24). -ఓ కుంతీపుత్రా! ఇంద్రుడు మొదలగు దేవతలయందు భక్తిగలవారు శ్రద్ధతో ఇంద్రాదిదేవతలను గురించి

సర్వదేవమయాచ్యుత। హవ్యకవ్యభుగేకస్త్వం పితృదేవస్వరూపధృక్॥"(వి.పు.5-20-97)ఇతి।

యదుక్తమ్- "ఋషిం ప్రసూతం కపిలమ్" ఇతి కపిలస్య ఆప్తతయా సంకీర్తనాత్ తత్స్మృత్యనుసారేణ వేదాన్తార్థవ్యవస్థాపనం న్యాయ్యమ్ - ఇతి - తదసత్, బృహస్పతేః శ్రుతిస్మృతిషు సర్వేషాం అతిశయితజ్ఞానానాం నిదర్శనత్వేన సంకీర్తనాత్ తత్పణీతేన లోకాయతేన శ్రుత్యర్థవ్యవస్థాపనప్రసక్తేః ఇతి॥ 1 ॥

అథ స్యాత్ - కపిలస్య స్వయోగమహిమ్నా వస్తుయాథాత్ম্যోపలబ్ధేః తత్స్మృత్యనుసారేణ వేదాన్తార్థో వ్యవస్థాపితవ్యః ఇతి - అత్ర ఉత్తరం పఠతి-

॥సి.సూ॥ ఇతరేషాం చ అనుపలబ్ధేః । 2 - 1 - 2 ॥

చశబ్దః తు శబ్దార్థః చోదిత ఆశఙ్కానివృత్త్యర్థః। ఇతరేషాం - మన్వాదీనాం బహూనాం స్వయోగమహిమ

యజ్ఞయాగాదులను చేయుదురు. అయినను, ఇంద్రాదిపదములు వారికి అంతర్యామియైన నన్నే చెప్పును. కనుక వారును యథార్థముగా నన్ను ఉద్దేశించియే యాగము చేయుచున్నారు. కాని, వారు విధిప్రకారము చేయుటలేదు. అనగా, వేదాంతశాస్త్రమందు చెప్పబడినప్రకారము చేయుటలేదు. అందుచే వారుచేయు కర్మలు పూర్ణమైన ఫలమును ఇయ్యలేవు. అట్టి కర్మ ఫలము లేనిదా అను సందేహము వచ్చునని చెప్పుచున్నారు. అహం హి అని నేనే అన్ని కర్మలచేతను ఆరాధింపబడువాడను, మరియు ప్రీతిని చెందువాడను. ఫలమునిచ్చువాడనుకూడ అగుచున్నాను. నన్ను ఇట్లు యథార్థముగ, తెలిసినవారు లేరు. అందుచే వారు అల్పఫలములను పొంది పుణ్యము చెల్లుబడియైనపిదప ఆ ఫలమునుగూడ పోగొట్టుకొనుచున్నారు". ఇట్లే "యజ్ఞై స్త్వం ఇజ్యసే నిత్యం సర్వదేవమయాచ్యుత। హవ్యకవ్యభుక్ ఏకః త్వం పితృదేవస్వరూపధృక్॥"(విపు. 5-20-97) (సర్వదేవమయమైన మీరు నిత్యము యజ్ఞములచే ఆరాధింపబడుచున్నారు. దేవరవారు దేవతారూపిగను, పితృరూపిగనుఉండి హవ్యకవ్యములను భుజించుచున్నారు.)

యదుక్తమ్ "ఋషిం ప్రసూతం కపిలం"-అని కపిలుని ఆప్తులుగా శ్రుతిలోచెప్పబడుటచే వారి స్మృతి అనుసరింపబడి వేదాంతార్థవ్యవస్థాపనము చేయుట న్యాయమని చెప్పుట సరికాదు. బృహస్పతినిగురించి శ్రుతి స్మృతులలో అతిశయించినజ్ఞానము గలవారందరికిని ఉపమానముగా చెప్పబడుచుండుటచేత వారిచే ఏర్పరచబడిన లోకాయతుల సిద్ధాంతముతో శ్రుత్యర్థవ్యవస్థయొక్క ప్రసంగమువచ్చునని చెప్పుటకులేదే! వారు అగ్నిహోత్రాది కర్మలను అంగీకరించలేదు. కపిలులు అగ్నిహోత్రాదులను అంగీకరించిరి గనుక వారిస్మృతిని అనుసరించి శ్రుత్యర్థవ్యవస్థాపనమును చేయుట యుక్తమేయగునని చెప్పలేముగదా! బృహస్పతిచే ఏర్పరచబడిన లోకాయతమతమును పరిత్యజించుటకు కారణమయిన శ్రుత్యర్థవిరోధము కపిలస్మృతికిని యున్నది. కనుక అదేవిధముగా కపిలస్మృతి యందును విరుద్ధాంశము త్యాజ్యమేయగును.

అథ స్యాత్ - కపిలులకు వారియోగమహిమతో వస్తువులను తత్త్వములను యథాస్థితిగా లభించుటచే వారి స్మృతిని అనుసరించియే వేదాన్తార్థమును వ్యవస్థాపనము చేయవలెనన్నచో, అనగా- మన్వాదులు ధర్మప్రవర్తకులుగనుక అన్యపరులు వారియోగమును అనుసరించుటకు ప్రసక్తియే లేదు. కపిలులు యోగసాక్షాత్కృతతత్త్వజ్ఞానము గలవారు కనుక కపిలుల స్మృతి ఆదరించతగినదే అని పూర్వపక్షివాదము.

ఈ ఆక్షేపమునకు తరువాతి సూత్రముచేత సమాధానము నిచ్చుచున్నారు.

సాక్షాత్ కృతపరావరతత్త్వయాథాత్మ్యానాం నిఖిలజగద్భేషజభూతస్వవాక్యతయా, "యద్వై కిఞ్చ మనురవదత్ తద్ భేషజమ్॥(యజు. అష్ట.2.3.3.2) ఇతి శ్రుతిప్రసిద్ధానాం కపిలదృష్టప్రకారేణ తత్త్వానుపలబ్ధేః శ్రుతివిరుద్ధా కపిలోపలబ్ధిః భ్రాన్తిమూలేతి న తథా యథోక్తో వేదాన్తార్థశ్చాలయితుం శక్య ఇతి సిద్ధమ్॥ 2 ॥

ఇతి స్మృత్యధికరణమ్ ॥ 1 ॥

యోగప్రత్యుక్త్యధికరణమ్॥ 2-1-2 ॥

॥సి.సూ.॥ఏతేన యోగః ప్రత్యుక్తః ॥ 2 । 1 । 3 ॥

ఏతేన - కాపిలస్మృతినిరాకరణేన యోగస్మృతిరపి ప్రత్యుక్తా । కా పునరత్ర అధికాశఙ్కా, యన్నిరాకరణాయ న్యా యాతిదేశః? యోగస్మృతావపి ఈశ్వరాభ్యుపగమాత్ మోక్షసాధనతయా

॥సి.సూ.॥ఇతరేషాం చ అనుపలబ్ధేః (2-1-2)

సూత్రార్థము: – ఇతరేషాం చ= మనువు మొదలగు స్మృతికర్తలకు, అనుపలబ్ధేః= (కపిలులకు కలిగిన దృష్టి) కలుగకపోవుటచే (కపిలస్మృతి వేదోపబృంహణము కాలేదు)

సూత్రమందు చ శబ్దము తు అను అర్థమునందు వాడబడినది. ఇది వెనుక చెప్పబడిన ఆశంకను నివర్తింపచేయు చున్నది. ఇతరేషామ్= మన్వాదీనామ్. అనగా మను మొదలైన మహర్షులును స్వయోగమహిమచే సాక్షాత్కరించుకొనిన పరావరతత్త్వముయొక్క యథార్థమును తెలిసినవారే. వారి స్మృతులు నిఖిలజగత్తునందున్నవారి సంసారతాపమునకు ఔషధమైయున్నది. దీనిని "యద్వై కిఞ్చ మనురవదత్ తత్ భేషజమ్" అని శ్రుతి చెప్పుచున్నది. ఈవిధముగా కపిలులు దర్శించిన విధము శ్రుతిప్రసిద్ధులైన మన్వాది మహర్షులు తత్త్వములను దర్శించినట్లు కాక దానికి భిన్నముగా నుండెను. అందుచే శ్రుతివిరుద్ధమైన కపిలోపలబ్ధి అనునది భ్రాన్తిమూలమైనది అని తేలుచున్నది. అనగా, కపిలులకు తాను రచించిన స్మృతి ప్రకారము ఉపలబ్ధి యున్నను, అది, అనేకస్మృతికర్తల తత్త్వోపలబ్ధికి విరోధమైయుండుటచే భ్రాన్తి అని యర్థము. మన్వాదులు ధర్మమును అనుష్ఠించువారుగనుక యోగమును వారు అనుష్ఠించుటకు ప్రసక్తియే లేదు అని చెప్పుట తగదు. ధర్మానుష్ఠానమనునది యోగమునకు అంగమేగనుక అత్యన్తానుకూలమే. ధర్మానుష్ఠానము లేని యోగము రజస్తమోగుణములతోకూడినదైయుండుటచే సమీచీనమైనది కాదు. అందుచే కపిలుల స్మృతితో పూర్వము చెప్పబడిన వేదాంతార్థములను ఎప్పుడును కదల్చుటకు సాధ్యము కాదని ఈ అధికరణముచే సిద్ధించినది.

స్మృత్యధికరణము పూర్తియైనది.

॥యోగప్రత్యుక్త్యధికరణము ॥2-1-2॥

॥సి.సూ.॥ఏతేన యోగః ప్రత్యుక్తః ॥ (2 - 1 - 3)

సూత్రార్థము: – ఏతేన= (వెనుకటి సూత్రమందు)కపిలస్మృతిని నిరసించినప్రకారముగనే, ***యోగః*** = యోగస్మృతియు, **ప్రత్యుక్తః=** బదులు చెప్పబడినది.

విషయము, సంశయము, పూర్వపక్షహేతువులు మొదలైనవి వెనుకటి అధికరణమందు చెప్పినట్లే.

ఏతేన– కపిలస్మృతినిరాకరణము చేయుటచే యోగస్మృతియు నిరాకరించబడినది. ఈ అధికరణములో

వేదాన్తవిహితయోగస్య చ అభిధానాత్ వక్తుః హిరణ్యగర్భస్య సర్వవేదాన్తప్రవర్తనాధికృతత్వాచ్చ తత్స్మృత్యా వేదాన్తోపబృంహణం న్యాయ్యమ్ ఇతి॥

పరిహారస్తు - అబ్రహ్మాత్మకప్రధానకారణవాదాత్, నిమిత్తకారణమాత్ర ఈశ్వరాభ్యుపగమాత్, ధ్యానాత్మకస్య యోగస్య ధ్యేయైకనిరూపణీయస్య ధ్యేయభూతయోః ఆత్మేశ్వరయోః బ్రహ్మాత్మకత్వజగదుపాదానతాది సర్వకల్యాణగుణాత్మకత్వవిరహేణ అవైదికత్వాత్, వక్తుః హిరణ్యగర్భస్యాపి క్షేత్రజ్ఞభూతస్య కదాచిద్రజస్తమోభిభవసంభవాచ్చ యోగస్మృతిరపి తత్ప్రణీత రజస్తమో మూల పురాణవద్ భ్రాన్తిమూలేతి న తయా

వేరుగా చెప్పబడుటకు కారణమైన అధికాశంక ఏమి? అన్నచో, యోగస్మృతిలో ఈశ్వరుని అంగీకరించినను, మోక్షమును పొందుటకు సాధనముగా, వేదాంతమందు విహితమైన యోగమును చెప్పియుండుటచేతను, యోగశాస్త్రప్రవర్తకులైన హిరణ్యగర్భుడు - చతుర్ముఖుడు సర్వవేదాన్తప్రవర్తనాధికారిగా ఉన్నను, వారు ప్రసాదించిన స్మృతితో వేదాన్తోపబృంహణము చేయుట న్యాయమగునని అధికాశంక. అనగా, వెనుక చేయబడిన యోగస్మృతిని ఎత్తుకొనుటకు హేతువును చెప్పుచున్నారని తాత్పర్యము.

దీనికి పరిహారమును చెప్పుచున్నారు- "హిరణ్యగర్భుడును సాంఖ్యునివలెనే అబ్రహ్మాత్మక ప్రధానమును కారణముగా చెప్పుటచేతను, ప్రకృతి-పురుషశరీరకుడైన పరమాత్మకి జగదుపాదానత్వము ఉపపన్నమని వేదాంతములో స్థాపించబడిన అర్థమునకు విరుద్ధముగా కేవలనిమిత్తేశ్వరపక్షమును పరిగ్రహించుటచేతను, ఈశ్వరుడు తాను క్రియాశక్తివిక్షేపరహితునిగా చెప్పుటచేతను సాంఖ్యపురుషునివలె నిర్వ్యాపారుడై సన్నిధిమాత్రముచే ఉపకారకుడనుట చేతను, తత్త్వమందును వైషమ్యమున్నది. అనుష్ఠానమందును వైషమ్యము, మార్పు ఉన్నది. ధ్యానము మోక్షమును పొందుటకు సాధనమని అనుచున్నారు. ధ్యానమనగా అది మోక్షసాధనము కానేరదు. గర్దభధ్యానాదులచే వ్యభిచారమే జరుగును. కనుక ధ్యేయవిశేషవిషయమేవ- ఉపాసింపబడు విశేషవస్తువిషయమైన ధ్యానమే మోక్షసాధనమనుటచే ధ్యేయవైషమ్యముచే తదేకనిరూపణీయముగనుక ధ్యేయభూతులైన జీవేశ్వరులకు బ్రహ్మాత్మకత్వ, జగదుపాదానాది సర్వకల్యాణగుణాత్మకత్వవిరహముచే, అవైదికత్వాత్ - అనగా వైదికమతమందు వేదాంతులు జీవుని బ్రహ్మాత్మకముగా అంగీకరించియున్నారు. బ్రహ్మము జగదుపాదానకారణము. యోగస్మృతిలో బ్రహ్మము ఉపాదానకారణముకాదనియు, జీవునికి అంతర్యామిగా భగవానుడు లేడనియు చెప్పుటచే, ధ్యేయమైన ఆత్మేశ్వరులు స్వరూపవిషయమందు తేడా ఉండుటచేతను, వారి మతము వైదికమతము కాదు. వేదవిరుద్ధముగా ధ్యానమును చెప్పియుండుటచేతను అనుష్ఠానములో కూడ వ్యతిరేకతయున్నది. వారు మోక్షోపాయముగా విధించిన యోగమందును పరమపురుషారాధన వివక్షలేక ప్రత్యగాత్మదర్శనప్రధానముగా నుండుటచేతను, ఆత్మకైవల్యమాత్రమే మోక్షమని చెప్పుటచేతను, **ఏతేన యోగప్రత్యుక్తః** అని చెప్పినప్రకారము వేదవిరుద్ధాంశమందు యోగదర్శనము అనాదరణీయము. యోగస్మృతిని ప్రసాదించిన హిరణ్యగర్భుడును క్షేత్రజ్ఞుడే గనుక (మనవలెనే బద్ధచేతనుడే గనుక) ఒక్కొక్కప్పుడు రజస్తమోగుణములచే బుద్ధిసంకోచవికాసములు కలుగు అవకాశముండుటచే అట్టివారిచే ప్రసాదింపబడిన పురాణములవలె భ్రాన్తిమూల మగుటచేతను యోగస్మృతిని వేదాంతమునకు ఉపబృంహణముగా అంగీకరించలేదు. శ్రీ దేశికులును పరమతభంగ మను గ్రంథమున యోగసిద్ధాంతభంగాధికారారంభమందు

తావి పువనజ్గళ్ తాళిణైశూట్టియ తన్నైయుంది

వేదాన్తోపబృంహణం న్యాయ్యమ్-ఇతి ॥ 3 ॥

ఇతి యోగప్రత్యుక్త్యధికరణమ్ ॥ 2 ॥

॥ విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3 ॥

॥సి.సూ॥ న విలక్షణత్వాత్ అస్య తథాత్వం చ శబ్దాత్ । 2-1-4 ॥

పునరపి స్మృతివిరోధవాదీ తర్కం అవలమ్బమానః ప్రత్యవతిష్ఠతే - యత్ సాంఖ్యస్మృతినిరాకరణేన జగతో బ్రహ్మకార్యత్వముక్తం, తన్నోపపద్యతే, అస్య ప్రత్యక్షాదిభిః అచేతనత్వేన అశుద్ధత్వేన అనీశ్వరత్వేన దుఃఖాత్మకత్వేన చ ఉపలభ్యమానస్య చిదచిదాత్మకస్య జగతః భవదభ్యుపేతాత్ సర్వజ్ఞాత్ సర్వేశ్వరాత్ హేయప్రత్యనీకాత్ ఆనన్దైకతానాత్ బ్రహ్మణో విలక్షణత్వాత్। న కేవలం ప్రత్యక్షాదిభిరేవ జగతో వైలక్షణ్యముపలభ్యతే;

పూవిల్ పిఱక్కినుమ్, పూతజ్గళెల్లాం పుణర్న్దిడినుమ్
నావిల్ పిఱివిన్ఱి నామజ్గై వాఴ్ధినుమ్ నాన్మఱైయిల్
పావిత్తన్ఱి ఉరైప్పతు పాఱుమ్ పదర్త్తిరళే॥

(యోగమతము బ్రహ్మచే ప్రవర్తింపబడినది. బ్రహ్మ సర్వేశ్వరుడి నాభికమలములో పుట్టి, సరస్వతీనాథుడై, వ్యష్టిసృష్టిని చేయటానికి నియమింపబడినవాడనే మహాత్మ్యం ఉన్నప్పటికీ, అతడిచే ప్రవర్తింపబడిన యోగమతసిద్ధాంతాలు వేదవిరుద్ధములైనందున, అవి ధాన్యపు ఊకవలె నిష్ప్రయోజకములేగదా!) అని హిరణ్యగర్భమతమును నిరసించియున్నారు.

యోగప్రత్యుక్త్యధికరణము సమాప్తము.

॥ విలక్షణత్వాధికరణము (2-1-3)

॥సి.సూ.॥ న విలక్షణత్వాత్ అస్య తథాత్వం చ శబ్దాత్ (2-1-4)

సూత్రార్థము:- న= లోకము బ్రహ్మముయొక్క కార్యము కానేరదు. **అస్య విలక్షణత్వాత్=** ఈ లోకము బ్రహ్మముకంటెను మిక్కిలి వేరైనదగుటచే, **తథాత్వం=** ఇట్లు వేరుగానుండుట, **శబ్దాత్ చ =** శాస్త్రప్రమాణముచేతకూడ తెలియుచున్నది.

సంగతి: మొదటి అధికరణమందు సాంఖ్యస్మృతి మన్వాది అనేకస్మృతులకు విరోధముగానుండుటచే శ్రుతి విరుద్ధమైన కపిలస్మృతి గ్రాహ్యము కాదని నిర్ణయము చేయబడినది. దానిని ఇప్పుడు ఆక్షేపించుచున్నారు. అనగా, మన్వాదిస్మృతులు తర్కమునకు విరుద్ధమగుటచేతను, అవి గ్రాహ్యములు కావు. కాపిలస్మృతి అనేకస్మృతివిరుద్ధమనుట యుక్తియుక్తముకాదు. వందమంది గ్రుడ్డివాళ్ళు చేరినను వారికి సన్మార్గమును - అనగా మంచిమార్గమును చూపుట సాధ్యము కాదుగదా! అంతేకాక, మనుస్మృతిలోనే "యః తర్కేణ అనుసంధత్తే స ధర్మం వేద నేతరః" అని తర్కముతోనున్న ప్రమాణమే ప్రమాణమగునని చెప్పబడియుండుటచే, కపిలస్మృతి తర్కానుగృహీతమైయుండుటచేతను, వేదాంతతాత్పర్యనిర్ణయమందు సాంఖ్యస్మృతిని ప్రమాణముగా గ్రహించవలెనను నిరీశ్వరసాంఖ్యుల ఆక్షేపమును నిరసించుటకై ఈ అధికరణము ఆరంభింపబడుచున్నదని పునరపి అని ఆరంభించి చెప్పుచున్నారు. అనగా, స్మృతి-విరోధమును చెప్పువారు తర్కమును సహాయముగా చేసికొని మరియొకమారు ఆక్షేపమును చేయుచున్నారు. సాంఖ్య

శబ్దాచ్చ తథాత్వం – విలక్షణత్వముపలభ్యతే। "విజ్ఞానం చావిజ్ఞానం చ"(తై.ఆనం.6-3), "ఏవమేవైతా భూతమాత్రాః, ప్రజ్ఞామాత్రాస్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణేర్పితాః", "సమానే వృక్షే పురుషో నిమగ్నః అనీశయా శోచతి ముహ్యమానః" (ముం.3-1-2), "అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్"(శ్వే.1-8) ఇత్యాదిభిః కార్యస్య హి జగతః అచేతనత్వ దుఃఖత్వాదయో నిర్దిశ్యన్తే॥ యద్ధి యత్కార్యమ్, తత్ తస్మాత్ అవిలక్షణమ్, యథా మృత్సువర్ణాది కార్యం ఘటరుచకాది। అతః బ్రహ్మవిలక్షణస్య అస్య జగతః తత్కార్యత్వం న సంభవతీతి సాఙ్ఖ్యస్మృత్యనురోధేన కార్య-సలక్షణం ప్రధానమేవ కారణం భవితుమర్హతి।

స్మృతిని నిరాకరించినందున జగత్తుకు బ్రహ్మకార్యత్వమును చెప్పిన ఉపపత్తి నిలవదు. ఇది సూత్రంలో ఉన్న **న** అనే పదానికి అర్థం. తరువాత సూత్రంలోనున్న **అస్య** అన్నపదానికి అర్థం చెప్పబడుచున్నది. **అస్య** – ప్రత్యక్షాదులచే 1. అచేతనమై, 2.అశుద్ధమై, 3అనీశ్వరమై, 4. దుఃఖాత్మకమై, కనబడుచున్న చిదచిదాత్మకమైన జగత్తు, ***విలక్షణత్వాత్*** –మీచే ఒప్పుకొనబడిన 1. సర్వజ్ఞుడై, 2. సర్వేశ్వరుడై, 3. హేయప్రత్యనీకుడై, 4. ఆనందైకతానుడై యున్న బ్రహ్మము కంటె విలక్షణమగుటచే, చిదచిదాత్మకమైన ఈ జగత్తుకు బ్రహ్మము కారణము కానేరదు. అనగా, జగత్తనేది మీచే చెప్పబడు బ్రహ్మముకంటెను విలక్షణముగానున్నందున జగత్తుకు బ్రహ్మకార్యత్వము ఉపపత్తిమత్తు కానేరదని తాత్పర్యము. వైలక్షణ్యము కేవలప్రత్యక్షముచే చెప్పబడలేదు. ***శబ్దాచ్చ తథాత్వం***– శబ్దముచేతకూడ, వైలక్షణ్యము కనబడుచున్నది. "విజ్ఞానం చ అభిజ్ఞానం చ"– (తై.ఆ.6.3) (విజ్ఞానం – అజడం – చేతనము అనియు, అవిజ్ఞానం– జడం– అచేతనం అనెడి) "ఏవమేవ ఏతాః భూతమాత్రాః ప్రజ్ఞానమాత్రాసు ప్రాణే అర్పితాః"(కౌ–3.1) "సమానే వృక్షే పురుషో నిమగ్నః అనీశయా శోచతి ముహ్యమానః"(ముం.3-1-2) (సమానే వృక్షే–ఒకే శరీరమందు అనీశయా – భోగ్యభూతయైన ప్రకృతిచే కప్పబడిపోయినదై, శరీరమునే ఆత్మగా భావించుచున్నాడు) "అనీశశ్చ ఆత్మా బధ్యతే భోక్తృభావాత్" (శ్వే.1-8) (అనీశుడైన జీవుడు కర్మఫలభోక్తృత్వాదులచే బంధింపబడుచున్నాడు) మొదలైన శ్రుతులచే కార్యమైన జగత్తు అచేతనమై, దుఃఖముగలదిగను ఉన్నదని చెప్పబడుచున్నది. కనుక ఏది దేని కార్యమో అది కారణమైన వస్తువుకంటె విలక్షణమైనది కానేరదు. దీనికి ఉదాహరణమును చెప్పుచున్నారు– లోకమున మృత్తికచే – అనగా మట్టిచే, చేయబడు కుండ, పాలిక మొదలగునవి మృణ్మయముగనే(మట్టిగనే)ఉండుటను చూచుచున్నాముగదా! స్వర్ణము(బంగారము)తో చేయబడు గొలుసు, గాజులు మొదలైనవి స్వర్ణమయముగనే ఉండుటనుకూడ చూచుచున్నాము. కనుక, హేయప్రత్యనీకుడును, సర్వజ్ఞుడును అయిన బ్రహ్మముకంటెను అచేతనమై, దుఃఖిత్వాది దోషములుగల జగత్తు విలక్షణమైయుండుటచే బ్రహ్మకార్యత్వము జగత్తుకు సంభవించదు. కనుక, సాంఖ్యస్మృతిని అనుసరించి అందులో చెప్పినట్లుగా కార్యముతోబాటు సలక్షణముగా – సరిపోవునట్టి విధముగానుండు ప్రధానమే జగత్తుకు కారణముగావలెను.

అయ్యా! ప్రమాణాంతరములచే తెలుసుకొనసాధ్యముగానిదై, అపౌరుషేయమైన వేదము – శ్రుతి చెప్పుచున్నది ఏమనగా – ఆ వేదముతో నిర్ణయము చేయవలసియుండగా, దానిని విడచి, ప్రత్యక్షాదులను మూలముగాగల తర్కయుక్తితో ఆ నిర్ణయమును చేయకూడదు.

స్వామీ! వేదము ప్రమాణాంతరములను అపేక్షింపకపోయినను, అతీంద్రియార్థ – కంటికి తెలియనివాటిని తెలుపుచున్నను, ప్రమాణములకు అంగభూతమైన తర్కముతోనే అర్థనిర్ణయము చేయవలెననుటను అవశ్యము

॥ విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3 ॥

అవశ్యం చ శాస్త్రస్య అనన్యాపేక్షస్య అతీన్ద్రియార్థగోచరత్వేఽపి తర్కోఽనుసరణీయః; యతస్సర్వేషాం ప్రమాణానాం క్వచిత్క్వచిద్విషయే తర్కానుగృహీతానామేవ అర్థనిశ్చయహేతుత్వమ్। తర్కో హి నామ

అంగీకరింపవలెను. "యః తర్కేణ అనుసంధత్తే, స ధర్మం వేదనేతరః" అనిగదా మనుస్మృతి చెప్పుచున్నది. కనుక యుక్తియుక్తమైన అర్థమే ప్రమాణమగును. ఎందువలననగా, అన్ని ప్రమాణములకును కొన్నికొన్ని విషయములలో తర్కానుగృహీతార్థమే అర్థనిశ్చయమునకు హేతువగుచున్నది. అనగా, ప్రామాణ్యస్య పరానపేక్షత్వం నామ ప్రమిత్యన్తర నైరపేక్ష్యం. న తు ఇతికర్తవ్యతా నైరపేక్ష్యమితి అభిప్రాయః। – వేరు ప్రమాణమును అపేక్షించుటలేదు అనుటకు జ్ఞానాంతరాపేక్ష – వేరు ప్రమాణముల జ్ఞానాపేక్ష అవసరమే లేదు అని అర్థం తప్ప వేదాంగముగా చెప్పబడిన తర్కం మొదలైన ఇతికర్తవ్యతలయొక్క అంగముల అపేక్ష లేదని చెప్పినట్లైనది.

తర్కము అనగా, అర్థస్వభావవిషయేణగాని, సామగ్రీవిషయేణగాని, నిరూపణముచేత అర్థవిశేషప్రమాణమును నిశ్చయించుచున్నదని దానికి ఇతికర్తవ్యతారూపము ఊహాపర పర్యాయం జ్ఞానం. అర్థస్వభావవిషయనిరూపణముచేతను,– అర్థస్వభావము దూరముగా ఎత్తుగా ఒక వస్తువు తెలియుచున్నది. దానిని చూచి, అది స్థాణువా లేక పురుషుడా (ఎదరగా తెలిసేది స్తంభమా? లేక మనుష్యుడా) అని సంశయము కలిగెను. అప్పుడు పురుషుడే అని చెప్పటానికి తగిన కారణములైన చేతులు కాళ్ళు కదల్చటం మొదలైనవాటిని తెలియపరచటంచేత ఆ వస్తువు పురుషుడే అని నిశ్చయించటం జరుగుతుంది. అర్థస్వభావః – అర్థః నిశ్చయార్థః – పురుషుడు అని తత్స్వభావనిరూపణ మనునది చేతులు,కాళ్ళను చూడటం చేతను, వాటిని కదల్చటంచేతను, మాటాడే మాటలను వినటంచేతను ఈ వస్తువు పురుషుడే అని ఒక అర్థవిశేషమును నిశ్చయం చేయటంలో ప్రమాణవ్యవస్థను ఏర్పాటు చేయటంలో ఇతికర్తవ్యతగా, అంటే సహకారిగా, తగినటువంటిదిగా ఉండటం ఊహ అనే పేరుగల జ్ఞానము.

సామగ్రివిషయనిరూపణము– ధూమాన్ని బట్టి అగ్నిని సాధించేటప్పుడు యది వహ్నిః న స్యాత్, తర్హి ధూమోపి న స్యాత్ అని, అనగా పొగ ఉన్నట్లైతే నిప్పు ఉంటుంది అని పొగకీ, నిప్పుకీ వ్యాప్తిని ఎందుకు చెప్పాలి? ధూఽమోస్తు, అగ్నిర్మాస్తు అన్నరీతిలో ఆక్షేపం వస్తే, యది అగ్నివినాఽపి ధూమస్స్యాత్ – నిప్పులేకుండా పొగ ఉండ వచ్చుగదా అంటే, తర్హి ధూమః అగ్నిజన్యో న స్యాత్ – అప్పుడు నిప్పునుండి పొగ వస్తుందనటం కుదరదుగదా! ధూమార్థం న అగ్నౌ ప్రవర్తేత ఇత్యేవం వ్యాప్తిరూప సామగ్రినిరూపణజన్యః తర్కః – ఇత్యేవం భావ్యమ్। పొగని కావాలనుకొన్నవాడు అగ్నిలో ప్రవర్తించలేడు అనే పద్ధతిలో వ్యాప్తిరూపసామగ్రినిరూపణముచేత వచ్చినది తర్కం అని చెప్పుకొనవలెను. వ్యాహతిరూపవిరోధ అసంభవరూపేణ ద్వివిధః తర్కవిశేషః ఇత్యేతే ప్రజ్ఞాపరిత్రాణో (న్యా.ప. 2–4) యది జననీ స్యాత్ తర్హి వన్ధ్యా న స్యాత్ ఇతి విరోధః– జనని – తల్లి అంటే ఆమె వంధ్యగా ఉండడం సాధ్యం కాదుగదా అని విరోధం! కుందేటికి కొమ్ము ఉన్నట్లయితే అది ఇప్పుడుకూడా ఉండవలసినదే కదా! అసంభవంచేత లేదు. మొదటి దృష్టాంతం అర్థస్వభావంచేతను, రెండవది సామగ్రీవిషయనిరూపణంచేతను వివక్షితములు. ఇట్లు తర్కాపేక్ష అనునది అన్ని ప్రమాణములకును ఉండును.

శాస్త్రానికో అన్నట్లయితే, విశేషంగా చెప్పబోయేదేమనగా ఆకాంక్ష, సన్నిధి, యోగ్యత, జ్ఞానాధీనము అని ప్రమాణములున్నవి గనుక అన్నిచోట్లను కూడా తర్కమునకు తగినట్లుగనే ఉండవలెను. అంటే, వాక్యార్థజ్ఞాన ముండుటకు హేతువుగా నున్నవి ఆకాంక్ష, యోగ్యత, సన్నిధి మొదలైనవి. 1. ఆకాంక్ష మొదలైనవి లేని వాక్యము ప్రమాణంకాదు.

అర్థస్వభావవిషయేణ వా సామగ్రీవిషయేణవా నిరూపణేన అర్థవిశేషే ప్రమాణం వ్యవస్థాపయత్ తదితికర్తవ్యతా-రూపం ఊహాపరపర్యాయం జ్ఞానమ్। తదపేక్షా చ సర్వేషాం ప్రమాణానాం సమానా। శాస్త్రస్య తు విశేషేణ - ఆకాఙ్క్షా - సన్నిధియోగ్యతాజ్ఞానాధీనప్రమాణాభావస్య సర్వత్రైవ తర్కానుగ్రహాపేక్షా। ఉక్తం చ మనునా "యస్తర్కే-ణానుసంధత్తే స ధర్మం వేద నేతరః" (మ.స్మృ. 12-106)ఇతి। తదేవ హి తర్కానుగృహీత శాస్త్రార్థప్రతిష్ఠాపనం శ్రుత్యా చ "మన్తవ్యః"(బృ.6-5-6)ఇత్యుచ్యతే।

అథోచ్యేత - శ్రుత్యా జగతః బ్రహ్మైకకారణత్వే నిశ్చితే సతి తత్కార్యస్యాపి జగతః చైతన్యానువృత్తిః అభ్యుపగమ్యతే। యథా చేతనస్య సుషుప్తిమూర్ఛాదిషు చైతన్యానుపలమ్భః, తథా ఘటాదిష్వపి సదేవ చైతన్యం అనుద్భూతమ్; అత ఏవ చేతనాచేతనవిభాగః - ఇతి॥ నైతదుపపద్యతే; యతః నిత్యానుపలబ్ధిరసద్భావమేవ సాధయతి। అత ఏవ చైతన్యశక్తియోగోఽపి తేషు నిరస్తః।

యథా గౌః అశ్వః పురుషః అస్తి అన్నవాక్యం ప్రమాణంకాదు. ఎందుచేతనంటే ఆకాంక్షలేదు గనుక. 2. అర్థమునకు బాధములేకపోవటం యోగ్యత. అగ్నినా సించతి - నిప్పుతో తడుపుచున్నాడు అన్నవాక్యం ప్రమాణం కాలేదు. నీటితోనే తడుపుట సాధ్యము గనుక. శైత్యమనునది జలమునకు ధర్మము. అది అగ్నిలో లేదుగనుక, బాధము నిశ్చయముగనుక - యోగ్యతలేదు గనుక - ఇటువంటి వాక్యము శాబ్దబోధకత్వమును కలిగించలేదు. అనగా, వాక్యము ప్రమాణముకానేరదు అని అర్థము. 3. ఒక వాక్యమును పదములచేరికగా చెప్పక, పదములను విడివిడిగా చెప్పినచో అది ప్రమాణముకానేరదు. అనగా, గాం అనిచెప్పి, కొంతసమయము గడిచినపిదప ఆనయ అని చెప్పినచో, సన్నిధి లేనందున, (కలసి చెప్పబడకపోయి నందున,)ఈ వాక్యముచే శబ్దబోధము కలుగదు అని అర్థము. కనుక, శాబ్దబోధమనునది ఆకాంక్షాదులను అపేక్షించియే యుండును.

మనువు చెప్పుచున్నారు - "యః తర్కేణ అనుసంధత్తే స ధర్మం వేద నేతరః"(మను. 12-103) (తర్కానుగృహీత మైననే అది ధర్మము. అట్లు లేనియెడల ధర్మము కాదు)అని. దీనినే - తర్కానుగృహీతముగా శాస్త్రార్థప్రతిష్ఠాపనము చేయవలెను అనుదానినే శ్రుతి "మన్తవ్యః" అని చెప్పుచున్నది. అనగా "ఆచార్యోపదిష్టస్య అర్థస్య ఏవమేవేతి యుక్తిభిః ప్రతిష్ఠాపనం మననమ్" అని మన్తవ్యమ్ అను పదమునకు అర్థము చెప్పబడియున్నది అని తాత్పర్యము.

జగత్ - చేతనమ్ - బ్రహ్మకార్యత్వాత్ అని యాదవప్రకాశమతముననుసరించి, అథోచ్యేత అని అనుమానించు చున్నారు. శ్రుతిచే జగత్తనేది బ్రహ్మకారణకము అని నిశ్చయింపబడినచో దాని కార్యమైన జగత్తునకు చైతన్యానువృత్తి అంగీకరింపబడుచున్నది. ఇట్లైనచో జగత్తులోని ఘటపటాది అచేతనములయందు చైతన్యముండవలెను గదా! కాని వాటిలో జ్ఞానము లేదుగదా! అందుచేతనే వాటిని అచేతనములు అని అనుచున్నామని అన్నచో ఈ ఆక్షేపమునకు వారు ఉదాహరణముతో సమాధానమును చెప్పుచున్నారు. చేతనుడు నిదిరించునపుడును, మూర్ఛావస్థలో నున్నపుడును చైతన్యము అనగా జ్ఞానము ఉన్నదని తెలియుచున్నదా? లేదుగద! దానిచే చేతనునకును చైతన్యము లేదని చెప్పగలమా? అప్పుడు ఉన్న చైతన్యమునకు అనుపలంభము - బాహ్యముగా తెలియకపోవుట అనియే చెప్పుదురు. అదే విధముగా, ఘటపటాదులలోను ఉన్న చైతన్యమనునది అనుద్భూతమై - బాహ్యముగా తెలియక నున్నది. అందుచేతనే చేతనాచేతన విభాగము చేయబడియున్నది. అనగా, కారణమనునది చేతనముగానున్నదిగనుక కార్యమును - జగత్తుకూడ చేతనముగనే యుండవలెను. చేతనునియందలి చైతన్యముఉద్భూతమైయున్నది. అచేతనములైన ఘటపటాదులలో చైతన్యమనుద్భూతమై

॥ విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3 ॥

యస్య హి క్వచిత్ కదాచిదపి యత్కార్యానుపలబ్ధిః, తస్య తత్కార్యశక్తిం బ్రువాణో వన్ధ్యాసుతసమితిషు తజ్జననీనాం ప్రజననశక్తిం బ్రూతామ్। కిఞ్చ వేదాన్తైః జగతో బ్రహ్మోపాదానతాప్రతిపాదననిశ్చయే సతి ఘటాదీనాం చైతన్యశక్తేః చైతన్యస్య వా అనుద్భూతస్య సద్భావనిశ్చయః, తన్నిశ్చయే సతి, వేదాన్తైః జగతః బ్రహ్మోపాదానతా-ప్రతిపాదననిశ్చయ ఇతి ఇతరేతరాశ్రయత్వమ్। విలక్షణయోర్హి కార్యకారణభావః ప్రతిపాదయితుమేవ న శక్యతే॥

కిం పునః ప్రకృతివికారయోః సాలక్షణ్యమభిప్రేతమ్, యదభావాత్, జగతో బ్రహ్మోపాదానతా ప్రతిపాదనాసంభవం బ్రూషే। న తావత్ సర్వధర్మసారూప్యమ్, కార్యకారణభావానుపపత్తేః।

న హి మృత్పిణ్డకార్యేషు ఘటశరావాదిషు పిణ్డత్వాద్యనువృత్తిః దృశ్యతే। అథ యేనకేనచిద్ధర్మేణ

యున్నది. కనుక జగత్తు చేతనము– బ్రహ్మకార్యత్వముచే, అని చెప్పుచున్నారు.

ఇట్లు చెప్పుట ఉపపత్తితోనున్నది కానేరదు. ఘటపటాద్యచేతనములలో ఎల్లప్పుడును చైతన్యము బాహ్యముగా కనుపించకనుండుట అనగా అది లేనట్లు కాదుగదా! అసద్భావమును సాధించుచున్నది. కుందేటికి కొమ్ము ఉన్నట్లు ఎప్పుడును చూడలేదుగనుక కుందేటికి కొమ్ము లేదని నిశ్చయముగా చెప్పుచున్నాము. అట్లే ఘటపటాదులలో చైతన్యము నిత్యానుపలబ్ధి అనునది– అసద్భావమునే – అనగా లేదనియే, సాధించుచున్నది. ఇట్లు చెప్పుటయు, నిరసింపబడినది. ఇతరవాదులు స్వాపకాలమందు చైతన్యోత్పత్తి శక్తియోగము– అనగా సంబంధము, ఉన్నదని ఒప్పుకొనినందున అట్లే చైతన్యమున్నదని తెలియకపోయినను, చైతన్యానుపలంభమందును చైతన్యశక్తియోగముచే కారణసాలక్షణ్యము సిద్ధించుచున్నదని చెప్పుచున్నారు. దానిని నిరసించుచున్నారు – ఏ ఒక్కవస్తువుయొక్క కార్యోపలబ్ధి అనునది ఎచ్చటనైనను, ఎప్పుడైనను, తెలియలేదో, దానియొక్క – ఆకార్యముయొక్క శక్తినిగురించి చెప్పుట పరిహసింపదగినదేయగును. ఈవిధముగా చెప్పు మీరు వంధ్యాపుత్రుల సమూహమందు వారితల్లుల ప్రజననశక్తిని చెప్పుటను– అనగా, ఆ తల్లులు పిల్లలను కనగల శక్తి గలవారు అని స్పష్టముగా చెప్పుటను, నలుగురును నవ్వుకుందురని చెప్పుచున్నారు.

అంతేకాక, వేదాంతవాక్యములకు ప్రామాణ్యమును అంగీకరించిన నీచేతకూడ వేదములచే జగత్తునకు బ్రహ్మ మనునది ఉపాదానకారణమని నిశ్చయింపబడినందున, ఘటాదులలో చైతన్యశక్తి, అనగా చైతన్యము ఉన్నదను నిశ్చయము కలుగును. చైతన్యశక్తి లేక, అనుద్భూతముగా చైతన్యము, ఘటాదులలో ఉన్నదని నిశ్చయింపబడిననే బ్రహ్మమనునది జగత్తుకు ఉపాదానకారణమని నిశ్చయించుటకు సాధ్యమనుటకు ఇతరేతరాశ్రయత్వము, ఒకదానితో ఒకటి కలసియున్నదను దోషము వచ్చును. బ్రహ్మమునకు ఉపాదానకారణత్వమనునది ఘటాదిచైతన్యనిశ్చయసాపేక్షము అని ఎట్లు చెప్పుచున్నారన్నచో– "విలక్షణయోః కార్యకారణభావ" మనునది ప్రతిపాదింపసాధ్యముకాదు గనుక, చెప్పుచున్నాను, "ఆదిత్యో యూపః" (యూపస్తంభము సూర్యుడు)వంటి వాక్యములు యోగ్యార్థములను ప్రతిపాదించుటకు సమర్థము కానేరవు. యూపస్తంభము సూర్యుడుకాదుగదా! కనుక, చైతన్యయోగ్యత్వనిశ్చయమున్ననే బ్రహ్మోపాదానత్వము సంభవించును. కనుక అన్యోన్యాశ్రయదోషము వచ్చునని అర్థము.

సిద్ధాంతియొక్క అభిమతమైన అర్థమును మనస్సులోనుంచుకొని, ఒకరు "కిం పునః" అని ఆక్షేపించుచున్నారు. అనగా, చేతనాచేతనస్వరూపవైలక్షణ్యమున్నను, ప్రకారాంతరేణ అనగా, మరియొకవిధముగా, సాలక్షణ్యమనునది గ్రహింపబడుటచేత కార్యకారణభావనిశ్చయము కలుగవచ్చునని చెప్పవలెనని కిం పునః అని పూర్వపక్షిని అడుగుచున్నారు. మీరు (ప్రకృతి)"కారణ–వికారయోః" (కార్యములకు) సాలక్షణ్యమును భావించుచున్నారా? అది లేనందున జగత్తుకు

సారూప్యమ్, తత్ జగద్బ్రహ్మణోరపి సత్తాదిలక్షణం సంభవతి॥

తదుచ్యతే – యేన స్వభావేన కారణభూతం వస్తు వస్త్వన్తరాత్ వ్యావృత్తమ్, తస్య స్వభావస్య తత్కార్యేపి అనువృత్తిః కార్యస్య కారణసాలక్షణ్యమ్। యేన హి ఆకారేణ మృదాదిభ్యో హిరణ్యం వ్యావర్తతే, తదాకారానువృత్తిః తత్కార్యేషు కుణ్డలాదిషు దృశ్యతే। బ్రహ్మ చ హేయప్రత్యనీకజ్ఞానానన్దైశ్వర్యస్వభావమ్, జగచ్చ తత్ప్రత్యనీకస్వభావమితి న తత్ ఉపాదానమ్॥

నను చ వైలక్షణ్యేపి, కార్యకారణభావో దృశ్యతే – యథా చేతనాత్పురుషాత్ అచేతనాని కేశనఖదంత–లోమాని జాయన్తే; యథా చ అచేతనాత్ గోమయాత్ చేతనో వృశ్చికో జాయతే; చేతనాచ్చ ఊర్ణనాభేః అచేతన స్తన్తుః; నైతదేవమ్, యతస్తత్రాపి అచేతనాంశ ఏవ కార్యకారణభావః॥ 4 ॥

అథ స్యాత్ – అచేతనత్వేన అభిమతానామపి చైతన్యయోగః శ్రుతిషు శ్రావ్యతే, తం పృథివ్యబ్రవీత్, (యజు.

బ్రహ్మోపాదానత అనేది సంభవించదనుచున్నారా? సర్వధర్మస్వరూపము ఉన్ననే కార్యకారణభావము సంభవించునని చెప్పసాధ్యము కాదే! మృత్పిండకార్యమైన ఘటశరావాదులలో మృత్పిండము అనువర్తించుట మనకు కనబడలేదు గదా! కనుక అన్నివిధములుగను సాలక్షణ్యము కావలెనని చెప్పవీలు లేదు. అందుచేత ఏదోఒకధర్మముచే సాలక్షణ్యము సారూప్యము చెప్పుదుమన్నచో అది జగత్తునకు, బ్రహ్మమునకును సంభవించును. సత్తాది అనుపదములోని ఆదిపదముచేత ద్రవ్యత్వము మొదలైనవి జగత్తులోను, బ్రహ్మమువద్దనుకూడ ఉండుటచే జగత్తునకును బ్రహ్మమునకును కార్యకారణభావము సిద్ధించుచున్నది. దీనికి సమాధానమును తదుచ్యతే అని ఆరంభించి వివరించుచున్నారు. ఏ స్వభావముచేత కారణభూతమైన వస్తువు వస్త్వంతరముకంటె వేరైనదో, ఆ స్వభావమునకు దాని కార్యమందును అనువర్తించుట కార్యకారణములకు సాలక్షణ్యము. ఏ ఆకారముచేత మట్టిముద్ద మొదలైనవాటికంటెను హిరణ్యము (బంగారము) వేరైనదో, దాని ఆకారముయొక్క అనువర్తించుటను దాని కార్యమైన (బంగారముచే చెయ్యబడిన కుండలము, కంకణములు మొదలైనవి) కుండలము మొదలైనవాటిలో కనబడుచున్నది. బ్రహ్మము హేయప్రత్యనీకము, జ్ఞానానంద, ఐశ్వర్య స్వభావము గలది. జగత్తు మాత్రము దానికి వ్యతిరేకమైన స్వభావము గలది. బ్రహ్మమునకును జగత్తునకును ద్రవ్యత్వాది అవాంతర జాతివిశేషము సాలక్షణ్యము అనునది చివరి స్థితియగుచున్నది. అది ఏమి అన్నచో ఇచ్చట చేతనత్వము, చేతనత్వరూపసాలక్షణ్యమనునది బ్రహ్మకార్యమైన జగత్తులో లేదు. కనుక బ్రహ్మము ఉపాదానకారణము కానేరదు. ఇట్లు వైలక్షణ్యమునకు అసిద్ధిని ఆశంకించుకొని, పరిహరించిరి. అనగా జగత్తునకును బ్రహ్మమునకును వైలక్షణ్యమున్నది. అనగా జగత్తు, బ్రహ్మము వేరుగానుండుట ఉన్నది. అందుచే బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణము కానేరదు.

ఇంతే కాక, అనైకాంత్యమును ఆశంకించుకొని, నను చ అని ప్రారంభించి, పరిహరించుచున్నారు. అయ్యా! వైలక్షణ్యమున్నను, కార్యకారణభావముండుట మనము చూచుచున్నాము. అనగా చేతనునిలో తలజుత్తు, గోళ్ళు, దంతములు, శరీరరోమములు ఉండుట చూచుచున్నాము, ఇట్లు అచేతనమైన గోమయమునుండి, చేతనమైన తేలు పుట్టుచున్నది. చేతనమైన ఊర్ణనాభినుండి(సాలెపురుగునుండి) అచేతనమైన తంతువు – దారము సృష్టింపబడుట చూచుచున్నాము.

నైతదేవమ్– అట్లు గాదు. మీరు వెనుక చెప్పినప్పుడుగూడ అచేతనమునుండియే అచేతనము సృష్టింపబడినది. అనగా, కేశలోమాదులకు కారణము శరీరమేగదా! చేతనుడు కాదే! గోమయమునుండి వృశ్చికశరీరమే సృష్టమైనది.

5-5-2), ఆపో వా అకామయన్త, (యాజు. 1-5-3), 'తే హేమే ప్రాణా అహంశ్రేయసే వివదమానా బ్రహ్మాణం జగ్ముః, (బృ. 8-1-7) ఇతి॥ నదీసముద్రపర్వతాదీనామపి చేతనత్వం పౌరాణికా ఆతిష్ఠన్తే; అతో న వైలక్షణ్యమ్ ఇతి॥

అత్ర ఉత్తరం పఠతి-

॥పూ.సూ.॥ అభిమానివ్యపదేశస్తు విశేషానుగతిభ్యామ్ ॥ 2-1-5 ॥

తు శబ్దః చోదిత ఆశంకానివృత్త్యర్థః పృథివ్యాద్యభిమానిన్యో దేవతాః, "తం పృథివ్యబ్రవీత్" ఇత్యాదిషు పృథివ్యాదిశబ్దైః వ్యపదిశ్యన్తే కుతః? విశేషానుగతిభ్యామ్। విశేషః విశేషణమ్, దేవతాశబ్దేన విశేష్య పృథివ్యాదయః అభిధీయన్తే; "హన్తాహం ఇమాస్తిస్రో దేవతాః॥ (ఛాం.6-3-2) ఇతి తేజోబన్నాని దేవతాశబ్దేన విశేష్యన్తే; "సర్వా హవై దేవతా అహం శ్రేయసే వివదమానాః" (కౌ.1-9), "తే దేవాః ప్రాణే నిశ్శ్రేయసం విదిత్వా"(కౌ.2-9) ఇతి చ। అనుగతిః

కనుక మీరు ఇచ్చిన ఉదాహరణములలోకూడ అచేతనములకే కార్యకారణభావము. (4)

అచేతనత్వేన అభిమతానామపి - అచేతనములుగా చెప్పబడువాటికిని చైతన్యయోగము -అనగా జ్ఞానమున్నట్లుగా శ్రుతులనుండి తెలియుచున్నది. "తం పృథ్వీ అబ్రవీత్"(యా. 5-5-2)(వానిని చూచి, పృథివి చెప్పుచున్నది), "ఆపో వా అకామయత" (యజు.అష్ట. 1-5-3) (అప్-జలము సంకల్పించినది), "దేహ ఇమే ప్రాణాః అహం శ్రేయసే వివదమానా బ్రహ్మాణం జగ్ముః"(బృ. 8-1-7)(ముఖ్యప్రాణమును, ఇంద్రియములును "నేనే గొప్పదానిని", "నేనే గొప్పదానిని" అని చెప్పి పోట్లాడుచుండెను. చివరగా, చతుర్ముఖునివద్దకు పోయి, "మాలో ఎవరు గొప్పవారు?" అని చెప్పమని అడిగిరి)వంటి శ్రుతులచే అచేతనమునకును చైతన్యయోగము- జ్ఞానమును కలిగియుండుట తెలియుచున్నది. నది, సముద్ర, పర్వతాదులకుకూడ చైతన్యసంబంధమున్నట్లు పురాణవేత్తలు చెప్పుచున్నారు. అందుచే -న- వైలక్షణ్యము లేదు అను ఆక్షేపమునకు సమాధానము కటాక్షించిరి.

॥పూ.సూ.॥ అభిమాని వ్యపదేశస్తు విశేషానుగతిభ్యామ్ ॥ (2-1-5)

సూత్రార్థము: - అభిమాని వ్యపదేశః తు= *("భూమి చెప్పినది" మొదలగుస్థలములలో భూమి మొదలగువాటి) అభిమానిదేవతలనే చెప్పుచున్నది.* ***విశేషానుగతిభ్యాం=*** *(భూమి మొదలగువాటిని దేవతాశబ్దముచే) విశేషించియుండుట వలనను, (అగ్ని మొదలగునవి వాగాదులలో) అనుప్రవేశించుట చెప్పుటచేతను, (ఇది తెలియుచున్నది.)*

సూత్రమందున్న తు శబ్దము వెనుక కనబర్చిన ఆశంకను- ఆక్షేపమును నివర్తించుచున్నది. "తం పృథివీ అబ్రవీత్" వంటి శ్రుతివాక్యములలో చెప్పబడిన పృథివ్యాది శబ్దములచే పృథివ్యాది అభిమానిదేవత చెప్పబడుచున్నది. ఆ దేవత చేతనుడు గనుక అతడు చెప్పుచున్నాడు అనుట తగియున్నదే అగును. అచేతనము ఎప్పుడును చెప్పలేదు. ఎందుచే ఇట్లు చెప్పబడుచున్నది? అన్నచో, విశేషానుగతిభ్యాం- విశేషః- విశేషణము, దేవతాశబ్దముచే విశేషింపబడి పృథివ్యాదిశబ్దములచే పృథివ్యాద్యభిమానిదేవతలు చెప్పబడుచున్నారు."హన్త అహం ఇమాః తిస్రో దేవతాః" (కా. 6-3-2) అని ముగ్గురు దేవతలనుటచే తేజస్, అప్(జలము),అన్నమ్(పృథివి) అనునవి చెప్పబడినవి. కనుక ఇతరస్థలములలోకూడ, ఇట్లే చెప్పవలెను. అనుగతిః= అనుప్రవేశము. అనగా, పృథివ్యాది అభిమానిదేవతలు పృథివి మొదలైనవాటిలో ప్రవేశించియున్నారని అర్థము. "అగ్నిర్వాగ్భూత్వా ముఖమ్ ప్రావిశత్, ఆదిత్యః చక్షుర్భూత్వా అక్షిణీ ప్రావిశత్, వాయుః

– అనుప్రవేశః; "అగ్నిర్వాగ్ భూత్వా ముఖం ప్రావిశత్। ఆదిత్యః చక్షుర్భూత్వా అక్షిణీ ప్రావిశత్। వాయుః ప్రాణో భూత్వా నాసికే ప్రావిశత్। (ఐత.1–2–4) ఇత్యాదినా వాగాది అభిమానిత్వేన అగ్న్యాదీనాం అనుప్రవేశః శ్రూయతే॥ 5 ॥

అతః జగతః అచేతనత్వేన విలక్షణత్వాత్ బ్రహ్మకార్యత్వానుపపత్తేః తర్కానుగృహీతస్మృత్యనురోధేన జగతః ప్రధానోపదానత్వం వేదాన్తైః ప్రతిపాద్యతే ఇతి॥ ఏవం ప్రాప్తేఽభిధీయతే --

॥సి.సూ.॥ దృశ్యతే తు ॥ 2-1-6 ॥

తుశబ్దాత్ పక్షో విపరివర్తతే। యదుక్తం జగతః బ్రహ్మవిలక్షణత్వేన బ్రహ్మోపాదానత్వం న సంభవతి ఇతి – తదయుక్తమ్, విలక్షణయోరపి కార్యకారణభావదర్శనాత్ । దృశ్యతే హి మాక్షికాదేః విలక్షణస్య క్రిమ్యాదేః తస్మాదుత్పత్తిః॥ నను ఉక్తం అచేతనాంశ ఏవ కార్యకారణభావాత్ తత్ర సాలక్షణ్యమ్॥ సత్యముక్తమ్; న తావతా కార్యకారణయోః భవదభిమతసాలక్షణ్యసిద్ధిః, యథాకథంచిత్సాలక్షణ్యే సర్వస్య సర్వసాలక్షణ్యేన సర్వస్మా

ప్రాణో భూత్వా నాసికే ప్రావిశత్" (ఐ. 1–2–4)(అగ్ని దేవత వాక్కయి ముఖమునందు ప్రవేశించినది. సూర్యుడు నేత్రమై నేత్రములయందలి నల్లనిపాప(iris)లో ప్రవేశించినది. వాయుదేవత ప్రాణమై (ఊపిరి పీల్చుటలోని వాయువుగా) ముక్కులో ప్రవేశించినది. ఇట్టి శ్రుతివాక్యములచే వాగాది అచేతనములలో అగ్ని మొదలగు అభిమానదేవతలు అనుప్రవేశము చేసినట్లు తెలియుచున్నది. అందుచే జగత్తు అచేతనముగనుకను, బ్రహ్మముకంటెను విలక్షణముగనుకను జగత్తునకు బ్రహ్మకార్యత్వమనునది సంభవించదు. కనుక తర్కానుగృహీతస్మృతిలో (సాంఖ్యస్మృతిలో) చెప్పినవిధముగా, జగత్తునకు ప్రధానోపాదానత్వము – ప్రధానమే ఉపాదానకారణ మగుచున్నదని వేదాంతులచే ఉపనిషత్తులచే ప్రతిపాదింపబడుచున్నది.(5)

ఇక సిద్ధాంతము చెప్పబడుచున్నది.

॥సి.సూ.॥ దృశ్యతే తు ॥(2-1-6)

సూత్రార్థము:– **దృశ్యతే తు**=(ఈగ మొదలగువాటికంటె అత్యన్తము భిన్నమైన కీటకాదులు ఉండుట) కనబడుచున్నది గదా! (అందుచేత బ్రహ్మముకన్న చాలభిన్నమైన ఈలోకము సృష్టింపబడుటలో తప్పు లేదు.)

తు శబ్దము పూర్వపక్షిచెప్పినదానిని ఆక్షేపించుచున్నది. జగత్తు బ్రహ్మముకంటె విలక్షణమైనదిగ ఉండుటచే బ్రహ్మోపాదానత్వము సంభవించదు అని గదా మీచే చెప్పబడుచున్నది! అది అయుక్తము. విలక్షణయోరపి – కార్యకారణములలో వైలక్షణ్యమున్నను కార్యకారణభావముండుటను చూచుచున్నాము. దృశ్యతే హి – మాక్షిక – తేనెటీగకంటె విలక్షణమైన క్రిములు, పురుగులు తేనెటీగలనుండే ఉద్భవించుటను చూచుచున్నాముగదా!

స్వామీ! అచేతనాంశములలోనే కార్యకారణభావము అని పూర్వమే చెప్పియున్నాము కనుక ఆవిషయమందు సాలక్షణ్యమున్నది.

అవును. మీరు చెప్పినది వాస్తవమే. అందుచేతనే మీ అభిమతమైన కార్యకారణభావము సిద్ధించదు. యేనకేనచిదాకారేణ – ఏదో ఒకవిధముగా కార్యకారణములకు సాలక్షణ్యము ఉన్నచో సరిపోవును అని మీయొక్క అభిప్రాయమా? అట్లైనచో అది మాపక్షమందును ఉన్నది. సర్వధర్మసాదృశ్యము చెప్పుదురన్నచో మృద్ఘటాదులలో కూడ సర్వధర్మసాదృశ్యము లేదు. అంతేకాక యథాకథంచిత్ సాలక్షణ్యత సర్వమునకు ఉన్నచో అన్ని వస్తువులనుండి అన్ని వస్తువులును కార్యములుగా వచ్చునని చెప్పవలసివచ్చునను భయముతో వస్త్వంతరములనుండి వ్యావృత్తిని చెప్పుటకు

త్సర్వోత్పత్తి ప్రసఙ్గభయాత్ వస్తునో వస్త్వన్తరాద్వ్యావృత్తిహేతుభూతస్య ఆకారస్య అనువృత్తిః సాలక్షణ్యం భవతాభ్యుపేతమ్; స తు నియమో మాక్షికాదిభ్యః క్రిమ్యాద్యుత్పత్తౌ న దృశ్యతే ఇతి బ్రహ్మవిలక్షణస్యాపి జగతః బ్రహ్మకార్యత్వం న అనుపపన్నమ్ । న హి మృత్ హిరణ్య ఘటమకుటాదిష్వివ వస్త్వన్తరవ్యావృత్తి హేతుభూత అసాధారణాకారానువృత్తిః మాక్షికగోమయక్రిమివృశ్చికాదిషు దృశ్యతే ॥ 6 ॥

॥సి.సూ. ॥ అసత్ ఇతి చేత్ న ప్రతిషేధమాత్రత్వాత్ ॥ 2-1-7 ॥

యది కార్యభూతాత్ జగతః కారణభూతం బ్రహ్మ విలక్షణమ్, తర్హి కార్యకారణయోః ద్రవ్యాన్తరత్వేన కారణే పరస్మిన్ బ్రహ్మణి కార్యం జగత్ న విద్యత ఇతి అసత ఏవ జగతః ఉత్పత్తిః ప్రసజ్యత ఇతి చేత్ – నైతదేవమ్। కార్యకారణయోః సాలక్షణ్యనియమప్రతిషేధమాత్రమేవ హి పూర్వసూత్రేభిప్రేతమ్; న తు కారణాత్ కార్యస్య ద్రవ్యాన్తరత్వమ్ । కారణభూతం బ్రహ్మైవ స్వస్మాద్విలక్షణజగదాకారేణ పరిణమత ఇత్యేతత్తు న పరిత్యక్తమ్ । క్రిమిమాక్షికయోరపి హి సతి చ వైలక్షణ్యే కుణ్డలహిరణ్యయోరివ ద్రవ్యైక్యం అసత్యేవ ॥ 7 ॥

హేతువైన ఆకారముయొక్క అనువృత్తియే సాలక్షణ్యమని మీచే ఒప్పుకొనబడినది ఆ నియమము తేనెటీగనుండి పుట్టిన క్రిమియొక్క ఉత్పత్తిలో కనబడలేదుగదా! కనుక బ్రహ్మముకంటె విలక్షణమైన జగత్తునకు బ్రహ్మకార్యత్వము చెప్పుటలో తప్పు ఏమియు లేదు. ఘటమకుటాదులలో వస్త్వంతరవ్యావృత్తికి కారణమైయున్న వాటి అసాధారణాకారమైన మృత్సువర్ణాదులు అనువర్తించుచున్నట్లు మక్షికాదులనుండి పుట్టిన క్రిమ్యాదులలోను, గోమయమునుండి పుట్టిన తేలులోను ఇతరవ్యావృత్తి కారణముగా వాటి అసాధారణ కారణమైన మాక్షికత్వ గోమయత్వాదుల అనువృత్తి క్రిమి వృశ్చికాదులలో కనబడుటలేదుగదా!(6)

॥సి.సూ.॥ అసత్ ఇతి చేత్ న ప్రతిషేధమాత్రత్వాత్ ॥ 2-1-7 ॥

సూత్రార్థము:– ***అసత్ ఇతి చేత్***= (వెనుక చెప్పిన ప్రకారము అంగీకరించినచో, కార్యము కారణమందు) లేకుండ పోయినదే అనినచో, ***న***= లేకుండ పోదు. ***ప్రతిషేధమాత్రత్వాత్***= కార్యకారణములు ఒకే విధముగా నుండ వలెను అను నియమమును మాత్రము నిరసించుచున్నాము. (కార్యకారణములు ఒకే వస్తువు అనుదానిని కూడ నిరసించలేదు)

ఒకవేళ కార్యభూతమైన జగత్తుకంటెను కారణభూతమైన బ్రహ్మము విలక్షణమైనది అని చెప్పినచో, కార్యకారణ ద్వయములను వేరువేరు ద్రవ్యములుగా చెప్పినట్లైనది. ఆవిధముగా చెప్పినచో, కారణమైన బ్రహ్మమువద్ద కార్యమైన జగత్తనునది లేదు అని చెప్పినట్లే గదా! దానిచే అసతః ఇతి చేత్ – అసత్తునుండి జగత్తనునది సృష్టింపబడినది అని చెప్పవలసి వచ్చును. అనగా అసత్కార్యవాదమును అంగీకరించినట్లగును అని తాత్పర్యము.

న – నైతదేవమ్ – ఇట్లు చెప్పుట సరి కాదు. వెనుకటి సూత్రమున కార్యకారణములకు సాలక్షణ్యనియమము చెప్పకూడదని ప్రతిషేధించబడినదే తప్ప కారణముకంటె కార్యము ద్రవ్యాన్తరమని చెప్పబడలేదు. అందుచే కారణభూతబ్రహ్మమే తనకంటె వేరైన విలక్షణమైన జగదాకారముగా పరిణమించినది అని చెప్పుటను వదలలేదు. దానిని దాచలేదు. క్రిమి, పురుగు, మాక్షికములలోకూడ వైలక్షణ్యమున్నను, కుండలము, బంగారములకును వలె ద్రవ్యైక్యము ఉన్నది. అనగా అస్య ఇదమ్ ఇతి ప్రత్యభిజ్ఞానర్హ అవాంతరజాతిచే సాలక్షణ్యనియమము ప్రతిషేధింపబడినది. కాని ఏకద్రవ్యత్వము నిషేధింపబడలేదు. ఇట్లు ప్రసక్తానుప్రసంగముగా ఆరంభణాధికరణార్థము ఈ సూత్రములో చెప్పబడినది.(7)

అత్ర చోదయతి –

॥పూ.సూ.॥ అపీతౌ తద్వత్ప్రసఙ్గాత్ అసమఞ్జసమ్ ॥ 2-1-8 ॥

అపీతౌ ఇతి అపీతిపూర్వకసృష్ట్యాదేః ప్రదర్శనార్థమ్। "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్"(ఛాం.6-2-1), "ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్" (ఐత. 1-1-1) ఇత్యాదిషు అప్యయావస్థోపదేశపూర్వకత్వదర్శనాత్ సృష్ట్యాదేః॥ యది కార్యకారణయోః ద్రవ్యైక్యం అభ్యుపేతమ్; తదా కార్యస్య జగతో బ్రహ్మణి అప్యయసృష్ట్యాదిషు సత్సు, బ్రహ్మణ ఏవ తత్తదవస్థాన్వయ ఇతి కార్యగతాః సర్వ ఏవ అపురుషార్థాః బ్రహ్మణి ప్రసజ్యేరన్, సువర్ణ ఇవ కుణ్డలగతా విశేషాః। తతశ్చ వేదాన్తవాక్యం సర్వం అసమఞ్జసం స్యాత్; "యః సర్వజ్ఞః సర్వవిత్"(ముం.1-1-8), "అపహతపాప్మా విజరో విమృత్యుః"(ఛాం.8-1-5), "న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే"(శ్వే.6-1-5), "తయోరన్యః

॥పూ.సూ.॥ అపీతౌ తద్వత్ ప్రసఙ్గాత్ అసమఞ్జసమ్ ॥ 2-1-8 ॥

సూత్రార్థము:- ***అపీతౌ***= ప్రళయమందు, ***తద్వత్ ప్రసఙ్గాత్***= లోకములోవలెనే (పరమాత్మకును, వికారము చెందుట మొదలగు దోషములు)ఏర్పడుటచేత, ***అసమఞ్జసమ్***= (వేదాంతవాక్యములు) కుదరని వాక్యములగును.

వెనుకటి సూత్రమందు కారణముకంటె కార్యమనునది ద్రవ్యాన్తరము కాదు, కుండలము, హిరణ్యములవలె ద్రవ్యైక్యము అని చెప్పబడినది. అట్లైనచో, వేదాంతవాక్యములన్నియు అసమంజసమే యగును అని అపీతౌ అను సూత్రముచే ఆక్షేపించుచున్నారు. సూత్రమందు అపీతౌ అని ప్రళయమును చెప్పుట సృష్టినికూడ చెప్పుచున్నదని భావించవలెను. అనగా అపీతౌ అనునది ప్రదర్శనార్థము – అనగా ఉదాహరణమునకు ఒకదానిని చూపుచున్నారు. అట్లే యున్న ఇతరములును –సృష్టి, స్థితులలోకూడ అని చెప్పబడినట్లు భావించవలెను.

సృష్టి స్థితి, ప్రళయము అనుటలో ప్రథమోపాత్తమైన – మొదట చెప్పబడిన సృష్టిని సాక్షాత్తుగా చెప్పక అపీతౌ అని ప్రళయమును సూత్రకారుడు చెప్పుటకు కారణమేమి? అనగా చెప్పుచున్నారు. "సదేవ సోమ్య ఇదమ్ అగ్ర ఆసీత్" (సృష్టికి పూర్వము ప్రళయకాలమందు ఈ జగత్తు సచ్ఛబ్దవాచ్యముగనే ఉన్నది) "ఆత్మా వా ఇదమ్ ఏక ఏవ అగ్ర ఆసీత్" (సృష్టికి పూర్వము ప్రళయకాలమందు ఈ జగత్తనునది ఆత్మగనే ఉండెను)వంటి శ్రుతులలో అప్యయావస్థ ఉపదేశపూర్వకముగా సృష్టిని చెప్పియుండుటచేత సూత్రకారులు అపీతౌ అని కటాక్షించిరి.

మీరు కార్యకారణములకు ద్రవ్యైక్యతను అంగీకరించినచో అప్పుడు బ్రహ్మవిషయమందు కార్యమైన జగత్తునకు అప్యయము – అనగా లయము, సృష్టి, స్థితి ఇవి యున్నపుడు – అనగా కార్యకారణములకు ఐక్యమున్నచో కార్యమునుండి అన్ని అపురుషార్థములును (దోషములును) సువర్ణమందు కుండలములోనున్న విశేషములు ఉన్నట్లే, బ్రహ్మమందే యుండవలసి వచ్చును. అనగా, సువర్ణమందు సువర్ణత్వము, కుండలత్వము రెండును ఉన్నట్లే. సువర్ణకుండలాది దృష్టాంతములు బుద్ధిస్థముగా – తలంపులోనున్నచో సూత్రమందు తద్వత్ అని చెప్పియున్నారు. లేక, జగత్తులో నున్న అపురుషార్థములు బ్రహ్మమందుకూడ ఉండుట ప్రసంగించును. యద్వా – తద్వత్ అని మత్వర్థీయప్రత్యయము. జగత్తులోనున్న అపురుషార్థాదిమత్వ ప్రసంగముచే అని అర్థము. తతశ్చ – కార్యమందున్న దోషములు కారణములోకూడ ఉన్నవని అంగీకరించినచో వేదాంతవాక్యములన్నియు అసమంజసములే యగును. దానిని వివరించుచున్నారు. "యః సర్వజ్ఞః సర్వవిత్" (ము. 1-1-6) (అన్నింటిని తెలిసినవాడు, అన్నింటిని తత్తత్ప్రకారత్వేన తెలిసినవాడు), "అపహతపాప్మా

పిప్పలం స్వాదు అత్తి"(ముం.3-1-1), "అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్" (శ్వే.1-8), "అనీశయా శోచతి ముహ్యమానః" (ముం.3-1-2) ఇతి ఏకస్మిన్నేవ వస్తుని ఏషాం పరస్పరవిరుద్ధానాం ప్రసక్తేః॥

అథోచ్యేత - చిదచిద్వస్తుశరీరకస్య పరస్యైవ బ్రహ్మణః కార్యకారణభావాత్, శరీరభూత చిదచిద్వస్తుగతత్వాచ్చ దోషాణాం, న శరీరిణి బ్రహ్మణి కార్యావస్థే కారణావస్థే చ ప్రసజ్గః ఇతి - తదయుక్తమ్; జగద్బ్రహ్మణోః శరీరశరీరిభావస్యైవ అసంభవాత్। సంభవే చ బ్రహ్మణి శరీరసంబంధనిబన్ధనదోషాణాం అనివార్యత్వాత్। న హి చిదచిద్వస్తునోః బ్రహ్మణశ్శరీరత్వం సంభవతి। శరీరం హి నామ కర్మఫలరూపసుఖదుఃఖభోగసాధనభూత ఇంద్రియాశ్రయః పంచవృత్తిప్రాణాధీనధారణః పృథివ్యాది భూతసంఘాతవిశేషః తథావిధస్యైవ లోకవేదయోః

విజరో విమృత్యుః"(ఛాం. 8-1-5) (పాపములు లేనివాడు, ముసలితనము లేనివాడు, మరణమే లేనివాడు), "నతస్య కార్యం కరణం చ విద్యతే, నతత్ సమశ్చ అభ్యధికశ్చ దృశ్యతే" (శ్వే. 6-1-5)(భగవానునికి శరీరము, ఇంద్రియములు లేవు. భగవానునకు సమమైనవాడుగాని, అధికుడుగాని ఎవరును కనబడలేదు), "తయోరన్యః పిప్పలం స్వాదు అత్తి" (ముం. 3-1-1) (శరీరమందుండు ఇద్దరిలో ఒకరు కర్మఫలమును బాగుగా అనుభవించుచున్నాడు), "అనీశశ్చ ఆత్మా బధ్యతే భోక్తృభావాత్"(శ్వే. 1-8) ఈశుడుగాని జీవాత్మయైనవాడు కర్మఫలమును అనుభవించుటకు శరీరమందు బంధింపబడుచున్నాడు), "అనీశయా శోచతి ముహ్యమానః"(ముం. 3-1-2) (అనీశయా- ప్రకృతిచే శోకించుచున్నాడు) అని జీవాత్మపరమాత్మలను వేరువేరు గుణములుగలవారిగా చెప్పుచున్న పరస్పరవిరుద్ధ ధర్మప్రతిపాదకములైన వాక్యములు అన్నియు ఒక వస్తువిషయమందే చెప్పుచున్నవని భావించవలసివచ్చును.

అథోచ్యేత - ఓ స్వామీ! (సిద్ధాంతికి చెప్పుచున్నాడు) మీరు నాకు సమాధానము చెప్పుటకు ఇట్లు చెప్పవచ్చును అనగా చిదచిద్వస్తువులను శరీరముగా గల పరబ్రహ్మమే కార్యముగను, కారణముగను అగుచున్నది. దోషములన్నియు చిదచిద్వస్తువులను చేరినవే. కనుక అవి అనగా దోషములు శరీరియైన బ్రహ్మమునందు కార్యావస్థలోనో, కారణావస్థలోనో సంబంధించుట లేదని చెప్పవచ్చును. ఇట్లు చెప్పుట యుక్తము కాదు. ఎందువలననగా, జగత్తునకు, బ్రహ్మమునకు శరీరశరీరిభావము ఉన్నచోగదా మీరు చెప్పినది అంగీకరించుట. శరీరశరీరిభావసంబంధమే లేదు. మీరు చెప్పువిధముగా శరీరశరీరిభావము ఉన్నదని అంగీకరించినను, బ్రహ్మమందు శరీరసంబంధప్రయుక్తదోషములు వచ్చియే తీరును. వదలబడలేనివి. రుమాక్షేత్రమందు పెట్టిన కర్రగాని మరేవస్తువైనను, ఆ ఉప్పునీటిసంబంధముచే ఉప్పగా మారితీరును గదా! అట్లే చిదచిత్తులలోనున్న దోషసంబంధముచేత బ్రహ్మమునకుగూడ అపురుషార్థదోషము వచ్చియే తీరును తప్పించుకొనుట సాధ్యము గాదు. ధర్మశాస్త్రమును తెలిసిన పెద్దలు మహాపాతకములు చేసిన పాపియొక్క చేరికచే "తత్ సంయోగీ చ పంచమః" - పాపము చేయనివాడుకూడ పాపము చేసినవాడే యగుననిచెప్పుట చూచుచున్నాము గదా! కనుక చిదచిచ్ఛరీరకుడైన బ్రహ్మమందుకూడ శరీరగతదోషములు సంభవించవు అని మీరు చెప్పుట యుక్తము కాదు.

చిదచిద్వస్తువులకు బ్రహ్మశరీరత్వము సంభవించదు. శరీరత్వము సంభవించదని స్పష్టముచేయుటకు శరీరస్వభావమును శరీరం హి నామ అని ఆరంభించి చెప్పుచున్నారు. శరీరం హి నామ అని చెప్పుటచేతనే శరీరస్వభావమును చెప్పుచున్నారని తెలియుచున్నది. ఇచట శరీరలక్షణమును చెప్పుటలేదు. పైగా భోగాయతనత్వం శరీరత్వమ్ అని లక్షణమును చెప్పుచున్నారు. కర్మఫలరూపసుఖదుఃఖభోగమునకు ఏది సాధనమగుచున్నదో అది శరీరము. ఇంద్రియములకు ఏది

శరీరత్వప్రసిద్ధేః। పరమాత్మనశ్చ, "అపహతపాప్మా విజరః"(ఛాం8-1-5), అనశ్నన్ అన్యఃఅభిచాకశీతి. (ముం. 3-1-1), "అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుః స శృణోతి అకర్ణః"(శ్వే.3-18), "అప్రాణో హి అమనాః" (ముం.2-1-2) ఇత్యాదిభిః కర్మతత్ఫలభోగయోః అభావాత్, ఇంద్రియాధీనభోగత్వ అభావాత్, ప్రాణవత్త్వ అభావాచ్చ న తం ప్రతి చేతనాచేతనయోః శరీరత్వమ్। న చ అచేతనవ్యష్టిరూపతృణకాష్ఠాదీనాం సమష్టిరూపస్య భూతసూక్ష్మస్య చ ఇంద్రియాశ్రయత్వాది సంభవతి। భూతసూక్ష్మస్య పృథివ్యాదిసంఘాతత్వం చ న విద్యతే. చేతనస్య తు జ్ఞానైకాకారస్య సర్వమేతత్ న సంభవతీతి నతరాం శరీరత్వసంభవః॥

న చ భోగాయతనత్వం శరీరత్వమితి శరీరత్వసంభవః; భోగాయతనేషు వేశ్మాదిషు శరీరత్వ అప్రసిద్ధేః ॥ యత్ర వర్తమానస్యైవ సుఖదుఃఖోపభోగః, తదేవ భోగాయతనమితి చేత్ న - పరకాయప్రవేశ జన్మసుఖదుఃఖోప-

---

ఆశ్రయముగా ఉన్నదో అది శరీరము. పంచవృత్తి ప్రాణాధీనముగా ఏది ధరింపబడుచున్నదో (ఊపిరిచేత ఏది నిలబెట్టబడుచున్నదో) అది శరీరము. పృథివ్యాది భూతసంఘాతవిశేషమేదో అది శరీరమని శరీరస్వభావమును పలువిధములుగా చెప్పవచ్చును. అటువంటిదనియే లోకములోను, వేదమందునుకూడ శరీరత్వము ప్రసిద్ధి చెందినది. పరమాత్మకు ఇటువంటి శరీరము ఏవిధముగనుకూడ తగనిదే. అనగా "అపహతపాప్మా విజరః" (ఛాం. 8-1-1)(పరమాత్మ పాపములు లేనివాడు), "అనశ్నన్ అన్యః అభిచాకశీతి"(ముం. 3-1-1)(ఇద్దరిలో ఒకరు కర్మఫలమును అనుభవించక ప్రకాశించుచున్నాడు.), అని శ్రుతులు చెప్పుచుండుటచేత కర్మఫలరూపసుఖదుఃఖభోగ సాధనముగానున్న శరీరము భగవానునికి లేదు అని స్పష్టమగుచున్నది. "అపాణిపాదో జవనో గృహీతా పశ్యతి అచక్షుః స శృణోతి అకర్ణః"(శ్వే. 3-1-9)(కాలుచేతులు లేవు, అయినను వేగముగా నడుచును వస్తువులను పట్టుకొనుచున్నాడు. కళ్ళు లేవు, కాని చూచుచున్నాడు, చెవులు లేవు కాని వినుచున్నాడు) అని చెప్పియుండుటచేత ఇంద్రియములకు ఆశ్రయముగానుండునదియే శరీరము అని చెప్పుట భగవానునికి చెందదు. అనగా భగవానునికి ఇంద్రియములు లేవు అని శ్రుతులు చెప్పుటచే ఇంద్రియాశ్రయమైనది ఏదో అదియే శరీరము అని చెప్పబడినది భగవానుని విషయమున కుదరదుగదా! "అప్రాణో హి అమనాః"(ముం. 2-1-2)(ఊపిరి లేదు, మనస్సు లేదు) అని చెప్పుటచేత పంచవృత్తి ప్రాణాధీనశరీరత్వము భగవానునికి లేదని స్పష్టమగుచున్నది. ఇట్లు కర్మ, దాని ఫలమైన సుఖదుఃఖములను అనుభవించుట లేదనుటచేతను, ఇంద్రియాది భోగము లేదుగనుకను ప్రాణత్వాభావముచేతను పరమాత్మనుగురించి చేతనాచేతనములు శరీరముగా కానేరదు. వ్యష్టిసృష్టిలో చేరిన తృణకాష్ఠాదులకును సమష్టిరూపభూతసూక్ష్మములకును ఇంద్రియాశ్రయత్వము సంభవించుట లేదు. భూతసూక్ష్మములైన పృథివ్యాదులకు సమష్టిదశలో చేరుట అనునది లేదు. జ్ఞానైకాకారమైన చేతనునికి ఇంద్రియాశ్రయత్వాదులేవియును ఏర్పడవు. కనుక, భగవానునికి ఎప్పుడును చేతనాచేతనములు శరీరము కానేరవు.

భోగాయతనత్వం శరీరం- భోగాయతనమ్- భోగసాధనవిశేషము. - సుఖదుఃఖభోగములకు - సుఖదుఃఖములను అనుభవించుటకు ఏదిస్థానమో అదిశరీరము. ఎందులోఉంటూ సుఖదుఃఖముల ననుభవించుచున్నామో అది శరీరమని చెప్పసాధ్యము కాదు. మనము ఇంటిలో ఉంటూ సుఖాదులను అనుభవించుచున్నాము. ఆ అనుభవమునకు గృహాదులు ఆయతనముగా - స్థానముగా నున్నవి. అయినను భోగాయతనములైన గృహాదులను శరీరమని ఎవరును చెప్పరుగదా! అందుచే భోగాయతనత్వము శరీరత్వము అని చెప్పుటకు కుదరదు. ఇట్లు "యత్ర వర్తమానస్యైవ సుఖదుఃఖోపయోగః"

భోగాయతనస్య పరకాయస్య ప్రవిష్టశరీరత్వాప్రసిద్ధేః। ఈశ్వరస్య తు స్వతస్సిద్ధనిత్యనిరతిశయానన్దస్య భోగం ప్రతి చిదచితోః ఆయతనత్వనియమో న సంభవతి। ఏతేన భోగసాధనమాత్రస్య శరీరత్వం ప్రత్యుక్తమ్॥

అథ మతమ్ – యదిచ్ఛాధీనస్వరూపస్థితిప్రవృత్తి యత్, తత్ తస్య శరీరమితి, సర్వస్య ఈశ్వరేచ్ఛాధీన స్వరూపస్థితి ప్రవృత్తిత్వేన ఈశ్వరశరీరత్వం సంభవతీతి – తదపి న సాధీయః; శరీరతయా ప్రసిద్ధేషు తత్తచ్చేత-నేచ్ఛాయత్తస్వరూపత్వ అభావాత్; రుగ్ణశరీరస్య తదిచ్ఛాధీనప్రవృత్తిత్వాభావాత్; మృతశరీరస్య తదాయత్తస్థితి-త్వాభావాచ్చ; సాలభఞ్జికాదిషు చేతనేచ్ఛాధీనస్వరూపస్థితిప్రవృత్తిషు తచ్ఛరీరత్వాప్రసిద్ధేశ్చ। చేతనస్య నిత్యస్య ఈశ్వరేచ్ఛాయత్తస్వరూపత్వాభావాచ్చ న తచ్ఛరీరత్వసంభవః।

న చ యత్ యదేకనియామ్యమ్, యదేకధార్యమ్, యస్యైకశేషభూతం, తత్ తస్య శరీరమితి వాచ్యమ్; క్రియాదిషు వ్యభిచారాత్। "అశరీరం శరీరేషు" (కఠ. 1-2-22), "అపాణిపాదోజవనో గృహీతా"(శ్వే.3-18)

– అదియే భోగాయతనమని చెప్పుచున్నాము. అనగా ఎందులో నుండుటచే సుఖాద్యనుభవము కలుగుచున్నదో అదియే శరీరమని చెప్పవలెను. ఇంటిలో లేక, బయట, ద్వారమువద్ద మంచి గాలి వేయుచున్నపుడును, వాహనములలో వెళ్ళుచున్నపుడును సుఖాదులను అనుభవించుటచేత "యత్ర వర్తమానస్యైవ" అను నియమము చెప్పుటచే వెనుక చెప్పిన దోషము రాదు. అయినను, తనగూడు వదలి వేరుగూటిని పొందుచున్నాడో అనగా తనశరీరమును వదలి వేరొకని శరీరములో మృతశరీరములో ప్రవేశించి సుఖదుఃఖానుభవములను అనుభవించునపుడు ఆ శరీరము భోగాయతనమైనను వీనికి అది శరీరము కాదు గనుక శరీరత్వసిద్ధి అనునది పరకాయమునకు లభించదు. స్వతస్సిద్ధమైన నిత్యనిరతిశయానందముగల ఈశ్వరుని భోగమునుగురించి చేతనాచేతనములకు ఆయతనత్వనియమము సంభవించకపోవుటచే భోగసాధనత్వమాత్రమునకు శరీరత్వము నిరాకరింపబడినది.

సిద్ధాంతియొక్క అభిమతమైన లక్షణమును అథ మతమ్ అని ఆరంభించి, దూషించుచున్నారు. ఇచ్ఛాధీనస్వరూపస్థితిప్రవృత్తిగలది ఏదో, అది వానికి శరీరమని శరీరలక్షణము చెప్పినచో, చేతనాచేతనము సర్వమును సర్వేశ్వరుని ఇచ్ఛాధీనముగా స్వరూపస్థితిప్రవృత్తిని గలదిగా నుండుటచే వాటికి ఈశ్వరశరీరత్వము సంభవించును అని చెప్పుట సాధింపతగినదిగాదు. ఎందుచే అనగా శరీరమని ప్రసిద్ధమైనవాటిలో ఆయా చేతనేచ్ఛాధీనప్రవృత్తి ఉండుటలేదు. రుగ్ణశరీరమునకు – వ్యాధితోనున్నవాని శరీరమునకు ఆ చేతనుని ఇచ్ఛాధీనప్రవృత్తి లేదు గదా! మృతశరీరమునకు ఆ చేతనాయత్తస్థితిత్వము లేదు. కనుక "యదిచ్ఛాధీనస్వరూపస్థితిప్రవృత్తి యత్ తస్య శరీరమ్" అని చెప్పు లక్షణము కుదరదు. కనుక, అవ్యాప్తి. చేతనుని శరీరముకాని సాలభంజికాదులలో చేతనేచ్ఛాధీనస్వరూపస్థితిప్రవృత్తులున్నవి. కనుక అతివ్యాప్తి. నిత్యుడైన చేతనునికి ఈశ్వరేచ్ఛాయత్తస్వరూపత్వాభావముచే ఈశ్వరశరీరత్వము సంభవించదు. కనుక, అసంభవదోషము వచ్చుచున్నది. న చ – ఏది ఎవనికిమాత్రమే నియామ్యమై ఎవనిచేత ధరింపబడుచున్నదో, ఎవనికిమాత్రమే శేషభూతమైయున్నదో, అది వానికి శరీరమని చెప్పుట సాధ్యము కాదు. క్రియ, గుణములలో ఈ లక్షణము అమరియుండుటచే వ్యభిచారదోషము వచ్చుచున్నది. ఇట్లు పరమాత్మయొక్కయు, చేతనాచేతనములయొక్కయు స్వభావములను పరామర్శించినచో శరీరత్వము నిరాకరింపబడుచున్నది. అంతేకాదు. పరమాత్మకు శరీరము లేదని శ్రుతి చెప్పుటచేతకూడ.ఏదియును పరమాత్మకు శరీరము అగుట లేదు. అనగా, "అశరీరం శరీరేషు"(కఠ. 1-2-22)

ఇత్యాదిభిశ్చ ఈశ్వరస్య శరీరాభావః ప్రతిపాద్యతే। అతః జగద్బ్రహ్మణోః శరీరశరీరిభావస్య అసంభవాత్ తత్సంభవే చ బ్రహ్మణి దోషప్రసఙ్గాత్ బ్రహ్మకారణవాదే వేదాన్తవాక్యానాం అసామఞ్జస్యమ్ – ఇతి ॥ 8 ॥

అత్రోత్తరమ్ –

॥సి.సూ.॥ న తు దృష్టాన్తభావాత్ ॥ 2-1-9 ॥

నైవం అసామఞ్జస్యమ్; ఏకస్యైవ అవస్థాద్వయాన్వయేऽపి గుణదోషవ్యవస్థితేః దృష్టాన్తస్య విద్యమానత్వాత్। తు శబ్దోऽత్ర హేయసంబంధగంధస్య అసంభావనీయతాం ద్యోతయతి।

ఏతదుక్తం భవతి – చిదచిద్వస్తుశరీరతయా తదాత్మభూతస్య పరస్య బ్రహ్మణః సఙ్కోచవికాసాత్మక–

"అపాణిపాదః జవనో గృహీతా"(శ్వే. 3-1-9) (కాలుచేతులు లేవు– వేగముగా పరుగెత్తుచున్నాడు, వస్తువులను గ్రహించు చున్నాడు)వంటి శ్రుతులు ఈశ్వరునికి శరీరములేదని చెప్పుచున్నవి. కనుక, జగత్తునకును, బ్రహ్మమునకును శరీరశరీరిభావ మనునది సంభవించదు. శరీరశరీరిభావము ఉన్నదన్నచో బ్రహ్మమునకు శరీరసంబంధప్రయుక్తమైన దోషము వచ్చును గనుక, బ్రహ్మకారణవాదమందు వేదాంతవాక్యములు సమంజసముగాదు అని పూర్వపక్షియొక్క అభిప్రాయము. 8

॥సి.సూ.॥ న తు దృష్టాన్తభావాత్ ॥ 2-1-9 ॥

సూత్రార్థము:– **న తు**= (బ్రహ్మమందు, లోకమందలి దోషములు ఉండవు గనుక) వేదాంతవాక్యములు కుదరకపోవుట అనునది శక్యముగాదు. (ఎందుచేతననగా), **దృష్టాన్తభావాత్**= దృష్టాంతముగా నుండుటచేత.

దీనికి సమాధానమును చెప్పుచున్నారు –

న – నైవమ్ అసామఞ్జస్యమ్ – మీరు చెప్పినట్లు అసామంజస్యము ఏమియును లేదు. అనగా, ఒకదానికే అవస్థాద్వయాన్వయమున్నను, గుణదోషవ్యవస్థ – నియతి ఉన్నది అనుటకు ఉదాహరణమున్నచో, అసామంజస్యము చెప్పుట సాధ్యము గాదు. న అను పదముచేతనే పూర్వపక్షము నిరాకరింపబడినను, తు శబ్దము శరీరశరీరిభావమున్నదని తెలియచేయుటకే చెప్పబడినది. అనగా, తు శబ్దము ఇచ్చట హేయసంబంధమునకు సంభావనయే లేదు అనుదానిని చూపుచున్నది – తెలుపుచున్నది. శరీరాత్మత్వ సంభవాత్ ఇత్యర్థః. హేయసంబంధము లేనే లేదనుటకు దృష్టాన్తమేదైనను ఉన్నదా? ఉన్నచో, దానిని చెప్పవలెను అని అడుగగా, – ఏతదుక్తం భవతి అని చెప్పుచున్నారు. చేతనాచేతనవస్తువులను శరీరముగా గలవాడైనటికి ఆత్మగా నున్న పరబ్రహ్మమునకు జ్ఞానసంకోచవికాసాత్మక కార్యకారణభావ అవస్థాద్వయములలో కూడ అన్వయము అనగా సంబంధమున్నను, ఎట్టి విరోధమును లేదు. ఎందువలననగా, సంకోచవికాసములు పరమాత్మయొక్క శరీరములైన చేతనాచేతనములకు చెందినవి. శరీరమునకు చెందిన దోషములు ఆత్మకు సంభవించవు. ఆత్మకు చెందిన గుణములు జ్ఞానసుఖాదులు శరీరమందు సంభవించవు. దీనికి ఉదాహరణమును చెప్పుచున్నారు – దేవ,మనుష్య మొదలగు శరీరములు గల క్షేత్రజ్ఞుల శరీరమునకు చెందిన బాలత్వ, యువత్వ, స్థవిరత్వాదులు ఎట్లు ఆత్మయందు సంభవించుటలేదో, యథా – ఆత్మకు చెందిన జ్ఞానసుఖాదులు శరీరమునందు సంబంధించినవి కావో అదే విధముగా ఇచ్చటను చెప్పుచున్నాము.

నను – స్వామీ, సాక్షాత్తు అవస్థాశ్రయత్వము లేనిచో బ్రహ్మమునకు ఉపాదానత్వము, ఉపాదేయత్వమును (కార్య కారణభావము) ముఖ్యము కావు, గౌణమే అనినచో సమాధానమును అథ చ ఇతి అని చెప్పుచున్నారు. "దేవో

॥ విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3 ॥

కార్యకారణభావ అవస్థాద్వయాన్వయేऽపి న కశ్చిద్విరోధః; యతః సఙ్కోచవికాసౌ పరబ్రహ్మశరీరభూత-చిదచిద్వస్తుగతౌ; శరీరగతాస్తు దోషా న ఆత్మని ప్రసజ్యన్తే; ఆత్మగతాశ్చ గుణా న శరీరే; యథా – దేవమనుష్యాదీనాం సశరీరాణాం క్షేత్రజ్ఞానాం శరీరగతాః బాలత్వ, యువత్వ, స్థవిరత్వాదయో న ఆత్మని సంబధ్యన్తే; ఆత్మగతాశ్చ జ్ఞానసుఖాదయో న శరీరే। అథ చ "దేవో జాతః; మనుష్యో జాతః, తథా స ఏవ బాలో యువా స్థవిరశ్చ" ఇతి వ్యపదేశశ్చ ముఖ్యః॥ భూతసూక్ష్మశరీరస్యైవ క్షేత్రజ్ఞస్య దేవమనుష్యాదిభావ ఇతి "తదన్తరప్రతిపత్తౌ" (బ్ర.సూ –3–1–1) ఇతి వక్ష్యతే ఇతి॥

యత్ పునరుక్తమ్ – చిదచిదాత్మకస్య జగతః స్థూలస్య సూక్ష్మస్య చ పరమాత్మానం ప్రతి శరీరభావో

జాతః, మనుష్యో జాతః" అని ఆత్మయందు దేవత్వ, మనుష్యత్వాది ధర్మములు పరంపరగా నుండినను, వ్యవహారబలమందు కార్యత్వమును ప్రామాణికముగా అంగీకరించినట్లు, "స ఏవ బాలో యువా స్థవిరశ్చ"(వాడే చిన్న బాలునిగను, యువకునిగను, ఉండెను ఇప్పుడు ముసలివాడైనాడు) అని బాలత్వయువత్వాది శరీరధర్మములు జీవునియందు శరీరముతో చేరియే ఉండుటచే ముఖ్యముగనే చెప్పుటవలె, శ్రుతి చెప్పుటచే, బ్రహ్మమునకు ఉపాదానకారణత్వము, సూక్ష్మచిదచి-చ్ఛరీరద్వారా ముఖ్యమేయగునుగాని గౌణము కాదు.

నను – "పంచమ్యాం ఆహుతౌ ఆపః పురుషవచసో భవన్తి" అని అప్పులకే(జలములకే) దేవత్వాది ధర్మములు చెప్పబడినవి అన్నచో క్షేత్రజ్ఞుని భూతసూక్ష్మశరీరమునకే దేవమనుష్యాది భావము అని తదన్తరప్రతిపత్త్యధికరణములో (3–1–1) చెప్పబోవుచున్నారు. లేదా, జీవునికి శరీరసంబంధము కలుగుటకు పూర్వమును, అచిత్సంబంధమున్నచో గదా బ్రహ్మమునకు కార్యకారణోభయావస్థలలోను చిదచిద్విశిష్టునికితద్గతదోషము లేదనుటకు ఉదాహరణము తగును అన్నచో భూతసూక్ష్మ ఇతి – అనగా శరీరమును పొందుటకు పూర్వము జీవునికి అచిత్ శరీరకత్వము లేకపోవుటచే శరీరద్వారా కారణావస్థాశ్రయత్వము చెప్పుట ఎట్లు కుదురును? అన్నచో, క్షేత్రజ్ఞుని భూతసూక్ష్మశరీరమునకే దేవమనుష్యాది భావమని పైన మూడవ అధ్యాయమున మొదటి అధికరణములో చెప్పబోవుచున్నారు. అనగా, ఇచ్చట మరణమును పొందునపుడు "వాఙ్మనసి సంపద్యతే" అని చెప్పినప్రకారము, భూతసూక్ష్మములతోపాటుగా పరలోకమందు దేహాంతరమును పొందుచున్నాడు. తరువాత "ఇతి తు పంచమ్యామాహుతావాపః పురుషవచసోభవన్తి" అని చెప్పినప్రకారము భూతసూక్ష్మములతోడనే తిరిగి జన్మించుచున్నాడని శ్రుతి చెప్పుచున్నది. ఇట్లే ప్రళయకాలమందు గూడ మరణమును పొంది "సదేవ సోమ్య ఇదం అగ్రే ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్ ఆసీత్" అనినప్రకారము పరమాత్మవద్ద అవిభక్తనామరూపవత్తైయున్నది. "అచిదవిశిష్టాన్ ప్రళయే" అని చెప్పినట్లుగా, అచిదవిశిష్టమై జ్ఞానసంకోచవికాసానర్హమై సూక్ష్మ, అచిత్సంబంధవిశిష్టమైయున్న జీవుని "రమణీయచరణాః రమణీయాం యోనిం ఆపద్యేరన్, కపూయచరణాః కపూయాం యోనిం ఆపద్యేరన్" – అని చెప్పినట్లు సృష్టించుచున్నాడనియు, శ్రుతి చెప్పియున్నది. కనుక భూతసూక్ష్మములతోనే జీవుడు ఉండును. కనుక విశిష్టబ్రహ్మమునకు ఉపాదాన, ఉపాదేయభావమునకు ఎట్టి ఆక్షేపమునకును ప్రసక్తియే లేదు.

ఇక మీదట, పూర్వపక్షి స్థూలావస్థలోనో, సూక్ష్మావస్థలోనో చేతనాచేతనాత్మకమైన జగత్తునకు పరమాత్మను లక్ష్యముగా చేసికొని, శరీరముగా నున్నదని శరీరత్వము కుదరదని చెప్పినది తప్పు అని చెప్పుచున్నారు తరువాతి వాక్యమైన "తత్ అనాకలిత" ఇత్యాది వాక్యముచే. అనగా, దోషములులేని సమ్యఙ్న్యాయానుగృహీతమైన ప్రమాణానుగుణ-

నోపపద్యతే ఇతి – తత్ అనాకలితసమ్యఙ్ న్యాయానుగృహీత వేదాన్తవాక్యగణస్య స్వమతపరికల్పితకుతర్క విజృమ్భితమ్।

సర్వ ఏవ హి వేదాన్తాః స్థూలస్య సూక్ష్మస్య చేతనస్య అచేతనస్య సమస్తస్య చ పరమాత్మానం ప్రతి శరీరత్వం శ్రావయన్తి – వాజసనేయకే తావత్ కాణ్వశాఖాయాం, మాధ్యందినశాఖాయాం చ అన్తర్యామి బ్రాహ్మణే, "యః పృథివ్యాం తిష్ఠన్... యస్య పృథివీ శరీరమ్" (బృ.5-7-3) **ఇత్యారభ్య పృథివ్యాదిసమస్తం అచిద్వస్తు, "యో విజ్ఞానే తిష్ఠన్...యస్య విజ్ఞానం శరీరమ్"**(మా.పాఠ), **"య ఆత్మని తిష్ఠన్...యస్యాత్మా శరీరమ్"**(బృ.5-7-22)**ఇతి చేతనం చ పృథక్పృథఙ్నిర్దిశ్య, తస్యతస్య పరమాత్మశరీరత్వం అభిధీయతే। సుబాలోపనిషది చ, "యః పృథివీం అన్తరే సంచరన్ యస్య పృథివీ శరీరమ్" ఇత్యారభ్య తద్వదేవ చిదచితోః సర్వావస్థయోః పరమాత్మశరీరత్వ మభిధాయ, ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః" ఇతి తస్య సర్వభూతానిప్రతి ఆత్మత్వం అభిధీయతే। స్మరన్తి చ, జగత్సర్వం శరీరం తే**(రా.యు.120.29), **యదమ్బు వైష్ణవః కాయః"** (వి.పు. 2-12-37), **"తత్సర్వం వై హరేస్తనుః"**(వి.పు.1-22-38) **"తాని సర్వాణి తద్వపుః"**(వి.పు.1-22.86), **"సోఽభిధ్యాయ శరీరాత్ స్వాత్"**(మను1-8), **ఇత్యాది। భూతసూక్ష్మాత్ స్వాత్ శరీరాత్ ఇత్యర్థః।**

న్యాయముచే స్వీకరింపబడిన వేదాంతవాక్యగణములు మీయొక్క బుద్ధిచే పరికల్పితమైన కుతర్కములచే ప్రమాణవిరుద్ధతర్కముచే దూషింపబడుచున్నవి. అన్ని వేదాంతములును ఉపనిషత్తులును స్థూలసూక్ష్మచేతనాచేతనము లన్నియు పరమాత్మకు శరీరము అని చెప్పుచున్నవి. వాజసనేయములో(బృహదారణ్యకములో) కాణ్వశాఖయందును, మాధ్యందినశాఖయందును , అంతర్యామిబ్రాహ్మణములోను, "యః పృథివ్యాం తిష్ఠన్...యస్య పృథివీ శరీరమ్"(బృ. 5-7-3)అని ప్రారంభించి పృథివ్యాది సమస్తాచిద్వస్తువులను "యో విజ్ఞానే తిష్ఠన్ యస్య విజ్ఞానం శరీరమ్" (బృ. 5-7-22), "యః ఆత్మని తిష్ఠన్ యస్య ఆత్మా శరీరమ్(బృ. 5-7-22) అని చేతనమునుకూడ వేరువేరుగా సూచించి అవన్నియు ఒక్కొక్కదానికి పరమాత్మశరీరత్వము చెప్పబడియున్నది. సుబాలోపనిషత్తులో 7వ ఖండమందు"యః పృథ్వీమన్తరే సంచరన్ యస్య పృథ్వీ శరీరమ్" అని ఆరంభించి వాజసనేయకమున చెప్పినట్లుగనే చిదచిత్తులకు సర్వావస్థలయందును పరమాత్మశరీరత్వమును చెప్పి "ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః" అని పరమాత్మకు సర్వభూతములయొక్క ఆత్మత్వము చెప్పబడినది. స్మృతులయందును "జగత్సర్వం శరీరం తే"(రామా.యుద్ధ.120.29), "యదమ్బు వైష్ణవః కాయః"(వి.పు.2-12-37), "తత్సర్వం వై హరేస్తనుః", "తాని సర్వాణి తద్వపుః" (వి.పు.1-22-38) సోభిధ్యాయ శరీరాత్ స్వాత్"(మను స్మృతి 1-8) మొదలైన శ్లోకములలో చేతనాచేతనములన్నియు, భగవానునికి శరీరమని స్పష్టముగా చెప్పబడలేదని భావించవద్దు. "భూతసూక్ష్మాత్ స్వాత్ శరీరాత్" అని అర్థము. అనగా, భూతసూక్ష్మములైన తనయొక్క శరీరమునుండి సృష్టించినాడని తాత్పర్యము. "ఆసీత్ ఇదం తమోభూతమ్" అని ప్రకృతముననే – చెప్ప ఆరంభింపబడినదే, శరీరత్వేన చెప్పబడుచున్నదని అర్థము.

లోకములో ఘటాదిశబ్దములు ఒకేవిధమైన ఆకారమునుగల వస్తువులలో ముఖ్యముగా ఎట్లు ఉపయోగింప బడుచున్నవో, అట్లే శరీరశబ్దం ప్రయోగింపబడటం లేదు. అపితు – అనేకవిధమైన ఆకారములుగల వస్తువులలో గౌణముగా కాకుండ ముఖ్యముగనే ప్రయోగింపబడుచున్నది. అనగా పురుగు, కీటకములు, పక్షి, సర్పము, మనుష్యుడు,

॥ విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3 ॥

లోకే చ శరీరశబ్దః ఘటాదిశబ్దవత్ ఏకాకారద్రవ్యనియతవృత్తిం అనాసాదితః క్రిమికీట పతఙ్గ,సర్ప, నరపశుప్రభృతి అత్యన్తవిలక్షణాకారేషు ద్రవ్యేషు అగౌణః ప్రయుజ్యమానః దృశ్యతే। తేన తస్య ప్రవృత్తినిమిత్త-వ్యవస్థాపనం సర్వప్రయోగానుగుణ్యేనైవ కార్యమ్ । త్వదుక్తం చ "కర్మఫలభోగహేతుః"ఇత్యాదికం ప్రవృత్తినిమిత్తలక్షణం న సర్వప్రయోగానుగుణమ్; యథోక్తేషు ఈశ్వరశరీరతయా అభిహితేషు పృథివ్యాదిషు అవ్యాప్తేః । కిఞ్చ ఈశ్వరస్య ఇచ్ఛావిగ్రహేషు, ముక్తానాం చ "స ఏకధా భవతి" (ఛాం.7-16-2) **ఇత్యాది**

పశువు, ఈగ, ఎముకలు మొదలైన అత్యన్తవిలక్షణమైన ఆకారములుగల వస్తువులలో గౌణముగా కాకుండనే ముఖ్యముగనే శరీరశబ్దము ప్రయోగింపబడుటను చూచుచున్నాము. "అస్య అయం అభిప్రాయః" ద్విపాత్వం (రెండు కాళ్ళు గలదిగా ఉండటం) మనుష్యత్వం, బ్రాహ్మణత్వం, వీటిలో ఒకదానిని శరీరలక్షణముగా ఎందుకు చెప్పలేదు? నాలుగు కాళ్ళుగల మృగశరీరంలో ద్విపాత్వం అనే శరీరలక్షణంకుదరదుగదా!మనుష్యత్వమున్నూ, పశుపక్ష్యాదులకు తగదు గదా!బ్రాహ్మణత్వము శూద్రాదులకు కుదరదు గదా! అనగా, అవ్యాప్తిదోషం రావటం చేత, ద్విపాత్వాదులను లక్షణంగా చెప్పటం కుదరదు.కనుక, లోకంలోగాని, వేదంలోగాని, ఎక్కడెక్కడ శరీరశబ్దం ముఖ్యార్థంతో ప్రయోగింప బడుతున్నదో, వాటికి అనుగుణంగా అనుసరించి ఉండేలాగ లక్షణం చెప్పవలెను. అన్నింటికీ కుదరకుండా, ఏదో ఒకదానికే సరిపోయేటట్టుగా ఒక లక్షణాన్ని చెప్పి, ఇతరములైనవాటికి గౌణత్వం కల్పించకూడదు. అన్నిప్రయోగాలకీ అనుగుణంగా ప్రవృత్తినిమిత్త వ్యవస్థాపనం చెయ్యవలెను. అంటే, ప్రవృత్తినిమిత్తం-సముదాయశక్తినిమిత్తం - వాచ్యభూతంగా వ్యవస్థాపనం చెయ్యాలి అని అర్థం. "తచ్చ తత్ లక్షణం" - అదియే దానికి లక్షణము. తేన- దానిచే సర్వప్రయోగానుగుణంగా ప్రవృత్తినిమిత్తం సముదాయశక్తి నిమిత్తవ్యవస్థాపనమును చేయవలెను. ఈవిధంగా చెప్పటంచేత వ్యుత్పత్తినిమిత్తభూతమైనది ఉపలక్షణ-భూతమైనదీ లక్షణం కాదని వ్యావర్తింపబడుతున్నది.

దీని భావం ఏమిటంటే - గో శబ్దమునకు మూడు లక్షణములు చెప్పబడుచున్నవి. 1. గచ్ఛతీతి గౌః అని గమి ధాత్వర్థమైనది నిమిత్తమగును. 2. గోశబ్దప్రవృత్తినిమిత్తమైన గోత్వవ్యంజకమైన సాస్నాదిమత్వము మరియొక లక్షణము. 3. గోశబ్దప్రవృత్తినిమిత్తభూతము గోత్వము మూడవ లక్షణము. ఈ లక్షణములలో "వ్యుత్పత్తినిమిత్తభూతస్య ఉపలక్షణ భూతస్యచ" వ్యావృత్తిని వివరించి చెప్పుదుము. శరీరశబ్దమనేది శ్రీయతే ఇతి శరీరమ్ అను వ్యుత్పత్తిచేత సిద్ధించుచున్నది. దేహశబ్దము "దిహ ఉపశయే" అను ధాతువుచే దేహం అని సిద్ధించుచున్నది. ఈ వ్యుత్పత్తిసిద్ధలక్షణములు ఈశ్వర, ముక్తశరీరములలో కుదరక ఈ లక్షణమును వ్యావర్తించుచున్నది. ఇక రెండవదిగా చెప్పబడిన గోశబ్దప్రవృత్తినిమిత్తమైన గోత్వవ్యంజితమైన సాస్నాదిమత్వము లక్షణమని చెప్పుటవలె, ఏకసంస్థానమును సూచించు ఏలక్షణమును ఇచ్చట చెప్పుట సాధ్యము కాదు. కనుక మాచే లక్షణముగా చెప్పబడినవియే ప్రవృత్తినిమిత్తముగా అంగీకరించబడవలెనని చెప్పుట యుక్తము కాదు. అననుక్తత్వాత్ - దీనిని వివరించి చెప్పుచున్నారు. మీచే చెప్పబడిన "కర్మఫలరూపసుఖదుఃఖ భోగసాధనం - కర్మఫలభోగహేతుః" ఇటువంటి ప్రవృత్తినిమిత్తలక్షణములు సర్వప్రయోగానుగుణముగా లేకపోవుటచే సార్వత్రికలక్షణం వేరువిధముగా చెప్పబడవలెనని తాత్పర్యము. ఎందుకనగా, శ్రుతిలో ఈశ్వరశరీరముగా చెప్పబడిన పృథివ్యాది శరీరములు ఈశ్వరునికి కర్మఫలభోగసాధనములుగావు గనుక అవ్యాప్తి. శరీరమునకు చెప్పబడిన లక్షణము అన్ని శరీరములకును తగినట్లుగా ఉండవలెనుగదా! అంతేకాక, ఈశ్వరేచ్ఛచేత సృష్టింపబడిన విగ్రహమును,

వాక్యావగతేషు విగ్రహేషు తల్లక్షణం అవ్యాప్తమ్; కర్మఫలభోగనిమిత్తత్వాభావాత్ తేషామ్; పరమపురుషేచ్ఛా-విగ్రహాశ్చ న పృథివ్యాది భూతసఙ్ఘాతవిశేషాః "న భూతసఙ్ఘసంస్థానో దేహోఽస్య పరమాత్మనః" (భా.శా.206-60) **ఇతి స్మృతేః అతః భూతసఙ్ఘాతరూపత్వం చ శరీరస్య అవ్యాప్తమ్। పఞ్చవృత్తిప్రాణాధీనధారణత్వం చ స్థావరశరీరేషు అవ్యాప్తమ్। స్థావరేషు హి ప్రాణసద్భావేఽపి తస్య పఞ్చధాఽవస్థాయ శరీరస్య ధారకత్వేన అవస్థానం నాస్తి। అహల్యాదీనాం కర్మనిమిత్తశిలాకాష్ఠాది శరీరేషు ఇన్ద్రియాశ్రయత్వం సుఖదుఃఖహేతుత్వం చ అవ్యాప్తమ్।**

సర్వకర్మవిముక్తుడైన ముక్తుడు తనయొక్క సంకల్పముచేతనే ఒకశరీరమునో, అనేకశరీరములనో స్వీకరించుచున్నాడు. ఆ శరీరములును కర్మఫలభోగసాధనములు కావు. అనగా, ఈశ్వరునికి ముక్తులకును పుణ్యపాపరూపకర్మలు లేవుగనుక అవి కర్మఫలరూపభోగసాధనములు కాలేవు. ఆ శరీరములు వారియొక్క ఇచ్ఛచేతనే కల్పింపబడినవి గనుక అవి కర్మఫలరూపభోగసాధనములు కావని అర్థము. పరమపురుషుని ఇచ్ఛచేతనే గ్రహింపబడిన విగ్రహములు - అనగా శరీరములు, మనయొక్క శరీరములవలె పృథివ్యాదిభూతసంఘాతవిశేషములు కావు. అంటే, పంచభూతములతో సృష్టింపబడినవి కావు."న భూతసంఘసంస్థానః దేహోఽస్య పరమాత్మనః" అని స్మృతి చెప్పునది గమనీయము. అందుచే పృథివ్యాదిభూతసంఘాతము శరీరలక్షణము అని చెప్పుటకూడ అవ్యాప్తిదోషముతోనున్నది. పంచవృత్తిప్రాణాధీన ధారణత్వము అనే లక్షణమున్నూ కుదరదు. స్థావరశరీరములలో అవ్యాప్తి. స్థావరశరీరములలో ప్రాణమున్నను, అది ఐదువిధములుగా ఉండి శరీరమునకు ధారకముగా నున్నదని చెప్పుట కుదరదు గదా! కనుక ఈలక్షణమును కుదరనిదే. ఇంద్రియాశ్రయత్వము, సుఖదుఃఖహేతుత్వము అని చెప్పు లక్షణములును కుదరవు. అహల్యాశరీరమునందును, పాపము చేయుటచే వచ్చిన శిలాకాష్ఠాదిశరీరములలో జ్ఞానప్రవృత్తిజననపటుతరేంద్రియాశ్రయత్వము సుఖదుఃఖ-హేతుత్వము అనునవి లేవుగనుక అవ్యాప్తిదోషము వచ్చినది.

నను - ఆకల్పమ్ - ఒక కల్పకాలము ముగియునంతవరకును ఇంద్రియములు నిత్యముగా ఉన్నను "తదన్తరప్రతిపత్త్యధికరణము"లో భూతసూక్ష్మములతో ఇంద్రియములకు అనువృత్తి చెప్పబడియుండుటచేతను, అహల్యాదిశరీరములలో ఇంద్రియములు లేవని ఎట్లు చెప్పుటకుదురును? అను ప్రశ్న వచ్చును. కనుక ఇంద్రియాశ్రయత్వ మనుటకు "జ్ఞానప్రవృత్తి, జ్ఞానపటుతరేంద్రియాశ్రయత్వము" అని అర్థము. అటువంటి ఇంద్రియాశ్రయత్వము లేదుగనుక ఆవిధముగా చెప్పబడినది.

అతః - అన్ని శరీరములకును తగినట్లుగా లక్షణమును చెప్పవలెను. మీచే చెప్పబడిన లక్షణములన్నియు అన్ని శరీరములకును తగినట్లు లేకపోవుటచే అని అర్థము. "చేష్ట, ఇంద్రియ అర్థాశ్రయః శరీరమ్" (న్యాయదర్శనము సూ. 1-1-11) - చేష్టాశ్రయః శరీరమ్, ఇంద్రియాశ్రయః శరీరమ్, అర్థాశ్రయః శరీరమ్ అని శరీరలక్షణమును మూడువిధములుగా చెప్పబడియున్నది. ఈ మూడు లక్షణములును తగియున్నవిగా లేనందున అవ్యాప్తత్వాత్- వ్యాపకముగా లేనందున అన్ని శరీరములకును తగినదిగా ఉండేటట్లు వ్యాపకమైన లక్షణమును ప్రసాదిస్తున్నారు - 1. యస్య చేతనస్య యద్ద్రవ్యం సర్వాత్మనా సర్వార్థే నియన్తుం శక్యం శరీరమ్ 2. యస్య చేతనస్య యద్ద్రవ్యమ్ సర్వాత్మనా సర్వార్థే ధారయితుం శక్యం తత్ తస్య శరీరమ్ 3. యస్య చేతనస్య యద్ద్రవ్యం తచ్ఛేషతైకస్వరూపం తత్తస్య శరీరమ్ -అని మూడు లక్షణములను ప్రసాదించిరి. మూడవ లక్షణమందు శేషతైకస్వరూపం అన్నప్పుడు ఉన్న ఏక శబ్దము వెనుకటి లక్షణములలో చెప్పబడిన సర్వాత్మనా అను పదముయొక్క స్థానమందు చెప్పబడియున్నది. సర్వాత్మనా అను పదమునకు

॥ విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3 ॥

అతః "యస్య చేతనస్య యద్ద్రవ్యం సర్వాత్మనా సర్వార్థే నియన్తుం ధారయితుం చ శక్యం, తచ్ఛేషతైకస్వరూపం చ, తత్తస్య శరీరమితి" శరీరలక్షణమాస్థేయమ్ । రుగ్ణశరీరాదిషు నియమనాద్యదర్శనం విద్యమానాయా ఏవ నియమనశక్తేః ప్రతిబన్ధకృతమ్, అగ్న్యాదేః శక్తిప్రతిబన్ధాత్ ఔష్ణ్యాద్యదర్శనవత్ । మృతశరీరం చ చేతనవియోగసమయ ఏవ విశరితుం ఆరబ్ధమ్, క్షణాన్తరే చ విశీర్యతే। పూర్వశరీరతయా పరిక్లృప్తసఙ్ఘాతైకదేశత్వేన చ తత్ర శరీరత్వవ్యవహారః

యావద్ద్రవ్యస్య భావిత్వం– ఆ ద్రవ్యమున్నంతవరకు– అనగా శరీరమున్నంతవరకు ఆత్మకు అది శేషముగనే ఉండునని అర్థము. తచ్ఛేషతైకస్వరూపం అని వేరుగా లక్షణమును చెప్పుటకు కారణము స్వార్థ,శక్య,శబ్దములు లేకుండ – వాటిని చేర్చకుండ, లక్షణమును చెప్పుటకే.

"యస్య చేతనస్య యద్ద్రవ్యం సర్వాత్మనా స్వార్థే నియన్తుం శక్యం తత్తస్య శరీరమ్" అని చేతనుని ఏ ద్రవ్యము (అనగా శరీరము) సర్వాత్మనా – ఆ ద్రవ్యమున్నంతవరకు, స్వార్థే – తన విషయమందు(శరీరవిషయమందు) అనగా ఆశరీరముచే సంపాదించగల కార్యమందు అని అర్థము. నియన్తుం శక్యం – నియమించశక్యమో, (నియన్తుం – సంకల్పాధీనవ్యాపారవత్తయా కర్తుమ్ అని అర్థము) అదియే ఆ చేతనుని శరీరము. శరీరమనునది సప్రతియోగికపదార్థము. ఘటాదులు అప్రతియోగికపదార్థములు. అనగా ఘటము అని చెప్పినచో ఆపైన ప్రశ్న లేదు. పితా అని చెప్పినచో, ఎవరి పిత అను ప్రశ్న వచ్చును. ఇదియే సప్రతియోగిక పదము. ససంబంధికపదము అని చెప్పుదురు. ఇదే విధముగా శరీరమనునది సప్రతియోగికపదముగనుక ఎవరి శరీరము అను ప్రశ్న ఉదయించుచున్నది. కనుక యస్య చేతనస్య అని లక్షణమందు చెప్పబడినది. శరీరపదము సప్రతియోగికపదమని చెప్పితిమి. అది చేతనునికి శరీరమని అనుచున్నాము. ఇట్లు చెప్పినచో, పిత్రాదిపదములును సప్రతియోగికపదార్థములగుటచే వారు వేరొక చేతనునకు శరీరముగా కావలసివచ్చును. కనుక నియామ్యం అని చెప్పుచున్నారు. పిత్రాదులు ఒక చేతనునికి నియామ్యులుగారు గనుక సప్రతియోగికపదార్థమైనను పిత్రాదులు శరీరమని చెప్పుటకు లేదు. దీనిని అంగీకరించుచుంటిని. భృత్యుడు – పనివాడు ఒక చేతనునికి – అనగా ఒక యజమానునికి నియామ్యుడుగనే ఉన్నాడు, కాని వాడు యజమానునికి శరీరము కాదు గనుక అట్టి స్థితిని వ్యావర్తించుటకు సర్వాత్మనా అను పదమును లక్షణమందు చేర్చి చెప్పియున్నారు. సర్వాత్మనా అనుటకు ఆ ద్రవ్యమున్నంతవరకు యజమానునికి నియామ్యముగనే ఉన్నదిగదా! ఉద్యోగము వదలి పోయినచో వీడెవరో, అతడెవరో. కనుక దోషము లేదు. క్రియ, గుణములను వ్యావర్తించుటకు యద్ద్రవ్యం అని చెప్పుచున్నారు. ఇట్లు ఆయాశరీరసంపాద్యమైన కార్యములలో అని అర్థము. ఒకడు వ్యాధిచే పీడింపబడియున్నపుడు కాలుచేతులను స్వాధీనముగా చాచుటయు, ముడుచుకొనుటయు సాధ్యముకాకున్నదే? అప్పుడు స్వవిషయమందు నియమించ వీలుగాకున్నదిగదా! అనుప్రశ్నకు సమాధానముగా శక్యం అని చెప్పబడియున్నది. వ్యాధియున్నవానికిని తన శరీరమును నియమించగల శక్తియున్నది. అది వ్యాధిచే అడ్డుకొనబడుచున్నది. అనగా శక్తికి ప్రతిబంధకము కలిగినదే తప్ప శక్తి లేదని చెప్ప సాధ్యము గాదు.వాని శరీరమునకు నియమనార్హత్వమున్నది. అగ్నిలో ఔష్ణ్యము ఎల్లప్పుడును ఉన్నది. కాని చంద్రకాంతమణి దాని సమీపమున నున్నచో, అగ్నియొక్క ఔష్ణ్యము తెలియకున్నట్లే, దాహకత్వశక్తి ప్రతిబంధకము కలుగుచున్నట్లే, వ్యాధియనునది నియమనశక్తికి ప్రతిబంధకముగానున్నది అని తాత్పర్యము. ఈ లక్షణము ధర్మభూతజ్ఞానమునకును తగియుండునట్లు ఉన్నదే! ధర్మభూతజ్ఞానమును శరీరము అని ఎవరును

అతః సర్వం పరమపురుషేణ సర్వాత్మనా స్వార్థే నియామ్యం ధార్యం తచ్ఛేషతైకస్వరూపమితి సర్వం చేతనాచేతనం తస్య శరీరమ్। "అశరీరం శరీరేషు" (కఠ.1-22)ఇత్యాది చ కర్మనిమిత్తశరీరప్రతిషేధపరమ్; యథోక్తసర్వశరీరశ్రవణాత్।

ఉపరితనాధికరణేషు చ ఏతదుపపాదయిష్యతే। "అపీతౌ తద్వత్ప్రసఙ్గాత్ అసమఞ్జసమ్", "న తు దృష్టాన్తాభావాత్" ఇతి సూత్రద్వయేన, "ఇతరవ్యపదేశాత్" ఇత్యధికరణసిద్ధోఽర్థః స్మారితః॥ 9॥

చెప్పుట లేదే అన్నచో, లక్షణమందు యస్యచేతనస్య అని చెప్పియుండుటను గమనించవలెను. చేతనశబ్దముచే ధర్మభూతజ్ఞాన విశిష్టుడు చెప్పబడుచున్నాడు. ధర్మభూతజ్ఞానమును నియమించునపుడు జ్ఞానవిశిష్టుడైనవానిని నియమించుట లేదు. ధర్మభూతజ్ఞానమునకు ఆశ్రయమైన జ్ఞానముచే నియమింపబడుచున్నది. కనుక, ధర్మభూతజ్ఞానవిశిష్టచేతనునిచే నియమింపబడకపోవుటచే ధర్మభూతజ్ఞానమును శరీరమని చెప్పుటలేదు.

ఈవిధముగనే ఇతర లక్షణములకును దళప్రయోజనములను చెప్పవలెను.

ఇక రెండవ లక్షణమందు స్వార్థే ధారయితుం శక్యం అని చెప్పుటచే ప్రభావంతుడైన సూర్యునికి ప్రభను శరీరముగా చెప్పవలసి వచ్చును. కనుక చేతనస్య అని చెప్పుటచే చేతనుడైన సూర్యునిచే ప్రభ ధరింపబడకపోవుటచే దోషము లేదు.

మృతశరీరము చేతనుడు శరీరమును విడచి వేరైనప్పుడు విశరితుం - సంఘాతమంతయు నష్టమై క్షణకాలమందు అది లేకుండ పోవును. అయినను, పూర్వము శరీరముగా పరిక్లుప్తమైన సంఘాతముయొక్క ఏకదేశము ఉన్నది గనుక అందులో శరీరత్వవ్యవహారముండును. అనగా, ఎన్నో వెదురుకొమ్ములను కలిపి కట్టగా కట్టినపుడు ఒకే కట్టగా గట్టిగా నుండును. దానినుండి ఒక వెదుటినితీసినచో, ఆ కట్టు సడలిపోవును అయినను, వెనుకటివలెనే కనబడును అదేవిధముగా, శరీరమునుండి ఆత్మ వెలువడి పోయినను, వెనుకటివలెనే శరీరము తోచుటచే శరీరమున్నట్లుగనే తోచుటచే, ఏకదేశముతో మృతశరీరమందును శరీరత్వవ్యవహారమున్నది. ఇట్లు శరీరమునకు చెప్పబడిన లక్షణమందు చెప్పబడిన ఆక్షేప, పరిహారములకు సమాధానము చెప్పబడియున్నది.

అతః - ఈవిధముగా త్రివిధలక్షణమును చెప్పుటచే, చేతనాచేతనము సర్వమును పరమపురుషునిచే సర్వాత్మనా - అవియున్నంతవరకును, స్వార్థే- స్వవిషయమందు నియామ్యముగను, ధార్యముగను, తచ్ఛేషతైకస్వరూపముగను ఉండుటచే చేతనాచేతనము అంతయు పరమాత్మకు శరీరమగుచున్నది. "అశరీరం శరీరేషు" (కఠ. 1-2-22) అను శ్రుతి పరమాత్మకు శరీరములేదని నిషేధించుట కర్మచే వచ్చు శరీరములేదు అని నిషేధించుచున్నది. ఏలననగా - అన్తర్యామి బ్రాహ్మణము మొదలైనవాటిలో పరమాత్మకు శరీరమున్నదని చెప్పుటచేత దానికి విరోధము లేకుండ ఈ శ్రుతికి అర్థమును చెప్పవలెను. కనుక, పుణ్యపాపరూపకర్మచే వచ్చు శరీరము భగవానునికి లేదు అని చెప్పవలెను. వెనుక చెప్పినట్లుగా, చిదచిద్విశిష్టపరమాత్మకు కారణత్వము చెప్పబడుటచే బాల, యువాదిరూప జీవదృష్టాన్తముచే శరీరదోషమనునది శరీరికి సంబంధించదు గనుక అసామంజస్యము లేదు అని చెప్పబడినది. శరీరత్వప్రయుక్తముగా దుఃఖిత్వాదులు పరమాత్మకు వచ్చునను ఆక్షేపమునకు పరిహారమును "ఉపరితన అధికరణేషు చ ఏతత్ ఉపపాదయిష్యతే" అని భోక్త్రాపత్త్యధికరణములోను, ఉభయలింగాధికరణములోను చెప్పబోవుచున్నామనుచున్నారు. అంతేకాక "అపీతౌ

॥ విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3 ॥

॥సి.సూ॥ స్వపక్షదోషాచ్చ ॥ 2-1-10 ॥

న కేవలం బ్రహ్మకారణవాదస్య నిర్దోషతయా ఏతత్సమాశ్రయణమ్; ప్రధానకారణవాదస్య దుష్టత్వాచ్చ తత్పరిత్యజ్య ఏతదేవ సమాశ్రయణీయమ్। ప్రధానకారణవాదే హి జగత్ప్రవృత్తిః నోపపద్యతే। తత్ర హి నిర్వికారస్య చిన్మాత్రైకరసస్య పురుషస్య ప్రకృతిసంనిధానేన ప్రకృతిధర్మాధ్యాసనిబన్ధనా జగత్ప్రవృత్తిః । నిర్వికారస్య చిన్మాత్రరూపస్య ప్రకృతిధర్మాధ్యాసహేతుభూతం ప్రకృతిసంనిధానం కింరూపమితి వివేచనీయమ్ – కిం ప్రకృతేః సద్భావ ఏవ, ఉత తద్గతః కశ్చిద్వికారః; అథ పురుషగత ఏవ కశ్చిద్వికారః? న తావత్ పురుషగతః, అనభ్యుపగమాత్। నాపి ప్రకృతేర్వికారః; తస్య అధ్యాసకార్యతయా అభ్యుపేతస్య అధ్యాసహేతుత్వ అసంభవాత్। సద్భావమాత్రస్య సంనిధానత్వే ముక్తస్యాపి అధ్యాసప్రసఙ్గః ఇతి త్వత్పక్షే జగత్ప్రవృత్తిః నోపపద్యతే। అయమర్థః సాఙ్ఖ్యపక్షప్రతిక్షేపసమయే, "అభ్యుపగమేపి అర్థాభావాత్"(బ్ర.సూ.2-2-8) ఇత్యాదినా ప్రపఞ్చయిష్యతే ॥ 10 ॥

తద్వత్ ప్రసఙ్గాత్ అసమఞ్జసమ్", "నతు దృష్టాన్తాభావాత్" అనియును వెనుకటి సూత్రమందును, ఈ సూత్రమందును ఇతరవ్యపదేశాధికరణమందు సిద్ధించిన అర్థము స్మరించుకొనదగినదనియు చెప్పుచున్నారు.

॥సి.సూ.॥ స్వపక్ష దోషాచ్చ ॥ 2-1-10 ॥

సూత్రార్థము:- ***స్వపక్షదోషాత్ చ***= సాంఖ్యపక్షమందు దోషమున్నందున (బ్రహ్మకారణవాదమే స్వీకరింపదగినది)

పూర్వపక్షి హేయప్రత్యనీకత్వము, జగదుపాదానత్వము రెండును ఒకేచోట ఉండుట సాధ్యము కాదుగనుక బ్రహ్మమునకు జగత్కారణత్వము సంభావితము కాదని చెప్పెను. అతడు చెప్పిన వ్యాహతము పూర్వపక్షియొక్క మతమందే వచ్చునని ఈ సూత్రమందు ప్రసాదించుచున్నారు. మేము బ్రహ్మకారణవాదమును దోషములు లేనిది అనుటచే మాత్రమే అంగీకరించలేదు. ప్రధానకారణవాదమనునది దోషమున్నదిగా యున్నదనియు, వేరుమార్గములేదు గనుక బ్రహ్మకారణవాదపక్షమునే ఆశ్రయించవలసియున్నది. దీనిని వివరించి చెప్పుచున్నాము. ప్రధానకారణవాదమందు జగత్ప్రవృత్తియే సంభవించదు. ప్రధానకారణవాదిపక్షమందు నిర్వికారుడై జ్ఞానమాత్రస్వరూపుడైన పురుషునికి ప్రకృతిసన్నిధానముచేత (ప్రకృతితో కలయుటచేత) ప్రకృతియొక్క ధర్మమైన కర్తృత్వాదుల అధ్యాసముచే జగత్తుయొక్క ప్రవృత్తి – ఉత్పత్తియనునది కలుగును. "శక్తితః ప్రవృత్తేశ్చ ఇతి ఉత్పత్తౌ ప్రవృత్తిశబ్దః సాఙ్ఖ్యైః ప్రయుజ్యతే"– నిర్వికారుడును, జ్ఞానమాత్రస్వరూపుడును అయిన పురుషునికి ప్రకృతియొక్క ధర్మాధ్యాసమునకు కారణమైన ప్రకృతియొక్క సన్నిధానము ఏ రూపములోనుండును? ఎటువంటిది? అనునవి విచారించవలెను. కిం ప్రకృతేః సద్భావ ఏవ? – ప్రకృతితో కలసియుండుటయే జగదుత్పత్తికి కారణమందురా? లేక ప్రకృతిలోనుండు ఒకవిధమైన వికారమందురా? లేక పురుషునిలోనుండు ఒక విధమైన వికారమందురా? వీటిలో పురుషునియందు వికారమున్నట్లు చెప్పుట కుదరదు. అనభ్యుపగమాత్ – అనగా, నిర్వికారుడైన పురుషునియందు వికారము కలిగినదనియు చెప్పసాధ్యము కాదు. వికారమనునది అధ్యాసాధీనముగా – అధ్యాసకార్యముగా అంగీకరించుటచేత అది అధ్యాసమునకు కారణము కానేరదు. కనుక నిర్వికారముగా నుండు ప్రకృతియు పురుషుడును ఉండుటచే సన్నిధానమన్నచో, ముక్తులకును అధ్యాసముండవలెను. కనుక మీ పక్షమందు జగత్ప్రవృత్తియే కలగదు. ఈ అర్థము సాంఖ్యపక్షనిరసనము చేయునప్పుడు "అభ్యుపగమేపి అర్థాభావాత్" (2-2-8) అను సూత్రమునందు విశదముగా చెప్పబడును. అచ్చట భోగాపవర్గప్రయోజనాభావము చెప్పబడినది. (10)

॥ సి.సూ.॥ తర్కాప్రతిష్ఠానాదపి ॥ 2-1-11 ॥

తర్కస్య అప్రతిష్ఠితత్వాదపి శ్రుతిమూలో బ్రహ్మకారణవాద ఏవ సమాశ్రయణీయః; న ప్రధానకారణవాదః। శాక్య-ఔలూక్య - అక్షపాద - క్షపణ-కపిల-పతఞ్జలితర్కాణాం అన్యోన్యవ్యాఘాతాత్ తర్కస్య అప్రతిష్ఠితత్వం గమ్యతే ॥ 11 ॥

॥ సి.సూ.॥ అన్యథాऽనుమేయమితి చేత్ ఏవమపి అనిర్మోక్షప్రసఙ్గః ॥ 2-1-12 ॥

ఇదానీం విద్యమానానం శాక్యాదీనాం తర్కానుద్దూష్య అన్యథా ప్రధానకారణవాదం అతిక్రాన్తతదుపదర్శితదూషణత్వేన అనుమాస్యామహే ఇతి చేత్, - ఏవమపి, పురుషబుద్ధిమూలతర్కైకావలంబనస్య తథైవ (తవ) దేశాన్తరకాలాన్తరేషు తు అధికకుతర్కకుశలపురుషోత్ప్రక్షిత తర్కదూష్యత్వసంభావనయా తర్కాప్రతిష్ఠానదోషాత్ అనిర్మోక్షో దుర్వారః। అతః అతీన్ద్రియేऽర్థే శాస్త్రమేవ ప్రమాణమ్। తదుపబృంహణాయైవ తర్క ఉపాదేయః। తథా చ ఆహ "ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా। యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః॥" (మను.12-106)ఇతి। వేదాఖ్యశాస్త్రావిరోధినా ఇత్యర్థః। అతః వేదవిరోధిత్వేన,

---

॥సి.సూ.॥ తర్కాప్రతిష్ఠానాదపి ॥ 2-1-11 ॥

సూత్రార్థము:- ***తర్కాప్రతిష్ఠానాత్ అపి***= తర్కము ఒకే స్థితిలో నిలువలేనిది గనుక, (శ్రుతులనుండి స్పష్టమైన బ్రహ్మకారణవాదమే స్వీకరింపదగినది)

వేదముచే చెప్పబడు బ్రహ్మకారణవాదమును తర్కముతో దూషించువారు తర్కమును ప్రబలమని భావింతురు. అది యుక్తముకాదు. అది స్థిరముగా నిలవదనుచున్నారు. తర్కాప్రతిష్ఠానాదపి - కేవలతర్కమనునది నిలచునది కాదు. అప్రతిష్ఠితత్వం - అన్యోన్యవ్యాఘాతాత్ - ఒకదానికొకటి విరోధించుటచేతను నిలవదు. వేదవిరుద్ధమైనందునను, ఆభాసముచేతనే స్థిరమైనదనిపించుచున్నది. యస్తర్కేణ అనుసన్ధత్తే... అనుటకు పూర్వము వేదశాస్త్రవిరోధినా అని యుండుటచేత వేదశాస్త్రమునకు విరోధములేని తర్కముమాత్రమే స్వీకరింపతగినదగును. అనగా, ప్రమాణ ఇతికర్తవ్యతా-శూన్యతర్కము స్వీకరించబడునది కాదు. స్వతంత్రముగా చేయు అనుమానము ప్రమాణాంతరములకు విరోధముగా నున్నచో, అది అర్థసాధకము ఎప్పుడును కాదు. అనుమానాంతరముచేత దానిని నిరసింపసాధ్యముగనుక స్థిరమైనదికాదని తాత్పర్యము. కనుక ప్రధానమును కారణముగా అంగీకరించలేదు. బౌద్ధులు, కణాదుడు, గౌతముడు, జైనులు, కపిలుడు, పతఞ్జలి మొదలైనవారు వారివారి పక్షములను చెప్పునపుడు, ఇతరులు చెప్పు యుక్తులను ఖండించి వారివారిపక్షమును స్థాపించియున్నారు. ఇట్లు వారు చెప్పు తర్కము - యుక్తులు పరస్పరవ్యాఘాతములుగా - పరస్పరవిరుద్ధములుగా నుండుటచే కేవలతర్కము నిలవదు అని స్పష్టమగుచున్నది. 11.

॥ సి.సూ.॥ అన్యథా అనుమేయమితి చేత్ ఏవమపి అనిర్మోక్ష ప్రసఙ్గః ॥ 2-1-12 ॥

సూత్రార్థము:- ***అన్యథా***= వేరువిధముగ, ***అనుమేయమ్***= (ప్రధానము జగత్కారణముగ) అనుమానించ వలసినది, ***ఇతి చేత్***= అనినచో, ***ఏవమ్ అపి***= ఈవిధముగ అనుమానించుటచే (తర్కము ఒక స్థితిలో నుండదు అని వెనుకటి సూత్రములో చెప్పిన దోషమునుండికూడ) విడుదల లేకయే పోవును.

ఇప్పుడున్న శాక్యాదులయొక్క తర్కములను దూషించి, అన్యథా - ప్రధానకారణవాదియొక్క మతముననుసరించి సాంఖ్యమతస్థులు, ఇతరులు, వారివారి మతములను అనుమానముతో దూషించుటను నిరసించి, అనగా ఇతరమతములను ఖండించి, స్వమతమును కొత్తగా చెప్పబడు అనుమానముచే స్థాపించినచో, సాంఖ్యమతము స్థాపితమగునన్నచో,

॥ విలక్షణత్వాధికరణమ్॥ 2-1-3 ॥

వేదార్థవిశదీకరణరూపవేదోపబృంహణతర్కోపాదానాయ సాంఖ్యస్మృతిః న ఆదరణీయా ॥ 12 ॥

ఇతి విలక్షణత్వాధికరణమ్ ॥ 3 ॥

పురుషబుద్ధిని మూలముగా గల తర్కమును అవలంబించుటచేతనే అట్లు చేయుచున్నారు. ఆవిధముగనే దేశాంతరమందు కాలాంతరమందు, మరియొక సమయమున సాంఖ్యుల అనుమానమును చూచి, వారికంటెను అతిశయించిన బుద్ధిమంతుడైనవాడు, చివరముగా చెప్పిన అనుమానము స్థాపితమగునని భావించిన అనుమానమును ఖండించుటయు కుదురును గనుక తర్కాప్రతిష్ఠానదోషమునుండి ఎప్పటికిని తప్పించుకొనుట కుదరదు. అనిర్మోక్షా దుర్వారః – కనుక అతీంద్రియార్థవిషయమందు శాస్త్రమే ప్రమాణమగును. అనగా, కంటికి కనబడని విషయములను శాస్త్రములతోనే తెలుసుకొనవలెను. అనుమానాదులు ప్రమాణములు కానేరవు. శాస్త్రమునకు ఉపబృంహణముగనే తర్కము ఉపాదేయ మగును. దీనినే మనువుకూడ చెప్పుచున్నారు.

శ్లో. ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా ।
యః తర్కేణ అనుసన్ధత్తే స ధర్మం వేద నేతరః ॥

ఆర్షం = ఋషిః, వేదః తదర్థః–ఆర్షః తం – ఆర్షం; 'తదుక్తం ఋషిణా' అన్నపుడు ఋషిశబ్దమును వేదపరముగ శిష్టులు వ్యాఖ్యానించియుండుట మనము చూడవచ్చును. ధర్మోపదేశం చ = ధర్మశాస్త్రమును, వేదశాస్త్ర అవిరోధినా – ప్రత్యక్షశ్రుతివిరోధము లేని, తర్కేణ=సమీచీనమైన ప్రమాణానుగ్రాహకతర్కముతో, యః= ఎవరు, అనుసంధత్తే = యుక్తపద్ధతిలో నిశ్చయించుచున్నాడో, సః = వాడే, ధర్మం= శ్రుతి, స్మృతులలో చెప్పబడిన ధర్మమును, వేద= తెలుసు కొనుచున్నాడు, ఇతరః= సమీచీనతర్కనిష్పాద్యమైన శాస్త్రార్థనిర్ణయము లేనివాడు, ధర్మం న వేద= వెనుక చెప్పబడిన ధర్మమును తెలుసుకొనలేడు. ఈవిధముగా, సమీచీనతర్కములతో శాస్త్రమును అనుసంధానము చేయనివారు విపరీతు లగుదురు. "కాణాద శాక్యైః పాషణ్డైః త్రయీధర్మో విలోపితః"– (కాణాదైః – వైశేషికశాస్త్రనిష్ఠైః, సాంఖ్యైః, బౌద్ధైః, పాషణ్డైః – పశుపతిమతస్థైః); వీరందరును వేదవిరోధితర్కములతో ప్రామాణికార్థములను అపహరింతురు అనగా సత్తర్కసహితప్రమాణములచే సిద్ధించిన అర్థములను కాదనువారు. వేదశాస్త్ర–అవిరోధినా– వేదాఖ్యశాస్త్రములకు విరోధించని వారు– వేదమనబడు శాస్త్రములకు విరోధము లేనివారు అని అర్థము. ఇట్లు చెప్పక, వేదమునకు శాస్త్రమునకును విరోధములేని –అని వైయధికరణ్యముతో అర్థమును చెప్పినచో, సాంఖ్యశాస్త్రమునకు వారు చెప్పు అనుమానము అనుగుణముగానుండుటచే వారు చెప్పుదానిని అంగీకరించవలసి వచ్చును. కనుక, దానిని నివర్తింపచేయుటకు – వేదాఖ్యశాస్త్రావిరోధినా అని ప్రసాదించిరి.

శ్లో. పితృదేవ మనుష్యాణాం వేదః చక్షుఃసనాతనమ్।
అతర్క్యం చ అప్రమేయం చ వేదశాస్త్రమితి స్థితిః॥

(పితృ, దేవ, మనుష్యులకు వేదమే చక్షుస్సు అనగా నేత్రము. వేదశాస్త్రమనునది సనాతనమైనది. అతర్క్యమ్= బాధకాగోచరమ్ –బాధింపసాధ్యముకానిది. అప్రమేయం=సాధించుటకు విషయముకానిది. (సాధకావిషయభూతమ్)(ఈ వచనంలో వేదశాస్త్ర మని స్పష్టముగా చెప్పుట గమనీయము. కనుక వేదమందు చెప్పబడిన అర్థమునకు విరుద్ధముగా అర్థమును సాంఖ్యస్మృతి చెప్పినందున వేదార్థవిశదీకరణరూపవేదోపబృంహణతర్కమును స్వీకరించుటకు సాంఖ్యస్మృతి ఆదరించతగినది కాదు. 12

విలక్షణత్వాధికరణము ముగిసెను.

॥శిష్టాపరిగ్రహాధికరణమ్ ॥ 2-1-4 ॥

॥ సి.సూ.॥ ఏతేన శిష్టాపరిగ్రహా అపి వ్యాఖ్యాతాః ॥ 2-1-13 ॥

శిష్టాః పరిశిష్టాః। న విద్యతే వేదపరిగ్రహిూ యేషాం ఇతి అపరిగ్రహాః; శిష్టాశ్చ అపరిగ్రహాశ్చ శిష్టాపరిగ్రహాః। ఏతేన వేదాపరిగృహీతసాఙ్ఖ్యపక్షక్షపణేన పరిశిష్టాశ్చ వేదాపరిగృహీతాః కణభక్ష అక్షపాద క్షపణక భిక్షుపక్షాః క్షపితా వేదితవ్యాః।

॥ శిష్టాపరిగ్రహాధికరణమ్ ॥ 2-1-4 ॥

సంగతి – ప్రధానకారణవాదియైన సాంఖ్యునియొక్క తర్కము నిలువలేదుగనుక బ్రహ్మకారణవాదమును ఖండించుటకు సాధ్యము కాదనియన్నను, పరమాణువును కారణముగా చెప్పుచున్న కణాద, గౌతమ, సూగత, అర్హతాదులు అనేకులు చెప్పు తర్కములచే – యుక్తులచే బ్రహ్మకారణవాదమును, ఖండించుటకు సాధ్యమేనను ఆక్షేపమును పరిహరించుటకు ఈ అధికరణము చెప్పబడుచున్నది.

ఈ అధికరణము అతిదేశాధికరణము – అనగా వెనుకటి అధికరణమందు చెప్పబడిన సిద్ధాంతముతోనే దీనికి పరిహారము చెప్పబడుచున్నది.

॥.సి.సూ.॥ ఏతేన శిష్టాపరిగ్రహా అపి వ్యాఖ్యాతాః ॥ 2-1-13 ॥

సూత్రార్థము:– **ఏతేన** = ఇంతమాత్రముచేత ***శిష్టాపరిగ్రహాః అపి*** = వేదముచేత ఆదరింపబడని (నైయాయికము మొదలగు ఇతర (పరమాణుకారణవాద)పక్షములున్నూ, **వ్యాఖ్యాతాః** = నిరసింపబడినవి అని తెలియదగినవి.

మొదట సూత్రమందున్న శిష్టశబ్దమునకు అర్థమును, అపరిగ్రహ శబ్దమునకు అర్థమును, సమాసమును ప్రసాదించుచున్నారు. శిష్టాః – పరిశిష్టాః – పరిశిష్టములైన– అవశిష్టములైన ఇతరపక్షములు –సిద్ధాంతములు. న విద్యతే వేదపరిగ్రహః ఏషాం ఇతి అపరిగ్రహాః – ఎవరికి వేదము – శ్రుతియనునది ప్రమాణముగా లేదో, అనగా వేదమును ప్రమాణముగా స్వీకరించని సిద్ధాంతములు అని యర్థము. ఇక సూత్రార్థమును చెప్పుచున్నారు. ఏతేన – వేదమును ప్రమాణముగా అంగీకరించని సాంఖ్యపక్షమును నిరసించుటచేతనే అనగా –సాంఖ్యమతమును నిరసించుటకు కారణమైన కేవలయుక్తి నిలువదు అని చెప్పుటచేతనే, పరిశిష్టాశ్చ – ఇంకను మిగిలియున్న, వేదమును ప్రమాణముగా గ్రహించని లేక వేదముచే పరిగ్రాహ్యములుకాని సిద్ధాంతములు. వేదవిరుద్ధముగా అర్థమును చెప్పు కణపక్షులు – వైశేషికులు, అక్షపాదులు– గౌతములు(న్యాయదర్శనమును రచించినవారు), క్షపణకులు– జైనులు, భిక్షుకులు– బౌద్ధులు మొదలైనవారి పక్షములు నిరసింపబడినవిగా తెలుసుకొనదగినవి. ఇతరులు శిష్టైః అపరిగృహీతాః అని తత్పురుషసమాసముతో అర్థమును చెప్పినచో, శిష్టులచే గ్రహింపబడని పక్షములు నిరసింపబడినవని అర్థము చెప్పవలెను. ఇట్లైనచో, సాంఖ్యసిద్ధాంతము శిష్టులచే గ్రహింపబడినదన్నట్లు ఒక తప్పు తోచవచ్చును. అందుచే శిష్టాశ్చ, అపరిగ్రహాశ్చ శిష్టాపరిగ్రహాః అని కర్మధారయసమాసముతో అర్థమును ప్రసాదించిరి.

ఇక పైన కొన్ని ఆక్షేపములు చెయ్యబడుచున్నవి. అనగా మోక్షధర్మములో "సాంఖ్యం యోగః పాఞ్చరాత్రం వేదాః పాశుపతం తథా" అని సాంఖ్యాదిశాస్త్రములను ఆదరణీయములుగా చెప్పియుండగా, ఇచ్చట శిష్టాపరిగృహీతమని ఎట్లు చెప్పవచ్చును? "అంగాని వేదాశ్చత్వారో, మీమాంసాన్యాయవిస్తరః। పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతాశ్చతుర్దశ" అని పరాశరులవాక్యము. ఇట్లు న్యాయవిస్తరమును – గౌతమప్రణీతమైన తర్కశాస్త్రమును విద్యాస్థానములలో ఒక

పరమాణుకారణవాదే అమీషాం సర్వేషాం సంవాదాత్ కారణవస్తువిషయస్య తర్కస్య అప్రతిష్ఠితత్వం న శక్యతే వక్తుం ఇత్యధికాశంకా। తావన్మాత్రసంవాదేఽపి, తర్కమూలత్వ అవిశేషాత్ పరమాణుస్వరూపేఽపి శూన్యాత్మకత్వ – అశూన్యాత్మకత్వ– జ్ఞానాత్మకత్వ

వేదాంగముగా గ్రహించినపుడు దానిని శిష్టాపరిగ్రహముగా చెప్పవచ్చునా? గౌతములచే చెప్పబడిన ప్రమాణప్రమేయములను అందరును అంగీకరించ వలెను గదా! వారు వేదప్రామాణ్యమును, ఈశ్వరుని, వానిని(భగవానుని) ఉపాసించినచో మోక్షము లభించునని అంగీకరించినపుడు, వారిసిద్ధాంతమును పరిగ్రహించుటలేదని చెప్పుట ఎట్లు? వైశేషికులకును, నైయాయికులకును ఎక్కువ భేదము లేనందున వైశేషికులను నిరసించుట తగదు అను ఆక్షేపము వచ్చుచున్నది. దీనికి సమాధానము – కారణత్వము ప్రధానప్రతిపాద్యమైయున్నది. పరమాణుకారణవాదము ఉపనిషత్తులో చెప్పబడిన బ్రహ్మకారణవాదమునకు విరుద్ధముగా నుండుటచే, గ్రాహ్యము కానిదైయుండుటచేత దానిచే వైశేషికాది మతములకు శిష్టాపరిగ్రహవ్యపదేశము. అట్లే స్వతంత్రమైన ప్రధానకారణవాదముకూడ బ్రహ్మకారణవాదమునకు విరుద్ధముగా నుండుటచే ఉపనిషత్తులో చెప్పబడినదానికి విరుద్ధముగానున్న ప్రధానకారణవాదమునుకూడ అంగీకరించకపోవుటచే, సాంఖ్యపక్షముకూడ శిష్టాపరిగ్రహమైనది. పరమాణుకారణవాదమువలె దానికి తుల్యమైనదిగనే – ఒకేవిధమైయున్నది. ఏకదేశవిరోధమున్నను, ప్రధాన(ముఖ్యమైన)ప్రతిపాద్యాంశమునకు విరోధమైనది సమానమైనదే గదా! తేడా ఏమియును లేదు.

ఈ అధికరణములో చేయబడు ఆక్షేపమునకు పరిహారము వెనుకటి అధికరణములో సిద్ధాంతీకరించ బడినదానితోనే చేయబడుచున్నదన్నచో, వెనుకటి అధికరణమందే ఈ ఆక్షేపపరిహారములను చెప్పవచ్చును గదా! వేరుగా, ఒక అధికరణమే అవసరము లేకపోవును గదా! అను ఆక్షేపము వచ్చును. అందుచే పూర్వాధికరణములో చెప్పబడినదానికి ఇంకను అధికముగా ఆశంక యున్నది. దానిని పరమాణుకారణవాదములో అని చెప్పుచున్నారు. పరమాణుకారణవాదములో వైశేషికాదులు అందరును పరమాణువునే జగత్కారణముగా చెప్పుటచేత వారందరును ఈవిషయమందు ఒకేవిధమైన అభిప్రాయము గలవారు గనుక కారణవస్తువిషయమైన తర్కమునకు పరస్పరవ్యాఘాతరూప అప్రతిష్ఠితత్వము చెప్పుట సాధ్యముకాదు అని అధికాశంక.

దీనికి సమాధానము – వీరందరును పరమాణువును కారణముగా ప్రతిపాదించియుండుటచే వారందరును యుక్తినే ప్రధానముగా తీసుకొనుటచే పరమాణుస్వరూపవిషయమున ఎన్నో విధములుగా అభిప్రాయభేదము లున్నవి. మాధ్యమికులు శూన్యాత్మకమందురు. అనేకులు అశూన్యాత్మకమందురు. యోగాచార్యులు జ్ఞానాత్మకమందురు. కొంతమంది అర్థాత్మకమందురు. మరికొందరు క్షణికమందురు. (క్షణికత్వమును బౌద్ధమతమునకు చెందిన మాధ్యమికుడు తప్ప ఇతరులు ముగ్గురును అంగీకరింతురు.) మరికొంతమంది నిత్యమందురు.

ఈవిధముగా ఏకాన్తత్వము అనునది ఆర్హతవ్యతిరిక్తమైన మతము. ఆర్హతులు అనేకార్థత్వము అందురు. కొందరు సత్యత్వము, (ఇది వైశేషిక మతము) మరికొందరు అసత్యత్వము(యోగాచారుల మతము), ఇట్లు విసంవాదము – అనగా అభిప్రాయభేదము ఉండుటచే వారి సిద్ధాంతములలో అప్రతిష్ఠితత్వమే ఉన్నదని అధికాశంకకు పరిహారము చెప్పబడుచున్నది.

మరియొక విధముగా ఆక్షేపపరిహారములును చెప్పబడుచున్నవి. అనగా భాష్యమందు పరమాణుకారణవాదమనగా – పరమాణుత్వమును చెప్పుటచే మరియొక ఆక్షేపము సూచితమగుచున్నదని అభిప్రాయము.

- అర్థాత్మకత్వ-క్షణికత్వ నిత్యత్వ-ఏకాన్తత్వ- అనేకాన్తత్వ- సత్యాసత్యాత్మకత్వాది విసంవాదదర్శనాచ్చ అప్రతిష్ఠితత్వమేవేతి పరిహారః ॥ 13 ॥

ఇతి శిష్టాపరిగ్రహాధికరణమ్ ॥ 4 ॥

॥ భోక్త్రాపత్త్యధికరణమ్ ॥ 2-1-5 ॥

॥సి.సూ.॥ భోక్త్రాపత్తేః అవిభాగశ్చేత్ స్యాల్లోకవత్ ॥ 2-1-14 ॥

అనగా అల్ప, అధిక పరిమాణములలో ఉపాదాన, ఉపాదేయ భావముండుటను చూచుచున్నాము. అల్పపరిమాణవత్తైన తంతువులు కారణముగను, అధికపరిమాణవత్తైన పటము కార్యమైయుండుటను చూచుచున్నాముగదా! దీనికి బదులుగా, కార్యకారణభావములను చూచుట లేదు. కనుక, త్ర్యణుకము మొదలు పృథ్వి, లోకాదిపర్యంతములైన కార్యములలో పరమాణువులకే కారణత్వము చెప్పుటయే యుక్తమగును. దీనికి బదులుగా, కార్యములకంటెను, అధికపరిమాణమున్న బ్రహ్మమునకును జగత్తునకును ఉపాదాన-ఉపాదేయ భావము సంభవించదు. కనుక పరమాణుకారణవాదులు అందరును చెప్పు తర్కముచే బ్రహ్మకారణవాదము నిరసింపబడుచున్నది.

ఈ ఆక్షేపము యుక్తియుక్తముకాదు. నానాదిక్కులయందును వ్యాపించియుండు బహుళగాఢాంధకారము సూర్యుడొక్కనివలననే పోగొట్టబడుచున్నది. అంతేకాక, అల్పపరిమాణమున్న కారణవస్తువులనుండి మహత్పరిమాణమున్న కార్యవస్తువులు వచ్చుచున్నవనునది సత్యమేయైనను, ఆ అల్పపరిమాణమున్న వస్తువులు శూన్యాత్మకత్వ, అశూన్యాత్మకత్వ, జ్ఞానాత్మకత్వ, అర్థాత్మకత్వాదులను పరస్పరవ్యాఘాతమున్నందున వాటినుండి మహత్పరిమాణమున్న కార్యవస్తువులు సృష్టింపబడలేవు. అందుచే ఈ ఆక్షేపము యుక్తియుక్తము కానేరదు. పరస్పరవిరుద్ధార్థములైనందున కుయుక్తియే. పరమాణువే జగత్తునకు కారణమను విషయమున అనేకదర్శనములకు చెందినవారు ఏదోవిధముగా ఒక భావమునకు వచ్చినవారగుటచే బ్రహ్మకారణవాదమును అంగీకరించుటకు అవకాశము లేదని చెప్పువీరిని శ్రీ వేదాంతదేశికులు తమ అధికరణసారావళిలో "శ్వా, వరాహ క్రమోక్తిః" అని పరిహించిరి. అనగా ఒకే వీధిలోనున్న శునకము, మరియొక వీధికి పోయినచో, ఆవీధిలో నున్న శునకములు అచ్చటికి కొత్తగా వచ్చిన ఈ శునకమును వెళ్ళగొట్టును. అవి అక్కడనున్న ఒక పందిని చూచినచో అవియన్నియు, తమ విరోధమును మరచి, ఏకమై ఆ పందిని వెంటబడి వెళ్ళగొట్టును. అదే విధముగా, వీరందరును పరస్పరము విభేదములుగలవారైనను, వారందరును వేదాంతులను బాధించుటకు ప్రవర్తించుదురు. అన్ని సందర్భములలోను, అంధకారము నిబిడముగా వ్యాపించినను, త్రయ్యన్తసూర్యుడు - అనగా వేదాన్తసూర్యుడు ఉదయించగనే వేదవిరుద్ధమైన పరశ్శతపరపక్షములన్నియు తమంతట తామే అంధకారమువలె నశించిపోవుచున్నవని "సంవాదాత్ అక్షపాద, క్షపణక" అని ఆరంభించు అధికరణసారావళిలోని ఈ యధికరణశ్లోకము నందు ప్రసాదించిరి.

శిష్టాపరిగ్రహాధికరణము సమాప్తము.

॥ భోక్త్రాపత్త్యధికరణము ॥ 2-1-5 ॥

॥సి.సూ.॥ భోక్త్రాపత్తేః అవిభాగశ్చేత్ స్యాత్ లోకవత్ ॥ 2-1-14 ॥

సంగతి : "నతు దృష్టాన్తాభావాత్" అను వెనుకటి సూత్రములో శరీరగత బాల్య, యువత్వాదిధర్మములు శరీరియైన ఆత్మయందు ఏవిధముగను సంభవించవని ఎట్లు చెప్పబడినదో అట్లే పరమాత్మయందుగూడ చిదచిత్తులలో

పునరపి సాఙ్ఖ్యః ప్రత్యవతిష్ఠతే – యదుక్తమ్– స్థూలసూక్ష్మచిదచిద్వస్తుశరీరస్య పరస్య బ్రహ్మణః కార్యకారణరూపత్వాత్ జీవబ్రహ్మణోః స్వభావవిభాగ ఉపపద్యతే – ఇతి ; స తు విభాగః న సంభవతి; బ్రహ్మణః సశరీరత్వే తస్య భోక్తృత్వాపత్తేః; సశరీరత్వే జీవస్యేవ ఈశ్వరస్యాపి సశరీరత్వప్రయుక్త సుఖదుఃఖయోః భోక్తృత్వస్య అవర్జనీయత్వాత్ ॥ నను చ "సంభోగప్రాప్తి రితిచేత్ న వైశేష్యాత్"(బ్ర.సూ.1-2-8) ఇత్యత్ర ఈశ్వరస్య భోగప్రసఙ్గపరిహార ఉక్తః ॥ నైవమ్ । తత్రహి ఉపాస్యతయా హృదయాయతనే సంనిహితస్య శరీరాన్తర్వర్తిత్వమాత్రేణ భోగప్రసఙ్గః న విద్యుత ఇత్యుక్తమ్; ఇహ తు జీవవత్ బ్రహ్మణోఽపి సశరీరత్వే తద్వదేవ సుఖదుఃఖయోః భోక్తృత్వప్రసఙ్గః దుర్వారః ఇత్యుచ్యతే। దృశ్యతే హి సశరీరాణాం జీవానాం శరీరగతబాలత్వ-స్థవిరత్వాది వికారాసంభవేఽపి, శరీరధాతుసామ్యవైషమ్యనిమిత్తసుఖదుఃఖయోగః । శ్రుతిశ్చ "న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోః అపహతిః అస్తి । అశరీరం వావ సన్తం న ప్రియాప్రియే స్పృశతః"(ఛాం.8-12-1)ఇతి. అతః సశరీర-

---

నున్న దోషములు సంభవించవు అని చెప్పబడినది. ఈ అధికరణమందు శరీరసంసర్గసంబంధప్రయుక్తమైన భోక్తృత్వ ప్రసంగము పరిహరింపబడుచున్నది.

మరియొకసారి సాంఖ్యులు ఆక్షేపించుచున్నారు. అనగా స్థూలసూక్ష్మచిదచిద్వస్తుశరీరముగల బ్రహ్మము కార్యముగను, కారణముగను ఉండుటచే జీవునికి, పరమాత్మకును స్వభావ విభాగము ఉపపత్తిమత్తగుచున్నది అని మీచే చెప్పబడినది, అటువంటి విభాగము సంభవించదు. పరమాత్మ శరీరముతో కూడినవానిగ ఉన్నచో, అతడికి భోక్తృత్వాపత్తి – అనగా సుఖదుఃఖభోక్తృత్వము వచ్చును. సశరీరుడైన జీవాత్మ శరీరముతో ఎట్లు సుఖదుఃఖభోగములను అనుభవించుచున్నాడో, అట్లే శరీరత్వప్రయుక్తముగా పరమాత్మకూడ సుఖదుఃఖభోగములను అవశ్యము అనుభవించవలసివచ్చును.

సమాధానము – "సంభోగప్రాప్తిః ఇతి చేత్ న వైశేష్యాత్"(బ్ర.సూ. 1-2-8) అను సూత్రములో పరమాత్మకు శరీరాన్తర్వర్తిత్వప్రయుక్తముగా సుఖదుఃఖభోక్తృత్వము వచ్చునని ఆక్షేపించగా, జీవాత్మకు పుణ్యపాపరూపకర్మచేత శరీరసంబంధము కలుగుచున్నది, పరమాత్మకు కర్మసంబంధము లేదుగనుక సుఖదుఃఖప్రాప్తియనునది లేదని సమాధానము చెప్పబడినది. అట్లుండగా, మరియొకతూరి, ఇచ్చట ఆక్షేపించు ప్రసక్తియే లేదుగదా! అన్నచో, నైవమ్ అని చెప్పుచున్నారు. ఇట్లు చెప్పుట యుక్తము కాదు. అచ్చట ఉపాస్యునిగా హృదయకుహరమందు సన్నిహితుడైన పరమాత్మకు శరీరములో నుండుటచే మాత్రము భోగప్రసంగము రాదని చెప్పబడినది. ఇచ్చట జీవునివలె బ్రహ్మమునకును శరీరత్వము వెనుక చెప్పబడుటచే జీవునివలెనే శరీరత్వసంబంధప్రయుక్తముగ సుఖదుఃఖభోక్తృప్రసంగమును త్రోసివేయుట కుదరదు. అనగా, కార్యవశముచే ఇతరుల గృహమునకు వెళ్లియున్న వాడు ఆ గృహమునకు వెళ్ళినంతమాత్రముచేతనే గృహస్వామికి – ఇంటిస్వంతదారునికి కలుగు లాభాలాభములలో ఏవిధముగ సంబంధము ఉండదో అట్లే ఉపాస్యునిగా శరీరప్రవేశ మాత్రముచేతనే – అనగా శరీరసన్నిధిమాత్రేణ శరీరిత్వప్రయుక్తసుఖదుఃఖభోక్తృత్వాదులు ఉండవని "సంభోగప్రాప్తిః ఇతి చేత్ న వైశేష్యాత్"(బ్ర.సూ. 1-2-8) అను సూత్రమందు చెప్పబడినది. ఇచ్చట శరీరస్వామిత్వప్రయుక్తభోక్తృత్వమును ఆశంకించి దానిని పరిహరించుచున్నారని తాత్పర్యము. లోకములో సశరీరులైన జీవాత్మలకు శరీరమందున్న బాలత్వ యువత్వాది వికారాదులు లేకున్నను శరీరమందున్న ధాతుసామ్యవైషమ్యనిమిత్తముగా సుఖదుఃఖానుభవము ఉండుట చూచుచున్నాము. "న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోః అపహతిః అస్తి । అశరీరం వావ సన్తం న ప్రియా-ప్రియో స్పృశతః॥" (ఛాం. 8-12-1) (శరీరముతో కలసి యుండునపుడు సుఖదుఃఖములనుండి విడియుండుట

బ్రహ్మకారణవాదే, జీవేశ్వరస్వభావవిభాగాసంభవాత్, కేవలబ్రహ్మకారణవాదే మృత్సువర్ణాదివత్ జగద్గత అపురుషార్థాది సర్వవిశేషాశ్రయత్వప్రసఙ్గాచ్చ ప్రధానకారణవాద ఏవ జ్యాయాన్ ఇతి చేత్ –

అత్రోత్తరమ్ – స్యాల్లోకవత్ ఇతి। స్యాదేవ విభాగః జీవేశ్వరస్వభావయోః, న హి జీవస్య శరీరధాతుసామ్యవైషమ్యనిమిత్తం సుఖదుఃఖయోః భోక్తృత్వం సశరీరత్వకృతమ్, అపి తు పుణ్యపాపరూపకర్మకృతమ్। "న హ వై సశరీరస్య"(ఛాం.8-12-1)ఇత్యపి కర్మారబ్ధదేహవిషయమ్; "స ఏకధా భవతి త్రిధా భవతి" (ఛాం.7-26-2), "స యది పితృలోకకామో భవతి"(ఛాం.8-2-1), "స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః" (ఛాం.8-12-3) ఇతి కర్మబన్ధవినిర్ముక్తస్య ఆవిర్భూతస్వరూపస్య సశరీరస్యైవ అపురుషార్థగన్ధాభావాత్। అపహతపాప్మనస్తు పరమాత్మనః స్థూలసూక్ష్మరూపకృత్స్నజగచ్ఛరీరత్వేఽపి కర్మసంబంధగన్ధో నాస్తీతి నతరాం అపురుషార్థగన్ధప్రసఙ్గః। లోకవత్ – యథా లోకే రాజశాసనానువర్తినాం తదతివర్తినాంచ రాజానుగ్రహనిగ్రహకృతసుఖ దుఃఖయోగేపి న శరీరిత్వమాత్రేణ శాసకే రాజ్ఞ్యపి శాసనానువృత్త్యతివృత్తినిమిత్తసుఖదుఃఖయోః భోక్తృత్వప్రసఙ్గః। యథాऽऽహ

సాధ్యముగాదు. శరీరములేనివానికి ప్రియాప్రియములుండవు) అని శ్రుతి చెప్పుచున్నది. కనుక సశరీరబ్రహ్మకారణ వాదమందు జీవేశ్వరస్వభావవిభాగము సంభవించదు. కేవలబ్రహ్మకారణవాదమందు మృత్సువర్ణాదుల వలె జగత్తునందున్న అపురుషార్థ విశేషములకును బ్రహ్మము ఆశ్రయము కావలసివచ్చును కనుక ప్రధానకారణవాదమే శ్రేష్ఠమైనది.

సిద్ధాంతము – స్యాత్ లోకవత్ – జీవేశ్వరస్వభావము సరిగానే యున్నది. శరీరధాతుసామ్య వైషమ్యనిమిత్తమైన సుఖదుఃఖభోక్తృత్వము సశరీరత్వప్రయుక్తముగా కలుగుట లేదు. పుణ్యపాపరూపకర్మముచే కలుగుచున్నది. "న హ వై సశరీరస్య" (ఛాం.8-12-1) అని చెప్పబడిన శ్రుతిలోకూడ కర్మముచే కలుగుశరీరముగలవాడే ప్రియాప్రియములను అనుభవించుచున్నాడని చెప్పబడినది. ముక్తుడు "స ఏకధా భవతి, త్రిధా భవతి" (ఛాం.7-26-2) అనియును, "స యది పితృలోకకామో భవతి"(ఛాం.8-2-1) అనియును, "స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః" (ఛాం.8-12-3) అనియును కర్మబంధమునుండి విడిపింపబడిన ఆవిర్భూతస్వరూపుడైన ముక్తునికి అనేకశరీరములు ఉన్నను, అపురుషార్థగంధముకూడ లేకుండుట తెలియుచున్నది.

అపహతపాప్ముడైన పరమాత్మకు స్థూలసూక్ష్మరూపజగత్తంతయు శరీరముగా యున్నను, కర్మసంబంధము స్వల్పముగా కూడ ఉండదు గనుక అపురుషార్థసంబంధముండుటకు ప్రసక్తియే లేదు. లోకవత్ – లోకములో రాజాజ్ఞకు లోబడినవారికి రాజానుగ్రహము లభించి బహుమానములనిచ్చి గౌరవించుదురు. అందుచే వారు సుఖముగా జీవింతురు. కాని రాజాజ్ఞను మీరి తప్పుగా నడచుకొనువారిని రాజు దండించును. అందుచే కారాగృహమందు (చెఱలో) కష్టపడుదురు. రాజుయొక్క శాసనానువృత్తులు, దానిని మీరి ప్రవర్తించువారు అనుభవించు సుఖదుఃఖములు సశరీరిగా యున్నచోగదా! దానిచే – రాజును సశరీరిగనుండుటచే శాసనానువృత్త్యతివృత్తుల నిమిత్తముగా వచ్చు సుఖదుఃఖభోక్తృత్వము శాసకుడైన అనగా నియమించువాడైన రాజునకును వచ్చు ప్రసక్తి ఎట్లుండదో, అట్లే అంతర్యామియై, మనలను నియమించు భగవానునికి శరీరసంబంధప్రయుక్త సుఖదుఃఖాపురుషార్థములకు ప్రసక్తియే లేదు. అనగా, లోకములో ఒకడుగాని ఎంతోమందిగాని తప్పు చేసినచో, వారిని ప్రభుత్వాధికారులు దండించి చెఱలో నుంచుదురు వారు అనేకవిధములైన కష్టములను అనుభవింతురు. కాని అదే చెఱలో వారిని శిక్షించుటకు ఎల్లప్పుడును ఉండు కారాగారాధికారి(Jail Superintendent) మొదలైనవారు దండింపబడువారివలె దుఃఖములను అనుభవింతురా? లేదుగదా!

– ద్రమిడభాష్యకారః, "యథా లోకే రాజా ప్రచురదన్దశూకే ఘోరే అనర్థసఙ్కటేऽపి ప్రదేశే వర్తమానః వ్యజనాద్యవధూతదేహో దోషైః న స్పృశ్యతే, అభిప్రేతాంశ్చ లోకాన్ పరిపాలయతి, భోగాంశ్చ గన్ధాదీన్ అవిశ్వజనోపభోగ్యాన్ ధారయతి – తథాऽసౌ లోకేశ్వరః భ్రమత్స్వసామర్థ్యచామరో దోషైః న స్పృశ్యతే, రక్షతి చ లోకాన్ బ్రహ్మలోకాదీన్, భోగాంశ్చ అవిశ్వజనోపభోగ్యాన్ ధారయతి" ఇతి। మృత్సువర్ణాదివత్ బ్రహ్మస్వరూపపరిణామస్తు నైవాభ్యుపగమ్యతే; అవికారత్వనిర్దోషత్వాదిశ్రుతేః॥

యత్తు పరైః బ్రహ్మకారణవాదే భోక్తృభోగ్యవిభాగాభావం ఆశఙ్క్య సముద్రఫేనతరఙ్గదృష్టాన్తేన విభాగప్రతిపాదనపరం సూత్రం వ్యాఖ్యాతమ్; తదయుక్తమ్; అన్తర్భావితశక్తి అవిద్యోపాధికాత్ బ్రహ్మణః సృష్టిం అభ్యుపగచ్ఛతామ్, ఏవం ఆక్షేప పరిహారయోః అసఙ్గతత్వాత్। కారణాన్తర్గత శక్త్యవిద్యోపాధ్యుపహితస్య భోక్తృత్వాత్, ఉపాధేశ్చ భోగ్యత్వాత్ విలక్షణయోస్తయోః పరస్పరభావాపత్తిర్హి న సంభవతి। స్వరూపపరిణామస్తు తైరపి నాభ్యుపేయతే "న కర్మ అవిభాగాత్ ఇతి చేత్, న అనాదిత్వాత్" (బ్ర.సూ.2-1-35) ఇతి క్షేత్రజ్ఞానాం తద్గతకర్మణాం చ అనాదిత్వప్రతిపాదనాత్ । స్వరూపపరిణామాభ్యుపగమేऽపి

అదేవిధముగా, ఒకే స్థానమందు – అనగా శరీరములో జీవుడును, పరమాత్మయు కలసియే యున్నను, జీవాత్మలు తాముచేసిన కర్మఫలమును అనుభవించుటకు శరీరసంబంధమును పొంది సుఖదుఃఖములను అనుభవించుచున్నారు. అదే శరీరమందు పరమాత్మ ఉన్నను, అతడు అపహతపాప్ముడు గనుక కర్మసంబంధము లేనివాడు గావున చేతనులను నియమించుటకు శరీరమందు ఉండుటచే పరమాత్మకు సుఖదుఃఖభోక్తృత్వప్రసక్తియే ఉండదు అని తాత్పర్యము.

లోకములో రాజులు దందశ్యతే అను అవయవవ్యుత్పత్తిచే మనను బాధించు చీమలు, ఈగలు, నల్లులు మొదలైనవి ఎక్కువగానున్న, ఎక్కువ కష్టములను కలిగించు ఘోరమైన ప్రదేశములలో నుండవలసివచ్చినను, చామరము, విసనకర్ర మొదలైనవాటిచే సేవకులు రాజుగారి తాపమును పోగొట్టి ఈగలు, దోమలు మొదలైనవి రాజువద్దకు రాకుండ చేయుటచే, రాజు కొంచెమైనను కష్టమును అనుభవించడు. సంకటమైన ప్రదేశమందున్నను, అక్కడినుండియే తన పరిపాలనలోని ప్రదేశములను లోకములన్నింటిని పరిపాలించుచున్నాడు. రాజగృహమందు అనగా అంతఃపురమునందున్నప్పుడు సాధారణముగా రాజులు అనుభవించు చందనము, పుష్పములు మొదలైనవాటిని ధరించి సుఖభోగములను ఏవిధముగా అనుభవించునో అట్లే అన్నివిధములైన భోగములను సంకటమైన ప్రదేశమందుకూడ అనుభవించుట మనము చూచుచునేయున్నాము. అదేవిధముగా, సర్వలోకేశ్వరుడైన పరమాత్మ సర్వవస్తువులలోను అంతర్యామిగా యున్నను, వాటి దోషసంబంధము పరమాత్మకు కలుగదు. వీటియందున్నను, బ్రహ్మలోకము మొదలైన లోకములనుకూడ రక్షించుచునే యున్నాడు. ఈ ప్రపంచములోనున్నవారు అనుభవించసాధ్యముకాని భోగములనుకూడ అనుభవించుచున్నాడని ద్రమిడభాష్యకారులు ఈ అధికరణభాష్యమందు ప్రసాదించియున్నారు.

ఈ సూత్రమునకు ఇతరసిద్ధాంతులు వేరువిధముగా తప్పుగా వ్యాఖ్యానము చేసియుండుటను అనువదించుచు "యత్తు" అని ఆరంభించి ఖండించుచున్నారు. బ్రహ్మము కారణమన్నచో భోక్తృభోగ్యములు బ్రహ్మానన్యత్వేన భోక్తృభోగ్య-విభాగము లేకపోవునని ఆశంకించి సముద్రజలానన్యత్వేऽపి అని అలలు, నురగ, బుడగలు అని వేరువేరుగా విడదీసి చెప్పుటవలె అని సముద్ర,ఫేన, తరంగములను ఉదాహరణముగా చూపి ఇచ్చటకూడ విభాగము చేయవచ్చునని ఈ సూత్రము విభాగప్రతిపాదనపరము అని వ్యాఖ్యానించియున్నారు. అది యుక్తముకాదు. ప్రళయకాలమందు శుద్ధబ్రహ్మ-మాత్రమున్నదన్నచో సృష్టియనునది సంభవించదు గనుక యాదవప్రకాశులు శక్త్యుపహితముగా – శక్తివిశిష్టముగా ఉన్నదనియు, శంకరులు అవిద్యోపహితముగా – అనగా అవిద్యావిశిష్టముగా ఉన్నదనియు, భాస్కరులు ఉపాధివిశిష్టముగా

భోక్తృభోగ్యావిభాగాశఙ్కా కస్యచిదపి న జాయతే; మృత్సువర్ణాదిపరిణామరూపఘటశరావకటకమకుటాదివిభాగవత్ భోక్తృభోగ్యవిభాగోపపత్తేః। స్వరూపపరిణామే చ బ్రహ్మణ ఏవ భోక్తృభోగ్యత్వాపత్తిరితి పునరప్యసామఞ్జస్యమేవ ॥ 14 ॥

ఇతి భోక్త్రాపత్త్యధికరణమ్ ॥ 5 ॥

॥ ఆరమ్భణాధికరణమ్ ॥ 2-1-6 ॥

॥ సి.సూ.॥ తదనన్యత్వం ఆరమ్భణశబ్దాదిభ్యః ॥ 2-1-15 ॥

"అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్" (బ్ర.సూ.2-1-7) ఇత్యాదిషు కారణభూతాత్ బ్రహ్మణః కార్యభూతస్య జగతః అనన్యత్వం ఆక్షిప్య సమాధీయతే। తత్ర కాణాదాః ప్రాహుః - న కారణాత్ కార్యస్య అనన్యత్వం సంభవతి, (1) విలక్షణబుద్ధి-బోధ్యత్వాత్; న ఖలు తన్తుపటమృత్పిణ్డఘటాదిషు కార్యకారణవిషయా బుద్ధిః ఏకరూపా। (2) శబ్దభేదాచ్చ; న హి తన్తవః పట ఇత్యుచ్యన్తే, పటో వా తన్తవ ఇతి। (3) కార్యభేదాచ్చ; న హి మృత్పిణ్డేన ఉదకమాహ్రియతే, ఘటేన వా కుడ్యం నిర్మీయతే। (4)

నున్నదనియు చెప్పుదురు. ఇట్లు శక్తి, అవిద్యాది ఉపాధులతో కూడిన బ్రహ్మమునుండి సృష్టిని అంగీకరించినవారికి వెనుక చెప్పిన ఆక్షేప పరిహారములు అసంగతములగును. కారణాంతర్గతమైన అనగా కారణములో చేరియున్న శక్తి, అవిద్య, ఉపాధి ఉపహితమగుట - అవిద్యాదివిశిష్టమగుట భోక్తృత్వముచేత అనగా భోక్తయగుటచేత , ఉపాధియనునది భోగ్యమగుటచేతను, విలక్షణములైన వాటికి పరస్పరభావాపత్తి సంభవించదు. "న కర్మ అవిభాగాత్ ఇతిచేత్ న అనాదిత్వాత్" (బ్ర.సూ.2-1-35) అని క్షేత్రజ్ఞులకును వారి పుణ్యపాపరూపకర్మలకును అనాదిత్వమును చెప్పియుండుటచేత స్వరూపపరిణామమును వారును అంగీకరించలేదు. క్షేత్రజ్ఞులకు అనాదిత్వమును అంగీకరించినచో ఉపహితబ్రహ్మణః క్షేత్రజ్ఞత్వేన - ఉపాధియనునది భోగ్యత్వరూపేణ నిత్యత్వమును అంగీకరించబడుటచేత, నిత్యత్వేన అభ్యుపగమమును పొందినవాటికి అవిభాగాభావము సిద్ధమని అర్థము. స్వరూపపరిణామమును అంగీకరించినట్లున్నను, భోక్తృభోగ్య అవిభాగశంక ఎవరికిని కలుగదు. మృత్సువర్ణాది పరిణామమైన ఘటశరావ,కటక మకుటాదులవలె భోక్తృ భోగ్యవిభాగము ఉపపత్తిగలదగును. స్వరూపపరిణామమును అంగీకరించినచో బ్రహ్మమునకే భోక్తృభోగ్యత్వాపత్తి అనుటచే తిరిగి అసామంజస్యమే.

భోక్త్రాపత్త్యధికరణము సమాప్తము.

॥ ఆరమ్భణాధికరణము ॥ 2-1-6 ॥

సంగతి : "అసదితి చేత్ న ప్రతిషేధ మాత్రత్వాత్"(బ్ర.సూ.2-1-7) మొదలుగా గల సూత్రములలో కారణమైన బ్రహ్మమునకును, కార్యమైన జగత్తునకును అనన్యత్వము -అనగా భేదములేకపోవుట, అంగీకరించి బ్రహ్మము జగత్తునకు కారణము అని ఉపపాదింపబడినది. వెనుక చెప్పబడిన ఆ కార్యకారణములకు అనన్యత్వమునే వైశేషికుల ఆక్షేపమునకు పరిహారము చెప్పుటద్వారా స్థాపించుటకు అనగా స్థిరపరచుటకు ఈ అధికరణము ఆరంభింపబడుచున్నది.

విషయము : కార్యకారణములకు అనన్యత్వమును గురించినది.

సంశయము : బ్రహ్మకార్యమైన జగత్తు బ్రహ్మముకంటె భిన్నమా? అనగా వేరైనదా? లేక అనన్యమా? వేరైనదికాదా? అని సంశయము.

సంశయము వచ్చుటకు కారణము - బుద్ధి, శబ్దాన్తరాది హేతువులచే కార్యము వేరు, కారణము వేరు అని

కాలభేదాచ్చ; పూర్వకాలం చ కారణమ్, అపరకాలం చ కార్యమ్। (5) ఆకారభేదాచ్చ; పిణ్డాకారం కారణం, కార్యంచ పృథుబుధ్న ఉదరాకారమ్। తథా సత్యామేవ మృది ఘటో నష్ట ఇతి వ్యవహ్రియతే। సఙ్ఖ్యాభేదశ్చ దృశ్యతే – బహవస్తన్తవః, ఏకశ్చ పటః। (6)

చెప్పవలెనన్నట్లు తోచుచున్నది. అవస్థాభేదబంధనముగా బుద్ధిశబ్దాది భేదములు కలుగుటచేత కార్యకారణములకు అనన్యత్వము చెప్పవచ్చుననునట్లు తోచుచున్నది. కనుక, ఈ పక్షములలో ఏది యుక్తిమత్పక్షమని తెలియనివానికి సంశయము కలుగుచున్నది.

సూచన – ఈ అధికరణమందు చెప్పబడు విషయముల సారాంశము – ఈ అధికరణమునకు ప్రధానపూర్వపక్షి వైశేషికులు అనబడు కణాదుడు – తార్కికుడు. అతడు చెప్పు పూర్వపక్షము మొదట చెప్పబడుచున్నది.

ఆ పూర్వపక్షమును ఖండించి శంకరులు తమసిద్ధాంతమును అత్రాహుః అని ఆరంభించి చెప్పుచున్నారు. శంకరులు అత్ర కేచిత్ అని ఆరంభించుచు జీవాజ్ఞానవాదిని ఖండించి చెప్పుచున్నారు. తరువాత జీవాజ్ఞానవాదిని తదేతత్ అవిదిత అద్వైతయాథాత్మ్యానాం అనియారంభించి ఖండించుచున్నారు. తరువాత శంకరసిద్ధాంతమును వైశేషికులు నిరసించుచున్నారు, తరువాత ప్రధానపూర్వపక్షియైన కణాదులను సిద్ధాంతి నిరసించి, కార్యకారణములకు అనన్యత్వమును అనగా కార్యమైన జగత్తునకు, కారణమైన బ్రహ్మమునకును జగద్బ్రహ్మణోః అనన్యత్వమును స్థాపించుచున్నారు.

॥సి.సూ.॥ తదనన్యత్వం ఆరమ్భణశబ్దాదిభ్యః ॥ 2-1-15 ॥

సూత్రార్థము:– ***తదనన్యత్వం***= కారణమైన బ్రహ్మముకంటెను (కార్యమైన లోకము) వేరుకానిదియే. ***ఆరమ్భణశబ్దాదిభ్యః***= వాచారమ్భణం ఇత్యాది వేదవాక్యములనుండి (ఇది తెలియుచున్నది)

పూర్వపక్షము – వైశేషికులు – కాణాదులు చెప్పుచున్నారు. కారణముకంటెను కార్యమునకు అనన్యత్వము సంభవించదు. విలక్షణబుద్ధిబోధ్యత్వాత్ – కార్యకారణములను గమనించినచో, కలుగు జ్ఞానములు వేరువేరువిధముగా నుండుటచే, కార్యకారణములలో భేదమే యున్నది. రెండును ఒకటేకాదు. తంతువులు(నూలుపోగులు)–పటము; మృత్పిండము–ఘటాదులలో కార్యకారణవిషయమైన జ్ఞానము ఒకే విధముగా నుండదుగదా! తంతువులను చూచినచో ఇది తంతువు – దారమనియు, పటము – బట్టను చూచినచో ఇది వస్త్రమనియు జ్ఞానము కలుగును. అదే విధముగా, మృత్తికను చూచినచో ఇది మృత్పిండమనియు, కుండను చూచినచో ఇది కుండయనియు తెలియును. కనుక కార్యకారణములకు అనన్యత్వము – భేదములేకపోవుటను చెప్పుట కుదరదు. కార్యకారణములు ఒకటేయైనచో, వెనుక చెప్పినవిధముగా, విలక్షణమైన భావము కలుగదుగదా! అంతేగాక, శబ్దభేదము, కార్యభేదము, కాలభేదము, ఆకారభేదము, భావాభావవిరోధము, సంఖ్యాభేదము, కారకవ్యాపారవైయర్థ్యము నిత్యానిత్యవిభాగానుపపత్తి అను కారణములచే కార్యకారణములకు అనన్యత్వము చెప్పుట సాధ్యముకాదనుచున్నారు. శబ్దభేదమున్నచో, ఒకటి అని చెప్పుటకు సాధ్యము కాదు. కారణమును తంతువు అనియు, కార్యమును వస్త్రమనియు అనుచున్నాము. తంతువును పటమనిగాని, పటమును తంతువనిగాని చెప్పుటలేదుగదా! కనుక కార్యకారణవస్తువులను చెప్పు శబ్దములు వేరైనవే. కార్యభేదమున్నను, అనన్యత్వము చెప్పుట లేదు. అనగా కారణమైన మృత్పిండముతో నీటిని తెచ్చుట లేదుగదా! ఘటముతోనే జలాహరణము చేయుచున్నాము. కార్యమైన ఘటముతో గోడను కట్టలేము, మృత్పిండముతోనే గోడను కట్టగలము. కనుక, కార్యభేదమున్నను అనన్యత్వము చెప్పుట కుదరదు. కాలభేదమున్నందుచేతను, అనన్యత్వమును చెప్పుటకు లేదు. కార్యనియతపూర్వవృత్తి కారణము. కార్యమునకు నియమేన – ఎల్లప్పుడును పూర్వకాలములోనే కారణము ఉండును. కారణమునుండి, కార్యము

కారకవ్యాపారవైయర్థ్యంచ – కారణమేవ చేత్ కార్యమ్, కిం కారకవ్యాపారసాధ్యం స్యాత్। సత్యపి కార్యే కార్యోపయోగితయా కారకవ్యాపారేణ భవితవ్యం చేత్– సర్వదా కారకవ్యాపారేణ నోపరన్తవ్యమ్। సర్వస్య సర్వదా సత్త్వేన నిత్యానిత్యవిభాగశ్చ న స్యాత్।

అథ కార్యం సదేవ పూర్వం అనభివ్యక్తం కారకవ్యాపారేణ అభివ్యజ్యతే – అతః కారకవ్యాపారార్థవత్త్వం, నిత్యానిత్యవిభాగశ్చ ఉచ్యతే; తదసత్; అభివ్యక్తేః అభివ్యక్త్యన్తరాపేక్షత్వే అనవస్థానాత్; అనపేక్షత్వే కార్యస్య నిత్యోపలబ్ధిప్రసఙ్గాత్; తదుత్పత్త్యభ్యుపగమే చ అసత్కార్యవాదప్రసఙ్గాత్। కిఞ్చ కారకవ్యాపారస్య అభివ్యఞ్జకత్వే ఘటార్థేన కారకవ్యాపారేణ కరకాదేరపి అభివ్యక్తిః ప్రసజ్యతే; సంప్రతిపన్నాభివ్యఞ్జకభావేషు దీపాదిషు అభివ్యఙ్గ్యవిశేషనియమ అదర్శనాత్। న హి ఘటార్థమారోపితః

సృష్టింపబడుటచే కార్యము తరువాతిది. కనుక కార్యకారణములు రెండును ఒకే సమయమందు ఉండునని ఎట్లు చెప్పసాధ్యము? ఆకారభేదముచేతకూడ అనన్యత్వము చెప్పుటకు సాధ్యము కాదు. కారణమైన మృత్తిక పిండాకారము. కార్యమైన ఘటము పెద్ద కడుపుతోనున్నది, చిన్న గొంతుక, మూతి గలది. కనుక కార్యకారణములలో ఆకారభేదమున్నది. భావాభావవ్యవహారముకూడ ఒకే సమయమందున్నను, – అనగా, మృత్తిక యుండగనే ఘటము నశించుచున్నది. నాశమును పొందినదని చెప్పుచున్నాము. కార్యకారణములు అభిన్నములైయున్నచో, ఈ వ్యవహారము ఎట్లు కుదురును? సంఖ్యాభేదమున్నను, – అనేకములైన నూలుపోగులతో ఒక వస్త్రము వచ్చుచున్నది. ఇచట కారణములు అనేకములైన నూలుపోగులు. కార్యము ఒక్కవస్త్రము. అందుచేతకూడ అనన్యత్వము చెప్పుట కుదరదు.

కారకవ్యాపారవైయర్థ్యమ్– కారణమే కార్యమన్నచో, ఘటమును తయారు చేయుటకు చేయు కార్యములను ఎందుకు నిర్వహించవలెను? అనగా, ఈ కార్యముచే సాధింపబడునది ఏది? పూర్వమే కార్యమున్నదే! కార్యమున్నను, కార్యమునకు ఉపకారకముగా కారకవ్యాపారమును చేయవలెనన్నచో, ఎల్లప్పుడును కారకవ్యాపారమునుండి విరామము పొందక ఆ కార్యమునే చేయుచుండవలసి వచ్చును. అంతేకాక, అన్ని కార్యములును ఎల్లప్పుడును ఉండుటచే నిత్యానిత్య విభాగమే లేకుండపోవును.

కారకవ్యాపారము అనవసరమనుటకు సాంఖ్యులు ఒక సమాధానము చెప్పుదురు. అనగా కార్యము ఉన్నది, అది బాహ్యముగా తెలియలేదు. దానిని తెలుసుకొనుటకు కారకవ్యాపారమును చేయవలెను. భేరీ(నగారా)యందు శబ్దమున్నది. కాని కుచ్చితో దానిని కొట్టిననే దానినుండి శబ్దము వచ్చును. అనగా, పూర్వము అనభివ్యక్తమైనదానిని కారకవ్యాపారముచే అభివ్యక్తము చేయబడినది. కనుక కారకవ్యాపారము అర్థవంతమగుచున్నది. నిత్యానిత్యవిభాగమును సిద్ధించుచున్నది అందురు.

ఈ నిర్వాహమును తదసత్ అని ఆరంభించి ఖండించుచున్నారు. అయ్యా, మీరు చెప్పు అభివ్యక్తి అనునది కార్యమేగదా! దానికి అభివ్యక్త్యంత్రము కావలెనా? అక్కరలేదా? కావలెనన్నచో అనవస్థ అను దోషము వచ్చును. అక్కరలేదన్నచో(అనపేక్షత్వే) కార్యము ఎల్లప్పుడును కారణమందు తెలియవలసివచ్చును. దానికి ఉత్పత్తిని అంగీకరించినచో, అసత్కార్యవాదప్రసంగము వచ్చును. అంతేకాక, ఒక దోషమును చెప్పుచున్నాము వినుము – కారకవ్యాపారమనునది అభివ్యంజకము – దానిలోనున్నదానిని బాహ్యముగా తెలియునట్లు చేయుచున్నదన్నచో, ఘటార్థము (కుండను చేయుటకు)చేయబడు కారకవ్యాపారము కరకము, శరావాదులకును అభివ్యక్తి యనునది ఉండవలసి వచ్చును.

లోకములో చీకటియందున్న వస్తువును తెలుసుకొనుటకు దీపమును పట్టుకొని వెళ్ళుచున్నాము. దీపము అభివ్యంజకమగుచున్నది. బాహ్యములైన వస్తువులను తెలుపుచున్నది. అప్పుడు మనకు కావలసిన వస్తువులను మాత్రము

॥ ఆరమ్భణాధికరణము ॥ 2-1-6 ॥

ప్రదీపః కరకాదీన్ న అభివ్యనక్తి। అతః అసతః కార్యస్య ఉత్పత్తిహేతుత్వేనైవ కారకవ్యాపారార్థవత్త్వమ్। అతశ్చ సత్కార్యవాద అసిద్ధిః। న చ నియతకారణోపాదానం సత ఏవ కార్యత్వం సాధయతి; కారణశక్తినియమాదేవ తదుపపత్తేః। నను అసత్కార్య-వాదినోఽపి కారకవ్యాపారో నోపపద్యతే; ప్రాగుత్పత్తేః కార్యస్య అసత్త్వాత్ కార్యాత్ అన్యత్ర కారకవ్యాపారేణ భవితవ్యమ్; తత్ర అన్యత్వావిశేషాత్ తన్తుగతకారకవ్యాపారేణ ఘటోత్పత్తిరపి ప్రసజ్యతే॥ నైవమ్; యత్కార్యోత్పాదనశక్తం యత్ కారణం, తద్గతకారకవ్యాపారేణ తత్కార్యోత్పత్తిసిద్ధేః॥

తెలియచేయుచున్నదనికాక దీపము అచ్చటనున్న అన్ని పదార్థములను తెలుపుచున్నది. ఘటార్థం– ఘటమును చూచుటకు వచ్చిన దీపము కరకాదులను అభివ్యక్తము చేయలేదనికాదే. ప్రకాశింపచేయలేదనుటకు లేదు. అచ్చటనున్న పదార్థములనన్నింటిని ఏవిధముగా ప్రకాశింపచేయుచున్నదో, అదేవిధముగా ఘటముకొరకు చేయు కారకవ్యాపారము కరక, శరావాది కార్యములన్నింటికిని అభివ్యంజకముగా కావలసివచ్చును. అందుచే, ఘటార్థము చేయబడు కారకవ్యాపారము కరకాదికార్యములనుకూడ చేయునదిగనే చెప్పవలసివచ్చును. కనుక అసతః కార్యోత్పత్తి హేతుత్వేన చ – లేనికార్యముయొక్క ఉత్పత్తికి కారణమై యుండుటచేతనే కారకవ్యాపారమునకు ప్రయోజనత్వము అని చెప్పవలెను. కనుక, సత్కార్యవాదము సిద్ధించదు.

దీనిపై ఒక ఆక్షేపము వచ్చుచున్నది. అయ్యా! మృత్పిండమందు ఘటము లేదు అన్నచో అసత్త్వావిశేషాత్ – పటమును తయారు చేయవలెనని భావించువాడు, తంతువులను తీసికొనును. అనగా తంతువులు పటమునకు కారణము. మృత్పిండము ఘటమునకు కారణము. కారణమందు కార్యము లేదన్నచో, ఏ కారణమును ఎత్తుకొనినచో నేమి అని భావించవలసివచ్చును. ఆవిధముగా ఎవరును చేయుట లేదు. కనుక, కారణవిశేషనియమమునకు అనుపపత్తి వచ్చుటచే కారణముయొక్క కార్యము ఉన్నదని అంగీకరించవలసియుండును దీనికి అసత్కార్యవాది(వైశేషికుడు) బదులు చెప్పుచున్నాడు – మృత్పిండమే సృష్టించును, తంతువే పటమును సృష్టించును అని కారణశక్తినియమముచేతనే సిద్ధించును.

అనగా, ఘటము మృత్పిండమందే ఉన్నది. తంతువులలో లేదు అనినియమము దేనిచేతచెప్పుచున్నారు? అన్నచో మృత్తిక ఘటముండుటకు యోగ్యమైనది – తగియున్నది. అని చెప్పుచున్నారన్నచో, మేమును ఘటమును ఉత్పత్తిచేయుటకు తగినది మృత్తికయే, తంతువు కాదు అని సమాధానము చెప్పుదుము. కనుక ఉపాదాననియమము యుక్తమేయగును. ఇట్లు ఉపాదానకారణనియమమునకు చెప్పిన అనుపపత్తికి పరిహారము చెప్పబడినది.

కారకవ్యాపారానుపపత్తిని చెప్పి, నను అని ఆరంభించి మరియొకసారి ఆక్షేపించుచున్నారు. అసత్కార్యవాదుల పక్షమందును కారకవ్యాపారము ఉపపత్తిమత్తు కానేరదు. అనగా, ఉపపత్తికి పూర్వము కార్యము లేదుగనుక కార్యాత్ అన్యత్ర(కార్యములేనిచోట) కారకవ్యాపారమును చెయ్యవలెను.అన్యత్వ అవిశేషాత్ – పటముకొరకు తంతువులో కారకవ్యాపారమును చెయ్యవలెనని, ఘటముకొరకు మృత్తికయందు కారకవ్యాపారమును చెయ్యవలెననియు లేక కార్యాత్ అన్యత్ర చెయ్యవలెనని సామాన్యముగా చెప్పుటచే తంతువులో చేయు కారకవ్యాపారముచే ఘటమునకు ఉత్పత్తియున్నట్లు ప్రసంగించునని. ఈ ఆక్షేపమునకు పరిహారమును నైవమ్ అని ఆరంభించి చెప్పుచున్నారు. ఏకారణము ఏ కార్యమును ఉద్దేశించిచేయుటకు సమర్థమైయున్నదో అనగా సృష్టించుచున్నదో, దానిలో చేయబడు కారకవ్యాపారముచే ఆ కార్యముయొక్క ఉత్పత్తి సిద్ధించుటచే దోషము చెప్పుట కుదరదు. కనుక, అసత్కార్యవాదమే ఎత్తుకొనదగినది అని వైశేషికులు చెప్పుదురు.

అత్రాహుః – కారణాత్ అనన్యత్ కార్యమ్; న హి పరమార్థతః కారణవ్యతిరిక్తం కార్యం నామ వస్త్వస్తి, అవిద్యా–నిబన్ధనత్వాత్ సకలకార్యతద్వ్యవహారయోః। అతః యథా కారణభూతాత్ మృద్ద్రవ్యాత్ ఘటాదిషు వికారేషు ఉపలభ్యమానా ద్వ్యతిరిక్తం ఘటశరావాదికార్యం వ్యవహారమాత్రాలంబనం మిథ్యా; కారణభూతం మృద్ద్రవ్యమేవ సత్యమ్; తథా నిర్విశేషసన్మాత్రాత్ కారణభూతాద్బ్రహ్మణః అన్యః అహఙ్కారాదివ్యవహారాలమ్బనః కృత్స్నః ప్రపఞ్చో మిథ్యా; కారణభూతసన్మాత్రం బ్రహ్మైవ సత్యమ్॥ తస్మాత్ కారణవ్యతిరిక్తం కార్యం నాస్తీతి కారణాత్ అనన్యత్ కార్యమ్ ॥

న చ వాచ్యం శుక్తికారజతాదీనామివ ఘటాదికార్యాణాం అసత్యత్వాప్రసిద్ధేః దృష్టాన్తానుపపత్తిరితి; యతః తత్రాపి యుక్త్యా మృద్ద్రవ్యమాత్రమేవ సత్యతయా వ్యవస్థాప్యతే; తదతిరిక్తం తు యుక్త్యా బాధ్యతే ॥ కా పునరత్ర యుక్తిః? మృద్ద్రవ్యమాత్రస్య అనువర్తమానత్వం, తదతిరిక్తస్య చ వ్యావర్తమానత్వమ్। రజ్జుసర్పాదిషు హి అనువర్తమానస్య అధిష్ఠానభూతస్య రజ్జ్వాదేః సత్యతా, వ్యావర్తమానస్య చ సర్పభూదళనాంబుధారాదేః అసత్యతా దృష్టా; తథా అనువర్తమానం అధిష్ఠానభూతం మృద్ద్రవ్యమేవ సత్యమ్;

కారణాత్ కార్యం అనన్యత్ – కారణమునుండి కార్యము వేరైనది కాదు అను సిద్ధాంతియొక్క పక్షమును ఎత్తుకొనినవారిలో ఏకదేశీయులు (శంకరమతమునకు చెందినవారు) వైశేషికులకు అత్ర ఆహుః అని ఆరంభించి సమాధానమును చెప్పుచున్నారు. అనగా, కారణముకంటెను, కార్యమనునది వేరైనది కాదు. అది అనన్యము. కారణముకంటెను పరమార్థముగా కార్యమను వస్తువు లభించదు గదా! అవిద్యానిబంధనముగా (అజ్ఞానముచేత ఏర్పడిన భ్రమయే గదా అవిద్య,) సకలకార్యములును వాటి వ్యవహారములును ఏర్పడుచున్నవి. కనుక కారణభూతమైన మృద్ద్రవ్యముకంటె అనువర్తమానముగానున్నవాటి కంటెను, ఘటశరావాది కార్యములు మిథ్య. ఘటము, శరావము, అనునవన్నియును వ్యవహారసత్యమును ఆలంబనముగా గలవి. కారణభూతముగానున్న మృద్ద్రవ్యమొక్కటే సత్యము. ఇచ్చట "వాచారంభణం వికారో నామధేయమ్ మృత్తికేత్యేవ సత్యమ్" అను శ్రుతియొక్క అర్థము ఇక చెప్పబడుచున్నది. "ఏకమేవ అద్వితీయమ్" అను శ్రుతియొక్క అర్థము చెప్పబడుచున్నది – నిర్విశేషచిన్మాత్ర కారణభూత బ్రహ్మము కంటెను వేరైన అహంకారాది వ్యవహారాలంబకమైన కృత్స్నప్రపంచముకూడ మిథ్యయే. కారణభూతమైన చిన్మాత్రబ్రహ్మమే సత్యము. కనుక కారణవ్యతిరిక్తం కార్యం అంటూ ఏమీ లేదుగనుక – కారణాత్ అనన్యత్ కార్యమ్ – అనగా బ్రహ్మవ్యతిరిక్త పరమార్థభూత కార్యాభావము – తదనన్యశబ్దముయొక్క అర్థము అనుచున్నారు.

ఈ విషయములో దృష్టాంత దార్ష్టాన్తికములకు సంబంధము లేకపోవుటను చూపి, న చ వాచ్యమ్ అని ప్రారంభించి సాధ్యవికలత అను దోషమును చెప్పుచున్నారు. శుక్తికారజతస్థలమునకూడా, రజతము అసత్యము–మిథ్య అనుచున్నాము. అదేవిధముగా, ఘటాది కార్యములకు అసత్యం – మిథ్య అను ప్రసిద్ధి లేనందున దృష్టాన్తము పొసగదు. దృష్టాన్తానుపపత్తిః అని దీనిని అనుచున్నాము. అప్పుడుకూడ యుక్తిచేత మృద్ద్రవ్యమాత్రమే సత్యమని స్థాపించుచున్నాము. అనగా, దీపజ్వాల వలె క్షణికము అన్నచో, జ్వాలాభేదము ప్రత్యక్షముగా తెలియకపోవుటచే, సాధ్యవైకల్యముఎట్లు చెప్పబడుటలేదో అట్లే అని యుక్తిచే బాధింపబడుచున్నది అందురు. ఏమి యుక్తి? మృద్ద్రవ్యమాత్రము అనువర్తమానముగా నున్నది. తదతిరిక్తములైన ఘటశరావాదులు వ్యావర్తమానములుగా నున్నవి. అనగా మృద్ద్రవ్యము ఘటశరావాదులన్నింటిలోను అనువర్తమానముగా నున్నది. ఘటమందు శరావము లేదు. శరావమందు ఘటము లేదు. కనుక, ఘటశరావాదులకును అనువర్తమానత్వము లేదు. ఘటశరావాదులలో ఒకదానికంటె వేరైన మరియొకదానిలో అనువర్తమానత్వము బాధింపబడుటచే– వ్యావర్తమానముగా నుండుటచే, అవి అసత్యములని యుక్తిచేత

॥ ఆరమ్భణాధికరణము ॥ 2-1-6 ॥

వ్యావర్తమానాస్తు ఘటశరావాదయః అసత్యభూతాః। కిఞ్చ సత ఆత్మనో వినాశాభావాత్ అసతశ్చ శశవిషాణాదేః ఉపలబ్ధ్యభావాత్ ఉపలబ్ధివినాశయోగి కార్యం సదసద్భ్యాం అనిర్వచనీయమితి గమ్యతే। అనిర్వచనీయం చ శుక్తికారజతాదివత్ మృషైవ। తస్య చ అనిర్వచనీయత్వం ప్రతీతిబాధాభ్యాం సిద్ధమ్। కిఞ్చ కార్యముత్పాదయత్ మృదాది కారణద్రవ్యం కిమవికృతమేవ కార్యముత్పాదయతి, ఉత కఞ్చన విశేషమాపన్నమ్। న తావదవికృతాం ఉత్పాదయతి; సర్వదా ఉత్పాదకత్వ ప్రసఙ్గాత్। నాపి విశేషాన్తరమాపన్నమ్; విశేషాన్తరాపత్తేరపి విశేషాన్తరాపత్తిపూర్వకత్వేన భవితవ్యమ్, తస్యా అపి తథా ఇత్యనవస్థానాత్ ॥ అవికృతమేవ దేశకాలనిమిత్తవిశేషసంబద్ధం, కార్యముత్పాదయతీతి చేత్ న। దేశాదివిశేషసంబన్ధోఽపి హి అవికృతస్య విశేషాన్తర మాపన్నస్య చ పూర్వవత్ న సంభవతి ॥

న చ వాచ్యమ్ – మృత్సువర్ణదుగ్ధాదిభ్యో ఘటరుచకదధ్యాదీనాం ఉత్పత్తిః దృశ్యతే; శుక్తికారజతాదివద్దేశకాలాది ప్రతిపన్నోపాధౌ బాధశ్చ న దృశ్యతే; అతః ప్రతీతిశరణానాం కారణాత్ కార్యోత్పత్తిః అవశ్యాశ్రయణీయా ఇతి; వికల్పాసహత్వాత్–

స్థాపించుచున్నామందురు. రజ్జుసర్పాదులలో అనువర్తమానమైయున్న అధిష్ఠానమైన (తాడును చూచి, పామని భ్రమించుటచేత భ్రమమునకు తాడు అధిష్ఠానమైయున్నది) రజ్జువు మొదలైనవి సత్యములైయున్నవనియు, వ్యావర్తమానములైన సర్పాదులు అసత్యములనియు అనుచున్నాము. అట్లే అనువర్తమానమైయున్న అధిష్ఠానభూతమైన మృద్ద్రవ్యమే సత్యము. వ్యావర్తమానములైన ఘటశరావాదులు అసత్యభూతములు. సదసద్విలక్షణత్వము మిథ్యాత్వము. పైగా, సత్తైన ఆత్మకు వినాశము లేనందున అసత్యమైన శశవిషాణమునకు– కుందేటి కొమ్మునకు ఉపలబ్ధ్యభావముచే కంటికి తెలియకపోవుటచే ఉపలబ్ధి వినాశయోగియైన(కంటికి తెలిసి, నశించునట్టి)కార్యమును సత్ అని చెప్పుట సాధ్యము కాదు. అసత్ అనియు చెప్పసాధ్యము కాదు. కనుక సదసదనిర్వచనీయమని తెలియుచున్నది. అనిర్వచనీయముగా నున్నచో, అది శుక్తికారజతమువంటి మిథ్యయే. దానికి అనిర్వచనీయత్వము ప్రతీతిబాధములచే సిద్ధము. అనగా సత్తగా నున్నచో, శశవిషాణమువలె తోచదు. ఘటాదికార్యములు కంటికి కనబడినను, బాధింపబడుటచే సదసద్విలక్షణముగానుండుటచే అనిర్వచనీయము – మిథ్య అని చెప్పబడుచున్నది.

నను – వ్యావర్తమానత్వరూపహేతువు సత్ హేతువుకాదు. బాధితత్వస్య ఉపాధిత్వాత్ అని చెప్పి ఉపాధిని పక్షమందు కిఞ్చ అని ఆరంభించి స్థాపించుచున్నారు. కార్యమును సృష్టించు మృదాది కారణద్రవ్యము వికారమును పొంది కార్యమును సృష్టించుచున్నదా? అవికృతమై కార్యమును సృష్టించుచున్నదా? అవికృతమై సృష్టించుచున్నదన్నచో సర్వధా ఉత్పాదకప్రసంగము – వికారము చెందకుండ, ఎల్లప్పుడును సృష్టించవలసివచ్చును. విశేషాన్తరమును పొంది సృష్టించునని చెప్పుటకును సాధ్యము కాదు. విశేషాన్తరాపత్తికూడ విశేషాన్తరాపత్తిపూర్వముగనే ఉండవలెను. కనుక అనవస్థాదోషము – అంతములేకుండుట అను దోషము వచ్చును. అవికృతమే – వికారములేకుండనే దేశవిశేషసంబంధమై, నిమిత్తవిశేషసంబంధమై, కార్యమును సృష్టించునని చెప్పుటకును సాధ్యము కాదు. దేశవిశేషసంబంధమూ, అవికృతికి అన్నచో, ఎల్లప్పుడును దేశకాలసంబంధము వచ్చును వికారమునకు అన్నచో అనవస్థాదోషము వచ్చును.

ఇక వెనుకచెప్పబడిన తర్కమునకు ప్రత్యక్షవిరోధమును శంకించి న చ వాచ్యమ్ అనిచెప్పుచున్నారు. మృత్తిక, సువర్ణము, క్షీరములు మొదలగు వాటినుండి, ఘటము, కుండలము, పెరుగు – వీటికి ఉత్పత్తియనునది కనబడుచున్నది. శుక్తిక, రజతములవలె దేశకాలాదులచేతకలిగిన ఉపాధిచేత బాధమైనది కనబడలేదు. కనుక ప్రతీతిశరణులు(జ్ఞానమునకు విషమైనవారు) కారణము నుండి కార్యము సృష్టింపబడుచున్నదని అవశ్యము అంగీకరించవలెనని చెప్పుట యుక్తము కాదు. వికల్పించి ప్రశ్నించినచో, నిలువదు. మీరు ద్రవ్యమాత్రము కారణమందురా? లేక ఆకారమాత్రమా? లేక

కిం హేమాదిమాత్రమేవ స్వస్తికాదేః ఆరమ్భకమ్; ఉత రుచకాది, అథ రుచకాద్యాశ్రయో హేమాదిః । న తావత్ హేమాదిమాత్రం ఆరమ్భకమ్; హేమవ్యతిరిక్తస్య కార్యస్య అభావాత్, స్వాత్మానం ప్రతి ఆత్మన ఆరమ్భకత్వ అసంభవాచ్చ ॥ హేమవ్యతిరిక్తస్య కార్యస్య అభావాత్, స్వాత్మానం ప్రతి ఆత్మన ఆరమ్భకత్వ అసంభవాచ్చ ॥ హేమాదివ్యతిరిక్తం స్వస్తికం దృశ్యత ఇతి చేత్ – న హేమవ్యతిరిక్తం తత్; హేమప్రత్యభిజ్ఞానాత్, తదతిరిక్తవస్త్వన్తరానుపలబ్ధేశ్చ ॥ బుద్ధిశబ్దాన్తరాదిభిః వస్త్వన్తరత్వం సాధితమితి చేన్న – అనిరూపితవస్త్వవలంబనానాం బుద్ధిశబ్దాన్తరాదీనాం శుక్తికారజతబుద్ధిశబ్దాదివత్ భ్రాన్తిమూలత్వేన వస్త్వన్తర సద్భావస్య అసాధకత్వాత్ ॥ నాపి రుచకాది స్వస్తికాదేః ఆరమ్భకమ్; స్వస్తికే హి రుచకమ్, పట ఇవ తన్తవో భవతాపి నోపలభ్యతే । నాపి రుచకాశ్రయభూతం హేమ, రుచకాశ్రయాకారేణ హేమ్నః స్వస్తికేఽనుపలబ్ధేః ।

అతః మృదాదికారణాతిరిక్తస్య కార్యస్య అసత్యత్వదర్శనాత్ బ్రహ్మవ్యతిరిక్తం కృత్స్నం జగత్ కార్యత్వేన మిథ్యాభూతమ్। తదిదం బ్రహ్మవ్యతిరిక్తమిథ్యాత్వసుఖప్రతిపత్తయే కాల్పనికమృదాదిసత్యత్వమాశ్రిత్య కార్యస్య అసత్యత్వం ప్రతిపాదితమ్। పరమార్థతస్తు మృత్సువర్ణాది కారణమపి ఘటరుచకాదికార్యవత్ మిథ్యాభూతమ్; బ్రహ్మకార్యత్వావిశేషాత్ ॥

ఆకారవిశిష్టద్రవ్యము కారణమందురా? కుండలమునకు సువర్ణము మాత్రము కారణమా? లేక కుండలాది ఆకారములా? లేక కుండలాదులకు ఆశ్రయమైయున్న సువర్ణమా? సువర్ణము మాత్రము ఆరంభకమని చెప్పసాధ్యముకాదు. సువర్ణముకంటె అతిరిక్తముగా కార్యమొకటి ఉన్నట్లు తెలియలేదు. తనకుతానే ఆరంభకత్వము సంభవించదు. ఆత్మాశ్రయము అను దోషము వచ్చును. అయ్యా, అచ్చట సువర్ణమేకాక కుండలము తెలియుచున్నదే అన్నచో, అది సువర్ణవ్యతిరిక్తముకాదు. సువర్ణమే హేమప్రత్యభిజ్ఞగా ఉండుట చేత దానికంటె వస్త్వంతరమును చూచుట లేదు. బుద్ధిశబ్దాంతరములచే వస్త్వన్తరమును "వస్త్వంతరత్వం సాధితం ఇతి చేత్ న". వస్త్వంతరములు అనిరూపితమైయుండునపుడు, దానిని అవలంబించియున్న బుద్ధిశబ్దాన్తరములకు శుక్తికలో రజతబుద్ధి వలె(ముత్యపుచిప్పను చూచి రజతము అని భ్రమించుటవలె) భ్రాన్తి మూలమగుటచే వస్త్వంతరసద్భావమును సాధించదు. ఆకారమాత్రము కారణము అను రెండవపక్షమును నాపి అని ఆరంభించి దూషించుచున్నారు. రుచకాదులు స్వస్తికాదులకు ఆరంభకము కాదు. రుచకము అనునది ఒక ఆభరణము. స్వస్తికము అనునదియు ఒక ఆభరణము.

కార్యమందు సమవాయికరణము అనువర్తించుటచే –అనగా, పటమునకు సమవాయికరణము తంతువు. అది పటమందు అనువర్తించుటచే తదుపలబ్ధిని ఇతరులు– వైశేషికులు అంగీకరించియున్నారు. అదే విధముగ పటమందు తంతువులవలె స్వస్తికలో రుచకము లేదుకదా! మీచేతనుకూడ చూడబడలేదుగదా! మూడవదిగా చెప్పబడిన ఆకారవిశిష్టమైన ద్రవ్యము కారణమనునదియు సంభవించదు. రుచకమునకు ఆశ్రితమైన హేమము (రుచకమనునది ఒక ఆభరణము అది బంగారముచే చేయబడియుండుటచేత రుచకమునకు ఆశ్రయము హేమము అనబడుచున్నది.) రుచకాశ్రయ ఆకారముతో కూడిన విశిష్టమైన స్వర్ణము స్వస్తికలో తెలియలేదు. అనగా, ఆకారవిశిష్టద్రవ్యము కారణము అన్నచో, రుచకము అను ఆభరణముయొక్క ఆకారముతోనున్న స్వర్ణము, స్వస్తికమను ఆభరణమందు కనబడలేదే తెలియలేదే. రుచకము అనబడుటకు సువర్ణమే కారణద్రవ్యము. స్వస్తికమునకును సువర్ణమే కారణద్రవ్యము. ఈ కారణమైన సువర్ణము ఒక ఆభరణమునకు మరియొక ఆభరణ ఆకారవిశిష్టమై ఎప్పుడును కారణము కాలేదు గనుక, కార్యమందు అట్లు తెలియకపోవుటచే ఆకారవిశిష్టద్రవ్యము కారణమని చెప్పసాధ్యము కాదని తాత్పర్యము.

కనుక మృత్తిక మొదలైన, కారణముకంటెను అతిరిక్తమైన కార్యమునకు, అసత్యత్వము సిద్ధించుటచే బ్రహ్మవ్యతిరిక్త

॥ ఆరమ్భణాధికరణము ॥ 2-1-6 ॥

"ఐతదాత్మ్యమిదం సర్వం తత్ సత్యమ్"(ఛాం. 6-8-7), "నేహ నానాస్తి కిఞ్చన", "మృత్యోః స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి" (కఠ.4-10-11) "యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి। యత్ర తు అస్య సర్వం ఆత్మైవాభూత్ తత్ కేన కం పశ్యేత్"(బృ.4-4-14) "ఇన్ద్రో మాయాభిః పురురూప ఈయతే"(బృ.4-5-19) ఇత్యేవమాదిభిః శ్రుతిభిశ్చ బ్రహ్మవ్యతిరిక్తస్య మిథ్యాత్వం అవగమ్యతే । న చ ఆగమావగతార్థస్య ప్రత్యక్షవిరోధః శఙ్కనీయః; యథోక్తప్రకారేణ కార్యస్య సర్వస్య మిథ్యాత్వ అవగమాత్; ప్రత్యక్షస్య సన్మాత్రవిషయత్వాచ్చ । విరోధే సత్యపి అసంభావితదోషస్య చరమభావినః; స్వరూపసద్భావాదౌ ప్రత్యక్షాద్యపేక్షత్వేఽపి ప్రమితౌ నిరాకాంక్షస్య నిరవకాశస్య శాస్త్రస్య బలీయస్త్వాత్ ॥

అతః కారణభూతాద్బ్రహ్మణోఽన్యత్ సర్వం మిథ్యా। న చ ప్రపఞ్చమిథ్యాత్వేన జీవమిథ్యాత్వమాశఙ్కనీయమ్, బ్రహ్మణ ఏవ జీవభావాత్। బ్రహ్మైవ హి సర్వశరీరేషు జీవభావమనుభవతి - "అనేన జీవేన ఆత్మనానుప్రవిశ్య(ఛాం.6-3-2), "ఏకో

మైన - బ్రహ్మముకాని కృత్స్నజగత్తు కార్యత్వేన మిథ్యాభూతమ్ - కార్యముగా నుండుటచే - మిథ్యయే. బ్రహ్మవ్యతిరిక్తమైన దంతయు మిథ్య అనునది సుఖముగా తెలుసుకొనుటకు కల్పితములైన మృదాదుల సత్యత్వముచే కారణముల నున్నట్లు కల్పించి కార్యమునకు అసత్యత్వమును చెప్పితిమి. నిజముగా చూచినచో, మృత్తిక, సువర్ణము మొదలైన కారణములున్ను ఘటరుచకాది కార్యములవలె మిథ్యాభూతమే - నిజముగాదు - అసత్యమే. ఎందులకనగా - కారణముగా చెప్పబడిన బ్రహ్మ కార్యము గనుక. కార్యత్వ అవిశేషాత్ - మిథ్యాభూతములే "ఐతదాత్మ్యం ఇదం సర్వం తత్ సత్యమ్" (ఛాం. 6-8-7) (ఈ ప్రపంచమును, బ్రహ్మమును ఒకటే) అని, బాధార్థమందు సామానాధికరణ్యము ఈ వాక్యమందు చెప్పబడినది. "నేహ నానాస్తి కిఞ్చన" (అనేకములుగా ఏదియును లేదు) "మృత్యోః స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి" (కఠ. 10-11) (అనేకములుగా చూచుచున్నవాడు సంసారమునుండి మరియొకతూరి సంసారమునే పొందును) "యత్ర హి ద్వైతమివ భవతి తత్ ఇతరే ఇతరం పశ్యతి"(రెండువస్తువులున్నట్లు తోచినచో, ఒకడు మరియొకదానిని చూచుచున్నాడు.) "యత్రతు అస్య సర్వమ్ ఆత్మైవ అభూత్, తత్ కేన కం పశ్యేత్"(బృ. 4-4-14), "ఇన్ద్రో మాయాభిః పురు రూప ఈయతే" (బృ. 4-5-11) మొదలైన శ్రుతులచే బ్రహ్మవ్యతిరిక్తములు మిథ్య అని తెలియుచున్నది. శ్రుతిచే తెలసిన అర్థమునకు ప్రత్యక్షవిరోధమును చూపి ఆక్షేపించుట యుక్తము కాదు. కనుక వెనుక చెప్పినట్లు కార్యమంతయు మిథ్య అని తెలియుచున్నది. ప్రత్యక్షము సన్మాత్రమును విషయీకరించుటచే ప్రత్యక్షవిరోధమును చెప్పవీలుగాదు. విరోధమున్నను, అసంభావితదోషమైన అపచ్ఛేదన్యాయముచే చరమభావియైన శ్రుతివాక్యమునకు స్వరూపసద్భావమందు ప్రత్యక్షాదులను అపేక్షించినను "ప్రమితేన జ్ఞానహేతుత్వే అర్థనిశ్చయకత్వే ఇత్యర్థః" అనగా శాస్త్రమునకు శబ్దస్వరూపగ్రహణవ్యుత్పత్త్యాదులలో ప్రత్యక్షాదులను అపేక్షించినను శాస్త్రజ్ఞానమనునది స్మృతిజ్ఞానమువలె స్వార్థవిషయజ్ఞానాన్తరానుభూతత్వేన స్వవిషయమును చూపుట లేదు. అయినను, అనన్యగోచరమే- ఇతరనిరపేక్షముగనే చూపుచున్నదని అర్థము. అనగా నిరాకాంక్షమైన నిరవకాశమైన శాస్త్రము బలీయసముగనుక, ప్రత్యక్షాద్యపేక్ష లేకనే తెలుపుచున్నదని తాత్పర్యము. కనుక కారణభూతమైన బ్రహ్మముకంటెను అన్యత్సర్వము మిథ్య - అసత్యము.

ప్రపంచము మిథ్య అనుటచే ప్రపంచమునందు అంతర్గతమైన జీవునికిని మిథ్యాత్వము సిద్ధించుచున్నది అని శంకించవలదు. బ్రహ్మమే జీవభావమును పొందియుండుటచేత శంకింపవలసిన అవసరము లేదు. బ్రహ్మమే అన్ని శరీరములలోను జీవభావమును పొందియున్నదని "అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య" (జీవునిగా అనుప్రవేశించి) "ఏకో దేవః సర్వభూతేషు గూఢః(శ్వే. 6-11)(ఒకదేవుడే అన్నిభూతములయందును ప్రవేశించి దాగియున్నాడు), "ఏకో

దేవః సర్వభూతేషు గూఢః"(శ్వే.6-11), "ఏకో దేవో బహుధా నివిష్టః"(యజు-ఆర-3), "ఏష సర్వేషు భూతేషు గూఢోత్మా న ప్రకాశతే"(కఠ.3-12) "నాన్యోऽతోऽస్తి ద్రష్టా" (బృ.1-7-23) ఇత్యేవమాదిభ్యః।

నను ఏకమేవ బ్రహ్మ సర్వశరీరేషు జీవభావమనుభవతి చేత్ - "పాదో మే వేదనా, శిరసి మే సుఖమ్" ఇతివత్ సర్వశరీరేషు సుఖదుఃఖప్రతిసన్ధానం స్యాత్; జీవేశ్వరబద్ధముక్తశిష్యాచార్యజ్ఞత్వాజ్ఞత్వాది వ్యవస్థా చ న స్యాత్ -

అత్ర కేచిత్ అద్వితీయత్వం బ్రహ్మణః అభ్యుపయన్త ఏవైనం సమాదధతే- ఏకస్యైవ బ్రహ్మణః ప్రతిబిమ్బభూతానాం జీవానాం సుఖిత్వదుఃఖిత్వాదయః, ఏకస్యైవ ముఖస్య ప్రతిబిమ్బానాం మణికృపాణదర్పణాదిషు ఉపలభ్యమానానాం అల్పత్వమహత్త్వమలినత్వ విమలత్వాదివత్ తత్తదుపాధివశాత్ వ్యవస్థాస్య(ప్య)న్తే ॥ నను "అనేన జీవేన ఆత్మనా ऽనుప్రవిశ్య" (ఛాం.6-3-2)ఇత్యాదిశ్రుతేః న జీవా బ్రహ్మణో భిద్యన్త ఇత్యుక్తమ్ ॥ సత్యమ్, పరమార్థతః। కాల్పనికం తు భేదమాశ్రిత్య ఇయం వ్యవస్థోచ్యతే॥ కస్య పునః కల్పనా? న తావద్బ్రహ్మణః తస్య పరిశుద్ధజానాత్మనః కల్పనాశూన్యత్వాత్। నాపి జీవానామ్; ఇతరేత-

---

దేవః బహుధా నివిష్టః"(యజు-ఆర-3) (ఒకదేవుడే అనేకములైన శరీరములలో అనేకవిధములుగా నున్నాడు), "ఏష సర్వేషు భూతేషు గూఢోऽత్మా న ప్రకాశతే"(కఠ. 3-12)(ఇతడు అన్నిభూతములలోనున్నాడు. అతడున్నట్లు ఎవరికిని తెలియదు), "నాన్యో అతోస్తి ద్రష్టా(బృ. 5-7-237)(ఇతడికంటెను వేరైనవాడెవడును చూచువాడు లేడు) అని అనేక శ్రుతులు బ్రహ్మమే సర్వభూతములలోను ఉన్నట్లు చెప్పుటచే, బ్రహ్మమే జీవభావమును పొందియుండుటచేత దానికి మిథ్యాత్వమును ఆశంకించవీలులేదు అని అర్థము. బ్రహ్మమే అన్ని శరీరములలోను జీవభావమును అనుభవించుచున్నది అన్నచో, పాదే మే వేదనా,(నా కాలునొప్పిపెట్టుచున్నది) శిరసి మేసుఖం(నా తలకు సుఖముగా నున్నది) అన్నట్లుగా అన్ని శరీరములలోను సుఖదుఃఖప్రతిసంధానము రావలసివచ్చును. జీవ, ఈశ్వర, బద్ధ ముక్త, శిష్య ఆచార్య, జ్ఞ అజ్ఞ (జ్ఞానమున్నవాడు, జ్ఞానము లేనివాడు)అను వ్యవస్థయే లేకపోవును.

వెనుక చెప్పిన వ్యవస్థ సిద్ధించుటకు జీవాజ్ఞానవాదపక్షమును ఇక పైన అత్ర కేచిత్ అని ఆరంభించి చెప్పుచున్నారు. ఈ విషయమందు కొందరు బ్రహ్మమునకు అద్వితీయత్వమును ఒప్పుకొని సమాధానమును చెప్పుచున్నారు - మనము మనయొక్క ముఖమును అద్దములో చూచుచున్నాము. మన ముఖప్రతిబింబము అద్దములో తెలియుచున్నది. అద్దము చిన్నదిగా నున్నచో, ముఖము చిన్నదిగా తెలియుచున్నది. అద్దము మురికిగా లేకున్నచో మన ముఖము ఉన్న దున్నట్టు శుద్ధమైనదిగా తెలియును. పెద్దదిగా ఉన్నచో పెద్దదిగా తెలియును. మురికిపట్టిన అద్దముగానున్నచో మన ముఖమందును మురికియున్నట్లు తెలియును. ఇట్లు ఉపాధిభేదముచే ప్రతిబింబమందును భేదమున్నట్లు తెలియుచున్నది. ఇది నిజముకాదే! అదేవిధముగా, బ్రహ్మముయొక్క ప్రతిబింబభూతములైన జీవుల సుఖిత్వ దుఃఖిత్వాదులు ఉపాధివశముచేత కలిగినవే ననుచున్నారు.

నను "అనేన జీవేన ఆత్మనా..." మొదలైన శ్రుతులచే జీవులు బ్రహ్మముకంటెను వేరుకాదని మాచే చెప్పబడినదని ఆక్షేపించగా, సమాధానము చెప్పుచున్నారు. "సత్యమ్, పరమార్థతః న భిద్యన్తే"- నిజముగా వేరుకాదు అనునది సత్యమే. మేము ఔపాధికభేదమును ఆశ్రయించి ఈవిధముగా చెప్పుచున్నాము. అనగా, కాల్పనికమైన భేదమును ఆశ్రయించి ఈవిధముగా వ్యవస్థను చెప్పుచున్నాము. "కస్య పునః కల్పనా కింనిష్ఠేత్యర్థః" - కల్పన దేనిని ఆశ్రయించి యున్నది? బ్రహ్మమును ఆశ్రయించియున్నదని చెప్పుట కుదరదు. పరిశుద్ధాత్మగా నున్నచో కల్పన దానియందు చెప్పుట కుదరదు. జీవులలో నున్నట్లు చెప్పుట కుదరదు. ఇతరేతరాశ్రయత్వాత్ - ఒకదానికొకటి చేరియున్నది అను

రాశ్రయత్వ ప్రసఙ్గాత్ – కల్పనాధీనో హి జీవభావః, జీవాశ్రయా చ కల్పనా – ఇతి ॥ నైతదేవమ్; అవిద్యాజీవభావయోః బీజాంకుర న్యాయేన అనాదిత్వాత్ । కిఞ్చ – ప్రాసాదనిగరణాదివత్ అనుపపన్నత్వైకవేషాయం అవస్తుభూతాయం, అవిద్యాయాం నేతరేతరాశ్రయత్వాదయో వస్తుదోషా అనవక్లుప్తిమావహన్తి । వస్తుతో బ్రహ్మవ్యతిరిక్తానాం జీవానాం స్వతో విశుద్ధత్వేఽపి కృపాణాదిగతముఖప్రతిబింబశ్యామతాదివత్ ఔపాధికాశుద్ధిసంభవాత్ అవిద్యాశ్రయత్వోపపత్తేః కాల్పనికత్వోపపత్తిః । ప్రతిబింబగతశ్యామతాదివత్ జీవగత అశుద్ధిరపి భ్రాన్తిరేవ; అన్యథా అనిర్మోక్షప్రసఙ్గాత్ । జీవానాం భ్రమస్య ప్రవాహానాదిత్వాత్

దోషము వచ్చును. అనగా కల్పనాధీనముగానే జీవభావము కలుగుచున్నదని చెప్పవలసివచ్చును. జీవుని ఆశ్రయించియే కల్పన అని ఇతరేతరాశ్రయదోషము వచ్చును. ఇతరేతరాశ్రయదోషమునకు పరిహారమును నైతదేవం అని ఆరంభించి చెప్పుచున్నారు. అనగా, అవిద్య జీవభావము – ఈరెండును బీజాంకురన్యాయముచేత మామిడి టెంకచే– మామిడి బీజముచే మొక్క పుట్టును. చెట్టునందుమాత్రమే మామిడిపండు వచ్చుచున్నది. ఇందు ఏది మొదట పుట్టుచున్నది అను ప్రశ్నమునకు అనాదికాలముగా ఉన్నది అని సమాధానము చెప్పబడుచున్నది. అనాదిత్వము అంగీకరించుచున్నాము. ఇందుచే ఇతరేతరాశ్రయత్వము అను దోషము లేదు. ఇతరేతరాశ్రయత్వదోషపరిహారమును మరియొకవిధముగా చెప్పుచున్నారు "కించ" అని. ప్రాసాదనిగరణాదులవలె అనుపన్నమైన – అవస్తుభూతమైన – అనగా లేనిదైన అపరమార్థభూతమైన అవిద్యయందు ఇతరేతరాశ్రయదోషమనునది – వస్తుదోషమనునది అవక్లుప్తి– అసిద్ధి. లేదు అనుదానిని తెలుపుచున్నది. బ్రహ్మమనునది స్వతః శుద్ధముగా నుండుటచే అవిద్యాశ్రయత్వమనునది బ్రహ్మమునకు ఏవిధముగనుకూడ సంభవించదో, అదేవిధముగా బ్రహ్మవ్యతిరిక్తమైన జీవుడును స్వతః శుద్ధమైనవాడే గనుక ఆ జీవునికి అవిద్యాశ్రయత్వము సంభవించదు గనుక దాని కార్యమైన జన్మజరామరణాది భ్రమమున్ను సంభవించదు అను విషయమందు చెప్పుచున్నారు. వస్తుతః– యథార్థముగా బ్రహ్మవ్యతిరిక్తులైన జీవులకు స్వతః విశుద్ధత్వమే ఉన్నను, అద్దము, కత్తి మొదలైనవాటిలో కలుగు ప్రతిబింబములలో తెలియు నలుపుదనము (మురికి) మొదలైనవాటివలె ఉపాధిప్రయుక్తమైన అశుద్ధి సంభవించును గనుక అవిద్యాశ్రయత్వము ఉపపత్తిమత్తగును గనుక కాల్పనికత్వము, ఉపపత్తిమత్తగుచున్నది. అనగా ఉపాధిచే కలుగు అశుద్ధియనునది యథార్థముగా ముఖవ్యతిరిక్తముగా నున్నను, ముఖప్రతిబింబమందు ఎట్లున్నదో అట్లే నిజముగ బ్రహ్మవ్యతిరిక్తత్వేన – బ్రహ్మముకంటె వేరుకాదుగనుక స్వతః శుద్ధముగానున్నను, ఔపాధికమైన(ఉపాధిసంబంధముచేత వచ్చిన) అశుద్ధి సంభవించుటచేత అవిద్యాశ్రయత్వేన కాల్పనికత్వము. అనగా జన్మజరామరణాదులకు కాల్పనికత్వముచే సిద్ధి అని తాత్పర్యము. "అశుద్ధిర్నామ స్వతశ్శుద్ధత్వ ప్రతియోగ్యాకారః– అనగా అశుద్ధి అనునది స్వతః శుద్ధముగానుండు స్వభావమునకు వ్యతిరేకముగానుండుట. అవిద్యా–సంభవమునకు యోగ్యము కాదు అని అర్థము. ఔపాధికాశుద్ధికి జ్ఞాననివర్త్యత్వము వచ్చునే యన్నచో ప్రతిబింబమందున్న శ్యామత్వము మొదలైనవి జీవునియందున్న అశుద్ధియు భ్రాన్తియే –అనగా భ్రమచేత తోచినవేయగును.

ఇట్లు ఒప్పుకొనకపోయినచో, అనిర్వేదప్రసంగము వచ్చును. ఎల్లప్పుడును మోక్షము లభించకనే పోవును. అనగా, భ్రమను ఒప్పుకొనిననే జ్ఞాననివర్త్యత్వము సంభవించునని తాత్పర్యము. అశుద్ధివిషయభ్రమచే, ముందుముందు అవిద్యాశ్రయత్వము, అవిద్యాశ్రయత్వముచేత ముందుముందు అశుద్ధివిషయకమైన భ్రమము అని అన్యోన్యాశ్రయత్వ దోషము వచ్చునన్నచో, జీవులకు భ్రమమనునది ప్రవాహానాదిగనుక దానికి కారణమును వెదుకవలసిన ఆవశ్యకత లేదు. ఇందుచే జీవాజ్ఞానపక్షమనునది నశించునని తెలుపుటకు చివరగా ఇతి అని చెప్పి నిగమించినారు.

న తద్ధేతురన్వేషణీయః – ఇతి ॥

తదేతత్ అవిదిత అద్వైతయాథాత్మ్యానాం భేదవాదశ్రద్ధాళుజనసబహుమానావలోకనలిప్సావిజృమ్భితమ్। తథాహి – జీవస్య అకల్పిత స్వాభావికరూపేణ అవిద్యాశ్రయత్వే బ్రహ్మణ ఏవ అవిద్యాశ్రయత్వముక్తం స్యాత్ । తదతిరిక్తేన తస్మిన్ కల్పితేన ఆకారేణ అవిద్యాశ్రయత్వే జడస్య అవిద్యాశ్రయత్వముక్తం స్యాత్। న ఖలు అద్వైతవాదినః తదుభయవ్యతిరిక్త ఆకారం అభ్యుపగచ్ఛన్తి॥ కల్పితాకారవిశిష్టేన స్వరూపేణైవ అవిద్యాశ్రయత్వమితి చేత్, తన్న, స్వరూపస్య అఖణ్డైకరసస్య అవిద్యామన్తరేణ విశిష్టరూపత్వ అసిద్ధేః. అవిద్యాశ్రయాకార ఏవ హి నిరూప్యతే।

కిఞ్చ బన్ధమోక్షాదివ్యవస్థాసిద్ధ్యర్థం హి జీవాజ్ఞానవాదాశ్రయణమ్, సా తు వ్యవస్థా జీవాజ్ఞానపక్షేఽపి న సిద్ధ్యతి.। అవిద్యావినాశ ఏవ హి మోక్షః। తత్ర ఏకస్మిన్ ముక్తే అవిద్యావినాశాదితరేఽపి విముచ్యేరన్ ॥ అన్యస్య అముక్తత్వాత్ అవిద్యా

తదేతత్ అని ఆరంభించి జీవాజ్ఞానవాది పక్షమును దూషించుచున్నారు. వీరు అద్వైతయాథాత్మ్యతను తెలియనివారు. భేదవాదశ్రద్ధాళువుల సబహుమానకటాక్షము – అనగా కొనచూపు తనపై పడవచ్చునను ఆశచే ఇట్లు చెప్పుచున్నారు. వీరు అద్వైతమును బాగుగా నెరుంగనివారు. అనిపుణులు. భేదవాదమందును అసమర్థులు. ఉభయతో–భ్రష్టులచే – అనగా రెంటికిని చెడినవారిచే జీవాజ్ఞానవాదము చెప్పబడినది. ఇక వారు చెప్పినది సరికాదని తథా హి అని ఆరంభించి వివరించి చెప్పుచున్నారు. మీరు అకల్పితస్వాభావికరూపేణ అవిద్యాశ్రయత్వమును చెప్పుచున్నారా? లేక కల్పితాకారముచేతనా? లేక కల్పితాకారవిశిష్టరూపముచేతనా? అని మూడువిధములుగా వికల్పించి ప్రశ్నించు చున్నారు. వీటిలో అకల్పిత స్వాభావికరూపేణ అవిద్యాశ్రయత్వమను మొదటి పక్షమును ఒప్పుకొనలేదు. ఎందుకనగా – జీవునికి అకల్పితస్వాభావికరూపేణ అవిద్యాశ్రయత్వమును ఒప్పుకొనినచో బ్రహ్మమునకే అవిద్యాశ్రయత్వము నంగీకరించినట్లగును. ఇక రెండవ పక్షముకూడ ఒప్పుకొనుటకు లేదు. అనగా కల్పితాకారముచేత అవిద్యాశ్రయత్వమన్నచో, బ్రహ్మమునకంటే వేరైనదిగా బ్రహ్మమునందు కల్పించబడిన ఆకారముతో అవిద్యాశ్రయత్వమన్నచో జడమునకు అవిద్యాశ్రయత్వము చెప్పినట్లగును. ఇక – జడమునకు అవిద్యాశ్రయత్వము ఎట్లు పొసగును? జీవుడే అవిద్యకు ఆశ్రయముగా ఉన్నాడన్నచో అద్వైతులు తదుభయవ్యతిరిక్త చిద్రూపమైన బ్రహ్మమును, జడమైయున్న కల్పితమును తప్ప వేరు ఆకారమును ఒప్పుకొనుట అనునది లేదుగనుక కల్పితాకారేణ అవిద్యాశ్రయత్వము చెప్పినచో జడమునకు అవిద్యాశ్రయత్వమును చెప్పవలసివచ్చును. అందుచే అదియును కుదరదు. ఇక మూడవపక్షమైన కల్పితాకారవిశిష్ట–స్వరూపేణ అవిద్యాశ్రయత్వము అని చెప్పుటయు కుదరదు. అఖండైకరసమైన స్వరూపము అవిద్యను తప్పించి వేరొకదానితో చేరి యుండదు అవిద్యాశ్రయమైన ఆకారమే నిరూపించబడుచున్నది. అవిద్యాశ్రయత్వము సిద్ధించినచో విశిష్టత్వము, విశిష్టాకారమే అవిద్యాశ్రయము అని ఆత్మాశ్రయదోషము వచ్చును.

కిఞ్చ – అంతేకాక, బంధమోక్షాదివ్యవస్థ సిద్ధించుటకు గదా జీవాజ్ఞానవాదమును చెప్పుచున్నారు! జీవులకు అజ్ఞానమును చెప్పినను, బంధమోక్షములు సిద్ధించవు. ఎందుకనగా – అవిద్య ఒకటియా అనేకమా? ఒకటి అన్నచో అవిద్యావినాశమే మోక్షము. జీవులలో ఒకడు ముక్తుడైనచో అవిద్యయనునది పోయి, ఇతరులుకూడ అవిద్యనుండి విముక్తులైనట్లే గదా! కాని ఇతరులు విడివడలేదుగనుక అముక్తత్వాత్ అవిద్య యున్నదన్నచో, అవిద్య నాశమును పొందలేదు. ప్రతి జీవునిలోను అవిద్య వేరువేరుగా ఉన్నదని అవిద్యాబహుత్వమును కల్పించుచున్నాము అన్నచో అప్పుడు ఎవనికి అవిద్యయనునది నశించినదో వాడు మోక్షమును పొందుచున్నాడు. ఎవనికి అవిద్య నశించలేదో వాడు బద్ధునిగానుండును. బంధో భవిష్యతీత్యర్థః. అట్లన్నచో, తన్న – జీవభేదమును చెప్పుచున్నావు. ఆ జీవభేదము

తిష్ఠతీతి చేత్ – తర్హి, ఏకస్యాప్యముక్తిః స్యాత్, అవిద్యాయాః అవినష్టత్వాత్॥ ప్రతిజీవం అవిద్యాభేదః కల్ప్యతే । తత్ర యస్య అవిద్యా వినష్టా, స మోక్ష్యతే, యస్య తు అవినష్టా, సః భన్త్స్యత ఇతి చేత్ – తన్న, ప్రతిజీవమితి జీవభేదమాశ్రిత్య బ్రూషే, స జీవభేదః కిం స్వాభావికః, ఉత అవిద్యాకల్పితః? న తావత్ స్వాభావికః అనభ్యుపగమాత్ । భేదసిద్ధ్యర్థస్య చ అవిద్యాకల్పనస్య వ్యర్థత్వాత్ ॥ అథ అవిద్యాకల్పితః, తత్రేయం జీవభేదకల్పికా అవిద్యా కిం బ్రహ్మణః ఉత జీవానామ్? బ్రహ్మణ ఇతి చేత్ – ఆగతోఽసి మదీయం మార్గమ్ ॥ అథ జీవానాం, కిమస్యాః జీవభేదక్లుప్తిసిద్ధర్థతాం విస్మరసి ॥ అథ ప్రతిజీవం బద్ధముక్తవ్యవస్థా-సిద్ధ్యర్థం యా అవిద్యాః కల్ప్యన్తే, తాభిరేవ జీవభేదోఽపీతి మనుషే – జీవభేదసిద్ధౌ తాః సిద్ధ్యన్తి, తాసు సిద్ధాసు జీవభేదసిద్ధిరితి ఇతరేతరాశ్రయత్వమ్ । న చ అత్ర బీజాఙ్కురన్యాయస్సిద్ధ్యతి; బీజాఙ్కురేషు హి అన్యదన్యద్ బీజం అన్యస్యాన్యస్యాఙ్కురస్య ఉత్పాదకమ్; ఇహ తు యాభిః అవిద్యాభిః యేజీవాః కల్ప్యన్తే, తానేవాశ్రిత్య తాసాం సిద్ధిరితి ఆశంకనీయతా. అథ బీజాఙ్కుర న్యాయేన పూర్వపూర్వజీవాశ్రయాభిః అవిద్యాభిః ఉత్తరోత్తరజీవకల్పనాం మన్యసే, తథా సతి జీవానాం భఙ్గురత్వం

స్వాభావికమైనదా? లేక అవిద్యాకల్పితమా? స్వాభావికము అని చెప్పుట కుదరదుగదా! ఆవిధముగా ఒప్పుకొనలేదుగదా! ఎందులకనగా అద్వైతహాని వచ్చును. అనగా జీవభేదమును స్వాభావికముగా అంగీకరించినచో బ్రహ్మము ఒకటే సత్యము అను అద్వైతసిద్ధాంతమునకు హాని అని తాత్పర్యము. భేదసిద్ధ్యర్థం అవిద్యాకల్పనము వ్యర్థమగును. అవిద్యాకల్పిత జీవభేదము అను రెండవ పక్షముకూడ పొసగనిదే. అనగా జీవభేదమును కల్పించు అవిద్య బ్రహ్మమునకా? లేక జీవునికా? బ్రహ్మమునకు అన్నచో మాదారికి వచ్చితివి. నేను బ్రహ్మమునకే అవిద్యను చెప్పుచున్నాను. జీవులకో అన్నచో, ఇదియే జీవభేదక్లుప్తిసిద్ధ్యర్థం చెప్పబడుతున్నదని మరచితివా? అనగా, జీవభేదకల్పకమైన అవిద్య – జీవకల్పనకు పూర్వమే జీవులను ఆశ్రయించియుండుటకు సమర్థము కానేరదు. జీవులే అప్పుడు లేరుకదా! కల్పింపబడినతరువాతనే జీవులు సిద్ధించుచున్నారుగదా! అని తాత్పర్యము. ఏ అవిద్య జీవభేదమును కల్పించుచున్నదో ఆ అవిద్యయే జీవుని పొంది అనగా ఆశ్రయించి బద్ధముక్తవ్యవస్థలకు కారణమగుచున్నదని చెప్పువారి పక్షమును అనువదించి "అథ ప్రతిజీవం" అని ఆరంభించి దూషించుచున్నారు. ప్రతిజీవం– బద్ధముక్తవ్యవస్థ సిద్ధించుచున్నది అని భావించుచుంటివా? జీవభేదము సిద్ధించినచో అవిద్యలు సిద్ధించును. అవిద్యలు సిద్ధించినచో జీవభేదసిద్ధి అని ఇతరేతరాశ్రయత్వమను దోషము వచ్చుచున్నది. బీజాంకురన్యాయముచే అన్యోన్యాశ్రయదోషము లేదు అని చెప్పుట కుదరదు. బీజాంకురస్థలమందు విత్తనము మొలచుచోట అంకురమును – మొక్కను మొలిపించిన విత్తనము వేరు, ఆ విత్తనమే అంకురమును పుట్టించుట లేదు. అంకురముచే సృష్టింపబడిన విత్తనమే, అదే అంకురమును సృష్టించుట లేదు. అనగా

– బీజాఙ్కురేషు ఉత్పాదకజీవస్య ఉత్పాద్య అఙ్కురాపేక్షా నాస్తి । ఉత్పాదకాఙ్కురమన్యత్ । ఉత్పాద్యంచ అన్యత్ ।

ఇచ్చట ఏ అవిద్యచే ఏ జీవులు కల్పింపబడుచున్నారో, ఆ జీవులనే ఆశ్రయించి అవిద్యలు సిద్ధించుచున్నవని అశకనీయతా – సాధయితుమశక్యతా – సాధించుటకు కుదరకపోవుట.

ఉత్పాద్య–ఉత్పాదక అంకురవ్యక్తిభేదమువలె కల్పక అవిద్యాశ్రయ– కల్ప్యజీవవ్యక్తిభేదముకొరకు ప్రవాహానాదిత్వమును చెప్పుచున్నాము అన్నచో, అదియును కుదరదు. అథ– బీజాంకురన్యాయముచేత పూర్వపూర్వమున్న జీవులను ఆశ్రయించియున్న అవిద్యచేతనే ఉత్తరోత్తరజీవభావకల్పనమును చేయునని భావించినచో, అప్పుడు జీవానాం భంగురత్వం – జీవులకు నాశము – అకృత–అభ్యాగమ–కృతవిప్రణాశాది ప్రసంగములును. అనగా, అకృత అభ్యాగమము – తాను చేయని కర్మఫలానుభవము వచ్చును. కృతవిప్రణాశము– తాను చేసిన కర్మయొక్క ఫలానుభవమునకు

అకృతాభ్యాగమకృతవిప్రణాశాదిప్రసఙ్గశ్చ। అత ఏవ బ్రహ్మణః పూర్వపూర్వజీవభావాశ్రయాభిః అవిద్యాభిః ఉత్తరోత్తరజీవభావకల్పనమిత్యపి నిరస్తమ్। అవిద్యాప్రవాహేऽభ్యుపగమ్యమానే తత్కల్పితజీవస్యాపి, తద్వత్ ప్రవాహానాదితా స్యాత్; న ధ్రువరూపతా। ఆమోక్షాచ్చ జీవ(భావ)స్య ధ్రువత్వమిష్టం న సిధ్యేత్॥

యచ్చోక్తమ్ – అవిద్యాయా అవస్తురూపత్వేన అనుపపన్నతైకవేషాయాః న ఇతరేతరాశ్రయత్వాదయో వస్తుదోషా అనవక్లృప్తిమావహన్తీతి --తథా సతి ముక్తాన్ పరఞ్చ బ్రహ్మ ఆశ్రయేత్ అవిద్యా। శుద్ధవిద్యాస్వరూపత్వాత్ అశుద్ధిరూపా న తత్ర ప్రసజతీతి చేత్– కిముపపత్త్యనువర్తినీ అవిద్యా ? ఏవం తర్హి ఉక్తాభిః ఉపపత్తిభిః జీవానపి నాశ్రయేత్। కిఞ్చ జీవాశ్రయాయా అవిద్యాయాః తత్త్వజ్ఞానోదయాత్ నాశే సతి జీవో నశ్యేద్వా, న వా। యది నశ్యేత్, స్వరూపోచ్ఛిత్తిలక్షణో మోక్షః స్యాత్; నో చేత్ అవిద్యానాశేऽప్యనిర్మోక్షః; బ్రహ్మస్వరూపవ్యతిరిక్తజీవత్వావస్థానాత్। యచ్చోక్తమ్– మణికృపాణదర్పణాదిషు ఉపలభ్యమాన

కారణములేకనే భంగము– అనగా నాశము కలుగును. కనుకనే ప్రవాహానాదిత్వమందును దోషము సంభవించుటచే బ్రహ్మమునకు పూర్వపూర్వజీవులనాశ్రయించియున్న అవిద్యలచే ఉత్తరోత్తరజీవభావకల్పనము అనునదియు నిరసింపబడినది. అవిద్యాప్రవాహమును ఒప్పుకొన్నచో తత్తత్ కల్పితజీవభావమునకును వాటివలె ప్రవాహానాదిత్వము చెప్పవలసివచ్చును. న ధ్రువరూపతా – జీవునికి నిత్యత్వము సిద్ధించదు. ఆమోక్షంచ– మోక్షమును పొందువరకు జీవునికి –అనగా జీవభావవిశిష్టునికి – మీకు ఇష్టమైన ధ్రువత్వము సిద్ధించదు.

అవిద్యయనునది నిరూపింపసాధ్యము కానిది అని చెప్పినపరిహారమును యచ్చోక్తమ్ అని ప్రారంభించి దూషించుచున్నారు. అవిద్యఅనునది అవస్తురూపత్వేన అనుపపన్నతైకవేషయా (లేకుండనే ఉండుటకు)ఇతరేతాశ్రయత్వాది వస్తుదోషములు అనవక్లృప్తిని అనగా అసిద్ధిని కల్పించదు అని మీచే చెప్పబడినది. అట్లైనచో, ముక్తులను, బ్రహ్మమును అవిద్యయనునది ఆశ్రయించును. బ్రహ్మము శుద్ధవిద్యాస్వరూపత్వాత్ – శుద్ధజ్ఞప్తిరూపత్వాత్ – శుద్ధమైన జ్ఞానస్వరూపము గనుక అశుద్ధిరూపమైన అశుద్ధి బ్రహ్మమునకు సంబంధించదుగనుక అప్పుడు ఉపపత్తిని అనుసరించి అవిద్య చెప్పబడుచున్నదా? అట్లైనచో, వెనుక చెప్పబడిన ఉపపత్తులచే, అన్యోన్యాశ్రయదోషములచే జీవులనుకూడ అవిద్యయనునది ఆశ్రయించుట నారంభించును.

కించ– జీవుని ఆశ్రయించియుండు అవిద్య తత్త్వజ్ఞానమును నశింపచేయుచున్నదనినచో జీవుడును నశించుచున్నాడా లేదా? జీవుడును నశించుచున్నాడనినచో స్వరూపోచ్ఛిత్తి లక్షణః మోక్షమ్ అని చెప్పినట్లగును. నో చేత్ – అట్లు కాదనినచో అనగా జీవుడు నాశమును పొందలేదు అన్నచో, అవిద్య పోయినను అనిర్మోక్షః – మోక్షము లభించలేదు. ఎందుచేతననగా – అవిద్యాకార్యమైన జీవుడుండుటచే – అనగా, బ్రహ్మస్వరూపవ్యతిరిక్తమైన జీవత్వస్య అవస్థానాత్ అనిర్మోక్షః ఇత్యర్థః

ఇంతవరకు దార్ష్టాన్తికవిషయముగా పరామర్శించి దూషణము చెప్పబడినది. ఇక పై యచ్చోక్తమ్ అని ఆరంభించి దృష్టాన్తమును పరామర్శించి దూషణమును చెప్పనారంభించుచున్నారు. మీరు మణి(రత్నము) కృపాణము(కత్తి), దర్పణము (అద్దము) వీటియందు తెలియు మలినత్వ, విమలత్వాదులవలె శుద్ధ్యశుద్ధ్యాదుల వ్యవస్థ ఉపపత్తిమత్తగుచున్నది అని చెప్పినదానిని విమర్శించవలసియున్నది. అల్పత్వ, మలినత్వాది దోషములు ఎప్పుడు నాశమును పొందును? కృపాణాది ఉపాధులు పోయినచో (కత్తి మొదలైన కారణములు తొలగినచో) అని చెప్పినచో, అప్పుడు. అల్పతాదులకు

ముఖమలినత్వవిమలత్వాదివత్ శుద్ధ్యశుద్ధ్యాదివ్యవస్థోపపత్తిరితి - తత్రేదం విమర్శనీయమ్- అల్పత్వమలినత్వాదయః ఔపాధికాదోషాః కదా నశ్యేయుః ఇతి। కృపాణాద్యుపాధ్యపగమ ఇతి చేత్, - కిం తదా అల్పత్వాద్యాశ్రయః ప్రతిబింబం తిష్ఠతి వా, న వా। తిష్ఠతి చేత్,- తత్స్థానీయస్య జీవస్యాపి స్థితత్వాత్ అనిర్మోక్షప్రసంగః। నశ్యతి చేత్, తద్వదేవ జీవనాశాత్ స్వరూపోచ్ఛిత్తి- లక్షణో మోక్షః స్యాత్।

కిఞ్చ- యస్య హి అపురుషార్థరూపదోషప్రతిభాసః, తస్య తదుచ్ఛేదః పురుషార్థః । తత్ర కిం ఔపాధికదోషప్రతిభాసో బిమ్బస్థానీయస్య బ్రహ్మణః, ఉత ప్రతిబిమ్బస్థానీయస్య జీవస్య ఉత అన్యస్య కస్యచిత్? । ఆద్యయోః కల్పయోః దృష్టాన్తోऽయం న సంగచ్ఛతే, ముఖస్య ముఖప్రతిబింబస్య చ అల్పత్వాదిదోషప్రతిభాసశూన్యత్వాత్, న హి ముఖం తత్ప్రతిబిమ్బం వా చేతయతే। బ్రహ్మణో దోషప్రతిభాసే బ్రహ్మావిద్యా ప్రసజ్జశ్చ । తృతీయోऽపి కల్పో న కల్పతే; జీవబ్రహ్మవ్యతిరిక్తస్య ద్రష్టురభావాత్ ।

కిఞ్చ అవిద్యాకల్ప్యస్య జీవస్య కల్పకః క ఇతి నిరూపణీయమ్ । న తావదవిద్యా; అచేతనత్వాత్ । నాపి జీవః;

ఆశ్రయమైన ప్రతిబింబమనునది ఉన్నదా? లేదా? ఉన్నదన్నచో, దాని స్థానమందున్న జీవుడును ఉన్నట్లే అగును. కనుక, అనిర్మోక్షస్రంగము వచ్చును. నాశమును పొందుచున్నది అన్నచో, అట్లే దానివలెనే జీవుడును నశించిపోవును గనుక స్వరూపోచ్ఛిత్తిలక్షణమోక్షః స్యాత్ - అనగా, మోక్షమనునది జీవస్వరూపనాశమేనని చెప్పినట్లైనది.

కాని, అపురుషార్థప్రతిభాసమనునది నిరసింపతగినది గనుక తగినది దానిని నిరసించుటకు వేదాంతారంభము చేయబడుచున్నది. బింబప్రతిబింబ స్థానీయములైన జీవబ్రహ్మలకు దోషప్రతిభాసము సంభవించదు గనుక, దానిని నిరసించుటకు, వేదాంతమునారంభింపవలసిన యవసరము లేదను దూషణమును చూపుటకొరకు యస్య హి అని ఆరంభించి చెప్పుచున్నారు ఎవనికి అపురుషార్థరూపదోషప్రతిభాసము ఉన్నదో, వానికి దాని నాశమే పురుషార్థము.

కిం తత్ర- ఔపాధికదోషముయొక్క ప్రతిభాసము బింబస్థానీయమైన బ్రహ్మమునకా? లేక ప్రతిబింబస్థానీయుడైన జీవునికా? లేక అన్యస్య కస్యచిత్? అనగా దృష్టాంతములో ముఖము, దాని ప్రతిబింబము ఇవియే కాక చేతనుడుండుటచే దీనిని దృష్టిలోనుంచుకొని ఉత అన్యస్య కస్యచిత్ అని వికల్పించిరని తాత్పర్యము. ముఖమునకును ముఖప్రతిబింబమునకును అల్పత్వాది దోషప్రతిభాసము లేనందునమొదటి రెండు కల్ప్యములలో దృష్టాంతము కుదరదు. న హి ముఖం తత్ ప్రతిబింబం వా ఛేద్యతే, రూపవత్తైన అచేతనవిశేషములకు ప్రతిబింబము ఉండుటను చూచుచున్నాము. కనుక బ్రహ్మజీవులకు బింబప్రతిబింబ భావమును అంగీకరించినచో వాటికి అచేతనత్వము వచ్చి చేరును. బ్రహ్మమునకు ప్రతిభాసము చెప్పు పక్షమున బ్రహ్మకుఅవిద్యాప్రసంగము వచ్చును అని అధికముగా వేరు దోషము చెప్పబడినది.

మూడవ కల్పముకూడ సరికాదు. బింబ ప్రతిబింబ అవ్యతిరిక్తముగా (ఇవి తప్ప ఇతర)ద్రష్ట లేడుగనుక. కించ - అవిద్యాకల్ప్యమైన జీవునికి కల్పించువారు ఎవరు? అనుదానిని నిరూపించవలెను. అవిద్యయే కల్పకమగుచున్నది అని చెప్పుట అవిద్య అచేతనమగుటచే కుదరదు. జీవుడే కల్పకమని చెప్పుటయు ఆత్మాశ్రయదోషము వచ్చును కనుక కుదరదు. అనగా జీవవిషయభ్రమాశ్రయము సిద్ధించిన చో జీవక్లుప్తి. జీవుడు సిద్ధించినచో స్వవిషయ భ్రమాశ్రయభూతమైన స్వేనైవ - తననే అపెక్షించుటచేత ఆత్మాశ్రయదోషము అని తాత్పర్యము. అంతే గాక, మరియొక అనుపపత్తిని కూడ చెప్పుచున్నాను వినుము. శుక్తికారజతమువలె అవిద్యయొక్క కల్ప్యత్వమును జీవభావమునకు వచ్చు బ్రహ్మమే కల్పకము అన్నచో, బ్రహ్మాజ్ఞానపక్షమునకే వచ్చుచుంటివి. ఇంకను ప్రశ్నించుచుంటిని. బ్రహ్మమునకు అజ్ఞానమును

ఆత్మాశ్రయదోష ప్రసఙ్గాత్, శుక్తికారజతాదివత్ అవిద్యాకల్పత్వాచ్చ జీవభావస్య; బ్రహ్మైవ కల్పకమితి చేత్ – బ్రహ్మాజ్ఞానమేవ ఆయాతమ్।

కిఞ్చ బ్రహ్మాజ్ఞాన అనభ్యుపగమే, కిం బ్రహ్మ జీవాన్ పశ్యతి వా, న వా? న పశ్యతి చేత్ – ఈక్షాపూర్వికా విచిత్రసృష్టిః నామరూపవ్యాకరణమిత్యాది బ్రహ్మణో న స్యాత్। అథ పశ్యతి, అఖణ్డైకరసం బ్రహ్మ న అవిద్యామన్తరేణ జీవాన్ పశ్యతీతి బ్రహ్మాజ్ఞానప్రసఙ్గః।

అత ఏవ మాయావిద్యావిభాగవాదోऽపి నిరస్తః। అజ్ఞానమన్తరేణ హి మాయినోऽపి బ్రహ్మణో జీవదర్శిత్వం న స్యాత్। న చ మాయావీ పరాన్ అదృష్ట్వా మోహయితుమలమ్। నాపి మాయా మాయావినో దర్శనసాధనమ్; దృష్టేషు పరేషు తన్మోహనసాధనమాత్రత్వాత్ తస్యాః। అథ బ్రహ్మణో మాయా తస్య జీవదర్శిత్వం కుర్వతీ జీవమోహనస్య హేతురితి మన్యసే, తర్హి పరిశుద్ధస్య అఖండైకరస్వప్రకాశస్య బ్రహ్మణః పరదర్శనం కుర్వతీ మాయా

అంగీకరించినచో, బ్రహ్మము జీవులను చూచుచున్నదా? లేదా? చూచుట లేదు అన్నచో, బ్రహ్మమునకు ఈక్షాపూర్వకముగా విచిత్రసృష్టి, నామరూపవ్యాకరణము ఇత్యాదులు సంభవించవు. అందుచే పశ్యతి అని చెప్పినందున అఖండైకరసబ్రహ్మము అవిద్యయనునది లేకుండ జీవులను చూచుచున్నది అనుటచే బ్రహ్మాజ్ఞానప్రసంగము వచ్చును. అనగా.అపరమార్థజీవప్రతీతి యనునది అవిద్యలేక సంభవించదు అని అర్థము. అత ఏవ–అందుచేతనే, ఈక్షాపూర్వకసృష్టి కొరకును బ్రహ్మమునకు అపరమార్థజీవదర్శనము కొరకును, అవిద్యాన్వయము అభ్యుపగమాదేవ– అవిద్యాసంబంధమును ఒప్పుకొనుటచేతనే మాయా అవిద్యావిభాగవాదమున్నూ నిరసింపబడినది. అనగా, మాయ అనునది ఇతరులకు భ్రమమును కలిగించుటకు కారణమగుచున్నది. అవిద్య అనునది తనకు భ్రమమును కలిగించుటకు కారణమగుచున్నది. అందుచే, వాటిలో భేదమును అంగీకరించవలెను అనుచున్నారు. "మాయినం తు మహేశ్వరమ్" అను శ్రుతిని ఈవిధమైన విభాగమునకు ప్రమాణముగా చెప్పుచున్నారు. ఈ పక్షమును నిరసించుటకు కారణమును ఉప పాదించుచున్నారు. అజ్ఞానము లేక మాయియైన బ్రహ్మమునకు జీవదర్శిత్వము సంభవించదు మాయావియైన బ్రహ్మము ఇతరులను చూడకనే వారిని భ్రమింపచేయుటకు సమర్థమైనది మాయయనునది మాయావికి దర్శనసాధనము కానేరదు. మాయయనునది ఇతరులకు భ్రమమును కలిగించుటకు కారణమగుచున్నది. అనగా ఇతరులు చూచినచో మోహము చెందుటకు కారణమగుచున్నదనియే గాదు. మోహయితుః – మోహనీయదర్శనమునకు కారణమగుచున్నది. అనగా ఇతరులు చూచినచో మోహముపొందుటకు కారణమగుచున్నదే మాయ. ఆ బ్రహ్మమువద్దనున్న మాయయనునది వానికి జీవదర్శనమును చేయించునదిగా భావించి జీవమోహనమునకు కారణమని భావించుచున్నారా? అపుడు పరిశుద్ధమును, స్వయంప్రకాశమును అగు బ్రహ్మమునకు ప్రదర్శనమును చేయుచున్నది మాయయన్నచో అపుడు మాయయని వేరు పేరుగల అవిద్యయే అగును.

అథ మతమ్ – విపరీతదర్శనమునకు అవిద్య కారణమగుచున్నది. మాయయో యన్నచో, మిథ్యాభూతమైన బ్రహ్మవ్యతిరిక్తములను మిథ్యాత్వముచేతనే చూపుచున్నది కాని బ్రహ్మముయొక్క విపరీతదర్శనమునకు కారణమగుటలేదు. అపుడు మాయకు మిథ్యాత్వము లేదు, కేవలము సత్యత్వముచే తెలుసుకొనుటకు కారణమగుటయే దోషము అనిగూడ కాదు. అపరమార్థప్రతిభాసహేతువే దోషము అను అభిప్రాయముచేత చెప్పుచున్నారు. బ్రహ్మమనునది స్వవ్యతిరిక్తమైన –తనకంటె వేరైన ఇతరములను మిథ్యాత్వమువలననే తెలుసుకొనినచో, అపుడు బ్రహ్మమును మోహముపొందునట్లు

మాయాపరపర్యాయా అవిద్యైవ స్యాత్। అథ మతమ్ – విపరీతదర్శనహేతుః అవిద్యా; మాయా తు మిథ్యాభూతం బ్రహ్మవ్యతిరిక్తం మిథ్యాత్వేన దర్శయన్తీ న బ్రహ్మణో విపరీతదర్శనహేతుః। అతస్తస్యా న అవిద్యాత్వమితి ॥ నైవమ్ – చంద్రైకత్వే జ్ఞాయమానే ద్విచంద్రదర్శనహేతోరపి అవిద్యాత్వాత్। యది చ బ్రహ్మ మిథ్యాత్వేనైవ స్వవ్యతిరిక్తం జానాతి, న తర్హి తన్మోహయతి। న హి అనున్మత్తో మిథ్యాత్వేన జ్ఞాతాన్ మోహయితు మీహతే। అథ – అపురుషార్థాపరమార్థ దర్శనహేతుః అవిద్యా; మాయా తు బ్రహ్మణో న అపురుషార్థదర్శనహేతుః; అతః అస్యాః న అవిద్యాత్వమితి మతమ్ – తన్న, ద్విచంద్రజ్ఞానస్య దుఃఖహేతుత్వాభావేన అపురుషార్థత్వాభావేऽపి తద్ధేతుః అవిద్యైవ। తన్నిరసనే చ ప్రయస్యన్తి। యది చ న అపురుషార్థదర్శనకరీ మాయా, తర్హి అనుచ్ఛేద్యతయా నిత్యా బ్రహ్మస్వరూపానుబన్ధినీ స్యాత్। అస్తు కో దోష ఇతి చేత్– ద్వైతదర్శనమేవ దోషః। "యత్ర హి ద్వైతమివ భవతి...యత్ర తు అస్య సర్వమాత్మైవాభూత్, తత్ కేన కం పశ్యేత్" (బృ.4-4-14) ఇత్యాది అద్వైతశ్రుతయః ప్రకుప్యేయుః॥ పరమార్థవిషయా అద్వైతశ్రుతయః మాయాయా స్తు అపరమార్థత్వాత్ అవిరోధః ఇతి చేత్ – అపరిచ్ఛిన్నానన్దైకస్వరూపస్య బ్రహ్మణః అపరమార్థభూత మాయాదర్శనం తద్వత్తా చ అవిద్యామన్తరేణ నోపపద్యతే। కిఞ్చ అపరమార్థభూతయా నిత్యయా మాయయా కిం ప్రయోజనం బ్రహ్మణః? । జీవమోహనమితిచేత్ – అపురుషార్థేన మోహనేన కిం ప్రయోజనమ్? క్రీడేతి చేత్ – అపరిచ్ఛిన్నానందస్య కిం క్రీడయా? పరిపూర్ణభోగానామేవ క్రీడా పురుషార్థత్వేనలోకే దృష్టేతి చేత్ – నైవమిహోపపద్యతే; న హి అపరమార్థభూతైః

భ్రమింపచేయుచున్నదని గాదు. ఏకః చంద్రః అని తెలిసినను ద్విచంద్రః – ఇద్దరు చంద్రులు తోచుటకు కారణమును అవిద్యకానేరదు. బుద్ధి స్వాధీనములోనున్నవాడు మిథ్యాత్వేన తెలుసుకొని, మోహమును పొందుటకు ప్రయత్నముచేయడు. అపురుషార్థ అపరమార్థదర్శనమునకు కారణమైనది అవిద్యయే. మాయ అనునది బ్రహ్మమునకు అపురుషార్థదర్శన హేతువు కాదు. కనుక మాయకు అవిద్యాత్వము చెప్పుట కుదరదు అని మీఅభిప్రాయమున్నచో అది సరి కాదు. ద్విచంద్రజ్ఞానమునకు దుఃఖ హేతుత్వము లేదుగనుక, అపురుషార్థము కాకపోయినను, ద్విచంద్రజ్ఞానము కలుగుటకు కారణము అవిద్యయే. కనుక దానిని పోగొట్టుటకు ప్రయత్నించుచున్నారు. మాయ అపురుషార్థదర్శనమును చేయించుట లేదన్నచో, అప్పుడు దానిని పోగొట్టుటయే ఉండదుగనుక, అది ఎల్లప్పుడును నిత్యమై బ్రహ్మస్వరూపముతో చేరియున్నదిగనే యుండును, ఉండవలెను. అందుచే ఏమిదోషము వచ్చుచున్నది? అన్నచో అద్వైతము పోయి ద్వైతదర్శనము కలుగుటయే దోషము. **యత్ర హి ద్వైతమివ భవతి...యత్ర తు అస్య సర్వమాత్మైవాభూత్, తత్ కేన కం పశ్యేత్ (బృ.4-4-14)** (ఎప్పుడు రెండుగా నుండుట సంభవించుచున్నదో, అప్పుడు వేరొకనిని చూచుచున్నాడు. ఎప్పుడు అంతయు ఆత్మగనే అగుచున్నదో, అప్పుడు ఎవడు దేనిచే ఎవనిని చూచుచున్నాడు? ఎవడు దేనిచే ఎవరిని తెలుసుకొనుచున్నాడు?) ఇత్యాది అద్వైతశ్రుతులు కోపించును. అనగా ఇట్టి శ్రుతులకు విరుద్ధముగా అర్థము చెప్పకూడదని తాత్పర్యము.

అద్వైతశ్రుతులు పరమార్థమును బోధించుచున్నవి – పరమార్థమును విషయముగా గలవి అవి. మాయయనునది అపరమార్థము గనుక, విరోధము లేదనుచున్నామన్నచో, అపరిచ్ఛిన్నమైన ఆనందైకస్వరూపుడైన బ్రహ్మమునకు అపరమార్థభూతమాయాదర్శనమును, దానిని గలదిగానుండుటయు, అవిద్యలేకుండ సంభవించదు. అంతేకాక, అపరమార్థ భూతము, నిత్యము అయిన మాయచే బ్రహ్మమునకు ఏమి ప్రయోజనము? జీవమోహనమే ప్రయోజనమన్నచో, అపురుషార్థమైన మాయచే భ్రమించునట్లు చేయుటచే ఏమి ప్రయోజనము గలదు? లీలయే – క్రీడయే ప్రయోజనమన్నచో అపరిచ్ఛిన్నానందమైన బ్రహ్మమునకు క్రీడచే ఏమి వచ్చును? పరిపూర్ణమైన భోగులకే క్రీడయనునది పురుషార్థముగా

క్రీడోపకరణైః అపరమార్థతయా ప్రతిభాసమానైః నిష్పన్నయా అపరమార్థభూతయా క్రీడయా అపరమార్థభూతేన చ తత్ప్రతిభాసేన అనున్మత్తానాం క్రీడారసో నిష్పద్యతే। మాయాశ్రయతయా అభిమతబ్రహ్మవ్యతిరేకేణ అవిద్యాశ్రయస్య జీవస్య కల్పనాసంభవశ్చ పూర్వవదేవ ద్రష్టవ్యః॥

అతః బ్రహ్మైవ అనాద్యవిద్యాశైవలం స్వగతనానాత్వం పశ్యతీతి అద్వితీయత్వం బ్రహ్మణోః అభ్యుపయద్భిః అభ్యుపేతమ్।

యత్తు బన్ధమోక్షవ్యవస్థా నోపపద్యత ఇతి, న తద్ బ్రహ్మజ్ఞానవాదినశ్చోద్యమ్; ఏకస్యైవ బ్రహ్మణః అజ్ఞస్య స్వాజ్ఞాననివృత్త్యా మోక్ష్యమాణత్వాత్ బద్ధముక్తాదివ్యవస్థాయా ఏవాభావాత్, వ్యవహ్రియమాణాయాశ్చ బద్ధముక్తశిష్యాచార్యాది వ్యవస్థాయాః కాల్పనికత్వాత్, స్వప్నదర్శిన ఇవ చ ఏకస్యైవ అవిద్యయా సర్వకల్పనోపపత్తేః; స్వప్నదృశా హి ఏకేన దృష్టాః శిష్యాచార్యాదయః తదవిద్యాకల్పితా ఏవ। అత ఏవ బ్రహ్మవిద్యాకల్పనమపి న

లోకములో కనబడుచున్నదన్నచో అది ఇచ్చట ఉపపత్తిమత్తుకానేరదు. అపరమార్థభూతములైన క్రీడోపకరణములతో అపరమార్థముగా తోచుచున్నవాటితో కలుగు అపరమార్థభూతక్రీడచే (యథార్థము కాని ఆటచే) అపరమార్థభూతముగా తోచునట్టి ప్రతిభాసముచే వివేకులకు (అనున్మత్తానాం) క్రీడారసము కలుగదుగదా! మాయాశ్రయముగా నున్న బ్రహ్మవ్యతిరిక్త అవిద్యాశ్రయమైన జీవునికి కల్పనయనునది సంభవించదు గనుక వెనుకచెప్పినట్లుగా అన్యోన్యాశ్రయాదిదోషములు వచ్చితీరును. కనుక మాయ, అవిద్య వీటికి భేదమును చెప్పినచో ఎన్నో అనుపపత్తులు వచ్చుటచే బ్రహ్మమునకే అవిద్యాశ్రయత్వమును అంగీకరించవలెను. బ్రహ్మమే అనాద్యవిద్యతో చేరినదై స్వగతనానాత్వము – తనయందు నానాత్వమును చూచుటచే అద్వితీయత్వము బ్రహ్మమునకు చెప్పువారిచే అంగీకరింపబడవలెను.

ఇక వెనుక తార్కికునిచే జీవాజ్ఞానకల్పనమునకు కారణముగా చెప్పబడిన బంధమోక్షాదివ్యవస్థానుపపత్తిని అనువదించుచు దానికి పరిహారమును "యత్తు" అని ఆరంభించి చెప్పుచున్నారు. బ్రహ్మజ్ఞానవాదియొక్క చోద్యము బంధమోక్షవ్యవస్థ అనునది ఉపపత్తిమత్తు కాదని చెప్పుట కాదు. బ్రహ్మమొక్కటే, దానికి అజ్ఞానము కలిగినది, దానికి కలిగిన అజ్ఞానము తనయొక్క అజ్ఞాననివృత్తిచేత – మోక్ష్యమాణత్వాత్ – విడువడుటచే బద్ధముక్తవ్యవస్థయే లభించదు. కనుక, ఈ చోద్యముచే అనిష్టమేమియు లేదు. అట్లైనచో, బద్ధముక్తవ్యవహారము ఎట్లు ఉపపత్తిమత్తగును? అన్నచో, లోకములో వ్యవహరింపబడు బద్ధముక్త, ఆచార్య, శిష్యవ్యవస్థయనునది కాల్పనికము – అనగా కల్పించబడినది. అనగా, స్వప్నమును చూచువానికి, అతడు చూచు పదార్థములన్నియు, కల్పితములే గనుక అచ్చట ఒకే అవిద్యచే ఎట్లు ఉపపన్నమగుచున్నవో, అట్లే బద్ధముక్తాది సర్వవ్యవస్థలును కాల్పనికములు గనుక, ఒక అవిద్యయే ఆ కల్పనను చేయుటచే ఉపపన్నమగుచున్నది అని అర్థము. స్వప్నమును చూచు వానిచే చూడబడిన శిష్యాచార్యాదులు వానియొక్క అవిద్యచేతనే కల్పించబడినవే. కనుకనే అనేక అవిద్యాకల్పనములును యుక్తిమత్తులు కానేరవు. అనగా, ఆశ్రయమనునది ఒకటిగానే ఉన్నను, ఏ కారణముచేత సర్వవ్యవస్థోపపత్తియు, సిద్ధించుచున్నదో, ఆ కాల్పనికత్వకారణముచే అవిద్యా–బహుత్వకల్పనము యుక్తముకాదని యర్థము. యథార్థమైన పారమార్థికీ బంధమోక్షవ్యవస్థయు, స్వపరవ్యవస్థయు, జీవాజ్ఞానవాదిచేత అంగీకరింపబడలేదు. అపారమార్థికీతు ఏకస్యైవ – ఒకనికే అవిద్యచే ఉపపన్నమగుచున్నది.

దీనినే అనుమానముచేతకూడ ప్రయోగశ్చ అని ఆరంభించి సాధించుచున్నారు. బంధమోక్షవ్యవస్థను, స్వపర–వ్యవస్థను (ఇవి పక్షము) తనయొక్క అవిద్యచేత కల్పితములు(సాధ్యము) అపరమార్థికముగా ఉండుటచేత(హేతువు)

యుక్తిమత్। పారమార్థికీ బన్ధమోక్షవ్యవస్థా స్వపరవ్యవస్థా చ జీవాజ్ఞానవాదినాऽపి నాభ్యుపేయతే। అపారమార్థికీ తు ఏకస్యైవ అవిద్యయా ఉపపద్యతే।

ప్రయోగశ్చ - బన్ధమోక్షవ్యవస్థాః స్వపరవ్యవస్థాశ్చ స్వావిద్యాల్పితాః, అపారమార్థికత్వాత్, స్వప్నదృష్టవ్యవస్థావత్ ఇతి। శరీరాన్తరాణ్యపి మయైవాత్మవన్తి, శరీరత్వాత్, ఏతచ్ఛరీరవత్ । శరీరాన్తరాణ్యపి మదవిద్యాకల్పితాని, శరీరత్వాత్, కార్యత్వాత్, జడత్వాత్, కల్పితత్వాద్వా ఏతచ్ఛరీరవత్ । వివాదాధ్యాసితం చేతనజాతమహమేవ చేతనత్వాత్, యదనహమ్, తదచేతనం దృష్టం, యథా ఘటః । అతః స్వపరవిభాగః బద్ధముక్తశిష్యాచార్యాదివ్యవస్థా చ ఏకస్య అవిద్యాకల్పితాః।

స్వప్నదృష్టవ్యవస్థవంటిది. ఉదాహరణము అపారమార్థికత్వహేతువుచేత బంధమోక్షవ్యవస్థను, స్వపరవ్యవస్థను స్వ–అవిద్యా కల్పితములు– తనయొక్క అవిద్యచేత కల్పింపబడినవి అని చెప్పబడినది. అనగా స్వశబ్దముచేత బ్రహ్మమును చెప్పవలెను. స్వపరవ్యవస్థ అనగా తాను వేరు, జీవాత్మలు వేరు అను వ్యవస్థ అనిన్నీ, తనవద్దనున్న అవిద్యచేత అవి కల్పితములు అనిన్నీ అర్థము. బ్రహ్మవ్యతిరిక్తములైన వేరేవియు యథార్థముగా లేవు గనుక –అపారమార్థికత్వాత్ – అవిద్యాకల్పితములు అని స్థాపించుచున్నారు. బ్రహ్మవ్యతిరిక్తమైన వేరొకటేదియు లేదు గనుక (యథార్థము కాదుగనుక,) బ్రహ్మమే దీనిని సాధించుచున్నది అని చెప్పవలెను. ఈ మొదటి అనుమానము జీవాజ్ఞానిని గురించి చెప్పబడినది.

2. వేరు శరీరములుకూడ నన్నే ఆత్మగా గలవి. అవి శరీరములుగా నుండుటచే ఈ నాయొక్క శరీరము నన్నే ఆత్మగా గలదిగా నున్నట్లు ఇతరశరీరములును నాకంటె వేరైన ఆత్మ లేదు అనునది ఇందు సాధించుటచేత భేదవాదులను గురించి రెండవ అనుమానము చెప్పబడుచున్నది.

3. శరీరాంతరములును నాయొక్క అవిద్యాకల్పితములు. శరీరముగా నున్నందున లేక కార్యములుగా నున్నందున అను హేతువునుబట్టియు సాధించుచున్నాము. లేక కల్పితముగా నున్నను, హేతువుతో శరీరాంతరములు నాయొక్క అవిద్యాకల్పితములని సాధించుచున్నాము. నాయొక్క శరీరమువలె అవియును మదవిద్యాకల్పితములనుచున్నాము. మూడవదిగా చెప్పబడిన ఈ అనుమానముకూడ జీవాజ్ఞానవాదినిగురించి చెప్పబడినదే యగును.

4. వివాదవిషయముగా నుండు చేతనములన్నియు అహమేవ – నేనే. చేతనముగా నుండుటచేత, ఇచ్చట యదనహమ్ అనుచు వ్యతిరేకదృష్టాంతమును చెప్పుచున్నారు. యదనహమ్– ఏది అహమర్థము కాదో – ఆత్మగా లేదో, అది అచేతనముగా ఉండుటను చూచుచున్నాము. అహమర్థముకాని ఘటము అచేతనముగా నుండుటను చూచుచున్నాము కదా! అట్లే .కనుక స్వపరవిభాగముకూడ బద్ధ,ముక్త, శిష్య, ఆచార్య వ్యవస్థలును అవిద్యాకల్పితములే.

ఇక వారి పక్షమున తార్కికులు చెప్పిన బద్ధమోక్షాదులు సిద్ధించవని చెప్పిన దోషము వారి పక్షమును గలదని చెప్పుచున్నారు. అనగా, ద్వైతవాదులైన మీవల్లను, బద్ధముక్తవ్యవస్థను బాగుగా ఉపపాదించుట కుదరదు. అతీతకల్పములు అనేకములు. ఒక్కొక్క కల్పములోను ఒక్కొక్కరిని ముక్తుడుగా చెప్పినను, అందరును ఇప్పుడు ముక్తులుగనే యుండవలెను. ముక్తులు కానివారుండుట అను ప్రసక్తియే లేదుగదా! అందుచే బద్ధముక్తవ్యవస్థను ఎట్లు కల్పింతురు? అనన్తత్వాత్ ఆత్మానామ్ – అనంతత్వమనగా నేమి? అసంఖ్యేయత్వము– లెక్కకు అందనిది అనియనుచున్నామన్నచో ఇట్లు చెప్పుట సరికాదు. అల్పజ్ఞులమైన మనకు లెక్కకు మించినదిగా నున్నను, సర్వజ్ఞుడైన సర్వేశ్వరునికి సంఖ్యేయములే. సర్వజ్ఞుడు గనుక లెక్కించి తెలుసుకొనగలడు. అతడిచేతనుకూడ సాధ్యముకాదన్నచో అతడిని సర్వజ్ఞుడని చెప్పుటకు వీలుకాదుగదా!

ద్వైతవాదినాऽపి బద్ధముక్తవ్యవస్థా దురుపపాదా; అతీతానాం కల్పానాం ఆనన్త్యాత్ ఏకైకస్మిన్ కల్పే ఏకైకముక్తావపి సర్వేషాం మోక్షసంభవాత్ అముక్తానుపపత్తేః॥ అనన్తత్వాత్ ఆత్మనాం అముక్తాశ్చ సన్తీతిచేత్ – కిమిదమనన్తత్వమ్? అసంఖ్యేయత్వమితి చేన్న, భూయస్త్వాత్ అల్పజ్ఞైః అసఙ్ఖ్యేయత్వేऽపి ఈశ్వరస్య సర్వజ్ఞస్య సఙ్ఖ్యేయా ఏవ । తస్యాపి అశక్యత్వే సర్వజ్ఞత్వం న స్యాత్; ఆత్మనాం నిస్సఙ్ఖ్యత్వాత్ ఈశ్వరస్య అవిద్యమానసంఖ్యావేదనాభావో న అసార్వజ్ఞ్యమావహతీతి చేత్ – భిన్నత్వే సఙ్ఖ్యావిధురత్వం నోపపద్యతే। ఆత్మానః సఙ్ఖ్యవన్తః, భిన్నత్వాత్, మాషసర్షపఘటపటాదివత్ । భిన్నత్వే చ ఆత్మనాం ఘటాదివత్ జడత్వం అనాత్మత్వం క్షయిత్వం చ ప్రసజ్యతే॥

బ్రహ్మణశ్చ అనన్తత్వం న స్యాత్ । అనన్తత్వం నామ – పరిచ్ఛేదరహితత్వమ్ । భేదవాదే చ వస్త్వన్తరాత్ విలక్షణత్వేన బ్రహ్మణః వస్తుతః పరిచ్ఛేదరహితత్వం న శక్యతే వక్తుమ్ । వస్త్వన్తరభావ ఏవ హి వస్తుతః పరిచ్ఛేదః । వస్తుతః పరిచ్ఛిన్నస్య దేశతః కాలతశ్చ అపరిచ్ఛిన్నత్వం చ న యుజ్యతే; వస్త్వన్తరాత్ విలక్షణత్వేన వస్తుతః పరిచ్ఛిన్నా

అయ్యా! ఆత్మలు లెక్కకు మించినవి గనుక లెక్కలేదనుట– తెలియకనుండుట ఈశ్వరునికి అసర్వజ్ఞతను కలిగించదన్నచో, భిన్నత్వే – ఆత్మలు వేరువేరని చెప్పినవాటికి సంఖ్యావిధురత్వము – లెక్కలేనివగుట – లెక్కించి చెప్పుటకు సాధ్యము కాకపోవుట అనునది ఉపపన్నము కానేరదు. ఎందుకనగా, ఆత్మలు సంఖ్యగలవి. **భిన్నత్వాత్** –మినుములు, సర్షపములు(ఆవాలు), ఘటము, పటము మొదలైనవాటివలె లెక్క యున్నవే. వీటిలో సంఖ్యలో హెచ్చుతగ్గు లున్నను ఇవి లెక్కకు తగినవేననుటలో వ్యత్యాసమేమియు లేదు. అంతేకాదు, ఆత్మలు భిన్నములు వేరువేరైనవేనన్నచో వాటికి ఘటాదులకువలె జడత్వము, అనాత్మత్వము క్షయిత్వము(వినాశము చెందుట) మొదలైనవి వచ్చును. కనుక దీనికి బదులుగా మూడు అనుమానములు చెప్పబడుచున్నవి.

ఆత్మా న భిన్నః ఆత్మత్వాత్ యద్భిన్నమ్ న తత్ ఆత్మా యథా ఘటాదిః (ఆత్మగానుండు స్వభావముచేత ఆత్మ వేర్వేరు కాదు. వేర్వేరుగానుండుట ఆత్మలక్షణముకాదు. ఘటాదులు వేర్వేరుగా అనేకములున్నవి. అవి ఆత్మలు కావుగదా!) **ఆత్మా న భిన్నః అజడత్వాత్ యద్భిన్నమ్ నతత్ అజడమ్ యథా ఘటాది –** ఆత్మ అజడముగా– జ్ఞానస్వరూపముగా నుండుటచేత భిన్నములు కాదు. వేరువేరు కావు. భిన్నములు, వేరువేరైనవి అజడములు కావు. యథా ఘటాదిః – అనగా ఘటాదులు వేరువేరుగా నుండుటచే అజడములుగాక జడములుగానుండుట చూచుచున్నామని తాత్పర్యము.

ఆత్మా న భిన్నః అక్షయిత్వాత్ న యద్భిన్నం తత్ అక్షయి యథా ఘటాదిః – నాశములేనిదై యుండుటచేత ఘటాదులు నాశమును పొందుటచేతను, అవి భిన్నములుగా అనేకములుగా నుండుటను చూచుచున్నాము అని మూడు వ్యతిరేకదృష్టాంత ఉదాహరణములను చెప్పి ఆత్మలు భిన్నములుకావు అనుదానిని స్థాపించుచున్నారు. ఇంకను మరియొక కారణమును చెప్పుచున్నారు. ఆత్మలు భిన్నములు అన్నచో, బ్రహ్మమునకు అనంతత్త్వము సిద్ధించదు. అనంతత్వమనగా పరిచ్ఛేదరాహిత్యము – భేదవాదమందు బ్రహ్మము వస్త్వంతరములకంటె (ఇతరవస్తువులకంటె) విలక్షణముగా నుండుటచేత బ్రహ్మమునకు వస్తుతః పరిచ్ఛేదరహితత్వము చెప్పుట కుదరదు. వస్త్వంతరభావమేగదా వస్త్వంతరత్వమనగా! అనగా వస్త్వంతరత్వం– వస్తుతః పరిచ్ఛేదః ఇత్యర్థః – వస్తువులకంటెను విలక్షణము– పరిచ్ఛేదము అని చెప్పబడుచున్నది. వస్తుతః పరిచ్ఛిన్నమైన బ్రహ్మమునకు దేశముచేతను, కాలముచేతను అపరిచ్ఛిన్నత్వము కుదరదు. లోకములో వస్త్వంతరములకంటెను విలక్షణముగా ఉండుటచేత, వస్తుతః పరిచ్ఛిన్నములైన ఘటాదులు

ఏవ ఘటాదయో దేశతః కాలతశ్చ పరిచ్ఛిన్నా హి దృష్టాః; తథా సర్వే చేతనాః బ్రహ్మ చ వస్తుతః పరిచ్ఛిన్నాః దేశకాలాభ్యామపి పరిచ్ఛిద్యన్తే । ఏవం చ "సత్యం జ్ఞానమనంతం" (తై.ఆనం.1-1) ఇత్యాదిభిః సర్వప్రకారపరిచ్ఛేదరహితత్వం వదద్భిః విరోధః। ఉత్పత్తివినాశాదయశ్చ జీవానాం బ్రహ్మణశ్చ ప్రసజ్యేరన్; కాలపరిచ్ఛేద ఏవ హి ఉత్పత్తివినాశభాగిత్వమ్।

అతః ఏకస్యైవ అపరిచ్ఛిన్నస్య బ్రహ్మణో అవిద్యావిజృంభితం బ్రహ్మాది స్తంబపర్యన్తం కృత్స్నం జగత్; సుఖదుఃఖ- ప్రతిసంధానవ్యవస్థాదయోऽపి, స్వాప్నవ్యవస్థావత్ అవిద్యాస్వాభావ్యాత్ ఉపపద్యన్తే। తస్మాత్ ఏకమేవ నిత్యముక్త స్వప్రకాశస్వభావ అనాద్యవిద్యావశాత్ జగదాకారేణ వివర్తత ఇతి పరమార్థతః బ్రహ్మవ్యతిరిక్తాభావాత్ తదనన్యత్వం జగతః - ఇతి ॥

దేశకాలపరిచ్ఛిన్నములుగనే ఉన్నవి. ఇట్లైనచో "సత్యం జ్ఞాన మనంతమ్" అను శ్రుతిలో చెప్పబడిన అనంతపదమునకు దేశతః కాలతః వస్తుతః పరిచ్ఛేదరాహిత్యము చెప్పుటకు విరోధము వచ్చును. ఈవిధముగా అపరిచ్ఛిన్నతకు పరిచ్ఛిన్నప్రసంగము చెప్పబడినది. దీని తరువాత అవికారత్వమునకు సవికారత్వము చెప్పబడుచున్నది. ఉత్పత్తివినాశాదులు జీవులకును, బ్రహ్మమునకును చెప్పవలసివచ్చును. కాలపరిచ్ఛేదమే ఉత్పత్తివినాశములకు కారణమగుచున్నది. అందుచే అవికారశ్రుతికి విరోధము వచ్చును.

అవిద్యచే సర్వవ్యవస్థోపపత్తిని అంతముచేసి చెప్పుచున్నారు. కనుక అపరిచ్ఛిన్నమైన బ్రహ్మము ఒక్కదానికే అవిద్యచే కలిగిన బ్రహ్మాదిస్తంబపర్యంతమైన కృత్స్నజగత్తు, సుఖదుఃఖప్రతిసంధానవ్యవస్థాదులును స్వప్నావస్థవలె అవిద్యయొక్క స్వభావముచేత ఉపపన్నమగుచున్నవి. కనుక, ఒకే నిత్య, ముక్త స్వప్రకాశస్వభావము అనాద్యవిద్యావశముచే జగత్కారణముగా వివర్తించుచున్నది. అధ్యాసమునకు అధిష్ఠానముగా ఉన్నది. పరిణమించుటలేదు అనుటచే పరమార్థతః - యథార్థముగా బ్రహ్మమునుతప్ప (బ్రహ్మవ్యతిరిక్తముగా) ఏదియును లేదుగనుక జగత్తునకు తదనన్యత్వము - అనగా బ్రహ్మానన్యత్వము సిద్ధించుచున్నది.

ఆ తరువాత, బ్రహ్మజ్ఞానవాదినిగురించి ప్రధానపూర్వపక్షియైన వైశేషికుడు అత్రోచ్యతే అని తిరిగి ప్రశ్నించు చున్నాడు. - నిర్విశేషస్వప్రకాశమాత్రస్వరూపమైన బ్రహ్మము అనాద్యవిద్యచే తిరోహితస్వస్వరూపమై అనేకములుగా కనబడుచున్నది అని చెప్పుట యుక్తము కాదు. ఎందుచేతననగా - మీచే నిర్విశేషస్వప్రకాశస్వరూపముయొక్క ప్రకాశనివృత్తిరూపమైన తిరోధానము చెప్పబడినది. అది స్వరూపనాశమునే చేయునది అన్నచో తిరోధానమనునది సంభవించదు. ఇట్లు తిరోధానమును చెప్పుట సకలప్రమాణములకును విరుద్ధము. తిరోధానమును ఒప్పుకొన్ననూ కనబడకుండ చేయబడు అంశము ఉన్నదని చెప్పుటకును లభింపదు. అది నిరంశముగదా! తిరోధానమనునది ప్రకాశనివృత్తి అనగా ప్రకాశమును లేకుండ చేయునది. లేదా కప్పివేయునది. దీనిచే స్వరూపనాశము కలగదు. జడవస్తువులు ప్రకాశములేనివియన్నను, ఆ వస్తువులు లోకములో ఉన్నట్లే ఇచ్చట తిరోధానముచేత ప్రకాశము కనబడకపోయినను, స్వరూపము ఉండుట ఉపపత్తిమత్తగుచున్నదిగదా! ప్రకాశైకస్వరూపమైన బ్రహ్మమునకు ప్రకాశనివృత్తి రూప తిరోధానమనునది స్వరూపనివృత్తియే అనగా స్వరూపమునే లేకుండ చేయునదియగును. ఈవిధముగా తిరోధానమును చెప్పుట సకలప్రమాణములకును విరుద్ధమేయగును. మీరు వెనకచెప్పినదానికి వ్యతిరేకముగా చెప్పుచున్నారు. నిత్యత్వాదులను సాధించుచున్నారు కాని నిర్విశేషము అనుచున్నారు. నిత్యాదులచే సవిశేషముగనేకదా యున్నదని

అత్రోచ్యతే – నిర్విశేషస్వప్రకాశమాత్రం బ్రహ్మ అనాద్యవిద్యాతిరోహితస్వస్వరూపం స్వగతనానాత్వం పశ్యతి ఇత్యేతత్ ప్రకాశస్వరూపస్య నిరంశస్య ప్రకాశనివృత్తిరూప తిరోధానే స్వరూపనాశప్రసంగేన తిరోధాన అసంభవాదిభ్యః సకలప్రమాణవిరుద్ధం స్వవచనవిరుద్ధం చేతి పూర్వమేవోక్తమ్।

యత్ పునరుక్తమ్ – కారణవ్యతిరిక్తం కార్యం యుక్తిబాధితత్వేన శుక్తికారజతాదివద్ భ్రమః – ఇతి; తదయుక్తమ్, యుక్తేరభావాత్। యత్తు అనువర్తమానస్య కారణమాత్రస్య సత్యత్వమ్, వ్యావర్తమానానాం ఘటశరావాదికార్యాణాం అసత్యత్వ మితి, తదపి అన్యత్ర దృష్టస్య అన్యత్ర వ్యావర్తమానతా న బాధికా ఇత్యాదిభిః పూర్వమేవ పరిహృతమ్' యచ్చ ఉపలభ్యమానత్వ వినాశిత్వాభ్యాం సదసదనిర్వచనీయత్వేన కార్యస్య మృషాత్వమితి– తదసత్ । ఉపలబ్ధి వినాశయోగో హి న మిథ్యాత్వం సాధయతి; కింతు అనిత్యత్వమ్ । యద్దేశకాలసంబంధితయా యదుపలబ్ధం, తద్దేశకాలసంబంధితయా బాధితత్వమేవ హి తస్య మిథ్యాత్వే హేతుః। దేశాన్తర కాలాన్తరసంబంధితయా ఉపలబ్ధస్య అన్యదేశకాలసంబంధిత్వేన బాధితత్వం దేశాన్తరకాలాన్తరావ్యాప్తిమాత్రం సాధయతి; న తు మిథ్యాత్వమ్ ।

స్పష్టమగుచున్నది. ఇట్లు అస్మత్ప్రత్యయగోచర మనునది జ్ఞప్తిత్వమునకు విరుద్ధము. కనుక స్వవచనవిరోధము అనుచున్నాము. ఇవియన్నియు పూర్వమే జిజ్ఞాసాధికరణములోనే సిద్ధాంతిచే చెప్పబడినది.

ఇక యత్ పునరుక్తం – కారణవ్యతిరిక్తం కార్యం యుక్తిబాధితత్వేన శుక్తికా రజతాదివత్ భ్రమః అని చెప్పుటయు యుక్తము కాదు. అనగా – వెనుక, ద్రవ్యమాత్రమే కారణమా? లేక ఆకారమాత్రమా? లేక ఆకారవిశిష్టమైన ద్రవ్యమా? అని వికల్పించుకొని అచ్చట చెప్పబడిన దోషములను గ్రహించవలెను. యత్ పునః అనుటచే అచ్చట చెప్పబడిన యుక్తి సరికాదు. అనగా అనువర్తమానమై యున్న కారణము మాత్రమే సత్యము, వ్యావర్తమానములుగా ఉన్న ఘటశరావాది కార్యములు అసత్యములని చెప్పుటయు సరికాదు. వేరొకచోట చూడబడుటకు మరియొక చోట వ్యావర్తమానత్వము బాధకము కానేరదు అని ఇదివరకే పరిహారమును చెప్పియున్నాము.

యచ్చోక్తమ్– ఉపలభ్యమానత్వ వినాశిత్వములచే సదసదనిర్వచనీయత్వేన సత్తుగానున్నచో బాధింపబడదు. అసత్తుగా ఉన్నచో కనబడనే కనబడదు. కనబడుట, బాధింపబడుట ఉన్నచో అది సత్తనిగాని అసత్తనిగాని చెప్పుటకు లేదు. సదసద్విలక్షణము. సత్తనియు, అసత్తనియు, చెప్పుటకు సాధ్యము కాదు గనుక, సదసదనిర్వచనీయముగనుక, కార్యమనునది మిథ్యయని చెప్పుటయు సరికాదు. కంటికి కనబడి వినాశమును పొందుచున్నది అనగా అది మిథ్యాత్వమును సాధించదు. కాని, దానిని అనిత్యము అనిమాత్రము చెప్పవలెను.

మిథ్యాత్వమునకు అనిత్యత్వమునకు భేదమును ఇక పై చెప్పుచున్నారు. ఏ దేశమందు, ఏ కాలమందు ఒక వస్తువు ఉన్నదిగా తెలియబడుచున్నదో, ఆ దేశ, ఆ కాల సంబంధితయా ఉపాధితత్త్వమే మిథ్యాత్వకారణమగుచున్నది. అనగా దూరముగానున్నవాడు రజ్జువును చూచి దానిని సర్పము అనుచున్నాడు. దగ్గరకు వచ్చి చూచినవాడు అది పాము కాదు రజ్జువు అన్నాడు. ఇచట సర్పము అనునది పూర్వము చూచినరజ్జువులో బాధింపబడుటచే సర్పము మిథ్య – భ్రమచే తోచినది అనుచున్నాము. దేశాంతర, కాలాంతర అవ్యాప్తి లేదు అనునది మాత్రము సాధించునే తప్ప మిథ్యాత్వమును చెప్పదు. ప్రత్యనుమానత్వమును చెప్పుచున్నారు – మునుపు వారు (బ్రహ్మజ్ఞానవాదులు) చెప్పిన అనుమానమునకు ప్రతిగా ఒక అనుమానమును చెప్పుచున్నారు ఘటాదికార్యము (పక్షము), సత్యం (సాధ్యము) దేశకాలాదిప్రతిపన్న ఉపాధులచే బాధింపబడకపోవుటచే(హేతు) ఆత్మవలె (దృష్టాంతము.)

ప్రతిప్రయోగశ్చ– ఘటాదికార్యం సత్యమ్; దేశకాలాది ప్రతిపన్నోపాధౌ అబాధితత్వాత్। ఆత్మవత్।

యచ్చోక్తమ్– కారణస్వరూపాత్ అవికృతాత్ వికృతాచ్చ కార్యోత్పత్తిః న సంభవతి –ఇతి – తదసత్, దేశకాలాది–సహకారిసమవహితాత్ కారణాత్ కార్యోత్పత్తిసంభవాత్॥ తత్సమవధానం చ వికృతస్య, అవికృతస్య చ న సంభవతీతి యదుక్తమ్ – తదయుక్తమ్; పూర్వం అవికృతస్యైవ కాలాదిసమవధానసంభవాత్॥ అవికృత– త్వావిశేషాత్ పూర్వమపి దేశకాలాది సమవధానం ప్రసజ్యత ఇతి చేత్ న, దేశకాలాదిసమవధానస్య కారణాన్తరాయత్తస్య ఏతదాయత్తత్వాభావాత్। అతః దేశకాలాదిసమవధానరూపవివేషమాపన్నం కారణం కార్యముత్పాదయతీతి న కిఞ్చిత్ అవహీనమ్। కారణస్య చ కార్యం ప్రతి ఆరంభకత్వమబాధితం దృశ్యమానం న కేనాపి ప్రకారేణ అపహ్నోతుం శక్యతే।

యత్తు – హేమాదిమాత్రస్య, రుచకాదికార్యస్య, ఏతదాశ్రయస్య వా హేమాదేః ఆరంభకత్వం న సంభవతి – ఇతి తదయుక్తమ్; హేమాదిమాత్రస్యైవ యథోక్తపరికరయుక్తస్య ఆరంభకత్వసంభవాత్ । న చ ఆరంభకహేమవ్యతిరిక్తం కార్యం న దృశ్యత ఇతి వక్తుం శక్యమ్; హేమాతిరిక్తస్య స్వస్తికస్య దర్శనాత్; బుద్ధిశబ్దాన్తరాదిభిః వస్త్వన్తరస్య సాధితత్వాచ్చ। న చాయం శుక్తికారజతాదివత్ భ్రమః, ఉత్పత్తివినాశయోః అన్తరాలే

యచ్చోక్తమ్ – కారణస్వరూపము వికారముచెందకుండ ఉన్నపుడును కార్యము సృష్టించబడదు. కారణస్వరూపము వికారము చెందినను కార్యోత్పత్తి సంభవించదు, కార్యము సృష్టింపబడదని మీరు చెప్పుట సరికాదు. దేశకాలాది సహకారికారణములు సమకూరినందున కారణమునుండి కార్యోత్పత్తి సంభవించును. వికృతముగనో, అవికృతముగనో ఉన్న కారణముతోబాటు దేశకాలాది సహకారికారణసమవధానము– చేరియుండుట సంభవించదు అని చెప్పుటయు యుక్తము కాదు. వెనుక అవికృతమైయుండు కారణమునకే కాలాది సమవధానము – అనగా కాలాదులకు సంబంధమునునది సంభవించును. అట్లైనచో అవికృతత్వావిశేషాత్–వెనుకకూడ కాలాదిసమవధానము ప్రసజ్యతే ఇతిచేత్–న. దేశకాలసమవధానకారణాంతరాయముచే– ఈశ్వరసంకల్పరూపకర్మచేత కలుగుచున్నది. ఏతదాయత్తత్వాభావాత్– వికారాయత్తత్వాభావముచే– వికారాయత్తముగా దేశకాలాది సంబంధము కలుగుట లేదు. కనుక, దేశకాలాది సమవధానరూపవిశేషమాపన్నం (దేశకాలాదులతో చేరియుండుట అను విశేషమును పొందినవి) కారణం– అనునది కార్యమును సృష్టించుచున్నది అనుటకు ఏలోటునులేదు. కారణము కార్యమును సృష్టించుటకు విచ్ఛేదము ఏమియును లేనప్పుడు ఏవిధముగను కార్యము సృష్టింపబడుటను అడ్డుకొనుట కుదరదు.

యత్తూక్తమ్ – కుండలములు మొదలగునవి దేనినిగురించి – హేమాదిమాత్రస్య – సువర్ణము మాత్రమో, రుచకాదులను ఆశ్రయించియున్న సువర్ణాదులో కార్యారంభకము కాదు అని చెప్పుటయు యుక్తము కాదు. సువర్ణమాత్రమే దేశకాలాదిపరికరములతో (సహకారికారణముతో కలసియున్నచో)కార్యారంభకత్వము సంభవించును. కార్యారంభకమైన బంగారముకంటెను వేరైన కార్యమేదియు కనబడలేదని చెప్పుటకుదరదు. హేమాతిరిక్తమైన స్వస్తిక – బంగారముతో చేయబడిన ఆభరణము, ఉండుటనుచూచుటచే బుద్ధి శబ్దాంతరాదులచే వస్త్వంతరమును సాధించుటచే కారణహేమవ్యతిరిక్త కార్యము కనబడలేదు అని చెప్పుట సరికాదు.

ఇట్లు తోచుట శుక్తిని– ముత్యపుచిప్పను రజతము– వెండి అని భ్రమించినట్లు భ్రమచే తోచుటయే అగుననిచెప్ప రాదు. ఉత్పత్తికి, వినాశమునకు మధ్యకాలమున సృష్టింపబడు వస్తువునకు ఆ దేశమందు, ఆ కాలమున లేకపోవుట అను బాధము లేదు. అనగా– నేదం రజతం, ఇయం శుక్తిః అన్నట్లు బాధకముకాదు గనుక శుక్తికారజతస్థలమందువలె బ్రహ్మ

ఉపలభ్యమానస్య తద్దేశకాలసంబంధితయా బాధాదర్శనాత్। న చ అస్యా ఉపలబ్ధేర్బాధికా కాచిదపి యుక్తిః దృశ్యతే। ప్రాగనుపలబ్ధస్వస్తికోపలబ్ధివేలాయామపి, హేమప్రత్యభిజ్ఞా స్వస్తికాశ్రయతయా హేమ్నోऽపి అనువృత్తేః విరుద్ధా। శ్రుతిభిస్తు ప్రపఞ్చమిథ్యాత్వసాధనం పూర్వమేవ నిరస్తమ్। యచ్చాన్యత్ అత్ర ప్రత్యక్షవిరోధాది ప్రతివక్తవ్యమ్, తదపి సర్వం పూర్వమేవ సుష్ఠూక్తమ్।

యచ్చోక్తమ్ – ఏకేన ఆత్మనా సర్వాణి శరీరాణ్యాత్మవన్తి ఇతి – తదసత్; ఏకస్యైవ సర్వశరీరప్రయుక్త సుఖదుఖప్రతిసంధానప్రసంగాత్। సౌభరిప్రభృతిషు హి ఆత్మన ఏకత్వేన అనేకశరీరప్రయుక్తసుఖాదిప్రతిసంధానం ఏకస్య దృశ్యతే। న చ అహమర్థస్య జ్ఞాతృత్వాత్ తద్భేదాత్ ప్రతిసంధానాభావః; న ఆత్మభేదాదితి వక్తుం శక్యమ్; ఆత్మా జ్ఞాతైవ, స చ అహమర్థ ఏవ, అన్తఃకరణభూతస్తు అహంకారో జడత్వాత్ కరణత్వాచ్చ శరీరేంద్రియాదివత్ న జ్ఞాతా ఇత్యుపపాదితత్వాత్।

మని చెప్పబడసాధ్యము కాదని తాత్పర్యము. ఈ వ్యాప్తిని బాధింపగలిగిన యుక్తి ఏదైనను ఉన్నట్లును తెలియుట లేదు.

ఇంతకు పూర్వము, తెలియని స్వస్తికకు ఉపలబ్ధియనునది స్వస్తిక సృష్టింపబడు కాలమున, అనగా కారణమైన బంగారము మాత్రము ఉన్నపుడు స్వస్తిక ఉన్నట్లు తెలియలేదు. స్వస్తికము అనబడు ఆభరణమును తయారుచేసిన తరువాత స్వస్తికమని తెలియునపుడు అందు బంగారముయొక్క ప్రత్యభిజ్ఞ స్వస్తికము, సువర్ణము అని సామానాధికరణ్యముచే ప్రత్యభిజ్ఞ స్వస్తికమునకు ఆశ్రయముగా నున్నట్లు సువర్ణమునకు అనువృత్తియనునది విరుద్ధము కాదు. శ్రుతులతో ప్రపంచమిథ్యాత్వమును సాధించుట యనునది వెనకనే సిద్ధాంతిచే నిరసింపబడినది. మరియు, మీరు చెప్పు "ప్రత్యక్షము సన్మాత్రగ్రాహి, ప్రత్యక్షవిరోధమున్నను శాస్త్రము బలీయమయినది" ఇత్యాది వాదములు సిద్ధాంతిచే వెనుక జిజ్ఞాసాధికరణముననే నిరసింపబడినది.

దీని తరువాత, వారు చెప్పిన అనుమానమును యచ్చోక్తమ్ అని అనువదించి, నిరసించుచున్నారు. "ఏకేన ఆత్మనా సర్వాణి శరీరాణి ఆత్మవన్తి" –ఒకే ఆత్మచే అన్నిశరీరములును ఆత్మనుగలవిగా అగుచున్నవి–అని చెప్పిన అనుమానము కూడ సరికాదు. ఏలననగా – అన్ని శరీరములకును ఆత్మ ఒకటిగనే ఉన్నచో, దానికి సర్వశరీరసంబంధముండునుగనుక, సర్వశరీరప్రయుక్తమైన సుఖదుఃఖప్రతిసంధానము రావలసియుండును. లోకమున ఒక ఆత్మను గల మనశరీరములో సుఖదుఃఖప్రతిసంధానమును చూచుచున్నాము. అట్లు ప్రతిసంధానాభావమునకు శరీరభేదము కారణమనిచెప్పుట కుదరదు. సౌభరిమహర్షి మొదలైనవారికి ఆత్మ ఒకటిగనే ఉన్నను అనేకశరీరసంబంధప్రయుక్త సుఖదుఃఖముల ప్రతిసంధానము ఒకరికే (సౌభరి ఒక్కరికే) ఉండుటను చూచుచున్నాము. సౌభరిప్రభృతి – సౌభరిమొదలైన అనుటచే విలక్షణమైనజ్ఞానముగల కొందరు మహాత్ములకు శరీరభేదమున్నను, పూర్వజన్మసుఖాదిప్రత్యభిజ్ఞ ఉండుట చూచుచున్నాము.

కించ – మీరు ఏకశరీరవర్తియైన ఆత్మకు ఏకత్వమును సాధించుచుంటిరా? లేక అనేకశరీరవర్తియైన ఆత్మకు ఏకత్వమును సాధించుచున్నారా? ఏకశరీరవర్తియైన ఆత్మకు ఏకత్వము సిద్ధమగుటచే మీరు ఇప్పుడు సాధించునది సిద్ధసాధనమనుబడు దోషముగలదే యగును. ఇక రెండవపక్షమందు అనేకశరీరములలో ఒకే ఆత్మ ఉన్నట్లుగా చెప్పుట లేక సాధించుట ధర్మిగ్రాహకప్రమాణమునకు విరుద్ధమగును. పరశరీరమందు హస్తాది చేష్టలచే ఆత్మ ఉన్నట్లుగా అనుమానింపబడినది. ఆ అనుమానము తనకంటెను వేరైనవానికే వానిని చూపుచున్నది. స్వాత్మా అహం అని ప్రత్యక్షముగా తోచుచున్నది. ఇతరుల శరీరములోనున్న ఆత్మ (అహం అని) ప్రత్యక్షముగా తోచుట లేదు.

యచ్చ శరీరత్వజడత్వకార్యత్వకల్పితత్వైః సర్వశరీరాణాం ఏకస్య అవిద్యాకల్పితత్వముక్తమ్। తదపి సర్వశరీరాణాం అవిద్యాకల్పితత్వస్యైవ అభావాత్ అయుక్తమ్। తదభావశ్చ అబాధితస్య సత్యత్వ ఉపపాదనాత్

యచ్చ చేతనాదన్యస్య జడత్వదర్శనాత్ సర్వచేతనానాం అనన్యత్వముక్తం – తదపి సుఖదుఃఖవ్యవస్థయా భేదోపపాదనా దేవ నిరస్తమ్। యత్తు – మయైవ ఆత్మవన్తి, మదవిద్యాకల్పితాని, అహమేవ సర్వం చేతనజాతం ఇత్యహమర్థస్య ఐక్యముపపాదితం తత్ – అజ్ఞాతస్వసిద్ధాన్తస్య భ్రాన్తిజల్పితమ్। అహం త్వమాద్యర్థవిలక్షణం చిన్మాత్రం హి ఆత్మా త్వన్మతే।

కిఞ్చ నిర్విశేషచిన్మాత్రాతిరేకి సర్వం మిథ్యేతి వదతో మోక్షార్థశ్రవణాదిప్రయత్నో నిష్ఫలః, అవిద్యాకార్యత్వాత్;

నను – అంతఃకరణము వేర్వేరుగా ఉన్నచో ప్రతిసంధానము లేదు. అనగా అహమర్థస్య – అంతఃకరణస్య జ్ఞాతృత్వాత్ – అనగా వారి పక్షములో అహమర్థము అంతఃకరణము – అదియే జ్ఞాత అనుచున్నారు. అంతఃకరణము ప్రతిశరీరమందును వేర్వేరుగా ఉండుటచేతనే ప్రతిసంధానము లేదు. ఆత్మభేదముచేతకాదని చెప్పుట సాధ్యము కాదు. అంతఃకరణమే జ్ఞాతా అని చెప్పినను పూర్వపూర్వకల్పములలో సృష్టింపబడి, నాశమును పొందిన, అంతఃకరణములుగల సనకాదులకు పూర్వప్రతిసంధానము సంభవించుటచే అంతఃకరణభేదము ప్రతిసంధానాభావమునకు హేతువుకానేరదు. అంతఃకరణమునకు జ్ఞాతృత్వమే లేదు. ఆత్మకే జ్ఞాతృత్వము అనుచున్నారు – ఆత్మయే జ్ఞాత. స చ ఆత్మా అహమర్థమేవ. అంతఃకరణము అనునది అహంకారము. అది జడము. కరణమగుటచే శరీరేంద్రియాదులవలెనే అంతఃకరణముకూడ జ్ఞాతకాదు అని వెనుకనే జిజ్ఞాసాధికరణమున చెప్పబడినది. "ప్రయోగశ్చ" అని ఆరంభించి, చెప్పిన అనుమానములలో మూడవదిగా, చెప్పిన అనుమానము "శరీరాంతరాణ్యపి మదవిద్యా కల్పితాని. శరీరత్వాత్, జడత్వాత్ కార్యత్వాత్, కల్పితత్వాద్వా ఏతచ్ఛరీరవత్" అని దానిని "యచ్చ" అని అనువదించి, "తదపి అయుక్తమ్" అని నిరసించుచున్నారు. అనగా, అన్ని శరీరములకును "ఏకస్య అవిద్యాకల్పితత్వం ఉక్తమ్. తదపి అయుక్తమ్" అని అర్థము. శరీరములకు అవిద్యాకల్పితత్వము సిద్ధించినచో ఏకావిద్యాకల్పితత్వము సిద్ధించును. కాని అదియే లేదు. సపక్షముగా (దృష్టాంతముగా) చెప్పబడిన శరీరము అవిద్యాపరికల్పితముగా లేదుకనుక దృష్టాంతమునకు సాధ్యవికలత్వము వచ్చినది. "అవిద్యాకల్పితాభావాత్ – దేనివలన చెప్పబడుచున్నదనగా – అబాధితముగా నున్నందున– బాధింపబడకుండ ఉన్నచో, అది సత్యము అని చెప్పబడుటచేతనే అని వివరించి చెప్పబడినది.

యచ్చ– చేతనునికంటెను వేరైనది జడముగా నుండుటచేత సర్వచేతనానామనన్యత్వము చెప్పబడినది. సర్వచేతనములును ఒకటే అని చెప్పబడినది. అదియును సుఖదుఃఖములు ఒక్కొక్కరికిని వేరుగా ఉండుటచేత అనగా ఒకరు సుఖమనుభవించునపుడు అందరును సుఖమునే అనుభవించుచున్నారని చెప్పుటకును వీలు లేదు కదా! ఒకరు సుఖించుచున్నపుడు మరొకరు దుఃఖించుచుండవచ్చును. మరియొకరు వేరువిధముగా సుఖమును అనుభవించుట చూచుచున్నాము గనుక, సుఖదుఃఖవ్యవస్థచే భేదమును – ప్రతిశరీరమునను ఉండు ఆత్మలు వేర్వేరుగా నుండుట యను భేదము ఉపపాదింపబడుటచే సర్వచేతనులకును అనన్యత్వము చెప్పుట నిరసింపబడినది.

యత్తు– "మయైవ ఆత్మవన్తి మదవిద్యా కల్పితాని అహమేవ సర్వం చేతనజాతమ్" అని అహమర్థమునకు ఐక్యము చెప్పబడినది. అది తనయొక్క సిద్ధాంతమును గురించి బాగుగా తెలియనివాని భ్రాన్తిజల్పితము. ఎందులకనగా, మీమతమందు అహం, త్వమాద్యర్థవిలక్షణం చిన్తమాత్రస్వరూపము గదా ఆత్మ!

శుక్తికా రజతాదిషు రజతాది ఉపాదానాదిప్రయత్నవత్। మోక్షార్థప్రయత్నో వ్యర్థః; కల్పితాచార్యాయత్త జ్ఞానకార్యత్వాత్, శుకప్రహ్లాద వామదేవాదిప్రయత్నవత్। తత్త్వమస్యాదివాక్యజన్యజ్ఞానం న బంధనివర్తకమ్, అవిద్యాకల్పితవాక్యజన్యత్వాత్, స్వయం అవిద్యాత్మకత్వాత్, అవిద్యాకల్పితజ్ఞాత్రాశ్రయత్వాత్, కల్పితాచార్యాయత్తశ్రవణజన్యత్వాద్వా స్వాప్నబన్ధనివర్తనవాక్యజన్యజ్ఞానవత్।

కిఞ్చ నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మ మిథ్యా, అవిద్యాకార్యజ్ఞానగమ్యత్వాత్, అవిద్యాకల్పితజ్ఞాత్రాశ్రయ

కిఞ్చ– నిర్విశేషచిన్మాత్రాతిరేకి సర్వం (వేరైనవారందరును) మిథ్య అని చెప్పు మీరు మోక్షార్థము శాస్త్రశ్రవణాది ప్రయత్నములను చేయుట వ్యర్థమే గదా! అవిద్యాకార్యము గనుక, శుక్తికారజతస్థలమున ముత్యపు చిప్పను చూచి వెండి అని భ్రమించియున్నపుడు రజతమును –వెండిని ఎత్తి తెచ్చు ప్రయత్నము చేయుట వంటిదే. మోక్షార్థప్రయత్నము అవిద్యాకల్పిత ఆచార్యాయత్త జ్ఞానకార్యమగుటచేత వ్యర్థము. శుక, ప్రహ్లాద వామదేవాదుల ప్రయత్నము వంటిదే. "తత్త్వమసి" –వంటి వాక్యములచే కలుగు జ్ఞానము అవిద్యాకల్పిత వాక్యముచేత కలిగిన జ్ఞానమగుటచేత బంధనివర్తకము కానేరదు. అనగా, అవిద్యామూలత్వమును ఆశ్రయించియుండుటచే, తత్త్వమస్యాది వాక్యజన్యజ్ఞానమునకు అజ్ఞానానివర్తికత్వ ప్రసంగము వచ్చునని అర్థము. సంవిత్సిద్ధిలో శ్రీ ఆళవందారులు ఈ క్రింది శ్లోకమును ప్రసాదించిరి.

శ్లో. అభావిన్యేవ సా పశ్చాద్భావినీత్యుపదిశ్యతామ్ ।
సన్తి హి స్వప్నదృష్టాని దృష్టాన్తవచనాని తే॥

దీని ముఖ్యార్థమేమనగా, ప్రయాసలేక ముక్తియనునది కలుగదు అని సాధించుటలో ప్రయాసము స్వీకరించుదువుగదా! ఎందుకనగా, అధ్యాత్మవిద్యచే శుక, ప్రహ్లాద, వామదేవాదులకు పూర్వమే ముక్తి లభించెను. ఇక కలుగదు అని ఎట్లు చెప్పుచున్నారో, అట్లే మీకు తత్త్వమసి అనువాక్యముచే కలిగిన జ్ఞానముకలిగిన పిదప లభింపదగిన ఆ ముక్తి మిథ్యయే గదా! అనగా యథార్థముగా లభించదు అనియే చెప్పుచున్నారు.

అయ్యా! నా తత్త్వజ్ఞాననిష్పాద్యమైన ముక్తిని మిథ్య అని ఎట్లు చెప్పుదురు? అన్నచో, "భవదీయం తత్త్వజ్ఞానం న అవిద్యానివర్తకం తత్త్వజ్ఞానత్వాత్ – స్వప్నజ్ఞానవత్"– ఆ తత్త్వజ్ఞానము స్వప్నములో కలిగిన తత్త్వజ్ఞానమువంటిది గనుక, మీ తత్త్వజ్ఞానము అవిద్యానివర్తకము కానేరదు – అని, మీరు చెప్పు పద్ధతి అనుమానముచే సాధించెదమని గదా అని పరిహసించుచున్నారు.

అవిద్యాకల్పితజ్ఞాతను ఆశ్రయించియుండుటచేతగాని, లేక కల్పిత ఆచార్యునివద్దవిని–శ్రవణము చేసి పొందినది యగుటచే, స్వయం– ఆ జ్ఞానముకూడ అవిద్యగనే యుండుటచేత– అనగా అవిద్యాకల్పితజ్ఞాతను ఆశ్రయించినందున– తెలుసుకొనినవానిని పొందియుండుటచేత అవిద్యాకల్పితాచార్యాయత్త (ఆచార్యాధీన మైన) శ్రవణమువలన కలిగినది అనుటచే అది స్వప్నమందు కలిగిన బంధనివర్తనవాక్యజన్యజ్ఞానము వంటిది.

బ్రహ్మవ్యతిరిక్తమైన సర్వము మిథ్యయని చెప్పువారు రెండువిధములుగా చెప్పుదురు. "బ్రహ్మ న వేదాన్తైః ప్రతిపాద్యతే, అపితు భేదనిషేధ ఏవ క్రియతే – ఇతి, స్వరూపపరవాక్యైః ప్రతిపాద్యతే ఇతి చ" – బ్రహ్మము వేదాంతముచే ప్రతిపాదింపబడుట లేదు. వేదాంతము భేదనిషేధమునే చేయుచున్నది. స్వరూపపరవాక్యములు బ్రహ్మమునుగురించి చెప్పుచున్నవి అనుచున్నారు.

వీటిలో స్వరూపపరవాక్యములు, బ్రహ్మమును ప్రతిపాదించుచున్నవి అనిచెప్పు పక్షమున అనిష్టమును "కించ"

జ్ఞానగమ్యత్వాత్, అవిద్యాత్మకజ్ఞానగమ్యత్వాద్వా , యదేవం, తత్తథా, యథా స్వాప్నగంధర్వనగరాదిః । న చ నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మ స్వయం ప్రకాశతే, యేన న ప్రమాణాంతరమపేక్షతే। యత్తు ఆత్మసాక్షికం స్వయంప్రకాశ జ్ఞానం దృశ్యతే, తత్తు జ్ఞేయవిశేషసిద్ధిరూపం జ్ఞాతృగతమేవ దృశ్యత ఇతి పూర్వమేవోక్తమ్ । యాని చ తస్య నిర్విశేషత్వసాధకాని యౌక్తికాని, జ్ఞానాని ఉపన్యస్తాని – తాని చ అనన్తరోక్తైః అవిద్యాకార్యత్వాత్ ఇత్యాదిభిః అనుమానైః నిరస్తాని। న చ నిర్విశేషచిన్మాత్రస్య అజ్ఞానసాక్షిత్వం అహంకారాది జగద్భ్రమశ్చ ఉపపద్యతే। సాక్షిత్వ భ్రమాదయోऽపి, హి జ్ఞాతృగతా దృష్టాః, న జ్ఞప్తిమాత్రగతాః । న చ తస్య ప్రకాశత్వం స్వాయత్తప్రకాశతా వా సిద్ధ్యతి. ప్రకాశో హి కస్యచిత్పురుషస్య కఞ్చనార్థవిశేషం ప్రతి సిద్ధిరూపో దృశ్యతే। తత ఏవ హి తస్య స్వయంప్రకాశతా ఉపపాద్యతే భవద్భిరపి। న చా ఏతాదృశస్య నిర్విశేషస్య ప్రకాశతా సంభవతి ।

యః పునః స్వగోష్ఠీషు. అపరమార్థాదపి పరమార్థకార్యం దృశ్యత ఇత్యుద్ఘోషః – సోऽపి తానికార్యాణి

అని ఆరంభించి చెప్పుచున్నారు. నిర్విశేషచిన్మాత్ర బ్రహ్మము మిథ్య, అవిద్యాకార్యజ్ఞానముచేత తెలియబడినదగుటచే అవిద్యాకల్పితజ్ఞాతను ఆశ్రయించియున్న జ్ఞానగమ్యత్వముచేత–(ఆ అవిద్యాకల్పితజ్ఞాతయొక్క జ్ఞానముచేత తెలియబడునదిగా నుండుటచేత; అనగా అవిద్యాత్మకజ్ఞానముచే తెలియబడునదిగా నుండుటచేత – అట్టి జ్ఞానము భ్రమచే కనబడు స్వప్నగంధర్వనగరాదులను గురించిన జ్ఞానము వంటిది అని చెప్పుచున్నారు. అనగా, ఆకాశమందు కొన్ని సమయములలో పెద్దపెద్ద భవనములున్నట్లు (భ్రమచే) అనిపించును. అట్టి భ్రమచే కలిగిన ఆ దృశ్యమును గంధర్వుల కోట అందురు. నిజముగా అట్టిదేమియు లేదుగదా! భ్రమచేతనే మనకు ఆ విధముగా తోచుచున్నది.

అంతేకాక, న చ నిర్విశేషచిన్మాత్రబ్రహ్మమనునది స్వయం ప్రకాశతే – నిర్విశేషచిన్మాత్రమైన బ్రహ్మము ప్రకాశితమగుటకు ప్రమాణాంతరమును అపేక్షించదుకనుక; –స్వయముగా ప్రకాశించదని కూడ తేలినది. ఏదైతే ఆత్మసాక్షికముగా అహం అహం అనుచు స్వయంప్రకాశజ్ఞానము కనబడుచున్నదో అదియే జ్ఞేయవిశేషసిద్ధిరూపము (తెలియబడువాటిలో విశేషవస్తువు ఒకటి సిద్ధించుచున్నది) అనగా, జ్ఞేయవిశేషవ్యవహారానురూపము సిద్ధించుచున్నది. అది జ్ఞాతృగతమే అని పూర్వమే జిజ్ఞాసాధికరణమునందే చెప్పియున్నామనుచున్నారు.

ఆ పరబ్రహ్మమునకు నిర్విశేషత్వమును సాధించుటకు ఏయే యుక్తులచే ఏయే జ్ఞానములు చెప్పబడుచున్నవో వాటిఫలితముగా చెప్పబడిన అవిద్యాకార్యత్వాత్ ఇత్యాది అనుమానములచే – తర్కములచే నిరసింపబడినవి. అనగా, అవిద్యాకార్యత్వాది హేతువులచే స్వాభీష్టార్థసాధకత్వము నిరస్తమైనదని అర్థము.

పైగా, నిర్విశేషస్య చిన్మాత్రస్య అజ్ఞాన సాక్షిత్వమ్ – అనగా అహంకారాదిజగద్భ్రమముకూడ ఉపపన్నము కానేరదు. సాక్షిత్వభ్రమము మొదలైనవియు జ్ఞాతృవిశేషమునకే యుండుట చూచుచున్నాము గదా!

జ్ఞానమాత్రమునకు సాక్షిత్వభ్రమాదులు కలుగవు. దానికి ప్రకాశత్వము, స్వాయత్తప్రకాశతయు సిద్ధించదు. ప్రకాశమనునది ఒక పురుషునికి ఒక పదార్థవిశేషమును గురించి– సిద్ధిరూపో దృశ్యతే– ఆ వస్తువు ఉన్నది అని తెలియుట. అట్లు తెలియుటచేతనే గదా దానికి స్వయంప్రకాశత అనునది మీచేగూడ ఉపపాదింపబడుచున్నది. అనగా, స్వసంబంధాత్ అర్థాన్తరే తద్ధర్మవ్యవహారహేతుత్వాత్ అను హేతువుచే ఉపపాదించుచున్నారు. ఇట్లు లేని నిర్విశేషమునకు ప్రకాశత సంభవించదు. అనగా, నిర్విశేషత్వముచే కర్మకర్తృరహితునికి ప్రకాశత సంభవించదని అర్థము. తాదృశస్య అను పాఠమందు తాదృశస్య కర్మకర్తృసహితో యః ప్రకాశతే – కర్మ, కర్తలతో చేరియే ఏది

సర్వాణి అబాధితకల్పాని వ్యావహారికసత్యాని, వస్తుతః అవిద్యాత్మకాన్యేవ ఇతి స్వాభ్యుపగమాదేవ నిరస్తః, అస్మాభిరపి సర్వత్ర పరమార్థాదేవ కారణాత్ సర్వకార్యోత్పత్తిం ఉపపాదయద్భిః పూర్వమేవ నిరస్తః। న చ త్వయా ఏషాం అనుమానానాం శ్రుతివిరోధో వక్తుం శక్యతే; శ్రుతేరపి అవిద్యాకార్యత్వేన అవిద్యాత్మకత్వేన చ ఉక్తదృష్టాన్తేభ్యో విశేషాభావాత్ ॥

యత్తు బ్రహ్మణః అపారమార్థజ్ఞానగమ్యత్వేऽపి, పశ్చాత్తనబాధాదర్శనాత్ బ్రహ్మ సత్యమేవేతి – తదసత్, దుష్టకారణజన్య జ్ఞానగమ్యత్వే నిశ్చితే సతి, పశ్చాత్తనబాధాదర్శనస్య అకిఞ్చిత్కరత్వాత్; యథా శూన్యమేవ తత్త్వమితి వాక్యజన్యజ్ఞానస్య పశ్చాత్తనబాధాదర్శనేऽపి దోషమూలత్వనిశ్చయాదేవ తదర్థస్య అసత్యత్వమ్। కిఞ్చ "నేహ నానాऽస్తి కిఞ్చన"(కఠ.2-4-11) "విజ్ఞానమానందం బ్రహ్మ"(బృ.27-28)ఇతి విజ్ఞానమాత్రాతిరిక్తస్య కృత్స్నస్య వస్తుజాతస్య నిషేధకత్వేన సర్వస్మాత్ పరత్వాత్ పశ్చాత్తనబాధాదర్శనముచ్యతే। శూన్యమేవ తత్త్వమితి తస్యాప్యభావం వదతః తస్మాత్పరత్వేన పశ్చాత్తనబాధో దృశ్యతే। సర్వశూన్యత్వా- తిరేకినిషేధాసంభవాత్ తస్యైవ పశ్చాత్తనబాధాదర్శనమ్। దోషమూలత్వం తు ప్రత్యక్షాదీనాం వేదాన్తజన్మనః, సర్వశూన్యజ్ఞానస్యాపి అవిశిష్టమ్। అతః సర్వం విజ్ఞానజాతం

ప్రకాశించుచున్నదో, దానికి నిర్విశేషత్వమనునది అభిమతమైనచో అది సిద్ధించదు అని అర్థము.

యత్ పునః – మీ గోష్ఠిలో అపరమార్థమునుండికూడ (నిజముగా లేని వస్తువులనుండికూడ) పరమార్థకార్యం కనబడుచున్నది అని చెప్పుట సరికాదు. ఎందుకనగా, మీరే "ఆ కార్యములన్నియు, అబాధితకాల్పనికవ్యావహారిక సత్యములు, వస్తుతః – యథార్థంగా, అవిద్యాత్మకములే (నిజమైనవి కావు)" అని చెప్పుటచేత "పరమార్థకార్యం దృశ్యతే" అని చెప్పుట నిరసింపబడుచున్నది. మేముచెప్పుఅనుమానములకు శ్రుతివిరోధము చెప్పుట మీకు సాధ్యముకాదు. మీ మతములో శ్రుతికూడ అవిద్యాకార్యమే యగుటచేత, అవికూడ అవిద్యాత్మకములే గనుక, వెనుక చెప్పబడిన దృష్టాంతముల కంటె విశేషము ఒక్కటియు లేదు. అనగా ప్రబల విరోధమున్నచోగదా! మా అనుమానములు దుర్బలమగును!

యత్తు – బ్రహ్మము అపారమార్థికజ్ఞానముచే తెలియబడునదిగా ఉన్నను, పశ్చాత్తనబాధము లేదుగనుక బ్రహ్మము సత్యమే. అనగా శుక్తిని చూచినపుడు, రజతమని భ్రమము కలుగుచున్నది. ఆక్కడ 'నేదం రజతమ్' అని తరువాత బాధము కలుగుచున్నది. కనుక దానిని మిథ్య అనుచున్నాము. అటువంటి పద్ధతిలో ఇచ్చట పశ్చాత్తనబాధము లేదుగనుక, అని అర్థము. ఈ విధముగా చెప్పుట సరికాదు. ఇది దుష్టకరణజన్యజ్ఞానము అని నిశ్చయించినపుడు పశ్చాత్తనబాధము ప్రయోజనము లేనిదే యగును. బౌద్ధులలో మాధ్యమికుడు చెప్పు శూన్యమే తత్త్వమను వాక్యజన్యజ్ఞానమునకు పశ్చాత్తనబాధము కనబడకపోయినను దోషమూలమే ఈ జ్ఞానము అను నిశ్చయముచే ఆ అర్థమునకు అసత్యత్వము చెప్పబడుచున్నది. ఇట్లు పశ్చాత్తనబాధమును అభ్యుపగమము చేసి దూషణము చెప్పిరి.

ఇక "తదనభ్యుపగమేన"– దానిని ఒప్పుకొనకుండ కిఞ్చ అని ఆరంభించి దూషణమును చెప్పుచున్నారు. "నేహనానాऽస్తి కించన" (నానావస్తువులు ఏమియు లేవు), "విజ్ఞానమానందం బ్రహ్మ" అని విజ్ఞానమాత్రమే తప్ప ఇతరవస్తుజాతములన్నియు నిషేధింపబడుటచేత అదియే అన్నిటికంటె పరమైనదిగా (చిట్టచివరిదిగా) నుండుటచేత పశ్చాత్తనబాధము కనబడలేదని చెప్పుచున్నాము అన్నచో, "శూన్యమేవ తత్త్వం" అని మీచే చెప్పబడిన విజ్ఞానమాత్ర అస్తిత్వమునకును అభావము చెప్పుటచే అదియే గొప్పదియైనదిగనుక, పశ్చాత్తనబాధ ముండుట చూచుచున్నాము. సర్వశూన్యత్వాతిరేకి నిషేధాసంభవాత్ – నిషేధమనునది సంభవింపదుగనుక దానికే పశ్చాత్తనబాధదర్శనము అనునది

పారమార్థికజ్ఞాతృగతం, స్వయం చ పరమార్థభూతం అర్థవిశేష సిద్ధిరూపం; తత్ర కిఞ్చిత్ జ్ఞానం దోషమూలమ్; దోషశ్చ పరమార్థః; కిఞ్చిచ్చ నిర్దోషం పారమార్థికసామగ్రీజన్యమ్ ఇతి యావన్నాభ్యుపేయతే – న తావత్ సత్యమిథ్యార్థవ్యవస్థా, లోకవ్యవహారశ్చ సేత్స్యతి। లోకవ్యవహారో హి పారమార్థికో భ్రాన్తిరూపశ్చ పారమార్థికజ్ఞాతృగత అర్థవిశేషసిద్ధిరూపప్రకాశపూర్వకః; నిర్విశేషసన్మాత్రస్య తు పారమార్థికస్య అపారమార్థికస్య చ ప్రతిభాసాదేః హేతుత్వాసంభవాత్ లోకవ్యవహారో న సంభవతి ॥

యచ్చ – తైః నిరధిష్ఠానభ్రమాసంభవాత్ సర్వాధ్యాసాధిష్ఠానస్య సన్మాత్రస్య పారమార్థికత్వముక్తమ్ – తదపి దోష– దోషాశ్రయత్వ–జ్ఞాతృత్వ–జ్ఞానానాం అపారమార్థ్యేऽపి భ్రమోపపత్తివత్ అధిష్ఠానాపారమార్థ్యేऽపి భ్రమోపపత్తేః నిరస్తమ్ ॥ అథ– అధిష్ఠానాపారమార్థ్యేऽపి న క్వచిద్భ్రమో దృష్ట ఇతి సన్మాత్రస్య పారమార్థికత్వం అవశ్యాశ్రయణీయమితి మన్యసే – హన్త! తర్హి దోషదోషాశ్రయత్వజ్ఞాతృత్వజ్ఞానానాం అపారమార్థ్యేऽపి న క్వచిద్భ్రమో దృష్ట ఇతి

సంభవించును. ప్రత్యక్షాదులకు దోషమూలత్వమును చెప్పుట "వేదాంతజన్మనః సర్వశూన్యజ్ఞానస్యాపి అవిశిష్టమ్" – ప్రత్యక్షాదిప్రమాణము వేదమునందును సవిశేషపరవాక్యజాతములను వదలి నిషేధపరవాక్యప్రాబల్యముగదా మీచే చెప్పబడినది! వాటిలో విధిరూపముగా నుండుటచే పూర్వమున్నవి దుర్బలములు. నిషేధరూపముగా ఉండుటచే తరువాత వచ్చినవాక్యములు గనుక ప్రబలములు. ఇది సర్వశూన్యవాదికియే తగును అని తాత్పర్యము.

అతః – అందుచే విజ్ఞానజాతం – అన్ని జ్ఞానములును పారమార్థికజ్ఞాతృగతములే. అనగా జ్ఞాతలోనున్నవే. స్వయం చ– ఆ జ్ఞానముకూడ, పరమార్థభూతమైనదే, అనగా సత్యమైనదే. అర్థవిశేషసిద్ధిరూపము. వాటిలో కొన్ని జ్ఞానములు దోషమూలములు. దుష్టకారణజన్యములు. దోషము పరమార్థమే. కొన్ని జ్ఞానములు నిర్దోషములు. పారమార్థికసామగ్రీ– యథార్థమైన ఇంద్రియాది కరణజన్యమని మీరు ఒప్పుకొననంతవరకును సత్యమని చెప్పు అర్థవ్యవస్థయు. లోకవ్యవహారమును సిద్ధించదు. ఆరంభములోనున్న "అతః" అనుపదమును ఇచ్చట చేర్చి అన్వయించి "అతః న సేత్స్యతి" – అని అర్థమును చెప్పవలెను. లోకవ్యవహారమే అన్నచో, పారమార్థికాంశమై, భ్రాన్తిరూపమై యున్నవియు, యథార్థముగా నున్న జ్ఞాతృగత అర్థవిశేషసిద్ధిరూపప్రకాశపూర్వకమైనదే నిర్విశేషసన్మాత్రస్య పారమార్థిక, అపారమార్థిక ప్రతిభాసాదులకు హేతుత్వాసంభవాత్ – లోకవ్యవహారమనునది, సిద్ధించదు. అనగా, నిర్విశేషజ్ఞానమునకు జ్ఞాతృత్వాభావాత్ – జ్ఞాతగాలేకపోయినందున ప్రతిభాసహేతువు కాదు. జ్ఞాతృగతజ్ఞానమే స్వపరవ్యవహారహేతువులుగా ఉండుట చూచుచున్నాము.

యచ్చ – నిరధిష్ఠానభ్రమము సంభవించదుగనుక, వారు సర్వాధ్యాసములకును అధిష్ఠానమైన సన్మాత్రమునకు మాత్రమే పారమార్థికత్వమును చెప్పుచున్నారు. అదియును దోషాశ్రయత్వజ్ఞాతృత్వజ్ఞానములే, అపారమార్థ్యములుగా నున్నను, బ్రహ్మము ఉపపత్తిగావచ్చునని చెప్పుటతో నిరసింపబడినది.

అథ= అధిష్ఠానము అపరమార్థమన్నచో అచ్చట భ్రమమును చూచుటలేదనుటచే, సన్మాత్రమునకు పారమార్థికత్వము అవశ్యము ఒప్పుకొనవలెనని "అథ మన్యతే" అని నీవు భావించినచో అయ్యో! అట్లైనచో దోష,దోషాశ్రయత్వ, జ్ఞాతృత్వజ్ఞానములు అపారమార్థములు అయినను, ఎక్కడను, భ్రమము కనబడలేదు అనుటచే, దర్శనమునకు అనుగుణముగా – మనము చూచు విధములో అవియును పరమార్థములేనని అవశ్యము ఆశ్రయణీయము– ఒప్పుకొనవలెను అనుటచే "న కశ్చిత్ విశేషః– అన్యత్ర తత్సంభవాత్ అయమభిప్రాయః" – అధిష్ఠానము అపరమార్థమన్నచో అపారమార్థ్యమైన అధిష్ఠానమునకు వేరొక అధిష్ఠానము కావలసివచ్చును గనుక అనవస్థ వచ్చును, అందుచే ఈవిధముగా చెప్పుట సరికాదు.

దర్శనానుగుణ్యేన తేషామపి పారమార్థ్యం అవశ్యాశ్రయణీయమితి న కశ్చిద్విశేషః అన్యత్ర తత్సంభవాత్।

యత్తు భేదపక్షేऽపి అతీతకల్పానాం ఆనన్త్యాత్ సర్వేషాం ఆత్మనాం ముక్తత్వేన బద్ధాసంభవాత్ బద్ధముక్తవ్యవస్థా న సంభవతి ఇతి – తత్ ఆత్మానన్త్యేన పరిహృతమ్ । యత్తు ఆత్మనాం భిన్నత్వే మాషసర్షపఘటపటాదివత్ సఙ్ఖ్యావత్త్వం అవర్జనీయమితి – తత్ర ఘటాదీనామపి అనన్తత్వాత్ దృష్టాన్తః సాధ్యవికలః స్యాత్॥ దశ ఘటాః, సహస్రం మాషాః ఇతి సఙ్ఖ్యావత్త్వం దృశ్యత ఇతి చేత్ – సత్యమ్ ; తత్తు న ఘటాదిస్వరూపగతమ్; అపితు దేశకాలాద్యుపాధిమృద్ఘటాదిగతమ్, తాదృశం తు సఙ్ఖ్యావత్త్వం ఆత్మానం అభ్యుపగచ్ఛామః। న చ తావతా

అపరమార్థమనగా దానికిని దోషాంతరము కావలసివచ్చుచున్నదని అనవస్థ వచ్చును. అచ్చట స్వరూపము అనాది అని సమాధానము చెప్పినచో ఇచ్చటకూడ ఆ సమాధానము తుల్యమే యగును.

యత్తు – భేదమును చెప్పువారి పక్షమునకూడ గడచిన కల్పకాలములు అనేకములు, అనంతములగుటచే, ఒక కల్పమునకు ఒక జీవుడు ముక్తుడైనను అన్ని ఆత్మలును ముక్తులైయుండును గనుక బద్ధులు అని చెప్పుటకు ఎవరును మిగలకపోవును. అట్లు బద్ధముక్తవ్యవస్థయే సంభవింపదు. ఈ ఆక్షేపమునకు ఆత్మలు అసఙ్ఖ్యేయములు – లెక్కకు మించినవి అని ఆత్మలకు ఆనన్త్యము చెప్పుటచేతనే బద్ధాత్మలు ఈనాటికిని యున్నవి అని పరిహారము చెప్పబడినది. బద్ధాత్మలు వేరువేరైనవిగదా యన్నచో, మినుములు, ఆవాలు, ఘటములు పటములు మొదలైనవాటివలె సంఖ్యాత్వమును అంగీకరించవలెను అను వాదము యుక్తియుక్తము గాదు. ఘటాదులును అనేకములు అనంతములుగనుక దృష్టాంతమునకు సాధ్యమునకు పొందిక లేక వేరు వేరగును. పది ఘటములు వెయ్యి మాషములు అని సంఖ్యావత్త్వం కనబడుచున్నది గదా! అన్నచో, నిజమే, అవి ఘటాదుల స్వరూపమును బట్టినవి కావు. పరంతు – ఈ దేశములో ఇప్పటి కాలములో అనగా ఇప్పటి దేశకాలపరిస్థితులలో పది ఘటములే యున్నవి, అని చెప్పుటచే దేశకాలోపాధులతో నున్న ఘటమును మాత్రమే చెప్పునుగాని అన్నిలోకములలో, అన్ని కాలములలోనంతటను కలసి పది ఘటములే యున్నవి అని చెప్పుటకాదు. ఆదిపదముచేత దీనికి ఈతడు తయారు చేసినవి పది ఘటములు అని చెప్పవచ్చును. అట్టి సంఖ్యావత్త్వము ఆత్మలకును ఉన్నదని అంగీకరించుచున్నాము. అనగా, ఈ ఇంటిలో పదిమందియున్నారు, ఈ వీధిలో అయిదువేలమంది ఉన్నారు, ఈ నగరమున ఏబదివేలమంది యున్నారు అని ఉపాధిభేదమునుబట్టి సంఖ్యాభేదమును చెప్పుదుము.

అనగా, మాషసర్షపాదులు ఒక్కొక్కదానిలోను ఒక్కొక్క జాతియందును అనంతములు, అన్నియు చేరియు అనంతములు. ముక్తులును అనంతములే – లెక్కకు అందనివారే. బద్ధముక్తసంఘాతములు కలసి "సర్వే చ ఆత్మానః అనన్తాః" – కనక ఆత్మలను విడదీసి చెప్పినను, కలిపి చెప్పినను, లెక్కకు మించినవారే అనంతమైనవారే అని అర్థము. అన్ని ఆత్మలును ప్రత్యేకము– వేరువేరుగా ఏకత్వసంఖ్యగా ఉన్నదిగనుక, మేము సంఖ్యాత్వమును నిషేధించలేదు. ద్విత్వాదిసంఖ్యయొక్క అవధినే– అంతమునే నిషేధించుచున్నాము. అతీతకల్పములు అనంతములగుటచేత ఒక కల్పమందు ఒక ఘటమున్నను, ఆ ఘటములు ఉండుట సిద్ధించుననుటచే దృష్టాంతము సాధ్యమునకు తగినది కాకపోయి వ్యత్యస్తమగును. దీనిచే సర్వముక్తిప్రసంగము వచ్చునని చెప్పుటకు లేదు. ఆత్మస్వరూపము అనంతముగనుక అందరును ముక్తిని పొందియున్నారని చెప్పుటకు వీలుగాదు. అనగా దేశాద్యుపాధి లేకపోయినను, ఆత్మస్వరూపమాత్రము అసంఖ్యేయము గనుకనే అని అర్థము.

యత్తు – ఆత్మనాం భిన్నత్వే– ఆత్మలు వేర్వేరు అన్నచో ఘటాదులవలె జడత్వ, అనాత్మత్వ, క్షయిత్వ(నాశ)ములు

సర్వముక్తిప్రసఙ్గః; ఆత్మస్వరూపస్య ఆనన్త్యాత్। యత్తు – ఆత్మనాం భిన్నత్వే ఘటాదివత్ జడత్వ అనాత్మత్వక్షయిత్వప్రసఙ్గ ఇతి – తదయుక్తమ్; ఏకజాతీయానాం భేదస్య తజ్జాతీయానాం జాత్యన్తరీయత్వ అనాపాదకత్వాత్। న హి ఘటానాం భేదః తేషాం పటత్వమాపాదయతి। యత్తు – భిన్నత్వే వస్తుతః పరిచ్ఛేదాత్ దేశకాలాభ్యామపి పరిచ్ఛేదో బ్రహ్మణః ప్రసజ్యత ఇతి అనన్తత్వం బ్రహ్మణో న సిద్ధ్యతీతి – తదయుక్తమ్, వస్తుతః పరిచ్ఛిన్నానామపి దేశకాలపరిచ్ఛేదస్య న్యూనాధికభావేన అనియమదర్శనాత్; దేశకాలసంబంధేయత్తాయాః ప్రమాణాన్తరాయత్తనిర్ణయత్వేన బ్రహ్మణః సర్వదేశకాలసంబంధస్యాపి ప్రమాణాన్తరాత్; ఆపాతతో విరోధాభావాత్। వస్తుతః పరిచ్ఛేదమాత్రాదపి సర్వప్రకార పరిచ్ఛేద రహితత్వాభావాత్ ఆనన్త్యసిద్ధిః ఇతి చేత్ – తద్భవతోపి విద్యావిలక్షణత్వం బ్రహ్మణః అభ్యుపయతః సమానమ్। అతః సతో అవిద్యావిలక్షణత్వ అభ్యుపగమాత్ బ్రహ్మణోऽపి భిన్నత్వేన భేదప్రయుక్తాదోషాః సర్వే తవాపి ప్రసజ్యేరన్।

వచ్చు ప్రసంగముండుననుట యుక్తము కాదు. ఒకే జాతిలోనున్న వస్తువుల భేదమునకు ఆ జాతికి చెందినవాటికి జాత్యన్తరీయత్వము – వేరుజాతిలో నుండుట వచ్చునని ఆపాదించకూడదు. ఘటాదులయొక్క భేదము వాటికి పటత్వమును కలిగించదు. యత్తు భిన్నత్వే – దేశకాలాపరిచ్ఛిన్నమైన బ్రహ్మమునకు వస్తువైలక్షణ్యమును అంగీకరించినచో దేశకాల పరిచ్ఛేదమునుకూడ అంగీకరించవలసివచ్చునన్నచో, బ్రహ్మమునకు అనంతత్వము సిద్ధించదు అని చెప్పుచున్నారు. అనగా ఇదం ఘటం న భవతి– ఘటము పటము కాదు అని సామానాధికరణ్యానర్హత్వము – ఒకటిగా నుండుటకు అనర్హమైనవిగా నుండుట వస్తుపరిచ్ఛేదము అని అద్వైతుల అభిప్రాయమని జ్ఞప్తికి తేబడినది. సిద్ధాంతి సర్వవస్తువిలక్షణుడు అని వస్తుపరిచ్ఛేదమునకు అర్థముచెప్పుచున్నాడు. ఇది అద్వైతులకు అభిమతముకాదు. ఒక వస్తువునకు విపరీతరూపమై యుండుట వస్తుపరిచ్ఛేదమన్నచో నిర్విశేషత్వమునకు విరోధమగును. కనుక అద్వైతులు స్వాభిమతవస్తుపరిచ్ఛేదమునకు దేశకాలపరిచ్ఛేదప్రయోజకత్వము– హేతువు అని చెప్పుటచే దేశకాలపరిచ్ఛేదములు వచ్చును అని చెప్పియున్నారు, అనగా, దేశకాలపరిచ్ఛేదమునకు వస్తుపరిచ్ఛేదమును హేతువుగా భావించుచున్నారు. బ్రహ్మము దేశకాలాపరిచ్ఛిన్నమైనది. వస్తుత్వపరిచ్ఛిన్నత్వము సిద్ధించినచో దేశకాలాపరిచ్ఛిన్నత్వము సిద్ధించును. కనుక వస్తుపరిచ్ఛేదమును అంగీకరించుట కుదరదని చెప్పుటను తదయుక్తం అని ఆరంభించి దూషించుచున్నారు. వస్తుతః పరిచ్ఛిన్నములైనవాటికి దేశకాల పరిచ్ఛేదములకు న్యూనాధికభావేన అనియమదర్శనముచే వస్తుపరిచ్ఛేదము కారణము కానేరదు, అప్రయోజకము అని అభిప్రాయము. పరమార్థతకంటెను అన్యత్వము– వేరైనది, వస్తుపరిచ్ఛేదము. అది బ్రహ్మవిషయములో లేదన్నచో అది యుక్తముకాదు. పరమార్థాత్ అన్యత్వం(యథార్థతకంటె వేరైనది) మిథ్యాత్వము(మిథ్య) అది బాధ్యము. అది ఒకప్పుడు నివృత్తమగుచున్నదన్నచో కాలపరిచ్ఛేదనమునకుచేరును. కనుక విలక్షణత్వమాత్రము వస్తుపరిచ్ఛేదమని మీరు చెప్పవలెను. సరియే అతః అవిద్యావిలక్షణబ్రహ్మణః వస్తుపరిచ్ఛేదప్రసంగము దుర్వారము. ఇంతవరకును అవిద్యకును బ్రహ్మమునకును భేదమును అంగీకరించలేదు అన్నచో దూషణము చెప్పబడినది. అనగా తనయొక్క పక్షము ఖండింపబడినది. అందుచే దుర్బలమన్న భేదము ఉన్నదా? లేదా? భేదమున్నదన్నచో భేదత్వమును అంగీకరించినట్లే. లేదన్నచో పరపక్షమే ప్రబలమగును. వారిమతము వేరు అని ఖండించవీలు లేకపోవుటచే మీచేతకూడ ప్రత్యర్థిపక్షము అంగీకృతమే యగును. ఆ భేదము అపారమార్థికము – నిజము కాదన్నను, పరపక్షము ప్రబలమేయగునని తాత్పర్యము.

దేశకాలసంబంధ ఇయత్తాయా : ప్రమాణాంతరములతో నిర్ణయించియుండుటచే బ్రహ్మమునకు సర్వదేశకాల సంబంధమును పొందియున్న ప్రమాణాంతరములచేత ఆపాతతః విరోధము లేదు. వస్తుతః పరిచ్ఛేదమాత్రముచేతకూడ

యది అవిద్యావిలక్షణత్వం నాభ్యుపేయతే; తర్హి అవిద్యాత్మకమేవ బ్రహ్మ స్యాత్ । "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ"(తై.ఆనం.1-1) ఇతి లక్షణవాక్యమపి తత ఏవ అపార్థకం స్యాత్। భేదతత్త్వ అనభ్యుపగమే హి స్వపక్షపరపక్ష సాధనదూషణాదివివేకాభావాత్ సర్వమసమఞ్జసం స్యాత్। ఆనన్త్యప్రసిద్ధిశ్చ దేశకాలపరిచ్ఛేదరహితత్వమాత్రేణ; న వస్తుతోऽపి పరిచ్ఛేదరహితత్వేన; తథావిధస్య శశవిషాణాయమానస్య అనుపలబ్ధేః । భేదవాదినస్తు సర్వచిదచిద్వస్తుశరీరత్వేన బ్రహ్మణః సర్వప్రకారత్వాత్ స్వతః పరతోऽపి పరిచ్ఛేదో న విద్యతే। తదేవం కారణాత్ భిన్నస్య కార్యస్య సత్యత్వాత్ బ్రహ్మకార్యం కృత్స్నం జగద్బ్రహ్మణః అన్యదేవ।

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే - తదనన్యత్వం ఆరంభణశబ్దాదిభ్యః" - తస్మాత్ పరమకారణాత్ బ్రహ్మణః

సర్వప్రకారపరిచ్ఛేదరహితత్వాభావముచే - అనగా సర్వపరిచ్ఛేదరహితత్వము లేకపోవుటచే - ఆనంత్యత్వము సిద్ధించదన్నచో, ఈ దోషము మీపక్షమందును ఉన్నది. అవిద్యకంటెను బ్రహ్మము విలక్షణమైనది అని అంగీకరించియున్న మీపక్షమందు ఈ దోషమున్నది. కనుక, సత్తుకు అవిద్యావిలక్షణత్వమును అంగీకరించియుండుటచే వేరైనదిగా నుండుటచే వేదప్రయుక్తముగా మీరు చెప్పిన దోషములన్నియు ప్రసంగించును. అవిద్యావిలక్షణత్వము బ్రహ్మమునకు అంగీకరించలేదు గనుక అప్పుడు బ్రహ్మము అవిద్యాత్మకముగనే యుండును. "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" అన్న లక్షణవాక్యముకూడ దానిచే అపార్థకమగును. భేదతత్త్వమును అంగీకరించలేదన్నచో, అనగా, సామాన్యముగా భేదమనునది ఒకటియున్నది అని అంగీకరించలేదన్నచో మీరు మీపక్షమును సాధించుటకు కావలసిన యుక్తిని చెప్పుటకును, పరపక్షమును దూషించుటకు హేతువును చెప్పుటకును, భేదము లేదుగనుక అంతయు అసమంజసమే యగును. ఇంతవరకును బ్రహ్మజ్ఞానవాదిపక్షమును ఖండించి వైశేషికులు తమ అభిమతమైన నిర్వాహమును చెప్పుచున్నారు. ఆనన్త్యప్రసిద్ధి అనునది దేశకాలపరిచ్ఛేదము లేకపోవుటచేతనే సిద్ధించుచున్నది. వస్తుపరిచ్ఛేదరాహిత్యము కూడ కావలెననుట లేదు. అట్లుండుట కుందేటికొమ్ముతో సమానము. అట్లు ఒక అనుపలబ్ధి కనబడలేదు. ఇక భేదవాదులు, సర్వచిదచిద్వస్తు శరీరత్వేన బ్రహ్మమునకు సర్వము ప్రకారముగా (విలక్షణముగా) నుండుటచే స్వతఃపరతోపి, పరిచ్ఛేదము లేదు. అనగా - సర్వవస్తుసామానాధికరణ్యార్హత్వం వస్తుపరిచ్ఛేదః - అని భాష్యకారుల అభిప్రాయము. ఇదం ఇదం న భవతి - ఈ వస్తువు - ఘటము అనునది, ఇదం- పటము కానేరదు- అనునదియే వస్తుపరిచ్ఛేదము. ఇదం ఇదం భవతి - భవతీతి నిర్దేశయోగ్యమ్ - చెప్పతగినది. వస్తుపరిచ్ఛేదము సర్వవస్తుసామానాధికరణ్య అర్హత్వము. సామానాధికరణ్యమనగా అనేకవిశేషణములకు ఒక విశేషపర్యన్తాభిధానమగును. అనగా అనేకవిశేషణవిశిష్టముగా ఒక విశేష్యమును చెప్పునది యగును. స్వతః పరతోపి పరిచ్ఛేదో న విద్యతే- స్వతః ఘటాదులు పరిచ్ఛిన్నములు కనుక స్వతః పరిచ్ఛేదో న విద్యతే- అన్నందువలన ఘటాదులు వ్యావర్తింపబడుచున్నవి. పరతః అనుటచేత ధర్మభూతజ్ఞానము వ్యావర్తింపబడుచున్నది. దానికి పరాధీనసంకోచము ఉండుటచేత దానిని వ్యావర్తించుటకు పరతః అనినారు. ఇట్లు కారణముకంటెను భిన్నమైన కార్యమునకు సత్యత్వాత్ - బ్రహ్మకార్యము జగద్బ్రహ్మములకంటె అన్యత్ - ఇతరమైనదే అని పూర్వపక్షి చెప్పుచున్నాడు.

సిద్ధాంతము - ఇట్లు పూర్వపక్షి చెప్పగా, సిద్ధాంతమును "తదనన్యత్వం ఆరంభణశబ్దాదిభ్యః "అని ఆరంభించి చెప్పుచున్నారు. తస్మాత్ - పరమకారణమైన బ్రహ్మముకంటె జగత్తునకు అనన్యత్వమనునది - అభిన్నమైనది- వేరైనది కాకపోవుట, ఆరంభణశబ్దాదులచేత - దీనిని ఉపపాదించుచున్న వాక్యములచేత తెలియుచున్నది. అనగా సద్విద్యలో "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" అను వాక్యమునకు ముందరి వాక్యమందు ఏకవిజ్ఞానం

॥ ఆరమ్భణాధికరణము ॥ 2-1-6 ॥

అనన్యత్వం జగతః ఆరంభణశబ్దాదిభ్యః తదుపపాదయద్భ్యః అవగమ్యతే। ఆరంభణశబ్ద ఆదిః యేషాం వాక్యానాం, తాని ఆరంభణశబ్దాదీని, "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" (ఛాం-1-4), "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్", "తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి। తత్ తేజోసృజత(ఛాం. 6-2-1)

ప్రతిజ్ఞాతముగా చెప్పబడినది – "ఏకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం భవతి" అని దృష్టాంతము చెప్పబడినది. ఈ ప్రతిజ్ఞాదృష్టాంతవాక్యములను ప్రకృత్యధికరణములో విచారించిరి. ఇచ్చట చెప్పబడిన దృష్టాంతములోకూడ వైశేషికమతములో కారణముకంటే కార్యము వేరుగా నున్నచో "ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం" అను ప్రతిజ్ఞ ఉపపన్నము కానేరదు అనే ఆక్షేపము వచ్చినప్పుడు ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞను ఉపపాదించుచున్నారు – "వాచారంభణం" – మొదలైన వాక్యములతో. అందుచేత వాచారంభణం అను వాక్యము ఈ సూత్రములో చెప్పబడుచున్నది. "ఆరంభణశబ్దః ఆదిః ఏతేషాం వాక్యానాం తాని – ఆరంభణశబ్దాదీని వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం" ఈ వాక్యముయొక్క అర్థమును ఇప్పుడు వ్రాయుచున్నాము – ఈ వాక్యమునకు ముందు చెప్పబడిన "మృత్పిండేన" అను పదము అనువర్తించుచున్నది. కుండ మొదలైన ఆకారములును, ఆయా నామములును, మట్టిముద్దనుండియే వచ్చుచున్నవి. ఆ మట్టిముద్దయే కుండ, బాన మొదలైన వ్యవహారములను పొందుచున్నది. ఇది కుండ, ఇది బాన– ఇట్టి వ్యవహారములకొరకు మట్టిముద్ద అను ఒక ద్రవ్యమే పిండరూపమును వదలి కుండ మొదలగు ఆకారములను, పేర్లను పొందుచున్నది. కనుక మృత్పిండము, ఘటము, బాన మొదలైనవియు అన్నియు ఒకే ద్రవ్యము, వేరువేరైనవి కావు అని అభిప్రాయము. "అధ్యయనార్థం వసతి" (అధ్యయనముకొరకు నివసించుచున్నాడు) అని చెప్పవలసినప్పుడు "అధ్యయనేన వసతి" (అధ్యయనముచేత వసించుచున్నాడు) అని చెప్పుటయు వ్యాకరణశాస్త్రసమ్మతమే. అట్లే ఇచ్చట వ్యవహారముకొరకు పొందబడుచున్నది అని చెప్పబడుచున్నది. "మృత్తికేత్యేవ సత్యమ్" – కనుక ఈ ఘటము, బాన మొదలైనవి అన్నియును మృద్ద్రవ్యమే అను వచనమే యథార్థము. మట్టియొక్క కార్యమైన పిండము, కుండ, మొదలైనవన్నియును మట్టియే అని ప్రత్యక్షప్రమాణముచేత తెలుసుకొనుచున్నాము. కులాలుని గృహమున ఉదయము మట్టిని ముద్దగా పిసికి ఉండగా చేయుటను చూచినవాడు సాయంకాలమందు ఆ కులాలుని గృహమున చూచునప్పుడు అచ్చట కుండ, బాన మొదలైన వాటిని చూచి, ఇవియన్నియు ఉదయమున మట్టిముద్దగా నున్నవి, ఆమట్టియే ఇప్పుడు ఘటాదులుగా అయినవి అని వానికి ప్రత్యక్షముగా తెలియుచున్నది. దీనిచే మట్టియు, మృత్పిండమును, ఘటము మొదలైనవియును ఒకే వస్తువు అని తెలియు చున్నది. కనుక, ఇవియన్నియు, మట్టియే అను వచనమే యథార్థము, "మృత్తికేత్యేవ సత్యమ్" – మట్టి వేరు, కుండ వేరు అను మాట నిజము కాదు అని శ్వేతకేతువు తండ్రియొక్క అభిప్రాయము.

ఇచ్చట ఒక ప్రశ్న – వాచాదిభ్యః అని సూత్రమందే చెప్పియుండవచ్చును గదా! "ఆరంభణశబ్దాదిభ్యః" అని ఎందుకు చెప్పితిరి? అని. దీనికి కొంతమంది వాచారంభణం అని ఒకే పదముగా చెప్పి వ్యాఖ్యానము చేసిరి. వాగాలంబనం అని అర్థము. "యథా వాచా దిశానిశా" అనే వచనము ఉన్నది అని ఈ విధంగా అర్థమునుచెప్పకూడదు అని తెలియచేయుటకొరకు ఆరంభణశబ్దాదిభ్యః అని కటాక్షించేరు. వాచా అనేది వేరుపదము. ఆరంభణం అనేదికూడా వేరు పదమే అనే విషయాన్ని చూపటానికే ఆరంభణశబ్దాదిభ్యః అని అన్నారు. ఆదిశబ్దంచేత చెప్పబడిన వాక్యాలను ఇక చెప్పుచున్నారు. "సదేవ సోమ్య ఇదం అగ్ర ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్", "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ ఇతి", "తత్ తేజో అసృజత" (దేవ, మనుష్యాదిరూపములతో నామములతో అనేకముగా నున్న చేతనాచేతనరూపమైన ఈ ప్రపంచము

"అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య", "సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః। ఐతదాత్మ్యమిదం సర్వం తత్ సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో"(ఛాం.6-8-67) ఇత్యేతాని। ప్రకరణాన్తరస్థాన్యపి, ఏవం జాతీయకాని అత్రాభిప్రేతాని. । ఏతాని హి వాక్యాని చిదచిదాత్మకస్య జగతః పరస్మాద్బ్రహ్మణః అనన్యత్వం ఉపపాదయన్తి॥

తథాహి - "స్తబ్ధోసి ఉత తమాదేశమప్రాక్ష్యో యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతం అవిజ్ఞాతం విజ్ఞాతం" (ఛాం.6-1-3) ఇతి కృత్స్నస్య జగతః బ్రహ్మైకకారణత్వం, కారణాత్ కార్యస్య అనన్యత్వం చ హృది నిధాయ కారణభూతబ్రహ్మ విజ్ఞానేన కార్యభూతస్య సర్వస్య విజ్ఞానే ప్రతిజ్ఞాతే సతి, కృత్స్నస్య బ్రహ్మైకకారణతాం అజానతా

సృష్టికి పూర్వము ఒక్కటిగనే, రెండవదిలేనిది అయిన సత్‌గనే యుండెను) తద్దైక్షత - సృష్టికి పూర్వము నామరూపవిభాగము లేని ఈ చేతనాచేతనరూపప్రపంచశరీరునిగా కావలెను అని సంకల్పించి, "తత్తేజో అసృజత"- ఇచ్చట ప్రజాయేయ అని వెనుకటి సంకల్పము ప్రకారము బ్రహ్మముయొక్క ఉత్పత్తిని చెప్పుచున్న ప్రకరణము గనుక తత్ అను పదమునకు తరువాత ఆత్మానం అను పదమును అధ్యాహారముచేసుకొనవలెను. తత్- సంకల్పించిన బ్రహ్మము తనను తేజస్ అను భూతముగా సృష్టించెను. "అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య"-అనగా ఆ తేజస్సే ఆత్మగా ప్రవేశించి జీవాత్మల శరీరకముగా సృష్టించినది. "సన్మూలాః సోమ్య ఇమాః సర్వాప్రజాః సదాయతనా సత్ప్రతిష్ఠాః ఐతదాత్మ్యం ఇదం సర్వం తత్ సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో!" ఇట్టి వాక్యములు వేరు ప్రకరణములలో ఉన్నవి. ఇట్టి వాక్యములను కూడ ఇచ్చట చెప్పవలెను. ఈ వాక్యములు చేతనాచేతనాత్మకమైన జగత్తునకు పరబ్రహ్మముతో అనన్యత్వమును ఉపపాదించుచున్నవి.

దీనిని - తథాహి- అని ఆరంభించి వివరించుచున్నారు. "**స్తబ్ధోసి ఉత తమాదేశమప్రాక్ష్యో యేనాశ్రుతం శ్రుతం భవతి, అమతం మతం అవిజ్ఞాతం విజ్ఞాతం**" (శ్వేతకేతో! నీవు నిన్ను అన్నియు తెలిసినవానివిగా భావించి గర్వించి ప్రణామాదులేమియు లేకుండ ఉన్నావు. **'ఉత తమాదేశమప్రాక్ష్య'** -ఉపనిషత్తులలో ప్రసిద్ధుడైన ఆదేష్టను గురుముఖముగా వింటివా? **'యేనాశ్రుతం శ్రుతం భవతి'** - ఇచ్చట యేన అను పదమునకు తరువాత శ్రుతేన అనియు, ఇదం సర్వం అనియు పదములను అధ్యాహారము చేసికొనవలెను. అట్లు **'యేన శ్రుతేన ఇదం సర్వం అశ్రుతం శ్రుతం భవతి, అమతం మతం అవిజ్ఞాతం విజ్ఞాతం'** ఏ ఆదేష్టను - నియమించువానిగురించి అడిగి తెలుసుకొనుటచే ఈ ప్రపంచమంతయు ఒక ఆకారముచే వినబడనిదిగాను, వేరొక ఆకారముచే వినబడినదిగను అయినదో - అనగా ఉపాదానకారణమును, కార్యమును ఒకటేయగుటచే ఉపాదానకారణమును తెలుసుకొనినచో కార్యము తెలియబడినదియగును. కనుక తండ్రియొక్క ఈ వాక్యముచే జగత్తునకు ఉపాదానకారణమై, నిమిత్తకారణముగను ఉన్న బ్రహ్మమును విని తెలుసుకొనినావా" అని ప్రశ్నించుట జరిగినది. (కార్యరూపమై మార్పును పొందు కారణము ఉపాదానకారణమనియు, ఆ మార్పును కలిగించు కారణము నిమిత్తకారణమనియు చెప్పబడును) ఇచ్చట నియమించువాడు అనుటచే బ్రహ్మమునకు నిమిత్తకారణత్వము చెప్పబడుచున్నది. లోకమున కుండమొదలగు కార్యములకు మట్టిముద్ద మొదలైనవి ఉపాదానకారణములుగను, కుమ్మరివాడు మొదలైనవారు నిమిత్తకారణములుగను ఉందురు. ఇచ్చట అట్లు గాక, ప్రపంచమైన కార్యమునకు బ్రహ్మము ఒక్కటే ఉపాదానకారణముగను, నిమిత్తకారణముగను అగుచున్నదని వినినవారికి అభిప్రాయము. కాని జగత్తునకు ఉపాదాన కారణమై, నిమిత్తకారణముకూడ అయియున్న వస్తువును తెలుసుకొంటివా? అని ప్రత్యక్షముగా ప్రశ్నించక ఇట్లు ప్రశ్నించుటకు అభిప్రాయమేమనగా, "కార్యము వేరు, ఉపాదానకారణము వేరు" అని కణాదుడు మొదలైనవారు చెప్పుదురు. "అది యట్లు కాదు, కార్యము, ఉపాదానకారణము ఒకటే" అని వేదాంతులమైన మన సిద్ధాంతము అని

॥ ఆరమ్భణాధికరణము ॥ 2-1-6 ॥

శిష్యేణ, "కథం ను భగవః స ఆదేశః" ఇత్యన్యజ్ఞానేన అన్యజ్ఞాతతాऽసంభవం చోదితః జగతో బ్రహ్మైకకారణతాం ఉపదేక్ష్యన్ లౌకికప్రతీతిసిద్ధం కారణాత్ కార్యస్య అనన్యత్వం తావత్, "యథా సోమ్యైకేన మృత్పిణ్డేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్" ఇతి దర్శయతి। యథైక మృత్పిండారబ్ధానాం ఘటశరావాదీనాం తస్మాత్ అనతిరిక్తద్రవ్యతయా తజ్జ్ఞానేన జ్ఞాతతా ఇత్యర్థః।

తెలుసుకొనుటకు ఇట్లు ప్రశ్నింపబడెను.

కృత్స్నప్రపంచమునకు బ్రహ్మము ఒకటే కారణము– బ్రహ్మైకకారణత్వం– అనునదియు, కారణముకంటె కార్యము అనన్యము– వేరైనది కాదు– అనియు మనస్సున ఉంచుకొని కారణభూతబ్రహ్మవిజ్ఞానముచే కార్యభూతమైన సమస్తము తెలిసినది యగును అని ప్రతిజ్ఞావాక్యమును చెప్పునపుడు కృత్స్నప్రపంచము, బ్రహ్మమొక్కదానినే కారణముగా గలది అను విషయమును తెలియని శిష్యునిచే– "కథం ను భగవః సః ఆదేశః"– తండ్రియొక్క ఈ అభిప్రాయమును తెలియక శ్వేతకేతువుచే "ఒకదానిని తెలుసుకొనినచో అన్ని వస్తువులను తెలుసుకొనినట్లు ఎట్లు చెప్పగలము?" అని ప్రశ్నింపబడినది. అనగా, ఇతరవిజ్ఞానముచే మరియొకజ్ఞానము కలుగదు – సంభవించదు అని ఆక్షేపించిన కుమారునికి జగత్తునకు బ్రహ్మైకకారణత్వమును ఉపదేశింపబోవువానిగా లోకప్రతీతి ప్రసిద్ధమైన కారణముకంటే కార్యమునకు అనన్యత్వమును "యథా సోమ్య ఏకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్" అను మృత్పిండదృష్టాంతముచే చూపిరి. అనగా తండ్రి సమాధానమును చెప్పుచున్నాడు– ఒక మట్టిముద్దను గురించి తెలుసుకొనినచో దానికార్యములైన కుండ మొదలైనవి తెలిసినవిధముగనే జగత్తును సృష్టించినవానిని గురించి తెలుసుకొనినచో, జగత్తునంతటినిగురించి తెలసినట్లు అగునుగదా!. జగత్తునకు ఉపాదానకారణమును తెలుసుకొనినచో జగత్తంతయు ఎట్లు తెలసినట్లగును? మట్టిముద్ద వేరు, కుండ మొదలైనవి వేరుగదా! అందుచేత వెనుక చెప్పిన దృష్టాంతము ఎట్లు ఉపపన్నమగును? అను కణాదుల పక్షమును తీసికొని కారణముకంటె కార్యము ద్రవ్యాన్తరము– వేరు ద్రవ్యము, అని ఆశంకించుకొని, లోకప్రసిద్ధిని తీసుకొని కారణముకంటె కార్యము అనన్యము – వేరైనది కాదు అని "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" అను వాక్యముతో ఆరంభించి ఉపపాదించుచున్నారు. ఆరభ్యతే – ఆలభ్యతే– స్పృశ్యతే – స్పర్శించుచున్నది. "ఆరంభణం ఆలంబః స్పర్శ హింసయోః" అని నిఘంటువు చెప్పుచున్నది. మృద్ద్రవ్యమే పిండము అను ఆకారమును వదలి కుండ మొదలైన ఆకారమును, పేరునుకూడ పొందుచున్నది అని చెప్పబడుచున్నది. ఇది ఉచితము కాదు. నామధేయమనగా మృద్ద్రవ్య ఆరంభకత్వాభావాత్– మృద్ద్రవ్యముచే చేయబడుట లేదు. అందుచే వికార– నామధేయములు రెంటికిని ఆరంభశబ్దవాచ్యత్వము సిద్ధించుటకొరకు స్పర్శార్థత్వము చెప్పబడినది. "విభ్రాజమానః సరిరస్య మధ్యాత్" అన్న శ్రుతిలో సరిరశబ్దముచేత సలిలము చెప్పబడుచున్నది. అనగా సరిరశబ్దముచేత సలిల అన్నచోట రేఫమునకు– ర అను అక్షరమునకు, బదులుగా ల కారము చెప్పబడినట్లుగా (జలముయొక్క మధ్యను అని అర్థము వచ్చును). ఇచ్చట ఆరభ్యతే అన్నచోటకూడ రేఫస్థానములో లకారమునుచెప్పి ఆలభ్యతే– స్పృశతే అని అర్థము చెప్పబడినది. "రలయోరభేదమ్" అందురు. వాచా అనునది తృతీయాన్తపదము. వాక్శబ్దిత అభిలాపస్య నామధేయ– ప్రయోజనత్వేపి వికారప్రయోజనత్వాభావాత్ అజహల్లక్షణయా – వికారం నామధేయం – ఈ రెంటికిని హేతుత్వము సిద్ధించుటకొరకు వాక్పూర్వక వ్యవహారహేతునా అని వ్యాఖ్యానము చేయబడియున్నది. ప్రయోజకతయా హేతుత్వము. సాధనతయా హేతుత్వము చెప్పబడలేదు. అందుచేతనే తస్య వ్యవహారసిద్ధయే అని ప్రసాదించినారు. కేన స్పృశ్యతే? అను ఆకాంక్ష

అత్ర కాణాదవాదేన కారణాత్ కార్యస్య ద్రవ్యాన్తరత్వమాశఙ్క్య లోకప్రతీత్యైవ కారణాత్కార్యస్య అనన్యతాం ఉపపాదయతి "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్ " ఇతి। ఆరభ్యతే– ఆలభ్యతే– స్పృశ్యతే ఇత్యారంభణమ్; "కృత్యల్యుటో బహులమ్"(అష్టా.3–3–113) ఇతి కర్మణి ల్యుట్। వాచా – వాక్పూర్వకేణ వ్యవహారేణ హేతునా ఇత్యర్థః। "ఘటేనోదకమాహర" ఇత్యాది వాక్పూర్వకోహి ఉదకాహరణాది వ్యవహారః, తస్య సిద్ధయే, తేనైవ మృద్ద్రవ్యేణ పృథుబుధ్న ఉదరత్వాదిలక్షణో వికారః – సంస్థానవిశేషః, తత్త్రయుక్తం చ ఘట ఇత్యాది నామధేయం స్పృశ్యతే – ఉదకాహరణాదివ్యవహారవిశేషసిద్ధ్యర్థం మృద్ద్రవ్యమేవ సంస్థానాన్తరనామధేయాన్తరభాక్ భవతి । అతః, ఘటాద్యపి మృత్తికేత్యేవ సత్యమ్– మృత్తికాద్రవ్యమిత్యేవ సత్యమ్ – ప్రమాణేన ఉపలభ్యత ఇత్యర్థః, నతు ద్రవ్యాన్తరత్వేన। అతః తస్యైవ మృద్ధిరణ్యాదేః ద్రవ్యస్య సంస్థానాన్తరభాక్త్వమాత్రేణ బుద్ధిశబ్దాన్తరాదయ ఉపపద్యన్తే; యథా ఏకస్యైవ దేవదత్తస్య ఏవ అవస్థాభేదైః బాలః, యువా, స్థవిరః ఇతి బుద్ధిశబ్దాన్తరాదయః, కార్యవిశేషాశ్చ దృశ్యన్తే।

యదుక్తం సత్యామేవ మృది "ఘటో నష్టః" ఇతి వ్యవహారాత్ కారణాదన్యత్ కార్యమితి – తదుత్పత్తివినాశాదీనాం కారణభూతస్యైవ ద్రవ్యస్య అవస్థావిశేషత్వాభ్యుపగమాదేవ పరిహృతమ్। తత్తదవస్థ ఏకస్యైవ ద్రవ్యస్య తే తే శబ్దాః

ఉన్నట్లుగా ముందరి వాక్యమందు ప్రస్తుతమైన మృద్ద్రవ్యముచేత అని అనుచున్నారు. తేనైవ మృద్ద్రవ్యేణ – ఆ మట్టిముద్దతోనే పెద్ద కడుపు, సన్నని మూతితో నున్న వికారమును(మార్పును) సంస్థానవిశేషమును– ఇటువంటి ఆకారము(సంస్థానము) ఉండుటచే ఘటము అను పేరు. స్పృశ్యతే – ఉదకాహరణాదివ్యవహారవిశేషము సిద్ధించుటకు మృద్ద్రవ్యమే వేరు ఆకారమును, వేరు నామధేయమును, పొందుచున్నది. కనుక ఘటాదులుకూడ మట్టి అనునదియే సత్యము. మృత్తికాద్రవ్యము అనుట ప్రత్యక్షప్రమాణముచే తెలియవచ్చుచున్నది. అది వేరుద్రవ్యమగా కనబడుట లేదు. అనగా వ్యవహారపూర్వక– వ్యవహారము సిద్ధించుటకు కారణద్రవ్యమే అవస్థాన్తరమును నామాన్తరమును పొందుచున్నది.

నను– ఆస్తే, శేతే (కూర్చొనియున్నాడు, పండుకొనియున్నాడు ఇటువంటి) అవస్థాంతరములలో బుద్ధి శబ్దాంతరాదులు కనబడుచున్నవి. ఘటము, పటము మొదలైన చోట్ల వస్త్వంతరములలోకూడ బుద్ధిశబ్దాంతరములు ఉండుట చూచుచున్నాము. ఇచ్చట అవస్థానిబంధనముగనే బుద్ధిశబ్దాంతరములు ఉన్నట్లు చెప్పుటకు కారణమేమి? అన్నచో, ప్రత్యభిజ్ఞ, ప్రత్యక్షమే కారణమని శ్రుతియే చెప్పుచున్నదనుచున్నారు అతః –అని. కనుక, మట్టి, బంగారము మొదలైన ద్రవ్యములే వేరైన అవస్థలను పొందుచున్నవి. అందుచే బుద్ధిశబ్దాంతరములు ఉపపన్నములగుచున్నవి. దేవదత్తుడొక్కనికే అవస్థాభేదముచేత బాలుడు, యువకుడు, వృద్ధుడు అని బుద్ధిశబ్దాంతరాదులును కార్యవిశేషములును కనబడుచున్నట్లు ఇచటకూడ, అవస్థాంతరముగనే తీసుకొనవలెను.

తరువాత యత్తూక్తమ్ అని ఆరంభించి భావాభావవిరోధమును పరిహరించుచున్నారు. "సత్యామేవ మృది" – కారణమైన మట్టి యున్నపుడు "ఘటో నష్టః" – కుండ నాశమును పొందినది అను వ్యవహారమున్నచో, కారణముకంటెను కార్యము వేరు అనియే చెప్పవలెను అని ఈ ఆక్షేపము ఉత్పత్తివినాశములను, కారణభూతమైన ద్రవ్యమునకు అవస్థావిశేషమును అంగీకరించినందుననే పరిహరింపబడినది. ఒకే ద్రవ్యము వేరువేరు అవస్థలలో వేరువేరు శబ్దములచేత చెప్పబడుచున్నది. అవి కార్యములు అనునది యుక్తమే యగును.

తరువాత కారకవ్యాపారము వ్యర్థము అని చెప్పుటకు సమాధానము చెప్పుచున్నారు. ఒక ద్రవ్యము వేరు అవస్థను పొందుట కారకవ్యాపారముచేతనే. ఇట్లు కారకవ్యాపారము లేనిచో వేరు అవస్థను ఒక ద్రవ్యము పొందదు

తాని తాని చ కార్యాణీతి చ యుక్తమ్ । ద్రవ్యస్య తత్తదవస్థత్వం కారకవ్యాపారాయత్తం ఇతి తస్యార్థవత్త్వమ్। అభివ్యక్త్యనుబన్ధీని చోద్యాని తస్యాః అనభ్యుపగమాదేవ పరిహృతాని। ఉత్పత్త్యభ్యుపగమేऽపి సత్కార్యవాదో న విరుధ్యతే; సత ఏవ ఉత్పత్తేః విప్రతిషిద్ధమిదం అభిధీయతే – పూర్వమేవ సత్, తదుత్పద్యతే చ ఇతి అజ్ఞాతోత్పత్తివినాశయాథాత్మ్యస్య ఇదం చోద్యమ్; ద్రవ్యస్య ఉత్తరోత్తర సంస్థానయోగః పూర్వపూర్వసంస్థానసంస్థితస్య వినాశః, స్వాస్థ్యస్య తు ఉత్పత్తిః। అతః సర్వావస్థస్య ద్రవ్యస్య సత్త్వాత్ సత్కార్యవాదో న విరుధ్యతే ॥ సంస్థానస్య అసతః ఉత్పత్తౌ అసత్కార్యవాదప్రసఙ్గ ఇతి చేత్ – అసత్కార్యవాదినోऽపి ఉత్పత్తేః అనుత్పత్తిమత్త్వే సత్కార్యవాదప్రసఙ్గః, ఉత్పత్తిమత్త్వే చ అనవస్థా। అస్మాకం తు అవస్థానాం పృథక్ప్రతిపత్తికార్యయోగానర్హత్వాత్ అవస్థావత ఏవ ఉత్పత్త్యాదికం సర్వమితి నిరవద్యమ్। కపాలత్వ

గనుక కారకవ్యాపారము సార్థమే కాని వ్యర్థము కానేరదు.

ఇక అభివ్యక్తి సంబంధముగా చేయబడిన చోద్యములు అభివ్యక్తిని అంగీకరించినందుననే పరిహరింపబడినవి. అభివ్యక్తిని అంగీకరించనిచో ఉత్పత్తిని అంగీకరించినట్లగును. అప్పుడు అసత్కార్యవాదము వచ్చునే అన్నచో, ఉత్పత్తిని అంగీకరించినను, సత్కార్యవాదమునకు విరోధము లేదు. అవస్థ అనునది అనిత్యధర్మముగనక "సదేవ ఉత్పత్తేః" – సత్తనుండియే సృష్టింపబడినది.

ఆ తరువాత, వెనుకనే కారణమందు కార్యము ఉన్నట్టుగా చెప్పిరి. కార్యము సృష్టింపబడినది అని చెప్పుచున్నారు. ఈవిధముగా ఒకదానికొకటి వ్యతిరేకముగా చెప్పుచున్నారని పూర్వపక్షి చెప్పుట సరికాదు. ఇది ఉత్పత్తివినాశముల యథార్థము తెలియనివారి ప్రశ్న – ఆక్షేపము. ద్రవ్యముయొక్క ఉత్తరోత్తరముగా – అనగా తరువాత తరువాత కలుగునట్టి సంస్థానముయొక్క యోగము– సంబంధము, పూర్వపూర్వసంస్థాన సంస్థితస్య వినాశః– వెనుకనే ఒక ఆకారముతో నున్నదానికి వినాశమే ఇప్పుడున్న అవస్థయొక్క ఉత్పత్తి. కనుక "సర్వావస్థస్యద్రవ్యస్య సత్త్వాత్" – అనేకవిధములుగా మార్పులను పొందు ద్రవ్యము ఉన్నచో సత్కార్యవాదమనునది విరుద్ధము కాదు.

నను– ఇంతకుముందు లేని సంస్థానము ఇప్పుడున్నది అన్నచో అసత్కార్యవాదప్రసంగము వచ్చునే అన్నచో అసత్కార్యవాదమును చెప్పు మీరు కార్యము సృష్టింపబడుచున్నది అనుచున్నారు. ఆ ఉత్పత్తి ఉత్పాదింపబడుచున్నదా? లేదా? ఉత్పత్తికి ఉత్పత్తి లేదన్నచో అది నిత్యమగును. అపుడు ఘటాదులకు నిత్యత్వాపత్తి. ఉత్పత్తికి ఉత్పత్తి అను అనవస్థ అను దోషము వచ్చును. లేదా, ఉత్పత్తికి ఉత్పత్తి దానికి ఉత్పత్తి లేకనే కార్యత్వము అన్నచో, సత్కార్యవాదమును అంగీకరించినట్లగును. ఉత్పత్తికి అనుత్పత్తిత్వవ్యవహారము గౌణమన్నచో అవస్థాంతరాపత్తిలోకూడ ఉత్పత్తిమత్వ వ్యవహారముకూడ గౌణముగానే భావించవలెను. న్యాయదర్శనములో నిత్యసమప్రకరణమున

నిత్య అనిత్యభావాత్ అనిత్యే నిత్యత్వోపపత్తేః నిత్యసమః (న్యాయసూత్రమ్ 5-1-35)

(భాష్యము) "అనిత్యః శబ్దః ఇతి ప్రతిజ్ఞాయతే, తదనిత్యత్వం కిం శబ్దే నిత్యం, ఉత అనిత్యమ్? యది తావత్ సర్వదా భవతి? ధర్మస్య సదాభావాత్ ధర్మిణోపి సదాభావ ఇతి నిత్యః శబ్ద ఇతి। అథ న సర్వదా భవతి అనిత్యత్వస్య అభావాత్ నిత్యః శబ్దః। ఏవం నిత్యత్వేన ప్రత్యవస్థానాత్ నిత్యసమః" అని నైయాయికులు చెప్పు పద్ధతిలో భాష్యమందు ఆక్షేపించియున్నారు.

వస్తుతః ద్రవ్యముయొక్క కార్యత్వము ఉత్పత్తిమత్వమును అంగీకరించకుండ ద్రవ్యధర్మమునకు ఉత్పత్తిని ఆపాదించుటచే అనవస్థాపరిహారము సంభవించదు అను ఆక్షేపమురాగా, అస్మాకం పక్షే అనుచు సమాధానము కటాక్షించుచున్నారు. మా పక్షమందు అవస్థలకు పృథక్ప్రతిపత్తి కార్యయోగ్యానర్హత్వాత్ – అవస్థలు అపృథక్సిద్ధధర్మములగుటచే

చూర్ణత్వ పిణ్డత్వావస్థాప్రహాణేన ఘటత్వావస్థావత్ ఏకత్వ అవస్థాప్రహాణేన బహుత్వావస్థా। తత్ప్రహాణేన ఏకత్వావస్థా చేతి న కశ్చిద్విరోధః।

తథా "సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్" ఇతి సదేవేదమ్ ఇదానీం విభక్తనామరూపత్వేన నానారూపం జగదగ్రే నామరూపవిభాగాభావేన ఏకమేవాసీత్, సర్వశక్తిత్వేన అధిష్ఠాత్రాన్తరాసహతయా అద్వితీయం చేతి అనన్యత్వమేవ ఉపపాదితమ్। తథా, "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ" ఇతి స్రక్ష్యమాణతేజః ప్రభృతివివిధవిచిత్ర స్థిరత్రసరూపజగత్త్వేన ఆత్మనో బహుభవనం సఙ్కల్ప్య జగత్సర్గాభిధానాత్ కార్యభూతస్య జగతః పరమకారణాత్ పరస్మాద్బ్రహ్మణో అనన్యత్వం అవసీయతే।

సచ్ఛబ్దవాచ్యస్య పరస్యబ్రహ్మణః సర్వజ్ఞస్య సత్యసఙ్కల్పస్య నిరవద్యస్యైవ సదేవేదమితి నిర్దేశార్హజగత్త్వమ్,

---

–అనగా వదలియుండుట సాధ్యముకాక ఒకదానితోనొకటి కలసియే యుండునవిగనుక, "అవస్థావత ఏవ ఉత్పత్త్యాదికమ్ సర్వం" అనుటచేత నిరవద్యం – దోషము లేదు. అనగా అపృథక్సిద్ధధర్మతయా పృథక్ప్రతిపత్తి కార్యానర్హధర్మములు పృథగుత్పత్తినిరపేక్షములు. కనుకనే మా పక్షమందు "ఉత్పత్తేః ఉత్పత్త్యాదినైరపేక్ష్యమ్". అందుచే అపృథక్సిద్ధధర్మములు స్వయంధర్మిలు, ఉత్పత్త్యాద్యవస్థాభూతములు అని అర్థము. అవస్థయే వస్తువుయొక్క ఉత్పత్తి– అవస్థకు ఉత్పత్తి అనునది ఏమియు లభించదు అని తమ పక్షమందు వైషమ్యమును, మార్పును చూపుటకు తు శబ్దము. అనగా అస్మాకం తు అని కటాక్షించిరన్నమాట.

ఇక సంఖ్యాభేదమునకు పరిహారము చెప్పుచున్నారు. కపాలత్వ చూర్ణత్వ పిణ్డతావస్థాప్రహాణేన – అవస్థ పోయినందున ఘటత్వావస్థ కలుగుట వలె ఏకత్వావస్థను పోగొట్టుటచేత – అనగా ఏకపిండత్వ అవస్థ నశించినందున ఘటశరావాది బహుత్వావస్థ. ఆ బహుత్వావస్థ పోయినచో ఏకత్వావస్థ వచ్చుచున్నది. దీనిచే ఏవిరోధమును లేదు. అనగా – ఆగంతుక అపృథక్సిద్ధధర్మః అవస్థా. పూర్వము బహవః తన్తవః ఏకః పటః అని (అనేకములైన దారములు కలసి ఒక వస్త్రమయినది అని) తార్కికులసిద్ధాంతరీతిలో కారణము అనేకములుగానుండి, కార్యము ఒకటిగానున్నను, అనన్యత్వమునకు భంగము లేదు. ఏకానేకములకు ఐక్యమెట్లు? అన్నచో, లోకములో ఒక వస్తువు అనేకావయవములను గలదిగా నుండును గదా! అనేకాంశాత్మకమేవ. అయినను, ఏకత్వవ్యవహారముకూడ నామరూపవిభాగాభావత్తుగా నుండుట మీరును అంగీకరించిరిగదా! అని అర్థము.

ఇంతవరకును "వాచారంభణం" మొదలైన వాక్యమునకు అర్థమును ప్రసాదించిరి ఇక "ఆరంభణశబ్దాదిభ్యః" అని సూత్రమునందున్న ఆదిశబ్దముచే ఎత్తుకొనబడియున్న 'సదేవ సోమ్య' మొదలుగాగల వాక్యములకు అర్థమును 'తథా' అని ఆరంభించి ప్రసాదించుచున్నారు. "సదేవసోమ్య ఇదమ్ అగ్ర (అగ్రే) ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్" అని. సదేవ– ఇప్పుడు విభక్తనామరూపత్వేన దేవమనుష్యాది రూపములతోను, పేరులతోను అనేకములుగా ఉండు చేతనాచేతన– రూపమైన ఈ ప్రపంచము, అగ్రే– సృష్టికి పూర్వము, నామరూపవిభాగము లేనిదై ఒకటిగానేయుండినది. సర్వశక్తిత్వేన అధిష్ఠాత్రాన్తరసహాయము లేనిదై అద్వితీయమై యున్నది అని అనన్యత్వమునే చెప్పినది – ఉపపాదించినది. ఈవిధముగా అర్థమును చెప్పుట ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపాదనార్థత్వాదేవ– అభిగమ్యతే– ఒక వస్తువును గురించి తెలుసుకొనినచో, అన్నింటిని గురించియు తెలుసుకొనినట్లగును అను ప్రతిజ్ఞను ఉపపాదించుటచేతనే తెలియుచున్నది. అద్వైతులు చెప్పు సజాతీయవిజాతీయవ్యావృత్తిచే ప్రతిజ్ఞోపపాదనము ఉపయోగపడుట లేదు. అట్లే "తదైక్షత బహుస్యాం

సచ్ఛబ్ద వాచ్యస్యైవ జగతో నామరూపవిభాగాభావేన ఏకత్వం, అధిష్ఠాత్రన్తరనిరపేక్షత్వం, పునరపి తస్యైవ విచిత్రస్థిరత్రసరూపజగత్త్వేన బహుభవన సఙ్కల్పరూపేక్షణమ్, యథాసఙ్కల్పం సర్గశ్చ కథముపపద్యత ఇత్యాశఙ్క్య ఆహ "సేయం దేవతైక్షత హన్తాహమిమాస్తిస్రో దేవతాః అనేన జీవేనాత్మనాऽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీతి తాసాం త్రివృతం త్రివృతమ్"ఇత్యాది । "తిస్రో దేవతాః" ఇతి కృత్స్నం అచిద్వస్తు నిర్దిశ్య స్వాత్మకజీవానుప్రవేశేన ఏతద్విచిత్రనామరూపభాక్ కరవాణీత్యుక్తమ్। అనేన జీవేనాత్మనా – మదాత్మకజీవేన ఆత్మతయా అనుప్రవిశ్య ఏతద్విచిత్రనామరూపభాక్ కరవాణీత్యర్థః । స్వాత్మనో జీవస్య చ ఆత్మతయా అనుప్రవేశకృతం నామరూపభాక్త్వం ఇత్యుక్తం భవతి। "తత్ సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్" (తై.ఆనం.6-2) ఇతి శ్రుత్యన్తరేణ స్పష్టమ్, సజీవం జగత్ పరేణ బ్రహ్మణా ఆత్మతయా అనుప్రవిష్టమితి । తదేతత్ కార్యావస్థస్య చ కారణావస్థస్య చ

ప్రజాయేయ" అని సృష్టింపబడు తేజస్ మొదలైన వివిధవిచిత్రచరాచరరూపజగత్తుగా బ్రహ్మము అనేకములుగా అగుదును అని సంకల్పించి జగత్సృష్టిని చెప్పుటచేత, కార్యభూతమైన జగత్తునకు పరమకారణభూతమైన పరబ్రహ్మముతోఅనన్యత్వమునందు పర్యవసించుచున్నది.

సచ్ఛబ్దవాచ్యమైన పరబ్రహ్మమునకే సర్వజ్ఞునిగను, సత్యసంకల్పునిగను దోషములు లేనివాడుగను ఉండువానికే సదేవ ఇదమ్ అని నిర్దేశార్హజగత్త్వము, సచ్ఛబ్ద వాచ్యునికే జగత్తుతో నామరూపవిభాగాభావేన ఏకత్వము, అధిష్ఠాత్రాన్తర నిరపేక్షత్వము–అనగా వేరొకని సహాయాపేక్ష లేకుండుట, తిరిగి ఆతనికే విచిత్రచేతనాచేతనాత్మకజగత్త్వేన– బహుభవన– సంకల్పరూప ఈక్షణము– సంకల్పించినవిధముగా సృష్టియు, ఎట్లుపపన్నమగును? అను శంకరాగా, "సేయం దేవతైక్షత (దీని అర్థము– సేయమ్= ఏకత్వావస్థాపన్నమై, బహుస్యామ్=అనేకములుగా అగుదును అని సంకల్పించిన, దేవతా– పరబ్రహ్మము అన్నమాట.) ఐక్షత– సంకల్పించినది. ఆ దేవతయొక్క సంకల్పించుటను వివరించుచున్నారు. వెనుకచెప్పిన తేజస్, జలము, పృథ్వీ అని ఆయా దేవతలచేత అభిమానింపబడిన ఈ మూడింటినీ, నేను జీవాత్మయైన శరీరముద్వారా అనుప్రవేశించి నామములు, రూపములుగలవిగను సృష్టింపబడుగాక అని సంకల్పించి). అనగా నేను జీవాత్మలలో ప్రవేశించి ఆ జీవాత్మలను తేజస్సు, జలము, పృథ్వి అను మూడు భూతములలో ప్రవేశింపజేసి, దేవ, మనుష్య ఇత్యాది ఆకారములు, నామములు సృష్టింపబడునట్లు చేయుదును అని వెనుకచెప్పిన బ్రహ్మము సంకల్పించినది అని తాత్పర్యము.

"తాసాం త్రివృతం త్రివృతం ఏకైకాం కరవాణి" (తేజస్సు, జలము, పృథ్వి అను మూడుభూతములను ఒక్కొక్కదానిని త్రివృతముగా చేయుదును అని సంకల్పించి) తిస్రో దేవతాః అని కృత్స్న అచిద్వస్తువును సూచించి వాటిలో తనను ఆత్మగా గల జీవునితో ఆత్మగా అనుప్రవేశించి ఈ విచిత్రనామరూపభాక్కులుగా చేయుదును అని అర్థము. స్వాత్మనః జీవస్య చ– సింహేన భూత్వా బహవః మయాత్తాః ((నేను)సింహముగానయి అనేకులు నాచే చంపబడిరి) అనినట్లుగా జీవేన ఆత్మనా– జీవాంతర్యామినా స్వేన అని అర్థము. అనగా జీవశరీరకేణ మయా ఆత్మతయా అనుప్రవిశ్య కృతం– నామరూపభాక్కులుగా చేయబడినది అని చెప్పబడినది. "తత్ సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్" (బ్రహ్మము జగత్తును సృష్టించెను. అది దానిలోపల ప్రవేశించి– అనుప్రవిశ్య. సచ్చ – చేతనముగను, త్యచ్చ– అచేతనముగను అయినది) అని తైత్తిరీయశ్రుతిలో స్పష్టముగా చెప్పబడియున్నది. సజీవం జగత్ పరబ్రహ్మముచే ఆత్మతయా– ఆత్మగా అనుప్రవిశిష్టము అని.

చిదచిద్వస్తునః స్థూలస్య సూక్ష్మస్య చ పరబ్రహ్మశరీరత్వమ్, పరస్య చ బ్రహ్మణః ఆత్మత్వం అన్తర్యామి- బ్రాహ్మణాదిషు సిద్ధం స్మారితమ్। అనేన పూర్వోక్త ఆశఙ్కా నిరస్తా। అచిద్వస్తుని సజీవే బ్రహ్మణ్యాత్మతయాऽవస్థితే నామరూపవ్యాకరణ వచనాత్ చిదచిద్వస్తుశరీరకం బ్రహ్మైవ జగచ్ఛబ్దవాచ్యమితి, "సదేవేదమగ్ర ఏకమేవాసీత్" ఇత్యాది సర్వం ఉపపన్నతరమ్। శరీరభూత చిదచిద్వస్తుగతాః సర్వే వికారాశ్చ అపురుషార్థాశ్చేతి బ్రహ్మణో నిరవద్యత్వం కల్యాణగుణాకరత్వం చ సుస్థితమ్ । "తదేతత్ అధికం తు భేదనిర్దేశాత్"(బ్ర.సూ.2-1-22) ఇత్యనన్తరమేవ వక్ష్యతి । తథా "ఐతదాత్మ్యమిదం సర్వమ్" (ఛాం.6-8-7) ఇతి కృత్స్నస్య చేతనాచేతనస్య బ్రహ్మతాదాత్మ్యం ఉపదిశతి। తదేవ చ "తత్త్వమసి" ఇతి నిగమయతి।

తథా ప్రకరణాన్తరస్థేష్వపి వాక్యేషు "సర్వం ఖల్విదం బ్రహ్మ"(బృ.3-14-2) "ఆత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విజ్ఞాతే ఇదం సర్వం విదితమ్ .... ఇదం సర్వం యదయమాత్మా", "బ్రహ్మైవేదం సర్వమ్, "ఆత్మైవేదం సర్వమ్",

---

కార్యదశలో అనేకములుగా ఉండుటచే బహుభవనోపపాదకనామరూపశ్రుతిచే కార్యానుప్రవేశము సంభవించినను, కారణావస్థలో ఒకటిగనే ఉండుటచేత సత్ పదమునకు సూక్ష్మశరీరకత్వపరత్వము సంభవించదను శంకకు సమాధానమును 'తదేతత్' అని ఆరంభించి చెప్పుచున్నారు. కార్యావస్థలో స్థూలముగను, కారణావస్థలో సూక్ష్మముగ నున్న చేతనాచేతనము లన్నింటికిని పరమాత్మశరీరత్వము, పరబ్రహ్మమునకు ఆత్మత్వము అన్తర్యామిబ్రాహ్మణాదులలో చెప్పబడినవి - అంతర్యామిబ్రాహ్మణాదులలో సిద్ధమైనవి ఇచ్చట జ్ఞప్తికి తేబడుచున్నవి. దీనిచే వెనుక చెప్పబడిన ఆశంక నిరాకరింప బడినది. అనగా అనేన- సాక్షాత్ చేతనాచేతన-ఐక్యనివారకమై శరీరాత్మభావపూర్వక బహుభవనవివరణము చేయుటచే పూర్వోక్తశంక -"సర్వజ్ఞస్య సత్యసంకల్పస్య నిరవయవస్య కథం బహుభవనం ఇతి శంకా." అనగా ఇదంశబ్ద-సామానాధికరణ్యేన బ్రహ్మయందు జగద్గతదోషశంక నిరాకరింపబడినది అని అర్థము. దీనిని వివరించుచున్నారు - అచిద్వస్తువులో జీవునితో చేరిన ఆత్మయందు ఆత్మగా నుండుటచేత నామరూపవ్యాకరణ వచనముచే చిదచిచ్ఛరీరకమైన బ్రహ్మమే జగచ్ఛబ్దవాచ్యము అని. "సదేవ ఇదం అగ్రే ఏకమేవ ఆసీత్" ఇత్యాది సర్వము ఉపపన్నతరము - ముఖ్యమేవ - శరీరభూతచేతనాచేతనవస్తువులకు కలిగిన అన్ని వికారములును, (అచేతనమందు స్వరూపములోనుండు వికారము, చేతనుని విషయమున కలుగు జ్ఞానసంకోచవికాసరూపవికారమును) అపురుషార్థములు గనుక పరబ్రహ్మము దోషములు లేనిదియు, కల్యాణగుణాకరముగను ఉండుట చక్కగ స్థాపింపబడినది. దీనిని "అధికం తు భేదనిర్దేశాత్" అను సూత్రములొ పైన ప్రసాదింపబోవుచున్నారు. తథా- అట్లు, "ఐతదాత్మ్యం ఇదం సర్వం - ఏతత్ ఆత్మా యస్య తత్ ఏతదాత్మా, ఏతదాత్మైవ ఐతదాత్మ్యమ్" అను వాక్యముచేత వెనుక ఏతత్ అను శబ్దముచేత చెప్పబడిన బ్రహ్మము చెప్పబడుచున్నది. ఇచ్చట ఆత్మా అనునది జీవుడు. ఇట్లు దీనిచే ఈ చేతనాచేతనరూపప్రపంచమంతయు బ్రహ్మమునకు శరీరము అని అర్థము. సర్వచేతనాచేతనములకును బ్రహ్మతాదాత్మ్యమును - ఐక్యమును ఉపదేశించుచున్నది. దీనినే తత్త్వమసి అని చెప్పి నిగమనము చేయుచున్నది. ప్రకరణాంతరములలో నున్న వాక్యములకు ఈ సూత్రము అభిప్రేతము గనుక అవియును అనన్యత్వమును ఉపపాదించుచున్నవని తథా అని ఆరంభించి చెప్పుచున్నారు.

ప్రకరణాంతరవాక్యములలో "సర్వం ఖలు ఇదం బ్రహ్మ" (పరిదృశ్యమానమైన ఈ చేతనాచేతనప్రపంచమంతయు బ్రహ్మాత్మకముగదా!) "ఆత్మని ఖలు అరే దృష్టే, శ్రుతే, విజ్ఞాతే, ఇదం సర్వం విదితమ్" (ఆత్మను తెలుసుకొనినచో ఈ ప్రపంచమంతయు తెలియబడినదే యగుచున్నది) "ఇదం సర్వం యదయం ఆత్మా", "బ్రహ్మైవ ఇదం సర్వమ్"

ఇత్యనన్యత్వం ప్రతీయతే; తతాऽన్యత్వం చ నిషిధ్యతే, "సర్వం తం పరాదాత్ యః అన్యత్ర ఆత్మనః సర్వం వేద (బృ.6.5.7), "నేహ నానాస్తి కిఞ్చన మృత్యోస్సః మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి"(బృ.4.4.14) ఇతి। తథా, "యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి యత్ర త్వస్య సర్వమాత్మైవ అభూత్ తత్ కేన కం పశ్యేత్" (బృ.6.5.24) ఇతి అవిదుషో ద్వైతదర్శనం విదుషశ్చ అద్వైతదర్శనం ప్రతిపాదయత్ అనన్యత్వమేవ తాత్త్వికమితి ప్రతిపాదయతి। తదేవం ఆరంభణశబ్దాదిభ్యో జగతః పరమకారణాత్ పరస్మాత్ బ్రహ్మణో అనన్యత్వం ఉపపాద్యతే।

అత్రేదం తత్త్వమ్– చిదచిద్వస్తుశరీరతయా తత్ప్రకారం బ్రహ్మైవ సర్వదా సర్వశబ్దాభిధేయమ్। తత్ కదాచిత్ స్వస్మాత్ స్వశరీరతయాపి పృథగ్వ్యపదేశానర్హసూక్ష్మదశాపన్నచిదచిద్వస్తుశరీరమ్, తత్ కారణావస్థం బ్రహ్మ; కదాచిచ్చ విభక్తనామరూప వ్యవహారార్హస్థూలదశాపన్నచిదచిద్వస్తుశరీరమ్, తత్ కార్యావస్థం ఇతి కారణాత్ పరస్మాద్బ్రహ్మణః

మొదలైన వాక్యములచే అనన్యత్వము తెలియవచ్చుచున్నది. ఇట్లు అన్యత్వమును నిషేధించుచున్నది. "సర్వం తం పరాదాత్ యః అన్యత్ర ఆత్మనః సర్వం వేద" (బృ. 6,5,7)(ఆత్మకంటెను ఇతరమైనస్థానమును చూచినచో అంతటిని అతడే సర్వము అని, పరాదాత్ – అభిభవేత్– నిందించును– తిరస్కారము చేయును). "మృత్యోస్స మృత్యుమాప్నోతి నేహ నానాస్తి కిఞ్చన" (ఇచ్చట అనేకములుగా ఏదియును లేదు.) "య ఇహ నానేవ పశ్యతి" (ఇచ్చట అనేకములుగా చూచుచున్నవాడు సంసారమునుండి మరల సంసారమును పొందుచున్నాడు) "యత్ర హి ద్వైతమివ పశ్యతి తదితరే ఇతరం పశ్యతి యత్ర తు అస్య సర్వమాత్మైవ అభూత్ తత్ కేన కం పశ్యేత్" (ఇద్దరు ఉన్నచో ఒకడు మరొకనిని చూచుచున్నాడు అనవచ్చును. అంతయును ఆత్మగనే – బ్రహ్మముగనే యున్నచో, ఎవరు ఎవరిని చూచుచున్నాడు? అని అవిద్వాంసుడు రెండుగా చూచుచున్నాడు, (కాని)విద్వాంసునికి ఒకటిగనే తోచును– అని అద్వైతదర్శనమును శ్రుతులు ప్రతిపాదించుటచేత అనన్యత్వమే తాత్పర్యము– యథార్థము అని ప్రతిపాదించుచున్నది. ఇట్లు ఆరంభణశబ్దాదిభ్యః – జగత్తునకు పరమకారణమైన పరబ్రహ్మముతో అనన్యత్వము ఉపపాదింపబడినది.

బ్రహ్మమునుండి చేతనాచేతనములకు ఉత్పత్తి, ప్రళయము చెప్పియున్నను, కారణముకంటెను కార్యము వేరైనదికాదు గనుక అనన్యత్వాత్ – కారణావస్థలో బహుత్వము లేదు గనుకను, శరీరశరీరి భావము అనుపపన్నముగనుక స్వభావవ్యవస్థ చెప్పుటకుదరదు. లేదా, "భేదవ్యపదేశాత్"వంటి సూత్రములచేత జీవపరమాత్మలకు భేదమును ఉపపాదించి యుండుటచేత అనన్యత్వమును ఉపపాదించుట దానికి విరుద్ధముగదా అను ఆక్షేపము రాగా, అత్రేదం తత్వం అని ఆరంభించి సమాధానమును చెప్పుచున్నారు. చేతనాచేతనవస్తువులను శరీరముగా గలవానిగా నుండుటచే చిదచిత్ప్రకారము బ్రహ్మమే సర్వదా – ఎల్లప్పుడును. సర్వశబ్దాభిధేయము – సర్వశబ్దములచేతను బ్రహ్మము చెప్పబడుచున్నది. అనగా చేతనాచేతనవిశిష్టకారణమునుండి, చేతనాచేతనవిశిష్టకార్యము సృష్టింపబడుచున్నది అనుటచే శరీరశరీరిభావము ఉపపన్నమైనది అని అర్థము. ఒకప్పుడు స్వస్మాత్ – స్వశరీరతయాపి పృథగ్వ్యపదేశానర్హమైన సూక్ష్మదశను పొందియున్న చేతనాచేతనవస్తుశరీరము. అది కారణావస్థమైన బ్రహ్మము. మరియొకప్పుడు విభక్తనామరూపవ్యవహారమునకు తగిన స్థూలదశను పొందిన చిదచిద్వస్తువు శరీరము. అది కార్యావస్థను పొందిన బ్రహ్మము అనుటచే కారణమైన పరబ్రహ్మము కంటె కార్యరూపమైన జగత్తు అనన్యము – వేరైనది కాదు. శరీరభూతచేతనాచేతనవస్తువునకును శరీరియైన బ్రహ్మమునకును కారణావస్థలోను, కార్యవస్థలోను కూడ అనేకములైన శ్రుతులచే సిద్ధమైన స్వభావవ్యవస్థచే గుణదోషవ్యవస్థ "న తు

కార్యరూపం జగత్ అనన్యత్। శరీరభూతచిదచిద్వస్తునః శరీరిణో బ్రహ్మణశ్చ కారణావస్థాయాం కార్యావస్థాయాం చ శ్రుతిశతసిద్ధయా స్వభావవ్యవస్థయా గుణదోషవ్యవస్థా చ "న తు దృష్టాన్తాభావాత్(శారీ.2.1.7) ఇత్యత్రోక్తా॥

యే తు– కార్యకారణయోః అనన్యత్వం కార్యస్య మిథ్యాత్వాశ్రయణేన వర్ణయన్తి, న తేషాం కార్యకారణయోః అనన్యత్వం సిధ్యతి, సత్యమిథ్యార్థయోః ఐక్యానుపపత్తేః। తథాసతి, బ్రహ్మణో మిథ్యాత్వం జగతః సత్యత్వం వా స్యాత్॥

యే చ కార్యమపి పారమార్థికమభ్యుపయన్త ఏవ, 'జీవబ్రహ్మణా ఔపాధికమన్యత్వమ్, స్వాభావికం చ అనన్యత్వమ్; అచిద్బ్రహ్మణోస్తు ద్వయమపి స్వాభావికమ్' ఇతి వదన్తి – తేషాం ఉపాధిబ్రహ్మవ్యతిరిక్తవస్త్వన్తరాభావాత్ నిరవయవస్య అఖణ్డితస్య బ్రహ్మణ ఏవ ఉపాధిసంబన్ధాత్, బ్రహ్మస్వరూపస్యైవ హేయాకారపరిణామాత్, శక్తిపరిణామాభ్యుపగమే శక్తిబ్రహ్మణోః అనన్యత్వా చ్చ, జీవబ్రహ్మణోః కర్మవశ్యత్వ అపహతపాప్మత్వాది వ్యవస్థావాదిన్యః అచిద్బ్రహ్మణోశ్చ పరిణామవాదిన్యః శ్రుతయో వ్యాకులీభవేయుః॥

యే పునః – నిరస్తనిఖిలభోక్తృత్వాది వికల్పవిప్లవం సర్వశక్తియుక్తం సన్మాత్రద్రవ్యమేవ కారణం బ్రహ్మ; తచ్చ ప్రళయవేలాయాం శాన్త, అశేషసుఖదుఃఖానుభవవిశేషం, స్వప్రకాశమపి సుషుప్తాత్మవత్ అచిదవిలక్షణమవస్థితమ్, సృష్టివేలాయాం మృత్తికాద్రవ్యమివ ఘటశరావాదిరూపం, సముద్ర ఇవ చ ఫేనతరంగబుద్బుదాదిరూపః,

---

దృష్టాన్తాభావాత్"(2–1–7) అను సూత్రములో చెప్పబడినది.

ఇక బ్రహ్మజ్ఞానవాదులచేత, ఈ సూత్రమునకు చెప్పబడిన అర్థమును "యే తు" అని ఆరంభించి నిరసించుచున్నారు. ఎవరు కార్యకారణములకు అనన్యత్వమును, అనగా కార్యమునకు మిథ్యాత్వమును ఆశ్రయించుటచే, చెప్పుచున్నారో, వారికి కార్యకారణములకు అనన్యత్వము సిద్ధించదు. సత్యమిథ్యార్థములకు ఐక్యము ఉపపన్నము కానేరదు. అట్లు ఐక్యమును అంగీకరించినచో, బ్రహ్మమునకు మిథ్యావాదము లేక జగత్తునకు సత్యత్వమనునది అంగీకరించవలసి వచ్చును.

"యే"– భాస్కరీయులు కార్యముకూడ పారమార్థికము అని ఒప్పుకొనినను, జీవునికిని, పరబ్రహ్మమునకును అన్యత్వమనునది ఔపాధికము. అనన్యత్వము, స్వాభావికము. అచిత్తునకు, బ్రహ్మమునకును రెండును – అనగా అనన్యత్వము, అన్యత్వమును స్వాభావికమే అని చెప్పుదురు. వారికి ఉపాధిబ్రహ్మవ్యతిరిక్తవస్త్వంతరము లేదు గనుక, నిరవయవమై, అఖండితమై(ఛేదింపశక్యముకానిదై) బ్రహ్మమునకే ఉపాధిసంబంధముచేత బ్రహ్మస్వరూపమునకే హేయాకార– జగత్తుగా పరిణమించుటచే శక్తి పరిణమించుచున్నది అన్నచో, శక్తియనునది బ్రహ్మముకంటే వేరైనదికాదు గనుక– అనన్యత్వముచేత– జీవులకు చెప్పబడు కర్మవశ్యత్వము, బ్రహ్మమునకు చెప్పబడు అపహతపాప్మత్వాది వ్యవస్థయు చెప్పు శ్రుతులును, అచిత్తునకు పరిణామమును బ్రహ్మమునకు అపరిణామతయు చెప్పు శ్రుతులును కుదరకపోవును.

"యేచ" – యాదవప్రకాశమతస్థులు సన్మాత్రద్రవ్యమే కారణబ్రహ్మ. అది నిరస్తనిఖిలభోక్తృత్వాది వికల్పము లేనిది. అనగా ఎట్టి వికారములు లేనిది. అది ప్రళయసమయమున సుఖదుఃఖానుభవవిశేషమేమియు లేక యుండును. స్వయంప్రకాశమేయైనను, నిద్రించుసమయములోని ఆత్మవలె అచిద్విలక్షణముగా నుండును. సృష్టిసమయమున మృద్ద్రవ్యమే ఘటశరావాదులుగను, సముద్రమే అనగా జలములే అలలుగను నురగగను బుద్బుదములుగను ఉన్నట్లు బ్రహ్మమే భోక్తృ భోగ్య నియంతృరూపముగను(చేతనునిగను, అచేతనముగను, ఈశ్వరునిగను) అంశత్రయావస్థను పొందును కనుక భోక్తృభోగ్యనియంతృత్వములు దానిగుణదోషములు. కుండ, బాన చట్టి మొదలైనవాటిచే చేయబడు కార్యభేదమువలె

భోక్తృభోగ్యనియంతృ రూపేణ అంశత్రయావస్థం అవతిష్ఠతే; అతః భోక్తృ, భోగ్య, నియంతృత్వాని తత్త్రయుక్తాశ్చ గుణదోషాః శరావత్వఘటత్వ మణికత్వవత్ తద్గతకార్యభేదవచ్చ వ్యవతిష్ఠన్తే; భోక్తృభోగ్యనియంతృణాం సదాత్మనైకత్వం చ ఘటశరావమణికాదీనాం మృదాత్మనైకత్వవత్ ఉపపద్యతే; అతః సన్మాత్రద్రవ్యమేవ సర్వావస్థావస్థితం" ఇతి బ్రహ్మణో అనన్యజ్జగదాతిష్ఠన్తే–

తేషాం సకలశ్రుతిస్మృతి, ఇతిహాసపురాణన్యాయవిరోధః । సర్వా హి శ్రుతయః సస్మృతీతిహాసపురాణాః సర్వేశ్వరం "సదైవ సర్వజ్ఞం", "సర్వశక్తిం, సత్యసఙ్కల్పం, నిరవద్యం", దేశకాలానవచ్ఛిన్న అనవధికాతిశయానందం పరమకారణం బ్రహ్మ ప్రతిపాదయన్తి; న పునః ఈశ్వరాదపి పరమ్ ఈశ్వరాంశి సన్మాత్రమ్ । తథా హి, "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్", "తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి"(ఛాం.3.2.1) "బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీదేకమేవ। తదేకం సన్న వ్యభవత్। తచ్ఛ్రేయో రూపమత్యసృజత క్షత్రమ్; యాన్యేతాని దేవతాక్షత్రాణీంద్రో వరుణః సోమో రుద్రః పర్జన్యో యమో మృత్యురీశాన ఇతి", "ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ నాన్యత్ కిఞ్చన మిషత్। స ఐక్షత లోకాన్ను సృజా ఇతి"(ఐతరేయ)(1-1-1) "ఏకో హ వై నారాయణ ఆసీత్, న బ్రహ్మా, నేశానో నేమే ద్యావా పృథివీ న

భోక్త,భోగ్య,నియంతృకార్యభేదములు వేరువేరుగా ఉన్నవి. కార్యభేదమువలె కనబడుచున్నవి. ఘటశరావ మణికాదులకు మృదాత్మనా ఏకత్వమువలె భోక్తృభోగ్యనియంతలకు ఏకత్వము సిద్ధించుచున్నది. కనుక సన్మాత్రబ్రహ్మమే సర్వావస్థలలోను అవస్థితమైయున్నది అని చెప్పుదురు. దీనిచే బ్రహ్మముతో జగత్తు అనన్యమని తేలినదని చెప్పుదురు. వారు ఈవిధముగా చెప్పుట అన్ని శ్రుతులకును, స్మృతీతిహాసపురాణన్యాయవేదావిరుద్ధములకు విరుద్ధమైనది. స్మృతీతిహాసపురాణములతోబాటు శ్రుతులును సర్వేశ్వరుని ఎల్లప్పుడును సర్వజ్ఞునిగను, సర్వశక్తిమంతునిగను సత్యసంకల్పునిగను, దోషములు లేనివానిగను, దేశకాలపరిచ్ఛేదరహితునిగను అనవధికాతిశయానందునిగను, పరమకారణముగను ప్రతిపాదించుచున్నవి. ఈశ్వరుని కంటెను పరమైనది ఈశ్వరాంశి సన్మాత్రమని చెప్పలేదు. ఇక శ్రుతిస్మృతులుచెప్పు ప్రమాణవాక్యములను "తథాహి" అని ఆరంభించి చెప్పుచున్నారు. "సదేవసోమ్య ఇదమగ్ర ఆసీత్ " "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ"(ఛాం. 6. 2. 1), ఈ జగత్తు ప్రళయకాలములో సత్తగనే – అనగా సచ్ఛబ్దవాచ్యముగనే – అభిన్న నిమిత్త ఉపాదానమై యున్నది. అది బహుగా అగుదును అని సంకల్పించినది . "బ్రహ్మ వా ఇదం అగ్ర(గ్రే) ఆసీత్" "తదేకం సన్నవ్యభవత్ తచ్ఛ్రేయో రూపం అత్యసృజత క్షత్రం । యాని ఏతాని దేవతా క్షత్రాణి ఇంద్రో వరుణః సోమో రుద్రః పర్జన్యో యమః మృత్యు ఈశాన।" (బృ. 3. 4. 11)(సృష్టికి పూర్వము ప్రళయకాలమందు ఇది బ్రహ్మముగనే యుండెను. అది ఒక్కటిగనే ఉండుట చేత వైభవమును– సంతోషమును పొందలేదు. అందుచే క్షత్రియులు అను పేరుగల శ్రేష్ఠమైన రూపము– శరీరమును సర్వాంగతయా– చాలగొప్పదిగా సృష్టించెను. అది దేవతలలో ఇంద్రుడు, వరుణుడు మొదలైన క్షత్రియజాతికి చెందినవారిని సృష్టించినది అనియు దేవతలలోకూడ బ్రాహ్మణక్షత్రియాది జాతి విభాగముండెను –"బ్రహ్మా బృహస్పతిః క్షత్రమింద్రః మరుతోవిశః"– అని శ్రుతి చెప్పుచున్నది. "ఆత్మా వా ఇదం ఏక ఏవ అగ్ర ఆసీత్ నాన్యత్ కించన మిషత్ । స ఈక్షత లోకాన్ను సృజా"(ఐతరేయ. 1–1–1), "ఏకో హ వై నారాయణ ఆసీత్ న బ్రహ్మా న ఈశానః న ఇమే ద్యావా పృథివీ, నక్షత్రాణి న ఆపః న అగ్నిః న సోమః న సూర్యః స ఏకాకీ న రమేత । తస్య ధ్యానాన్తఃస్థస్య" (మహోపనిషత్ 1–1) (సృష్టికి పూర్వము ప్రళయకాలములో నారాయణుడు ఒక్కడే ఉండెను. అపుడు చతుర్ముఖ బ్రహ్మ గాని రుద్రుడుగాని, ఆకాశము, భూమి, నక్షత్రములు, జలములు, అగ్ని, చంద్రుడు గాని సూర్యుడు గాని ఏమియు లేదు. అపుడు

నక్షత్రాణి నాపో నాగ్నిర్న సోమో న సూర్యః। స ఏకాకీ న రమేత। తస్య ధ్యానాన్తఃస్థస్య (మహోపా.1-1) ఇత్యాదిభిః పరమకారణం సర్వేశ్వరో నారాయణ ఏవ ఇత్యవగమ్యతే। సద్బ్రహ్మాత్మశబ్దా హి తుల్యప్రకరణస్థాః తత్తుల్యప్రకరణస్థేన నారాయణశబ్దేన విశేషితాః తమేవ అవగమయన్తి। "తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్" (శ్వే.6-7), "స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః" (శ్వే.6-6) ఇతి ఈశ్వరస్యైవ కారణత్వం శ్రూయతే। స్మృతిరపి మానవీ "తతః స్వయంభూర్భగవాన్"(మను.1-6) ఇతి ప్రకృత్య, "సోऽభిధ్యాయ శరీరాత్ స్వాత్ సిసృక్షుర్వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్" (మను1-5)ఇతి। ఇతిహాసపురాణాన్యపి పురుషోత్తమ మేవ పరమకారణం అభిదధతి, "నారాయణో జగన్మూర్తిః అనన్తాత్మా సనాతనః ... స సిసృక్షుః సహస్రాంశాత్ అసృజత్ పురుషాన్ ద్విధా" (భారతే.మోక్ష.8-12), "విష్ణోస్సకాశాత్ ఉద్భూతం జగత్ తత్రైవ చ స్థితమ్"(వి.పు.1-1-31) ఇత్యాదిషు।

న చ ఈశ్వరః సన్మాత్రమేవేతి వక్తుం శక్యమ్, తస్య తదంశత్వ అభ్యుపగమాత్, సవిశేషత్వాచ్చ। న చ తస్య

నారాయణుడు (లీలావిభూతిలోయున్నవారును ఎవ్వరును లేకపోవుటచే) ఒంటరిగా సంతోషము లేక ఉండెను.)వంటి ఉపనిషద్వాక్యములచే పరమకారణము సర్వేశ్వరుడైన నారాయణుడే అనునది బాగుగా తెలియవచ్చుచున్నది. సత్, బ్రహ్మ, ఆత్మ శబ్దములు అన్నియు సృష్టిప్రకరణములో చెప్పబడియున్నవి. ఇవియన్నియు, సృష్టిప్రకరణములో చెప్పబడియున్న నారాయణశబ్దవిశేషములో పర్యవసించునవై, నారాయణునే జగత్కారణముగా శ్రుతులు చెప్పుచున్నవి. అనగా - కారణవాక్యములలో భిన్నభిన్న(వేరువేరు)శబ్దములున్నను, అవియన్నియు ప్రకరణవిశేషముచేతను, సామాన్యవిశేషన్యాయముచేతను, ఏకార్థప్రతిపాదకములే గనుక, - అనగా సచ్ఛబ్దము సత్తావత్తైన సమస్తవస్తువులను చెప్పుటచేత సామాన్యశబ్దమై, బ్రహ్మశబ్దము బృహత్వవిశిష్టవస్తువును మాత్రము చెప్పుటచేత సచ్ఛబ్దముకంటెను విశేషమైన ఆత్మశబ్దము చేతనమాత్రబ్రహ్మమును చెప్పుటచేత బ్రహ్మశబ్దముకంటెను విశేషమైనదియు, నారాయణశబ్దము పరమాత్మను మాత్రమే చెప్పుటచేతను, ఆత్మశబ్దముకంటె విశేషమై సిద్ధించుటచే సత్, బ్రహ్మ, ఆత్మ, శబ్దములు నారాయణపర్యవసానములై నారాయణరూపైకార్థ్యప్రతిపాదకము లగుటచేత, "సత్ బ్రహ్మ, ఆత్మ శబ్దాహి - తుల్యప్రకరణస్థాః తత్తుల్యప్రకరణ స్థేన నారాయణశబ్దేన విశేషితాః తమేవ అవగమయన్తి" అని ప్రసాదించిరి.

"తమ్ ఈశ్వరాణాం పరమం మహేశ్వరమ్"(శ్వే.6-6), "స కారణం కరణాధిపాధిపః న చాస్య కశ్చిత్ జనితా నచాధిపః" (శ్వే. 6-6) (అతడే కారణము. ఇంద్రియములకు అధిపుడైన జీవునికికూడ అధిపుడు. అతడిని సృష్టించువాడుగాని, నియమించువాడుగాని ఎవరును లేరు.) ఈశ్వరునికే - నియమించువానికే జగత్కారణత్వము చెప్పబడియున్నది. మను స్మృతికూడ "తతః స్వయంభూః" అని ఆరంభించి చెప్పినపుడు "సోభిధ్యాయ శరీరాత్ స్వాత్ సిసృక్షుః వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యం అపాసృజత్"(మను.1-5) అనియు, ఇతిహాసపురాణములును పురుషోత్తముడైన శ్రీమన్నారాయణునే పరమకారణముగా చెప్పుచున్నవి. "నారాయణో జగన్మూర్తిః అనన్తాత్మా సనాతనః। స ...సిసృక్షుః సహస్రాంశాత్ అసృజత్ పురుషాన్ ద్విధా"(భార. మో.8-12)- నారాయణుడు జగచ్ఛరీరకుడై తదన్తర్యామియై యున్నాడు. అతడు సహస్రాంశాత్ - ప్రకృతియొక్క ఏకదేశమునుండి, లేదా సంకల్పైకదేశముచే అని అర్థము. పురుషాన్ ద్వివిధా- పురుషాన్ -శరీరములను ద్విధా- స్త్రీగను, పురుషునిగను సృష్టించెను అని అర్థము. "విష్ణోస్సకాశాత్ ఉద్భూతం జగత్తత్రైవ చ స్థితమ్"(వి.పు.1-1-31)మొదలైన శ్రుతిస్మృతివాక్యములుకూడ దీనినే ధ్రువపరచుచున్నవి.

ఇక న్యాయవిరోధమును చెప్పుచున్నారు. "నచ ఈశ్వరః సన్మాత్రమేవ" అని చెప్పుటకు సాధ్యముకాదు.

జ్ఞానానందాది అనన్తకల్యాణగుణయోగః కాదాచిత్కః ఇతి వక్తుం శక్యతే; తేషాం స్వాభావికత్వేన సదాతనత్వాత్ "పరాऽస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" (శ్వే.6-8), "యః సర్వజ్ఞః సర్వవిత్" (ము.1-1-6) ఇత్యాదిభ్యః। జ్ఞానానందాదిశక్తియోగ ఏవ అస్య స్వాభావిక ఇతి మా వోచః; 'శక్తిః స్వాభావికీ, జ్ఞానబలక్రియా చ స్వాభావికీ' ఇతి పృథఙ్నిర్దేశాత్, లక్షణాప్రసఙ్గాచ్చ। న చ పాచకాదివత్ 'సర్వజ్ఞః' ఇత్యాదిషు శక్తిమాత్రే కృత్ప్రత్యయ ఇతి వక్తుం శక్యమ్; కృత్ప్రత్యయమాత్రస్య శక్తౌ అస్మరణాత్। "శక్తౌ హస్తికవాటయోః"(అష్టా.3-2-54) ఇత్యాదిషు కేషాఞ్చిదేవ కృత్ప్రత్యయానాం శక్తివిషయత్వస్మరణాత్। పాచకాదిషు తు అగత్యా లక్షణా సమాశ్రీయతే।

కిఞ్చ ఈశ్వరస్య తదంశవిశేషత్వాత్, తస్య చ అంశిత్వే, తరఙ్గాత్ సముద్రస్యేవ అంశాదంశినోऽధికత్వాత్ "తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్", "న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే" ఇత్యాదీని ఈశ్వరవిషయాణి పరశ్శతాని

ఈశ్వరుడు అనగా నియంత అని అర్థము. బ్రహ్మమునకు నియంతృత్వము అంగీకరించినందున నియంతృత్వరూప విశేషత్వముచేత సవిశేషమే అగును. అందుచే సన్మాత్రము అని చెప్పుట సరికాదు. సన్మాత్రమున్నచో నియంతృత్వాది విశేషరహితము అని అర్థము. ఇట్లు ఈశ్వరుడు సన్మాత్రము అని చెప్పుట స్వాభావికమునకు విరుద్ధము. బ్రహ్మమునకు జ్ఞానానందాది కల్యాణగుణయోగము కాదాచిత్కము – అనగా ఎప్పుడో ఒకప్పుడు ఉండునది అనియు చెప్పుటకు వీలు లేదు. అవి ఎల్లవేళలలోను ఉండుటచేత అవి స్వాభావికములే. "పరాస్యశక్తి ర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" (శ్వే.6.8) (భగవానుని శక్తి స్వాభావికమైనది. జ్ఞానబలక్రియలును స్వాభావికములే. అంతేకాదు అవి అనేకవిధములుగా నున్నవి. శక్తివిశేషము – అనగా అఘటితఘటనాసామర్థ్యరూపశక్తి చెప్పబడియున్నది. జ్ఞానాది కార్యకరణత్వమందుకూడ ఆ శక్తి అసంకుచితమేనని శక్తిశబ్దముచే చెప్పబడుచున్నది.) అను శ్రుతివాక్యము దీనినే ధ్రువపరచుచున్నది.

"యః సర్వజ్ఞః సర్వవిత్"–(అన్నింటిని తెలిసినవాడు, అన్నింటిని ఆయాప్రకారత్వముచేత తెలిసినవాడు) వంటి వాక్యములచే సవిశేషుడేనని నిశ్చయించవలెను అంతేగాని కేవల సత్తామాత్రము గాదు. స్వామీ! జ్ఞానానందాది శక్తియోగమే పరమాత్మకు స్వాభావికము అని చెప్పవద్దు. "శక్తిః స్వాభావికీ, జ్ఞానబలక్రియా చ స్వాభావికీ" అని వేరువేరుగా చెప్పియుండుటచే జ్ఞానాది శబ్దములచే తత్తచ్ఛక్తులు ప్రతిపాదింపబడుచున్నవి అనినచో లక్షణ. అనగా లక్షణయా అని అర్థము. సంకోచించి అర్థమును చెప్పుటయు అస్వరసమే యగును. సంకోచింపలేదు అన్నచో వేరువేరుగా చెప్పుట వ్యర్థమే గదా! అని అర్థము.

వంటవండువానికి పాచకశబ్దప్రయోగమున్నట్లు సర్వజ్ఞః వంటి పదములలో శక్తిమాత్రమును చెప్పుటకు కృత్ప్రత్యయమున్నదని చెప్పి వదలుటకు సాధ్యము కాదు. కృత్ప్రత్యయమాత్రమునకు శక్తౌ అస్మరణాత్ – అనగా శక్తౌ హస్తికవాటయోః మొదలైనసూత్రముచేత కొన్నింటికే కృత్ ప్రత్యయములకు శక్తివిషయత్వము చెప్పబడియుండుటచే పాచకాదిశబ్దములలో అగత్యాలక్షణా అని చెప్పినట్లు ఇచ్చట భావించరాదు.

కించ– ఈశ్వరుడు సన్మాత్రముయొక్క అంశమగుటచేత సన్మాత్రమునకు అంశిత్వము చెప్పినచో, తరంగాత్ –అలకంటెను సముద్రము వేరుగా నున్నట్లు అంశకంటెను అంశికంటెను అధికమగుటచేత వేరైనదిగా నుండుటచేత "తం ఈశ్వరాణాం పరమం మహేశ్వరమ్" – ఈశ్వరులుగా అభిమతులుగా నున్నవారికంటె అధికుడు మహేశ్వరుడు– అనియు, "న తత్ సమశ్చ అభ్యధికశ్చ దృశ్యతే – అతనితో సాటియైనవాడుగాని అధికుడుగాని ఉన్నట్లు తెలియదు – అనియు ఇటువంటి ఈశ్వరవిషయమున చెప్పబడిన పరశ్శతమైన వాక్యములు బాధింపబడును.

వచాంసి బాధ్యేరన్। కిఞ్చ సన్మాత్రస్య సర్వాత్మకత్వే అంశిత్వే చ, ఈశ్వరస్య తదంశవిశేషత్వాత్ తస్య సర్వాత్మకత్వ అంశిత్వ ఉపదేశాః వ్యాహన్యేరన్। న హి మణికాత్మకత్వం తదంశత్వం వా ఘటశరావాదేః స్వాంశేషు సర్వేషు సన్మాత్రస్య పూర్ణత్వేన ఈశ్వరాంశేऽపి తస్య పూర్ణత్వాత్ తదాత్మకాని తదంశాశ్చ ఇతరాణి వస్తూనీతి చేన్న – ఘటేऽపి సన్మాత్రస్య పూర్ణత్వాత్ ఈశ్వరస్యాపి ఘటాత్మకత్వతదంశత్వప్రసంగాత్। న చ సన్మాత్రస్య 'ఘటోऽస్తి', 'పటోऽస్తి' ఇతి వస్తుధర్మతయాऽవగతస్య ద్రవ్యత్వం కారణత్వం వా ఉపపద్యతే । వ్యవహారయోగ్యతా హి సత్త్వమ్। విరోధివ్యవహారయోగ్యతా తద్వ్యవహారయోగ్యస్య అసత్త్వమ్। ద్రవ్యమేవ సత్ ఇత్యభ్యుపగమే క్రియాదీనాం అసత్త్వ ప్రసఙ్గః। క్రియాదిషు కాశకుశావలమ్బనేऽపి సర్వత్రైకరూపా సత్తాం దురుపపాదా। సదాత్మన చ సర్వస్యా అభిన్నత్వే సర్వజ్ఞత్వేన సర్వస్వభావప్రతిసంధానాత్ సర్వగుణదోష సంకరప్రసఙ్గశ్చ పూర్వమేవోక్తః। అతః యథోక్తప్రకారమేవ అనన్యత్వమ్॥ (యాదవప్రకాశమతనిరసనమిదమ్)15॥

అథోచ్యేత – ఏకస్యైవ అవస్థాన్తరయోగేऽపి బుద్ధిశబ్దాన్తరాదయో బాలత్వయువత్వాదిషు దృశ్యన్తే; మృద్దారు–హిరణ్యాదిషు ద్రవ్యాన్తరత్వేऽపి దృశ్యన్తే। తత్ర మృద్ఘటాదిషు కార్యకారణేషు బుద్ధిశబ్దాన్తరాదయోః అవస్థానిబన్ధనా ఏవేతి కుతో నిర్ణీయతే ఇతి – తత్రోత్తరమ్ –

అంతే గాక, సన్మాత్రమునకు సర్వాత్మకత్వము అంశిత్వముకూడ చెప్పినచో, ఈశ్వరునికి సన్మాత్రముయొక్క అంశిశేషమగుటచే ఈశ్వరునికి సర్వాత్మకత్వ,అంశిత్వ–ఉపదేశము వ్యాహతినిపొందును. ఘటశరావాదులకు మణికాత్మకత్వము, దాని అంశత్వమో, లేవు గదా! తనయొక్క అంశములు అన్నింటిలోను సన్మాత్రము సంపూర్ణముగా ఉండుటచేత సన్మాత్రాత్మకాని– సన్మాత్రకాంశములు వస్తువులు అని చెప్పుట కూడదు. ఘటమందును సన్మాత్రమనునది పూర్ణముగా నుండుటచేత ఈశ్వరునికికూడ ఘటాత్మకత్వ ఘటాంశత్వ ప్రసంగము వచ్చును. సన్మాత్రమునకు ఘటోస్తి, పటోస్తి అని వస్తువుయొక్క ధర్మతయా అవగతమైనదానికి ద్రవ్యత్వము కారణత్వము ఉపపత్తిమత్తగుచున్నదని చెప్పకూడదు. వ్యవహారయోగ్యతయే సత్వము విరోధివ్యవహారయోగ్యత అనగా దానిని వ్యవహరించుటకు తగనివిధమైనది అదియే అసత్వము. ద్రవ్యమే సత్ అని అంగీకరించినచో క్రియాదులకు అసత్వప్రసంగము వచ్చును. క్రియాదులలో కుశము లేనిచో కాశమును తీసుకొనవలెనని శాస్త్రము చెప్పుచున్నది. అందుచే కాశమనునది కుశస్థానమున ఎత్తుకొనబడుటవలె స్వీకరించబడినను – అనగా ముఖ్యముగా తీసికొనినను, సర్వత్ర– అనగా ద్రవ్యక్రియాదులన్నింటిలోను, ఏకరూపా– ఒకే రీతిలో సత్త కష్టపడి ఉపపాదించసాధ్యము కాదు. సదాత్మనా, సర్వమును అభిన్నమన్నచో, సర్వజ్ఞత్వేన సర్వస్వభావ ప్రతిసంధానము వచ్చుట చే సర్వగుణదోషసంకరప్రసంగము వచ్చును అని మొదటనే చెప్పితిమి. కనుక మేము ముందు చెప్పినవిధముగనే అనన్యత్వమును ఉపపాదింపవలెను. 15

మృత్తికేత్యేవ సత్యమ్– అను వాక్యములో చెప్పబడిన ప్రత్యభిజ్ఞాప్రత్యక్షసిద్ధమైన అనన్యత్వమును చెప్పుటకు ఒక ఆక్షేపమును చేయుచున్నారు. ఈ ఆక్షేపమును తరువాతి సూత్రమునకు అవతారికను 'అథోచ్యతే' అని ఆరంభించి చెప్పుచున్నారు. – ఒకదానికే అవస్థాన్తరయోగేపి – మార్పులు ఉన్నప్పటికిని, వెనుక చెప్పిన పద్ధతిలోనే బుద్ధిశబ్దాన్తరాదులు బాలత్వ, యువత్వాదులలో చూచుచున్నాము. మృత్తు, దారు, హిరణ్యము – వీటిలో ద్రవ్యాన్తరత్వేపి, అవస్థాన్తరాపత్తిని చూచుచున్నాము. కాని, అట్టిచోట్లలో మృత్, ఘటాదులలో కార్యకారణములలో బుద్ధిశబ్దాంతరాదుల అవస్థయొక్క –

॥సి.సూ.॥భావే చ ఉపలబ్ధేః । 2-1-16 ॥

కుణ్డలాదికార్యసద్భావే చ కారణభూతహిరణ్యస్య ఉపలబ్ధేః। "ఇదం కుణ్డలం హిరణ్యమ్" ఇతి హిరణ్యత్వేన ప్రత్యభిజ్ఞానాత్ ఇత్యర్థః। న చైవం హిరణ్యాదిషు ద్రవ్యాన్తరేషు మృదాదయః ఉపలభ్యన్తే। అతః బాలయువాదివత్ కారణభూతమేవ ద్రవ్యం అవస్థాన్తరాపన్నం కార్యమితి గీయతే। ద్రవ్యాన్తరవాదినాపి అభ్యుపేతేన అవస్థాన్తరయోగేన బుద్ధిశబ్దాన్తరాదిషు ఉప పన్నేషు అనుపలబ్ధద్రవ్యాన్తరకల్పనానుపపత్తేశ్చ । న చ జాతినిబన్ధనేయం ప్రత్యభిజ్ఞా, జాత్యాశ్రయభూతద్రవ్యాన్తరానుపలబ్ధేః। ఏకమేవ హేమజాతీయం ద్రవ్యం కార్యకారణయోభయావస్థం దృశ్యతే। న చ

మార్పుయొక్క కారణముచేతనే అని ఏకారణముతో నిర్ణయించుచున్నారు? అను ప్రశ్నకు బదులు చెప్పుచున్నారు.

॥ సి.సూ॥ భావే చ ఉపలబ్ధేః ॥ 2-1-16 ॥

సూత్రార్థము: ***భావే=*** కార్యస్థితిలో, ***ఉపలబ్ధేః చ=*** (కారణముయొక్క) తలంపు కలుగుటచేతను (కార్య-కారణములు ఒకటే)

భావే చ – కుండలాది కార్యసద్భావములలోకూడ కారణభూతమైన హిరణ్యము మొదలైనవాటియొక్క , ఉపలబ్ధేః= కుండలము, ఘటము మొదలైన కార్యములలో వాటికి కారణములైన స్వర్ణ, మృదాదులు ఉండుటను చూచు చున్నాము. అనగా – ఇదం కుండలమ్ సువర్ణమ్ అని సామానాధికరణ్యేన హిరణ్యత్వేన ప్రత్యభిజ్ఞ ఉండుటచేతనే అని అర్థము. ఇట్లు హిరణ్యాది ద్రవ్యాంతరములలో మృదాదులను చూచుటలేదు. అందుచేత బాలయువాదులవలె కారణభూత మైన ద్రవ్యమే అవస్థాంతరాపత్తిని పొందుటచేదానిని కార్యము అని చెప్పుచున్నాము.

అయ్యా! మీరు చెప్పుది అంగీకరింతుము. కాని, బుద్ధిశబ్దాంతరములతో వస్త్వంతరము – కార్యమనునది వేరువస్తువు అని కల్పించుచున్నాము అని చెప్పుట యుక్తము కాదు. కార్యకారణములను ద్రవ్యాంతరములుగా (కార్యము వేరు ద్రవ్యము, కారణము వేరు ద్రవ్యము అని) చెప్పు మీరు అసమవాయికారణత్వముచే ఒప్పుకొనిన అవస్థాన్తరయోగముచే సంబంధముచేత బుద్ధిశబ్దాంతరములలో ఉపపన్నములైనవాటిలో అనుపలబ్ధ– లేనటువంటి–తెలియనటువంటి ద్రవ్యాన్తర కల్పనము ఉపపత్తిమత్తు కానేరదు. "కార్యేణ కారణే వా సహ ఏకస్మిన్ అర్థే సమవేతం సత్ కారణం అసమవాయి కారణమ్। యథా "తన్తు సంయోగః పటస్య। తన్తురూపం పటగతరూపస్య" అత్ర కారణేనేత్యస్య స్వకార్య– సమవాయి– కారణేనేత్యర్థః జన్యద్రవ్యమాత్రే అవయవసంయోగస్యైవ అసమవాయికారణత్వాత్ పటాత్మకకార్యే తదవయవసంయోగస్యైవ అసమవాయికారణత్వాత్ పటాత్మకకార్యేణసహ ఏకస్మిన్ అర్థే తన్తౌ సమవాయిసంబంధేన విద్యమానత్వే సతి కారణత్వాత్ పటాత్మకకార్యం ప్రతి తన్తుసంయోగః అసమవాయికారణం ఇత్యర్థః।" అనన్యధా సిద్ధమై యున్నదనిగదా కల్పకము! బుద్ధి శబ్దాన్తరములు అన్యధాసిద్ధములు గనుక కల్పకత్వము లేదు – కల్పించతగినవికావు అని అర్థము.

సేయం గౌః –వంటి వాక్యములలో జాతినిబంధనముగా ప్రత్యభిజ్ఞ వచ్చుచున్నది. అదేవిధముగా, ఇచ్చటకూడ జాతినిబంధనముగానే ప్రత్యభిజ్ఞ కలుగుచున్నదని చెప్పుటయు సరికాదు.

మీరు చెప్పిన చోట ఇద్దరు వ్యక్తుల ఉపలబ్ధి యున్నది. ఇచ్చట అట్లు మరియొక వ్యక్తియే లేదుగదా! అనగా జాత్యాశ్రయమైన ద్రవ్యాంతరము – వేరు ద్రవ్యము ఉన్నట్లు ఎచ్చటను తెలియుట లేదే! హేమజాతీయమైన (స్వర్ణముయొక్క జాతికి చెందిన) ఒకే ద్రవ్యమే కార్యకారణ ఉభయావస్థముగా ఉండుట చూచుచున్నాము.

ద్రవ్యభేదే సమవాయికారణానువృత్త్యా కార్యే ప్రతిసన్ధానమితి వక్తుం శక్యమ్; ద్రవ్యాన్తరత్వే సతి ఆశ్రయానువృత్తిమాత్రేణ తదాశ్రితద్రవ్యాన్తరే ప్రతిసన్ధానానుపపత్తేః ॥ గోమయాదికార్యే వృశ్చికాదౌ గోమయాదిప్రతిసంధానం న దృశ్యత ఇతి చేత్, న। తత్రాపి ఆద్యకారణభూతపృథివ్యాది ద్రవ్యప్రత్యభిజ్ఞానాత్ ॥ అగ్నికార్యే ధూమే అగ్నిప్రత్యభిజ్ఞానం న దృశ్యత ఇతి చేత్– భవతు, న తత్ర ప్రత్యభిజ్ఞానమ్; తథాపి న దోషః; అగ్నేః నిమిత్తకారణమాత్రత్వాత్ । అగ్నిసంయుక్తాత్ ఆర్ద్రేంధనాద్ధి ధూమో జాయతే । గన్ధైక్యాచ్చ ఆర్ద్రేన్ధనకార్యమేవ ధూమః । అతః కార్యభావే చ తదేవేదం ఇత్యుపలబ్ధే బుద్ధిశబ్దాంతరాదయో అవస్థాభేదమాత్రనిబన్ధనా ఇత్యవగమ్యతే। తస్మాత్ కారణాత్ అనన్యత్ కార్యమ్ ॥ 16 ॥

స్వామీ! ద్రవ్యభేదమున్నను, (కార్యకారణములు వేర్వేరుగా ఉన్నను) సమవాయికారణము అనువృత్తముగా నుండుటచేత కార్యమందు ప్రతిసంధానము – కనబడుచున్నది అని చెప్ప సాధ్యము కాదు. "యస్మిన్ సమవేతం సత్ సమవాయిసంబంధేన వర్తమానంసత్ కార్యం ఉత్పద్యతే తత్ సమవాయికారణమిత్యర్థః। యథా తన్తవః పటస్య। యేషు తన్తుషు సమవాయేన సంబద్ధం సత్ పటాత్మకకార్యం ఉత్పద్యతే తత్ తన్తవః సమవాయికారణమిత్యర్థః।"

మీరు చెప్పునది సరిగాదు. ద్రవ్యాంతరము – వేరు ద్రవ్యము అని నిశ్చయించిన పిదప ఆశ్రయానువృత్తిమాత్రము చేత దానిని ఆశ్రయించియున్న ద్రవ్యాన్తరములో ప్రతిసంధానము కలుగదు. న హి– ఘటములోనున్న జలములో ఘటోజలం అని సమానాధికరణ్యేన ప్రత్యభిజ్ఞానము కలుగుట లేదు. అనగా – కుండలో నీరు ఉన్నది. జలము ఘటమును ఆశ్రయించి యున్నది, అందుచే ఘటో జలమ్ – ఘటమే జలము అని సమానాధికరణ్యముచేత ప్రత్యభిజ్ఞానము కలుగుట లేదు. మీరు గోమయమునుండి తేలు పుట్టుచున్నట్లు చెప్పుచున్నారు. కార్యమైన వృశ్చికములో గోమయము యొక్క ప్రతిసంధానము లేదే! అనగా, కార్యమందు కారణద్రవ్యముయొక్క అనువృత్తి లేదన్నచో అచ్చటను ఆదికారణమైన పృథివీద్రవ్యప్రత్యభిజ్ఞ కలుగుచున్నది. అనగా, గోమయాదులు పృథివిలోనుండే వచ్చినవిగదా! కనుక వృశ్చికములో పృథివీద్రవ్యప్రత్యభిజ్ఞ కలుగుచున్నది. సమవాయికారణము అనువర్తించుచున్నది అని చెప్పు మీచేతకూడ వృశ్చికములో సమవాయికారణప్రతిసంధానము లేదే అను చోద్యమునకు పరిహారము చెప్పవలెను. అచ్చట ఆదికారణమైన పృథివీప్రత్యభి–జ్ఞానము ఉన్నది అని సమాధానము చెప్పుచున్నారు, చాల సంతోషమును పొందుచున్నాము. మేమును అదే సమాధానమును చెప్పుచున్నాము. కనుక మీ ఆక్షేపము నిరాకరింపబడినది. పూర్వపక్షి మరియొక ఆక్షేపమును చేయుచున్నాడు. అగ్నినుండి ధూమము వచ్చుచున్నది అనుచున్నాము. అగ్నికార్యమైన ధూమమునందు అగ్నియొక్క ప్రత్యభిజ్ఞానము లేదే అని. అయ్యా! అచట ప్రత్యభిజ్ఞ లేకపోయినను దోషము లేదు. ఎందుకనగా – ధూమమునకు అగ్ని ఉపాదానకారణము కాదు. నిమిత్తకారణమాత్రమే. అగ్నితో కూడిన తడిఇంధనమువలనగదా ధూమము పుట్టుచున్నది. పొగలో గంధము– వాసన యున్నది. ఆ వాసన పృథివీసంబంధముతోనున్నది. (గంధవతీ పృథివీ అని గదా చెప్పుదుము) కనుక ఆర్ద్రేంధనము(తడి ఇంధనము)యొక్క కార్యమే ధూమము. కనుక కార్యభావే చ కార్యముగా నుండునపుడు తదేవేదం ఇతి– ఇదం కుండలం హిరణ్యం అని సమానాధికరణ్యముగా ఉపలబ్ధియున్నచో శబ్దాంతరాదులు అవస్థాపేతమాత్ర నిబంధనం– వేరువిధముగా మార్పును పొందుట మాత్రము కారణముగా గలది అని తెలియుచున్నది. కనుక కారణాత్ అనన్యత్ – కారణముకంటెను కార్యము వేరు కాదు. 16.

అంతే కాక,

ఇతశ్చ-

॥సి. సూ ॥ సత్త్వాచ్చ అపరస్య ॥ 2-1-17 ॥

అపరస్య కార్యస్య కారణే సత్త్వాచ్చ కారణాత్ కార్యస్య అనన్యత్వమ్ । లోకవేదయోర్హి కార్యమేవ కారణతయా వ్యపదిశ్యతే, యథా లోకే, "సర్వమిదం ఘటశరావాదికం పూర్వాహ్ణే మృత్తికైవ ఆసీత్" ఇతి; వేదే చ "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" (ఛాం.3-2-1) ఇతి॥ 17 ॥

॥సి. సూ ॥ అసద్వ్యపదేశాత్ నేతి చేత్ న ధర్మాన్తరేణ వాక్యశేషాత్ యుక్తేః శబ్దాన్తరాచ్చ ॥ 2-1-18 ॥

॥ సి.సూ ॥ సత్త్వాచ్చ అపరస్య ॥ 2-1-17 ॥

సూత్రార్థము:- ***అపరస్య***=(వెనుకచెప్పిన కారణవస్తువుకన్న)వేరైన కార్యవస్తువు, ***సత్త్వాత్ చ***= (కారణవస్తువుగనే)ఉన్నట్లు చూచుటచేతకూడ (కార్యకారణములు రెండును ఒకటే)

అపరస్య- కార్యస్య- కార్యమనునది కారణమందు, సత్త్వాచ్చ - ఉన్నను కారణముతో కార్యమునకు అనన్యత్వము చెప్పబడుచున్నది. లోకమందును వేదమందును కార్యమే కారణముగా చెప్పబడుచున్నది. అనగా లోకములో ఇచ్చట ఇప్పుడు కనబడు ఘటాదులు- కుండ -శరావము - పాలిక మొదలగునవి యన్నియు ఉదయమున మట్టిముద్దగనే ఉండెను అని చెప్పుట చూచుచున్నాము. వేదములో 'సదేవ సోమ్య ఇదం అగ్ర ఆసీత్' - కంటితో చూడబడు ఈ స్థూలచేతనాచేతనాత్మకమైన ప్రపంచము- అనగా స్థూలచేతనాచేతనవిశిష్ట బ్రహ్మము- సృష్టికి పూర్వము ప్రళయకాలమందు సచ్ఛబ్దవాచ్యముగా సూక్ష్మచేతనాచేతనవిశిష్టబ్రహ్మముగా ఉండెను- అని చెప్పబడియుండుటను చూచుచున్నాము. కార్యమనునది కారణమందున్నది అని వ్యవహారముచేతకూడ సిద్ధించుటచేత కార్యకారణములకు అనన్యత్వము సిద్ధించుచున్నది. మొదట శ్రుతిసిద్ధమైన ప్రత్యభిజ్ఞానముతో అనన్యత్వము స్థాపింపబడినది. ఇందువలననే భాష్యమందు కార్యమేవ కారణతయా - వ్యపదిశ్యతే అని ప్రసాదించిరి. అనగా కార్యమందు కారణవ్యపదేశము అని చెప్పలేదు. కారణమందు కార్యవ్యపదేశము అని చెప్పబడుచున్నది. "సదేవ ఇదం అగ్రే ఏకమేవ ఆసీత్" అను శ్రుతిని అనుసరించి, వెనుక చెప్పిన అర్థము చెప్పబడినది. కొందరు సోऽయమ్ అను జ్ఞానము ప్రత్యభిజ్ఞయని వెనుక సూత్రములో చెప్పబడినది. అనగా - "ఇదం కుండలం హిరణ్యమ్" అని కుండలములో హిరణ్యము కనబడుటచేత కారణమైన స్వర్ణము కార్యమందు - అనగా కుండలమందు ప్రత్యభిజ్ఞ కనబడుచున్నది అను ఈ సూత్రములో 'అయమ్ సః' అను జ్ఞానము- అభిజ్ఞ. ఇది అనునది ఇచ్చట చెప్పబడుచున్నది. అనగా, ఇది, అదియే అనునది-ఈ కుండ ఉదయమున మృత్తికగానున్నది అను అభిజ్ఞ చెప్పబడుచున్నది అనుచున్నారు. ఇచ్చట ఒక ఆక్షేపము- "మృదయం ఘటః" అను ప్రత్యభిజ్ఞ "సేయమ్ దీపజ్వాలా" అను ప్రత్యభిజ్ఞవలె భ్రమచే కలిగినదిగా భావించవలెను. ఎందుకనగా బుద్ధి శబ్దాన్తరాదులచే కారణము వేరు, కార్యము వేరు అని సాధించబడుటచే జ్వాలలో అనన్యతాసిద్ధహేతువుచేత (నూనె వత్తి మొదలైనవి తగ్గిపోవుచుండుట చేత) జ్వాలాభేదము స్థాపింపబడినది. ఇచట అట్టి అనన్యతాసిద్ధహేతువు లేదుగనుక ప్రత్యభిజ్ఞకు దోషముచెప్పుట కుదరదు.॥17॥

॥సి.సూ॥ అసద్వ్యపదేశాత్ న ఇతిచేత్ న ధర్మాన్తరేణ వాక్యశేషాత్ యుక్తేః శబ్దాన్తరాచ్చ ॥2-1-18॥

సూత్రార్థము: ***అసద్వ్యపదేశాత్***= లోకము అసత్తుగనే యుండెను అని ఒక వేదవాక్యము చెప్పుటచే, ***న***= (కార్యము కారణమందున్నదనుట)తప్పు. ***ఇతి చేత్***= అనినచో, ***న***= అట్లు చెప్పుట సాధ్యముగాదు. ***ధర్మాన్తరేణ***=

యదుక్తమ్ – కారణే కార్యస్య సత్త్వం లోకవేదాభ్యాం అవగమ్యత ఇతి– తదయుక్తమ్; "అసద్వ్యపదేశాత్", "అసదేవేదమగ్ర ఆసీత్", (ఛాం.6–19), "అసద్వా ఇదమగ్ర ఆసీత్" (తై.ఆర.71) "ఇదం వా అగ్రే నైవ కిఞ్చనాసీత్" (య.అష్ట.2–2–9) ఇతి; లోకే చ "సర్వమిదం ఘటశరావాదికం పూర్వాహ్నే నాసీత్' ఇతి। అతః యథోక్తం నోపపద్యత ఇతి చేత్ – తన్న; ధర్మాన్తరేణ తథా వ్యపదేశాత్। స ఖలు అసద్వ్యపదేశః తస్యైవ కార్యద్రవ్యస్య పూర్వకాలే ధర్మాన్తరేణ – సంస్థానాన్తరేణ; న భవదభిప్రేతేన తుచ్ఛత్వేన । సత్త్వాసత్త్వే హి ద్రవ్యధర్మౌ ఇత్యుక్తమ్ । తత్ర సత్త్వధర్మాత్ ధర్మాన్తరమసత్త్వమ్। ఇదంశబ్దనిర్దిష్టస్య జగతః సత్త్వధర్మో నామరూపే; అసత్త్వధర్మస్తు తద్విరోధినీ సూక్ష్మావస్థా। అతః జగతః నామరూపయుక్తస్య తద్విరోధి సూక్ష్మదశాపత్తిః అసత్త్వమ్॥ కథమిదమవగమ్యతే? వాక్యశేషాత్ యుక్తేః శబ్దాన్తరాచ్చ – వాక్యశేషస్తావత్ "ఇదం వా అగ్రే నైవ కిఞ్చనాసీత్"ఇత్యత్ర, తదసదేవ సన్మనోऽకురుతస్యామితి"ఇతి । అనేన వాక్యశేషగతేన మనస్కారలిఙ్గేన అసచ్ఛబ్దార్థే తుచ్ఛాతిరిక్తే నిశ్చితే, తదైకార్థ్యాత్ "అసదేవేదమ్" ఇత్యాదిష్వపి, అసచ్ఛబ్దస్య

వేరొకస్థితిని కలిగియుండుటనుగురించి (అచ్చట అసత్ అని చెప్పబడుచున్నది) (ఈ విషయము) ***వాక్యశేషాత్***= మనోకురుత' (సంకల్పించవలెను) అనువాక్యశేషమునుండి, ***యుక్తేః***= యుక్తినుండియు, ***శబ్దాంతరాత్ చ***= వేరువాక్యము నుండియు (స్పష్టమగుచున్నది)

పూర్వపక్షి ఆక్షేపించుచున్నాడు – యదుక్తమ్ అని. కారణమందు కార్యము ఉన్నది అనునది లోకమునుండియు, వేదమునుండియు తెలియుచున్నదని మీరు చెప్పుట యుక్తముకాదు. ఎందుకనగా, "అసద్వ్యపదేశాత్ – అసదేవ ఇదం అగ్ర ఆసీత్ అసద్వా ఇదం అగ్ర ఆసీత్" "ఇదం వా అగ్రేనైవ కిఞ్చనాసీత్" అను శ్రుతివాక్యములు ఈ లోకము ప్రళయ కాలమందు అసత్తుగనే– లేకుండనే యుండెనని చెప్పుచున్నవి. లోకమందుకూడ "సర్వం ఇదం ఘటశరావాదికం పూర్వాహ్నే నాసీత్" (ఈ కుండ, చట్టి మొదలగునవి ఏవియును ఉదయమున లేవు అని చెప్పుచున్నారు) ఇట్లు ఈ వ్యపదేశములను పరామర్శించినచో, కారణమందు కార్యము లేదు అనునది సిద్ధించుచున్నది. కనుక మీరు చెప్పునది ఉపపన్నము కానేరదు, ఇతిచేత్ తన్న – అని చెప్పుట సంగతముకాదు. ఎందుకనగా ధర్మాన్తరేణ – తథా వ్యపదేశాత్. అసదేవ అనగా సృష్టికి పూర్వము ఏమియు లేదు అని అర్థము కాదు. ఇప్పుడున్న స్థితిలో లేదు, ఇప్పుడు స్థూలముగా – అనగా నామరూపవిభాగములు కలదిగా కనబడుచున్న ఈ ప్రపంచము ప్రళయకాలమందు అవిభక్తనామరూపవత్తుగా అతిసూక్ష్మముగా ఉండెను అని అర్థము. మీరు చెప్పునట్లు తుచ్ఛముగా – శూన్యముగా ఉండెను అని అర్థము కాదు. సత్త్వము, అసత్త్వము రెండును ద్రవ్యముయొక్క – అనగా వస్తువుయొక్క ధర్మములు అని ఇదివరకే చెప్పితిమి. వీటిలో సత్త్వధర్మముకంటె ధర్మాంతరము – అసత్త్వము. ఇదం శబ్దముచేత సూచింపబడియున్న జగత్తునకు సత్త్వధర్మము నామరూపములు– పేరు, శరీరమును. అసత్త్వధర్మమనగా సత్త్వధర్మమునకు విరోధియైన సూక్ష్మావస్థ. కనుక, నామరూపములతో నున్న జగత్తునకు, దానికి విరోధియైన సూక్ష్మదశాపత్తియే అసత్త్వము. దేనిచే ఈవిధముగా చెప్పబడుచున్నది? అన్నచో, "వాక్యశేషాత్ యుక్తేః, శబ్దాన్తరాచ్చ". వాక్యశేషాత్ అనగా "ఇదం వా అగ్రే నైవ కిఞ్చనాసీత్" అను వాక్యమునకు తరువాత శేషముగా "తదసదేవ సన్మనో అకురుతస్యామితి"(యజు. 2–అష్ట2)(ఈ లోకము పూర్వము అసత్తుగనే యుండెను. ఆ అసత్తే నేను సత్తగా అగుచున్నాను అని సంకల్పించినది) అను వాక్యశేషములో అసత్తే నేను సత్తగా అగుచున్నాను అని సంకల్పించినది అని చెప్పియుండుటచేత అసచ్ఛబ్దార్థము తుచ్ఛతకంటెను అతిరిక్తమైనది ఒకటి యున్నదని నిశ్చయింపబడుచున్నది.

అయమేవార్థ ఇతి నిశ్చీయతే । యుక్తేశ్చ అసత్త్వస్య ధర్మాన్తరత్వం అవగమ్యతే; యుక్తిర్హి సత్త్వాసత్త్వే పదార్థధర్మావగమయతి । మృద్ద్రవ్యస్య పృథుబుధ్న ఉదరాకారయోగో ఘటోऽస్తీతి వ్యవహారహేతుః; తస్యైవ తద్విరోధ్యవస్థాన్తరయోగోః ఘటో నాస్తీతి వ్యవహారహేతుః। తత్ర కపాలాద్యవస్థాయా తద్విరోధిత్వేన సైవ ఘటావస్థస్య నాస్తీతి వ్యవహారహేతుః । న చ తద్వ్యతిరిక్తో ఘటాభావో నామ కశ్చిదుపలభ్యతే । న చ కల్ప్యతే; తావతైవ అభావవ్యవహారోపపత్తేః । తథా శబ్దాన్తరాచ్చ పూర్వకాలే ధర్మాన్తరయోగ ఏవ అవగమ్యతే । తథా శబ్దాన్తరాచ్చ పూర్వోదాహృతమ్, "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇత్యాదికమ్ । తత్ర హి, "కుతస్తు ఖలు సోమ్యైవం స్యాత్" ఇతి తుచ్ఛత్వమాక్షిప్య, "సత్త్వేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇతి స్థాపితమ్। "తద్ధేదం తర్హి అవ్యాకృతమ్ ఆసీత్ తన్నామరూపాభ్యాం వ్యాక్రియత"(బృ.3.4.7) ఇతి సుస్పష్టముక్తమ్ ॥ 18॥

అనగా, సంకల్పించినది అని యుండుటచేత. తుచ్ఛము – శూన్యము అయినది సంకల్పించలేదుగదా! కనుక ప్రళయకాలమందు ఇప్పుడున్న స్థితిలో లేదు అనియే అర్థమును చెప్పవలెను. ఈ అర్థమును అనుసరించియే "అసదేవ అగ్ర ఆసీత్" మొదలైనవాటికిని అర్థమును చెప్పవలెను అని నిశ్చయింపబడుచున్నది.

యుక్తేశ్చ – సత్త్వము, అసత్త్వము రెండును పదార్థధర్మములు. మృద్ద్రవ్యము పెద్ద కడుపు, చిన్న మూతితోనున్న ఆకారముతో నుండుటచేత అది ఘటః అస్తి అను వ్యవహారమునకు కారణమగుచున్నది. ఘటమునకే వేరు విరోధ్యవస్థతో సంబంధము కలిగినచో – అనగా ఘటము పగిలిపోయినచో ఘటత్వావస్థ పోయి కపాలావస్థను పొందినందున అప్పుడు ఘటో నాస్తి అను వ్యవహారమునకు కారణమగుచున్నది. కపాలత్వావస్థ ఘటావస్థకు విరోధ్యవస్థ గనుక అదియే ఘటావస్థలో లేనందున ఘటోనాస్తి అను వ్యవహారమునకు కారణమగుచున్నది. ఇట్లు ఘటాభావము అనునది కపాలావస్థకంటె వేరైనదేదియు తెలియుట లేదు. పిండత్వావస్థ అనునది ఘటముయొక్క ప్రాగభావమనియు, కపాలత్వావస్థ ఘటముయొక్క ప్రధ్వంసాభావమనియు, వ్యవహరించబడుచున్నవి. పటాదన్యోన్యాభావము అనునది ఘటత్వమే. భావాంత–రాభావాదులైన మనసిద్ధాంతములో ఈవిధముగానే అర్థము చెప్పబడుచున్నది. శబ్దాన్తరాచ్చ –శబ్దాన్తరముచేతనుకూడ. పూర్వకాలమందు ధర్మాన్తరసంబంధం ఉండటమే తెలియవచ్చుచున్నది. శబ్దాంతరమును గురించి వెనుకనే చెప్పబడినది. అనగా "ఇదం వా అగ్రే నైవ కిఞ్చన ఆసీత్" వంటి వాక్యములభావములకు తగిన "సదేవ సోమ్య ఇదం అగ్ర ఆసీత్" వంటి వాక్యములు. అచ్చటకూడ "కుతస్తు ఖలు సోమ్య ఏవం స్యాత్" అని తుచ్ఛత్వమునాక్షేపించి "సదేవ సోమ్య ఇదం అగ్ర ఆసీత్" అని స్థాపించిరి. అనగా అసత్ అనుదానికి సృష్టికాలమందు ఉన్నట్లువలెనే స్థూలముగా నామరూపవిభాగములు లేక సూక్ష్మముగా నామరూపవిభాగరహితముగా – అవిభక్తనామరూపవత్తుగా ఉండెను అని అర్థము. ఈ అర్థమును "తద్ధేదం తర్హి అవ్యాకృతమాసీత్ తన్నామరూపాభ్యాం వ్యాక్రియత" అని సుస్పష్టముగా చెప్పియుండుటను గమనించవచ్చును.

ఇక పైన దృష్టాంతముగా చెప్పబడు పటాదుల విషయమందును విప్రతిపత్తి యున్నచో అది దృష్టాంతము కానేరదని శంకించుటను నిరాకరించుటకు "ఇదానీమ్" అని చెప్పుచున్నారు. అనగా వెనుక చెప్పబడిన సూత్రములచే అనన్యత్వము సాధింపబడుటచే అని అర్థము. కారణముకంటెను కార్యము అనన్యత్ – వేరైనదికాదు అను విషయమందును రెండు దృష్టాంతములను ఇక పైన చెప్పబోవు రెండు సూత్రములతో చూపుచున్నారు. లౌకికమైన ఉదాహరణమొకటి. మరియొకటి వైదికమైన ఉదాహరణమని తెలుసుకొనవలెను. లేక, అనేకము ఒకటిగా అగుటయు, ఒకటి అనేకముగానగుటయు అను ఉదాహరణములు చూపబడుచున్నవని తెలుసుకొనవలెను.

ఇదానీం కార్యస్య కారణాత్ అనన్యత్వే నిదర్శనద్వయం ద్వాభ్యాం సూత్రాభ్యాం దర్శయతి -

॥సి. సూ ॥ పటవచ్చ ॥ 2-1-19 ॥

యథా తన్తవ ఏవ వ్యతిషఙ్గవిశేషభాజః పట ఇతి నామరూపకార్యాన్తరాదికం భజన్తే, తద్వత్ బ్రహ్మాపి ॥ 19॥

॥ సి. సూ ॥ యథా చ ప్రాణాదిః ॥ 2-1-20 ॥

యథా చ వాయురేకశరీరే వృత్తివిశేషం భజమానః ప్రాణాపానాదినామరూపకార్యాన్తరాణి భజతే, తద్వత్ బ్రహ్మైకమేవ విచిత్రస్థిరత్రసరూపం జగత్ భవతీతి పరమకారణాత్ పరస్మాద్బ్రహ్మణః అనన్యత్వం జగతః సిద్ధమ్॥ 20॥

॥ ఇతి ఆరమ్భణాధికరణమ్ ॥ 6 ॥

॥సి. సూ ॥ పటవచ్చ ॥2-1-19 ॥

సూత్రార్థము: పటవత్ చ= (నూలుపోగులు) వస్త్రమగునప్పటివలె (బ్రహ్మము వస్త్రమగునప్పుడు.

తంతువులు (దారములు) పరస్పరసంసర్గవిశేషమును పొందినవై పటము(వస్త్రము, బట్ట) అని నామరూప కార్యాన్తరాదులను ఎట్లు పొందుచున్నవో, అట్లే అవిభక్తనామరూపబ్రహ్మము విభక్తావస్థమై కార్యము అగుచున్నది. అనగా, అనేకములైన దారపుపోగులు పడుగు, పేకగా నేయబడి, తరువాత వస్త్రము అనే వేరొక పేరును, రూపమును పొందుచున్నవి. కేవలము దారపుపోగులతో ధరించుటకు శక్యము కాని స్థితినుండి నేయబడిన తరువాత ధరించుటకు అనగా కట్టుకొనుట అను కార్యమునకు ఉపకరించుచున్నవి. ఇట్లు నామరూపకార్యభేదములున్నను, దారపుపోగులే ఇట్లు వస్త్రము అయినవే తప్ప, వేరొక వస్తువు కొత్తగా సృష్టింపబడలేదని తెలియుచున్నదిగదా? అట్లే బ్రహ్మము జగత్తు అయినపుడు రెంటికిని ఎన్నో భేదములున్నను, కారణమైన బ్రహ్మము, కార్యమైన జగత్తున్ను వేరుగావు అని తెలియుచున్నది. ॥ 19 ॥

॥ సి.సూ ॥ యథా చ ప్రాణాదిః ॥ 2-1-20 ॥

సూత్రార్థము:- ***ప్రాణాదిః యథా చ***= ప్రాణము, అపానము ఇత్యాది నామరూపకార్యభేదములను పొందినట్లుగా, (ఒకటైన బ్రహ్మము లోకమైనపుడు అనేకములైన భేదములను పొందును)

ఒకే వాయువు శరీరమందు హృదయాది స్థానములలో చేరి ప్రాణ, అపాన, వ్యానాది నామరూప కార్యాన్తరములను ఎట్లు పొందుచున్నదో, అదే విధముగా ఒకే బ్రహ్మము విచిత్రము, స్థిరము, నశ్వరమును అయి యున్న జగత్తుగా అగుచున్నది. కనుక, పరమకారణమైన పరబ్రహ్మానన్యత్వము జగత్తునకు సిద్ధించుచున్నది. ఒకటియే అనేకావస్థలను పొందువిషయమున వైదికదృష్టాంతమును సూత్రకారులు ఇదివరకే ప్రసాదించియున్నారు.

ఈ విధముగా, ఈ సూత్రములోను వెనుకటి సూత్రములోనూ కారణముకంటె, కార్యమునకు నామరూపకార్య భేదములు ఉండునని, రెంటినీ వేరువేరుగా భావించుటకు వీలు కాదనియు, ఈ భేదములున్నను, కార్యకారణములు ఒకటియే అని నిరూపింపబడినది.

ఆరంభణాధికరణము పూర్తి అయినది.

॥ ఇతరవ్యపదేశాధికరణము ॥ 2-1-7 ॥

॥ ఇతరవ్యపదేశాధికరణమ్ ॥ 2-1-7 ॥

॥ పూ.సూ. ॥ ఇతరవ్యపదేశాత్ హితాకరణాదిదోషప్రసక్తిః ॥ 2-1-21 ॥

జగతో బ్రహ్మానన్యత్వం ప్రతిపాదయద్భిః "తత్త్వమసి" (ఛాం.6-8-7), "అయమాత్మా బ్రహ్మ"(బృ.6-4-5) ఇత్యాదిభిః జీవస్యాపి బ్రహ్మానన్యత్వం వ్యపదిశ్యత ఇత్యుక్తమ్। తత్రేదం చోద్యతే; యది ఇతరస్య జీవస్య బ్రహ్మభావః అమీభిః వాక్యైః వ్యపదిశ్యతే, తదా బ్రహ్మణః సార్వజ్ఞ్య, సత్యసఙ్కల్పత్వాదియుక్తస్య, ఆత్మనో హితరూపజగదకారణమ్

సంగతి : ఇంతవరకు బ్రహ్మమునకు జగత్కారణత్వము – అనగా ఉపాదానత్వమును వేదాంతులు చెప్పిరి. దానిపై సాంఖ్య, వైశేషికాదులు చెప్పిన తర్కవిరోధము పరిహరింపబడినది. అనగా, అట్లు ఉపాదాన కారణత్వమును అంగీకరించినచో అది కపిలస్మృతికి విరుద్ధమని సాంఖ్యులున్నూ, ఉపాదానకారణత్వమునంగీకరించినచో బ్రహ్మము, లోకము ఒకటిగా నుండుట సాధ్యము కాదు, అవి రెండును వేరువేరుగనే ఉండవలెను అని తార్కికులున్నూ వాదించగా, ఆ రెండు వాదములును నిరసింపబడినవి. ఇపుడు బ్రహ్మమునకు నిమిత్తకారణత్వమును ఒప్పుకొనినచో తర్కవిరోధము వచ్చుచున్నది అని వారు చెప్పగా దానిని నిరసించుచున్నారు. వెనుకటి అధికరణములో జగత్తునకును బ్రహ్మమునకును అనన్యత్వము అనగా కార్యకారణములకు అనన్యత్వము లేక ఐక్యము చెప్పుటచే ప్రపంచములోనున్న సమస్తహేయ గుణములును బ్రహ్మమునకు కూడ సంప్రాప్తించవలసి వచ్చును. అనగా, బ్రహ్మము స్వానన్యమైన జగత్తును సృష్టించు చున్నది అన్నచో దానికి హితాకరణాది దోషము అనగా "బ్రహ్మము తనకి దుఖమునిచ్చు లోకమును తానే సృష్టించుకొనినది అని ఒప్పుకొనినచో, బ్రహ్మము తనకి తాను మంచిని చేయుట లేదు, చెడునే కల్పించుకొనుట"అను దోషము వచ్చుచున్నది అను ఆక్షేపము ఇచట సంగతి. ఈ ఆక్షేపమును ఈ అధికరణములో నిరసించుచున్నారు.

విషయము: బ్రహ్మముయొక్క నిమిత్తకారణమునుగురించి విచారించుచున్నారు.

సంశయము: బ్రహ్మమునకు జగత్కారణత్వము సంభవించునా, సంభవించదా? అని.

సంశయము వచ్చుటకు కారణము: "తత్త్వమసి" మొదలైన వాక్యములు బ్రహ్మమునకును చేతనునికిని సామానాధికరణ్యమును – ఐక్యమును చెప్పుటచే, బ్రహ్మము తనకుతానే అహితమును – చెడును, చేసుకొనుచున్నది – అనగా తనకు హితమును చేసుకొనుట లేదు అను దోషము వచ్చును గనుక, బ్రహ్మము నిమిత్తకారణము కాదు అని చెప్పవలెనన్నట్లు తోచుచున్నది. లేదా, "తత్త్వమసి" అను వాక్యము శరీరాత్మభావమును చెప్పుచున్నదన్నచో ఈ ఆక్షేపమునకు ప్రసక్తియే ఉండదు. కనుక బ్రహ్మము నిమిత్తకారణము కావచ్చును అని తోచుచున్నది. వీటిలో ఏది యుక్తిమత్పక్షమని తెలియనివానికి సంశయము కలుగుచున్నది.

॥ పూ.సూ ॥ ఇతరవ్యపదేశాత్ హితాకరణాది దోషప్రసక్తిః ॥ 2-1-21 ॥

సూత్రార్థము : **ఇతరవ్యపదేశాత్** – బ్రహ్మమును జీవుడుగా చెప్పుటచే, **హితాకరణాది దోషప్రసక్తిః**– (బ్రహ్మము తనకుతానే) మంచిని చెయ్యలేదు, చెడు చేసెను అను దోషములు ఏర్పడును.

పూర్వపక్షము. ఈ సూత్రము పూర్వపక్షసూత్రము. జగత్తునకు బ్రహ్మానన్యత్వమును చెప్పువారు "తత్త్వమసి", "అయమాత్మా బ్రహ్మ" మొదలగు వాక్యములు జీవునికి బ్రహ్మానన్యత్వమును – బ్రహ్మైక్యమును చెప్పుచున్నది అని

అహితరూపజగత్కారణం ఇత్యాదయో దోషాః ప్రసజ్యేరన్। ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతిక అనన్తదుఃఖాకరం చేదం జగత్। న చ ఈదృశే స్వానర్థే స్వాధీనో బుద్ధిమాన్ ప్రవర్తతే। జీవాత్ బ్రహ్మణో భేదవాదిన్యః శ్రుతయః జగద్బ్రహ్మణః అనన్యత్వం వదతా త్వయైవ పరిత్యక్తాః, భేదే సతి అనన్యత్వాసిద్ధేః॥

ఔపాధికభేదవిషయాః భేదశ్రుతయః, స్వాభావికాభేదవిషయాశ్చ అభేదశ్రుతయః ఇతి చేత్ – తత్రేదం వక్తవ్యమ్ – స్వభావతః స్వస్మాత్ అభిన్నం జీవం కిం అనుపహితం జగత్కారణం బ్రహ్మ జానాతి వా, నవా। న జానాతి చేత్ – సర్వజ్ఞత్వహానిః, జానాతి చేత్ – స్వస్మాత్ అభిన్నస్య జీవస్య దుఃఖం స్వదుఃఖమితి జానతో బ్రహ్మణో హితాకరణ అహితకరణాది దోషప్రసక్తః అనివార్యా॥

జీవబ్రహ్మణోః అజ్ఞానకృతో భేదః, తద్విషయా భేదశ్రుతిరితి చేత్ -- తత్రాపి జీవాజ్ఞానపక్షే పూర్వోక్తో వికల్పస్తత్ఫలం చ తదవస్థమ్। బ్రహ్మాజ్ఞానపక్షే స్వప్రకాశస్వరూపస్య బ్రహ్మణః అజ్ఞానసాక్షిత్వం తత్కృతజగత్సృష్టిశ్చ

చెప్పుచున్నారు. ఈ విషయమందు ఒక ఆక్షేపము చేయబడుచున్నది – అనగా "ఇతరస్య" – జీవునికి బ్రహ్మభావము ఈ వాక్యములచే చెప్పబడునన్నచో అప్పుడు (జీవుడు అనేకదుఃఖములను అనుభవించుటచే) సర్వజ్ఞునిగను, సత్యసంకల్పునిగను ఉన్న బ్రహ్మము తనకు హితమును చేయక, అనిష్టమును చేయుచున్నది అను రెండుదోషములు వచ్చు ప్రసక్తియుండును. తనకి ఏది హితమో తెలియదుగనుక అతడు తనకు అనిష్టమును చేయుచున్నాడు అని చెప్పుట కుదరదు. అతడు సర్వజ్ఞుడు. సర్వజ్ఞునిగానుండియు, సత్యసంకల్పునిగాలేకపోవుటచే అట్లు చేయుచున్నాడు అనియును చెప్పుట సాధ్యము కాదు. అతడు సత్యసంకల్పుడే. ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతికమైన అనంతదుఃఖాకరము ఈ జగత్తు. ఇట్టి తనకు అనర్థమును కలిగించు విషయమున స్వతంత్రుడైన బుద్ధిమంతుడు ఎప్పుడును ప్రవర్తించడు.

అయ్యా! భేదశ్రుతులు బ్రహ్మము జీవునికంటెను విలక్షణమైనదని చెప్పుటచేత మీరుచెప్పు దోషమురాదని మీచేత చెప్పబడసాధ్యము కాదు. ఎందులకనగా– జగత్తునకు బ్రహ్మమునకు అనన్యత్వమును చెప్పుమీచే భేదశ్రుతులు వదిలివేయబడినవి. భేదమును ఒప్పుకొనినచో అనన్యత్వము (ఐక్యము – అద్వైతము) సిద్ధించదు. ఇక భాస్కరమతమును అనువదించి దూషించుచున్నారు. భేదశ్రుతులు ఉపాధిచే ఏర్పడిన భేదమును చెప్పుచున్నవి. అభేద శ్రుతులు స్వాభావికమైన అభేదవిషయములు– అభేదమును చెప్పుచున్నవి అని చెప్పువారినికూడ అడుగుచున్నాము. స్వభావముచేతనే తనతో అభిన్నమైన జీవుని అనుపహితమైయున్న జగత్కారణమైన బ్రహ్మము తెలుసుకొనినదా లేదా? తెలుసుకొనలేదన్నచో సర్వజ్ఞతాహాని. అతడిని సర్వజ్ఞుడని చెప్పుట కుదరదు. తెలుసుకొనినదన్నచో తనకంటె వేరుకాక నున్నాడు. తానును, జీవుడును ఒకడే అని తెలుసుకొని యున్నాడన్నచో స్వస్మాత్ అభిన్నుడైన జీవునికి కలుగుచుండు దుఃఖము తనకును కలిగించునని తెలిసియున్న బ్రహ్మమునకు హితాకరణ, అహితకరణ(తనకు అనుకూలమైన కార్యమును చేయలేదు, వ్యతిరేకమైన కార్యములనే చేసెను) అని రెండుదోషముల ప్రసక్తి పోవుటకు సాధ్యముగాదు. వచ్చియే తీరును. అందుచే సుఖమునకు అభోక్తృత్వమును వచ్చును.

జీవబ్రహ్మలకు భేదమనునది అజ్ఞానముచే ఏర్పడుచున్నది. దానినిగురించి భేదశ్రుతులు చెప్పుచున్నవి అని చెప్పుటయు ఉపపన్నము కానేరదు. జీవాజ్ఞానపక్షమందు ఆరంభణాధికరణమందు చెప్పిన వికల్పమును దానిపేరులో చెప్పబడిన దోషమును వచ్చియే తీరును.

న సంభవతి ॥ అజ్ఞానేన ప్రకాశస్తిరోహితశ్చేత్, తిరోధానస్య ప్రకాశనివృత్తికరత్వేన ప్రకాశస్యైవ స్వరూపత్వాత్ స్వరూపనివృత్తిరేవేతి స్వరూపనాశాదిదోష సహస్రం ప్రాగేవ ఉదీరితమ్ । అతః ఇదం అసంగతం బ్రహ్మణః జగత్కారణత్వమ్॥ ॥ 21 ॥

ఇతి ప్రాప్తేభిధీయతే --

॥ సూ ॥ అధికం తు భేదనిర్దేశాత్ ॥2-1-22 ॥

తు శబ్దః పక్షం వ్యావర్తయతి। ఆధ్యాత్మికాది దుఃఖయోగార్హాత్ ప్రత్యగాత్మనః అధికం అర్థాన్తరభూతం

బ్రహ్మమునకు అజ్ఞానము కలుగుచున్నది అను పక్షమున స్వయంప్రకాశస్వరూపమైన బ్రహ్మమునకు అజ్ఞానసాక్షిత్వమును, దానిచే జగత్సృష్టియు ఉపపన్నముకానేరదు. అజ్ఞానముచే – అవిద్యచే ప్రకాశము కప్పబడినది అన్నచో తిరోధానము ప్రకాశమును నివర్తింపచేయుచున్నది– పోగొట్టుచున్నది అని చెప్పుటయే. అట్లైనచో ప్రకాశైకస్వరూపమై యుండుటచే స్వరూపనివృత్తియే చెప్పబడినట్లు అగును. కనుక, స్వరూపనాశాద్యనేకదోషములు బ్రహ్మమునకు ఆపాదించ బడవలసివచ్చును. ఇట్టి దోషములు బ్రహ్మకు ఆపాదించబడలేవని పూర్వమే– జిజ్ఞాసాధికరణములోనే చెప్పియున్నాము.

భాష్యములో జగత్ అని సామాన్యముగా చెప్పినను జీవమాత్రవిషయమని సూత్రముచే స్పష్టముగా చెప్పబడినది. 'ఇతర'శబ్దము అనేకముగా జీవవిషయమందే ప్రయోగముండుటచేతను, "అశ్మాదివచ్చ తదనుపపత్తిః" (2–1–23) అని అశ్మము– అనగా రాతిని– అచేతనమును దృష్టాంతముగాచెప్పియుండుటచేతను, జీవమాత్రవిషయమనియే గ్రహించ వలెను. పైగా, భాష్యమందే జీవస్య తదనన్యత్వమ్– జీవునికి బ్రహ్మభావమని చెప్పియుండుటను గమనించవచ్చును.॥21॥

సిద్ధాంతము: –

॥ సి.సూ ॥ అధికం తు భేదనిర్దేశాత్ ॥ 2-1-22 ॥

సూత్రార్థము:– ***భేదనిర్దేశాత్***= (జీవునికంటె పరమాత్మను) వేరుగా వేదములు చెప్పుటచే, ***అధికం తు***= (జీవాత్మకన్న పరమాత్మ) వేరైనదే యగును.

తు శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. ఆధ్యాత్మికాది దుఃఖములను అనుభవించుటకు యోగ్యుడైన– అర్హుడైన– జీవాత్మకంటెను బ్రహ్మము అధికము. అర్థాన్తరభూతము – వేరైనది– విలక్షణము. ఎందుకనగా, భేదనిర్దేశాత్ – ప్రత్యగాత్మకంటెను వేరైనదిగకదా పరబ్రహ్మము చెప్పబడుచున్నది! "య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోऽన్తరో యమాత్మా న వేద యస్యాऽऽత్మా శరీరం య ఆత్మానం అన్తరో యమయతి స త ఆత్మాऽన్తర్యామ్యమృతః" (బృ. 5–7–22), "పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి"(శ్వే. 1–6)(తనను, తననుప్రేరేపించువానిని– అనగా భగవానుని, వేర్వేరుగా తలంచి దానిచే మోక్షమును పొందుచున్నాడు). ఇందుచే సాక్షాత్తుగనే భేదమును చెప్పుటచే జీవునికిని, బ్రహ్మమునకును భేదము సిద్ధించుచున్నది. "స కారణం కరణాధిపాధిపః" (కరణములకు అధిపుడు అనగా ఇంద్రియములకు అధిపుడు జీవుడు. అతనికి అధిపుడు పరమాత్మ, అతడే కారణము.) (శ్వే. 6–9), "తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్ అన్యో అభిచాకశీతి"(శ్వే. 4–6)(శరీరమునందు ఉండువారిలో ఒకడు కర్మఫలమును స్వాదుగా (బాగుగా) అనుభవించుచున్నాడు. మరియొకడు కర్మఫలమును అనుభవింపక మిక్కిలి ప్రకాశముతో వెలుగుచున్నాడు). దీనివలన జీవునికి సుఖదుఃఖభోక్తృత్వమును, బ్రహ్మమునకు సుఖదుఃఖభోక్తృత్వాభావమును చెప్పబడినది.

బ్రహ్మ। కుతః? భేదనిర్దేశాత్। ప్రత్యగాత్మనో హి భేదేన నిర్దిశ్యతే పరం బ్రహ్మ -- "య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోऽన్తరో యమాత్మా న వేద యస్యాऽऽత్మా శరీరం య ఆత్మానం అన్తరో యమయతి స త ఆత్మాऽన్తర్యామ్యమృతః" (బృ.5-7-22), "పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి" (శ్వే.1-6), "స కారణం కరణాధిపాధిపః" (శ్వే.6-9) "తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్ అన్యో అభిచాకశీతి" (శ్వే.4-6), "జ్ఞాజ్ఞౌ ద్వౌ అజౌ ఈశనీశౌ"(శ్వే.1-9), "ప్రాజ్ఞేనాऽऽత్మనా సంపరిష్వక్తః"(బృ.6-3-21), "అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః" (శ్వే.4-9), "ప్రధానక్షేత్రపతిర్గుణేశః"(శ్వే.6-16), "నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం ఏకో బహూనాం యో విదధాతి కామాన్" (శ్వే.6-13), యోऽవ్యక్తమన్తరే సంచరన్ యస్యావ్యక్తం శరీరం యమవ్యక్తం న వేద, యోऽక్షరమన్తరే సంచరన్ యస్యాక్షరం శరీరం యం అక్షరం న వేద, ఏష

"జ్ఞాజ్ఞౌ ద్వౌ అజౌ ఈశనీశౌ"(శ్వే. 1-9)(ఇద్దరిలో ఒకడు జ్ఞుడు, రెండవవాడు అజ్ఞుడు. అజ్ఞుడు అనీశుడు) దీనిచే జగత్స్రష్టయైన పరునికి సర్వజ్ఞత్వము, జీవునికి అజ్ఞత్వమును చెప్పబడినవి. "ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః" (బృ. 6-3-21) (ప్రాజ్ఞుడైన పరమాత్మచే స్వాపదశలో చక్కగా స్పృశింపబడియున్నాడు) "ప్రాజ్ఞేన ఆత్మనా అన్వారూఢః"(బృ. 6-3-35) (పరమాత్మతో చేరియున్నాడు). "అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః" , "మాయినం తు మహేశ్వరం" అనినట్లుగా, మాయి(ఆశ్చర్యకరమైన చేష్టితములు గలవాడు)యైన పరమాత్మ ఈ ప్రపంచమును సృష్టించుచున్నాడు. ఈ జగత్తులో అన్యః- జీవాత్మయైనవాడు- ప్రకృతిసంబంధముచేత జ్ఞానము సంకోచింపబడినవాడై యున్నాడు.

"ప్రధానక్షేత్రజ్ఞపతిః గుణేశః" (శ్వే. 6-16) ప్రధానక్షేత్రజ్ఞపతిః - ప్రకృతి మరియు జీవులకు శేషియైనవాడు - గుణేశః- జ్ఞానాదిషాడ్గుణ్యపరిపూర్ణుడు. "నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామ్ ఏకో బహూనాం యో విదధాతి కామాన్"- (శ్వే. 6-13) అనేకచేతనుల మధ్యను ఒక చేతనుడు ఇతరచేతనులు కోరుకొను ఫలములనన్నింటిని ఇచ్చు చున్నాడు. "యః అవ్యక్తమన్తరే సంచరన్ యస్య అవ్యక్తం శరీరం యం అవ్యక్తమ్ న వేద, యః అక్షరం అన్తరే సంచరన్ యస్య అక్షరం శరీరం యం అక్షరం న వేద, ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః"- (సుబాల-7)- "అవ్యక్తమనబడు ప్రకృతిలో సంచరించుచున్నాడు. ఎవనికి అవ్యక్తము శరీరమో, ఎవనిని అవ్యక్తమనబడు ప్రకృతి తెలుసుకొనలేదో, ఎవడు అక్షరమందు సంచరించుచున్నాడో, ఎవనికి అక్షరము శరీరమో, ఎవనిని అక్షరము తెలుసుకొనలేదో, అతడు సర్వభూతములకు అంతరాత్మగా నున్నవాడు, పాపములు లేనివాడు, పరమపదములో నుండు దేవుడు అయిన అద్వితీయుడైన నారాయణుడు" ఇత్యాది శ్రుతులు జీవాత్మ వేరు, పరమాత్మ వేరు అని స్పష్టముగా భేదమును చెప్పుటచేత జీవుడును పరమాత్మయు అభిన్నములు అని చెప్పకూడదు.

"తత్త్వమసి", "అయమాత్మా బ్రహ్మ" వంటి సమానాధికరణవాక్యములు శరీరాత్మభావమునే చెప్పుచున్నవని వెనుక చెప్పబడిన శ్రుతులు తెలియచెప్పుచున్నవి.

తత్త్వమసి - ఓ శ్వేతకేతూ! త్వం - నీవు, తత్ అసి - పరమాత్మను ఆత్మగా కలవాడవైయున్నావు అని శరీరాత్మభావమునే ఈశ్రుతి చెప్పుచున్నది. ఈ సూత్రముయొక్క అర్థముకొఱకు- జీవాత్, బ్రహ్మ అను రెండు పదములను అధ్యాహారము చేసికొనవలెను. తు అను శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. కనుక బ్రహ్మమనునది జీవునికంటెను

సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః" (సుబా.7)ఇత్యాదిభిః ॥- ॥22॥

॥సి. సూ ॥ అశ్మాదివచ్చ తత్ అనుపపత్తిః ॥ 2-1-23 ॥

అశ్మకాష్ఠలోష్టతృణాదీనాం అత్యన్తహేయానాం సతతవికారాస్పదానాం అచిద్విశేషాణాం నిరవద్యనిర్వికార-

---

అధికమైన అర్థాంతరము, భేదనిర్దేశాత్- ఈ భేదపదము భేదకధర్మములను, భేదమును చెప్పుచున్నది. వీటిచే, అర్థాన్తరత్వము సిద్ధించుచున్నది. దీని వివరణమును వెనుక ఉదాహరించిన శ్రుతివాక్యములచే చూపియున్నారు. ॥ 22 ॥

॥ సి.సూ ॥ అశ్మాదివచ్చ తత్ అనుపపత్తిః ॥ 2-1-23 ॥

సూత్రార్థము:- అశ్మాదివత్ చ= రాయి మొదలగు అచేతనవస్తువులకువలె, ***తదనుపపత్తిః***= (జీవునకు పరమాత్మతో) స్వరూపైక్యము కుదరదు.

వెనుకటి సూత్రములో శ్రుతితో ప్రత్యగాత్మ(జీవాత్మ)కును, బ్రహ్మమునకును ఐక్యము చెప్పుట కుదరదు. వీరిలో భేదమునే చెప్పియున్నది అని సాధించియున్నారు. ఇట్లుఈ సూత్రమందు శ్రుత్యర్థాపత్తితో భేదమును స్థాపించుచున్నారు. బ్రహ్మజ్ఞానవాదులైన మీరు "ఐతదాత్మ్యమిదం సర్వమ్" అను శ్రుతిలో చెప్పబడిన 'ఇదం సర్వం' అనుపదములచేత చేతనాచేతనములకు ఐతదాత్మ్యము అను పదముచేత చెప్పబడు సామానాధికరణ్యము - బ్రహ్మతాదాత్మ్యము అనునది తుల్యముగా నున్నను, జడమునకును బ్రహ్మమునకును స్వరూపైక్యము సంభవింపసాధ్యము కాదు గనుక, అచేతనా ద్వ్యావృత్తిని ఒప్పుకొనుచున్నారు. అట్లే చేతనమునకును బ్రహ్మమునకును స్వరూపైక్యము సంభవింపసాధ్యము కాదుగనుక ఈ అశ్మకాష్ట ఇత్యాది సూత్రములో చేతనునికిని బ్రహ్మమునకును ఐక్యముచెప్పుట కుదరదనుచున్నారు. అచిద్విశేషములైన రాయి, కర్ర, గడ్డి మొదలైనవాటికిని అనగా అత్యంత హేయములై ప్రతిక్షణమును మార్పును చెందుచుండువాటికిని; దోషములులేనిదియు, స్వేతరసమస్తవస్తువిలక్షణమైనదియు, వికారములు లేనిదియు, నిఖిలహేయప్రత్యనీకమును, కల్యాణైకతానమైనదియు, జ్ఞానానందైకస్వరూపమైనదియు, నానావిధమైన అనంతమహావిభూతిని గలదియునగు బ్రహ్మమునకును; స్వరూపైక్యము ఎట్లు సంభవించదో, అట్లే అనంతదుఃఖానుభవయోగ్యమైన, ఖద్యోతకల్పమగు మిణుగురు పురుగువంటి చేతనునికిని, అపహతపాప్మ మొదలగు వాక్యములచే సర్వధా, సకలహేయప్రత్యనీకమై అనవధికాతిశయ, అసంఖ్యేయ కల్యాణగుణాకరముగను చెప్పబడుచున్న బ్రహ్మమునకును, స్వరూపైక్యము సంభవించుట కుదరనిది.

ఇట్లైనచో సామానాధికరణ్యము ఎట్లు కుదురుచున్నదో చెప్పుచున్నారు. సామానాధికరణ్యమనునది "యస్య ఆత్మా శరీరమ్" ఇత్యాది శ్రుతులచే శరీరాత్మభావమనునది సిద్ధించుటచే జీవుడు బ్రహ్మమునకు శరీరమగుచున్నాడు. బ్రహ్మము జీవుని శరీరముగా గలదిగానుండుట, ఆ శరీరమునకు ఆత్మగా ఉండుటచేతను, సామానాధికరణ్యము, జీవుని ప్రకారముగా గల బ్రహ్మమును ప్రతిపాదించుచున్నది. దీనికి ఎట్టి విరోధమును లేదు. ప్రత్యుతః ఈ అర్థమును ఉపపాదించుచున్నట్లును అగుచున్నది. అనగా, "అవస్థితేః ఇతి కాశకృత్స్నః"(1-4-22) ఇత్యాది సూత్రములను పలుసారులు సూత్రకారులు చెప్పుటచే ఈ అర్థము ఉపపాదింపబడుచున్నది. ఆదిపదముచేత "న తు దృష్టాన్తభావాత్" (2-1-9), "ఉభయేపిహి భేదేన ఏనం అధీయతే (1-2-21) అను సూత్రములు చెప్పబడినవి. ఇక ఈ సూత్రముల అర్థమును వ్రాయుచున్నాము - "య ఆత్మని తిష్ఠన్ ఆత్మనః అంతరః" ఇత్యాది శ్రుతివాక్యములచే జీవాత్మకు ఆత్మగా

నిఖిలహేయప్రత్యనీకకల్యాణైకతాన- స్వేతరసమస్తవస్తువిలక్షణ అనన్తజ్ఞానానన్దైకస్వరూప- నానావిధ అనన్తమహావిభూతిబ్రహ్మస్వరూపైక్యం యథా నోపపద్యతే, తథా చేతనస్యాపి అనన్తదుఃఖయోగార్హస్య ఖద్యోతకల్పస్య 'అపహతపాప్మా' ఇత్యాదివాక్యావగతసకలహేయప్రత్యనీక అనవధికాతిశయ అసంఖ్యేయకల్యాణగుణగణాకార బ్రహ్మభావనానుపపత్తిః। సామానాధికరణ్యనిర్దేశః, "యస్యాత్మా శరీరమ్" (బృ.5-7-22) ఇత్యాదిశ్రుతేః జీవస్య బ్రహ్మశరీరత్వాత్ బ్రహ్మణో జీవశరీరతయా తదాత్మత్వేన అవస్థితేః జీవప్రకారబ్రహ్మప్రతిపాదనపరశ్చ ఏతదవిరోధీ, ప్రత్యుత ఏతస్యార్థస్య ఉపపాదకశ్చేతి, "అవస్థితేరితి కాశకృత్స్నః" (శారీ.1-4-22) ఇత్యాదిభిః అసకృత్ ఉపపాదితమ్। అతః సర్వావస్థం బ్రహ్మ చిదచిద్వస్తుశరీరమితి, సూక్ష్మచిదచిద్వస్తుశరీరం బ్రహ్మ కారణమ్; తదేవ బ్రహ్మ స్థూల-చిదచిద్వస్తుశరీరం జగదాఖ్యం కార్యమితి జగద్బ్రహ్మణోః సామానాధికరణ్యోపపత్తిః జగతః బ్రహ్మకార్యత్వం, బ్రహ్మణః అనన్యత్వం, అచిద్వస్తునో జీవస్య చ బ్రహ్మణశ్చ పరిణామిత్వదుఃఖిత్వకల్యాణగుణాకరత్వస్వభావాసంకరః, సర్వశ్రు-త్యవిరోధశ్చ భవతి। "సదేవసోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవ" (ఛాం.6-2-1) ఇత్యవిభాగావస్థాయామపి అచిద్యుక్తజీవస్య బ్రహ్మశరీరతయా సూక్ష్మరూపేణ అవస్థానం అవశ్యాభ్యుపగన్తవ్యమ్; "వైషమమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్"

పరమాత్మ ఉన్నట్లు చెప్పబడుటచే విజ్ఞానఘనశబ్దములును పరమాత్మపర్యంతపర్యవసాయులగుటచే పరమాత్మవాచకములు. దేవమనుష్యాదిశరీరవాచి శబ్దములు పరమాత్మను చెప్పును అనునది కాశకృత్స్నుల అభిప్రాయమని సూత్రమునకు అర్థము. ఆదిశబ్దముచేత "న తు దృష్టాన్తాభావాత్" అను సూత్రము చెప్పబడినదని భావించవలెను. "యస్య ఆత్మా శరీరం, యస్య అవ్యక్తం శరీరం" వంటి శ్రుతివాక్యములలో సిద్ధమైన చిదచిద్వస్తుశరీరకబ్రహ్మము కార్యముగను, కారణముగనున్నను, గుణదోషవ్యవస్థ ఉండుననుటకు దృష్టాంతము గలదు. మనుష్యుడు పుట్టెను, బాలునిగా ఉండెను, యువకుడయ్యెను, అని మనుష్య శరీరమైన అచేతనమునకు జన్మాదులు ఉన్నను, జన్మ, బాలత్వ, శరీరత్వాది అవస్థలు ఎట్లు ఆత్మకు ఉండవో, ఆత్మనిష్ఠములైన- ఆత్మకున్న- జ్ఞానసుఖాదులు ఎట్లు శరీరమందు ఉండవో, అట్లే చిదచిచ్ఛరీరకుడైన పరమాత్మకు కార్యకారణోభయావస్థల లోను చిదచిద్గతదోషములు ఉండవు. వస్తుగతమైన అజ్ఞానవికారాదిదోషములు ఆత్మభూతుడైన పరమాత్మయందుండవు. ఇట్లు పరమాత్మయందు అపహతపాప్మత్వసర్వజ్ఞత్వాదులు ఉన్నవి. చిదచిద్వస్తుగతదోషములు పరమాత్మయందు సంభవించవు. పరమాత్మయందున్న నిరవద్యత్వ, అవికారిత్వ, సర్వజ్ఞత్వ సత్యసంకల్పత్వాదులు చిదచిద్వస్తువులలో సంభవించవు. "ఉభయేపి హి భేదేన ఏనం అధీయతే"(1-2-21), "య ఆత్మనితిష్ఠన్ ఆత్మనో అన్తరః యం ఆత్మా న వేద, యస్య ఆత్మాశరీరం య ఆత్మానమన్తరో యమయతి స తే ఆత్మా అన్తర్యామి అమృతః" అని మాధ్యందినశాఖీయులును, "యో విజ్ఞానే తిష్ఠన్" అని కాణ్వశాఖీయులును ప్రత్యగాత్మను పరమాత్మకు నియామ్యముగా చెప్పి పరమాత్మను ఆ ప్రత్యగాత్మకంటె విలక్షణమైన వానిగా చెప్పుచున్నారు. కనుక, అంతర్యామియైనవాడు ప్రత్యగాత్మ కంటెను విలక్షణమైనవాడని అపహతపాప్ముడును అగు పరమాత్మ నారాయణుడని సిద్ధించుచున్నది. ఈ సూత్రము భేదమును చెప్పునదిగా ఉన్నను, ఘటకవాక్యములను విషయముగా గలదగుటచే ఈ సూత్రమును ఇచ్చట ఎత్తుకొనినారు.

ఇంతవరకును చేతనసామానాధికరణ్యనిర్వాహము చేయబడినది. ఇక అతః సర్వావస్థం అని ఆరంభించి, చితచిదాత్మకజగత్సామానాధికరణ్యనిర్వాహము చేయబడుచున్నది. "కనుక సర్వావస్థము - కారణావస్థము, కార్యావస్థము - అయిన బ్రహ్మము, చేతనాచేతనములను శరీరముగా గల సూక్ష్మచేతనాచేతనవస్తుశరీరబ్రహ్మము కారణమగుచున్నది,

(శా.మీ.2-1-34), "న కర్మ అవిభాగాదితిచేన్న అనాదిత్వాత్ ఉపపద్యతే చాప్యుపలభ్యతే చ" (శా.మీ.2-1-35) ఇతి సూత్రద్వయోదితత్వాత్ తదానీమపి సూక్ష్మరూపేణావస్థానస్య। అవిభాగస్తు నామరూపవిభాగాభావాత్ ఉపపద్యతే। అతః బ్రహ్మకారణత్వం సంభవత్యేవ।

యే పునరన్యైవ జీవస్య అవిద్యావియుక్తావస్థామభిప్రేత్య ఇమం భేదం వర్ణయన్తి, తేషామిదం సర్వమసంగతం స్యాత్। న హి తదవస్థస్య సర్వజ్ఞత్వం, సర్వేశ్వరత్వం, సమస్తకారణత్వం, సర్వాత్మత్వం, సర్వనియన్తృత్వమిత్యాదీని సన్తి। అనేనైవ హి రూపేణ హి ఆభిః శ్రుతిభిః ప్రత్యగాత్మనో భేదః ప్రతిపాద్యతే; తస్య సర్వస్య అవిద్యాపరికల్పితత్వాత్। తత్ సర్వం హి అవిద్యాపరికల్పితం త్వన్మతే। న చ అవిద్యాపరికల్పితస్య అవిద్యావస్థాయాం శుక్తికారజతాదిభేదవత్

ఆ బ్రహ్మమే స్థూలచేతనాచేతనవస్తుశరీరం జగత్ అన్న పేరుగలదై కార్యబ్రహ్మమగుచున్నది. కనుక, జగత్తుకును బ్రహ్మమునకును సామానాధికరణ్యము ఉపపత్తిమత్తగుచున్నది. సామానాధికరణ్యమున్నప్పటికిని, జగత్తునకు బ్రహ్మకార్యత్వమును బ్రహ్మానన్యత్వమును, అచిద్వస్తువుయొక్క పరిణామిత్వము, జీవాత్మయొక్క దుఃఖిత్వము, బ్రహ్మముయొక్క కల్యాణగుణాకరత్వము అనువాటి స్వభావముల అసాంకర్యము – అనగా ఒకదాని స్వభావము వేరొకదానితో చేరకుండుట అనునదియును అన్ని శ్రుతులకును విరోధము లేకుండ యున్నది.

నను – కారణావస్థలో బ్రహ్మము ఒక్కటే ఉన్నది అనుటచే చిదచిచ్ఛరీరకత్వము అప్పుడు లేనందున గుణదోషవ్యవస్థయనునది సంభవించదు అన్నచో, "సదేవ సోమ్య" అని ప్రారంభించి సమాధానమును చెప్పుచున్నారు. "సదేవసోమ్య ఇదమగ్ర ఆసీత్ ఏకమేవ" అని అవిభాగావస్థలోకూడ అచిత్తుతో కూడిన జీవాత్మ బ్రహ్మశరీరముగా సూక్ష్మరూపముతో ఉన్నట్లు తప్పక ఒప్పుకొనవలెను. "వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్" (2-1-34), "న కర్మ అవిభాగాత్ ఇతి చేత్ న అనాదిత్వాత్ ఉపపద్యతే చాపి ఉపలభ్యతే చ" (2-1-35) అను రెండు సూత్రములచే ఏకత్వనిర్ధారణావస్థలోకూడ చిదచిత్తులు సూక్ష్మరూపేణ ఉన్నవి అనునది తెలియవచ్చుచున్నది. అట్లైనచో, అవిభాగము ఎట్లు చెప్పబడుచున్నదన్నచో, అవిభాగమన్నచో నామరూపవిభాగాభావముచే– అనగా నామరూపములు లేకుండ ఒకటిగనే యున్నట్లుండుటచే ఉపపన్నమగుచున్నది. కనుక బ్రహ్మకారణత్వము సంభవించుచున్నది.

ఇక వెనుక చెప్పిన రెండు సూత్రములకును ఇతరులు చెప్పు అర్థము సరికాదు అనుచున్నారు. మీరు జీవుని కంటెను, అవిద్యావియుక్తమైన బ్రహ్మమునకు భేదమునుచెప్పుచున్నారా? లేక అవిద్యాసంసృష్టస్య – అవిద్యతో కూడిన ఈశ్వరునికి జీవునికంటెను భేదమును చెప్పుచున్నారా? ఇందు మొదటి పక్షము సరికాదు. జీవునికంటెను, అవిద్యావియుక్త–బ్రహ్మమునకు భేదము చెప్పబడుచున్నదన్నచో అవిద్యావియుక్తావస్థలో సర్వజ్ఞత్వము, సర్వేశ్వరత్వము సమస్తకారణత్వము, సర్వాత్మత్వము, సర్వనియంతృత్వము మొదలైనవి లేవు. సర్వజ్ఞత్వాదులతోనే ప్రత్యగాత్మకును, పరమాత్మకును భేదమును శ్రుతులు ప్రతిపాదించుచున్నవి. అనగా, పరమాత్మ సర్వజ్ఞుడు, జీవాత్మ అజ్ఞుడు. పరమాత్మ ఈశుడు జీవాత్మ అనీశుడు. పరమాత్మ కారణము, జీవాత్మ కార్యము, పరమాత్మ నియంత, జీవాత్మ నియామ్యుడు. ఇట్లే గదా ప్రత్యగాత్మకంటెను పరమాత్మకు భేదమును శ్రుతులు చెప్పుచున్నవి! ఇవి – అనగా సర్వజ్ఞత్వాదులు అప్పుడు లేవని దేనివలన చెప్పుచున్నారు? అన్నచో, అవి అన్నియు మీసిద్ధాంతము ప్రకారము అవిద్యాపరికల్పితములేగదా! అందుచే అవిద్యావియుక్తబ్రహ్మమునకు జీవునికంటెను భేదమును చెప్పుట కుదరదు.

ఇక జీవునికంటెను అవిద్యాసంసృష్టుడైన – అవిద్యతో కూడిన ఈశ్వరునికి భేదమును చెప్పుచున్నాను అన్నచో,

పరస్పరభేదోऽత్ర సూత్రకారేణ "అధికం తు భేదనిర్దేశాత్"(శా.మీ.2-2-22) ఇత్యాదిషు ప్రతిపాద్యతే; బ్రహ్మజిజ్ఞాసా కర్తవ్యా ఇతి జిజ్ఞాస్యతయా ప్రక్రాన్తస్య బ్రహ్మణో జగజ్జన్మాదికారణస్య వేదాన్తవేద్యత్వమ్, తస్య చ స్మృతిన్యాయవిరోధ-పరిహారశ్చ క్రియతే।

"అపీతౌ తద్వత్ప్రసజ్గాత్ అసమఞ్జసమ్" (శా.మీ. 2-1-8) "న తు దృష్టాన్తాభావాత్" (శా.మీ.2-1-9) ఇతి సూత్రద్వయం ఏతదధికరణసిద్ధమనువదతి; తత్రహి విలక్షణయోః కార్యకారణభావసంభవ ఏవ అధికరణార్థః। "అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్" (శా.మీ.2-1-7) ఇతి పూర్వాధికరణస్థమనువదతి ॥ 23 ॥

॥ ఇతి ఇతరవ్యపదేశాధికరణమ్ ॥ 7 ॥

ఆ పక్షముకూడ సంగతము కానేరదు. అవిద్యాపరికల్పితమునకు అవిద్యావస్థలో ముత్యపుచిప్పకును రజతమునకును ఉన్న భేదమువలె పరస్పరభేదమనునది జీవేశ్వరులకు భేదమనునది "అధికం తు భేదనిర్దేశాత్"(2-1-22) అను సూత్రములో సూత్రకారులచేత చెప్పబడినది అన్నచో అచ్చట కల్పితభేదము చెప్పబడలేదు. కల్పింపబడక యున్న జీవస్వరూపజ్ఞానముగదా ప్రక్రాంతం - ఆరంభించి చెప్పబడుచున్నది! బ్రహ్మజిజ్ఞాసా కర్తవ్యా - బ్రహ్మమును గురించి విచారించి తెలుసుకొనవలెను అని జిజ్ఞాస్యముగా ఆరంభించి చెప్పబడిన జగజ్జన్మాదికారణమైన బ్రహ్మమునకు వేదాంతవేద్యత్వమును, దానికి స్మృతిన్యాయవిరోధపరిహారముగదా చెప్పబడుచున్నది!

"అపీతౌ తద్వత్ ప్రసజ్గాత్", "న తు దృష్టాన్తాభావాత్" (2-1-8,9) అను ఈ రెండు సూత్రములును ఈ అధికరణసిద్ధమైన విలక్షణములైనవాటికి కారణకార్యభావము సంభవించును అనిగదా ఆ అధికరణముయొక్క సిద్ధాంతముగా చెప్పబడుచున్నది! "అసదితిచేత్ న ప్రతిషేధమాత్రత్వాత్" (శా.మీ. 2-1-7) అనునది పూర్వాధికరణములోనున్న అర్థమును అనువదించుచున్నది - అర్థమును తిరిగి చెప్పుచున్నది. అపీతౌ అని రెండు సూత్రములచే బ్రహ్మమందు అచిద్గతమైన దోషములు సంభవించునా అను శంక తొలగించబడినది. ఇతరవ్యపదేశాధికరణములో బ్రహ్మమునకు చిద్గతమైన దోషము వచ్చునా అను శంకకు పరిహారము చెప్పబడుచున్నది. ఈవిధముగా జీవులకంటెను బ్రహ్మమునకు వైలక్షణ్యము సిద్ధించుచున్నపుడు సామానాధికరణ్యనిర్వాహముకొరకు "అవస్థితేః ఇతి కాశకృత్స్నః" (1-4-22) అను సూత్రము ఇచ్చట సంగతము అగుచున్నది. ఇట్లు ఈ మూడు సూత్రములును ఈ అధికరణశేషము అని భావించవలెను. అధికరణసిద్ధము అనువదించుట - దానికి శేషముగానుండుటచే చెప్పబడుచున్నది అని అర్థము. ఈ అధికరణసిద్ధమైన అర్థము విలక్షణత్వాధికరణములో చెప్పబడియున్నదిగదా అనినచో ఆ అధికరణములో ఏమి చెప్పబడినది? - ఆ అధికరణములో అసత్కార్యవాదనిరాకరణము చేయబడినది- అనుటచే విలక్షణములలో కార్యకారణభావసంభవము ఎట్లు సంభవించుచున్నదనగా "అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్" అను సూత్రముచే ప్రసక్తానుప్రసక్తముగా వెనుకటి అధికరణమైన ఆరంభణాధికరణముయొక్క అర్థము మరల చెప్పబడినది. అభేదశ్రుతులకు విరోధము లేకుండ భేదశ్రుతులకు ముఖ్యార్థము ఈ అధికరణములోనే చెప్పబడియున్నది. ॥23॥

ఇతరవ్యపదేశాధికరణము సమాప్తము.

॥ ఉపసంహారదర్శనాధికరణమ్ ॥ 2-1-8 ॥

॥ సి.సూ ॥ ఉపసంహారదర్శనాత్ న ఇతి చేత్ న క్షీరవత్ హి ॥ 2-1-24 ॥

పరస్య బ్రహ్మణః సర్వజ్ఞస్య సత్యసఙ్కల్పస్య స్థూలసూక్ష్మావస్థసర్వచేతనాచేతనవస్తుశరీరతయా సర్వప్రకారత్వేన సర్వాత్మత్వం సకలేతరవిలక్షణత్వం చ అవిరుద్ధమితి స్థాపితమ్। ఇదానీం సత్యసఙ్కల్పస్య పరస్య బ్రహ్మణః సత్యసఙ్కల్పమాత్రేణ విచిత్రజగత్సృష్టియోగో న విరుద్ధ ఇతి స్థాప్యతే । నను చ పరిమితశక్తీనాం కారకకలాపోపసంహార సాపేక్షత్వదర్శనేన సర్వశక్తేః బ్రహ్మణః కారకకలాపానుపసంహారేణ జగత్కారణత్వవిరోధః, కథమాశఙ్క్యతే?;

ఉచ్యతే – లోకే తత్తత్కార్యజననశక్తియుక్తస్యాపి తత్తదుపకరణాపేక్షత్వదర్శనాత్ సర్వశక్తియుక్తస్య పరస్య బ్రహ్మణోऽపి తత్తదుపకరణవిరహిణః స్రష్టృత్వం నోపపద్యత ఇతి కస్యచిన్మన్దధియః శఙ్కా జాయత ఇతి సా నిరాక్రియతే

॥ ఉపసంహారదర్శనాధికరణము ॥ 2-1-8 ॥

సంగతి: ఇంతవరకు సర్వజ్ఞుడును, సత్యసంకల్పుడును అగు పరబ్రహ్మము స్థూలసూక్ష్మావస్థలో సర్వచేతనాచేతన వస్తువులను శరీరముగా గలవాడుగా నుండుటచే సర్వము అతనికి ప్రకారముగా అనగా విశేషణముగా, శరీరముగా – ఉండుటచే సర్వాత్మత్వమును, సకలేతరవిలక్షణత్వమును అవిరుద్ధమని స్థాపింపబడినది. ఈ అధికరణములో సత్యసంకల్పుడైన పరమాత్మ తనయొక్క సంకల్పముచేతనే పరికరనిరపేక్షముగా విచిత్రసృష్టిని చేయుట సాధ్యము కాదు అది అనుపపన్నము అను ఆక్షేపమునకు పరిహారమును చెప్పుచున్నారనునది సంగతి.

విషయము: భగవానుని నిమిత్తకారణత్వమును గురించినది

సంశయము: బ్రహ్మమునకు జగత్తును గురించి నిమిత్తకారణత్వము సంభవించునా? సంభవించదా అని సంశయము.

సంశయము వచ్చుటకు కారణము: లోకములో నిమిత్తకారణముగా నుండువారు అందరును ఆయా కార్యములను చేయుటకు తగిన ఉపకరణములను ఉపయోగించియే ఆయాకార్యములను చేయుట మనము చూచుచున్నాముగదా! సృష్టికి పూర్వము భగవానుడు ఒకడే ఉండెనని శ్రుతి చెప్పుటచే కేవలసంకల్పమాత్రముచే విచిత్రమైన ఈ జగత్తును సృష్టించుట సాధ్యముకాదని తోచుచున్నది. కాని క్షీరములు తమంతట తామే పెరుగుగా పరిణమించుటను చూచుచున్నాము. అచ్చట ఉపకరణాపేక్షయే లేదే! అట్లే సత్యసంకల్పమాత్రముచేత సర్వేశ్వరునికి సృష్టించుట సాధ్యమేనని చెప్పవలెనని తోచుచున్నది. ఇందు యుక్తిమత్పక్షము ఏది అని తెలియనివానికి సంశయము కలుగుచున్నది.

॥ సి.సూ ॥ ఉపసంహారదర్శనాత్ న ఇతి చేత్ న క్షీరవత్ హి ॥ 2-1-24 ॥

సూత్రార్థము: ఉపసంహారదర్శనాత్=(లోకములో కార్యవస్తువులను సృష్టించునపుడు ఉపకరణములు) ఉపకరించు నవిగా చూచుచున్నాము గనుక, ***న***= (అట్టి ఉపకరణములు లేని పరమాత్మవస్తువు) కారణమగుటకు శక్యముగాదు ***ఇతి చేత్***= అనినచో, ***న***= ఈ ఆక్షేపము కుదరదు. ***క్షీరవత్***= పాలు(ఉపకరణముల సహాయము లేకనే) పెరుగుగా మారినట్లే, (ఉపకరణములేని బ్రహ్మముకూడ కారణము కావచ్చును. ***హి***= ఇది(పాలు పెరుగుగానగుట)లోకములో ప్రసిద్ధమే గదా!

। ఘటపటాదికారణ– భూతానాం కులాలకువిన్దాదీనాం తజ్జనసామర్థ్యే సత్యపి కానిచిత్ ఉపకరణాని ఉపసంహృత్యైవ జనయితృత్వం దృశ్యతే । తజ్జననాశక్తాః కారకకలాపోపసంహారేऽపి జనయితుం న శక్నువన్తి; శక్తాః పునః కారకకలాపోపసంహారే జనయన్తి ఇత్యేతావా నేవ విశేషః । బ్రహ్మణోऽపి సర్వశక్తేః సర్వస్య జనయితృత్వం తదుపకరణానాం అనుపసంహారే నోపపద్యతే। ప్రాక్సృష్టేశ్చ అసహాయత్వమ్, "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" (ఛాం.6–2–2), "ఏకో హ వై నారాయణ ఆసీత్" (మహో.1–1) ఇత్యాదిషు ప్రతీయతే। అతః స్రష్టృత్వం నోపపద్యత ఇత్యేవం ప్రాప్తమ్। తదిదం ఆశఙ్కతే – ఉపసంహారదర్శనాన్నేతి చేత్ ఇతి॥

పూర్వపక్షము: పూర్వపక్షమును చెప్పుటకుముందు 'నను చ'అని ఆరంభించి మరియొక ఆక్షేపమును చేయుచున్నారు. పరిమితమైన ఏదో అల్పశక్తిగలవారికి ఏదో ఒకకార్యమును చేయుటకు ముందుగా దానికి తగిన కారకకలాపోపసంహార సాపేక్షత్వము – అనగా ఉపకరణముల అవసరముతోనే కార్యములను చేయుట – చూచుచున్నాము. సర్వశక్తుడైన పరమాత్మకు కారకకలాపానుపసంహారముచే – ఉపకరణములు అక్కరలేకనే జగత్తును సృష్టించుట సాధ్యమే. అందుచే ఇందు విరోధము ఏదియు లేదు. కనుక, పూర్వపక్షమునకు ప్రసక్తియే లేదని ఆక్షేపము. అనగా – "సర్వశక్తేః ఉపకరణ విరహః కారణత్వవిరోధీతి శఙ్కైవ న జాయతే, సర్వశక్తిత్వాత్ ఇతి చోదితమ్॥" దీనికి ఉచ్యతే అని సమాధానము పూర్వపక్షి చెప్పుచున్నారు. లోకములో ఆయాకార్యములను చేయగల శక్తి, సామర్థ్యము ఉన్నవానికి దానికి కావలసిన ఉపకరణములు కావలసివచ్చుట మనము చూచుచున్నాము. పరమాత్మ సర్వశక్తిమంతుడుగా ఉన్నను, దానికి కావలసిన ఉపకరణములు లేనందున అతనికి స్రష్టృత్వము సంభవించదు అని కొందరు మందమతులకు కలుగు శంకను ఈ అధికరణములో పరిహరించుచున్నారు. అనగా – "ఉపకరణసాపేక్షత్వ నిరపేక్షత్వరూపం న శక్తాశక్తయోః వైషమ్యమ్। శక్తః పరికరసంపత్తౌ కరోతి । అశక్తస్తు పరికరసంపత్తావపి న కరోతి ఇతి తయోః వైషమ్యమ్। తస్మాత్ బ్రహ్మణః సంకల్పమాత్రపరికరత్వం అయుక్తం ఇతి చోద్య పరిహారం సంగ్రహేణ ఆహ – ఉచ్యతే ఇత్యాదినా" – ఈ అర్థమునే వివరించి పూర్వపక్షమును సేశ్వరసాంఖ్యులు చెప్పుచున్నారు.

ఘటపటాదులను తయారు చేయుటకు నిమిత్త కారణమైన కులాలుడు(కుమ్మరివాడు), సాలెవాడు అనువారికి మట్టికుండను తయారుచేయుటకు, బట్టను నేయుటకును సామర్థ్యమున్నను, కొన్ని ఉపకరణములను ఉపయోగించియే ఆయా కార్యములను చేయగలుగుట మనము చూచుచున్నాము. ఘటాదులను తయారుచేయలేని అశక్తులకు ఆయా కార్యములకు కావలసిన పరికరములు ఉన్నను, వారిచేత ఘటపటాదికార్యములను చేయుట సాధ్యము కాదు. ఉదాహరణమునకు ఒకటి చెప్పుచున్నాము – దండము, చక్రము మొదలైనవి ఉన్నను, బట్టలు నేయు సాలెవానిచే కుండను తయారుచేయుట కుదురునా? మగ్గము, చిలక మొదలగుపరికరములు ఉన్నచోటికి కుమ్మరివాడు వెళ్ళినను బట్టనేయుట కుదురునా? కుదరదనిగదా చెప్పుదుము! అందుచే శక్తిగలవారే– ఆయా కార్యములను చేయగల సామర్థ్యము గలవారే– కారకకలాపములు, ఉపకరణములున్నచో ఆయా కార్యములను చేయుచున్నారు. ఇట్లు ఇదియే శక్తిగలవారికిని, అశక్తులకును ఉన్న వాసి.

సర్వశక్తిమంతుడైన పరమాత్మ అన్నింటిని సృష్టించునపుడు దానికి కావలసిన ఉపకరణములు అక్కర లేకుండ సృష్టించుట సాధ్యము కాదు. సృష్టికి పూర్వము ప్రళయకాలమందు "సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్"(ఈ జగత్తునది ప్రళయకాలములో సచ్ఛబ్దవాచ్యముగా ఒక్కటిగనే యున్నది.), "ఏకో హ వై నారాయణ ఆసీత్" (సృష్టికి పూర్వము

పరిహరతి– న క్షీరవద్ధి– ఇతి । న సర్వేషాం కార్యజననశక్తానాం ఉపసంహారసాపేక్షత్వం అస్తి। యథా క్షీరజలాదేః దధిహిమజననశక్తస్య తజ్జననే; ఏవం బ్రహ్మణోऽపి స్వయమేవ సర్వజననశక్తేః సర్వస్య జనయితృత్వం ఉపపద్యతే। హీతి ప్రసిద్ధవ న్నిర్దేశః చోద్యస్య మన్దతాఖ్యాపనాయ । క్షీరాదిషు ఆతఞ్చనాద్యపేక్షా న దధ్యాదిభావాయ; అపితు శైఘ్ర్యార్థం రసవిశేషార్థం చ ॥24॥

॥సి. సూ ॥ దేవాదివత్ అపి లోకే ॥ 2-1-25 ॥

యథా దేవాదయః స్వేస్వే లోకే సఙ్కల్పమాత్రేణ స్వాపేక్షితాని సృజన్తి, తథాऽసౌ పురుషోత్తమః కృత్స్నం

నారాయణుడు ఒక్కడే ఉండెను) మొదలైనవాక్యములచేతనే పరమాత్మ ఒక్కడే సృష్టికి పూర్వము ఉన్నాడని స్పష్టమగుటచే సృష్టించుటకు అవసరమైన ఉపకరణములు ఏవియు లేవని తెలియుచున్నది. కనుక, పరమాత్మ సృష్టించుచున్నాడని ఉపపన్నముకానేరదు అను ఈ ఆక్షేపమును సూత్రకారుడే "ఉపసంహార దర్శనాత్ న ఇతిచేత్" అను సూత్రముచే ప్రసాదించుచున్నాడు

సిద్ధాంతము : న క్షీరవద్ధి అనుచు వెనుక చెప్పిన ఆక్షేపమునకు పరిహారమును ప్రసాదించుచున్నారు. కార్యమును సృష్టించగల శక్తి గలవారందరికిని ఉపకరణముల అపేక్ష లేదు. దీనికి క్షీరవత్ అని ఒక ఉదాహరణమును చెప్పుచున్నారు. పాలనుండి పెరుగు ఎట్లు తయారగుచున్నది? పాలు ఏదైన ఉపకరణమును ఉపయోగించి పెరుగును సృష్టించుచున్నదా? ఇచట పాలలో మజ్జిగను కలిపినచోగదా పెరుగుగా మారుచున్నది! అని ఒక ప్రశ్న వచ్చును. మజ్జిగను కలపకపోయినను, తనంతట తానే పెరుగుగా మారుచున్నదిగదా! అట్లే సమస్తమును సృష్టించు శక్తిని గల పరమాత్మకును అన్నింటిని సృష్టించుట ఉపపన్నమగుచున్నది. హి – ఇదంతయు లోకములో మనము చూచుచున్నదే అను ప్రసిద్ధిని ఈ "హి" అను పదము చూపుచున్నది. ॥ 24 ॥

॥ సి.సూ ॥ దేవాదివత్ అపి లోకే ॥ 2-1-25 ॥

సూత్రార్థము: *లోకే* = తమతమలోకములలో, ***దేవాదివత్ అపి*** = దేవతలు మొదలగువారివలె (దేవతాదులు సంకల్పమాత్రముచేత సృష్టించుచున్నట్లు శాస్త్రములవలన తెలియుచున్నది) (బ్రహ్మము) కూడ (తన సంకల్పమాత్రముచేతనే లోకములను సృష్టించుటకు లోటు లేదు.)

దేవతాదులు తమతమ లోకములలో తమకు అవసరమైనవాటిని సంకల్పమాత్రముచేతనే ఎట్లు సృష్టించుకొనుచున్నారో, ఆవిధముగనే పురుషోత్తముడైన శ్రీమన్నారాయణుడును తనయొక్క సంకల్పమాత్రముచేతనే సమస్తలోకములను సృష్టించుచున్నాడు. దేవతలు సంకల్పమాత్రముచే వారివారికి కావలసినదానిని సృష్టించుకొనుచున్నారని వేదములనుండి తెలియుచున్నది. దీనిని అందరును ఒప్పుకొనియున్నారు. అదేవిధముగా, పరమపురుషుడు తన సంకల్పముచే జగత్తును సృష్టించుచున్నాడని చెప్పుచున్నాము. మనము ఈ విషయమును సులభముగా తెలుసుకొనుటకు వైదిక దృష్టాంతమును ఈ సూత్రమందు ప్రసాదించియున్నారు.

"ఇహ చ సోऽకామయత బహుస్యాం ప్రజాయేయ ఇతి అచిత్సంసర్గరహితస్య స్వకామాదేవ విచిత్ర చిదచిద్వస్తునః సృష్టిః, ఇదం సర్వం అసృజత, యదిదం కించ ఇతి ఆమ్నాయతే" (శ్రీభాష్యమ్ 1–1–19)– "దేహాతిరిక్త అచిదనపేక్షత్వం దేవాది సృష్టౌ చతుర్ముఖాదీనామపి అస్తి, అతః తత్పరిహారార్థమాహ – ఇహ చ ఇతి– సంకల్పహేతుభూతకరణకళేబరావస్థాచి

జగత్ సఙ్కల్పమాత్రేణ సృజతి। దేవాదీనాం వేదావగతశక్తీనాం దృష్టాన్తతయా ఉపాదానం బ్రహ్మణో వేదావగతశక్తేః సుఖగ్రహణాయేతి ప్రతిపత్తవ్యమ్ ॥ 25 ॥

॥ ఇతి ఉపసంహారదర్శనాధికరణమ్ ॥

॥ కృత్స్నప్రసక్త్యధికరణమ్ ॥ 2-1-9 ॥

॥ సూ ॥ కృత్స్నప్రసక్తిః నిరవయవత్వశబ్దకోపో వా ॥ 2-1-26 ॥

"సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" (ఛాం.6-2-1), "ఇదం వా అగ్రే నైవ కిఞ్చనాసీత్" (య.ఆ.2-8), "ఆత్మా

త్సంసర్గాపేక్షా నాస్తీత్యర్థః" (శ్రుతప్రకాశిక). ఆనందమయాధికరణమందు "కామాచ్చ నానుమానాపేక్షా"(1-1-19) అను సూత్రమునకు వ్యాఖ్యానించిన భాష్యకారులు "సోऽకామయత బహుస్యాం ప్రజాయేయ" అని అనేకములుగా అగుచున్నాను అని పరమాత్మ అచిత్తుయొక్క చేరిక లేకనే(శరీరసంబంధము లేకనే) కేవలము తన సంకల్పముచేతనే విచిత్రమైన చిదచిద్వస్తువుల సృష్టిని చేసెను - దీనినంతను సృష్టించెను అని ప్రసాదించిరి. శ్రుతప్రకాశికలో దేహముకంటె వేరు అచేతనవస్తువును అపేక్షించకనే దేవాది సృష్టిని చతర్ముఖుడుకూడ చేయుచున్నాడు గనుక, భగవానునికిని చతుర్ముఖునికిని తేడాలేదే అను ఆక్షేపము రాగా, వీరి సంకల్పమందు తేడా యున్నది అనుచున్నారు. అనగా, చతుర్ముఖుని సంకల్పమునకు శరీరము, మనస్సు కావలెను. కరణకళేబరములు లేకుండ చతుర్ముఖునికి సృష్టించుట సాధ్యముగాదు. పరమపురుషుడు కరణకళేబరావస్థ అచిత్సంర్గము లేకనే సంకల్పించి సృష్టించుచున్నాడని ప్రసాదించినది ఇచట గమనీయము. "న తస్య కార్యంకరణం చ విద్యతే"అని భగవానునికి శరీరముగాని, ఇంద్రియములుగాని లేవని శ్రుతి చెప్పుచున్నది గదా!

దీని భావమేమనగా మనుష్యులు ఒక కార్యమును తయారుచేయునపుడు అచేతనవస్తువుతోనే ఆ సృష్టించుట సాధ్యము. చతుర్ముఖాది దేవతలు సృష్టించునపుడు మనుష్యులవలెనే అచేతనవస్తువులతోనే సృష్టించుచున్నారనిగాదు. శరీరేంద్రియములతో కూడినవారైయే యుండి మనసుతో సంకల్పించి సృష్టించుచున్నారు. శరీరేంద్రియములు లేకుండ వారిచేత సృష్టి సాధ్యము కాదు. పరమపురుషుడు శరీరేంద్రియములు లేకనే సంకల్పించి సృష్టించుచున్నాడు.

ఉపసంహారదర్శనాధికరణము సమాప్తము.

॥ కృత్స్నప్రసక్త్యధికరణము ॥ 2-1-9 ॥

॥ పూ.సూ ॥ కృత్స్నప్రసక్తిః నిరవయవత్వ శబ్దకోపోవా ॥ 2-1-26 ॥

సంగతి: వెనుకటి అధికరణములో ఉదాహరణముగా చూపబడిన క్షీరము, జలము ఇవియన్నియు సావయవములు. అవి దధిగను, మంచుగడ్డలుగను మార్పు చెందుచున్నవి. అదేవిధముగ, భగవానునికిని సావయవత్వము చెప్పవలసివచ్చును. భగవానుడు నిరవయవము అన్నచో అతడు పూర్తిగా పరిణమించుచున్నాడు అని చెప్పవలసి వచ్చునుగదా అను ఆక్షేపము ఈ అధికరణమునకు సంగతి.

విషయము : బ్రహ్మమునకు జగత్కారణత్వమునుగురించినది.

సంశయము : బ్రహ్మమునకు జగత్కారణత్వము సంభవించునా సంభవించదా అని సంశయము.

సంశయము వచ్చుటకు కారణము : బ్రహ్మము జగదాకారముగా పరిణమించుచున్నదన్నచో బ్రహ్మము

వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్" (ఐత.1-1-1) ఇత్యాదిషు కారణావస్థాయాం బ్రహ్మైకమేవ నిరవయవమాసీదితి - కారణావస్థాయాం నిరస్తచిదచిద్విభాగతయా నిరవయవం బ్రహ్మైవాసీత్ ఇత్యుక్తమ్ । తదవిభాగమేకం నిరవయవమేవ బ్రహ్మ "బహు స్యామ్" (ఛా.6-2-3) ఇతి సఙ్కల్ప్య ఆకాశవాయ్వాదివిభాగం బ్రహ్మాదిస్తమ్బపర్యన్త-క్షేత్రవిభాగం చ అభవదితి చోక్తమ్। ఏవం సతి తదేవ పరం బ్రహ్మ కృత్స్నం కార్యత్వేన ఉపయుక్తం ఇత్యభ్యుప-గన్తవ్యమ్ । అథ చిదంశః క్షేత్రజ్ఞవిభాగవిభక్తః, అచిదంశశ్చ ఆకాశాదివిభాగవిభక్త ఇత్యుచ్యతే - తదా "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్", "బ్రహ్మైకమేవ", "ఆత్మైక ఏవ" ఇత్యేవమాదయః కారణభూతస్య బ్రహ్మణో

నిరవయవము అను శ్రుతి బాధితమగునన్నట్లు తోచుచున్నది. నిరవయవత్వశ్రుతికి బాధకము లేకుండ ఉండవలె నన్నచో, భగవానునికి కారణత్వము సంభవించదు. బ్రహ్మమునకు కారణత్వము చెప్పవలెనా లేక నిరవయవత్వమును చెప్పవలెనా? అని సంశయము. వీటిలో ఏది యుక్తియుక్తమో నిర్ణయించలేక సంశయము కలుగుచున్నది.

సూత్రార్థము: (బ్రహ్మము ఉపాదానకారణమని అంగీకరించినచో) **కృత్స్నప్రసక్తిః**=(ఆ బ్రహ్మము నిరవయవి గనుక) బ్రహ్మము పూర్తిగా కార్యవస్తువుగా మారవలసియుండును. (ఈ దోషమును తొలగించుటకు ఆ బ్రహ్మము సావయవి యని అంగీకరించినచో,) ***నిరవయవత్వశబ్దకోపః వా***= బ్రహ్మము నిరవయవి యను శ్రుతి వాక్యములు బాధితములగునే!

పూర్వపక్షము : "సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్"- ఈవాక్యమునకు తరువాతనున్న "ఏకమేవ అద్వితీయమ్" అను వాక్యము ప్రసిద్ధముగా ఉండుటచే దానిని చెప్పకపోయినను దాని అర్థమును తెలిపియున్నారు. అందులోనున్న ఏకశబ్దమునకు అవయవముచేతను విభాగము లేనిది - అవయవము అవయవి అను విభాగములేనిది అని అర్థము. ఏదో బాధకము కలిగినచోగదా ఈ అర్థమునకు సంకోచము చెప్పవలెను! ఇచ్చట ఎట్టి బాధకమును లేనందున ఏకశబ్దమునకు అవయవముచేతకూడ, విభాగమును చెప్పలేము. అనగా విభాగానర్హమని అర్థము. ఇట్లు బ్రహ్మమునకు ఏకశబ్దముచేత సిద్ధించిన నిరవయవత్వమును చెప్పుటకు సదేవ అను శ్రుతిని ముందు ఎత్తుకొనుట జరిగినది. "ఇదం వా అగ్రే నైవ కిఞ్చన ఆసీత్ ఇతి" (యాజి. 2-8) దేవాదిప్రాణిజాతములు ఏదియును ప్రళయకాలములో లేవని చెప్పుచున్నది. ఈ శ్రుతిలోకూడ "న ద్యౌః న పృథివీ"వంటి శ్రుతులనుకూడ చేర్చి చెప్పవలెను. దీనిచే ద్యుపృథివ్యాది జగదవయవములు లేకపోవుటచే నిరవయవత్వము సిద్ధించుచున్నది. "ఆత్మావా ఇదం ఏక ఏవ అగ్రే ఆసీత్" (ఐ. 1-1-1) ఇత్యాదిశ్రుతులు కారణావస్థలో బ్రహ్మము ఒక్కటిగనే యుండును నిరవయవముగా ఉండెనని చెప్పుచున్నవి. ఇచ్చట ప్రయోగించబడిన ఆదిపదముచేత "నిష్కలం నిష్క్రియం" అను శ్రుతిని గ్రహించవలెను. ఇట్లు కారణావస్థలో చిదచిద్విభాగము లేని నిరవయవబ్రహ్మము ఒకటే ఉండెను అని చెప్పబడియున్నది. ఈ విషయమందు "తదవిభాగమేకం - నిరవయవమేవ బ్రహ్మ।" దీనిని "ఏకం నిరవయవం - అవిభాగం" అని అన్వయించుకొనవలెను. బ్రహ్మము బహుస్యామ్ - అనేకములుగా అగుచున్నాను అని సంకల్పించి ఆకాశ,వాయ్వాద్యచేతనములుగను బ్రహ్మాదిస్తంబపర్యంతక్షేత్రజ్ఞులుగను (శరీరముతో కూడిన చేతనులుగను) అయ్యెనని చెప్పబడినది. ఉపనిషత్తులలో ఏకశబ్దముచేత నిరవయవత్వము చెప్పబడినది అందుచే చిదచిద్విభాగములేనిదైయున్నది అని అర్థము.

ఇక స్వరూపైక్యపక్షమందు దోషమును చెప్పుచున్నారు. స్వరూపైక్యమును సిద్ధాంతి ఒప్పుకొనకపోయినను,

నిరవయవత్వవాదినః శబ్దాః కుప్యేయుః – బాధితా భవేయుః। యద్యపి సూక్ష్మచిదచిద్వస్తుశరీరం బ్రహ్మ కారణమ్, స్థూలచిదచిద్వస్తుశరీరం బ్రహ్మ కార్య మిత్యభ్యుపగమ్యతే। తథాపి, శరీర్యంశస్యాపి కార్యత్వాభ్యుపగమాత్ ఉక్తదోషో దుర్వారః। తస్య నిరవయవస్య బహుభవనం చ నోపపద్యతే। కార్యత్వానుపయుక్తాంశస్థితిశ్చ నోపపద్యతే। తస్మాత్ అసమఞ్జసమివ ఆభాతి। అతః బ్రహ్మకారణత్వం నోపపద్యతే॥ 26॥

ఇత్యాక్షిప్తే సమాధత్తే –

॥ సి.సూ ॥ శ్రుతేస్తు శబ్దమూలత్వాత్ ॥ 2-1-27 ॥

తుశబ్ద ఉక్తదోషం వ్యావర్తయతి। నైవమసామఞ్జస్యమ్; కుతః? శ్రుతేః। శ్రుతిస్తావత్ నిరవయవత్వం బ్రహ్మణః, తతో విచిత్రసర్గం చాహ। శ్రౌతేఽర్థే యథాశ్రుతి ప్రతిపత్తవ్యమిత్యర్థః। నను చ శ్రుతిరపి అగ్నినా సిఞ్చేదితివత్

ఆపాతప్రతీతిచే స్వరూపైక్యపక్షమందు దోషమును చెప్పుచున్నారు. స్వరూపైక్యమును ఒప్పుకొనినచో వికారములేని ఆ పరబ్రహ్మమే పూర్తిగా కార్యముగా అయినది అని అభ్యుపగమము చేయవలసివచ్చును దీనికి పరిహారముగా, బ్రహ్మమునకు అవిభక్తమై సూక్ష్మరూపమైయున్న చిదంశము క్షేత్రజ్ఞులుగా మారినది. అచిదంశము ఆకాశాదివిభాగవత్తుగా అయినది అనిచెప్పబోయినచో అపుడు "సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్ బ్రహ్మ ఏకమేవ, ఆత్మా ఏకమేవ" ఇత్యాదిశ్రుతులచే చెప్ప బడిన కారణభూతమైన బ్రహ్మమునకు నిరవయవత్వమును చెప్పుశబ్దములు బాధింపబడును. ఇది "నిరవయవత్వశబ్దకోపో వా" అను సూత్రమందున్న పదముల అర్థము. బాధాఫలభూతకోపశబ్దముచే బాధకాంశము లక్షణగా చెప్పబడుచున్నదని తాత్పర్యము. అయినను, సూక్ష్మచేతనాచేతనవస్తుశరీరబ్రహ్మము కారణము, స్థూలచేతనాచేతనవస్తుశరీరబ్రహ్మము కార్య మనునది తెలియుచున్నది. అయినను, శరీర్యంశమునకును కార్యత్వము ఒప్పుకొనినందున వెనుకచెప్పిన దోషము పరిహరింపబడలేదు. నిరవయవమైన బ్రహ్మము అనేకములుగా అగుచున్నది అనుటకూడ కుదరదు. కార్యత్వానుపయుక్తమైన అంశము మరియొకటి ఉన్నట్లు తోచుచున్నది. అందుచే బ్రహ్మకారణత్వము ఉపపన్నము కానేరదు అని పూర్వపక్షి ఆక్షేపించుచున్నాడు. ॥26॥

॥ సి.సూ ॥ శ్రుతేస్తు శబ్దమూలత్వాత్ ॥ 2-1-27 ॥

సూత్రార్థము : **శ్రుతేః తు** = శ్రుతిలో చెప్పినందువలన (నిర్వికారమైన బ్రహ్మము జగత్కారణమగుటలో దోషము లేదు) **శబ్దమూలత్వాత్** = శాస్త్రమువల్లనే తెలియుటచేత (బ్రహ్మము లోకములో కనబడుచున్న ఇతరవస్తువులకంటె చాలా వేరైన వర్గమునకు చెందినది కనుక ఇటువంటి దోషము లేదు.)

సూత్రమందున్న తు శబ్దము వెనుక చెప్పబడిన దోషమును నివర్తించుచున్నది. అనగా "నైవం అసామంజస్యమ్" అని అర్థము. ఎందుచేత? అనగా శ్రుతేః అని సమాధానము. శ్రుతి బ్రహ్మమును నిరవయవమనియు, బ్రహ్మమునుండియే విచిత్రమైన జగత్తు సృష్టింపబడినది అని చెప్పుచున్నది. కనుక శ్రుతివలన తెలుసుకొనబడు విషయములో శ్రుతిలో చెప్పిన ప్రకారమే అంగీకరించవలెను.

నను – శ్రుతియైనను, అగ్నినా సించేత్ – నిప్పుతో తడపబడవలెను అని చెప్పినచో అంగీకరించగలమా? అట్లే పరస్పరాన్వయాయోగ్యమైన అర్థమును శ్రుతిచేతను కూడ చెప్పబడసాధ్యము కాదు అను ఆక్షేపము రాగా,

పరస్పర అన్వయాయోగ్య మర్థం ప్రతిపాదయితుం న సమర్థా; అత ఆహ – శబ్దమూలత్వాదితి। శబ్దైకప్రమాణకత్వేన సకలేతరవస్తు విసజాతీయత్వాత్ అస్యార్థస్య విచిత్రశక్తియోగో న విరుద్ధ్యత ఇతి న సామాన్యతోదృష్టం సాధనం దూషణం వా అర్హతి బ్రహ్మ॥ 27 ॥

॥ సి.సూ ॥ ఆత్మని చైవం విచిత్రాశ్చ హి ॥ 2-1-28 ॥

కించ– ఏవం వస్త్వన్తరసంబంధినో ధర్మస్య వస్త్వన్తరే చ ఆరోపణే సతి, అచేతనే ఘటాదౌ దృష్టా ధర్మాః

శబ్దమూలత్వాత్ అని సమాధానము చెప్పుచున్నారు. సేచనసాధనానర్హత్వమును అనగా తడుపుటకు తగనిదిగానుండుటను ధర్మియైన అగ్నివిషయములో ప్రత్యక్షముగా చూచుచున్నాము. కనుక అగ్నినా సించతి అను వాక్యమును ప్రమాణముగా తీసుకొనుట కుదరదు. శబ్దమొక్కటియే ప్రమాణముగా గలదై సకలేతరవస్తువిసజాతీయమై యుండుటచే బ్రహ్మము సమస్తమైన ఇతరవస్తువులకంటెను వేరుగానుండుటచే ఈ అర్థమునకు విచిత్రశక్తితో కూడినదిగా నుండుటలో విరోధము లేదు. అనగా ప్రమాణాంతరాగోచరమైన – ప్రత్యక్షముచేతనో, అనుమానముచేతనో తెలుసుకొనసాధ్యముకాని బ్రహ్మము సకలేతరవస్తువిలక్షణము అనునది శాస్త్రమువలన తెలుసుకొనుచున్నాము. విలక్షణమైన ధర్మికి విలక్షణధర్మయోగమునుకూడ శాస్త్రమువలననే తెలుసుకొనుచున్నాము. కనుక విరోధము ఏమియు లేదు. శాస్త్రైకసమధిగమ్యమై సర్వోత్కృష్టమైన బ్రహ్మము విషయమున సామాన్యతః దృష్టము సాధనము కానేరదు. దాని ఆధారముగా దూషించకూడదు. అనగా లోకములో "అగ్నిః అనుష్ణః ద్రవ్యత్వాత్ జలవత్" అను అనుమానముచేత – అనగా పృథివి, అప్, వాయు, తేజస్సు, ఆకాశము మొదలైనవి ద్రవ్యములు. అందుచే ద్రవ్యత్వము అనునది జలములలోకూడ ఉండుటచేతను, అది ఔష్ణ్యము లేకుండనుండునది. అందుచే అగ్ని కూడ ద్రవ్యమే గనుక, అదియు ఉష్ణత లేనిదే అని ద్రవ్యత్వరూపసామాన్యహేతువుచే "జలము ఎట్లు ఔష్ణ్యము లేనిదో అట్లే అగ్నికూడ ఔష్ణ్యము లేని" అని సాధింపదలచుటవలె సాధనమో దూషణమో బ్రహ్మయొక్కవిషయములో చేయుట సాధ్యము కాదు అని అర్థము. ॥ 27 ॥

॥ సి.సూ ॥ ఆత్మని చ ఏవం విచిత్రాశ్చ హి ॥ 2-1-28 ॥

సూత్రార్థము : ఆత్మని చ= జీవాత్మవిషయములోకూడ (అచేతనమైన వస్తువులగుణములు లేకుండయుండుట అను విషయమున) ***ఏవమ్***= ఈవిధముగనే యున్నది. ***విచిత్రాః చ హి***= (అచేతనవస్తువులలో ఒకదానిగుణములు వేరొకదానికి లేకపోవుట అను లక్షణము) విచిత్రముగా నున్నవి గద!

ఇంతమాత్రమే గాదు, ఇంకను చెప్పుచున్నాను వినుము! ఏవం– ఒక వస్తువుకు చెందిన ధర్మమును వేరొక వస్త్వంతరములో ఆరోపణము చేసినచో, – అనగా వెనుకటి అధికరణములో ఉదాహరణముగా చూపబడిన క్షీరములు, జలములు సావయవముగా నుండుటచే బ్రహ్మమును సావయవముగనే యుండవలసి వచ్చును అని చెప్పినచో అచేతనమైన ఘటాదులలో కనబడుచున్న ధర్మములు – పరిణామిత్వాదులు, తద్విసజాతీయమైన – నిత్యమైన చేతనమైన ఆత్మయొక్క విషయములో కూడ పరిణామిత్వాదులను ఒప్పుకొనవలసివచ్చును. అట్లు ఆరోపణము చేయుట కుదరదు. ఎందుకనగా "భావస్వభావవైచిత్ర్యాత్"– ఆయా పదార్థముల స్వభావము వేర్వేరుగా ఉండుటచే – అని "విచిత్రాః చ హి" అని ప్రసాదించుచున్నారు. ఒకదానికంటె వేరైన వేరొక ద్రవ్యములైన అగ్ని, జలము మొదలైనవాటికి వేడిగా

తద్విసజాతీయే చేతనే నిత్యే ఆత్మన్యపి ప్రసజ్యన్తే। తదప్రసక్తిశ్చ భావస్వభావవైచిత్ర్యాదిత్యాహ – విచిత్రాశ్చ హి–ఇతి; యథా అగ్నిజలాదీనాం అన్యోన్యవిసజాతీయానాం ఔష్ణ్యాదిశక్తయశ్చ విసజాతీయా దృశ్యన్తే, తద్వత్

నుండుట, చల్లగానుండుట అను శక్తులు ఎట్లు వేర్వేరుగా కనబడుచున్నవో, అట్లే లోకములో కనబడుచున్న వస్తువులకు విసజాతీయమైన బ్రహ్మమువిషయములో లోకములో ఆయావస్తువులలో కనబడని లెక్కలేనన్ని శక్తులున్నవి అనుటలో అనుపపన్నమేమియు లేదు. ఈవిషయమున పరాశరమహర్షి కటాక్షించిన శ్లోకమును వినుము – "నిర్గుణస్యాప్రమేయస్య శుద్ధస్యాపి అమలాత్మనః। కథం సర్గాదికర్తృత్వం బ్రహ్మణో అభ్యుపగమ్యతే।"(వి.పు. 3–1–2). వెనుకటి అధ్యాయమున బ్రహ్మమునకు జగత్సృష్ట్యాది కర్తృత్వమును చెప్పిరి. ఆవిషయములో మైత్రేయులకు కలిగిన సందేహమును పరాశర భగవానునికి చెప్పుచున్నారు. దీని అర్థము– నిర్గుణస్య=సత్త్వాదిగుణరహితుడైన, అప్రమేయస్య= దేశకాలాదిపరిచ్ఛేద రహితుడైన, శుద్ధస్య= శరీరరహితుడైన, అమలాత్మనః= పుణ్యపాపరూపకర్మరహితుడైనట్టి పరబ్రహ్మమునకు జగత్సృష్ట్యాది కర్తృత్వము ఎట్లు ఉపపన్నమగును? అనగా– లోకములో రాగద్వేషాదులు, సత్త్వాదిగుణములు గలవాడును, శరీరముతో నున్నవారును, దేశకాలాదులచే పరిచ్ఛిన్నమైనవారును, కర్మవశ్యులును అగు కులాలుడు మొదలగువారు, మృద్భాండము (మట్టికుండ) మొదలైనవాటిని సృష్టించుట చూచుచున్నాము. పరమాత్మ వారికంటె విలక్షణమైనవాడు గనుక అతడికి జగత్సర్గాది కర్తృత్వము ఎట్లు కుదురును? అని ఆక్షేపముయొక్క తాత్పర్యము. ఈ ఆక్షేపమునకు పరాశరమహర్షి ఈ క్రింది శ్లోకముతో సమాధానమునిచ్చుచున్నారు. – "శక్తయః సర్వభావానాం అచిన్త్యజ్ఞానగోచరాః। యతోऽతో బ్రహ్మణస్తాస్తు సర్గాద్యాః భావశక్తయః॥ భవన్తి తపతాం శ్రేష్ఠ! పావకస్య యథోష్ణతా॥" (వి.పు. 1–3–1) – సర్వభావానాం= సర్వపదార్థములకును అగ్ని(నిప్పు) వేడిగానుండుటవలె దానికుండు స్వాభావికమైన, శక్తయః= శక్తులు, అచిన్త్యజ్ఞానగోచరాః= తర్కముచేత తలంచుటకు సాధ్యముకాని –అనగా ఆక్షేపించుటకు సాధ్యముకాని, స్వసాధకప్రమాణ(ప్రత్యక్షాదిప్రమాణ) గోచరములుగా నున్నవి. అట్లే పరమాత్మకును (శక్తులు) ఉన్నవి."పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" – (పరమాత్మయొక్క శక్తులు ఉత్కృష్టమైనవియు, వివిధమైనవియుగా నున్నవి. అతడి జ్ఞానము, బలము, క్రియ మొదలైన గుణములు స్వభావసిద్ధమైనవి.)అని శ్రుతి చెప్పుచున్నది. జగత్తును సృష్టించుటకు నిమిత్తభూతమైన, భావశక్తయః– స్వాభావికమైన సామర్థ్యములు, సన్తి= ఉన్నవి. "సర్గాద్యా ఇతి– సృజ్యతే అనయా ఇతి సర్గః – అకర్తరి చ కారకః ఇతి కరణే ఘఞ్ ప్రత్యయః సృజ్యాది కరణభూతాః ఇత్యర్థః" – కనుక, లోకములోనున్న ఘటాది కార్యములను చేయు కుమ్మరివాడు మొదలైనవారికంటెను విలక్షణునిగా నున్నను, కర్తృత్వము సంభవించుట యుక్తమే అగును.

"తపోనిష్ఠులలో శ్రేష్ఠుడా! బ్రహ్మమునకు శరీరము ఉన్నట్టుగా అంగీకరించి శక్తిమంతునిగానుండుటచే కర్తృత్వము ఉండు"నని చెప్పబడినది. పరమార్థము – యథార్థముగా దివ్యమంగళవిగ్రహము పరమాత్మకే ఉండును. లేక లోకములో సత్త్వాదిగుణములుగలవియు, పరిచ్ఛిన్నమైనవియు నగు మృదాద్యుపాదానములుండుట చూచుచున్నాము. శరీరముతో నున్నవారుగను, రాగాదులచే – ఆశాపాశములచే మలినులై దూషితులైన కులాలాదులు నిమిత్తకారణములుగా నుండుట చూచుచున్నాము. పరమాత్మ వీటన్నిటికంటెను విలక్షణమైనవాడుగదా! అట్టి భగవానుడు ఏవిధముగా సాధారణమైన ఉపాదానకారణముగను, నిమిత్తకారణముగను ఉండుట సంభవము? అని ప్రశ్నము. ఈ ప్రశ్నకు ఇక సమాధానము చెప్పబడుచున్నది. లోకములో మీరు చెప్పినట్టి నియమము లేదు. ద్రవ్యలక్షణమును చెప్పునప్పుడు నిర్గుణముగా

లోకదృష్టవిసజాతీయే పరే బ్రహ్మణి తత్రతత్రాదృష్టాః సహస్రశః శక్తయః సన్తీతి న కిఞ్చిదనుపపన్నమ్। యథోక్తం భగవతా పరాశరేణ – "నిర్గుణస్యాప్రమేయస్య శుద్ధస్యాప్యమలాత్మనః।కథం సర్గాదికర్తృత్వం బ్రహ్మణోభ్యుపగమ్యతే।" (వి.పు.1–3–1) ఇతి సామాన్యదృష్ట్యా పరిచోద్య, "శక్తయః సర్వభావానాం అచిన్త్య జ్ఞానగోచరాః । యతోఽతో బ్రహ్మణస్తాస్తు సర్గాద్యా భావశక్తయః॥ భవన్తి తపతాం శ్రేష్ఠ! పావకస్య యథోష్ణతా॥" ఇతి। శ్రుతిశ్చ, "కిం స్విద్వనం

చెప్పబడిన అచిద్ద్రవ్యమే గుణములకు ఉపాదానముగా నుండుట చూచుచున్నాము. పరిచ్ఛిన్నమైన ఆకాశాదులు శబ్దము మొదలైన గుణములకు నిమిత్తములుగా ఉన్నవి. అశరీరమైన ఆత్మ తనయొక్క శరీరమును ప్రేరణచేయుటలో నిమిత్తముగా నుండుటను చూచుచున్నాము. రాగాదులులేకనే స్థలనాదులు కలుగుచున్నవి. ప్రయత్నములేకనే అయస్కాంతము వద్దనున్న ఇనుపకడ్డీ దానివద్దకు లాగబడుటను చూచుచున్నాము. ఈ సన్నివేశములలో మీరు చెప్పిన వ్యాప్తి లేదుగదా! అని మైత్రేయుడు లోకదృష్టప్రక్రియతో అడిగిన ప్రశ్నలకు లోకదృష్టప్రక్రియచేతనే వ్యాప్తికి భంగము చెప్పబడినదని అభిప్రాయము. సర్వభావానాం శక్తయః= స్వకార్యోత్పాదన శక్తి స్వప్రమాణసిద్ధముగనుక అనన్యత్వాది వికల్పముతో – దానికంటెను వేరుగా ఉన్నవా? వేరుకాకనే ఉన్నవా? అను వికల్పములతో – విచారింపసాధ్యముకానివిగా ఉన్నవి. యథా అగ్నేః దాహకత్వాది శక్తిః – అగ్నికిగల కాల్చివేయునట్టి శక్తి ఎట్లు స్వాభావికముగా నున్నదో, అట్లే బ్రహ్మమునకును జగత్సర్గాదిహేతువులైన స్వాభావికములైన శక్తులు ఉన్నవి. వస్తుశక్తివిషయములలో ఇట్లు ఎందుకు ఉన్నవి అని ప్రశ్నించ వీలులేదు. అనగా, అగ్ని ఎందుకు కాల్చుచున్నది? ఆకాశము ఎందుకు దహించుట లేదు? అని ఎవరిచేతను ప్రశ్నించవీలులేదు అని తాత్పర్యము. "న చ పర్యనుయోగోఽస్తి వస్తుశక్తేః కథంచన । అగ్నిర్దహతి నాకాశం కాత్రపర్యనువేదనా" కనుక బ్రహ్మమునకున్న సర్గాది– సృష్టించుటకు కావలసిన– శక్తులు స్వాభావికముగనే యున్నవి. కనుక, బ్రహ్మము ఉపాదానకారణముగను, నిమిత్తకారణముగను అగును.

ఇట్లు పురాణవచనముయొక్క అర్థము సులభముగా తెలియుననుటచే మొదట పురాణవచనమును చెప్పి తరువాత శ్రుతితో ఈ అర్థమును తెలుపుచున్నారు. అనగా నిర్ణయించుచున్నారు. "కిం స్విద్వనం క ఉ స వృక్ష ఆసీద్యతో ద్యావా పృథివీ నిష్టతక్షుః । మనీషిణో మనసా పృచ్ఛతేదుతద్ యదధ్యతిష్ఠద్భువనాని ధారయన్। బ్రహ్మ వనం బ్రహ్మ స వృక్ష ఆసీద్యతో ద్యావా పృథివీ నిష్టతక్షుః । మనీషిణో మనసా విబ్రవీమి వో బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్" (యజు. అ. 2. ప్ర8.అను.9.పం.76,77) "(భా) లోకే హి గృహం చికీర్షుః పుమాన్ వనం గత్వా తత్ర కఞ్చిద్వృక్షం ఛిత్వా తదీయైః కాష్ఠైః గృహం నిర్మిమీతే । తద్భష్టాన్తేన అత్రాపి యతః – యస్మాత్ వనజన్యాద్వృక్షాత్ – ద్యావాపృథివీ– ద్యులోకభూలోకౌ, నిష్టతక్షుః– తక్షణేన నిర్మాతారో నిర్మితవన్తః । తాదృశం వనం కింస్విద్భవేత్, కశ్చ తాదృశః స వృక్ష ఆసీత్। హే మనీషిణో! బుద్ధిమన్తః మనసా స్వకీయేన విచార్య తదిదమర్థద్వయమాచార్యసమీపే పృచ్ఛత। కించ యత్కారణభూతం వస్తు భువనాని సర్వాన్ లోకాన్ స్వాత్మని ధారయన్నధ్యతిష్ఠత్ – నియమనమకరోత్ తదిదు– తదపి వస్తు పృచ్ఛత ॥

....యదుక్తం మనీషిణాం ప్రశ్నత్రయం తస్యాచార్య ఉత్తరం బ్రూతే । యస్మాద్వనజన్యాత్ వృక్షాత్ ద్యావాపృథివీ నిర్మితే తద్వనస్థానీయం తద్వృక్షస్థానీయం బ్రహ్మైవ, తస్య సర్వశక్తిత్వాత్।యస్యోత్పాదస్య యా సామగ్ర్యపేక్షితా సా సర్వా తస్మిన్విద్యతే । తదేవ బ్రహ్మ సర్వాణి భువనాని స్వస్మిన్ ధారయతి నియమయతి చ । హే మనీషిణః ఆచార్యోహం

క ఉ స వృక్ష ఆసీత్ యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా పృచ్ఛతేదు తత్ యదధ్యతిష్ఠత్ భువనాని ధారయన్ ॥ బ్రహ్మ వనం బ్రహ్మ స వృక్ష ఆసీత్ యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా విబ్రవీమి వో బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్" (యజు.అ.2-2-7) ఇతి। సామాన్యతోదృష్టం చోద్యం సర్వవస్తువిలక్షణే పరే బ్రహ్మణి నావతరతీత్యర్థః॥ ॥ 28 ॥

ఇతశ్చ -

మనసా నిశ్చిత్య వః- యుష్మభ్యం విబ్రవీమి - వివిధముత్తరం బ్రవీమి" (భట్టభాస్కరభాష్యము)

దీని భావము- లోకములో గృహమును కట్టుకొనువారు అడవికి పోయి, ఏదో ఒక వృక్షమును నరికి వచ్చి, ఆ చెట్టుకలపతో గృహమును నిర్మించుకొనుదురు. అట్లే ఇచ్చటకూడ, యతః- యస్మాత్ -ఏ అడవిలోనున్న వృక్షమునుండి, ద్యావా, పృథివీ - ద్యులోకమును, భూలోకమును నిర్మించువారు నిర్మించిరి? ఇటువంటి వనము, ఎచ్చటనుండి పుట్టినది? ఓ బుద్ధిమంతులారా! మీరే చక్కగా విచారించి పైన చెప్పబోవు అర్థములను రెండింటిని ఆచార్యులవద్దకు పోయి వినుడు. అంతేకాదు, కారణభూతమైన ఏ వస్తువు సమస్తభువనములను సమస్తలోకములను తనయందు ధరించి నియమించుచున్నదో, ఆ వస్తువునుగురించి అడిగి తెలుసుకొనుడు."

వెనుక ప్రశ్నింపబడిన మూడు ప్రశ్నలకును ఆచార్యుడు సమాధానమును చెప్పుచున్నారు. "ఏ అడవిలోనుండు వృక్షమునుండి ద్యావాపృథివిలు నిర్మించబడినవో, ఆ వనస్థానమందును, వృక్షస్థానమందును ఉన్నది బ్రహ్మమే. ఆ బ్రహ్మము సర్వశక్తులు గలది. ఏ వస్తువును సృష్టించుటకు కావలసిన సామగ్రి అపేక్షింపబడుచున్నదో, ఆ సామగ్రి అంతయు ఆతడివద్ద నున్నది. ఆ బ్రహ్మమే సమస్తభువనములను తనయందు ధరించి నియమించుటయు చేయుచున్నది. ఓ మనీషులారా! ఆచార్యుడనైన నేను నామనసుచే నిశ్చయించి ఈ సమాధానమును మీకు చెప్పుచున్నాను."

ఇక ప్రకృత్యధికరణములో "సాక్షాత్ చ ఉభయామ్నానాత్" (1-4-25)(ప్రత్యక్షముగనే నిమిత్తోపాదానములుగా నుండుట అను రెండు స్వభావములును బ్రహ్మమునకున్నవని శ్రుతి చెప్పుటచేతకూడ బ్రహ్మము లోకములకు ఉపాదాన కారణమైనది) అను సూత్రభాష్యములో ఈ శ్రుతితో సూత్రార్థమును ప్రసాదించిరి. అచట శ్రుతప్రకాశికలో ఈ శ్రుతి-వాక్యమునకు అర్థము చెప్పబడియున్నది. దానిని ఇచ్చట ఉదాహరించుచున్నాము.

" కింస్విద్వనమ్ - పూర్వం కుత్ర స్థిత ఇతి భావః - క ఉ స వృక్ష ఆసీత్ - కిముపాదానమిత్యర్థః, యదధ్యతిష్ఠత్ భువనాని ధారయన్= భువనాని ధారయతా ఈశ్వరేణ అధిష్ఠేయం ఉపకరణాదికం కిమిత్యర్థః। ప్రతివచనోపి బ్రహ్మవనం - అధికరణం, బ్రహ్మ స వృక్షః - ఉపాదానం। నిష్ఠతక్షుః ఇతి బహుత్వం అవివక్షితమ్। సూర్యా చన్ద్రమసౌ ధాతా యథా పూర్వమకల్పయత్ దివఞ్చ పృథివీఞ్చ ఇతి ద్యావాపృథివ్యాదీనాం ఏక కర్తృకత్వ శ్రవణేన కర్తృ బహుత్వాసంభవాత్ ॥

"ఈ వనము దీనికి పూర్వము ఎచ్చట నుండెను, దీనికి ఉపాదానమేది? భువనములను ధరించినవాడైన ఈశ్వరునికి అధిష్ఠేయము, ఉపకరణాదులు ఏవి?" అనగా కార్యోత్పత్తి దేశము, కార్యమునకు ఉపాదానము, కార్యమునకు ఉపకరణము ఈ మూడును అధిష్ఠేయములు. దీనినిబట్టి ప్రశ్న అడుగబడినది. ధరించినవాడు ఈశ్వరుడు అనునది నిశ్చయముగా తెలుపుటచేత నిమిత్తకారణమును గురించి ప్రశ్న లేదని తాత్పర్యము. ఈ ప్రశ్నకు సమాధానము - బ్రహ్మవనమ్ - బ్రహ్మము అధికరణము, బ్రహ్మ స వృక్షః- బ్రహ్మము ఉపాదానకారణము. బ్రహ్మమే ద్యు, పృథివీలను

॥సి. సూ ॥ స్వపక్షదోషాచ్చ ॥ 2-1-29 ॥

స్వపక్షే- ప్రధానాదికారణవాదే, లౌకికవస్తువిసజాతీయత్వాభావేన ప్రధానాదేః, లోకదృష్టా దోషాః తత్ర భవేయురితి సకలేతరవిలక్షణం బ్రహ్మైవ కారణమభ్యుపగన్తవ్యమ్। ప్రధానం చ నిరవయవమ్; తస్య నిరవయవస్య కథమివ మహదాదివిచిత్రజగదారమ్భ ఉపపద్యతే? ॥ సత్త్వం రజస్తమ ఇతి తస్యావయవా విద్యన్త ఇతి చేత్ - తత్రేదం వివేచనీయమ్ కిం సత్త్వరజస్తమసాం సమూహః ప్రధానమ్, ఉత సత్త్వరజస్తమోభిః ఆరబ్ధం ప్రధానమ్। అనన్తరే కల్పే ప్రధానం కారణమితి స్వాభ్యుపగమవిరోధః; స్వాభ్యుపేతసంఖ్యావిరోధశ్చ; తేషామపి నిరవయవానాం కార్యారంభవిరోధశ్చ । సమూహపక్షే చ తేషాం నిరవయవత్వేన ప్రదేశభేదమనపేక్ష్య సంయుజ్యమానానాం న స్థూలద్రవ్యారంభకత్వసిద్ధిః। పరమాణుకారణవాదేఽపి, తథైవ అణవో నిరంశాః నిష్ప్రదేశాః ప్రదేశభేదమనపేక్ష్య పరస్పరం

నిర్మించినది. నిష్టతక్షుః అను బహువచనప్రయోగమున్నను, ఇచట బహువచనము ఎత్తుకొనదగినదికాదు. ఎందుకనగా, ధాతా - భగవానుడు సూర్యుడు, చంద్రుడు, ద్యులోకము, పృథివి - మొదలైనవాటిని అవి పూర్వము ఎట్లుండెనో అట్లే సృష్టించెను అని ద్యు, పృథివ్యాదులను ఒకడే సృష్టించెనని చెప్పుటచే, కర్తృబహుత్వము సంభవించదు - ఎంతోమంది కలసి సృష్టించిరని చెప్పుటకు సాధ్యము కాదు అని తాత్పర్యము. ॥28॥

॥ సి.సూ ॥ స్వపక్షదోషాచ్చ ॥ 2-1-29 ॥

సూత్రార్థము : స్వపక్షదోషాత్ చ = (ప్రధానము మొదలైనవి కారణమని చెప్పు) మీ పక్షములో దోషమున్నందున (బ్రహ్మమే ఉపాదానకారణమగును)

ఈ అధికరణ పూర్వపక్షి, ఈశ్వరుని అంగీకరించని సాంఖ్యుడు. అతడు ప్రధానమును జగత్కారణముగా చెప్పుచున్నాడు. అతడి పక్షములో దోషమును "స్వపక్షదోషాచ్చ" అని చెప్పుచున్నారు. స్వపక్షే- ప్రధానము మొదలైనవాటిని కారణముగా చెప్పువారి పక్షమున. లౌకికవస్తువిసజాతీయత్వము ప్రధానాదులకు సంభవించదు గనుక, లోకములో కనబడు దోషములు మీరు చెప్పు కారణమునకును వచ్చును గనుక, సకలేతరవిలక్షణమైన బ్రహ్మమే కారణమని అభ్యుపగమము చేయవలెను. ప్రధానము నిరవయవము. నిరవయవమైన ప్రధానము మహదాది విచిత్రజగత్తును సృష్టించుచున్నదనుట ఎట్లు ఉపపన్నమగును? సత్త్వము, రజస్సు, తమస్సు అను అవయవములు ప్రధానమునకు ఉన్నవిగదా అన్నచో, ఆ విషయములో కొంత విచారించవలెను. మీరు సత్త్వరజస్తమస్సుల సమూహము - సత్త్వాదులు మూడును కలసియే ప్రధానమనుచున్నారా? లేక సత్త్వము, రజస్సు, తమస్సులచేత ఆరంభింపబడినది ప్రధానము అందురా? రెండవపక్షమును ఒప్పుకొనినచో ప్రధానమే కారణమని మీ పక్షమునకు విరోధము వచ్చును. అంతేకాక, ఇరవైనాలుగు తత్త్వములని మీరు చెప్పు తత్త్వములకును విరోధము వచ్చును. అనగా ప్రధానమునకు కారణమైన సత్త్వ, రజ,స్తమోగుణములను ఇరవైయైదవ తత్త్వముగా ఒప్పుకొనవలసివచ్చును. కనుక సంఖ్యావిరోధము వచ్చుచున్నది. అవియును నిరవయవములుగనుక, వాటిచేతను కార్యారంభము చేయుట కుదరదు. సమూహపక్షమందును, అవి నిరవయవములుగనుక ప్రదేశభేదమును అపేక్షింపకనే చేరియుండు వాటికి స్థూలద్రవ్యారంభకత్వము సిద్ధించదు. పరమాణువును కారణముగా చెప్పువారి పక్షమున అణువులు నిరవయవములుగనుక అంశభేదములేనందున ప్రదేశభేదము

సంయుజ్యమానా అపి న స్థూలకార్యారంభాయ ప్రభవేయుః ॥ 29 ॥

॥ సి.సూ ॥ సర్వోపేతా చ తద్దర్శనాత్ ॥ 2-1-30 ॥

సకలేతరవస్తువిసజాతీయా పరా దేవతా సర్వశక్త్యుపేతా చ। తథైవ పరాం దేవతాం దర్శయన్తి హి శ్రుతయః, "పరాऽస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ", "అపహతపాప్మా, విజరో విమృత్యుః విశోకో విజిఘత్సోऽపిపాసః" (ఛాం.8-1-1) ఇతి సకలేతరవిసజాతీయతాం పరస్యాదేవతాయాః ప్రతిపాద్య, "సత్యకామః సత్యసంకల్పః"

లేదు. అట్లు ఉన్నను, ప్రదేశభేదమును అపేక్షింపకనే ఒకదానితోనొకటి చేరినది అనినను, స్థూలకార్యారంభమునకు సమర్థము కానేరదు. ॥ 29 ॥

॥ సి.సూ. ॥ సర్వోపేతా చ తద్దర్శనాత్ ॥ 2-1-30 ॥

సూత్రార్థము : **సర్వోపేతా చ**= (పరదేవత) సమస్తశక్తులను కలిగియున్నది. ***తద్దర్శనాత్***= శ్రుతి అట్లు చెప్పుటచేత.

పరదేవత సకలేతరవిసజాతీయమైనది అనగా విలక్షణమైనది. సర్వశక్తిమంతమైనది. "పరాऽస్య శక్తి ర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞాన బలక్రియా చ" (పరమాత్మయొక్క శక్తి చాల గొప్పది, విచిత్రమైనది, విలక్షణమైనదికూడ. ఆయనయొక్క జ్ఞానబలక్రియలు స్వతస్సిద్ధమైనవి) అని శ్రుతి చెప్పినదికదా! సర్వశక్త్యుపేతమైనది. అనగా పరదేవత అన్నిశక్తులు గలది అని శ్రుతియే చెప్పియుండుటను చూచుచున్నాముగదా! బ్రహ్మము నిరవయవముగా నున్నను, జగద్రూపేణ కార్యముగా పరిణమించుచున్నదని శ్రుతి చెప్పియుండుటచే దానికనుగుణముగా శక్తిమంతమైనదిగా ఉన్నదని కల్పించవలెను. ధర్మివైజాత్యము కల్పయము. వస్తువులకంటెను విలక్షణము, విసజాతీయము. వేరైనది అని కల్పించవలెనని వెనుక చెప్పబడి యున్నది. ఇప్పుడు శ్రుతియే ధర్మి వైలక్షణ్యమును- ధర్మి విలక్షణధర్మముతో కూడినదని - సర్వశక్తియుక్తముగను చెప్పుటను చూపుచున్నారు. "అపహతపాప్మా, విజరో విమృత్యుః, విశోకః, విజిఘత్సః అపిపాసః" (ఛాం. 8-1-1) (పాపములేనిది, ముసలితనము లేనిది, మరణము లేనిది, శోకము లేనిది, ఆకలిదప్పులు లేనిది) అని పరదేవతను సకలేతరవిసజాతీయముగా చెప్పబడినది. దీనిచే ధర్మివైలక్షణ్యము సిద్ధించుచున్నది. "సత్యకామః సత్యసంకల్పః" (ఛాం. 8-1-1)అని సర్వశక్తులతోకూడినదని శ్రుతియే స్పష్టముగా ప్రతిపాదించినది. ఇట్లే "మనోమయః ప్రాణశరీరః భారూపః సత్యకామః సత్యసంకల్పః ఆకాశ ఆత్మా సర్వకర్మా సర్వకామః సర్వగంధః సర్వరసః సర్వమిదమభ్యాత్తో అవాకీ అనాదరః"(ఛాం. 8-1-1)(మనోమయః- వివేకాది సాధనసప్తకముచే అనుగ్రహింపబడిన పరమాత్మోపాసనచే నిర్మలమైన మనస్సుచే మాత్రమే గ్రహింపదగినవాడు. ప్రాణశరీరః -అందరి ప్రాణములకును ధారకుడు - ప్రాణో యస్య ఆధేయం విధేయం శేషభూతం చ స ప్రాణశరీరః, భారూపః- ప్రకాశించు రూపము గలవాడు) "ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ పశ్యతే రుక్మవర్ణమ్" ఇత్యాది శ్రుతివాక్యములచే ప్రతిపన్నమైన అప్రాకృతస్వాసాధారణ నిరతిశయ కల్యాణగుణగణ, నిరతిశయదీప్తియుక్తవిగ్రహశాలి అని అర్థము. సత్యసంకల్పః - అప్రతిహతమైన - అనగా అడ్డులేనటువంటి సంకల్పము గలవాడు, ఆకాశ ఆత్మా - ఆకాశమువలె సూక్ష్మము, స్వచ్ఛమును అగు స్వరూపము గలవాడు. స్వయం చ ప్రకాశతే - అన్యానపి ప్రకాశయతీతి వా ఆకాశ ఆత్మా, సర్వకర్మ- క్రియత ఇతి కర్మా. సర్వం జగత్ యస్య కర్మ, అసౌ సర్వకర్మా, సర్వాక్రియా యస్య ఆరాధనం, అసౌ సర్వకర్మా. సర్వకామః - కామ్యన్తే ఇతి

(ఛాం.8-1-1) ఇతి సర్వశక్తియోగం ప్రతిపాదయన్తి, తథా "మనోమయః ప్రాణశరీరో భారూపః సత్యసఙ్కల్ప ఆకాశాత్మా సర్వకర్మా సర్వకామః సర్వగన్ధః సర్వరసః సర్వమిదమభ్యాత్తో అవాకీ అనాదరః" (ఛాం.3-14-2) ఇతి చ ॥॥ 30 ॥

॥ సి.సూ ॥ వికరణత్వాత్ న ఇతి చేత్ - తదుక్తమ్ ॥ 2-1-31 ॥

యద్యప్యేకమేవ బ్రహ్మ సకలేతరవిలక్షణం సర్వశక్తి - తథాపి "న తస్య కార్యం కరణం చవిద్యతే" (శ్వే.6-8) ఇతి కరణవిరహితస్తస్య న కార్యారమ్భః సంభవతీతి చేత్ - తత్రోత్తరమ్ - "శబ్దమూలత్వాత్", "విచిత్రాశ్చ హి" ఇత్యుక్తమ్। శబ్దైకప్రమాణకం సకలేతరవిలక్షణం తత్తత్కరణవిరహేణాపి తత్తత్కార్యసమర్థమిత్యర్థః। తథా చ శ్రు

కామాః - భోగ్యభోగోపకరణాదయః తే పరిశుద్ధాః, తస్య సన్తీత్యర్థః సర్వగన్ధః సర్వరసః - సర్వవిధగంధ రసాః తస్య సన్తీత్యర్థః. అన్నివిధములైన గంధములు రసములు అన్నియు అతడి దివ్యమంగళవిగ్రహమునందు యున్నవి. సర్వమిదం అభ్యాత్తః- వెనుక చెప్పబడిన సర్వవిధములైన కల్యాణగుణజాతములను స్వీకరించినవాడు, తనయందుంచుకొనినవాడు. అవాకీ- వాకః=ఉక్తిః సో అస్య నాస్తీతి అవాకీ. మాటాడకుండ యుండెడివాడు. కుతః ఇత్యత్ర ఆహ - అనాదరః - అవాప్తసమస్తకామత్వేన ఆదర్థవ్యాభావాత్ ఆదరరహితః - అత ఏవ అవాకీ - పరిపూర్ణఐశ్వర్యత్వాత్ బ్రహ్మాదిస్తమ్బపర్యన్తం జగత్ తృణీకృత్య జోషమాసీనః ఇత్యర్థః - అనగా, అవాప్తసమస్తకాముడగుటచేత,అతడు ఎవరిని ఆదరించవలసిన అవసరము లేనివాడు కనుక, అతడు అవాకీ అనబడుచున్నాడు. (పరిపూర్ణైశ్వర్యమును గలవాడగుటచే చతుర్ముఖునినుండి, కీటకమువరకును ఉన్న నిఖిలజగత్తులను తృణీకరించి అనగా అనాదరించి మాటాడక యుండువాడు అని అర్థము అనియు శ్రుతిలో చెప్పబడియుండుట గమనీయము.) ॥30॥

॥ సి.సూ ॥ వికరణత్వాన్నేతి చేత్ తదుక్తమ్ ॥ 2-1-31 ॥

సూత్రార్థము: **వికరణత్వాత్** = (బ్రహ్మమునకు) శరీరము, ఇంద్రియములు లేనందున, **న**= (బ్రహ్మము)నిమిత్త కారణముగా ఉండశక్యము గాదు, **ఇతి చేత్**= అని అన్నట్లయితే, **తత్ ఉక్తమ్**= ఈవిషయమున వెనుకనే సమాధానము చెప్పబడినది.

యద్యపి బ్రహ్మము ఒక్కటే అయినను, సకలేతరవిలక్షణము, సర్వశక్తులు గలదిగను ఉన్నది. అయినను, "న తస్య కార్యం కరణం చ విద్యతే" - అతడికి కార్యము అనగా శరీరము, కరణం అనగా ఇంద్రియములు, లేవు, అని చెప్పబడియుండుటచే, ఇంద్రియములు - కరణములు లేనివానిచే జగత్సృష్టి మొదలగు వ్యాపారములు చేయబడుట సాధ్యము కాదను ఆక్షేపమునకు సమాధానమును "తత్ర ఉత్తరమ్" అని చెప్పుచున్నారు. అనగా, "శబ్దమూలత్వాత్" (2-1-27), "విచిత్రాశ్చ హి"(2-1-28) అని వెనుకటి సూత్రములలో చెప్పబడినది. శబ్దమొక్కదానినే ప్రమాణముగా గలదియు, సకలేతరవిలక్షణమైయున్న బ్రహ్మము దానికి కావలసిన ఉపకరణములు లేకపోయినను, ఆయా కార్యములను చేయగల సామర్థ్యము గలది అని అర్థము.

"పశ్యత్యచక్షుః, స శృణోత్యకర్ణః, అపాణిపాదః జవనో గృహీతా" (శ్వే.3-16) (కన్ను లేకపోయినను చూచును, చెవి లేకపోయినను, వినును, చేయి లేదు గాని వస్తువులను పట్టుకొనును, కాలు లేదుగాని నడచును) అని ఇట్టి శ్రుతులు చెప్పుచున్నవి.

గమనిక: "ఉపసంహారదర్శనాత్" అను సూత్రములో పరికరము లేకపోయినను, సంకల్పమాత్రముచేతనే

తిః – "పశ్యత్యచక్షుః స శృణోత్యకర్ణః అపాణిపాదో జవనో గ్రహీతా" (శ్వే.3-16) ఇత్యేవమాద్యా॥ 31 ॥

॥ ఇతి కృత్స్నప్రసక్త్యధికరణమ్ ॥

॥ ప్రయోజనవత్త్వాధికరణమ్ ॥ 2-1-10 ॥

॥ పూ.సూ.॥ న ప్రయోజనవత్త్వాత్ ॥ 2-1-32 ॥

యద్యపి ఈశ్వరః ప్రాక్సృష్టే ఏక ఏవ సన్ సకలేతరవిలక్షణత్వేన సర్వార్థశక్తియుక్తః స్వయమేవ విచిత్రం జగత్ స్రష్టుం శక్నోతి – తథాపి ఈశ్వరకారణత్వం న సంభవతి, ప్రయోజనవత్త్వాత్ విచిత్రసృష్టేః, ఈశ్వరస్య చ ప్రయోజనాభావాత్। బుద్ధిపూర్వకారిణాం ఆరమ్భే ద్వివిధం హి ప్రయోజనమ్, స్వార్థః పరార్థో వా। న హి పరస్య

సృష్టించుట సాధ్యమని నిర్ణయింపబడినది. ఈ సూత్రములో, దండచక్రాది ఉపకరణములు లేకనే సృష్టించినను, కరణకళేబరములు – శరీరేంద్రియములతో కూడినవానిగా, నిమిత్తకారణము ఉండుటను చూచుచున్నాము. అనగా, దేవాదులు, శరీరముగలవారై సంకల్పముచే సృష్టించుటను చూచుచున్నాము. బ్రహ్మమునకు కరణకళేబరములు లేవని శ్రుతి చెప్పుటచే అతడు నిమిత్తకారణము కానేరడను ఆక్షేపమునకు పరిహారమును ఈ సూత్రములో చెప్పియున్నారని గ్రహించవలెను. సూత్రమందును, భాష్యమందును ఉన్న కరణశబ్దము కార్యమును, అనగా శరీరమును ఉపలక్షణముగా చెప్పినదని భావించవలెను. ॥ 31 ॥

॥ కృత్స్నప్రసక్త్యధికరణము సమాప్తము ॥

॥ ప్రయోజనవత్త్వాధికరణము ॥ 2-1-10 ॥

సంగతి: పరమాత్మ సర్వశక్తిమంతుడై, సత్యసంకల్పుడై యుండుటచేత సంకల్పమాత్రముచేత జగత్తులను సృష్టించవచ్చును అని ప్రసాదించిరి. ఇప్పుడు భగవానుడు జగత్తును సృష్టించుటకు ఏప్రయోజనమును లేనందున అతడికి స్రష్టృత్వము సంభవించదు అను ఆక్షేపమును ఇందులో పరిహరించుచున్నారు.

విషయము: బ్రహ్మమునకు జగత్కారణత్వమును గురించినది.

సంశయము: జగత్కారణత్వము బ్రహ్మమునకు సంభవించునా సంభవించదా అని సంశయము.

సంశయము వచ్చుటకు కారణము: భగవానుడు అవాప్తసమస్తకాముడుగనుక, జగత్సృష్టిచేత అతడికి ఏప్రయోజనమును లేకుండుటచేత ప్రయోజనములేని కార్యమును ఎవరును చేయరు గనుక, భగవానుడు జగత్తును సృష్టించడు అని తోచుచున్నది. అవాప్తసమస్తకాములైన సార్వభౌములు లీలారసమును అనుభవించుటకొరకు బంతియాట ఆడినట్లుగా, భగవానుడును లీలారసానుభవమునకే జగత్తును సృష్టించుచున్నాడు అని చెప్పవచ్చునని తోచుచున్నది. ఈ పక్షమున ఏది యుక్తిమత్పక్షము అనునది తెలియనివానికి సంశయము వచ్చుచున్నది.

॥ పూ.సూ ॥ న ప్రయోజనవత్త్వాత్ ॥ 2-1-32 ॥

సూత్రార్థము : **ప్రయోజనవత్త్వాత్** = సృష్టి మొదలైన ఒక ప్రయోజనమును గలదిగా ఉండవలసినదగుటచే, **న**= (సమస్తప్రయోజనమును పొందు పరమాత్మ) జగత్కారణము కానేరదు.

ఇది పూర్వపక్షసూత్రము. యద్యపి, ఈశ్వరుడు సృష్టికి పూర్వము ప్రళయకాలమందు ఒంటరిగా(ఒక్కడే)

బ్రహ్మణః స్వభావత ఏవ అవాప్త సమస్తకామస్య జగత్సర్గేణ కిఞ్చన ప్రయోజనమనవాప్తమవాప్యతే। నాపి పరార్థః, అవాప్తకామస్య పరార్థతా హి పరానుగ్రహేణ భవతి; న చ ఈదృశగర్భజన్మజరామరణనరకాదినానావిధానన్త దుఃఖబహుళం జగత్ కరుణావాన్ సృజతి; ప్రత్యుత సుఖైకతానమేవ జనయేత్ జగత్కరుణయా సృజన్। అతః ప్రయోజనాభావాత్ బ్రహ్మణః కారణత్వం నోపపద్యత ఇతి ॥32॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే –

॥ సి.సూ ॥ లోకవత్తు లీలాకైవల్యమ్ ॥ 2-1-33 ॥

అవాప్తసమస్తకామస్య పరిపూర్ణస్య స్వసఙ్కల్పవికార్యవివిధవిచిత్రచిదచిన్మిశ్రజగత్సర్గే లీలైవ కేవలా

యుండి సకలేతరవిలక్షణుడైనందున సర్వార్థశక్తియుక్తుడై తానే విచిత్రమైన జగత్తును సృష్టించుటకు శక్తుడగుచున్నాడు. అయినను, ఈశ్వరునికి జగత్కారణత్వము సంభవించదు. ఎందుకనగా – వివిధము విచిత్రము అయిన ఈ జగత్తును సృష్టించుటకు ఏదైన ఒక ప్రయోజనముండవలెనుగదా! "ఈశ్వరస్య ప్రయోజనాభావాత్" – ప్రయోజనము ఏదియు లేదుగనుక, జగత్కారణత్వము ఈశ్వరునికి సంభవించదు. బుద్ధిపూర్వకముగా, కార్యములను ఆరంభించి చేయునపుడు ప్రయోజన మనుద్దిశ్య న మందోపి ప్రవర్తతే అను న్యాయప్రకారము, మూఢుడుకూడ ఫలములేని కార్యమును చేయడు. భగవానుడు ఈ లోకములను సృష్టించుచున్నాడన్నచో, ఏ ప్రయోజనమును ఉద్దేశించి చేయుచున్నాడు అనుదానినిగురించి పరామర్శింపవలెను. ప్రయోజనము స్వార్థము, పరార్థము అని రెండు విధములు. అనగా, తనప్రయోజనమును ఆశించి చేయు కార్యము స్వార్థమగును. ఇతరులకు ఉపకారమును చేయుట పరార్థమగును. అవాప్తసమస్తకాముడైన భగవానుడు తనకి అంటూ ఒక ప్రయోజనమును ఉద్దేశించి జగత్తును సృష్టించుచున్నాడని చెప్పుటకు వీలులేదు. అవాప్తసమస్తకాముడుగనుకనే పరార్థము సృష్టించుచున్నాడనియును చెప్పుటకు వీలు లేదు. అవాప్తసమస్తకాముడు ఇతరుల ప్రయోజనమునకై చేయు సృష్టి ఇతరులను అనుగ్రహించుటకు అయియుండవలెను కాని జన్మజరామరణాది అనంతదుఃఖబహుళమైన ఇటువంటి జగత్తును కరుణగలవాడెవడును సృష్టించడు "ప్రత్యుత సుఖైకతానమేవ" – సుఖమునిండినదిగనే జగత్తును కరుణచేతసృష్టించెను. కనుక, తనకును ఇతరులకును ప్రయోజనము లేకపోవుటచే బ్రహ్మమునకు జగత్కారణత్వము సంభవించదు. అవాప్తసమస్తకామత్వేన బ్రహ్మణః సృష్టౌప్రయోజనాభావాత్ బ్రహ్మ న జగత్కారణమ్। ప్రయోజనత్వాత్ సృష్టేః ఈశ్వరస్య స్వతః పరిపూర్ణస్య ప్రాయోజనాభావాత్ న స్రష్టృత్వమ్। 32 ॥

॥ సి.సూ ॥ లోకవత్తు లీలాకైవల్యమ్ ॥ 2-1-33 ॥

సూత్రార్థము : ***లోకవత్ తు*** : లోకమందు (రాజులకు బంతియాట మొదలగు లీలల)వలె, ***లీలాకైవల్యమ్*** : కేవలము లీలయే (జగత్సృష్టి మొదలైనవాటికి ప్రయోజనము అగును)

సిద్ధాంతము: జగత్సృష్టికి కేవల లీలయే ప్రయోజనము. అవాప్తసమస్తకాముడై, పరిపూర్ణుడుగానున్న ఈశ్వరుడు తనయొక్క సంకల్పముచే వివిధమైన, విచిత్రమైన జగత్తును సృష్టించుటకు కేవలము లీలయే ప్రయోజనము. కేవలశబ్దముచే పణబంధపూర్వకమైన (డబ్బుకట్టి ఆట ఆడుట)ద్యూతము ఇచట వ్యావర్తింపబడుచున్నది. ఏవకారముచే ప్రయోజనాంతరమును ఉద్దేశించక లీల ప్రారంభించినను యాదృచ్ఛికమైన మరియొక ప్రయోజనమును వెతుకుట వ్యావర్తింపబడుచున్నది.

ప్రయోజనమ్ । లోకవత్ । యథా లోకే సప్తద్వీపామేవ మేదినీం అధితిష్ఠతః సంపూర్ణశౌర్యవీర్యపరాక్రమస్యాపి మహారాజస్య కేవలలీలైకప్రయోజనాః కన్దుకాద్యారమ్భా దృశ్యన్తే, తథైవ పరస్యాపి బ్రహ్మణః స్వసంకల్పమాత్రావక్లుప్త జగజ్జన్మస్థితిధ్వంసాదేః లీలైవ ప్రయోజనమితి నిరవద్యమ్ ॥ ॥ 33 ॥

॥ సి.సూ. ॥ వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్ తథాహి దర్శయతి ॥ (2-1-34)

యద్యపి పరమపురుషస్య సకలేతరచిదచిద్వస్తువిలక్షణస్య అచిన్త్యశక్తియోగాత్, ప్రాక్సృష్టేః ఏకస్య నిరవయవస్యాపి విచిత్రచిదచిన్మిశ్ర జగత్సృష్టిః సంభావ్యేత - తథాపి దేవతిర్యఙ్మనుష్యస్థావరాత్మనోత్కృష్ట మధ్యమాపకృష్టసృష్ట్యా పక్షపాతః ప్రసజ్యేత । అతిఘోరదుఃఖయోగకరణాత్ నైర్ఘృణ్యం చ అవర్జనీయమితి ॥

నను - బంతిని కొట్టి ఆడుట మొదలైన కార్యములలో అధికప్రయత్నమవసరము లేకపోవుటచే అచ్చట లీల అనునది యుక్తమగును. వివిధమును, విచిత్రమును అయిన ఈ జగత్తును సృష్టించుటకు చాల పరిశ్రమ చేయవలెను - అనగా కష్టపడవలెను. కుమ్మరివాడు ఒక కుండను చేయుటకు ఎంత కష్టపడుచున్నాడో మనము ప్రత్యక్షముగా చూచుచున్నాము. కనుక, జగత్తును సృష్టించుటకు చాలపరిశ్రమించవలసి వచ్చును. కనుక, జగత్తును సృష్టించుట మొదలగు వ్యాపారములకు లీలాత్వము అనుపపన్నము అను శంకను తొలగించుటకు "స్వసంకల్పమాత్రావక్లుప్త" అను పదము వాడబడినది.

లోకవత్ - లోకమందు సప్తద్వీపములతోకూడిన భూమిని పాలించుచు శౌర్యవీర్యపరాక్రమాదులతో పరిపూర్ణుడైయుండు చక్రవర్తి లీలారసమును అనుభవించుటకు బంతియాటను ఆడుట మనము చూచుచున్నాము. అట్లే పరమాత్మయు తనయొక్క సంకల్పమాత్రముచేత సృష్టించబడు జగజ్జన్మస్థితిధ్వంసాదులను లీలారసమును అనుభవించుటకే చేయుచున్నాడు. కేవల లీలయే ప్రయోజనము. ఇట్లు చెప్పుటలో ఏదోషమును లేదు. ॥ 33 ॥

॥ సి.సూ ॥ వైషమ్య నైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్ తథాహి దర్శయతి ॥ 2-1-34 ॥

సూత్రార్థము: **వైషమ్యనైర్ఘృణ్యే** = దేవతలు మొదలైన అధికత్వ, అల్పత్వములు గల సృష్టిలో) పక్షపాతము, కారుణ్యము లేకపోవుట, **న**= (బ్రహ్మమునకు) కలుగవు. **సాపేక్షత్వాత్**= (అధికత్వ,అల్పత్వములుగల సృష్టి) కర్మఫలమును ఎదురుచూచుచుండుటచేత, ***తథా హి దర్శయతి***= శ్రుతియు అట్లే కదా చూపుచున్నది.

పూర్వపక్షము: పరమపురుషుడు జగత్తును సృష్టించుటకు పూర్వము ప్రళయకాలమందు ఒక్కడుగా, నిరవయవిగా యున్నను, సకలేతరచిదచిద్వస్తువిలక్షణుడైన అతడికి తలంపుకుకూడ అందని శక్తివిశేషము ఉండుటచే, సృష్టించుటకు పూర్వము ప్రళయకాలములో విచిత్రచిదచిన్మిశ్రమైన జగత్తును సృష్టించుట అతడికి సంభవించును. అయినను, దేవ, తిర్యఙ్మనుష్య స్థావరరూపమైన నాలుగువిధములైన సృష్టిని భగవానుడు సృష్టించుట కుదరదు. అనగా, అతిఘోరమైన జన్మజరామరణాదిదుఃఖమును చేతనులు అనుభవించునట్లు చేయుటచే భగవానునికి నైర్ఘృణ్యము - అనగా నిర్ఘృణుడు (జాలి, దయ లేనివాడు) అను దోషమును వచ్చును అని ఆక్షేపము.

ఈ ఆక్షేపమునకు సమాధానమును "న సాపేక్షత్వాత్" అను పదములతో ప్రసాదించుచున్నారు - న - అట్లు కాదు. వైషమ్యనైర్ఘృణ్యములు అతడికి వచ్చుటకు ప్రసక్తియే లేదు. ఎందుకనగా, సాపేక్షత్వాత్ - చేతనులను దేవ,

తత్రోత్తరమ్ - న సాపేక్షత్వాదితి। న ప్రసజ్యేయాతాం వైషమ్యనైర్ఘృణ్యే; కుతః - సాపేక్షత్వాత్ - సృజ్యమాన దేవాదిక్షేత్రజ్ఞకర్మసాపేక్షత్వాత్ విషమసృష్టిః। దేవాదీనాం క్షేత్రజ్ఞానాం దేవాదిశరీరయోగం తత్తత్కర్మసాపేక్షం దర్శయన్తి హి శ్రుతిస్మృతయః। "సాధుకారీ సాధుర్భవతి। పాపకారీ పాపో భవతి పుణ్యః పుణ్యేన కర్మణా భవతి; పాపః పాపేన" (బృ.6-4-5) తథా భగవతా పరాశరేణాపి దేవాదివైచిత్ర్యహేతుః సృజ్యమానానాం క్షేత్రజ్ఞానాం ప్రాచీనకర్మశక్తిరేవేత్యుక్తమ్, "నిమిత్తమాత్రమేవాసౌ సృజ్యానాం సర్గకర్మణి । ప్రధానకారణీభూతాః యతో వై సృజ్యశక్తయః॥ నిమిత్తమాత్రం ముక్త్వైవ నాన్యత్ కించిదపేక్షతే। నీయతే తపతాం శ్రేష్ఠ! స్వశక్త్యా వస్తువస్తుతామ్॥" (వి.పు. 1-4-51,52) ఇతి। స్వశక్త్యా స్వకర్మణైవ దేవాదివస్తుతాప్రాప్తిరితి ॥ ॥ 34 ॥

మనుష్య, తిర్యక్, స్థావరాదులుగా అనగా వేరుపాటులతో అధికత్వ, అల్పత్వములతో వారిని సృష్టించుటకు సృష్టింపబడు వారు పూర్వము చేసిన పుణ్యాపుణ్యరూపకర్మలే కారణము.

ఈశ్వరునికి సృష్టించువిషయములో వైషమ్యనైర్ఘృణ్యములు లేవు. విషమముగా- ఉచ్చనీచత్వములుగలదిగా సృష్టించు విషయములో క్షేత్రజ్ఞుని కర్మాపేక్ష ఉండుటచే విషమసృష్టేః అను పదమును అధ్యాహరించుకొని అర్థమును చెప్పిరి. అనగా, సాపేక్షత్వాత్ - సృష్టింపబడిన దేవాది జీవులకర్మసాపేక్షత్వముచే విషమసృష్టి కలుగుచున్నది అని అర్థము. దేవాది క్షేత్రజ్ఞులకు దేవాదిశరీరసంబంధము వారువారు చేయు పుణ్యపాపకర్మానుగుణముగనే వచ్చుచున్నదని శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి. "సాధుకారీ సాధుర్భవతి, పాపకారీ పాపో భవతి । పుణ్యః పుణ్యేన కర్మణా భవతి। పాపః పాపేన (బృ. 6-4-5) (పుణ్యమును చేసినవాడు బ్రాహ్మణాదిరమణీయశరీరముతోకూడినవానిగ అగుచున్నాడు. పాపమును చేసినవాడు శ్వచండాలాదిశరీరముతోకూడినవానిగా అగుచున్నాడు. ఇట్టి పుణ్యపాపరూపకర్మలను చేయుటయు, దానికి పూర్వము చేసిన పుణ్యపాపరూపకర్మలే కారణమగును) ఈవిధముగనే పరాశరమహర్షియు దేవతిర్యగాదులుగా విషమసృష్టికి కారణము, సృష్టింపబడు క్షేత్రజ్ఞుల ప్రాచీనకర్మల శక్తియే అని ప్రసాదించుచున్నారు.

"నిమిత్తమాత్రమేవాసౌ సృజ్యానాం సర్గకర్మణి।
ప్రధానకారణీభూతా యతోవై సృజ్యశక్తయః ॥
నిమిత్తమాత్రం ముక్త్వైవ నాన్యత్కించిత్ అపేక్షతే ।
నీయతే తపసాం శ్రేష్ఠ! స్వశక్త్యా వస్తువస్తుతామ్ ॥(వి.పు. 1-4-51,52)

(భగవానుడు సృజ్యమానవస్తువులను సృష్టించునపుడు నిమిత్తమాత్రము- వర్షము మొదలైనవాటివలె సాధారణ కారణమే. అనగా అప్రధానకారణుడు. కార్యగతవైషమ్యాంశమందు - అనగా కార్యములో కలుగు మార్పుల విషయములో, కారణము కాదు. సర్వసాధారణమగుటచే (సమస్తమునకును సామాన్యమగుటచే) అప్రధానము. వ్రీహ్యాది అంకురవిషయములో వాటియొక్క విత్తనములు మార్పు చెందుట ప్రధానకారణము - అనగా అసాధారణకారణము, భూమి, జలము మొదలైనవి అన్నివిధములైన అంకురోత్తులకును సాధారణకారణములగుచున్నవి. అట్లే ఈశ్వరుడును సాధారణకారణ మగుచున్నాడు. కనుక నిమిత్తమాత్రమే. పుణ్యపాపకర్మలు విషమసృష్టికి అసాధారణ(ప్రధాన) కారణముగనుక, కర్మలే ప్రధానకారణము. స్వశక్త్యా వస్తువస్తుతామ్= తనయొక్క కర్మచేతనే దేవాదివస్తువులుగా అగుచున్నాడు అని అర్థము. ॥ 34 ॥

॥ సి.సూ ॥ న కర్మావిభాగాదితిచేన్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ ॥ 2-1-35 ॥

ప్రాక్ సృష్టేః క్షేత్రజ్ఞా నామ న సన్తి, కుతః? అవిభాగశ్రవణాత్, "సదేవసోమ్యేదమగ్ర ఆసీత్" (ఛాం.6-2-1) ఇతి। అతః తదానీం తదభావాత్ తత్కర్మ న విద్యతే; కథం తదపేక్షం సృష్టివైషమ్యం ఇత్యుచ్యత ఇతి చేత్ - న; అనాదిత్వాత్ క్షేత్రజ్ఞానాం తత్కర్మప్రవాహాణాం చ। తదనాదిత్వేఽపి అవిభాగ ఉపపద్యతే చ; యతస్తత్ క్షేత్రజ్ఞవస్తు పరిత్యక్తనామరూపం బ్రహ్మశరీరతయాఽపి పృథగ్వ్యపదేశానర్హం అతిసూక్ష్మమ్ । తథా అనభ్యుపగమే అకృతాభ్యాగమకృతవిప్రణాశప్రసఙ్గశ్చ। ఉపలభ్యతే చ తేషాం అనాదిత్వమ్ - "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" (కఠ.1-2-18)ఇతి; సృష్టిప్రవాహానాదిత్వం చ, "సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్॥" (తై.నారా.1-14) ఇత్యాదౌ। "తద్ధేదం తర్హి అవ్యాకృతమాసీత్। తన్నామరూపాభ్యాం వ్యాక్రియత।"(బృ.3-4-7)ఇతి నామరూపవ్యాకరణమాత్రశ్రవణాత్ క్షేత్రజ్ఞానాం స్వరూపానాదిత్వం సిద్ధమ్। స్మృతావపి "ప్రకృతిం పురుషం చైవ

॥ సి.సూ ॥ న కర్మావిభాగాదితిచేన్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ ॥ 2-1-35 ॥

సూత్రార్థము : ***న కర్మ***= (సృష్టికాలమున) కర్మ లేదు. ***అవిభాగాత్***=(అప్పుడు) బ్రహ్మముకానిది వేరొకటి లేదు అని శ్రుతి చెప్పినది గనుక (జీవుడు లేడు అని స్పష్టమగుటచే) ***ఇతి చేత్***= అనినచో, ***న***= అది సరిగాదు. ***అనాదిత్వాత్***= జీవుడు అనాది గనుక, ***ఉపపద్యతే చ***= (అనాదియైనను, బ్రహ్మమొక్కడే యుండెనని శ్రుతియు) అంగీకరించును. ***ఉపలభ్యతే చ***= (జీవుడు అనాదియని) శ్రుతిలోకూడ కనబడుచున్నది.

స్వామీ! సృష్టికి పూర్వము క్షేత్రజ్ఞులు (బద్ధచేతనులు) లేరు. ఎందువలననగా - "సదేవసోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్ బ్రహ్మ" - సృష్టికి పూర్వము బ్రహ్మము ఒక్కటియే ఉండెను అని శ్రుతి చెప్పుటచే సృష్టికి పూర్వము క్షేత్రజ్ఞులు లేనందున వారు పుణ్యపాపకర్మలను చేయుటకు ప్రసక్తియే లేదు. కనుక, వారి కర్మానుగుణముగా విషమముగా సృష్టించుచున్నాడనిచెప్పుట కుదరదు. కనుక, వెనుకటిసూత్రములో "సాపేక్షత్వాత్" అనిచెప్పుట ఉపపన్నము కానేరదు అని సూత్రకారులే ఆక్షేపించుకొని, పరిహారమును ప్రసాదించుచున్నారు "న కర్మా అవిభాగాత్ ఇతి చేత్ న, అనాదిత్వాత్" అని. అనగా-సృష్టికి పూర్వము క్షేత్రజ్ఞులు, వారియొక్క కర్మలు లేవనుట సరికాదు. జీవాత్మలును, వాటి కర్మలును అనాదికాలముగా నున్నవే. అట్లైనచో అవిభాగవచనము కుదరదే అన్నచో, జీవాత్మలును అనాదికాలముగా నున్నను, అవిభాగమనునది- ఒకటిగనే ఉండుట అనునది ఉపపన్నమగుచున్నది. ఎట్లనగా- సృష్టికి పూర్వము క్షేత్రజ్ఞవస్తు వనునది నామరూపవిభాగానర్హమై - అనగా వేరుగా విడదీసి చెప్పుటకు సాధ్యముకానిదిగా అతిసూక్ష్మముగా బ్రహ్మముతో కలసియేయుండుటచే అవిభాగవచనము ఉపపన్నమగుచున్నది అని అర్థము. ఈ అర్థము సూత్రములోనున్న అపి శబ్దముయొక్క అర్థము. ఇట్లు ఒప్పుకొనకపోయినచో, లేనిదానిని ఒప్పుకొనవలసివచ్చుట, శాస్త్రములో చెప్పినదానిని వదలివేయవలసి వచ్చుటయు ప్రసంగించును. ఇది సూత్రములో ఉపలభ్యతే చ అనుపదములోని చ అను పదముయొక్క అర్థము.

ఉపలభ్యతే చ తేషాం అనాదిత్వం - అనగా, "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" (కఠ. 1-2-18) (జీవాత్మ సృష్టింపబడుటగాని, సంహరింపబడుటగాని లేదు) అని శ్రుతి చెప్పుట గమనీయము. జీవాత్మస్వరూపము అనాదిగా నున్నను, సృష్టిప్రవాహము అనాదిగానుండుటచేతనే కర్మప్రవాహానాదిత్వము సిద్ధించునుగదా అన్నచో సృష్టిప్రవా-

విద్ధ్యనాదీ ఉభావపి " (గీ.13-19) ఇతి ॥

అతః సర్వవిలక్షణత్వాత్, సర్వశక్తిత్వాత్, లీలైకప్రయోజనత్వాత్, క్షేత్రజ్ఞకర్మానుగుణ్యేన విచిత్రసృష్టి-యోగాత్ బ్రహ్మైవ జగత్కారణమ్॥ ॥ 35 ॥

॥ సి.సూ. ॥ సర్వధర్మోపపత్తేశ్చ ॥ 2-1-36 ॥

ప్రధానపరమాణ్వాదీనాం కారణత్వే యద్ధర్మవైకల్యముక్తం వక్ష్యమాణం చ - తస్య సర్వస్య ధర్మజాతస్య

హానాదిత్వమునుగురించి "సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్" - సూర్యుడు చంద్రుడు మొదలైనవారిని వెనుకటి కల్పములో ఉన్నవిధముగనే భగవానుడు సృష్టించెను- అని శ్రుతి చెప్పుచున్నది.

"తదిదం తర్హి అవ్యాకృతం ఆసీత్ తన్నామరూపాభ్యాం వ్యాక్రియత" (బృ.3-4-7)(ఈ జగత్తు సృష్టికి పూర్వము అవ్యక్తముగా నుండెను. అనగా అవ్యక్తశరీరకముగా బ్రహ్మము ఉండెను అని అర్థము. నామరూపాభ్యాం న వ్యాకృతం అను వ్యుత్పత్తిచే అవ్యాకృతశబ్దమునకు అవ్యక్తవచనత్వాత్ - అవ్యక్తమ్ అని అర్థము. అవ్యక్తము అనగా నామరూపవిశిష్టతయా అనభివ్యక్తమ్- నామరూపవిశిష్టముగా కనబడకుండ ఉండుట. ఇట్లు అవ్యాకృతశరీరక బ్రహ్మమే నామరూపాభ్యాం వ్యాక్రియతే- వ్యక్తముగా నున్నది. అనగా నామరూపములచే వివిచ్య కృతమాసీత్ అని అర్థము. ఈ శ్రుతిలో నామరూపవ్యాకరణమునుమాత్రము చేసినట్లు చెప్పుటచే క్షేత్రజ్ఞుల స్వరూపము అనాది అనునది సిద్ధించుచున్నది.

భగవద్గీతలోకూడ "ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి" (13-19) (ఒకదానితో మరియొకటి చేరియున్న ప్రకృతి జీవాత్మలు అను రెండును అనాది. ఆది అనగా ఉత్పత్తి. అనాది యనగా ఉత్పత్తి లేనివి అని తెలుసుకొనుదుమని చెప్పబడుట గమనీయము.

తరువాత, బ్రహ్మము ఉపాదానకారణము కానేరదు, నిమిత్తకారణము కానేరదు అను ఆక్షేపములకు పరిహారముగా చెప్పబడిన అనేక అధికరణార్థములను క్రమముగా సంగ్రహించి -ఉపసంహరతి- పూర్తిచేయుచున్నారు. అతః - అందుచే, చేతనాచేతనములకంటెను విలక్షణముగా నుండుటచేతను, సర్వశక్తిమంతునిగనుండుటచేతను, లీలైకప్రయోజనునిగా నుండుటచేతను క్షేత్రజ్ఞుల కర్మానుగుణముగా, విచిత్రమైన సృష్టిని చేయుటచేతను, బ్రహ్మమే జగత్కారణము. 35

॥ సి.సూ. ॥ సర్వధర్మోపపత్తేశ్చ ॥ 2-1-36 ॥

సూత్రార్థము : సర్వధర్మోపపత్తేః చ= (ప్రధానము, పరమాణువు మొదలైనవి జగత్కారణము అనే పక్షములకు కుదరని) సమస్తగుణములును(ధర్మములును) (బ్రహ్మకు) తగియుండుటచేత, (బ్రహ్మమే జగత్కారణమగును).

ఈ పాదములో ఇతరులమతములను దూషించుటకాక తమయొక్క మతములో చెప్పబడు అనుపపత్తిశంకలను నివర్తించుచున్నారు. అందుచే సర్వధర్మోపపత్తేశ్చ అను సూత్రమును ప్రసాదించియున్నారు. ఈ సూత్రము ఈ పాదములో చెప్పబడిన అన్ని అధికరణములకును శేషమైయున్నది.

సర్వధర్మములు అనగా ఏవి ధర్మములు? ఉపపత్తి అనగా ఏవిషయమున ఉపపత్తి, ఏది వ్యవచ్ఛేదము? అను ఆకాంక్షకలుగగా, "ప్రధానపరమాణ్వాదీనాం" అని వాటిని వివరించుచున్నారు. సాంఖ్య,వైశేషికాదులు కారణముగా చెప్పు ప్రధాన పరమాణుకరణములలో అసంభావితములుగా ఏ ధర్మములు చెప్పబడినవో, ఆ ధర్మములన్నియును - అనగా కారణత్వోపయుక్తములుగానున్న సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వాది ధర్మములన్నియు, పరమపురుషునివిషయమున యుపపన్న

కారణత్వోపపాదినో బ్రహ్మణ్యుపపత్తేశ్చ బ్రహ్మైవ జగత్కారణమితి స్థితమ్ ॥ 36 ॥

॥ ఇతి ప్రయోజనవత్త్వాధికరణమ్ ॥ 10 ॥

ఇతి శారీరకమీమాంసాభాష్యే ద్వితీయాధ్యాయే ప్రథమః పాదః

***

ములగుటచే బ్రహ్మమే జగత్కారణమని సిద్ధించుచున్నది. ॥ 36 ॥

ప్రశ్న-సమాధానములు

శ్రీభాష్యమందు రెండవ అధ్యాయములో మొదటి పాదమున పదియవ అధికరణము ప్రయోజనవత్త్వాధికరణము. ఈ అధికరణములో మొదటి సూత్రము "న ప్రయోజనవత్త్వాత్" అనునది. ఇది పూర్వపక్షసూత్రము ఈ సూత్రములో బ్రహ్మమునకు జగత్కారణత్వము సంభవించదు, వివిధవిచిత్రమైన ఈ జగత్తును సృష్టించుటకు ఏదో ఒక ప్రయోజన ముండవలెను. "ప్రయోజనమనుద్దిశ్య న మన్దోపి ప్రవర్తతే" అను న్యాయముప్రకారము మూఢుడుకూడ ఫలములేని కార్యమును చేయడు. భగవానుడు ఈ లోకమును సృష్టించుచున్నాడు అన్నచో ఏ ప్రయోజనము నుద్దేశించి చేయుచున్నాడు? అనుదానిని గురించి పరామర్శింపవలెను. ప్రయోజనమనునది స్వార్థము, పరార్థము అని రెండు విధములు. అనగా, తనయొక్క ప్రయోజనమును ఉద్దేశించి అనియు, ఇతరులప్రయోజనమును ఉద్దేశించి అనియు రెండు విధములు. అవాప్తసమస్తకాముడైన భగవానునికి తనకనుచు ఒక ప్రయోజనము కొత్తదిగా కలుగుట అను ప్రసక్తియే లేదు. ఇతరుల ప్రయోజనమును ఉద్దేశించి జగత్తును సృష్టించుచున్నాడని చెప్పుట కుదరదు. ఎందుకనగా, ఇటువంటి గర్భజరామరణాది అనంతదుఃఖబహుళమైన జగత్తును దయగలవాడై సృష్టించలేడు. అందుచే, ఇతరులకును దీనిచే ఏ ప్రయోజనమును లేదు. కనుక, జగత్కారణత్వము పరబ్రహ్మమునకు సంభవించదు అని పూర్వపక్షి వాదముయొక్క సారాంశము.

"లోకవత్తు లీలాకైవల్యమ్" అను సూత్రముచే పూర్వపక్షమును ఖండించి సిద్ధాంతమునుప్రసాదించుచున్నారు. జగత్సృష్టికి కేవలలీలయే ప్రయోజనము. పరమపురుషుడు అవాప్తసమస్తకాముడైనను, లీలారసమును అనుభవించుటకే జగత్తును సృష్టించుచున్నాడు. ఇది యుక్తమేయగును. లోకములో పరిపూర్ణుడైన సార్వభౌముడు లీలారసమును అనుభవించుటకు బంతియాటను ఆడుటను చూచుచున్నాముగదా! అదేవిధముగా, లీలారసమును అనుభవించుటకే జగత్తును సృష్టించుచున్నాడుగనుక ప్రయోజనములేదని చెప్పుట దోషము అని సిద్ధాంతీకరింపబడుచున్నది.

ఈ సిద్ధాంతముపై ముక్కూర్ అహోబిలజీయర్ ఒకప్పుడు ఒక ఆక్షేపమును చేసిరి. ఈ జగత్సృష్టిచే ఇతరులకు ఏవిధమైన ప్రయోజనమును లేదని ఎట్లు చెప్పగలము? ఇచట జన్మించినవారు భక్తి, ప్రపత్తులను అనుష్ఠించి మోక్షమును పొందుచున్నారుగదా! పరమపురుషార్థమునే పొందుచున్నారుగదా! ఇట్లుండగా, ఇతరులకు ప్రయోజనము లేదని చెప్పుట తగునా అని ఆక్షేపము.

ఈ ఆక్షేపమునకు వేదాంతదేశికుల శ్రీసూక్తులను ఆధారముగా చేసికొని, సమాధానమును యథామతిగా చెప్పుచున్నాము.

నిత్యవిభూతి, లీలావిభూతి అనబడు ఉభయవిభూతులకును నాథుడు శ్రీమన్నారాయణుడు. శ్రీవైకుంఠలోకమును నిత్యవిభూతియందురు. చతుర్ముఖబ్రహ్మలోకపర్యన్తమున్న జగత్తును లీలావిభూతియని చెప్పుదుము. సాధారణముగా నిత్యవిభూతియనగా, ఈ జగత్తును అనిత్యవిభూతి అనియే చెప్పవలెను కదా! ఉపనిషత్తులలో నిత్యము, అనిత్యము, క్షరము, అక్షరము, సత్యము, అసత్యము, మూర్తము, అమూర్తము అనిగదా ఒకదానికి మరియొకటి ఎదిరిగా

చెప్పబడుచున్నవిగదా!లీలావిభూతియని ఎందుకు చెప్పబడుచున్నది? శ్రీవైకుంఠలోకమునకు భోగవిభూతి అనియు, దీనికి లీలావిభూతి యనియు పేరున్నదని చెప్పుదుము. కానిండు. అట్లే అగుగాక. లీలావిభూతి అని ఎందుకు చెప్పబడుచున్నది అనుప్రశ్నమును పరామర్శింపవలెను. ఒకనికి లేని వేషమును కట్టి వానిని అందరును మరియొకనిగా, భ్రమించునట్లు చేయుటను లీలయని లోకమందును, భరతాదిశాస్త్రములయందును ప్రసిద్ధము. ఇట్లు జ్ఞానానందాది స్వరూపులైన చేతనులకు దేవమనుష్యాదిరూపములను (వేషములను)వేసి, వారివారి కర్మానుగుణముగా కార్యములను చేయించి, దానిని చూచుచున్న దేవునికి, (దివ్ క్రీడాయాం అను ధాతువునుండి వచ్చినది దేవశబ్దము.) ఇది లీలయే అగును. కనుక, దీనికి లీలావిభూతి అను పేరు వచ్చినది అని వేదాంతదేశికులు ప్రసాదించిరి. కనుక, జగత్సృష్టి మొదలగు వ్యాపారము కేవలము లీలయే ప్రయోజనముగా గలది అనుటలో ఏ ఆక్షేపమును చేయప్రసక్తియే లేదు. జీవుడు తన కర్మానుగుణముగా, దేవమనుష్యాదివేషములను పొందుచున్నాడు. దానికి తగినట్లుగా (కర్మానుగుణముగా) కార్యములను చేయుచున్నాడు. అట్లే ఉపాసనాదులను చేయుటయు కర్మానుగుణముగనే వచ్చిన చేతలలోనే చేరును. వీటిని – వేషమునకు తగినట్లుగా, చేయు కార్యములను చూచి భగవానుడు ఆనందించుచున్నాడు. ఇదియే లీలారసము. ఇట్లు కేవలలీల ప్రయోజనము అని చెప్పుట ఉపపన్నమే యగును.

మరియొకవిధముగా కూడ సమాధానము చెప్పవచ్చును. జగత్సృష్ట్యాదులను భగవానుడు లీలారసానుభవము కొరకే చేయుచున్నాడు. "ఈ లీలకు పరదుఃఖమును తొలగించుటయందే ఉద్దేశ్యమగుటచే, ఆకలిగొన్న కూనలకు, దయాళువైన రాజు పాలను త్రాగించి, ఆడుకొనవలెనను కట్టడిలో, ఈ ఆట కృపతో నున్నదే. అనగా ప్రళయకాలమందు అచిదవిశిష్టులుగా నుండు (అచిత్ప్రాయులుగా జ్ఞానవికాసములేక యుండు) చేతనులను చూచి, అయ్యో! అని నిర్వేదమును పొంది వారు జ్ఞానవికాసము గలవారై మంచికర్మను చేయుచు, పరమపురుషార్థమును పొందవలెను అని భావించి, కరణకళేబరములను ఇచ్చి, సృష్టించుచున్నాడు. దీనినే "అచిదవిశిష్టాన్ ప్రళయే జన్తూన్ అవలోక్య, జాతనిర్వేదా కరణకళేబరయోగం వితరసి" అను శ్లోకములో దేశికులు ప్రసాదించిరి. కనుక, ఈ లీలయనునది కృపతో నున్నది. ఇందు లీలయే ప్రధానము. రాజులు ఆహారములేక ఆకలిచే వాడిపోయిన కూనలకు, పిల్లలకు పాలుపోసి ఆడించినట్లు (ఆకలిగొన్నవారికి ఆహారము నిచ్చుట కృపచేతనే.) పురుషార్థములను ప్రసాదించుటయు కృపతోచేర్చియే లీలారసమును అనుభవించుచున్నాడు.

మరియు, ఇతడు (భగవానుడు) చేయు లీలలన్నియు, అనుసంధేయములై ఆశ్రితులకు ఉపజీవ్యములగుటచే ఈశ్వరుని సమస్తలీలలును కృపాఫలములే అని ప్రసాదించిరి.

ఇట్లు కృపతోకూడిన లీల సృష్టికి ప్రయోజనము అని నిశ్చయింపబడుటచే మోక్షమును పొందుటకు కావలసిన ఉపాయములను అనుష్ఠించునట్లు చేయించుటయు, మోక్షమును ప్రసాదించుటయు, లీలాకార్యమే యని గ్రహించవలెను. ఇట్లే శ్రీమదహోబిలజీయరువారి ప్రశ్నకు సమాధానము చెప్పవలెనని తోచుచున్నది.

ఇక స్వామి దేశికులు జగత్సృష్టివిషయముగా యాదవాభ్యుదయమందు ప్రసాదించియున్న శ్లోకమును దానికి అప్పయ్యదీక్షితులవారు చేసిన సంస్కృతవ్యాఖ్యానమును ఇచ్చట ఉట్టంకించుచున్నాము –

"క్రీడాతూలికయా స్వస్మిన్ కృపారూపితయా స్వయమ్। ఏకో విశ్వమిదం చిత్రం విభుః శ్రీమానజీజనత్ ॥"1–9

ఈశ్లోకమునకు అభినవదేశిక ఉత్తమూర్స్వామి సంగ్రహముగా ప్రసాదించిన అర్థము– శ్రియఃపతియొక్కడే కృపయనెడి

వర్ణమందు ముంచబడిన లీల యను కుంచెతో ఈ సంపూర్ణమైన జగము అను చిత్రమును సర్వశక్తిమంతుడు గనుక తనంతట తానే చిత్రించినాడు.

ఇక అప్పయ్యదీక్షితులవారు చేసిన వ్యాఖ్యానములో ముఖ్యమైన అంశములను కొన్నింటిని ఇచట చూచెదము – ...నిత్యావాప్తసమస్తకామస్య భగవతః ప్రపంచనిర్మాణం ప్రయోజనాభావాత్ అనుపపన్నం ఇతి శంకాం వారయితుం ఉక్తం క్రీడాతూలికయేతి। యథా సార్వభౌమః అవాప్తసమస్తకామోऽపి లీలయా కన్దుకాదికం కరోతి, తథా భగవానపి ప్రపఞ్చం ఇత్యాశయః। నను స్వస్య లీలేచ్ఛేతావతా యది జీవరాశీన్ నరకగర్భవాసాదిదుఃఖపంకే నిమజ్జయతి, – తర్హి నిష్కరుణ ఏవ స్యాత్। తతశ్చ అస్య నిఖిలహేయప్రత్యనీకసకలకల్యాణగుణపరిపూర్ణత్వహానిరితి శంకాం వారయితుం ఉక్తం కృపారూపితయేతి। న కేవలం లీలాతూలికయా జగన్నిర్మాతి, కిన్తు కృపారూపితయా। అత ఏవ ముక్త్యుపాయ–ప్రతిపాదకా అపి వేదభాగాః ఉపదిష్టాః। తదుపయోగీని కర్మాణి తన్నివర్తకాని చ వ్రీహ్యాదీని సృష్టాని।న హి జీవేషు నిర్వ్యాజ నిరతిశయ కృపారాహిత్యే నిత్యతృప్తః స్వయం ముక్త్యుపాయకర్మాదీన్యుపదిశతి। తథా నిర్వ్యాజ కృపాళుత్వేऽపి నిర్హేతుకమేవ న మోచయతి; స్వలీలాయాః సర్వథైవ విరోధప్రసఙ్గాత్। మోచకస్యాపి భగవతః ముక్త్యుపాయధర్మసాపేక్షత్వాత్ న వైషమ్యనైర్ఘృణ్యే।

ఇత్థం విచిన్త్యాః సర్వత్ర భావాః సన్తి పదేపదే। కవితార్కికసింహస్య కావ్యేషు లలితేష్వపి॥

ఇక మీది వ్యాఖ్యానసారాంశము సంగ్రహముగా – ఎల్లప్పుడునుఅవాప్తసమస్తకామునిగానుండు భగవానునికి ఈ ప్రపంచమును సృష్టించుటచే కలుగు ప్రయోజనమేదియును లేదుగనుక, భగవానుడు ప్రపంచమును సృష్టించుచున్నాడని చెప్పుట ఉపపన్నము కానేరదను శంకను తీర్చుటకు "క్రీడాతూలికయా" అని చెప్పుచున్నారు. సార్వభౌముడైనవాడు అవాప్తసమస్తకాముడైనను, లీలారసానుభవమునకు బంతియాటను ఎట్లు ఆడించుచున్నాడో, అట్లే భగవానుడు లీలారసానుభవమును అనుభవించుటకై ప్రపంచమును సృష్టించుచున్నాడని అభిప్రాయము. అయ్యా తనకి లీల – ఆట అనినచో, జీవరాసులను నరకమందు త్రోయుటయు, గర్భజరామరణాదులను దుఃఖపంకములో చిక్కుకొనునట్లు చేయుటయు దయలేనివాడు చేయు కార్యము గనుక, అతడిని కరుణావిహీనుడనియే చెప్పవలసి వచ్చును, అందుచే, హేయప్రత్యనీకతకును, కల్యాణైకతానత్వమునకును హానికలుగును– అను శంకను తొలగించుటకు కృపారూషితయా అని ప్రసాదించిరి. కేవలలీలచే మాత్రము జగత్తును సృష్టించుచున్నాడని గాదు, కృపతో సృష్టించుచున్నాడు, లీలయను కుంచెతో కృప అనే రంగులో ముంచి జగత్తును చిత్రించుచున్నాడు – సృష్టించుచున్నాడు. అనగా, జగన్నిర్మాణమునకు కృపతో కూడిన లీలయే ప్రయోజనము అని చెప్పబడుచున్నది. రంగుతో కూడినదైనను, కుంచెయే చిత్రించుటకు ముఖ్యకారణమైనట్లుగా, కృపతో నున్నను, లీలయే ముఖ్యకారణమగుచున్నదని తాత్పర్యము.

ఈ విధముగా చెప్పుటచే, ముక్త్యుపాయమును ప్రతిపాదించు వేదాంతభాగము, ఉపనిషద్భాగము ఉపదేశింప బడినట్లైనది. ముక్తికి ఉపాయమైన భక్తికి అంగమైన కర్మలను, – యజ్ఞాదులను, వాటిలో ఉపయోగపడు వ్రీహ్యాదులను సృష్టించుచున్నాడు. జీవులవిషయమున నిర్హేతుకము, నిరతిశయము అయిన కృప లేనిచో, నిత్యతృప్తుడైన భగవానుడు తానుగనే ముక్త్యుపాయమైన బ్రహ్మయజ్ఞాదులను, భక్తిని, ఉపదేశించియుండలేడు. అట్టి నిర్వ్యాజకృప గలవానిగా నున్నను, నిర్హేతుకముగ సంసారమునుండి విడిపించలేడు. అట్లు చేసినచో సర్వముక్తి ప్రసంగము వచ్చును గనుక, లీలారసమును అనుభవించుచున్నాడనుటకు సర్వథా విరోధమే. చేతనులను సంసారమునుండి విడిపించుచున్న

భగవానునికి ముక్త్యుపాయమైన భక్తి అపేక్షితము గనుక, భక్తి ప్రపత్తులను అనుష్ఠించువారిని విడిపించుచున్నాడని చెప్పవలెను. దీనిచే భగవానునికి వైషమ్యనైర్ఘృణ్యదోషము రాకుండ నివృత్తమగును.

శ్లో. ముకుందకరుణాం వందే ముక్తేషు అధికవత్సలామ్।
స్వరూపసంస్తవౌ యస్యాః నిర్హేతుకసహేతుకౌ ॥

అని స్వామి దేశికులు ప్రసాదించినట్లుగా, భగవానునికి జగత్తును సృష్టించునపుడు నిర్హేతుక కృపయు, మోక్షమునిచ్చునపుడు సహేతుకకృపయు చెప్పబడినట్లైనది. ఇట్లు ఈ శ్లోకముచే కృపాసహకృతలీలయే సృష్టించుటకును, మోక్షమునిచ్చుటకును కారణమని దేశికుల ఆశయమును అప్పయ్యదీక్షితులవారు తమ వ్యాఖ్యానములో వివరించియున్నారు. చివరకు కవితార్కికసింహమైన స్వామి దేశికుల సులలితకావ్యములలోకూడ, వెనుక చెప్పినట్లుగా, వేదాంతార్థములు నిండుగా నుండుట అక్కడక్కడ ఉండుటను గమనించవచ్చునని యనుచున్నారు. స్వామి దేశికులే మరియొక చోట కవికథకసింహ-గతిదం కఠోరసుకుమారకుంభగంభీరం భవభయభేషజం అని సాయించినదానిని మనసున పెట్టుకొనినట్లు కనబడుచున్నది.

జగత్సృష్టికి కృపాసహకృతలీలయే ప్రయోజనము అని స్వామి దేశికుల భావనయని వివరించియున్నాము. శ్రీభాష్యమందు "లోకవత్" అను సూత్రఖండమునకు సముద్రవలయితభూమండలమును పాలించుచున్న శౌర్యవీర్య-పరాక్రమాదులుగల సార్వభౌముడు కేవలలీలారసమును అనుభవించుటకు బంతియాడించుటను చూచుచున్నాము గదా! అట్లే అవాప్తసమస్తకాముడైన భగవానుడును లీలారసమును అనుభవించుటకు లోకసృష్టి చేయుచున్నాడని భాష్యమును ప్రసాదించుచున్నారు.

దీనినిగురించి శ్రీమదళగియశింగరుల ప్రశ్నలును దానికి చెప్పిన సమాధానములును ఆ తరువాత అతిసరసముగా సాయించిన వివరమును ఇచ్చట విజ్ఞాపనము చేయబడినవి.

శ్రీ అళగియశింగరులు - రాజులు బంతియాటవలె అన్నారు. భాష్యకారులు- ఇద్దరు కలసి బంతియాడిననే అందులో ఒకరు జయించి లీలారసమును అనుభవింపగలదిగానుండును. ఒక్కడే బంతియాడించుటచే అది లీలారసమును కలిగించునా? అతడితో ఆడుటకు వేరెవరును లేరుగదా! "సదేవ సోమ్య ఇదం అగ్రే ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్" అనిగదా శ్రుతి చెప్పుచున్నది! అని ప్రశ్న.

ఈ ప్రశ్నకు సమాధానము - పెరియపిరాట్టితో ఆడుచున్నాడు. "ఆసీదవాత్మస్వదయా? తదేకమ్" (ప్రళయకాలమున స్వదయా- మహాలక్ష్మితో కలసి ఒకనిగా నుండుచు రక్షించుచున్నాడను) శ్రుతి చెప్పుటచే పిరాట్టితో కలసియే ఆడుచున్నాడని చెప్పవచ్చును.

ప్రశ్న- ఇందు ఎవరు ఓడినారు? ఎవరు గెలిచినారు? ఇది జగత్సృష్టికి ఉదాహరణమగునా?

సమాధానము - ఈవిధమైన ప్రశ్నకు అవకాశమే లేని ద్యూతమును ఆడుటను స్వామి దేశికులు దృష్టాంతముగా చూపియున్నారు.

ప్రశ్న - ఎచ్చట చెప్పబడినది?

సమాధానము - శ్రీస్తుతిలో "పశ్యన్తీషు శ్రుతిషు" అను శ్లోకములో స్పష్టముగా సాయించియున్నారు.

ఆ శ్లోకమును, దాని యర్థమునుకూడ ఇచ్చట వ్రాయుచున్నాము -

శ్లో. పశ్యన్తీషు శ్రుతిషు పరితః సూరిబృందేన సార్థమ్

మధ్యే కృత్యత్రిగుణఫలకం నిర్మితస్థానభేదమ్।
విశ్వాధీశప్రణయిని సదా విభ్రమద్యూతవృత్తౌ
బ్రహ్మేశాద్యా దదతి యువయోః అక్షచారప్రచారమ్ ॥ (శ్రీ.స్తు-7)

శ్రీవైకుంఠలోకమున సామాన్యముగా పిరాట్టియు, పెరుమాళ్లను చదరంగము ఆడుచుందురు. అపుడు పాచికలను వేసి వాటిప్రకారము తగిన స్థానములలో ఫలకమందున్న గడులలో కాయలను నడుపుచున్నవిధముగ, త్రిగుణాత్మకమైన ప్రకృతిమండలమందు బ్రహ్మ, శివుడు మొదలైనవారిని వారివారి పుణ్యపాపరూపకర్మలకు తగినవిధముగా ఆయా లోకములను పాలించనియమించి, ఎల్లప్పుడును లీలారసమును అనుభవించుచున్నారు. వారు ఆడుటను నిత్యసూరుల కూటములు ఎల్లప్పుడును గమనించియేయుండునని ప్రసాదించియున్నారు. ఈకాలమందు చతురంగ పావులను (రాణి, రాజు, కాల్బంట్లు మొదలగు పావులను) వారివారి బుద్ధితో నడిపించి, తమకు జయము కలుగునట్లు ఆయా గడులలో నడుపుటవలె దివ్యదంపతులు బ్రహ్మేశాదులను ఆయాలోకములలో మార్చి సృష్టించుట లేదు. అట్లైనచో, వైషమ్యనైర్ఘృణ్యదోషము వచ్చును. అందుచే, పాచికలను వేసి, అందులో వచ్చిన ప్రకారము, పావులను వేయుదురని ప్రసాదించియున్నారు. అనగా, దివ్యదంపతులు కర్మానుగుణముగా, సృష్టించుచున్నారని తాత్పర్యమని విన్నపము. అంతేకాక, దీనిచే శ్రీవైకుంఠనాథుడే జగత్తును సృష్టించుచున్నాడు. లీలారసమును అనుభవించుటకే సృష్టించుచున్నాడు. నిత్యసూరులు వీరు ఆడుటను చుట్టును చేరి ఆనందించుచున్నారని ద్యూతవృత్తాంతమును దృష్టాంతముగా ప్రసాదించి యున్నారు.

అధికరణసారావళిలోకూడ, "లీలాసౌ లోకవత్" అని స్వామి ప్రసాదించియున్నారు. దేశికాశయమును తెలిసినవారైన కుమారదేశికులు చింతామణిలో "యథా సార్వభౌమో రాజా పూర్వమేవ పరిపూర్ణోऽపి ద్యూతక్రీడాదికం కరోతి, ఏవమేవ నిత్య అవాప్తకామోऽపి, భగవాన్ స్వయం విశ్వసృష్టిసంహారరూపాం ద్యూతక్రీడాం కరోతి. అత్ర పశ్యన్తీషు శ్రుతిషు ఇత్యాదికం ఆచార్యపద్యమేవ పాఠ్యమ్" - అని వ్యాఖ్యానించిరి. పదయోజనలోకూడ, లోకవత్- యథా పరిపూర్ణోపి సార్వభౌమః ద్యూతక్రీడాదికం కరోతి, తద్వత్ అని అత్తిపట్టు అళగియశింగరులు సాయించేరు.

శ్రీభాష్యకారులు అవాప్తసమస్తకాముడును లీలారసమును అనుభవించుచుండును అనుటకు మాత్రము బంతియాటను ఆడినట్లు అని దృష్టాంతమును ప్రసాదించిరి. ద్యూతదృష్టాంతము ఆటలాడుటకును సృష్టించుటకును సరిపోయియుండునని భావింతుము.

శ్రీ అళకియసింగర్ - పెరుమాళ్లు పిరాట్టి అంతఃపురంలోనే కదా ఆడుతారు, అక్కడకు నిత్యసూరులు పోవచ్చునందురా?

సమాధానం - వారందరును దివ్యదంపతుల సంతానమే కదా! సంతానమంతటా ఎల్లప్పుడూ కలియటం అనేదానిలో తప్పేమీ లేదుగదా!

సూరిబృందము అని నపుంసకలింగప్రయోగము ఉన్నదిగదా! అంతఃపురములో పసివారు, చిన్నపిల్లలు పనివారు మాత్రమే కదా ఉంటారు! పురుషుడు అనినచో, పరమపురుషుడేకదా! స్త్రీయన్నచో మహాలక్ష్మియే. ఇతరులు మూడవదైన లింగముగలవాటివేగదా! ఇదియే ఇచ్చట రసమని అందముగా చెప్పబడినది. ఈ రసమును అందరును అనుభవించవలెనని విన్నపించుచున్నాము.

ప్రయోజనవత్త్వాధికరణము సమాప్తము.

॥ రచనానుపపత్త్యధికరణము ॥ 2-2-1 ॥

శ్రీః

శ్రీభాష్యమ్

శ్రీభగవద్రామానుజవిరచితమ్

శ్రీ శారీరకమీమాంసాభాష్యే

ద్వితీయాధ్యాయే ద్వితీయః పాదః(తర్కపాదః)

॥ రచనానుపపత్త్యధికరణమ్ ॥ 2-2-1 ॥

॥ సి.సూ. ॥ రచనానుపపత్తేశ్చ నానుమానం ప్రవృత్తేశ్చ ॥ 2-2-1 ॥

ఉక్తం జగజ్జన్మాదికారణం పరం బ్రహ్మేతి; తత్ర పరైః ఉద్భవితాశ్చ దోషాః పరిహృతాః । ఇదానీం స్వపక్షరక్షణాయ పరపక్షాః ప్రతిక్షిప్యన్తే। ఇతరథా కస్యచిన్మన్దధియః తేషాం పక్షాణాం యుక్త్యాభాసమూలతాం

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమతే అప్పలార్యాయ నమః

శ్రీభాష్యము - సుఖబోధినీవ్యాఖ్యానము

ద్వితీయాధ్యాయము రెండవ పాదము (తర్కపాదము)

॥ రచనానుపపత్త్యధికరణము ॥ 2-2-1 ॥

॥ సి.సూ. ॥ రచనానుపపత్తేశ్చ నానుమానం ప్రవృత్తేశ్చ ॥ 2-2-1 ॥

సూత్రార్థము : ***రచనానుపపత్తేః చ*** = (చేతనునివలన అధిష్ఠింపబడకపోయినచో) జగత్తును సృష్టించుట కుదరదు గనుక, ***ప్రవృత్తేః (దర్శనాత్) చ***= (చేతనునివలన అధిష్ఠింపబడుటవలనే) అచేతనపదార్థములు ఉపయోగింప బడుటచేత), ***అనుమానం న***= అనుమానమనెడి పేరుతో తెలియబడు మూలప్రకృతి జగత్కారణము కాలేదు. (అనుమానము అను వ్యవహారము మూలప్రకృతికి వర్తించును. ఇది సాంఖ్యమతపారిభాషికపదము)

సంగతి: జగజ్జన్మాదికారణము పరంబ్రహ్మమని మొదటి అధ్యాయములో ప్రసాదించియున్నారు. ఆ విషయ మందు ఇతరులు, తర్కముతో చెప్పిన దోషములకు రెండవ అధ్యాయము మొదటి పాదమందు పరిహారమును ప్రసాదించిరి. అనగా, స్వపక్షమందు - సిద్ధాంతియొక్క పక్షములో కారణవిషయమందు పరోక్తదోషములకు పరిహారము చెప్పబడినది. ఇప్పుడు తమపక్షమును రక్షించుటకు పరపక్షమును నిరసించుచున్నారు. అనగా రెండవపాదమందు ఇతరులు చెప్పు కారణవిషయములో దూషణమును చెప్పుచున్నారు. మూడవ, నాలుగవ పాదములలో కార్యవిషయముగా ఇతరులు చెప్పు దోషమునకు పరిహారము చెప్పబడుచున్నది. అందుచే, మొదటి పాదమందు కారణవిషయములో స్వమతస్థాపనమును చేసిన పిదప, రెండవ పాదమందు ఇతరులు చెప్పు కారణవిషయమందు దోషమును చెప్పుచున్నారను విషయము తగియున్న సంగతి.

అజానతః ప్రమాణికత్వశఙ్కయా వైదికపక్షే కించిత్ శ్రద్ధావైకల్యం జాయేతాపి। అతః పరపక్షప్రతిక్షేపాయానన్తరః పాదః ప్రవర్తతే।

తత్ర ప్రథమం తావత్ కాపిలమతం నిరస్యతే, వైదికానుమతసత్కార్యవాదాది అర్థసంగ్రహేణ ఏతస్య సత్పక్షనిక్షేప సంభావనాభ్రమహేతుత్వ అతిరేకాత్। "ఈక్షతేర్నాశబ్దమ్" (శారీ.1-1-5) ఇత్యాదిభిః వైదికవాక్యానాం

వెనుకటి పాదములో స్వమతమును స్థాపించుటకు ఈ పాదములోని పరపక్షప్రతిక్షేపము చేయవలెనా? అని ప్రశ్నించవచ్చును. దానికి సమాధానమును ఇతరథా అని ప్రారంభించి ప్రసాదించుచున్నారు. పరపక్షప్రతిక్షేపమును చేయనిచో మందబుద్ధులైన కొందరు, ఇతరుల పక్షములనన్నింటిని యుక్త్యాభాసమూలకములు అని తెలియక, వారి పక్షములును ప్రామాణికములని భావింతురు. అందుచే ఏమతమైనను సమ్మతమే అని తలంచువారేయైనను, వైదికమతములో శ్రద్ధ తగ్గినను తగ్గవచ్చును. కనుక పరపక్షప్రతిక్షేపము- నిరసనము చేయుటకు ఈ పాదమును ఆరంభించుచున్నారు.

రెండవ పాదములో మొదట సాంఖ్యమతమును నిరసించుచున్నారు. ఎందుకనగా, సాంఖ్యులును వైదికులు - వేదమును ప్రమాణముగా గలవారు. సత్కార్యవాదమును ఒప్పుకొనినవారు. ఇరువదియైదు తత్త్వములను అంగీకరించి యున్నవారు. అందుచేత వారియొక్క సిద్ధాంతము, మన సిద్ధాంతమువలెనే యున్నదని భావించి వారి పక్షమును మంచిపక్షమని భావించి భ్రమించుటకు అధికమైన కారణముండుటచే మొట్టమొదట సాంఖ్యపక్షమును నిరసించుచున్నారు.

నను - ఈక్షతేః న అశబ్దమ్ (1-1-5) అను సూత్రములో (ఈక్షత్యధికరణములో) సచ్ఛబ్దవాచ్యము ప్రధానము కాదు, ఈక్షాపూర్వకముగా సృష్టి చెప్పబడియుండుటచేత అని ప్రధానమునకు జగత్కారణత్వమును నిషేధించుటచే, మరల ఈ అధికరణములో ప్రధానమునకు జగత్కారణత్వమును నిషేధించినచో పునరుక్తముకాదా అను శంక ఉదయించ వచ్చును.

దీనికి పరిహారము - ఈక్షత్యధికరణమందు సచ్ఛబ్దముచే ప్రధానము చెప్పబడలేదు అనిమాత్రమే నిరాకరింప బడినది. ఈ అధికరణములో సాంఖ్యసిద్ధాంతమునే నిరసించుటచేత పునరుక్తిదోషము లేదు.

విషయము: సాంఖ్యశాస్త్రమును గురించినది.

సంశయము : బ్రహ్మమునకు జగత్కారణత్వము ఉపనిషద్వాక్యములలో చెప్పినప్రకారమే నిర్ణయించుట సాధ్యమా? కాదా? అనునది ఈ పాదములో సంశయము. ఈ అధికరణములో సాంఖ్యమతము -సిద్ధాంతము స్వీకరించతగినదా కాదా అని సంశయము.

సాంఖ్యదర్శనముయొక్క మూలాంశము ఈ క్రింది విధముగా నున్నది -

"మూలప్రకృతి అవికృతిః మహదాద్యాః ప్రకృతివికృతయః సప్త।

షోడశకశ్చ వికారః న ప్రకృతిః న వికృతిః పురుషః॥" అని వారు తత్త్వమును సంగ్రహముగా చెప్పియున్నారు.

దీని అర్థమును భాష్యములో వివరముగా సాయించియున్నారు. అయినను, శ్రీభాష్యార్థమును మనస్సులో బాగుగా హత్తుకొనునట్లు వారి సిద్ధాంతమును సంగ్రహముగా ఇచ్చట వ్రాయుచున్నాము-

సంఖ్యాం ప్రకుర్వతేచైవ ప్రకృతిఞ్చ ప్రచక్షతే।

తత్త్వాని చ చతుర్వింశత్ తేన సాంఖ్యాః ప్రకీర్తితాః॥

సమ్యగ్వివేకముచే ఆత్మజ్ఞానము, ప్రకృతి మొదలైన తత్త్వముల లెక్క - అనగా ఇరువదినాలుగు తత్త్వములు అని చెప్పుట, వీటిని వీరు చెప్పుటచే యోగరూఢిచే వీరు సాంఖ్యశబ్దవాచ్యులు. అనగా సంఖ్యా - సమ్యక్ వివేకేన

అతత్పరత్వమాత్రముక్తమ్; అత్రైవ తత్పక్షస్వరూపప్రతిక్షేపః క్రియత ఇతి న పౌనరుక్త్యాశఙ్కా।

ఏషా హి సాంఖ్యానాం దర్శనస్థితిః।

"మూలప్రకృతిరవికృతిః మహదాద్యాః ప్రకృతివికృతయః సప్త।

షోడశకశ్చ వికారః న ప్రకృతిః న వికృతిః పురుషః॥ (సాంఖ్యకారికా 3)

ఆత్మమననం ప్రకృత్యాది తత్త్వవర్గసంఖ్యానాంచ తద్వత్తా – ఇట్టి జ్ఞానముగలవారెవరో వారు సాంఖ్యులు అనబడుదురు. సాంఖ్యులలో నిరీశ్వరవాదులు – భగవానుడని ఒకడు ఉన్నాడని అంగీకరించనివారు, సేశ్వరసాంఖ్యులు – ఈశ్వరుడు ఉన్నాడని అంగీకరించినవారు అని రెండు తరగతులవారు ఉన్నారు. వాటిలో, నిరీశ్వరసాంఖ్యుని మతమును ఇచ్చట నిరసించుచున్నారు. వారి సిద్ధాంతమును "మూలప్రకృతి" అని ఆరంభమగు కారికలో సంగ్రహముగా చెప్పియున్నారు.

"భాష్యమ్ – అథ వ్యక్తావ్యక్తజ్ఞానాం కో విశేష ఇతి? ఉచ్యతే – మూలప్రకృతిః= ప్రధానం, ప్రకృతివికృతి సప్తకస్య మూలభూతత్వాత్। మూలం చ సా ప్రకృతిశ్చ మూలప్రకృతిః। అవికృతిః అన్యస్మాన్నోపపద్యతే తేన ప్రకృతిః కస్యచిద్వికారో న భవతి। మహదాద్యాః ప్రకృతివికృతయః సప్త। మహాన్ – బుద్ధిః। బుద్ధ్యాద్యాః సప్త బుద్ధిః, అహఙ్కారః। పఞ్చ తన్మాత్రాణి। ఏతాః సప్తప్రకృతివికృతయః। తద్యథా – ప్రధానాద్బుద్ధి రుత్పద్యతే। తేన వికృతిః – ప్రధానస్య వికార ఇతి। సైవ అహంకారముత్పాదయతి, అతః ప్రకృతిః। అహంకారోపి బుద్ధేరుత్పద్యత ఇతి వికృతిః। స చ పఞ్చతన్మాత్రాణ్యుత్పాదయతీతి ప్రకృతిః। తత్ర శబ్దతన్మాత్రం అహంకారాత్ ఉత్పద్యత ఇతి వికృతిః। తస్మాదాకాశముత్పద్యత ఇతి ప్రకృతిః। తథా స్పర్శతన్మాత్ర మహఙ్కారాదుత్పద్యత ఇతి వికృతిః। తదేవ వాయుముత్పాదయతీతి ప్రకృతిః। గన్ధతన్మాత్రమహఙ్కారాదుత్పద్యత ఇతి వికృతిః తదేవ పృథివీముత్పాదయతీతి ప్రకృతిః। రూపతన్మాత్రమహఙ్కారా దుత్పద్యత ఇతి వికృతిః। తదేవ తేజ ఉత్పాదయతీతి ప్రకృతిః। రసతన్మాత్రం అహఙ్కారాత్ ఉత్పద్యత ఇతి వికృతిః తదేవాప ఉత్పాదయతీతి ప్రకృతిః। ఏవం మహదాద్యాః సప్తప్రకృతయో వికృతయశ్చ। షోడశకాస్తు వికారః। పఞ్చ బుద్ధీన్ద్రియాణి, పఞ్చ కర్మేన్ద్రియాణి, ఏకాదశం మనః పఞ్చ మహాభూతాని, ఏష షోడశకో గణో వికృతిరేవ। వికారోవికృతిః। న ప్రకృతిర్న వికృతిః పురుషః॥ (3)

మూలప్రకృతిః– ప్రకరోతి వికారాన్ ఇతి ప్రకృతిః – ప్రధానమ్. సత్త్వరజస్తమసాం సామ్యావస్థా, సా, అవికృతిః – మరియొకదానినుండి సృష్టింపబడుట లేదుగనుక, అది అవికృతి, అది అన్నింటికిని మూలముగా – కారణముగా నుండుటచేత మూలప్రకృతి అనబడుచున్నది. "మూలం చాసౌ ప్రకృతిశ్చ – మూలప్రకృతిః – ప్రధీయతే – ప్రకర్షేణ సర్వకార్యవర్గాత్ పూర్వం నిధీయత ఇతి అర్థాత్ ప్రధానం" అని అనబడుతున్నది. "మూలే మూలాభావాత్ అమూలం మూలమ్" అని సాంఖ్యసూత్రము చెప్పుచున్నది. అనగా మూలే– సృష్టికి పూర్వము, మూలాభావాత్ – కారణాంతరాభావాత్– వేరొక కారణములేకపోవుటచే, మూలం – మూలప్రకృతిః, అమూలమ్– మూలాంతర(కారణాంతర)రహితమ్. అనగా, అవికృతిః అని అర్థము. మహదాద్యాః ప్రకృతి వికృతయః సప్త – మహాన్, అహంకారము, పంచతన్మాత్రలు మొత్తము ఏడు తత్త్వములు ప్రకృతి, వికృతులు అయియున్నవి. అనగా, ప్రకృతినుండి, మహత్తత్త్వము పుట్టుటచే వికృతి అనబడుచున్నది. అహంకారము మహత్తునుండి పుట్టుటచే అహంకారమునకు మహత్తత్త్వము ప్రకృతియగుచున్నది, దీనిని బుద్ధి అనికూడ చెప్పుదురు. అహంకారము మహత్తునుండి పుట్టుటచే వికృతి అనియు, పదకొండు ఇంద్రియములకును, పంచతన్మాత్రలకును కారణమగుటచే వాటికి ప్రకృతి యనబడుచున్నది.

ఇతి తత్త్వసంగ్రహః । మూలప్రకృతిర్నామ సుఖదుఃఖమోహాత్మకాని లాఘవప్రకాశ-చలన-ఉపష్టంభన-గౌరవ-ఆవరణకార్యాణి అత్యన్త అతీన్ద్రియాణి కార్యైకనిరూపణవివేకాని అన్యూనానతిరేకాణి సమతాం ఉపేతాని సత్త్వరజస్తమాంసి ద్రవ్యాణి । సా చ సత్త్వరజస్తమసాం సామ్యరూపా ప్రకృతిరేకా స్వయం అచేతనా అనేక

అయిదు తన్మాత్రలు – శబ్దతన్మాత్ర, స్పర్శతన్మాత్ర, రూపతన్మాత్ర, రసతన్మాత్ర, గంధతన్మాత్ర అని అయిదుతన్మాత్రలనుండి ఆకాశము, వాయువు, తేజస్సు, జలము, పృథివి అనబడు అయిదు భూతములు పుట్టినవి. అందుచే, మహత్తు, అహంకారము, అయిదు తన్మాత్రలుగా ఈ ఏడును ప్రకృతిగను, వికృతిగనుకూడ యున్నవి.

షోడశకశ్చ వికారః – పదకొండు ఇంద్రియములు, అయిదు భూతములు దేనికిని కారణముకానందున ఈ పదహారును వికృతులే. "న ప్రకృతిః న వికృతిః పురుషః – పురుషుడు దేనికిని కారణము కాదు. కార్యమును కాదు. అందుచే పురుషుడు ప్రకృతియును కాదు, వికృతియును కాదు అని సాంఖ్యుల పంచవింశతి తత్త్వసంగ్రహము.

ఇట్టి వ్యక్తావ్యక్తజ్ఞానవిజ్ఞానమే నిత్యనిర్లేప ఆత్మకైవల్యసాధనము అని వీరు అందురు. వ్యక్తమ్ = స్థూలరూపమ్, కంటికి తెలియబడునదియైయుండును. ప్రకృతినుండు పుట్టిన మహదాది వస్తువులు, అవ్యక్తమ్= కంటికి తెలియకనుండు సూక్ష్మరూపమైన ప్రకృతి. జ్ఞః = జీవుడు. మొదట వ్యక్తజ్ఞానపూర్వకం అవ్యక్తం అనబడు ప్రకృతిని – కారణవస్తువును అనుమాయ= అనుమానముచేత తెలుసుకొనిన పిదప వీటినుండి వివిక్తతయా= విలక్షణముగా, ఆత్మ ఉన్నట్లుగా మననము చేసినచో మోక్షము సాధింపబడుచున్నది. అనగా మోక్షమును పొందవచ్చును అందురు.

పంచవింశతి తత్త్వజ్ఞః యత్ర యత్ర ఆశ్రమే రతః ।
జటీ ముండీ, శిఖీవాపి ముచ్యతే నాత్ర సంశయః ॥

అనగా నిత్యమును, కర్మవాసనాదిరహితము(నిర్లేపము)గనున్న ఆత్మయొక్క కైవల్యము – కైవల్యానుభవమునకు సాధనము. ఇంతవరకును సాంఖ్యుల సిద్ధాంతము సంగ్రహముగా వ్రాయబడినది.

ఇక శ్రీభాష్యమందున్న సాంఖ్యమతవివరణము వ్రాయబడుచున్నది. సాంఖ్యమతమును తెలుసుకొనిననే దానిని నిరసింపవచ్చును గనుక, మొదట వారిమతప్రక్రియను ప్రసాదించుచున్నారు.

"మూలప్రకృతిరవికృతిః మహదాద్యాః ప్రకృతివికృతయః సప్త ।
షోడశకశ్చ వికారః న ప్రకృతిః న వికృతిః పురుషః ॥

ఈ కారికయందు సాంఖ్యగ్రంథమందు చెప్పబడిన తత్త్వములన్నింటిని సంగ్రహముగా చెప్పబడుచున్నది. మూలప్రకృతి యనునది సుఖదుఃఖమోహాత్మకములు. లాఘవ, ప్రకాశ, చలన, ఉపష్టంభన, గౌరవ, ఆవరణకార్యములు. లాఘవప్రకాశములు సత్త్వగుణకార్యములు. అనగా సత్త్వగుణము వృద్ధిలోనుండి ఇతరగుణములు తక్కువగానుండునపుడు సుఖము కలుగును శరీరము లాఘవముగా నుండును. ఇంద్రియములు ప్రసన్నములుగా ఉన్నవియున్నట్లుగనే (వాటి యథాస్థితిని) తెలుసుకొన సాధ్యమగును. అనగా, అన్ని విషయములును స్పష్టముగా బాగుగా తెలియును. రజోగుణము ఎక్కువగానుండినపుడు దుఃఖము అనగా కష్టము కలుగును. చలనము, ఉపష్టంభనము రెండును రజోగుణకార్యములు. రజోగుణము బాగుగా ఎక్కువగా నుండినందున, చంచలస్వభావముగలవానిగా నుండును. ఉపష్టంభనము–ఉపష్టంభనాదీతి ఉపష్టంభనమ్. ఉద్యోతకమ్ – యథా వృషో వృషదర్శనేన ఉత్కటం ఉపష్టంభనం కరోతి ఏవం రజో వృద్ధిః– అనగా ఉపష్టంభనము అనుటకు ప్రవర్తించుచున్నది అని అర్థము. ఒక వృషభము – అనగా ఎద్దు, మరియొక వృషభమును చూడగనే రంకె వేసి, కాలిమట్టలతో నేలను గీరి పోట్లాటకు సిద్ధమగును. అది రజోగుణకార్యము. ఇట్లు రజోగుణమున్న

చేతనభోగాపవర్గార్థా నిత్యా సర్వగతా సతతవిక్రియా న కస్యచిద్వికృతిః, అపి తు పరమకారణమేవ। మహదాద్యాః తద్వికృతయోऽన్యేషాం చ ప్రకృతయః సప్త – మహాన్, అహంకారః, శబ్దతన్మాత్రం, స్పర్శతన్మాత్రం, రూపతన్మాత్రం, రసతన్మాత్రం, గంధతన్మాత్రం – ఇతి। తత్ర అహంకారస్త్రిధా– వైకారికః, తైజసో, భూతాదిశ్చ, క్రమాత్ సాత్త్వికో రాజసస్తామసశ్చ। తత్ర వైకారికః సాత్త్వికః ఇన్ద్రియాదిః; భూతాదిస్తామసో మహాభూతహేతు– తన్మాత్రహేతుః; తైజసో రాజసస్తు ఉభయోరనుగ్రాహకః। ఆకాశాదీని పఞ్చమహాభూతాని, శ్రోత్రాదీని పఞ్చ జ్ఞానేన్ద్రియాణి,

వాడు, పోట్లాటకు దిగు స్వభావము గలవాడు. తమోగుణము హెచ్చుగానున్నపుడు మోహము ఉండును. శరీరము మందముగా, అనగా బద్ధకించియుండును. ఇంద్రియములు కప్పబడి, వాటిచే యథాస్థితిని గ్రహింపవీలులేక, భ్రమించుచుండును. (మతిమరుపు, బద్ధకము అధికముగానుండును), మూలప్రకృతి కంటికి కనబడదు. ఇంద్రియములచే గ్రహింపబడదు. కార్యముచేతనే నిరూపింపబడును. అనగా, కార్యముతో దీనికి కారణము ఒకటి ఉండునుగదా అని నిరూపింపబడునది.

సౌక్ష్మ్యాత్ అనుపలబ్ధిః న అభావాత్ కార్యతః తదుపలబ్ధిః। మహదాదితశ్చ కార్యమ్ (సాంఖ్యకారిక 8) ప్రకృతి అనునది అత్యంతము సూక్ష్మముగా నుండుటచే అది కంటికి తెలియదు. అది కంటికి కనబడకపోవుటచే శశశృంగమువలె – కుందేటికొమ్మువలె వస్తువే లేదని చెప్పుటకు సాధ్యము కాదు. సూక్ష్మముగానుండుటచేతనే తెలియుట లేదు. దానియొక్క మహదాది కార్యములను చూచి కారణమును ఊహించుచున్నాము. సత్త్వము, రజస్సు, తమస్సు సమానస్థితిలో ఉన్న ద్రవ్యము ప్రకృతి. సుఖదుఃఖమోహములను వేరువేరైనవిగా అనుభవించుచున్నాము. పరస్పరవిరుద్ధములైన ఈ మూడును అన్ని వస్తువులలోను ఉన్నవి. ఏతత్ ద్రవ్యాత్మకముగా అన్ని వస్తువులును ఉన్నవనునది ఏవిధముగా కుదురును? అన్నచో, ప్రదీపవచ్చ అర్థతో వృత్తిః (సా. 13) దీపమునందు పరస్పరవిరుద్ధములైన తైలము, వత్తి, అగ్ని – ఈ మూడును కలిసి ప్రకాశమును కలిగించుటలేదా? అదేవిధముగా, సత్త్వరజస్తమస్సులు పరస్పరవిరుద్ధములుగా నున్నను, అందమైన స్త్రీ తన భర్తయొక్క సుఖమునకు కారణమగుచున్నట్లు అర్థమును నిష్పాదనమును చేయుచున్నవి. అదే సమయమున ఆమె సపత్నుల దుఃఖమునకును కారణమగుచున్నదిగదా! ఆమెయే కాముకులైనవారికి మోహమును కలిగించుచున్నది. రాజు చక్కగా రాజ్యపాలనము చేసినచో దుష్టనిగ్రహముచేత శిష్టులకు సంతోషమును, దుష్టులకు దుఃఖమును మోహమును కలిగించుట తెలిసినదే గదా! అట్లే సత్త్వరజస్తమస్సులు ఒకటిగా కలసియున్నను, వాటివాటి కార్యములను అవి చేయుచుండును. "సత్త్వరజస్తమస్సామ్యరూపా" – సామ్యావస్థలోనున్న ప్రకృతి ఒక్కటియే. అచేతనా – నవిద్యతే చేతనా యస్యా సా అచేతనా – జ్ఞానము లేనిది. అనేకచేతనుల భోగమునకును మోక్షమునకును ఏర్పడియున్నది. "నిత్యా సర్వగతా సర్వవ్యాపినీ" – విభుస్వరూపిణి. "సతతవిక్రియా" –సర్వదా పరిణామశాలినీ – ఎల్లప్పుడును వేరువిధముగా మార్పును పొందుచునే యుండును. ప్రళయకాలమందు వేర్వేరువిధమైన – అనగా విషమమైన పరిణామమును పొందుచుండును. ప్రకృతి ఒకదానినుండి పుట్టినది గాదు. అదియే అన్నింటికిని కారణమగుచున్నది. మూలమందు "ప్రకృతి వికృతయస్సప్త" అనియున్నను, భాష్యమున మహదాద్యాః తద్వికృతయః, అన్యేషాం చ ప్రకృతయః అని ప్రసాదించబడియుండుట – మహదాదులు సృష్టింపబడినతరువాతనే అది ప్రకృతియగుచున్నదని భావించి చెప్పియుండు మహత్, అహంకారము, పంచతన్మాత్రలు గా ఏడు వికృతులుగను ప్రకృతులుగను అయి యున్నవి. అహంకారము వైకారికము, తైజసము, భూతాది యని మూడు విధములు. వైకారికమనగా సాత్త్వికాహంకారము.

వాగాదీని పఞ్చ కర్మేన్ద్రియాణి, మన ఇతి కేవలవికారాః షోడశ। పురుషస్తు నిష్పరిణామత్వేన న కస్యచిత్ ప్రకృతిః, న చ కస్యచిద్వికృతిః। తత ఏవ నిర్ధర్మకః చైతన్యమాత్రవపుః నిత్యో నిష్క్రియః సర్వగతః ప్రతిశరీరం భిన్నశ్చ। నిర్వికారత్వాత్ నిష్క్రియత్వాచ్చ తస్య కర్తృత్వం, భోక్తృత్వం చ న సంభవతి।

ఏవంభూతేऽపి తత్త్వే మూఢాః ప్రకృతిపురుషసన్నిధిమాత్రేణ పురుషస్య చైతన్యం ప్రకృతౌ అధ్యస్య ప్రకృతేశ్చ కర్తృత్వం, స్ఫటికమణావివ జపాకుసుమస్యారుణిమానం, పురుషే అధ్యస్య "అహం కర్తా, భోక్తా" ఇతి మన్యన్తే। ఏవమజ్ఞానాద్భోగః, తత్త్వజ్ఞానాచ్చ అపవర్గః।

తదేతత్ ప్రత్యక్షానుమానాగమైః సాధయన్తి। తత్ర ప్రత్యక్షసిద్ధేషు పదార్థేషు న అతీవ వివాదపదమస్తి।

దీనినుండి ఇంద్రియములు పుట్టుచున్నవి. భూతాదియనగా తామసాహంకారము. దీనినుండి మహాభూతములకు కారణమైన తన్మాత్రలు పుట్టుచున్నవి. తైజసమనగా రాజసాహంకారము. ఇది సాత్త్విక, తామస అహంకారములకు ఉపకరించుచున్నది. ఆకాశము, వాయువు, తేజస్సు, అప్ (జలములు), పృథివి అను అయిదును మహాభూతములు. శ్రోత్రము, నేత్రము, నాసిక, జిహ్వ, త్వక్కు అను అయిదును జ్ఞానేంద్రియములు. వాక్కు, పాణి, పాద, పాయు, ఉపస్థ అను అయిదును కర్మేంద్రియములు. మనస్సు – ఇవి యన్నియు కలసి పదకొండు ఇంద్రియములును కేవల వికారములే. ఇవి దేనికిని ప్రకృతులు కావు. పురుషుడు మరి దేనిగను పరిణమించడు. కనుక అతడు ప్రకృతిగను అగుటలేదు. వేరొకదానినుండి పుట్టుటలేదుగనుక, వికృతియును కాడు. అందుచేతనే నిర్ధర్మక రాగాది వికారరహితుడు. ఆత్మగుణములు బుద్ధియందున్నట్లు చెప్పుదురు. చైతన్యమాత్ర వపుః – జ్ఞానమాత్రస్వరూపుడు, జ్ఞాత కాడు. నిత్యుడు, నిష్క్రియుడు – క్రియారహితుడు. సర్వగతుడు. ప్రతిశరీరభిన్నుడు. నిర్వికారుడగుటచేతను, క్రియారహితుడగుటచేతను, అతడికి – అనగా పురుషునికి – జీవాత్మకు కర్తృత్వము, భోక్తృత్వము సంభవింపవు.

ఏవంభూతేపి తత్త్వే – అర్థసిద్ధి ఇట్లుండగా, మూఢులు ప్రకృతియు పురుషుడును కలసియుండుటచేతనే పురుషునికున్న చైతన్యమును ప్రకృతిలో అధ్యాసము చేసి– ప్రకృతిలో ఉన్నట్లుగను, ప్రకృతియొక్క కర్తృత్వము బుద్ధియని పేరుపొందిన మహత్తత్త్వరూపముగా పరిణతమైన ప్రకృతియొక్క అని అర్థము. అహంకర్తా, భోక్తాయని అచట అహం అని అధ్యస్తచైతన్యకాహంకారాభిన్న బుద్ధితత్త్వముయొక్క అభేదముచే ఆత్మ గ్రహింపబడుచున్నది. అచ్చట ఆత్మయందు బుద్ధిగతములైన కర్తృత్వ, భోక్తృత్వములను ఆరోపించుటచే ఉపలబ్ధి (దర్పణము) స్వచ్ఛమైన – తెల్లని స్ఫటికమణియొక్క సమీపమున ఎఱ్ఱని జపాకుసుమపుష్పమును ఉంచినచో, స్ఫటికమణి ఎఱ్ఱగా కనబడునుగదా! అట్లే ప్రకృతియొక్క కర్తృత్వము పురుషునియందు తోచుటయే నేను కర్తను, నేను భోక్తను అని పురుషుడు భావించుటకు కారణము.

ఇటువంటి అజ్ఞానముచేత భోగము అనగా సుఖదుఃఖభోగము–సంసారబంధము– కలుగుచున్నది. తత్త్వజ్ఞానముచే ప్రకృతియే కర్త, నేను కర్తను కాను – చైతన్యమాత్ర స్వరూపుడను అను తత్త్వజ్ఞానముచేత అపవర్గము అనగా మోక్షము అని చెప్పుదురు. వారు చెప్పు తత్త్వమును ప్రత్యక్షముచేతను, అనుమానముచేతను, ఆగమముచేతను సాధింతురు. వాటిలో ప్రత్యక్షసిద్ధపదార్థములలో అధికవివాదము ఏదియు లేదు. అందరును అనేకముగా అంగీకరించినదిగా నున్నది. అనగా సత్కార్యవాదమును అంగీకరించు సమవాయమును అంగీకరించని విషయమందుకూడ వివాదము లేదు. ధర్మి ధర్మములలో అభేదము. కార్యములకు అభివ్యక్తియే అవస్థాంతరాపత్తి లేదను విషయములలో వివాదమున్నచో, "నాతీవ"

ఆగామోऽపి కపిలాదిసర్వజ్ఞజ్ఞానమూల ఇతి సోऽపి ప్రథమే కాణ్డే ప్రమాణలక్షణే నిరస్తప్రాయః । యదిదం ప్రధానమేవ జగత్కారణం ఇత్యనుమానమ్, తన్నిరసనేన తన్మతం సర్వం నిరస్తం భవతీతి తదేవ నిరస్యతే ।

తే చైవం వర్ణయన్తి – కృత్స్నస్య జగతః ఏకమూలత్వం అవశ్యాభ్యుపగమనీయమ్; అనేకేభ్యః కార్యోత్పత్త్యుపగమే కారణానవస్థానాత్ । తన్తుప్రభృతయో హి అవయవాః స్వాంశభూతైః షడ్భిః పార్శ్వైః పరస్పరం సంయుజ్యమానా అవయవినం ఉత్పాదయన్తి; తే చ తథాభూతైః ఉత్పాద్యన్తే; తే చ తథాభూతైః స్వావయవైరితి పరమాణుభిరపి స్వకీయైః షడ్భిః పార్శ్వైః సంయుజ్యమానైరేవ స్వకార్యోత్పాదనం అభ్యుపేతవ్యమ్; అన్యథా ప్రతిమానుపపత్తేః । పరమాణవోऽపి అంశిత్వేన స్వాంశైః తథైవోత్పాద్యన్తే, తే చ స్వాంశైరితి న క్వచిత్ కారణవ్యవస్థితిః । అతః కారణవ్యవస్థాసిద్ధ్యర్థం ఏకంద్రవ్యం వివిధవిచిత్ర పరిణామశక్తియుక్తం స్వయం అప్రచ్యుతస్వరూపమేవ

అని ప్రసాదించిరి. ఆగమము అనునది కపిలులు చెప్పినదా? లేక వేదమా? వేదము ప్రధానమును జగత్కారణముగా చెప్పుటను వ్యావర్తించుచున్నది. కపిలుల ఆగమము పూర్వమీమాంసలో ప్రథమకాండమందు ప్రమాణలక్షణ ధర్మవిచారారంభమునందే ఖండించబడినది. "నిరస్తప్రాయః"– పూర్వమీమాంసలో చెప్పబడియున్న అర్థమునకు విరుద్ధముగా సాంఖ్యమతమున చెప్పబడినవి నిరసింపతగినవి అని నిరసింపబడినది. అదే న్యాయముచే వేదాంతవిరుద్ధతత్త్వమును సాంఖ్యులు చెప్పుటచే వారి సిద్ధాంతము అంగీకరింపదగినదికాదు అనుటచే నిరస్తప్రాయః అని ప్రసాదింపబడినది. వారు ప్రధానమేవ జగత్కారణం అని అనుమానముచే సాధింతురు. దానిని ఇచ్చట నిరసించుచున్నాము. దానిని నిరసించుటచే వారియొక్క సిద్ధాంతమంతయు నిరసింపబడినట్లే గనుక దానిని మాత్రము నిరసించుచున్నాము.

సాంఖ్యమతమును నిరసించుటకు మొదటగా వారి సిద్ధాంతమేమి అనునది వివరించుచున్నారు. అనగా "తే చ ఏవం వర్ణయన్తి" అని విషయశోధనము చేయుచున్నారు. ఈ ప్రపంచమంతయు ఒకేఒక కారణమునుండి సృష్టింపబడినది అని అవశ్యము అంగీకరించవలెను. అనేకకారణవస్తువులనుండి కార్యము పుట్టుచున్నదన్నచో, ఆ కారణములు దేనినుండి పుట్టినవి? వాటికి కారణమేది? దానికి ఏది కారణము అనురీతిలో కారణవస్తువునకు అంతమే లేకపోవును. దీనికి ఉదాహరణమును చూపుచున్నారు –

తంతువులనుండి పటము(వస్త్రము) వచ్చుచున్నది. అనేకతంతువులు కలసి పటరూపకార్యము వచ్చుచున్నది. ఇచట కారణము అనేకము, కార్యమొక్కటి. తంతువులు ఒకదానితోనొకటి జోడింపబడి అనగా ఒక దారపు మొదటిభాగము, మధ్యభాగము, చివరిభాగము అనునవి మరియొక దారపు మూడు భాగములతో చేరుటచే – అనగా వేరొక ప్రక్కనుకూడ ఇట్లే కలయుటచేత ఆరుప్రక్కలను ఒకదానితోనొకటి చేరి అవయవిగా సృష్టింపబడును. తంతువులును, ఒక అవయవియే గనుక దానిని సృష్టించుటకు దాని అవయవములకును ఇట్లే ఆరుపార్శ్వముల సంయోగము ఏర్పడి, తంతువును సృష్టించవలెను. తంతువును సృష్టించువాటికిని ఒక కారణము ఉండవలెనుగదా! ఇట్లు ఒక అంతులేనివిధముగ ఈ వాదము పోవును. అందుచే, అన్నింటికిని పరమాణువే కారణము అని చెప్పినను, దానికిని షట్పార్శ్వసంయోగమును అంగీకరించనిచో వాటినుండి "ప్రతిమా అనుపపత్తేః" – అనగా – పరమాణువులు అంశిలు గనుక అవి అంశములు గలవియగును. ఆ అంశములును సాంశములు అనుటచే కారణములకు అంతులేకుండపోవుట అను అనవస్థాదోష

మహదాద్యనన్తావస్థాశ్రయః కారణమాశ్రయణీయమ్। తచ్చైకం కారణం గుణత్రయసామ్యరూపం ప్రధానమితి తత్కల్పనే హేతూన్ ఉపన్యస్యన్తి।

"భేదానాం పరిమాణాత్ సమన్వయాచ్ఛక్తితః ప్రవృత్తేశ్చ।

కారణకార్యవిభాగాత్ అవిభాగాత్ వైశ్వరూప్యస్య ॥ కారణమస్త్యవ్యక్తమ్ " (సాం.కా.15,16) ఇతి । అయమర్థః – విశ్వరూపమేవ వైశ్వరూప్యమ్; విచిత్రసన్నివేశం తనుభువనాది కృత్స్నం జగత్ । తచ్చ జగత్ విచిత్రసన్నివేశత్వేన కార్యభూతం తత్సరూపావ్యక్తకారణకమ్ కుతః? కార్యత్వాత్। కార్యస్య హి సర్వస్య తత్సరూపాత్

మేర్పడును. కనుక కారణవ్యవస్థ సిద్ధించుటకొరకు – అనగా కారణము ఒకస్థితిలోనుండి కారణమగుటకు ఒక ద్రవ్యము వివిధమై, వేర్వేరు మార్పులు గలదై విచిత్రమైన పరిణామమును – మార్పును పొందగల శక్తితో ఆ కారణద్రవ్యము దాని యవస్థలో అప్రచ్యుతి – నాశములేని స్వరూపమైయుండి అది మహత్తు, అహంకారము మొదలగు ఆయా అవస్థలకు ఆశ్రయమైన కారణమును అంగీకరించవలెను. ఆ ఒక కారణవస్తువు సత్త్వము, రజస్సు, తమస్సు అను గుణసామ్యరూపము అగు ప్రధానము. ఇటువంటి ప్రధానమును కల్పించుటకు కారణములను చెప్పుచున్నారు.

(సాంఖ్యకారికల అర్థమును తెలుసుకొనుటకు దాని భాష్యమునుకూడ ఇచ్చట ఉట్టంకించుచున్నాము –

"భేదానాం పరిమాణాత్ సమన్వయాత్ శక్తితః ప్రవృత్తేశ్చ।

కారణకార్యవిభాగాత్ అవిభాగాత్ వైశ్వరూప్యస్య ॥

కారణమస్తి అవ్యక్తమ్" (సాంఖ్య. 15,16)

భాష్యమ్ – "త్రైగుణ్యాదవివేక్యాదిర్వ్యక్తే సిద్ధస్తద్విపర్యయాభావాత్" 'ఏవం కారణగుణాత్మకత్వాత్ కార్యస్య అవ్యక్తమపి సిద్ధమిత్యేతన్మిథ్యా, లోకే యన్నోపలభ్యతే తన్నాస్తీతి న వాచ్యం,సతోऽపి పాషాణగన్ధాదేః అనుపలభ్యాత్। ఏవం ప్రధానమప్యస్తి, కిన్తు నోపలభ్యతే, తథాహ – కారణమస్త్యవ్యక్తమితి క్రియాకారకసంబన్ధః। భేదానాం పరిమాణాత్ లోకే యత్ర కర్తాస్తి తత్ర పరిమాణం దృష్టం. యథా కులాలః పరిమితైర్మృత్పిణ్డైః పరిమితానేవ ఘటాన్ కరోతి। ఏవం మహదపి – మహదాది లిఙ్గం పరిమితం – భేదతః। ప్రధానకార్యమ్ – ఏకా బుద్ధిరేకోऽహఙ్కారః పఞ్చ తన్మాత్రాణి ఏకాదశేన్ద్రియాణి, పఞ్చమహాభూతానీతి। ఏవం భేదానాం పరిమాణాదస్తి ప్రధానం కారణం, యదుక్తం పరిమిత ముత్పాదయతి। యది ప్రధానం న స్యాత్ తదా నిష్పరిమాణమిదం వ్యక్తమపి న స్యాత్, పరిమాణాచ్చ భేదానామస్తి ప్రధానం యస్మాత్ వ్యక్తముత్పన్నమ్ తథా సమన్వయాత్ ఇహలోకే ప్రసిద్ధిర్దృష్ట్వా యథా వ్రతధారిణం వటుం దృష్ట్వా సమన్వయతి – నూనం అస్య పితరౌ బ్రాహ్మణావితి। ఏవమిదం త్రిగుణం మహదాదిలిఙ్గం దృష్ట్వా సాధయామః అస్య యత్ కారణం భవిష్యతీతి అతః సమన్వయాదస్తి ప్రధానమ్। తథా – శక్తితః ప్రవృత్తేశ్చ। ఇహ యో యస్మిన్ శక్తః స తస్మిన్నేవ ప్రవర్తతే, యథా కులాలో ఘటస్య కరణే సమర్థో ఘటమేవ కరోతి, న పటం, రథం వా। తథా అస్తి ప్రధానం కారణం, కుతః కారణకార్యవిభాగాత్। కరోతీతి కారణమ్। క్రియత ఇతి కార్యమ్। కారణస్య కార్యస్య చ విభాగః, యథా ఘటో దధిమధూదకపయసాం ధారణే సమర్థః న తథా తత్కారణం, మృత్పిణ్డో వా ఘటం నిష్పాదయతి, న చైవం ఘటో మృత్పిణ్డమ్। ఏవం మహదాదిలిఙ్గం దృష్ట్వాऽనుమీయతే, అస్తి విభక్తం తత్కారణం యస్య విభాగ ఇదం వ్యక్తమితి। ఇతశ్చ అవిభాగాత్ వైశ్వరూపస్య – విశ్వం జగత్, తస్య రూపం వ్యక్తిః। విశ్వరూపస్య భావో

కారణవిశేషాద్విభాగః తస్మిన్నేవ అవిభాగశ్చ దృశ్యతే; యథా ఘటమకుటాదేః కార్యస్య తత్సరూపాత్ మృత్సువర్ణాదేః కారణాద్విభాగః తస్మిన్నేవ చ అవిభాగః। అతో విశ్వరూపస్య జగతః త్సరూపాత్ ప్రధానాత్ ఉత్పత్తిః తస్మిన్నేవ లయశ్చేతి ప్రధానకారణకమేవ జగత్॥

గుణత్రయసామ్యరూపం ప్రధానమేవ జగత్సరూపం కారణమ్; సత్త్వరజస్తమోమయసుఖదుఃఖ-మోహాత్మకత్వాత్ జగతః, యథా మృదాత్మనో ఘటస్య మృద్ద్రవ్యమేవ కారణమ్ ॥ తదేవ హి తదుత్పత్త్యాఖ్య-

వైశ్వరూపమ్। తస్యాऽవిభాగాదస్తి ప్రధానమ్। యస్మాత్ త్రైలోక్యస్య పఞ్చానాం పృథివ్యాదీనాం మహాభూతానాం పరస్పరం విభాగో నాస్తి, మహాభూతేష్వన్తర్భూతాస్త్వయోలోకా ఇతి, పృథివ్యాపస్తేజోవాయురాకాశమిత్యేతాని పఞ్చమహాభూతాని ప్రలయకాలే సృష్టిక్రమేణైవాऽవిభాగం యాన్తి తన్మాత్రేషు, పరిణామిషు తన్మాత్రేష్వేకాదశేన్ద్రియాణి చాహఙ్కారే, అహఙ్కారో బుద్ధౌ, బుద్ధిః ప్రధానే। ఏవం త్రయో లోకాః ప్రలయకాలే ప్రకృతాదవిభాగం గచ్ఛన్తి, తస్మాదవిభాగాత్ క్షీరదధివత్ వ్యక్తాऽవ్యక్తయోస్త్వవ్యక్తం కారణమ్॥ (15)

దీని అర్థము – విశ్వరూపమేవ వైశ్వరూప్యమ్. తను (శరీరము), భువనము మొదలైన విచిత్ర సన్నివేశము గల జగత్తు సర్వము విశ్వరూపశబ్దముచే చెప్పబడుచున్నది. ఆ జగత్తు విచిత్రమైన – పలురకములైన సన్నివేశములతో అనగా ఆకారములను గలదిగానుండుటచేత కార్యముగా నున్నది. అది దానికి సరూపముగానున్న అవ్యక్తము అని చెప్పబడు ప్రధానకారణకము – ప్రధానమును కారణముగా గలది. ఎందుకనగా – కార్యత్వాత్ – కార్యముగా నుండుటచేత. కార్యములన్నియు దానికి సరూపమైన కారణవిశేషమునుండి విభాగమును పొందుటయును కారణావస్థలో అవిభాగవత్తుగానుండుటయు చూచుచున్నాము. దీనికి ఉదాహరణమును చూపుచున్నారు – ఘట, మకుటాదికార్యములకు వాటికి సరూపములైన మృత్తిక, సువర్ణాదులకు కారణమునుండి విభాగమును, వాటినుండియే అవిభాగమును చూచుచున్నాము. అనగా – అవి మృత్తికగను, సువర్ణము మొదలైనవిగను ఉండుట అవిభాగము. కనుక, విశ్వరూపమైన ప్రపంచము (జగత్తు) దానికి సరూపమైన ప్రధానమునుండి సృష్టింపబడి, అందే లయమును పొందుచున్నది అనుటచే ప్రధానమును కారణముగా గలది ఈ జగత్తు.

సమన్వయాత్ – సత్త్వము, రజస్సు, తమస్సు అను మూడు గుణములచే క్రమముగా, సుఖము, దుఃఖము, మోహములతో నిండియున్న జగత్తునకు గుణసామ్యరూపము ప్రధానమే కారణము. అనగా, మృణ్మయమైన ఘటమునకు మృద్ద్రవ్యమే కారణముగా ఎందువలన చెప్పుచున్నామో,అదేవిధముగా నని తాత్పర్యము.

శక్తితః ప్రవృత్తేశ్చ – అదియే – ప్రధానమేగదా జగత్తును సృష్టించగల శక్తిగలది. అట్లే చూచుచున్నాము – తథా దర్శనాత్.

కారణమైన మహదాదులలోకూడ సరూపత్వముండుటచే అవియును కారణము కావచ్చునుగదా! అన్నచో, భేదానాం పరిమాణాత్ – దేశకాలాపరిచ్ఛిన్న గుణసామ్యరూపావ్యక్తమే కారణమగుచున్నది. భేదానాం – మహదహంకార తన్మాత్రలు పరిమితములు గనుక, అవి కారణము కానేరవు. మహదాదులు ఘటాదులవలె పరిమితములగుటచే జగత్తునంతటిని సృష్టించుటకు సమర్థములు కావు. కనుక, మూడుగుణములతోనున్న జగత్తు – గుణత్రయ సామ్యరూప ప్రధానమొక్కటే కారణము కాగలదు అని నిశ్చయింపబడుచున్నది.

ప్రవృత్తిశక్తిమత్; తథా దర్శనాత్ ॥ అవ్యక్తస్య గుణసామ్యరూపస్య దేశతః కాలతశ్చ అపరిమితస్యైవ కారణత్వం భేదానాం మహదహఙ్కారతన్మాత్రాదీనాం పరిమితత్వాత్ అవగమ్యతే। మహదాదీని చ ఘటాదివత్ పరిమితాని కృత్స్నజగదుత్పత్తౌ న ప్రభవన్తి, అతః త్రిగుణం జగద్గుణత్రయసామ్యరూప– ప్రధానైకకారణమితి నిశ్చీయతే –

అత్రోచ్యతే – రచనానుపపత్తేశ్చ నానుమానం ప్రవృత్తేశ్చ। అనుమీయత ఇత్యనుమానమ్ – న భవదుక్తం ప్రధానం విచిత్రజగద్రచనాసమర్థమ్, అచేతనత్వే సతి తత్స్వభావాభిజ్ఞానధిష్ఠితత్వాత్; యదేవమ్, తత్ తథా; యథా రథప్రాసాదాదినిర్మాణే కేవలదార్వాదికమ్। దార్వాదేః అచేతనస్య తత్ జ్ఞానధిష్ఠితస్య కార్యారంభానుపపత్తేః దర్శనాత్, తత్ జ్ఞాధిష్ఠితస్య కార్యారంభప్రవృత్తేర్దర్శనాచ్చ న ప్రాజ్ఞానధిష్ఠితం ప్రధానం కారణమిత్యుక్తం భవతి। చకారాత్ అన్వయస్య అనైకాన్త్యం సముచ్చినోతి। న హి అన్వితం శౌక్ల్యగోత్వాదికారణత్వవ్యాప్తమ్। న చ వాచ్యం మా భూత్ అన్వితానామపి శౌక్ల్యాదిధర్మాణాం కారణత్వమ్; ద్రవ్యస్య తు హేమాదేః కార్యేऽన్వితస్య కారణత్వవ్యాప్తి

అయంభావః – తనుభువనాదికం స్వరూపకారణజన్యం – కార్యత్వాత్ – ఘటవత్ – మృణ్మయం ఘటాదిర్హి తత్స్వరూప మృదాదిరూప కారణజన్యం దృష్టమ్. ప్రకృతవిషయమున తనుభువనాదేః పక్షస్య సుఖదుఃఖమోహాత్మకత్వ దర్శనాత్. వెనుక చెప్పిన అనుమానము ప్రకారము సుఖదుఃఖమోహాత్మకత్వేన తత్ సరూపకారణజన్యత్వం సిద్ధము. తాని చ సుఖదుఃఖమోహాత్మకాది కారణాది సత్త్వరజస్తమాంసి ద్రవ్యాణి. తతశ్చ అన్యూనానతిరిక్తత్వరూప సామ్యావస్థాపన్న సత్త్వరజస్తమస్సంఘాత ఏవ జగత్కారణమ్. స ఏవ ప్రధానమ్ – మూలప్రకృతిః ఇతి చ ఉచ్యతే।

దీని సంగ్రహమైన అర్థము – తనుభువనములు మొదలైన కార్యములు, వాటి సరూపమైన – దానికి తగినట్లున్న కారణమునుండి సృష్టింపబడినవి – కార్యములుగానున్నచో ఘటమువలె మృణ్మయమైన ఘటాదులు మృత్తికనుండి తయారగుటను చూచుచున్నాము. అదేవిధముగా, శరీరము, భువనములు సుఖదుఃఖమోహాత్మకములుగా నుండుటను చూచుటచేత వెనుక చెప్పిన అనుమానముచేత అదేవిధముగా సుఖదుఃఖమోహాత్మకములైన కారణద్రవ్యజన్యత్వము సిద్ధించుచున్నది. ఇట్లు అన్యూనాతిరిక్త – హెచ్చుతగ్గులులేని సామ్యావస్థాపన్నమైన సత్త్వరజస్తమస్సుల సంఘాతమే జగత్కారణము. అది ఏదనగా, ప్రధానము. దానిని మూలప్రకృతి అనియు చెప్పుదురు.

సిద్ధాంతము – "రచనానుపపత్తేః చ న అనుమానం ప్రవృత్తేశ్చ – అనుమీయత ఇతి అనుమానమ్ – ప్రధానమ్"–"చేతనానధిష్ఠితం జగత్కారణమ్" అని రెండు పదములను అధ్యాహారము చేసికొనవలెను. ఇట్లు చేతనానధిష్ఠితం సత్ ప్రధానం న జగత్కారణమ్ – చేతనునిచే అధిష్ఠించబడని ప్రధానము జగత్కారణము కానేరదు అని అర్థము. దీనికి హేతువు రచనానుపపత్తేశ్చ ప్రవృత్తేశ్చ – చేతనునిచే అధిష్ఠింపబడని అచేతనము కార్యారంభమును చేయుటకు సమర్థము కానేరదు. "చేతన అధిష్ఠితస్య ఏవ కార్యారంభప్రవృత్తేః దర్శనాచ్చ" – చేతనముచే అధిష్ఠితమైన అచేతనమే కార్యమును చేయుటలో ప్రవర్తించుటను మనము చూచుచున్నాముగదా! అని సూత్రార్థము.

రచనానుపపత్తేః చ న అనుమానమ్ ప్రవృత్తేశ్చ – అనుమీయతే ఇత్యనుమానం – మీరు చెప్పు ప్రధానము అచేతనముగానుండుటచేతను, దాని స్వభావమును తెలిసిన చేతనునిచే అధిష్ఠింపబడలేదుగనుకను, విచిత్రమైన జగత్తును సృష్టించుటకు సమర్థము కానేరదు. రథమును నిర్మించుటకు కావలసిన వృక్షముమాత్రము లభించినచో, అది రథముగా మారలేదుగదా! ఎందువలన అనగా, రథనిర్మాణమునకు కావలసిన దారువు ఉన్నను, అది అచేతనమగుటచే రథనిర్మాణము

రస్యేవ; సత్త్వాదీన్యపి ద్రవ్యాణి కార్యేऽన్వితాని కారణత్వవ్యాప్తాని –ఇతి; యతః సత్త్వాదయో ద్రవ్యధర్మాః, న తు ద్రవ్యస్వరూపమ్ । సత్త్వాదయో హి పృథివ్యాదిద్రవ్యగతలఘుత్వప్రకాశాదిహేతుభూతాః తత్స్వభావవిశేషా ఏవ; నతు మృత్, హిరణ్యాదివత్ ద్రవ్యతయా కార్యాన్వితా ఉపలభ్యన్తే। గుణా ఇత్యేవ చ సత్త్వాదీనాం ప్రసిద్ధిః॥

యచ్చ కారణవ్యవస్థాసిద్ధయే జగతః ఏకమూలత్వముక్తమ్, తదపి సత్త్వాదీనాం అనేకత్వాత్ నోపపద్యతే । అత ఏవ కారణవ్యవస్థా చ న సిద్ధ్యతి । సామ్యావస్థాః సత్త్వాదయ ఏవ హి ప్రధానమితి త్వన్మతమ్ । అతః కారణబహుత్వాత్ అనవస్థా తదవస్థైవ। న చ తేషాం అపరిమితత్వేన వ్యవస్థాసిద్ధిః అపరిమితత్వే హి త్రయాణామపి సర్వగతత్వేన న్యూనాధికభావాభావాత్ వైషమ్యాసిద్ధేః కార్యారంభ అసంభవాత్। కార్యారంభాయైవ పరిమితత్వం

చేయుటను తెలసినవాడొకడు ఆ కార్యమును చేయనారంభించి రథమును నిర్మించుట చూచుచున్నాము. అందుచే ప్రాజ్ఞునిచే అధిష్ఠింపబడని ప్రధానము కార్యము కానేరదు. అంతేకాక, కార్యమందు సంబంధమున్న మృదాదులకు కారణత్వము కనబడుచున్నది. అనగా, కార్యమందు మృత్తికయొక్క సంబంధముండుటచేత కారణము మృత్తిక యని చెప్పుటవలె, సత్త్వాదిమయ సుఖదుఃఖాదులు కార్యమందుండుటచే సత్త్వాదులు కార్యమగుచున్నవి అని సాంఖ్యులు చెప్పుట కుదరనిది. కార్యమందు అన్వయించియున్న – అనగా సంబంధముగల శౌక్ల్య గోత్వాదులు – తెల్లదనము, గోత్వజాతియును కారణమందు వ్యాప్తము కాలేదు. కనుక మీరు చెప్పిన వ్యాప్తి వ్యభిచారదోషముగలది యను వేరొక దోషమును సూత్రమందున్న 'చ'కారము తెలుపుచున్నది. కార్యాన్వితములైన శౌక్ల్యాది ధర్మములకు కారణత్వము ఉండ నక్కరలేదు. ఘటమందును, కుండలమందును (కార్యాన్వితమైన) మృత్సువర్ణాది ద్రవ్యములకు కారణత్వవ్యాప్తి ఉన్నది గదా! అని ఒకవిధముగా సమాధానము చెప్పవచ్చు అని చెప్పుటకు వీలులేదు. ఎందుకనగా, సత్త్వాదులు ద్రవ్యధర్మములే గాని ద్రవ్యములు కావు. సత్త్వాదులు పృథివ్యాది ద్రవ్యములలోనున్న లఘుత్వ, ప్రకాశత్వాదులకు కారణములుగనుక, పృథివ్యాది ద్రవ్యముల స్వభావమే యగును మృత్ హిరణ్యాదులవలె ద్రవ్యములై కార్యములో అన్వయించినట్లు తెలియుట లేదు. సత్త్వము, రజస్సు, తమస్సు అను మూడును గుణములనియే సత్త్వాదులకు ప్రసిద్ధిని గమనించుచున్నాము. అనగా, సత్త్వాదులు ద్రవ్యమనుటలో ప్రమాణమేదియును లేదుగనుక, గుణశబ్దముయొక్క అస్వారస్యమును చెప్పుట యుక్తముకాదని తాత్పర్యము.

"జగత్ ప్రాజ్ఞ అనధిష్ఠిత అచేతన కారణకం న భవతి – కార్యత్వాత్। యత్ కార్యం తత్ స్వ అభిజ్ఞానాధిష్ఠిత అచేతన ఉపాదానకం న భవతి; యథా ఘటాదికం చేతనాధిష్ఠిత కారణకం దృష్టమ్ । యత్ ప్రాజ్ఞాధిష్ఠితాచేతన ఉపాదానకం న భవతి, తత్ కార్యమపి న భవతి; యథా నిత్యం తుచ్ఛం వా ఇతి ప్రత్యనుమాన శరీరమ్" (శ్రుత)

సిద్ధాంతి పూర్వపక్షి చెప్పిన అనుమానమునకు ప్రత్యనుమానము చెప్పుచున్నారు. దీని అర్థము – జగత్తు ప్రాజ్ఞునిచేత అనధిష్ఠితమై (ఒక కార్యము సృష్టింపబడునపుడు ఆ కార్యమును చేయగల ఒక చేతనుని సంబంధము లేని) కేవలమైన అచేతనమును కారణముగా గలది కానేరదు. ఎందువల్లననగా, కార్యత్వాత్– అది కార్యముగా నున్నందున – అను హేతువుతో సాధించుచున్నారు. ఏది కార్యమో, అది ఆ కార్యమును చేయగలవాని సంబంధము లేని అచేతనము ఉపాదానముగా నుండలేదు. దీనికి ఉదాహరణమును చూపుదుము – ఘటాదులను తయారుచేయుటకు సామర్థ్యముగల కులాలుడు మొదలైన చేతనసంబంధము లేకనే సృష్టింపబడుటను ఎచ్చటను చూడలేము.

అవశ్యాశ్రయణీయమ్ ॥ 1 ॥

యత్ర రథాదిషు స్పష్టం చేతనాధిష్ఠితత్వం దృష్టం, తద్వ్యతిరిక్తం సర్వం పక్షీకృతమిత్యాహ –

॥ సి. సూ. ॥ పయోఽమ్బువచ్చేత్ తత్రాపి ॥ 2-2-2 ॥

యదుక్తం ప్రధానస్య ప్రాజ్ఞానధిష్ఠితస్య విచిత్రజగద్రచనానుపపత్తిరితి – తన్న; యతః పయోఽమ్బువత్ ప్రవృత్తిరుపపద్యతే । పయస్తావత్ దధిభావేన పరిణమమానస్య అనన్యాపేక్షస్య ఆద్యపరిస్పన్దప్రభృతిపరిణామ పరమ్పరా స్వత ఏవోపపద్యతే। యథా చ వారిదవిముక్తస్యామ్బున ఏకరసస్య నారికేల–తాల–చూత–కపిత్థ–నిమ్బ–

ఏది ప్రాజ్ఞాధిష్ఠితాచేతన ఉపాదానము కాదో, అది కార్యముగానేరదు. నిత్యమైన వస్తువులును, తుచ్ఛమైన – అనగా శూన్యమైన వస్తువులును కార్యములు కానేరవు. వీటిని సృష్టింపబడినవాటినిగా చెప్పుటయు లేదు. ఈవిధమైన ప్రత్యనుమానముచే ప్రాజ్ఞానధిష్ఠితమైన (కార్యమునుచేయు సామర్థ్యమున్నవాని సంబంధములేని) కేవలాచేతనమే జగత్తును సృష్టించుచున్నది అని చెప్పుటకు లేదనిచెప్పుటచే ప్రధానము జగత్కారణము కానేరదు అని సాంఖ్యమతమును నిరసించిరి.

కారణవ్యవస్థ సిద్ధించుటకు జగత్తునకు ఏకమూలత్వము – ప్రధానమొక్కటియే కారణముగా మీరు చెప్పుచున్నారు. అదికూడ మీచేత ఉపపాదింప సాధ్యము కాదు. ఎందుకనగా – సత్త్వము, రజస్సు, తమస్సు అనునవి అనేకములుగానున్నచో కారణవ్యవస్థయు సిద్ధించదు. మీమతముప్రకారము, సత్త్వాదిగుణముల సామ్యావస్థయే ప్రధానము గనుక, మీరును అనేకకారణములను చెప్పుటచే నైయాయికుల పక్షమున మీరు చెప్పు అనవస్థాదోషము మీమతమునందును చెప్పవలసివచ్చుచున్నది. వారి పక్షమున పరమాణువులు అపరిమితముగానున్నందుననే సత్త్వరజస్తమోగుణములును సర్వగతత్వేన – అంతటను (అన్నింటియందును) ఉండుటచేత న్యూనాధికభావములేకపోవుటచే వైషమ్యము సిద్ధించదుగనుక కార్యారంభము సంభవించదు గనుక, కార్యారంభముకొరకును వైషమ్యసిద్ధికొరకును పరిమితత్వము అవశ్యము అంగీకరింప బడవలెను. ఇట్లొప్పుకొనిననే అవియును సకారణములు అనియును ముందుముందు చెప్పుచునే పోవుటచే అనవస్థ. (1)

రథాదులయందును చేతనాధిష్ఠితత్వమును బాగుగా ప్రత్యక్షముగా చూచుచున్నాము. అట్లుండుటతప్ప, ఇతరములన్నింటిని పక్షముగా చెప్పుచున్నాము.

॥ సి.సూ. ॥ పయః అమ్బువచ్చేత్ తత్రాపి ॥ 2-2-2 ॥

సూత్రార్థము : పయోమ్బువత్ చేత్ = పాలు, నీరు (చేతనునిచేత అధిష్ఠింపబడకనే పరిణమించుట)వలె (ప్రధానముకూడ తనంతటతానే పరిణమించవచ్చు) అనినచో, ***తత్ర అపి***= అపుడు కూడ (చేతనునివలన అధిష్ఠింపబడియే పరిణామము జరుగును)

సిద్ధాంతియైన మీరు ప్రాజ్ఞానధిష్ఠితమైన ప్రధానమునుండి విచిత్రమైన జగత్తును సృష్టించుట సాధ్యముకాదని చెప్పుట సరికాదు. పయోమ్బువత్ – పాలవలెను, జలమువలెను ప్రవృత్తి ఉపపన్నమగును. అనగా పాలు పెరుగుగా మారునపుడు వేరెవరిని అపేక్షింపకనే (మొదటి పరిస్పందము మొదటి శబ్దమునకు వేరువిధముగా మార్పును పొందుట ప్రారంభమైననుండి అని అర్థము. పరిస్పన్దశబ్దమునకు చలనము – కదలుట అని అర్థముకాదు) పరిణామపరంపర తనంతట తానుగనే కలుగుచున్నది. మేఘమునుండి పడు వర్షపు నీరు ఒకేవిధమైన రుచిగలదైయున్నను, కొబ్బరిచెట్టుయందు పడినచో కొబ్బరినీరుగ మారుచున్నది. తాటిచెట్టుపై పడినచో తాటి గుజ్జుగా మారుచున్నది. మామిడిచెట్టుపై పడిన

తిన్త్రిణ్యాదివిచిత్రరసరూపేణ పరిణామప్రవృత్తిః స్వత ఏవ దృశ్యతే – తథా ప్రధానస్యాపి పరిణామస్వభావస్య అన్యానధిష్ఠితస్యైవ ప్రతిసర్గావస్థాయాం సదృశ పరిణామేన అవస్థితస్య సర్గావస్థాయాం గుణవైషమ్యనిమిత్త విచిత్రపరిణామ ఉపపద్యతే। యథోక్తమ్, "పరిణామతః సలిలవత్ ప్రతిప్రతిగుణాశ్రయవిశేషాత్" (సాంఖ్య–16)ఇతి। తదేవమవ్యక్తం అనన్యాపేక్షం ప్రవర్తత ఇతి చేత్ అత ఉత్తరం, తత్రాపి – ఇతి; యత్ క్షీరజలాది దృష్టాన్తతయా నిదర్శితం, తత్రాపి ప్రాజ్ఞానధిష్ఠానే ప్రవృత్తిః నోపపద్యతే। తదపి పూర్వత్ర పక్షీకృత మిత్యభిప్రాయః। "ఉప సంహారదర్శనాన్నేతి చేన్న క్షీరవద్ధి"(శారీ.2–1–24) ఇత్యత్ర దృష్టపరికరాన్తరరహితస్యాపి స్వాసాధారణ పరిణామ ఉపపద్యత

వర్షపునీరు మామిడి రసముగా మారుచున్నది. చింతచెట్టుపై పడినచో పుల్లగా మారుచున్నది. అనగా ఆయావృక్షములలో నున్న ఫలముల రసవిశేషముగా మార్పును పొందుట చెప్పుచున్నది. ఇట్లు జలము ఆయా ఫలములలో విచిత్రరసవిశేషముగా మార్పుచెందుట తనంతటతానే జరుగుట చూచుచున్నాము. అనగా జలముతప్ప వేరు పురుషప్రవృత్తి యున్నట్లుగా తెలియుట లేదని తాత్పర్యము. పరిణామస్వభావమైన ప్రధానము ప్రతిసర్గావస్థలో – ప్రళయావస్థలో అన్యాధిష్ఠితముకాకనే సదృశమైన పరిణామమును గలదిగా యున్నట్లు సృష్టికాలమందు సత్త్వాది గుణవైషమ్యకారణముగా విచిత్రముగా పరిణమించవచ్చును. అట్లు అది ఉపపన్నమగును. "పరిణామతః సలిలవత్ ప్రతిప్రతిగుణాశ్రయ విశేషాత్"–

కా. ప్రవర్తతే త్రిగుణతః సముదయాచ్చ।
పరిణామతః సలిలవత్ ప్రతి ప్రతి గుణాశ్రయ విశేషాత్। (16)

భాష్యమ్ – అతశ్చ – అవ్యక్తం ప్రఖ్యాతం కారణమస్తి, యస్మాన్మహదాది లిఙ్గం ప్రవర్తతే। త్రిగుణతః – త్రిగుణాత్ సత్త్వరజస్తమసాం సామ్యావస్థా ప్రధానమ్। తథా సముదయాత్। యథా గఙ్గాస్రోతాంసి త్రీణి రుద్రమూర్ధని పతితాని ఏకం స్రోతో జనయన్తి, ఏవం త్రిగుణమవ్యక్తమేకం వ్యక్తం జనయతి, యథా వా తన్తవః సముదితాః పటం జనయన్తి ఏవం అవ్యక్తం గుణసముదయాన్మహదాది జనయతీతి – "త్రిగుణతః సముదయాచ్చ" వ్యక్తం జగత్ ప్రవర్తతే। యస్మాదేకస్మాత్ ప్రధానాత్ వ్యక్తం తస్మాదేకరూపేణ భవితవ్యమ్। నైష దోషః। "పరిణామతః సలిలవత్ ప్రతిప్రతిగుణాశ్రయ విశేషాత్।" ఏకస్మాత్ ప్రధానాత్ త్రయో లోకాః సముత్పన్నాస్తుల్యభావా న భవన్తి, దేవాః సుఖేన యుక్తాః, మనుష్యా దుఃఖేన, తిర్యఞ్చో మోహేన। ఏకస్మాత్ ప్రధానాత్ ప్రవృత్తం వ్యక్తం ప్రతిప్రతిగుణాశ్రయవిశేషాత్ పరిణామతః సలిలవద్భవతి। ప్రతిప్రతీతి వీప్సా। గుణానామాశ్రయో గుణాశ్రయః తద్విశేషః, తం గుణాశ్రయవిశేషం ప్రతినిధాయ– ప్రతిప్రతి– గుణాశ్రయవిశేషపరిణామాత్ ప్రవర్తతే వ్యక్తమ్। యథా – ఆకాశాదేకరసం సలిలం పతితం నానారూపాత్ సంశ్లేషాత్ భిద్యతే తత్తద్రసాన్తరైః, ఏవమేకస్మాత్ ప్రధానాత్ ప్రవృత్తాస్త్రయో లోకాః నైకస్వభావా భవన్తి, దేవేషు సత్త్వముత్కటం, రజస్తమసో ఉదాసీనే, తేన తేऽత్యన్త సుఖినః। మనుష్యేషు రజః ఉత్కటం భవతి, సత్త్వతమసీ ఉదాసీనే తేన తేऽత్యన్తదుఃఖినః। తిర్యక్షు తమ ఉత్కటం భవతి, సత్త్వరజసీ ఉదాసీనే తేన తేऽత్యన్తమూఢాః ॥16॥

వస్తువులలో గుణములకు అంగాంగిభావముచేత అవస్థానురూపవైషమ్యముండుటచే సలిలవత్, – జలమువలె తనంతట తానే పరిణమించుటచే, జగత్ప్రవృత్తి చేతననిరపేక్షముగనే ఉపపన్నమగుచున్నది అని అర్థము. ఇట్లు అవ్యక్తము – ప్రధానం అనన్యాపేక్షం ప్రవర్తతే (ఇతరమును అపేక్షింపకనే ప్రవర్తించుచున్నది) అని పూర్వపక్షి చెప్పగా, దానికి సిద్ధాంతి "తత్రాపి" అని ఆరంభించి క్షీరజలాదులను ఉదాహరణముగా చూపి ప్రాజ్ఞానధిష్ఠితత్వమును మీరు స్థాపించిరి

ఇత్యేతావదుక్తమ్; న ప్రాజ్ఞాధిష్ఠితత్వం పరాకృతమ్; "యోఽప్సు తిష్ఠన్" (బృ1-7-4) ఇత్యాదిశ్రుతేః ॥ 2 ॥

ఇతశ్చ -

॥ సి.సూ ॥ వ్యతిరేకానవస్థితేశ్చ అనపేక్షత్వాత్ ॥ 2-2-3 ॥

సత్యసఙ్కల్ప ఈశ్వరాధిష్ఠాన అనపేక్షపరిణామిత్వే సర్గవ్యతిరేకేణ ప్రతిసర్గావస్థయా అనవస్థితిప్రసఙ్గాచ్చ న ప్రాజ్ఞానధిష్ఠితం ప్రధానం కారణమ్। ప్రాజ్ఞాధిష్ఠితత్వే తస్య సత్యసఙ్కల్పత్వేన సర్గప్రతిసర్గవిచిత్రసృష్టివ్యవస్థాసిద్ధిః। న చ వాచ్యమ్- ప్రాజ్ఞాధిష్ఠితత్వేఽపి తస్య అవాప్తసమస్తకామస్య పరిపూర్ణస్య అనవధికాతిశయానన్దస్య నిరవద్యస్య నిరఞ్జనస్య సర్గప్రతిసర్గవ్యవస్థాహేత్వభావాత్, విషమసృష్టౌ నిర్దయత్వప్రసఙ్గాచ్చ సమానోఽయం దోష ఇతి ।

అనుచు బదులు చెప్పుచున్నారు. "తత్రాపి" = అచ్చట కూడ, - అనగా క్షీరజలాదులలోకూడ ప్రాజ్ఞాధిష్ఠానము లేకనే దధి(పెరుగు) ఇత్యాదిగా మారగల ప్రవృత్తి ఉపపన్నము కానేరదు. "రచనానుపపత్తేః" అను వెనుకటి సూత్రమునందు చెప్పినవిధముగా ఇచ్చట కూడ "అనుపపత్తేః" అని అధ్యాహారము చేసికొని, ఉపపన్నమగుచున్నదను అభిప్రాయముచే నోపపద్యతే అని ప్రసాదించిరి. వెనుకనే వీటినికూడ పక్షముచేసి, వీటిలో ప్రాజ్ఞాధిష్ఠితత్వమును సాధించవలెననునదియే మా అభిప్రాయము. "ఉపసంహారదర్శనాత్ న ఇతిచేత్ న క్షీరవత్ హి" (2-1-24) అను సూత్రములో దృష్టపరిగ్రహాన్తరము లేనప్పటికిని దాని అసాధారణపరిణామము "ఉపపద్యతే" అనిమాత్రము చెప్పితిమి. దానిచే ప్రాజ్ఞాధిష్ఠితత్వమును నిరాకరించలేదు. "యః అప్సు తిష్ఠన్" అని జలములోకూడ భగవానుడు ఉన్నట్లుగా చెప్పుట గమనీయము. ॥ 2 ॥

॥సి.సూ॥ వ్యతిరేకానవస్థితేశ్చ అనపేక్షత్వాత్ ॥ 2-2-3 ॥

సూత్రార్థము: అనపేక్షత్వాత్ = (చేతనునిచే అధిష్ఠింపబడుటను) ఎదురు చూడనందున, ***వ్యతిరేకానవస్థితేః చ***= సృష్టికంటెను, వేరు స్థితియైన లయమునందును ఆగకనే (ప్రకృతికి ఎల్లప్పుడును సృష్టియే జరుగుచుండవలెనని) కోరినందున (స్వతంత్రప్రకృతి జగత్కారణమనుటకు సాధ్యము కాదు.)

వెనుక చెప్పినదే కాదు, ఇంకను చెప్పుచున్నాను వినుము. సృష్టింపబడు ప్రాణుల కర్మపరిపాకాద్యభిజ్ఞుడును, సత్యసంకల్పుడునైన ఈశ్వరునిచే అధిష్ఠింపబడకనే ప్రధానమే పరిణమించుచున్నది - జగత్తును సృష్టించుచున్నది అన్నచో, సర్గవ్యతిరేకేణ - సృష్టితప్ప ప్రళయము ఉండనే ఉండదు. ఎల్లప్పుడును సృష్టియే యుండును. అనగా సృష్టివ్యతిరిక్తమైన ప్రతిసర్గావస్థితి - అనగా ప్రళయము ఎప్పుడును ఉండదు అని అర్థము. కనుక ప్రాజ్ఞానధిష్ఠితప్రధానము కారణము కానేరదు. ప్రాజ్ఞాధిష్ఠితముగానున్నచో అతడు సత్యసంకల్పుడుగా నుండుటచే సర్గ-సృష్టి, ప్రతిసర్గ-ప్రళయము చేతనుల కర్మానుగుణముగా విచిత్రసృష్టివ్యవస్థయు సిద్ధించును.

ఇచ్చట "న చ" అని ఒక ఆక్షేపము చేయబడుచున్నది. ప్రాజ్ఞాధిష్ఠితముగానున్నను, సర్గప్రతిసర్గవ్యవస్థ సిద్ధించదు. ప్రాజ్ఞుడైన భగవానుడు అవాప్తసమస్తకాముడు. అతడికి కావలసినవన్నియు ఇదివరకే పూర్తియైయున్నవి. "అవాప్తా ఏవ సమస్తాః కామాః యేన సః అవాప్తసమస్తకామః। అవాప్తవ్యం నాస్తీత్యర్థః" ఇక పొందవలసిన ప్రయోజనము ఏదియును లేదు. అందుచే "ప్రయోజనమనుద్దిశ్య న మన్దోపి ప్రవర్తతే" అను న్యాయము ప్రకారము, ప్రయోజనములేని కార్యమును చేయుటకు ఎవడును ముందుకు రానే రాడు. కనుక, భగవానుడు సృష్ట్యాదికార్యములను చేయుటకు

పరిపూర్ణస్యాపి లీలార్థప్రవృత్తిసంభవాత్, సర్వజ్ఞస్య తస్య పరిణామవిశేషాపన్నప్రకృతిదర్శనరూప సర్గప్రతిసర్గ-విశేషహేతోః సంభవాత్, క్షేత్రజ్ఞకర్మణామేవ విషమసృష్టివ్యవస్థాపకత్వాచ్చ॥

నన్వేవం క్షేత్రజ్ఞపుణ్యాపుణ్యరూపకర్మభిరేవ సర్వాః వ్యవస్థాః సిద్ధ్యన్తీతి కృతమీశ్వరేణాధిష్ఠాత్రా । పుణ్యాపుణ్యరూప అనుష్ఠితకర్మసంస్కృతా ప్రకృతిరేవ పురుషార్థానురూపం తథాతథా వ్యవస్థయా పరిణంస్యతే। యథా విషాదిదూషితానాం అన్నపానాదీనాం ఔషధవిశేషాప్యాయితానాం చ సుఖదుఃఖహేతుభూతః పరిణామవిశేషో దేశకాలవ్యవస్థయా దృశ్యతే। అతః సర్గప్రతిసర్గవ్యవస్థా దేవాదివిషమసృష్టిః కైవల్యవ్యవస్థా చ సర్వప్రకారపరిణామశక్తియుక్తస్య ప్రధానస్యైవ ఉపపద్యత ఇతి।

కారణము ఏదియును లేదు. అంతేకాక, పరిపూర్ణుడు – అన్నిటిని పొందియున్నవాడు. అనగా, గుణములచేతను, విభూతులచేతను పరిపూర్ణుడుగా నుండుటచే భగవానుడు ఇంకను పొందవలసినది ఏదియును లేదు. పైగా, తాను అనవధికాతిశయమైన ఆనందస్వరూపుడుగానున్నాడు. నిరవద్యుడు– పుణ్యపాపపరవశుడు కాడు. సత్త్వాది గుణములున్నచో గదా దాని కార్యమైన సర్గప్రతిసర్గములు వచ్చును. అనగా పుణ్యపాపరూపకర్మవశ్యునికే గుణవశ్యత్వము సంభవించును! అకర్మవశ్యుడైన ఈశ్వరునికి గుణవశ్యత్వము లేదుగనుక, – సత్త్వాదిగుణానుగుణమైన ఇచ్ఛచేత వచ్చు సర్గాదివ్యాపారములు సంభవించవు అని తాత్పర్యము. అందుచేత కారణము లేదుగనుక విషమసృష్టిలో –ఒకరిని దేవతగను మరియొకనిని మనుష్యునిగను, తిర్యక్కుగను, స్థావరముగను సృష్టించుట, చేతనులకు శరీరసంబంధమును కల్పించి, వారు ఆకలి, వ్యాధి, మరణము మొదలైన వాటిచే దుఃఖించునట్లు చేయుటచే అతడు దయావిహీనుడనియే చెప్పవలసి వచ్చును. ఇట్లు ప్రాజ్ఞాధిష్ఠితపక్షమందును దోషములు సంభవించుచున్నది అని చెప్పుటకుదరదు – ఇతి న వాచ్యమ్। ఎందులకనగా, పరిపూర్ణునిగానున్నవాడు లీలారసమందు ప్రవర్తించుట మనము చూచుచున్నాము. అనగా మహారాజులు అన్నియు నిండుగా గలవారుగా నున్నను, లీలార్థము బంతియాడుట, చదరంగమాడుట మొదలైన కార్యములను చేయుట చూచుచున్నాముగదా! అట్లే సృష్ట్యాదివ్యాపారములు లీలకొరకేయగును. సర్వజ్ఞునికి పరిణామవిశేషాపన్న ప్రకృతిదర్శనరూప–సర్గప్రతిసర్గవిశేషహేతోః సంభవాత్ – అనగా సర్గప్రతిసర్గవ్యవస్థకు కారణము ఈశ్వరునిచే అనుసంధీయమై ప్రకృతిలో పరిణామవిశేషము కలుగుచున్నది. దానిచే క్షేత్రజ్ఞుని పుణ్యపాపరూపకర్మలే విషమసృష్టికి వ్యవస్థాపకమగుచున్నవి.

దీనిపై ఒక ఆక్షేపము. క్షేత్రజ్ఞుని కర్మలే విషమసృష్టికి వ్యవస్థాపకము – అనగా కారణము అని చెప్పినచో, క్షేత్రజ్ఞుని పుణ్యపాపరూపకర్మలవలనే అంత వ్యవస్థయు సిద్ధించుచున్నదనుటచే అధిష్ఠాతయైన ఈశ్వరుడు ఎందుకు? పుణ్యపాపరూపకర్మచే సంస్కరింపబడిన ప్రకృతియే పురుషార్థానురూపముగా దానికి తగినట్లు పరిణమించుచున్నదని ఎందుకు చెప్పకూడదు? లోకములో విషముకలసిన అన్నపానాదులను తినినందున కలుగు అనర్థమును పోగొట్టుటకు మందును వైద్యుని మాటప్రకారము తినినచో విషము కాలక్రమేణతగ్గుటను చూచుచున్నామా! మందు అచేతనముకాదా? అదియే పరిణమించి కాలక్రమమున సుఖాదులను కలిగించుటలేదా? అట్లే సర్గప్రతిసర్గవ్యవస్థను, దేవాది విషమసృష్టివ్యవస్థను, కైవల్య–మోక్షవ్యవస్థను అన్నివిధములుగను పరిణమించుశక్తితో కూడిన ప్రధానమునకే సంభవించుచున్నది. ప్రాజ్ఞుని అధిష్ఠానము దేనికి? అని శంక.

ఈ ఆక్షేపమునకు చెప్పబడు సమాధానము – పుణ్యాపుణ్యకర్మలయొక్క స్వరూపమును మీరు తెలుసుకొనలేదు.

అనభిజ్ఞో భవాన్ పుణ్యాపుణ్యకర్మస్వరూపయోః। పుణ్యాపుణ్యస్వరూపే హి శాస్త్రైకసమధిగమ్యే। శాస్త్రం చ అనాదినిధన- అవచ్ఛిన్నపాఠసంప్రదాయ - అనాప్రూతప్రమాదాదిదోషగన్ధ - వేదాఖ్యాక్షరరాశిః; తచ్చ

శాస్త్రమువలననే పుణ్యాపుణ్యముల స్వరూపమును తెలుసుకొనవలెను. శాస్త్రమేది? అనుదానిని మొదట చెప్పుచున్నాము ఆద్యన్తములులేనిదియు, "న విద్యతే ఆది నిధనే (ఆద్యన్తౌ) యస్యేతి" - అవిచ్ఛిన్నపాఠ సంప్రదాయముగలదియును భ్రమాది దోషగంధము లేనిదియును, అయిన వేదాఖ్య అక్షరరాశియే శాస్త్రము. ఆ వేదశాస్త్రము పరమపురుషుని ఆరాధించుటచే పుణ్యము అనియు, దానిచే సంతోషించిన భగవానుడు అనుగ్రహించుచున్నాడనియు, దానిఫలమునే సుఖమనియు, భగవానుని ఆరాధించక తప్పుడుకార్యములను చేయుటను పాపమనియు చెప్పుచున్నది. దానిచే భగవానుడు ఆగ్రహించును. భగవానుని నిగ్రహముచే దుఃఖము కలుగుచున్నదనియు వేదము చెప్పుచున్నది. శాస్త్రమును తెలిసిన ద్రమిడభాష్యకారులు దీనినిగురించి ఇట్లు చెప్పుచున్నారు. "ఫలసంబిభత్సయా హి కర్మభిః ఆత్మానం పిప్రీషన్తి। స ప్రీతోऽలం ఫలాయేతి శాస్త్రమర్యాదా।". ఫలసంబిభత్సయా= ఫలసంపన్న ఇచ్ఛచేత, కర్మభిః= యజ్ఞ, దాన, తపస్సు మొదలైన విహితకర్మలచేత, ఆత్మానం= పరమాత్మను, పిప్రీషన్తి= ప్రీణయితుం ఇచ్ఛన్తీత్యర్థః. సంతోషింపజేయునని ఆశించుచున్నారన్నమాట. సః=ఆ భగవానుడు, ప్రీతః= సంతోషమును పొందినవాడై, ఫలాయ= ఫలప్రదానమందు, అలం= సమర్థుడగుచున్నాడు- ఇతి శాస్త్రమర్యాదా= అనియే శాస్త్రము చెప్పుచున్నది.

దీనిచే, జీవుడు యాగాది కర్మలను అనుష్ఠించినచో దాని ఫలమును పొందుటకు మధ్యను ప్రమాణము లేకనే అపూర్వమను నొకదానిని కల్పించనవసరములేదని చెప్పబడినది.

శ్రుతియు, "ఇష్టాపూర్తం బహుధా జాతం జాయమానం విశ్వం బిభర్తి భువనస్య నాభిః"-- ఇష్టం= శ్రుతిలో విహితమైన యాగాదికర్మలు, పూర్తం= స్మృతిలో చెప్పబడియున్న చెరువులను త్రవ్వించుట మొదలైన కర్మలు, బహుధా అని కొన్ని కర్మలు అగ్నిని దేవతగను, కొన్ని ఇంద్రుని దేవతగను, ఇట్లు పలుదేవతల సంబంధమును ఆయాకర్మలు పొందియుండుటచేత అవి అనేకములుగ నున్నవని చెప్పుచున్నది. జాతం జాయమానం= గడచిన కాలమందు చేయబడినవియు, వర్తమానములో చేయుకర్మలన్నియు చెప్పబడుచున్నవి. విశ్వం బిభర్తి= ఇంద్రుడు, వరుణుడు మొదలైన సకలదేవతల సంబంధము పొందినవిగా తోచు ఆయాకర్మలనన్నింటిని ఆయా దేవతలకు అంతరాత్మగా నుండు పరమపురుషుడు స్వయముగనే అంగీకరించుచున్నాడు. భువనస్య నాభిః= కర్మఫలమును ఇచ్చువానిగా అతడే ధారకుడు - ఆధారభూతుడు - అనగా, ఇంద్రాది దేవతలను ఆరాధించినను ఆయా కర్మలచేత భగవానుడే ఆరాధింపబడిన వాడుగా వారువారు కోరిన ఫలములను ఇచ్చువాడు పరమపురుషుడే యగుటచేత అతడే జగత్తునకు ధారకుడు అనబడుచున్నాడు - అని అర్థమని చెప్పుచున్నది.

ఈ విధముగా భగవానుడే భగవద్గీతలో ప్రసాదించియున్నాడు.

"యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వ మిదం తతమ్। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః" (18-46) (ప్రాణుల ఉత్పత్తి. స్థితివ్యాపారములన్నియు ఎవని అధీనమో, ఎవనిచే ఇదంతయు వ్యాపించబడియున్నదో, - చుట్టబడియున్నదో, ఆ సర్వేశ్వరుడగు నన్ను - తనకు విధింపబడిన వర్ణాశ్రమధర్మములచే బాగుగా ఆరాధించి, నాయొక్క అనుగ్రహముచేతనే నన్ను పొందుటయను సిద్ధిని పొందుచున్నాడు. ఇవియన్నియు నానుండే సృష్టింపబడు

'పరమపురుషారాధనతద్విపర్యయరూపే కర్మణి పుణ్యాపుణ్యే, తదనుగ్రహనిగ్రహాయత్తే చ తత్ఫలే సుఖదుఃఖే' ఇతి వదతి। తథాऽऽహ ద్రమిడాచార్యః – "ఫలసంబిభత్సయా హి కర్మభిః ఆత్మానం పిప్రీషన్తి। స ప్రీతోऽలం ఫలాయేతి

చున్నవి. ఇవియన్నియు నాచేతనే వ్యాపించబడియున్నవి– అనునది "అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా। మత్తః పరతరం నాన్యత్ కిఞ్చిదస్తి ధనంజయ ॥" ఇటువంటివాటిచే పూర్వమే చెప్పబడినది.

"తానహం ద్విషతః క్రూరాన్ (ఈవిధముగా నన్ను ఎవరు ద్వేషించుచున్నారో వారిని, క్రూరులను, నరాధములను అశుభులను, జన్మ, జరా మరణాదులతోనున్న సంసారపరంపరలలో ఆసురస్వభావముగల జాతులలోనే జన్మింపజేతును. ఆ జాతులలో జన్మించుటకు తగిన తప్పు పనులను చేయుటకు కారణమైన చెడుబుద్ధినికూడ నేనే వానికి కల్పింతును)

క్షిపామి – "ఏష ఏవ అసాధుకర్మ కారయతి తం యం అథో నినీషతి" (ఎవనిని ఈ భగవానుడు నరకమునందు త్రోసివేయవలెనని తలంచునో వానిని ఈ భగవానుడే చెడ్డకార్యములను చేయునట్లు చేయుచున్నాడు) అని శ్రుతి చెప్పి యుండుట ననుసరించి శ్లోకమందు రెండవ పాదము ఉన్నది. "దేవ, మనుష్య, తిర్యగాది జాతులు నాలిగింటిలోను ఆసురస్వభావముగల జన్మమును కలిగించును" అనునది తెలుసుకొనదగినది. పాపములలో ప్రవర్తించుటకు కారణమైన క్రూరమైన చెడుబుద్ధిని ఇచ్చుటయు, పూర్వము చేసిన ద్వేషాదుల ఫలములుగనుక, భగవానునికి, వైషమ్యనైర్ఘృణ్యము అనగా పక్షపాతము, దయ లేకపోవుట అను దోషములు ఉన్నవని చెప్పుటకు సాధ్యము గాదు.

పాపమునకు భగవదపరాధరూపత్వమును తెలుపుటకు గీతావచనమును ఇచ్చట చూపిరి. ఈ వచనములచే వెనక చెప్పబడిన ఆక్షేపమునకు ఏమి పరిహారము చెప్పబడినది? భగవానుడు దయామయుడని అనుచున్నారు దయగలవానిగా నుండి సంసారులు అహితమైన కార్యములను చేయునట్లు ఎందుకు చేయుచున్నాడు? అట్లు చేయకుండ అడ్డుకొనరాదా? సంసారుల పుణ్యపాపకర్మల ప్రకారమే (కర్మసాపేక్షునిగనే) నిగ్రహానుగ్రహము చేయుచున్నాడన్నచో, స్వాతంత్ర్యహాని– స్వతంత్రుడైనచో జీవులు జన్మజరాదిదుఃఖములను అనుభవించునట్లు చేయకూడదు. చేసినచో దయలేనివాడగుచున్నాడు. దయాహీనః – అనగా, కర్మను అనుసరించినను, అనుసరించకపోయినను, సుఖముగా జీవించునట్లు సృష్టిని చేయనందున దయలేనివాడు అనియే చెప్పవలెనన్నచో, "స భగవాన్" అని ఆరంభించుచు సమాధానము చెప్పుచున్నారు. హేయప్రత్యనీకుడును కల్యాణగుణైకతానుడును అయిన ఆ భగవానుడు పురుషోత్తముడు సకలేతరవిలక్షణుడు, ఉత్తముడు, శ్రేష్ఠుడు, అవాప్తసమస్తకాముడు. వారివారి కర్మలకనుగుణముగా – పలువిధములైన ఫలములను ఇచ్చుటకు అనుగుణముగా జగత్తును సృష్టించుటకు తగినట్లుగా సర్వజ్ఞుడును, సర్వేశ్వరుడును, సత్యసంకల్పుడును లీలారసమును అనుభవించుటకు సృష్ట్యాదులను చేయువాడు. ఒక కులాలుడు ఒక మృద్భాండమును చేయుటకే ఎంతయో శ్రమించుచున్నాడుగదా, జగత్తును సృష్టించు భగవానునికి ఆయాసము చాల ఎక్కువగా నుండవలెను గదా! లీల అని యనదగునా యన్నచో, స్వామీ! తనయొక్క మాహాత్మ్యమునకు అనుగుణముగా – ఆటగనే దీనిని చేయుచున్నాడు. అనగా సంకల్పముచేతనే జగత్తును సృష్టించుచున్నాడు.

నను – సర్వం భగవదధీనం అన్నచో జ్యోతిష్టోమాది యాగములను పుణ్యమనుచున్నాము, బ్రహ్మహత్యాదులను పాపమనుచున్నాము. ఒకవేళ అతడి ఇచ్ఛప్రకారము (తనకు తోచినవిధముగా,)పుణ్యమును పాపముగను, పాపమును పుణ్యముగను మార్చవచ్చునుగదా అన్నచో "ఏతాని" అని ఆరంభించి చెప్పుచున్నారు.

ఈ కర్మలు సమీచీనములు – అనుష్ఠింపతగినవి, ఇవి అసమీచీనములు – అనుష్ఠించుటకు తగనివి అని

శాస్త్రమర్యాదా" (బృ.2-7-4) ఇతి। తథా చ శ్రుతిః "ఇష్టాపూర్తం బహుధా జాతం జాయమానం విశ్వం బిభర్తి

రెండు విధములైన కర్మలను చెప్పియున్నారు. ఆ పుణ్యపాపవ్యవస్థ అనాది కాలమునుండి వచ్చుటకు కారణము భగవానుని స్వతంత్రతయే యగును. అన్ని ప్రవృత్తులును భగవానుని ఇచ్ఛాధీనముగనే ఉండుటచే క్షేత్రజ్ఞులకు - బద్ధచేతనులకు సుఖదుఃఖాది భోక్తృత్వము లేకపోవును. భగవానునికి నిర్దయత్వముకూడ చెప్పవలసి వచ్చునే యన్నచో అట్లు కాదు. మంచి, చెడు అని తెలుసుకొనుటకు శరీరేంద్రియాదులనిచ్చి, ఆ శరీరేంద్రియములను నియమించు శక్తినిగూడ క్షేత్రజ్ఞులందరికిని వ్యత్యాసము లేకుండ ఒకే విధముగా ప్రసాదించియున్నాడు. ఆ తరువాత ఏయే కార్యములు చేయవలెను ఏయే కార్యములు చేయకూడనివి అని భగవానుడు నియమనమును చేసినాడో, ఆ శాస్త్రమునుకూడ "శ్రుతిః స్మృతిర్మమైవ ఆజ్ఞా యః ఉల్లంఘ్య వర్తతే। ఆజ్ఞాచ్ఛేదీ మమ ద్రోహీ.."అని చూపియున్నాడు. అనగా, "శ్రుతియు, స్మృతియు నాయొక్క ఆజ్ఞలు. వాటిని మీరి ఎవడు ప్రవర్తించునో వాడు నాకు ద్రోహము చేయువాడు" అని చెప్పియున్నాడు. . తత్ ఉపసంహారార్థమ్ - ఆ కార్యములను చేయుటకై అంతరాత్మగా అనుప్రవేశము చేసి, అనుమంతగా యుండి, కార్యములను చేయునట్లు ప్రవర్తింపజేయువాడై యున్నాడు.

ఇక, ఈ విషయముగా శ్రుతప్రకాశికాచార్యులు ఏమి ప్రసాదించిరో ఇచట దానిని ఉట్టంకించుచున్నాము.

ఇవియన్నియు అవశ్యము తెలుసుకొనవలసినవి అనగా - క్షేత్రజ్ఞులు తప్పుపనులు చేసినపుడు వాటిని చేయకూడదని భగవానుడు అడ్డుకొనవద్దా? నిషిద్ధకార్యములను చేయునట్లు చేసి వారు దుఃఖమును అనుభవించునట్లు చేయుట - శిక్షించుట దయగలవాడు చేయు కార్యము కాదే! దీనివలన అతనిని దయలేనివాడని చెప్పవలసివచ్చునుగదా! అను ప్రశ్న రాగా, దీనికి చెప్పబడిన సమాధానమును వినుడు.

సర్వజ్ఞుడును, సర్వశక్తిమంతుడును అగు భగవానుడు జగత్తును సృష్టించి, క్షేత్రజ్ఞులు మంచి చెడులను తెలుసుకొనుటకు తగిన శరీరేంద్రియములనిచ్చి, ఇది విహితకార్యము ఇది నిషిద్ధకార్యము అనితెలుపు శాస్త్రమునుకూడ ప్రసాదించినాడు. తత్ ఉపసంహారార్థమ్ - ఒక కార్యమును చేయనారంభించి దానిని చేయలేక కష్టపడినవానికి ఆ కార్యమును చేసి పూర్తిచేయుటకు అంతరాత్మగా (శరీరమందు అనుప్రవేశము చేసి), అనుమన్యతయా - ప్రవృత్తప్రవర్తనరూప నియమనమును చేయుచున్నాడు. అనగా ఒకడు ఒకకార్యమును చేయనారంభించి తరువాత ఆ కార్యమును పూర్తిచేయుటను తనపై వేసికొని, వానిచే ప్రవర్తింపచేయునట్లు అనుమతిదానమును చేయుచున్నాడు. భగవానుడు ఉపేక్షకునిగను ప్రయోజయితునిగాను అనుమంతగాను ఉన్నాడు. వీటిలో ప్రయోజయితృత్వమనగా "అప్రవృత్తస్య ప్రవర్తకత్వం" - ఏకార్యమును చేయకుండ నుండువానిని ఒక కార్యము చేయునట్లు చేయుట.

అనుమన్యృత్వమనగా "ప్రవృత్తస్య ప్రవర్తకత్వం" - ఒక కార్యమును చేయనారంభించినవానిని ఆ కార్యమును చేయునట్లు చేయుట.

ఉపేక్షకత్వము - ఔదాసీన్యము - ఆతడు దేనినైనను చేయవచ్చును అని ఉదాసీనుడై యుండుట.

భగవానుడు పుణ్యపాపకర్మలను చేయుటకు కారణముగా ప్రయోజయితునిగా లేడు. మొదటి క్షణమందు ఉదాసీనునిగా తానుండెను. తరువాత ఒక కార్యమును చేయనారంభించుటకు అనుమతిదానము చేసి, ఆకార్యమునకు ఆటంకములు కలిగినచో వాటిని పోగొట్టి పూర్తిచేయు బాధ్యతను తనపై వేసుకొని, కార్యమును చేయునట్లు చేయుచున్నాడు. తరువాత దానిఫలమునుకూడ నిచ్చుచున్నాడు. ఆజ్ఞాతిలంఘనము చేసి కూడని కార్యమును చేసినచో, కోపగించి,

భువనస్య నాభిః" (తై.నా.)ఇతి। తథా చ భగవతా స్వయమేవోక్తమ్। "యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం

అనుమతిదానము చేయుచున్నాడు. అనుమతి చేయుట దానికి తగిన ఫలమును ఇచ్చుట ఈ రెండును శిక్షయే– దండనే యగును. దీనికి లౌకిక ఉదాహరణమొకటి చెప్పబడుచున్నది. ధనవంతుడైన తండ్రి తన కుమారులకు ధనమును సమానముగా పంచియిచ్చినాడు. అప్పుడు కుమారులను చూచి, ఈ ధనము ఇకపై మీది. మీరు స్వతంత్రముగా దీనిని ఉపయోగించుకొనవచ్చును. మూలధనము నశించనివిధముగా పెరుగునట్లుగా, వడ్డీని మాత్రమే ఉపయోగించు కొనవలెను. మూలధనమును వృద్ధిచేయవలెను. ధర్మములను చేయుటతోబాటు భగవానునియెడ, భాగవతులయెడను భక్తితోనున్నచో మీరు క్షేమమును పొందుదురు. అట్లుకాక, విపరీతముగా నడచుకొనినచో, మీకు కష్టనష్టములు కలుగునని ఉపదేశించి, వారి కార్యములలో తాను తల దూర్చక ఉదాసీనునిగా ఉండువాడు. ఒకప్పుడు మంచి కార్యమును చేయగా, ఒకడు తండ్రివద్ద అనుమతి ప్రార్థించును. అప్పుడు తండ్రి అట్లే చేయుము అని యనును. వాడే మరియొకప్పుడు గుఱ్ఱపు పందెములు మొదలైనవాటిద్వారా అధికధనమును సంపాదించవచ్చునని భావించి తండ్రిగారిని అనుమతి యడిగెను. అపుడు తండ్రి ఆనాడు నేను తప్పుపనులను చేయకూడదు, దానివలన కష్టనష్టములు కలుగునని ఎన్నోసారులు చెప్పినను, వీడు ఈ విధముగా అడుగుచున్నాడే అని అసహ్యించుకొని, నీ ఇష్టప్రకారము చేసుకొనుము, దాని ఫలమును నీవే అనుభవింతువు అని చెప్పి అనుమతించుచున్నాడు. తండ్రియొక్క అనుమతి అసహ్యముచే ఇచ్చినదేగాని వేరొకవిధముగాదుగదా! అట్లే భగవానుడును శ్రుతిస్మృతులలో చేయదగిన కర్మలను, చేయకూడని కర్మలను, వాటియొక్క ఫలములుగా సుఖదుఃఖములు కలుగును అనియు చెప్పియున్నను, ఈ కుమారుడు అకృత్యమును చేయుచున్నాడే! అని కోపించి అనుమతించి, దాని ఫలముగా దుఃఖమును అనుభవింపచేయుచున్నాడు. ఇది సంతోషముతో చేసిన అనుమతి కాదు. కోపముచే దండించుటగనే భావించవలెను.

అధికమైన పుణ్యముచేయుచున్నవారిని ముందుముందుకూడ పుణ్యకార్యములనే చేయుచుండునట్లు తానే వారికి దన్నుగా నిలబడి, శాస్త్రవిహితమైన కార్యములనే వారు చేయునట్లు చేయును. ఎవరు అతిమాత్రపాపకర్మలను చేయుచుందురో, వారిని ఇంకను అకృత్యములైన కార్యములనే చేయునట్లు వారిని ప్రోత్సహించి బుద్ధిని ఇచ్చి అకృత్యకార్యములను చేయించుచున్నాడు. ఇదియే ప్రయోజయితృత్వము. అప్రవర్తనుని ప్రవర్తించునట్లు చేయుట. అనగా, అత్యనుకూలము లేక అత్యంతప్రతికూలములు అయిన కార్యములను చేయువారిని ముందుముందు హితాహితకార్యములను చేయించుటచే ప్రయోజయితగా భగవానుడు ఉండును.

స్వామీ! ఒకడు తగనికార్యములను చేయనారంభించునపుడు వాని విషయమున భగవానుడు ఉపేక్షకునిగా నున్నచో, అనుమతించువానిగా నున్నచో, తప్పుకార్యములను చేయునట్లు ప్రోత్సహించువానిగానున్నచో, భగవానుని దయలేనివానిగనే చెప్పవలసివచ్చునుగదా! అని ఆక్షేపముగా దానికి సమాధానమును చెప్పుచున్నారు –

దయయున్నచో గుణమనియో, నిగ్రహించినచో – శిక్షించినచో– దండించినచో దోషమనియు చెప్పవలెనని నియమము లేదు. లోకమున రాజులు తప్పుచేసినవాని విషయమున దయచూపినచో జనులు ఆ దయను దోషముగనే చెప్పుదురు. తప్పు చేసినవానిని దండించినచో రాజు దుష్టనిగ్రహముచేసి,మంచి పరిపాలన చేయుచున్నాడని నిగ్రహమును గుణముగనే చెప్పుదురు. రాజులు దండించవలసినవారిని దండింపకుండుట దోషమనునది శాస్త్రవశ్యుడైన క్షేత్రజ్ఞునికి తగినది అన్నచో, వారివిషయమున అనుగ్రహము – దయచూపుటయు క్షేత్రజ్ఞప్రయుక్తమనే చెప్పవలెను. వారివిషయమున

తతమ్। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః" (గీ.18-46) ఇతి, "తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు

చేయు నిగ్రహానుగ్రహములు దోషముగను, గుణముగను చెప్పబడుట చూచుచున్నాము. ఇందు ఏమాత్రము దోషమును చెప్పుట కుదరదు.

స్వామీ! ఈశ్వరుడు తప్పుచేయువానిని అడ్డుకొని, ఆపగల శక్తిగలవానిగా నున్నపుడు ఉదాసీనుడుగా అనగా ఉపేక్షించువానిగా నుండుట యుక్తమా? అన్నచో,

భగవానుడు ఉపేక్షించుట లేదు. శ్రుతిస్మృత్యాది శాస్త్రములను ప్రవర్తింపచేయుటద్వారా సామాన్యముగా అహితములైన కార్యములను - అనగా అకృత్యములను - చేయకూడని కార్యములను చేయుటచే దానివలన కలుగు అనర్థములను చెప్పి, వాటిని చేయకుండునట్లు అడ్డుకొనినాడు. అయినను, తప్పు చేయనారంభించినపుడు ముఖ్యముగా వానిని అడ్డుకొని, ఆపవచ్చును. కాని, వాడు ఆవిధముగా చేయకపోవుట వాని స్వాతంత్ర్యముచేతనే యగును. ఎందుకట్లు చేయుటలేదని ప్రశ్నించుటకు మనమెవరము? అతడు స్వతంత్రుడు. మనము పరతంత్రులము. ఆ స్వాతంత్ర్యమే దోషమన్నచో, దానికి ప్రమాణమేమి? ఈశ్వరుడు ప్రత్యక్షముగా చూడబడడుగనుక ప్రత్యక్షము ప్రమాణము కానేరదు. అనుమానప్రమాణముచే చెప్పుదమన్నను ఇచ్చట ఒకటి ప్రశ్నించుచున్నాము - ఈశ్వరుడు అనువాడు శాస్త్రము ఒక్కదానిచేతనే తెలుసుకొనసాధ్యమైనవాడు అని ఒప్పుకొనక ఆక్షేపించుచున్నావా? "అనభ్యుపగమే" - ఒప్పుకొనలేదు అన్నచో, ఆశ్రయాసిద్ధి అను దోషము వచ్చును. అనగా - ఆకాశపుండరీకము వాసన గలది అని సాధించ ప్రయత్నించినచో ఆకాశపుండరీకము అను ఒక వస్తువు ఉన్నచోగదా అది వాసనగలదిగా సాధింపబడును! అట్లే భగవానుడు ఒకడున్నట్లు శాస్త్రముద్వారా తెలుసుకొనిన తరువాతగదా అతడి స్వాతంత్ర్యమునుగురించి అనుమానించవచ్చును! కనుక, ఆశ్రయాసిద్ధి - శాస్త్రైకసమధిగమ్యునిగా - శాస్త్రమొక్కదానిచేతనే తెలియదగినవాడుగా ఒప్పుకొన్ననే ఆ శాస్త్రము వానికున్న స్వాతంత్ర్యమును గుణముగా చెప్పియుండుటచేత నీచే చెప్పబడు దోషహేతువు హేత్వాభాసమే యగును. సద్ధేతువు కానేరదు.

వీటినన్నింటిని దృష్టిలోనుంచుకొనియే "అనుమన్తృతయా చ నియచ్ఛన్ తిష్ఠతి" అని భాష్యములో ప్రసాదించి యున్నారు. ఇంతవరకును శ్రుతప్రకాశికలో ఉన్నదానిని వివరించియున్నాము. ఇక భాష్యమునకు అర్థమును చెప్పుచున్నాము -

క్షేత్రజ్ఞులు భగవానునిచే ప్రసాదింపబడిన శక్తిని గలవారై, కరణకళేబర- శరీరేంద్రియములతో కూడినవారై, వానినే ఆధారముగా గలవారుగను ఉన్న విధము, తమంతట దామే తమ ఇచ్ఛానుగుణముగా పుణ్యపాపకర్మలను మీదవేసుకొని చేయుచున్నారు. దానిచే పుణ్యకర్మను చేసినవానిని - తన నియమముప్రకారము, ప్రవర్తించువానిని తెలుసుకొని, ధర్మ, అర్థ, కామ మోక్షములను ఇచ్చి వృద్ధిని చేయుచున్నాడు. అనగా, భగవానుడు అనుమంతగా నుండుచు, నియంతగను ధారకునిగను దేహేంద్రియములను ఇచ్చువానిగా నుండుటచేత సర్వము భగవదధీనము అని తదాహితశక్తయః అను శబ్దముచే చెప్పబడినదని యర్థము. పుణ్యాపుణ్యములలో ప్రవర్తించువాని ప్రవృత్తి దానికి తగిన పుణ్యాపుణ్యముల ఇచ్ఛచేతనే యగును. దానికి అనుగుణమైన జ్ఞానముకూడ క్షేత్రజ్ఞునిదే. భగవానుడు ఉపేక్షకునిగా నున్నచో, ఆ విషయమందు ఉపేక్షకత్వము, భగవానునిస్వాతంత్ర్యవిశేషమే యగును అను అభిప్రాయమందు "స్వయమేవ స్వేచ్ఛానుగుణ్యేన పుణ్యపాపరూపకర్మలను స్వీకరించుచున్నాడని చెప్పుచున్నారు.

నను - తన నియమనమును అతిలంఘనము చేసినవానిని నరకాదులు పొందునట్లు చేయుచున్నాడు.

నరాధమాన్। క్షిపామ్యజస్రమశుభాన్ ఆసురీష్వేవ యోనిషు ॥"(గీ.16-19) ఇతి చ।

స భగవాన్ పురుషోత్తమః, అవాప్తసమస్తకామః సర్వజ్ఞః సర్వేశ్వరః సత్యసఙ్కల్పః స్వమాహాత్మ్యానుగుణ-లీలాప్రవృత్తః, ఏతాని కర్మాణి సమీచీనాని, ఏతాన్యసమీచీనానీతి కర్మద్వైవిధ్యం సంవిధాయ, తదుపాదానోచిత దేహేన్ద్రియాదికం తన్నియమన శక్తిం చ సర్వేషాం క్షేత్రజ్ఞానాం సామాన్యేన ప్రదిశ్య, స్వశాసనావబోధి శాస్త్రం చ

కనుక, కర్మానుగుణముగా, ఫలమును ఇచ్చుచున్నాడన్నచో, స్వాతంత్ర్యమునకు లోటు వచ్చును. అంతేకాక, దయావిహీనత్వము, అందరియందు సమదృష్టిగలవాడు అను విషయమునకును లోటు వచ్చును. లేనిచో, దయలేనివాడు అని చెప్పవలసివచ్చును అను చోద్యమునకు ప్రసక్తియే లేదు. ఎందుకనగా – ఈ కర్మను చేసినచో ఈ ఫలమును ఇచ్చుచున్నాను – అనగా పుణ్యకర్మ చేసినచో, వానికి సుఖమును ఇచ్చుదును. పాపకర్మను చేసినచో వానికి దుఃఖమును ఇత్తును అనిగదా అతడి సంకల్పము.! యథా సంకల్పం – తాను సంకల్పించిన ప్రకారము చేయువానికి స్వాతంత్ర్యము పరత్వము పొందియే యున్నదని తాత్పర్యము. రాజు అపరాధిని దండించుటచేతనో, నిరపరాధిని దండింపకవదలుటచేతనో రాజుయొక్క స్వాతంత్ర్యములో లోటు చెప్పలేముగదా అట్లే భగవానుని విషయమునకూడ.

స్వామీ! మంచి కార్యము చేయువాని విషయమున అనుమంతృత్వము గుణమే యగును. పాపకార్యము చేయువాని విషయమున అనుమంతృత్వము దోషముకాదా? వాడు పాపకార్యములను చేయుటకు వానిని దండించుటచే దయలేనివాడు అనియే చెప్పవలసివచ్చును అను శంకను పరిహరించుటకు దయ అన్నచో ఏమి అనుదానిని – "దయా హి నామ" అని చెప్పుచున్నారు. దయయొక్క లక్షణమును చెప్పుచున్నారు – దయ అనునది తనయొక్క ప్రయోజనమును లెక్కించక ఇతరుల దుఃఖమును చూచి సహింపలేకపోవుట. అది ఇతరుల దుఃఖము పోగొట్టవలెను అను ఇచ్ఛయే కావచ్చును. "స్వార్థనిరపేక్షా" అనుటచే తనను ఆశ్రయించినవానిదుఃఖమును సహింపలేకుండుటను వ్యావర్తించుచున్నది.

దయాశబ్దార్థవర్ణనము చేయుటకు కారణమును దర్పణములో చెప్పియున్నదానిని ఇచ్చట ఉట్టంకించుచున్నాము. కొంతమంది – "కారుణ్యం సమజాయత" అని ప్రయోగముండుటచే పరదుఃఖ దుఃఖిత్వమే దయ అని చెప్పుచున్నారు. ఆ దుఃఖిత్వము అనుమంతృత్వముతో చేరియున్నది కావచ్చును గనుక, నిర్దయత్వము చెప్పసాధ్యము కాదు అని చెప్పుదురు. ఇట్లు చెప్పుట ఉచితము కానేరదు. లోకములో ప్రసిద్ధముగా అందరును చెప్పుచున్నట్లు ఇచ్ఛావిశేషమే దయ. దుఃఖిత్వము కాదు. ఆనందమయుడైన పరమాత్మకు ఎప్పుడును దుఃఖిత్వము సంభవించదు.

మరికొంతమంది చెప్పుదురు – ఇప్పుడున్న దుఃఖమును పోగొట్టవలెను అను ఇచ్ఛయే దయ అని. అనుమననస్థలమందు దుఃఖమనునది రాబోవునదిగనుక, రాబోవు దుఃఖమునకు కారణమైన కర్మ అనుమంతృత్వమాత్రముచే నిర్దయత్వము ఎట్లు సంభవించును? అందురు. ఈ పక్షమును సరి కాదు. ఇప్పుడున్న దుఃఖమును పోగొట్టవలెనను ఇచ్ఛయే దయ అని సంకోచించి, చెప్పుట సరికాదు. రాబోవు దుఃఖమునకు పరిహారము వచ్చునట్లుగా సామాన్యముగా లక్షణము చెప్పుటయే యుక్తమగును.

సాంఖ్యమతానుయాయులు కొంతమంది మేము చెప్పు దయాలక్షణమును ఆక్షేపించి చెప్పుదురు. అనగా, ఈశ్వరునికి దయ ఎప్పుడును ఉండదు. అనగా స్వార్థములేకుండ తన ప్రయోజనమును ఉద్దేశించకనే ఇతరుల దుఃఖమును నివర్తింపజేయుట కదా దయ! ఈశ్వరుడు సర్వశేషిగనుక, శేషభూతులందరును అతనితోనున్నవారే.

ప్రదర్శ్య, తదుపసంహారార్థం చ అన్తరాత్మతయా అనుప్రవిశ్య, అనుమన్తృతయా చ నియచ్ఛంస్తిష్ఠతి। క్షేత్రజ్ఞాస్తు తదాహితశక్తయః తత్ప్రదిష్టకరణకలేబరాదికాః తదాధారాశ్చ స్వయమేవ స్వేచ్ఛానుగుణ్యేన పుణ్యాపుణ్యరూపే కర్మణీ ఉపాదదతే। తతశ్చ పుణ్యాపుణ్యరూపకర్మకారిణం స్వశాసనానువర్తినం జ్ఞాత్వా ధర్మార్థకామమోక్షైః వర్ధయతే; శాసనాతివర్తినం చ తద్విపర్యయైః యోజయతి; అతః స్వతంత్ర్యాదివైకల్యచోద్యాని నావకాశం లభన్తే। దయా హి నామ స్వార్థనిరపేక్షా పరదుఃఖాసహిష్ణుతా। సా చ స్వశాసనాతివృత్తివ్యవసాయిన్యపి వర్తమానా న గుణాయావ–

అందుచేత మీరు చెప్పు స్వార్థనిరపేక్షత్వదళము కుదరదు; కనుక, ఈ లక్షణము సరిగాదు– అందురు.

దీనికి సమాధానము – ఇచ్చట స్వార్థనిరపేక్షత్వము అనుటకు తనయొక్క ప్రయోజనమును ముఖ్యమని భావించక, చేయబడునది అని యర్థము. అనగా – స్వప్రయోజనము ఉండనే కూడదు అనిగాదు. తన ప్రయోజనమునే ముఖ్యముగా తీసికొని చేయుకార్యము లక్షణమునకు కుదరదు అని తాత్పర్యము. కనుక, ఈశ్వరుడు ప్రాణుల దుఃఖములను పోగొట్టవలెనను ఇచ్ఛగలవాడుగా నున్నచో, భగవానుడు పరమదయాళు అనుటలో సందేహము లేదు. ఇట్లు దయా శబ్దమునకు స్వార్థనిరపేక్ష–పరదుఃఖ–అసహిష్ణుత్వము అను లక్షణము తగినదే యగును. ఈ లక్షణమందు దోషమేమియు చెప్పుటకు సాధ్యము కాదని భావము.

ఇటువంటి దయయనునది తనయొక్క శాసనమును మీరి నడచువాని విషయములోనున్నచో, అది గుణము కానేరదు. ఆజ్ఞాతిలంఘనము చేయువానిని ఎవడు దండింపక వదలునో వానిని అసమర్థుడు అనిగదా చెప్పుదురు. అది యతడికి సామర్థ్యము లేకపోవుటను చూపుచున్నది. అదే విధముగా, భగవానునికూడ అసమర్థుడని చెప్పుచున్నారన్న మాట. తప్పు చేయువారిని దండించుట గుణమేయగును. ఇట్లు అంగీకరింపకపోయినచో, శత్రువులను నిగ్రహించుట, దండించుట, చోరులను కారాగృహమున వేయుటయు దోషముగా చెప్పవలసి వచ్చును.

ఇట్లైనచో, దయకు ప్రసక్తియే లేకపోవునన్నచో, పాపకార్యమును ముందుముందును చేయక, తదభిసంధి విరామమాత్రముచే – ఇక మనము ఇట్లు పాపకార్యమును చేయుట లేదు అను నిశ్చయము కలుగునంతమాత్రముననే అనాదికాలముగా మనచే చేయబడుచున్న సహించరాని అనంతాపరాధములను కూడ క్షమించి అతడు నిరతిశయ సుఖమును పొందుటకు భగవానుడే ప్రయత్నించుచున్నాడు.

"యత్ బ్రహ్మకల్పకోటి నియతానుభవేపి అనాశ్యం తత్కిల్బిషం సృజతి జన్తుః ఇహ క్షణార్ధే।
ఏవం సదా సకలజన్మసు సాపరాధం క్షామ్యస్యహో తదభిసంధి విరామమాత్రాత్" అనియు,
"నిరవధిషు కృతేషు అఘుత్సు అహో మతిః అనుశాయినీ యదిస్యాత్ తతః।
వరద హి దయసే న సంశేమహీ॥ ఇత్యాదిశ్లోకములలో, ఎవడు మహాపరాధములను చేసినను, వానికి మరల నేను దానిని చేయుట లేదు అని ఆ పాపమందు అభిసంధి తొలగినంతనే– అనుశయము అనగా పశ్చాత్తాపము కలిగినంతనే భగవానుడు ఆ పాపమును క్షమించునను అనుతాపమున్నవానియందు దయచూపుచున్నాడు అనియు ప్రసాదించియుండుట గమనీయము.

ఈ శ్లోకములలో అభిసంధివిరామమాత్రమునకు పాపనాశకత్వము చెప్పుట ఏకదేశపాపములే నశించుచున్నవి – అన్నిపాపములును నశించవు అని శ్రీవేదాంతదేశికుల అభిప్రాయము.

స్వశాసనాతివృత్తివ్యవసాయనివృత్తిమాత్రేణ అనాద్యనన్తకల్పోపచిత దుర్విషహానన్తాపరాధాన్ అఙ్గీకారేణ నిరతిశయసుఖసంవృద్ధయే స్వయమేవ ప్రయతతే। యథోక్తమ్ – "తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకం। దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే ॥ (గీ. 10–10,11) తేషామేవానుకమ్పార్థం అహమజ్ఞానజం తమః। నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ఇతి। అతః ప్రాజ్ఞానధిష్ఠితం ప్రధానం న కారణమ్ ॥ 3 ॥

అథ స్యాత్ – యద్యపి ప్రాజ్ఞానధిష్ఠితాయాః ప్రకృతేః పరిస్పందప్రవృత్తిరపి న సంభవతీత్యుక్తమ్, తథాపి

దీనికి సమర్థనముగా వారు భగవద్గీతలోని ఈ క్రింది శ్లోకములను చెప్పుదురు. –

"తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్।

దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే ॥" (గీ. 10–10) (నాతో ఎల్లప్పుడును కలసియే యుండవలెనను ఆశగలవారై నన్ను ప్రీతితో ఉపాసించువారికి నన్ను పొందుటకు ఉపాయమైన బుద్ధియోగమును – పరిపక్వముచెందిన భక్తిని నేను ప్రీతితో ఇచ్చెదను) అనియు,

"తేషామేవానుకమ్పార్థం అహం అజ్ఞానజం తమః।

నాశయామి ఆత్మభావస్తతో జ్ఞానదీపేన భాస్వతా ॥" (గీ. 10–11)

(ఈ శ్లోకమందు బుద్ధియోగము కలుగుటకు ఆటంకములైనవాటిని నేనే నాశము చేయుదును అని ప్రసాదించుచున్నాడు. భక్తియోగమును పొందవలెననుకోరికగలవారిని అనుగ్రహించుటకు నేను వారియొక్క మనోవ్యాపారమందు విషయముగా నుండుట నాయొక్క కల్యాణగుణములను ప్రకాశింపచేసి, నాగురించిన జ్ఞానమనెడి ప్రకాశించుచున్న దీపముచే వెనుక చేసిన కర్మలచే జ్ఞానమునకు సంకోచమును కలిగించు ఆచ్ఛాదనములగు ఇతరవిషయములయందలి ఆశ యను చీకటిని నశింపజేతును)అనియు. కనుక, ప్రాజ్ఞుడైన భగవానునిచే అనధిష్ఠితమైన ప్రధానము కారణముకానేరదు. (3)

యద్యపి– ప్రధానము చేతనాధిష్ఠితమై యున్నను, చేతనుడు పుష్కరపలాశములవలె నిర్లేపనునిగా నుండుటచే ప్రయోజనమేమియు లేదుగనుక ప్రాజ్ఞాధిష్ఠితం అని ప్రసాదించిరని గ్రహించవలెను.

సాంఖ్యులు పంగ్వంధ న్యాయముచే ప్రవృత్తిశక్తిరహితుడైన పురుషుడును, చిచ్ఛక్తిరహితమైన ప్రకృతియు, కలసి పరస్పరస్వభావాధ్యాసాదులచే జగత్తు ప్రవర్తించుచున్నదనుటయు ఇతడికి నిర్వహింపసాధ్యముకాదు అని స్వామి శ్రీ దేశికులు తమ పరమతభంగప్రబంధములో ప్రసాదించియున్నారు. అనగా కుంటివాడును, గ్రుడ్డివాడును కలసి పరస్పరము సహకరించుకొనుచు ప్రయాణము చేయునట్లు క్రియను చేయు సామర్థ్యము లేని పురుషుడును, జ్ఞానములేని ప్రకృతియు కలసి పరస్పరము వారి స్వభావములను ఒకరికొకరు ఉపయోగించుకొని జగత్తును ప్రవర్తింపజేయు చున్నవనియు చెప్పుటకు సాధ్యము కాదు. ఎందులకనగా – మార్గమును చూచి ఉపదేశింపగల కుంటివాడును, వినుటయు, వినినప్రకారము నడచుటయు శక్తిగల గ్రుడ్డివాడును కలసి ఉద్దేశించిన ప్రయాణమును పూర్తి చేయవచ్చును. ఇచ్చట వీరిమతమందు(సాంఖ్యులమతమందు) ప్రకృతిపురుషులు ఇరువురికిని జ్ఞానము, శక్తి లేకపోవుటచే, ఒకదానికొకటి ఉపదేశించినను, మంచిని తెచ్చిపెట్టుకొనుట కుదరదు– సాధ్యము కాదు. పరస్పర సన్నిధి యున్ననే స్వభావములు మార్పుచెందుట జరుగును గనుక, వారు ఎల్లప్పుడును నిత్యముగా కలసియుండుటచే అధ్యాసముకూడ, నిత్యమే కావలయును. కనుక ప్రకృతియు, పురుషుడును కలసి సృష్టించుట కుదరదు అని తాత్పర్యము.

అథ స్యాత్ – యద్యపి – ప్రాజ్ఞానధిష్ఠితప్రకృతికి పరిస్పందప్రవృత్తి – సమపరిణామప్రవృత్తి సంభవించదు

అనపేక్షాయా ఏవ పరిణామప్రవృత్తిః సంభవతి, తథా దర్శనాత్ । ధేన్వాదినా ఉపయుక్తం హి తృణోదకాది స్వయమేవ క్షీరాద్యాకారేణ పరిణమమానం దృశ్యతే। అతః ప్రకృతిరపి స్వయమేవ జగదాకారేణ పరిణంస్యతే – ఇతి ॥ తత్రాహ –

॥ సి. సూ ॥ అన్యత్ర అభావాచ్చ న తృణాదివత్ ॥ 2-2-4 ॥

నైతదుపపద్యతే; తృణాదేః ప్రాజ్ఞానధిష్ఠితస్య పరిణామాభావాత్ దృష్టాన్తాసిద్ధేః । కథమసిద్ధిః? అన్యత్రాభావాత్ – యతి హి తృణోదకాదికం అనుడుదాద్యుపయుక్తం ప్రహీణం వా క్షీరాకారేణ పర్యణంస్యత,

---

అని చెప్పబడినది. అయినను, చేతనుని సంకల్పమును అపేక్షింపకనే చేతనుని సన్నిధిమాత్రముచేతనే పరిణామప్రవృత్తి సంభవించును. లోకములో అట్లు జరుగుట చూచుచున్నాము. గోవు మేసిన గడ్డి, త్రాగిన నీరు తమంతట తామే పాలుగా పరిణమించుట చూచుచున్నాము గదా! అనగా, ఇచ్చట కేవలచిత్సన్నిధానమాత్రము– చేతనునితో కలసియుండుట మాత్రమును – స్వీకరించవలెను. సంకల్పవిశేషమును చేయగల పురుషాధిష్ఠానమును గ్రహింపవలదు. ఆవు, ఎద్దు నిద్రించుచున్న సమయమునకూడ, సన్నిధిమాత్రముచేతనే ఆవుయొక్క ప్రయత్నము లేకనే అది తినిన తృణాదులు క్షీరములుగా మారుట (పరిణమించుట) చూచుచున్నాము. నను – దానిని పక్షముగా చేసి చెప్పుచున్నాము. అనగా, పశువు తినిన గడ్డియు, త్రాగిన నీరును ప్రాజ్ఞుని సంకల్పముచేతనే పాలుగా మారుచున్నవి అని చెప్పుచున్నాము అని సమాధానము చెప్పుట సరికాదు, ప్రాజ్ఞునిసంకల్పము లేకనే, కార్యము జరుగునప్పుడు – తనంతటతానుగా క్షీరములుగా పరిణమించునపుడు తరచుగా ప్రాజ్ఞునిసంకల్పమును ఎందుకు కల్పింపవలెను; కనుక, ప్రకృతియు తనంతట తానే జగదాకారముగా పరిణమించుచున్నది అను ఆక్షేపము రాగా చెప్పుచున్నారు –

॥ సి.సూ ॥ అన్యత్ర అభావాచ్చ న తృణాదివత్ ॥ 2-2-4 ॥

సూత్రార్థము : **తృణాదివత్ చ** = (పశువులచేత మేయబడు)గడ్డి మొదలైనవి (చేతనునిచేత అధిష్ఠింపబడకనే, పాలగా మార్పు చెందుట)వలెనే ఇదికూడ అని చెప్పుట, **న**= కుదరదు. **అన్యత్ర**= ఎద్దు మొదలైనవాటిచేత తినబడు గడ్డి మొదలైనవాటికి **అభావాత్**= (పాలుగా మారుట) కనబడకపోవుటచే (ఇచ్చటకూడ చేతనాధిష్ఠితమగుట ఉన్నదని స్పష్టతయుండుటచేత.)

మీరు చెప్పునది యుక్తియుక్తముకాదు. ప్రాజ్ఞానధిష్ఠితమైనది క్షీరముగా పరిణమించుట లేదు. కనుక దృష్టాన్తాసిద్ధి. దీనికి ఉదాహరణమును చూపుట సాధ్యము కాదు. ఎందుకు ఉదాహరణము లేదనగా, పశువు తినిన గడ్డి మొదలైనవి క్షీరములుగా మారుటను ఉదాహరణముగా చూపితిని అన్నచో, అన్యత్ర అభావాత్ – మీరు చెప్పినదానివలె ఉన్నచో గదా! ఉదాహరించుట! కేవల చేతనసన్నిధిమాత్రముచే పరిణమించుచున్నదన్నచో ఎద్దు తినిన గడ్డికూడ క్షీరములుగా పరిణమించవలెనుగదా! కేవలము అచిత్తే పరిణమించుచున్నదన్నచో వెనుక ఉపయోగము లేకుండనున్న – జీవము లేని గడ్డినుండి పాలు సృష్టింపబడవలెను. కాని అట్లు జరుగుటలేదు. ఎద్దుకూడ పాలనిచ్చినచో ప్రాజ్ఞాధిష్ఠానము లేకుండనే పరిణమించినదిగా ఒప్పుకొనవచ్చును. కాని అట్లు కనబడుట లేదు. కనుక, ఆవు తినిన గడ్డినికూడ ప్రాజ్ఞుడే – భగవానుడే పాలుగా పరిణమింపజేయుచున్నాడు. అదృష్టవిశేషవత్ ఆత్మసంయోగముచేత ఆవుతినిన గడ్డి పాలుగా మారినది అనియు చెప్పుటకు వీలుగాదు. అదృష్టము, ఎద్దు తినిన గడ్డి, ఉపయోగములేక క్రిందపడియున్న గడ్డివంటిదే.

తతః ప్రాజ్ఞానధిష్ఠితమేవ పరిణమత ఇతి వక్తుమశక్యత। న చైతదస్తి। అతః ధేన్వాద్యుపయుక్తం ప్రాజ్ఞ ఏవ క్షీరీకరోతి. "పయోమ్బువచ్చేత్తత్రాపి" ఇత్యుక్తమేవ అత్ర ప్రపఞ్చితం తత్రైవ వ్యభిచారప్రదర్శనాయ ॥ 4 ॥

॥ సి.సూ ॥ పురుషాశ్మవత్ ఇతి చేత్ తథాఽపి ॥ 2-2-5 ॥

అథోచ్యేత – యద్యపి చైతన్యమాత్రవపుః పురుషో నిష్క్రియః ప్రధానమపి దృక్శక్తివికలమ్, తథాపి పురుషసంనిధానాత్ అచేతనం ప్రధానం ప్రవర్తతే; తథా దర్శనాత్। గమనశక్తివికలదృక్శక్తియుక్తపఙ్గుసన్నిధానాత్ తచ్చైతన్యోపకృతో దృక్శక్తివికలః ప్రవృత్తిశక్తోఽన్ధః ప్రవర్తతే; అయస్కాన్తాశ్మసంనిధానాచ్చ అయః ప్రవర్తతే। ఏవం

అందుచేత అదృష్టమువలె ఆత్మసంయోగము కార్యకరము కావలెనన్నచో ప్రాజ్ఞాధిష్ఠానము అవశ్యము ఉండవలెను. "పయోమ్బువచ్చేత్ తత్రాపి" అను సూత్రమందే పాలు, నీరు ప్రాజ్ఞుని సహాయములేక పెరుగుగాను, మామిడి, చింత మొదలైన ఫలముల రసములుగాను మార్పులను పొందలేవు అని చెప్పియుండగా, మరల దానినే ఎందుకు చెప్పుచున్నారు? అని సందేహించవలదు. ఆ సూత్రములో చెప్పిన సిద్ధాంతముపై ఇచ్చట కొంత ఆక్షేపమురాగా దానిని పరిహరించుటకు ఈ సూత్రము చెప్పబడినది. తత్రైవ – పయోంబుదృష్టాంతమందు– వ్యభిచారప్రదర్శనముకొరకు చెప్పబడినది. అనగా వెనుక ఎత్తబడిన శంకకు పరిహారముగా చెప్పబడినది. ॥ 4 ॥

॥ సి.సూ ॥ పురుషాశ్మవత్ ఇతి చేత్ తథాఽపి ॥ 2-2-5 ॥

సూత్రార్థము: పురుషాశ్మవత్ ఇతి చేత్= నేత్రదృష్టిలోపములేని కుంటివాని సహాయముతో అంధుడు కార్యమును చేయుటవలెను, అయస్కాంతమువద్ద ఇనుము కార్యము చేసినట్లుగను (పురుషుని సన్నిధిలో ప్రకృతి క్రియను చేయును) అన్నట్లైతే, ***తథా అపి***= అప్పుడుకూడ వ్యత్యాసమున్నది గనుక, (పురుషసన్నిధిమాత్రముచేత స్వతంత్ర ప్రకృతి పరిణామమును పొందుట శక్యము గాదు)

అథోచ్యేత – సాంఖ్యులు వారిసిద్ధాంతము ప్రకారము జీవుల చేరికతో అచేతనమైన ప్రకృతియు, చలనమును పొంది జగత్సృష్టికి కారణమగును అనుచున్నారు. వారి సిద్ధాంతమును ఇచ్చట చెప్పి నిరసించుచున్నారు.

మా పక్షమున ఆత్మ చైతన్యమాత్ర వపువు, జ్ఞానమాత్రస్వరూపము, క్రియారహితము, అనగా కార్యము చేయుటకు అనర్హము. ప్రధానముకూడ దృక్శక్తివికలము. అనగా చూచుటకు శక్తిలేని గ్రుడ్డివానివంటిది. అనగా జ్ఞానముకలవాడైనను నడవలేని కుంటివాడును, నడవగలిగినను చూడలేని గ్రుడ్డివాడును వంటివి పురుషుడు, ప్రకృతియు. అట్లు అయినను, పురుష(చేతన)సన్నిధానముచేత అనగా పురుషునితో చేరియుండుటచే ప్రధానము కార్యమును చేయప్రవర్తించుచున్నది. ఈ విధముగా లోకములో జరుగుటను చూచుచున్నాము. అనగా కుంటివానికి నడచుట సాధ్యము కాదు. అయినను వానికి దృష్టియుండుటచే తాను వెళ్ళదలచిన మార్గమును చూపగలడు. గ్రుడ్డివానికి వెళ్ళదలచిన మార్గము కనబడదు. కాని వానికి నడచుట సాధ్యమే. ఆ గ్రుడ్డివాడు కుంటివాని సన్నిధిచేత – కుంటివానిని గ్రుడ్డివాడు భుజములపై ఎక్కించుకొనినచో కుంటివాడు మార్గమును చూపుచు ఇద్దరును కలసి వెళ్ళదలచిన స్థలమునకు పోయి చేరుదురు. అదేవిధముగా, అయస్కాంతముచే ఆకర్షింపబడిన ఇనుపవస్తువు కదలినట్లే క్రియాశూన్యుడైన పురుషుడును, జ్ఞానశూన్యమైన ప్రకృతియు కలసి పరస్పరము వారివారి స్వభావములను ఉపయోగించుకొనుటచే

ప్రకృతిపురుషసంయోగకృతో జగత్సర్గః ప్రవర్తతే। యథోక్తమ్ – "పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య। పంగ్వన్ధవదుభయోరపి సంయోగః తత్కృతః సర్గః॥" (సాంఖ్య–21)ఇతి। పురుషస్య ప్రధానోపభోగార్థం కైవల్యార్థం చ పురుషసంనిధానాత్ ప్రధానం సర్గాదౌ ప్రవర్తతే ఇత్యర్థః। అత్రోత్తరమ్ – తథాపీతి। ఏవమపి ప్రధానస్య ప్రవృత్త్యసంభవః తదవస్థ ఏవ। పఙ్గోర్గమనశక్తివికలస్యాపి మార్గదర్శన తదుపదేశాదయః కాదాచిత్కాః విశేషాః సహస్రశః సన్తి; అన్ధోఽపి చేతనస్సన్ తదుపదేశాద్యవగమేన ప్రవర్తతే। తథా అయస్కాన్తమణేరపి అయ-స్సమీపాగమనాదయః సన్తి। పురుషస్య తు నిష్క్రియస్య న తాదృశా వికారాః సంభవన్తి। సంనిధానమాత్రస్య నిత్యత్వేన నిత్యసర్గప్రసఙ్గః, నిత్యముక్తత్వేన బన్ధాభావః, అపవర్గాభావశ్చ॥ 5॥

జగత్తుయొక్క సృష్టి జరిగినది.

పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య। పఙ్గ్వన్ధవత్ ఉభయోరపి తత్కృతస్సర్గః॥ (సాంఖ్య–21)

ఇచట ఉట్టంకించబడినకారికకు అర్థము – పురుషుడు ప్రధానమును అనుభవించుటకును, దుఃఖత్రయమునుండి విడివడుటకును – కైవల్యార్థం– పురుషసన్నిధానాత్ – చేతనునితో చేరియుండుటచే ప్రధానము సృష్ట్యాదులలో ప్రవర్తించు చున్నది.

భాష్యమ్ – అథ ఏతయోః ప్రధాన– పురుషయోః కిం హేతుః సంఘాతః? ఉచ్యతే – పురుషస్య ప్రధానేన సహ సంయోగో దర్శనార్థమ్। ప్రకృతి, మహదాదికార్యభూతపర్యన్తం పురుషః పశ్యతి ఏతదర్థం, ప్రధానస్యాపి – పురుషేణ సహ సంయోగః కైవల్యార్థమ్। స చ సంయోగః పఙ్గ్వన్ధ ఉభయోరపి ద్రష్టవ్యః। యథా ఏకః పఙ్గుః ఏకశ్చాన్ధః ఏతౌ ద్వావపి, గచ్ఛన్తౌ మహతా సామర్థ్యేనాటవ్యాం సార్థస్య స్వేనకృతాదుపప్లవాత్ స్వబన్ధుపరిత్యక్తౌ దైవాదితశ్చేతశ్చ చేరతుః। స్వగత్యా చ తౌ సంయోగముపయాతౌ పునస్తయోః స్వవచసోవిశ్వస్తత్వేన సంయోగో గమనార్థం దర్శనార్థం చ భవతి। అన్ధేన పఙ్గుః స్కన్ధమారోపితః, ఏవం శరీరారూఢపఙ్గుదర్శితేన మార్గేణ అన్ధో యాతి, పఙ్గుశ్చ అన్ధస్కన్ధారూఢః। ఏవం పురుషే దర్శనశక్తిరస్తి। పఙ్గువత్ న క్రియా, ప్రధానే క్రియాశక్తిరన్ధవత్ న దర్శనశక్తిః। యథా వా అనయోః పఙ్గ్వన్ధయోః కృతార్థవిభాగో భవిష్యతీప్సితస్థానప్రాప్త్యోః, ఏవం ప్రధానమపి పురుషస్య మోక్షం కృత్వా నివర్తతే, పురుషోఽపి ప్రధానం దృష్ట్వా కైవల్యం గచ్ఛతి, తయోః కృతార్థయోః విభాగో భవిష్యతి। కిఞ్చాన్యత్ – తత్కృతః సర్గః తేన సంయోగేన కృతస్తస్కృతః సర్గః – సృష్టిః। యథా స్త్రీపురుషసంయోగాత్ సుతోత్పత్తిస్తథా ప్రధానపురుషసంయోగాత్ సర్గస్యోత్పత్తిః॥ (21)

దీనికి సమాధానము చెప్పుచున్నారు – కుంటివాడు నడవలేనివాడైనను, చేతనుడుగనుక దారిని చూపి, దానిని చెప్పగలడు. గ్రుడ్డివాడును చేతనుడేగనుక, కుంటివాడు చెప్పినదానిని తెలుసుకొని దానిప్రకారము నడచుచు వెళ్ళును. అయస్కాన్తము ఇనుపవస్తువు సమీపమునకు వచ్చినపుడు ఇనుపవస్తువు అయస్కాన్తముచే ఆకర్షింపబడుచున్నది.

నీవు చెప్పు పురుషుడు క్రియాశూన్యుడు. వానికి వేరొకని సమీపమునకు వెళ్ళుట సంభవించదు. సన్నిధాన మాత్రముతో చెప్పినచో, – అనగా ఆత్మ విభువుగనుక, సమీపగమనాపేక్ష లేదే అన్నచో, అట్టి సన్నిధిమాత్రము నిత్యమై, నిత్యసర్గ–అనగా నిత్యసృష్టిప్రసంగము వచ్చును. పురుషుడు నిత్యముక్తుడు. కనుక బంధమునులేదు, అపవర్గమును లేదు. 5.

॥ సి. సూ ॥ అఙ్గిత్వానుపపత్తేశ్చ ॥ 2-2-6 ॥

గుణానాముత్కర్ష నికర్ష నిబన్ధనాఙ్గాఙ్గిభావాద్ధి జగత్ప్రవృత్తిః "ప్రతిప్రతిగుణాశ్రయవిశేషాత్ " (సాంఖ్య-16) ఇతి వదద్భిః భవద్భిః అభ్యుపగమ్యతే। ప్రతిసర్గావస్థాయాం తు సామ్యావస్థానాం సత్త్వరజస్తమసాం అన్యోన్యాధిక్య-న్యూనత్వాభావాత్ అఙ్గాఙ్గి భావానుపపత్తేః న జగత్సర్గ ఉపపద్యతే। తదాపి వైషమ్యాభ్యుపగమే నిత్యసర్గప్రసఙ్గః। అతశ్చ న ప్రాజ్ఞానధిష్ఠితం ప్రధానం కారణమ్ ॥ 6 ॥

॥ సి.సూ ॥ అన్యథా అనుమితౌ చ జ్ఞశక్తివియోగాత్ ॥ 2-2-7 ॥

దూషితప్రకారాతిరిక్తప్రకారాన్తరేణ ప్రధానానుమితౌ చ ప్రధానస్య జ్ఞాతృత్వశక్తివియోగాత్ త ఏవ దోషాః ప్రాదుష్యుః। అతః న కథఞ్చిదప్యనుమానేన ప్రధానసిద్ధిః ॥ 7 ॥

॥ సి.సూ ॥ అభ్యుపగమేపి అర్థాభావాత్ ॥ 2-2-8 ॥

అనుమానేన ప్రధానసిద్ధ్యభ్యుపగమేఽపి ప్రధానేన ప్రయోజనాభావాత్ త తదనుమాతవ్యమ్। "పురుషస్య

॥ సి.సూ.॥ అంగిత్వానుపపత్తేశ్చ ॥ 2-2-6 ॥

సూత్రార్థము: అఙ్గిత్వానుపపత్తేః చ = గుణములలో నొకదాని(గొప్పతనముచే వచ్చు) అంగిత్వము కుదరకపోవుటచే కూడ (స్వతంత్రప్రకృతి జగత్కారణము కానేరదు).

సత్త్వ, రజస్, తమోగుణములలో ఉత్కర్షాపకర్షములను – హెచ్చు తగ్గులు కారణముగాగల అంగాంగిభావముచే ఒక్కొక్క గుణమును ఆశ్రయించి కలుగుచున్న విశేషములచేత జగత్తుయొక్క ప్రవృత్తి "ప్రతిప్రతిగుణాశ్రయవిశేషాత్" అని చెప్పు మీచే అంగీకరింపబడినది. ప్రళయదశలో సామ్యావస్థములైన సత్త్వరజస్తమస్సులకు అన్యోన్యాధిక్యన్యూన భావములు (ఎక్కువ తక్కువలు) లేవుగనక – అగాంగిభావము లేకపోవుటచేత జగత్సృష్టి లేకపోవలెను. అట్టి దశలోకూడ వైషమ్యమును ఒప్పుకొనినచో విశేషహేతువేమియు లేదుగనుక, ఎల్లప్పుడును సృష్టియే జరుగవలసివచ్చుచుండును. కనుక, ప్రాజ్ఞునిచే అనధిష్ఠితమైన ప్రధానము కారణము కానేరదు. 6॥

॥ సి.సూ ॥ అన్యథా అనుమితౌ చ జ్ఞశక్తివియోగాత్ ॥ 2-2-7 ॥

సూత్రార్థము : **అన్యథానుమితౌ చ** = వేరువిధముగా ప్రధానమును అనుమానించినను, **జ్ఞశక్తివియోగాత్**= జ్ఞానముగల శక్తి లేనందున (ప్రధానము జగత్కారణము కానేరదు.)

వెనుక దూషింపబడిన ప్రకారమును వదలి, వేరొకవిధముగా ప్రధానమును అనుమించినను ప్రధానమునకు జ్ఞాతృత్వసిద్ధి లేనందున వెనుక చెప్పిన దోషము వచ్చియే తీరును. జ్ఞాతృత్వమున్నచోగదా సంకల్పముచే అధిష్ఠానరనిరపేక్ష ప్రవృత్తి ఉపపత్తిమత్తగును.

అది లేనందున (జ్ఞాతృత్వము లేనందున)నిత్యసృష్టిప్రసంగము వచ్చును. అచేతనమగుటచే ప్రాజ్ఞాధిష్ఠితత్వము వచ్చి చేరును. అందుచే కష్టపడి మరియొకవిధముగా అనుమానప్రమాణముచే ప్రధానమునకు జగత్కారణత్వమును కట్టబెట్టుదమని ప్రయత్నించినను అది సిద్ధించదు. 7

॥ సి.సూ ॥ అభ్యుపగమేపి అర్థాభావాత్ ॥ 2-2-8 ॥

సూత్రార్థము : అభ్యుపగమే అపి= (అనుమానముచే ప్రధానము సిద్ధించుచున్నది అని) అంగీకరించినను,

దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య (సాంఖ్య.2) ఇతి ప్రధానస్య ప్రయోజనం పురుషభోగోపవర్గావభమతౌ; తౌ చ న సంభవతః। పురుషస్య చైతన్యమాత్రవపుషో భోగః, తద్వియోగరూపః అపవర్గశ్చ న సంభవతి। ఏవంరూపస్యైవ ప్రకృతిసంనిధానాత్ తత్పరిణామ విశేషసుఖదుఃఖ-దర్శనరూపభోగసంభావనాయాం ప్రకృతిసన్నిధానస్య నిత్యత్వేన కదాచితపి అపవర్గో న సేత్స్యతి॥ 8॥

॥ సి. సూ. ॥ విప్రతిషేధాచ్చ అసమఞ్జసమ్ ॥ 2-2-9 ॥

విప్రతిషిద్ధం చేదం సాంఖ్యానాం దర్శనమ్। తథాహి - ప్రకృతేః పరార్థత్వేన దృశ్యత్వేన భోగ్యత్వేన చ ప్రకృతేః భోక్తారం, అధిష్ఠాతారం ద్రష్టారం సాక్షిణం చ పురుషమభ్యుపగమ్య ప్రకృత్యైవ సాధనభూతయా తస్య కైవల్యమపి ప్రాప్యం వదన్త ఏవ, తస్య నిత్యనిర్వికారచైతన్యమాత్రస్వరూపతయా అకర్తృత్వం కైవల్యం చ స్వరూపమేవాహుః, తత ఏవ బన్ధమోక్షసాధనానుష్ఠానం మోక్షశ్చ ప్రకృతేరేవ ఇత్యాహుః ఏవంభూత నిర్వికా-రోదాసీనపురుషసన్నిధానాత్ ప్రకృతేః ఇతరేతరాధ్యాసేన సర్గాదిప్రవృత్తిం పురుషభోగాపవర్గార్థత్వం చాహుః,

---

అర్థాభావాత్ = దానివలన ఎట్టి ప్రయోజనమును కలుగుట లేదు గనుక (దానిని అనుమానించకూడదు).

"పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య"(సాం.కా. 2) ప్రకృతికి పురుషుని దృష్టి కలుగుటకును, ఆ విధముగనే పురుషునకు కైవల్యార్థము తాపత్రయములేనిస్థితి కలుగుటకును పురుషుని భోగాపవర్గములు కలుగుట ప్రధానముయొక్క ప్రయోజనము అని చెప్పుచున్నారు. ఇవి సంభవింపనేరవు. చైతన్యమాత్రస్వరూపుడైన పురుషుడు నిష్క్రియుడు, నిర్వికారుడు, నిర్మలుడు. అందుచే నిత్యముక్తుడు. ఇట్టి స్వరూపమున్నవానికి ధర్మాధ్యాసముచే ప్రకృతి దర్శనరూపభోగమును, తన్నివృత్తిరూపమైన (ప్రకృతివియోగరూపమైన) అపవర్గమును సంభవించదు. ఇట్టి ప్రకృతిసన్నిధానముచే దాని పరిణామవిశేషసుఖదుఃఖదర్శనరూపభోగము సంభవించదే అన్నచో ప్రకృతియొక్క సన్నిధానము నిత్యము గనుక ఎప్పుడును అపవర్గమే సిద్ధించదు. కనుక ప్రయోజనమేమియు లేనందున ప్రధానసాధనానుమానము వ్యర్థము. 8.

నిత్యనిర్వికారమైయున్నను, భోగాపవర్గములను అంగీకరించుచున్నాము అను శంక రాగా చెప్పుచున్నారు -

॥ సి.సూ ॥ విప్రతిషేధాచ్చ అసమఞ్జసమ్ ॥ 2-2-9 ॥

సూత్రార్థము : **విప్రతిషేధాత్ చ**= ఒకదానినొకటి వ్యతిరేకించుచు చెప్పుటచేత కూడ, **అసమఞ్జసమ్** = (సాంఖ్యమతము) కుదరనిదే యగును.

సాంఖ్యదర్శనమందు ఒకదానితో నొకటి విభేదించుచు అనేకవిషయములు చెప్పబడినవియని చెప్పి, తథా హి అని ప్రారంభించి దానిని వివరించి చెప్పుచున్నారు. ప్రకృతి పరార్థముగను, దృశ్యముగను, భోగ్యముగను ఉన్నది. పురుషుడు (జీవుడు) ప్రకృతిని అనుభవించువానిగను (భోక్తగను) అధిష్ఠాతగను (స్వతంత్రునిగను), ద్రష్టగను, సాక్షిగను, యున్నాడు అని అంగీకరించినట్లు చెప్పుచున్న మీరు అపవర్గసాధనభూతమైన ప్రకృతివల్లనే పురుషునికి కైవల్యమును ప్రాప్యము అని చెప్పుచున్నారు. ఇట్లు చెప్పుచునే పురుషుడు నిత్య, నిర్వికార, చైతన్యమాత్రస్వరూపునిగా యున్నందుననే అతడు కర్తకాడు, కైవల్యమును స్వరూపమే అనుచున్నారు. అందుచేతనే బంధమోక్షసాధనానుష్ఠానమును, మోక్షమును ప్రకృతికే అని అనుచున్నారు. ఇటువంటి నిర్వికారపురుషసన్నిధానముచే ప్రకృతియొక్క ఇతరేతర అధ్యాసముచే జీవుని

"సఙ్ఘాతపరార్థత్వాత్ త్రిగుణాదివిపర్యయాదధిష్ఠానాత్। పురుషోఽస్తి భోక్తృభావాత్ కైవల్యార్థం ప్రవృత్తేశ్చ॥" (సాంఖ్య 17), "తస్మాచ్చ విపర్యాసాత్ సిద్ధం సాక్షిత్వమస్య పురుషస్య। కైవల్యం మాధ్యస్థం ద్రష్టృత్వం అకర్తృభావశ్చ॥"

అకర్తృత్వము ప్రకృతికిని, ప్రకృతియొక్క కర్తృత్వము జీవునికిని తోచునపుడు సృష్ట్యాదులలో ప్రవృత్తికూడ పురుషునికి భోగాపవర్గములను చెప్పుచున్నారు. అనగా

సంఘాతపరార్థత్వాత్ త్రిగుణాదివిపర్యయాదధిష్ఠానాత్।

పురుషోస్తి భోక్తృభావాత్ కైవల్యార్థప్రవృత్తేశ్చ ॥ (సాం.కా-17)

భాష్యమ్ - ఏవమార్యాద్వయేన ప్రధానస్యాంస్తిత్వం అవగమ్యతే। ఇతరశ్చోత్తరం పురుషాస్తిత్వ ప్రతిపాదనార్థ మాహ। యదుక్తం "వ్యక్తావ్యక్తజ్ఞవిజ్ఞానాన్మోక్షః ప్రాప్యత" ఇతి తత్ర వ్యక్తాదనన్తరమవ్యక్తం పఞ్చభిః కారణైరధిగతం వ్యక్తవత్। పురుషోంపి సూక్ష్మస్తస్యాధునానుమితాస్తిత్వం ప్రతిక్రియతే। అస్తి పురుషః కస్మాత్? సంఘాతపరత్వాత్। యోంయం మహదాదిసంఘాతః స పురుషార్థ ఇత్యనుమీయతే అచేతనత్వాత్ పర్యఙ్కవత్। యథా పర్యఙ్కః ప్రత్యేకం గాత్రోత్పలపాదపీఠతూలీప్రచ్ఛాదనపటోపధాన సంఘాతః పరార్థో న హి స్వార్థః పర్యఙ్కస్య, న హి కిఞ్చిదపి గాత్రోత్పలాద్యవయవాన్ పరస్పరం కృత్యమస్తి। అతో అవగమ్యతేంస్తి పురుషోయః పర్యఙ్కే శేతే, యస్యార్థం పర్యఙ్కస్తత్పరార్థమ్। ఇదం శరీరం పఞ్చానాం మహాభూతానాం సఙ్ఘాతో వర్తతే, అస్తిపురుషో యస్యేదం భోగ్యం శరీరం భోగ్యగహదాదిరూపం సముత్పన్నమితి। ఇతశ్చాత్మాస్తి - త్రిగుణాదివిపర్యయాత్। యదుక్తం పూర్వస్యామార్యాయాం త్రిగుణ మవివేకి విషయః ఇత్యాది, తస్మాత్ విపర్యయాత్। యథోక్తం "తద్విపరీతస్తథా చ పుమాన్" అధిష్ఠానాత్। యథేహ లఙ్ఘనప్లవనధావన సమర్థైశ్చైర్యుక్తో రథః సారథినాధిష్ఠితః ప్రవర్తతే, తథాత్మాంధిష్ఠానాచ్ఛరీరమితి। తథా చోక్తం షష్టితన్త్రే - "పురుషాధిష్ఠితం ప్రధానం ప్రవర్తతే"। అతోంస్త్యాత్మా- భోక్తృభావాత్ యథా మధురామ్లలవణకటుతిక్తకషాయ షడ్రసోపబృంహితస్య సంయుక్తస్యాన్నస్య సాధ్యతే, ఏవం మహదాదిలిఙ్గస్య భోక్తృత్వాంభావాదస్తి స ఆత్మా యచ్చేదం భోగ్యం శరీరమితి। ఇతశ్చ కైవల్యార్థం ప్రవృత్తేశ్చ। కేవలస్య భావం కైవల్యం, తన్నిమిత్తం యతః సర్వో విద్వానవిద్వాంశ్చ సంసార-సన్తానక్షయమిచ్ఛతి। ఏవమేభి ర్హేతుభికస్యాత్మా శరీరవ్యతిరిక్తః॥ (17)

పురుషుడు ఉన్నాడు అనువిషయమును ఈ కారికచే స్థాపించుచున్నారు. 1. సంఘాతపరార్థత్వాత్= మహదాది సంఘాతములు అచేతనములు గనుక, అవి పురుషునికొరకే యున్నవి. కనుక పురుషుడున్నాడని పర్యంకమువలె సిద్ధించుచున్నది. పర్యంకమనగా పరుపు(మెత్త), తలగడ(దిండు), దుప్పటి మొదలైనవాటితో నున్నది. అవి ఒకదానినొకటి అనుభవించుట లేదు. పురుషుడు అనుభవించుటకొరకే పర్యంకము అనగా పడక ఉన్నది. అందుచే పురుషుడు ఒకడున్నాడు అని తెలియుచున్నది. అదేవిధముగా పంచమహాభూతసంఘాతముచే- కలసియుండుటచే, వచ్చిన శరీరము జీవునికి భోగ్యభూతమైయుండుటచే, దానిని అనుభవింపచేయుటకు పురుషుడు ఒకడున్నాడని తెలియుచున్నది. 2.త్రిగుణాది విపర్యయాత్ - త్రిగుణము - అవివేకి, వివేకి, పురుషుడు. అందుచేతను. 3. అధిష్ఠానాత్ - గుఱ్ఱములు పూన్చబడిన రథము అధిష్ఠాతయైన సారథిచేత ఎట్లు నడుపబడుచున్నదో, అట్లే ఆత్మచే అధిష్ఠితమై శరీరము కార్యములను చేయుచున్నది. పురుషాధిష్ఠితం ప్రధానం ప్రవర్తతే అని చెప్పియున్నారు. అందుచేతనుకూడ. 4. భోక్తృత్వాత్ - షడ్రసోపేతమైన అన్నమును భుజించువాడున్నట్లు భోగ్యమైన మహదాదులను (శరీరములను)అనుభవించుచు ఆత్మయున్నది అని తెలియుచున్నది. అందుచేతను. 5. కైవల్యార్థం ప్రవృత్తేశ్చ - కేవలస్య భావః కైవల్యం. ప్రకృతిసంబంధము అనునది

(సాంఖ్య 16-19) ఇతి। పురుషవిమోక్షనిమిత్తం తథా ప్రవృత్తిః ప్రధానస్య (సాం. 57) ఇత్యుక్త్వా, ఏవమాహుః -

లేకుండ కేవలునిగానుండుట కొరకు ప్రవర్తించుటచేతను. అందరును సంసారసంధానక్షయమును కోరుచున్నారుగనుక కైవల్యముకొరకు ప్రవర్తించుటచేతను శరీరముకంటెను ఆత్మ ఒకటి యున్నది అని తెలియుచున్నది అందురు.

ఈ కారికలో కైవల్యార్థప్రవృత్తి పురుషునికి చెప్పబడుట గమనీయము.

వ్యక్తావ్యక్త - విజ్ఞానముచే మోక్షమును పొందుచున్నాడని చెప్పబడియుండుటచే వ్యక్తమును - ప్రధానమును గురించి చెప్పినచో, అవ్యక్తమైన పురుషుడు ఉన్నాడనునది అయిదుకారణములచేత తెలియవచ్చుచున్నదని అందురు. పురుషుడున్నాడు అని దేనివలన తెలియుచున్నది? అన్నచో- సంఘాతపరార్థత్వాత్- మహదాదిసంఘాతములు పురుషుని కొరకే యున్నవి అని అనుమానింపబడుచున్నది. అచేతనముగా నుండుటచే పర్యంకము -పడుకవలె. పడుక అనునది పురుషునికొరకే(జీవునికొరకే) యున్నది. స్వప్రయోజనమునకు కాదుగదా! అందుచే పర్యంకము పురుషునికొరకే యుండుటచే పడుకమీద పండుకొను పురుషుడు ఒకడున్నాడు అని తెలియుచున్నది. ఇదేవిధముగా, పంచభూతముల సంఘాతరూపముగా నుండుటచే సృష్టింపబడిన ఈ శరీరమును అనుభవించుటకు పురుషుడొకడు ఉన్నాడని తెలియుచున్నది. పైగా, త్రిగుణాది విపర్యయాత్ - ప్రకృతికి చెప్పబడిన లక్షణమునకు విపర్యయముగానుండుటచే పురుషుడు ఉన్నాడని తెలియుచున్నది. తద్విపరీతస్తథాచ పుమాన్ అని వెనుకనే చెప్పియున్నారు. అధిష్ఠానాత్- గుఱ్ఱము పూన్చబడిన రథమునకు సారథిచే- అధిష్ఠితచే ఎట్లు నడుపబడుచున్నదో, అదేవిధముగ ఆత్మ అధిష్ఠానముగా నుండుటచే శరీరము కార్యమునందు ప్రవర్తించుచున్నది. ఉక్తం చ- షష్ఠీతన్త్రం అను గ్రంథమందు పురుషాధిష్ఠితం ప్రధానం ప్రవర్తతే- అని చెప్పియున్నారు. ఇందువలనకూడా ఆత్మ ఉన్నదని తెలియుచున్నది. కైవల్యార్థం ప్రవృత్తేశ్చ - విద్వాంసుడు, అవిద్వాంసుడు అందరును మోక్షమును కోరుచున్నారు. దానికొరకు ప్రవర్తింపచేయుటచేతకూడ పురుషుడొకడు ఉన్నాడని తెలియవచ్చుచున్నది.

తస్మాచ్చ విపర్యాసాత్ సిద్ధం సాక్షిత్వమస్య పురుషస్య।
కైవల్యం, మాధ్యస్థమ్ ద్రష్టృత్వం అకర్తృభావశ్చ॥ 19 ॥

భాష్యమ్ - 'అకర్తా పురుష' ఇత్యేతదుచ్యతే - తస్మాచ్చ విపర్యాసాత్। తస్మాచ్చ యథోక్త త్రైగుణ్యవిపర్యాసా ద్విపర్యయాత్ - నిర్గుణః, పురుషో, వివేకీ, భోక్తేత్యాదిగుణానాం పురుషస్య యో విపర్యాస ఉక్తస్తస్మాత్, సత్త్వరజస్తమసః కర్తృ భూతేషు సాక్షిత్వం సిద్ధం పురుషస్యేతి యోऽయమధికృతో బహుత్వం ప్రతి। గుణా ఏవ కర్తారః ప్రవర్తన్తే, సాక్షీ న ప్రవర్తతే। నాపి నివర్తత ఏవ। కిఞ్చాన్యాత్, కైవల్యం- కేవలభావః। కైవల్యం అన్యత్వమిత్యర్థః। త్రిగుణేభ్యః కేవలః అన్యః। మాధ్యస్థం- మధ్యస్థభావః। పరివ్రాజకవత్ మధ్యస్థః పురుషః। యథా కశ్చిత్ పరివ్రాజకో గ్రామీణేషు కర్షణార్థేషు ప్రవృత్తేషు కేవలో మధ్యస్థః, పురుషోऽప్యేవం గుణేషు ప్రవర్తమానేషు న ప్రవర్తతే, తస్మాత్ ద్రష్టృత్వమకర్తృభావశ్చ। యస్యాన్మధ్యస్థః తస్మాద్ దృష్టా, తస్మాదకర్తా పురుషస్తేషాం కర్మణామితి, సత్త్వరజస్తమాంసి త్రయో గుణాః కర్మ కర్తృభావేన ప్రవర్తన్తే, న పురుషః। ఏవం పురుషస్యాస్తిత్వం చ సిద్ధమ్ ॥ (19)

ఈ కారికలో పురుషుడు అకర్త అని చెప్పుచున్నారు. తస్మాచ్చ విపర్యాసాత్ - త్రిగుణుడు, పురుషుడు, వివేకి, భోక్త) ఇత్యాది గుణములకు వ్యతిరేకమైన - భిన్నమైన గుణములైన సత్త్వరజస్తమస్సులు. తస్మాత్ అనుటచే, త్రిగుణం, అవివేకి, విషయః సామాన్యం, అచేతనం ప్రసవధర్మి, వ్యక్తం, తథా ప్రధానం- వ్యక్తమనబడు ప్రధానము, త్రిగుణం

"తస్మాన్న బధ్యతేऽద్ధా న ముచ్యతే నాపి సంసరతి కశ్చిత్। సంసరతి బధ్యతే ముచ్యతే చ నానాశ్రయా ప్రకృతిః" (సాంఖ్య62)ఇతి। తథా "తస్మాత్ తత్సంయోగాత్ అచేతనం చేతావదివ లిఙ్గమ్। గుణకర్తృత్వే చ తథా కర్తేవ

– సత్త్వరజస్తమాంసి త్రయో గుణాః యస్యేతి – మూడు గుణములున్నది. విచక్షణాజ్ఞానములేనిదియు, విషయం – భోగ్యమును, సామాన్యం – అందరిచేతను అనుభవింపబడగలదియును, అచేతనం– చైతన్యము లేనిదియు, ప్రసవధర్మి– ఎల్లప్పుడును మారుచుండునదియును అయి యున్నది అని పదకొండవ శ్లోకములో చెప్పబడినది. తస్మాత్ అనుటచేత ఆవిషయమంతయు ఇచ్చట గ్రహింపబడవలెను. తస్మాచ్చ విపర్యాసాత్– వాటన్నిటికి వ్యతిరిక్తమైనదియగుటచేత అనగా, మూడుగుణములు లేకపోవుట, వివేకము గలిగియుండుట, విషయముగా– భోగ్యము కాకుండుట, పరిణామములు లేకుండుట, చైతన్యము కలిగినవాడగుట అను విపరీతధర్మములను గలవాడగుటచేత అస్య పురుషస్య– ఈ పురుషునికి, సాక్షిత్వం– సాక్షిగానుండుట అను గుణముగలిగియుండుట, కైవల్యం– తాపత్రయములు లేనిస్థితియైన కైవల్యము, మాధ్యస్థం– మధ్యస్థునిగా నుండు స్వభావము, ద్రష్టృత్వం – చూచువానిగానుండుట, అకర్తృభావాచ్చ– కర్తగాకుండుట సిద్ధించుచున్నదనియు, జడమైన ప్రధానమునకు ప్రవృత్తి యున్నది.

వత్సవివృద్ధి నిమిత్తం క్షీరస్య యథా ప్రవృత్తిః అజ్ఞస్య।
పురుషవిమోక్షనిమిత్తం తథా ప్రవృత్తిః ప్రధానస్య॥ 57

భాష్యమ్ – అత్రోచ్యతే – అచేతనం ప్రధానం, చేతనః పురుషః ఇతి "మయా త్రిషు లోకేషు శబ్దాదిభిర్విషయైః యోజ్యోऽన్తే మోక్షః కర్తవ్య" ఇతి కథం చేతనవత్ ప్రవృత్తిః? సత్యం। కిన్తు అచేతనానామపి ప్రవృత్తిః దృష్టా, నివృత్తిశ్చ యస్మాదిత్యాహ। యథా తృణోదకం గవా భక్షితం క్షీరభావేన పరిణమ్య వత్సవివృద్ధిం కరోతి, పుష్టే చ వత్సే నివర్తతే, ఏవం పురుషవిమోక్షనిమిత్తం ప్రధానస్యేతి, అజ్ఞస్య ప్రవృత్తిరితి॥ (57)

వత్సవివృద్ధినిమిత్తత్వం–దూడ పెరుగుటకు, అజ్ఞస్య– అచేతనమైన, క్షీరస్య– పాలయొక్క, ప్రవృత్తిః– వ్యాపారము, యథా జాయతే– ఎట్లు కలుగుచున్నదో, తథా– అట్లే, పురుషవిమోక్షనిమిత్తం – ప్రతిపురుషుడు మోక్షమును పొందుటకు, ప్రధానస్య– ప్రధానముయొక్క ప్రవృత్తిః– వ్యాపారము, జాయతే– కలుగుచున్నది. చేతనునివలె వస్తువుకూడ, ప్రయోజనమును ఉద్దేశించి ప్రవర్తననివర్తనములు ఉండుట మనము లోకములో చూచుచున్నాము. గోవు గడ్డిని తిని, నీటిని త్రాగి వచ్చినచో, అవి పాలుగా పరిణమించి, వత్స–దూడయొక్క వివృద్ధినిమిత్తం– పెరుగుటను కలిగించుచున్నది. దూడ పెరిగి పెద్దదైనతరువాత, అది గడ్డిని, నీటిని త్రాగి పాలుగా మార్చుటలేదు. అదేవిధముగా, పురుషుడు తాపత్రయములనుండి విడుబడుటకు అజ్ఞస్య– ప్రధానవృత్తి యున్నది అని చెప్పి,

తస్మాత్ న బధ్యతేద్ధా న ముచ్యతే నాపి సంసరతి కశ్చిత్।
సంసరతి, బధ్యతే, ముచ్యతే చ నానాశ్రయా ప్రకృతిః॥ (62)

భాష్యమ్ – "పురుషో ముక్తః", "పురుషః సంసారీ"తి నోదితే ఆహ – తస్మాత్– కారణాత్ పురుషో న బధ్యతే, నాపి ముచ్యతే, నాపి సంసరతి, యస్మాత్ కారణాత్ ప్రకృతిరేవ నానాశ్రయా– దేవమానుషతిర్యగ్యోన్యాశ్రయా బుద్ధ్యహఙ్కార తన్మాత్రేన్ద్రియభూతస్వరూపేణ బధ్యతే, ముచ్యతే, సంసరతి చేతి। అథ ముక్త ఏవ స్వభావాత్ స సర్వగతశ్చ కథం సంసరతి?। అప్రాప్తప్రాపణార్థం సంసరణమితి తేన పురుషో బధ్యతే, పురుషో ముచ్యతే, పురుషస్సంసరతీతి వ్యపదిశ్యతే,

భవత్యుదాసీనః॥ (సాంఖ్య 20,21) పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య। పంగ్వన్ధవదుభయోరపి

యేన సంసారిత్వం విద్యతే। సత్వపురుషాన్తరజ్ఞానాత్తత్త్వం పురుషస్యాభివ్యజ్యతే। తదభివ్యక్తౌ కేవలః శుద్ధః ముక్తః స్వరూపప్రతిష్ఠ పురుష ఇతి। అథయది పురుషస్య బన్ధో నాస్తి, తతో మోక్షోపినాస్తి? అత్రోచ్యతే– ప్రకృతిరేవాత్మానం బధ్నాతి, మోచయతి చ, యత్ర సూక్ష్మశరీరం తన్మాత్రకం, త్రివిధకరణోపేతం తత్త్రివిధేన బన్ధేన బధ్యతే। ఉక్తఞ్చ– ప్రాకృతేన చ బన్ధన, తథా వైకారికేణ చ। దక్షిణేన తృతీయేన బద్ధో నాన్యేన ముచ్యతే॥ తత్ సూక్ష్మం ధర్మాధర్మసంయుక్తమ్॥ (62)

తస్మాత్ – పురుషుడు స్వతః ముక్తుడు గనుక, కశ్చిత్ – ఎవడును, అద్ధా– నిజముగ, న బధ్యతే– బంధింపబడుట లేదు. న ముచ్యతే – మోక్షమును పొందుట లేదు. నాపి సంసరతి– జననమరణములను పొందుటయు లేదు. ప్రకృతిః ప్రకృతియే (ప్రధానమే) నానాశ్రయా– దేవమనుష్యాదులను అనేకములుగా నుండి, సంసరతి– జననమరణాదులను పొందుచున్నది, బధ్యతే – బంధమును పొందుచున్నది, ముచ్యతే – మోక్షమును పొందుచున్నది అని అనుచున్నారు.

పురుషుడు కర్తకాడు అన్నచో, ధర్మం కరిష్యామి, అధర్మం న కరోమి అని ఎట్లు భావించును? కథం అధ్యవసాయం కరోతి? ఒక కార్యమును చేయునపుడు దీనిని నేను కోరి చేయుచున్నాను అను అనుభవముండుటచేత చైతన్యమున్ను, ప్రయత్నమున్ను ఒకనికే ఉన్నట్లు తెలియుచున్నది. సాంఖ్యసిద్ధాంతమందు ఎవడు చేతనుడో వానిని కర్తగా చెప్పుట లేదు. ఏది కర్తయో అది చైతన్యవంతముకాదు. వెనుక చెప్పినట్లుగా కర్తయు, చేతనుడును ఒకడే అనునది సిద్ధించుచున్నదే అను ఆక్షేపము రాగా సమాధానమును చెప్పుచున్నారు –

'తస్మాత్ తత్సంయోగాత్ అచేతనం చేతనావదివ లిఙ్గమ్।

గుణకర్తృత్వే చ తథా కర్తేవ భవత్యుదాసీనః॥ (సాంఖ్య 20,)

భాష్యమ్ – యస్మాదకర్తా పురుషస్తత్ కథమధ్యవసాయం కరోతి – ధర్మం కరిష్యామి, అధర్మం న కరిష్యామీ'త్యతః కర్తా భవతి, న చ కర్తా పురుషః, ఏవముభయథా దోషః స్యాదితి। అత ఉచ్యతే– ఇహ పురుషశ్చేతనావాన్; తేన చేతనావభాస సంయుక్తం మహదాదిలిఙ్గం చేతనావదివ భవతి। యథా లోకే ఘటః శీతసంయుక్తః శీతః, ఉష్ణసంయుక్తః ఉష్ణః, ఏవం మహదాది లిఙ్గం తస్య సంయోగాత్ – పురుష సంయోగాత్ – చేతనావదివ భవతి। తస్మాద్గుణా అధ్యవసాయం కుర్వన్తి, న పురుషః। యద్యపి లోకే "పురుషః కర్తా, గన్తేత్యాది" ప్రయుజ్యతే, తథాప్యకర్తా పురుషః। కథమ్? గుణకర్తృత్వే చ తథా కర్తేవ భవతి ఉదాసీనః। గుణానాం కర్తృత్వే సతి, (తథా)। ఉదాసీనోఽపి పురుషః కర్తేవ భవతి న కర్తా। అత్ర దృష్టాన్తో భవతి, యథాఽచౌరశ్చౌరేః సహ గృహీతశ్చౌర ఇత్యవగమ్యతే, ఏవం త్రయో గుణాః కర్తారః తైః సంయుక్తః పురుషోఽకర్తోఽపి కర్తా భవతి, కర్తృసంయోగాత్। ఏవం వ్యక్తావ్యక్తజ్ఞానాం విభాగో విఖ్యాతః, యద్విభాగాన్మోక్షప్రాప్తిరితి॥ (20)

తస్మాత్ – చైతన్యమున్ను, కర్తృత్వమున్ను వేరువేరుస్థలములలో ఉన్నట్టు నిశ్చయించుటచేత, అచేతనం– చైతన్యము లేని, లిఙ్గం– మహదాదులు, తత్సంయోగాత్–చేతనుని చేరికచేత, చేతనావదివ –చైతన్యమున్నదానివలె యున్నది. అనగా లోకములో ఘటము మొదలైనవి నీటిలో ఉన్నచో చల్లగను, అగ్నిసంబంధమును పొందినచో వేడిగను అయినట్లుగా, చేతనసంబంధముచే మహదాదులు చేతనునివలె యగుచున్నవి. కనుక, గుణములు అధ్యవసాయము చేయుచున్నవే తప్ప పురుషుడు కాడు, సత్వాది గుణములలో కర్తృత్వమున్నను, ఉదాసీనః– కర్తకానేరని పురుషుడు, తత్ సంయోగాత్ – కర్తయైన గుణములతో చేరియున్నందున కర్తవలె, భవతి– అగుచున్నాడు. (అనగా, లోకములో

సంయోగః తత్కృతః సర్గః॥" ఇతి। సాక్షిత్వద్రష్టృత్వభోక్తృత్వాదయో నిత్యనిర్వికారస్య అకర్తురుదాసీనస్య కైవల్యైకస్వరూపస్య న సంభవన్తి। ఏవంరూపస్య తస్య సమూలభ్రమోఽపి న సంభవతి; అధ్యాసభ్రమయోరపి వికారత్వాత్। ప్రకృతేశ్చ తౌ న సంభవతః; తయోశ్చేతనధర్మత్వాత్। అధ్యాసో హి నామ చేతనస్య అన్యస్మిన్ అన్యధర్మానుసంధానమ్। స చ చేతనధర్మో వికారశ్చ। న చ పురుషస్య ప్రకృతిసంనిధిమాత్రేణ అధ్యాసాదయః సంభవన్తి, నిర్వికారత్వాదేవ। సంభవన్తి

దొంగకానివాడు, దొంగవానితో కలసియున్నచో, వానినికూడ దొంగ అనియే అందురు. అట్లే కర్తయైన త్రిగుణములతో చేరియుండినందున కర్తకాని పురుషుడును కర్త అనబడుచున్నాడు)

పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య ॥
పఙ్గ్వన్ధవత్ ఉభయోరపి సంయోగః తత్కృతః సర్గః ॥

ప్రకృతియు, పురుషుడును వాటికి పరస్పరేచ్ఛలేకుండ కలసియుండవు. ఆ యపేక్షయు పరస్పరము ఉపకార్య, ఉపకార భావము లేకుండ సంభవించదన్నచో, అపేక్ష కలుగుటకు కారణమైన ఉపకారమును చెప్పుచున్నారు – ప్రధానస్య – ప్రకృతికి పురుషునియొక్క దర్శనార్థం– కటాక్షము ప్రసరించుటకును, తథా– అట్లు, పురుషస్య – పురుషునికి, కైవల్యార్థం– తాపత్రయమునుండి విడివడుటకును, పఙ్గ్వన్ధవత్– కుంటివాడు గ్రుడ్డివాడును, ఒకరికొకరు ఉపయోగపడినట్లు, సంయోగః– కలయిక సంభవించుచున్నది. సర్గః– ప్రపంచసృష్టికూడ, తత్కృతః– ప్రకృతిపురుషులు –వీరి కలయికచే సంభవించుచున్నది.

ఒక అడవిలో కుంటివాడొకడు, (క్రియాశక్తిరహితుడు) తనను నగరమునకు ఎవరైనను తీసుకొని పోవుదురేమో యని ఎదురుచూచుచున్నట్లు ఉన్నాడు. అదే అడవిలో కంటిచూపులేని గ్రుడ్డివాడొకడు (దృక్శక్తి లేనివాడు), ఇచ్చటినుండి నగరమునకు నన్ను ఎవరైనను తీసుకొని పోవుదురేమోయని ఎదురుచూచుచుండెను. ఈవిధముగా తలంచుచున్న వారిరువురును సందర్భవశమున ఒకరితోనొకరు చేరిరి, అప్పుడు కుంటివాడు గ్రుడ్డివాని భుజములపైనెక్కి, దారిచూపు చుండగా, గ్రుడ్డివాడు కుంటివానిని మోయుచు, కుంటివాడుచూపిన దారిలో గ్రుడ్డివాడు నడచి వెళ్ళుచున్నాడు. ఈవిధముగా ఇద్దరును నగరమును చేరిరి. అదేవిధముగా, క్రియాశక్తిరహితుడైన పురుషుడు శరీరమందున్నచో, అతని సంబంధముచే దృక్శక్తిలేని (జ్ఞానశూన్యమైన) ప్రకృతి కర్తగానుండి సృష్ట్యాదివ్యాపారములను చేయుచున్నది అనుచున్నారు.

సాక్షిత్వము, ద్రష్టృత్వము, భోక్తృత్వము, మొదలైనవాటిచే నిత్యనిర్వికారుడై అకర్తగను, ఉదాసీనునిగను కైవల్యైకస్వరూపునిగను ఉన్న పురుషునకు ఎప్పుడును సంభవించకపోవుట నిజమేకాని అధ్యాసముచే భ్రమము కలుగుచున్నదని చెప్పుట కుదరదు. అధ్యాసము, భ్రమము రెండును వికారములే యగుటచే, (ఒకేవిధమైన మార్పులగుటచే) నిత్యావికారుడైన పురుషునికి సంభవించవు. ప్రకృతికిని, అధ్యాసభ్రమములు చేతనధర్మములుగనుక సంభవించవు. అధ్యాసమనునది చేతనుడు వేరొకద్రవ్యముయొక్క ధర్మములను తాను కలిగియున్నట్లు అనుసంధానము చేసికొనుట – భావించుటయే. **చేతనధర్మో వికారశ్చ** – అనగా అధ్యాసము చేతనధర్మముగనుక, ఇది ప్రధానమునకు సంభవించదు. వికారరూపము గనుక, ఆత్మకు సంభవించదు. నిర్వికారుడైన పురుషునికి ప్రకృతిసన్నిధానమాత్రముచే (కలసియున్నందుననే) వికారము సంభవించదు. మార్పు – అనగా వికారము సంభవంచును అనగా పురుషుడు, ప్రకృతియు ఎల్లప్పుడును కలసియే యుండుటచే నిత్యముగనే సృష్టించవలసివచ్చును. సన్నిధి అనునది అకించిత్కరము (ప్రయోజనము లేనిది) అని విలక్షణత్వాధికరణమందే చెప్పితిమి. ప్రకృతియే సంసరించుచున్నది అనగా జననమరణములను పొందుచున్నది. బధ్యతే – బంధమును పొందుచున్నది. ముచ్యతే – మోక్షమును (విడివడుటను) పొందుచున్నది. అన్నచో, నిత్యముక్తుడైన

చేత్ – నిత్యం ప్రసజ్యేరన్। సంనిధేః అకిఞ్చిత్కరత్వఞ్చ। "న విలక్షణత్వాత్ "(2-1-4) ఇత్యత్ర ప్రతిపాదితమ్॥

ప్రకృతిరేవ సంసరతి బధ్యతే ముచ్యతే చేత్ – కథం నిత్యముక్తస్య పురుషస్య ఉపకారిణీ సా ఇత్యుచ్యతే? వదన్తి హి "నానావిధైరుపాయైః ఉపకారిణ్యనుపకారిణః పుంసః। గుణవత్యగుణస్య సతః తస్యార్థమపార్థకం చరతి (సాంఖ్య-60) ఇతి। తథా ప్రకృతిర్యేన పురుషేణ యథా స్వభావా దృష్టా, తస్మాత్ పురుషాత్ తదానీమేవ నివర్తత ఇతి చాహుః, "రజ్జస్య దర్శయిత్వా నివర్తతే నర్తకీ యథా నృత్తాత్। పురుషస్య తథాऽऽత్మానం ప్రకాశ్య వినివర్తతే ప్రకృతిః॥"

పురుషునికి ప్రకృతి ఏవిధముగా ఉపకారిణిగా చెప్పబడుచున్నది?

"నానావిధైరుపాయైః ఉపకారిణ్యనుపకారిణః పుంసః।

గుణవత్యగుణస్య సతః తస్యార్థమపార్థకం చరతి॥ (60)

భాష్యమ్॥ కథం కోవాऽస్యా నివర్తకో హేతుః ?। తదాహ – నానావిధైరుపాయైః, ప్రకృతిః పురుషస్యోపకారిణో, అనుపకారిణః పుంసః। కథమ్? దేవమానుషతిర్యగ్భావేన సుఖదుఃఖమోహాత్మకభావేన ఏవ నానావిధైరుపాయైరాత్మానం ప్రకాశ్య – "అహమన్యా", "త్వమన్య"ఇతి నివర్తతే। సతో – నిత్యస్య, తస్యార్థమపార్థకం చరతి – కురుతే। యథా కశ్చిత్ పరోపకారీ సర్వస్యోపకురుతే నాత్మనః ప్రత్యుపకారమీహతే, ఏవం ప్రకృతిః పురుషార్థం చరతి – కరోత్యపార్థకమ్। పశ్చాదుక్తమాత్మానం ప్రకాశ్య నివర్తతే॥(60)

తస్మాత్ కథం కోవా అస్య నివర్తక హేతుః – వీరియందు నివృత్తి ఎట్లు జరుగుచున్నది? లేక నివృత్తిని కలిగించుటకు కారణమేమి? అను ప్రశ్నరాగా, సమాధానమును చెప్పుచున్నారు. అనుపకారిణః – ప్రత్యుపకారమును చేయని, పుంసః – పురుషునికి, నానావిధైః – పలువిధములైన, ఉపాయైః – సాధనములచే ప్రకృతి, ఉపకారిణీ –మంచిని చేయుటయు, అగుణస్య– గుణములు లేనివాడైన సతః– పురుషునివిషయములో గుణవత్– మంచిగుణము గలదిగా వ్యవహరించుచున్న ప్రకృతి, తస్యార్థం–ఆ పురుషుని ప్రయోజనము కొరకును, అపార్థకం–తనకు ఏవిధమైన ప్రయోజనమునులేక, చరతి–ప్రవర్తించుచున్నది. అనగా ఇతరులకు ఉపకారమును చేయువాడు అందరకును ఉపకరించు చున్నాడు. అతడు తనకు ప్రత్యుపకారమును ఎదురుచూచుట లేదు. ఇట్లు ప్రకృతి తనకు ఎట్టి ప్రయోజనమును లేకనే పురుషునికి చరతి – ప్రవర్తించుచున్నది. తరువాత ఆత్మను ప్రకాశింపచేసి నివృత్తిని పొందుచున్నది.

తథా – ఆవిధముగనే, ప్రకృతి తనకు ఏ పురుషునిచే ఎటువంటి స్వభావముగలదిగా చూడబడుచున్నదో, ఆ పురుషునినుండి అప్పుడే దూరమగుచున్నది అని చెప్పుచున్నారు.

రజ్జస్య దర్శయిత్వా నివర్తతే నర్తకీ తథా నృత్యాత్।

పురుషస్య తథాత్మానం ప్రకాశ్య నివర్తతే ప్రకృతిః॥ 59

భాష్యమ్ – కిఞ్చాన్యత్ – యథా నర్తకీ శృఙ్గారాదిరసైః రతిహాసాదిభావైశ్చ నిబద్ధాని గీతవాదిత్రనృత్యాని రఙ్గస్య దర్శయిత్వా కృతకార్యాన్నృత్యాన్నివర్తతే, తథా ప్రకృతిరపి పురుషస్యాత్మానం ప్రకాశ్య బుద్ధ్యహఙ్కారతన్మాత్రేన్ద్రియ మహాభూతభేదేన నివర్తతే॥ (59)

ఈ శ్లోకమున ప్రకృతి తనంతట తాను నివర్తించుచున్నది అనబడుచున్నది. నర్తనము చేయు స్త్రీ సభలోనున్నవారికి నర్తించి చూపి ఎట్లు నాట్యమునుండి నివర్తించుచున్నదో అట్లే ప్రకృతి పురుషునికి తనను ప్రపంచరూపముగాను,

(సాంఖ్య59), "ప్రకృతేః సుకుమారతరం న కిఞ్చిదస్తీతి మే మతిర్భవతి। యా, 'దృష్టాస్మీ'తి పునర్నదర్శనముపైతి పురుషస్య" (సాంఖ్య61) ఇతి – తదప్యసఙ్గతమ్॥ పురుషో హి నిత్యముక్తత్వాత్ నిర్వికారత్వాత్ న తాం కదాచిదపి పశ్యతి, నాధ్యస్యతి చ; స్వయం చ స్వాత్మానం న పశ్యతి, అచేతనత్వాత్। పురుషస్య స్వాత్మదర్శనం స్వదర్శనమితి నాధ్యవస్యతి చ; స్వయమచేతనత్వాత్; పురుషస్య చ దర్శనరూపవికారాసంభవాత్। అథ సన్నిధిమాత్ర మేవ దర్శనమిత్యుచ్యతే – సన్నిధేర్నిత్యత్వేన నిత్యదర్శనప్రసఙ్గః ఇత్యుక్తమ్। స్వరూపాతిరిక్త కాదాచిత్కసన్నిధిరపి నిత్యనిర్వికారస్య నోపపద్యతే। కిఞ్చ మోక్షహేతుస్తు స్వసంనిధానరూపమేవ దర్శనం చేత్ – బన్ధహేతురపి తదేవేతి

పురుషునికంటె వేరైనదిగను చూపించి, నివృత్తిని పొందుచున్నది అనియు,

ప్రకృతేః సుకుమారతరం న కిఞ్చిదస్తీతి మే మతిర్భవతి।

యా దృష్టాస్మీతి పునర్న దర్శనముపైతి పురుషస్య॥ 61.

భాష్యమ్ – నివృత్తే చ కిం కరోతీత్యాహ। లోకే ప్రకృతేః సుకుమారతరం న కిఞ్చిదస్తీత్యేవం మే మతిర్భవతి, యేన పరార్థ ఏవ మతిరుత్పన్నా। కస్మాత్ ? అహమనేన పురుషేణ సుకుమారతరం దృష్టాస్మీత్యస్య పుంసః పునర్దర్శనం నోపైతి। పురుషస్యాదర్శన ముపయాతీత్యర్థః। తత్ర సుకుమారతరం వర్ణయతి। కేచిదీశ్వరం కారణం బ్రువతే –

"అజ్ఞో జన్తురనాశోయమాత్మనః సుఖదుఃఖయోః।

ఈశ్వరప్రేరితో గచ్ఛేత్ స్వర్గం నరకమేవ వా"॥

అపరే స్వభావకారణికాం బ్రువతే – కేన శుక్లీకృతా హంసా మయూరా కేన చిత్రితాః। స్వభావేనైవ – ఇతి। అత్ర సాఙ్ఖ్యాచార్యా ఆహుః – నిర్గుణత్వాదీశ్వరస్య కథం సగుణత ప్రజా జాయేరన్। కథం వా పురుషాన్నిర్గుణాదేవ ? తస్మాత్ ప్రకృతేర్యుజ్యతే। యథా శుక్లేభ్యస్తన్తుభ్యః శుక్ల ఏవ పటో భవతి, కృష్ణేభ్యః కృష్ణ ఏవ ఇతి। ఏవం త్రిగుణాత్ ప్రధానాత్ త్రయో లోకాస్త్రిగుణాః సముత్పన్నా ఇతి గమ్యతే। నిర్గుణ ఈశ్వరః సగుణానాం లోకానాం తస్మాదుత్పత్తియుక్తేతి। అనేనపురుషో వ్యాఖ్యాతః తథా కేషాంచిత్ మతే కాలః కారణమితి। ఉక్తం చ –

కాలః పచతి భూతాని, కాలః సంహరతే జగత్।

కాలః సుప్తేషు జాగర్తి కాలో హి దురతిక్రమః॥

వ్యక్తావ్యక్తపురుషాస్త్రయః పదార్థాః తేన కాలోఽన్తర్భూతోఽస్తి। స హి వ్యక్తః సర్వకర్తృత్వాత్ కాలస్యాపి ప్రధానమేవ కారణమ్। స్వభావోప్యత్రైవ లీనః। తస్మాత్ కాలో న కారణమ్। నాపి స్వభావ ఇతి। తస్మాత్ ప్రకృతిరేవ కారణమ్, న ప్రకృతేః కారణాన్తరమస్తీతి। న పుర్దర్శనముపయాతి పురుషస్య। అతః ప్రకృతేః సుకుమార తరం – సుభోగ్యతరం, న కిఞ్చిదీశ్వరాది కారణమస్తీతి మే మతిర్భవతి। తథా చ లోకే రూఢమ్॥ (61)

నృత్యం చేయుచున్న స్త్రీలు సభలో నృత్యముచేసి కనిపింపచేసి తిరిగి వెళ్లిపోయినను, దానిని మరల చూడవలెనని సభలోనివారు ఆశించినచో వారి ఆశననుసరించి తిరిగి నృత్యముచేసినట్లుగ, ప్రకృతికూడ పురుషుడికి తన స్వరూపమును ప్రకాశింపజేసి, వెనుకకు పోయిన తరువాత తిరిగి ప్రవృత్తిని పొందవచ్చునని సందేహము వచ్చినపుడు చెప్పుచున్నారు – ప్రకృతికంటెను సుకుమారతరమైనది మరేదియు లేదని నా అభిప్రాయము.

ఎందుకనగా, పురుషునిచేత చూడబడునదిగా యున్నాను అను కారణముచే తిరిగి పురుషుని దృష్టిని పొందుట లేదు. అనగా వివేకసాక్షాత్కారము కలిగినతరువాత ప్రకృతి పురుషుని దృష్టిని తిరిగి పొందదు. (పురుషునికి ప్రకృతి

నిత్యవద్ బన్ధో మోక్షశ్చ స్యాతామ్॥ అయథాదర్శనం బన్ధహేతుః; యథావత్స్వరూపదర్శనం మోక్షహేతురితి చేత్ ఉభయవిధస్యాపి దర్శనస్య సంనిధానరూపతానతిరేకాత్ సదా ఉభయప్రసఙ్గ ఏవ। సన్నిధేః అనిత్యత్వే, తస్య హేతుః అన్వేషణీయః, తస్యాపీత్యనవస్థా। అథ ఏతద్దోషపరిజిహీర్షయా స్వరూపసద్భావ ఏవ సన్నిధిరితి – తదా స్వరూపస్య నిత్యత్వేన నిత్యవద్బన్ధమోక్షౌ। అతః ఏవమాదేః విప్రతిషేధాత్ సాఙ్ఖ్యానాం దర్శనం అసమఞ్జసమ్॥

యేఽపి కూటస్థనిత్యనిర్విశేషస్వప్రకాశచిన్మాత్రం బ్రహ్మ అవిద్యాసాక్షిత్వేన అపారమార్థికబన్ధ మోక్షభాగితి వదన్తి – తేషామపి ఉక్తనీత్యా అవిద్యాసాక్షిత్వ – అధ్యాసాద్యసంభవాత్ అసామఞ్జస్యమేవ; ఇయాంస్తు విశేషః – సాఙ్ఖ్యాః జననమరణప్రతి నియమాదివ్యవస్థాసిద్ధ్యర్థం పురుషబహుత్వమిచ్ఛన్తి; తే తదపి నేచ్ఛన్తీతి సుతరాం

సంబంధము కలుగుట లేదని తాత్పర్యము.) ఇట్లు చెప్పుటయు సంగతము కాదు. ప్రకృతిదర్శనమనగా పురుషకర్తృకమో, స్వాత్మకర్తృకము అనియో చెప్పుటకు వీలులేదు. పురుషుడు నిత్యముక్తుడు. నిర్వికారుడు. అందుచే ఆ ప్రకృతిని ఎప్పుడును చూచుట లేదు. అధ్యాసమును పొందుట లేదు. ప్రకృతియు అచేతనమగుటచే తనను చూడదు. పురుషుని స్వాత్మదర్శనమును తాను స్వదర్శనముగా అధ్యాసమును పొందుచున్నదనియు చెప్పుటకు లేదు. స్వయముగా అచేతనమగుటచేత పురుషునికి దర్శనరూపవిచారము సంభవించదు. సన్నిధిమాత్రమే (అనగా ప్రకృతియు పురుషుడును కలసియుండుటను) దర్శనమని చెప్పుదుమన్నచో, సన్నిధి అనునది స్వరూపముకంటెను వేరుకాదని అనుచున్నావా? స్వరూపముకంటెను వేరని అనుచున్నావా? స్వరూపానతిరిక్తం – అనగా వేరైనది కాదు అన్నట్లైతే సన్నిధి నిత్యముగా ఎల్లప్పుడును కలసియే యుండుటచేత నిత్యదర్శనప్రసంగము వచ్చునని వెనుకనే చెప్పియున్నాము. స్వరూపాతిరిక్త కాదాచిత్క సన్నిధి అనుచున్నాము అన్నను, నిత్యమైయుండుటచే కాదాచిత్కసన్నిధి చెప్పుట కుదరదు. నిర్వికారముగా ఉండుటచేత ఎప్పుడో చేరుచున్నది అనియును చెప్పుట కుదరదు. కిఞ్చ – అంతేకాక, మోక్షమును పొందుటకు హేతువేమి అన్నచో స్వసంపన్నరూపమేవ దర్శనం అనుచున్నారు, అట్లైనచో,బంధహేతువును అదియే గనుక, బంధము, మోక్షముకూడ నిత్యముగనే రావలెను. ఇట్లు చెప్పుట సరిగాదు. అయథా దర్శనం–యథార్థమును మారుగా చూచుటయే బంధహేతువు. యథావత్ (ఉన్నది ఉన్నట్లుగా) చూచుట మోక్షహేతు అని చెప్పితిమిగదా అన్నచో రెండువిధములైన దర్శనమునకును సన్నిధానరూపతయనునది వేరుగా లేనందున ఎల్లప్పుడును బంధమోక్షప్రసంగము వచ్చును. సన్నిధియనునది అనిత్యమనుచున్నామన్నచో, దానికి కారణమును వెదకవలెను. ఏదో ఒక విధమైన కారణమును చెప్పినచో అట్లు చెప్పుటకు కారణమును (హేతువును) చెప్పవలసి వచ్చును. ఇట్టు చెప్పుచు పోయినచో అనవస్థ – అంతులేకపోవుట యగును. ఈ దోషమునకు పరిహారము చెప్పబోయినవారై స్వరూపసద్భావమే సన్నిధి అన్నచో అప్పుడు స్వరూపము నిత్యము గనుక, ఎల్లప్పుడును బంధమోక్షములను చెప్పవలసివచ్చును కనుక, ఇట్లు పలువిధములైన విప్రతిపత్తులు ఉండుటచే సాంఖ్యుల దర్శనము అసమంజసము.

సాంఖ్యమతమును నిరసించుటకు ప్రసక్తానుప్రసక్తముగా శంకరుల పక్షముకూడ అసమంజసమే అని యేఽపి అని ఆరంభించి ప్రసాదించుచున్నారు. వారు కూటస్థ నిత్య నిర్విశేషస్వప్రకాశచిన్మాత్రబ్రహ్మము అవిద్యాసాక్షిత్వేన అపారమార్థిక బంధమోక్షభాక్ – బంధమోక్షములను పొందుచున్నది అనుచున్నారు. వీరికిని వెనుక సాంఖ్యపక్షమందు చెప్పినరీతిలోనే అవిద్యాసాక్షిత్వము, అధ్యాసాదులు సంభవించవు గనుక అసామంజస్యమే – సమంజసము కానేరదు.

అసామఞ్జస్యమ్ । యత్తు ప్రకృతేః పారమార్థ్య అపారమార్థ్యవిభాగేన వైషమ్యముక్తమ్ – తదయుక్తమ్; పారమార్థికత్వేఽపి అపారమార్థికత్వేఽపి నిత్యనిర్వికారస్వప్రకాశైకరసచిన్మాత్రస్య స్వవ్యతిరిక్తసాక్షిత్వాద్యనుపపత్తేః। అపారమార్థికత్వే తు తస్యాః దృశ్యత్వబాధ్యత్వాభ్యుపగమాత్ సుతరాం అసఙ్గతమ్।

ఔపాధికభేదవాదేఽపి ఉపాధిసంబంధినో బ్రహ్మణః అయమేవ స్వభావ ఇతి ఉపాధిసంబంధాద్యనుపపత్తేః అసామఞ్జస్యం పూర్వమేవోక్తమ్ ॥ 49॥

॥ ఇతి రచనానుపపత్త్యధికరణమ్ ॥ 1 ॥

॥ మహద్దీర్ఘాధికరణమ్ ॥ 2-2-2 ॥

అనగా, నిర్వికారమైన బ్రహ్మమునకు అవిద్యానుభవమో, అధ్యాసమో సంభవించదని అర్థము. పైగా, అధికముగా – ఇయాంస్తు విశేషః అని ఆరంభించి బహువిధదూషణములను చెప్పుచున్నారు. సాంఖ్యులు జననమరణసుఖదుఃఖాదుల వ్యవస్థ సిద్ధించుటకు పురుషబహుత్వమును – ఒక్కొక్క శరీరములో ఒక్కొక్కడు ఉన్నాడని అంగీకరింతురు. వీరు దానినికూడ అంగీకరించలేదు. కనుక, చాల అసామంజస్యము – ప్రకృతిలో పారమార్థప్రకృతి అనియు, అపారమార్థప్రకృతి అనియు విభాగమును చేసి వైషమ్యమును మార్పుగా చెప్పియున్నారు. ఈవిధముగా చెప్పుట యుక్తము కాదు. పారమార్థికమని చెప్పినను, అపారమార్థికమని చెప్పినను, నిత్యమై, నిర్వికారమై స్వప్రకాశైకరసచిన్మాత్రమునకు స్వవ్యతిరిక్త – తనకంటె వేరైన– సాక్షిత్వాదులు లేనందున అపారమార్థికత్వమునందు దానికి దృశ్యత్వబాధ్యత్వములు అంగీకరించుటచేత అసంగతములు. అనగా, యత్ అవిద్యావిరోధి, తదేవ సాక్షి అని చెప్పు వచనము అసంగతమని అర్థము. యద్వా – లేక, అవిద్యానుభవరూపదర్శనమును, తద్బాధకధర్మవికారము. అది నిర్వికారునికి ఉపపత్తిమత్తుకానేరదు అని ఔపాధిక భేదమును అంగీకరించును. భాస్కరులపక్షమున ఉపాధిసంబంధమున్న బ్రహ్మమునకు అయమేవ స్వభావః– నిత్యనిర్వికారత్వనిర్హేతుకత్వ స్వభావము – కనుక ఉపాధిసంబంధాద్యనుపపత్తేః అసామఞ్జస్యమ్ అనుదానిని ముందే చెప్పియున్నాము. అనగా, హేయప్రత్యనీకకల్యాణైకతానత్వశ్రుతివిరోధము అభిప్రేతము.

రచనానుపపత్త్యధికరణము సమాప్తము.

॥ మహద్దీర్ఘాధికరణము ॥ 2-2-2 ॥

సంగతి: ప్రధానకారణవాదము యుక్త్యాభాసమూలకమును విప్రతిషిద్ధములుగను యుండుటచేత అసమంజసమని వెనుక చెప్పిరి. ఇప్పుడు ఈ అధికరణములో పరమాణుకారణవాదము కూడ అసమంజసమే అనుచున్నారు.

అథవా – సాంఖ్యులు ఈశ్వరుని అంగీకరించనందున వారిమతమున ఈశ్వరానధిష్ఠితమైన ప్రధానముచే జగత్తును సృష్టించుటకు సాధ్యముకాదందురు. ఈశ్వరుని అంగీకరించిన వైశేషికుల మతమున ఈశ్వరప్రేరితమైన పరమాణువులకు ప్రాజ్ఞాధిష్ఠితత్వము ఉండుటచే జగత్ప్రవృత్తి (జగత్తును సృష్టించుట) సంభవించును గనుక, పరమాణుకారణ వాదములో ప్రవృత్త్యనుపపత్తిరూపదోషము లేనందున పరమాణుకారణవాదపక్షము ప్రామాణికమగునను ఆశంకను పరిహరించుటకు ఈ అధికరణమును చెప్పుచున్నారు.

శైవులును, ప్రధానకారణవాదులే. సాంఖ్యమతనిరసనము తరువాత శైవసిద్ధాంతమునే నిరసింపవలెను. ఆ తరువాతనే పరమాణుకారణవాదులను నిరసించుట యుక్తమగును. అయినను, శైవులు అత్యంతవేదబాహ్యులుగనుక,

॥ సి.సూ ॥ మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమణ్డలాభ్యామ్ ॥ 2-2-10 ॥

ప్రధానకారణవాదస్య యుక్త్యాభాసమూలతయా విప్రతిషిద్ధత్వాచ్చ అసామఞ్జస్యముక్తమ్; సంప్రతి పరమాణుకారణవాదస్యాపి అసామఞ్జస్యం ప్రతిపాద్యతే – మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమణ్డలాభ్యాం – ఇతి। అసమఞ్జస మితి వర్తతే। వాశబ్దః చార్థే। హ్రస్వపరిమణ్డలాభ్యాం ద్వ్యణుకపరమాణుభ్యాం మహద్దీర్ఘవత్ త్ర్యణుకోత్పత్తివాదవత్ అన్యచ్చ తదభ్యుపగతం సర్వం అసమఞ్జసమ్; పరమాణుభ్యో ద్వ్యణుకాదిక్రమేణ జగదుత్పత్తివాదవత్ అన్యదప్యసమఞ్జస మిత్యర్థః। తథా హి – తన్తుప్రభృతయో హి అవయవాః స్వాంశైః షడ్భిః పార్శ్వైః సంయుజ్యమానాః అవయవినం

వేదబాహ్యులందరను నిరసించిన తరువాతనే వారిని నిరసించుట యుక్తమేయగును.

విషయము : పరమాణుకారణవాదియైన వైశేషికుల పక్షమును గురించినది.

వైశేషికమతమును సంగ్రహముగా వివరింతుము –

వైశేషికదర్శనమను తర్కసూత్రమును రచించిన కణాదమహర్షి పరమాణువే జగత్కారణమందురు. రెండు పరమాణువులు ఒకదానితోనొకటి కలిసినచో ద్వ్యణుకము సృష్టియైనది. అనగా సృష్టికాలమున అదృష్టవశముచే పరమాణువులలో క్రియ కలుగుచున్నది. దానిచే మరియొక పరమాణువుతో అది చేరుచున్నది. ఒకదానితో నొకటి చేరిన పరమాణువులనుండి ద్వ్యణుకము సృష్టమైనది. మూడు అణువులు చేరినచో త్ర్యణుకము సృష్టమగుచున్నది. ఇట్లు ఇంకను ఇంకను చేరగా, పృథ్వి, జలము, తేజస్సు, వాయువు సృష్టింపబడుచున్నవి. నాలుగు భూతములకును కారణములైన నాలుగు రకములైన పరమాణువులును నిత్యములు – సృష్టింపబడునవి కావు. అవి అవయవములున్నవి కావు. నశించనివి. వాటికి గంధము, రసము, రూపము స్పర్శము మొదలైన గుణములున్నవి. వాటినుండి, ద్వ్యణుకాదులను కార్యములలో క్రమముగా వాటికి తగిన గుణములు కలుగుచున్నవి. అదృష్టము, ఈశ్వరుడు అను కారణములున్నవి. కారణములైన పరమాణువులకును కార్యములైన ద్వ్యణుకాదులకును సంబంధమున్నది. దానికి సమవాయమని పేరు. గుణములకును వాటికి ఆధారములైన ద్రవ్యములకును కూడ ఆ సమవాయమే సంబంధమన్నట్లంతయు వారు చెప్పుదురు.

సంశయము: సత్త్వదశనుపొందిన జీవుల అదృష్టముతోచేరిన పరమాణువులు జగత్కారణములగుచున్నవా? లేదా?

॥సి.సూ ॥ మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమణ్డలాభ్యామ్ ॥ 2-2-10 ॥

ఇక **సూత్రార్థము** వ్రాయబడుచున్నది – **హ్రస్వపరిమండలాభ్యాం**– ద్వ్యణుకపరమాణువులనుండి, **మహద్దీర్ఘవద్వా**– (క్రమముగా) త్ర్యణుకము, ద్వ్యణుకము రెండును ఉండుట కుదరకపోయినట్లే, (అసమఞ్జసమ్– నైయాయిక, వైశేషికుల ఇతరసిద్ధాంతములును అసమంజసములే, కుదరనివే). అసమంజసం అను పదము అనువర్తించు చున్నది. సూత్రార్థములోనున్న **వా** శబ్దము చకారార్థములో అనగా సముచ్చయార్థమున గ్రహింపబడుచున్నది. అన్యశ్చ అని అర్థము. **హ్రస్వపరిమణ్డలాభ్యాం** – హ్రస్వమ్ – ద్వ్యణుకము. పరిమండలం– పరమాణువు. పరిమండలంచ హ్రస్వం చ అని ద్వంద్వసమాసము. అల్పాచ్తరం పూర్వం అను సూత్రమునుబట్టి పూర్వనిపాతము. అందుచే హ్రస్వపరి– మండలం అని అయినది. పరిమండలమునుండి ద్వ్యణుకము, ద్వ్యణుకమునుండి త్ర్యణుకము పుట్టుచున్నవని చెప్పబడి నందున ఆ క్రమముననుసరించి పరిమండలం చ హ్రస్వం చ అని పదములను మార్చి ద్వంద్వసమాసము చెప్పబడినది.

ఉత్పాదయన్తి। పరమాణవోపి స్వకీయైః షడ్భిః పార్శ్వైః సంయుజ్యమానా ఏవ ద్వ్యణుకాదీనాం ఉత్పాదకా భవేయుః। అన్యథా పరమాణూనాం ప్రదేశభేదాభావే సతి సహస్రపరమాణుసంయోగేపి ఏకస్మాత్ పరమాణోః అనతిరిక్త-పరిమాణతయా అణుత్వహ్రస్వత్వమహత్త్వదీర్ఘత్వాది అసిద్ధిః స్యాత్। ప్రదేశభేదాభ్యుపగమే పరమాణవోపి సాంశాః స్వకీయైరంశైః, తే చ స్వకీయైరంశైః ఇత్యనవస్థా। న చ వాచ్యమ్ – అవయవాల్పత్వమహత్త్వాభ్యాం హి సర్షప-మహీధరయోః వైషమ్యమ్; పరమాణోరపి అనన్తావయవత్వే అవయవానన్త్యసామ్యాత్ సర్షపమహీధరయోః వైషమ్యాసిద్ధేః

రెండు పరమాణువులనుండి ద్వ్యణుకమును, మూడు ద్వ్యణుకములనుండి త్ర్యణుకమును పుట్టినట్లు వారి మతము. అందుచే హ్రస్వాదులలో ఏకత్వము వివక్షితముకాదు. మహద్దీర్ఘవత్ – త్ర్యణుకోత్పత్తివాదమువలె (ఇచ్చట త్ర్యణుకగ్రహణము – ద్వ్యణుకమును చెప్పుట ద్వ్యణుకస్యాపి ఉపలక్షణం – ద్వ్యణుకమునుకూడ చెప్పినట్లుగా గ్రహించవలెను) ఇట్లు త్రిభిః ద్వ్యణుకైః త్ర్యణుకస్య, పరమాణుభ్యాం ద్వ్యణుకస్య ఆరంభవాదం అని అర్థమును గ్రహించవలెను. ఇట్లు అర్థమును చెప్పుకొనకపోయినచో, హ్రస్వపరిమణ్డలాభ్యాం మహత్ దీర్ఘవత్ అని సూత్రముండుటచే ద్వ్యణుకమునుండి త్ర్యణుకము సృష్టింపబడుచున్నట్లు పరమాణువునుండి త్ర్యణుకము సృష్టింపబడుచున్నట్లు తోచును. కార్యత్వ ఉపలక్షణత్వము ఇకముందు చెప్పబోవుచున్నారు. మహత్, దీర్ఘ శబ్దములు భావప్రధానపరములు. మహత్వం, దీర్ఘత్వం చ అని. మహత్, దీర్ఘ శబ్దములకు "పంచానాం వటానాం సమాహారః పంచవటీ" అనినట్లు సమాహారద్వంద్వసమాసమును చెప్పవలెను. మహతాం దీర్ఘాణాం సమాహారః మహద్దీర్ఘం – మహత్ దీర్ఘత్వాత్ మహత్ దీర్ఘ శబ్దాత్ అరశాద్యచి మహత్ దీర్ఘశబ్దః – పరిమాణవిశిష్టద్రవ్యవాచి. అణుత్వ, హ్రస్వత్వములు ద్వ్యణుకధర్మములు. మహత్వదీర్ఘత్వములు త్ర్యణుకధర్మములు. భావప్రధానాభ్యాం మహత్ దీర్ఘాభ్యాం తత్ గుణకం త్ర్యణుకం లక్ష్యతే.

అన్యచ్చ – వారు అంగీకరించినవి అన్నియు అసమంజసములు – దుష్టములు అని అర్థము. అనగా పరమాణువులనుండి ద్వ్యణుకాదిక్రమముగా జగదుత్పత్తివాదము వలె అన్యత్సర్వం – ఇతరములన్నియు అసమంజసములు అని అర్థము.

పరమాణువులనుండి ద్వ్యణుకోత్పత్తికి అనుపపత్తిని దేనిచే చెప్పుచున్నారు అన్నచో, "తథాహి" అని ప్రారంభించి దాని కారణమును వివరించుచున్నారు. పటమును సృష్టించుటకు కావలసిన తంతువులు మొదలైన అవయవములు ప్రత్యేకములు. వేరువేరుగానున్న తంతువులు తమ మూడు పార్శ్వములతో, క్రింది, మధ్య, చివరి భాగములతో) ఇతర తంతువులతో ఆరింటి ప్రక్కలతోను చేరినవిగా అవయవియైన పటము (వస్త్రము) మొదలైనవి సృష్టింపబడుచున్నవి. ఇట్లే పరమాణువులును స్వకీయ– వాటియొక్క ఆరుప్రక్కలతోను(నాలుగుప్రక్కలు, క్రింది, మీది భాగములు కలసి ఆరు ప్రక్కలు) కలసియే ద్వ్యణుకాదులకు ఉత్పాదకములుగా కావలెను. ఇట్లు ఒప్పుకొననిచో, పరమాణువునకు ప్రదేశభేదము లేదన్నచో వెయ్యి పరమాణువులు చేరినను, ఒక పరమాణువుయొక్క పరిమాణముకంటెను అధికపరిమాణముగలదిగాకాదు గనుక అణుత్వహ్రస్వత్వ,మహత్వదీర్ఘత్వములు మొదలైనవి సిద్ధించవు. ప్రదేశభేదమునొప్పుకొనినచో పరమాణువులుకూడ సాంశములే యగును. అనగా, అంశములో కూడినవే యగును పరమాణువుయొక్క అంశమునకు అంశము, దానికి అంశము అని అనవస్థ ఏర్పడును అవయవములు తక్కువగానున్న వస్తువులు చిన్నవిగనున్నవి. ఆవగింజకు అవయవములు తక్కువ. మేరుపర్వతమునకు అవయవములు అధికాధికములు. దానివలన అది చాల పెద్దదిగానున్నది. ఇట్లు చిన్నదిగా నుండుటకును, పెద్దదిగానుండుటకును అవయవాల్పత్వబహుత్వములే కారణమగును. పరమాణువులకును

అవయవాపకర్షకాష్ఠా అవశ్యాభ్యుపగమనీయా -ఇతి । పరమాణూనాం ప్రదేశభేదాభావే సతి ఏకపరమాణు-పరిమాణాతిరేకీ అప్రథిమా న జాయతేతి సర్షపమహీధరయోరేవ అసిద్ధేః ॥ కిం కుర్మ ఇతి చేత్ - వైదికః పక్షః పరిగృహ్యతామ్।

యత్తు పరైః బ్రహ్మకారణవాదదూషణపరిహారపరమిదం సూత్రం వ్యాఖ్యాతమ్; తదసఙ్గతమ్; పునరుక్తం చ; బ్రహ్మకారణవాదే పరోక్తాన్ దోషాన్ పూర్వస్మిన్ పాదే పరిహృత్య పరపక్షప్రతిక్షేపోహ్యస్మిన్ పాదే క్రియతే। చేతనాత్ బ్రహ్మణో జగదుత్పత్తిసంభవశ్చ "న విలక్షణత్వాత్" (2-1-4) ఇత్యత్రైవ ప్రపఞ్చితః। అతః హ్రస్వపరిమణ్డలాభ్యాం మహద్దీర్ఘాణు హ్రస్వోత్పత్తివత్ అన్యచ్చ తదభ్యుపగతం సర్వం అసమఞ్జసమిత్యేవ సూత్రార్థః॥ ॥ 10 ॥

అనంతావయవత్వము నంగీకరించినచో అనంతావయవసామ్యముచే మేరుసర్షపములకు (మేరుపర్వతము, ఆవగింజలకు) వ్యత్యాసము లేకపోవలసివచ్చును. కనుక, అవయవములకు ఒకచోట చివర చెప్పవలెను. **ఇతి న వాచ్యమ్** - అని చెప్పవలదు. పరమాణువులకు ప్రదేశభేదము లేదనినచో, ఒక పరమాణువు పరిమాణముకంటె అధికముగా ఒక బరువు ఉండనేరదు. కనుక సర్షపము, మహీధరము అనునవి సిద్ధించవు. అందుచే పరమాణువులకును సాంశత్వము నంగీకరించవలెను. ఇట్లు వైషమ్యధర్మము సిద్ధించుటకు నిరవయవత్వము చెప్పబడినది. సర్షపమహీధరములకు ధర్మి సిద్ధించుటకు సావయవత్వము చెప్పబడినది. ఉభయతః పాశా రజ్జుః - అనగా సావయవత్వమును అంగీకరించినచో వైషమ్యము సిద్ధించదు. నిరవయవత్వమునంగీకరించినచో నిరవయవచ్ఛేదధర్మి సిద్ధించదు అనుచున్నారు. ఇప్పుడేమి చేయవలెను? దీనికి సిద్ధాంతి **వైదికపక్షమునంగీకరించవలెను** అని చెప్పుచున్నాడు.

అనగా యుక్తిచే బాధించుటకు సాధ్యము కానిదై శాస్త్రమొక్కదానిచేతనే తెలియదగిన అర్థమును స్వీకరించగలరు. శాస్త్రము అల్పమైన పరమాణువునుండి విపులమైన జగత్తునకు ఉత్పత్తి చెప్పుటలేదు. జగత్తుకంటెను చాలపెద్దదైన బ్రహ్మము నుండి అల్పమైన కార్యము (జగత్తు) సృష్టింపబడినదని చెప్పుచున్నది. శాస్త్రము యుక్తిచే బాధింపబడదని అర్థము.

ఇకపై ఈ సూత్రమునకు, "యత్తు" అని ఆరంభించి, ఇతరులు చెప్పు అర్థమును అనువదించి దూషించుచున్నారు. ఇతరులు ఈసూత్రము బ్రహ్మము కారణము కానేరదను దూషణమునకు పరిహారమును చెప్పుచున్నదని వ్యాఖ్యానము చేసియున్నారు. ఇది సంగతము కాదు. అనగా పాదసంగతికాదు. మొదటిపాదములో బ్రహ్మకారణవాదమందు ఇతరులచే చెప్పబడిన దోషములను పరిహరించుట జరిగినది. ఈ పాదములో పరపక్షప్రతిక్షేపముగదా చేయబడుచున్నది! అందుచే ఈ పాదమందు ఈ సూత్రము బ్రహ్మకారణవాదదూషణపరమని చెప్పుట సంగతముకాదు. **పునరుక్తమ్ చ** మరియొక సారి వెనుకటి పాదములో చెప్పిన విషయమునే చెప్పినట్లగును. అనగా అనపేక్షితమని అర్థము. చేతనుడైన బ్రహ్మమునుండి జగత్తు సృష్టింపబడినది అని విలక్షణత్వాధికరణముననే చెప్పబడినది. ఇట్లుండగా, ఈ సూత్రమున విలక్షణమైన పరమాణువు, ద్వ్యణుకమునుండి విలక్షణమైన త్ర్యణుకాది కార్యములు ఎట్లు సృష్టింపబడుచున్నవో, అట్లే విలక్షణమైన బ్రహ్మమునుండి విలక్షణమైన జగత్తు సృష్టమగుచున్నదని చెప్పియున్నారు. ఈ అర్థము సంగతిలేకపోవుటతోబాటు చెప్పినదానినే తిరిగి చెప్పుట యను పునరుక్తిదోషముండుటచే అనుపపన్నమని అర్థము. కనుక, హ్రస్వపరిమండలాభ్యాం మహద్దీర్ఘఅణుహ్రస్వోత్పత్తివత్ - హ్రస్వమునుండి ద్వ్యణుకమునుండి మహద్దీర్ఘము సృష్టమగుచున్నదని చెప్పుటవలెను, పరిమణ్డలాత్ - పరమాణువునుండి అణు హ్రస్వవత్ - ద్వ్యణుకోత్పత్తి చెప్పుటవలెను, అన్యత్ చ - ఇంకను వారు

కిమత్ర అసమఞ్జసం ఇత్యత్రాహ –

॥ సి.సూ ॥ ఉభయథాఽపి న కర్మాతస్తదభావః ॥ 2-2-11 ॥

పరమాణుకారణవాదే హి పరమాణుగతకర్మజనితతత్సంయోగపూర్వకద్వ్యణుకాదిక్రమేణ జగదుత్పత్తి రిష్యతే । తత్ర నిఖిలజగదుత్పత్తికారణభూత పరమాణుగతం ఆద్యం కర్మ అదృష్టకారితం ఇత్యభ్యుపగమ్యతే "అగ్నేరూర్ధ్వజ్వలనం వాయో స్తిర్యగ్గమనమణుమనసోశ్చాऽऽద్యం కర్మేత్యదృష్టకారితాని" ఇతి ॥ తదిదం పరమాణుగతం కర్మ స్వగతాదృష్టకారితం, ఆత్మగతాదృష్టకారితం వా । ఉభయథాఽపి న సంభవతి; క్షేత్రజ్ఞ పుణ్యపాపానుష్ఠానజనితస్య అదృష్టస్య పరమాణుగతత్వ అసంభవాత్ । సంభవే చ సదోత్పాదకత్వప్రసఙ్గః । ఆత్మగతస్య చ అదృష్టస్య పరమాణుగత కర్మోత్పత్తిహేతుత్వం న సంభవతి । అథ అదృష్టవదాత్మసంయోగాత్ అణుషు కర్మోత్పత్తిః, తదా తస్య అదృష్టప్రవాహస్య నిత్యత్వేన నిత్యసర్గప్రసఙ్గః ॥

నను, అదృష్టం విపాకాపేక్షం ఫలాయాలమ్ । కానిచిత్ అదృష్టాని తదానీమేవ విపచ్యన్తే, కానిచిత్ జన్మాన్తరేః, కానిచిత్ కల్పాన్తరే । అతః విపాకాపేక్షత్వాత్ న సర్వదోత్పాదకత్వప్రసఙ్గః ఇతి ॥ నైతత్; అనన్తైరాత్మభిః అసఙ్కేతపూర్వకం అయుగపదనుష్ఠిత అనేకవిధకర్మజనితానాం అదృష్టానాం ఏకస్మిన్కాలే ఏకరూపవిపాకస్య అప్రామాణికత్వాత్ । అత ఏవ యుగపత్సర్వసంహారః ద్విపరార్ధకాలం అవిపాకేనావస్థానం చ న సఙ్గచ్ఛతే । న

చెప్పుట అంతయును అసమంజసమని సూత్రార్థము. (10)

వారు చెప్పునది ఏదేది అసమంజసమని అనుచున్నారన్నచో చెప్పుచున్నారు –

॥ సి.సూ. ॥ ఉభయథాఽపి న కర్మాతస్తదభావః ॥ 2-2-11 ॥

సూత్రార్థము : ***ఉభయథా అపి***= (అణువుయొక్క మొదటిక్రియకు కారణమైన అదృష్టము అణువులోగాని, జీవునిలోగాని) రెంటిలోను ఏవిధముగానున్నను, ***న కర్మ***= ఆ కర్మ లేదు (సంభవించుటకు సాధ్యముగాదు) **అతః**= అందుచేత, ***తదభావః***= అణువులు రెండు చేరుట కుదరనిది.

పరమాణుకారణవాదులు పరమాణువులో క్రియ యున్నది, అది మరియొక పరమాణువుతో చేరుచున్నది, దాని నుండి త్ర్యణుకము. ఇట్లు క్రమముగా జగత్తు సృష్టింపబడుచున్నది అనుచున్నారు. ఈ విషయములో నిఖిలజగత్తునకు కారణమైయున్న పరమాణువులో కలుగు మొదటి కర్మ (క్రియ)అదృష్టముచే కలుగుచున్నది అని ఒప్పుకొనియున్నారు. "అగ్నేః ఊర్ధ్వజ్వలనం, వాయోః తిర్యక్ పవనం అణుమనసోశ్చాద్యం కర్మేత్యదృష్టకారితాని" – అగ్ని ఎల్లప్పుడును మీదికే మండును, గాలి ప్రక్కకు వీచును. దీపమును తలక్రిందులుగా పట్టుకొనినను, అది మీదికే మండును. ఇవి ఈవిధముగ నుండుటకును పరమాణువులోను, మనస్సులోను కూడ మొదటమొదట కర్మకలుగుటకు కారణము అదృష్టము అనుచున్నారు. అది పరమాణువులోనున్న అదృష్టమా? ఆత్మయందున్న అదృష్టమా? రెండు విధములుగను చెప్పుటకు లేదు. ఉభయథాపి న సంభవతి – క్షేత్రజ్ఞుడు చేసిన పుణ్యపాపానుష్ఠానముచే కలుగు అదృష్టము పరమాణువులోనుండు ప్రసక్తిలేదు. అదృష్టవత్ ఆత్మసంయోగాత్ – అదృష్టముగల ఆత్మయొక్క చేరికచే అణువులో కర్మ పుట్టుచున్నది అని చెప్పుచున్నాము అన్నచో వైశేషికులు ఆత్మను విభువు అని చెప్పుటచే అదృష్టవత్ ఆత్మసంయోగం అణువునకు కలుగును అని తాత్పర్యము.

చ ఈశ్వరేచ్ఛాహితవిశేషాదృష్టసంయోగాత్ అణుషు కర్మ; ఆనుమానిక ఈశ్వరసిద్ధేః "శాస్త్రయోనిత్వాత్"(1-1-3) ఇత్యత్ర ఉపపాదితత్వాత్। అతో జగదుత్పత్తేః అణుగతకర్మపూర్వకత్వాభావః ॥ 11 ॥

॥ సి.సూ. ॥ సమవాయాభ్యుపగమాచ్చ సామ్యాదనవస్థితేః ॥ 2-2-12 ॥

సమవాయాభ్యుపగమాచ్చ అసమఞ్జసమ్; కుతః? సామ్యాత్ అనవస్థితేః - సమవాయస్యాపి అవయవిజాతిగుణవత్ ఉపపాదకాన్తరాపేక్షాసామ్యాత్ ఉపపాదకాన్తరస్యాపి తథేత్యనవస్థితేః అసమఞ్జసమేవ।

అట్లైనచో, ఆత్మయు నిత్యము, పరమాణువును నిత్యమే యగుటచే అదృష్టప్రవాహము నిత్యమగును గనుక, అదృష్టప్రవాహము నిత్యముగా సృష్టింపబడవలసివచ్చును.

నను- అదృష్టమున్నను, అది ఫలమును ఇవ్వగల పరిపక్వదశవచ్చిననే ఫలమునిచ్చుటకు సమర్థమగును. కొన్ని అదృష్టములు వెంటనే ఫలమునీయగల దశను పొందవచ్చును. కొన్ని జన్మాంతరములందును, మరికొన్ని కల్పాంతరములందును ఫలమునీయగలవైయుండును. అందుచే ఫలమునిచ్చుదశను- విపాకాపేక్షత్వాత్ - అపేక్షించియుండుటచే, ఎల్లప్పుడును సృష్టించుచునేయుండు ప్రసక్తి లేదని చెప్పుదుమన్నచో, నైతత్ - అట్లు చెప్పుట యుక్తముకాదు.

ఆత్మలు అనంతములు. అవియన్నియును సంకేతముచేసికొని ఒకే సమయమందు కర్మలను అనుష్ఠించుచున్నవని చెప్పలేము. వేర్వేరు సమయములలో కర్మలననుష్ఠించును. ఈవిధముగా అనుష్ఠింపబడిన అనేకకర్మలు ఒకే సమయమందు ఫలమును ఇయ్యగల పరిపక్వతను పొందుచున్నవి అని చెప్పుట ప్రామాణికముకానేరదు. అందుచేతనే ఒకే సమయమందు సంహారమును, ద్విపరార్ధకాలపర్యంతము పరిపాకమును పొందకనే యున్నవని చెప్పుటయు సంగతముకానేరదు. ఈశ్వరేచ్ఛాహిత, ఈశ్వరసంకల్పముతో కూడిన అదృష్టసంయోగముచే అణువులలో కర్మ కలుగుచున్నదనియు చెప్పుట కుదరదు. అనుమానముచే ఈశ్వరుడు సిద్ధించలేడు అని శాస్త్రయోనిత్వాధికరణములో ఉపపాదించి యున్నాము.

ఈశ్వరుడు సిద్ధించినను, అతడికి నిత్యేచ్ఛను మీరు అంగీకరించియుండుటచే, నిత్యసృష్టి ప్రసంగము వచ్చును. కనుక జగదుత్పత్తికి అణువులోనున్న కర్మపూర్వకత్వమును చెప్పుటయు కుదరదు. (11)

॥ సి.సూ. ॥ సమవాయఅభ్యుపగమాచ్చ సామ్యాత్ అనవస్థితేః ॥2-2-12 ॥

సూత్రార్థము : సమవాయాభ్యుపగమాత్ చ = (పరమాణుకారణవాదులు జాతి మొదలైనవాటిని పదార్థములలో నొకటిగా కుదర్చుటకు) సమవాయమను సంబంధమును అంగీకరించుటచేతను, ***సామ్యాత్*** (ఈ సమవాయపదార్థముతో ఒకటిగా చేరియుండుననుటకు వేరొకదానిని అంగీకరించవలసియుండుటయను) సామ్యముచే, ***అనవస్థితేః***= ఒకే స్థితిలో యుండుట లేకపోవును గనుక, (***అసమంజసమ్***- అణుకారణవాదము కుదరదు).

సమవాయసంబంధమును అంగీకరించియున్నను, అసమంజసమే యనుచున్నాము. ఎందులకనగా - సామ్యాత్ అనవస్థితేః - అసమంజసమని చెప్పుటకు హేతువు అనవస్థితేః అనునది. అనవస్థితికి ఉపపాదకము సామ్యపదము. ఏ ఆకారముచే సామ్యమనిన, వారు అవయవ- అవయవికిని, జాతివ్యక్తులకును గుణగుణిలకును సమవాయసంబంధము అని చెప్పుదురు. అనగా, ఇవి ఒకదానితోనొకటి చేరియుండుటకు సమవాయసంబంధమును చెప్పుచున్నారు. అనగా అవయవ-అవయవి కారణమైన తంతువులో కార్యముగానున్నది పటము. ద్రవ్యమందు గుణముండుట, వ్యక్తిలో జాతి యుండుట, ఇవియన్నియు ఒక సంబంధములేకయుండవు గనుక, ఒక సంబంధము ఉండవలెను. అది సమవాయమను

ఏతదుక్తం భవతి – "అయుతసిద్ధానాం ఆధారాధేయభూతానాం ఇహప్రత్యయహేతుర్యః సంబంధః, స సమవాయః" ఇతి సమవాయోఽభ్యుపగమ్యతే । అపృథక్స్థిత్యుపలబ్ధీనాం జాత్యాదీనాం తథాభావస్య నిర్వాహకత్వేన చేత్

చున్నారు. ఇట్లైనచో, గుణముయొక్క సమవాయము ద్రవ్యమందు ఏసంబంధముచే యున్నది? అనగా వెనుక చెప్పినవాటి వలెనే సమవాయము వేరువాటితో చేరియుండుటకు ఒక సంబంధమును చెప్పవలెను. అట్లు చెప్పబడు సంబంధము మరియొకదానితో చేరియుండుటకు ఒక సంబంధము చెప్పవలెను. ఇట్లు చెప్పుచునే పోయినచో అనవస్థ – సంబంధములకు అంతే లేకుండ పోవును.

నను – అవయవి, జాతి, గుణములకు ఉపపాదకాంతరాపేక్ష ఎట్లు? అవయవి అవయవములలోను, జాతి వ్యక్తులలోను, గుణము గుణిలలోను ఎట్లు ఉన్నవి? అను ప్రశ్నరాగా, అవి ఏదోఒకసంబంధముచేతనే యున్నవి అని సంబంధాంతరమును దేనివలన ఒప్పుకొనుచున్నామో, అట్లే సమవాయమునకును ఉపపాదకాన్తరాపేక్ష ఉండునుగదా! లేనిచో అది దేనిచేచెప్పబడుచున్నది? ఈ విషయమున సమవాయము ఇతరులకు సంబంధముగా నుండుచు తనకుతానే నిర్వాహకమగుచున్నది అని స్వపరనిర్వాహకత్వము చెప్పబడుచున్నదన్నచో, "ఏత దుక్తం భవతి" అని ఆరంభించి సమాధానమును చెప్పుచున్నారు – "అయుతసిద్ధములైన ఆధారాధేయభూతములకు ఇహప్రత్యయహేతువగు సంబంధము ఏదియున్నదో, దానిని సమవాయమందురు". యుతసిద్ధమనగా వేర్వేరుగా నున్నది. చేరియేయున్నది అయుతసిద్ధము. "అయుతత్వం అపృథగ్భావః" విడదీయలేనిదై, ఒకటిగా కలసిపోయియున్నది. సిద్ధిః– అనగా స్థితి. ఇట్లు ఉపలబ్ధిచేరియే యుండుటను "యయోర్ద్వయోర్మధ్యే ఏకం అవినశ్యదవస్థం అపరాశ్రితమేవ అవతిష్ఠతే తౌ అయుతసిద్ధౌ" అని అయుత–సిద్ధమునకు లక్షణము చెప్పబడియున్నది. తంతువు, పటములలో పటము తంతువును ఆశ్రయించియున్నది. దానిచే అవి అయుతసిద్ధములు అనగా – యయోర్మధ్యే – తంతుపటములలో, ఏకం – అవయవి మొదలైనవి, అవినశ్యదవస్థం – వినాశపర్యంతము, అపరాశ్రితమేవ – అవయవాదులనాశ్రయించియే అవతిష్ఠతే – ఉన్నవో, అవి, అయుతసిద్ధములు. అవయవము మొదలైనవాటిని వదలి, అవయవి మొదలైనవి యుండవు. భూతలే ఘటః అన్నపుడు భూతలమును విడచి ఘటము ఉండును గనుక అవి అయుతసిద్ధములు కావు, యుతసిద్ధములు. యుతసిద్ధములైన ఆధారాధేయభావ–విషయములో సంయోగసంబంధమును, అయుతసిద్ధవిషయములలోసమవాయ సంబంధమును అనగా అయుతసిద్ధముల ఆధారాధేయభూతముల ఇహప్రత్యయ– ఇహ ఇతి ప్రత్యయః ఇహప్రత్యయః – ఇహ – ఇదం –ఇచ్చట ఇది యున్నది అన్న ప్రత్యయము తోచుట. అనగా ఇహ– తంతువులలో పటము ఉన్నది అనుటకు హేతువుగా ఏ సంబంధము చెప్పబడుచున్నదో, ఆ సంబంధము సమవాయమని, సమవాయసంబంధము వైశేషికులచే అంగీకరించబడియున్నది. అనగా, "అవయవ అవయవి–గుణగుణి–క్రియాతదాశ్రయ– జాతి వ్యక్తి – విశేషతదాశ్రయ విషయిణీ విశిష్టబుద్ధిః – విశేషణవిశేష్య సంబంధవిషయా – విశిష్టబుద్ధిత్వాత్ – దణ్డీ పురుషః ఇతి విశిష్టబుద్ధివత్" అని సంయోగదృష్టాంతముతో సమవాయమును సాధించిరి. అనగా పృథక్సిద్ధములైన ఆధారాధేయభావస్థలములో వైశిష్ట్యబుద్ధికి ఉపపాదకముగా విశేషణవిశేష్యవ్యతిరిక్తముగా సంయోగసంబంధము ఎట్లు ఒప్పుకొనబడుచున్నదో అట్లే అవయవ–అవయవి జాతి–వ్యక్త్యాది స్థలములలోకూడ విశేషణవిశేష్య ఉభయవ్యతిరిక్తముగనే ఉపపాదకమును చెప్పవలెను గనుక, వాటికంటెను అతిరిక్తముగా సమవాయము సిద్ధించుచున్నదని పైన చెప్పిన అనుమానముచే వారు సమవాయమును సాధించుచున్నారు. ఇట్లైనచో, రూపసమవాయవాన్ ఘటః అను విశిష్టబుద్ధినిర్వహించుటకొరకు , అచ్చటకూడ సమవాయరూపవిశేషణముకంటెను, అతిరిక్తముగా ఉపపాదకముగా ఒక సంబంధమును చెప్పవలెను. ఆ తరువాతకూడ, రూపసమవాయసంబంధవాన్ అన్నచోట నిర్వహించుటకు మరియొక సంబంధమును ఒప్పుకొనవలెనను రీతిలో అనవస్థాదోషము వచ్చును.

సమవాయోఽభ్యుపగమ్యతే, సమవాయస్యాపి తత్సామ్యాత్ తథాభావహేతుః అన్వేషణీయః, తస్యాపి తథా ఇత్యనవస్థితిః । సమవాయస్య తదపృథక్సిద్ధత్వం స్వభావ ఇతి పరికల్ప్యతే చేత్ – జాతిగుణానాం ఏవ ఏషః స్వభావః పరికల్పనీయః, న పునః అదృష్టచరం సమవాయం అభ్యుపగమ్య, తస్యైష స్వభావ ఇతి కల్పయితుం యుక్తమ్ ఇతి ॥ ॥ 12 ॥

సమవాయస్య నిత్యత్వే అనిత్యత్వే చ అయం దోషః సమానః । నిత్యత్వే దోషాన్తరం చాఽఽహ –

॥ సి.సూ. ॥ నిత్యమేవ చ భావాత్ ॥ 2-2-13 ॥

నను – అనవస్థాదోషమును ఎట్లు చెప్పగలము? ఆధార–ఆధేయభావస్థలమున సంయోగసంబంధమును అందరును అంగీకరించితిమి. అచ్చట, సంయోగసంబంధముండుటకు మరియొక సంబంధాంతరమును కల్పించు చున్నామా? లేదుగదా! పృథక్స్థితిలో సంయోగమును అంగీకరించినట్లే అపృథక్స్థితిలోకూడ సమవాయసంబంధమును చెప్పుచున్నాము. ఇచ్చటమాత్రము, అనవస్థాదోషమును చెప్పుట యుక్తముకాదని భావించుట యుక్తముకాదు. ఎందుకనగా, ద్రవ్య, గుణ, కర్మ, సామాన్య, సమవాయ, విశేష అభావాః సప్తపదార్థాః అని ఏడు పదార్థములను మీరు చెప్పుచున్నారు. వీటిలో భావపదార్థములలో ఒకటైన ద్రవ్యమందు ఇతరములు గుణము, క్రియ, జాతి, విశేషము – ఇవి ఎట్లు ఉన్నవో అన్న ప్రశ్న రాగా, సమవాయసంబంధముచేత అనుచున్నారు. సమవాయముకూడ ఒక పదార్థమే కదా! గుణముతో చేరియున్న సమవాయము, ద్రవ్యములో ఏ సంబంధముచేనున్నది? అను సందేహము వచ్చుట యుక్తమేగదా! అట్లే ఇంకను ప్రశ్నలు రాగా, అనవస్థ అనుచున్నాము. ఆధార–ఆధేయభావములోచెప్పబడు సంబంధము సంయోగము అనబడు గుణము. ఆ సంబంధమును ప్రత్యక్షముగా చూచుచున్నాము. అది తప్ప, వేరు సంబంధాంతరము లేదని చెప్పుచున్నాము.

సమవాయసంబంధమునకు వాటికి విడదీయరానిసంబంధము (అపృథక్సిద్ధత్వము)స్వభావముచేతనే యున్నదని కల్పించుచున్నామనినచో, జాతిగుణములకే ఇటువంటి సమవాయము ఉన్నదని కల్పింపవచ్చునే! కంటికి తెలియని సమవాయమును ఒప్పుకొని, దానికి ఇదియే – చేరియుండుటయే స్వభావమని కల్పించుట యుక్తముకాదు. సంయోగ–సంబంధమును ప్రత్యక్షముగా ఇచ్చటను చూచుచున్నాము. కనుక ప్రత్యక్షసిద్ధమైన అపృథక్సిద్ధవస్తువుయొక్క ఆధార–ఆధేయభావసంబంధమునకే – సంయోగమునకే ఉపపాదకాన్తరనైరపేక్ష్యకల్పనము యుక్తమేయగును. ధర్మి కల్పనాతో వరం ధర్మకల్పనా– అపృథక్సిద్ధమైన సమవాయము అనునది ఒక ధర్మిని (పదార్థమును) కల్పించుటకంటె, సంప్రతిపన్నములైన ఆశ్రయ–ఆశ్రయిలకు ఒక స్వభావముచే విశిష్టప్రత్యయవిషయత్వమును చెప్పుట ఉచితము. 12.

ప్రాభాకరులు సమవాయసంబంధమును అనిత్యమనియు, అనేకమనియు చెప్పుదురు. వైశేషికులు సమవాయము ఒక్కటేననియు, నిత్యమనియు, చెప్పుదురు. సమవాయసంబంధమును నిత్యమన్నను, అనిత్యమన్నను వెనుక చెప్పినట్లు దోషము సమానము. నిత్యమను పదముకూడ వైశేషికుల పక్షమున ఎక్కువగా మరియొక దోషమును చెప్పుచున్నారు.

॥ సి.సూ ॥ నిత్యమేవ చ భావాత్ ॥ 2-2-13 ॥

సూత్రార్థము: నిత్యం ఏవ భావాత్ చ = (సమవాయమును నిత్యమని అంగీకరించినచో, దానినిగల పదార్థములుకూడ) ఎల్లపుడును నిత్యములై యుండవలసివచ్చుటచే (కూడ, అణుకారణవాదము కుదరదు)

సంబంధముగల వస్తువులు నాశమును పొందినచో సంబంధము నాశమును పొందుటను సంయోగ–

సమవాయస్య సంబంధత్వాత్ సంబంధస్య నిత్యత్వే సంబంధినో జగతశ్చ నిత్యమేవ భావాత్ అసమఞ్జసమ్ ॥ 13 ॥

॥ సి.సూ.॥ రూపాదిమత్త్వాచ్చ విపర్యయో దర్శనాత్ ॥ 2-2-14 ॥

పరమాణూనాం పార్థివా ఆప్యతైజసవాయవీనాం చతుర్విధానాం రూపరసగన్ధస్పర్శవత్త్వ అభ్యుపగమాత్ అభిమతనిత్యత్వసూక్ష్మత్వ నిరవయవత్వాది విపర్యయేణ అనిత్యత్వస్థూలత్వసావయవత్వాది ప్రసజ్యతే; రూపాదిమతాం ఘటాదీనాం అనిత్యత్వ తథావిధకారణాన్తర ఆరబ్ధత్వాదిదర్శనాత్ । న హి దర్శనానుగుణ్యేన అదృష్టోఽర్థః కల్ప్యమానః స్వాభిమతవిశేషే వ్యవస్థాపయితుం శక్యః । దర్శనానుగుణ్యేన హి పరమాణూనాం రూపాదిమత్త్వం త్వయా కల్ప్యతే । అతోపి అసమఞ్జసమ్ ॥ 14 ॥

సంబంధములో చూచుచున్నాము. సమవాయముకూడ సంబంధమే గనుక, సంబంధివినాశమందు సంబంధమునకును వినాశత్వము ఉపపన్నమగును. సమవాయము నిత్యమన్నచో దాని సంబంధియైన జగత్తునకును నిత్యత్వము చెప్పవలసివచ్చును. అందుచే జగత్తు నిత్యముగనే యుండుటచే జగత్తుకు కారణముగా పరమాణు, ఈశ్వరుడు వీరిని కల్పించుట యుక్తము కాదు. కనుక, ఘటాది అనిత్యవస్తుసంబంధివినాశప్రయుక్తముగా అనిత్యత్వమును అవశ్యము ఒప్పుకొనవలెను. కనుక సమవాయము నిత్యమని చెప్పుట అసమంజసము. (13)

ఇట్లు పరమాణువు, దానినుండి వచ్చు ద్వ్యణుకాదులు, దాని కార్యములు, సమవాయము, వీటికి అసిద్ధి చెప్పబడినది.

॥ సి.సూ. ॥ రూపాదిమత్త్వాచ్చ విపర్యయో దర్శనాత్ ॥ 2-2-14 ॥

సూత్రార్థము : రూపాదిమత్త్వాత్ = (పరమాణువులు) రూపము మొదలైనవాటిని కలిగియుండుటచే, ***విపర్యయః చ*** = (అణుకారణవాదులు పరమాణువులకు అంగీకరించు నిత్యత్వము, నిరవయవత్వము మొదలైన గుణములకు) వ్యతిరేకత సిద్ధించును. ***దర్శనాత్*** = (ఘటాదులలో) అట్లు కనబడుటచే (అందుచేతకూడ కుదరదు)

ఇక రెండు సూత్రములచే వాటికి రూపాదులున్నవను పక్షమును దూషించుచున్నారు. పార్థివ, జల, తేజస్, వాయు – నాలుగువిధముల పరమాణువులకు రూపము, మొదలైన గుణములను మీరు అంగీకరించుచున్నారు. అనగా, పార్థివపరమాణువులో గంధము, జలపరిమాణువులో రసము, తేజఃపరమాణువులో రూపము, వాయు–పరమాణువులో స్పర్శము అను గుణములు ఉన్నవని అంగీకరించుచున్నారుగదా! అవి నిత్యములు, సూక్ష్మములు నిరవయవములుగను ఉన్నట్లుకూడ చెప్పుచున్నారు. కాని గుణాదులున్నవన్నచో అనిత్యములుగను, స్థూలములుగను సావయవములుగను అంగీకరించవలసివచ్చును. విపర్యయో దర్శనాత్ = రూపాదులుగల ఘటాదులు అనిత్యములుగను, అట్టి కారణాంతరములచే ఆరంభింపబడనివిగను చూచుచున్నాము. దర్శనాత్ అనుపదముయొక్క అభిప్రేతమైన అర్థమును "న హి" అని ప్రారంభించి వివరించుచు చెప్పుచున్నారు. మనచే చూడబడుటకు అనుగుణముగాలేని అదృష్టమైనదానిని కల్పించి, నీ అభిమతవిశేషమున వ్యవస్థాపనము చేయుట కుదరదు. ఎందులకనగా, మీరు కార్యగతగుణములు కారణగత పూర్వకములని – అనగా కారణములలో ఉండు గుణములే కార్యములలో ఉండునని, కార్యములలో కనబడు రూపాది గుణములు కారణమైన పరమాణువులలో ఉండవలెనని కల్పించుచున్నారు. అనగా జగద్రూపకార్యగత గుణమును అనుసరించి, ద్వ్యణుకములోను, పరమాణువులోను గుణములు ఉన్నట్లు కల్పించవలెను

అథైతద్దోషపరిజిహీర్షయా పరమాణూనాం రూపాదిమత్త్వం నాభ్యుపగమ్యతే, తత్రాహ –

॥ సి.సూ. ॥ ఉభయథా చ దోషాత్ ॥ 2-2-15 ॥

న కేవలం పరమాణూనాం రూపాదిమత్త్వాభ్యుపగమ ఏవ దోషః; రూపాదివిరహేంపి కారణగుణపూర్వకత్వాత్ కార్యగుణానాం పృథివ్యాదయో రూపాదిశూన్యాః స్యుః। తత్పరిజిహీర్షయా రూపాదిమత్త్వాభ్యుపగమే పూర్వోక్తదోష ఇత్యుభయథా చ దోషాత్ అసమఞ్జసమ్॥ 15 ॥

॥ సి.సూ. ॥ అపరిగ్రహాచ్చ అత్యన్తం అనపేక్షా ॥ 2-2-16 ॥

కాపిలపక్షస్య శ్రుతిన్యాయవిరోధపరిత్యక్తస్యాపి సత్కార్యవాదాదినా క్వచిదంశే వైదికైః పరిగ్రహోస్తి; అస్య తు కాణాదపక్షస్య కేనాప్యంశేన అపరిగ్రహాత్ అనుపపన్నత్వాచ్చ అత్యన్తమనపేక్షైవ నిఃశ్రేయసార్థిభిః కార్యా॥ 16॥

॥ ఇతి మహద్దీర్ఘాధికరణమ్ ॥ 2 ॥

అను పక్షమున దర్శనానుగుణముగా అనిత్యత్వము, సావయవత్వము, స్థూలత్వము మొదలగు వాటిని అంగీకరించవలసి వచ్చును గనుక, మీ వాదము అసమంజసమే. (14)

పరమాణువులకు అనిత్యత్వాది దోషములను పరిహరించుటకు పరమాణువులలో రూపాదులు లేవని మీరు చెప్పినచో,

॥ సి. సూ. ॥ ఉభయథా చ దోషాత్ ॥ 2-2-15 ॥

సూత్రార్థము : ఉభయథా దోషాత్ చ : (పరమాణువులలో రూపాదులు లేవు అనినను, ఉన్నవి అనినను) రెండు పక్షములలోను దోషము సంభవించుటచే (అణుకారణవాదము కుదరనిదే)

పరమాణువులలో రూపాదులున్నవిగా అంగీకరించినంతమాత్రమున దోషము చెప్పుచున్నారని కాదు. రూపాదులు లేవని చెప్పినను దోషముండును. కారణగుణపూర్వకత్వము కార్యగుణములకు చెప్పవలెను. అనగా, కారణమందున్న రూపాదులు కార్యములలో ఉన్నట్లు చెప్పుచున్నాము. ఇప్పుడు పరమాణువులలో రూపాదిగుణములు లేవు అని మీరన్నచో, పృథివ్యాదులలో గంధాది గుణములు లేకపోవలసివచ్చును. ఈ దోషమును పరిహరించుటకు రూపాదులు పరమాణువులలో ఉన్నవనినచో వెనుకటి సూత్రమందు చెప్పినట్లు పరమాణువులకు స్థూలత్వ, సావయత్వ, అనిత్యత్వాది తోషములు వచ్చునని ఉభయథా చ దోషాత్ – ఏ విధముగ చెప్పినను అనగా ఉన్నవని చెప్పినను, లేవని చెప్పినను దోషమే వచ్చును. అందుచే అసామంజస్యమే. (15)

॥ సి.సూ. ॥ అపరిగ్రహాచ్చ అత్యన్త అనపేక్షా ॥ 2-2-16 ॥

సూత్రార్థము:– ***అపరిగ్రహాత్ చ***=(వైదికులవలన) స్వీకరింపకపోవుటచేతకూడ, కుదరకపోయినందునను, ***అత్యన్తం అనపేక్షా***= మిక్కిలి అనాదరింపదగినది.

సాంఖ్యమతము వేదమునకును యుక్తికిని విరోధముగా నుండుటచే ఆ మతమును అంగీకరింపకపోయినను, సత్కార్యము మొదలైన కొన్ని అంశములతో వైదికులచే కొంత ఆదరింపబడుచున్నది. కణాదమతమైన తార్కికమతమును ఏవిధముగను వైదికులు అనగా వేదమును ప్రమాణముగా గ్రహించువారు, పరిగ్రహించుటలేదు గనుకను, ఉపపన్నము కాలేకపోవుటచేతను, మోక్షమును కోరువారిచే పూర్తిగా ఉపేక్షింపతగినదే యగును. (16)

మహద్దీర్ఘాధికరణము సంపూర్ణము.

॥ సముదాయాధికరణమ్ ॥ 2-2-3 ॥

॥ సముదాయ ఉభయహేతుకేఽపి తదప్రాప్తిః ॥2-2-17 ॥

పరమాణుకారణవాదినో వైశేషికా నిరస్తాః, సౌగతాశ్చ జగతః పరమాణుకారణత్వం అభ్యుపగచ్ఛన్తీతి

॥సముదాయాధికరణము॥ 2-2-3 ॥

ఇక చెప్పబోవు మూడు అధికరణములలో బౌద్ధమతమును ఖండించుచున్నారు.

బౌద్ధమతమును గురించి సంగ్రహముగ వ్రాయుచున్నాము. బౌద్ధులు వైభాషికులు, సౌత్రాంతికులు, యోగాచారులు, మాధ్యమికులు అని నాలుగువిధములైనవారు. వారిలో వైభాషికులు – భూమి మొదలగునవి ప్రత్యక్షముగా చూడబడుచున్నవి అని ఒప్పుకొనియున్నారు. సౌత్రాంతికులు ద్రవ్యములు ప్రత్యక్షముగా తెలియవు విజ్ఞానముయొక్క ఆకారముతో బాహ్యముగా ద్రవ్యమున్నట్లుగా అనుమానించి ఊహించుచున్నామని అందురు. యోగాచారులు అంతర్విజ్ఞానమే యున్నది బాహ్యముగా వస్తువులే లేవు అందురు. మాధ్యమికులు విజ్ఞానము లేదు, శూన్యమే తత్త్వము అందురు. వీరి సిద్ధాంతములను కొంచెము విచారించి చెప్పుకొనెదము.

బుద్ధుని మొదటి ఉపదేశము శూన్యవాదము. వారి ఉపదేశమును యథాతథముగా గ్రహించినవాడు మాధ్యమికుడు. ఈతడు గురువుయొక్క ఉపదేశమును విని ఇంకను స్పష్టతను కోరి ప్రశ్నలను వేయనందున ఉత్తమ మైనవాడును, గొప్పవాడును కాదు. ఆచార్యుడు ఉపదేశించుటలో శ్రద్ధతో వినయముగా నుండుటచే అధముడును కాదు. ఇతడు మధ్యస్థితిలోనున్నవాడు. కనుక **మాధ్యమికుడు** అనబడినాడు.

బాహ్యముగా వస్తువులు లేవు ఆని అంగీకరించి, విజ్ఞానము లేదు అనుటను ఏవిధముగా అంగీకరించసాధ్యము? అని ప్రశ్నించినాడు. కనుక ఒక విషయములో యోగము పర్యనుయోగము – ప్రశ్న. మరియొక విషయములో ఆచారము – సమ్మతిని తెలిపినందున యోగము, ఆచారము రెండును గలవాడగుటచే అతడిని **యోగాచారుడని** అనబడినాడు.

మరియొకడు విజ్ఞానము అనునది ఒకేవిధముగా నుండదు. ఘటము అనగా కుండ, పటము, నీలము, పసుపు అనునట్లు – అనగా ఘటజ్ఞానము, పటజ్ఞానము ఇట్లు అనేకములైన ఆకారములున్నవి, విజ్ఞానమునకు ఈ ఆకారములు బాహ్యముగానున్న వస్తువులవల్లనే వచ్చియుండవలెను, కనుక, బాహ్యపదార్థములనుకూడ అంగీకరించ వలెను అని వివదించినాడు. బుద్ధుడు దానిని అంగీకరించినాడు. కాని అవి కంటితో చూడబడి, తెలుసుకొనబడునవి కావు, అనుమానముచేత ఊహించి తెలుసుకొనవలెను అని ఉపదేశించెను. దానిని విని బుద్ధుని జూచి, ఈ ఉపదేశ సూత్రమునకు అంతెక్కడ అని ప్రశ్నించెను అందుచే ఇతడిని **సౌత్రాంతికుడ**ని అందురు.

మరియొకడు, వెనుక చెప్పినదానిని ఆక్షేపించి, ప్రత్యక్షము లేకనే అనుమానము మాత్రమే ఉండవచ్చునే అని "ప్రత్యక్షములేని అనుమానము" అను పదము విభాష–విరుద్ధమైన భాష అనినాడు. దీనిచే బుద్ధునిభాషకు విరుద్ధమైన భాషను చెప్పుటచే **వైభాషికుడు** అనబడినాడు. ఇతడిని బౌద్ధుడుకాడని చెప్పుట కుదరదు. ఇతడును, యోగాచారునివలెను, సౌత్రాంతికునివలెను, తాను అంగీకరించిన వస్తువులన్నియు క్షణికము అనుచున్నాడు. ఒక క్షణముకంటె ఎక్కువకాలము లేక పుట్టి నశించుచున్నవని చెప్పుటచే ఇతడును బౌద్ధమతమునకు చెందినవాడే.

॥ సూ.॥ సముదాయే, ఉభయహేతుకే అపి తదప్రాప్తిః ॥ 2-2-17 ॥

అనన్తరం తన్మతేఽపి జగదుత్పత్తితద్వ్యవహారాదికం నోపపద్యత ఇత్యుచ్యతే। తే చతుర్విధాః – కేచిత్ పార్థివాప్య–తైజసవాయవీయ పరమాణుసంఘాత రూపాన్ భూతభౌతికాన్ బాహ్యాన్ చిత్తచైత్తరూపాంశ్చాభ్యన్తరాన్ అర్థాన్ ప్రత్యక్షానుమానసిద్ధాన్ అభ్యుపయన్తి। అన్యే తు బాహ్యార్థాన్ సర్వాన్ పృథివ్యాదీన్ విజ్ఞానానుమేయాన్ వదన్తి। అపరే తు, అర్థశూన్యం విజ్ఞానమేవ పరమార్థసత్, బాహ్యార్థాస్తు స్వాప్నార్థకల్పాః, ఇత్యాహుః। త్రయోఽప్యేతే స్వాభ్యుపగతం వస్తు క్షణికమాచక్షతే। ఉక్తభూతభౌతికచిత్తచైత్త వ్యతిరిక్తం ఆత్మాకాశాదికం స్వరూపణైవ న అనుమన్యతే। అన్యే తు సర్వశూన్యత్వమేవ సఙ్గిరన్తే। తత్ర యే బాహ్యార్థాః అస్తిత్వవాదినః; తే తావన్నిరస్యన్తే। తే చ ఏవం మన్యన్తే – రూపరసస్పర్శగన్ధస్వభావాః పార్థివాః పరమాణవః, రూపరసస్పర్శస్వభావాశ్చ అప్యాః, రూపస్పర్శస్వభావాశ్చ తైజసాః,

---

సంగతి: పరమాణుకారణవాదియైన వైశేషికమతమును వెనుకటి అధికరణములో నిరసించిరి. ఈ అధికరణములో పరమాణువే జగత్తునకు కారణమని చెప్పు బౌద్ధమతమునకు చెందిన వైభాషిక, సౌత్రాంతికుల పక్షమును నిరసించుచున్నారు.

విషయము: వైభాషిక, సౌత్రాంతికమతముల నిరసనము.

పూర్వపక్షము : బౌద్ధులు నాలుగు విధములైనవారు వీరిలో ఒకరు **వైభాషికులు.** పృథివి, అప్, తేజస్, వాయు – వీటియొక్క పరమాణువుల సంఘాతము – అనగా సముదాయము – చేరిక –అనగా పృథ్వీపరమాణువులు చేరి భూమిని, అప్ పరమాణువులు చేరి జలమును, తేజస్‌పరమాణువులు చేరి తేజస్సును, వాయుపరమాణువులు చేరి వాయువును సృష్టించుచున్నవి. అనగా పృథ్వీపరమాణువులు మొదలైనవి భూమి మొదలగు భూతములను, వాటినుండిశరీరేంద్రియములు – ఘటాది విషయరూపములైన భౌతికములును పుట్టుచున్నవి. భూతములనుండి పుట్టినవి భౌతికములు అనబడును. భూతభౌతికములైనవి బాహ్యపదార్థములు, ఆత్మ అన్తరః– లోపల ఉన్నది. ఆ ఆత్మ చక్షురాదిఇంద్రియములచే చిత్త చైత్తరూపములైన– "చిత్తం శరీరాంతర్వర్తి అహం" అని ప్రతీయమైన జ్ఞానసంతానరూపఘటాది బాహ్యపదార్థములను సాక్షాత్కరించుకొనును – తెలుసుకొనును. వాటిలో – అస్థిరములలో స్థిరత్వబుద్ధిరూపమైన –సుఖములేనిదానిని సుఖత్వ బుద్ధిరూప అవిద్యవచ్చుచున్నది. దానిచే సుఖమని తోచువాటియందు రాగము, దుఃఖముగా భాసించువాటిపై ద్వేషము కలుగును. దానిచే ఆశించు వస్తువులను స్వీకరించుటకును, ద్వేషించు పదార్థములను వదలుటకును ప్రయత్నించును. వెనుక చెప్పిన పద్ధతిలో భూతభౌతికవ్యవహారమును హానోపాదానవ్యవహారమును కలుగుచున్నవి. ఇచ్చట చెప్పబడిన పరమాణువునుండి ఆత్మపర్యంతము, అంతయును ప్రతిక్షణమును వినాశమును పొందుచున్నవి. జ్ఞానసంతానము– చైత్తము– రాగద్వేషాదులు, లోలోపలనే ఉండగలవియు, ప్రత్యక్షముచేతను అనుమానముచేతను సిద్ధించుచున్నవని చెప్పుదురు.

మరికొంతమంది, – **సౌత్రాంతికులు** – బాహ్యమైన పదార్థములు పృథివ్యాదులన్నింటిని విజ్ఞానానుమేయములని చెప్పుదురు. అనగా పృథివ్యాది విషయజ్ఞానముచే ఆయావిషయములను అనుమానించుట అని అర్థము. వేరుకొంతమంది – **యోగాచారులు** బాహ్యమైన వస్తువులే ఉండవు విజ్ఞానమే పరమార్థము – నిజముగా ఉన్నది. బాహ్యపదార్థములన్నియు స్వప్నములో కనబడు వస్తువులవంటివే నందురు. ఈ ముగ్గురును తాము ఒప్పుకొనినవి క్షణికములని క్షణములో నాశమును పొందుచున్నవని అందురు. వెనుక చెప్పబడిన భూతభౌతిక చిత్తచైత్తములు తప్ప వేరైన ఆత్మనో, ఆకాశమునో వారు అంగీకరించరు. ఇంకను కొంతమంది – **మాధ్యమికులు** సర్వము శూన్యము అందురు. అనగా బాహ్యపదార్థములు గాని, ఆంతరమైన జ్ఞానముగాని ఏదియును లేవని యందురు.

స్పర్శస్వభావాశ్చ వాయవీయాః పృథివ్యప్తేజోవాయురూపేణ సంహన్యన్తే । తేభ్యశ్చ పృథివ్యాదిభ్యః శరీరేన్ద్రియవిషయరూపసఙ్ఘాతా భవన్తి। తత్ర చ శరీరాన్తర్వర్తీ గ్రాహకాభిమానారూఢో విజ్ఞానసన్తాన ఏవ ఆత్మత్వేన అవతిష్ఠతే; తత ఏవ సర్వో లౌకికో వ్యవహారః ప్రవర్తతే – ఇతి ॥

తత్రాభిధీయతే – సముదాయ ఉభయహేతుకేఽపి తదప్రాప్తిః। యోఽయం అణుహేతుకః పృథివ్యాదిభూతాత్మకః సముదాయః, యశ్చ పృథివ్యాదిహేతుకః శరీరేన్ద్రియవిషయరూపః సముదాయః, తస్మిన్ ఉభయహేతుకేఽపి సముదాయే తత్ప్రాప్తిః నోపపద్యతే – జగదాత్మకసముదాయోత్పత్తిః నోపపద్యత ఇత్యర్థః। పరమాణూనాం పృథివ్యాదిభూతానాం చ

వీరిలో బాహ్యపదార్థములు– వస్తువులు ఉన్నవని చెప్పువారిని మొదట నిరసించుచున్నారు. వారు ఇట్లు చెప్పుదురు– రూపరసస్పర్శగంధస్వభావములైనవి పార్థివపరమాణువులు. రూపరసస్పర్శస్వభావములు జలపరమాణువులు. రూపస్పర్శస్వభావములు తేజఃపరమాణువులు. స్పర్శస్వభావములు వాయుపరమాణువులు. ఇవి పృథివి, జలము, తేజస్సు, వాయువు రూపేణ చేరుచున్నవి. వాటిలో పృథివినుండి శరీర, ఇంద్రియ, ఘటాది రూపములైన భౌతికములు పుట్టుచున్నవి. ఇవి బాహ్యములు. అనగా బయటనే ఉండునవి. అందు శరీరములో నుండు గ్రాహకాభిమానరూపము – అహం జానామి అని గ్రాహకత్వేన అభిమానం– గ్రాహకాభిమానమ్. నేను తెలుసుకొనుచున్నాను అని తెలుసుకొనినట్లు భావించుట– గ్రాహకాభిమానము. దానినిపొందిన విజ్ఞానసంధానమే ఆత్మత్వేన– ఆత్మగా నున్నది– ఆత్మ అనబడుచున్నది. ఇది ఆత్మ – లోపలనున్నది, దానినుండియే అన్ని లౌకికవ్యవహారములును కలుగుచున్నవి అని చెప్పుదురు.

వీటిలో – అస్థిరములలో స్థిరత్వబుద్ధిరూప– అసుఖ– సుఖములేనిదానిలో సుఖత్వబుద్ధిరూపమైన అవిద్య పుట్టుచున్నది. దానిచే సుఖముగా తోచువాటిలో ఆశయు, దుఃఖముగా తోచువాటిలో ద్వేషమును కలుగుచున్నవి. దానిచే ఆశచేత ఆయా వస్తువులను గ్రహించుటలోను, ద్వేషముచే ఆయావస్తువులను విడచుటలోను, ప్రవర్తించుచున్నాడు. ఈరీతిలో భూతభౌతికవ్యవహారమును హానోపాదానాది వ్యవహారమును ప్రవర్తించుచున్నవి. వెనుక చెప్పబడిన పరమాణువు నుండి ఆత్మధర్మములు క్షణవినాశములు అని వారి మతము.

సిద్ధాంతము : ఉభయహేతుకే – పరమాణు హేతుకే భూతహేతుకే చ – సముదాయే (పరమాణువు కారణముగా గల పృథివి మొదలగు వాటి సముదాయమందును, పృథివి మొదలగు భూతములు కారణముగా గల శరీరేంద్రియ సముదాయములోను)పరమాణుహేతుకములైన భూతహేతుకములైన, సంఘాతమందు తదప్రాప్తిః – తస్య– సంఘాతభావమునకు అప్రాప్తిః – అనగా అసంభవమని సూత్రార్థము. అనగా, సముదాయమందు – పృథివ్యాది భూతాత్మకములైన సముదాయములు, పరమాణువును కారణములుగా గలవి. శరీర, ఇంద్రియ విషయరూపములైన సముదాయములు, పృథివ్యాదులను హేతువులుగా – కారణములుగా గలవి. ఆ రెండు విధములైన కారణములతోనున్న సముదాయమందు, తదప్రాప్తిః నోపపద్యతే – జగదాత్మకసముదాయోత్పత్తి సంభవించదని అర్థము. ఏలననగా, పరమాణువులను పృథివ్యాది భూతములను క్షణికములుగా ఒప్పుకొనినందున అనగా చెప్పినందున ప్రతిక్షణమును నాశమునుపొందు పరమాణువులును, పృథివ్యాది భూతములును ఎప్పుడు ఒకటిగా చేరి పెద్దదిగా అగును? వ్యాప్రియన్తే–? వ్యాపారము – చలనము –సంఘాతము – చేరిక ఒకదానితో నొకటి సంయోగము, ఇది వస్తువులలో క్రియను– చలనమును కలిగించి, అనేక పరమాణువుల సముదాయముగా కలయవలెను. పరమాణువుగాని, పృథివ్యాదులో క్షణకాలమే

క్షణికత్వాభ్యుపగమాత్ క్షణధ్వంసినః పరమాణవో భూతాని చ కదా సంహతౌ వ్యాప్రియన్తే? కదా వా సంహన్యన్తే। కదా విజ్ఞానవిషయభూతాః, కదా చ హానోపాదానాది వ్యవహారాస్పదతాం భజన్తే, కో వా విజ్ఞానాత్మా, కం చ విషయం స్పృశతి, కశ్చ విజ్ఞానాత్మా కమర్థం కదా వేదయతే? కం వా విదితమర్థం కశ్చ కదోపాదత్తే। స్పృష్టా హి నష్టః స్పృష్టశ్చ నష్టః, తథా వేదితావిదితశ్చ నష్టః। కథఞ్చ అన్యేన స్పృష్టమన్యో వేదయతే? కథఞ్చ అన్యేన విదితమర్థం అన్య ఉపాదత్తే? సంతానానాం ఏకత్వేఽపి సంతానిభ్యస్తేషాం వస్తుతో వస్త్వన్తరత్వ అనభ్యుపగమాత్ న తన్నిబన్ధనం

ఉండి నశించిపోయినందున అది లేనప్పుడు దానిలో క్రియ (చలనము) ఎప్పుడు కలుగును? క్రియకే అవి లేనప్పుడు దానితరువాత వచ్చు సంఘాతము ఎక్కడ ఉండును? ఎప్పుడు జ్ఞానమునకు విషయములగును? ఎప్పుడు హానోపాదానాది వ్యవహారములకు ఆస్పదములగును? విజ్ఞానసంతానము లేకపోవుటచే ఆత్మయనునది ఏది? అది ఎప్పుడు ఇంద్రియములతో సంబంధమును కలిగియుండును? ఎప్పుడు విషయము ఇంద్రియముతో సంబంధమును కలిగియుండును? అనగా ఇంద్రియవ్యాపారమును హానోపాదానాదిజ్ఞానమును సంభవించవు అని అర్థము. ఇవి ఎప్పుడును సంభవించవు. విజ్ఞానాత్మ అనునది ఏది? ఏ వస్తువు ఎప్పుడు తెలుసుకొనును? అతడు తెలుసుకొనిన అర్థము – వస్తువు ఏది? ఎవడు ఎప్పుడు దేనిని ఎత్తుకొనుచున్నాడు? స్పృష్టా – స్పృశించువాడు, నష్టః– నశించిపోయెను. స్పృష్ట – స్పర్శింపబడిన వస్తువును నష్టః – నశించినది. ఈవిధముగా ప్రతివస్తువును తెలుసుకొనినవాడును, ప్రతి తెలియబడిన వస్తువును నశించిపోయినవి. ఒకనిచే స్పృశింపబడినదానిని మరొకడు ఎట్లు తెలుసుకొనును? ఒకనికి తెలసిన వస్తువును మరియొకడెట్లు స్వీకరించును? జ్ఞానసంతానము ఒకేవిధముగా ఉండుటచే ఒకటే అన్నను, జ్ఞానసంతానమును గలవారికంటెను ఆ వస్తువునకు యథార్థముగా వస్త్వంతరత్వము అంగీకరించనందున వాటిని కారణముగా గ్రహించి వ్యవహారాదులు సంభవించవు. అహమర్థమే ఆత్మ. అతడు జ్ఞాత అని వెనుకనే జిజ్ఞాసాధికరణములో చెప్పితిమి.

దీని భావము– మొదట పరమాణువులలో క్రియ. ఆ తరువాత మరియొక పరమాణువుతో సంయోగము –చేరి యుండుట ఆ తరువాత సంఘాతభావము అని చెప్పవలెను. కాని క్రియ ఉన్నకాలమందే ఒకక్షణమునకంటె ఎక్కువసేపు ఉండని – ప్రతిక్షణము వినాశమును పొందునట్టివియైన పరమాణువులు నాశమును పొందుటచేత వాటికి మరియొక పరమాణువుతో కలసి యుండు సంఘాతభావము ఎప్పుడును ఉండదు. ఈవిధముగనే పృథివ్యాది భూతములును ప్రతిక్షణము నాశమును పొందుటచేవాటిచేత భౌతిక అనగా భూమి, జలము, మొదలైన సంఘాతారంభము సంభవించదు. విషయములైన ఘటాదులును ప్రతిక్షణమును నాశమును పొందుటచేత ఇంద్రియసన్నికర్షకాలమందు (కంటితో చూచునపుడు)అవి లేనందున – జ్ఞానము కలుగు సమయమున అవి లేనందున, ఎప్పుడును వాటికి సాక్షాత్కారవిషయత సంభవించదు ఇట్లే ఆత్మయు ప్రతిక్షణమును నాశమును పొందుటచేత దాని ఇంద్రియములు ఘటాదివిషయసన్నికర్షసమయమున ఆ ఆత్మనశించుటచే దాని ప్రత్యక్షానుపపత్తి –ప్రత్యక్షము కలుగదు.

వేరొకనికి కలిగిన విషయేంద్రియసంయోగముచే మరియొకనికి విషయప్రత్యక్షము కలుగుచున్నదని ఒప్పుకొనినచో చైత్రుని ఇంద్రియములకును, విషయములకును సంయోగము కలిగినందున, మైత్రుని ఆ విషయప్రత్యక్షము కలుగు ప్రసంగముండును. మరియొకడు అనుభవించుటయు, మరియొకడు స్మరించుచుండుటను ఒప్పుకొనినచో వెనుక చెప్పిన దోషము వచ్చును. విషయములైన ఘటాదులు క్షణికములు అన్నచో చూడబడిన ఘటాదులు అప్పటికప్పుడే

వ్యవహారాదికముపపద్యతే? అహమర్థ ఏవ ఆత్మా, స చ జ్ఞాతైవేతి చ ఉపపాదితం పురస్తాత్। ॥17 ॥

॥ సి.సూ ॥ ఇతరేతరప్రత్యయత్వాత్ ఉపపన్నమితి చేత్ న సఙ్ఘాతభావానిమిత్తత్వాత్ ॥ 2-2-18 ॥

అవిద్యాదీనాం ఇతరేతరహేతుత్వేన ఉపపన్నం సఙ్ఘాతభావాదికం ఇతి చేత్ – ఏతదుక్తం భవతి – యద్యపి క్షణికాః సర్వేభావాః, తథాఽపి అవిద్యయా ఏతత్ సర్వముపపద్యతే। అవిద్యా హి నామ విపరీతబుద్ధిః క్షణికాదిషు స్థిరత్వాదిగోచరా। తయా సంస్కారాఖ్యాః రాగద్వేషాదయో జాయన్తే। తతశ్చిత్తాభిజ్వలనరూపం విజ్ఞానమ్। తతశ్చ నామాఖ్యాశ్చిత్తచైత్తాః పృథివ్యాదికం చ రూపిద్రవ్యమ్। తతః షడాయతనాఖ్యం ఇన్ద్రియషట్కమ్। తతః స్పర్శాఖ్యః కాయః తతో వేదనాదయః । తతశ్చ పునరప్యవిద్యాదయో యథోక్తాః ఇతి అనాదిరియం అవిద్యాదికా అన్యోన్యమూలా

నాశమును పొందుటచే తాను చూచినదానిని వదలివేయుటయో, ఉపాదానము – తీసికొని వచ్చుటయో సంభవించదు. ఇట్లు వ్యవహార అసిద్ధి ఏర్పడుటచే **వైభాషికమతము యుక్తము కానేరదు.** (17)

॥సి.సూ.॥ ఇతరేతర ప్రత్యయత్వాత్ ఉపపన్నమితి చేత్ న సంఘాతభావానిమిత్తత్వాత్ ॥ 2-2-18॥

సూత్రార్థము : ***ఇతరేతరప్రత్యయత్వాత్*** = (అవిద్యమొదలైనవియు, పృథివి మొదలగునవి యన్నియు చక్రమువలె తిరుగుచూ) ఒకదానికొకటి కారణమైనందున, ***ఉపపన్నం*** = (సముదాయమగు స్వభావం) కుదరుచున్నది, ***ఇతి చేత్*** = అన్నట్లయితే, ***న***= కుదరదు. ***సఙ్ఘాతభావానిమిత్తత్వాత్***= (అవిద్యాదులు పృథివి మొదలగువాటి)సముదాయమగు స్వభావమునకు కారణముకాలేనివి గనుక (బౌద్ధమతమున ప్రత్యయశబ్దము కారణమును చెప్పును).

బాహ్యవస్తువులైన భూమి మొదలైనవియు, అంతర్వస్తువులైన అజ్ఞానము, రాగము, ద్వేషము మొదలైనవియు ఒకదానికొకటి కారణమగుటచే అన్నియు కూడును. అనగా, సంఘాతభావాదికము– అవిద్యాదులు ఒకదానికొకటి కారణమగుటచేత ఉపపన్నమే అనినచో, ప్రత్యయము అనుటకు వైభాషికుల మతముప్రకారము కారణమని అర్థము. అందుచేతనే భాష్యమందు "ఇతరేతర ప్రత్యయత్వేన" అనుటకు "ఇతరేతర హేతుత్వేన ఉపపన్నమ్" అని ప్రసాదించినారు. "ప్రత్యయశబ్దో హేతువాచీ" (శ్రుతప్రకాశిక). సంఘాతభావాదికం అనుచోటనున్న ఆదిశబ్దముచేత విజ్ఞానవిషయత్వమును వ్యవహారాస్పదత్వమును గ్రహించవలెను.

అవిద్యాదులనగా ఏవి? వాటిలో అన్యోన్యహేతుత్వము ఎట్లు చెప్పబడుచున్నది? వీటిచే సంఘాతభావమునకు ఉత్పత్తి ఎట్లు చెప్పబడుచున్నది? అను ప్రశ్నలకు సమాధానమును "ఏతదుక్తం భవతి" అనుపదములచే చెప్పుచున్నారు. అన్ని వస్తువులును క్షణికములుగనుక, అవిద్యచే ఇవియన్నియు ఉపపన్నమగుచున్నవి. అవిద్య అన్నచో విపరీతబుద్ధి. క్షణికములలో స్థిరత్వబుద్ధి. అనగా, క్షణికములైనను, అవి స్థిరములే అను విపరీతబుద్ధియుండుటచేతనే అన్నియు కుదురును అని తాత్పర్యము. అవిద్యచే సంస్కారమను రాగద్వేషాదులు కలుగుచున్నవి. తరువాత చిత్తాభిజ్వలనరూపమైన జ్ఞానము కలుగుచున్నది.

అనగా, క్షణికాదిషు – క్షణికాది ధర్మాశ్రయేషు అని అర్థము. ఆదిశబ్దముచేత కార్యత్వమును, స్థిరత్వాదిగోచరః అన్నచోట నున్న ఆదిశబ్దముచే నిత్యత్వమును గ్రహించవలెను. అవిద్యచే విపరీతముగా తోచుచున్నదని అర్థము. అనగా, క్షణిక, కార్య, దుఃఖ, శూన్య స్వభావములైన పదార్థములలో స్థాయి,నిత్య,సుఖవస్తుత్వబుద్ధి అని అర్థము. దానిచే శరీరాదులలో స్థిరత్వబుద్ధిచే తత్పరిగ్రహములలో రాగము కలుగుచున్నది. రాగానువృత్తిచే గ్రాహకాభిమానారూఢునికి

చక్రపరివృత్తిః। ఏతచ్చ సర్వం పృథివ్యాదిభూతభౌతికసంఘాతమన్తరేణ నోపపద్యతే। అతః సఙ్ఘాతభావాదికం ఉపపన్న మితి । తత్రోత్తరమ్ – న సఙ్ఘాతభావానిమిత్తత్వాత్ – ఇతి। నైతదుపపద్యతే – ఏషాం అవిద్యాదీనాం పృథివ్యాది భూతభౌతికసంఘాతభావం ప్రతి అనిమిత్తత్వాత్। న ఖలు అస్థిరాదిషు స్థిరత్వాదిబుద్ధ్యాత్మికా అవిద్యా, తన్నిమిత్తాః రాగద్వేషాదయో వా అర్థాన్తరస్య క్షణికస్య సంహతిహేతుతాం ప్రతిపద్యన్తే శుక్తికారజతాదిబుద్ధిర్హి న శుక్త్యాది అర్థసంహతిహేతుర్భవతి । కించ యస్య క్షణికే స్థిరత్వబుద్ధిః, స తదైవ నష్ట ఇతి కస్య రాగాదయ ఉత్పద్యన్తే ।

సూక్ష్మచిత్తసంతానమునకు ప్రదేశాంతరము గ్రహించబడు ప్రతిక్షణము ఉండుటకు దీపసంతానమునకువలె మాతృకుక్షిలో ప్రవేశించుటకు హేతువులు. గర్భమును పొందినవానికి తరువాత కలుగు విషయజ్ఞప్తియే విజ్ఞానము. దీనినే చిత్తాభిజ్వలనరూపం విజ్ఞానం అని చెప్పుచున్నారు. ఉత్తరోత్తరవిషయవిజ్ఞప్తి చిత్తము అనబడును. దీనితోకూడ జన్మవినాశమును పొందుచున్న స్పర్శ, వేదన, సంజ్ఞ, చేతన, వితర్క, విచార, ప్రీతి, ఏకాగ్రత, శ్రద్ధ, వీర్య స్మృతి ప్రజ్ఞాదులు కుశలాకుశలరూపధర్మములు ఇవి చిత్తచైత్తాః నామాఖ్యాః – చిత్తచైత్తాః అను పేరుగలవి. తతశ్చ పృథివ్యాదికం చ రూపిద్రవ్యం అని క్రమముగా పుంజీభావము సిద్ధించుచున్నదని అర్థము. దానినుండి షడాయతన అను పేరుగల ఇంద్రియషట్కము వచ్చుచున్నది. తరువాత స్పర్శము అను పేరుగల కాయము – శరీరము సృష్టమగుచున్నది. ఇచ్చట చెప్పబడిన స్పర్శశబ్దము చైత్తకులధర్మాంతర్గతమైన స్పర్శ కంటె అర్థాంతరం – వేరైనది కాయము అని చెప్పబడియుండుటచే –కాయవాచిత్వము. ఆతరువాత వేదనాదులు. అనగావేదన అను సుఖదుఃఖాదిబుద్ధి. ఆదిశబ్దముచేత తృష్ణ, ఉపాదాన, భవ, జాతి, జరా, మరణ, శోక, పరిదేవనదుఃఖదౌర్మనస్యాదులను, ఉపక్లేశరూప మదమానాదులను, ఉపవాసములను గ్రహించవలెను. ఇచ్చట, – తృష్ణ– కర్తవ్యమేతత్ – దీనిని చేయవలెను, ఇది సుఖము అను అధ్యవసాయమును గ్రహించుట, ఉపాదానము– వాక్యములచేష్ట. భవశబ్దము ధర్మాధర్మములను చెప్పును. తతః – స్కన్ధప్రాదుర్భావము– జాతి. మానసదుఃఖము–దౌర్మనస్యము. ఇట్లు ఈవిధముగా అవిద్యాదులచే వేదనాదులు కలుగుచున్నవి. వేదనాదులచే అవిద్యాదులు కలుగుచున్నవని ఇతరేతరప్రత్యయత్వము – అనగా, ఒకదానితో నొకటి కారణమై చక్రమువలె తిరుగుచు వచ్చుచున్నది. ఇవియన్నియును భూతభౌతికసంఘాతములేక ఉపపన్నములుకావు. అనగా, అవిద్యాదులచేత సంఘాతము, సంఘాతముచేత అవిద్యాదులు అని ఉపలభ్యమానచక్రము. అవిద్యాదులకు కారణమైన సంఘాతమును ఒప్పుకొననిచో ఉపపన్నములు కావు అని అర్థము. కనుక, సంఘాతభావాదికము ఉపపన్నమగుచున్నది. అనగా, ఇతరేతరప్రత్యయత్వముచే ఉపపన్నమైనచో, దానికి సమాధానము – సంఘాతభావాత్ అనిమిత్తత్వాత్ అని చెప్పబడుచున్నది.

న – ఇట్లు చెప్పుట ఉపపన్నముకాదు. ఎందులకనగా – అవిద్యాదులు పృథివ్యాది భౌతికసంఘాతభావమును సూచించి, అనిమిత్తత్వాత్ – కారణము లేనందున, అస్థిరములలో స్థిరత్వబుద్ధియను అవిద్య, పృథివ్యాదిసంఘాత– భావమునకు నిమిత్తము అగుట లేదు. రాగద్వేషాదులును క్షణికములైన అర్థాంతరములకు సంహతిహేతువుగా ప్రతిపాదింపబడలేదు. ఇట్లు అవిద్యాదులు స్వరూపేణ కార్యకరములుగానేరవు. శుక్తికను చూచి, రజతమని భ్రమించుచున్న చోట శుక్తికలో రజతబుద్ధియనునది శుక్తికాద్యర్థసంహతిహేతు వగుటలేదు. అనగా శుక్తికాదులలో రజతభ్రమము కలిగినచో, శుక్తికాత్వయం సంహతం – చేరినట్లు అగుటలేదని అర్థము. పైగా, ఎవనికి క్షణికములో స్థిరత్వబుద్ధి కలుగుచున్నదో, వాడు అప్పుడే పోయినాడు అనుటచే ఎవనికి రాగాదులు కలుగబోవుచున్నవి? సంస్కారాశ్రయముగా స్థిరమైన ఒక ద్రవ్యమును అంగీకరించనివారికి, సంస్కారమును, దానికి ఆశ్రయముగానున్నదియును నాశమును

సంస్కారాశ్రయం స్థిరమేకం ద్రవ్యం అనభ్యుపగచ్ఛతాం సంస్కారానువృత్తిరపి న శక్యా కల్పయితుమ్ ॥ 18 ॥

॥సి. సూ. ॥ ఉత్తరోత్పాదే చ పూర్వనిరోధాత్ ॥ 2-2-19 ॥

ఇతశ్చ క్షణికత్వపక్షే జగదుత్పత్తిః నోపపద్యతే, ఉత్తరక్షణోత్పత్తివేలాయాం పూర్వక్షణస్య వినష్టత్వాత్ తస్యోత్తరక్షణం ప్రతి హేతుత్వానుపపత్తేః । అభావస్య హేతుత్వే, సర్వం సర్వత్ర సర్వదా ఉత్పద్యేత । అథ పూర్వక్షణవర్తిత్వమేవ హేతుత్వమిత్యుచ్యతే, ఏవం తర్హి కశ్చిదేవ ఘటక్షణః తదుత్తరకాలభావినాం సర్వేషామేవ గో, మహిష, అశ్వ, కుడ్య, పాషాణాదీనాం త్రైలోక్యవర్తినాం హేతుస్స్యాత్ । అథ ఏకజాతీయస్యైవ పూర్వక్షణవర్తినః హేతుత్వమిష్యతే – తథాపి సర్వదేశవర్తినాం ఉత్తరక్షణభావినాం ఘటానాం ఏక ఏవ పూర్వక్షణవర్తిఘటో హేతుస్స్యాత్ ॥ అథ ఏకస్యైవ హేతురేక ఇతి మనుషే– తథాపి కస్య ఏకస్య కో హేతురితి న జ్ఞాయతే ॥ అథ యస్మిన్ దేశే యో

పొంది యుండుటచే, సంస్కారానువృత్తియు కల్పింపవీలులేదు అని అర్థము. (18)

॥సి.సూ.॥ ఉత్తరోత్పాదే చ పూర్వనిరోధాత్ ॥ 2-2-19 ॥

సూత్రార్థము : ఉత్తరోత్పాదే= తరువాతి క్షణముండినపుడు, ***పూర్వనిరోధాత్ చ***= వెనుకటి క్షణము నశించిపోయినందున (బౌద్ధమతము కుదరనిదే)

సంఘాత, అసంఘాతాది సర్వసాధారణదూషణమును ఉత్తర అని చెప్పుచున్నారు. భాష్యమునందున్న క్షణ శబ్దము క్షణికమైన పదార్థములను చెప్పుచున్నది.

ఇంకను చెప్పుచున్నాము– ఘటము మొదలైన వస్తువులు ఒక్కొక్కక్షణమునను వేరగుచున్నవి. ఆ విధముగానైనచో, క్షణికత్వపక్షమందు జగదుత్పత్తి సంభవించదు. తరువాతి ఘటము సృష్టమగునపుడు వెనుకటి ఘటము వినాశమును పొందినందున వెనుకటి కుండ, తరువాతి కుండకు కారణము కానేరదు. కారణము లేనందున, ఉత్తరోత్తరము ఘటోత్పత్తి జరుగదు. అభావత్వము – ముందరి కుండ లేకపోవుట కారణము కానందుననే తరువాతి కుండ సృష్టమగునన్నచో, అభావస్య కారణత్వే – అన్నివస్తువులును అన్నిచోట్లను ఉండవలసి వచ్చును. అట్లు కాదుగదా! కార్యావ్యవహితక్షణసంపన్న – ముందరి క్షణములోనున్న కుండ తరువాతిక్షణములోనున్న కుండకు కారణమని చెప్పు చున్నాము అని, ఇట్లు చెప్పినచో ముందున్న ఏదో ఒక ఘటక్షణమే– తరువాతవచ్చు ఘటములు లోకములో ఎన్నియున్నవో, వాటన్నింటికిని ముందున్న ఘటమే– కారణముగా చెప్పవలసి వచ్చును. అంతేకాక, తరువాత సృష్టములగు గోవు, మహిషము, అశ్వము, కుడ్యము, పాషాణము మొదలైన మూడులోకములలోనున్నవాటికిని కారణముగా చెప్పవలసి వచ్చును. ఇట్లు సృష్టి జరుగుట లేదు కదా!

స్వామీ! అట్లు కాదు. ముందరిక్షణము తరువాతి క్షణములో సృష్టమగు ఘటమునకుమాత్రమే కారణము. అట్లే పటము పటమునకును, మహిషము మహిషమునకును, అశ్వము అశ్వమునకును కారణము. అనగా, ఏకజాతీయమైన పూర్వక్షణవర్తియైన వస్తువునకే కారణత్వము చెప్పుచున్నాము అన్నను, అన్ని దేశములలోనున్న ఉత్తరక్షణమున సృష్టమగు ఘటములకు పూర్వక్షణవర్తియైన ఒక ఘటము కారణము అని చెప్పవలసి వచ్చును.

స్వామీ! ఒకదానికే ఒకటి కారణమన్నచో అప్పుడును దేనికి ఏది కారణము? అని తెలియలేదే! అయ్యా! ఏ దేశములో ఏ ఘటక్షణము ఉన్నదో, ఆ దేశసంబంధమున్న ఉత్తరక్షణమునకు ఆ దేశములోనున్న పూర్వక్షణము

ఘటక్షణః స్థితః, తద్దేశసంబంధిన ఏవ ఉత్తరక్షణస్య స హేతురితి – కిం దేశస్య స్థిరత్వం మనుషే? కిఞ్చ చక్షురాదిసంప్రయుక్తస్య అర్థస్య జ్ఞానోత్పత్తికాలే అనవస్థితత్వాత్ న కస్యచిదర్థస్య జ్ఞానవిషయత్వం సంభవతి ॥॥ 19 ॥

॥ సి. సూ ॥ అసతి ప్రతిజ్ఞోపరోధో యౌగపద్యం అన్యథా ॥ 2-2-20 ॥

అసత్యపి హేతౌ కార్యముత్పద్యతే చేత్– సర్వం సర్వత్ర సర్వదా ఉత్పద్యేత ఇత్యుక్తమ్। న కేవలం ఉత్పత్తివిరోధ ఏవ; ప్రతిజ్ఞా చ భవతాం ఉపరుధ్యేత ; 'అధిపతిసహకార్యాలమ్బన సమనన్తరప్రత్యయాః చత్వారో విజ్ఞానోత్పత్తౌ హేతవః' ఇతి వః ప్రతిజ్ఞా। అధిపతిః – ఇన్ద్రియమ్। అథ ప్రతిజ్ఞానుపరోధాయ ఘటక్షణే స్థిత ఏవ ఘటక్షణాన్తరోత్పత్తి రిష్యతే – తథా చ సతి ద్వయోః కార్యకారణయోః ఘటక్షణయోః యౌగపద్యేన ఉపలబ్ధిః ప్రసజ్యేత । న చ

కారణమగుచున్నదని చెప్పుచున్నామన్నను, మీరు దేశము స్థిరముగా ఉన్నదని ఒప్పుకొనలేదే! ఆ విధముగానుండగా అదే స్థలమున అనునది యుక్తము కాదు. అనగా – "యద్దేశసన్తాన స్థితో యో ఘటః సః తద్దేశసన్తాన సంబంధినః ఉత్తరఘటక్షణస్య హేతురితి చేన్న। దేశాన్తరం నీయమానస్య తస్యాపి ఉత్తరోత్తరం నీయమానస్య సంబంధి సంతానదర్శనాత్ ఇతి ॥"

వెనుకచెప్పబడిన దూషణము వస్తువులో మాత్రమేకాదు. జ్ఞానమందును ఉండును అనుచున్నారు "కించ" అనుచు. క్షణికములైన ఘటాది పదార్థములు ఇంద్రియసన్నికర్షకాలమందు నాశమును పొందినందున, జ్ఞానోత్పత్తికాలమున లేనందున, ఒక పదార్థమునకును (వస్తువుకును) ఒక్కసారికూడ జ్ఞానవిషయత్వము సంభవించదు. అనగా, ఘటపటాది పదార్థములు క్షణికములు గనుక, జ్ఞానమునకు విషయమగుటలేదుగనుక, ఎప్పుడును ఘటపటాదిజ్ఞానము కలుగదు అని తాత్పర్యము. (19)

॥ సి.సూ ॥ అసతి ప్రతిజ్ఞోపరోధో యౌగపద్యమన్యథా ॥ 2-2-20 ॥

సూత్రార్థము : అసతి= (కారణము)లేనపుడు, (కార్యము ఉండవలెను అనినచో), **ప్రతిజ్ఞోపరోధః**= (అధిపతి మొదలైనవి జ్ఞానముండుటకు కారణము లగుచున్నవి) అను బౌద్ధమత ప్రతిజ్ఞ విరోధించును. **అన్యథా**= ఈ ప్రతిజ్ఞ విరోధించకుండుటకు కారణమున్ననే కార్యముండునన్నచో, **యౌగపద్యం** = కార్యకారణములు ఒకే సమయమున ఉత్పన్నము కావలెను.

అవ్యవహితా పూర్వవర్తిత్వ మాత్రం కారణత్వమ్ – కార్యము పుట్టుటకు పూర్వమున్నచో అది కారణమగును – అను భావముచేత కార్యకాలమందు కారణము ఉండనవసరము లేదు అన్నచో, దూషణాంతరమును (మరియొకవిధమైన దూషణమును) "అసతీతి" అని ప్రారంభించి చెప్పుచున్నారు. వెనుకటి సూత్రములో కార్యము పుట్టుకాలమున కారణము లేకుండుట అనునది సంభవించును అని దూషణమును చెప్పిరి. అది ఇష్టాపత్తియే – సమ్మతమే అన్నచో, సూత్రకారుని అభిప్రాయముననుసరించి భాష్యములో దూషణములను చెప్పిరి. ఇప్పుడు సూత్రకారులు మరియొక దూషణమును అసతి అని ప్రారంభించి చెప్పుచున్నారు. అసతి – కార్యకాలమందు కారణము లేకపోయినను, కార్యము పుట్టుచున్నదన్నచో అంతయు, అన్నిస్థలములలోను అన్నిసమయములలోను ఉండవలసి వచ్చునని చెప్పితిమి. ఉత్పత్తివిరోధము మాత్రమే కాదు, మీ ప్రతిజ్ఞకు కూడ విరోధము వచ్చును. అధిపతి, సహకారి, ఆలంబనము, సమనన్తరప్రత్యయము అను నాలుగును జ్ఞానము కలుగుటకు కారణములనిగదా మీ ప్రతిజ్ఞ. అధిపతి అనగా ఇంద్రియము. సహకారి దీపము(ఆలోకాదులు – ప్రకాశము), అలంబనము – విషయమైన ఘటాదులు. సమనన్తరప్రత్యయమనగా

తథోపలభ్యతే। క్షణికత్వప్రతిజ్ఞా చైవం హీయేత ॥ క్షణికత్వం స్థితమేవేతి చేత్ – ఇన్ద్రియసంప్రయోగజ్ఞానయోః యౌగపద్యం ప్రసజ్యేత ॥ 20 ॥

॥ సి.సూ. ॥ ప్రతిసంఖ్యాఽప్రతిసంఖ్యానిరోధాప్రాప్తిః అవిచ్ఛేదాత్ ॥ 2-2-21 ॥

ఏవం తావత్ అసతః ఉత్పత్తిః నిరస్తా; సతః నిరన్వయవినాశోఽపి నోపపద్యత ఇత్యుచ్యతే। క్షణికత్వవాదిభిః ముద్గరాభిఘాతాది అనన్తరభావితయా ఉపలబ్ధియోగ్యః సదృశసంతానావసానరూపః స్థూలో యః, సదృశసంతానే

పూర్వక్షణవర్తియైన జ్ఞానము. ఈ నాలుగును కారణమను మీరు ఏదియును లేకనే కార్యము సృష్టమగుచున్నదని చెప్పుట ఎట్లు కుదురును? ఈ ప్రతిజ్ఞకు విరోధము రాకుండుటకు ఘటక్షణము ఉన్నప్పుడే ఘటక్షణాన్తరము పుట్టుచున్నదని ఒప్పుకొనినచో ఒకే క్షణములోనే కార్య కారణముల రెండుక్షణములయొక్క ఉపలబ్ధి యౌగపద్యేన వచ్చుట ప్రసంగించును. కాని అట్లు కనబడుట లేదుగదా! ఘటాదులకు క్షణికత్వ ప్రతిజ్ఞకూడ నశించును. క్షణికత్వము ఉన్ననే ఉండును అన్నచో ఇంద్రియసన్నికర్షము, జ్ఞానోత్పత్తి రెండును ఒకే క్షణమందు కలసి రావలసివచ్చును. (20)

॥ సి.సూ.॥ ప్రతిసంఖ్యా అప్రతిసంఖ్యా నిరోధాప్రాప్తిః అవిచ్ఛేదాత్ ॥ 2-2-21 ॥

సూత్రార్థము: ప్రతిసంఖ్యా, అప్రతిసంఖ్యానిరోధాప్రాప్తిః= కనబడు(స్థూల)వినాశము, కనబడని (సూక్ష్మ) వినాశము (లోకమునకు) కలుగవు. **అవిచ్ఛేదాత్**= (ఉండిన పదార్థము పూర్తిగా) లేకపోవుట కుదరనందున.

బౌద్ధులు సంస్కృతం, అసంస్కృతం అని ఒకవిధమైన విభాగమును చెప్పుదురు. వాటిలో సంస్కృతమనునది రూప, చిత్త, చైత్త, చిత్తవిప్రయుక్తములని నాలుగు విధములు. రూపం అనగా పృథివ్యాదులు. చిత్తం అనగా అహంగ్రాహారూఢము. చైత్తం అనగా రాగాదులు. చిత్తవిప్రయుక్తం అనగా జన్మజరామరణాదులు. అసంస్కృతము అనునది ప్రతిసంఖ్య, అప్రతిసంఖ్యానిరోధము. ఆకాశము. వీటిలో సంస్కృతమైన క్షణికములు వెనుకటి సూత్రములలో దూషింపబడినవి. అసంస్కృతమును ఇక రెండు సూత్రములచే దూషించుచున్నారు. ప్రతిసంఖ్యా చ, అప్రతిసంఖ్యా చ ప్రతిసంఖ్యా చ – ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యే – తాభ్యాం నిరోధౌ – ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యా నిరోధౌ – తయోః అప్రాప్తిః తద్విషయక ప్రమాణ అభావః అని విగ్రహము.

ప్రతిక్షణమును నశించుచున్న ఘటము ఒకప్పుడు బ్రద్దలై నశించును. బ్రద్దలైనపుడు కలుగు నాశమును ప్రతిసంఖ్యానిరోధము అందురు. అనగా మొదట కలుగు నాశము సంఖ్యకు ప్రతికూలమైనది. సంఖ్య అనగా బుద్ధి. ఇది ఘటము అను బుద్ధికి విరోధియైన నాశము అది. అట్లుకాని నాశము రెండవది అగును. ప్రతిక్షణము ఘటము నశించినను అది ఘటము అను బుద్ధి నశించకనే యుండుటచేత ఆ నాశము విరోధికానేరదు. ఇట్లు రెండు నాశములు బౌద్ధులు చెప్పుదురు ఈవిధముగా సూత్రమునకు విగ్రహము, కొంత అర్థమును చెప్పబడినవి. ఇక భాష్యమందు ఎట్లున్నదో గమనింతము.

ఈ విధముగా అసత్తునుండి ఉత్పత్తి నిరసింపబడినది. ఇక సతః – ఉన్నటువంటి వస్తువునకు నిరన్వయనాశమును చెప్పుటయు, ఉపపన్నము కానేరదనుచున్నారు. సర్వము క్షణికమని చెప్పువారు, దుడ్డుతో మోద(కొట్ట)బడి బ్రద్దలుచేయబడిన పిదప, చూచుటకుయోగ్యమైన– సదృశసంధానపు అవసానరూపమైన,

ప్రతిక్షణభావీ చ ఉపలబ్ధ్యనర్హః సూక్ష్మశ్చ యః నిరన్వయో వినాశః ప్రతిసంఖ్యానిరోధాప్రతిసంఖ్యానిరోధశబ్దాభ్యాం అభిధీయేతే, తౌ న సంభవత ఇత్యర్థః। కుతః? అవిచ్ఛేదాత్ – సతః నిరన్వయవిచ్ఛేదాసంభవాత్। అసంభవశ్చ, సత ఉత్పత్తివినాశౌ నామ అవస్థాన్తరాపత్తిరేవ; అవస్థాయోగి తు ద్రవ్యమేకమేవ స్థిరమ్' ఇతి కారణాదనన్యత్వం కార్యస్య ఉపపాదయద్భిః అస్మాభిః "తదనన్యత్వమ్" (2-1-15) ఇత్యత్ర ప్రతిపాదితః। నిర్వాణస్యదీపస్య నిరన్వయవినాశదర్శనాత్ అన్యత్రాపి వినాశో నిరన్వయః అనుమీయత ఇతి చేత్ న; ఘటశరావాదౌ మృదాదిద్రవ్య అనువృత్త్యుపలబ్ధ్యా సతః ద్రవ్యస్య అవస్థాన్తరాపత్తిరేవ వినాశ ఇతి నిశ్చితే సతి, ప్రదీపాదౌ సూక్ష్మదశాపత్యాపి అనుపలమ్భోపపత్తేః తత్రాపి అవస్థాన్తరాపత్తికల్పనస్యైవ యుక్తత్వాత్ ॥ 21 ॥

స్థూలముగానున్న (ఘటముయొక్క) రూపము ఏదో, అది (ఘటము అను బుద్ధికి విరోధియైన నాశము) ప్రతిసంఖ్యానిరోధము. సదృశమైన సంధానములో ప్రతిక్షణము కలుగుచుండు, కంటికి తెలియని సూక్ష్మమైన నిరన్వయవినాశము అప్రతిసంఖ్యానిరోధము అనబడును. ఈ రెండును ఒకేసారి సంభవించవు.

ఎందుకనగా, అవిచ్ఛేదాత్ – సతః నిరన్వయ విచ్ఛేదమ్ – వినాశము సంభవించదు. దేనిచే అసంభవము అని చెప్పబడుచున్నది? అన్నచో, సతః ఉత్పత్తి వినాశౌ నామ అవస్థాన్తరాపత్తిరేవ. అవస్థాయోగి తు ద్రవ్యమేకమేవ స్థిరం ఇతి కారణాత్ అనన్యత్వం కార్యస్య ఉపపాదయద్భిః అస్మాభిః "తదనన్యత్వమ్"(2-1-15) ఇతి అత్ర ప్రతిపాదితః.

సతః(ఉన్నవాటికి) ఉత్పత్తి, వినాశము అనునవి అవస్థాన్తరాపత్తియే (మరియొక విధముగా మారియుండుటయే). అవస్థాయోగి– మార్పునుపొందు ద్రవ్య మొకటే. అది స్థిరమైనది. నాశములేనిది, నిత్యమైనదని కార్యమునకు కారణముకంటెను అనన్యత్వమును చెప్పు మేము "తదనన్యత్వమ్" (ఆరంభణాధికరణము) అను సూత్రములో విస్తారముగా చెప్పియున్నాము.

నను – దీపము వెలిగి ఆరిపోయినప్పుడు నిరన్వయవినాశము కలుగుచున్నదని ఊహించుచున్నాము అని చెప్పుట యుక్తముకాదు. ఘటశరావాదులలో (కుండ, చట్టి మొదలైనవాటిలో) వాటికి కారణమైన మృద్ద్రవ్యముండుట కనబడుచున్నందున సత్తయైన ద్రవ్యమునకు అవస్థాన్తరాపత్తియే వినాశము అని నిశ్చయించవలెను. మృదయం ఘటః మృదయం కపాలః, మృచ్చూర్ణమిదం – ఇటువంటి ప్రత్యభిజ్ఞచే ఒకే మృద్ద్రవ్యమునకు ఘటత్వ, కపాలత్వ, చూర్ణత్వాది అవస్థావిశేషములు అని ఘటత్వావస్థాప్రాప్తియే ఘటమునకు ఉత్పత్తి, కపాలత్వావస్థాప్రాప్తి ఘటమునకు వినాశము, చూర్ణత్వావస్థాప్రాప్తి కపాలమునకు వినాశము అని చెప్పవలెను. అనగా మృత్తిక ఘటముగ మారినచో కార్యమనబడు చున్నది. కార్యమందు (ఘటమందును) కారణమైన మృత్తిక –మట్టి, ఉండుటచే అట్లు చెప్పుచున్నాము. ఘటము పగిలిపోయినచో కపాలమగుచున్నది. అది పగిలిపోయినచో కాపాలికయగుచున్నది. తరువాత చూర్ణమై (పొడియై) చివరకు మట్టియగుచున్నది. అందుచే ఉత్తరోత్తరావస్థావిశేషమును పొందినందున ఎప్పుడును నిరన్వయనాశము చెప్పుట కుదరదు. ఈ విధముగా, అవస్థాన్తరాపత్తియే వినాశమని నిశ్చయింపబడినపుడు దీపాదులలో అత్యన్తసూక్ష్మావస్థను పొందియుండుటచే కంటికి తెలియుట లేదు అని ఉపపన్నమగుచున్నది అనుటచే అచ్చట దీపమందును అవస్థాన్తరాపత్తి కల్పనయే యుక్తమగును. (21)

॥ సి.సూ.॥ ఉభయథా చ దోషాత్ ॥ 2-2-22 ॥

క్షణికత్వవాదిభిః అభ్యుపేతా తుచ్ఛాదుత్పత్తిః, ఉత్పన్నస్య తుచ్ఛతాపత్తిశ్చ న సంభవతీత్యుక్తమ్; తదుభయప్రకారాభ్యుపగతౌ దోషశ్చ భవతి। తుచ్ఛాదుత్పత్తౌ తుచ్ఛాత్మకమేవ కార్యం స్యాత్। యద్ధి యస్మాదుత్పద్యతే, తత్ తదాత్మకం దృష్టమ్; యథా మృత్సువర్ణాదేః ఉత్పన్నం మణిమకుటాది మృత్సువర్ణాద్యాత్మకం దృష్టమ్। న చ జగత్ తుచ్ఛాత్మకం భవద్భిః అభ్యుపగమ్యతే; న చ ప్రతీయతే। సతః నిరన్వయవినాశే సతి ఏకక్షణాదూర్ధ్వం కృత్స్నస్య జగతః తుచ్ఛతాపత్తిరేవ స్యాత్। పశ్చాత్ తుచ్ఛాత్ జగదుత్పత్తౌ అనన్తరోక్తం తుచ్ఛాత్మకత్వమేవ స్యాత్। అతః ఉభయథాపి దోషాత్ న భవదుక్తప్రకారౌ ఉత్పత్తినిరోధౌ ॥ 22 ॥

॥ సి.సూ. ॥ ఆకాశే చ అవిశేషాత్ । 2-2-23 ॥

బాహ్యాభ్యన్తరవస్తునః స్థిరత్వప్రతిపాదనాయ ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యానిరోధయోః తుచ్ఛరూపతా నిరాకృతా; తత్ప్రసంగేన తాభ్యాం సహ తుచ్ఛత్వేన సౌగతైః పరిగణితస్య ఆకాశస్యాపి తుచ్ఛతా ప్రతిక్షిప్యతే। ఆకాశే చ నిరుపాఖ్యతా

॥ సి.సూ ॥ ఉభయథా చ దోషాత్ ॥ 2-2-22 ॥

సూత్రార్థము: ఉభయథా= అసత్‌నుండి సత్‌వస్తువు సృష్టింపబడినదనియు, సత్ అసత్ అగుననియు చెప్పు రెండు వాదములలో, **దోషాత్ చ**= దోషము వచ్చుట చేత కూడ, (బౌద్ధమతము కుదరనిది).

క్షణికత్వవాదులు పూర్వఘటక్షణనాశమునుండి ఉత్తరఘటక్షణమునకు ఉత్పత్తియు, ఉన్నక్షణమునకు తుచ్ఛత్వము సంభవించదనుచున్నారు. ఈ విధముగా రెండు ప్రకారములను ఒప్పుకొనినచో దోషము వచ్చుచున్నది. అనగా తుచ్ఛమునుండి (అసత్ నుండి) ఉత్పత్తిని చెప్పినచో, దాని కార్యము తుచ్ఛాత్మకముగనే యుండును. పొట్లవిత్తనము లేకనే పొట్లపాదు పుట్టదుగదా! విత్తనములేకుండ పుట్టుట అనునది శూన్యముగనే – తుచ్ఛముగనే ఏదియు లేదు అనునదియేనని చూచుచున్నాము. ఏది ఏ వస్తువునుండి పుట్టుచున్నదో, ఆ వస్తువు తదాత్మకముగా నుండుటను చూచుచున్నాము. మట్టినుండి చేయబడిన కుండ (మృదాత్మకము)మట్టిగను, స్వర్ణమునుండి తయారైన కిరీటము (స్వర్ణాత్మకముగను) స్వర్ణముగను, మనకు తెలియుట లేదా? జగత్తును తుచ్ఛాత్మకముగా మీరు ఒప్పుకొనలేదు. న చ ప్రతీయతే – న తుచ్ఛత్వేన ప్రతీయతే – తుచ్ఛముగా అనగా శూన్యముగా కనబడుట లేదు. సతః– ఉన్న వస్తువునకు నిరన్వయ వినాశము ఉన్నచో ఒకక్షణమునకు పైగా ప్రపంచమంతయు తుచ్ఛముగనే (అసత్తుగనే – లేనిదిగనే) ఉండవలసి వచ్చును. తరువాత తుచ్ఛమునుండి జగత్తు ఉత్పత్తియైనచో అనంతరోక్తము– తరువాత పుట్టినది తుచ్ఛాత్మకముగనే ఉండును. అందుచే ఉభయథాపి – పుట్టినవెంటనే వస్తువు నశించుచున్నది అన్నను, ఏదియు లేకనే పుట్టుచున్నది అనినను, దోషముండుటచే మీరు చెప్పు ఉత్పత్తినాశప్రకారము సరికాదు. (22)

॥ సి. సూ. ॥ ఆకాశే చ అవిశేషాత్ ॥ 2-2-23 ॥

సూత్రార్థము: ఆకాశే చ= ఆకాశవిషయమందును (శూన్యమను వాదము కుదరదు). **అవిశేషాత్**= (పృథివి మొదలైనవాటివలె ప్రత్యక్షముగా కనబడుటచేత) భేదము లేకపోవుటచేత.

బాహ్యాభ్యంతరవస్తువులకు స్థిరత్వమును స్థాపించుటకు ప్రతిసంఖ్యా, అప్రతిసంఖ్యా నిరోధములకు తుచ్ఛరూపత (శూన్యము అనునది) నిరాకరింపబడినది. దాని ప్రసక్తానుప్రసక్తముగా పృథివ్యాది నాలుగు భూతములను చెప్పి,

న యుక్తా; భావరూపత్వేన అభ్యుపగతపృథివ్యాదివత్ ఆకాశస్యాపి అబాధితప్రతీతిసిద్ధత్వావిశేషాత్ । ప్రతీయతే హి ఆకాశః, 'అత్ర శ్యేనః పతతి, అత్ర గృధ్రః' ఇతి శ్యేనాదిపతనదేశత్వేన । న చ పృథివ్యాది అభావమాత్రం ఆకాశ ఇతి వక్తుం శక్యం, వికల్పాసహత్వాత్। పృథివ్యాదేః ప్రాగభావః, ప్రధ్వంసాభావః, ఇతరేతరాభావః అత్యన్తాభావో వా ఆకాశః; సర్వథాఽపి ఆకాశప్రతీత్యనుపపత్తిః స్యాత్ । ప్రాగభావ ప్రధ్వంసాభావయోః ఆకాశత్వే, పృథివ్యాదిషు వర్తమానేషు ఆకాశప్రతీత్యయోగాత్ నిరాకాశం జగత్స్యాత్। ఇతరేతరాభావస్య ఆకాశత్వేఽపి, ఇతరేతరాభావస్య తత్తద్వస్తుగతత్వేన తేషామన్తరాలే ఆకాశప్రతీతిః న స్యాత్। అత్యన్తాభావస్తు పృథివ్యాదీనాం న సంభవతి। అభావస్య విద్యమానపదార్థావస్థా-విశేషత్వ ఉపపాదనాచ్చ ఆకాశస్య అభావరూపత్వేఽపి న నిరుపాఖ్యత్వమ్ । అణ్డాన్తర్వర్తినశ్చ ఆకాశస్య త్రివృత్కరణోపదేశప్రదర్శిత పఞ్చీకరణేన రూపవత్త్వాత్ చాక్షుషత్వేపి అవిరోధః॥23॥

పూర్వప్రస్తుతం వస్తునః స్థిరత్వమేవ ఉపపాద్యతే –

॥ సి.సూ. ॥ అనుస్మృతేశ్చ ॥ 2-2-24 ॥

ఆకాశము తుచ్ఛాత్మకము అని సౌగతులచే చెప్పబడియుండుటచే ఆకాశమునకు తుచ్ఛతను నిరాకరించిరి. ఆకాశము నిరూపింపసాధ్యముకాదు అని చెప్పుట యుక్తము కాదు. మీరు భావరూపములుగా ఒప్పుకొనిన పృథివ్యాదులవలె ఆకాశమునకును అబాధితప్రతీతి యుండుటచేత అవిశేషాత్=వాటివలె ఆకాశమునుకూడ భావరూపముగనే అంగీకరించవలెను. "అత్ర శ్యేనః పతతి"– ఇచ్చట గ్రద్ద పడుచున్నది, "ఇహ పక్షీ చరతి", "ఇహ ఆలోకః" –ఇటువంటి ప్రయోగములు ఉండుటచే పక్షులు సంచరించు దేశముగా ఆకాశము తెలియవచ్చుచున్నది. కనుక అబాధితప్రతీతిసిద్ధత్వేన ఆకాశమునకు తుచ్ఛాత్మకత్వము సంభవించదు. పృథివ్యాదుల అభావమే ఆకాశము. ఆకాశమును భావపదార్థముగా అంగీకరించుట సాధ్యము కాదని చెప్పుటకు లేదు. వికల్పాసహత్వాత్ – వికల్పించి ప్రశ్నించినచో నీచే సమాధానము చెప్పుట సాధ్యమే కాదు. పృథివ్యాదుల ప్రాగభావము అందువేమో, పృథివ్యాదుల ప్రాగభావమందువా ప్రధ్వంసాభావ మందువా? లేక అన్యోన్యాభావమా? అత్యన్తాభావమా? పృథివ్యాదుల ప్రాగభావప్రదత్వము, ప్రధ్వంసాభావములే ఆకాశమన్నచో, పృథివ్యాదులు ఉన్నపుడు దాని ప్రాగభావమో ప్రధ్వంసాభావమో ఉండదుగనుక, అట్లు ఆకాశప్రతీతి ఉండుటకు లేదు. కనుక, జగత్తు నిరాకాశం స్యాత్. ఇతరేతరాభావమే. ఘటః పటో న అనువాక్యమువలె పృథివీ న అప్ అని చెప్పు అన్యోన్యాభావము ఆకాశమన్నచో ఇతరేతరాభావము, ఆయా వస్తుగతముగనుక వాటిమధ్యన ఆకాశప్రతీతి అనునది సంభవించదు.పృథివ్యాదుల అత్యన్తాభావమే ఆకాశమని చెప్పుటకును కుదరదు. పృథివ్యాదులకు అత్యన్తాభావము ఎప్పుడును సంభవించదు. పైగా, అభావమనునది విద్యమానపదార్థముయొక్క అవస్థావిశేషమే! అనగా, ఘటాభావమనగా, అది కపాలముగా ఉన్నదను అర్థమును వెనుకనే చెప్పియున్నాము. అనగా, అభావమని వేరుపదార్థమొకటి ఉన్నదని చెప్పుటకు కుదరదని ఉపపాదించియున్నామని తాత్పర్యము. ఆకాశమును అభావరూపముగా చెప్పినను, నిరూపించుట సాధ్యము గాదు. అండాన్తర్వర్తియైన ఆకాశమునకు త్రివృత్కరణోపదేశముచే చూపబడిన పంచీకరణముచే రూపవత్తుగా నున్నచో చాక్షుషత్వమును ఒప్పుకొనినను ఎట్టి విరోధమును లేదు. (23)

॥ సి.సూ.॥ అనుస్మృతేశ్చ ॥ 2-2-24 ॥

సూత్రార్థము: అనుస్మృతేః చ= (వెనుక అనుభవించబడిన వస్తువులు) మరల అనుభవించబడుటచేతకూడ,

అనుస్మరణమ్ – పూర్వానుభూతవస్తువిషయం జ్ఞానమ్; ప్రత్యభిజ్ఞానమిత్యర్థః । తదేవేదమితి, సర్వం వస్తుజాతం అతీతకాలానుభూతం ప్రత్యభిజ్ఞాయతే। న చ భవద్భిః జ్వాలాదిష్వివ సాదృశ్యనిబన్ధనోऽయం ఏకత్వవ్యామోహ ఇతి వక్తుం శక్యమ్; వ్యాముహ్యతః జ్ఞాతుః ఏకస్య అనభ్యుపగమాత్। న హి అన్యానుభూతేన ఏకత్వం సాదృశ్యం వా స్వానుభూతస్య అన్యోऽనుసంధత్తే। అతః భిన్నకాలవస్త్వాశ్రయసాదృశ్యానుభవనిబన్ధనం ఏకత్వవ్యామోహం వదద్భిః జ్ఞాతుః ఏకత్వమవశ్యాశ్రయణీయమ్। న చ జ్ఞేయేష్వపి ఘటాదిషు జ్వాలాదిష్వివ భేదసాధనప్రమాణం ఉపలభామహే; యేన సాదృశ్యనిబన్ధనాం ప్రత్యభిజ్ఞాం కల్పయేమ।

(వస్తువులు క్షణికములు కానేరవు)

అనుస్మరణమనగా వెనుక అనుభవించిన వస్తువిషయజ్ఞానము. అనగా, ప్రత్యభిజ్ఞానము అని అర్థము. అనగా, – తదేవేదమ్ – సోऽయం ఘటః – రెండు దినములకు పూర్వము కొనిన అదే కుండయే ఇది అని వెనుక చూచినదానినే ఈదేశమున, ఈ కాలమున చూచుచున్నాను అను జ్ఞానమే ప్రత్యభిజ్ఞ అనబడుచున్నది. అన్ని వస్తువులయొక్క అతీతకాలానుభూతము అంతటికిని ప్రత్యభిజ్ఞానము కలుగుచున్నది. కనుక, అన్ని వస్తువులును స్థిరముగా నున్నవి అని తెలియుచున్నది. అనగా, అనుస్మరణముచే ప్రత్యభిజ్ఞ కలుగుటచే ఏ వస్తువునుకూడ క్షణికమని చెప్పకూడదని తాత్పర్యము. నను– ప్రత్యభిజ్ఞమాత్రముచే స్థిరత్వమును సాధించలేము. భ్రమచే నిన్న చూచిన కుండయే ఇది అని తోచుచున్నది. మీరును సేయం దీప జ్వాలా అనునప్పుడు వత్తియు, నూనెయు తగ్గిపోవుటచే విభిన్నసామగ్రీజన్యత్వాత్– భిన్నభిన్న సామగ్రులచే కలుగుచున్నదిగనుక, ఉదయమున చూచిన దీపజ్వాలయే ఇది అను భ్రమచే తోచుచున్నదని జ్వాలాభేదమును అనుమానముచేత సాధించుట ఒప్పుకొనిరిగదా! అట్లే సాదృశ్యముచేత – ఒకే మాదిరిగా నుండుటచేత ఏకత్వవ్యామోహము – భ్రమ కలుగుచున్నది. అందుచేత వస్తువులన్నియు, క్షణికములు అని చెప్పబడు ఆక్షేపమునకు పరిహారము – మీరుచెప్పునది ఒప్పుకొనదగినది కాదు. ఉదయమునను, సాయంకాలమునను ఒకడు దీపజ్వాలను చూచి సేయం దీపజ్వాలా అని చెప్పుచున్నాడు. ఒకనికి భ్రమ కలుగుచున్నది. మీరు చూచిన పురుషుడును క్షణికుడని చెప్పుటచే, ఉదయమున దీపమును చూచినవాడు ఒకడు. ఇప్పుడు చూచినవాడు మరియొకడు. కనుక, ఒకడు అనుభవించిన విషయములో మరియొకనికి ప్రత్యభిజ్ఞ కలుగు ప్రసక్తియే లేదుగదా! కనుక, భిన్నకాలాంతరములయందు వస్తువులోనున్న సాదృశ్యతను అనుభవించుటచే కలిగిన ఏకత్వవ్యామోహము – అదియే ఇది అను భ్రమము కలిగినదిగా చెప్పు మీరు (నిన్నను, ఈనాడును) ఉదయమున, సాయంకాలమున దీపజ్వాలను చూచినవాడు ఒకడే అని తప్పక ఒప్పుకొనియుండ వలెను. పైగా, జ్వాలాభేద సాధనప్రమాణము ఉన్నట్లుగా ఘటాదులలో భేదసాధనప్రమాణమును చూచుట లేదు. ఉత్పత్తివినాశసామగ్రీ అనువృత్త్యభావముచే దీపజ్వాలలోవలె సాదృశ్యనిబంధనముగా సాదృశ్యతను కారణముగా తీసుకొని ప్రత్యభిజ్ఞను ఘటాదులలో సాధించుటచే దీపస్థానమందువలె ఇచ్చటను ప్రమాణముతో భ్రమను సాధించవలెను. ఉదయమున చూచిన ఘటము, ఇప్పుడు చూడబడు ఘటముకంటెను భిన్నమనుటకు ప్రమాణము లేదు. అట్టి ప్రమాణము దేనినికూడ మీరు చెప్పలేదే!

ఈ ఆక్షేపమునకు బౌద్ధులు సమాధానము చెప్పుచున్నారు – ప్రత్యక్షముచేతను, అనుమానముచేతను ఘటాదులకు క్షణికత్వమును స్థాపించుచున్నాము అని. అనగా, నీలరూపము తెల్లనిదానికంటెను వేరైనదిగా ఎట్లు తెలియుచున్నదో, అట్లే వర్తమానఘటము అనగా ఇప్పుడున్న ఘటము, ఇప్పుడు లేని ఘటముకంటెను వేరైనది అని తనను చూపుచున్నది.

యదపి చేదముచ్యతే – ప్రత్యక్షానుమానాభ్యాం ఘటాదేః క్షణికత్వం సిద్ధ్యతి। ప్రత్యక్షం తావత్ వర్తమానార్థ విషయమ్, అవర్తమానాద్వస్తునో వ్యావృత్తం స్వవిషయమవగమయతి, నీలమివ పీతాత్। ఏవం చ భూతభవిష్యద్భ్యాం వర్తమానస్య వస్త్వన్తరత్వం అవగతం భవతి। అనుమానమపి అర్థక్రియాకారిత్వాత్ సత్త్వాచ్చ ఘటాదిః క్షణికః, యత్ అక్షణికం శశవిషాణాది, తత్ అనర్థక్రియాకారి, అసచ్చ। తథా అన్యఘటక్షణసత్త్వాత్ పూర్వఘటక్షణసత్త్వాని వినాశీని, ఘటక్షణసత్త్వాత్, అన్యఘటక్షణసత్త్వాత్ – ఇతి।

తచ్చ కార్యకారణభావానుపపత్త్యాదిభిః పూర్వమేవ నిరస్తమ్। కిఞ్చ ప్రత్యక్షగమ్యా వర్తమానస్య అవర్తమానాత్ వ్యావృత్తిః న వర్తమానస్య వస్త్వన్తరత్వం అవగమయతి; అపి తు వర్తమానకాలయోగితా మాత్రమ్। న చ తావతా వస్త్వన్తరం సిద్ధ్యతి; తస్యైవ కాలాన్తరయోగసంభవాత్ । యత్తు సత్త్వాత్ అర్థక్రియాకారిత్వాచ్చేతి క్షణికత్వే

ఇందుచే భూతభవిష్యద్ఘటములకంటెను ఇప్పుడున్న ఘటము వేరైనది(వస్త్వంతరము) అని తెలియుచున్నది. ఈ విధముగా ప్రత్యక్షముచే క్షణికత్వము సిద్ధించుచున్నది. అనుమానముచేకూడ సాధించెదము వినుడు. ఘటాదిః – క్షణికః, అర్థక్రియా–కారిత్వాత్ సత్త్వాచ్చ యదక్షణికమ్ శశవిషాణాది తదనర్థక్రియాకారి, అసచ్చ – అను అనుమానముచే సిద్ధించు చున్నదని ఘటాదులకు క్షణికత్వమును సాధించుచున్నారు. అర్థక్రియాకారిత్వహేతువుచే అర్థము – ఫలము, దానిని ఉద్దేశించిచేయు క్రియ అనగా వ్యాపారము. తత్క్రియా – తన్నిష్పత్తిః కిఞ్చిత్ నిరూపితకారణత్వాత్ ఇత్యర్థః – (దర్పణమ్). అర్థక్రియాకారిత్వరూపవస్తుత్వ ముండునని చూపుటకై దీనిని హేతువుగా చెప్పిరి. మానసంబంధిత్వం, కాలసంబంధిత్వం, అర్థక్రియాకారిత్వం అనే వీటిని వస్తుత్వమని చెప్పుచున్నది (సారబోధిని). అనగా – ఫలమును ఉద్దేశించి కల్పించుటచేత ఘటాదులను క్షణికము అనుచున్నాము. సత్త్వాచ్చ అని మరియొక హేతువు. వస్తువు ఉన్నచో అది క్షణికమని అందుము. అనర్థక్రియాకారి అని వ్యతిరేక దృష్టాంతమును ఇచ్చట భాష్యమందు చూపుచున్నారు. "అనుమానమపి అర్థక్రియాకారిత్వాత్ సత్త్వాచ్చ ఘటాదిః క్షణికః, యత్ అక్షణికం శశవిషాణాది, తత్ అనర్థక్రియాకారి, అసచ్చ। తథా అన్యఘటక్షణసత్త్వాత్ పూర్వఘటక్షణసత్త్వాని వినాశీని ఘటక్షణసత్త్వాత్, అన్యఘటక్షణ సత్త్వవత్ ఇతి" అని.

అట్లే అన్యఘటక్షణమున్నచో పూర్వమున్న ఘటక్షణములుండియే యుండవలెను. అవి వినాశమును పొందియుండ వలెను. ఘటక్షణసత్త్వాత్ అన్యఘటక్షణసత్త్వమువలె కారణములేనందున ఉత్తరోత్తరం(ముందుముందు) ఘటోత్పత్తి కలుగదు.

తచ్చ కార్యకారణభావ– అనుపపత్తులచేత పూర్వమే నిరసించితిమి. తర్కానుగృహీత ప్రత్యభిజ్ఞప్రత్యక్షముచేత తర్కవిరుద్ధ అనుమానము బాధితమని అర్థము, తరువాత ప్రత్యక్షమునకు క్షణికవిషయత్వమును దూషించుచున్నారు. కిఞ్చ – ఇప్పుడు మనము చూచుచున్న వర్తమానవస్తువునకు అవర్తమాన (లేనటువంటి)వస్తువుకంటెను వ్యావృత్తి వర్తమానవస్తువునకు వస్త్వన్తరమును న అవగమయతి – తెలుపదు. అది వర్తమానకాలమున ఉన్నదను విషయమును మాత్రము తెలుపును. దీనిచే వస్త్వంతరము సిద్ధించదు. దానికే కాలాంతర(భవిష్యత్కాల)సంబంధము సంభవించును. అనగా, ఒక వస్తువునకు నీలత్వ, ఉత్పలత్వ సంబంధము వస్త్వన్తరత్వసాధకత్వము ఎట్లు కానేరదో అట్లే కాలద్వయ వర్తమానకాల, భవిష్యత్కాలసంబంధముకూడ వస్త్వంతరసాధకము కానేరదు.

వెనుకచెప్పిన క్షణికత్వసాధకమైన అనుమానములురెండును సరికావని "యత్తు" అని ఆరంభించి చెప్పుచున్నారు. క్షణికత్వసాధకముగ సత్త్వాత్, అర్థక్రియాకారిత్వాత్ అని రెండు హేతువులు నీచే చెప్పబడినవి. నీ అభిమతమునకు

హేతుద్వయముక్తమ్ – తదాభిమతవిపరీతసాధనత్వాత్ విరుద్ధమ్। సత్త్వాత్ అర్థక్రియాకారిత్వాద్వా ఘటాది స్థాస్ను, యదస్థాస్ను తదసత్, అనర్థక్రియాకారి చ, యథా శశవిషాణమిత్యపి హి వక్తుం శక్యమ్। కిఞ్చ అర్థక్రియాకారిత్వం అక్షణికత్వమేవ సాధయేత్। క్షణధ్వంసినో హి వ్యాపారాసంభవాత్ అర్థక్రియాకారిత్వం న సంభవతీత్యుక్తమ్। తథా అన్యఘటక్షణస్య హేతుతో నాశదర్శనాత్ ఇతరేపి ఘటక్షణాః హేత్వపేక్షవినాశాస్స్యుః ఇతి ఆముద్గరాదిహేతూపనిపాతాత్ స్థాస్నుత్వమేవ। న చ వాచ్యమ్ – న ముద్గరాదయో వినాశహేతవః, అపి తు కపాలాదివిసదృశ సన్తానోత్పత్తిహేతవ ఇతి; కపాలత్వావస్థాపత్తిరేవ ఘటాదీనాం వినాశ ఇతి ఉపపాదితత్వాత్। కపాలోత్పత్తివ్యతిరిక్తత్వాభ్యుపగమేపి వినాశస్య వినాశహేతుత్వ మేవ ముద్గరాదేః ఆనన్తర్యాత్ యుక్తమ్।

అతః ప్రత్యభిజ్ఞయా స్థిరత్వం అవగమ్యమానం న కేనాపి ప్రకారేణ అపహ్నోతుం శక్యమ్। పూర్వాపరకాలసం

విపరీతసాధనత్వాత్ విరుద్ధము. **వ్యాప్తో హేతుః విపర్యయేనాపి వ్యాప్తి సద్భావాత్ విరుద్ధమ్. విపరీతస్యాపి సాధకం ఇత్యర్థః ఘటాది స్థాస్ను (స్థిరమైనది) సత్వాత్ అర్థక్రియాకారిత్వాత్ యదస్థాస్ను** (స్థిరముకానిదో, క్షణికమో) అది అసత్. శశవిషాణమువలె అనర్థక్రియాకారి కూడ. కుందేటి కొమ్ము అసత్తు, అనర్థక్రియాకారిగను అయి యుండుటను చూచుచున్నామని వ్యతిరేకదృష్టాంతము చెప్పబడినది. ఇట్లు సత్వాత్, అర్థక్రియాకారిత్వాత్ అను హేతువుచే ఘటాదులకు స్థిరత్వమును సాధించిరి. కనుక వారు చెప్పిన హేతువు విరుద్ధమని చెప్పిరి.

" సాధ్యాభావవ్యాప్తో హేతుః విరుద్ధః। సాధ్యస్య అభావః సాధ్యాభావః। సాధ్యస్య ఇత్యత్ర షష్ఠ్యాః ప్రతియోగిత్వమర్థః తథాచ సాధ్యప్రతియోగిక అభావః, వ్యాప్తః వ్యాప్త్యాశ్రయః వ్యాప్తివిశిష్టః। సాధ్యాభావేన వ్యాప్తః సాధ్యాభావవ్యాప్తః। తృతీయాయాః నిరూపితత్వమర్థః తథాచ సాధ్యప్రతియోగిక అభావనిరూపితవ్యాప్తివిశిష్టో యో హేతుః స విరుద్ధః ఇత్యర్థః।

ఘటే పక్షే క్షణికత్వరూపసాధ్యస్య అర్థక్రియాకారిత్వరూపస్య హేతుః విరుద్ధః । తథా హి యత్రయత్ర అర్థక్రియాకారిత్వం తత్రతత్ర క్షణికత్వం ఇతి వ్యాప్తిః నాస్తి। తత్ర తత్ర స్థిరత్వమేవ వర్తతే। అతః అర్థక్రియాకారిత్వం వ్యాప్యం క్షణికత్వాభావః (స్థిరత్వం) వ్యాపకమ్। తథా చ అర్థక్రియాకారిత్వరూపహేతోః క్షణికత్వారూప సాధ్యప్రతియోగిక అభావ నిరూపిత వ్యాప్తివిశిష్టత్వాత్ విరుద్ధమిత్యర్థః ॥" అని తార్కికులు పరిష్కరించి చెప్పుదురు.

కిఞ్చ – అర్థక్రియాకారిత్వము అక్షణికత్వమునే సాధించును. క్షణధ్వంసములైనవాటికి వ్యాపారమే సంభవించదని చెప్పియున్నాము. అనగా, ఉత్పత్త్యనన్తరక్షణములోనే – అనగా సృష్టింపబడిన మరుక్షణములోనే నాశమును పొందును గనుక వ్యాపారమునకు హేతుత్వము, ఆశ్రయత్వము సంభవించవు. కనుక, అభిమతకార్యకరముకానేరదని అర్థము. తథా – అన్యఘటక్షణమునకు హేతుతః నాశదర్శనముచేత ఏదో ఒక కారణముచేత నాశమును పొందవలెనని అనుటచే రోకటితో కొట్టి నాశముచేయునంతవరకును ఆ ఘటము స్థిరముగ ఉండుననియే చెప్పవలెను. ముద్గరాదులు – అనగా రోకలి మొదలగునవి ఘటనాశమునకు హేతువులగుట లేదు. అయినను, కపాలాది విసదృశసంధానమును కలిగించుటకు హేతువులగుచున్నవని చెప్పకూడదు. కపాలత్వావస్థాపత్తియే ఘటమునకు వినాశము అని పూర్వమే ఉపపాదించియున్నాము. వినాశమనునది కపాలోత్పత్తి వ్యతిరిక్తాభ్యుపగమము చేసినను ముద్గరాభిఘాతమునకు పిదపనే వినాశము కలుగుటచే ముద్గరాదులకు వినాశహేతుత్వము యుక్తమేయగును. ఘటము ఉన్నపుడు కపాలమునకు ఉత్పత్తి చెప్పుట కుదరదుగదా! కాని వినాశమునకు తరువాతనే కపాలోత్పత్తి చెప్పవలెను. రోకలిచే దెబ్బతినిన

బన్నైక్యవిషయాయాః ప్రత్యభిజ్ఞాయా అన్యవిషయత్వం బ్రువన్ నీలాదిజ్ఞానానామపి నీలాదేః అర్థాన్తరవిషయత్వం బ్రూయాత్। కిఞ్చ ప్రమాతృప్రమేయయోః క్షణికత్వం వదద్భిః వ్యాప్త్యవధారణా తత్స్మరణపూర్వక అనుమానాభ్యుపగమో ఽపి దుశ్శకః। తథా "ఇదం క్షణిక"- మిత్యాదిప్రతిజ్ఞాపూర్వకహేతూపన్యాసాదికమపి నోపపద్యతే భవతాం; ప్రతిజ్ఞోనక్రమక్షణ ఏవ వక్తుర్వినష్టత్వాత్; న హి అన్యేనోపక్రాన్తమజానద్భిః అన్యైః సమాపయితుం శక్యమ్॥ 24॥

॥సి.సూ.॥ న అసతః అదృష్టత్వాత్ ॥ 2-2-25 ॥

ఏవం తావత్ వైభాషికసౌత్రాన్తికయోః బాహ్యార్థ అస్తిత్వవాదినోః సాధారణాని దూషణాని ఉక్తాని। తత్ర యదుక్తమ్- సంప్రయుక్తస్వార్థస్య జ్ఞానోత్పత్తికాలే అనవస్థితత్వాత్ న కస్యచిదర్థస్య జ్ఞానవిషయత్వం సంభవతీతి, తత్ర సౌత్రాన్తికః ప్రత్యవతిష్ఠతే - న జ్ఞానకాలే అనవస్థానమర్థస్య జ్ఞానావిషయత్వహేతుః; జ్ఞానోత్పత్తిహేతుత్వమేవహి జ్ఞానవిషయత్వమ్। న చ ఏతావతా చక్షురాదిః జ్ఞానవిషయత్వప్రసఙ్గః స్వాకారసమర్పణేన జ్ఞానహేతోరేవ జ్ఞానవిషయత్వాభ్యుపగమాత్। జ్ఞానే స్వాకారం సమర్ప్య వినష్టోఽప్యర్థః జ్ఞానగతేన నీలాద్యాకారేణ అనుమీయతే। న

తరువాతనే వినాశము కలుగుటచే వినాశహేతుత్వము ముద్గరాదులకు చెప్పుట యుక్తమే యగును.

కనుక ప్రత్యభిజ్ఞచే తెలియబడుచున్న స్థిరత్వమును ఏవిధముగను లేదని చెప్పలేము. పూర్వాపరకాలసంబంధము గల అర్థైక్యవిషయమైన ప్రత్యభిజ్ఞకు అన్యవిషయమును చెప్పు మీరు నీలాదివిజ్ఞానములకును నీలాదులకును అర్థాన్తర విషయత్వమును చెప్పుచున్నారు. జ్ఞానమనునది స్వవిషయమును ఎట్లు చూపుచున్నదో, అది అట్లే యుండును. దానిని మార్పని చెప్పుట అతిప్రసంగమే యగునని తాత్పర్యము. ప్రమాతా, ప్రమేయము, వీటన్నిటికిని క్షణికత్వమును చెప్పు మీరు హేతువునకును, సాధ్యమునకును వ్యాప్తినే నిశ్చయము చేసినతరువాత, దానిని స్మరించి, అనుమానించుటయు సాధ్యము కాదు. అది జరుగని కార్యము. అట్లే ఇదం క్షణికం ఇత్యాది ప్రతిజ్ఞాపూర్వకహేతూపన్యాసాదులును మీమతమున సంభవించవు. అనగా, ఇదం క్షణికమ్ అని ప్రతిజ్ఞచేయుక్షణములోనే వస్తువు నశించుచున్నందున వేరొకనిచే ఆరంభింప బడినదానిని తెలియక ఇతరులచే నశింపచేయబడుటకు శక్యముకాదు. కాని, ప్రమాత, ప్రమేయములయొక్క స్వార్థాను-మానమును చేయుట కుదరదని చెప్పుచున్నారు. తథా అని ఆరంభించి, పరార్థానుమానానుత్పత్తిని చెప్పుచున్నారు. (24)

॥సి.సూ.॥ న అసతః అదృష్టత్వాత్ ॥ 2-2-25 ॥

సూత్రార్థము:- ***అసతః న***= (జ్ఞానములోని నీలత్వము మొదలగు స్వభావము) నశించిన పదార్థములలో నుండుట కుదరదు. ***అదృష్టత్వాత్***= (పదార్థము నశించినతరువాత దాని స్వభావము వేరొక పదార్థములో సంక్రమించును) అని ఎచ్చటను కనబడలేదు గనుక.

బాహ్యార్థములు ఉన్నవని చెప్పు వైభాషిక, సౌత్రాన్తికుల పక్షములలో సామాన్యముగా చెప్పవలసిన దోషములు ఇంతవరకును చెప్పబడినవి. వాటిలో ఘటాదులు క్షణికములన్నచో, కటకచక్షుస్సంయోగకాలమందు ఘటస్య నష్టత్వేన దానికి జ్ఞానవిషయత్వము న స్యాత్ - ఘటాదులు క్షణికములు గనుక, కంటితో చూచునపుడు చూడబడు ఘటము నాశమును పొందినందున, మా పక్షమందును జ్ఞానమునకు విషయముకానేరదు. జ్ఞానోత్పత్తికాలమందు, లేనందున, అని వెనుక పరిహారమును చెప్పుటకు సౌత్రాంతికుడు ఆరంభించుచున్నాడు - ఘటాద్యర్థములు జ్ఞానకాలమందు లేనందున కలుగు జ్ఞానవిషయమునకు హేతువు కావు. జ్ఞానోత్పత్తిహేతువుగా ఏది అగుచున్నదో, అదియే జ్ఞానమునకు

చ పూర్వపూర్వజ్ఞానేన ఉత్తరోత్తరజ్ఞానాకారసిద్ధిః। నీలజ్ఞానసన్తతౌ పీతజ్ఞాన అనుత్పత్తిప్రసఙ్గాత్; అతః అర్థకృతమేవ జ్ఞానవైచిత్ర్యమ్ –ఇతి।

అత్రోచ్యతే – నాసతోఽదృష్టత్వాత్ – ఇతి। యోఽయం జ్ఞానే నీలాదిరాకారః ఉపలభ్యతే, సః వినష్టస్యాసతః అర్థస్య ఆకారో భవితుం నార్హతి, కుతః? అదృష్టత్వాత్ – న ఖలు ధర్మిణి వినష్టే తద్ధర్మస్యార్థాన్తరే సఙ్క్రమణం దృష్టమ్। ప్రతిబిమ్బాదికమపి స్థిరస్యైవ భవతి। తత్రాపి న ధర్మమాత్రస్య। అతః అర్థవైచిత్ర్యకృతం జ్ఞానవైచిత్ర్యం అర్థస్య జ్ఞానకాలే అవస్థానాదేవ భవతి ॥25॥

పునరపి సాధారణం దూషణమాహ –

॥ సి.సూ. ॥ ఉదాసీనానామపి చైవం సిద్ధిః ॥ 2-2-26 ॥

విషయమగును. ఇట్లు చెప్పినచో, చక్షురాదులకు జ్ఞానవిషయత్వప్రసంగము వచ్చును అని చెప్పుటకు వీలులేదు. తన ఆకారసమర్పణముచే జ్ఞానహేతువుగా ఏదియున్నదో, దానికే జ్ఞానవిషయత్వమును అంగీకరించియున్నాము. జ్ఞానమందు తనయొక్క ఆకారమును సమర్పించిన తరువాత, ఘటపటాద్యర్థములునాశమును పొందినందునను, జ్ఞానగతేన – జ్ఞానమందున్న నీలాద్యాకారములతో అనుమానమును చేయుచున్నాము. అనుమీయతే – అనగా, విషయస్య నీలగతే – జ్ఞానమందు నీలాదిస్వాకారసంక్రమణహేతుత్వమేవ జ్ఞానవిషయత్వమ్. ఆ నీలాదుల అర్థము జ్ఞానోత్పత్తిసమయమందు లేకపోయినను, నిర్వహించుచున్నది. నీలాదులలో అర్థమున్నప్పుడు అర్థగతమైన నీలాద్యాకారమునకు జ్ఞానమునందు సంక్రమించుటచే ఇదం నీలం అని జ్ఞానము కలుగుచున్నది. తత్ర – జ్ఞానగతనీలాద్యాకారేణ– నీలాదుల అర్థమును అనుమానించబడుచున్నది.న తు నీలాదేరర్థస్య ప్రత్యక్ష విషయతా. కనుక, జ్ఞానవైచిత్ర్యమనునది అర్థవైచిత్ర్యకృతత్వాత్ జ్ఞానోత్పత్తికాలమందు నీలాద్యర్థములు లేకపోయినను, ఇదం నీలం అని జ్ఞానోత్పత్తి హేతుతయా జ్ఞానవిషయోత్పత్తిః అని చెప్పుచున్నారు. యోగాచార్యులు పూర్వపూర్వజ్ఞానముచే ఉత్తరోత్తరజ్ఞానసిద్ధి అని చెప్పుట సరికాదు. నీలజ్ఞానసంతతిలో పీతజ్ఞానానుత్పత్తిప్రసంగముచేత. కనుక, అర్థకృతమేవ జ్ఞానవైచిత్ర్యమ్ అని సౌత్రాంతికులు చెప్పుచున్నారు.

అత్రోచ్యతే – న అసతః అదృష్టత్వాత్ – జ్ఞానకాలమందు ఏ ఆకారము నీలాది అని తెలియుచున్నదో, అది నాశమును పొందిన అసదర్థముయొక్క ఆకారముగా నుండవీలులేదు. ఎందుకనగా, అదృష్టత్వాత్ – ధర్మి నశించిన పిదప, దాని ధర్మమనునది అర్థాంతరములో సంక్రమించుట అంతటను కనబడదు. అనగా, నీలాదుల అర్థము నశించగా, దానిలోనుండు నీలాద్యాకారమునకు జ్ఞానమునందు సంక్రమించుట యనునది సంభవించదు. జపాకుసుమము లేకపోయినచో దానిలోనున్న లౌహిత్యము స్ఫటికమందు సంక్రమించియున్నదిగా చెప్పలేముగదా! ప్రతిబింబాదులు స్థిరముగానుండుటకే సంక్రమణము సంభవించును. క్షణికమునకు ఎప్పుడును సంభవించదుగదా! న కేవలం ధర్మమాత్రస్య ప్రతిబింబో దృష్టే! అనగా బింబము నాశమును పొందుటచే దానిలోనున్న తిలకము మొదలైనవి అద్దములో మనము చూడలేము. కనుక అర్థవైచిత్ర్యము – అర్థమనునది జ్ఞానకాలమందు ఉన్ననే యుండును.

మరియొకసారి వైభాషికసౌత్రాంతికులు ఇద్దరికిని సాధారణమైన దూషణమును చెప్పుచున్నారు.

॥ సి.సూ.॥ ఉదాసీనానామపి చ ఏవం సిద్ధిః ॥ 2-2-26 ॥

సూత్రార్థము– **ఏవం**= ఈవిధముగా వస్తువులు క్షణికములు అనుకొనినచో, **ఉదాసీనానాం అపి**=

ఏవం క్షణికత్వ అసదుత్పత్త్యహేతుకవినాశాద్యభ్యుపగమే ఉదాసీనానామ్ - అనుద్యుజ్ఞానానామపి సర్వార్థసిద్ధిః స్యాత్। ఇష్టప్రాప్తిః, అనిష్టనివృత్తిర్వా ప్రయత్నాదిభిః సాధ్యతే । క్షణధ్వంసే హి సర్వేషాం భావానాం పూర్వపూర్వం వస్తు తద్గతో వా విశేషః సంస్కారాదికో విద్యాదిర్వా ఉత్తరత్ర న కశ్చిదనువర్తత ఇతి ప్రయత్నాదిసాధ్యం న కిఞ్చిదస్తి। ఏవం సతి అహేతుసాధ్యత్వాత్ సర్వసిద్ధీనాం ఉదాసీనానామపి ఐహికాముష్మికఫలం మోక్షశ్చ సిద్ధ్యేత్ ॥ 26 ॥ ఇతి సముదాయాధికరణమ్ ॥ 6 ॥

॥ ఉపలబ్ధ్యధికరణమ్ ॥ 2-2-4 ॥

॥ సి.సూ. ॥ నాభావ ఉపలబ్ధేః ॥ 2-2-27 ॥

ప్రయత్నముచేయనివారికి కూడ, **సిద్ధిః**= సమస్తపదార్థములును సిద్ధించవలసివచ్చునను దోషము వచ్చును.

ఏవమ్ - ఈవిధముగా క్షణికత్వ- అసదుత్పత్తి (కారణములేకుండ కార్యోత్పత్తి) అహేతుకవినాశము- కారణము లేకనే ప్రతిక్షణమును నాశమును పొందుట అనువాటిని అంగీకరించినచో **ఉదాసీనానాం అపి సిద్ధిః**- ప్రయత్నమేమియు చేయనివారికి సర్వార్థసిద్ధి ఉండవలసి వచ్చును. ఇష్టప్రాప్తియో, అనిష్టనివృత్తియో ప్రయత్నాదులచేతనే సాధింపబడు చున్నది. అన్ని పదార్థములును ప్రతిక్షణమును నాశమును పొందుచున్నవన్నచో పూర్వమున్న వస్తువులలోనున్న విశేషములో, సంస్కారములో విద్య(ఉపాసనము) మొదలైనవి ఏమియు అనువర్తింపబడవు అనుటచే ప్రయత్నాదులచేత సాధింపబడునవి ఏమియు లేవు. అనగా, ఒకడు ఒక పురుషార్థమును పొందవలెనన్నచో, అతడు కోరునట్టి పురుషార్థముయొక్క ఉ పాయమందు మొదట ప్రవర్తించవలెను. ఉపాయానుష్ఠానమును చేయవలెను. తరువాత పురుషార్థసిద్ధిః అను క్రమములో పురుషార్థమును పొందుటకు వీరికి ప్రయత్నసాధ్యత్వము సంభవించదు. ప్రయత్నము చేయువాడు ఆరంభదశలోనే నాశమును పొందియుండుటచే ఇది జరుగును. ఇట్లైనచో అహేతుసాధ్యత్వాత్ - అనగా, ప్రయత్నము లేకనే పురుషార్థప్రాప్తిని అవశ్యము చెప్పవలసి వచ్చుటచే భోగమోక్షోపాయప్రవృత్తి రహితులైన ఉపాసీనులకును ఐహిక ఆముష్మికఫలము, మోక్షమును సిద్ధించవచ్చును. ఈవిధముగా వైభాషికసౌత్రాంతికులదర్శనము అసమీచీనయుక్తిమూలకత్వేన అసమంజసమని నిశ్చయమగుచున్నది.

సముదాయాధికరణము సంపూర్ణము.

॥ ఉపలబ్ధ్యధికరణము ॥ 2-2-4 ॥

॥ సి.సూ. ॥ నాభావ ఉపలబ్ధేః ॥ 2-2-27 ॥

సూత్రార్థము - అభావః= (జ్ఞానములేని బాహ్యపదార్థాలు) లేవు అని చెప్పుట, **న**= తప్పు. **ఉపలబ్ధేః** = (ఆ జ్ఞానానికి విషయముగా ఆ పదార్థములు) కనబడుటచేత.

సంగతి - వెనుకటి అధికరణములో అన్నిపదార్థములను అంగీకరించి, అవి క్షణికములు అను వైభాషిక,సౌత్రాంతికుల పక్షమును నిరసించిన పిదప బాహ్యపదార్థములను అంగీకరింపక జ్ఞానమును మాత్రము అంగీకరించి దానిని క్షణికపరంపరగా చెప్పు బౌద్ధులలో ఒకరైన యోగాచారుల మతమును ఈ అధికరణములో నిరసించుచున్నారు.

॥ ఉపలబ్ధ్యధికరణము ॥ 2-2-4 ॥

విజ్ఞానమాత్ర అస్తిత్వవాదినః యోగాచారాః ప్రత్యవతిష్ఠన్తే – యదుక్తం అర్థవైచిత్ర్యకృతం జ్ఞానవైచిత్ర్యమితి; తన్నోపపద్యతే; అర్థవత్ జ్ఞానానామేవ సాకారాణాం స్వయమేవ విచిత్రత్వాత్। తచ్చ స్వరూపవైచిత్ర్యం వాసనావశాదేవ ఉపపద్యతే। వాసనా చ విలక్షణప్రత్యయప్రవాహ ఏవ। యద్ ఘటాకారజ్ఞానం కపాలాకారజ్ఞానస్య ఉత్పాదకమ్, తస్య తథావిధస్య ఉత్పాదకం తత్పూర్వం ఘటజ్ఞానమ్; తస్య చ తథావిధస్య ఉత్పాదకం తతః పూర్వఘటజ్ఞానమ్ ఇత్యేవంరూపః ప్రవాహ ఏవ వాసనా ఇత్యుచ్యతే ॥ కథం బహిష్ఠసర్వపమహీధరాదేః ఆకారః ఆన్తరస్య జ్ఞానస్య ఇత్యుచ్యతే? ఇత్థమ్ – అర్థస్యాపి వ్యవహారయోగ్యత్వం జ్ఞానప్రకాశాయత్తమ్, అన్యథా స్వపరవేద్యయోః

విషయము : బౌద్ధులలో ఒకరైన యోగాచారుల మతమును గురించినది. "జ్ఞాతస్యార్థస్య జ్ఞప్తయే పర్యనుయోగో యోగః। గురూక్తస్య అఙ్గీకరణం ఆచారః। ఉభయకరణాత్ యోగాచారో బభూవ।" బుద్ధుడు చెప్పిన అర్థమును తెలుసుకొని దానిప్రకారము అనుష్ఠించినవారగుటచేత యోగాచారులనబడుచున్నారు. వెనుకటి అధికరణములో ఘటపటాది అర్థములు వేరైనవగుటచేత వాటిని విషయముగా గలిగిన జ్ఞానములను, వేరువేరైనవి అని చెప్పుట యుక్తము కాదని ఖండించుచున్నారు. తన్నోపపద్యతే – అనగా అర్థవత్ – ఘటపటాది వస్తువులవలె జ్ఞానమే సాకారముగా (ఆకారముతో నున్నదిగా), స్వయముగా విచిత్రముగా నుండుటచేత బాహ్యపదార్థములను అంగీకరించకూడదని అనుచున్నారు. బాహ్యపదార్థములను అంగీకరించనిచో జ్ఞానవైచిత్ర్యము – వేరువేరు జ్ఞానములుగా తోచుట ఎట్లు? అన్నచో, పూర్వవాసనావశముచే కనబడు(తోచు)చున్నది. వాసన అనునది విలక్షణప్రత్యయప్రవాహమే. (మార్పు చెందినదిగనే కనబడియున్నది) అనగా, ఘటాకారజ్ఞానము కపాలాకారజ్ఞానమునకు ఉత్పాదకమగుచున్నది. దానికి ఆవిధముగా, సృష్టించుట, దానికి మునుపున్న ఘటజ్ఞానము. దానికి, దానికిముందున్నజ్ఞానమను రీతిలో జ్ఞానప్రవాహమే వాసన అనబడుచున్నది. ఇచ్చట ఒక ప్రశ్న – బాహ్యముగానున్న ఆవగింజ, పర్వతము, ఘటపటాదుల ఆకారములు – ఆంతరమైన జ్ఞానమునకే ఆకారములు అని ఎట్లు చెప్పబడుచున్నది? అని. దీనికి సమాధానము – ఘటపటాదులకును, వ్యవహారమునకు యోగ్యత్వమనునది జ్ఞానప్రకాశాయత్తమన్నచో, అనగా ఇది ఘటము, ఇది పటము (అయం ఘటః, అయం పటః) అను వ్యవహారమునకు యోగ్యమగుచున్నది అన్నచో, దానికి కారణము జ్ఞానప్రకాశమే. అనగా, ఘటపటాదివిషయక జ్ఞానము కలిగినచో, తరువాత ఇది ఘటము, ఇది పటము అని వ్యవహరించుచున్నాము. ఇట్లు అంగీకరించనిచో, స్వపరవేద్యములకు అతిశయము లేకపోవును. అనగా, తాను తెలుసుకొనుటకును, ఇతరులు తెలుసుకొనుటకును తేడాలేక పోవలసివచ్చును. ప్రకాశమైన జ్ఞానమునకు సాకారత్వము అవశ్యము అంగీకరింపబడవలెను. నిరాకారమైన వస్తువునకు ప్రకాశము సంభవించదు. ఘటము అను జ్ఞానము, పటము అను జ్ఞానము, అన్నట్లుగా, జ్ఞానమందు ఘటపటాద్యాకారములు తెలియుచున్నవి. అదేవిధముగా, బాహ్యముగను ఆకారమున్నది అన్నచో, రెండు ఆకారములు తోచవలెను. ఒక ఆకారముమాత్రమే కనబడుచున్నది. అట్లే కనబడు వేరొక ఆకారము జ్ఞానములోనున్నదే. ఆ ఆకారము బాహ్యముగానున్నట్లు కనబడుట భ్రమముచేనగును. జ్ఞానము, అర్థము(వస్తుత్వము) ఎల్లప్పుడును కలసియే కనబడుటచేత జ్ఞానముకంటె అర్థమనునది వేరైనదికాదు. పైగా, పదార్థము వేరు, జ్ఞానము వేరు అని బాహ్యార్థమును అంగీకరించినవారును ఘటాదిజ్ఞానములలో జ్ఞానమునకు ఆయా అర్థ(పదార్థ–వస్తు– అయం ఘటః, అయం పటః అను)అసాధారణజ్ఞానము ఆయా అర్థసారూప్యములేక కలుగదు అనుటచే జ్ఞానమందు అర్థసారూప్యము, అర్థమునకు

అనతిశయప్రసఙ్గాత్। ప్రకాశమానస్య చ జ్ఞానస్య సాకారత్వం అవశ్యాశ్రయణీయమ్; నిరాకారస్య ప్రకాశాయోగాత్। ఏకశ్చాయమాకారః ఉపలభ్యమానః జ్ఞానస్యైవ। తస్య చ బహిర్వత్ అవభాసోఽపి భ్రమకృతః । జ్ఞానార్థయోః సహోపలమ్భనియమాచ్చ జ్ఞానాత్ అవ్యతిరిక్తోఽర్థః । కిఞ్చ బాహ్యమర్థం అభ్యుపయద్భిరపి ఘటపటాదివిజ్ఞానేషు జ్ఞానస్య తత్తదర్థ అసాధారణ్యం తత్తదర్థసారూప్యమన్తరేణ నోపపద్యతే ఇత్యవశ్యం జ్ఞానే అర్థసరూపం రూపమాస్థేయమ్। తావతైవ సర్వవ్యవహారోపపత్తేః తద్వ్యతిరిక్తార్థకల్పనా నిష్ప్రమాణికా। అతః విజ్ఞానమాత్రమేవ తత్త్వమ్; న బాహ్యోర్థోస్తి – ఇతి॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే, 'నాభావ ఉపలబ్ధేః' ఇతి। జ్ఞానాతిరిక్తస్య అర్థస్య అభావః వక్తుం న శక్యతే – కుతః? ఉపలబ్ధేః। జ్ఞాతుః ఆత్మనః అర్థవిశేషవ్యవహారయోగ్యతాపాదనరూపేణ జ్ఞానస్య ఉపలబ్ధేః। ఏవమేవ హి సర్వే లౌకికాః

తగిన ఆకారమును అవశ్యము అంగీకరించవలెను. అందుచేతనే అన్ని వ్యవహారములును ఉపపన్నములు అగుటచే జ్ఞానవ్యతిరిక్త అర్థాకారకల్పనలో ప్రమాణమేదియు లేదు. కనుక, విజ్ఞానమాత్రమేవ తత్త్వం– బాహ్యమైన అర్థము– వస్తువు లభించదు అని యోగాచారుల పక్షము. అనగా, జ్ఞానమే పదార్థమువలె విజాతీయముగా ఉత్పాదన– శక్తమగుటచేతను, జ్ఞానములు సాకారములుగనే ప్రకాశించును గనుకను, సాకారతయా ప్రకాశమానత్వేన జ్ఞానమందు ఒక ఆకారము, బాహ్యముగా ఒక ఆకారము అని రెండు ఆకారములు కనబడవు(తోచవు) –తెలియుట లేదు. (అనుపలబ్ధిచే) గనుక, జ్ఞానమునకే తత్తదాకారభాక్తత్వాచ్చ – జ్ఞానమే ఆయావస్తువుల ఆకారమును పొందియుండుటచేత, జ్ఞానము, అర్థము కలసియే కనబడుటచేతను, బాహ్యార్థమును అంగీకరించినను, జ్ఞానమునకును, ఆయా అర్థముల అసాధారణ్యము ఆయా వస్తుసారూప్యము(నిబన్ధనత్వాచ్చ) ముఖ్యముగా గ్రహింపబడుటచేతను, వీటితోనే అన్ని వ్యవహారములును నిర్వహింపవచ్చును గనుక జ్ఞానమాత్రమే తత్త్వమని అర్థము.

సిద్ధాంతము : జ్ఞానాతిరిక్తమైన వస్తువుయొక్క అభావము అనగా లేకపోవుటను చెప్పుట కుదరదు. ఎందులకనగా, జ్ఞాతయైన ఆత్మకు అర్థవిశేషవ్యవహారయోగ్యతాపాదనానురూపముచే వ్యవహరించుటకు తగిన స్థితిలో జ్ఞానము ఉండుట చూచుచున్నాము. ఇట్లే అన్ని లౌకికప్రయోగములును ఉన్నవి. ఘటమహం జానామి – ఘటమును నేను తెలుసుకొనుచున్నాను అని ఇట్టి వ్యవహారమందు ఘటము కర్మయు, అహం – నేను అని కర్తయు, జానామి అని జ్ఞానము తోచుటయు, అందరకును తెలియుచున్నది. ఇట్లు సర్వలోకసాక్షికముగా ప్రత్యక్షముగా కనబడునపుడు "జ్ఞానమాత్రమేవ పరమార్థః" అని సాధించువారు సర్వలోకపరిహాసమునకు ఉపకరణముగా నగుచున్నారని ప్రచ్ఛన్న బౌద్ధనిరాకరణముచేయునపుడు జిజ్ఞాసాధికరణములో నిపుణతరోపపాదనము చేసియున్నాము.

యత్తు – నీలము, దాని జ్ఞానమును సహోపలంభనియమముచే ఎల్లప్పుడును కలసియే కనబడుటచేత నీలాదికం, జ్ఞానాభిన్నం జ్ఞానసహోపలంభనియతత్వాత్, జ్ఞానవత్ అను అనుమానముచే, అభేదము సిద్ధించుచున్నదని చెప్పుట, మీరు చెప్పుమాటకే విరోధమైనది. కలసియున్నది అనుటచేతనే రెండు వస్తువులు ఉన్నందుననే ఒకటిగా కలసినవని చెప్పగలము. కనుక, సాహిత్యము అర్థభేదహేతువగుచున్నదే తప్ప అభేదహేతువు కానేరదు. అర్థమునకును, దానిగురించిన జ్ఞానమునకు ఉపలంభము. చేర్తిగనే కనబడుటచేత ఉపలంభనియమము అను హేతువును సరికాదు. ఎందులకనగా, వేరువేరు పదార్థములు ఘటపటములు కలసియున్నపుడును (రెండు పదార్థములు కలసియున్నపుడు)

ప్రతియన్తి – 'ఘటమహం జానామీ'తి। ఏవంరూపేణ సకర్మకేణ సకర్తృకేణ జ్ఞాధాత్వర్థేన సర్వలోకసాక్షికం అపరోక్షం అవభాసమానేనైవ, "జ్ఞానమాత్రమేవ పరమార్థః" ఇతి సాధయన్తః సర్వలోకోపహాసోపకరణం భవన్తీతి వేదవాదచ్ఛద్మప్రచ్ఛన్నబౌద్ధనిరాకరణే నిపుణతరం ప్రపఞ్చితమ్। యత్తు "సహోపలమ్భనియమాదభేదో నీలతద్ధియోః" ఇతి, – తత్ స్వవచనవిరుద్ధమ్; సాహిత్యస్య అర్థభేదహేతుకత్వాత్। తదర్థవ్యవహారయోగ్యతైకస్వరూపస్య జ్ఞానస్య తేన సహ ఉపలమ్భనియమః తస్మాత్ అవైలక్షణ్యసాధనమితి చ హాస్యమ్। నిరన్వయ వినాశినాం జ్ఞానానాం అనువర్తమానస్థిరాకారవిరహాత్ వాసనా చ దురుపపాదా। వినష్టేన పూర్వజ్ఞానేన అనుత్పన్నంఉత్తర జ్ఞానం కథం వాస్యతే । అతః జ్ఞానవైచిత్ర్యమపి అర్థవైచిత్ర్యకృతమేవ । తత్తదర్థవ్యవహారయోగ్యతాపాదన రూపతయా సాక్షాత్ప్రతీయమానస్య జ్ఞానస్య తత్తదర్థసంబన్ధాయత్తం తత్తదసాధారణ్యమ్ । సంబన్ధశ్చ సంయోగలక్షణః । జ్ఞానమపి ద్రవ్యమేవ ।ప్రభాద్రవ్యస్య ప్రదీపగుణభూతస్యేవ, జ్ఞానస్యాపి ఆత్మగుణభూతస్య ద్రవ్యత్వం అవిరుద్ధమిత్యుక్తమ్। అతః న బాహ్యార్థ అభావః॥ ॥27॥

వాటికి ఉపలబ్ధినియమము చెప్పుట సాధ్యమా? వెలుతురులేని స్థలములో వాటిని చూడలేముగదా! ఒకేవస్తువుమాత్రము ఒకచోటనున్నది. దానిని నియమేన చూచుచున్నామని చెప్పలేముగదా! అచ్చటను ఉపలబ్ధినియమము చెప్పుట సాధ్యము కాదు. కనుక, రెండు స్థలములలోను, సపక్షవిపక్షములయందుకూడ లేకపోవుటచేత అసాధారణమను దోషము హేతువునకు వచ్చుచున్నది. అనగా, శబ్దో నిత్యః శబ్దత్వాత్ అన్నచో, శబ్దత్వము నిత్యములలోను, అనిత్యములలోను ఉండదు – వ్యావృత్తము. శబ్దమాత్రములోనే దాని ధర్మము (జాతి) శబ్దత్వముండును అని చెప్పుట వలె గ్రహించవలెను. అనగా, భేదస్థలమందో, అభేదస్థలమందో ఉపలంభనియమమును చెప్పుట కుదరదు. ఆలోకనసహకృతచాక్షుషస్థలమునమాత్రమే ఉపలంభనియమమును చెప్పుట సాధ్యమగును గనుక, అసాధారణమను దోషము వచ్చుచున్నది. "సర్వసపక్షవిపక్షవ్యావృత్తో అసాధారణః". పైగా, ఒక పదార్థమును వ్యవహారయోగ్యతైకస్వరూపముయొక్క జ్ఞానమునకు ఆ పదార్థముతో కలిసియే తోచుటచే ఆ పదార్థముకంటె విలక్షణముకాదని చెప్పుట పరిహాసనీయమే. ఏలననగా, ప్రతిక్షణమును నాశమును పొందు జ్ఞానములకు అనువర్తమైన – స్థిరత్వముగల ఘటపటాదులవలె స్థిరత్వము లేకపోవుటచే, వాసనయున్నట్టుగా నీచే చెప్పబడుటకు సాధ్యము కాదు. నాశమును పొందు పూర్వజ్ఞానముతోబాటు కలగని(అనుత్పన్న) ఉత్తరజ్ఞానము ఎట్లు కలుగసాధ్యము? కనుక, జ్ఞానవైచిత్రియు, అర్థవైచిత్ర్యముచేతనే కలుగుచున్నది. ఆయా పదార్థవ్యవహార యోగ్యతాపాదనరూపతయా సాక్షాత్తుగా ప్రతీయమానముగ నున్న జ్ఞానమునకు ఆయా పదార్థసంబంధముచే కలుగు తత్తదసాధారణ్యము. అనగా, వాటివాటి ప్రత్యేకత. సంబంధమనగా సంయోగసంబంధము. ద్రవ్యములు రెండు చేరియున్ననే సంయోగసంబంధము చెప్పవచ్చును. జ్ఞానమునకును (గుణమునకును) పదార్థమునకును(ద్రవ్యమునకును) సంయోగసంబంధము చెప్పుట ఎట్లు సాధ్యము? జ్ఞానము, ఆత్మయు, ద్రవ్యములే. ప్రదీపమునకు గుణభూతమైన ప్రభాద్రవ్యమువలె ఆత్మకు గుణభూతమైన జ్ఞానమునకును ద్రవ్యత్వము అవిరుద్ధమని జిజ్ఞాసాధికరణముననే చెప్పియున్నాము. కనుక, జ్ఞానముతప్ప బాహ్యమైన పదార్థములు లేవు అని చెప్పుట కుదరదు. (27)

ఇతరులు – యోగాచారులు, స్వప్నజ్ఞానము నిరాలంబనముగా ఉన్నట్లు అని స్వప్నమును ఉదాహరణముగా చెప్పి, జాగ్రద్దశలో (కన్ను విప్పియున్నపుడు) కలుగు జ్ఞానములకును నిరాలంబనత్వము అనగా జాగరిత ప్రత్యయః,

యత్ పరైః స్వప్రజ్ఞానదృష్టాన్తేన జాగరితజ్ఞానానామపి నిరాలమ్బనత్వముక్తమ్ – తత్రాహ –

॥సి.సూ.॥ వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్ ॥ 2-2-28 ॥

స్వప్నజ్ఞానవైధర్మ్యాత్ జాగరితజ్ఞానానాం అర్థశూన్యత్వం న యుజ్యతే వక్తుమ్ । స్వప్నజ్ఞానాని హి నిద్రాదిదోషదుష్టకరణజన్యాని, బాధితాని చ; జాగరితజ్ఞానాని తు తద్విపరీతాని ఇతి తేషాం న తత్సామ్యమ్ । సర్వేషాం చ జ్ఞానానాం అర్థశూన్యత్వే, భవద్భిః సాధ్యోపి అర్థః న సిద్ధ్యతి । నిరాలమ్బనానుమానస్యాపి అర్థశూన్యత్వాత్ । తస్యార్థవత్త్వే జ్ఞానత్వస్య అనైకాన్త్యాత్ సుతరాం అర్థశూన్యత్వాసిద్ధిః ॥28 ॥28॥

॥సి.సూ.॥ న భావః అనుపలబ్ధేః ॥ 2-2-29 ॥

న కేవలస్య అర్థశూన్యస్య జ్ఞానస్య భావః సంభవతి । కుతః? క్వచిదప్యనుపలబ్ధేః । న హి అకర్తృకస్యాకర్మకస్య

నిరాలమ్బనః, ప్రత్యయత్వాత్, స్వప్నాదిప్రత్యయవత్ అను అనుమానముచేత సాధింతురు. అది సరికాదనుచున్నారు.

॥ సి.సూ. ॥ వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్ ॥2-2-28 ॥

సూత్రార్థము:– ***వైధర్మ్యాత్ చ***= (స్వప్నజ్ఞానాదులకంటె, బాహ్యవస్తువులను గురించిన జ్ఞానము) వేరువిధమైన దైనందున కూడ, ***స్వప్నాదివత్***= స్వప్నజ్ఞానాదులవలె, ***న***= లేనివస్తువులగురించినది కాదు.

స్వప్నజ్ఞానముకంటెను వైధర్మ్యాత్ – మార్పుచెందియున్నందున జాగరితజ్ఞానములకు, న= అర్థశూన్యత్వము చెప్పుట సాధ్యము కాదు. స్వప్నజ్ఞానములు నిద్రాదిదోషముచే దుష్టకరణజన్యములు. అవి తరువాత బాధింపబడుచున్నవి. అనగా, స్వప్నమందు చూచిన స్థలములలో ఇచ్చట మనము స్వప్నమందు చూచిన వస్తువు లేదని తరువాత స్పష్టమైన జ్ఞానము ప్రత్యక్షముగా కలుగుచున్నది. దానిచే, స్వప్నజ్ఞానము బాధింపబడుచున్నది. జాగ్రద్దశలో కలుగుచున్న జ్ఞానములు స్వప్నజ్ఞానమునకు ప్రత్యక్షముగా బదులైనవి. అవి దుష్టకరణజన్యములును కావు, జాగ్రద్దశలో చూడబడిన పదార్థములు బాధింపబడుటయు లేదు. కనుక, జాగ్రద్దశలో కలుగు జ్ఞానములు ఎప్పుడును స్వప్నదశలో కలుగు జ్ఞానములవంటివి కావు. యోగాచారుడు చెప్పిన అనుమానము దుష్టకరణజన్యత్వము, బాధితత్వము ఉపాధి. వారు చెప్పిన హేతువు సోపాధికముగా నుండుటచే వారు చెప్పు అనుమానముచే జాగ్రద్దశయందును జ్ఞానమునకు నిరాలంబనత్వము సాధించుట కుదరదు. సూత్రమందున్న "చ" అనునది సముచ్చయార్థమందు ప్రయోగింపబడినది. అనగా, యథార్థముగా, జాగ్రద్దశలోవలె స్వప్నదశలోకూడ, పదార్థములు సత్యములే గనుక, నిజముగా పదార్థములు ఉండుటచే స్వప్నవత్ అని చెప్పుట కుదరదని చెప్పుచున్నారు.

అయ్యా! మీరు అన్నిజ్ఞానములును అర్థశూన్యములన్నచో మీరు సాధించు అర్థముకూడ సిద్ధించదు. నిరాలంబనానుమానముచే దేనిని సాధించుట జరుగును? అని తాత్పర్యము. ఆ అనుమానమైన జ్ఞానము అర్థవత్తు అన్నచో, సాధ్యభావవది జ్ఞానత్వస్య విద్యమానత్వాత్ అనైకాన్త్యమ్ దోషమ్ ప్రతీయతే. కనుక, అర్థశూన్యత్వము ఎప్పుడును సిద్ధించదు.

॥28॥

॥సి.సూ. ॥ న భావః అనుపలబ్ధేః ॥ 2-2-29 ॥

వా జ్ఞానస్య క్వచిదుపలబ్ధిః। స్వప్నజ్ఞానాదిష్వపి న అర్థశూన్యత్వమితి ఖ్యాతినిరూపణే ప్రతిపాదితమ్ ॥ ॥29॥

॥ ఇతి ఉపలబ్ధ్యధికరణమ్ ॥

॥ సర్వథానుపపత్త్యధికరణమ్ ॥2-2-5 ॥

॥ సి.సూ.॥ సర్వథానుపపత్తేశ్చ ॥ 2-2-30 ॥

అత్ర సర్వశూన్యవాదీ మాధ్యమికః ప్రత్యవతిష్ఠతే। శూన్యవాద ఏవ హి సుగతమతకాష్ఠా। శిష్యబుద్ధియోగ్యతాను-

---

సూత్రార్థము: -అనుపలబ్ధేః= (తెలియజేయువాడును, తెలియజేయబడు వస్తువును, రెండును లేని జ్ఞానమేదియు లోకమున) కనబడకపోవుటచే, ***భావః=*** (ఉన్నవస్తువునుగురించిన జ్ఞానముయొక్క) సద్భావము(ఉనికి), ***న=***సిద్ధించదు.

అర్థరహితమైన కేవలజ్ఞానముమాత్రము ఉన్నదనుట ఎప్పుడును సంభవించదు. ఎందుకనగా, అటువంటి జ్ఞానము ఎచ్చటను కనబడలేదు. ఘటమహం జానామి అని సకర్తృకముగను, సకర్మకముగను కదా అన్నిచోట్లను జ్ఞానమున్నది. స్వప్నజ్ఞానములోకూడ "న అర్థశూన్యత్వమ్" - అర్థము లేకపోవుట లేదు అని ఖ్యాతినిరూపణము చేసినప్పుడు వివరించియున్నాము. ॥29॥

ఉపలబ్ధ్యధికరణము సంపూర్ణము.

సర్వథానుపపత్త్యధికరణము ॥ 2-2-5 ॥

॥ సి.సూ. ॥ సర్వథా అనుపపత్తేః చ ॥ 2-2-30 ॥

సూత్రార్థము : **సర్వథా** = అన్నివిధములుగను, **అనుపపత్తేః చ** = కుదరనందున (సర్వశూన్యవాదము చెల్లదు)

సంగతి: బౌద్ధులలో బాహ్యపదార్థములు ఉన్నవి అని అంగీకరించి, అవి క్షణికములు, ప్రతిక్షణము నాశమును పొందును అని చెప్పు వైభాషికమతమును, బాహ్య పదార్థములను అంగీకరించి, అవి ప్రత్యక్షముగా చూచుటకు లభించనివనియు, వాటిని అనుమానముచేతనే ఊహించుకొనవలసినవేనని సౌత్రాంతికుల పక్షమును, సముదాయాధికరణములో నిరసింపబడినది. తరువాత బాహ్యవస్తువులే లేవు, ఆంతరమైన విజ్ఞానముమాత్రమే యున్నదని చెప్పు యోగాచారుల పక్షము ఉపలబ్ధ్యధికరణములో నిరసింపబడినది. ఈ అధికరణములో విజ్ఞానముకూడ, లేదనియు, సర్వము శూన్యమని వాదించు మాధ్యమికుల పక్షము నిరాకరింపబడుచున్నది.

బుద్ధుని ఉపదేశము శూన్యవాదము. దానిని అట్లే అంగీకరించినవారు మాధ్యమికులు. గురువుయొక్క ఉపదేశమును విని, ఆ విషయములో ప్రశ్నించి, చర్చించుటచే గొప్పవాడును కాడు. ఉపదేశమును శ్రద్ధతో గ్రహించి, వినయముగా, నున్నచో తక్కువవాడును కాడు. కనుక, మధ్యస్థితిలోనివాడై, మధ్యముడని చెప్పబడుచున్నాడు. వీరే సుఖద - బుద్ధుని మతమునకు చెందినవారిలో ముఖ్యులు. సర్వశూన్యవాదమే బుద్ధుని ముఖ్యమైన ప్రతిపాదనము.

విషయము : మాధ్యమికునియొక్క శూన్యవాదమును గురించినది.

సంశయము: సర్వశూన్యవాదము ఉపపన్నమగునా? కాదా?

వారి మతసారము - విజ్ఞానముగాని, బాహ్యపదార్థములుగాని ఏవియు లేవు. శూన్యమే తత్త్వము. అభావాపత్తియే

గుణ్యేన అర్థాభ్యుపగమాదినా క్షణికత్వాదయ ఉక్తాః । 'విజ్ఞానం బాహ్యార్థాశ్చ సర్వే న సన్తి, శూన్యమేవ తత్త్వమ్; అభావాపత్తిరేవ చ మోక్షః" ఇత్యేవ బుద్ధస్యాభిప్రాయః। తదేవ హి యుక్తం; శూన్యస్య అహేతుసాధ్యతయా స్వతః సిద్ధేః। సత ఏవ హి హేతురన్వేషణీయః। తచ్చ సత్ భావాత్ అభావాచ్చ నోత్పద్యతే। భావాత్ తావత్ న కస్యచిదుత్పత్తిర్దృష్టా; న హి ఘటాదిరనుపమృదితే పిణ్డాదికే జాయతే ; నాప్యభావాత్ ఉత్పత్తిః సంభవతి; నష్టే పిణ్డాదికే హి అభావాత్ ఉత్పద్యమానం ఘటాదికం అభావాత్మకమేవ స్యాత్ । తథా – స్వతః పరతశ్చోత్పత్తిః న సంభవతి, స్వతః సోత్పత్తావాత్మాశ్రయ(యది) దోషప్రసఙ్గాత్, ప్రయోజనాభావాచ్చ। పరతః పరోత్పత్తౌ పరత్వావిశేషాత్ సర్వేషాం సర్వేభ్యః ఉత్పత్తిప్రసఙ్గః। జన్మాభావాదేవ వినాశస్యాపి అభావః। అతః శూన్యమేవ తత్త్వమ్। అతో జన్మవినాశ, సదసదాదయో భ్రాన్తిమాత్రమ్।

మోక్షము. ఇదియే బుద్ధుని అభిప్రాయము. అభావమనునది దేనినుండి వచ్చినది? దానికి ప్రమాణము ఏది? అని ప్రశ్నించుట యుక్తము కానేరదు. అభావమనునది నిత్యముగనుక, దేనినుండి సృష్టింపబడినది? అని ప్రశ్నించుట యుక్తముకాదు. భావమునకే కారణమును చెప్పవలెను.

భావసాధక ప్రమాణములేదు అన్నచో, దానిచేతనే, శూన్యవాదసాధకప్రమాణాన్తరము లేకనే శూన్యవాదము సిద్ధించుచున్నదని "శూన్యస్య అహేతుతయా స్వతః సిద్ధేః" అని చెప్పుచున్నారు. నను – సతః ఘటాదేః (భావముగానున్న ఘటమునకు) మృత్పిణ్డాదులు కారణమనునది ప్రత్యక్షముగా కనబడుటచేత (ప్రత్యక్షప్రమాణము ఉన్నదని తాత్పర్యము) భావసాధకప్రమాణము లేకపోయినందున అభావము స్వతః సిద్ధముగనే సిద్ధించుచున్నదని చెప్పుట యుక్తముకాదన్నచో అది భావసాధకము కాదు అనుదానిని చెప్పుచున్నారు.

సత్తయనునది భావమునుండియు, అభావమునుండియు సృష్టింపబడదు. భావమునుండి ఏ వస్తువును సృష్టముకాదని తెలియలేదు. ఘటము సృష్టమగుచున్నది. అదియున్న వస్తువునుండి వచ్చుచున్నదా లేక లేనివస్తువునుండి సృష్టమగుచున్నదా? అని విచారించెదము. మృత్పిండమునుండి సృష్టమగుచున్నదని చెప్పుటకు లేదు. ఏలననగా – మట్టిని ముద్దను త్రొక్కి నానబెట్టి, ఘటమును చేయుటచే పిణ్డత్వావస్థనుండి మార్పుచెందియే ఘటము వచ్చినది. మృత్పిణ్డమునుండియే ప్రత్యక్షముగా వచ్చుటలేదు. కనుక, భావమునుండి సృష్టముగా చెప్పుటకు లేదు. అభావమునుండి వచ్చినదని చెప్పవలెను. అభావమునుండి భావము వచ్చునా? పిండము నాశమును పొందిన తరువాతనే అభావమునుండి భావము సృష్టమగునా? పిండము నశించినతరువాత అభావమునుండి పుట్టునట్టి ఘటము అభావాత్మకముగానే యుండును. ఇట్లే స్వతః పరతః మరియొకదానినుండి ఉత్పత్తిని చెప్పసాధ్యముకాదు. ఆత్మాశ్రయము – తనను తాను చేరియుండుట యను దోషము వచ్చును. పైగా, తానుండునపుడు తననే సృష్టించుటచే ప్రయోజనము ఏమియు లేదు.

కిమ్‌సతః – ఉండుటకు ఉత్పత్తియా? లేక అసతః – లేకపోవుటకు ఉత్పత్తియా? సతః అన్నచో, అది ఉండుట చేతనే దానికి ఉత్పత్తియే లేదు. అసతః అన్నచో, శశవిషాణమువలె(కుందేటి కొమ్ము వలె) ఉత్పత్తి లేదు. పరతః – వేరొకదానినుండి వేరొకటి పుట్టుచున్నదన్నచో పరత్వావిశేషాత్– సమస్తకార్యములకును అన్ని కారణములనుండియు (సర్వేషాం సర్వేభ్యః) ఉత్పత్తియనునది కలుగవలసి వచ్చును. ఇట్లు ఉత్పత్తిలేదుగనుక, వినాశమును లేదు. కనుక శూన్యమే తత్త్వము. మనము చూచుచున్న జన్మము, వినాశము, సత్, అసత్ (ఉన్నది, లేదు) అనునవి అన్నియు భ్రాన్తిమాత్రమే.

న చ నిరధిష్ఠానభ్రమాసంభవాత్ భ్రమాధిష్ఠానం కిఞ్చిత్ పారమార్థికం తత్త్వమాశ్రయితవ్యమ్; దోష - దోషాశ్చాయత్వ జ్ఞాతృత్వాద్యపారమార్థ్యేపి భ్రమోపపత్తివత్ అధిష్ఠాన అపారమార్థ్యేపి భ్రమోపపత్తేః।

అతః శూన్యమేవ తత్త్వమ్ - ఇతి ప్రాప్తే, ఉచ్యతే - సర్వథా అనుపపత్తేశ్చ -ఇతి । సర్వథా అనుపపత్తేః సర్వశూన్యత్వం చ భవదభిప్రేతం న సంభవతి। కిం భవాన్ సర్వం సదితి వా ప్రతిజానీతే, అసదితి వా, అన్యథా వా; సర్వథా తవాభిప్రేతం తుచ్ఛత్వం న సంభవతి; లోకే భావాభావశబ్దయోః తత్ప్రతీత్యోశ్చ విద్యమానస్యైవ వస్తునః అవస్థావిశేషగోచరత్వస్య ప్రతిపాదితత్వాత్। అతః సర్వం శూన్యమితి ప్రతిజానతా, సర్వం సదితి ప్రతిజానతేవ, సర్వస్య విద్యమానస్య అవస్థావిశేషయోగితైవ ప్రతిజ్ఞాతా భవతీతి భవదభిమతా తుచ్ఛతా న కుతశ్చిదపి సిద్ధ్యతి। కిఞ్చ కుతశ్చిత్

ఇక, బ్రహ్మమునకు అజ్ఞానమును చెప్పువారి ఆక్షేపమును పూర్వపక్షి "న చ" అని ఆరంభించి నిరాకరించుచున్నాడు. భూదళనము లేనిచో సర్పభ్రమమును కలుగదు. అనగా, శుద్ధమైన భూమిలో సర్పభ్రమము కలుగదు. నిరధిష్ఠాన- భ్రమాసమ్భవాత్ - ఏదో ఒక పారమార్థికమైన తత్త్వమును అంగీకరించవలెను. అప్పుడే దానిలో జగత్తుయొక్క భ్రమము కనబడినట్లుగా చెప్పవచ్చు. కనుక, సర్వము శూన్యము అను పక్షము గ్రాహ్యముకాదని చెప్పుట యుక్తము కాదు. బ్రహ్మమును మాత్రము పారమార్థికముగా అంగీకరించిన మీరు భ్రమమునకు కారణమైన దోషమును, దానికి ఆశ్రయమైనదియు, భ్రమమునుపొందినవాడును అనగా జ్ఞాతయు పరమార్థముగా లేనప్పుడును ఆయా సందర్భములలో భ్రమోపపత్తివలె - మీరు భ్రమనంగీకరించినట్లు అధిష్ఠానము పరమార్థముగాకపోయినను, భ్రమము సంభవించవచ్చును. కనుక శూన్యమే తత్త్వము.

సిద్ధాంతము - సర్వథా అనుపపత్తేః చ - ప్రమేయములు, ప్రమాణములు అన్నియును ఉన్నను, లేకపోయినను, వారి అభిమతమైన తుచ్ఛత్వమనునది, అనుపపత్తేః = సిద్ధించదుగనుక, మాధ్యమికునిపక్షము అసమంజసము అని సూత్రార్థము. సర్వథా అనుపపత్తేః = నీకు ఇష్టమైన సర్వశూన్యత్వము సిద్ధించదు. మొదట ప్రమేయమును వికల్పించి ప్రమేయానుపపత్తిని చెప్పుచున్నారు. శూన్యవాదమును స్థాపించు మీరు సర్వము సత్ అని ప్రతిజ్ఞ చేయుచున్నారా? ఇతరవిధముగా అసత్ అనియా? ఎట్లైనను మీ అభిమతమైన తుచ్ఛత్వము సిద్ధించదు. ఎందులకనగా, లోకములో లేదని చెప్పు పదమును మాత్రము ప్రత్యేకముగ ఎవరును చెప్పుట లేదు. ఇది ఘటము ఇప్పుడు ఇచ్చట లేదు - ఇదానీమ్ అత్ర ఘటో నాస్తి అనియే చెప్పుదురు. దానివలన మరియొకటి ఇచ్చట ఉన్నది అని తెలియుచున్నది. ఇప్పుడు ఇచ్చట లేదు అన్నందున ఇది మరియొకచోట ఉన్నదని చెప్పినట్లగుచున్నది. మల్లెపూవు హేమంతఋతువులో లేదనగా, అసలే లేదనికాదుగదా! వసంతఋతువులో ఉన్నదని అర్థము చేసికొనుటకు ఆటంకము లేదే! అంతేగాని సర్వశూన్యమని చెప్పుట ఎట్లు కుదురును? కుండ ఏపదార్థములతో తయారగునో వాటిని కలిగియున్న చోట కుండ లేదనగా, దానికి పూర్వదశలోనున్నదనియు, ఘటము పగిలిపోయిన తరువాత చెప్పినచో, కుండ తరువాతి దశయైన కపాలరూపములోనున్నదనియు, ఇది కుండగాదన్నచో కుండకన్న వేరైన - విసజాతీయమైన వస్తువొకటి యున్నదనియు చెప్పినట్లగుచున్నది. ఇట్లు ఒక్కొక్క వస్తువుయొక్క ఉండుటయే ఈ స్థలములలో ఎల్లప్పుడును కనబడుటను చూచెదము. కనుక, సత్ అనగా, వస్తువు ఉన్నది అని తోచినట్లే అసత్ అనగా, వస్తువు వేరొకవిధముగా ఉన్నదనియే అర్థము. ఇట్లు ప్రమాణముచే గ్రహింపబడు అభావమంతయు ఒకవిధమైన భావమేయగును. కనుక, శూన్యము అని ప్రతిజ్ఞ చేయుచున్న

ప్రమాణాత్ శూన్యత్వముపలభ్య శూన్యత్వం సిషాధయిషతా తస్య ప్రమాణస్య సత్యత్వం అభ్యుపేతమ్; తస్యాసత్యత్వే సర్వం సత్యం స్యాత్ – ఇతి సర్వథా సర్వశూన్యత్వం చ అనుపపన్నమ్ ॥ 30 ॥

॥ ఇతి సర్వథానుపపత్త్యధికరణమ్ ॥ 2-2-5 ॥

॥ ఏకస్మిన్నసంభవాధికరణమ్ ॥ 2-2-6 ॥

॥ సి.సూ.॥ న ఏకస్మిన్ అసంభవాత్ ॥ 2-2-31 ॥

నిరస్తాః సౌగతాః। జైనా అపి పరమాణుకారణత్వాదికం జగతో వదన్తీతి అనన్తరం జైనపక్షః ప్రతిక్షిప్యతే।

తే కిల మన్యన్తే – జీవాజీవాత్మకం జగదేతన్నిరీశ్వరమ్; తచ్చ షడ్ద్రవ్యాత్మకమ్ । తాని చ ద్రవ్యాణి జీవ–ధర్మ–అధర్మ–పుద్గల– కాల–ఆకాశాఖ్యాని। తత్ర జీవాః – బద్ధాః, యోగసిద్ధాః, ముక్తాశ్చేతి త్రివిధాః। ధర్మో నామ– గతిమతాం గతిహేతుభూతో ద్రవ్యవిశేషో జగద్వ్యాపీ । అధర్మశ్చ స్థితిహేతుభూతో వ్యాపీ । పుద్గలో నామ – వర్ణగన్ధరసస్పర్శవద్ద్రవ్యమ్ । తచ్చ ద్వివిధమ్ – పరమాణురూపమ్, తత్సఙ్ఘాతరూపం చ పవనజ్వలనసలిల–

నీచే సర్వము అసత్ అని ప్రతిజ్ఞచేయునపుడు, సర్వము అని చెప్పుటచే సర్వమునకును ఇప్పుడున్న, విద్యమానావస్థా–విశేషముతో చేరియుండుటనే ప్రతిజ్ఞ చేసినట్లగును. కనుక, నీ అభిప్రాయమైన తుచ్ఛత్వము ఏవిధముగను సిద్ధించదు. పైగా, ఏదో ఒకప్రమాణముచే శూన్యవాదమును చూపి, శూన్యత్వమును సాధింపవలెనని కోరుచున్న మీరు, దానికి చెప్పు ప్రమాణమును సరియైనది కానిది, ప్రమాణముచే సత్ ఉన్నది అని అంగీకరించవలెను. అట్లు అంగీకరించినచో సర్వము శూన్యము అను వాదము సరికానిదే– ప్రమాణము లేదన్నచో సర్వము సత్యమే అని ఒప్పుకొనినట్లే యగును. కనుక, సర్వదా సర్వశూన్యవాదము అనుపపన్నమే. (30)

॥ ఏకస్మిన్ అసమ్భవాధికరణము ॥ 2-2-6 ॥

॥ సి.సూ ॥ నైకస్మిన్నసంభవాత్ ॥ 2-2-31 ॥

సూత్రార్థము : **ఏకస్మిన్** = ఒక పదార్థమందు, ***అసంభవాత్*** = (పరస్పరవ్యతిరేకములైన అస్తిత్వ, నాస్తిత్వ స్వభావములు ఒకే సమయమున) కుదరనందున, **న**= (ఒకే పదార్థమందు ఒకే సమయమున విరుద్ధధర్మముల నంగీకరించు) జైనమతము అనుపపన్నము.

సంగతి : సుగతుల–బౌద్ధుల– మతమునకు చెందిన నలుగురి మతములను నిరసించుట జరిగినది. జైనులుకూడ జగత్తునకు పరమాణువే కారణమనియు, (ఆదిపదముచే) ఈశ్వరుడు లేడనియు, చెప్పుదురు. కనుక, వైశేషిక, బౌద్ధమత నిరాసము తదుపరి, ఆర్హ– జైనమతము ఈ అధికరణమందు నిరసింపబడుచున్నది.

జైనమత సంగ్రహము – వారు తమమతమును ఇట్లు చెప్పుదురు – ఈ జగత్తు జీవ– అజీవాత్మకమైనది. ఈశ్వరుడనువాడు లేడు. ఈ జగత్తు జీవ, ధర్మ, అధర్మ, పుద్గల, కాల, ఆకాశము అను ఆరు ద్రవ్యములను గలది. వాటిలో జీవులు– బద్ధులు, యోగసిద్ధులు, ముక్తులు అని మూడు విధములుగానుందురు. ధర్మమనగా మంచి గతినిపొందు వారికి దానిని పొందుటకు కారణమైన ద్రవ్యవిశేషము. అది జగత్తులో అంతటను వ్యాపించియుండును. అధర్మము అనునది స్థితికి కారణమైన ద్రవ్యము. ఇదియును అంతటను వ్యాపించి యుండును. పుద్గ(ష్క)లము అనునది రూప,రస,గంధ,

ధరణీతనుభువనాదికమ్। కాలస్తు అభూత్ – అస్తి – భవిష్యతీతి వ్యవహారహేతుః అణురూపో ద్రవ్యవిశేషః। ఆకాశోపి ఏకః అనన్తప్రదేశశ్చ । తేషు చ అణు వ్యతిరిక్తాని ద్రవ్యాణి పఞ్చ అస్తికాయా ఇతి చ సంగృహ్యన్తే। జీవాస్తికాయః, ధర్మాస్తికాయః, అధర్మాస్తికాయః, పుద్గలాస్తికాయః, ఆకాశాస్తికాయః ఇతి । అనేకదేశవర్తిని ద్రవ్యే అస్తికాయశబ్దః ప్రయుజ్యతే॥

జీవానాం మోక్షోపయోగినం అపరమపి సంగ్రహం కుర్వన్తి – జీవ– అజీవ– ఆస్రవ – బన్ధ– నిర్జర– సంవర – మోక్షాః ఇతి। మోక్షసంగ్రహేణ మోక్షోపాయశ్చ గృహీతః। స చ సమ్యగ్జ్ఞానదర్శనచారిత్రరూపః। తత్ర జీవస్తు జ్ఞానదర్శన–సుఖవీర్యగుణః। అజీవశ్చ జీవభోగ్యవస్తుజాతమ్। ఆస్రవః తద్భోగోపకరణభూతం ఇన్ద్రియాదికమ్। బన్ధశ్చాష్టవిధః, ఘాతికర్మచతుష్టయమ్, అఘాతికర్మచతుష్టయం చేతి । తత్ర ఆద్యం జీవగుణానాం స్వాభావికానాం జ్ఞానదర్శనవీర్యసుఖానాం ప్రతిఘాతకరమ్ । అపరం శరీరసంస్థాన – తదభిమానతత్స్థితి – తత్ప్రయుక్తసుఖ–దుఃఖోపేక్షాహేతుభూతమ్। నిర్జరమ్ మోక్షసాధనమ్ అర్హదుపదేశావగతం తపః। సంవరో నామ ఇన్ద్రియనిరోధః సమాధిరూపః। మోక్షస్తు నివృత్తరాగాదిక్లేశస్య స్వభావికాత్మ స్వరూపావిర్భావః।

స్పర్శము అనువాటిని గల ద్రవ్యము. అది పరమాణురూపముగను, పరమాణుసంఘాత (సంఘము)రూపముగను ఉండును. అనగా, వాయు, తేజస్, జలము, పృథివి, శరీరము, భువనము మొదలైనదిగా నుండును. కాలమనునది గడచిన కాలము, వర్తమానకాలము, భవిష్యత్కాలము అని వ్యవహారమునకు కారణమైన అణుద్రవ్యవిశేషము. ఆకాశమనునది ఒకటి. అనన్తప్రవేశః – అంతటను ఉండునది. ఆకాశము ఒకటి అన్నను, లోకాకాశః, అలోకాకాశః అని దానిని రెండువిధములైనదిగా వారు చెప్పుదురు. లోకములో నున్నది (లోకాన్తర్వర్తి) లోకాకాశము, అన్నిటిని దాటియున్నది అలోకాకాశము. ఇదియే మోక్షస్థానము. అలోకాకాశమునకు పోవువారు ఎప్పుడును తిరిగి వచ్చుట అనునది యుండదని వారు చెప్పుదురు.

వెనుక చెప్పిన ద్రవ్యములలో అణువుగా నున్నట్లు చెప్పబడిన ద్రవ్యముకంటెను, వేరైన ద్రవ్యములను జీవ–అస్తికాయము, ధర్మ–అస్తికాయము, అధర్మ–అస్తికాయము, పుద్గల–అస్తికాయము, ఆకాశ–అస్తికాయము అని అయిదు అస్తికాయములను చెప్పుదురు. కాయశబ్దము స్థూలముగా (పెద్దదిగా) నున్నదానిని చెప్పును. స్థూలరూపేణ అనేకదేశవర్తిత్వవిశిష్టమైన ద్రవ్యమును అస్తికాయశబ్దరూపముచే పరిభాషగా చెప్పుదురు.

జీవులకు మోక్షోపయోగిగా వేరు విధముగను, తత్త్వములను సంగ్రహముగా ఇట్లు చెప్పుచున్నారు– అనగా జీవుడు, అజీవుడు, ఆస్రవ, బంధ, నిర్జర, సంవర, మోక్షము అని చెప్పుదురు. వీటిని తెలుసుకొనుట మోక్షోపాయమగునని చెప్పుదురు. అనగా, సమ్యగ్జ్ఞానదర్శనచారిత్రరూపము. వాటిలో జీవుడు – జ్ఞానము, దర్శన, సుఖ, వీర్య గుణములను గలవాడు. అజీవుడు – జీవుని భోగ్యవస్తుకూటములు. ఆస్రవము అనగా జీవునికి భోగోపకరణభూతమైన ఇంద్రియాదులు. బన్ధమ్ అనునది ఎనిమిదివిధములు. ఘాతికర్మచతుష్టయము నాలుగు, అఘాతికర్మచతుష్టయము నాలుగువిధములు. వీటిలో మొదటి ఘాతికర్మచతుష్టయము జీవులకు స్వభావముగానున్న జ్ఞాన, దర్శన, వీర్య, సుఖాది గుణములకు పరిఘాతమును – ఆవరణమును కలిగించుచున్నది. అపరము – అనగా మరియొకటి అఘాతికర్మచతుష్టయము అనునది శరీరముయొక్క సంస్థానము – అవయవము. తదభిమానము. శరీరముయొక్క స్థితి. శరీరసంబంధ ప్రయుక్త సుఖదుఃఖకారణమగుచున్నది. నిర్జరమనగా మోక్షసాధనముగా జినులు ఉపదేశించిన తపస్సు, తప్తశిలారోహణాదులు.

పృథివ్యాదిహేతుభూతాశ్చ అణవో వైశేషికాదీనామివ న చతుర్విధాః। అపితు ఏకస్వభావాః। పృథివ్యాదిభేదస్తు పరిణామకృతః।

సర్వఞ్చ వస్తుజాతం – సత్త్వ– అసత్త్వ–నిత్యత్వ – అనిత్యత్వ –భిన్నత్వ –అభిన్నత్వాదిభిః అనైకాన్తికమిచ్ఛన్తి – స్యాదస్తి, స్యాన్నాస్తి, స్యాదస్తి చ నాస్తిచ, స్యాదవక్తవ్యమ్,స్యాదస్తిచావక్తవ్యం చ, స్యాన్నాస్తి చావక్తవ్యంచ, స్యాదస్తిచ నాస్తి చావక్తవ్యం చేతి సర్వత్ర సప్తభఙ్గీనయావతారాత్। సర్వం వస్తుజాతం ద్రవ్యపర్యాయాత్మకమితి ద్రవ్యాత్మనా సత్త్వైకత్వ నిత్యత్వాది ఉపపాదయన్తి; పర్యాయాత్మనా చ తద్విపరీతమ్ । పర్యాయాశ్చ ద్రవ్యస్య అవస్థావిశేషాః । తేషాం చ భావాభావరూపత్వాత్ సత్త్వాసత్త్వాదికం సర్వం ఉపపన్నమ్ – ఇతి॥

అత్రాభిధీయతే – నైకస్మిన్నసమ్భవాత్ – ఇతి। నైతదుపపద్యతే; కుతః? ఏకస్మిన్ అసంభవాత్ – ఏకస్మిన్ వస్తుని అస్తిత్వనాస్తిత్వాదేః విరుద్ధస్య ఛాయాతపవత్ యుగపదసంభవాత్ । ఏతదుక్తం భవతి – ద్రవ్యస్య,

---

సంవరమనగా ఇన్ద్రియములను కట్టుబాటుచేయుట – శమదమాదులు. సమాధిః గుప్తిః అందురు. వాని మనోవాక్కాయములను నిగ్రహించుటయే. మోక్షమనునది రాగాది క్లేశమునుండి విడువబడినవానికి స్వాభావిక ఆత్మస్వరూపావిర్భావము.

పృథివి, అప్, తేజస్, వాయు – వీటికి కారణభూతమైన పరమాణువులు నాలుగు విధములు అని వైశేషికులు చెప్పుటను వీరు అంగీకరించరు. నాలుగు భూతములకును ఒకే పరమాణువు కారణము అందురు. పరిణామభేదముచేత పృథివ్యాదిభేదమని చెప్పుదురు. వస్తువులన్నియు, (అనగా, ప్రతివస్తువును)సత్త్వ, అసత్త్వ, నిత్యత్వ, అనిత్యత్వ, భిన్నత్వ, అభిన్నత్వాదులచే అనైకాన్తికము అందురు. అనగా, ఒకదానితోనొకటి భేదించిన ధర్మములను ఒకేచోట చెప్పుచున్నారు. వారు అన్ని వస్తువులును ద్రవ్యాత్మకములై పర్యాయాత్మకములై యున్నవి. పర్యాయమనగా ద్రవ్యముయొక్క అవస్థావిశేషములు భావాభావరూపములుగను, సత్త్వాసత్త్వరూపములుగను ఉండుటచే ప్రతిదానియందును సప్తభంగిని చెప్పుదురు. "సప్తానాం భఙ్గానాం అర్థాత్ ఐకాన్త్యభఙ్గానాం సమాహారః సప్తభఙ్గీ।

సిద్ధాన్తము – న ఏకస్మిన్ అసంభవాత్ – న ఏతత్ ఉపపద్యతే – ఈవిధముగా చెప్పుట ఉపపన్నముకాదు. ఎందులకనగా, ఏకస్మిన్ అసంభవాత్ – ఒకే వస్తువులో అస్తిత్వ, నాస్తిత్వాదులైన విరుద్ధములైనవి వెలుగునీడలవలె ఒకే సమయమందు ఉండవు. అయ్యా! నేను ఆకారభేదముచే విరోధము లేదు అనుచున్నానే అన్నచో దానికి "ఏతదుక్తం భవతి" అని ఆరంభించి సమాధానమును చెప్పుచున్నారు.

అయ్యా మీరు ద్రవ్యములును, దాని అవస్థలును భిన్నములందురా? లేక అభిన్నములందురా? లేక భిన్నాభిన్నము లందురా? భిన్నములన్నచో, ద్రవ్యమునకు ఆయా ద్రవ్యముల విశేషణములైన పర్యాయములని మీచే చెప్పబడు అవస్థావిశేషము పృథక్ – వేరు పదార్థము గనుక, ఒకే వస్తువులో పరస్పరవిరుద్ధములైన రెండు ధర్మములు కలసియుండుట అనునది సంభవించదు. ఇట్లే అస్తిత్వాది అవస్థావిశేషవిశిష్టమైన ఒక వస్తువు అప్పుడే దానికి విపరీతమైన నాస్తిత్వాది విశిష్టముగా కానేరదు. అనగా, ఒకదానితో మరియొకటి చేరియుండు వస్తువు, దేనితోకూడ చేరని వస్తువుగా ఎప్పుడును మారదు. చేరియుండునది, చేరకనుండునది రెండును పరస్పరవిరుద్ధములుగదా! అని తాత్పర్యము. ఉత్పత్తి, వినాశము అను పరిణామము విశేషమునకు తగినదిగా (ఆస్పదముగా)నుండునది ద్రవ్యమునకు అనిత్యత్వము. దానికి విపరీతముగా

తత్తద్విశేషణభూత పర్యాయ శబ్దాభిధేయావస్థా – విశేషస్య చ పృథక్పదార్థత్వాత్, న ఏకస్మిన్ విరుద్ధధర్మసమావేశః సంభవతి – ఇతి। తథా హి ఏకేన అస్తిత్వాదినా అవస్థావిశేషేణ విశిష్టస్య తదానీమేవ న తద్విపరీత నాస్తిత్వాదివిశిష్టత్వం సంభవతి। ఉత్పత్తివినాశాఖ్య పరిణామ విశేషాస్పదం చ ద్రవ్యస్య అనిత్యత్వమ్; తద్విపరీతం చ నిత్యత్వం తస్మిన్ కథం సమవైతి। విరోధిధర్మాశ్రయత్వం చ భిన్నత్వమ్; తద్విపరీతం చ అభిన్నత్వం కథం వా తస్మిన్ సమవైతి? యథా అశ్వత్వమహిషత్వయోః యుగపదేకస్మిన్నసంభవః। అయమర్థః పూర్వమేవ భేదాభేదవాదినిరసనసమయే "తత్తు సమన్వయాత్" (1-1-4) ఇత్యత్ర ప్రపఞ్చితః।

కాలస్య పదార్థవిశేషణతయైవ ప్రతీతేః తస్య పృథగస్తిత్వనాస్తివాదయో న వక్తవ్యాః, న చ పరిహర్తవ్యాః। కాలోస్తి నాస్తీతి వ్యవహారో వ్యవహర్తౄణాం జాత్యాది అస్తిత్వనాస్తిత్వవ్యవహారతుల్యః। జాత్యాదయో హి

నుండుట – ఉత్పత్తి వినాశములు లేకుండుట, నిత్యత్వము. ఈ రెండును ఎట్లు కలిసియుండును? అశ్వత్వ, మహిషత్వములు (గుఱ్ఱముగనుండు లక్షణమును, వృషభముగానుండు లక్షణమును) రెండును ఒకే వస్తువులో ఎట్లు ఉండవో, అట్లే అస్తిత్వ, నాస్తిత్వములు; నిత్యత్వ, అనిత్యత్వములు కలసి ఒకే సమయమందు ఒక వస్తువులో ఉండవు. ఈ విషయము పూర్వమే "తత్తు సమన్వయాత్"(1-1-4) అను సూత్రములో విస్తారముగా చెప్పియున్నాము.

అనగా – "యదుక్తం భేదాభేదయోరుభయోరపి ప్రతీతిసిద్ధత్వాన్న విరోధః ఇతి । తదయుక్తమ్ కస్మాచ్చిత్కస్యచిద్విలక్షణత్వం హి తస్మాత్తస్య భేదః। తద్విపరీతత్వం చ అభేదః తచ్చోస్తథా భావాభావరూపయోః ఏకత్ర సమ్భవమనున్మత్తః కో బ్రవీతి? కారణాత్మనా జాత్యాత్మనా చాభేదః కార్యాత్మనా వ్యక్త్యాత్మనా చ భేదః – ఇత్యాకార భేదాదవిరోధ ఇతి చేత్ – న; వికల్పాసహత్వాత్। ఆకారభేదాదవిరోధ వదతః కిమేకస్మిన్నాకారే భేదః, ఆకారాన్తరే చాభేదః – ఇత్యభిప్రాయః? ఉతాకారద్వయయోగివస్తుమతావుభవయీతి? పూర్వస్మిన్ కల్పే – వ్యక్తిమతో భేదః జాతిమతశ్చాభేద ఇతి నైకస్య ద్వయాత్మకతా। జాతిర్వ్యక్తిరితి – చైకమేష వస్త్వితి – చేత్ – తర్హ్యాకారభేదవిరోధః పరిత్యక్తస్యాత్। ఏకస్మిశ్చ విలక్షణత్వతద్విపర్యయౌ విరుద్ధావిత్యుక్తమ్। ద్వితీయే తు కల్పే అన్యోన్య విలక్షణమాకారాశ్రయ మప్రతిపన్నం చ తదాశ్రయభూతం వస్త్వితి। తృతీయాభ్యుపగమేపి, త్రయాణామన్యోన్యవైలక్షణ్యమేవోపపాదితం స్యాత్; న పునరభేదః। ఆకారద్వయనిరుహ్యమాణావిరోధం తదాశ్రయభూతే వస్తుని భిన్నాభిన్నత్వమితి చేత్ – స్వస్మాద్విలక్షణం స్వాశ్రయమాకారద్వయం స్వస్మిన్విరుద్ధధర్మద్వయసమావేశనిర్వహికం కథం భవేత్? అవిలక్షణం తు కథంతరామ్ ? ఆకారద్వయతద్మతోశ్చ ద్వయాత్మకత్వాభ్యుపగమే నివహికాన్తరాపేక్షయనవస్థాస్యాత్। –

ఇంతవరకు ఉట్టంకించబడిన భాష్యమందు భేదాభేదవాద నిరసనమును చేసియున్నారు. దీని భావము వ్రాయబడుచున్నది – భేదాభేదములు రెండును ప్రతీతిచేత సిద్ధించుటచేత వాటిలో విరోధము లేదని చెప్పుట యుక్తము కాదు. ఒక వస్తువుకంటెను మరియొక వస్తువు విలక్షణమైయుండుటచేతనేగదా ఒక వస్తువునుండి మరియొక వస్తువునకు భేదము చెప్పబడుచున్నది! దానికి విపరీతముగానున్నచో అది అభేదమగును. ఒకే విధమైయుండుట, అట్లుగాక యుండుట అని రెండు వేరువేరు రూపములుగల భేదాభేదములు ఒకే పదార్థములో సంభవించవచ్చునని చెప్పుట బుద్ధిస్వాధీనములోలేనివారు చెప్పుమాట. బుద్ధి స్వాధీనములోనున్నవాడు – అనున్మత్తుడు ఎవడైనను అట్లు చెప్పునా? కారణాత్మతా జాత్యాత్మా – కారణం మృత్పిండమొక్కటే అయినను, ఘటత్వాది జాతి ఒకటియే అనేక ఘటములుండుటచేతను

ద్రవ్యవిశేషణతయైవ ప్రతీయన్త ఇతి పూర్వమేవోక్తమ్

అభేదము కార్యాత్మనా, వ్యక్త్యాత్మనా – కార్యము అనేకముగా నుండుటచేతను, వ్యక్తి అనేకములుగా నుండుటచేతను భేదమని ఆకారభేదముతో విరోధమును పరిహరించుచున్నామని చెప్పుచున్నచో, అట్లును మీచే సాధింపబడుటకు వీలు లేదు. ఈ విషయమున వికల్పించి ప్రశ్నించినచో మీచే సమాధానము చెప్పుటకు సాధ్యమే కాదు. ఆకారభేదముచే విరోధము రాదని చెప్పుచున్న మీరు ఒక ఆకారములో – వస్తువులో పదార్థమందు భేదము, వేరొక ఆకారములో పదార్థములో అభేదము అని చెప్పుచున్నారా? లేక రెండు ఆకారములుగల ఒకే వస్తువులో రెండును యున్నవని భావించుచున్నారా? అనగా, ఒకటిగనే చేరియుండు జాతిత్వము, వ్యక్తిత్వము, ఒకదానితో నొకటి భేదముతోనుండునని అనుచున్నారా? లేక అభేదమనుచున్నారా? లేక భేదాభేదములు రెండును ఉన్నవనుచున్నారా? అని మూడు విధములుగా వికల్పించి, పూర్వస్మిన్ కల్పే – అని ఆరంభించి ప్రథమకోటిని దూషించుచున్నారు. అనగా, భేదము వ్యక్తిలోను అభేదము జాతిలోను ఉన్నది అని తేలుచున్నందున ఒక వస్తువుకే భేదాభేదములు రెండును ఉన్నవని తేలదు. ఈ ఆక్షేపమునకు జాతి అనియు, వ్యక్తి అనియు, చెప్పబడునవి రెండును ఒకే వస్తువు అని సమాధానము చెప్పినందున పూర్వము మీరు ఆకారభేదముతోవిరోధమునకు పరిహారము చెప్పు పక్షమును వదలివేయుటయగును. ఒకే వస్తువులో విభక్తులను, విభక్తిలేకపోవుటయు విరుద్ధమగును అని పూర్వమే చెప్పితిమి. రెండవపక్షమున ఒకదానికొకటి విలక్షణమైన విభక్తులతోనున్న రెండు ఆకారములు, ఆరెంటికిని ఆశ్రయమైన కంటికి కనబడని మూడవ వస్తువు ఒకటి అని చెప్పుట ఉచితము కానేరదు. ఇట్లు ఒక మూడవ వస్తువును ఒప్పుకొనినను ఈ మూడు వస్తువులకును ఒకదానికొకటి విభక్తుల భేదమునుమాత్రము నిరూపించబడినదే యగునుగాని అభేదమును నిరూపింపసాధ్యముకాదు. రెండు ఆకారభేదములచే భేదాభేదములను నిర్వహించవచ్చునని అవిరోధమును చెప్పుచున్నారు. అనగా, రెండు ఆకారములను అంగీకరించుటచే నిర్వహింపబడు అవిరోధమనునది దానికి ఆశ్రయమైన వస్తువులో భిన్నాభిన్నత్వము – వేరుపాటు లేకపోవుటను చెప్పుచున్నట్లైతే ఆశ్రయమైనదానికంటె వేరైనదియు, తనను ఆశ్రయించియున్నదియు అగు రెండు ఆకారములు. ఆ ఆశ్రయమందు రెండు విరుద్ధమైన ధర్మములు ఒకటిగా కలసియుండుటకు ఏవిధముగా సమాధానమును నిర్వహించును? అనగా, తనవద్ద విరుద్ధధర్మద్వయసమావేశనిర్వాహకముగా ఎట్లగును? చెప్పుట సాధ్యమగునా? ఆశ్రయపదార్థమందున్న రెండు ఆకారములును ఆశ్రయపదార్థముకంటె వేరుకాక ఒకటిగనే యుండుటచేత ఎప్పుడును విరోధపరిహారము చేయుట సాధ్యము కాదని ప్రత్యేకముగా చెప్పవలెనా? రెండు ఆకారములు వాటికి ఆశ్రయమైన వస్తువగుట ఇవియన్నియురెండువిధములుగా ఉండవచ్చునని ఒప్పుకొనినచో దానిలోనున్న విరోధమును నిర్వహించుటకు మరియొకదానిని కల్పించవలెను. అందుచే అనవస్థాదోషము సంభవించును.

కాలమనునది పదార్థమునకు విశేషణముగనే తోచుటచేత "ఇదానీం ఘటో అస్తి, పూర్వే ద్యు ఘటో నాస్తి, శ్వః ఘటః ఉత్పద్యతే" అని భూత, భవిష్యద్వర్తమానపదార్థవిశేషణముగనే కనబడుటచేత కాలమునకు అస్తిత్వ, నాస్తిత్వాదులు చెప్పనే వద్దు. పరిహరించుటయు వద్దు. ఇందుచే కాలము అణు అని వారు చెప్పుట నిరాకరింపబడినది. ఒకే సమయములో అనేక పదార్థములు ఉన్నట్లుగనే ప్రతీతియున్నది. కనుక, కాలమనునది ద్రవ్యమునకు విశేషణముగ ప్రతీతి గలదు. కనుక, కాలమనునది ద్రవ్యమునకు విశేషణముగా ప్రతీతి గలది. కనుక, కాలమునకు నాస్తిత్వమును శంకించుటకు లేదు. "కాలో అస్తి, నాస్తి" అను వ్యవహారము ఘటత్వపటత్వ జాత్యాదితుల్యవ్యవహారము వంటిది.

కథం పునరేకమేవ బ్రహ్మ సర్వాత్మకమితి శ్రోత్రియైరుచ్యతే? ॥ సర్వచేతనాచేతనశరీరత్వాత్ సర్వజ్ఞస్య సర్వశక్తేః సత్యసఙ్కల్పస్య పురుషోత్తమస్య ఇత్యుక్తమ్। శరీరశరీరిణోః తద్ధర్మాణాఞ్చ అత్యన్తవైలక్షణ్యమప్యుక్తమ్।

కిఞ్చ జీవాదీనాం షణ్ణాం ద్రవ్యాణాం ఏకద్రవ్యపర్యాయత్వాభావాత్ తేషు ద్రవ్యైకత్వేన పర్యాయాత్మనా చ ఏకత్వ అనేకత్వాదయో దురుపపాదాః। అథోచ్యేత – షడేతాని ద్రవ్యాణి స్వకీయైః పర్యాయైః స్వేనస్వేన చ ఆత్మనా తథా భవన్తి – ఇతి – ఏవమపి – సర్వం అనైకాన్తికమ్ ఇతి అభ్యుపగమవిరోధః; అన్యోన్యతాదాత్మ్యాభావాత్। అతః న యుక్తమిదం జైనమతమ్। ఈశ్వర అనధిష్ఠితపరమాణుకారణవాదే పూర్వోక్తదోషాః తథైవావతిష్ఠన్తే॥ 31॥

అనగా, ఘటాది ద్రవ్యమునకు విశేషణము లేనందున ఘటత్వము వేరుగా ఉండదని తెలియుచున్నను, జాత్యాదులను ప్రత్యేకముగా వ్యవహరించుచున్నట్లు కాలాస్తిత్వ, నాస్తిత్వ వ్యవహారముకూడ. జాత్యాదులు ద్రవ్యవిశేషణముగనే తోచుచున్నవి అని వెనుకనే చెప్పియున్నాము. అనగా, అన్ని చోట్లను కూడ ఇదం ఇత్థమ్ – ఈ వస్తువు ఈ ప్రకారముగా నున్నదని ప్రకారము, ప్రకారి – ప్రకారముగల వస్తువు అను అన్ని అనుభవములును కలుగుచున్నవి. ఆ అనుభవములో అనేకములైన వస్తువులకు సామాన్యమైన ప్రకారమనియు, అంశము, జాతి, అనియు, ప్రకార్యంశము – ప్రకారమునుగల అంశము అనియు వ్యక్తియనియు తోచుచున్నదనియు పలుచోట్ల చెప్పియున్నామనియనుచున్నారు.

స్వామీ! వేదాంతులైన మీరు, ఒకే బ్రహ్మము సర్వాత్మకము (అన్నింటిలోను ఆత్మగా ఉన్నది) అని చెప్పుచున్నారే, ఇది ఎట్లు కుదురును? అన్నచో, సమాధానము చెప్పుచున్నాను – వినుము. సర్వజ్ఞుడై, సర్వశక్తియుక్తుడై సత్యసఙ్కల్పునిగా నున్న పురుషోత్తమునికి చేతనాచేతనములు అన్నియు శరీరముగా నుండుటచే, చెప్పుచున్నాము. శరీరములు ఒకదానితోనొకటి వేరైనవి. శరీరాణాం అన్యోన్యం భేదాః – వాటికంటెను బ్రహ్మమనునది వేరైనది. శరీరియైన బ్రహ్మము ఒకటేగనుక, ఏకత్వాత్ ఒక బ్రహ్మము సర్వమును నియమించుచున్నది, ఆధారముగా నున్నది మొదలైనవి సంభవించునదికిదని శంకించవలదు. అతడు సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సత్యసంకల్పుడు.

ఇట్లైనచో, శరీరగతమైన దోషములు శరీరికి – బ్రహ్మమునకు వచ్చునే అని భావించవలదు. శరీరధర్మములైన వృద్ధిహ్రాసాదులు – అనగా పెరుగుట, తగ్గుట అను ధర్మములు ఆత్మకు ఎప్పుడును సంభవించవు. ఆత్మయొక్క జ్ఞానాదులు శరీరియొక్క ధర్మములు, శరీరమునకు ఎప్పుడును సంభవించవు అని వెనుకటివలెనే పలుసారులు చెప్పియున్నాము.

పైగా, మీరు "సర్వం వస్తుజాతం ద్రవ్యపర్యాయాత్మనా" అని చెప్పి, ద్రవ్యాత్మనా, సత్వ, ఏకత్వ, నిత్యత్వ మొదలైనవాటిని ఉపపాదించుచున్నారు. పర్యాయాత్మనా దానికి విపరీతము అని చెప్పుచున్నారు. ఇదియును ఉపపన్నము కానేరదు. ఎందులకనగా, జీవాది ఆరు ద్రవ్యములను ఒకే ద్రవ్యమై పర్యాయముగను లేనందున వాటిలో ద్రవ్యైకత్వము, పర్యాయాత్మనా ఏకత్వమును అనేకత్వమును ఎప్పుడును సమర్థనము చేయుట కుదరదు. దురుపపాదములు. దీనికి సమాధానముగా ఈ ఆరు ద్రవ్యములును వాటియొక్క పర్యాయములచే వారువారుగనే స్వేన స్వేన చ ఆత్మనా అట్లు అగుచున్నవని అనుచున్నాము. ఇట్లు చెప్పు సమాధానము సర్వము అనైకాంతికము అని మీరు చెప్పుటకు విరోధించుచున్నది. అంతేకాదు, అన్యోన్యతాదాత్మ్యము చెప్పుటకు లేదు. కనుక, జైనమతము యుక్తియుక్తము కాదు. ఈశ్వరానధిష్ఠిత పరమాణుకారణవాదమందు పూర్వము వైశేషికమతమందు చెప్పిన దోషములకు వీరును పరిహారమును చెప్పవలెను. (31)

సి.సూ ॥ ఏవం చ ఆత్మాకార్త్స్న్యమ్ ॥ 2-2-32॥

ఏవం భవదభ్యుపగమే సతి ఆత్మనశ్చ అకార్త్స్న్యం ప్రసజ్యతే। జీవః అసఙ్ఖ్యాతప్రదేశో దేహపరిమాణ ఇతి హి భవతాం స్థితిః । తత్ర హస్త్యాదిశరీరే అవస్థితస్య ఆత్మనః తతో న్యూనపరిమాణే పిపీలికాదిశరీరే ప్రవిశతః అల్పదేశవ్యాపిత్వేన అకార్త్స్న్యం ప్రసజ్యతే – అపరిపూర్ణతా ప్రసజ్యత ఇత్యర్థః॥ ॥ 32 ॥

అథ సఙ్కోచవికాసధర్మతయా ఆత్మనః పర్యాయశబ్దాభిధేయ అవస్థాన్తరాపత్త్యా విరోధః పరిహ్రియత ఇత్యుచ్యతే – తత్రాహ –

॥ సి.సూ. ॥ న చ పర్యాయాదపి అవిరోధః వికారాదిభ్యః ॥ 2-2-33 ॥

న చ సఙ్కోచవికాసరూప అవస్థాన్తరాపత్త్యాపి విరోధః పరిహర్తుం శక్యతే, వికారతత్ప్రయుక్త అనిత్యత్వాది–

॥ సి.సూ.॥ ఏవం చ ఆత్మా అకార్త్స్న్యమ్ ॥ 2-2-32 ॥

సూత్రార్థము : ఏవమ్= ఈ విధముగా (దేహమునకు తగిన పరిమాణముగలవానిగానున్న జీవుని) అంగీకరించినచో, **ఆత్మా కార్త్స్న్యమ్**= ఆత్మకు పూర్తి లేకపోవుట అను దోషము కలుగును.

ఏవమ్ = మీరు చెప్పినట్లు అంగీకరించినచో ఆత్మకు అకార్త్స్న్యము – అపరిపూర్ణత వచ్చును. అనగా, జీవుడు అసంఖ్యాతప్రదేశుడు – ఏకరూపసంఖ్యాహీనప్రదేశుడు – అనియతప్రదేశము గలవాడు –(విభువు) దేహపరిమాణము గలవాడు అని మీయొక్క సిద్ధాంతము. అట్లైనచో ఏనుగు మొదలగు పెద్దశరీరములలో నున్న ఆత్మలు పెద్దవిగను, వాటికంటె చాల చిన్నవిగానున్న చీమలు, దోమలు మొదలైన వాటి శరీరములలో (చిన్నవిగాను) శరీరమునకు తగినవిధముగా రూపముగలిగియుండునని చెప్పుట యుక్తము గాదు. పెద్ద శరీరములకు తగిన పెద్దరూపముగల ఆత్మ, చిన్న శరీరములో ప్రవేశించునపుడు పూర్తిగా ప్రవేశించుట కుదరదుగదా! అనగా, ఏనుగు శరీరములోనుండి, చీమశరీరమును పొందినచో ఆ పెద్దరూపముగల ఆత్మ పూర్తిగా చీమశరీరములో ప్రవేశించలేదే! అని.

స్వామీ! మనము, సంకోచవికాసధర్మమును కలిగినదిగా ఆత్మకు పర్యాయశబ్దము అను పేరుగల అవస్థాంతరాపత్తిచే విరోధమును పరిహరించుచున్నాము అని చెప్పుచున్నాము అన్నచో దానికి సమాధానమును చెప్పుచున్నారు –

సి.సూ. ॥ న చ పర్యాయాదపి అవిరోధః వికారాదిభ్యః ॥ 2-2-33 ॥

పర్యాయాత్ అపి= (సంకోచవికాసములను) వేర్వేరు స్థితులను పొందుటకూడ, ***న చ అవిరోధః***= విరోధములేకపోవుట సాధింపవీలుగాదు. ***వికారాదిభ్యః***= వికారము, దానివలన వచ్చు అనిత్యత్వము మొదలైన దోషములు వచ్చినందున.

న చ = సంకోచమును, వికాసమును ఆత్మకు ఉన్నందును పిపీలికాది శరీరములలోకూడ ఆత్మ పూర్ణముగా నుండుటచే విరోధము లేదు అని పరిహారము చెప్పసాధ్యము కాదు. అనగా, అవస్థాంతరమును అంగీకరించినను, విరోధమును పరిహరించుట వీలుకాదు. ఎందుకనగా, అపుడు ఆత్మ అనేకవికారములను కలిగినదగును దానిచే అనిత్యత్వాది దోషములు వచ్చునుగనుక, ఘటాది తుల్యమగును. అనగా, వికారమును అంగీకరించినచో, ఉత్పత్తివినాశములు ఆత్మకు కూడ చెప్పబడినట్లగును. అందుచే అనిత్యమును, పరాక్తము, చైతన్య–అనాశ్రయత్వములు ఘటాదులకువలె

దోషప్రసక్తేః ఘటాదితుల్యత్వప్రసజ్గాత్ ॥ 33 ॥

॥సి.సూ. ॥ అన్త్యావస్థితేశ్చ ఉభయనిత్యత్వాత్ అవిశేషః ॥ 2-2-34 ॥

జీవస్య యత్ అన్త్యం పరిమాణం మోక్షావస్థాగతం, తస్య పశ్చాద్దేహాన్తరపరిగ్రహాభావాత్ అవస్థితత్వాత్, ఆత్మనశ్చ మోక్షావస్థస్య తత్పరిమాణస్య చ ఉభయోర్నిత్యత్వాత్ తదేవ ఆత్మనః స్వాభావికం పరిమాణమితి పూర్వమపి తస్మాదవిశేషః స్యాత్। అతః దేహపరిమాణత్వమాత్మనో చ స్యాదితి, అసఙ్గతమేవేదం ఆర్హతమతమ్ ॥ 34 ॥

॥ ఇతి ఏకస్మిన్నసమ్భవాధికరణమ్ ॥ 6 ॥

చెప్పవలసివచ్చునని అర్థము.

నను, మీ మతమునందుకూడ ధర్మభూతజ్ఞానమునకు సంకోచవికాసములు అంగీకరించియుంటిరి. దానిని నిత్యమనుచున్నారు. ఇది ఏవిధముగా, కుదురును? అన్నచో స్వరూపముచే నిత్యమైన వస్తువునకు (ఆత్మకు) నిరుపాధికధర్మముగనుక అని చెప్పుచున్నాము. అనగా, ధర్మిని నిత్యముగ చెప్పినచో దానియొక్క ధర్మముకూడ నిత్యముగనే ఉండును అని తాత్పర్యము. ధర్మభూతజ్ఞానమునకు పరాక్త్వ, చైతన్యానాశ్రయత్వములనుఅంగీకరించుచున్నాము. ఇచ్చట పరాక్త్వమనగా తనకుతానే తోచుట అనికాదు. అనగా, ప్రత్యక్త్వము కాదు అనిమాత్రమే అర్థమును చెప్పవలెను. నతు పరస్మా ఏవ భాసమానత్వం ధర్మభూతజ్ఞానమ్ స్వయంప్రకాశము గనుక.

మీరు జీవస్వరూపమునకే సంకోచవికాసములను చెప్పుచున్నారు. అందుచే దానికి ఘటాదులవలె అనిత్యత్వ, పరాక్త్వ, చైతన్య అనాశ్రయత్వాదులు చెప్పవలసి వచ్చును. 33

॥ సి.సూ॥ అన్త్యావస్థితేః చ ఉభయనిత్యత్వాత్ అవిశేషః ॥ 2-2-34 ॥

సూత్రార్థము:- అన్త్యావస్థితేః= చివరకు(మోక్షస్థితిలో) ఆత్మకు లభించు పరిమాణము సహజమైనది గనుక, ***ఉభయనిత్యత్వాత్***= ఆ స్థితిలో ఆత్మయు, దాని పరిమాణమును నిత్యములు గనుక, ***అవిశేషః***= ఆ పరిమాణముకంటె వేరైన దేహపరిమాణము సాధ్యము గాదు.

జీవునికి మోక్షదశలోనున్న అన్త్యం= చివరగానున్న పరిమాణము ఏది యున్నదో, దానితరువాత దేహాన్తరపరిగ్రహము లేదుగనుక, ఆ పరిమాణము ఒకే విధముగా నుండుటచే ఆత్మయు, మోక్షావస్థలోనున్న పరిమాణము, రెండును నిత్యములుగనుక, ఉభయనిత్యత్వాత్ – అదియే ఆత్మయొక్క స్వాభావికమైన పరిమాణము అనుటచే, అవిశేషాత్= పూర్వమున్న దశలోకూడ ఆత్మస్వరూపపరిమాణమదియే యుండవలెను. అనగా, జీవునికి గుణములకువలె అపరిమాణత్వము అంగీకరింపబడలేదు. దానిని విభువుగా చెప్పుట మీకు అనభిమతము. ఆత్మకు దేహపరిమాణత్వమును చెప్పుచున్న మీరు, ఆత్మ అణువనియు చెప్పుటకు వీలులేదు. అణుపరిమాణదేహమే లేనందున అట్లు చెప్పుట కుదరదుగదా! అందుచే, మోక్షదశలోనున్న పరిమాణమునే సంసారదశలోకూడ అంగీకరించవలెనని తాత్పర్యము. కనుక దేహపరిమాణత్వము ఆత్మకు సంభవించదు. అందుచే ఆర్హత-జైన-మతము సంగతముకాదు.

ఏకస్మిన్నసంభవాధికరణము సమాప్తము.

॥ పశుపత్యధికరణమ్ 2-2-7 ॥

॥ సి.సూ. ॥ పత్యుః అసామఞ్జస్యాత్ ॥ 2-2-35 ॥

కపిలకణాదసుగతార్హతమతానాం అసామఞ్జస్యాత్ వేదబాహ్యత్వాచ్చ నిఃశ్రేయసార్థిభిః అనాదరణీయత్వ ముక్తమ్। ఇదానీం పశుపతిమతస్య వేదవిరోధాత్ అసామఞ్జస్యాచ్చ అనాదరణీయతా ఉచ్యతే ॥ తన్మతానుసారిణః

॥పశుపత్యధికరణము ॥ 2-2-7 ॥

॥ సి.సూ॥ పత్యురసామఞ్జస్యాత్ ॥ 2-2-35 ॥

సూత్రార్థము : పత్యుః= పశుపతిమతము (ఆదరించతగినది కాదు) **అసామంజస్యాత్**= సమంజసమైనది కాదు గనుక.

సంగతి– కపిల, కాణాద, సుగత, ఆర్హత, సాంఖ్య, నైయాయిక, బౌద్ధ, జైనమతములు అసమంజసములైనవి గనుకను, వేదబాహ్యములగుటచేతను, మోక్షార్థులచే ఆదరింపదగినవి కావని వెనుక చెప్పబడినది. ఇప్పుడు పశుపతి మతము సర్వజ్ఞుడైన రుద్రునిచే అనగా పశుపతిచే ప్రవర్తింపజేయబడుటచేతను, వేదమును అనుసరించియున్నట్లుగా చెప్పబడుటచేతను పశుపతిమతము ఆదరణీయమేగదా అను శంకరాగా, పశుపతిమతముకూడ వేదవిరుద్ధమైనది, అసమంజసమైనది యగుటచేత ఆదరణీయముకాదని చెప్పుచున్నారు.

ప్రధానమును కారణముగా అంగీకరించిన సాంఖ్యమతనిరసనము తరువాత, ప్రధానమును కారణముగా అంగీకరించిన పాశుపతమతమును నిరసింపవలెను. అయినను, వేదబాహ్యములైన బౌద్ధ,జైనమతనిరసనము తరువాత పశుపతిమతమును నిరసించుట వీరు అత్యన్తము వేదబాహ్యులు అని తెలియచెప్పుటకే.

అదే విధానమునసరించి, శ్రీ దేశికులు కూడ తమ పరమతభంగములో యోగసిద్ధాంతమును నిరసించినపిదప పశుపతిమతమును నిరసించిరి. అచ్చట "ప్రకృత్యాదికళైయుమ్ కొణ్డు, ఈశ్వరనై నిమిత్తమాకవుమ్ కొణ్డ యోగసిద్ధాంతికళై నిరసిత్తోమ్. ఇవ్వంశత్తిల్ ఇవరోడు తుల్యరాయ్ అంశాన్తరజ్గళై అన్యజ్గళాక చొల్లుమ్ పాశుపతరై నిరసిక్కిరోమ్"– ప్రకృత్యాదులతో, ఈశ్వరుని నిమిత్తముగ స్వీకరించు యోగసిద్ధాంతులను నిరసించుట జరిగినది. ఇదే అంశమందు వీరితో సమానులును అంశాన్తరములను అన్యములని చెప్పు పాశుపతులను ఇక నిరసించుచున్నాము– అని సంగతి ప్రసాదించియున్నారు.

విషయము – పశుపతిమతమును గురించినది.

సంశయము – మోక్షమును కోరువారు పశుపతిమతమును ఆదరించవచ్చునా? కూడదా?

సంశయము కలుగుటకు కారణములు – పశుపతిమతమును సర్వజ్ఞుడైన రుద్రుడు చెప్పియుండుటచేత ఆదరణీయమే నన్నట్లు తోచును. నిమిత్త, ఉపాదాన కారణములను మరియు, మోక్షము, ఉపాయము మొదలైనవాటినికూడ వేదమునకు విరుద్ధముగా చెప్పియుండుటచేత ఇది ఆదరించదగినది కాదు అని తోచుచున్నది. ఇందు ఏది యుక్తమైన పక్షము అని నిర్ణయించలేనివానికి సంశయము కలుగుచున్నది.

పశుపతి మతమును అనుసరించినవారు నాలుగువిధములు – కాపాలికులు, కాలాముఖులు, పాశుపతులు, శైవులు. వీరందరును వేదవిరుద్ధముగా తత్త్వప్రక్రియలను చెప్పుదురు. వీరు ఐహిక, ఆముష్మికనిశ్శ్రేయస సాధనములను

చతుర్విధాః– కాపాలాః, కాలాముఖాః, పాశుపతాః, శైవాశ్చ – ఇతి । సర్వే చ ఏతే, వేదవిరుద్ధాం తత్త్వప్రక్రియాం ఐహికాముష్మికనిశ్శ్రేయససాధనకల్పనాశ్చ కల్పయన్తి । నిమిత్త ఉపాదానయోః భేదం, నిమిత్తకారణం చ పశుపతిమాచక్షతే; తథా నిఃశ్రేయసాధనమపి ముద్రికాషట్కధారణాదికమ్। యథా ఉ ఉహుః కాపాలాః (---)"ముద్రికాషట్కతత్త్వజ్ఞః పరముద్రా విశారదః। భగాసనస్థం ఆత్మానం ధ్యాత్వా నిర్వాణమృచ్ఛతి। కణ్ఠికా, రుచకం చైవ కుణ్డలం చ శిఖామణిః। భస్మయజ్ఞోపవీతం చ ముద్రాషట్కం ప్రచక్షతే॥ ఆభిర్ముద్రితదేహస్తు న భూయ ఇహ జాయతే" ఇత్యాదికమ్। తథా కాలాముఖా అపి– కపాలపాత్రభోజన–శవభస్మస్నాన– తత్ప్రాశన– లగుడధారణ– సురాకుమ్భస్థాపన– తదాధారదేవపూజాదికం ఐహిక, ఆముష్మికసకలఫలసాధనమభిదధతి॥– "రుద్రాక్షకఙ్కణం హస్తే, జటా చైకా చ మస్తకే। కపాలం భస్మనా స్నానమ్"ఇత్యాది చ ప్రసిద్ధం శైవాగమేషు। తథా కేనచిత్ క్రియావిశేషేణ విజాతీయానామపి బ్రాహ్మణ్యప్రాప్తిం ఉత్తమాశ్రమప్రాప్తిం చ ఆహుః, (–) "దీక్షాప్రవేశమాత్రేణ బ్రాహ్మణో భవతి క్షణాత్ । కాపాలం

కల్పింతురు. సాధనానుష్ఠానములను కల్పింతురు. అనగా, ప్రమాణముతోగాక, తమంతట తామే కల్పింతురు అని తాత్పర్యము.

వీరు ఈశ్వరుడు శాస్త్రైకసమధిగమ్యుడు. వేదవేద్యుడు అని అంగీకరించలేదు. అనుమానముచేత సిద్ధించుచున్నాడందురు. ఘటాదికార్యములను ఒకకర్త చేయుటను చూచుచున్నాము. అందులో మృత్తిక ఉపాదానకారణము, కులాలుడు నిమిత్తకారణముగా నుండుట చూచుచున్నాము. అనగా ఉపాదానకారణము, నిమిత్తకారణము వేరువేరుగానుండుటను చూచుచున్నామని అర్థము. అదేవిధముగా, జగత్సృష్టి విషయములో ప్రధానము ఉపాదానకారణము, ఈశ్వరుడు(పశుపతి) నిమిత్తకారణమని చెప్పుదురు. కులాలుడు మృత్తికతో ఘటమును తయారు చేసినట్లు పశుపతి, ప్రధానముతో జగత్తును సృష్టించుచున్నాడని అందురు. ఈవిధముగనే మోక్షమును పొందుటకు సాధనములుగా అనగా ఉపాయములుగా ముద్రికాషట్కధారణములను చెప్పుదురు.

కాపాలికులు ముద్రికాషట్కతత్త్వజ్ఞులు. పరముద్రను బాగుగా తెలిసినవారు. స్త్రీయోనిలో ఆత్మయున్నట్టుగా ధ్యానము చేయువారు మోక్షమును పొందుదురు. కంఠిక(కంఠాభరణము), రుచకము(మాల), కుండలము, శిఖామణి(తలలో ధరించు ఆభరణము), భస్మమును రాసుకొనుట, యజ్ఞోపవీతము ధరించుట – అనునవి ముద్రాషట్కములో చేరినవి. వీటిచే గుర్తుపెట్టబడిన దేహముగలవారు తిరిగి భూలోకమున జన్మించరని వీరు చెప్పుదురు.

కాలాముఖులు కపాలపాత్రములో భుజించవలెను. శవభస్మముతో స్నానము చేయవలెను. శవభస్మతీర్థప్రాశనము చేయవలెను. లకుటధారణము(చేతిలో చిన్నదండమును ధరించుట) యుండవలెను. కల్లుకుండను (కుంభమును) స్థాపించి అందులో దేవతను ఆహ్వానించి పూజింపవలెను. ఇట్లుచేసినచో అది ఐహిక, ఆముష్మిక ఫలసాధనమగుచున్నదని చెప్పుదురు.

శైవులు రుద్రాక్షతో కంకణము కట్టుకొనవలెను. తలలో జటను ధరించవలెను. కపాలమును చేతిలో పట్టుకొనవలెను. భస్మముతో స్నానముచేయవలెను. అనగా భస్మమును(బూడిద) ఒంటికి అంతటికిని పూసుకొనవలెను. ఇటువంటి వాటిని చెప్పుదురు. కొన్ని క్రియావిశేషములను ఆచరించుటచే చతుర్థవర్ణులుకూడ బ్రాహ్మణులగుదురు. ఉత్తమాశ్రమి (సన్యాసి) అగుననిచెప్పుదురు. దీక్షాప్రవేశమాత్రముచే బ్రాహ్మణులుగా మారుదురు. కాపాలవ్రతమును పొంది యతియగునని చెప్పుదురు.

వ్రత(మత)మాస్థాయ యతిర్భవతి మానవః" ఇతి।

తత్రేదముచ్యతే – పత్యురసామఞ్జస్యాత్–ఇతి ॥ "నైకస్మిన్నసంభవాత్" ఇత్యతో న ఇత్యనువర్తతే। పత్యుః – పశుపతేః మతం నాదరణీయమ్, కుతః? అసామఞ్జస్యాత్ । అసామఞ్జస్యం చ అన్యోన్యావఘాతాత్ వేదవిరోధాచ్చ। ముద్రికాషట్కధారణ– భగాసనస్థ ఆత్మధ్యాన–సురాకుమ్భస్థాపన – తత్తద్దేవతార్చన– గూఢాచార–శ్మశానభస్మస్నాన–ప్రణవపూర్వాభిధ్యానాని అన్యోన్యవిరుద్ధాని। వేదవిరుద్ధం చేదం తత్త్వపరికల్పనం ఉపాసనమాచారశ్చ। వేదాః ఖలు పరంబ్రహ్మ నారాయణమేవ జగన్నిమిత్త ముపాదానం చ వదన్తి। "నారాయణం పరంబ్రహ్మ తత్త్వం నారాయణపరః। నారాయణపరో జ్యోతిరాత్మా నారాయణః పరః(తై.నారా.13), "తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి" (ఛాం.6–2–3), "సోకామయత బహుస్యాం ప్రజాయేయేతి" (తై.ఆన.6), "తదాత్మానం స్వయమకురుత" (తై.ఆన) ఇత్యాదయః।

ఈ విషయములో సిద్ధాంతము "పత్యుః అసామంజస్యాత్; న ఏకస్మిన్ అసమ్భవాత్" (2–2–31) అను సూత్రమునుండి, న అను శబ్దము అనువర్తించుచున్నది అని చెప్పబడుచున్నది. మతము, ఆదరణీయము అను పదములను అధ్యాహరించుకొనవలెను. ఇట్లు "పత్యుః మతం– పశుపతియొక్క మతము, న ఆదరణీయమ్= ఆదరింపతగినది కాదు. ఎందుకనగా, నిమిత్తకారణము వేరు, ఉపాదానకారణము వేరనియు, నిమిత్తకారణము పశుపతి అనియు, వేదమునందు చెప్పబడినదానికి విరుద్ధముగా తత్త్వమును, మోక్షోపాయమును కల్పించుటచే అసమంజసత్వాత్ అని సూత్రమునకు అర్థమును వివరించవచ్చును.

పశుపతి మతము ఎందుకు ఆదరింపతగినది కాదు అన్నచో, నాలుగు విధములైన పాశుపతులలో ఒకరు చెప్పునది ఇతరులు అంగీకరించక అందుకు విరుద్ధముగా వ్యతిరేకముగా వేరొకరు చెప్పుటచేతను, వేదవిరుద్ధముగా నుండుటచేతను అసామంజస్యము. అనగా, ముద్రికాషట్కధారణము, భగాసనస్థముగా ఆత్మను ధ్యానించుట, సురాకుంభస్థాపనము, అచ్చటనున్న దేవతను అర్చించుట, రహస్యముగా అనుష్ఠానమును చేయుట, శ్మశానభూమిలోని కాలినకఱ్ఱల బూడిదతో స్నానము చేయుట (శ్మశానభస్మమును ఒంటికి పూర్తిగా పూసుకొనుట), ప్రణవమును చెప్పి ధ్యానము చేయుట మొదలైనవి అన్యోన్యవిరుద్ధములు – ఒకదానితోనొకటి వ్యతిరేకించునవి.

తత్త్వ పరికల్పనము, ఉపాసనము, ఆచారములన్నియు వేదవిరుద్ధములే. వేదము మాత్రము పరబ్రహ్మమైన నారాయణుని జగత్తునకు నిమిత్తకారణముగను, ఉపాదానకారణముగను చెప్పియుండుట కనబడుచున్నది. "నారాయణ పరబ్రహ్మ తత్త్వం నారాయణః పరః నారాయణ పరోజ్యోతిః, ఆత్మా నారాయణ పరః"(తై.నా) పరుడైన సర్వోత్కృష్టుడైన నారాయణుడే పరతత్త్వము, పరంజ్యోతిస్, పరమాత్మ అనియు, "యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారం ఈశం పురుషం బ్రహ్మయోనిమ్"(ఈ శ్రుతిలో ఈశ్వరుడు కర్త అనుటచే నిమిత్తకారణమనియు, యోనిం అనుటచే ఉపాదాన కారణమనియు చెప్పబడుచున్నది) "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ" (ఆ సచ్ఛబ్దవాచ్యమైన బ్రహ్మము అనేకముగా అగుదును అని సంకల్పించుటచేత నిమిత్తకారణముగను, బహుస్యాం – అనేకములుగా అగుటచే ఉపాదానకారణమును అగుచున్నది) సోకామయత బహుస్యాం ప్రజాయేయ", " తదాత్మానం స్వయమకురుత" (తై.ఆనం) వంటి శ్రుతులు పరబ్రహ్మమైన నారాయణునే నిమిత్తముగను, ఉపాదానముగను చెప్పుచున్నవి. పరబ్రహ్మభూత, పరమపురుషోపాసనమే మోక్షసాధనమని శ్రుతి చెప్పుచున్నది. "వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసస్తు పారే తమేవం

పరబ్రహ్మభూతపరమపురుషవేదనమేవ చ మోక్షసాధనం ఉపాసనం వదన్తి, "వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసస్తుపారే... తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే" (పు.సూ) ఇత్యాదినా ఏకతాం గతాః సర్వే వేదాన్తాః। తదితికర్తవ్యతాభూతం కర్మ చ వేదవిహితవర్ణాశ్రమసంబన్ధి యజ్ఞాదికమేవ వదన్తి, "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసానాశకేన.... ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి" (బృ.6-4-22) **ఇత్యాదయః। కేవలపరతత్త్వప్రతిపాదనపర నారాయణానువాకసిద్ధతత్త్వపరాః కేషుచిత్ ఉపాసనాది విధిపరేషు వాక్యేషు శ్రుతాః ప్రజాపతిశివేన్ద్రాకాశప్రాణాది-శబ్దా ఇతి. "శాస్త్రదృష్ట్యా తు ఉపదేశో వామవత్**

విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే" (పు.సూ) ఇత్యాదులతో అన్ని వేదాంతములును సర్వశాఖ్యాప్రత్యయన్యాయముచేత ఏకార్థము గలవగుచున్నవి. ఈ ఉపాసనకు అంగముగా వర్ణాశ్రమధర్మములను, యజ్ఞదానాదులను చెప్పినవి. "ఏతమేవ ప్రవ్రాజినః లోకం ఇచ్ఛన్తః ప్రవ్రజన్తి" (బృ. 6-4-22) (ఈ పరమాత్మనే ఇచ్ఛన్తః- కోరుకొనువారై సన్యాసులు లోకములో సన్యాసాశ్రమమును స్వీకరించుచున్నారు. ఏతమేవ అని అవధారణము - అనగా ఏవకారముండుటచే లోకాంతరములో ఆశయున్నవారికి పారివ్రాజ్యే- సన్యాసాశ్రమమును స్వీకరించుటకు అధికారము లేదని తెలియుచున్నది.

కేవలపరతత్త్వప్రతిపాదనపరమైన నారాయణానువాకములో సిద్ధమైన తత్త్వపరములు ఉపాసనాదులను విధించుచున్న కొన్ని వాక్యములలో చెప్పబడియున్న ప్రజాపతి, శివ, ఇంద్ర, ఆకాశ, ప్రాణశబ్దములు ఈ విషయమును (జీవుడను ఆత్మకు అంతర్యామిగా పరమాత్మయే యున్నాడనియు, ఈ జీవుని చెప్పు శబ్దములు కేవలము శరీరముగానున్న జీవునికాక, అంతర్యామిగానున్న పరమాత్మనే చెప్పునని) ఉపదేశించుచున్నవని "శాస్త్రదృష్ట్యా తు ఉపదేశః వామదేవవత్" అను 1-1-31వ బ్రహ్మసూత్రములో ప్రసాదింపబడియున్నది. అనగా, శాస్త్రములు పరమాత్మను జీవాత్మలోపలనుండు ఆత్మగా ఉపదేశించుచున్నవి. ఇట్లు జీవాత్మను చెప్పు శబ్దములు ఈ జీవాత్మను శరీరముగాగల పరమాత్మనే చెప్పుచున్నవి అను శాస్త్రార్థమును తెలుసుకొనియే, ఇంద్రుడు "మామ్ ఉపాస్వ - నన్ను ఉపాసించుము" అని తనను చెప్పు పదముచేత పరమాత్మనే చెప్పుచు ఉపదేశించుచున్నాడు. "వామదేవవత్" - వామదేవుడను మునివరుడు శాస్త్రార్థమును బాగుగా తెలిసివాడగుటచేత ఆ జ్ఞానముతో తనకు అంతర్యామిగానున్న పరమాత్మను దర్శించినవాడై నేను అను పదముచే పరమాత్మనే చెప్పుచున్నాడని యర్థము. సర్వాత్మాన్తర్యామియైన పరమాత్మను దర్శించిన వామదేవ మహర్షి "నేనే మనువైయున్నాను, నేనే సూర్యుడును, నేనే కక్షీవాన్ అను ఋషియై యున్నాను" అని పలికిరని శ్రుతి చెప్పుచున్నది. అనగా, నాయొక్క అంతర్యామియే మనువునకు, సూర్యునికి, కక్షీవానునికి, అందరికిని అన్తర్యామి"అని యర్థము. ఇట్లు ఇంద్ర, ప్రజాపతి, పశుపతి, మొదలైన శబ్దములు వారివారికి అంతర్యామియైన పరమాత్మనే చెప్పునని గ్రహించవలెను.

స్వామీ! నారాయణానువాకమునకు అనుగుణముగా ఇతరములైన ఉపనిషత్తులలో చెప్పబడినవాటికి అర్థనిర్ణయము ఎట్లు కుదురును? అన్నచో, పూర్వమీమాంసలో జుహ్వా జుహోతి అని జుహువు(హోమము చేయు గరిటవంటి పాత్ర)తో హోమము చేయవలెను అని హోమసాధనమును మాత్రము చెప్పుట జరిగినది. ఇందు ద్రవ్యవిశేషమును నిర్ణయించలేదు. కాని, వేరొకచోట యస్య పర్ణమయీ జుహూః - ఆ జుహువు మేడిచెట్టుఆకులతో చేయబడినదై

'శారీ.1-1-31) ఇత్యత్ర ప్రతిపాదితమ్. తథా, "ఏకో హవై నారాయణ ఆసీత్, న బ్రహ్మా, నేశానః(మహో.1-1) ఇత్యారభ్య, "స ఏకాకీ న రమేత" ఇతి సృష్టివాక్యోదితం స్రష్టారం నారాయణమేవ సమానప్రకరణస్థాః, "సదేవ సోమ్యేదమగ్రే ఆసీత్" ఇత్యాదిషు సాధారణాః సద్బ్రహ్మాత్మాదిశబ్దాః ప్రతిపాదయన్తీతి, "జన్మాద్యస్య యతః" (శారీ.1-1-2) ఇత్యత్ర ప్రతిపాదితమ్ । అతః వేదవిరుద్ధతత్త్వోపాసనానుష్ఠానాభిధానాత్ పశుపతిమతం అనాదరణీయమేవ ॥ 35॥

॥ సి.సూ.॥ అధిష్ఠానానుపపత్తేశ్చ॥ 2-2-36 ॥

వేదబాహ్యానామ్, అనుమానాద్ధి కేవలనిమిత్తేశ్వరకల్పనా ॥ తథా సతి, దృష్టానుసారేణ కులాలాదివత్

యుండవలెనని చెప్పబడినది. దానిని ఆ జుహుశబ్దమునకు వివరణముగా గ్రహింతురు. అట్లే ఆకాశమధ్యే ధ్యేయః వంటివాక్యములు ఉపాసనవిధిపరములు. వీటితో ఉపాస్యవిశేషమును నిర్ణయించుట సాధ్యముకాదు. నారాయణాను-వాకములో ఉపాస్యవిశేషమును మాత్రము చెప్పియుండుటచేత దీనితోమాత్రమే అర్థనిర్ణయము చేయ వలెను గనుక, శమ్భుః మొదలైన శబ్దములను తదన్తర్యామి నారాయణపరముగనే గ్రహించవలెను.

కారణవాక్యములో దేవతాంతరమును చెప్పియున్నట్లు తెలియుచున్నదే! అన్నచో "ఏకో హవై" ఇత్యాదిగా చెప్పుచున్నారు. సృష్టికి పూర్వము ప్రళయకాలమందు నారాయణుడు ఒక్కడే యుండెను. బ్రహ్మ, శివుడు మొదలైనవారెవరును లేరు అని ఆరంభించి "స ఏకాకీ న రమేత"(మహో. 1-1)అని ఒంటరిగా సంతోషమును పొందలేదని శ్రుతివాక్యమందు చెప్పబడిన నారాయణునే సత్, బ్రహ్మాది సాధారణశబ్దములు ప్రతిపాదించుచున్నవని చెప్పవలెను. అనగా, శమ్భు, శివాది శబ్దములు సామాన్యశబ్దములు. శమ్భుః, స్వయమ్భూః, ద్రుహిణః శ్వశ్రేయసమ్, శివం, పత్రం, విశ్వాక్షం, విశ్వశంభువుం, శాశ్వతం శివం అచ్యుతం, శివః, శివానాం, అశివః అశివానాం వంటి అనేకార్థములలో వాటికి ప్రయోగముండుటను చూచుచున్నాము. కాని నారాయణశబ్దమునకు అర్థాంతరములలో ప్రయోగము లేదు. అందుచే నారాయణశబ్దము విశేషశబ్దము. పశునా యజేత అనుచోట పశు అను సామాన్య శబ్దమును ఛాగోవా మన్త్రవర్ణాత్ అను న్యాయముచే ఛాగరూపవిశేషమందు పర్యవసించుటయుక్తమేయగును అను విషయము "జన్మాద్యస్య యతః" అను 1-1-2వ సూత్రములో చెప్పబడియున్నది. అనగా, యతః= యస్మాత్ సర్వేశ్వరాత్ నిఖిలహేయప్రత్యనీకస్వరూపాత్ సత్యసంకల్పాత్, జ్ఞానానన్దాద్యనన్త కల్యాణగుణగణాత్ సర్వజ్ఞాత్, సర్వశక్తేః పరమకారుణికాత్ పరస్మాత్ పుంసః సృష్టిస్థితిప్రళయాః ప్రవర్తన్తే తత్ బ్రహ్మ (సర్వేశ్వరుడును, సమస్తహేయగుణములకు విరోధియైన స్వరూపముగలవాడును, సంకల్పించినదానిని సంకల్పించినవిధముగనే చేయువాడును, జ్ఞానము, ఆనందము మొదలైన అనంతమైన కల్యాణగుణములు గలవాడును, సర్వజ్ఞుడును, సర్వశక్తుడును పరమకారుణికుడునగు ఏ పరమపురుషునినుండి సృష్టిస్థితిప్రళయములు ప్రవర్తించుచున్నవో, అతడు బ్రహ్మము)అని జన్మాద్యధికరణారంభములో భాష్యమందు ప్రసాదించియున్నారు. కనుక, వేదవిరుద్ధతత్త్వ,ఉపాసన, అనుష్ఠానములను చెప్పియుండుటచేత పశుపతిమతము ఆదరించతగినది కాదు. 35.

॥ సి.సూ ॥ అధిష్ఠానానుపపత్తేశ్చ ॥ 2-2-36 ॥

సూత్రార్థము:- **అధిష్ఠానుపపత్తేః చ**= ఉపాదానకారణము మొదలగువాటిని అధిష్ఠించి నిలుపునది (శరీరము లేని) శివునికి కుదరదుగనుక కూడ (పశుపతిమతము కుదరనిదే)

వేదబాహ్యులు అనుమానముచేతగదా ఈశ్వరుని కల్పించి అతడిని నిమిత్తకారణముగా మాత్రము చెప్పుదురు.

అధిష్ఠానం కర్తవ్యమ్ నచ కులాలాదేః మృదాది అధిష్ఠానవత్ పశుపతేః నిమిత్తభూతస్య ప్రధానాధిష్ఠానం ఉపపద్యతే; అశరీరత్వాత్। సశరీరాణామేవ హి కులాలాదీనాం అధిష్ఠానశక్తిర్దృష్టా; న చ ఈశ్వరస్య సశరీరత్వం అభ్యుపగన్తవ్యమ్, తచ్ఛరీరస్య సావయవస్య నిత్యత్వే అనిత్యత్వే చ "శాస్త్రయోనిత్వాత్" (శారీ.1-1-3) ఇత్యత్ర దోషస్య ఉక్తత్వాత్ ॥ 36 ॥

॥సి.సూ.॥ కరణవచ్చేన్న భోగాదిభ్యః ॥2-2-37 ॥

యథా భోక్తృః జీవస్య కరణకలేబరాద్యధిష్ఠానం అశరీరస్యైవ దృశ్యతే, తద్వత్ మహేశ్వరస్యాపి అశరీరస్య చ ప్రధానాధిష్ఠానం ఉపపద్యత ఇతి చేత్ -న; భోగాదిభ్యః పుణ్యపాపరూపకర్మఫలభోగార్థం పుణ్యపాపరూప అదృష్టకారితం

లోకమున కులాలుడు మొదలగువారు మృదాది ఉపాదానకారణమును అధిష్ఠానముచేసి, ఘటాదికార్యములను చేయుచున్నారు. అదేవిధముగా పశుపతి జగత్తునకు ఉపాదానకారణమైన ప్రధానమును అధిష్ఠానముగా చేసి, జగత్తును సృష్టించుచున్నాడని లోకప్రక్రియతో అనుమానముచేత సాధించుచున్నారు. ఇట్లైనచో దృష్టాన్తానుసారేణ - లోకములో కనబడురీతిలో కులాలాదులవలె హస్తాది దేహావయవచేష్టలతో మృదాదులతో ఘటాదులను చేసినట్లే జగత్కారణమైన పశుపతికూడ హస్తాదిదేహావయవచేష్టలతో ప్రధానమను పేరుగల ద్రవ్యమును తీసుకొని జగత్తును నిర్మాణము చేయుచున్నాడని చెప్పవలెను. దేహేంద్రియములు లేని వానిచే కార్యములు చేయబడలేవు. పశుపతి అశరీరుడుగనుక, అశరీరునిచే ప్రధానాధిష్ఠానము అతడికి సంభవించదు.

ఈశ్వరునికి శరీరముండునని అంగీకరించినచో, సావయవత్వ ప్రసంగము వచ్చును. అప్పుడు సావయవము గనుక, అది కార్యముగానే ఉండవలసివచ్చును. కనుక, సావయవమైనది నిత్యమని చెప్పుటకు కుదరదు. అనిత్యమేనన్నచో, దానికిని శరీరాంతరముచే నిర్మాణము, దానికిని శరీరాంతరముచే నిర్మాణము అను అనవస్థాదోషమేర్పడును. ఈవిధమైన దోషమును శాస్త్రయోనిత్వాధికరణములో చెప్పియున్నాము.

అనగా, శాస్త్రయోనిత్వాధికరణములో సిద్ధాంతములో "తత్ శరీరం కిం నిత్యమ్? ఉత అనిత్యమ్? న తావత్ నిత్యమ్. సావయవస్య తస్య నిత్యత్వే జగతోపి నిత్యత్వావిరోధాత్ ఈశ్వరస్యాసిద్ధేః. నాప్యనిత్యమ్, తద్వ్యతిరిక్తస్య తచ్ఛరీరహేతోః తదానీం అభావాత్"- అతడి శరీరము నిత్యమా లేక అనిత్యమా?నిత్యమనుటకు కుదరదు. అవయవములతో కూడిన అతడిశరీరము నిత్యమైనట్లయితే జగత్తుకూడా నిత్యమగుటలో ఏవిరోధము లేకపోవును. అందుచే, ఈశ్వరుడు సిద్ధించలేడు. అనిత్యమనియు చెప్పుట కుదరదు, ఈశ్వరుడుతప్ప అతడు శరీరమును సృష్టించుటకు కారణమొక్కటియును ఆ కాలమున ఉండకపోవుటచేత, అతడి శరీరము అనిత్యము అనియు చెప్పుటకు సాధ్యముకాదని ప్రసాదించబడియుండుట, ఇచ్చట జ్ఞప్తికి తెచ్చుకొనవలెననుచున్నారు. ఇచ్చట సూత్రములలో చెప్పినదానినే భాష్యకారులు శాస్త్రయోనిత్వాధికరణములో చెప్పియున్నారు. 36

సి.సూ॥ కరణవచ్చేత్ న భోగాదిభ్యః ॥ 2-2-37 ॥

సూత్రార్థము:- ***కరణవత్ చేత్***= (శరీరము లేని జీవుడు) ఇంద్రియములు, శరీరము మొదలైనవాటిని అధిష్ఠించుటవలె (శరీరము లేని పశుపతికూడ ప్రకృతిని అధిష్ఠించవచ్చును గదా) అన్నచో, ***భోగాదిభ్యః***= (అపుడు జీవునివలె) పుణ్యపాపరూపకర్మఫలభోగాదులుగూడ కలుగుటచే, ***న***= (ఈ దృష్టాంతము) కుదరనిది.

భోక్తయైన జీవుడు శరీరములేనివాడై తనకరణకళేబరములను (శరీరేంద్రియములను) అధిష్ఠానముగా చేయుట

హి తదధిష్ఠానమ్; తద్వత్ పశుపతేరపి పుణ్యపాపరూప అదృష్టవత్తయా తత్ఫలభోగాదిసర్వం ప్రసజ్యేత । అతో నాధిష్ఠానసంభవః॥37॥

సి.సూ. ॥ అన్తవత్త్వం అసర్వజ్ఞతా వా ॥ 2-2-38 ॥

వాశబ్దశ్చార్థే । పశుపతేః పుణ్యాపుణ్యరూప అదృష్టవత్త్వే జీవవత్ అన్తవత్త్వం సృష్టిసంహారాద్యాస్పదత్వం అసర్వజ్ఞతా చ స్యాత్ ఇత్యనాదరణీయమేవ ఇదం మతమ్ ।

"విరోధే త్వనపేక్షం స్యాత్" (పూ.మీ.1-1-3) ఇత్యాదినా వేదవిరుద్ధస్య అనాదరణీయత్వే సిద్ధేఽపి, పశుపతిమతస్య వేదవిరుద్ధతాఖ్యాపనార్థం "పత్యురసామఞ్జస్యాత్"ఇతి పునరారమ్భః। యద్యపి పాశుపతశైవయోః వేదావిరోధిన ఇవ కేచన ధర్మాః ప్రతీయన్తే, తథాపి, వేదవిరుద్ధ నిమిత్తోపాదానభేదకల్పనా - పరావరతత్త్వవ్యత్యయకల్పనామూలత్వాత్ సర్వం అసమఞ్జసమేవేతి "అసామఞ్జస్యాత్" ఇత్యుక్తమ్॥ 38॥

॥ ఇతి పశుపత్యధికరణమ్ ॥ 7 ॥

చూచుటలేదా? అదే విధముగా అశరీరుడైన మహేశ్వరునికిని ప్రధానాధిష్ఠానము ఉపపన్నమే యగును (ఇతిచేత్) అన్నట్లైతే, న భోగాదిభ్యః= పుణ్యాపుణ్యకర్మఫలమును అనుభవించుటకు పుణ్యపాపరూప అదృష్టముచేగదా జీవుడు శరీరమును అధిష్ఠానము చేయుచున్నాడు! అదేవిధముగా, పశుపతికిని పుణ్యపాపరూప అదృష్టవత్తయా - అదృష్టమున్నచో దాని ఫలానుభవము మొదలైనవి అన్నియు వచ్చుట ప్రసంగించును. అందుచే అధిష్ఠానము సంభవించదు. 37

సి.సూ.॥ అన్తవత్త్వమ్ అసర్వజ్ఞతావా ॥ 2-2-38 ॥

సూత్రార్థము:- **అన్తవత్త్వం**= (పుణ్యపాపముల నంగీకరించినచో, జీవునికివలెనే శివునికికూడ)సృష్టింపబడి సంహరింపబడుటచే కలుగు అనిత్యత్వమను అల్పత్వము, ***అసర్వజ్ఞతా వా***= ఏమియు తెలియనివాడు అను అల్పత్వముకూడ కలుగును. (అందుచే పశుమతిమతము కుదరనిదే యగును)

వా శబ్దము చకారార్థములో ప్రయోగింపబడినది. పశుపతికి పుణ్యాపుణ్య అదృష్టవత్త్వమును అంగీకరించినచో, జీవునివలె, అన్తవత్త్వం= సృష్టిసంహారములకు లోబడుటయు, అసర్వజ్ఞతయు వచ్చి చేరును. కనుక, పశుపతి మతము అనాదరణీయము. 38

ప్రశ్న-సమాధానములు - ప్రశ్న- స్వామీ! పశుపతిమతము వేదవిరుద్ధమైనది అని నిశ్చయించుటకు ఈ అధికరణమును చెప్పవలసిన అవసరము లేదు. శైవాగమములనుండియే వేదవిరుద్ధమైన అర్థములు చెప్పబడియుండుట బాగుగా తెలియును. విరోధము తెలిసినపుడు పూర్వమీమాంసలో చెప్పబడిన విరోధాధికరణన్యాయముచే వేదవిరుద్ధమైనవాటికి అప్రామాణ్యము సిద్ధించుటచేత, ఈ అధికరణము ప్రత్యేకముగా చెప్పనవసరము లేదుగదా!

సమాధానము- పాశుపత, శైవాగమములలో వేదమునకు విరోధములేని ధర్మములు చెప్పబడియుండుటను శైవులు సమర్థించుటకు వీలులేదని తెలియజేయుటకే ఈ అధికరణము చెప్పబడినది. అనగా, వేదవిరుద్ధముగా భగవానుడు నిమిత్తకారణముమాత్రమేననియు, ఉపాదానకారణము వేరుగానున్నదనియు, కల్పించుట, నారాయణుడు పరతత్త్వమైయుండగా, దానినిమార్చి, పశుపతిని పరతత్త్వమని కల్పించుటయు సర్వము అసమంజసమే ననుటచే అసామఞ్జస్యాత్ అని సూత్రములో చెప్పబడియున్నది.

పశుపతి తన సమంజసస్థితిలో లేకుండ లోకమును మోహించవలెనను భావముతో అసమంజసుడైయుండి, -

॥ ఉత్పత్త్యసమ్భవాధికరణమ్ ॥ (పాంచరాత్రాధికరణమ్) ॥ 2-2-8 ॥

పూ.సూ. ॥ ఉత్పత్త్యసమ్భవాత్ ॥ 2-2-39 ॥

కపిలాదితన్త్రసామాన్యాత్ భగవదభిహిత – పరమనిఃశ్రేయససాధనావబోధిని పఞ్చరాత్రతన్త్రేపి అప్రామాణ్యమాశఙ్క్య తన్నిరాక్రియతే । తత్రైవం ఆశఙ్క్యతే (పరమసంహితా) పరమకారణాత్ పరబ్రహ్మభూతాత్, వాసుదేవాత్ సఙ్కర్షణో నామ జీవో జాయతే; సఙ్కర్షణాత్ ప్రద్యుమ్నసంజ్ఞం మనో జాయతే, తస్మాత్ అనిరుద్ధసంజ్ఞః అహఙ్కారో

అనగా, అసమంజసమైన యుక్తులతో అసమంజసమైన సురాదులను ఉపయోగించు ఆచారములను చెప్పియుండుటచేత అంతయు అప్రామాణికమే.

ఈ పాశుపతమతము భగవానునిచే ఆజ్ఞాపించబడిన పరమశివునిచే భగవానుని, భాగవతులవిషయమునను ద్వేషముగలవారి క్రూరమైన క్రియలను చూచి బాధపడిన గౌతమాది భాగవతుల శాపమునకు లొంగుటకు వంచనగా చేయబడినదగుటచే సమూలముగా త్యాజ్యమేయగును.

పశుపత్యధికరణము సమాప్తము.

ఉత్పత్త్యసంభవాధికరణము ॥2-2-8 ॥

సంగతి: కపిలాదులు చెప్పిన సాంఖ్యాదితంత్రములవలె భగవానునిచేత ప్రసాదింపబడిన పరమనిఃశ్రేయస సాధనమును ఉపదేశించుచున్న పాంచరాత్ర తంత్రముకూడ అప్రమాణము – మేము ప్రమాణముగా గ్రహించుటకు లేదని ఆక్షేపించి, ఆ ఆక్షేపమును ఈ అధికరణములో నిరాకరించుచున్నారు.

విషయము : పాంచరాత్రశాస్త్రప్రామాణ్యమును గురించినది.

సంశయము : సాంఖ్యాదిసిద్ధాంతములలో వేదావిరుద్ధమైన కొన్నింటిని మాత్రము గ్రహించినట్లు, పాంచరాత్రమందును కొన్నింటిని మాత్రము ప్రమాణముగా గ్రహించవలెనా? లేక పాంచరాత్రమంతటిని ప్రమాణముగా గ్రహించవలెనా?

సంశయము వచ్చుటకు కారణము– పాంచరాత్రములో వాసుదేవునినుండి జీవునికి ఉత్పత్తి చెప్పబడియుండుట "న జాయతే మ్రియతేవా విపశ్చిత్" అను శ్రుతికి విరుద్ధముగా నుండుటచే, భగవచ్ఛాస్త్రమును పూర్ణముగా గ్రహించకూడదని తోచుచున్నదిగదా! పరవాసుదేవునినుండి జీవాభిమానిదేవతయైన సంకర్షణుడు అవతరించుచున్నాడని ఆ వాక్యమునకు అర్థమును చెప్పినచో శ్రుతివిరుద్ధమైన అంశము ఒక్కటియును లేనందున పాంచరాత్రశాస్త్రము పూర్తిగా ప్రమాణమే యగును అని చెప్పుటవలె కనబడుచున్నది. వీటిలో ఏది యుక్తిమత్క్షమో తెలియనివానికి సంశయము కలుగుచున్నది.

ఈ అధికరణములో నాలుగు సూత్రములున్నవి. వీటిలో మొదటి రెండు సూత్రములును పూర్వపక్షసూత్రములు. మిగత రెండు సూత్రములును సిద్ధాంతసూత్రములు.

॥పూ.సూ. ఉత్పత్త్యసంభవాత్ ॥ 2-2-39 ॥

సూత్రార్థము:– ***ఉత్పత్త్యసంభవాత్***= (జీవునికి పాంచరాత్రాగమములో చెప్పబడు) ఉత్పత్తి సంభవము కాదు గనుక, (ఈ ఆగమము ప్రమాణముగా స్వీకరింపతగినది కాదు)

పూర్వపక్షము: "పరమకారణాత్ పరబ్రహ్మభూతాత్ వాసుదేవాత్ సంకర్షణో నామ జీవో జాయతే. సంకర్షణాత్

జాయతే ఇతి హి భాగవతప్రక్రియా। అత్ర జీవస్య ఉత్పత్తిః శ్రుతివిరుద్ధా ప్రతీయతే। శ్రుతయో హి జీవస్య అనాదిత్వం వదన్తి, "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" (ఇత్యాద్యాః) (కఠ.1-18)॥39॥

॥ పూ.సూ. ॥ న చ కర్తుః కరణమ్ ॥2-2-40 ॥

"సఙ్కర్షణాత్ ప్రద్యుమ్నసంజ్ఞం మనో జాయతే" ఇతి కర్తుః జీవాత్, కరణస్య మనసః ఉత్పత్తిః న సంభవతి, "ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేన్ద్రియాణి చ"(ము.1-2-3) ఇతి పరస్మాదేవ బ్రహ్మణో మనసోఽపి ఉత్పత్తిశ్రుతేః। అతః శ్రుతివిరుద్ధార్థప్రతిపాదనాత్ అస్యాపి తన్త్రస్య ప్రామాణ్యం ప్రతిషిద్ధ్యతే ఇతి ॥ 40 ॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే -

॥ సి.సూ. ॥ విజ్ఞానాదిభావే వా తత్ అప్రతిషేధః ॥ 2-2-41 ॥

వాశబ్దాత్ పక్షో విపరివర్తతే। విజ్ఞానం చ ఆది చేతి పరం బ్రహ్మ విజ్ఞానాది। సఙ్కర్షణప్రద్యుమ్నానిరుద్ధానామపి

ప్రద్యుమ్నసంజ్ఞం మనో జాయతే। తస్మాత్ అనిరుద్ధ సంజ్ఞో అహంకారో జాయతే" (పరమకారణుడైన పరవాసుదేవునినుండి సంకర్షణుడు అను పేరుగల జీవుడు పుట్టుచున్నాడు. అతడినుండి అనిరుద్ధుడను పేరుగల మనస్సు పుట్టుచున్నది. అనిరుద్ధునినుండి ప్రద్యుమ్నుడను పేరుగల అహంకారము పుట్టుచున్నది) అని పాంచరాత్రశాస్త్రములో చెప్పబడియున్నది. ఈ శాస్త్రములో "న జాయతే మ్రియతే వా విపశ్చిత్"-(జీవుడు పుట్టుటగాని చనిపోవుటగాని లేదు) అని చెప్పు శ్రుతికి విరుద్ధముగా జీవోత్పత్తిని చెప్పుచుండుటచేత ఈ శాస్త్రమును ప్రమాణముగా గ్రహించవీలు లేదు.

ఈ సూత్రమునకు "పాంచరాత్ర ఆగమః న ప్రమాణమ్" అని అధ్యాహారము తెచ్చుకొనవలెను. "అసంభవన్త్యా జీవోత్పత్తేః అభిధానాత్ పాంచరాత్రః ఆగమః న ప్రమాణమ్" అనగా ఉత్పత్తిలేని జీవునికి ఉత్పత్తిని చెప్పుటచేత పాంచరాత్రశాస్త్రము ప్రమాణముకానేరదు అని ఉత్పత్త్యసంభవాత్ అను సూత్రమునకు అర్థము. 39

॥ పూ.సూ.॥ న చ కర్తుః కరణమ్ ॥ 2-2-40 ॥

సూత్రార్థము: **కర్తుః**= కర్తయైన జీవునినుండి, **కరణం చ**= కరణమైన మనస్సు (సృష్టింపబడినది అని చెప్పుట, **న**= కుదరదు.

సంకర్షణునినుండి ప్రద్యుమ్నసంజ్ఞకమైన మనస్సు పుట్టుచున్నది అని కర్తుః - కర్తయైన జీవునినుండి కరణం- మనస్సుకు ఉత్పత్తిని చెప్పుట న చ - సంభవించదు. ఎందులకనగా, ముండకోపనిషత్తులో "ఏతస్మాత్ జాయతే ప్రాణః మనస్సర్వేన్ద్రియాణి చ" అను శ్రుతి మనసుకూడ పరమాత్మనుండియే సృష్టింపబడునని చెప్పబడుటచేత జీవునినుండి మనస్సు సృష్టింపబుచున్నట్లు చెప్పుట సరికాదు. కనుక, శ్రుతివిరుద్ధార్థమును ప్రతిపాదించుటచే ఈ పాంచరాత్రతంత్రముకూడ ప్రమాణము కానేరదు అని నిషేధింపబడుచున్నది. దీనిచే పాదసంగతి తగియున్నది. 40

సి.సూ॥ విజ్ఞానాదిభావే వా తత్ అప్రతిషేధః ॥2-2-41 ॥

సూత్రార్థము: - **విజ్ఞానాదిభావే వా**= (సంకర్షణుడు మొదలైన రూపములు) విశేషజ్ఞానస్వరూపములై ఆదియైనటువంటి పరమాత్మవస్తువే అని అంగీకరించుటలో, ***తదప్రతిషేధః***= పాంచరాత్రముయొక్క ప్రామాణ్యము నిరసింపవీలుకానిదే యగును.

సూత్రమందున్న వాశబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. అనగా, పాంచరాత్రాగమము అప్రమాణ

పరబ్రహ్మాభావే సతి, తత్ప్రతిపాదనపరస్య శాస్త్రస్య ప్రామాణ్యం న ప్రతిషిద్ధ్యతే ॥

ఏతదుక్తం భవతి – భాగవతప్రక్రియాం అజానతాం ఇదం చోద్యమ్ – యజ్జీవోత్పత్తిః విరుద్ధాఽభిహితా– ఇతి। వాసుదేవాఖ్యం పరం బ్రహ్మైవ ఆశ్రితవత్సలం స్వాశ్రితసమాశ్రయణీయత్వాయ స్వేచ్ఛయా చతుర్ధాఽవతిష్ఠత ఇతి హి తత్ప్రక్రియా। యథా పౌష్కరసంహితాయామ్ "కర్తవ్యత్వేన వై యత్ర చాతురాత్మ్యం ఉపాస్యతే। క్రమాగతైః స్వసంజ్ఞాభిః

మనుటకు లేదు. ప్రమాణమే యగును అని అర్థము. దీనికి కారణమును "విజ్ఞానాది భావే తత్ అప్రతిషేధః" అను సూత్రముచే చెప్పుచున్నారు. "విజ్ఞానం చ తత్ ఆదిచ విజ్ఞానాది" అని కర్మధారయసమాసము. జ్ఞానస్వరూపముగను, పరమకారణముగను ఏ బ్రహ్మము ఉన్నదో, తద్భావే – తద్రూపత్వే, తదప్రతిషేధః తస్య ప్రమాణస్య – ఆ ప్రమాణమునకు ప్రతిషేధము చెప్పుట సంభవించదు, – సంభవించకూడదు. అనగా, తద్భావే – ఆ బ్రహ్మముయొక్క అవతారవిశేషముగా సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధులు నిశ్చయింపబడినప్పుడు తత్ ప్రతిషేధః – వాటిని ప్రతిపాదించుచున్న శాస్త్రమునకు ప్రామాణ్యమును ప్రతిషేధించుట సంభవించదు యుక్తముకాదు అని అర్థము.

విజ్ఞానాదిశబ్దముచే భగవానుడు వాసుదేవుని గురించియే భావము వచ్చును. "సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ", "తస్మాద్వా ఏతస్మాత్ ఆత్మన ఆకాశస్సమ్భూతః" అని జ్ఞానస్వరూపుడైన బ్రహ్మమునకు పరమకారణత్వమును చెప్పియున్న వేదాంతవాక్యములతో సరిపోవుటను తెలుపుటకు విజ్ఞానం చ ఆదిచ అని వ్యాఖ్యానము చేసియున్నారు. సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధులు పరబ్రహ్మముగానేయుండు పరబ్రహ్మభావేసతి – పరబ్రహ్మముయొక్క భావముగానే యున్నపుడు వారిని ప్రతిపాదించు శాస్త్రసామాన్యమునకు ప్రతిషేధము ఎప్పుడును సంభవించదు.

విజ్ఞానాది అన్నపుడు "ఆదీతి అద భక్షణే ఇత్యస్మాత్ అవశ్యకార్థే ణినిప్రత్యయే 'ఆది'ఇతి రూపం సిద్ధ్యతి। తేన చ నిఖిలజగత్ సంహర్తుత్వముఖేనైవ కారణత్వం ప్రతిపాద్యత ఇతి ద్రష్టవ్యమ్।" – 'అద భక్షణే' అను ధాతువునుండి ఆది అను రూపము వచ్చును. దీనిచే జగత్సంహర్తృత్వము చెప్పబడుచున్నది. దానిమూలముగా, జగత్కారణత్వము సిద్ధించుచున్నది. "బలాధ్యాత్ బోధాత్ సంకర్షణత్వం హరసి వితనుషే శాస్త్రమ్"(భగవానుడా! మీరు జ్ఞానము, బలము అను రెండు గుణములనుగలవాడవై సంకర్షణమూర్తియై సంహారకర్మను నడిపించుచున్నారు. శాస్త్రమునుకూడ ప్రసాదించుచున్నారు) అని చెప్పబడియుండుటచే సంకర్షణునికి బలసహితజ్ఞానము నియతగుణమనియు, జగత్సంహారమును, శాస్త్రకరణమును నియతవ్యాపారములనియు చెప్పియుండుటచేత ఇచ్చట సంకర్షణుని మొదట చెప్పియుండుటతో ఆది అనుదానికి సంహారార్థము చెప్పబడుచున్నది. దీనిమూలముగా జగత్కారణత్వము చెప్పబడినట్లైనది.

నను– సంకర్షణాదులు ఎవరు? వారికి పరబ్రహ్మభావము ఎట్లు సిద్ధించుచున్నది? బ్రహ్మమునకు ఉత్పత్తి యనునది "సంకర్షణోనామ జీవో జాయతే" అని దేనివలన చెప్పబడుచున్నది? పాంచరాత్రశాస్త్రమునకు ప్రామాణ్యము ఎట్లు చెప్పబడుచున్నది? అను ప్రశ్నలు ఉదయించగా, దానికి "ఏతదుక్తం భవతి"అని సమాధానమును ప్రసాదించు చున్నారు. భాగవతప్రక్రియను (పాంచరాత్రశాస్త్రప్రక్రియను) తెలియనివారు ఆ శాస్త్రమందు జీవోత్పత్తి యనునది వేదమునకు విరుద్ధముగా చెప్పబడుచున్నదని చెప్పుదురు. వాసుదేవుడను పేరుగల పరంబ్రహ్మమే, పరవాసుదేవుడే, ఆశ్రితులయందుగల వాత్సల్యముచేత వారు తనను చేరి ఆశ్రయించవలెనను భావనచేత, స్వేచ్ఛయా – తన ఇచ్ఛచేతనే, (పుణ్యపాపరూప కర్మచేత కాదు) వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ అని నాలుగువిధములైన వ్యూహమూర్తులుగా అవతరించినాడు. దీనినిగురించి పౌష్కరసంహితలో "కర్తవ్యత్వేన వై యత్ర చాతురాత్మ్యం ఉపాస్యతే। క్రమాగతైః స్వసంజ్ఞాభిః

బ్రాహ్మణైః ఆగమం తు తత్" ఇత్యాది । తచ్చ చాతురాత్మ్యోపాసనం వాసుదేవాఖ్యపరబ్రహ్మోపాసనమితి సాత్వతసంహితాయాం ఉక్తమ్ "బ్రాహ్మణానాం హి సద్బ్రహ్మవాసుదేవాఖ్యయాజినామ్ । వివేకదం పరం శాస్త్రం బ్రహ్మోపనిషదం మహత్" ఇతి। తద్ధి వాసుదేవాఖ్యం పరం బ్రహ్మ సంపూర్ణషాడ్గుణ్యవపుః సూక్ష్మవ్యూహవిభవభేదభిన్నం యథాధికారం భక్తైః జ్ఞానపూర్వేణ కర్మణా అభ్యర్చితం సమ్యక్ ప్రాప్యతే॥ "విభవార్చనాత్ వ్యూహం ప్రాప్య, వ్యూహార్చనాత్ పరం బ్రహ్మవాసుదేవాఖ్యం సూక్ష్మం ప్రాప్యత" ఇతి వదన్తి। విభవో హి నామ రామకృష్ణాదిప్రాదుర్భావగణః। వ్యూహో వాసుదేవసఙ్కర్షణప్రద్యుమ్నానిరుద్ధరూపశ్చతుర్వ్యూహః। సూక్ష్మం తు కేవలషాడ్గుణ్యవిగ్రహం వాసుదేవాఖ్యం పరం

బ్రాహ్మణైః ఆగమం తు తత్" మొదలైనవాక్యములు గలవు. ఈవచనము ఆగమశబ్దనిర్వచనపరము. ఆగమము యొక్క అర్థమును వివరించి చెప్పుచున్నది. నమః శబ్దముతో కూడిన ఆయా వ్యూహమూర్తుల తిరునామములను –అనగా వాసుదేవాయ నమః, సంకర్షణాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః అని ఉపాసనము చేయవలెనని క్రమముగా చెప్పబడిన ఉపాస్యవస్తుప్రతిపాదకశాస్త్రము ఆగమమనబడుచున్నది. "చాతురాత్మ్యం ఉపాస్యతే" అనుటచేత సంకర్షణాది చాతుర్విధ్యం– నాలుగుమూర్తులుగా చెప్పబడియున్నది వారిని ఉపాసించుటకే. ఇచ్చట చాతురాత్మ్య ఉపాసనమ్ అనునది వాసుదేవుడను పేరుగల పరవాసుదేవుని ఉపాసనము, చాతుర్విధము అనుటచేత పరవాసుదేవుడు నాలుగు రూపములలో(విధములుగా) ఉన్నాడని సిద్ధించుచున్నది అని సాత్వత సంహితలో "బ్రాహ్మణానాం హి సత్ బ్రహ్మ వాసుదేవాఖ్యయాజినామ్। వివేకదం పరం శాస్త్రం బ్రహ్మోపనిషదం మహత్॥" అని చెప్పబడియున్నది. అనగా, ఇంద్రాది దేవతాంతరశబ్దములను చెప్పకుండ, సత్ బ్రహ్మ, వాసుదేవాది నామములనే చెప్పి, యాజులైన – ఆరాధించువారైన బ్రాహ్మణులకు వివేకమును ఇవ్వగల ఈ బ్రహ్మోపనిషత్తైన ఉత్కృష్టమైన పాంచరాత్రశాస్త్రము అని అర్థము.

నను– వాసుదేవార్చనము మోక్షమును ఇవ్వగలదనుటచే వాసుదేవార్చనము చేయుట యుక్తమగును. సంకర్షణాదులను ఎందుకు అర్చించవలెను? ఈ శాస్త్రములో కేవలము చాతురాత్మ్యోపాసనము మాత్రము చెప్పబడలేదు. విభవార్చనములును చెప్పబడియున్నవిగదా! అన్నచో, ఇచ్చట, అయోగవ్యవచ్ఛేదమే చెప్పబడుచున్నదని గ్రహించవలెను.

చాతురాత్మ్యమును వివరించుచు చెప్పుచున్నారు. అనగా వాసుదేవాఖ్య పరబ్రహ్మము జ్ఞానబలైశ్వర్యాది ఆరు గుణములతో నిండియున్నది. భాష్యమందున్న సూక్ష్మ అను పదమునకు పరం అని అర్థము. అనగా, పరవ్యూహ, విభవ భేదములచే వేరువేరుగా నున్న వాసుదేవుని వారివారి అధికారమునకు – అనగా జ్ఞానమునకు తగినట్లు భక్తులు ఆరాధించి, వారివారికి కావలసిన ఫలములను పొందుచున్నారు. విభవాదులు ఏవియన్నచో "విభవార్చనాత్ వ్యూహం ప్రాప్య, వ్యూహార్చనాత్ పరంబ్రహ్మ। వాసుదేవాఖ్యం సూక్ష్మం ప్రాప్యతే" అని చెప్పుచున్నారు

విభవావతారము అనునది రామకృష్ణాదులుగా అవతరించినవారు. వాసుదేవ, సంకర్షణ,ప్రద్యుమ్న, అనిరుద్ధ అని చెప్పబడు నాలుగును వ్యూహావతారములు. చతుర్వ్యూహః – చతుర్విభాగః – నాలుగు అవతారములని అర్థము. సూక్ష్మం అనుటచే షాడ్గుణ్యపరిపూర్ణుడైన పరవాసుదేవుడు చెప్పబడుచున్నాడు. ఇచ్చట క్రమముక్తిపక్షము చెప్పబడుచున్నది. అనగా, విభవావతారములైన రామకృష్ణాదులను జీవుడు ఉపాసనము చేసి వ్యూహమును పొందుచున్నాడు. వ్యూహవాసుదేవాదులను ఉపాసించి పరవాసుదేవుని పొందుచున్నాడు. (క్రమముక్తిని కోరి చేయు ఉపాసకులు చేయు ఉపాసనప్రకారమిది) వెనుక చెప్పిన అర్థమునకు పౌష్కరసంహితనుండి "యస్మాత్ సమ్యక్ పరంబ్రహ్మ వాసుదేవాఖ్యం

బ్రహ్మ। యథా పౌష్కరే "యస్మాత్ సమ్యక్ పరంబ్రహ్మ వాసుదేవాఖ్య మవ్యయమ్। అస్మాదవాప్యతే శాస్త్రాత్ జ్ఞానపూర్వేణ కర్మణా " ఇత్యాది। అతః సఙ్కర్షణాదీనామపి పరస్యైవ బ్రహ్మణః స్వేచ్ఛావిగ్రహరూపత్వాత్ "అజాయమానో బహుధా విజాయతే"(పు.సూ) ఇతి శ్రుతిసిద్ధస్యైవ ఆశ్రితవాత్సల్యనిమిత్తస్వేచ్ఛావిగ్రహ సంగ్రహరూపజన్మనోఽభిధానాత్ తదభజధాయిశాస్త్రప్రామాణ్యస్య అప్రతిషేధః ఇతి।

తత్ర జీవమనోహఙ్కారతత్త్వానాం అధిష్ఠాతారః సఙ్కర్షణప్రద్యుమ్నానిరుద్ధా ఇతి తేషామేవ జీవాదిశబ్దైః అభిధానం అవిరుద్ధం, యథా ఆకాశప్రాణాదిశబ్దైర్బ్రహ్మణోఽభిధానమ్॥ 41 ॥

అవ్యయమ్। అస్మాత్ అవాప్యతే శాస్త్రాత్ జ్ఞానపూర్వేణ కర్మణా" అని ప్రమాణమును చూపుచున్నారు.

ఈ ఆగమశాస్త్రమునుండి జ్ఞానపూర్వేణ కర్మణా – ఉపాసనముచేత, పరవాసుదేవుడను పేరుగల పరబ్రహ్మమును పొందుచున్నాడని తెలియుచున్నది. పరవాసుదేవుని ఇచ్ఛచేతనే స్వీకరించిన విగ్రహములే సంకర్షణాదులు. కనుక "వాసుదేవాత్ సంకర్షణో నామజీవో జాయతే" అనుదానికి వాసుదేవుడే సంకర్షణశరీరవిశిష్టునిగా అగుచున్నాడని అర్థము. పరవాసుదేవుడు అనేకావతారములను ఎత్తుచున్నాడనునది "అజాయమానో బహుధా విజాయతే" అని శ్రుతియే చెప్పుచున్నది. ఇట్లు పాంచరాత్రశాస్త్రము శ్రుతికి అనుగుణమైనదేగాని విరుద్ధముగాదు.

గమనిక– శ్రీశంకరభాష్యములో "స ఆత్మనా ఆత్మానం అనేకధా వ్యూహావస్థిత ఇతి, తన్న నిరాక్రియతే, "స ఏకధా భవతి, త్రిధా భవతి" ఇత్యాది శ్రుతిభ్యః పరమాత్మనః అనేకధావస్థితస్యాధిగతత్వాత్" అని భగవానుని భావమునకు అనేకధా భావమునకు "స ఏకధా భవతి" అను శ్రుతిప్రమాణముగా చూపబడినది. "భావం జైమిని వికల్పామననాత్ (శా.మీ. 4–4–11) అను సూత్రవ్యాఖ్యానములో "జైమినిస్త్వాచార్యో మనోవత్ శరీరస్యాపి సేన్ద్రియస్యభావం ముక్తం ప్రతి మన్యన్తే । యతః "స ఏకధా భవతి త్రిధా భవతి" ఇత్యాదినా అనేకధాభావవికల్పం ఆమనన్తి" అని ముక్తుని అనేకధా భావమునకు "స ఏకధా భవతి" అను శ్రుతియే ప్రమాణముగా చూపబడియుండుట పరామర్శింపబడవలెను. ఈవిధముగా అనేకవిరోధములు శంకరభాష్యములో నున్నవి.

ఇందుచేతనే, శ్రీభాష్యకారులు ఇచ్చట "అజాయమానో బహుధావిజాయతే" అను శ్రుతిని భగవానుని అనేకధాభావమునకు ప్రమాణముగా చూపియున్నారు. ఇట్లైనచో, జీవాది సామానాధికరణ్యము సంకర్షణాదులకు ఎట్లు కుదురును? అనగా, "సంకర్షణో నామ జీవో జాయతే" అనియు, "ప్రద్యుమ్నసంజ్ఞం మనో జాయతే" అనియు, "అనిరుద్ధసంజ్ఞోం అహంకారో జాయతే" అనియును చెప్పుట ఎట్లు కుదురును? అన్నచో, జీవ, మనో, అహంకార తత్త్వములకు క్రమముగా సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధమూర్తులు అధిష్ఠానదేవతలు అందుచే అధిష్ఠాతలనే జీవాదిశబ్దములచే చెప్పుట విరుద్ధముగాదు. అనగా, జీవాధిష్ఠానదేవత సంకర్షణుడు ఉన్నాడని చెప్పుటలో దోషమేమియులేదు. శరీరవాచక శబ్దములు, శరీరిపర్యంతము చెప్పుట ఉచితమే యగును. వెనుక ఆకాశాధికరణములోను, ప్రాణాధికరణములోను, "ఆకాశాదేవ సముత్పద్యన్తే। ఆకాశే ప్రత్యస్తమ్। యాన్తి సర్వాణి ఇమాని భూతాని ప్రాణమేవ అభిసంవిశన్తి" అనుచోట్లలో ఆకాశ, ప్రాణ శబ్దములు బ్రహ్మమును చెప్పినట్లు ఇచ్చటకూడ జీవాదిశబ్దములు సంకర్షణాదులను చెప్పుటలో విరోధము ఏమియు లేదు. 41.

సి.సూ.॥ విప్రతిషేధాచ్చ ॥ 2-2-42 ॥

విప్రతిషిద్ధా హి జీవోత్పత్తిః తస్మిన్నపి తన్త్రే; యథోక్తం పరమసంహితాయాం- "అచేతనా పరార్థా చ నిత్యా సతతవిక్రియా। త్రిగుణా కర్మిణాం క్షేత్రం ప్రకృతే రూపముచ్యతే॥ వ్యాప్తిరూపేణ సంబన్ధః తస్యాశ్చ పురుషస్య చ। సహి అనాదిరనన్తశ్చ పరమార్థేన నిశ్చితః" ఇతి। ఏవం సర్వాస్వపి, సంహితాసు జీవస్య నిత్యత్వవచనాత్ జీవస్వరూపోత్పత్తిః పఞ్చరాత్రతన్త్రే ప్రతిషిద్ధైవ। జన్మమరణాదివ్యవహారస్తు లోకవేదయోః జీవస్య యథోపపద్యతే, తథా "నాత్మా శ్రుతేః" (శా.మీ. 2-3-18) ఇత్యత్ర వక్ష్యతే । అతః జీవస్య ఉత్పత్తిః తత్రాపి ప్రతిషిద్ధైవేతి జీవోత్పత్తివాదనిమిత్తాప్రామాణ్యశఙ్కా దూరోత్సారితా।

యశ్చైష కేషాఞ్చిదుద్ఘోషః "సాఙ్గేషు వేదేషు నిష్ఠామలభమానః శాణ్డిల్యః పఞ్చరాత్రశాస్త్రం అధీతవాన్" (పాఞ్చరాత్రే) ఇతి। సాఙ్గేషు వేదేషు పురుషార్థనిష్ఠా న లబ్ధేతి వచనాత్ వేదవిరుద్ధం తన్త్రమ్- ఇతి, సోఽప్యనాఘ్రాత వేదవచసాం అనాకలిత తదుపబృంహణ-న్యాయకలాపానాం శ్రద్ధామాత్రవిజృమ్భితః - యథా "ప్రాతః ప్రాతరనృతం

॥ సి.సూ.॥ విప్రతిషేధాచ్చ ॥ 2-2-42 ॥

సూత్రార్థము:- *విప్రతిషేధాత్ చ* = (ఈ పాంచరాత్రశాస్త్రములోననే జీవోత్పత్తివాదము) ఖండింపబడినందువలన కూడ (దీని ప్రామాణ్యత త్రోసివేయదగినది గాదు.)

వెనుకటి సూత్రములో జీవాదులు విశేషణములు. సంకర్షణాదులు విశేష్యములు. అందుచే జీవాదిశబ్దములు ప్రకారవాచిశబ్దములు సంకర్షణాదివిశేష్యపర్యవసాయులుగా చెప్పుట ఉచితమేయగును అని అనుకూలలింగములను చెప్పిరి. ఈ సూత్రములో సంకర్షణాదులు జీవులకు విశేషణముగా, అనగా సంకర్షణో నామ జీవో జాయతే అనుపదమునకు సంకర్షణశరీరక జీవుడు జన్మించుచున్నాడని విశేషణ-విశేష్యభావమును వ్యత్యస్తముచేసి చెప్పుట కూడదని చెప్పుచున్నారు. అట్లు చెప్పుటకు ప్రతికూలలింగమును "విప్రతిషేధాచ్చ" అని చూపుచున్నారు. వారు ఆగమమందు విశిష్య- ముఖ్యముగా జీవోత్పత్తిని గురించి ప్రతిషేధించియుండుటచేత "సంకర్షణో నామ జీవో జాయతే" అను ఆగమవచనమునకు జీవోత్పత్తి పరముగా అర్థమును చెప్పుట కూడదని తెలియుచున్నది. ఈ సూత్రములోనున్న "విప్రతిషేధాత్ చ" అనుదానికి "విప్రతిషేధాత్ చ అసమఞ్జసమ్" (2-1-9) అనుచోటవలెనే ముందువెనుకలు విరోధించుచున్నవని అర్థము చెప్పకూడదు. "బుద్ధేః క్షేమః ప్రాపణం తత్ శాస్త్రం విప్రతిషిద్ధమ్" అన్నచోటవలె, నిషేధపరముగనే అర్థము చెప్పవలెను. ఎందులకనగా, పాంచరాత్రశాస్త్రములోనే జీవోత్పత్తియనునది నిషేధింపబడియుండుటను చూడవచ్చును. పరమసంహితలోనే "అచేతనా పరార్థా చ నిత్యా సతతవిక్రియా। త్రిగుణా కర్మిణాం క్షేత్రం ప్రకృతేః రూపముచ్యతే" అని ప్రకృతిని గురించి చెప్పి "వ్యాప్తి రూపేణ సంబంధః తస్యాశ్చ పురుషస్య చ। స హి అనాదిః అనన్తశ్చ పరమార్థేన నిశ్చితః " అని ప్రకృతిలోనున్న పురుషుడు - జీవుడు అనాది, అనంతుడు అనుటచే ఉత్పత్తిగాని నాశముగాని లేనివాడని ఉత్పత్తిని విశిష్యనిషేధించి యుండుట చూడవచ్చును. ఈవిధముగనే అన్ని సంహితలలోను జీవుడు నిత్యుడని చెప్పియుండుటచే, జీవుని స్వరూపోత్పత్తి పాంచరాత్రశాస్త్రమందు ప్రతిషేధింపబడినది.

జీవోత్పత్తినే చెప్పినట్లు భావించినను, అదియును శ్రుతివిరుద్ధము కాదు. జన్మమరణాదివ్యవహారము లోకములోను, వేదమందును ఎట్లు ఉపపాదింపబడుచున్నదో, సమర్థింపబడుచున్నదో ఆవిధముగనే "నాత్మా శ్రుతేః" (2-3-18) అను సూత్రములో పైన వివరింతుము. అనగా, కరణాద్యాశ్రయశరీరసంయోగకృతజ్ఞానవికాససంకోచ లక్షణములు ఉత్పత్తి

తే వదన్తి పురోదయాత్ జుహ్వతి యేऽగ్నిహోత్రమ్" (ఐత.బ్రా.4-5) ఇతి అనుదితహోమనిన్దా ఉదిత హోమప్రశంసార్థా ఇత్యుక్తమ్; యథా చ భూమవిద్యాప్రక్రమే నారదేన "ఋగ్వేదం భగవోऽధ్యేమి యజుర్వేదం సామవేదమాథర్వణం చతుర్థమితిహాసపురాణం పంచమమ్" ఇత్యారభ్య సర్వం విద్యాస్థానం అభిధాయ, "సోऽహం భగవో మన్త్రవిదేవాస్మి; నాऽऽత్మవిత్"(ఛాం.7-1-2,3) ఇతి భూమవిద్యావ్యతిరిక్తాసు సర్వాసు విద్యాసు ఆత్మవేదనాలాభవచనం వక్ష్యమాణభూమవిద్యాప్రశంసార్థం కృతమ్। అథవా అస్య నారదస్య సాఙ్గేషు, వేదేషు, యత్ పరతత్త్వం ప్రతిపాద్యతే తదలాభనిమిత్తోऽయం వాదః । ఏవమేవ శాణ్డిల్యస్యేతి పశ్చాత్ వేదాన్తవేద్యవాసుదేవాఖ్య పరబ్రహ్మతత్త్వాऽభిధానా దవగమ్యతే।

తథా వేదార్థస్య దుర్జ్ఞానతయా సుఖావబోధార్థం శాస్త్రారంభః పరమసంహితాయాముచ్యతే, "అధీతా భగవన్ వేదాః సాఙ్గోపాఙ్గాః సవిస్తారాః। శ్రుతాని చ మయాऽఙ్గాని వాకోవాక్యయుతానిచ ॥ "న చైతేషు సమస్తేషు సంశయేన

వినాశములు అని చెప్పబడుచున్నవి (ఇంద్రియములకు ఆశ్రయమైన శరీరముయొక్క సంబంధముచేత కలుగు జ్ఞాసంకోచవికాసములు ఉత్పత్తి, వినాశములనబడును). జీవునికి శరీరసంబంధము ఏర్పడినచో జన్మము అనియు, శరీరవియోగమేర్పడినచో మరణమనియు చెప్పబడుచున్నది. కనుక, జీవోత్పత్తియనునది ఆగమములోకూడ నిషేధింపబడి యుండుటచే జీవోత్పత్తివాదమును కారణముగా పాంచరాత్రశాస్త్రము అప్రమాణమని చెప్పు ఆక్షేపము నిరాకరింపబడినది.

మతాంతరస్థులు జీవోత్పత్తిని పాంచరాత్రశాస్త్రములో చెప్పియుండుటచేత ఈ శాస్త్రము ప్రమాణము కానేరదు అని సిద్ధాంతము - నిర్ణయము చేసియున్నారు. వారు ఈ శాస్త్రమునకు వివక్షితములేని -అనగా సంబంధములేని అర్థమును వివక్షితముగా ఆరోపణముచేసి, ఈ శాస్త్రమప్రమాణమని చెప్పుదురు. కనుక, అప్రమాణమని చెప్పుట పూర్వపక్షియొక్క కార్యమగును. దీనిని సిద్ధాంతముగా చెప్పకూడదు. కనుక ఇతరులచే చెప్పబడిన సూత్రమునకు అభిమతముకాని అప్రామాణ్యహేతువును దూషించుటకు"యశ్చైష" అని ఆరంభించి అనువాదము చేయుచున్నారు. "సాఙ్గేషు వేదేషు నిష్ఠాం అలభమానః శాణ్డిల్యః పంచరాత్రశాస్త్ర మధీతవాన్" (శాండిల్యమహర్షి అంగములతో వేదాధ్యయనమును చేసియు, పురుషార్థమునందు నిష్ఠపొందలేక పంచరాత్రశాస్త్రమును అభ్యసించెను) అని ఆగమమందు చెప్పియుండుటచేత, వేదమందు చెప్పబడనివియే పంచరాత్రశాస్త్రములో చెప్పియున్నట్లు తెలియుటచే వేదవిరుద్ధతంత్రమని కొందరు ఘోషించుచున్నారు. ఈ ఘోషణముకూడ వేదవాసనయే తెలియనివారై ఉపబృంహణములను, న్యాయములను పరామర్శించనివారై వేదప్రామాణ్యమందు కేవలశ్రద్ధమాత్రము గలవారైయున్నవారి యుద్ఘోషము. దీనిని వివరించి చెప్పుచున్నారు. "ప్రాతఃప్రాతరనృతం తే వదన్తి పురోదయాత్ జుహ్వతి యే అగ్నిహోత్రమ్" (సూర్యోదయమునకు పూర్వము ఎవరు అగ్నిహోత్రహోమమును చేయుదురో వారు దినమంతయు అసత్యవచనమును చెప్పుదురు.)అని అనుదితహోమమును నిందించుటను సూర్యోదయమునకు తరువాత చేయబడు హోమమును స్తోత్రము చేయుటకు చెప్పబడినదేయగును అని చెప్పబడుచున్నది.

భూమవిద్యాప్రకరణములో (1-3-7) నారదుడు సనత్కుమారులవద్దకు వెళ్ళి "స్వామీ! నేను ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము అథర్వణవేదము ఇతిహాసపురాణములు మొదలైనవాటిని, విద్యాసారములన్నింటిని అధ్యయనము చేసితిని" అని చెప్పి "సోऽహం భగవో మంత్రవిదేవాస్మి! నాత్మవిత్" (నేను మంత్రములను మాత్రము తెలసుకొనినవాడిని, ఆత్మను అనగా పరమాత్మను గురించి జ్ఞానము లేదు) అని చెప్పిరి. అనగా, భూమవిద్యతప్ప

వినా క్వచిత్। శ్రేయోమార్గం ప్రపశ్యామి యేన సిద్ధిర్భవిష్యతి"(పాంచరాత్రే) ఇతి, "వేదాన్తేషు యథాసారం సంగృహ్య

సమస్తవిద్యలచేతను ఆత్మనుగురించిన జ్ఞానము లేదని చెప్పుటను పైన చెప్పబోవు భూమవిద్యాప్రశంసార్థముగా చెప్పినదే యగును. లేక సాంగముగా వేదాధ్యయనము చేసియు, వాటినుండి పరతత్త్వమును తెలుసుకొనలేనివారైయున్న నారదులు సనత్కుమారులను ఆశ్రయించి తాము తెలుసుకొనినవాటిని మొదట చెప్పి, తమకు తెలియని దానిని(పరమాత్మనుగురించి) ప్రశ్నించిరి అని అర్థమును చెప్పవచ్చును. ఈవిధముగనే శాండిల్యులుకూడ వేదాంతవేద్యవాసుదేవాఖ్యపరబ్రహ్మతత్త్వమును గురించి చెప్పుటచే, నారదులకువలె, శాండిల్యమహర్షికి కూడ, పరతత్త్వనిర్ణయము కలుగకపోవుటచే పరతత్త్వమును తెలుసుకొనుటకు ప్రశ్నించినారని తేలుచున్నది. అనగా, వేదాంతార్థమును సులభముగా తెలుసుకొనుట సాధ్యము కాదుగనుక దానిని బాగుగా తెలుసుకొనుటకు ప్రశ్నించిరి. కనుక, శ్రీపాంచరాత్రశాస్త్రమును ఆరంభించి చెప్పుచున్నారు అని పరమసంహితలో చెప్పబడుచున్నది. "అధీతా భగవన్ వేదాః సాఙ్గోపాఙ్గాః సవిస్తరాః। శ్రుతానిచ మయాఙ్గాని వాకోవాక్యయుతాని చ। న చ ఏతేషు సమస్తేషు సంశయేన వినాక్వచిత్ । శ్రేయోమార్గం ప్రపశ్యామి యేన సిద్ధిః భవిష్యతి।" (ఓ భగవానుడా, వేదములను అంగములు ఉపాంగములతోబాటు పూర్ణముగా అధ్యయనము చేసియున్నాను. వాకో వాక్యాని – తర్కశాస్త్రమును, ఆచార్యులవద్ద విని తెలుసుకొంటిని ఇవి అన్నియును చదివినను, నేను తెలుసుకొనిన అర్థమునందు సందేహము ఉన్నది. అనగా, ఏది శ్రేయస్సో, ఏది విశేషమైనదో, ఏది మోక్షమును పొందించగలదో అట్టి శ్రేయోమార్గమును నేను చూడలేకపోవుచున్నాను అని చెప్పిరి.

అదివిని భగవానుడైన హరి భక్తులయందున్న మహాప్రీతిచే వేదాంతములలో అనగా ఉపనిషత్తులలోనున్న సారతమాంశములను ఒకచోటచేర్చి, సుఖముగా తెలుసుకొనగలిగినట్లు సంగ్రహముగా ఈ పాంచరాత్రశాస్త్రమును ప్రసాదించెను.

ఈ విషయమందు ఒక సందేహము – భగవానుడు బుద్ధుడై అవతరించి, ఉపదేశించిన బుద్ధమతమువలె ఇదియును అసురప్రకృతిగలవారిని మోహింపజేయుటకేగాదా? అని. అట్లు భావించకూడదు శ్రీపాంచరాత్రమందు వేదార్థమునే చెప్పుచున్నారన్నచో అపుడు వేదాంతమునే ఉపదేశించవచ్చుగదా! వేరొక గ్రంథమును ఎందుకు ప్రసాదించ వలెను? అను సంశయమును పరిహరించుటకై ఇట్లు కటాక్షించుచున్నారు– "వేదాన్తేషు యథా సారం సంగృహ్య భగవాన్ హరిః। భక్తానుకమ్పయా విద్వాన్ సంచిక్షేప యథాసుఖమ్" – దీని అర్థము పైన భాష్యములో చెప్పబడుచున్నది. ఆ భగవానుడు వేదమొక్కదానిచేతనే తెలిసుకొనదగినవాడు. పరబ్రహ్మమని చెప్పబడు వాసుదేవుడు హేయగుణములకు ఎదిరియైనవాడు, కల్యాణగుణములకు ఏకైకస్థానమైనవాడు. అనంతమైన జ్ఞానానందాది అపరిమితగుణములకు సముద్రమువంటివాడు. సత్యసంకల్పుడు – అనగా అప్రతిహతమైన సంకల్పము గలవాడు. అతడు నాలుగువర్ణముల, నాలుగు ఆశ్రమముల వ్యవస్థను చేయవలెనని అభిప్రాయము గలవాడై ధర్మార్థకామమోక్షములను పురుషార్థములలో కోరికగలిగిన భక్తులను కటాక్షించు, మిక్కిలి దయ, సౌశీల్యము, వాత్సల్యము, ఔదార్యాది కల్యాణగుణములకు సాగరము వంటి వాడు. తనస్వరూపము, తనయొక్క విభూతులు, తన ఆరాధనము, దానిచే వచ్చు ఫలము, వీటి యాథార్థ్యమును బోధించు వేదములను అనగా ఋగ్యజుస్సామాథర్వణములని వేరువేరుగా నున్న నాలుగు వేదములను, వాటిలో అంతర్లీనమైయున్న అపరిమితశాఖలను విధి,అర్థవాద,మంత్రరూపములను తానుతప్ప ఇతరదేవతలవల్లనో, అసురులవల్లనో, మనుష్యులవల్లనో తెలుసుకొనుటకు సాధ్యముకాదని నిశ్చయించి, వాటికి సరియైన అర్థమును తెలియచేయు పాంచరాత్రశాస్త్రమును తానే (భగవానుడే) రచించినాడనుటచే నిరవద్యం– దోషములులేనిది. అనగా, పశుపతి మొదలైనవారి

భగవాన్ హరిః భక్తానుకమ్పయా విద్వాన్ సఙ్క్షిక్షేప యథా సుఖమ్"(పాంచరాత్రే) ఇతి చ॥

అతః స భగవాన్ వేదైకవేద్యః పరబ్రహ్మాభిధానో వాసుదేవో నిఖిలహేయప్రత్యనీకకల్యాణైకతాన – అనన్తజ్ఞానానన్దాది అపరిమిత ఉదారగుణసాగరః సత్యసఙ్కల్పః చాతుర్వర్ణ్యచాతురాశ్రమ్యవ్యవస్థయా అవస్థితాన్ ధర్మార్థకామమోక్షాఖ్యపురుషార్థాభిముఖాన్ భక్తాన్ అవలోక్య అపారకారుణ్యసౌశీల్యవాత్సల్యౌదార్యమహోదధిః స్వస్వరూపస్వవిభూతిస్వారాధన–తత్ఫల యాథాత్మ్యావబోధినో వేదాన్ ఋగ్యజుస్సామాథర్వభేదభిన్నాన్ అపరిమితశాఖాన్ విధ్యర్థవాదమన్త్రరూపాన్ స్వేతరసకలసురనర దుఃఖగాహాంశ్చ అవధార్య తదర్థయాథాత్మ్యావబోధి

మతములలో చెప్పబడిన దోషములు అనగా అవద్యములు ఈ పాంచరాత్రశాస్త్రమందు లేవని అర్థము.

ఈ తరువాత, శ్రీ శంకరులు చెప్పు సూత్రార్థమును అనువాదము చేసి దూషించుచున్నారు. వారు చెప్పు సూత్రార్థమును రెండుమూడు పంక్తులలో చెప్పి, ఖండనమును విస్తారముగా చెప్పియుండుటచేత వారు చెప్పినదానిని బాగుగా తెలుసుకొనుటకు వాటిని కొంచెము వివరించుచున్నాము – కపిలుడు, కణాదుడు సుగతుడు అర్హతుడు పాశుపతుడు అనువారి ఆగమములు ప్రమాణములు కావని చెప్పుటచేత తనకు అభిమతమైన బ్రహ్మకారణతావాదమును స్థాపించుటకొఱకు ప్రవృత్తమైన ఈ తర్కపాదమందు ఇతరాగమములను నిషేధించియుండుటచేతను, ఈ అధికరణమందు పాంచరాత్రాగమమునకు ప్రామాణ్యప్రతిషేధమును చేయుచున్నట్లు చెప్పుటయే యుక్తమగును. దీనికి ప్రామాణ్యసమర్థనము చేసినచో, పాదసంగతి రాదు. అనగా, ఈ అధికరణమును పరపక్షప్రతిక్షేపముచేయు పాదమందు చెప్పుట సంగతము కాదనుచున్నారు. పైగా, ఈ అధికరణములోనున్న నాలుగు సూత్రములచే పాంచరాత్రముయొక్క ప్రామాణ్యము నిరాకరింపబడుచున్నదని చెప్పియున్నారు.

అనగా, 1 – "ఉత్పత్త్యసమ్భవాత్" – నిత్యుడైన జీవునికి ఉత్పత్తియనునది లేదుగనుక, "సంకర్షణో నామ జీవో జాయతే" అని చెప్పుట సంగతము కానేరదు.

2. "న చ కర్తుః కరణమ్" – కర్తనుండి కరణము పుట్టుచున్నట్లు లోకములో కనబడదు. అందుచేసంకర్షణులనుండి ప్రద్యుమ్నసంజ్ఞకమైన మనస్సు పుట్టినట్లు చెప్పుట యుక్తముకానేరదు.

3. "విజ్ఞానాదిభావే వా తత్ అప్రతిషేధః" – సూత్రములోనున్న వా అను పదమునకు అపి అని అర్థమును చెప్పుచున్నారు.

అనగా, వాసుదేవ, సంకర్షణాదులకు బ్రహ్మభావమును అంగీకరించినను, ఉత్పత్త్యసంభవస్య అప్రతిషేధమే ఉన్నది. అనగా, పరబ్రహ్మము నాలుగు విధములుగా నున్నది అని చెప్పినచో అనేక ఈశ్వరులను అంగీకరించినట్లగును. ఒక ఈశ్వరుడే సకలకార్యములను నిర్వహించుటకు సమర్థుడుగానుండగా, ఎంతోమంది ఈశ్వరులు ఉన్నట్లు ఒప్పుకొనుట వ్యర్థమగును. వాసుదేవునినుండి సంకర్షణుడు, అతనినుండి ప్రద్యుమ్నుడు అని తత్తచ్ఛరీరాణాం పూర్వస్మాత్ పూర్వస్మాత్ ఉత్తరోత్తర ఉత్పత్తిపరత్వమును – మొదటివారినుండి తరువాతివారు ఉత్పత్తిచెందుచున్నారని చెప్పుటయు యుక్తము కాదు. సృష్టమైన కార్యము, సృష్టింపబడుచున్న కార్యముకంటె అతిశయముగా అనగా విలక్షణముగా ఉండవలెను. ఇచ్చట, సృష్టింపబడినవారికి ఏదో ఒక అతిశయము ఉన్నట్లుగా చెప్పుట కుదరదు. కనుక, ఉత్పత్త్యసంభవదోషము చెప్పినందుకు పరిహారము ఏదియు లేనందున దోషముమిగిలి పోవుచున్నది.

4. "విప్రతిషేధాత్ చ" అని మరియొక దూషణమును చెప్పుచున్నారు. "విప్రతిషేధాత్ చ అసమంజసమ్"

పఞ్చరాత్రశాస్త్రం స్వయమేవ నిరమిమీతేతి నిరవద్యమ్॥

యత్తు పరైః సూత్రచతుష్టయం కస్యచిద్విరుద్ధాంశస్య ప్రామాణ్యనిషేధపరం వ్యాఖ్యాతమ్, తత్ సూత్రాక్షరాననుగుణమ్, సూత్రకారాభిప్రాయవిరుద్ధంచ । తథా హి – సూత్రకారేణ వేదాన్తన్యాయాభిధాయీని సూత్రాణ్యభిధాయ, వేదోపబృంహణాయ చ భారతసంహితాం శతసహస్రికాం కుర్వతా మోక్షధర్మే జ్ఞానకాణ్డే అభిహితమ్– "గృహస్థో బ్రహ్మచారీ చ వానప్రస్థోఽథ భిక్షుకః। య ఇచ్ఛేత్ సిద్ధిమాస్థాతుం దేవతాం కాం యజేత సః" (భా.శా.మోక్ష–334.2) ఇత్యారభ్య, మహతా ప్రబన్ధేన పఞ్చరాత్రశాస్త్రప్రక్రియాం ప్రతిపాద్య, "ఇదం శతసహస్రాద్ధి భారతాఖ్యానవిస్తరాత్। ఆవిధ్య మతిమన్థానం దధ్నో ఘృతమివోద్ధృతమ్। నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా । ఆరణ్యకం చ వేదేభ్యః ఓషధీభ్యో యథాఽమృతమ్" (భా.శా.మో.340.222) ఇదం మహోపనిషదం

(2–1–9) అను సూత్రములోనున్న విప్రతిషేధశబ్దమునకు చెప్పిన అర్థమే ఇచ్చటకూడ చెప్పవలెను. ఒకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నను, వేదమునకు విరుద్ధముగా నుండుటచేతను, పాంచరాత్ర ఆగమము ప్రమాణముకానేరదు అని సూత్రార్థమును చెప్పుచున్నారు. ఈతంత్రమందు ఒకచోట భగవానుడు జ్ఞానస్వరూపుడుగా ఉన్నాడనియు, మరియొకచోట జ్ఞానగుణకునిగా ఉన్నాడనియు చెప్పియుండుట సంగతము కానేరదు. గుణ,గుణిభావములకు అభేదము చెప్పుట విరుద్ధమగును. అనగా, వ్యతిరేకించును. అంతేకాక, శాండిల్యులు వేదములలో శ్రేయస్సును పొందనివారై పాంచరాత్రాగమమువల్లనే శ్రేయస్సును పొందిరని చెప్పుటచేత వేదనింద చేసినట్లగును. కనుక, పాంచరాత్ర ఆగమము ప్రమాణము కాదు. ఈవిధముగా నాలుగు సూత్రములచేతను, పాంచరాత్రాగమమునకు అప్రామాణ్యసమర్థనపరముగా అర్థమును చెప్పుటయే యుక్తమగునని భాష్యమును చెప్పిరి.

ఇక, శ్రీభాష్యమందున్న అర్థము వ్రాయబడుచున్నది–

ఇతరుల భాష్యములో నాలుగు సూత్రములను పాంచరాత్రాగమమందు జీవోత్పత్త్యాదులు చెప్పబడియుండుటచేత అవి వేదములో చెప్పబడియున్న జీవనిత్యత్వాదులకు విరుద్ధమైయుండుటచే పాంచరాత్రశాస్త్రము ప్రమాణము కాదని ప్రామాణ్యనిషేధపరముగా వ్యాఖ్యానించియున్నారు. ఆవిధముగా అర్థమును చెప్పుట సూత్రాక్షరమునకు అననుగుణము. తగినట్లు కాదు. "వా"శబ్దము – సూత్రములోనున్న వా అను శబ్దము, "తత్ అప్రతిషేధాత్" అను సూత్రపదానుగుణము అని అర్థములో ప్రయోగించబడినది. పూర్వమీమాంసలో "అపి వా కర్తృసామాన్యాత్ ప్రమాణం అనుమానం స్యాత్", "ఏకం వా సంయోగచోదనాఖ్యావిశేషాత్" వంటి సూత్రములలో పూర్వపక్షవ్యావృత్తిపరముగనే అర్థము చెప్పబడుచున్నది. అట్లే ఇచ్చటకూడ చెప్పబడవలెను. విప్రతిషేధశబ్దమునకుకూడ వెనుకటి సూత్రములో చెప్పబడియున్న "తత్ అప్రతిషేధ శబ్దసహచర్యాత్" –అని చేరియుండుటచేత నిషేధార్థము చెప్పుటయే ఉచితము. పైగా, సూత్రకారుల అభిప్రాయమునకు విరుద్ధమైనది కూడ. – "తథాహి" అని ఆరంభించి దానిని వివరించి చెప్పుచున్నారు. అనగా, సూత్రమును ప్రసాదించిన వ్యాసులవారు వేదాంతన్యాయమును చెప్పు సూత్రములను చెప్పిరి. "అధీతశాఖార్థస్య సంశయవిపర్యయాది నిరాసకో న్యాయః"– ఒక్కొక్క అధికరణసిద్ధాంతమును ఒక్కొక్కన్యాయమును చెప్పునట్లు రచించిరి. వేదముయొక్క ఉప బృంహణము కొరకు లక్షగ్రంథముగల పంచమవేదమైన మహాభారతమును ప్రసాదించియున్నారు. అనధీతశాఖార్థైకకణ్వేన అధీతశాఖార్థజ్ఞాపనం ఉపబృంహణం ఇత్యర్థః– అందులో మోక్షధర్మమందు జ్ఞానకాణ్డలో "గృహస్థో బ్రహ్మచారీ చ వానప్రస్థోథ భిక్షుకః। య ఇచ్ఛేత్ సిద్ధిమాస్థాతుం దేవతాం కాం యజేత సః" (గృహస్థుడు, బ్రహ్మచారి, వానప్రస్థుడు, సన్యాసి – వీరిలో మోక్షమునుపొందవలెనను కోరికగలవారు ఏ దేవతను పూజించును) అని ఆరంభించి, విస్తారముగా

చతుర్వేదసమన్వితమ్ । సాఙ్ఖ్యయోగకృతాన్తేన పఞ్చరాత్రానుశబ్దితమ్॥ (భా.శా.మోక్ష.340,222) ఇదం శ్రేయం ఇదం బ్రహ్మ ఇదం హితమనుత్తమమ్ । ఋగ్యజుస్సామభిర్జుష్టం అథర్వాఙ్గిరసైస్తథా॥ భవిష్యతి ప్రమాణం వై ఏతదేవానుశాసనమ్" (భా.శా.మో.336.32)ఇతి। సాఙ్ఖ్యయోగశబ్దాభ్యాం జ్ఞానయోగకర్మయోగా వభిహితౌ; యథోక్తమ్ "జ్ఞానయోగేన సాఙ్ఖ్యానాం కర్మయోగేన యోగినామ్"(భ.గీ.3-3) ఇతి। భీష్మపర్వణి "బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైః శూద్రైశ్చ కృతలక్షణైః । అర్చనీయశ్చ సేవ్యశ్చ పూజనీయశ్చ మాధవః । సాత్త్వతం విధిమాస్థాయ గీతః సఙ్కర్షణేన యః" (భా.భీ.66.39.40) ఇతి। కథమేవం బ్రువాణో బాదరాయణో వేదవిదగ్రేసరో వేదాన్తవేద్యపరబ్రహ్మభూతవాసుదేవోపాసనార్చనాది ప్రతిపాదనపరస్య సాత్త్వతశాస్త్రస్య అప్రామాణ్యం బ్రూయాత్?

నను చ "సాంఖ్యం యోగః పాఞ్చరాత్రం వేదాః పాశుపతం తథా । కిమేతాన్యేకనిష్ఠాని పృథఙ్నిష్ఠాని వా మునే" ఇత్యాదినా సాఙ్ఖ్యాదీనామపి ఆదరణీయతోచ్యతే; శారీరకే తు సాఙ్ఖ్యాదీని ప్రతిషిధ్యన్తే; అత్ర ఇదమపి తంత్రం తత్తుల్యమ్ ॥ నేత్యుచ్యతే; యతస్తత్రాపీమమేవ శారీరకోక్తం న్యాయమవతారయతి। "కిమేతాన్యేకనిష్ఠాని పృథఙ్నిష్ఠాని

చెప్పుచువచ్చి, పంచరాత్రశాస్త్రప్రక్రియను చెప్పి, "ఇదం శతసహస్రాద్ధి భారతాఖ్యాన్ అవిస్తరాత్ । ఆవిధ్యమతి మన్థానం దధ్నః ఘృతమివోద్ధృతమ్। నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా । ఆరణ్యకం చ వేదేభ్యః ఓషధీభ్యో యథామృతమ్॥ ఇదం మహోపనిషదం చతుర్వేదసమన్వితమ్। సాఙ్ఖ్యయోగకృతాన్తేన పఞ్చరాత్రానుశబ్దితమ్॥ ఇదం శ్రేయ ఇదం బ్రహ్మ ఇదం హితమనుత్తమమ్। ఋగ్యజుస్సామభిర్జుష్టం అథర్వాఙ్గిరసైస్తథా ॥ భవిష్యతి ప్రమాణం వై ఏతదేవానుశాసనమ్" (ఈ పంచరాత్రశాస్త్రము లక్షగ్రంథములుగల మహాభారతమునుండి పెరుగునుండి చిలికితీసిన వెన్నవలె బుద్ధితో మథించి ఎత్తబడిన సారతమాంశమగును. పెరుగులో వెన్నవలె, మనుష్యులలో బ్రాహ్మణులవలెను, వేదములలో ఆరణ్యకము(ఉపనిషద్భాగము) వలెను, ఓషధులలో అమృతమువలెను ఈ మహోపనిషత్తు నాలుగువేదములకు సమమైనది. సాంఖ్యయోగ, జ్ఞానయోగ, కర్మయోగసిద్ధాంతములతో (కృతాంతేన అనుపదమునకు సిద్ధాంతేన అని అర్థము) పాంచరాత్రమను శాస్త్రముకూడ చేరియున్నది - సమన్వితము. ఇదం శ్రేయః - ఈ శాస్త్రములో చెప్పబడినవి సకలసాంసారికఫలసాధనములు. ఇదం బ్రహ్మ- ఇందు చెప్పబడినదియే పరమప్రాప్యమైన బ్రహ్మము. ఇదం అనుత్తమం హితమ్- ఇందు చెప్పబడినది అపవర్గ(మోక్ష)సాధనము, ఋగ్యజుస్సామాథర్వ వేదములఅర్థములును ఇందు చేరియున్నవి. చెప్పబడియున్నవి. అథర్వణ అంగిరస చ - అధర్వణ, అంగిరస్ అనువారిచే దృష్టములైన అథర్వవేద ప్రదేశములు అథర్వాంగిరసమ్. ఇవి ప్రమాణములుగా గ్రహించబడుచున్నవి. ఇది నా అనుశాసనము - నియమనము) అని ప్రసాదించి యున్నారు.

ఇచ్చట చెప్పబడిన సాంఖ్యయోగశబ్దములచే జ్ఞానయోగ, కర్మయోగశబ్దములు చెప్పబడుచున్నవి. కృష్ణుడు గీతలో "జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్" అని ప్రసాదించియుండుట గమనీయము.

భీష్మపర్వములో "బ్రాహ్మణైః క్షత్రియైః వైశ్యైః శూద్రైశ్చ కృతలక్షణైః అర్చనీయశ్చ సేవ్యశ్చ పూజనీయశ్చ మాధవః । సాత్వతం విధిమాస్థాయ గీతఃసంకర్షణేన యః॥" (సంకర్షణభగవానునిచే చెప్పబడిన సాత్వతసంహితలో ఉన్నట్లు పంచసంస్కారము చేసికొనిన బ్రాహ్మణక్షత్రియాదులచే మాధవుడు పూజింపతగినవాడు) అని ప్రసాదించిరి.

ఈ విధముగా ప్రసాదించిన బాదరాయణులు - వ్యాసమహర్షి వేదవిదగ్రేసరులు. వారు వేదాన్తముచే తెలుసుకొనబడవలసిన పరబ్రహ్మభూతుడైన వాసుదేవునియొక్క ఉపాసన, అర్చనాదులనుగురించి వివరముగా చెప్పుచున్న

వా" ఇతి ప్రశ్నస్యాయమర్థః – కిం సాఙ్ఖ్యయోగపాశుపతవేదపఞ్చరాత్రాణి ఏకతత్త్వప్రతిపాదనపరాణి, పృథక్తత్త్వ-ప్రతిపాదనపరాణి వా? యదా ఏకతత్త్వప్రతిపాదనపరాణి కిం తదేకం తత్త్వమ్? యదా తు పృథక్తత్త్వప్రతిపాదనపరాణి, తదా ఏషాం పరస్పరవిరుద్ధార్థ ప్రతిపాదనపరత్వాత్ వస్తుని వికల్పాసంభవాచ్చ ఏకమేవ ప్రమాణ మఙ్గీకరణీయమ్; కిం తదేకమ్ ఇతి। అస్యోత్తరం బ్రువన్, "జ్ఞానాన్యేతాని రాజర్షే విద్ధి నానామతాని వై। సాఙ్ఖ్యస్య వక్తా కపిలః" ఇత్యారభ్య, సాఙ్ఖ్య–యోగ–పాశుపతానాం కపిల–హిరణ్యగర్భ–పశుపతికృతత్వేన పౌరుషే త్వం ప్రతిపాద్య, "అవాన్తరాతపా నామ వేదాచార్యః స ఉచ్యతే" ఇతి వేదానాం అపౌరుషేయత్వం అభిధాయ, పఞ్చరాత్రస్య కృత్స్నస్య వక్తా నారాయణః స్వయమ్" ఇతి పఞ్చరాత్రతంత్రస్య వక్తా నారాయణః స్వయమేవ ఇత్యుక్తవాన్। ఏవం వదతశ్చ అయమాశయః – పౌరుషేయాణాం తంత్రాణాం పరస్పరవిరుద్ధవస్తువాదితయా, అపౌరుషేయత్వేన నిరస్తప్రమాదాత్ నిఖిలదోషగన్ధవేదవేద్యవస్తు-విరుద్ధాభిధాయిత్వాచ్చ యథావస్థితవస్తుని ప్రామాణ్యం దుర్లభమ్। వేదవేద్యశ్చ పరబ్రహ్మభూతో నారాయణః। అతః తత్తత్తంత్రాభిహిత ప్రధానపురుష పశుపతిప్రభృతితత్త్వస్య వేదాన్తవేద్యపరబ్రహ్మభూత నారాయణాత్మకతయైవ వస్తుత్వం అభ్యుపగమనీయమ్– ఇతి। తదిదమాహ చ, "సర్వేషు నృపశ్రేష్ఠ జ్ఞానేష్వేతేషు దృశ్యతే। యథాగమం యథాన్యాయం

సాత్వతశాస్త్రమునకు ప్రామాణ్యతను చెప్పియున్నారు. అనగా, ఆ శాస్త్రమును ప్రశంసించి చెప్పియున్నారు. మోక్షధర్మమందు శ్రీపాంచరాత్రమునకు బహుముఖముగా ప్రామాణ్యము ప్రపంచితమని ఆరంభించి శ్రుతప్రకాశికలో విస్తారముగా ప్రసాదింపబడియుండుటను గమనించవచ్చు.

మహాభారతములో ప్రశంసించి చెప్పబడిన హేతువు సరియైనదికాదని నను అని ఆరంభించి ఆక్షేపించుచున్నారు. "సాంఖ్యం యోగః పాఞ్చరాత్రం వేదాః పాశుపతం తథా। కిమేతాన్యేకనిష్ఠాని పృథఙ్నిష్ఠాని వా మునే" సాంఖ్యతంత్రము యోగశాస్త్రము పాంచరాత్రము మరియు పాశుపతము ఇవన్నీ ఒకేవిధమైనవా? వేరువేరైనవా? అని సాంఖ్యాదిమతములను ఆదరించి చెప్పబడుచున్నది. శారీరకశాస్త్రములోమాత్రము సాంఖ్య,యోగ, పశుపతిమతములను నిరసించుచున్నారు. అందుచే సాంఖ్యగ్రంథములతోపాటు పంచరాత్రమునుకూడ చేర్చియుండుటచేత వాటివలెనే ఈ తంత్రముకూడ (పాంచరాత్రముకూడ) ప్రమాణముకానేరదు అని ఆక్షేపించుచున్నారు.

ఈ ఆక్షేపము నిరసింపబడుచున్నది. ఇట్లు చెప్పకూడదు. ఎందులకనగా, మహాభారతమునందే, సాంఖ్యతంత్రమందు వేదవిరుద్ధముకాని భాగమును మాత్రము ప్రమాణముగా ఒప్పుకొనియున్నారు. "కిం ఏతాని ఏకనిష్ఠాని, పృథఙ్నిష్ఠాని వా?" అని ప్రశ్న అడిగినవారి అభిప్రాయము ఏమనగా, సాంఖ్యము, యోగము, పాశుపతము, వేదము పంచరాత్రము అనునవి ఏకతత్త్వమును– ఒకేతత్త్వమును ప్రతిపాదించుచున్నవా? వేరువేరు తత్త్వములను ప్రతిపాదించు చున్నవా? ఒకే తత్త్వమును ప్రతిపాదించుచున్నవన్నచో, ఆ ఒక తత్త్వమేది? వేరువేరు తత్త్వములను ప్రతిపాదించుచున్నవన్నచో అవి పరస్పరము విరుద్ధార్థములను ప్రతిపాదించుచున్నట్లు చెప్పవలెను. అట్లైనచో, వికల్పము చెప్పవలెను. వస్తువులో వికల్పము ఎప్పుడును సంభవించదు. అనగా, "అతిరాత్రం షోడశినం గృహ్ణాతి", "నాతిరాత్రే షోడిశినమ్ గృహ్ణాతి" అని అధికార భేదేన షోడశగ్రహణమందు వికల్పము చెప్పబడుచున్నది. "ఉదితే జుహోతి" "అనుదితే జుహోతి" అని కాలభేదేన వికల్పము చెప్పబడుచున్నది. "వ్రీహిభిర్యజేత" "యవైర్యజేత" అని ద్రవ్యభేదేన వికల్పము చెప్పబడుచున్నది. కాని సిద్ధవస్తువులో వికల్పము చెప్పుటకు సాధ్యముకానందున వాటిలో ఒకటియే ప్రమాణమగునని చెప్పవలెను. ఆవిధముగానైనచో, ఆ ఒకటి ఏది? అను ప్రశ్న ఉదయించుచున్నది. దీనికి సమాధానము – "జ్ఞానాన్యేతాని రాజర్షే

నిష్ఠానారాయణః ప్రభుః॥" ఇతి। యథాగమం, యథాన్యాయం ఇతి, న్యాయానుగృహీతతత్తదాగమోక్తం వస్తు పరామృశతో నారాయణ ఏవ సర్వస్య వస్తునః నిష్ఠేతి దృశ్యతే – అబ్రహ్మాత్మకతయా తత్తత్తంత్రాభిహితానాం తత్త్వానాం – "సర్వం ఖల్విదం బ్రహ్మ" (తై.నా.6), "విశ్వం నారాయణః" (ఛాం.3–14–1) ఇత్యాదినా సర్వస్య బ్రహ్మాత్మకతాం అనుసందధానస్య నారాయణ ఏవ నిష్ఠేతి ప్రతీయత ఇత్యర్థః।

అతో వేదాన్తవేద్యః పరబ్రహ్మభూతో నారాయణః స్వయమేవ పంచరాత్రస్య కృత్స్నస్య వక్తేతి । తత్స్వరూప తదుపాసనాభిధాయి తత్ తంత్రమితి చ తస్మిన్ ఇతరతంత్రసామాన్యం న కేనచిత్ ఉద్భావయితుం శక్యమ్। అతస్తత్రైవ ఇదముచ్యతే "ఏవమేకం సాంఖ్యయోగం వేదారణ్యకమేవ చ। పరస్పరాఙ్గాన్యేతాని పంచరాత్రం తు కథ్యతే" ఇతి। సాంఖ్యం

విద్ధి నానామతాని వై। సాఙ్ఖ్యస్య వక్తా కపిలః..." అని ఆరంభించి, "ఉమాపతిః పశుపతిః శ్రీకణ్ఠో బ్రహ్మణస్సుతః॥ ఉక్తవాన్ ఇదమవ్యగ్రం జ్ఞానం పాశుపతం శివః"(సాంఖ్యశాస్త్రమును చెప్పినవారు మహర్షియైన కపిలుడు. యోగశాస్త్రమును హిరణ్యగర్భుడు(బ్రహ్మ) చెప్పెను. బ్రహ్మపుత్రుడైన ఉమాపతియైన పశుపతి (శివుడు) పాశుపతశాస్త్రమును చెప్పెను) అని. సాంఖ్య, యోగ, పాశుపత శాస్త్రములను కపిల, హిరణ్యగర్భ, పశుపతి అనువారు చెప్పిరి అనుటచే పౌరుషేయత్వము అనగా కర్మవశ్యులైన పురుషులచే చెప్పబడినదని చెప్పి, "అవాన్తరతపా నామ వేదాచార్యః స ఉచ్యతే" అని వేదములు అపౌరుషేయములు అని చెప్పి, "పంచరాత్రస్య కృత్స్నస్య వక్తా నారాయణస్స్వయమ్" (పంచరాత్రతంత్రమంతయు నారాయణుడే ప్రసాదించెను) అనియు చెప్పిరి. ఇట్లు చెప్పినవారి అభిప్రాయము ఏమనగా – పౌరుషేయమైన తంత్రములు పరస్పరము– ఒకదానికొకటి విరుద్ధమైన వస్తువులను(తత్త్వమును) చెప్పుటచే అవి ప్రమాణములు కాలేవు. అపౌరుషేయము – ఎవరిచేతను చెప్పబడినది కాదు అని వేదమును చెప్పుటచే అది భ్రమ,ప్రమాదాదిదోషములు లేనిది. అందు చెప్పబడిన వస్తువునకు విరుద్ధమైన వస్తువును సాంఖ్యాదిపౌరుషేయతంత్రములలో చెప్పియుండుటచే యథావస్థిత వస్తువును – అనగా ఉన్నదున్నట్టుగా చెప్పబడిన నిజమైన తత్త్వమును తెలుసుకొనుటకు ప్రమాణములు కానేరవు. వేదవేద్యుడు పరబ్రహ్మభూతుడు నారాయణుడు. అందుచే వారిచే చెప్పబడిన తంత్రములో – పాంచరాత్రములో చెప్పబడిన, ప్రధాన, పురుష, పశుపతి మొదలైన తత్త్వములు ఏవియును వేదాన్తవేద్యపరబ్రహ్మభూత నారాయణాత్మకతయా – అనగా నారాయణుని అంతరాత్మగా కలిగినవగుటచేతనే) వస్తువులుగా ఉన్నవని అంగీకరించవలెను. అనగా, అబ్రహ్మాత్మకమైన వస్తువు ఏదియు లేదు. దీనినే తరువాత చెప్పుచున్నారు. "సర్వేషు చ నృపశ్రేష్ఠ! జ్ఞానేష్వేతేషు దృశ్యతే। యథాగమం , యథా న్యాయం నిష్ఠా నారాయణః ప్రభుః" అని. హే నృపశ్రేష్ఠా! ఈ తంత్రములలో యథాగమం, యథాన్యాయం – న్యాయానుగృహీతములైన ఆయా ఆగమములలో చెప్పబడిన వస్తువును పరామర్శించినచో నారాయణుడే సమస్తవస్తువులకును నిష్ఠ– అనగా అంతరాత్మభూతుడు, అని తెలియుచున్నది. అబ్రహ్మాత్మకముగా అనగా అంతరాత్మగా బ్రహ్మము లేని ఆయా తంత్రములలో చెప్పబడిన తత్త్వములకు "సర్వం ఖలు ఇదం బ్రహ్మ" (కంటికి కనబడుచున్న ఇవియన్నియు బ్రహ్మాత్మకము – బ్రహ్మమును అంతర్యామిగా గలవి), "విశ్వం నారాయణః" (ప్రపంచము నారాయణాత్మకము) మొదలైన శ్రుతులచే సర్వము బ్రహ్మాత్మకముగా చెప్పబడియుండుటచే నారాయణుడే సర్వాంతరాత్మయని తెలియుచున్నది.

ఈవిషయములనే వివరించి చెప్పుచున్నారు. కనుక వేదాంతవేద్యుడైన పరబ్రహ్మభూతుడైన నారాయణుడే పంచరాత్రశాస్త్రమునంతయు ప్రసాదించియున్నాడు. అతడి స్వరూపమును, అతడి ఉపాసనమును ఆ తంత్రము

చ యోగశ్చ సాంఖ్యయోగమ్। వేదాశ్చ ఆరణ్యకాని చ వేదారణ్యకమ్ । పరస్పరాఙ్గాన్యేతాని ఏకతత్త్వప్రతిపాదన-పరతయా ఏకీభూతాని ఏకం పంచరాత్రమితి కథ్యతే । ఏతదుక్తం భవతి – సాంఖ్యోక్తాని పంచవింశతి తత్త్వాని, యోగోక్తం చ యమనియమాద్యాత్మకం యోగం, వేదోదితకర్మస్వరూపాణ్యఙ్గీకృత్య, తత్త్వానాం బ్రహ్మాత్మకత్వం, యోగస్య చ బ్రహ్మోపాసనప్రకారత్వం, కర్మణాం చ తదారాధనరూపతాం అభిదధతి బ్రహ్మస్వరూపం ప్రతిపాదయన్తి ఆరణ్యకాని । ఏతదేవ పరేణ బ్రహ్మణా నారాయణేన స్వయమేవ పఞ్చరాత్రతంత్రే విశదీకృతం ఇతి। శారీరకే చ సాంఖ్యోక్తతత్త్వానాం అబ్రహ్మాత్మకతామాత్రం నిరాకృతమ్; న స్వరూపమ్ । యోగపాశుపతయోశ్చ ఈశ్వరస్య కేవలనిమిత్తకారణతా, పరావరతత్త్వవిపరీతకల్పనా, వేదబహిష్కృతాచారో నిరాకృతః న యోగస్వరూపం పశుపతిస్వరూపం చ । అతః "సాంఖ్యం యోగః పంచరాత్రం వేదాః పాశుపతం తథా। ఆత్మప్రమాణాన్యేతాని న హన్తవ్యాని హేతుభిః" (శా.350)

చెప్పుచున్నది అనుటచేతను, ఆ పాంచరాత్రశాస్త్రమునకు ఇతరతంత్రములతో సామ్యమును ఎవరిచేతను ఏకారణముచేతను చెప్పుట సాధ్యము కాదు. దీనిని పంచరాత్రశాస్త్రమందే చెప్పుచున్నారు. "ఏవమేకం సాంఖ్యయోగం వేదారణ్యకమేవ చ పరస్పరాఙ్గాన్యేతాని పంచరాత్రం తు కథ్యతే" అని (సాంఖ్యయోగమ్ – సాంఖ్యం చ యోగం చ సాంఖ్యయోగం, వేదాశ్చ ఆరణ్యకాశ్చ – వేదారణ్యకమ్). అనగా, కపిలుడు చెప్పిన సాంఖ్యశాస్త్రము, హిరణ్యగర్భుడు చెప్పిన యోగశాస్త్రము, వేదము, ఉపనిషత్తు ఇవి పరస్పరాంగములు. ఒకటే తత్త్వమును ప్రతిపాదించుటచే ఏకీభూతాని – అంగాంగిలుగానుండి ఒకటే యగుచున్నవి – ఏకం పాంచరాత్రమ్ అనబడుచున్నవి.

వీటిలో ఏది అంగి? ఆ అంగికి అపేక్షితమైన ఏవి ప్రతిపాదించునవిగా అంగములగుచున్నవి? వాటిలో ఏ అంశమందు అపేక్షయున్నది? ఇవియన్నియును పంచరాత్రశాస్త్రములో ఒక్కదానిలోనే ఎట్లు అంతర్భూతములైయున్నవి? అను ప్రశ్నలకు సమాధానము "ఏతదుక్తం భవతి" అని చెప్పుచున్నారు. సాంఖ్యశాస్త్రములో చెప్పిన ఇరవైయైదు తత్త్వములను, యోగశాస్త్రములో చెప్పిన యమ, నియమ, ప్రాణాయామ, ప్రత్యాహారాదులయిన యోగమును, వేదములో చెప్పబడియున్న కర్మస్వరూపములను అంగీకరించి, సాంఖ్యతంత్రములో చెప్పబడిన తత్త్వములకు బ్రహ్మాత్మకత్వము, యోగము బ్రహ్మోపాసనప్రకారమును చెప్పుచున్నదనియు, వేదమునందు చెప్పబడిన యాగాదికర్మలన్నియు భగవదారాధన రూపములేయగుననియు చెప్పుచున్నదనియు గ్రహించవలెను. వీటినే పరమపురుషుడైన శ్రీమన్నారాయణుడు పంచరాత్రశాస్త్రములో వివరించి ప్రసాదించియున్నాడు.

నను– ఇట్లైనచో శారీరకశాస్త్రములో బ్రహ్మసూత్రమందు సాంఖ్యాదిమతములను ఎందుకు నిరసించియున్నారు? అన్నచో, శారీరకశాస్త్రములో సాంఖ్యతంత్రముయొక్క తత్త్వములను, అబ్రహ్మాత్మకముగా చెప్పిరి. ఆ అంశమును మాత్రము నిరాకరించిరి. అనగా, బ్రహ్మాత్మకముగా, తత్త్వములను అంగీకరించియున్నారు. అచ్చట వారు చెప్పిన తత్త్వములను నిరాకరించలేదు. యోగశాస్త్రములోను, పాశుపతశాస్త్రములోను ఈశ్వరునికి కేవలనిమిత్తకారణత్వమును మాత్రము చెప్పియున్నారు. మరియు, పరతత్త్వమును అవరతత్త్వముగను, అవరతత్త్వమును పరతత్త్వముగను చెప్పియున్నారు. వేదవిరుద్ధమైన ఆచారములు చెప్పబడియున్నవి. ఇవియన్నియు శారీరకశాస్త్రమందు నిరాకరింపబడియున్నవి. కాని, యోగస్వరూపమునో, పశుపతి స్వరూపమునో నిరాకరించలేదు. అనగా పశుపతి–శివుడు అని ఒకడులేడు అని నిరాకరించలేదు. "నారాయణన్ నాన్ముకనై ప్పడైత్తాన్, నాన్ముకనుమ్ తాన్ముకనాయ్ శంకరనైప్పడైత్తాన్"– నారాయణుడు చతుర్ముఖుని సృష్టించెను, చతుర్ముఖుడును తాను శంకరుని సృష్టించెను– అని పశుపతిని అవరతత్త్వముగా అంగీకరించి యున్నారు.

ఇతి తత్తదభిహిత తత్తత్స్వరూపమాత్రమంగీకార్యమ్, జినసుగతాభిహితతత్త్వవత్ సర్వం న బహిష్కార్యమిత్యుచ్యతే; "యథాగమం యథాన్యాయం నిష్ఠా నారాయణః ప్రభుః" ఇత్యనేన ఏకార్థ్యాత్॥41॥

॥ ఇతి శ్రీశారీరకమీమాంసాభాష్యే ఉత్పత్త్యసంభవాధికరణమ్ ॥ 8 ॥

॥ ఇతి శ్రీ భగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ద్వితీయస్యాధ్యాయస్య ద్వితీయః పాదః ॥

సాంఖ్యాది తంత్రములను అంగీకరించిరి అనుటకు ఏదైన ప్రమాణమున్నదా? అన్నచో "సాంఖ్యం యోగః పంచరాత్రం వేదాః పాశుపతం తథా। ఆత్మప్రమాణాన్యేతాని న హన్తవ్యాని హేతుభిః" అని చెప్పుచున్నారు. సాంఖ్య, యోగ, పాశుపత శాస్త్రములు ప్రమాణములే. వీటిని హేతువులతో నిరాకరించకూడదని చెప్పియుండుట చూడవచ్చును. "యథాగమం యథాన్యాయం నిష్ఠా నారాయణః ప్రభుః" అని చెప్పబడియుండుటతో ఐకార్థ్యాత్ – ఏకాభిప్రాయ ముండుటచేత. వారి ఆగమమును మాత్రము అనగా తంత్రమును మాత్రము పరామర్శించి చెప్పలేదు. న్యాయపరామర్శము కూడ చేయబడినది అని "యథాన్యాయమ్"అను పదముచే తెలుపుచున్నారు. సాంఖ్యం యోగం అనువాటికి వేరువిధముగా అర్థమును చెప్పినచో, వేదవిరుద్ధాంశమును ప్రమాణమగును అని ఈ వచనము చెప్పినట్లగును. అట్లైనచో, "విరోధేతు అనపేక్షం స్యాత్" అను పూర్వమీమాంసాన్యాయప్రకారము అవి ప్రమాణములు కానేరవు. అనగా, పూర్వమీమాంసలో వేదమునకు విరుద్ధముగా చెప్పబడినవి ప్రమాణములు కానేరవు అని చెప్పబడియున్నది. సాంఖ్యులు అగ్నీషోమీయ యాగమందు పశుహింసను అధర్మముగా చెప్పియున్నారు. అందుచే వేదవిరుద్ధమైన అర్థమును చెప్పియుండుటచేత సాంఖ్యతంత్రమును పాంచరాత్రశాస్త్రములో ప్రమాణముగా చెప్పియుండుటచేత పాంరాత్రశాస్త్రము ప్రమాణముకాదని చెప్పవలసివచ్చును. అందుచే, "నిష్ఠా నారాయణః ప్రభుః" అను వచనముతో సామ్యము ఉండుటచే ఐకార్థ్యాత్ సాంఖ్యం యోగం.... అను వచనమునకు వెనుక చెప్పిన ప్రకారమే అర్థమును చెప్పవలెను.

ఇట్లైనచో, బౌద్ధ, జైన గ్రంథములలోకూడ వేదవిరుద్ధమైన అంశములను తొలగించి అవిరుద్ధాంశములను గ్రహించవచ్చుగదా! అన్నచో, అట్లు అంగీకరించుటకు లేదు. జైనబౌద్ధాదులు వేదమునే ఒప్పుకొనలేదు. వేదవిరుద్ధాంశములనే చెప్పియున్నారు. సాంఖ్యాదులు వేదమును అంగీకరించియున్నారు. అందుచే వారి గ్రంథములలో వేదవిరోధములేని అంశములను గ్రహించుట యుక్తమేయగును.

ఉత్పత్త్యసంభవాధికరణము సమాప్తము.

శ్రీభగవద్రామానుజవిరచిత శారీరకమీమాంసాభాష్యమందు

ద్వితీయాధ్యాయములో ద్వితీయపాదము ముగిసినది.

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీభాష్యమ్

శ్రీభగవద్రామానుజవిరచిత

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమతే అప్పలార్యాయ నమః

శ్రీభాష్యము - సుఖబోధినీవ్యాఖ్యానము

ద్వితీయాధ్యాయము మూడవ పాదము (వియత్పాదము)

వియదధికరణము ॥ 2-3-1 ॥

సంగతి: సాంఖ్యాది వేదబాహ్యుల - అనగా వేదమును ప్రమాణముగా అంగీకరించనివారి శాస్త్రములు న్యాయాభాసమూలకములగుటచేతను "విప్రతిషేధాచ్చ" - ఒకదానికొకటి విరుద్ధముగా నుండుటచేతను అసమంజసము అని చెప్పబడినది. ఇప్పుడు తమ పక్షమందు విప్రతిషేధాది దోషగంధముకూడ లేదు అని తెలుపుటకు బ్రహ్మకార్యముగా అభిమతమైన చేతనాచేతనాత్మకమైన ప్రపంచమునకు కార్యతాప్రకారమును శోధించుచున్నారు. రెండవ అధ్యాయములో మొదటి పాదమందు కారణవిషయమందు ఇతరులు చెప్పిన దోషములు పరిహరింపబడినవి. అనగా మూడవపాదమందు కార్యవిషయమందు పరోక్తదోషములను పరిహరించుచున్నారు. కనుక మూడవపాదమునకు మొదటి పాదముతో సంగతి చెప్పబడుచున్నది.

అట్లైనచో పరపక్షప్రతిక్షేపపాదమైన రెండవ పాదము చివరగా దీనిని చెప్పవలెనుగదా అని ఆశంకించుకొని దానికి సమాధానమును చెప్పుచున్నారు. కారణవిషయములో ఇతరులు చెప్పిన దోషమునకు పరిహారము, పరపక్షప్రతిక్షేపముకూడ సంగతమైనందున మొదటిరెండు పాదములను చేర్చిరి. తరువాత కార్యవిషయమందు ఇతరులు చెప్పిన దోషములకు పరిహారములను చెప్పుట యుక్తమేయగును గదా!

మొదటి అధ్యాయములో కారణవాక్యములకు బ్రహ్మమువిషయమున సమన్వయమును చెప్పుటచేత చేతనాచేతనవిలక్షణమైన బ్రహ్మమే జగత్కారణము అని నిర్ణయింపబడినది.

రెండవ అధ్యాయములో మొదటి పాదమందు బ్రహ్మము జగత్కారణము అను పక్షము దోషములు లేనిది అనియు, రెండవ పాదములో బ్రహ్మేతరమైన ప్రకృత్యాదులను జగత్కారణముగా చెప్పుచున్న పక్షములు తర్కాభాసత్వ-మూలములుగనుక, దుష్టములు అని నిరూపించి, బ్రహ్మమునకు జగత్కారణత్వమును స్థిరప్రతిష్ఠితము గావించినారు. స్వమతములో తర్కాభాసమూలమైన అసామంజస్యముగాని, విప్రతిషేధముగాని లేదు అని చెప్పియున్నారు.

మూడవ పాదములో జగదన్తర్గతమైన ఆకాశాది అచేతనములకును చేతనములకును తత్తదనుగుణబ్రహ్మకార్యత్వ నిర్వాహప్రకారములను తెలుపుటచే బ్రహ్మమునకు జగత్కారణత్వమును స్థిరప్రతిష్ఠితము చేయుచున్నారు.

శ్రీ శారీరకమీమాంసాభాష్యే

ద్వితీయాధ్యాయే తృతీయపాదః (వియత్పాదః)

॥ వియదధికరణమ్ ॥ 2-3-1 ॥

సూ॥ న వియదశ్రుతేః ॥ 2-3-1 ॥

సాఙ్ఖ్యాది వేదబాహ్యతన్త్రాణాం న్యాయాభాసమూలతయా విప్రతిషేధాచ్చ అసామఞ్జస్యముక్తమ్; ఇదానీం స్వపక్షస్య విప్రతిషేధాదిదోషగన్ధాఅభావఖ్యాపనాయ బ్రహ్మకార్యతయా అభిమత చిదచిదాత్మకప్రపంచస్యకార్యతాప్రకారో విశోధ్యతే।

కార్యవిషయములో నలుగురు ప్రతివాదులపక్షములును నిరాకరింపవలసియున్నది. సాంఖ్యులు ద్రవ్యము, అద్రవ్యము– సర్వము నిత్యమందురు. బౌద్ధులలో ఏకదేశీయులైన వైభాషికులు సర్వము క్షణికము అందురు. జైనులు సర్వము నిత్యము అనిత్యముకూడ అందురు. అనగా, ద్రవ్యాత్మనా నిత్యము, పర్యాయాత్మనా అనిత్యము అందురు. వైభాషికులు నిత్యమైన చైతన్యమును అనిత్యమందురు. ఇట్లు ప్రమాణసిద్ధమైన నిత్యమైన భగవానుని దివ్యమంగళ విగ్రహమును అనిత్యమనియు, ఘటమునకు, దాని ధర్మమైన ఘటత్వమునకును ఉన్న సంబంధమైన సమవాయము అనిత్యముగా ఉన్నను, దానిని నిత్యమనియు అందురు. వీరు శ్రుతి ఆధారముగనే ఆకాశాదులకు ఉత్పత్తిని నిషేధించుదురు. వీరి పక్షములను శ్రుత్యభిమతమైన సత్ తర్కములతో పై రెండుపాదములతో నిరాకరించుచున్నారు.

వెనుకటి అధికరణమైన పాంచరాత్రాధికరణములో జీవోత్పత్తివాదమందు జీవాభిమాని సంకర్షణునినుండి జీవోత్పత్తి చెప్పబడియుండుటచే ఔపచారికమని చెప్పబడినది. ఆ న్యాయముతో వియదాది ఉత్పత్తివాదముకూడ ఔపచారికమే అయియుండవచ్చును అను శంకచేత సంగతి.

విషయము : ఆకాశముయొక్క ఉత్పత్తిని గురించినది.

సంశయము – వియత్(ఆకాశము) సృష్టింపబడినదా లేదా?

సంశయము వచ్చుటకు కారణము – ఛాందోగ్యములో "తత్ తేజో అసృజత" అని తేజస్సునకు సృష్టి చెప్పబడి యున్నది. అంతకు ముందున్న ఆకాశాదులకు సృష్టిని చెప్పకపోవుటచే ఆకాశమునకు ఉత్పత్తి లేదని చెప్పవలెను అని తోచుచున్నది. తైత్తిరీయోపనిషత్తులో "ఆత్మన ఆకాశస్సంభూతః" అనియు, ముండకోపనిషత్తులో "ఏతస్మాజ్జాయతే ప్రాణః మనస్సర్వేన్ద్రియాణి చ ఖం వాయుః....." అనియు ఆకాశమునకు ఉత్పత్తి చెప్పబడియుండుటచే ఆకాశమునకు ఉత్పత్తి యున్నదని చెప్పవలెనని తోచుచున్నది. ఇట్లు ఈ రెంటిలో ఏది యుక్తమో తెలియకపోవుటచే సంశయమేర్పడు చున్నది.

॥ పూ.సూ ॥ న వియత్ అశ్రుతేః ॥ 2-3-1 ॥

సూత్రార్థము:– వియత్= ఆకాశము, న= సృష్టింపబడుట లేదు. అశ్రుతేః=(సృష్టిని చెప్పు)శ్రుతివాక్యము లేనందున.

పూర్వపక్షము : ఈ సూత్రము పూర్వపక్షసూత్రము. "ఉత్పద్యతే" అను పదమును అధ్యాహరించుకొనవలెను. ఇట్లు వియత్ అనగా ఆకాశము, న ఉత్పద్యతే – సృష్టింపబడలేదు, అశ్రుతేః –శ్రవణాభావాత్ –అనగా, ఆకాశముయొక్క

తత్ర వియదుత్పద్యతే, న వా –ఇతి సంశయ్యతే। కిం యుక్తమ్? న వియదుత్పద్యత ఇతి। కుతః? అశ్రుతేః। సంభావితస్య హి శ్రవణసంభవః। అసంభావితస్య తు గగనకుసుమవియదుత్పత్త్యాదేః శబ్దాభిధేయత్వం న సంభవతి। న ఖలు నిరవయవస్య సర్వగతస్య ఆకాశస్య, ఆత్మన ఇవ ఉత్పత్తిః నిరూపయితుం శక్యతే। అత ఏవ చ ఉత్పత్త్యసంభవాత్ ఛాన్దోగ్యే సృష్టిప్రకరణే (ఛాం.6–2–3) తేజఃప్రభృతీనామేవ ఉత్పత్తి రామ్నాయతే, "తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి; తత్ తేజో అసృజత" ఇతి। తైత్తిరీయకాథర్వణాదిషు "తస్మాద్వా ఏతస్మాత్ ఆత్మన ఆకాశః సంభూతః"(తై.ఆనం.1), "ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చ ఖం వాయుర్జ్యోతిరాపః"(ముం.2–1–3) ఇత్యాదిషు శ్రూయమాణా వియదుత్పత్తిః అర్థవిరోధాత్ బాధ్యతే – ఇతి॥ 1॥

ఏవం ప్రాప్తేఽభిధీయతే–

ఉత్పత్తిని చెప్పు శ్రుతి లేనందున అని అర్థము. "ఆత్మనః ఆకాశస్సంభూతః" అను శ్రుతివాక్యము ఉన్నది గదా? అను శంక వచ్చుచుండగా "అశ్రుతేః" అని చెప్పుచున్నారు. అనగా, ఉత్పత్తిప్రతిపాదనశ్రుతివాక్యము లేనందున అని అర్థము. "సంభావితస్య హి న శ్రవణసంభవం" – అనగా ఒక వస్తువు యథార్థముగా ఉన్నచో గదా దానిని గురించి లోకములో చెప్పుకొనుట వినవచ్చును. లేని ఆకాశపుష్పమును గురించియో ఆకాశముయొక్క ఉత్పత్తిని గురించియో చెప్పుకొనుట యుండదు గదా! నిరవయవమై విభువై అంతటను వ్యాపించియున్నను, ఆకాశమునకు ఆత్మవలె ఉత్పత్తిని నిరూపించుట సాధ్యము కాదు. వియత్– న ఉత్పద్యతే – నిరవయవ ద్రవ్యత్వాత్ అని ఒక హేతువు. సర్వగతత్వాత్ అని మరియొక హేతువు. నిరవయవద్రవ్యత్వాత్ సర్వగతత్వాచ్చ ఆత్మకు వలె ఆకాశమునకు ఉత్పత్తియనునది నిరూపించుట సాధ్యముకాదు.

అందుచేతనే ఛాందోగ్యోపనిషత్తులో సృష్టిప్రకరణములో "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ తత్తేజో అసృజత" అని తేజఃప్రభృతులకే ఉత్పత్తి చెప్పబడియున్నది. తేజస్సును మొదట సృష్టించిరి అనుటచే శ్రుత్యర్థాపత్త్యా ఆకాశమునకు ఉత్పత్తి లేదు అని తెలియుచున్నది. అర్థాపత్తి అనునది ఒక ప్రమాణము. స్థూలముగా నున్న ఒకనిని చూచి "ఇతడు పగలు తినుట లేదు" – "పీనో దేవదత్తః దివా న భుఙ్క్తే" అని చెప్పినచో, రాత్రి భోజనము చేయుచున్నట్లు అర్థముచే సిద్ధించుచున్నది. అదే విధముగా, తేజఃప్రభృతులకు సృష్టిని చెప్పినచో అంతకు ముందున్న ఆకాశాదులకు ఉత్పత్తి లేదను అర్థము సిద్ధించుచున్నదని భావము.

తైత్తిరీయోపనిషత్తులో "తస్మాద్వా ఏతస్మాత్ ఆత్మనః ఆకాశస్సంభూతః" అని పరమాత్మనుండి ఆకాశము సృష్టింపబడినదనియు, ముండకోపనిషత్తులో "ఏతస్మాజ్జాయతే ప్రాణః మనస్సర్వేన్ద్రియాణి చ ఖం వాయుర్జ్యోతిరాపః..." (పరమాత్మనుండి ప్రాణము, మనస్సు, ఇతరేంద్రియములు, ఆకాశము, వాయువు, తేజస్సు, జలము మొదలైనవి సృష్టింపబడినవి)అని చెప్పబడియుండుటచే ఆకాశమునకు ఉత్పత్తి లేదని చెప్పగలమా అన్నచో, నిరవయవద్రవ్యమునకు ఉత్పత్తి అనునది లభించదు గనుక, వియదాది ఉత్పత్తి శ్రుతి బాధింపబడుచున్నది. అనగా, తర్కవిరుద్ధశ్రుతికంటెను, తర్కానుగృహీతశ్రుతి ప్రబలమని తాత్పర్యము. అనగా, పాంచరాత్రాధికరణములో నిరవయవమైన ఆత్మయొక్క ఉత్పత్తి వాదము జీవాభిమానసంకర్షణాది ఉత్పత్తిపరం ఔపచారికమ్ అని నిర్ణయించబడినది కదా! అదేవిధముగా, వియదాదుల ఉత్పత్తివాదముకూడ ఔపచారికమేనని తాత్పర్యము. 1

॥ సి.సూ॥ అస్తి తు ॥ 2-3-2 ॥

అస్తి తు ఆకాశస్య ఉత్పత్తిః; అతీన్ద్రియార్థవిషయా హి శ్రుతిః ప్రమాణాన్తరాప్రతీతామపి వియదుత్పత్తిం ప్రతిపాదయితుం సమర్థైవ। న చ శ్రుతిప్రతిపన్నేఽర్థే తద్విరోధినిరవయవత్వాదిహేతుకం అనుత్పత్త్యనుమానముదేతుం అలమ్; ఆత్మనోఽనుత్పత్తిర్న నిరవయవత్వప్రయుక్తేతి వక్ష్యతే ॥ 2 ॥

॥ సి.సూ. ॥ అస్తి తు ॥ 2-3-2 ॥

సూత్రార్థము:- ***అస్తి తు***= ఆకాశమునకు ఉత్పత్తి యున్నది.

సిద్ధాంతము : ఇది సిద్ధాంతసూత్రము. ఆకాశమునకు కూడ ఉత్పత్తి యుండునని "అస్తి- ఆత్మనః ఆకాశ స్సమ్భూతః"అని చెప్పుటచేత. "అతీన్ద్రియ విషయా హి శ్రుతిః"- కంటికి తెలియనివిషయములనే గదా శ్రుతి తెలుపుచున్నది. "అతీన్ద్రియ విషయా" అనునది సూత్రములోనున్న "తు" శబ్దముయొక్క అభిప్రేతమైన హేతువు. ఈ సూత్రమును అన్యథాసిద్ధిపరము జేసి పూర్వపక్షి చెప్పు తరువాతి సూత్రములో "గౌణీ" అని స్త్రీలింగనిర్దేశముండుటచేత "అస్తీత్యస్మిన్" అర్థములో శ్రుతి సాధకముగా వివక్షితమని తాత్పర్యము.

పూర్వపక్షిని ప్రశ్నించుచున్నారు. శ్రుతిలో చెప్పబడియున్న వియదాది ఉత్పత్తి యనునది అర్థవిరోధముచే బాధింపబడుచున్నదని చెప్పుచున్న నీవు ప్రత్యక్షాది ప్రమాణములకు గోచరముకాకుండుటచే - "ప్రత్యక్షాద్యగోచరత్వం అయోగ్యతా" అని అయోగ్యతను చెప్పుచున్నావా? ప్రత్యక్షాది ప్రమాణములచేత బాధింపబడుచున్నదందువా? "ప్రమాణాంతరాయోగ్యత్వం" అన్నచో, అది ఉత్పత్తి పరిమితిజననహేతువుగనే అగుచున్నది. అనగా, "మానాన్తరాగోచరత్వం తు శ్రౌతత్వానుగుణ్యాత్" - ప్రత్యక్షాదిప్రమాణములకు గోచరముకాదు అన్నచో, శ్రుతిచే తెలుసుకొనదగినది అని యర్థము. శ్రుతి, దానికిగల అతీంద్రియవిషయత్వముచే ప్రమాణాంతరాగోచరముగా నున్నను, వియదాదుల ఉత్పత్తిని ప్రతిపాదించుటకు- అనగా చెప్పుటకు, సామర్థ్యము గలదే.

ప్రమాణాంతరబాధిత్వము అను రెండవపక్షమును చెప్పుదుమన్నచో, ఇది బాధకప్రమాణము అని ఒక ప్రమాణమును చెప్పవలెను. అటువంటి ప్రమాణమేదియును లేదు. - తచ్చ నాస్తి. ధర్మి (ఆకాశము) ప్రత్యక్షసిద్ధత్వ మాత్రముచే ఆగమముచే తెలుసుకొనుట అను ధర్మము బాధింపబడుచున్నది అన్నచో, యాగాదులు క్రియగా నుండుటచేత వాటికి స్వర్గాదిసాధనత్వము లేక పోవలెను. అందుచే ఎచ్చట అనన్యథా సిద్ధప్రత్యక్షసిద్ధధర్మవిరుద్ధ ధర్మము ఆగమముచే తెలియబడుచున్నదో అచ్చట "ఆదిత్యో యూపః" (యూపస్తంభము సూర్యుడు) అను చోటవలె శాస్త్రము బాధింపబడును. ఇచ్చట అట్టి విరుద్ధధర్మము ప్రత్యక్షస్య పూర్వభావిత్వాత్ కనబడలేదు.

"శబ్దః అష్టద్రవ్యాతిరిక్తద్రవ్యాశ్రితః శబ్దత్వాత్" అను అనుమానముచే సాధింతుమన్నచో, ఇది నిత్యత్వ, అనిత్యత్వ సాధారణమగుటచే నతద్బాధః - దానికి బాధములేదు. శ్రుతి ప్రతిపన్నమైన అర్థమందు దానికి విరోధియైన నిరవయవత్వాది హేతువులతో అనుత్పత్తిని సాధించు అనుమానము ఉండదు. ఆత్మకు అనుత్పత్తి అనునది నిరవయవత్వప్రయుక్తము కాదని ముందుముందు చెప్పబోదుము. 2

॥ సి.సూ.॥ గౌణ్యసంభవాచ్ఛబ్దాచ్చ ॥ 2-3-3 ॥

"తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః" (తై.ఆనం.2) ఇత్యాదివియదుత్పత్తిశ్రుతిః గౌణీతి కల్పయితుం యుక్తమ్; "తత్ తేజోఽసృజత"(ఛాం.6-2-3)ఇతి సిసృక్షోః బ్రహ్మణః ప్రథమం తేజ ఉత్పద్యత ఇతి తేజోత్పత్తిప్రాథమ్యేన, వియదుత్పత్తిప్రతిపాదనాసంభవాత్; "వాయుశ్చాన్తరిక్షం చైతదమృతమ్" (బృ.4-3-3)ఇతి వియతోమృతత్వశబ్దాచ్చ॥3॥

కథమేకస్య సంభూతశబ్దస్య ఆకాశాపేక్షయా గౌణత్వమ్? అగ్న్యాద్యపేక్షయా ముఖ్యత్వమితి చేత్ తత్రాహ -

---

సి.సూ. ॥ గౌణీ అసమ్భవాత్ శబ్దాచ్చ ॥ 2-3-3 ॥

సూత్రార్థము:- ***అసంభవాత్***= (అగ్నిని మొదట సృష్టించినట్లుగా చెప్పుట) కుదరదు గనుకనూ, ***శబ్దాత్ చ***= (ఆకాశము నాశము లేనిది అను)శ్రుతిచేతనూ, ***గౌణీ***= ఆకాశమునకు సృష్టిని చెప్పు శ్రుతి అముఖ్యమైనది.

తరువాత పూర్వపక్షి ఆక్షేపించుచున్నాడు. గౌణ వృత్తి శబ్దధర్మమగుటచేత అందులోకూడ స్త్రీలింగాంతముగా నుండుటచేతకూడ ప్రస్తుతమున శ్రుతి విశేష్యమగుచున్నది. "తస్మాద్వా ఏతస్మా దాత్మన ఆకాశస్సమ్భూతః" (పరమాత్మనుండి ఆకాశము పుట్టుచున్నది) అని వియత్తు సృష్టింపబడుచున్నది అని చెప్పు శ్రుతి గౌణప్రయోగమని కల్పించుటయే యుక్తము. "తత్తేజో అసృజత"అని సృష్టిప్రకరణములో మొట్టమొదట తేజస్సునే బ్రహ్మము సృష్టించినట్లు శ్రుతి చెప్పుటచే వియదాదులకు ఉత్పత్తి సంభవించదు. తేజఃసృష్టికి తరువాతకూడ ఆకాశాదులకు సృష్టియనునది సంభవించదు. కనుక ఆకాశమునకు ఉత్పత్తి ఉన్నదని చెప్పుటకు కుదరదు.

పైగా, "వాయుశ్చాన్తరిక్షఞ్చ ఏతదమృతమ్" అని శ్రుతిలోనే ఆకాశమునకు అమృతత్వము చెప్పబడియుండుట కనబడుచున్నది. దీనిని ఎత్తుకొనుటకు లేదు - అన్నచో జీవునికి చెప్పబడియున్న అమృతత్వవచనమును కూడ వదలివేయవలసి వచ్చును. కనుక, వెనుకటి అధికరణమైన పాంచరాత్రాధికరణమందు "జీవో జాయతే" అను జీవోత్పత్తివచనమునకు నిత్యత్వవచనముతో విరోధము వచ్చుటచే జీవోత్పత్తివాదము జీవాభిమాని సంకర్షణాదిపరముగా ఔపచారికమని చెప్పినట్లే ఇచ్చటకూడ అదే న్యాయముతో వియదుత్పత్తివాదమునుకూడ ఔపచారికము - గౌణము అని చెప్పవలెను. అనగా "తేజఃప్రాథమ్యశ్రవణాత్ మధ్యే వియదాద్యుత్పత్తి అసంభవాత్ గౌణీ. వాయుశ్చాన్తరిక్షం చ ఏతత్ అమృత మితి శబ్దాచ్చ" అని సూత్రార్థము.

అంతేగాక, ఒక ఉపపత్తి చెప్పుదుము. దేవదత్తుడు పుట్టెను, యజ్ఞదత్తుడు పుట్టెను మొదలైన స్థలములలో జీవోత్పత్తివాదములో మీచే దేహాదిపరిగ్రహవిషయమని ఎట్లు చెప్పబడుచున్నదో, అదేవిధముగా, ఆకాశోత్పత్తిశ్రుతి విషయమందుకూడ ఘటాద్యుపాధివిశిష్టాకాశవిషయమని గ్రహించవలెను. ఇట్లు పూర్వపక్షి చెప్పు హేతువులు నాలుగు.

1. సద్విద్యలో తత్తేజోఽసృజత అని ఆకాశసృష్టిని చెప్పకుండ మొదట తేజఃసృష్టినే చెప్పుటచేతను, 2. "వాయుశ్చాన్తరిక్షం చ ఏతదమృతమ్" అని ఆకాశమునకు అమృతత్వము చెప్పియుండుటచేతను, 3. నిరవయవద్రవ్యముగా నుండుటచేతను, 4. ఉత్పత్తి శ్రుతి జీవోత్పత్తివిషయమందువలె ఘటాద్యుపాధివిశిష్టాకాశవిషయము గనుకను ఆకాశము నిత్యము, దానికి ఉత్పత్తి లేదని నిశ్చయింపవలెనని పూర్వపక్షి చెప్పు హేతువులు.

నను - "ఆత్మనః ఆకాశస్సమ్భూతః" అన్నచోట సంభూతశబ్దమునకు గౌణముగా అర్థము చెప్పవలెననుచున్నారు. వాయోరగ్నిః సమ్భూతః అన్నచోట సంభూతశబ్దమునకు ముఖ్యార్థమును చెప్పి తేజఃసృష్టి జరిగినదని చెప్పుచున్నారు.

॥ పూ.సూ. ॥ స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్ ॥ 2-3-4 ॥

ఏకస్యైవ "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః" (తై.ఆ.1) ఇతి ఆకాశే ముఖ్యత్వాసంభవాత్ గౌణతయా ప్రయుక్తస్య సంభూతశబ్దస్య 'వాయోరగ్నిః' ఇత్యాదిష్వనుషక్తస్య ముఖ్యత్వం స్యాదేవ; బ్రహ్మశబ్దవత్ – యథా బ్రహ్మశబ్దః "తస్మాదేతత్ బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే " (ముం.2-2-1) ఇత్యత్ర ప్రధానే గౌణతయా ప్రయుక్తః తస్మిన్నేవ ప్రకరణే "తపసా చీయతే బ్రహ్మ తతోऽన్నమభిజాయతే" (ముం.1-1-8) ఇతి బ్రహ్మణి ముఖ్యతయా ప్రయుజ్యతే, తద్వత్। అనుషక్తే చ శ్రవణావృత్తావివ అభిధానావృత్తిర్విద్యత ఏవేత్యర్థః॥ 4 ॥

పరిహరతి–

॥సి.సూ॥ ప్రతిజ్ఞాऽహానిరవ్యతిరేకాత్ ॥ 2-3-5 ॥

ఛాందోగ్యశ్రుత్యనుసారేణాన్యాసాం వియదుత్పత్తివాదినాం శ్రుతీనాం గౌణత్వం కల్పయితుం న యుజ్యతే,

---

దీనిని ఎట్లు ఒప్పుకొనుట సాధ్యము? అన్నచో,

॥పూ.సూ.॥ స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్ ॥ 2-3-4 ॥

సూత్రార్థము:– **ఏకస్య**=(ఆకాశవిషయములో అముఖ్యముగా ప్రయోగింపబడిన 'సమ్భూతః' అను శబ్దము) ఒక్కదానికే, **స్యాత్**= (అగ్ని మొదలగు విషయములలో అనుషంగము చేయునపుడు ముఖ్యప్రయోగముకూడ) కావచ్చును. ***బ్రహ్మశబ్దవత్***= (ఒకే ప్రకరణములో అముఖ్యముగను, ముఖ్యముగను ప్రయోగింపబడు) బ్రహ్మశబ్దమువలె.

ఏకస్యైవ (ఒకే) సంభూతశబ్దమునకు "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః" (పరమాత్మనుండి ఆకాశము సృష్టింపబడినది) అని ఆకాశవిషయమందు ముఖ్యత్వము సంభవించదు గనుక గౌణముగా సంభూతశబ్దము ప్రయుక్తమై యున్నది. "వాయోరగ్నిః..." వంటి స్థలములలో ఆరంభమందు చెప్పబడిన సంభూతశబ్దమును అనుషంగము చేసి అర్థమును చెప్పునపుడు ముఖ్యత్వం స్యాదేవ – చెప్పదగినదే యగును. బ్రహ్మశబ్దవత్ అని దీనికి ఉదాహరణము చూపబడుచున్నది. "తస్మాదేతత్ బ్రహ్మ నామరూపమన్నఞ్చ జాయతే" (ఆ పరమాత్మనుండి ఏతద్బ్రహ్మ– ఈ ప్రధానము మొదలైనవి సృష్టమగుచున్నవి అని బ్రహ్మశబ్దమనునది ప్రధానమనుచోట గౌణముగా చెప్పబడినది. అదే ప్రకరణమందు "తపసా చీయతే బ్రహ్మ తతోऽన్నమపి జాయతే"(సంకల్పముచే బ్రహ్మము పుష్టిని పొందుచున్నది. దానినుండి పృథివ్యాదులు సృష్టములు)అని పరమాత్మవిషయములో ముఖ్యముగా బ్రహ్మశబ్దము ప్రయోగింపబడియున్నది. అదేవిధముగా, ఇచ్చటకూడ సంభూతశబ్దమునకు గౌణముగను, ముఖ్యముగను అర్థమును చెప్పుటలో దోషములేదు. అచ్చట రెండుసారులు బ్రహ్మశబ్దము ప్రయోగించబడినది. ఇచ్చట అనుషంగము చేయబడియున్నది. ఇదియే మార్పు. అర్థమును బాగుగా తెలుసుకొనుటకు అనుషంగము చేయబడియున్నది. బోధనవ్యాపారభేదముండుటచే అనుషక్తమైన పదమునకు గౌణముగా అర్థము చెప్పుట యుక్తమేయగును. కనుక, అర్థౌచిత్యముకొరకు రెండుస్థలములలో రెండువిధములుగా అర్థము చెప్పవలెను.

ఇక సిద్ధాంతమును "పరిహరతి" అని మొదలుపెట్టి చెప్పుచున్నారు.

॥ సి.సూ.॥ ప్రతిజ్ఞా అహానిః అవ్యతిరేకాత్ ॥ 2-3-5 ॥

సూత్రార్థము:– ***ప్రతిజ్ఞాऽహానిః***= (బ్రహ్మమును తెలుసుకొనినచో అన్నింటినీ తెలుసుకొనినట్లే యగును అను) ప్రతిజ్ఞకు లోటు లేకపోవుట, ***అవ్యతిరేకాత్***= (ఆకాశముకూడ, బ్రహ్మకార్యమగుటకు అంగముగా బ్రహ్మముకంటె)

యతః ఛాన్దోగ్యశ్రుత్యైవ వియదుత్పత్తిరఙ్గీకృతాః, "యేనాశ్రుతం శ్రుతమ్" (ఛాం.6-1-3) ఇత్యాదినా బ్రహ్మజ్ఞానేన సర్వజ్ఞానప్రతి-జ్ఞానాత్, ।తస్యా హి ప్రతిజ్ఞాయా అహానిః ఆకాశస్యాపి బ్రహ్మకార్యత్వేన తదవ్యతిరేకాదేవ భవతి ॥ 5 ॥

॥ సి. సూ. ॥ శబ్దేభ్యః ॥ 2-3-6 ॥

ఇతశ్చ వియదుత్పత్తిః ఛాన్దోగ్యే ప్రతీయతే, "సదేవసోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్" (ఛాం.6-2-1) ఇతి ప్రాక్సృష్టేరేకత్వావధారణశబ్దాత్ "ఐతదాత్మ్యమిదం సర్వమ్" (ఛాం,6-8-7) ఇత్యేవమాదిశబ్దేభ్యశ్చ కార్యత్వేన

భిన్నముకాదు గనుకనే కుదురుచున్నది.

ఛాందోగ్యశ్రుత్యనుసారముగా వియదాదులకు ఉత్పత్తినిచెప్పు పలుశ్రుతులకు గౌణత్వమును కల్పించుట యుక్తము కాదు. ఏలననగా - ఛాందోగ్యశ్రుతియే వియదాదులకు ఉత్పత్తిని ఒప్పుకొనుచున్నది. "యేనాశ్రుతమ్" అని బ్రహ్మవిజ్ఞానముచే సర్వవిజ్ఞానము ప్రతిజ్ఞాతమగుచున్నది. అనగా కారణమును తెలుసుకొనినచో, కార్యములన్నిటిని తెలుసుకొనినట్లే యగును అని ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞ చెప్పబడుచున్నది. ఆకాశాదులు కార్యములుగా నున్ననే బ్రహ్మవిజ్ఞానముచే వాటిని తెలుసుకొనుట జరుగును అని తాత్పర్యము. ఆ ప్రతిజ్ఞకు అహానిః -అనగా హాని లేకుండుట ఆకాశముకూడ, బ్రహ్మకార్యమే. అందుచే, "బ్రహ్మకార్యత్వేన తదవ్యతిరేకాదేవ భవతి"- అని చెప్పుచున్నారు. అనగా కార్యకారణములకు అనన్యత్వమున్ననే ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞకు హాని కలుగదు. ఆకాశము నిత్యము అన్నచో అది బ్రహ్మకార్యముకాకపోయి బ్రహ్మవిజ్ఞానముచే ఆకాశమునుగురించిన జ్ఞానము కలుగదు అని చెప్పవలసి వచ్చును అని తాత్పర్యము. నిత్యముక్తులకు అవ్యతిరేకత్వము బ్రహ్మశరీరమైయుండుటవలన కలుగుచున్నది. అదేవిధముగా, ఇచ్చట చెప్పకూడదనుటకు "బ్రహ్మకార్యత్వేన" అని ప్రసాదించియున్నారు. ఏకవిజ్ఞానప్రతిజ్ఞాస్థలములో మృత్పిండ- కార్యమును దృష్టాంతముగా చెప్పినందున కార్యతయైవ- కార్యముగనే అవ్యతిరేకము వివక్షితమని తాత్పర్యము. 5.

॥ సి.సూ. ॥ శబ్దేభ్యః ॥ 2-3-6 ॥

సూత్రార్థము:- ***శబ్దేభ్యః***= (సృష్టికి పూర్వమున్న బ్రహ్మము ఒక్కటే ఉన్నది అని చెప్పు) వేదశబ్దములవలనకూడ (ఆకాశమునకు ఉత్పత్తి యుండెనని స్పష్టమగుచున్నది)

"సదేవ సోమ్య ఇదం అగ్రే ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్" అని సృష్టికి పూర్వము సచ్ఛబ్దవాచ్యమైన బ్రహ్మ మొక్కటే యుండెనని ఏకత్వ అవధారణశబ్దములచే తెలియుచున్నది. ఛాందోగ్యములోనే చెప్పబడియుండుటచే వియత్తునకు ఉత్పత్తి ఉన్నదని తెలియుచున్నది. "ఐతదాత్మ్యమిదం సర్వమ్" మొదలైన శబ్దములనుండికూడ "కార్యభూతం కృత్స్నం బ్రహ్మణః అవ్యతిరేకమ్"- కారణమైన బ్రహ్మముతో కలిసియుండుట తెలియుచున్నది. కారణభూతబ్రహ్మాత్మక మిత్యర్థః - అనగా ఐతదాత్మ్యం ఇదం సర్వమ్ అనువాక్యమునకు కార్యభూతమైన వస్తువులన్నియు కారణభూతబ్రహ్మాత్మకములు అని యర్థము. అనగా, ఆత్మశబ్దము అన్తర్యామిని చెప్పుచున్నది. ఏతచ్ఛబ్దము వెనుక చెప్పబడిన బ్రహ్మకారణత్వమును చెప్పుచున్నది. "యః కారణావస్థస్య ఆత్మా" - ఎవడు కారణావస్థలో ఉన్నవాటికి ఆత్మయో, "స ఏవ కార్యావస్థాయామపి జగతః ఆత్మా" - అతడే కార్యావస్థజగత్తునకు ఆత్మ అని అర్థము. "ఇత్యేవమాది శబ్దేభ్యః" అనునప్పుడు అచ్చటనున్న ఆదిశబ్దముచే "సన్మూలాః సోమ్యేమాః", "సర్వం ఖలు ఇదం బ్రహ్మ" అనువాక్యములను గ్రహించవలెను. ఛాందోగ్యములో మొదట చెప్పబడిన "తేజో అసృజత" అను ఉత్పత్తిశ్రుతి వియదుత్పత్తిని అడ్డుకొనుటలేదు. అనగా ఘటము సృష్టింపబడినది

బ్రహ్మణోఽవ్యతిరేకప్రతీతేః। న చ "తత్ తేజోఽసృజత" ఇతి తేజస ఉత్పత్తిశ్రుతిః వియదుత్పత్తిం వారయతి। వియదుత్పత్త్య-వచనమాత్రేణ తేజసః ప్రతీయమానం ప్రాథమ్యం శ్రుత్యన్తరప్రతిపన్నాం వియదుత్పత్తిం న నివారయితుం అలమ్॥ 6 ॥

॥ సి.సూ. ॥ యావద్వికారం తు విభాగో లోకవత్॥ (2-3-7)

తుశబ్దశ్చార్థే। "ఐతదాత్మ్యమిదం సర్వమ్" (ఛాం.6-8-7) ఇత్యాదిభిరాకాశస్య వికారత్వవచనేన తస్యాకాశస్య బ్రహ్మణో విభాగః - ఉత్పత్తిరప్యుక్తైవ। లోకవత్ - యథా లోకే, 'ఏతే సర్వే దేవదత్తపుత్రాః' ఇత్యభిధాయ, తేషు కేషాఞ్చిత్ తత ఉత్పత్తివచనేన సర్వేషాముత్పత్తిరుక్తా స్యాత్, తద్వత్। ఏవం చ సతి "వాయుశ్చాన్తరిక్షఞ్చైతదమృతమ్" (బృ.4-33) ఇతి సురాణామివ చిరకాలస్థాయిత్వాభిప్రాయమ్॥ 7 ॥

అని ఒకడు చెప్పినచో, అది పటముయొక్క ఉత్పత్తిని అడ్డుకొనుట అగునా?

స్వామీ! సృష్టిప్రకరణములో మొట్టమొదట తేజస్సుయొక్క సృష్టిని చెప్పినచో, వియత్తునకు - దానికి పూర్వమున్న ఆకాశాదులకు ఉత్పత్తి లేదని స్పష్టముగా తెలియుట లేదా? అన్నచో, ఛాందోగ్యములో ఉత్పత్తి చెప్పబడనందుననే తేజసః ప్రతీయమానం ప్రాథమ్యం శ్రుత్యంతరములలో "ఆత్మనః ఆకాశస్సంభూతః" "ఏతస్మాత్ జాయతే ప్రాణః మనస్సర్వేన్ద్రియాణి చ ఖంవాయుః...." అని చెప్పబడిన వియదుత్పత్తిని కాదని అడ్డుకొనుటకు సమర్థము కాదు.

అయ్యా! ఈ విషయములో ఒక ప్రశ్న. దానికి సమాధానమును చెప్పుడు - ప్రాథమ్యమనగా నేమి? స్వ-తనయొక్క కార్యాపేక్షచేత పూర్వత్వమా? లేక కార్యాంతరపూర్వకత్వ అభావమా? సర్వకార్యాపేక్షచే పూర్వత్వము అని చెప్పదురా? అట్లైనచో అది వియదుత్పత్తిని బాధించదు. ఇక రెండవ పక్షము సరి కాదు. పూర్వమున్న కార్యాంతరమును నిషేధించు శ్రుతి లేదు. తేజస్సుయొక్క ఉత్పత్తిని మాత్రముగదా శ్రుతి చెప్పుచున్నది! 6.

॥ సి.సూ.॥ యావత్ వికారం తు విభాగో లోకవత్ ॥ 2-3-7 ॥

సూత్రార్థము:- ***యావత్ వికారం తు***= (ఆకాశాది)సమస్తకార్యవస్తువులకును, ***విభాగః***= ఉత్పత్తి (శ్రుతిలో చెప్పబడియున్నది), ***లోకవత్***=(దేవదత్తపుత్రాదులలో కొందరిని సూచించి అందరి పుట్టుకగురించిచెప్పుట) లోకములోవలెనే.

తు శబ్దము చ అను అర్థములో ప్రయోగింపబడినది. "ఐతదాత్మ్యం ఇదం సర్వమ్" మొదలైన శ్రుతులచే ఆకాశమునకు వికారత్వము అనగా కార్యత్వము చెప్పబడియుండుటచే ఆ ఆకాశమునకు బ్రహ్మనుండి విభాగః- ఉత్పత్తి చెప్పబడినది. లోకవత్ - లోకములో "ఏతే దేవదత్తపుత్రాః" - వీరు దేవదత్తుని కుమారులు అని చెప్పి, వారిలో కొందరిని గురించి వీరు ఆయా సంవత్సరములలో వీరికి పుట్టిరి అని చెప్పుటచేతనే ఇతరులను గురించి ప్రత్యేకించి చెప్పకనే యున్నను, వారును దేవదత్తుని కుమారులు అనుటలో ఎట్లు ఎటువంటి వివాదమును లేదో, అదే విధముగా, ఇచ్చటకూడ ఆకాశముయొక్క ఉత్పత్తివిషయమందుకూడ సందేహించుటకవకాశము లేదు. ఇట్లు నిర్ణయించుటచే "వాయుశ్చాన్తరిక్షం చ ఏతదమృతమ్" అని అమృతత్వవచనము చిరకాలము జీవించుటతో దేవతలను అమరులు అని చెప్పినట్లు పృథివి, అప్పు, తేజస్సులు లయముపొందిన తరువాత వాయువు, ఆకాశాదులు లయమును పొందుటచే చిరకాలస్థాయిత్వాభిప్రాయముతో అనగా చాలకాలము ఉండుటను ఉద్దేశించి అమృతము అని శ్రుతి చెప్పుచున్నది అనియే చెప్పవలెను. 7.

॥ సి.సూ. ॥ ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః॥ 2-3-8 ॥

అనేనైవ హేతునా మాతరిశ్వనః- వాయోరపి ఉత్పత్తిర్వ్యాఖ్యాతా ॥ వియన్మాతరిశ్వనోః పృథగ్యోగకారణం "తేజోతస్తథా హ్యాహ" ఇతి మాతరిశ్వపరామర్శార్థమ్॥ 8 ॥

॥ సి.సూ. ॥ అసంభవస్తు సతోఽనుపపత్తేః ॥ 2-3-9 ॥

తుశబ్దోఽవధారణార్థః। అసంభవః- అనుత్పత్తిః, సతః- బ్రహ్మణ ఏవ। తద్వ్యతిరిక్తస్య కస్యచిదప్యనుత్పత్తిః న సంభవతి, అనుపపత్తేః । ఏతదుక్తం భవతి - వియన్మాతరిశ్వనోరుత్పత్తిప్రతిపాదనం ఉదాహరణార్థమ్, ఉత్ప-త్త్యసంభవస్తు సతః పరమకారణస్య పరస్యైవ బ్రహ్మణః తద్వ్యతిరిక్తస్య కృత్స్నస్యావ్యక్తమహదహఙ్కారతన్మాత్రేన్ద్రియవియ త్పవనాదికస్య ప్రపఞ్చస్య ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞాదిభి రవగతకార్యభావస్యానుత్పత్తి ర్నోపపద్యత ఇతి ॥ 9 ॥

॥ ఇతి వియదధికరణమ్ ॥ 1 ॥

॥ సి.సూ. ॥ ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః ॥ 2-3-8 ॥

సూత్రార్థము:- **ఏతేన**= దీనిచే, **మాతరిశ్వా**=గాలికూడ (ఉత్పత్తిని గలదని) **వ్యాఖ్యాతః**=చెప్పబడినది.

ఏతేన -వెనుక చెప్పబడిన కారణములచే, మాతరిశ్వనః - అనగా వాయువునకును ఉత్పత్తి, వ్యాఖ్యాతా- చెప్పబడినది. ఆకాశమునకు వలె వాయువునకును ఉత్పత్తియనునది చెప్పవలెను. దీనిని ఒక సూత్రముచేతనే చెప్పి యుండవచ్చును గాని, వేరువేరుగా సూత్రములను చెప్పుటకు కారణము "తేజోతః తథాహి ఆహ" అని మాతరిశ్వను పరామర్శించుటకే. అనగా వాయువునుండి తేజస్సు సృష్టమైనది అని చెప్పుటకొరకు. 8.

॥సి.సూ. ॥ అసంభవస్తు సతః అనుపపత్తేః ॥ 2-3-9 ॥

సూత్రార్థము:- ***అసంభవః***= ఉత్పత్తి లేకపోవుట, ***సతః తు***= బ్రహ్మమునకే (కుదురును. బ్రహ్మకార్యవస్తువైన దేనికిని కుదరదు) **అనుపపత్తేః**= (అట్లు గ్రహించినచో, బ్రహ్మమును తెలుసుకొనినచో, అంతా తెలసినదే అగును అను ప్రతిజ్ఞ) కుదరనిదే అగును గనుక.

తు శబ్దము ఏవ అను అర్థములో ప్రయోగించబడినది. అసంభవః - అనుత్పత్తి అనునది, సత ఏవ- బ్రహ్మమునకే ఉన్నది. పరబ్రహ్మముతప్ప వేరొకదానికి అనుత్పత్తి- అనగా ఉత్పత్తి లేకపోవుట, లేదు. అనుపపత్తేః - ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞ కుదరకపోవుటచేత. బ్రహ్మమునకు అనుత్పత్తియనునది చెప్పవలసిన అవసరము లేదు. బ్రహ్మవ్యతిరిక్తమైన ఆకాశాదులకు ఉత్పత్తి యున్నది అని నిర్ణయింపబడినది. మరియొకసారి అనుత్పత్త్యసంభవత వేటికి చెప్పబడుచున్నది- అనుపపత్తి ఎందుకు అను ప్రశ్నరాగా "ఏతదుక్తం భవతి" అని ఆరంభించి సమాధానము చెప్పుచున్నారు. మహదాదులకు అనుత్పత్తి అనునది నిషేధింపబడుచున్నది. ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞాహాని వచ్చుటచే అనుపపత్తి వచ్చుచున్నది. ఆకాశమునకు, వాయువునకు ఉత్పత్తి ప్రతిపాదనము ఉదాహరణార్థమే చెప్పబడినది. ఉత్పత్తి అసంభవమా అన్నచో పరమకారణమైన సచ్ఛబ్దవాచ్యమైన పరబ్రహ్మమునకే అది అసంభవము. పరబ్రహ్మవ్యతిరిక్తమైన ప్రకృతి, మహత్తు, అహంకారము, తన్మాత్రలు, ఇంద్రియములు, వియత్తు, పవనాదులు మొదలైన ప్రపంచమునకు ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞాదులచే అవగతకార్యభావమునకు ఉత్పత్త్యభావము ఉపపాదింపబడుటలేదు. సర్వవిజ్ఞానప్రతిజ్ఞాదిభిః అన్న చోట ఉన్న ఆదిశబ్దముచే కారణవాక్యమందున్న ఏకత్వ అవధారణాదులను గ్రహించవలెను. 9.

॥ వియదధికరణము సమాప్తము ॥

॥ తేజోధికరణమ్ ॥ 2-3-2 ॥

॥ పూ.సూ. ॥ తేజోऽతస్తథా హ్యాహ ॥ 2-3-10 ॥

బ్రహ్మవ్యతిరిక్తస్య కృత్స్నస్య బ్రహ్మకార్యత్వముక్తమ్; ఇదానీం వ్యవహితకార్యాణాం కిం కేవలాత్ తత్తదనన్తరకారణభూతాద్వస్తున ఉత్పత్తిః, ఆహోస్విత్ తత్తద్రూపాద్బ్రహ్మణ ఇతి చిన్త్యతే। కిం యుక్తమ్? కేవలాత్

॥ తేజోధికరణము ॥ 2-3-2 ॥

॥ పూ.సూ. ॥ తేజో అతః తథా హి ఆహ ॥ 2-3-10 ॥

సంగతి– వెనుకటి అధికరణములో బ్రహ్మవ్యతిరిక్తమైన సర్వము బ్రహ్మమునుండియే సృష్టింపబడినవి అని సర్వస్య బ్రహ్మకార్యత్వసమర్థనము చేసియుండుటచే బ్రహ్మమునకు సర్వకారణత్వము ఉపపాదింపబడినది. ఆ కారణత్వము సాక్షాత్తుగా – అనగా ప్రత్యక్షముగా కాదు. పరంపరగానే అను ఆక్షేపమును నిరసించుటకు ఈ అధికరణము ప్రవృత్తమైనది.

విషయము – తేజస్సు మొదలగువాటి ఉత్పత్తిని గురించినది.

సంశయము – తేజస్సు మొదలైనవాటికి అంతకుముందున్న వాయువు మొదలైనవాటినుండి ఉత్పత్తియా? లేక వాయ్వాదిరూపముగానున్న బ్రహ్మమునుండియా? అని.

సంశయమువచ్చుటకు కారణము– "వాయోరగ్నిః, అగ్నేరాపః, అద్భ్యః పృథివీ" (తై.ఆ.–1)మొదలైన శ్రుతి వాక్యములను గమనించినచో వాయువు మొదలైనవాటినుండే సాక్షాత్తుగా తేజస్సు మొదలైనవి సృష్టింపబడుచున్నవని చెప్పవలెనని తోచును. "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ" అని చెప్పి, "తత్తేజో అసృజత"(ఛాం.6–2–3), "తత్తేజ ఐక్షత"(ఛాం.6–2–4), "తదపో అసృజత"(ఛాం.6–2–4), "ఆప ఐక్షన్త"(ఛాం.6–2–4), "తా అన్నమసృజన్త" (ఛాం.6–2–4) అని ఈక్షా(సంకల్ప)పూర్వకముగా తేజఃప్రభృతులకు సృష్టి చెప్పియుండుటచేత వాయువు మొదలైనవాటిని శరీరముగా గల పరమాత్మనుండియే తేజఃప్రభృతులకు సృష్టి చెప్పవలెనని తోచుచున్నది. వీటిలో ఏ పక్షము యుక్త్యనుసారమైన పక్షమో తెలియనివానికి సందేహము కలుగుచున్నది.

సూత్రార్థము:– ***తేజః***= అగ్నితత్త్వము అనునది, ***అతః***= ముందరి వాయువునుండి (సృష్టింపబడినది). ***తథా ఆహ హి***= (శ్రుతి) అట్లే చెప్పెను గదా!

పూర్వపక్షము – కేవలాత్ (పరమాత్మను ఆత్మగా లేనటువంటి) ఆయా వస్తువులనుండియే ఉత్పత్తియనునది చెప్పవలెను. ఎందుకనగా, తేజస్సు– అతః మాతరిశ్వన ఏవ – వాయువునుండి ఉత్పత్తిని పొందుచున్నది, వాయోరగ్నిః – అనిగదా శ్రుతి చెప్పుచున్నది.

అయ్యా! ప్రకృత్యధికరణములో (1–4–7) "కృత్స్నస్య బ్రహ్మోపాదానకత్వం" – బ్రహ్మవ్యతిరిక్తమైన సమస్తమునకు బ్రహ్మమే ఉపాదానకారణము అని నిశ్చయింపబడినది. "అవస్థితేః ఇతి కాశకృత్స్నః" (1–4–22) అను సూత్రములో జగత్తునకు, బ్రహ్మమునకు శరీరాత్మభావము చెప్పబడినది. అంతర్యామిబ్రాహ్మణములో పరమాత్మకు సర్వతత్త్వములును శరీరము అని చెప్పబడియున్నది. ఇట్లుండగా, కేవలవాయ్వాదులనుండే తేజస్సు మొదలైనవి ఉత్పత్తిని పొందుచున్నవని మీరు చెప్పుట యుక్తము కాదు. కనుక, ఈ అధికరణము వచ్చుటకు ప్రసక్తియేలేదు. – పూర్వపక్షానుత్థానాత్ అనారమ్భణీయమ్.

ఈ ఆక్షేపమునకు చెప్పబడు సమాధానము– ఆత్మన ఆకాశస్సంభూతః అని ఒక కార్యమునకు మాత్రము –

తత్తద్వస్తున ఇతి। కుతః? తేజస్తావత్ అతః – మాతరిశ్వన ఏవోత్పద్యతే। "వాయోరగ్నిః" (తై.ఆర.1) ఇతిహ్యేహ ॥ 10 ॥

॥ పూ.సూ. ॥ ఆపః ॥ 2-3-11 ॥

ఆపోపి అతః – తేజ ఏవోత్పద్యన్తే। "అగ్నేరాపః" (తై.ఆ.1-2), తదపోసృజత" (ఛాం.6-2-4) ఇతి హ్యేహ॥ 11 ॥

॥ పూ. సూ. ॥ పృథివీ ॥ 2-3-12 ॥

పృథివీ (అతః?) అద్భ్యః ఉత్పద్యతే। "అద్భ్యః పృథివీ"(తై.ఆనం.1-2), "తా అన్నమసృజన్త"(ఛాం.6-2-4) ఇతి హ్యేహ॥ 12 ॥

నన్వన్నశబ్దేన కథం పృథివ్యభిధీయతే? అత ఆహ –

అనగా ఆకాశమునకు మాత్రము బ్రహ్మమునుండి ఉత్పత్తిని చెప్పి తరువాత పూర్వతత్త్వమునుండి తరువాతి తత్త్వము ఉత్పత్తిని పొందును అని చెప్పుటచే అనగా వాయోరగ్నిః, అగ్నేరాపః అద్భ్యః పృథివీ అని వరుసగా సృష్టిని చెప్పియున్నందున ఆకాశము మాత్రము పరమాత్మనుండి పుట్టెను. మిగతావి వాటివాటి పూర్వతత్త్వములనుండి పుట్టుననియే చెప్పవలెను, శ్రుతియే అట్లు చెప్పియున్నదని పూర్వపక్షి అభిప్రాయము. కాశకృత్స్నులును, అంతర్యామి బ్రాహ్మణమును, పరమాత్మకు సర్వము శరీరమని చెప్పియుండుటయు. "తత్ సృష్ట్వా తదేవానుప్రావిశత్" అని జగత్తును సృష్టించినతరువాత అనుప్రవేశము చేసినట్లు చెప్పుచున్నది. "తత్తేజ ఐక్షత", "తా ఆప ఐక్షన్త" అని ఈక్షాపూర్వకముగా అనగా సంకల్పపూర్వకముగా సృష్టి చెప్పబడియుండుట అచేతనములకు కుదరదని గౌణేక్షణముతో నిర్వహించుచున్నారు. "తం పృథివీ అబ్రవీత్" అని గౌణప్రయోగమును చూచుచున్నాము గదా! సర్వమును పరమాత్మనుండియే సృష్టింపబడినదని పరంపరయా సృష్టింపబడుట చెప్పబడినదని గ్రహించవలెనని పూర్వపక్షి ఆశయము. కనుక పూర్వపక్షము స్థిరముగా నిలబడుచుండుటచే ఈ అధికరణమునకు ఉత్పత్తి సిద్ధించుచున్నదని అతడి అభిప్రాయము. 10.

॥ పూ.సూ.॥ ఆపః ॥ 2-3-11 ॥

సూత్రార్థము:– ***ఆపః***= జలతత్త్వముకూడ, (***అతః***–ముందరి తత్త్వమగు అగ్నినుండియే సృష్టింపబడినది) (***తథా ఆహ హి***=శ్రుతి అట్లే చెప్పుచున్నది గదా!)

వెనుకటి సూత్రమునుండి "అతః తథాహి ఆహ" అను పదములను అనుషంగము చేసుకొనవలెను. అనగా ఈ సూత్రములోకూడ ఆ పదములను చేర్చుకొని అర్థమునుచెప్పవలెను. అనగా, ఆపః–జలములును, అతః– తేజస్సు నుండియే సృష్టములగుచున్నవి. "అగ్నేరాపః"(తై.ఆ. 1), "తదపో అసృజత" (ఛాం. 6–2–3) అనిగదా శ్రుతి చెప్పుచున్నది.

॥ పూ.సూ.॥ పృథివీ ॥ 2-3-12 ॥

సూత్రార్థము:– ***పృథివీ***= పృథ్వీతత్త్వముకూడ, (***అతః***–ముందరిదగు జలతత్త్వమునుండియే సృష్టింపబడినది) (***తథా ఆహ హి***=శ్రుతి అట్లే చెప్పుచున్నది గదా!)

ఈ సూత్రంలోకూడా "అతః తథాహి ఆహ" అనే పదములను అనుషంగించుకొనవలెను. అనగా చేర్చుకొని అర్థమును చెప్పుకొనవలెను. పృథివీ– పృథివి అప్‌లనుండి సృష్టింపబడుచున్నది. "అద్భ్యః పృథివీ" (తై.ఆనం. 1–2), "తా అన్నమసృజన్త"(ఛాం. 6–2–4) అప్‌లు అన్నమును అనగా పృథివిని సృష్టించుచున్నవి అనిగదా శ్రుతులు చెప్పుచున్నవి!

అయ్యా అన్నశబ్దము పృథివిని ఎట్లు చెప్పును? అన్నచో సమాధానమును చెప్పుచున్నారు.

॥ పూ.సూ. ॥ అధికారరూపశబ్దాన్తరేభ్యః ॥ 2-3-13 ॥

మహాభూతసృష్ట్యధికారాత్ పృథివ్యేవాన్నశబ్దేన ఉక్తేతి ప్రతీయతే। అదనీయస్య సర్వస్య పృథివీవికారత్వాత్ కారణే కార్యశబ్దః। తథా వాక్యశేషే భూతానాం రూపసంశబ్దేన "యదగ్నే రోహితం రూపం తేజసస్తద్రూపం, యచ్ఛుక్లం తదపాం, యత్ కృష్ణం తదన్నస్య" (ఛాం.6-4-1) ఇతి అప్తేజసోః సజాతీయమేవాన్నశబ్దవాచ్యం ప్రతీయతే। శబ్దాన్తరం చ సమానప్రకరణే , "అగ్నేరాపః, అద్భ్యః పృథివీ"(తై.ఆనం.1-2) ఇతి శ్రూయతే। అతః పృథివ్యేవాన్నశబ్దేనోచ్యత ఇతి అద్భ్య ఏవ పృథివీ జాయతే। ఉదాహృతాస్తేజః ప్రభృతయః ప్రదర్శనార్థాః। మహదాదయోపి స్వానన్తరవస్తున ఏవోత్పద్యన్తే యథా శ్రుతి అభ్యుపగమావిరోధాత్। "ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చ। ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ"(ముం.2-1-3), "తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే"(ముం.1-1-9), "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సమ్భూతః।"(తై.), "తత్ తేజోఽసృజత"(ఛాం.6-2-3) ఇత్యాదయో బ్రహ్మణః పరమ్పరయా కారణత్వేప్యుపపద్యన్త ఇతి ॥ 13॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే-

॥ పూ.సూ. ॥అధికారరూప శబ్దాన్తరేభ్యః ॥ 2-3-13 ॥

సూత్రార్థము:- *అధికారరూప శబ్దాన్తరేభ్యః*= (పంచభూతముల సృష్టిని) ప్రస్తావించినందునను, (అన్నమునకు కృష్ణత్వము) చెప్పుటచేతను, వేరొక శ్రుతివాక్యముచేతను కూడ (పృథ్వియే అన్నమనబడుచున్నది అని తెలియుచున్నది)

అధికారః- ప్రస్తావః- మహాభూతసృష్టి ప్రస్తావముండుటచే పృథివియే అన్నశబ్దముచే చెప్పబడుచున్నది. అదనీయం- భుజింపబడు నదంతయు పృథివియొక్క వికారమే గనుక, కారణమును చెప్పవలసిన చోట కార్యమును చెప్పి యున్నది. ఈవిధముగానే వాక్యశేషములో భూతములకున్న రూపములను గురించి చెప్పుచు, "యదగ్నే రోహితం రూపం, తేజసః తద్రూపం", "యచ్ఛుక్లం తదపామ్", "యత్ కృష్ణం తదన్నస్య"(ఛాం. 6-4-1) అని అప్, తేజస్సులకు సజాతీయతవలెనే అన్నశబ్దముచేత పృథివియే చెప్పబడుచున్నది అని తెలియుచున్నది. శబ్దాంతరముకూడ ఉన్నది తైత్తిరీయోపనిషత్తులో సృష్టిని గురించి చెప్పునపుడు "అగ్నేరాపః అద్భ్యః పృథివీ" (తై.ఆ. 1-2) అని చెప్పియుండుట గమనీయము. కనుక అన్నశబ్దముచే పృథివియే చెప్పబడుచున్నదనుటచే అప్పులనుండియే (జలములనుండియే) పృథివి సృష్టమగుచున్నది. వెనుక చెప్పబడిన తేజఃప్రభృతుల ఉత్పత్తిని గురించి చెప్పినవి అన్నియు ప్రదర్శనార్థము. అనగా మహదాదులును వాటివాటికి పూర్వపూర్వమున్న వస్తువులనుండే పుట్టుచున్నవి. శ్రుతిలో ఉన్నట్లుగా ఒప్పుకొనుటచే విరోధమేమియును లేదు. బ్రహ్మమునుండి సాక్షాత్తుగనే సృష్టమైనదని చెప్పుట ఎట్లనగా, "ఏతస్మాత్ జాయతే ప్రాణః మనస్సర్వేన్ద్రియాణి చ ఖం వాయు ర్జ్యోతి రాపః పృథివీ విశ్వస్య ధారిణీ" (ముం. 2-1-3) (పరమాత్మనుండి ప్రాణము, మనస్సు, ఇంద్రియములు, ఆకాశము, వాయువు, తేజస్సు, జలములు, ప్రపంచమును ధరించుచున్న పృథివి పుట్టుచున్నవి.) "తస్మాదేతత్ బ్రహ్మనామరూపం అన్నం చ జాయతే", "తస్మాద్వా ఏతస్మాదాత్మనః ఆకాశస్సమ్భూతః", "తత్తేజోసృజత" (ఛాం,6-2-3) మొదలైన వాక్యములు సాక్షాత్తుగా కొన్నింటికి కారణముగను, ఇతరములకే పరంపరగను కారణమగుచున్నది అని చెప్పినందునను ఉపపన్నమగుచున్నది. 13

ఇంతవరకును చెప్పబడిన నాలుగు సూత్రములును పూర్వపక్షసూత్రములు. ఇక సిద్ధాంతము చెప్పబడుచున్నది.

॥సి.సూ.॥ తదభిధ్యానాదేవ తు తల్లిఙ్గాత్ సః ॥ 2-3-14

తుశబ్దాత్ పక్షః వ్యావృత్తః। మహదాదికార్యాణామపి తత్తదనన్తరవస్తుశరీరకః స ఏవ పురుషోత్తమః కారణమ్। కుతః? తదభిధ్యానరూపాత్ తల్లిఙ్గాత్ । అభిధ్యానమ్ - బహుస్యామితి సఙ్కల్పః । "తత్ తేజ ఐక్షత, బహు స్యాం ప్రజాయేయేతి", "తా ఆప ఐక్షన్త, బహ్వ్యః స్యామ ప్రజాయేమహి"(ఛాం.6-2-4) ఇతి ఆత్మనో బహుభవనసఙ్కల్ప-రూపేక్షణశ్రవణాత్ మహదహఙ్కారాకాశాదీనామపి కారణానాం తథావిధేక్షాపూర్వకైవ స్వకార్యసృష్టిరితి గమ్యతే। తథావిధం చేక్షణం తత్తచ్ఛరీరకస్య పరస్యైవ బ్రహ్మణ ఉపపద్యతే। శ్రూయతే చ సర్వశరీరకత్వేన సర్వాత్మకత్వం పరస్య బ్రహ్మణః అన్తర్యామిబ్రాహ్మణే, "యః పృథివ్యాం తిష్ఠన్.... యోఽప్సుతిష్ఠన్....యస్తేజసి తిష్ఠన్...యో వాయౌ తిష్ఠన్...యః ఆకాశే తిష్ఠన్" (బృ.5-7) ఇత్యాది। సుబాలోపనిషది చ "యస్య పృథివీ శరీరమ్" ఇత్యారభ్య, "యస్యాహఙ్కారః శరీరం.... యస్య బుద్ధిః శరీరమ్.... యస్యావ్యక్తం శరీరమ్" ఇత్యాది॥

॥ సి.సూ.॥ తదభిధ్యానాదేవ తు తల్లిఙ్గాత్ సః ॥ 2-3-14 ॥

సూత్రార్థము:- ***తదభిధ్యానాత్ తు***= తానే అనేకముగా అగుగాక అని సంకల్పించుట అను, ***తల్లిఙ్గాత్*** = పరమాత్మచిహ్నము చేతనే, ***సః ఏవ***= (తరువాత సృష్టింపబడుమహత్తు మొదలగు కార్యవస్తువులకు కూడ ప్రత్యక్షకారణమైనవాడు) పరమాత్మయే.

తు శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. అనగా మహదాది కార్యములకును వాటికి ముందున్న వస్తువులను శరీరములుగా గల, స ఏవ- పురుషోత్తముడే కారణము. ఎందుకనగా, "తదభిధ్యానరూపాత్ తల్లిఙ్గాత్" - అభిధ్యానం - బహుస్యామ్ -అనేకములుగా అగుదును అను సంకల్పము. "తల్లిఙ్గమ్ - పరమాత్మయొక్క లింగములు. తేజఃప్రభృతుల ఈక్షణశ్రవణాత్ - "తత్తేజ ఐక్షత బహుస్యాం ప్రజాయేయ" (ఆ తేజస్సు అనేకములుగా అగుదును అని సంకల్పించినది) "తా ఆప ఐక్షన్త బహ్వ్యః స్యామ ప్రజాయేమ హి" (ఆ జలములు అనేకములుగా అగుదుము అని సంకల్పించినవి) అని తేజస్సు మొదలైనవాటిలో పరమాత్మయొక్క బహుభవనసంకల్పరూప ఈక్షణము చెప్పబడియుండుటచేత పరమాత్మశరీరములైన మహత్తు, అహంకారము, ఆకాశాదులకును సర్వశాఖాప్రత్యయన్యాయముచే ఈక్షాపూర్వకముగానే స్వకార్యసృష్టి చెప్పబడినదిగా గ్రహించవలెను. అటువంటి ఈక్షణము ఆయా శరీరములను గల పరబ్రహ్మమునకుమాత్రమే తగియున్నది. "యః పృథివ్యాం తిష్ఠన్, యో అప్సు తిష్ఠన్, యః తేజసి తిష్ఠన్, యో వాయౌ తిష్ఠన్" (బృ.5-7)వంటి అంతర్యామిబ్రాహ్మణవాక్యములు పరమాత్మ సర్వశరీరరకునిగా ఉన్నందున అతడికి సర్వాత్మకత్వమును చెప్పియున్నవి.

ఈక్షాపూర్వకసృష్టి తేజస్సు మొదలైనవాటికే శ్రుతి చెప్పుచున్నది. మహదాదులకు చెప్పలేదు. కనుక, వాటికిన్ని ఈక్షాపూర్వకసృష్టి సిద్ధించుటకొఱకు వాటి కారణములును, పరమపురుషశరీరములే అనునది సుబాలోపనిషత్తు చెప్పుచున్నది. అనగా, "యస్య పృథివీ శరీరం" అని ఆరంభించి, "యస్య అహంకారః శరీరమ్, యస్య బుద్ధిః శరీరమ్"(7) మొదలైన వాక్యములు చెప్పుచున్నవి. 14.

అయ్యా! "ఏతస్మాజ్జాయతే ప్రాణః మనస్సర్వేన్ద్రియాణి చ" (ముం.2-1-3) మొదలైన శ్రుతులలో పరమాత్మనుండి సాక్షాత్తుగనే ప్రాణము మొదలైనవి సృష్టింపబడినవని చెప్పబడియున్నదని చెప్పితిరి గదా! పరంపరగా సృష్టములు అని

యచ్చోక్తమ్, "ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేన్ద్రియాణి చ" (ముం.2-1-3) ఇత్యాదిషు శ్రూయమానా బ్రహ్మణః ప్రాణాదిసృష్టిః పరమ్పరయాప్యుపపద్యత ఇతి; అత్రోచ్యతే –

॥ సి.సూ.॥ విపర్యయేణ తు క్రమోఽత ఉపపద్యతే చ ॥ 2-3-15 ॥

తుశబ్దోఽవధారణార్థః । అవ్యక్తమహదహఙ్కారాకాశాదిక్రమాద్విపర్యయేణ యః సర్వేషాం కార్యాణాం బ్రహ్మానన్తర్యరూపః క్రమః, "ఏతస్మాజ్జాయతే ప్రాణః" ఇత్యాదిషు ప్రతీయతే, స చ క్రమస్తత్తద్రూపాద్బ్రహ్మణః తత్తత్కార్యోత్పత్తేరేవోపపద్యతే । పరమ్పరయా కారణత్వే హి ఆనన్తర్యశ్రవణముపరుధ్యేత । అతః "ఏతస్మాజ్జాయతే" ఇత్యాదికమపి సర్వస్య బ్రహ్మణః సాక్షాత్సమ్భవోత్తమ్భనమ్॥ 15

॥ సి.సూ. ॥ అన్తరా విజ్ఞానమనసీ క్రమేణ తల్లిఙ్గాదితి చేన్నావిశేషాత్ ॥ 2-3-16 ॥

విజ్ఞానసాధనత్వాత్ ఇన్ద్రియాణి విజ్ఞానమిత్యుచ్యన్తే। యదుక్తమ్ "ఏతస్మాజ్జాయతే" ఇత్యాదినా సర్వస్య బ్రహ్మణో ఽనన్తరకార్యత్వం శ్రావ్యతే; అతశ్చానేనవాక్యేన సర్వస్య సాక్షాద్బ్రహ్మణ ఉత్పత్తిరభిధ్యానలిఙ్గావగతా ఉత్తభ్యత ఇతి;

అర్థమును చెప్పుటలో దోషమేమియు లేదుగదా! అన్నచో, దానికి సమాధానము చెప్పుచున్నారు.

॥ సి.సూ.॥ విపర్యయేణ తు క్రమః అతః ఉపపద్యతే చ ॥(2-3-15)

సూత్రార్థము:– **విపర్యయేణ**=(ఏతస్మాత్ జాయతే ప్రాణః అని ఆరంభమగు వేదవాక్యమందు–వాక్యాంతరములలో అవ్యక్తము, మహత్తు, అహంకారము, ఆకాశము అని పరంపరగా సృష్టింపబడినవని చెప్పిన క్రమమునకు) వ్యతిరేకముగా, **క్రమః చ**= (బ్రహ్మమునుండి సమస్తము ప్రత్యక్షముగా సృష్టింపబడెను అని చెప్పు)క్రమము, **అతః తు**= తరువాతి తత్త్వములను శరీరముగాగల బ్రహ్మమునుండియే ప్రత్యక్షముగా సృష్టింపబడినవని గ్రహించిననే, **ఉపపద్యతే**= కుదురును.

సూత్రములోనున్న తుశబ్దమునకు ఏవ అని అర్థముచెప్పవలెను. "స్యుః, ఏవ, తు, పునః వై చ ఇత్యవధారణవాచినః" అని నిఘంటు చెప్పుచున్నది. విపర్యయేణ క్రమః – పూర్వపక్షి పరంపరగా చెప్పిన అవ్యక్తము, మహత్, అహంకారము, ఆకాశాది క్రమమునుండి సృష్టింపబడుతున్నట్లు గ్రహించుక్రమముగా సమస్తకార్యములును బ్రహ్మమునుండి సృష్టములగు చున్నవను క్రమము "ఏతస్మాజ్జాయతే ప్రాణః..." వంటివాక్యములనుండి తెలియుచున్నది. అతః– కనుక, ఈ క్రమమనేది ఆయా కారణములైయున్న బ్రహ్మమునుండే ఆయా కార్యములు సృష్టింపబడుతున్నవి అని చెప్పిననే ఉపపన్నమగును. పరంపరగా కారణమని చెప్పినచో సాక్షాత్తుగా సృష్టింపబడుతున్నట్లుగా చెప్పబడియుండుటకు వ్యతిరిక్తముగా అడ్డుకొనబడును. కనుక ఏతస్మాత్ జాయతే ప్రాణాః, ఏతస్మాత్ మనో జాయతే, ఏతస్మాత్ ఆకాశః జాయతే అన్నచోట బ్రహ్మమునుండి ప్రత్యక్షంగా సృష్టమగుచున్నవని చెప్పటం స్వరసమైనది. 15.

సి.సూ॥ అన్తరా విజ్ఞానమనసీ క్రమేణ తల్లిఙ్గాత్ ఇతి చేత్ న అవిశేషాత్ ॥ 2-3-16 ॥

సూత్రార్థము:– **అన్తరా**=(భూతప్రాణములకు)మధ్యను, **విజ్ఞానమనసీ**= ఇంద్రియములు, మనస్సు, **క్రమేణ**= వరుసగా(సృష్టింపబడినవి) **తల్లిఙ్గాత్**= పంచభూతములు క్రమముగా సృష్టింపబడుటను చూపిన చిహ్నములు ఉండినందున, **ఇతి చేత్**= అనినచో, **న**= అది కుదరదు. **అవిశేషాత్**= (ఏతస్మాజ్జాయతే అను పదములు, ప్రాణః మొదలైన ఒక్కొక్క పదముతో అన్వయించుటయందు) తేడా లేనందున.

– తన్నోపపద్యతే; క్రమవిశేషపరత్వాదస్య వాక్యస్య; అత్రాపి సర్వేషాం క్రమప్రతీతేః । ఖాదిషు తావత్ శ్రుత్యన్తరసిద్ధః క్రమోऽత్రాపి ప్రతీయతే। తైః సహ పాఠలిఙ్గాత్ భూతప్రాణయోరన్తరాలే విజ్ఞానమనసీ అపి క్రమేణోత్పద్యతే ఇతి ప్రతీయతే । అతః సర్వస్య సాక్షాత్ బ్రహ్మణ ఏవ సంభవస్యోత్తమ్భకనమిదం వాక్యం న భవతీతి చేత్ –తన్న; అవిశేషాత్ – "ఏతస్మాజ్జాయతే ప్రాణః" ఇత్యనేనావిశేషాత్ విజ్ఞానమనసోః ఖాదీనాం "ఏతస్మాజ్జాయతే" ఇత్యనేన సాక్షాత్సమ్భవరూపసంబన్ధస్యాభిధేయస్య సర్వేషాం ప్రాణాది పృథివ్యన్తానా మవిశిష్టత్వాత్ స ఏవ విధేయః; న క్రమః। శ్రుత్యన్తరసిద్ధక్రమవిరోధాచ్చ నేదం క్రమపరమ్। "పృథివ్యప్సు ప్రలీయతే" (సుబా.2) ఇత్యారభ్య "తమః ఏకీభవతి" ఇత్యన్తేన క్రమాన్తరప్రతీతేః । అతోऽవ్యక్తాదికశరీరకాత్ పరస్మాత్ బ్రహ్మణ ఏవ సర్వకార్యాణాముత్పత్తిః। తేజఃప్రభృతయశ్చ

విజ్ఞానసాధనముగా అనగా జ్ఞానము కలుగుటకు పరికరములుగా నుండుటచే ఇంద్రియములను విజ్ఞానము అని చెప్పుచున్నారు. అయ్యా! "ఏతస్మాజ్జాయతే" అని చెప్పియుండుటచేత బ్రహ్మమునుండే సర్వమునకును ఉత్పత్తి చెప్పబడుచున్నది. సమస్తమునకు సాక్షాత్తుగా బ్రహ్మమునుండే ఉత్పత్తి అని అభిధ్యానరూపలింగముచేత తెలియుచున్నది. అది ఏతస్మాత్ జాయతే అనే వాక్యముచేత జ్ఞాపనము చేయబడుచున్నది అని మీరు చెప్పుట సరికాదు. క్రమవిశేషపరముగా ఈ వాక్యముండునట్లు సృష్టివాక్యము ఉత్పత్తిక్రమమును చెప్పుచున్నది. ఇతరములైన ఉపనిషత్తులలోని శ్రుతులలో చెప్పబడియున్నదనిగాదు. ఈ శ్రుతిలోకూడ– అత్రాపి, "ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ" అని క్రమము తెలియచెప్ప బడుచున్నది. ఈ క్రమం తైత్తిరీయంలో "ఆకాశాద్వాయుః వాయోరగ్నిః, అగ్నేరాపః, అద్భ్యః పృథివీ" (తై.ఆ. 1–2) అని చెప్పబడియుండుట (ఆకాశంమొదలైనవాటితో కూడ) అనుసరించియున్న కారణముచేత ఆకాశాది భూతములకున్నూ ప్రాణమునకును మధ్యలో విజ్ఞానమున్నూ (ఇంద్రియములుకూడా) మనస్సున్నూ క్రమంగా సృష్టింపబడినవని తెలియు చున్నది. అనగా, తైస్సహపాఠలిఙ్గాత్– అగ్ర్యప్రాయన్యాయాత్ – అగ్ర్యప్రాయన్యాయమనగా "బాహుల్యానురోధాత్ ఇతరత్ నేయమితి" – ఆకాశాదుల క్రమము చెప్పబడియుండుటచే వేరుస్థలములలోకూడ క్రమము చెప్పవలెను అని అర్థము. కనుక, అన్నింటికిని బ్రహ్మమునుండియే సాక్షాత్ ఉత్పత్తి అనుటకు ఈ వాక్యము ఉత్తమ్భనముకాదన్నచో, "తన్న అవిశేషాత్" – "ఏతస్మాజ్జాయతే ప్రాణః" అని ప్రాణమువిషయములో అన్వయించుచున్నది. ఇందులో విరోధము ఏమియు లేదు. అనగా ఏతస్మాజ్జాయతే అన్న వాక్యముచే చెప్పబడిన సాక్షాత్ సంభవరూపమైన సంబంధము ప్రాణము మొదలు పృథివీపర్యంతము అన్నింటికిని అవిశిష్టత్వాత్– సామాన్యముగా – ఉండుటచే అదియే ఇచ్చట విధింపబడుచున్నది. ఇచ్చట క్రమము చెప్పబడలేదు. శ్రుత్యంతరములో చెప్పబడియున్న క్రమమునకు విరోధము వచ్చినందునను ఇచ్చట క్రమము చెప్పబడలేదు. ప్రాణము వాయువుయొక్క కార్యము. వాయువు ఆకాశమునుండి సృష్టింపబడినది. భూతములకు ముందు ప్రాణము మొట్టమొదట సృష్టింపబడినట్లు చెప్పు క్రమము ఉపపన్నము కానేరదు. కనుక క్రమము చెప్పబడలేదు. "పృథివీ అప్సు ప్రలీయతే" (సు. 2) అని ఆరంభించి, "తమః పరే ఏకీ భవతి" అంతవరకూ వేరు క్రమము చెప్పబడి యుండుటచే అవ్యక్తాదిశరీరకుడైన పరమాత్మనుండియే అన్ని కార్యములును సృష్టింపబడినవి.

కాని, వ్యవహితకార్యములకును బ్రహ్మమునుండియే ఉత్పత్తి అన్నచో, "వాయోరగ్నిః, అగ్నేరాపః అద్భ్యః పృథివీ" అని తేజఃప్రభృతి శబ్దములను చెప్పి, వాటినుండి ఉత్పత్తియగుచున్నదని చెప్పుట ఎందులకు? అన్నచో, తేజఃప్రభృతిశబ్దములు తదాత్మభూతమైన బ్రహ్మమును చెప్పుచున్నవి. అనగా, వాయురూపమైన బ్రహ్మమునుండియే అగ్నిరూపబ్రహ్మము ఉత్పత్తి పొందినది. అగ్నిరూపబ్రహ్మమునుండి అప్‌రూపబ్రహ్మము వచ్చినది, అప్‌రూపబ్రహ్మము

శబ్దాస్తదాత్మభూతం బ్రహ్మైవాభిదధతి॥16॥

నన్వేవం సర్వశబ్దానాం బ్రహ్మవాచిత్వే సతి, తైస్తైః శబ్దైః తత్తద్వస్తువ్యపదేశో వ్యుత్పత్తిసిద్ధ ఉపరుద్ధ్యేత; తత్రాహ –

సి.సూ॥ చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్ తద్వ్యపదేశో భాక్తస్తద్భావభావిత్వాత్ ॥ 2-3-17 ॥

తు శబ్దః చోదితాశఙ్కానివృత్త్యర్థః నిఖిలజఙ్గమస్థావరవ్యపాశ్రయః తత్తచ్ఛబ్దవ్యపదేశః భాక్తః– వాచ్యైకదేశే భజ్యత ఇత్యర్థః। సమస్తవస్తుప్రకారిణో బ్రహ్మణః ప్రకారభూతస్తుగ్రాహిప్రత్యక్షాదిప్రమాణవిషయత్వాత్ వేదాన్తశ్రవణాత్ ప్రాక్

నుండి పృథివీరూపబ్రహ్మము సృష్టమయ్యెనని అర్థమును చెప్పవలెను. 16.

"నను ఏవం రూపసర్వశబ్దానాం బ్రహ్మవాచిత్వే సతి" – ఈ విధముగా అన్నిశబ్దములును బ్రహ్మమునే చెప్పుచున్నవన్నచో ఆయా శబ్దములు ఆయా వస్తువులను చెప్పుచున్నవి అను వ్యుత్పత్తిసిద్ధత అడ్డుకొనబడునుగదా! అను ఆక్షేపము రాగా చెప్పుచున్నారు –

॥ సి.సూ.॥ చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్ తద్వ్యపదేశో భాక్తః తద్భావభావిత్వాత్ ॥2-3-17॥

సూత్రార్థము:– ***(1)తద్భావభావిత్వాత్=*** బ్రహ్మము (అంతర్యామిగా)నున్న పిదప ఏర్పడినందున, ***చరాచర వ్యపాశ్రయః తద్వ్యపదేశస్తు***= చరాచరములను గురించిన పదములు పరమాత్మపర్యన్తముగా (వేదాంతులు) నిశ్చయించి చెప్పుట, ***అభాక్తః స్యాత్***= ముఖ్యముగనే అగును.

(2) ***తద్భావభావిత్వాత్***= ప్రకారిని తెలుసుకొనిన పిదపనే, ప్రకారమును చెప్పు పదము ప్రకారిని నిశ్చయించి చెప్పునది కానేరదు గనుక, ***చరాచరవ్యపాశ్రయః తద్వ్యపదేశః తు***= చరాచరములను గురించిన (లౌకికుల) ఆయా వ్యవహారపు అలవాట్లు, ***భాక్తః స్యాత్***= అముఖ్యమే యగును.

సూత్రములోనున్న తు శబ్దము వెనుక చెప్పిన ఆక్షేపమును పరిహరించుచున్నది. "యత్ర శబ్దస్య వాచకశక్తిః తత్ర వ్యుత్పత్తిరస్తి" – అనగా, ఘటశబ్దము కంబుగ్రీవాదులున్న వస్తువును బోధించు శక్తిగలది. అదేవిధముగా, చరాచరవ్యపాశ్రయః– నిఖిలజఙ్గమస్థావరములను చెప్పుచున్న, తద్వ్యపదేశః –ఆయా జంగమస్థావరవాచకశబ్దము, భాక్తః– గౌణము, ముఖ్యము కాదు. వాచ్యైకదేశే భజ్యతే –వాక్యమును సంపూర్ణముగా చెప్పకుండ, సగములో త్రుంచివేసి, చెప్పుచున్నది అని అర్థము– జంగమస్థావరములనే తత్తదంతర్యామిపరమాత్మపర్యన్తము అని చెప్పక, జంగమస్థావరములను మాత్రమే సాక్షాత్తుగా చెప్పుట గౌణము. ముఖ్యము కాదు. ప్రకారవాచకశబ్దములన్నియు, ప్రకారిపర్యంతము చెప్పునని పూర్వమీమాంసలో ఇదివరకే నిర్ణయించబడింది. ప్రకృతమున సమస్తవస్తువులను శరీరముగాగలది బ్రహ్మము. కనుక, లోకములోని చరాచరములను చెప్పు శబ్దములన్నియు, వాటికి ప్రకారియై అంతర్యామిగానున్న బ్రహ్మమునే చెప్పును అని చెప్పవలెను. అనగా, దేవదత్తుడు అను శబ్దము, దేవదత్తశరీరక పరమాత్మను చెప్పునదిగా చెప్పవలెను. చంపకవృక్షం అనగా, తచ్ఛరీరకపరమాత్మను చెప్పునని చెప్పవలెను. కాని, ఎక్కడను అట్లు చెప్పుట లేదు. అందుచే ఆయా శబ్దములు బ్రహ్మమును బోధించు శక్తిగలిగినవి కావు అని చెప్పకూడదు. ఎందులకనగా, అది వ్యుత్పత్త్యభావమనునది వాచకత్వాభావ–ప్రయుక్తము కాదు. అపితు, అన్నిచోట్లలోను, ప్రకారప్రకారిభావము ప్రత్యక్షముగా తెలియబడనందున వాచ్యైకదేశమును మాత్రము చెప్పుచు వచ్చుచున్నాము. పూర్తిగా చెప్పకుండ – అనగా పరమాత్మపర్యంతము చెప్పకుండ– విశేషణమును మాత్రము చెప్పుచున్నాము. వేదాన్తకాలక్షేపములు చేయనివారు తమకు, భగవానునికీ శరీరాత్మభావముండుటను

ప్రకార్యప్రతీతేః, ప్రకారిప్రతీతిభావభావిత్వాచ్చ త్పర్యవసానస్య, లోకే తత్తద్వస్తుమాత్రే వాచ్యైకదేశే తే తే శబ్దాః భంక్త్వా భంక్త్వా వ్యపదిశ్యన్తే; అథవా తేజఃప్రభృతిభిః శబ్దైః తత్తద్వస్తుమాత్రవాచితయా వ్యుత్పన్నైః బ్రహ్మణో వ్యపదేశో భాక్తః స్యాత్ – అముఖ్యస్యాదిత్యాశంక్య చరాచరవ్యపాశ్రయస్తు ఇత్యుచ్యతే। చరాచరవ్యపాశ్రయః తద్వ్యపదేశః – తద్వాచిశబ్దః, చరాచరవాచిశబ్దో బ్రహ్మణి అభాక్తః – ముఖ్య ఏవ, కుతః? బ్రహ్మభావభావిత్వాత్ సర్వశబ్దానాం వాచకభావస్య। నామరూపవ్యాకరణశ్రుత్యా హి తథావగతమ్॥ 17 ॥

ఇతి తేజోధికరణమ్॥ 2 ॥

॥ ఆత్మాధికరణమ్ ॥ 2-3-3॥

॥ సి.సూ.॥ నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః ॥ 2-3-18 ॥

వియదాదేః కృత్స్నస్య పరస్మాద్ బ్రహ్మణ ఉత్పత్తిరుక్తా। ఇదానీం జీవస్యాప్యుత్పత్తిరితి, నేతి సంశయ్యతే। కిం

తెలియనివారు గనుక, ఆయా శబ్దములు ఆయా వస్తువులనుమాత్రమే బోధించును అని భావించుదురు. ఈయోజనలో ముందు చెప్పబడు యోజనయొక్క అర్థము "ఆర్థః" – అర్థముచే సిద్ధించుచున్నది.

మరొకవిధముగా కూడ ఆక్షేపపరిహారములు చెప్పబడుచున్నవి. అనగా, తేజస్ మొదలైన శబ్దములు ఆయా వస్తుమాత్రవాచితయా – ఆయావస్తువులను మాత్రము చెప్పుటచేత, అవి బ్రహ్మమును చెప్పుచున్నవి అనుట భాక్తః స్యాత్ – గౌణమగును, అముఖ్యములు ముఖ్యముకాదు అను ఆక్షేపమునకు, పరిహారమును చరాచరవ్యపాశ్రయస్తు అని ప్రసాదించుచున్నారు. చరాచరవ్యపాశ్రయః – జంగమస్థావరవాచిశబ్దము బ్రహ్మమునందు, అభాక్తః – ముఖ్యమే అగును. ఎందులకనగా – బ్రహ్మభావభావిత్వాత్ – అనగా, బ్రహ్మభావము అనునది బ్రహ్మానుప్రవేశమును చెప్పుచున్నది. తేజఃప్రభృతులు అన్నింటియందును బ్రహ్మము అనుప్రవేశించి యుండుటచే ఆయా వాచకశబ్దములు అన్నియు బ్రహ్మమునే ముఖ్యముగా చెప్పును. "అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" (ఛాం. 6-3-2) అను శ్రుతిచే సర్వవస్తువులలోను అంతర్యామిగా భగవానుడు ఉండును అనునది తెలియవచ్చుచున్నది.

ఈ యోజనలో "సర్వశబ్దానాం బ్రహ్మవాచిత్వే" అని శబ్దములన్నియు బ్రహ్మమునే చెప్పునను విషయమున ప్రమాణోపన్యాసమైనది శాబ్దముగా, చూపబడినది. వ్యుత్పత్తి విరోధశంకాపరిహారము మాత్రము అర్థముచే సిద్ధించుచున్నది. బ్రహ్మము ఆయావస్తువిశిష్టముగనే యుండుటచే అంతయు బ్రహ్మమునుండే సృష్టింపబడుచున్నది అని చెప్పుటకూడ ముఖ్యమగును.

తేజోధికరణము సమాప్తము.

॥ ఆత్మాధికరణము॥ 2-3-3 ॥

సంగతి: ఏకవిజ్ఞానేన – పరమాత్మ నొక్కనిని తెలుసుకొనినచో సర్వము తెలిసినదగును అని చెప్పబడిన సర్వవిజ్ఞానప్రతిజ్ఞానుపపత్తిని పరిహరించుటకు వియదాది అచిత్ప్రపంచమునకు బ్రహ్మకార్యత అనునది వెనుక అధికరణములో చెప్పబడి స్థాపింపబడినది.

ఈ అధికరణములో ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞానుపపత్తి పరిహారము కొరకు జీవునికిగూడ వియదాదులకు వలెనే ఉత్పత్తియొక్క ప్రసక్తి రాగా, దానిని శ్రుతివిరోధముచే నిషేధించి ప్రకారాంతరముచే వేరువిధముగా బ్రహ్మకార్యతను

యుక్తమ్? అస్తీతి । కుతః? ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపత్తేః, ప్రాక్సృష్టేరేకత్వావధారణాచ్చ। వియదాదేరివ జీవస్యాప్యుత్పత్తివాదిన్యః శ్రుతయశ్చ సన్తి, "యతః ప్రసూతా జగతః ప్రసూతీ తోయేన జీవాన్ వ్యససర్జ భూమ్యామ్" (తై.ఆం.1-1), "ప్రజాపతిః ప్రజా అసృజత" (యజు.2అష్ట), "సన్మూలాః సోమ్యేమాః సర్వాఃప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః" (ఛాం.6-8-4), "యతో వా ఇమాని భూతాని జాయన్తే"(తై.ఆనం) ఇతి। ఏవం సచేతనస్య జగతః ఉత్పత్తివచనాత్ జీవస్యాప్యుత్పత్తిః ప్రతీయతే । న చ వాచ్యమ్ - బ్రహ్మణో నిత్యత్వాత్ తత్త్వమస్యాదిభిశ్చ జీవస్య బ్రహ్మత్వావగమాత్ జీవస్య నిత్యత్వమితి। "ఐతదాత్మ్య మిదం సర్వమ్"(ఛాం.6-8-7), "సర్వం ఖల్విదం బ్రహ్మ" (ఛాం.3-14-1) ఇత్యేవ మాదిభిః వియదాదేరపి బ్రహ్మత్వావగమాత్ తస్యాపి నిత్యత్వప్రసక్తేః। అతో జీవోఽపి వియదాదివదుత్పద్యత ఇతి।

ఉపపాదించుచున్నారు.

విషయము- జీవాత్మయొక్క ఉత్పత్తినిగురించినది.

సంశయము- వియదాదులవలెనే జీవునికికూడ ఉత్పత్తి ఉన్నదా? లేదా?

సంశయమునకు కారణము:- "తోయేన జీవాన్ వ్యససర్జ భూమ్యామ్"(తై.అం. 1-1) అని జీవుని సృష్టించి నట్లుగా శ్రుతి చెప్పుటచే జీవునకును ఉత్పత్తి యున్నదని తెలియుచున్నది. "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" అను శ్రుతిచే జీవునికి ఉత్పత్తి లేదని తెలియవచ్చుచున్నది. వీటిలో ఏ పక్షము యుక్త్యనుసారముగానున్నదని తెలియనివానికి సంశయము కలుగుచున్నది.

॥ సి.సూ.॥ నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః ॥ 2-3-18 ॥

సూత్రార్థము:- ***ఆత్మా***= ఆత్మ అనునది, న= సృష్టింపబడలేదు, ***శ్రుతేః***= శ్రుతి అట్లు చెప్పుటచేతనున్నూ, ***తాభ్యః***= ఆ శ్రుతులనుండియే, ***నిత్యత్వాత్ చ***= ఆత్మ యనునది నిత్యమైనది అని స్పష్టమగుటచేతనున్నూ.

పూర్వపక్షివాదము:- జీవునికికూడ ఉత్పత్తి యుండును. ఎందుకనగా, ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞ యొక్క ఉపపత్తికొరకును, సృష్టికి పూర్వము "ఏకమేవాసీత్" అని ఏకత్వావధారణముచేతను, జీవునికి ఉత్పత్తియున్నదని చెప్పు చున్నాము. వియదాదులకువలె జీవునికిని ఉత్పత్తి యున్నదని ఎన్నో శ్రుతులు చెప్పుచున్నవి. అవి యేవనగా - "యతః ప్రసూతా జగతః ప్రసూతీ తోయేన జీవాన్ వ్యససర్జ భూమ్యామ్" (తై.ఆం. 1-1)- అను శ్రుతిలో జీవుని జలముతోబాటు సృష్టించెను అనియు, "ప్రజాపతిః ప్రజా అసృజత" (యజు. 2అష్ట)- భగవానుడు ప్రజలను సృష్టించెను అనియు, "సన్మూలాః సోమ్యేమాః సర్వాఃప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః"(ఛాం. 6-8-4)- ఈ సమస్తప్రజలును సచ్ఛబ్దవాచ్యుని కారణముగా గలవారు- అనియు, "యతో వా ఇమాని భూతాని జాయన్తే"(తై.ఆనం)- ఎవనినుండి ఈ భూతములు సృష్టింపబడినవో- అనియు శ్రుతులు చెప్పుచున్నవి. "భూతశబ్దో హి ఆత్మపర్యన్త దేహవచనః" - భూతశబ్దము ఆత్మపర్యన్తమైన దేహమును చెప్పుచున్నది. దేహమును మాత్రము చెప్పుట లేదు. ఇట్లు చేతనులతోకూడిన జగత్తుయొక్క ఉత్పత్తిని శ్రుతి చెప్పియుండుటచే జీవునికిని ఉత్పత్తి యున్నదని తెలియుచున్నది.

బ్రహ్మము నిత్యము- "తత్త్వమసి" ఇత్యాది వాక్యములచే జీవబ్రహ్మైక్యత సిద్ధించుచున్నదిగనుక. "జీవస్య బ్రహ్మత్వావగమాత్" - జీవుడు నిత్యుడు, అతడికి ఉత్పత్తి లభించదు అని చెప్పవలెను అని చెప్పుట యుక్తముకాదు. "ఐతదాత్మ్య మిదం సర్వమ్"(ఛాం. 6-8-7) "సర్వం ఖల్విదం బ్రహ్మ"(ఛాం. 3-14-1) (కంటికి కనబడు చేతనాచేతనాత్మక

ఏవం ప్రాప్తేఽభిధీయతే – నాత్మాశ్రుతేః –ఇతి। నాత్మోత్పద్యతే, కుతః? శ్రుతేః। "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" (కఠ.2–18), "జ్ఞాజ్ఞౌ ద్వావజౌ"(శ్వే.1–9) ఇత్యాదిభిః జీవస్యోత్పత్తి–ప్రతిషేధో హి శ్రూయతే। ఆత్మనో నిత్యత్వం చ తాభ్యః శ్రుతిభ్య ఏవావగమ్యతే, "నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్" (శ్వే.6–13), "అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే" (కఠ.2–18) ఇత్యాదిభ్యః। అతశ్చ, నాత్మోత్పద్యతే॥ కథం తర్హి, ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపద్యతే? జీవస్యాపి కార్యత్వాత్, కార్యకారణయోరనన్యత్వాచ్చ॥ ఏవం తర్హి, వియదాదివత్ ఉత్పత్తిమత్త్వ మఙ్గీకృతం స్యాత్। నేత్యుచ్యతే। కార్యత్వం హి నామ ఏకస్య ద్రవ్యస్య అవస్థాన్తరాపత్తిః, తత్ జీవస్యాప్యస్త్యేవ। ఇయాంస్తు విశేషః – వియదాదేః అచేతనస్య యాదృశోఽన్యథాభావః, న తాదృశో జీవస్య। జ్ఞానసఙ్కోచవికాసలక్షణో జీవస్య అన్యథాభావః, వియదాదేస్తు స్వరూపాన్యథాభావలక్షణః। సేయం స్వరూపాన్యథా–

మైన ఈ ప్రపంచము బ్రహ్మమే) ఇత్యాదిశ్రుతులచేత వియదాదులకున్నూ – ఆకాశాదులకున్నూ బ్రహ్మత్వము సిద్ధించుటచే అచేతనములకును నిత్యత్వము చెప్పవలసి వచ్చును. అందుచే జీవునికి ఆకాశాదులకువలె ఉత్పత్తిని చెప్పవలెను.

ఇక సిద్ధాంతము – "న ఆత్మా ఉత్పద్యతే, కుతః? శ్రుతేః" – ఆత్మయనునది సృష్టింపబడుట లేదు. "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" (ఆత్మయనునది పుట్టుటగాని, మరణించుటగాని పొందదు) అనియు, "జ్ఞాజ్ఞౌ ద్వావజౌ" (శ్వే. 1–9)(సర్వజ్ఞుడైన ఈశ్వరుడును, అజ్ఞుడైన జీవుడును పుట్టుక యనునది లేనివారు) అనియు శ్రుతులు జీవునికి ఉత్పత్తిని ప్రతిషేధించుటచే ఆత్మకు ఉత్పత్తి అనునది లేదు. ఆత్మకు నిత్యత్వమును "తాభ్యః శ్రుతిభ్యః" – ఆ శ్రుతులవలననే తెలియవచ్చుచున్నది. అనగా, "నిత్యో నిత్యానాం చేతనః చేతనానాం ఏకో బహూనాం యో విదధాతి కామాన్" (శ్వే. 6–13) (నిత్యులైన చేతనుల మధ్యను ఒక చేతనుడు అనేకచేతనులు కోరు ఫలమును ఇచ్చుచున్నాడు) అనియు, "అజో నిత్యః శాశ్వతః అయం పురాణః న హన్యతే హన్యమానే శరీరే" (కఠ. 2–18) ఇత్యాది శ్రుతులచే ఆత్మ నిత్యమైనది అని తెలియుచున్నది. అందుచే ఆత్మకు ఉత్పత్తి చెప్పుట కుదరదు. అనగా శ్రుతిలో జీవాత్మకు ఉత్పత్తి నిషేధించబడియున్నది. నిత్యత్వమును చెప్పబడియున్నది.

అట్లైనచో, జీవాత్మకు బ్రహ్మకార్యత్వమనునది చెప్పబడలేదే. జీవునికి బ్రహ్మకార్యత్వము లేనందున బ్రహ్మజ్ఞానముచే సర్వము జ్ఞాతమగును అని చెప్పబడిన ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞ ఉపపన్నము కానేరదు అని ఆక్షేపము వచ్చుచున్నది. అన్నింటికిని బ్రహ్మకార్యత్వము అవశ్యము అంగీకరింపబడవలెనని "ప్రతిజ్ఞాఽహానిః అవ్యతిరేకాత్" (శారీ. 2–3–6) అను సూత్రములో నిర్ణయించబడినదని, ఆక్షేపమునకు "జీవునికికూడ కార్యత్వమున్నదిగనుకను, కార్యకారణములకు అనన్యత్వముండుటచేతను, ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞ సిద్ధించుచున్నది" అని పరిహారమును ప్రసాదించుచున్నారు.

అట్లైనచో, వియదాదులవలె ఉత్పత్తిమత్త్వము అంగీకరించబడినట్లగును గదా! అన్నచో, అట్లు అంగీకరించలేదు. ద్రవ్యముయొక్క అవస్థాంతరాపత్తినే కార్యమని చెప్పుచున్నాము. అది జీవునికిని ఉన్నది. అచేతనములైన వియదాదులకు స్వరూపమునకు కలుగు అన్యథాభావము – మార్పువలె జీవునికి చెప్పబడలేదు. జ్ఞానసంకోచవికాసలక్షణమైన (స్వభావములో) అన్యథాభావమును చెప్పుచున్నాము. అనగా, ఈ తరువాత చెప్పబడు అధికరణములో "జ్ఞోత ఏవ" (శారీ. 2–3–19) అను సూత్రమందు జీవాత్మకు జ్ఞానాశ్రయత్వమును స్థాపించుచున్నారు. "పుంస్త్వాదివత్వస్య సతో అభివ్యక్తియోగాత్" (శారీ. 2–3–31) అను సూత్రములో జీవుని ధర్మభూతజ్ఞానమునకు స్వాపకాలమందు (నిద్రలో)

భావలక్షణోత్పత్తిః జీవే ప్రతిషిధ్యతే।

ఏతదుక్తం భవతి – భోగ్యభోక్తృనియంతౄన్ వివిక్తస్వభావాన్ ప్రతిపాద్య, భోగ్యగతముత్పత్త్యాదికం, భోక్తరి ప్రతిషిధ్య తస్య నిత్యతాం చ ప్రతిపాద్య, భోగ్యగతముత్పత్త్యాదికం, భోక్తృగతం చ అపురుషార్థాశ్రయత్వం నియన్తరి ప్రతిషిధ్య తస్య నిత్యత్వం , నిరవద్యత్వం, సర్వదా సర్వజ్ఞత్వం, సత్యసంకల్పత్వం, కరణాధిపాధిత్వం, విశ్వస్య పతిత్వం చ ప్రతిపాద్య, సర్వావస్థయోః చిదచితోః తం ప్రతి శరీరత్వం తస్య చ ఆత్మత్వం ప్రతిపాదితమ్। అతః సర్వదా చిదచిద్వస్తుశరీరతయా తత్కారం బ్రహ్మ। తత్ కదాచిత్ స్వస్మాద్విభక్తవ్యపదేశానర్హ అతి సూక్ష్మదశాపన్న చిదచిద్వస్తు శరీరం తిష్ఠతి; తత్ కారణావస్థం బ్రహ్మ। కదాచిచ్చ విభక్తనామరూపస్థూలచిదచిద్వస్తుశరీరమ్; తచ్చ కార్యావస్థమ్। తత్ర కారణావస్థస్య కార్యావస్థాపత్తౌ అచిదంశస్య కారణావస్థాయాం శబ్దాదివిహీనస్య భోగ్యత్వాయ శబ్దాదిమత్తయా స్వరూపాన్యథాభావరూపవికారో భవతి। చిదంశస్య చ కర్మఫలవిశేషభోక్తృత్వాయ తదనురూప జ్ఞానవికాసరూపవికారో

సంకోచావస్థను, జాగ్రదవస్థలో వికాసావస్థను వ్యవస్థీకరించుటచేతను, "యావదాత్మభావిత్వాచ్చ న దోషః తద్దర్శనాత్" (శారీ.2-3-30) అను సూత్రములో ధర్మభూతజ్ఞానము నిత్యమను వ్యవస్థను ఏర్పాటుచేయబడుటచేతను సంకోచవికాసరూపవికారవత్ ధర్మభూతజ్ఞానముద్వారా జీవాత్మ వికారవత్తుగా అగుటచే జీవాత్మకు బ్రహ్మకార్యత్వము సిద్ధించుచున్నది అని తాత్పర్యము.

ఇక వియదాదులకు స్వరూపాన్యథాభావము, జీవునికి స్వభావాన్యథాభావము అని విభాగము చేసి చెప్పుటకు ప్రమాణమేమి? జీవునికిని స్వరూపాన్యథాభావలక్షణమను కార్యత్వమును ఎందుకు చెప్పకూడదు? పైగా, బ్రహ్మమునకు కార్యత్వమును అంగీకరించినందున దానికి స్వరూపాన్యథాభావమును అంగీకరించినచో నిర్వికారత్వహాని వచ్చును. బ్రహ్మముయొక్క ధర్మభూతజ్ఞానమునకు సంకోచవికాసలక్షణ అన్యథాభావమును ఒప్పుకొనినచో దానికి కారణమైన కర్మవశ్యతను అంగీకరించవలసి వచ్చును అను ఆక్షేపము రాగా, దానికి ఏతదుక్తం భవతి అని ఆరంభించి సమాధానమును చెప్పుచున్నారు. భోగ్య, భోక్త, నియంతలను (అచేతనమైన భోగ్యమును, కర్మఫలభోక్తయైన చేతనుని, నియంతయైన ఈశ్వరుని)వేరువేరు స్వభావములు గలవిగా ప్రతిపాదించి, భోగ్యమునకున్న స్వరూపాన్యథాభావరూపమైన వికారము భోక్తయైన చేతనునికి లేదు అని ప్రతిషేధించి, చేతనుడు నిత్యుడని చెప్పి, భోగ్యగత(అచేతనమునకున్న) ఉత్పత్త్యాదులు, భోక్తృగత(చేతనునికిగల) అపురుషార్థాశ్రయత్వము(కర్మానుగుణముగా జ్ఞానసంకోచవికాసములు) నియంతయైన భగవానునికి లేవు అని ప్రతిషేధించి, పరమాత్మకు నిత్యత్వము, నిరవద్యత్వము, సర్వదాసర్వజ్ఞత్వము, కరణాధిపాధిపత్వము, (కరణములు – ఇంద్రియములు, వాటికి అధిపుడు జీవుడు, ఆ జీవునికి అధిపుడు పరమాత్మ), జగత్పతిత్వము, మొదలైనవాటిని ప్రతిపాదించి, సర్వావస్థలయందును అనగా కారణావస్థలోను, కార్యవస్థలోనుకూడ చేతనాచేతనములకు పరమాత్మశరీరత్వము, పరమాత్మకు ఆత్మత్వము ప్రతిపాదింపబడినవి.

అందుచే సర్వదా – ఎల్లప్పుడును – చేతనాచేతనములను శరీరముగా కలదిగా నుండుటచే వాటిని ప్రకారముగా గలది బ్రహ్మము, ఆ బ్రహ్మము కదాచిత్ – ఎప్పుడును తననివదలి ప్రత్యేకముగా నుండలేని రీతిలో అతిసూక్ష్మదశను పొందిన చేతనాచేతనములను శరీరముగా గలదు. అదియే కారణావస్థబ్రహ్మము. మరియొకసమయములో పేరు, రూపము గలదియై స్థూలదశని పొంది వేరుగా చెప్పబడదగినట్లుగానున్న చేతనాచేతనములను శరీరముగా గలదిగానున్నది.

భవతి । ఉభయప్రకారవిశిష్టే నియంత్రంశే తదవస్థతదుభయవిశిష్టతారూపవికారో భవతి । కారణావస్థాయాః అవస్థాన్తరాపత్తిరూపో వికారః ప్రకారద్వయే ప్రకారిణి చ సమానః। అత ఏవ ఏకస్యావస్థాన్తరాపత్తి- రూపవికారాపేక్షయా "యేనాశ్రుతం శ్రుతమ్"(ఛాం.6-1-3) ఇత్యేకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం ప్రతిజ్ఞాయ, మృదాదిదృష్టాన్తః "యథా సోమ్యేకేన"(ఛాం.6-1-4) ఇత్యాదినా నిదర్శితః। ఈదృశజ్ఞానసఙ్కోచ వికాసకర తత్తద్దేహసంబంధ-వియోగాభిప్రాయాః జీవస్యోత్పత్తిమరణవాదిన్యః, "ప్రజాపతిః ప్రజా అసృజత" (యజు.అష్ట.2) ఇత్యాద్యాః శ్రుతయః। అచిదంశవత్ స్వరూపాన్యథాత్వాభావాభిప్రాయా ఉత్పత్తిప్రతిషేధవాదిన్యః నిత్యత్వవాదిన్యశ్చ, "న జాయతే మ్రియతే" (కఠ.2-18) ఇత్యాద్యాః, "నిత్యో నిత్యానామ్" (శ్వే. 6-13) ఇత్యాద్యాశ్చ శ్రుతయః। స్వరూపాన్యథాత్వజ్ఞానసఙ్కోచ -

---

అదియే కార్యావస్థబ్రహ్మము.

కారణావస్థయందును, కార్యావస్థయందును బ్రహ్మము చిదచిచ్ఛరీరకము అన్నచో పైన చెప్పబోవు విధినిషేధవిషయభూతావాన్తరవైషమ్యము ఎట్లు చెప్పబడుచున్నది? అన్నచో, కారణావస్థమైన అచిదంశము కార్యావస్థను పొందునపుడు కారణావస్థలో శబ్దాదివిహీనముగా నుండుటచే, భోగ్యముకానేరదు గనుక, భోగ్యమగుటకు శబ్దాదిమత్తుగా స్వరూపాన్యథాభావరూపవిచారమును పొందుచున్నది. చేతనాంశమునకు కర్మఫలవిశేషభోక్తృత్వముకొరకు -కర్మఫలవిశేషమును అనుభవించుటకు పుణ్యపాపరూపకర్మలకు తగిన జ్ఞానవికాసరూపవికారము కలుగుచున్నది. చేతనాచేతనములను ప్రకారముగా (శరీరముగా) గల నియంతకు తదవస్థ, తదుభయవిశిష్టతారూప చేతనాచేతనవిశిష్టమైన వికారము కలుగుచున్నది. కారణావస్థలో అవస్థాంతరాపత్తిరూపవికారము చేతనాచేతనములకును (ప్రకారద్వయముందును) నియంతయైన భగవానునికిని (ప్రకారికిని) సమానము. ఇట్లు విశిష్టము కారణమని చెప్పినచో, మృత్పిండదృష్టాంతము ఎట్లు కుదురును? అన్నచో, "అత ఏవ" అని ప్రారంభించి సమాధానము చెప్పుచున్నారు.

అత ఏవ- అందుచే, ఒకదానికి అవస్థాన్తరాపత్తిరూపవికారాపేక్షయా, "యేనాశ్రుతం శ్రుతం" (ఛాం.6-1-3) అనువాక్యముచే ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానమును ప్రతిజ్ఞచేసి, మృత్పిండదృష్టాంతము "యథా సోమ్య ఏకేన మృత్పిణ్డేన సర్వం మృణ్మయం విజ్ఞాతం భవతి"(ఛాం.6-1-4) అనుటచే చూపబడినది. అనగా, మృత్పిండదృష్టాంతములో పార్థివత్వ అచేతనత్వాదులు ఎట్లు అపేక్షింపబడుట లేదో, అట్లే చిదచిద్విశిష్టతయు, స్వరూపాన్యథాభావలక్షణవికార భావమును బ్రహ్మమును బాధించుట లేదు. అపితు - కాని, మృత్పిండాదులు రూపాదిమత్తులుగా నుండుటచే అనేకవిశేషణవిశిష్టమైన ఏకద్రవ్యావస్థాంతరయోగమాత్రముచే ఆ దృష్టాంతము అని తాత్పర్యము.

ఇక ఉత్పత్త్యనుత్పత్త్యాదిపరములైన శ్రుతులకు విషయవిభాగమును చెప్పుచున్నారు. ఇటువంటి జ్ఞానసంకోచవికాసములను కలిగించు ఆయా దేహసంబంధవియోగాభిప్రాయముచే జీవునకు జన్మ,మరణములను "ప్రజాపతిః ప్రజా అసృజత" (యాజు.2-2-3) ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. అనగా జీవునికి శరీరసంబంధమున్నపుడు దేవదత్తుడు జన్మించినాడనియు, ఆ దేవదత్తునికి గల ఆ దేహసంబంధము పోయినప్పుడు మరణించినాడనియు చెప్పు చున్నాము. దీనితోనే భగవానుడు (ప్రజాపతి) ప్రజను సృష్టించుచున్నాడని శ్రుతి చెప్పుచున్నది.

అచిత్తులవలె స్వరూపాన్యథాభావము స్వరూపములోనున్న మార్పులు లేకపోవుటను అభిప్రాయపడిన ఉత్పత్తి -ప్రతిషేధము శ్రుతులలో చెప్పబడియున్నది. "న జాయతే, మ్రియతే" అనియు, 'నిత్యో నిత్యానామ్" అనియు శ్రు

వికాసరూపోభయవిధానిష్టవికారాభావాభిప్రాయాః "స వా ఏష మహానజ ఆత్మాఽజరోఽమరోఽమృతో బ్రహ్మ" (బృ. 6-4-25), "నిత్యో నిత్యానామ్" ఇత్యాద్యాః పరవిషయాః శ్రుతయః। ఏవం సర్వదా చిదచిద్వస్తువిశిష్టస్య బ్రహ్మణః ప్రాక్సృష్టేః ఏకత్వావధారణం చ నామరూప-విభాగాభావాదుపపద్యతే। "తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్। తన్నామరూపాభ్యాం వ్యాక్రియత" (బృ.3-4-7) ఇతి హి నామరూపవిభాగభావాభావాభ్యాం నానాత్వైకత్వే వదతి -ఇతి।

యే తు అవిద్యోపాధికం జీవత్వం వదన్తి, యే చ పారమార్థికోపాధికృతమ్, యే చ సన్మాత్రస్వరూపం బ్రహ్మ స్వయమేవ భోక్తృభోగ్యనియంతృరూపేణ త్రిధాఽవస్థితం వదన్తి - సర్వేఽప్యేతే అవిద్యాశక్తేరుపాధిశక్తేర్భోక్తృభోగ్య-నియన్తృశక్తీనాం చ ప్రలయకాలేఽవస్థానేఽపి తదానీమేకత్వావధారణం నామరూపవిభాగాభావాదేవోపపాదయన్తి। "వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్", " "న కర్మావిభాగాదితి చేన్న అనాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ" (శారీ.2-1-34,35) ఇతి సూత్రాభ్యాం జీవభేదస్య తత్కర్మప్రవాహస్య చ అనాదిత్వాభ్యుపగమాచ్చ। ఇయాన్ విశేషః - ఏకస్య

తులు చెప్పుచున్నవి. అనగా, ఆత్మకు ఉత్పత్తిమరణములు లేవనియు, అది ఎల్లప్పుడును నిత్యముగా నున్నదనియు, చెప్పు శ్రుతులు అచిత్తువలె స్వరూపములో మార్పులు లేనిది అను అభిప్రాయమందు ఉత్పత్తిప్రతిషేధమును, నిత్యత్వమును చెప్పుచున్నవని తాత్పర్యము.

స్వరూపాన్యథాత్వజ్ఞానసంకోచవికాసరూపద్వివిధమైన అనిష్టవికారభావాభిప్రాయముగలవి "స వా ఏష ఆత్మా అజరః అమరః అమృతః బ్రహ్మనిత్యో నిత్యానామ్" (బృ. 6-4-25)వంటి పరమాత్మవిషయకమైన శ్రుతులు. అనగా, పరమాత్మకు అచేతనమునకువలె స్వరూపమందు మార్పులు లేవు. చేతనములకువలె స్వభావమందు మార్పును ఉండదు. ఇట్లు రెండువిధములైన అనిష్టవికారములును లేనివాడు అని శ్రుతులు చెప్పుచున్నవని అర్థము.

అనిష్టవికారాభిప్రాయము - అనిష్టశబ్దముచే "సోకామయత బహుస్యాం" అని చెప్పబడిన ఇష్టవికారము వ్యావర్తింపబడుచున్నది. అనగా, తన సంకల్పముచే అనేకముగా అగుట అనిష్టము కాదుగదా! ఎల్లప్పుడును చిదచిద్విశిష్టముగనే బ్రహ్మము ఉన్నట్లు చెప్పినచో, "సదేవ సోమ్య ఇదం అగ్ర ఆసీత్" అని సృష్టికి పూర్వము ఒక్కటిగనే ఉన్నట్టు చెప్పుట - ఏకత్వావధారణము ఎట్లు ఉపపన్నమగును? అన్నచో, నామరూపవిభాగభావముచే - ఉపపన్నమగుచున్నది. అనగా, నామరూపవిభాగవత్తైయుండుటచే నానా అని చెప్పుచున్నాము. నామరూపవిభాగాభావముతో నున్నచో, ఏకమని చెప్పుచున్నాము. "తత్తేదం తర్హి అవ్యాకృతమాసీత్ తన్నామరూపాభ్యాం వ్యాక్రియత"(బృ. 3-4-7) అనిగదా శ్రుతి చెప్పుచున్నది!

ఎవరు అవిద్యోపాధికముగా జీవత్వమును చెప్పుచున్నారో, ఎవరు పారమార్థికోపాధికృతముగా చెప్పుచున్నారో, ఎవరు సన్మాత్రస్వరూపము స్వయముగా బ్రహ్మమే భోక్త, భోగ్య,నియంతృరూపముగా అనగా మూడువిధములుగా ఉన్నదని చెప్పుచున్నారో, వారందరును అవిద్యాశక్తి, ఉపాధిశక్తి, భోక్త, భోగ్య, నియంతృశక్తులు ప్రళయకాలములో ఉన్నను, అప్పుడు ఏకత్వావధారణము (ప్రళయకాలమందు ఒక్కటిగా ఉండెనని) నామరూపవిభాగాభావముచే ఉపపాదించుచున్నారు. "వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్" (శారీ. 2-1-34) - దేవమనుష్యాది విషమసృష్టి చేయుటచే వైషమ్యము, వారిని దుఃఖపెట్టుట చేయుటచే నైర్ఘృణ్యము, జాలి లేకపోవుటయు వచ్చునే! అన్నచో, జీవుల పూర్వకర్మలను అనుసరించియే భగవానుడు సృష్టించుటచే ఈ దోషములు రావు. "న కర్మావిభాగాత్ ఇతి చేత్ న అనాదిత్వాత్

అనాద్యవిద్యయా బ్రహ్మ స్వయమేవ ముహ్యతి, అన్యస్య పారమార్థికానాద్యుపాధినా బ్రహ్మస్వయమేవ బధ్యతే; ఉపాధి-బ్రహ్మవ్యతిరిక్తవస్వన్తరాభావాత్ । అపరస్య బ్రహ్మైవ విచిత్రాకారేణ పరిణమతే, కర్మఫలాని చ అనిష్టాని భుఙ్క్తే , నియన్తృంశస్య భోక్తృత్వాభావేఽపి సర్వజ్ఞత్వాత్ స్వస్మాదభిన్నం భోక్తారమనుసందధాతీతి స్వయమేవ భుఙ్క్తే। అస్మాకం తు స్థూలసూక్ష్మావస్థచిదచిద్వస్తుశరీరం బ్రహ్మ కార్యకారణోభయావస్థావస్థితమపి సర్వదా నిరస్తనిఖిలదోషగన్ధం సత్యసఙ్కల్పత్వాద్యపరిమితోదారగుణసాగరమవతిష్ఠతే । ప్రకారభూత-చిదచిద్వస్తుగతాః అపురుషార్థాః స్వరూపా-న్యథాభావాశ్చేతి సర్వం సమఞ్జసమ్ ॥ 18॥ ॥ ఇతి ఆత్మాధికరణమ్ ॥ 3 ॥

॥ జ్ఞాధికరణమ్ ॥ 2-3-4 ॥

॥ సి.సూ.॥ జ్ఞోఽత ఏవ ॥ 2-3-19 ॥

వియదాదివత్ జీవో నోత్పద్యత ఇత్యుక్తమ్; తత్ప్రసఙ్గేన జీవస్వరూపం నిరూప్యతే। కిం సుగతకపిలాభిమత చిన్మాత్రమేవ ఆత్మనః స్వరూపమ్; ఉత కణభుక్ అభిమతపాషాణకల్పస్వరూపం అచిత్స్వభావమేవా

ఉపపద్యతే చ అపి ఉపలభ్యతే చ" (శారీ. 2-1-35) - బ్రహ్మముతో జీవులు చేరియుండుటచేత సృష్టికి పూర్వము కర్మ లేదు అని చెప్పుట సరికాదు. ఎందువలన అనగా, జీవులును, జీవుల కర్మప్రవాహములును అనాదిగా వచ్చుచున్నవి గనుక. ఉపపద్యతే చ ఏకమేవ అని ఏకత్వశ్రుతియు ఉపపత్తిమత్తగుచున్నది. ఉపలభ్యతే చ - శ్రుతి,స్మృతులలో జీవులకును, వారి కర్మలకును అనాదిత్వము చెప్పబడుచున్నది, తెలియబడుచున్నదను సూత్రములచే జీవభేదమును, వారి కర్మప్రవాహమునకు అనాదిత్వమును అంగీకరించబడియున్నది గదా!

ఇక, వారివారి సిద్ధాంతములలోనున్న వేరువేరు శాఖలను వివరించుచు చెప్పుచున్నారు. ఒకరు అనాదిగా నుండు అవిద్యలో బ్రహ్మమే మోహమును పొందును అందురు. వేరొకరు అనాదిగాయున్న పారమార్థికోపాధిచే బ్రహ్మము స్వయముగా ఉపాధివ్యతిరిక్త వస్త్వంతరము లేనందున బంధింపబడుననుచున్నారు. మరియొకరు బ్రహ్మమే వివిధవిచిత్రాకారమై పరిణమించుచున్నదని చెప్పుదురు. అనిష్టమైన కర్మఫలమును ఆ పరిణమించిన బ్రహ్మమే అనుభవించుచున్నదని యందురు. నియంతయైయున్న బ్రహ్మమునకు కర్మఫలభోక్తృత్వము లేనందున, అతడు సర్వజ్ఞుడు అయినందున స్వస్మాత్ అభిన్నం - తనకంటె వేరుకాని (తాను, వారు ఒకటే అని) అనుసంధించినందున స్వయముగా తానే కర్మఫలమును అనుభవించుచున్నదని భావము.

విశిష్టాద్వైతులమైన మేము - స్థూల,సూక్ష్మ చిదచిద్వస్తుశరీరము బ్రహ్మము కార్యకారణావస్థలను పొందుచున్నను, ఎల్లప్పుడును హేయప్రత్యనీకమై యున్నదని చెప్పుదుము. ప్రకారభూత(శరీరభూత) చిదచిద్వస్తువులు అపురుషార్థములు స్వరూపస్వభావాన్యథాభావవికారములు అనుటచే సర్వము సమంజసమే.

ఆత్మాధికరణము పూర్తియైనది.

॥జ్ఞాధికరణము ॥ 2-3-4 ॥

సంగతి:- వెనుకటి అధికరణములో జీవాత్మకు వియదాదులకువలె స్వరూపములో మార్పు అనబడు ఉత్పత్తి (పుట్టుక) అనునది ఉండదు అని చెప్పబడినది. అయినను, ధర్మభూతజ్ఞానముద్వారా జీవాత్మకు బ్రహ్మకార్యత్వమును నిర్వహించుటకు జీవాత్మస్వరూపనిరూపణపరశ్రుతివాక్యముల పరామర్శచే జీవాత్మకు స్వరూపాన్యథాభావరూపవికారము

ఆగన్తుకచైతన్యగుణకమ్; అథ జ్ఞాతృత్వమేవాస్య స్వరూపమితి। కిం యుక్తమ్?

చిన్మాత్రమితి। కుతః? తథా శ్రుతేః। అన్తర్యామిబ్రాహ్మణేహి "య ఆత్మని తిష్ఠన్" ఇతి మాధ్యన్దినీయపర్యాయస్య స్థానే, "యో విజ్ఞానే తిష్ఠన్(బృ.5-7-22) ఇతి కాణ్వా అధీయతే। తథా, "విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేఽపి చ" (తై.ఆనం.5-1) ఇతి కర్తుః ఆత్మనో విజ్ఞానమేవ స్వరూపం శ్రూయతే। స్మృతిషు చ "జ్ఞానస్వరూప మత్యన్తనిర్మలం పరమార్థతః" (వి.పు.1-2-6) ఇత్యాదిష్వాత్మనో జ్ఞానస్వరూపత్వం ప్రతీయతే।

అపరస్తు - జీవాత్మనో జ్ఞానత్వే చ స్వాభావికేఽభ్యుపగమ్యమానే, తస్య సర్వగతస్య సర్వదా సర్వత్ర ఉపలబ్ధి

నిషేధింపబడినది. అందుచే జీవాత్మకు ధర్మభూతజ్ఞానముద్వారా బ్రహ్మకార్యత్వము స్థాపింపబడినది. ఇప్పుడు జీవాత్మకు జ్ఞానధర్మకత్వము సంభవించదు అను ఆక్షేపమురాగా, దానిని పరిహరించుటకు ఈ అధికరణము చెప్పబడుచున్నది.

అథవా, ఈ పాదములో వెనుకటి రెండు అధికరణములకు సాక్షాత్తు సంగతి - కార్యస్వరూపనిరూపణము చేసి మూడవ అధికరణములో ఆత్మ సృష్టింపబడదు అని ముందరి రెండు అధికరణములలో చెప్పిన ఉత్పత్తిని ఆత్మకు నిషేధించియుండుటచే అపవాద సంగతి. ఇక పై చెప్పబడు నాలుగు అధికరణములు ప్రసక్తానుప్రసక్తములై వచ్చినవి. అనగా ప్రాసంగికసంగతి. మూడవదైన ఆత్మాధికరణములోజీవునికి స్వభావాన్యథాభావరూపకార్యత్వము చెప్పబడినది. ఆ తరువాత జీవునికి జ్ఞానము స్వభావసిద్ధమగుటచే స్వభావాన్యథాభావరూపకార్యత్వము చెప్పవచ్చును. ఆత్మ జ్ఞానమాత్రస్వరూపమేగదా! ఇట్లుండగా, కార్యత్వము ఎట్లు చెప్పబడుచున్నది? అను ఆక్షేపము రాగా, ఈ అధికరణము ఆరంభింపబడుచున్నది అని సంగతి.

అద్వైతులు ఆత్మతత్త్వము జ్ఞానమాత్రమేవ అందురు. నైయాయికులు ఆత్మ జడస్వరూపముగా నున్నను, ఆగంతుక చైతన్యగుణకమని చెప్పుదురు. వీరి పక్షములు రెండింటిని అనువదించి ఈ అధికరణములో నిరసించుచున్నారు.

వెనుకటి అధికరణములలో వియదాదులకును, ఆత్మకును కార్యతాప్రకారము నిర్ణయింపబడినది. ఇదియే ఈ పాదముయొక్క అర్థము. ఇక ఆత్మానుబంధములైన- అనగా ఆత్మతో సంబంధమున్న జ్ఞాతృత్వ, కర్తృత్వ, పరాయత్తత్వ, అంశత్వాదులు ప్రసంగవశముచే తలంచబడుచున్నవి. అనగా, ఇక చెప్పబోవు నాలుగు అధికరణములకును ఇదియే ప్రసంగసంగతి అని తాత్పర్యము.

విషయము: - జీవుని స్వరూపమును జ్ఞాతృత్వమును గురించినది.

సంశయము:- బౌద్ధులు, సాంఖ్యులు, అద్వైతులు చెప్పునట్లు ఆత్మ జ్ఞానమాత్రస్వరూపమా? లేక వైశేషికులు చెప్పునట్లు పాషాణస్వరూపము అనగా జడస్వరూపము, ఆగంతుకచైతన్యగుణకము అని చెప్పవలెనా? లేక జ్ఞాతృత్వమే దీని స్వరూపమని చెప్పవలెనా అని సంశయము.

సంశయము వచ్చుటకు కారణము- "యో విజ్ఞానే తిష్ఠన్", "విజ్ఞానం యజ్ఞం తనుతే"(బృ.5-7-22) మొదలైన శ్రుతులు జ్ఞానమాత్రస్వరూపముగా ఆత్మను చెప్పుచున్నవి. జ్ఞానస్వరూపునికి జ్ఞానాశ్రయత్వము సంభవించదు గనుక, జ్ఞానమాత్రస్వరూపమనియే చెప్పవలెనని తోచుచున్నది. ఆత్మ ఘటాదులవలె జడస్వరూపము - ఆగంతుకచైతన్యము గలది. జ్ఞాతృత్వమును స్వరూపముగా చెప్పినచో, ఆత్మ విభువుగనుక, దాని ఉపలబ్ధి అంతటను ఉండవలసి వచ్చును. అందుచే జడస్వరూపమై, ఆగంతుకచైతన్యగుణకముగానే చెప్పవలెనన్నట్లు తోచుచున్నది. "ఏష హి ద్రష్టా శ్రోతా... విజ్ఞానాత్మా" (ప్ర.4-1) అని శ్రుతి చెప్పుటచే జ్ఞానస్వరూపమనియు, జ్ఞాతయనియు చెప్పవలెనని తోచుచున్నది. ఈ పక్షములలో ఏది యుక్తిననుసరించిన పక్షమో తెలియనివానికి సందేహము వచ్చుచున్నది.

ప్రసజ్గాత్, కరణానాం చ వైయర్థ్యాత్, సుషుప్తిమూర్ఛాదిషు సతోఽప్యాత్మనః చైతన్యానుపలబ్ధేః జాగ్రతః సామగ్ర్యాం సత్యాం జ్ఞానోత్పత్తిదర్శనాత్ అస్య న జ్ఞానం స్వరూపమ్; నాపి జ్ఞాతృత్వమ్; ఆగన్తుకమేవ చైతన్యమ్। సర్వగతత్వం చ ఆత్మనః అవశ్యాభ్యుపేత్యమ్, సర్వత్ర కార్యోపలబ్ధేః సర్వత్ర ఆత్మనః సంనిధానాభ్యుపగమాత్; శరీరగమనేనైవ కార్యసంభవే సతి, గతి కల్పనాయాం ప్రమాణాభావాచ్చ। శ్రుతిరపి సుషుప్తివేలాయాం జ్ఞానాభావం దర్శయతి – "నాహ ఖల్వయమేవం సంప్రత్యాత్మానం జానాతి, అహమహమస్మీతి; నో ఏవేమాని భూతాని"(ఛాం.8-11-2) ఇతి। తథా మోక్షదశాయాం

॥ సి.సూ. ॥ జ్ఞః అత ఏవ ॥ 2-3-19 ॥

సూత్రార్థము: ***అతః***= శ్రుతులవలన, ***జ్ఞః ఏవ***= (ఆత్మ) జ్ఞానము గలదిగనే యున్నది.

పూర్వపక్షము:- చిన్మాత్రజ్ఞానమాత్రస్వరూపము అనియే చెప్పవలెను. మాత్రశబ్దముచే జ్ఞాతృత్వము మొదలగునవి వ్యావర్తింపబడుచున్నవి. చిన్మాత్రమేనని భావప్రధాననిర్దేశము. జ్ఞానత్వము ఆత్మయొక్క స్వరూపము అనగా స్వాభావికమైన ఆకారము. ఎందుకనగా – తథాశ్రుతేః – అంతర్యామిబ్రాహ్మణములో "యః ఆత్మని తిష్ఠన్" (బృ. 5-7-22)అని మాధ్యన్దినశాఖలో చెప్పబడియున్నది. దాని స్థానములో కాణ్వశాఖవారు "యో విజ్ఞానే తిష్ఠన్" (బృ. 5-7-22) అని చెప్పుదురు. అనగా, ఆత్మను విజ్ఞానము అనియే చెప్పియున్నారు. అట్లే "విజ్ఞానమ్ యజ్ఞం తనుతే కర్మాణి తనుతేఽపి చ"(తై.ఆ. 5-1) (ఆత్మయనునది యజ్ఞమును చేయుచున్నది, కర్మలనుకూడ చేయుచున్నది) అని చెప్పియుండుటచే, కర్మకర్తయైన ఆత్మకు విజ్ఞానమే స్వరూపమని శ్రుతిలో చెప్పబడియున్నది. స్మృతులలో- "జ్ఞానస్వరూపం అత్యన్తనిర్మలం పరమార్థతః" (వి.పు. 1-2-6) ఇత్యాదులలో, జ్ఞానమాత్రస్వరూపత్వము చెప్పబడియుండుట గమనీయమని ఒక శాఖవారు చేయు పూర్వపక్షము.

కణాదమతానుసారులైన మరికొందరు జీవాత్మకు జ్ఞానత్వము, జ్ఞాతృత్వమును స్వాభావికమని అంగీకరించుటచే జీవాత్మ విభువగుటచే ఆత్మ అన్నిచోట్లను ఉండుటచే ఎల్లప్పుడును, అన్నిస్థలములలోను విషయోపలబ్ధి ప్రసంగించును. అనగా, ఆత్మ విభువై అన్నిచోట్లను వ్యాపించియుండుటచే ఆత్మకు జ్ఞానస్వరూపత్వ,నిత్యత్వ,జ్ఞాతృత్వములను అంగీకరించినచో, జ్ఞానమునకు విషయావగాహిత్వనియమముండుటచే, అన్నిచోట్లను ఎల్లప్పుడును విషయముల ఉపలబ్ధి యనునది రావలసిన ప్రసంగము వచ్చునని తాత్పర్యము. అంతేకాక, కరణములును అనగా ఇంద్రియములును అవసరములేకపోయి అవి వ్యర్థమని చెప్పవలసివచ్చును. సుషుప్తిదశలోను- నిద్రలోను, మూర్ఛదశలోను ఆత్మ ఉన్నను జ్ఞానమున్నట్లు తెలియదు. కనుకను, జాగ్రద్దశలో సామగ్రులు – విషయములతో చక్షురాదిసంయోగాదులు ఉన్నచో జ్ఞానము ఉన్నట్లుగా కనబడుటచేతను, ఆత్మజ్ఞానస్వరూపము అని జ్ఞాతృత్వము దానికి స్వాభావికమని చెప్పకూడదు. కాని, ఘటాదులవలె జడస్వరూపము. ఆగంతుకచైతన్యము గలది. ఆగంతుకము – కాదాచిత్కము అనగా కరణాయత్తము. అనగా, విషయేంద్రియసన్నికర్షముచేత కలుగుజ్ఞానము గలది – విషయేంద్రియసన్నికర్షజన్యజ్ఞానవంతుడనియే చెప్పవలెను.

సర్వగతత్వమును ఆత్మకు అవశ్యము అంగీకరించవలెను. అనగా, ఆత్మ విభువై అంతట వ్యాపించియుండునని అంగీకరించవలెను. ఎందుకనగా, సర్వత్ర- శరీరములో అంతటను సుఖదుఃఖములు తెలియుటచేతను, దేశాంతరమునందు భోక్తయైన జీవునికి అదృష్టవిశేషముచే అనుభవించగల భోగ్యవస్తువు – ఫలము మొదలగునవి ఉండుటచేతను ఆత్మ విభువు అనియే అంగీకరించవలెను. ఆత్మ అణుస్వరూపమని చెప్పినచో, భోగ్యవస్తువున్నచోట్లలో – అనగా కార్యోత్పత్తి-

జ్ఞానాభావం దర్శయతి, "న ప్రేత్య సంజ్ఞాఽస్తి"(బృ.6-5-13) ఇతి। "జ్ఞానస్వరూపమ్" (వి.పు.1-26) ఇత్యాది ప్రయోగస్తు జ్ఞానస్య తదసాధారణగుణత్వేన లాక్షణిక ఇతి ॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- "జ్ఞోఽత ఏవ"। జ్ఞ ఏవ - అయమాత్మా జ్ఞాతృస్వరూప ఏవ, న జ్ఞానమాత్రమ్, నాపి జడస్వరూపః, కుతః? అత ఏవ - శ్రుతేరేవేత్యర్థః। "న ఆత్మా శ్రుతేః" ఇతి ప్రకృతా శ్రుతిః 'అత' ఇతి శబ్దేన పరామృశతే। తథా ఛాన్దోగ్యే ప్రజాపతివాక్యే ముక్తాముక్తాత్మస్వరూపకథనే "అథ యో వేద, ఇదం జిఘ్రాణీతి స ఆత్మా"

దేశములో కారణమైన జీవునియొక్క అదృష్టము సన్నిహితముగా లేకపోయినందున, అనగా, నిరాశ్రయముగా కర్మలకు భోగ్యవస్తువులతో సంబంధము అనుపపన్నముగనుక, జీవాత్మకు విభుత్వమును అవశ్యము ఒప్పుకొనవలెను. శరీరగమనము చేతనే కార్యసంభవము జరుగుచుండగా, భోగ్యవస్తువులు ఉన్నచోటికి మనము వెళ్ళునపుడు మనఅదృష్టసంబంధము దానికి ఉండుటచే ఎందుకు ఆత్మకు విభుత్వమును అంగీకరించవలెనని ప్రశ్నించకూడదు? గతికల్పనమందు ప్రమాణ మేదియు లేదు. అనగా, గతికల్పనపక్షములో అణుత్వము, గతి రెండింటిని కల్పించవలెను. విభుత్వపక్షమందు విభుత్వమును మాత్రమే కల్పించవలెను. గతిని కల్పించనవసరము లేదు. అందుచే కల్పనాలాఘవముచే విభుత్వమే ఉపపన్నము. సుషుప్తికాలమందు జ్ఞానము లేదు అని శ్రుతియే చెప్పుచున్నది. "నాహఖలు అయం ఏవంసంప్రతి ఆత్మానం జానాతి, అయం అహం అస్మీతి, నో ఏవ ఇమాని భూతాని" (ఛాం. 8-11-2) (నిద్రించుచున్నవానికి నిద్రపోవుచున్నపుడు మాత్రమే ఇటువంటివానిగా ఉన్నాను అను విశేషజ్ఞానము లేనందున తనను, ఇతరవిషయములను తెలుసుకొనుట లేదు) అని. ఇట్లే మోక్షదశలోకూడ. "న ప్రేత్య సంజ్ఞా అస్తి॥" అని జ్ఞానాభావమును శ్రుతి చెప్పుచున్నది. జ్ఞానస్వరూపమని స్మృత్యాదులలో చెప్పబడియుండుట లాక్షణికము. అనగా, జ్ఞానము ఆత్మకు అసాధారణగుణమగుటచే అట్లు చెప్పినది అని తాత్పర్యము.

సిద్ధాంతము:- "జ్ఞః అత ఏవ. జ్ఞ ఏవ." ఈ ఆత్మ- జ్ఞాతృత్వస్వరూప ఏవ- జ్ఞాతృత్వస్వరూపమే. న జ్ఞానమాత్రమ్- జ్ఞానమాత్రస్వరూపము కాదు. జడస్వరూపముకూడ కాదు. ఎందుచేతననగా, అత ఏవ - శ్రుతేరే-వేత్యర్థః - నాత్మా శ్రుతేః - ఇతి ప్రకృతా శ్రుతిః. అతః శబ్దముచే పరామర్శింపబడుచున్నది. ఆ సూత్రములో చెప్ప బడిన శ్రుతి వేరు. ఇచ్చట చెప్పబడు శ్రుతి వేరైనందునను అతః శబ్దము అర్థవశముచే అపేక్షితమైన వాక్యవిశేషమును తెలుపుచున్నది. ఏతచ్ఛబ్దము ప్రకృతవాక్యసజాతీయవాక్యవిశేషములను పరామర్శించుచున్నది. ఛాందోగ్యములో ప్రజాపతివాక్యములో ముక్తాత్మ, అముక్తాత్మ స్వరూపములను గురించి, చెప్పునపుడు "అథ యో వేద ఇదం జిఘ్రాణీతి స ఆత్మా" (ఛాం. 5-7-22) (ఎవడు వాసనను చూచుచున్నాడని తెలుసుకొనుచున్నాడో వాడు ఆత్మ), "మనసైవ ఏతాన్ కామాన్ పశ్యన్ రమతే, య ఏతే బ్రహ్మలోకే" (ఛాం. 5-7-22) (పుణ్యపాపకర్మలచే కలిగిన శరీరేంద్రియములనుండి విడివడిన పురుషుడు మనస్ శబ్దముచే చెప్పబడు స్వాభావికమైన చక్షుస్సుచేత - అనగా జ్ఞానముచేత దహరాకాశము నందున్న సర్వకల్యాణగుణములను అనుభవించి సంతోషముగా నుండును) "సత్యకామః సత్యసంకల్పః" (ఛాం. 8-7-1) "నోపజనం స్మరన్ ఇదం శరీరమ్" (ఛాం. 8-12-3) (బంధుజనముల సమీపమున వదలబడిన ఈ ప్రేత శరీరమును తలంచడు) "న పశ్యో మృత్యుం పశ్యతి" (ఛాం. 7-26-2) (బ్రహ్మదర్శి - బ్రహ్మసాక్షాత్కారము పొందినవాడు మృత్యువును - మరణము మొదలైనవాటిని (ఇకపై) చూడడు)

ఇట్లే వాజసనేయమందు "కతమ ఆత్మా" (ఆత్మ ఎటువంటిది?) అని ప్రశ్నించి, "యోయం విజ్ఞానమయః

(ఛాం.5-7-22), "మనసైవైతాన్ కామాన్ పశ్యన్ రమతే, య ఏతే బ్రహ్మలోకే"(ఛాం.5-7-22), "సత్యకామః సత్యసంకల్పః"(ఛాం.8-7-1) "నోపజనం స్మరన్నిదం శరీరమ్" (ఛాం.8-12-3) అన్యత్రాపి "న పశ్యో మృత్యుం పశ్యతి" (ఛాం.7-26-2), తథా వాజసనేయకే, "కతమ ఆత్మా" ఇతి పృష్ట్వా, "యోయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః పురుషః"(బృ.6-3-7) ఇతి। తథా "విజ్ఞాతారమరే కేన విజానీయాత్"(బృ.6-5-15) "జానాత్యేవాయం పురుషః" (ప్ర.4-9)। తథా, "ఏష హి ద్రష్టాస్పృష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మన్తా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః" (ప్ర.4-9), "ఏవమేవాస్య పరిద్రష్టురిమాః షోడశ కలాః" (ప్ర.6-5)ఇతి॥ 19॥

ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః"(బృ. 6-3-7)(హృదయకమలములో నున్నవాడు ప్రాణశబ్దముచే చెప్పబడు ఇంద్రియ, ముఖ్యప్రాణమధ్యమున విజ్ఞానధర్మమునుగల జ్యోతిశ్శబ్దముచే చెప్పబడు ప్రకాశస్వరూపుడైన పురుషుడు జీవుడు), "విజ్ఞాతారం అరే కేన విజానీయాత్"(బృ. 6-5-15) (జ్ఞాతను దేనిచే తెలుసుకొనెదవు?) "జానాత్యేవ అయం పురుషః" (ప్ర. 4-9) (ఆత్మ ఎప్పుడును జ్ఞానశూన్యమై ఉండదు, తెలుసుకొనుటయే చేయుచుండును, జ్ఞానములేనివాడుగా కానేరడు) దీనిచే జ్ఞాతృత్వము స్థాపింపబడుచున్నది.

"ఏష హి ద్రష్టా, స్పృష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మన్తా బోద్ధా కర్తా విజ్ఞాన ఆత్మా పురుషః" (ప్ర. 4-9) (రూపమును చూచువాడును, స్పర్శించువాడును, శబ్దమును వినువాడును, గంధమును వాసన చూచువాడును, రసమును రుచిచూచువాడును, స్మరించువాడును, తెలుసుకొనువాడును, కార్యములను చేయువాడును జ్ఞానస్వరూపుడును అగు పురుషుడు జీవాత్మ) అను వాక్యముచే బోద్ధా, కర్తా, విజ్ఞాన ఆత్మా అని చెప్పుటచే, ఆత్మ జ్ఞాతయే జ్ఞానస్వరూపుడు కాడు అని చెప్పు తార్కికులును; జ్ఞానమాత్రస్వరూపుడు, జ్ఞాతృత్వము లేదు, జ్ఞాత కాడు అని చెప్పు అద్వైతులును; నిరసింపబడినారు. "ఏవమేవ అస్య పరిద్రష్టుః ఇమాః షోడశకలాః (ప్ర. 6-5) (అనుభవితయైన భోక్తయైన జీవునికి ఈ పదహారు కళలును భోగోపకరణములు) వీటితో "అన్యోSన్తరాత్మా విజ్ఞానమయః" (ఆత్మ జ్ఞానమయము) "న హి విజ్ఞాతుః విజ్ఞాతేః విపరిలోపోవిద్యతే" (బృ. 6-3-30) అను శ్రుతులనుకూడ ప్రమాణములుగా అనుసంధించవలెను.

సిద్ధాంతసారము – ప్రశ్నోపనిషత్తులో "ఏష హి ద్రష్టా, స్పృష్టా, శ్రోతా, ఘ్రాతా, రసయితా, మన్తా, బోద్ధా, కర్తా, విజ్ఞానాత్మా పురుషః" అని శ్రుతిలో జీవాత్మ చక్షురాది ఇంద్రియజన్యజ్ఞానమును గలవానిగా ద్రష్టా ఇత్యాదులచే చెప్పబడియుండుటచేతను, విజ్ఞాన ఆత్మా అని జ్ఞానస్వరూపునిగాను ప్రత్యేకముగా చెప్పియుండుటచేతను ఆత్మకు జ్ఞానస్వరూపత్వమువలె, జ్ఞాతృత్వముకూడ స్వాభావికమని తెలియుచున్నది. అట్లే "న విజ్ఞాతుః విజ్ఞాతేః విపరిలోపో విద్యతే అవినాశిత్వాత్ ఆత్మనః" ఇత్యాదిశ్రుతులలో, ఆత్మకును జ్ఞానమునకును ధర్మ-ధర్మిభావము షష్ఠీవిభక్తిచే చెప్పి, ఆత్మ నిత్యము గనుక దాని ధర్మమైన జ్ఞానమునకును అవినాశిత్వము చెప్పబడుటచే ఆత్మయొక్క ధర్మభూతజ్ఞానమునకును నిత్యత్వము సిద్ధించుచున్నది. కనుక, ఆత్మ జ్ఞానస్వరూపము, నిత్యజ్ఞానవంతుడు అని నిశ్చయింపబడుచున్నది.

ఈవిధముగా ఆత్మయొక్క జ్ఞానము (ధర్మభూతజ్ఞానము) నిత్యమైయున్నను, సుషుప్తిదశలో అనుపలంభముచే జ్ఞానముండుట తెలియకపోవుటచే జాగ్రద్దశలో జ్ఞానోపలంభముచేతను నిత్యమైయున్నను ఆ ధర్మభూతజ్ఞానమునకు సుషుప్తిదశలో- నిద్రాకాలమందు- సంకోచమును, జాగ్రద్దశలో - కళ్ళువిప్పి చూచుచున్నపుడు వికాసమును అంగీకరించ వలెను. అందుచే, సంకోచవికాసరూపవికారాశ్రయమై యుండిన ధర్మభూతజ్ఞానముద్వారా జీవాత్మకు కార్యత్వమున ఉపపాదించవలెను. (19)

యత్తు ఉక్తం జ్ఞాతృత్వే స్వాభావికే సతి సర్వగతస్య తస్య సర్వదా సర్వత్ర ఉపలబ్ధిః ప్రసజ్యత ఇతి; తత్రోచ్యతే-

॥ సి.సూ.॥ ఉత్క్రాన్తిగత్యాగతీనామ్ ॥ 2-3-20 ॥

నాయం సర్వగతః, అపితు అణురేవ అయమాత్మా। కుతః? ఉత్క్రాన్తగత్యాగతీనాం శ్రుతేః; ఉత్క్రాన్తిస్తావత్ శ్రూయతే, "తేన ప్రద్యోతేన ఏష ఆత్మా నిష్క్రామతి, చక్షుషో వా మూర్ధ్నో వా అన్యేభ్యో వా శరీరదేశేభ్యః" (బృ.6-4-2) ఇతి। గతిరపి, "యే వై కేచాస్మాల్లోకాత్ ప్రయన్తి, చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి"(కౌషీ.1-2) ఇతి। ఆగతిరపి, "తస్మాల్లోకాత్ పునరేతి అస్మై లోకాయ కర్మణే" (బృ. 6-4-6)ఇతి। విభుత్వే హి ఏతా ఉత్క్రాన్త్యాదయో న ఉపపద్యేరన్॥ 20 ॥

యత్తు ఉక్తమ్ – జ్ఞాతృత్వము స్వాభావికమని చెప్పినచో సర్వగతస్య – అంతటను వ్యాపించియున్న – విభువైయున్న ఆత్మకు సర్వదా, సర్వత్ర – ఎల్లప్పుడును, అంతటను, ఉపలబ్ధిః ప్రసజ్యేత – జ్ఞానము ఉండవలసివచ్చునని చెప్పగా, దానికి సమాధానము చెప్పబడుచున్నది.

॥ సి.సూ.॥ ఉత్క్రాన్తిగత్యాగతీనామ్ ॥2-3-20 ॥

సూత్రార్థము:– ***ఉత్క్రాన్తి గత్యాగతీనాం***= (శరీరమునుండి) మీదకు పోవుట, (లోకాంతరములకు) వెళ్ళుట, (లోకాంతరములనుండి) వెనుకకు వచ్చుటయు, (జీవునికి శ్రుతిలో) చెప్పబడుటవలన, (ఆత్మ అణువే).

ఈ ఆత్మ అణుస్వరూపమే కాని విభువు కాదు. ఎందులకనగా, ఆత్మకు ఉత్క్రాన్తి, గత్యాగతులను శ్రుతి చెప్పుచున్నది. "తేన ప్రద్యోతేన ఏష ఆత్మా నిష్క్రామతి, చక్షుషో వా, మూర్ధ్నో వా అన్యేభ్యో వా శరీరదేశేభ్యః"(బృ.6-4-2) (అన్ని ఇంద్రియములును ఒదిగియుండి భగవానునితో సంపత్తిని అనగా చేరికను పొందునపుడు చీకటితోనుండు హృదయమందు భగవానునిచే వెలుగుతో చూపబడినందున ఈ ఆత్మ చక్షురాది ఇంద్రియములలోనుండు ప్రదేశములను పొంది, కన్నుద్వారానో, మూర్ధన్యనాడిద్వారానో లేక శరీరములోని ఇతరద్వారములనుండియో వెడలిపోవును– ఉత్క్రాన్తిని పొందుచున్నది.) అని ఉత్క్రాన్తిని గురించి శ్రుతి చెప్పియున్నది. "యే వై కే చ అస్మాత్ లోకాత్ ప్రయన్తి చంద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి" (కౌషీ.1–2)(ఈ శరీరములనుండి బయటపడి వెళ్లుచున్న ఆత్మలు అన్నియు, చంద్రునే పొందుదురు) అని గతి యనునది ఇచ్చటినుండి, ఊర్ధ్వలోకములకు పోవునట్లు చెప్పబడియున్నది. "తస్మాత్ లోకాత్ పునః ఏతి అస్మై లోకాయ కర్మణే"(బృ.6–4–6) (స్వర్గలోకమందు వారువారు చేసిన పుణ్యఫలమును అనుభవించిన తరువాత తిరిగి, ఈ లోకమునందు మిగిలియున్న కర్మలఫలమును అనుభవించుటకై జన్మించుచున్నారు) అని ఆగతిని, – అనగా తిరిగి వచ్చుటను చెప్పియున్నది.

అనగా, ఆత్మ అతిసూక్ష్మమైయున్న చక్షురాది ఇంద్రియములనాడులద్వారా శరీరమునుండి బయటకు పోవును అని ఉత్క్రాన్తిని, ఉత్క్రాన్తిని పొందిన జీవుడు చంద్రలోకమునకు పోవునని గతి, స్వర్గలోకమును పొందినవారు స్వర్గభోగముల ననుభవించిన పిదప తిరిగి భూలోకమునకు మిగిలిన కర్మఫలములను అనుభవించుటకై వచ్చుదురు అని ఆగతియు శ్రుతిలో చెప్పబడియుండుటచే, ఆత్మ అణువు అని నిశ్చయింపబడుచున్నది. ఆత్మ విభువైయున్నచో ఈ ఉత్క్రాన్తి, గత్యాదులు సంభవించలేవు గదా! ఇట్లు ఈ సూత్రములో శ్రుత్యర్థాపత్తి చూపబడినది.

గత్యాగతులకు "సదా సోమ్య తథా సంపన్నో భవతి", "సత ఆగమ్య న విదుః" అను శ్రుతులను ప్రమాణముగా శంకరభాష్యమందు చూపియుండుట సరికాదని శ్రీభాష్యకారుల అభిప్రాయము. ఎందుకనగా, ఉత్క్రాన్తి తరువాత స్వర్గలోకమునకు వెళ్ళి అచటినుండి, తిరిగి వచ్చునని చెప్పు శ్రుతులను ప్రమాణముగా భాష్యకారులు చూపియుండుటచే

॥ సి.సూ.॥స్వాత్మనా చోత్తరయోః॥ 2-3-21 ॥

చశబ్దః అవధారణే। యద్యపి, శరీరవియోగరూపత్వేన ఉత్క్రాన్తిః స్థితస్యాపి ఆత్మనః కథఞ్చిత్ ఉపపద్యేతే। అతస్తే స్వాత్మనైవ సంపాద్యే॥ 21 ॥

॥సి.సూ. ॥ నః అణుః అతచ్ఛ్రుతేః ఇతి చేత్ న ఇతరాధికారాత్ ॥ 2-3-22॥

"యోऽయం విజ్ఞానమయః ప్రాణేషు"(బృ.6-3-7) ఇతి జీవం ప్రస్తుత్య, "స వా ఏష మహానజ ఆత్మా" (బృ.6-4-25) ఇతి మహత్త్వశ్రుతేః న అణుః జీవ ఇతి చేత్ న; ఇతరాధికారాత్ - జీవాత్ ఇతరస్య ప్రాజ్ఞస్య తత్రాధికారాత్। యద్యపి ఉపక్రమే జీవః ప్రస్తుతః తథాపి "యస్యానువిత్తః ప్రతిబుద్ధ ఆత్మా" (బృ.6-4-13) ఇతి మధ్యే

"గత్యాగతీనాం" అని ఉత్క్రాన్తి(మరణము తరువాత ఊర్ధ్వగతి) గతి, ఆగతులని చెప్పియుండుటచే స్వాపదశలో చెప్పబడిన గత్యాగతులను ప్రమాణముగా చూపుట కుదరదు. అందుచే ఉత్క్రాన్తితరువాత స్వర్గలోకమునకు పోయి, అచ్చటినుండి తిరిగి వచ్చునట్లుగా చెప్పు శ్రుతులను ప్రమాణముగా భాష్యకారులు చూపుచున్నారు. (20)

॥ సి.సూ.॥ స్వాత్మనా చ ఉత్తరయోః ॥ 2-3-21 ॥

సూత్రార్థము:- ***ఉత్తరయోః***= గతి, ఆగతి అను రెండును, ***స్వాత్మనా చ***= తన ఆత్మస్వరూపముచేతనే (జరుగునవి గనుక, ఆత్మ అణువని నిశ్చయము.)

సూత్రములోనున్న "చ" శబ్దమునకు ఏవ అని అవధారణార్థమును గ్రహించవలెను. నిత్యమైన ఆత్మకు ఉత్క్రాన్తి యనునది శరీరవియోగరూపముగనుక, కథఞ్చిత్ - ఏదోవిధముగా ఉత్క్రాన్తిని చెప్పవచ్చు. కాని గత్యాగతులు ఆత్మకే సంభవించును. అనగా, గత్యాగతులు ఆత్మకి తప్ప వేరొకవస్తువునకు చెప్పుట కుదరదు. ఉత్క్రాన్తి యనునది కథఞ్చిత్- ఏదో ఒకవిధముగా చెప్పవచ్చునుటయే అస్వారస్యము. అనగా ఆత్మకు అణుత్వము, గతి- ఈ రెండును కల్పించవలసివచ్చిందున కల్పనాగౌరవము. మా పక్షమున విభుత్వమే కల్పించవలెను గనుక, కల్పనాలాఘవమని పూర్వపక్షి చెప్పుచున్నాడు. ఈవిషయములో గత్యాదులను శ్రుతియే స్పష్టముగా చెప్పియుండుటచేత గతి కల్పింపబడ వలసిన అవసరము లేదు. ఉత్క్రాన్త్యాదులతో అణుత్వముమాత్రమే కల్పనచేయవలసియున్నది. కనుక గౌరవములేదు. మీ పక్షమందు విభుత్వకల్పనము శ్రుతివిరుద్ధము. మా పక్షములో అణుత్వకల్పనము శ్రుత్యనుగుణమే - శ్రుతివిరుద్ధము కాదు అని తాత్పర్యము. (21)

॥సి.సూ.॥ నః అణుః అతత్ శ్రుతేః ఇతి చేత్ న ఇతరాధికారాత్ ॥ 2-3-22 ॥

సూత్రార్థము:- ***అతచ్ఛ్రుతేః***= అణుత్వముకంటె భిన్నమైన విభుత్వము శ్రుతిలో (జీవునికి) చెప్పబడినందున, ***అణుః న***= (జీవుడు అణువు కాదు, ***ఇతి చేత్***= అనినచో, ***ఇతరాధికారాత్***= జీవునికన్న భిన్నమైన పరమాత్మను గురించిన ప్రస్తావమున్నందున, ***న***= ఆ విభుత్వము జీవునిది కాదు.

"సోయం విజ్ఞానమయః ప్రాణేషు"(బృ. 6-3-7) అని జీవునిగురించి చెప్పనారంభించి "స వా ఏషమహాన్ అజః ఆత్మా " (బృ. 6-4-25) అని తరువాత చెప్పబడిన వాక్యములో ఆత్మకు మహత్త్వము చెప్పబడియుండుటచేత ఆత్మ అణుస్వరూపము కాదు, విభువే అని చెప్పవలెను, ఇతిచేత్ న- అని అన్నట్లైతే- అట్లు చెప్పుట తప్పు. "ఇతరాధికారాత్"- జీవునికంటెను వేరైన ప్రాజ్ఞునికే అనగా పరమాత్మకే అచ్చట "అధికారాత్" - ప్రస్తావముండుటచే అయినను, ఉప

పరః ప్రతిపాద్యత ఇతి తత్సంబంధి ఇదం మహత్త్వమ్; న జీవస్య॥ 22 ॥

॥ సి.సూ.॥ స్వశబ్దోన్మానాభ్యాం చ ॥ 2-3-23॥

సాక్షాదణుశబ్ద ఏవ శ్రూయతే "ఏషోణురాత్మా చేతసా వేదితవ్యో యస్మిన్ ప్రాణః పఞ్చధా సంవివేశ ॥ (ముం.3-1-9) ఇతి ॥ ఉద్ధృత్య మానం ఉన్మానమ్ । అణుసదృశం వస్తు ఉద్ధృత్య తన్మానత్వం జీవస్య శ్రూయతే, "వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ। భాగో జీవః స విజ్ఞేయః" (శ్వే.5-9) ఇతి, "ఆరాగ్రమాత్రో హ్యవరోపి దృష్టః" (శ్వే.5-8) ఇతి చ। అతః అణురేవాయమాత్మా ॥23 ॥

క్రమములో జీవుడు ప్రస్తుతునిగా ఉన్నను, "యస్యానువిద్ధః ప్రతిబుద్ధః- ఆత్మా"(బృ. 6-4-13)(అనువిద్ధః- ఉపాస్యుడు అని అర్థము. ప్రతిబుద్ధ ఆత్మా - ప్రాజ్ఞుడైన ఆత్మ) అని మధ్యలో పరమాత్మను గురించి చెప్పియుండుటచే ఈ మహత్త్వము అతడితో సంబంధమున్నదియే. జీవాత్మకు మహత్త్వము చెప్పబడ లేదు. (22)

॥ సి.సూ॥ స్వశబ్దోన్మానాభ్యాం చ॥ 2-3-23 ॥

సూత్రార్థము:- **స్వశబ్దోన్మానాభ్యాం చ**= (జీవుని గురించి) అణుశబ్దమున్ను, (అణువస్తువును) ఎత్తుకొని దాని పరిమాణమును కూడ శ్రుతిలో చెప్పుటచేత (జీవుడు అణువే).

"స్వశబ్దః" - అణు శబ్దము లేదా అణుత్వమును ఆక్షేపించు శబ్దము అని భావము. ఆత్మ అణువు అనునది సాక్షాత్తుగనే శ్రుతి చెప్పుచున్నది. "ఏషా అణుః ఆత్మా చేతసా వేదితవ్యః యస్మిన్ ప్రాణః పఞ్చధా సంవివేశ"(ముం. 3-1-9) (ఏ ఆత్మను ప్రాణాపానాది పంచరూపముగా విభక్తమైన ముఖ్యప్రాణము ఆశ్రయించియున్నదో, ఆ ఆత్మ అణువు- తెలుసుకొనుటకు సాధ్యము కానిదియు, అత్యంతసూక్ష్మమైనయు. పరిశుద్ధమైన మనస్సుచేతనే గ్రహింపదగినది అని శ్రుతి అణుశబ్దముచేతనే సాక్షాత్తుగా చెప్పుచున్నది. "ఉద్ధృత్యమానం ఉన్మానమ్"- అణుసదృశమైన ఒక వస్తువును ఉదాహరణముగా చూపి తన్మానత్వం - అంతమాత్రపు పరిమాణము గలవాడు జీవుడు అని ఒక శ్రుతి చెప్పుచున్నది. "వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ। జీవో భాగః స విజ్ఞేయః"(శ్వే. 5-9) (నల్లని ధాన్యపు చివరవంటి చిన్న భాగమునుతీసి దానిని నూరుభాగములుగా చేసి, వాటిలో ఒకదానిని మరల నూరుభాగములుగా చేసిన, దానిలో ఒకభాగము ఎంతసూక్ష్మముగా నుండునో, అంతసూక్ష్మమైనది ఆత్మ అని తెలుసుకొనవలెను) అని శ్రుతి చెప్పుచున్నది. "ఆరాగ్రమాత్రః హి అవరోపి దృష్టః" (శ్వే. 5-8) (ఆత్మ అంగుష్ఠమాత్రపరిమాణము గలవాడు అని శాస్త్రాంతరములలో చెప్పబడుచున్నదానికంటెను తక్కువ(హీన)పరిమాణము గలది. ఆరాగ్రమాత్రః - (ఆరా-చర్మభేదినీ) (సూదిమొనకు సమమై సూక్ష్మమైనవాడు)అని శాస్త్రములలో చెప్పబడుచున్నదికనుక ఈ ఆత్మ అనునది అణువే- అణుపరిమాణముగలదియే.

అణుత్వమును, గతియును శ్రౌతం - శ్రుతిలోనే చెప్పబడుచున్నది. కనుక, అవి కల్పించబడవలసినవి కావు. ఇందుచే పూర్వపక్షి చెప్పిన కల్పనాగౌరవము మా పక్షములోలేదు. ఇంతకు ముందు "స్వాత్మనా చ ఉత్తరయోః" (2-3-21) అను సూత్రములో ఉత్క్రాన్తి, గత్యాదులు విభువైన ఆత్మకు సంభవించవు గనుక అర్థాత్ ఆత్మ అణుస్వరూపమే అని స్పష్టమగుచున్నదని శ్రుత్యర్థాపత్తిని చూపిరి. "స్వశబోన్మానాభ్యాం చ " (2-3-22) అనుటచే ఆత్మ అణువు అనుటకు సాక్షాత్తు శ్రుతినే చూపుచున్నారు. కఠవల్లిలో "బుద్ధేరాత్మా మహాన పరః" అని ఆత్మను మహాన్ అని చెప్పుట బహు శ్రుతులకును, శ్రుత్యర్థాపత్తికిని విరోధముగా నుండుటచే మహత్ శబ్దము ప్రాధాన్యపరమని గ్రహించవలెను. (23)

అథ స్యాత్ – ఆత్మనః అణుత్వే సకలశరీరవ్యాపినీ వేదనా నోపపద్యత ఇతి; తత్ర మతాన్తరేణ పరిహారమాహ–

॥ సి.సూ.॥ అవిరోధశ్చన్దనవత్ ॥ 2-3-24 ॥

యథా హరిచన్దనబిన్దుః దేహైకదేశవర్త్యపి సకలదేహివ్యాపినం ఆహ్లాదం జనయతి, తద్వత్ ఆత్మాఽపి దేహైకదేశవర్తీ సకలదేశవర్తినీం వేదానాం అనుభవతి ॥ 24 ॥

॥సి.సూ.॥ అవస్థితివైశేష్యాత్ ఇతి చేన్న అభ్యుపగమాత్ హృది హి ॥ 2-3-25॥

హరిచన్దనబిన్ద్వాదేః దేహదేశవిశేష అవస్థితివిశేషాత్ తథాభావః, ఆత్మనస్తు తన్నవిద్యత ఇతి చేన్న, ఆత్మనోపి దేహదేశవిశేషే స్థిత్యభ్యుపగమాత్। హృదయదేశే హి ఆత్మనః స్థితిః శ్రూయతే, "హృది హి అయమాత్మా, తత్రైకశతం నాడీనాం" (ప్ర.3-6)ఇతి; తథా, "కతమ ఆత్మా" ఇతి ప్రకృత్య, "యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః"

॥ సి.సూ.॥ అవిరోధః చన్దనవత్ ॥2-3-24 ॥

సూత్రార్థము: ***చందనవత్***= (దేహముయొక్క ఒక భాగములోనున్న) చందనము (దేహమంతను పూర్తిగా తెలుసుకొనును)వలె, **అవిరోధః**= విరోధము లేదు.

హరి(మంచి)చందనమును శరీరముపై వక్షస్థలముపైననో, మెడలోనో పూసుకొనినచో, అది శరీరమంతటను ఒకవిధమైన ఆహ్లాదమును – అనగా సంతోషమును ఎట్లు కలిగించునో, అట్లే, ఆత్మ శరీరమందొకప్రదేశములో ఉండి, శరీరమంతటను సుఖదుఃఖములను అనుభవించుచున్నది. (24)

॥ సి.సూ.॥ అవస్థితివైశేష్యాత్ ఇతి చేన్న అభ్యుపగమాత్ హృది హి ॥ 2-3-25 ॥

సూత్రార్థము:– ***అవస్థితివైశేష్యాత్***= (చందనపుపొడి) శరీరములో ఒకభాగమందున్నచో, (దేహమంతటికిని ఆనందము కలుగుటలో లోటు లేదు. జీవుడు అట్లు కాదు గదా!) **ఇతి చేత్**= అనినచో, **న**– ఈ ఆక్షేపము పొసగదు. ***అభ్యుపగమాత్***= (జీవునికి దేహమందు ఒక భాగమందు ఉండుటను) అంగీకరించినచో, **హృది హి**= హృదయమందేగదా! (జీవుని స్థానము చెప్పబడుచున్నది.)

మంచి చందనబిందువు దేహమందలి దేశవిశేషముపై నున్నచో దేహమంతటను వ్యాపించి ఆహ్లాదమును కలిగించుచున్నది. ఆత్మ అట్లే శరీరములో ఒకచోటనుండియున్నది అని చెప్పుట సాధ్యముకాదని చెప్పుట తప్పు. ఆత్మకూడ శరీరములో ఒకదేశవిశేషమందున్నట్లు అంగీకరించబడియున్నది. అనగా, హృదయప్రదేశమందు ఆత్మయున్నదని శ్రుతి చెప్పుచున్నది. "హృది హి అయమాత్మా తత్ర ఏకశతం నాడీనామ్" (ప్ర.3-6) (ఈ జీవాత్మ హృదయములోనున్నది. ఆ హృదయమందు నూటొక్క నాడులున్నవి.) అనియు, అట్లే "కతమ ఆత్మా" అని ఆరంభించి, "యోయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః"(బృ.6-3-7) (హృదయకమలములో ప్రాణశబ్దముచే చెప్పబడు ఇంద్రియ, ముఖ్యప్రాణముల మధ్యనున్న విజ్ఞానధర్మక- ధర్మభూతజ్ఞానముగల, జ్యోతిశ్శబ్దముచే చెప్పబడు ప్రకాశస్వరూపుడైన జీవపురుషుడు- అని సమాధానము చెప్పుచున్నారు) అనియు, ఆత్మకు దేహైకదేశవిశేషములో స్థితిని (ఉండుటను) తెలుపుటకు చందనదృష్టాంతము చెప్పబడినది. హరిచందనము హృదయముపైననో, మెడలోనో ఎక్కడ పూసుకొనినను, శరీరమంతటను ఆనందమును కలిగించుట చూచుచున్నాము గదా! కనుక, చందనమునకు దేశవిశేషాపేక్ష లేదు. అనగా, చందనముకూడ హృదయముపై నున్ననే ఆహ్లాదకరమగునని చెప్పుట సరికాదు(25)

(బృ. 6-37) ఇతి। ఆత్మనో దేశవిశేషస్థితిఖ్యాపనాయ చన్దనదృష్టాన్తః ప్రదర్శితః; న తు చన్దనస్య దేశవిశేషాపేక్షా॥ 25 ॥

ఏకదేశవర్తినః సకలదేహవ్యాపికార్యకరత్వప్రకారం స్వమతేన ఆహ –

॥ సి.సూ.॥ గుణాద్వా ఆలోకవత్ ॥ 2-3-26 ॥

వాశబ్దో మతాన్తరవ్యావృత్త్యర్థః। ఆత్మా స్వగుణేన జ్ఞానేన సకలదేహం వ్యాప్య అవస్థితః; ఆలోకవత్। యథా మణిద్యుమణిప్రభృతీనాం ఏకదేశవర్తినాం ఆలోకః అనేకదేశవ్యాపీ దృశ్యతే, తద్వత్ హృదయస్థస్య ఆత్మనో జ్ఞానం సకలదేహం వ్యాప్య వర్తతే, జ్ఞాతుః ప్రభాస్థానీయస్య జ్ఞానస్య స్వాశ్రయాత్ అన్యత్ర వృత్తిః మణిప్రభావత్ ఉపపద్యత ఇతి ప్రథమసూత్రే స్థాపితమ్॥ 26॥

నను ఉక్తం జ్ఞానమాత్రమేవ ఆత్మేతి; తత్ కథం జ్ఞానస్య స్వరూపవ్యతిరిక్తగుణత్వముచ్యతే; తత్రాహ –

॥సి.సూ.॥ వ్యతిరేకో గన్ధవత్ తథా చ దర్శయతి ॥ 2-3-27 ॥

శరీరములో ఏకదేశమున ఆత్మ ఉన్నను, సకలదేహవ్యాపి – శరీరమంతటను సుఖదుఃఖానుభవప్రకారమును తమ సిద్ధాంతప్రకారమును "యద్యపి" అని ఆరంభించి చెప్పుచున్నారు. యద్యపి– ఆత్మయనునది ఏకస్మిన్ అవయవిని – ఒక శరీరముయొక్క ఏకదేశమందు ఉన్నపుడు ఆ శరీరమంతటను సుఖదుఃఖానుభవమును అంగీకరించుచున్నాము. అయినను సౌభరిమహర్షి అనేకశరీరములను ధరించి, అన్ని శరీరములలోను "బహుషు దేహ అవయవిషు" అణువైన ఆత్మ దేశవిశేషములోనుండి, అన్ని స్థలములలోను సుఖదుఃఖములను అనుభవించిరి అని చెప్పుట కుదరదే అను అభిప్రాయముచే తమయొక్క సిద్ధాంతమును ప్రసాదించుచున్నారు.

॥ సి.సూ.॥ గుణాద్వా ఆలోకవత్ ॥ 2-3-26 ॥

సూత్రార్థము:– ***ఆలోకవత్***= సూర్యుడు మొదలైనవాటి) కిరణములవలెనే, ***గుణాత్ వా***= గుణమైన జ్ఞానముద్వారా, (దేహమందంతటను జీవుడు వ్యాపించుచున్నాడు.)

ఇచ్చట వా శబ్దము వెనుక చెప్పిన మతాంతరమును వ్యావర్తించుచున్నది. ఆత్మ తనయొక్క గుణముచే – అనగా ధర్మభూతజ్ఞానముచే అన్ని దేహములలోను వ్యాపించియున్నది. ఆలోకవత్ – కాంతివలె. సూర్యుడు, వజ్రములు, దీపము మొదలైనవి ఒక ప్రదేశముననున్నను, దాని కాంతి – అనగా ప్రకాశము అన్నిచోట్లను వ్యాపించియుండుటను చూచుచున్నాము గదా! అదేవిధముగా, హృదయాంతర్వర్తియైన ఆత్మయొక్క ధర్మభూతజ్ఞానము అన్ని శరీరములలోను వ్యాపించియున్నది. అయుతసిద్ధ విశేషణమైన – కలసియేయుండి, విడకుండనుండునట్టి విశేషణమైన ధర్మభూతజ్ఞానము వేరుచోట ఎట్లుండును? అన్నచో, జ్ఞాతయైన ఆత్మయొక్క ప్రభాస్థానీయమైన జ్ఞానమునకు ఆశ్రయమైయుండు ఆత్మకంటెను వేరుచోట ఉండుట సూర్యుని ప్రభ, ద్యుమణివలె కుదురునని జిజ్ఞాసాధికరణములో స్థాపింపబడియున్నది గదా!(26)

అయ్యా! ఆత్మ జ్ఞానమాత్రస్వరూపము అని ఇదివరకే చెప్పియున్నానే! అట్లుండగా, స్వరూపాతిరిక్తముగా జ్ఞానగుణత్వము దేనివలన చెప్పుచున్నారు? అను ప్రశ్నమునకు సమాధానము చెప్పుచున్నారు.

సి.సూ.॥ వ్యతిరేకః గన్ధవత్ తథా చ దర్శయతి ॥2-3-27 ॥

సూత్రార్థము:– ***గన్ధవత్***= వాసన(దానినిగల పృథివికంటె భిన్నత్వము సిద్ధించుట)వలెనే, ***వ్యతిరేకః***= (ధర్మభూత జ్ఞానమునకు దానినిగల ఆత్మకంటె) భేదము(సిద్ధించుచున్నది). ***తథా చ దర్శయతి***= (శ్రుతికూడ) అట్లే చూపుచున్నది.

యథా పృథివ్యాః గన్ధస్య గుణత్వేన ఉపలభ్యమానస్య తతో వ్యతిరేకః, తథా, "జానామి" ఇతి జ్ఞాతృగుణత్వేన ప్రతీయమానస్య జ్ఞానస్య ఆత్మనో వ్యతిరేకః సిద్ధః దర్శయతి చ శ్రుతిః "జానాత్యేవాయం పురుషః" (బృ.6-3-3)**ఇతి ॥ 27 ॥**

సి.సూ.॥ పృథగుపదేశాత్ ॥ 2-3-28 ॥

స్వశబ్దేనైవ విజ్ఞానం విజ్ఞాతుః పృథగుపదిశ్యతే, "న హి విజ్ఞాతుః విజ్ఞాతేః విపరిలోపో విద్యతే" (బృ.6-3-30)**ఇతి॥28॥**

యత్తూక్తమ్- "యో విజ్ఞానేతిష్ఠన్" (బృ.5-7-22), **"విజ్ఞానం యజ్ఞం తనుతే"**(తై.ఆర.5-1), **"జ్ఞానస్వరూపం అత్యన్త నిర్మలమ్"** (వి.పు).1-2-6) **ఇత్యాదిషు జ్ఞానమేవ ఆత్మేతి వ్యపదిశ్యత ఇతి, తత్రాహ -**

॥సి.సూ.॥ తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్॥ 2-3-29 ॥

తుశబ్దః చోద్యం వ్యావర్తయతి; తద్గుణసారత్వాత్ - విజ్ఞానగుణసారత్వాత్ ఆత్మనో విజ్ఞానమితి వ్యపదేశః విజ్ఞానమేవాస్య సారభూతో గుణః; యథా ప్రాజ్ఞస్యానన్దః సారభూతో గుణ ఇతి ప్రాజ్ఞ ఆనన్దశబ్దేన వ్యపదిశ్యతే -

---

పృథివికి గుణముగా తెలియుచున్న గంధము పృథ్వికంటెను ఎట్లు వేరుగా ఉన్నదో అదేవిధముగా, తెలుసుకొనుచున్నాను అని జ్ఞాతయైన ఆత్మయొక్క గుణత్వముచేత కలుగుచున్న జ్ఞానమునకు - అనగా జానామి అను ధర్మధర్మిలకు ప్రకృతిప్రత్యయవాచ్యములకు వ్యతిరేకమైనది అనగా భిన్నమైనది, సిద్ధించుచున్నది. తథా చ దర్శయతి - దానినే "జానాతి ఏవ అయం పురుషః" అని (బృ. 6-3-3)శ్రుతి చెప్పుచున్నది. (27)

॥సి.సూ.॥ పృథగుపదేశాత్ ॥2-3-28 ॥

సూత్రార్థము:- ***పృథగుపదేశాత్***= (ఆత్మకంటె జ్ఞానమును) భిన్నముగా ఉపదేశించుటచేత, (జ్ఞానమునకు ఆత్మకంటె భిన్నత్వము సిద్ధము.)

స్వశబ్దముచేతనే - జ్ఞానమును జ్ఞాతను వేరువేరుగా శ్రుతి చెప్పుట చూడవచ్చును. "న హి విజ్ఞాతుః విజ్ఞాతేః విపరిలోపో విద్యతే" (బృ. 6-3-30) అని వెనుకటి సూత్రములో వాసనయున్న పుష్పము అనునట్లు జ్ఞానవిశిష్టవాచియైన శబ్దముచే విశేష్యవిశేషణముగా చెప్పి, విశేషణము వేరు, విశేష్యము వేరు అని చూపిరి. ఈ సూత్రములో విజ్ఞాతుః అని షష్ఠీవిభక్తిచే విజ్ఞాతను వేరుగను, విజ్ఞానమును వేరుగను చెప్పి భేదమును చూపియున్నారు అని తెలుసుకొనదగినది. (28)

యత్తూక్తమ్ - "యో విజ్ఞానే తిష్ఠన్", "విజ్ఞానం యజ్ఞం తనుతే", "జ్ఞానస్వరూపం అత్యన్త నిర్మలమ్" ఇత్యాది వాక్యములలో జ్ఞానమే ఆత్మ అని చెప్పబడుచున్నదిగదా అను పూర్వపక్షియొక్క ఆక్షేపమునకు సమాధానము చెప్పుచున్నారు.

॥ సి.సూ. ॥ తద్గుణసారత్వాత్ తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్ ॥ 2-3-29 ॥

సూత్రార్థము:- ***తద్గుణసారత్వాత్ తు***= జ్ఞానగుణమును సారముగా గ్రహించుటచే, ***తద్వ్యపదేశః***= (ఆత్మ) జ్ఞానమని చెప్పబడుచున్నది. ***ప్రాజ్ఞవత్***= సర్వజ్ఞుడైన పరమాత్మ (ఆనందగుణమును సారముగా గలవాడుగా నున్నందున, ఆయనే ఆనందము అని చెప్పబడుట)వలె

ఇచట తు శబ్దము పూర్వపక్షి చెప్పిన ఆక్షేపమును వ్యావర్తించుచున్నది. "తద్గుణసారత్వాత్" - విజ్ఞానగుణ సారత్వాత్- అనగా జ్ఞానమను గుణమును ప్రధానముగా గలదిగానున్నందున ఆత్మకు , "విజ్ఞానమ్" అని వ్యపదేశము

"యదేవ ఆకాశ ఆనన్దో న స్యాత్" (తై.ఆన.7-1), "ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్" (తై.భృ.6-1) ఇతి। ప్రాజ్ఞస్య హి ఆనన్దః సారభూతో గుణః, "స ఏకో బ్రహ్మణ ఆనన్దః" (తై.ఆన.8-4), "ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చన"(తై.ఆన.9-1) ఇతి । యథా వా, "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ"(తై.ఆన.1-1) ఇతి విపశ్చితః ప్రాజ్ఞస్య జ్ఞానశబ్దేన వ్యపదేశః । "సహ బ్రహ్మణా విపశ్చితా" (తై.ఆన.1-1,2), "యః సర్వజ్ఞః"(ముం.1-1-9) ఇత్యాదిషు ప్రాజ్ఞస్య జ్ఞానం సారభూతో గుణ ఇతి విజ్ఞాయతే ॥ 29 ॥

॥సి.సూ.॥ యావదాత్మభావిత్వాచ్చ న దోషస్తద్దర్శనాత్ ॥ 2-3-30 ॥

విజ్ఞానస్య యావదాత్మభావిధర్మత్వాత్ తేన తద్వ్యపదేశో న దోషః; తథా చ ఖణ్డాదయో యావత్స్వరూపభావిగోత్వాది ధర్మశబ్దేన గౌరితి వ్యపదిశ్యమానా దృశ్యన్తే స్వరూపనిరూపణధర్మత్వాత్ ఇత్యర్థః। చకారాత్

(పేరు). విజ్ఞానమే ఆత్మకు సారభూతమైన - ప్రధానమైన - గుణము. అది యావదాత్మభావిగా నుండుటచే అది సారభూతమని చెప్పబడుచున్నది. ఎట్లు ప్రాజ్ఞుడగు పరమాత్మకు ఆనందమనునది సారభూతమైన- ప్రధానమైన గుణమని ప్రాజ్ఞుడు ఆనందశబ్దముచే వాచ్యుడగుచున్నాడో, అట్లే ఆత్మ విజ్ఞానమను పదముచే వాచ్యమగుచున్నది. "యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్" (తై.ఆ.7-1), "ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్"(తై.భృ.6-1) అని ప్రాజ్ఞునికి (పరమాత్మకు) ఆనందము సారభూతమైన - ప్రధానమైన గుణము. "స ఏకో బ్రహ్మణ ఆనన్దః", "ఆనన్దమ్ బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చన" (తై.ఆనం.9-1) అని శ్రుతుల చెప్పుచున్నవి గదా! "సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ" (తై.ఆ.11)అని విపశ్చితైన (సర్వజ్ఞుడైన) ప్రాజ్ఞునికి జ్ఞానశబ్దముచే ఎట్లు వ్యపదేశమో, అట్లే ఆత్మకు విజ్ఞానశబ్దముచే వ్యపదేశము. "సహ బ్రహ్మణా విపశ్చితా"(తై.ఆ.1-2), "యః సర్వజ్ఞః" (ము.1-1-9) ఇత్యాదులలో ప్రాజ్ఞునికి జ్ఞానమనునది సారభూతమని తెలియుచున్నది. ఆనందము జ్ఞానము - ఈ రెండును గుణములు అని తెలుపుటకు "స ఏకో బ్రహ్మణ ఆనన్దః", "యః సర్వజ్ఞః", "విపశ్చితా" ఇత్యాది శ్రుతులను ఉదాహరణములుగా చూపిరి. (29)

అయ్యా! గుణవాచిశబ్దముచే గుణిని చెప్పుట అనునది లాక్షణికము కాదా? అన్నఆక్షేపమునకు సమాధానము చెప్పుచున్నారు -

॥సి.సూ.॥ యావదాత్మభావిత్వాచ్చ న దోషస్తద్దర్శనాత్॥ 2-3-30॥

సూత్రార్థము:- ***యావదాత్మభావిత్వాత్ చ***= ఆత్మయున్నంతకాలమును (నిత్యముగా జ్ఞానముకూడ) ఉన్నందున, ***న దోషః***= (ఆత్మను జ్ఞానమని చెప్పుటలో) దోషము లేదు. ***తద్దర్శనాత్***= (నిత్యధర్మమైన గోత్వాదులచే గోవు మొదలైనవాటిని గో మొదలైన శబ్దములతో) వ్యవహరించుట యున్నందున.

జ్ఞానమనునది ఆత్మ ఉన్నంతవరకును ఉండు ధర్మముగనుక, విజ్ఞానశబ్దముచే చెప్పుట దోషము కానేరదు. గంగడోలు మొదలైనవి యున్నంతవరకును గోత్వాది ధర్మశబ్దముచే గౌః అని వ్యపదేశింపబడుట కనబడుచున్నది. స్వరూపనిరూపణధర్మమగుటచే అని అర్థము. అణుత్వాదులును యావదాత్మభావులని చెప్పవచ్చును. దాని వ్యావృత్తికొరకు స్వరూపనిరూపణధర్మత్వాత్ అని ప్రసాదించియున్నారు. స్వరూపము ధర్మిస్వరూపము. సూత్రములోనున్న ఆత్మశబ్దము స్వరూపమును చెప్పుచున్నది. సూత్రములోనున్న "చ"కారముచే జ్ఞానమువలె (ధర్మభూతజ్ఞానమువలె), ఆత్మకూడ స్వయంప్రకాశము గనుక, జ్ఞానమని ఆత్మ చెప్పబడుటలో దోషమేమియు లేదని "సముచ్చినోతి" - చేర్చి చెప్పుచున్నారు.

జ్ఞానవత్ ఆత్మనోపి స్వప్రకాశత్వేన విజ్ఞానమితి వ్యపదేశో న దోష ఇతి సముచ్చినోతి ॥ 30 ॥

యచ్చోక్తం సుషుప్త్యాదిషు జ్ఞానాభావాత్ జ్ఞానస్య న స్వరూపానుబన్ధిధర్మత్వమితి, తత్రాహ –

॥ సి.సూ.॥ పుంస్త్వాదివత్తస్య సతోఽభివ్యక్తియోగాత్। 2-3-31॥

తుశబ్దః చోదితాశంకానివృత్త్యర్థః। అస్య – జ్ఞానస్య సుషుప్త్యాదిష్వపి విద్యమానస్య జాగర్యాదిషు అభివ్యక్తేః సంభవాత్ స్వరూపానుబన్ధిధర్మత్వోపపత్తిః, పుంస్త్వాదివత్ – యథా పుంస్త్వాద్యసాధారణస్య ధాతోః బాల్యావస్థాయాం సతోప్యనభివ్యక్తస్య యువత్వే అభివ్యక్తౌ పుంసస్తద్వత్తా న కాదాచిత్కీ భవతి। సప్తధాతుమయత్వం హి స్వరూపానుబన్ధి; "తత్ సప్తధాతు త్రిమలం ద్వియోని చతుర్విధాహారమయం శరీరమ్" ఇతి శరీరస్వరూపోపదేశాత్। సుషుప్త్యాదిష్వపి అహమర్థః ప్రకాశత ఇతి ప్రాగేవోక్తమ్। తస్య విద్యమానస్య జ్ఞానస్య విషయగోచరత్వం జాగర్యాదౌ ఉపలభ్యతే; ఏతే చ ఆత్మనో జ్ఞాతృత్వాదయో ధర్మాః ప్రాగేవ ఉపపాదితాః। అతో జ్ఞాతృత్వమేవ జీవాత్మనః స్వరూపమ్। స చాయమాత్మా

అనగా, విజ్ఞానము యావదాత్మభావిధర్మముగానుండుటచే జ్ఞానశబ్దముచే వ్యపదేశించుట దోషము కాదు. ఆత్మ జ్ఞానమువలె స్వయంప్రకాశముగా నుండుటచే జ్ఞానము అని చెప్పుట దోషము కాదని చేర్చి చెప్పుచున్నారని తాత్పర్యము. (30)

సుషుప్తి, మూర్ఛ, కాలములలో జ్ఞానము లేనందున జ్ఞానమునకు స్వరూపానుబంధిధర్మత్వము సిద్ధించదని చెప్పబడుటకు సమాధానము ప్రసాదించుచున్నారు –

॥ సి.సూ.॥ పుంస్త్వాదివత్ తు అస్య సతోఽభివ్యక్తియోగాత్ ॥ 2-3-31 ॥

సూత్రార్థము:– ***సతః అస్య***= (ఎల్లప్పుడును, ఆత్మలో)ఉన్న ఈ ధర్మభూతజ్ఞానమునకు, ***పుంస్త్వాదివత్***= పురుషత్వము మొదలైనవి (మనుజునకు ఒకప్పుడు బహిర్గతమగుట)వలెనే, ***అభివ్యక్తియోగాత్***= (మేలుకొనియుండుటవంటి కొన్నిసమయములలో) స్వచ్ఛమైన జ్ఞానము కలుగునని గ్రహించవచ్చునుగనుక (ఆత్మకు జ్ఞానము నిత్యధర్మమగును)

తుశబ్దము వెనుక చెప్పిన ఆక్షేపమును నివర్తించుచున్నది. జ్ఞానస్య – సుషుప్తి మొదలగు అవస్థలలో కూడ ఉండునట్టి ఈ జ్ఞానమునకు జాగ్రత్, స్వప్నదశలలో, అభివ్యక్తి– బహిర్గతమగుట తెలియుటచే స్వరూపానుబంధి ధర్మత్వము ఉపపన్నమగుచున్నది. పుంస్త్వాదివత్ – పుంస్త్వాద్యసాధారణధాతువు బాల్యావస్థలోనున్నప్పుడు, బహిర్గతము కాకుండ నుండుట చూచుచున్నాము. అది యౌవనదశలోనే బహిర్గతమగుచున్నది. పురుషునికి దానిని కలిగియుండుట కాదాచిత్కముగా చెప్పుట సంభవముకాదుగదా! సప్తధాతుమయత్వమే శరీరముయొక్క స్వరూపానుబంధి. "తత్ సప్తధాతు త్రిమలం ద్వియోని చతుర్విధ ఆహారమయం శరీరమ్" అని శరీరముయొక్క స్వరూపము చెప్పబడియున్నది. (సప్తధాతువులు – రస, అసృక్, మాంస, మేద, అస్థి, మజ్జ, శుక్రములు. త్రిమలమ్ – మూత్రము, పురీషము, రేతస్సు; ద్వియోని – స్త్రీ, పురుష రూపయోనులు రెండు. చతుర్విధ ఆహారము – కాత్య, లేహ్య, శోష్య, పేయములు (అనగా, కరిచి తినవలసినవి, నాకి తినవలసినవి, ఎండినవి, త్రాగవలసినవి) జ్ఞానమునకు ఉపలబ్ధియనునది విషయసంబంధ సాపేక్షమని చెప్పబడినది. విద్యమానస్య –ఉండునదియు. ప్రకాశించకను, కదాచిత్ ఒకప్పుడు ప్రకాశించగలదిగను ఉన్న వస్తువునకు ఇది ఉదాహరణము. విషయసంబంధార్హత్వము, ప్రకాశార్హత్వము అప్పుడుకూడ ఉండుటచే స్వయంప్రకాశత్వమునకు హాని లేదు. ఈవిధముగా, స్వయంప్రకాశస్వరూపజ్ఞానోపలబ్ధియొక్క విషయసంబంధసాపేక్షత్వము ఉన్నప్పుడు అహమర్థముకూడ, అట్లు కావచ్చును అని శంకించుకొని చెప్పుచున్నారు సుషుప్త్యాదులలోకూడ అహమర్థము

అణుపరిమాణః । "న ప్రేత్య సంజ్ఞాస్తి" (బృ.4-4-12) ఇత్యపి న ముక్తస్య జ్ఞానాభావ ఉచ్యతే; అపి తు "ఏతేభ్యో భూతేభ్యః సముత్థాయ తాన్యేవానువినశ్యతి" (బృ.4-4-12) ఇతి సంసారదశాయాం యత్ భూతానువిధాయిత్వప్రయుక్తం జన్మనాశాది దర్శనమ్, తత్ ముక్తస్య న విద్యతే; "న పశ్యో మృత్యుం పశ్యతి న రోగం నోత దుఃఖతామ్ । సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః" (ఛాం.7-26-2), "నోపజనం స్మరన్నిదం శరీరమ్"(ఛాం.8-12-3), "మనసైతాన్ కామాన్ పశ్యన్ రమతే" (ఛాం.8-12-5) ఇత్యాది శ్రుత్యైకార్థ్యాత్॥31॥

సంప్రతి జ్ఞానాత్మవాదే తస్య సర్వగతత్వే దూషణమాహ-

॥సి.సూ.॥ నిత్యోపలబ్ధి అనుపలబ్ధిప్రసఙ్గః అన్యతరనియమో వాన్యథా ॥ 2-3-32 ॥

అన్యథా సర్వగతత్వపక్షే, తస్య జ్ఞానమాత్రత్వపక్షే చ నిత్యం ఉపలబ్ధ్యనుపలబ్ధీ సహైవ ప్రసజ్యేతామ్;

ప్రకాశించుచున్నదని వెనుక జిజ్ఞాసాధికరణములోనే చెప్పియున్నాము. స్వాపదశలోనున్న జ్ఞానమునకు విషయగోచరత్వము జాగ్రద్దశలో తెలియవచ్చుచున్నది. అనగా, విషయసంబంధోపలబ్ధి అనునది జాగ్రదాద్యవస్థలలో అని అర్థము. ఆత్మకు జ్ఞాతృత్వాది ధర్మములు ఉన్నవని వెనకనే ఉపపాదించితిమి. అందుచే జ్ఞాతృత్వమే జీవాత్మకు స్వరూపము. ఆ ఆత్మ అణుపరిమాణముగలది. దీనిచే నిత్యోపలబ్ధ్యాది ప్రసంగము చెప్పలేము. "న ప్రేత్యసంజ్ఞా అస్తి" అను శ్రుతివాక్యము ముక్తునికి జ్ఞానాభావమును చెప్పుట లేదు. కాని "ఏతేభ్యః భూతేభ్యః సముత్థాయ తాన్యేవ అనువినశ్యతి" (బృ. 4-4-12) అని సంసారదశలో భూతానువిధాయిత్వప్రయుక్తమైన - శరీరసంబంధనాశప్రయుక్తమైన- జన్మ, నాశాదిదర్శనము ఏది ఉన్నదో, అది ముక్తునికి లేదు అని చెప్పుచున్నది. "న పశ్యో మృత్యుం పశ్యతి, న రోగం నోత దుఃఖతాం సర్వం హ పశ్యః పశ్యతి సర్వం అప్నోతి సర్వశః"(ఛాం. 7-26-2) (బ్రహ్మమును దర్శించినవాడు మరణమును, రోగమును, దుఃఖసాధనమును, దుఃఖతాం - లోకములో ప్రతికూలమైనదానిని చూడడు. సర్వమును సాక్షాత్కరించువానిగా సంకల్పమాత్రముచే, సంకల్పితమైన పదార్థములనన్నింటిని అన్నికాలములలోను పొందుచున్నాడు. "నోపజనం స్మరన్ ఇదం శరీరమ్" (ఛాం. 8-12-3) బంధుజనుల సమీపమందు లభించు గుణహీనశరీరమును (ప్రాణములేని శరీరమును) స్మరించడు.) "మనసా ఏతాన్ కామాన్ పశ్యన్ రమతే"(ఛాం. 8-12-5) (మనసా- జ్ఞానముచే దహరాకాశములోనుండు అపహతపాప్మత్వాదిసర్వకల్యాణగుణములను అనుభవించుచు సంతోషమును పొందుచున్నాడు) ఇత్యాదిశ్రుతులతో ఐకార్థ్యముచే ముక్తునికి జ్ఞానాభావము చెప్పబడలేదు. (31)

ఇప్పుడు ఆత్మ జ్ఞానమాత్ర స్వరూపం, అది విభువు అను పక్షములో దూషణము, ఆత్మ జడస్వరూపము, అది విభువు అను పక్షములో దూషణము, సూత్రవివక్షితమని వ్యాఖ్యానించుచున్నారు. ఇప్పుడు మొదటిపక్షదూషణమును "సంప్రతి" అని ఆరంభించి చెప్పుచున్నారు. సంప్రతి అనగా ఇప్పుడు, జ్ఞానాత్మవాదములో జీవుడు జ్ఞానమాత్రస్వరూపుడు, జ్ఞాతృత్వము లేదు, అతడు సర్వగతుడు విభువు అను పక్షమునకు దూషణమును చెప్పుచున్నారు -

॥సి.సూ. ॥ నిత్యోపలబ్ధి అనుపలబ్ధి ప్రసఙ్గః అన్యతర నియమో వా అన్యథా ॥ 2-3-32 ॥

సూత్రార్థము - అన్యథా = ఆత్మ విభువనియు, జ్ఞానమాత్రమనియు అంగీకరించు పక్షమున, ***నిత్యోపలబ్ధ్యనుపలబ్ధి ప్రసఙ్గః***= ఆత్మయొక్క జన్మ, గాని, అనుపలబ్ధి -అనగా పుట్టుక లేకపోవుట అనునవి నిత్యములు -అనగా ఎల్లప్పుడును ఉండును అనవలసి వచ్చును. ***అన్యతరనియమః వా*** - లేదా, ఆ ఉపలబ్ధిగాని, అనుపలబ్ధిగాని ఈ రెంటిలో ఏదో ఒకటి

అన్యతరనియమో వా – ఉపలబ్ధిరేవ వా నిత్యం స్యాత్, అనుపలబ్ధిరేవ వా। ఏతదుక్తం భవతి – లోకే తావత్ వర్తమానయోః ఆత్మోపలబ్ధ్యనుపలబ్ధ్యోః అయం జ్ఞానాత్మా, సర్వగతో హేతుస్స్యాత్, ఉపలబ్ధేరేవ వా, అనుపలబ్ధేరేవ వా; ఉభయహేతుత్వే సర్వదా సర్వత్ర ఉభయం ప్రసజ్యేత। యద్యుపలబ్ధేరేవ, సర్వస్య సర్వదా, సర్వత్రానుపలంభో న స్యాత్। అథానుపలబ్ధేరేవ, సర్వదా సర్వత్రోపలబ్ధిర్నస్యాత్– ఇతి । అస్మాకం శరీరస్య అన్తరేవావస్థితత్వాదాత్మనః తత్రైవోపలబ్ధిః, నాన్యత్రేతి వ్యవస్థాసిద్ధిః।

కరణాయత్తోపలబ్ధేరపి, సర్వేషామాత్మనాం సర్వగతత్వేన సర్వైః కరణైః సర్వదా సంయుక్తత్వాత్ అదృష్టాదేరపి అనియమాదుక్తదోషః సమానః॥ 32 ॥ ॥ ఇతి జ్ఞాధికరణమ్ ॥ 4 ॥

ఎల్లప్పుడును జరగవలసి వచ్చును.

అన్యథా సర్వగతత్వపక్షమందు (అది జ్ఞానమాత్రస్వరూపము అను పక్షమందును) నిత్యోపలబ్ధి, అనుపలబ్ధి రెండును కలసియే రావలెను. వీటిలో ఏదో ఒకటి వచ్చుచున్నదను నియమమో – ఉపలబ్ధియే ఎప్పుడును ఉండుట అనునది గాని, అనుపలబ్ధియే వచ్చును అనిగాని చెప్పవలసి వచ్చును.

అయ్యా! నిత్యోపలబ్ధి వచ్చుట అనునది అంగీకరించవచ్చును. కాని, నిత్యానుపలబ్ధిప్రసంగము ఎందువలన చెప్పబడుచున్నది? ఉపలబ్ధి, అనుపలబ్ధి– ఈ రెండును వచ్చుట అని ఎందువలన చెప్పబడుచున్నది అన్నచో, సమాధానమును "ఏతదుక్తం భవతి" అని ప్రారంభించి చెప్పుచున్నారు. లోకములో వర్తమానములలో ఆత్మోపలబ్ధిని చూచుచున్నాము. అటులనే ఆత్మ అనుపలబ్ధినికూడ చూచుచున్నాము. ఆత్మ జ్ఞానస్వరూపమనియు, అంతటను లభించునది అనగా విభువనియు అంగీకరించిన పక్షమున అట్టి ఆత్మయే పూర్వము తన ఉపలబ్ధికి, అనుపలబ్ధికి కూడ కారణమగునని చెప్పవలసి వచ్చును. ఆత్మయనునది జ్ఞానస్వరూపముగనే అంతటను లభించుటచే వెనుక చెప్పిన ఉపలబ్ధి, అనుపలబ్ధియు రెండును ఏకకాలమందు జరగవలసి వచ్చును. అట్టి దోషమును తొలగించుటకు ఆత్మ అనునది అంతటను, ఎల్లప్పుడునూ తన ఉపలబ్ధికే కారణమైనదని అంగీకరించినచో, లోకములో కనబడు ఆత్మయొక్క అనుపలబ్ధి – పుట్టుక లేకపోవుట కుదరదు గదా! మామతమున ఆత్మ అంతటను లభించు విభువని అంగీకరించలేదు. అది శరీరములో ఏకదేశముననే ఉన్నదని చెప్పుదుము. అందుచే అక్కడ మాత్రమే ఆత్మ ఆవిర్భవించుట, ఇతరప్రదేశములలో అనుపలబ్ధియు సాధ్యమగును. ఇక నైయాయికులు "ఆత్మ జడస్వరూపము, విభువు; ఇంద్రియాదికరణసంయోగముచేత కలుగు జ్ఞానము కాదాచిత్కము" అని చెప్పుదురు. వారివాదములో కూడ అన్ని ఆత్మలును ఎల్లప్పుడును అంతటను ఉన్నను, సమస్తమైన కరణములతో చేరియున్న ఆత్మలతో అదృష్టాది హేతువులు చేరియే యుండుటచే, మొదటి పక్షములో చెప్పిన ఉపలబ్ధ్యనుపలబ్ధిప్రసంగము, అన్యతరనియమము అను దోషములు వచ్చును. అందుచే ఆత్మ అనునది అణువు, జ్ఞానస్వరూపము, జ్ఞానగుణకము అను పక్షమే ఈ అధికరణములో ప్రమాణములచేతను, యుక్తిచేతను స్థాపింపబడినది.

జ్ఞాధికరణము సమాప్తము.

॥ కర్తృధికరణమ్ ॥ 2-3-5 ॥

॥సి.సూ.॥ కర్తా శాస్త్రార్థవత్త్వాత్ ॥ 2-3-33॥

అయమాత్మా జ్ఞాతా, స చ అణుపరిమాణ ఇత్యుక్తమ్; ఇదానీం కిం స ఏవ కర్తా, ఉత స్వయమకర్తైవ సన్ అచేతనానాం గుణానాం కర్తృత్వం ఆత్మని అధ్యస్యతీతి చిన్త్యతే। కిమత్ర యుక్తమ్? అకర్తైవ ఆత్మేతి। కుతః? ఆత్మనో

కర్తృధికరణము ॥ 2-3-5 ॥

॥సి.సూ.॥ కర్తా శాస్త్రార్థవత్త్వాత్ ॥ 2-3-33॥

సంగతి:- ఈ ఆత్మ జ్ఞాత, అణుపరిమాణముగలది అని వెనుకటి అధికరణంలో ప్రసాదించబడినది. ఈ అధికరణములో ఆత్మకు కర్తృత్వము చెప్పబడుచున్నది. అనగా, జ్ఞానచికీర్షను ప్రయత్నించువాడైన పురుషునికిమాత్రమే కర్తృత్వముండును గనుక, కర్తృత్వోపయుక్తజ్ఞాతృత్వనిరూపణము చేయబడిన తరువాత, ఆ కర్తృత్వము నిరూపింపబడు చున్నది. కార్యకారణభావసంగతి.

విషయము:- ఆత్మకు కర్తృత్వమును గురించినది.

సంశయము:- ఆత్మయే కర్తయా? లేక కర్తగా కాకపోయినను, అచేతనములైన గుణములుగల (సత్వరజస్తమోగుణములుగల) ప్రకృతియొక్క కర్తృత్వము ఆత్మయందు అధ్యాసము చేయబడుచున్నదా? అని సంశయము.

సంశయము వచ్చుటకు కారణము:- "హన్తా చేత్ మన్యతే హన్తుమ్ హతః చేత్ మన్యతే హతం ఉభౌతౌ న విజానీతః నాయమ్ హన్తి న హన్యతే" అని కఠవల్లిశ్రుతిలో హననాది క్రియలలో కర్తృత్వము ఆత్మకు నిషేధింపబడి యుండుటచేత ప్రధానమే కర్త అని చెప్పవచ్చుననునట్లు కనబడుచున్నది.

"యజేత స్వర్గకామః"(స్వర్గమును పొందగోరువాడు యాగమునుచేయవలెను), "ముముక్షుః బ్రహ్మ ఉపాసీత" (మోక్షార్థి బ్రహ్మోపాసనమును చేయవలెను) అని శాస్త్రము విధించుటచే, ఇటువంటి శాస్త్రములు అర్థవంతములు కావలె నన్నచో, ఆత్మకు కర్తృత్వమును చెప్పవలెనన్నట్లు కనబడుచున్నది. ఈ పక్షములలో ఏది యుక్తిమంతమైన పక్షము అని నిశ్చయించలేనివానికి సంశయము కలుగుచున్నది.

సూత్రార్థము: శాస్త్రార్థవత్త్వాత్ = శాస్త్రము ప్రయోజనవత్తుగా నుండవలెను గనుక, **కర్తా**= ఆత్మ కర్తకూడ అయినది.

పూర్వపక్షము:- ఆత్మ కర్త గాదు. ఎందులకనగా, ఆత్మకు కర్తృత్వము లేదనియు, గుణములకే - ప్రకృతికే కర్తృత్వమని వేదాంతములో అనగా ఉపనిషత్తులో చెప్పబడియున్నది. దానిని వివరింతుము - కఠవల్లిలో "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" (కఠ.2-19) (ఈ జీవుడు జననమరణములు లేనివాడు) అని జీవునికి ప్రకృతి ధర్మమైన జననమరణాదులు ఏమియు లేవని నిషేధించి హననాదిక్రియలలో కర్తృత్వము లభించదని నిషేధించుచున్నది. "హన్తా చేత్ మన్యతే హన్తుం హతశ్చేత్ మన్యతే హతమ్ । ఉభౌ తౌ న విజానీతః నాయం హన్తి న హన్యతే॥" (కఠ.2-19) (హంత- చంపువాడు, హంతుం మన్యతే చేత్ - నేను వీనిని చంపుచున్నాను, నేను ఆత్మను చంపుచున్నాను అని భావించినచో, వాడును, హతః- చంపబడువాడు అనగా, నరకబడు శరీరముగలవాడు, హతం మన్యతే చేత్ - నేను చంపబడితిని అని తనను భావించినచో, వాడును ఈ ఇద్దరును తెలియనివారు. అనగా, ఆత్మస్వరూపమును తెలియనివారే. హన్తుం అను పదము సేతుం, జన్తుమ్ అనునట్లుగా ఉదన్త ద్వితీయార్థం హన్తారం ఇత్యర్థః. "య ఏనం వేత్తి హన్తారం

హి అకర్తృత్వమ్, గుణానామేవ చ కర్తృత్వం అధ్యాత్మశాస్త్రేషు శ్రూయతే। తథా హి కఠవల్లీషు జీవస్య, "న జాయతే మ్రియతే" (కఠ. 2-18)ఇత్యాదినా జన్మజరామరణాదికం సర్వం ప్రకృతిధర్మం ప్రతిషిధ్య, హననాదిషు క్రియాసు కర్తృత్వమపి ప్రతిషిధ్యతే, "హన్తా చేన్మన్యతే హన్తుం హతశ్చేన్మన్యతే హతమ్। ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే" (కఠ.2-19) ఇతి। హన్తారం ఆత్మానం జానన్ న జానాత్యాత్మానం ఇత్యర్థః। తథా చ భగవతా స్వయమేవ, జీవస్య అకర్తృత్వం స్వరూపమ్; కర్తృత్వాభిమానస్తు వ్యామోహః ఇత్యుచ్యతే - "ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః। అహఙ్కారవిమూఢాత్మా కర్తాఽహమితి మన్యతే" (గీ.3-27) "నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి॥"

యశ్చైనం మన్యతే హతం। ఉభౌ తౌ న విజానీతః నాయం హన్తి న హన్యతే॥" అను గీతావచనమును అనుసరించి, హన్తుం అనపదమునకు, హన్తారం అని అర్థమును చెప్పియున్నారు. ఆత్మానం అని అధ్యాహారము చేసికొనవలెను. హంతారం ఆత్మానం - నేను ఆత్మను చంపుచున్నాను అని తలంచినచో - తెలుసుకొనినచో వాడు ఆత్మయొక్క స్వరూపమును తెలియనివాడే.

అయ్యా! ఈ వాక్యమందు హననక్రియలోనే (చంపుటను చేయు వ్యాపారమందే) కర్తృత్వము లభించదు అని నిషేధింపబడినట్లు తెలియుచున్నది. ఇతరక్రియలలో నిషేధము లేదుగదా అన్నచో సమాధానమును చెప్పుచున్నాను వినుము - భగవానుడు కృష్ణుడు భగవద్గీతలో జీవునికి అకర్తృత్వము స్వరూపము, కర్తృత్వాభిమానము వ్యామోహముచే అనగా భ్రమచే కలిగినది అని చెప్పుచున్నాడు. అనగా, "ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః। అహంకారవిమూఢాత్మా కర్తాహం ఇతిమన్యతే॥" (గీ.3-27)- ప్రకృతేః గుణైః - ప్రకృతియొక్క గుణములైన సత్వాదులచే వాటికి తగినట్లుగా, చేయబడుచున్న కర్మలను గురించి, అహంకార విమూఢాత్మా - నేను కర్తను అని భావించుచున్నవాడు. ఎవని ఆత్మ అహంకారముచే తెలుసుకొనబడలేదో, వాడు అహంకారవిమూఢాత్మ అని చెప్పబడుచున్నాడు (అహంకార మనగా అహం అని చెప్పుటకు అర్హతలేని దేహమందు ఆత్మ అను అభిమానము. అనగా, దీనిచే ఆత్మస్వరూపమును తెలియనివాడు తాను కర్తయని భావించుచున్నాడు అని అర్థము) అనియు, "నాన్యం గుణేభ్యః కర్తారం యథా దృష్టానుపశ్యతి" - (గీత14-19) - సత్వగుణమునిండినదియు, తెలుసుకొను స్వభావముగలదియు, అగు ఈ జీవాత్మ, తనలోనిగుణములు చేయు కార్యములకు తాను కర్త యని భావించునట్లు, ఆ గుణములకంటె వేరైన తనను, అనగా జీవాత్మను, కర్త కాదని యథార్థమును తెలసినవాడు భావించును అనియు, కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే। పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే॥" (గీత-3-20) కార్యమ్ - శరీరము, కారణం- మనసుతోచేరిన పది ఇంద్రియములు జ్ఞానేంద్రియములు అయిదు, కర్మేంద్రియములు అయిదు, న తస్య కార్యం కరణం చ విద్యతే - భగవానునికి శరీరమో ఇంద్రియములో లేవని ఉపనిషత్తు చెప్పుచున్నది. ఉపనిషత్తులు శరీరమును కార్యమనియు, ఇంద్రియములను కరణములనియు చెప్పుచున్నవి. కనుక శరీరేంద్రియములు కార్యమును చేయుటలో జీవునిచే ఆధిష్ఠితమైన ప్రకృతియే ఆధారముగా నుండుటచే హేతువు - కారణము అనబడుచున్నది. సుఖదుఃఖములను అనుభవించుటకు ప్రకృతితో చేరియున్న జీవాత్మ కారణమని చెప్పబడుచున్నది. అనగా, ప్రకృతితో చేరియున్న జీవాత్మ సుఖదుఃఖముల అనుభవమునకు స్థానమైయున్నదని అర్థము.

దీని సారార్థమేమనగా, ప్రకృతియే దేహముగను, ఇంద్రియములుగను పరిణమించుచున్నది. చేతనాధిష్ఠితమైన జీవునితో చేరియున్న ప్రకృతియే అన్ని కార్యములను చేయుచున్నది. చేతనసంబంధములేని అచేతనప్రకృతి ఏకార్యమును చేయుటకు సామర్థ్యము కలిగినది కాదు. శక్తి లేనిది. ప్రకృతి శరీరముగను, ఇంద్రియములుగను, పరిణమించని దశలో

(గీ. 14-19) "కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే.। పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే "(గీ.13-20) ఇతి చ। అతః పురుషస్య భోక్తృత్వమేవ; ప్రకృతేరేవ తు కర్తృత్వమ్ ఇతి।

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - కర్తా శాస్త్రార్థవత్త్వాత్ - ఇతి। ఆత్మైవ కర్తా, న గుణాః; కస్మాత్? శాస్త్రార్థవత్త్వాత్। శాస్త్రాణి హి "యజేత స్వర్గకామః", "ముముక్షుర్బ్రహ్మోపాసీత" ఇత్యేవమాదీని స్వర్గమోక్షాదిఫలస్య భోక్తారమేవ కర్తృత్వే నియుఞ్జతే; న హి అచేతనస్య కర్తృత్వేఽన్యో నియుజ్యతే। శాసనాచ్చ శాస్త్రమ్; శాసనం చ ప్రవర్తనమ్; శాస్త్రస్య చ ప్రవర్తకత్వం బోధజననద్వారేణ; అచేతనం చ ప్రధానం న బోధయితుం శక్యమ్। అతః శాస్త్రాణామర్థవత్త్వం

చేతనుడు అచేతనముతో కలసియుండుటచే మాత్రము ప్రకృతిని పనిచేయించుట సాధ్యము కాదు. ప్రళయదశలో చేతనునికిని ప్రకృతికిని సంబంధము ఉన్నది. అయినను, అది కార్యకరముగాలేదు. శరీరేంద్రియములు లేని ప్రతి అచేతనవస్తువులతోను చేతనుడు ఉన్నాడు. వాటిలో చేతనుడు ఉండియు, అవి కార్యకరణసమర్థమవలేదని చూచుచున్నాము. కనుక, శరీరేంద్రియములుగా పరిణమించిన ప్రకృతియే చేతనాధిష్ఠితమై కార్యములను చేయుచున్నది. చేతనుని కర్మానుగుణముగా శరీరేంద్రియములు కార్యములను చేయుచున్నవిగనుక, వాటివలన కలుగు సుఖదుఃఖములు చేతనునికే కలుగుచున్నవి. ఇట్లు ప్రకృతి చేయుచున్నది. పురుషుడు అనుభవించుచున్నాడు అని ఈ శ్లోకములో సారముగా చెప్పబడినదని ప్రసాదించియున్నారు. కనుక, పురుషునికి భోక్తృత్వమే. ప్రకృతికే కర్తృత్వము ఉన్నది.

సిద్ధాంతము - ఆత్మయే కర్త. గుణము కాదు. దేనిచే ఇట్లు చెప్పుట అనగా, శాస్త్రార్థత్వాత్ శాస్త్రాణాం అర్థవత్త్వాయ ఇత్యర్థః- ప్రయోజనతయా హేతుత్వము. అనగా, శాస్త్రము ప్రయోజనము కలదిగా అగుటకు ఆత్మకు కర్తృత్వమును అంగీకరించవలెను. దీనిని వివరించుచున్నారు - "యజేత స్వర్గకామః", "ముముక్షుః బ్రహ్మ ఉపాసీత" ఇత్యాదిశాస్త్రవాక్యములు స్వర్గమోక్షాది ఫలములలో ఇచ్ఛగలవానికి ఆ ఫలములను అనుభవించువానినే కర్తగా నియమించుచున్నవి. అచేతనమునకు కర్తృత్వమే అంగీకరించినచో, దానికంటే వేరైన అన్యుని శాస్త్రము నియమించదు. శాసనాచ్చ శాస్త్రమ్. శాసనమ్ అనగా ప్రవర్తనము. అనగా ఒక కార్యమందు ప్రవర్తించనివానిని ప్రవర్తించునట్లు నియమించును- బలవంతపెట్టును. శాస్త్రమునకు ప్రవర్తకత్వము జ్ఞానము కలిగించుటద్వారా లభించుచున్నది. అచేతనమైన - జ్ఞానములేని- ప్రకృతికి జ్ఞానమును కలిగించుట అనునది కుదరనిది. అందుచే, శాస్త్రములకు అర్థవత్త్వము భోక్తయైన చేతనునికి కర్తృత్వము అంగీకరించిననే సిద్ధించును. పూర్వమీమాంసలో "శాస్త్రఫలం ప్రయోక్తరి" - శాస్త్రములలో విధింపబడిన కర్మములను అనుష్ఠించువానికి మాత్రమే వాటిలో చెప్పబడియున్న ఫలము లభించునని చెప్పబడుట గమనించవచ్చును. "శాస్త్రఫలం ప్రయోక్తరి తల్లక్షణత్వాత్ తస్మాత్ స్వయం ప్రయోగేస్యాత్" అని జైమిని సూత్రము. "అస్య అర్థః - యస్మాత్ శాస్త్రఫలం - స్వర్గాదికం ప్రయోక్తరి భవతి స్వర్గకామో యజేతేతి శాస్త్రప్రామాణ్యాత్ తస్మాత్ స్వయం ప్రయోగే కర్తా స్యాత్ ఇతి॥"

"హన్తా చేత్ మన్యతే" అను శ్రుతిలో ఆత్మకు హననక్రియలో కర్తృత్వము లేదని చెప్పబడియున్నదని మీచే చెప్పబడినది. అది సరికాదు. అచ్చట, ఆత్మ నిత్యము గనుక, దానిని చంపుట కుదరదు గనుక అట్లు చెప్పబడినది. "ప్రకృతేః క్రియమాణాని" అనుటచే గుణములకే కర్తృత్వము గీతలో చెప్పబడియున్నదనియు, సాంసారిక కర్మలలోజీవునికి ప్రవృత్తి సత్వరజస్తమోగుణసంసర్గముచే కలుగుచున్నది, స్వరూపప్రయుక్తము కాదు అని ప్రాప్తాప్రాప్తవివేకముచే - అన్వయవ్యతిరేకములచే గుణములకే కర్తృత్వము చెప్పబడుచున్నది. అనగా, సంసారదశలో ప్రవర్తించుట సాంసారిక

భోక్తుశ్చేతనస్యైవ కర్తృత్వే భవేత్। తదుక్తమ్, "శాస్త్రఫలం ప్రయోక్తరి" (పూర్వమీ.3-7) ఇతి।

యదుక్తమ్ "హన్తా చేన్మన్యతే" (కఠ.2-19) ఇత్యాదినా హననక్రియాయాం అకర్తృత్వం ఆత్మనః శ్రూయత ఇతి - తత్ ఆత్మనో నిత్యత్వేన హన్తవ్యత్వాభావాత్ ఉచ్యతే। యచ్చ "ప్రకృతేః క్రియమాణాని" (గీ. 3-27) ఇత్యాదినా గుణానామేవ కర్తృత్వం స్మర్యత ఇతి - తత్, సాంసారికప్రవృత్తిషు అస్య కర్తృతా సత్త్వరజస్తమోగుణసంసర్గకృతా; న స్వరూపప్రయుక్తా ఇతి ప్రాప్తాప్రాప్తవివేకేన గుణానామేవ కర్తృతా ఇత్యుచ్యతే। తథా చ తత్రైవోచ్యతే, "కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు" (గీ.13-21)ఇతి। తథా తత్రైవ ఆత్మనశ్చ కర్తృత్వం అభ్యుపేత్యోచ్యతే, "తత్రైవం సతి కర్తారం ఆత్మానం కేవలం తు యః। పశ్యత్యకృతబుద్ధిత్వాత్ న స పశ్యతి దుర్మతిః॥"(గీ.18-16)ఇతి। "అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్। వివిధా చ పృథక్ చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్॥(గీ.18-14) ఇతి అధిష్ఠానాదిదైవపర్యన్తసాపేక్షే సతి ఆత్మనః కర్తృత్వే య ఆత్మానమేవ కేవలం కర్తారం మన్యతే, న స పశ్యతి ఇత్యర్థః॥ 33॥

ప్రవృత్తి. అనగా సంసారఫలార్థము చేయు ప్రవృత్తిమాత్రమే చెప్పబడలేదు. అన్ని ప్రవృత్తులను చెప్పినట్లు తాత్పర్యము. గుణముల చేరికచే కర్తృత్వము జీవునికి కలుగుచున్నది అనుట "కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిః ఉచ్యతే" అని చెప్పి తరువాతి శ్లోకములో "కారణం గుణసంగః అస్య సదసద్యోని జన్మసు" (గీత3-21) (దేవమనుష్యాదిజాతులలో జన్మించు జీవాత్మ ఆయా జాతులలో కలుగు సత్వాది గుణముల కార్యములైన సుఖదుఃఖములలో పట్టు గలవాడై, దానికి సాధనములైన పుణ్యపాపరూపకర్మలలో ప్రవర్తించుచున్నాడు. ఇట్లు ఒక జన్మలో చేసిన పుణ్యపాపములను అనుభవించుటకు అనుగుణముగా మంచివి,చెడ్డవియగు జన్మలలో, జాతులలో పుట్టుచున్నాడు) అని ప్రసాదించి యుండుటను గమనించవలెను. ఇట్లు భగవద్గీతలోనే ఆత్మకు కర్తృత్వమును అంగీకరించి చెప్పిరి. "తత్రైవం సతి కర్తారం ఆత్మానం కేవలం తు యః। పశ్యతి అకృతబుద్ధిత్వాత్ న స పశ్యతి దుర్మతిః॥"(గీత. 18-16) (జీవాత్మయొక్క కర్తృత్వము పరమాత్మయొక్క అనుమతిచే కలిగినదయియుండగా, ఆ కార్యమందు జీవాత్మను స్వతంత్రకర్తగా ఎవడు తలంచుచున్నాడో, ఆ విపరీతబుద్ధిగలవానికి యథార్థముగా తెలుసుకొనుస్వభావము లేనందున యథార్థముగా కర్తను అతడు తెలుసుకొనలేడు.) అనియు, "అధిష్ఠానం తథా కర్తా కరణంచ పృథగ్విధమ్। వివిధా చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పంచమమ్॥(గీత-18-14) (శాస్త్రములలో విధింపబడినవియు, శాస్త్రములలో నిషేధింపబడినవియు మనోవాక్కాయములచే చేయబడు కర్మలవిషయములో అధిష్ఠానం- ఆత్మ అధిష్ఠించియుండు శరీరము, తథా కర్తా- అట్లే అచ్చటనున్న కర్తయగు ఆత్మయు, పృథగ్విధం కరణంచ - వేరువేరు విధములైన కర్మేంద్రియములును , మనస్సును, వివిధాచ పృథక్చేష్టా- అనేకఅంతర్విభాగములుగల వేరువేరైన ప్రాణవాయువుయొక్క సంచారములును, దైవం- వీటిలో అయిదవదగు ముఖ్యమైన పరమాత్మయు వెనుక చెప్పిన ఈ అయిదును కారణములు. ఈ కారణములలో పరమాత్మ అయిదవదిగా చెప్పబడిన దైవము. అంతర్యామియైన అతడు కర్మలను చేయుటలో ప్రధానకర్తయగుచున్నాడు అని చెప్పియుండుటచే, అధిష్ఠానమునుండి దైవమువరకు సాపేక్షమై ఆత్మకు కర్తృత్వము సిద్ధించునపుడు ఎవడు అధిష్ఠానాది సాపేక్షములేక తననే కర్తగా భావించునో విపరీతబుద్ధినిగల వానికి యథార్థమైన జ్ఞానమును తెలుసుకొను స్వభావము లేనందున ఉన్నదున్నట్టుగా కర్తను వాడు తెలుసుకొనలేడు. అధిష్ఠానాది దైవపర్యన్తసాపేక్షే సతి అనునంతవరకు "తత్రైవం సతి" అను శ్లోకములోనున్న "ఏవంసతి" అనుటకు వ్యాఖ్యానము. "శరీరవాఙ్మనోభిః యత్కర్మ ప్రారభతే

సి.సూ. ॥ ఉపాదానాద్విహారోపదేశాచ్చ ॥ 2-3-34 ॥

"స యథా మహారాజః" ఇతి ప్రకృత్య, "ఏవమేవైష ఏతత్ ప్రాణాన్ గృహీత్వా స్వే శరీరే యథాకామం పరివర్తతే" (బృ. 4-1-18) ఇతి ప్రాణానాముపాదానే విహారే చ కర్తృత్వముపదిశ్యతే॥ 34 ॥

నరః। న్యాయ్యమ్ వా విపరీతం వా పంచైతే తస్య హేతవః" (గీత-8-15) అను శ్లోకమునకు తరువాత "తత్రైవం సతి" అను శ్లోకము ఉన్నది గనుక, "ఏవం సతి ఇత్యస్య" అని శ్రుతప్రకాశికలో ప్రసాదించియున్నారు. (33)

॥సి.సూ.॥ ఉపాదానాద్విహారోపదేశాచ్చ ॥ 2-3-34 ॥

సూత్రార్థము:- ***ఉపాదానాత్***= (శరీరేంద్రియములను) ఆశ్రయించి, ***విహారోపదేశాచ్చ***= (జీవుడు) సంచరించుచండునని ఉపదేశించుటచేత కూడా (జీవుడ కర్త).

"స యథా మహారాజః జనపదాత్ గృహీత్వా స్వే జనపదే యథాకామం పరివర్తతే" (బృ. 4-1-18) (జాగ్రద్దశలో మహారాజు జనపదమందున్న భోగ్యపదార్థములను స్వీకరించి తనరాజధానిలో ఎట్లు సంచరించునో, అట్లే స్వప్నమును చూచు పురుషుడు- జీవాత్మ, తన ఇంద్రియములను వాటివాటి స్థానములనుండి గ్రహించి తన శరీరములో యథేచ్ఛగా సంచరించుచున్నాడు) అని ఇంద్రియములను గ్రహించుటలోను, సంచరించుటలోను, ఆత్మను కర్తగా చెప్పబడియున్నది. అనగా శరీరప్రేరణ-ఇంద్రియప్రేరణ-కర్తృత్వములు చెప్పబడినవని అర్థము. (34)

ముఖ్యగమనిక:- స్వప్నవిచారము "ఏవమేవైష ఏతత్ ప్రాణాన్ గృహీత్వా స్వే శరీరే యథాకామం పరివర్తతే" (బృ. 4-1-18) అను ఉపనిషద్వాక్యమును ఉపాదానవిహారములకు ప్రమాణముగా చూపియున్నారు. స్వప్నమును చూచు పురుషుడు స్వప్నకాలమందు ఇంద్రియములుండు స్థానమునుండి వాటిని గ్రహించి తన శరీరములో స్వేచ్ఛాప్రకారము సంచరించునని ఈ వాక్యమునకు అర్థము. ఇచ్చట స్వే శరీరే - తనశరీరమందు అని జాగ్రద్దశలోనున్న తాను తన శరీరమందు అని అర్థమా? లేక స్వప్నములో కనబడు తనశరీరమును చెప్పుచున్నదా? అని ప్రశ్న వచ్చుచున్నది. దీనికి సమాధానము - "ప్రాణేన రక్షన్ అవరం కులాయాం బహిష్కులాయాత్ అమృతః చరిత్వా। స ఈయతే అమృతః యత్ర కామం హిరణ్మయః పురుషః ఏక హంసః"(బృ. 6-3-12)అను శ్రుతిలో సః - స్వప్నమును చూచు జీవుడు స్వప్నములో, అవరం కులాయాం - నికృష్టమైన స్థూలశరీరమును, ప్రాణేన రక్షన్ - పంచవృత్తి ప్రాణముచే (ఊపిరిచే) రక్షించుకొనుచు, బహిష్కులాయాత్ - జాగ్రద్దశలో నున్న తనయొక్క శరీరమునుండి బయటకు వచ్చి ఎచ్చటెచ్చట భోగ్యమైన వస్తువులు ఉన్నవో, అచ్చటచ్చట సంచరించుచు మరణమును పొందకుండ తిరిగి తన శరీరమును పొందుచున్నాడు అని చెప్పి యుండుటచే, జ్యోతిష్మంతము ప్రకాశకమునగు మనస్సు మొదలైన ఇంద్రియవర్గములను స్వీకరించి ఈ స్థూలశరీరమునుండి బయటకు వచ్చి తన స్వప్నశరీరములో ప్రవేశించి పుణ్యపాపానుగుణముగా తగిన భోగ్యజాతములను అనుభవించుచున్నాడని చెప్పియుండుటచే స్వప్నశరీరములోనే ఇష్టప్రకారము సంచరించుచున్నాడని చెప్పవలెను.

స్వే శరీరే ఇత్యస్య స్వప్నదృక్ స్వప్నే స్వీయే శరీరే యత్రక్వాపి పరివర్తతే న తు జాగ్రచ్ఛరీర ఏవేతి జాగ్రద్దశాయామివ నియమోస్తి। ఇతరథా బహిష్కులాయ శ్రుతి విరోధాత్" అని ఉపనిషద్భాష్యములో ప్రసాదించుట గమనీయము. కొంతమంది స్వేశరీరే అనుపదములకు స్వప్నమును చూచు పురుషుని జాగ్రద్దశలోనున్న శరీరములోనే యథాకామముగా సంచరించుచున్నాడని చెప్పుచున్నారు. దానికి సమాధానము చెప్పబడినది.

॥ సి.సూ.॥ వ్యపదేశాచ్చ క్రియాయాం న చేన్నిర్దేశవిపర్యయః ॥ 2-3-35 ॥

"విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేపి చ॥"(తై.ఆనం.5-1) ఇతి వైదికలౌకికక్రియాసు కర్తృవ్యపదేశాచ్చ కర్తా। విజ్ఞానశబ్దేన న ఆత్మనో వ్యపదేశః; అపి తు అన్తఃకరణస్య బుద్ధేరితి చేత్- ఏవం సతి, నిర్దేశవిపర్యయః స్యాత్ - బుద్ధేః కరణత్వాత్ విజ్ఞానేనేతి కరణవిభక్తినిర్దేశః స్యాత్ ॥ 35 ॥

చాలమంది ధర్మభూతజ్ఞానముద్వారా స్వప్నశరీరములో సంచరించుచున్నాడని చెప్పుదురు. దీనికి దృష్టాంతముగా సౌభరిమహర్షిని చెప్పుచున్నారు. ఈ పక్షము యుక్తమని తోచుటలేదు. ఎందులకనగా, బద్ధదశలో ధర్మభూతజ్ఞానమునకు ప్రసరణము ఇంద్రియములద్వారానే అను నియమముండుటచే స్వాపదశలో బాహ్యేంద్రియములన్నియు ఉపరతిని పొందుచున్నవి. అప్పుడు మనస్సుమాత్రము ఉపరతినుండి విడిపడినచో స్వప్నము వచ్చుచున్నదందుము. ఇట్లు బాహ్యేంద్రియ ఉపరతిదశలో ధర్మభూతజ్ఞానమునకు బాహ్యప్రసరణప్రసక్తియే లేదు."స్వేనభాసా స్వేన జ్యోతిషా ప్రస్వపితి అత్ర అయం పురుషః స్వయం జ్యోతిర్భవతి॥"(బృ. 6-3-9). దీనికి ఉపనిషద్భాష్యము - "స్వేనభాసేత్యస్యైవ వివరణం స్వేనజ్యోతిషేతి । ప్రస్వపితి - స్వప్నమనుభవతీత్యర్థః। అత్ర - అస్యాం దశాయాం, పురుషః - జీవః, స్వయం జ్యోతిర్భవతి ప్రకాశకాన్తరాభావాత్ ఇత్యర్థః। యద్యపి, స్వప్నపదార్థభానం స్వాప్నిక ఇన్ద్రియద్వారప్రసృమరేణ ధర్మభూతజ్ఞానేనైవ నాత్మజ్యోతిషా తథాపి ఆదిత్యాదిప్రకాశకాన్తరస్థానాభిషిక్త ఆత్మైవేతి భావః ।"

పైగా, "తన్నాయతం బోధయేత్ ఇత్యాహుః । దుర్భిషజ్యం హా అస్మై భవతి యమేష న ప్రతిపద్యతే ఇతి ॥" (బృ. 6-3-4). స్వప్నములో ఇంద్రియములను ఉపసంహరించి గ్రహించి జీవుడు బయటకు వెళ్ళుచున్నాడు. కనుక ఆయతం- చక్కగా నిద్రించియున్నవానిని అవసరముగా లేపకూడదని వైద్యులు లోకములో చెప్పుదురు. తొందరగా లేపినచో, బయటకు వెళ్ళియున్న ఆత్మ జాగ్రద్దశలోనున్న శరీరమందు- పూర్వమున్న శరీరములో తొందరగా ప్రవేశించు నపుడు తనయొక్క తీసుకొని వెళ్ళబడిన ఇంద్రియములను తొందరలో మార్చి ప్రవేశించుటచే - అనగా, చక్షురింద్రియము - కన్ను - శ్రోత్రములోను (చెవిలోను), శ్రోత్రేంద్రియము కంటిలోను మారిపోయి ప్రవేశించునట్లు చేయుటచే కన్ను చూడలేకను, చెవి వినలేకుండను పోవును. ఈ విధముగా పొరపాటున ఏర్పడినదానిని చికిత్సచేసి నివర్తించుటకు సాధ్యము కాదని అందురు.

అందుచేతకూడ స్వప్నదశలో ఆత్మ ఇంద్రియములను గ్రహించి బయటకు వెళ్ళునని తెలియుచున్నది. దీని వివరణము ఉపనిషద్భాష్యములో చూడవచ్చును. (34)

॥ సి.సూ. ॥ వ్యపదేశాచ్చ క్రియాయాం న చేత్ నిర్దేశవిపర్యయః ॥ 2-3-35॥

సూత్రార్థము:- ***క్రియాయాం వ్యపదేశాత్ చ***= (లౌకిక,వైదిక)క్రియలలో (కర్తగా)చెప్పుటచేతనే (జీవుడే కర్త) ***న చేత్***= (విజ్ఞానశబ్దముచే ఆత్మను)చెప్పకపోయినను, ***నిర్దేశవిపర్యయః***= (విజ్ఞానేన అని)విభక్తిమార్పుకలిగి ఉండవలసినది.

"విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేపి చ" (తై.ఆ. 5-1) (జీవుడు విజ్ఞానశబ్దముచే చెప్పబడుచున్నాడు) అతడు వైదిక, లౌకిక కర్మలను చేయుచున్నాడు)అని వైదిక, లౌకికకార్యములలో ఆత్మకు కర్తృత్వము చెప్పియుండుటచేతను ఆత్మ కర్త. విజ్ఞానశబ్దముచే ఆత్మ చెప్పబడలేదు, కాని అంతఃకరణమునే - బుద్ధినే చెప్పుచున్నది అని చెప్పుట యుక్తము కాదు. అట్లైనచో నిర్దేశవిపర్యయః స్యాత్ - అనగా బుద్ధియనునది కరణముగనుక విజ్ఞానేన - విజ్ఞానముచే చేయుచున్నాడని

సి.సూ.॥ ఉపలబ్ధివదనియమః ॥ 2-3-36 ॥

ఆత్మనః అకర్తృత్వే దోష ఉచ్యతే। యథా ఆత్మనో విభుత్వే నిత్యోపలబ్ధి అనుపలబ్ధిప్రసఙ్గ ఇత్యాదినా ఉపలబ్ధేః అనియమ ఉక్తః; తద్వత్ ఆత్మనోఽకర్తృత్వే ప్రకృతేశ్చ కర్తృత్వే తస్యాః సర్వపురుషసాధారణత్వాత్ సర్వాణి కర్మాణి సర్వేషాం భోగాయ స్యుః; నైవ వా కస్యచిత్। ఆత్మనాం విభుత్వ అభ్యుపగమాత్ సంనిధానమపి సర్వేషామవిశిష్టమ్। అత ఏవ చ అన్తఃకరణాదీనామపి నియమో నోపపద్యతే; యదాయత్తా వ్యవస్థా స్యాత్ ॥ 36 ॥

॥సి.సూ.॥ శక్తివిపర్యయాత్ ॥ 2-3-37 ॥

బుద్ధేః కర్తృత్వే కర్తురన్యస్య భోక్తృత్వానుపపత్తేః భోక్తృత్వశక్తిరపి తస్యా ఏవ స్యాత్ ఇత్యాత్మనో భోక్తృత్వశక్తిః హీయేత। భోక్తృత్వం చ బుద్ధేరేవ సంపద్యత ఇతి ఆత్మసద్భావే ప్రమాణాభావశ్చ స్యాత్। "పురుషోఽస్తి భోక్తృభావాత్"

కరణవిభక్తి – తృతీయావిభక్తిని చెప్పియున్నారు. "తదేషాం ప్రాణానాం విజ్ఞానేన" (బృ. 4-1-17) అని వాక్యాంతరములో అంతఃకరణపరమైన విజ్ఞానశబ్దమునకు తృతీయావిభక్తిగదా కనబడుచున్నది! అట్లు చెప్పకుండ విజ్ఞానం అని చెప్పియుండుటచే ఆత్మయే కర్త యని నిశ్చయించవలెను. (35)

ఆత్మకు అకర్తృత్వమును అంగీకరించినచో వచ్చు దోషమును చెప్పుచున్నారు –

॥సి.సూ.॥ ఉపలబ్ధివత్ అనియమః ॥ 2-3-36 ॥

సూత్రార్థము:– ***ఉపలబ్ధివత్***= వెనుకటి అధికరణములో చివరిసూత్రము(2-3-32)లో చెప్పబడిన ఉపలబ్ధివలె ***అనియమః***= (కర్మఫలభోగములో) నియమము లేకపోవలసివచ్చును.

ఆత్మ అంతటను ఉన్నదన్నచో, "నిత్యోపలబ్ధి అనుపలబ్ధి ప్రసఙ్గః" (2-3-32) అను సూత్రములో ఆత్మ ఒకచోటనే తెలియబడుచుండుటను, వేరొకచోట తెలియకపోవుటయు అను నియమము చెప్పుటకు కుదరదని చెప్పబడినది. అదేవిధముగ, ఆత్మకు కర్తృత్వము అంగీకరించక ప్రకృతికి కర్తృత్వమును ఒప్పుకొనినచో ప్రకృతి అందరు పురుషులకును సామాన్యమగుటచే అది చేయుదానిని అన్ని ఆత్మలును అనుభవించుట జరుగవలసివచ్చును. లేక ఎవరికిని దాని అనుభవము లేకపోవలసివచ్చును. ఆత్మలు విభువు అని అంగీకరించినచో ఆత్మయొక్క సన్నిధానము అందరికిని అవిశిష్టము– మార్పులేకుండ యుండవలసివచ్చును.

స్వామీ! వారివారి అంతఃకరణములు చేయు కర్మల ఫలమును ఆయా ఆత్మలు అనుభవించుచున్నవను నియమము చెప్పుచున్నాము అని చెప్పుటకూడ ఉపపన్నము కానేరదు. ఆత్మకు విభుత్వము అంగీకరించియుండుటచే అన్ని ఆత్మలును వ్యాపించినవయి అన్ని అంతఃకరణములతో సంబంధమును కలిగియుండునపుడు ఒకదానిని ఒకనికే అని చెప్పుటకు కారణము లేకపోవును. (36)

॥ సి.సూ.॥ శక్తి విపర్యయాత్ ॥ 2-3-37॥

సూత్రార్థము:– ***శక్తివిపర్యయాత్***= (ప్రకృతికి కర్తృత్వమును అంగీకరించినచో, దానికే భోక్తృత్వశక్తినికూడ అంగీకరించవలసియుండును. అందుచే ఆత్మకు) భోక్తృత్వశక్తి లేకపోవలసివచ్చును.

బుద్ధితత్త్వమైన ప్రకృతి పరిణామమునకు కర్తృత్వమును అంగీకరించినచో కర్తతప్ప వేరొకనికి భోక్తృత్వము కుదరదు గనుక, భోక్తృత్వశక్తియు బుద్ధికే చెప్పవలసివచ్చును. ఆత్మకు చెప్పబడు భోక్తృత్వశక్తి లేకుండపోవును.

(సాంఖ్య.27) ఇతి హి తేషామభ్యుపగమః॥ 37 ॥

॥సి.సూ.॥ సమాధ్యభావాచ్చ ॥ 2-3-38 ॥

బుద్ధేః కర్తృత్వే మోక్షసాధనభూతసమాధౌ అపి సైవ కర్త్రీ స్యాత్। స చ సమాధిః ప్రకృతేః అన్యోఽస్మీత్యేవంరూపః, న చ ప్రకృతేరన్యోఽస్మీతి ప్రకృతిః సమాధాతుమలమ్। అతోఽపి ఆత్మైవ కర్తా॥ 38 ॥

నను ఆత్మనః కర్తృత్వేఽభ్యుపగమ్యమానే సర్వదా కర్తృత్వాత్ నోపరమేత ఇత్యత్రాహ –

॥ సి.సూ.॥ యథా చ తక్షోభయథా ॥ 2-3-39 ॥

వాగాదికరణసంపన్నోఽపి, ఆత్మా యదేచ్ఛతి, తదా కరోతి; యదా తు నేచ్ఛతి, తదా న కరోతి। యథా తక్షా వాశ్యాదికరణసంనిధానేఽపి ఇచ్ఛానుగుణ్యేన కరోతి, న కరోతి చ । బుద్ధేస్తు అచేతనాయాః కర్తృత్వే తస్యాః భోగవాఞ్ఛాదినియమకారణాభావాత్ సర్వదా కర్తృత్వమేవ స్యాత్॥ 39 ॥

॥ ఇతి కర్త్రధికరణమ్ ॥5॥

భోక్తృత్వముకూడ బుద్ధికే సంభవించునన్నచో, ఆత్మయుండుటలో ప్రమాణములేకపోవును. ఎందుకనగా, "పురుషోఽస్తి భోక్తృభావాత్" – భోక్తానుభవమునకై ఆత్మను అంగీకరించవలెననిగదా సాంఖ్యుల సిద్ధాంతము. (37)

॥ సి.సూ.॥ సమాధ్యభావాచ్చ ॥ 2-3-38 ॥

సూత్రార్థము: సమాధ్యభావాత్ చ = (మోక్షసాధనభూతమైన) సమాధి కుదరనందునకూడ (ఆత్మయే కర్త).

బుద్ధికే కర్తృత్వమును అంగీకరించినచో, మోక్షమునకు చేయబడు సమాధిని (ధ్యానమును) చేయుటయు అదియే అగును. ఆ సమాధి – ధ్యానము అనగా, ప్రకృతికంటెను వేరైనవానిని అగుచున్నాను అనియే. ప్రకృతికంటెను వేరైనదిగా నగుచున్నాను అను ధ్యానమును ప్రకృతి చేయునా? ప్రకృతి అచేతనము గనుక దానికి సమాధియనునది – అనగా అది ధ్యానము చేయుట సంభవించదు. కనుక ఆత్మయే కర్త. (38)

స్వామీ! ఆత్మను కర్తగానంగీకరించినచో ఎల్లప్పుడును కర్తృత్వమునకు ఉపరతియే(విశ్రాంతి) లేకపోవలసి వచ్చును. దీనికి సమాధానమును చెప్పుచున్నారు –

సి.సూ.॥ యథా చ తక్షోభయథా ॥ 2-3-39 ॥

సూత్రార్థము:– ***యథా చ తక్షా ఉభయథా***= (ఆత్మ కర్తయైననే) వడ్రంగివలె (ఇష్టమున్నచో పని చేయును, లేనిచో పనిచేయక విశ్రాంతిగాయుండుట) అను రెండువిధముల వ్యవస్థ సాగును.

వాగాది ఇంద్రియములతో ఎల్లప్పుడును కూడియున్నను, ఆత్మ ఎప్పుడు మాటాడవలెనని కోరునో, తలంచునో, అప్పుడే మాటాడును. ఎప్పుడు కోరదో అప్పుడు మాటాడకనే మౌనముగానుండును. వాశ్యాది– ఉలి మొదలైన ఉపకరణ ములు వడ్రంగికి తనవద్ద ఉన్నను, వాటిని కావలసినపుడే అనగా తాను కోరినప్పుడే ఉపయోగించుచున్నాడు. ఇతర సమయములలో ఆ ఉపకరణములు అట్లే ఉండును. అచేతనమైన బుద్ధికి కర్తృత్వము అంగీకరించినచో, అచేతనమైన ప్రకృతికి భోగమందు ఇచ్ఛాదినియమకారణములేమియు లేనందున సర్వదా– ఎల్లప్పుడును పని చేయుచునే యుండును. కనుక, ఆత్మకు కర్తృత్వము చెప్పు నా(సిద్ధాంతి)పై చెప్పబడిన దూషణము నిన్నే ఆశ్రయించి అనగా నీలోనే దోషముండును.(39)

కర్త్రధికరణము ముగిసినది.

॥ పరాయత్తాధికరణమ్ ॥ 2-3-6 ॥

॥ సి.సూ. ॥ పరాత్తు తచ్ఛ్రుతేః ॥ 2-3-40 ॥

ఇదం జీవస్య కర్తృత్వం కిం స్వాతన్త్ర్యేణ ఉత పరమాత్మాయత్తమితి । కిం ప్రాప్తమ్? స్వాతన్త్ర్యేణ ఇతి । పరమాత్మాయత్తత్వే హి విధినిషేధశాస్త్రానర్థక్యం ప్రసజ్యేత । యో హి స్వబుద్ధ్యా ప్రవృత్తినివృత్త్యారమ్భశక్తః; స ఏవ నియోజ్యో భవతి। అతః స్వాతన్త్ర్యేణ అస్య కర్తృత్వమ్। ఇతి ప్రాప్తే అభిధీయతే – పరాత్తు తచ్ఛ్రుతేః – ఇతి। తు శబ్దః పక్షం వ్యావర్తయతి; తత్ – కర్తృత్వమ్ అస్య జీవస్య పరాత్ – పరమాత్మన ఏవ హేతోర్భవతి, కుతః? శ్రుతేః – "అన్తః ప్రవిష్టః

॥ పరాయత్తాధికరణము ॥ 2-3-6 ॥

సంగతి:– వెనుకటి అధికరణములో జీవాత్మకు కర్తృత్వమును స్థాపించిరి. ఈ అధికరణములో ఆ కర్తృత్వము పరాయత్తము – పరమాత్మాధీనము అని స్థాపించుచున్నారు. ఇది ఇచ్చటి సంగతి.

విషయము:– జీవాత్మయొక్క కర్తృత్వమును గురించినది.

సంశయము:– జీవాత్మకు చెప్పబడిన కర్తృత్వము స్వాతంత్ర్యముచే తన వశములోనుండు కర్తృత్వమా లేక పరాధీనమైన కర్తృత్వమా?

సంశయము వచ్చుటకు కారణము:–పరాధీనకర్తృత్వమును అంగీకరించినచో విధినిషేధశాస్త్రమునకు వైయర్థ్యము వచ్చునని అనిపించుచున్నది. స్వాధీనకర్తృత్వమును ఒప్పుకొనినచో, అంతర్యామిబ్రాహ్మణశ్రుతికి విరోధము వచ్చుచున్నది. కనుక, ఈ పక్షములలో ఏ పక్షము యుక్తిమంతము అని నిర్ణయించలేనివానికి సంశయము కలుగుచున్నది.

సి.సూ.॥ పరాత్తు తచ్ఛ్రుతేః ॥ 2-3-40 ॥

సూత్రార్థము:– ***తత్ తు***= ఆ (జీవుని)కర్తృత్వము మాత్రము, ***పరాత్***= పరమాత్మవల్లనే (ఏర్పడుచున్నది. ఎందుచేతననగా,) ***శ్రుతేః***= శ్రుతి అట్లు చెప్పుచున్నది గనుక.

పూర్వపక్షము:– జీవునియొక్క కర్తృత్వము స్వాయత్తమే. స్వతంత్రకర్తృత్వమే. పరమాత్మాధీనమైన కర్తృత్వమును ఒప్పుకొనినచో, విధి నిషేధశాస్త్రము వ్యర్థమగును. అనగా, విధినిషేధశాస్త్రము ఈ కర్మ ఇష్టఫలసాధనమగుచున్నది, ఈ కర్మ అనిష్టఫలసాధనమగుచున్నది అను జ్ఞానమును కలిగించి ఇష్టసాధనకర్మలలో ప్రవృత్తిని, అనిష్టసాధనకర్మలలో నివృత్తిని చేయించుచున్నది. ఎవడు తనబుద్ధిచే, ప్రవృత్తినివృత్తివ్యాపారములను చేయుటకు శక్తుడో, వాడే నియోజింపబడు చున్నాడు. అనగా, వానినే ఈ కర్మను చేయుము, దీనిని చేయవద్దు అని నియమించుట సాధ్యము. కనుక, జీవుని కర్తృత్వము స్వాయత్తమే. అన్యాధీనకర్తృత్వము కాదు.

సిద్ధాంతము:– పరాత్తు తత్ శ్రుతేః – తు శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. తత్= జీవునియొక్క కర్తృత్వము, పరాత్ – పరమాత్మనుండియే కలుగుచున్నది. అనగా, పరమాత్మాయత్తమే అని అర్థము. ఎందుచేతననగా, శ్రుతేః – శ్రుతి యట్లు చెప్పుచున్నది గనుక. "అన్తః ప్రవిష్టః శాస్తా జనానామ్" (తై.ఆ. 3–11–10) (అన్ని ఆత్మలయందును లోపల ప్రవేశించి నియమించుచున్నాడు), "య ఆత్మని తిష్ఠన్ ఆత్మనః అన్తరోయం ఆత్మా న వేద యస్యాత్మా శరీరమ్ యః ఆత్మానం అన్తరో యమయతి స తే ఆత్మా అన్తర్యామి అమృతః" (బృ. 5–7–22) (ఎవడు ఆత్మయందు ఉండి, ఆత్మచే తెలియబడకుండ, ఆత్మను శరీరముగా గలవాడై దానియందు ప్రవేశించి, యమయతి– ప్రవృత్తినివృత్తిలక్షణ

శాస్తా జనానాం సర్వాత్మా" (తై.ఆర.3-11-10), "య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః"" (బృ.5-7-22) ఇతి। స్మృతిరపి, "సర్వస్య చాహం హృది సంనివిష్టో మత్తః స్మృతిః జ్ఞానమపోహనం చ"(గీ.15-15) "ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేర్జున! తిష్ఠతి। భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా"(గీ.18-61) ఇతి ॥ 40॥

నన్వేవం విధినిషేధశాస్త్రానర్థక్యం ప్రసజ్యేతేత్యుక్తమ్ - తత్రాహ --

॥ సి.సూ.॥ కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధా అవైయర్థ్యాదిభ్యః॥ 2-3-41 ॥

సర్వాసు క్రియాసు పురుషేణ కృతం ప్రయత్నం ఉద్యోగమపేక్ష్య అన్తర్యామీ పరమాత్మా తదనుమతిదానేన ప్రవర్తయతి। పరమాత్మానుమతిమన్తరేణ అస్య ప్రవృత్తిః నోపపద్యత ఇత్యర్థః। కుత ఏతత్? విహితప్రతిషిద్ధావైయర్థ్యాదిభ్యః

నియమనమును చేయుచున్నాడో, సః - అతడు తే= నీకు ఆత్మ, అంతర్యామి, అమృతమైనవాడు. నిరుపాధికమైన అమృతమైన ఆత్మ. తే- నీకు అని వ్యతిరేకనిర్దేశముచే వేరైనవానిగా చెప్పియుండుటచేత అంతర్యామియైన అతడు జీవునికంటెను వేరైనవాడు అని సిద్ధించుచున్నది. అమృతత్వవిశేషణముచేతకూడ, సిద్ధించుచున్నది). స్మృతియు, "సర్వస్య చ అహం హృది సన్నివిష్ఠః మత్తః స్మృతిః జ్ఞానం అపోహనమ్ చ॥ (భ.గీ. 15-15) (అగ్ని, చంద్రుడు మొదలైన అన్ని ప్రాణుల హృదయములలో ప్రాణులు ఒక కార్యమును చేయుటకో చేయకుండుటకో కారణము జ్ఞానము. ఆ జ్ఞానము కలుగు స్థానమే హృదయము. ఆ హృదయములోనుండి, వాటినన్నింటినీ, నాయొక్క సంకల్పముచే నియమించుచున్నాను. అందుచే వాటన్నిటికిని నేను ఆత్మగా నున్నాను. కనుక నానుండే సమస్తప్రాణులకును స్మృతి - జ్ఞాపకము, జ్ఞానము, అజ్ఞానము, మరుపు, ఊహ మొదలైనవన్నియును నా వల్లనే కలుగుచున్నవి) అనియు, "ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేర్జున! తిష్ఠతి। భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా॥" (భ.గీ. 18-61) (అర్జునా! అన్నిటిని నియమించు వాసుదేవుడు అన్ని ప్రాణుల జ్ఞానమునకును మూలకారణమైన, అన్ని ప్రవృత్తినివృత్తులకును కారణమైన, జ్ఞానముకలుగు స్థానములో- హృదయమను స్థానములో ఉన్నాడు. ఏమిచేయుచు ఉన్నాడు? అన్నచో తనచే కల్పింపబడిన శరీరము, ఇంద్రియములు అను దశగల ప్రకృతి యని చెప్పబడు యంత్రమువంటిదానిలో ఎక్కియున్న ప్రాణులను సత్వరజస్తమోగుణముల మాయచే వారివారి గుణములకు తగినట్లుగా ప్రవర్తించునట్లు చేయుచున్నాడు.) అనియు, "మత్తః సర్వం ప్రవర్తతే"(గీ. 10-8) అనియు చెప్పబడియున్నది. "య ఆత్మని తిష్ఠన్" అను శ్రుతియు ఈవిధముగనే చెప్పుచున్నది అనియు వివరించుచున్నది. (40)

ఈవిధముగానున్నచో, విధినిషేధశాస్త్రము వ్యర్థమగును అని నేను చెప్పగా దానికి పరిహారము చెప్పుడు అనగా సమాధానమును చెప్పుచున్నారు.

॥సి.సూ.॥కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధా అవైయర్థ్యాదిభ్యః ॥ 2-3-41 ॥

సూత్రార్థము:- **కృతప్రయత్నాపేక్షస్తు**= (సమస్తకార్యములయందును) జీవునిచే చేయబడిన మొదటి ప్రయత్నమును ఎదురుచూచు(పరమాత్మ ఆ ప్రయత్నము ననుమతించి ఆ కార్యమును చేయించుచున్నాడు ఎందులకనగా), ***విహితప్రతిషిద్ధ అవైయర్థ్యాదిభ్యః*** = విధినిషేధశాస్త్రములు వ్యర్థముకాకుండుట మొదలైన కారణములచేత.

సమస్తక్రియలలోను అనగా సమస్తకార్యములలోను, పురుషుని ప్రయత్నమును ప్రవృత్తిని అపేక్షించి

– ఆదిశబ్దేనానుగ్రహాదయో గృహ్యన్తే। యథా ద్వయోః సాధారణే ధనే పరస్వత్వాపాదనం అన్యతరానుమతిమన్తరేణ నోపపద్యతే, అథాపి ఇతరానుమతేః (తే) స్వేనైవ కృతమితి (ఇతరానుమతిః స్వేనైవ కృతేతి) తత్ఫలం స్వస్యైవ భవతి। పాపకర్మసు నివర్తనశక్తస్యాప్యనుమన్తృత్వం న నిర్దయత్వమావహతీతి సాఙ్ఖ్యసమయనిరూపణే ప్రతిపాదితమ్ ॥ నన్వేవం "ఏషహ్యేవ సాధుకర్మ కారయతి తమ్ యమేభ్యో లోకేభ్య ఉన్నినీషతి। ఏష ఏవ అసాధుకర్మ కారయతి తమ్ యమధో

అంతర్యామియైన పరమాత్మ దానిని అనుమతించి, ఆకార్యమును పురుషుడు చేయునట్లు చేయుచున్నాడు. దీనివలన ఒకడు మొట్టమొదట ఒకకార్యమును చేయుటకు ఆరంభించునపుడు పరమాత్మ ఉదాసీనుడుగా నుండును అని తెలియచేయ బడినది. ప్రవర్తించువాని ప్రవర్తనమే అనుమతి.

జీవాత్మయే కార్యమును చేయుటకు ఆరంభించుచున్నాడన్నచో, పరమాత్మయొక్క అనుమతిదానము ఎందులకు? అన్నచో, పరమాత్మయొక్క అనుమతిలేని వీని ప్రవృత్తి నెరవేరదు. అనగా, రెండవక్షణములో వీనిప్రవృత్తి పరమాత్మయొక్క అనుమతిచేతనే జరుగును అని యర్థము. దేనిచే ఇట్లు చెప్పబడుచున్నది? "విహితప్రతిషిద్ధాऽవైయర్థ్యాదిభ్యః" – విహితప్రతిషేధశబ్దముచే విధినిషేధములు చెప్పబడుచున్నవి. ఆదిశబ్దముచే నిగ్రహానుగ్రహాదులు – కోప, ప్రసాదములు చెప్పబడుచున్నవి. భాష్యములోనున్న ఆదిశబ్దముచే నిగ్రహానుగ్రహముల ఫలదానము అభిప్రేతము. అనగా, విధినిషేధములు వ్యర్థములు కాకుండనుండుటకొరకు పురుషుని ప్రథమప్రవృత్తికి తరువాతనే పరమాత్మ అనుమతినిచ్చి ఆ కార్యమును ఆపైన చేయునట్లు చేయించుచున్నాడని తాత్పర్యము.

జీవుని కర్తృత్వము పరమాత్మానుమతిసాపేక్షము అన్నచో, విధినిషేధవైయర్థ్యము వచ్చునను ఆక్షేపమునకు పరమాత్మయొక్క అనుమతిదానముచేతనే ముందుముందుకూడ ప్రవర్తించుట సంభవించును. అయినను, మొదట ప్రవర్తించువానికే దాని ఫలమును పొందుట సంభవించునను విషయములో ఈకాలములోనివారును అంగీకరించదగిన ఉదాహరణమును చూపుచున్నారు. అనగా ఇద్దరు కలసి బాంకులో ధనమును వేసియున్నారు. వారిలో ఒకడు తన భాగములోనున్న ధనములో కొంత కావలెనని అడిగినాడు. రెండవవాడు దానికి అనుమతించి చెక్కులో సంతకము పెట్టినాడు. చెక్కును తీసుకొని వెళ్ళినవాడు ఆ ధనముతోరాజుగారికి పండ్లు మొదలైనవాటిని ఉపహారముగా సమర్పించి రాజును సంతోషపరచి తనకు కావలసిన స్థలములను వానినుండి పొందినను, ఆస్థలముయొక్క ఫలములు చెక్కుపై సంతకముచేసి అనుమతించినవానికి ఎట్లు చేరదో, ధనమును తెచ్చుకొనుటకు వెళ్ళినవాడు గుఱ్ఱపుపందెములు, లాటరీలు మొదలైనవాటిలో ధనమును పోగొట్టుకొనినను ఆ నష్టము ధనమును తెచ్చుకొనుటకు చెక్కుపై సంతకము చేసినవానికి ఎట్లు చెందదో, అట్లే తాను అనుమతిదానము చేసిన పరమాత్మకు జీవుడు ప్రథమప్రవృత్తిలో చేయు కృత్యాకృత్యఫలముల ఫలము చేరదు. ఒక అంశములో ద్వితీయాదిక్షణములలో పారతంత్ర్యముండుటచే విధినిషేధములకు ఆనర్థక్యము అను శంక. ఒక అంశములో ప్రథమక్షణములో స్వాతంత్ర్యమున్నచో విధినిషేధములకు లొంగినవారే అగుదురని పరిహారము. రథము నడుపుట అన్యసాపేక్షముగానున్నను, అనగా రథమును నడుపువారు కళ్ళెమునుపట్టుకొని లాగుకొని నడుపుచున్నను, విధినిషేధములకు లొంగియుండుట మనము చూచుచున్నాముగదా!

అయ్యా! పాపకర్మలో ప్రవర్తించువానిని అడ్డుకొని మంచికార్యములను చేయునట్లు చేయగల శక్తిగల భగవానుడు పాపకార్యములను చేయుటకు అనుమతించినచో దయలేనివాడగునే అన్నచో, సాంఖ్యమతనిరూపణమందు దీనికి వెనుకనే సమాధానముచెప్పియున్నాము.

నినీషతి।(కౌషీ.3-9) ఇతి ఉన్నినీషయాఽధోనినీషయా చ స్వయమేవ సాధ్వసాధునీ కర్మణీ కారయతీత్యేతన్నోపపద్యతే॥ ఉచ్యతే – ఏతన్న సర్వసాధారణమ్॥ యస్తు అతిమాత్రపరమపురుషానుకూల్యే వ్యవసితః ప్రవర్తతే; తమనుగృహ్ణన్ భగవాన్ స్వయమేవ స్వప్రాప్త్యుపాయేషు కర్మస్వేవ రుచిం జనయతి। యశ్చాతిమాత్రప్రాతికూల్యే వ్యవసితః ప్రవర్తతే; తం నిగృహ్ణన్ స్వప్రాప్తివిరోధిషు అధోగతిసాధనేషు కర్మసు రుచిం జనయతి। యథోక్తం భగవతా స్వయమేవ, "అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే। ఇతి మత్వా, భజన్తే మాం బుధా భావసమన్వితాః" (గీ.10-8)ఇత్యారభ్య "తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్। దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే", "తేషామేవానుకమ్పార్థం అహమజ్ఞానజం

అనగా రచనానుపపత్త్యధికరణమందు "వ్యతిరేకానవస్థితేశ్చానపేక్షత్వాత్"(2-2-3)అను సూత్రవ్యాఖ్యానమందు భాష్యములో "విషమసృష్టేన నిర్దయత్వప్రసంగాచ్చ" అన్న ఆక్షేపమునకు "క్షేత్రజ్ఞకర్మణామేవ విషమసృష్టివ్యవస్థాపకత్వాచ్చ" అని పరిహారమును ప్రసాదించి, తరువాతకూడ "స భగవాన్ పురుషోత్తమః...." అని ఆరంభించి ప్రసాదించిన దీని అర్థమును రచనానుపపత్త్యధికరణములో చూడవచ్చును.

అయ్యా, ఇట్లు చెప్పినచో, "ఏష హి ఏవ సాధుకర్మ కారయతి తం యమేభ్య లోకేభ్యః ఉన్నినీషతి । ఏష ఏవ అసాధుకర్మ కారయతి తం యం అధో నినీషతి॥"(కౌషీ. 3-9) (ఇతడే ఎవనిని ఈ లోకములనుండి మోక్షమునకు తీసుకొనిపోవదలంచునో, వానిని మంచి(పుణ్య)కార్యములను చేయునట్లు చేయుచున్నాడు) అని మంచి గతిని పొందించ వలెనను ఇచ్ఛచేత కొందరిని మంచిపనులు చేయునట్లుగను, కొందరిని నరకమందు త్రోయవలెనను ఇచ్ఛచే తప్పుపనులను చేయునట్లుగను చేయుచున్నాడు అని చెప్పుట కుదరదే అను ఆక్షేపమునకు సమాధానము చెప్పుచున్నారు.

సాధు, అసాధుకర్మకారయితృత్వము సర్వసాధారణముగ చెప్పబడినది కాదు. ఎవడు ఎల్లప్పుడు శాస్త్రవిహితముగా కర్మలను అనుష్ఠించుచు, సదా పరగుణావిష్టుడై స్తుతి, నమస్కార, భగవత్కథాశ్రవణాదులలో అత్యంతము ఆసక్తిగలిగి భగవానునికి ఉల్లాసమును కలిగించు కార్యములనే చేయుచుండునో, వానిని భగవానుడు అనుగ్రహించినవాడై తానే తనను పొందుటకు అవసరమైన ఉపాయములో, భక్తిప్రపత్తులను అనుష్ఠించుటలో, రచిని కలిగించును. ఎవడు ఎల్లప్పుడును తప్పుపనులనే (నిషిద్ధకార్యములను)చేయుచుండునో, వానిని నిగ్రహించి, వాడు తనను పొందుటకు ప్రయత్నించక నరకమును పొందుటకు కారణమైన పాపకార్యములనే చేయునట్లు చేయును. అనగా, ఈ శ్రుతి అత్యుత్కటపుణ్యపాపములను చేయువారివిషయమందు భగవానుడు తానే ప్రయోజకుడై చేయుచున్నాడు. అన్ని విషయములలో ఈవిధముగా ప్రయోజకునిగా నుండడని తాత్పర్యము. దీనిని కృష్ణభగవానుడు గీతలో తానే ప్రసాదించియున్నాడు – "అహం సర్వస్య ప్రభవః మత్తం సర్వం ప్రవర్తతే। ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః॥" (గీ. 10-8) (నేనే విచిత్రములుగా నున్న అనేకములైన చేతనాచేతనములైన ప్రపంచముయొక్క ఉత్పత్తికి కారణము. సమస్తము నాచేతనే చేయబడుచున్నది అని ఇటువంటి నాయొక్క స్వాభావికమైన నిరంకుశైశ్వర్యమును, సౌశీల్యము సౌహార్దము, వాత్సల్యము మొదలైన కల్యాణగుణముల చేరికను తెలుసుకొని, జ్ఞానులు ఆశతో ప్రీతిపూర్వకముగా అనంతకల్యాణగుణనిధియైన నన్ను ఉపాసించుచున్నారు)అని ఆరంభించి, "తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకం దదామి బుద్ధియోగం తం యేన మాం ఉపయాన్తి తే॥"(గీ. 10-10) (నాతో ఎల్లప్పుడును చేరియుండవలెనను ఆశగలవారై నన్ను ప్రీతితో ఉపాసించువారికి నన్ను పొందుటకు ఉపాయమైన పక్వమైన(ముదిరిన) భక్తిని, బుద్ధియోగమును నేను ప్రీతితో ఇత్తును). "తేషామేవానుకంపార్థం అహం అజ్ఞానజం తమః । నాశయామి ఆత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా॥(గీ. 10-11) (వెనుకచెప్పిన బుద్ధియోగము కలుగుటకు ఆటంకములను నేనే నశింపచేతునని ఇందు

తమః। నాశయామి ఆత్మభావస్థః జ్ఞానదీపేన భాస్వతా॥" (గీ.10-10,11) ఇతి । తథా "అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్"గీ.16-8), "మామాత్మపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాః"(గీ.16-18) ఇత్యన్తముక్త్వా, "తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్। క్షిపామ్యజస్రమాసురీష్వేవ యోనిషు"(గీ.16-19) ఇత్యుక్తమ్॥ 41 ॥

॥ ఇతి పరాయత్తాధికరణమ్ ॥

ప్రసాదించుచున్నారు. భక్తియోగమును పొందవలెనని భావించిన అధికారులకు వారిని అనుగ్రహించుటకు నేను వారియొక్క మనోవ్యాపారమందు విషయముగా నుండునట్లు నా కల్యాణగుణములను ప్రకాశింపచేసి నాగురించిన జ్ఞానమైన ప్రకాశించుచున్న దీపముచే జ్ఞానమునకు అడ్డుగానున్న ప్రాచీనపాపములచే ఇతరవిషయములలో కలుగు ఆశయను చీకటిని నాశముచేతును) అని.

ఇట్లు "అసత్యం అప్రతిష్ఠం తే జగదాహుః అనీశ్వరమ్" (గీ. 16-8). ఈ లోకము, సత్యశబ్దముచే చెప్పబడుచున్న పరమాత్మ సృష్టించినందున పరబ్రహ్మమును ఆత్మగా గలది అని వారు చెప్పరు. అట్లు పరమాత్మను ఆధారముగాగలది అని చెప్పుటలేదు. సత్యసంకల్పుడును, పరమాత్మయు, సర్వేశ్వరునిగను ఉన్న నాచే సర్వము నియమింపబడుచున్నది అనియు చెప్పుట లేదు.) ఇత్యాది "మామాత్మపరదేహేషు ప్రద్విషన్తో అభ్యసూయకాః"(గీ. 16-18) (తనయొక్కయు, ఇతరులయొక్కయు, దేహములలో నుండువాడును, సమస్తమును నియమించువాడును, పురుషోత్తముడును అయిన నన్నుగురించి, అసహిష్ణులైయుందురు. చెడ్డబుద్ధిగల వారు నాగురించి, దోషమును చెప్పువిధము నన్ను సహించలేనివారై అహంకారము మొదలైనవాటిని పొంది యాగాదిసమస్తకార్యములను చేయుదురు) అని ఇంతవరకును చెప్పి, "తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్। క్షిపామి అజస్రం అశుభాన్ ఆసురీష్వేవయోనిషు॥" (గీ. 16-19) (ఇట్లు నన్ను ఎవరు ద్వేషించుచున్నారో, వారిని, క్రూరులను, నరాధములను అశుభులను, జన్మ, జరామరణములతోనున్న సంసారపరంపరలలో ఆసురస్వభావముగల జాతులలోనే త్రోసివేతును. అనగా, నాయందు ద్వేషముగల జాతులలోనే పుట్టునట్లు చేయుటకు కారణమైన చెడుబుద్ధిని నేనే వారికి కలిగింతును) అని ప్రసాదించియున్నాడు.

ప్రథమక్షణమందు కార్యమును చేయుటకు ప్రవర్తించువానికి అనుమంతవలె అత్యంతానుకూల,ప్రతికూలముల విషయములో ప్రయోజయితృత్వము - అనగా మంచి కార్యములను చేయునట్లు చేయుటయు, తప్పుపనులను చేయునట్లు చేయుటయు, వారు చేయు కార్యములకు ఫలమును ఇచ్చుటయే అగును. దీనికి కారణము భగవానుని స్వాతంత్ర్యమే యగును. ఈవిధముగా మొదటిక్షణమందు ఉపేక్షకత్వము (ఉదాసీనునిగానుండుట) పిదప అనుమంతృత్వము కొందరివిషయములో ప్రయోజకత్వమని చెప్పబడుచున్నది.

స్వామీ! చేతనునికి మొదటిక్షణములో కలుగు ఇచ్ఛ, ప్రయత్నములలో పరమాత్మకు కారణత్వము ఉన్నదా? లేదా? లేదన్నచో, సర్వకారణత్వభంగప్రసంగము వచ్చునుగదా! అంతేకాక, పుణ్యపాపప్రవృత్తికి అనుగుణమైన ఇచ్ఛాదులు కూడ పూర్వకర్మఫలరూపముగనుక, ఆ ఇచ్ఛాదులలో పరమాత్మకు కారణత్వము లేదన్నచో, వానికి సర్వకర్మఫలప్రదత్వము అంగీకరించవలెను. అట్లు అంగీకరించినచో వాటికి ఈశ్వరుడు తనసంకల్పముచే కారణమగుచున్నాడు. అనగా, "అయం ఇచ్ఛేత్ అయం ప్రయతేత్" - వీడు ఆశపడును, వీడు ప్రయత్నించును అన్నట్లు సంకల్పించుచున్నాడని తాత్పర్యము. సత్యసంకల్పుడైన వానియొక్క సంకల్పపారతంత్ర్యముచే ఆకారణముగా వచ్చు భోక్తృత్వము, రాకపోవును.

పరమాత్మకు ఔదాసీన్యము అనుమంతృత్వము, ప్రయోజయితృత్వము ఇత్యాద్యవస్థలకు వైషమ్యము – మార్పులు లేకపోవును. "ప్రవృత్తస్య ప్రవర్తకో హి అనుమన్తా" (ఒక కార్యము చేయుటకు మొదటిక్షణమందు ప్రవర్తించినవానిని రెండవక్షణమునుండి, ఆకార్యమును చేయునట్లు చేయుటచే అనుమంతృత్వము). "అప్రవృత్తస్య ప్రవర్తకశ్చ ప్రయోజయితా"(కార్యము చేయనివానిని మంచికార్యమునో చెడ్డకార్యమునో చేయునట్లు చేయుటయే ప్రయోజయితృత్వము), భగవానుడు ఒకనిని ఒక కార్యమును చేయునట్లు ప్రవర్తింపచేయుచున్నాడన్నచో, గాలియో, జలములో లేకుండునట్లు చేయుచున్నాడని కాదు. కాని, ఒక కార్యమును చేయుటకు ఇచ్ఛను కలిగించుటద్వారా ప్రవర్తకుడగుచున్నాడు. ఇట్లు ప్రథమప్రవృత్తిలో ఇచ్ఛాజనకత్వము పరమాత్మకు చెప్పినచో, ప్రథమక్షణమందు చెప్పబడిన ఉపేక్షకత్వము లేకపోవును. అనగా, మొదటిక్షణములో పరమాత్మ ఉదాసీనునిగానున్నాడు అని చెప్పుట తప్పగును. ఇట్లైనచో, ప్రయోజయితృత్వావస్థకు వైషమ్యము లేకపోవును.

ఈ ఆక్షేపమునకు సమాధానమును ప్రసాదించుచున్నారు – మీరు చెప్పిన దోషములు రావు. ఎందుకనగా – సాధారణమైన ఉపకారమునకును, విశేషమైన ఉపకారమునకును వైషమ్యము (అనగా వ్యత్యాసము) ఉన్నచో, సమస్తమైన దూషణములును పరిహరింపబడుచున్నవి. మొదట సర్గకరణకళేబరతత్ప్రధానరూపోపకారములు చేతనులకు సర్వకార్యసాధారణము. ఆ తరువాత కరణకళేబరవ్యాప్తితద్ధారణ– తత్సామర్థ్యాపాదనరూపోపకారములు ఎల్లప్పుడును ఉండునవియే గనుక దానిద్వారా ప్రాథమిక–మొదటిక్షణమందు కలుగు ఇచ్ఛలోకూడ పరమాత్మకును కారణత్వము సిద్ధించుటచే సర్వకారణత్వ హానియనునది చెప్పసాధ్యము కాదు. అందుచేతనే సర్వఫలప్రదత్వహానియు చెప్పసాధ్యము కాదు. ఆయాదోషారంభక అదృష్టవశముచేతనే సత్వాదిగుణముల హెచ్చుతగ్గులు – వ్యాకోచసంకోచములను విశేషము, వాసనావిశేషోన్మేషమును, జన్మకాలమందే సిద్ధించుచున్నది. విషయవిశేషసన్నిధించ (విషయవిశేషములు చేతికందుట) భోగాదృష్టప్రవాహముచే కలుగుచున్నది. కర్మఫలానుభవము అదృష్టసాపేక్షముచేతనే. దీనిని వివరించి చెప్పుచున్నాము – సత్వాదిగుణవిశేషమునకు ఆహారరుచివిశేషము హేతువగుచున్నది.

"ఆయుస్సత్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః।
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యాః ఆహారాః సాత్వికప్రియాః॥ (గీ. 17–8)

(సత్వగుణమున్నవారికి సత్వగుణమును వృద్ధిచేయగలిగిన ఆహారములు ప్రియములగుచున్నవి. సత్వగుణము నిండుగానున్న ఆహారములు ఆయుస్సును, స్పష్టమైన జ్ఞానమును, బలమును ఆరోగ్యమును వృద్ధిచేయగలిగినవి. ఈవిధముగనే జీర్ణమగు కాలములో తానుగనే సుఖమును ప్రీతిని వృద్ధిచేయగలిగినవి. చాలరోజులుండు ధాతువుగా మార్పుచెందునవి. ఇటువంటి సత్వగుణము నిండుగానున్న ఆహారములు సత్వగుణమునిండుగానున్నవారికి ప్రియమైనవి.

కట్వామ్లలవణఅత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః।
ఆహారాః రాజసస్యేష్టాః దుఃఖశోకమయప్రదాః ॥ (గీ. 17–9)

(చేదుగానున్నవి, పుల్లనివి, చాలవేడివి, కారముగలవి, స్నేహము లేనివి, వాతబాధలను కలిగించునవిగను ఉన్న ఆహారములు రజోగుణమును గలవానికి ఇష్టమైనవి.

ఆ ఆహారమందు రజోగుణము ఆవేశించియుండుటచే అది దుఃఖశోకరోగములను వృద్ధిచేయునది. ముందుముందును రజోగుణమును వృద్ధిచేయునట్టివి.

పరాయత్తాధికరణము సమాప్తము.

॥ అంశాధికరణమ్ ॥ 2-3-7 ॥

॥ సి.సూ.॥ అంశో నానావ్యపదేశాత్ అన్యథా చాపి దాశకితవాదిత్వం అధీయత ఏకే ॥ 2-3-42 ॥

జీవస్య కర్తృత్వం పరమపురుషాయత్త మిత్యుక్తమ్; ఇదానీం కిమయం జీవః పరస్మాత్ అత్యన్తభిన్నః, ఉత

॥ అంశాధికరణము ॥ 2-3-7 ॥

సంగతి: వెనుకటి అధికరణములో జీవునికి కర్తృత్వము పరమపురుషాయత్తమని ప్రసాదించిరి. అనగా తన బుద్ధిచే ఏకార్యమును చేయకుండు స్వాతంత్ర్యముగల జీవునికి కృతప్రయత్నసాపేక్షుడైన భగవానుడు అనుమతిదానము చేసి, జీవుని అతడు ఆరంభించిన కార్యమును చేయునట్లు చేయునని వెనుకటి అధికరణములో ప్రసాదించియున్నారు. అట్లైనచో, రాజుచెప్పు కార్యములనుచేయు భృత్యునివలె జీవుడువేరు పరమాత్మవేరు అనిచెప్పినట్లైనదిగదా! అనగా జీవపరులయొక్క అత్యంతభేదము చెప్పినట్లే గదా! కనుక, శ్రుతులలో చెప్పబడియున్న అభేదవ్యవహారము "నరపతిరేవ సర్వలోకః" అన్నట్లు గౌణముగ చెప్పినట్లే యగునుగదా యను శంక రాగా, అది ఈ అధికరణములో నివర్తింపబడుచున్నది అని సంగతి.

విషయము :– భగవదధీతకర్తృత్వముగల జీవునిగురించి విచారింపబడుచున్నది.

సంశయము:– జీవాత్మ పరమాత్మకంటెను మిక్కిలి వేరైనదా? లేక పరమాత్మ అవిద్యచే తనకంటె వేరైన జీవాత్మ అని ఒకదానిని భ్రమించుచున్నదా? అనగా అజ్ఞుడైన పరబ్రహ్మమా? లేక ఘటాకాశాదులవలె బ్రహ్మమే ఉపాధ్యవచ్ఛిన్నమైన ఔపాధికభేదభిన్నమా? లేక బ్రహ్మయొక్క అంశమా? అనగా విశేష్యైకదేశరూపమా? లేక విశిష్ట ఏకదేశరూపవిశేషణాంశమా? అని సంశయము.

సంశయము వచ్చుటకు కారణము:– శ్రుతులు పలువిధములుగా చెప్పియుండుటచేత, శ్రుతివిప్రతిపత్తిచే సంశయము కలుగుచున్నది. అనగా– "జ్ఞాజ్ఞౌ ద్వౌ అజౌ ఈశనీశౌ"(శ్వే. 1–9), "పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టః" ఇత్యాది శ్రుతులలో జీవపరమాత్మలను వేరైనవారిగా చెప్పియుండుటచే అత్యంతము భిన్నులనియే చెప్పవలెనని తోచుచున్నది. "తత్త్వమసి" "అయమాత్మా బ్రహ్మ"వంటి శ్రుతులు బ్రహ్మాత్మభావమును ఉపదేశించుటచే భ్రాన్తం బ్రహ్మ ఏవ – అజ్ఞానియగు పరమాత్మయే జీవుడు అని చెప్పవలెననియు తోచుచున్నది. బ్రహ్మవ్యతిరిక్తమైన సర్వము మిథ్యయే అన్నచో బంధమోక్షవ్యవస్థయే లేకపోవును. అందుచే అనాద్యుపాధ్యవచ్ఛిన్నబ్రహ్మమే జీవుడు అను భాస్కరపక్షమే యుక్తమనిపించుచున్నది. స్రష్టృత్వ, సృజ్యత్వాది నానాత్వవ్యపదేశముకూడ "తత్త్వమసి", అయమాత్మా బ్రహ్మ" అని అభేదవ్యపదేశముకూడ ఉండుటచే ఉభయ–వ్యపదేశముఖ్యత్వము సిద్ధించుటకు ఈ జీవుడు బ్రహ్మముయొక్క అంశమేఅని చెప్పవలెననియు అనిపించుచున్నది. ఈ పక్షములన్నింటిలోను ఏదియుక్తమైనదని తెలియకపోవుటచే సందేహము వచ్చినది.

ఇచ్చట ఒక ఆక్షేపము – "నను, తదనన్యత్వం ఆరంభణశబ్దాదిభ్యః" (శారీ. 2–1–15) – "అధికంతు భేదనిర్దేశాత్" (శారీ. 2–1–22) (కారణభూతాద్బ్రహ్మణః అనన్యత్వం కార్యభూతజగతః వాచారంభణశబ్దాదిభ్యో వాక్యేభ్యః అవగమ్యతే – కారణభూతమైన బ్రహ్మయొక్క అనన్యత్వము కార్యభూతమైన జగత్తుకు వాచారంభణం మొదలైన శబ్దములచే తెలియుచున్నది) జీవస్వరూపముకంటె బ్రహ్మస్వరూపము అర్థాంతరము. "కరణాధిపాధిప కార్యకారణ అనన్యత్వేపి "విద్యావిద్యే ఈశతే వస్తు సోఽన్యః" ఇత్యాది వాక్యములచే భేదమనునది చెప్పబడియుండుటచే – భేదనిర్దేశముచే, కార్యకారణములు అపృథక్సిద్ధసంబంధముచే అనన్యముగా, కలసియుండియే యున్నను, ఇంద్రియములకు అధిపతియైన

అయమర్థో నిర్ణీతః। సత్యమ్; స ఏవ నానాత్వ ఏకత్వశ్రుతివిప్రతిపత్త్యా ఆక్షిప్య జీవస్య బ్రహ్మాంశత్వ ఉపపాదనేన విశేషతో నిర్ణీయతే। యావద్ధి జీవస్య బ్రహ్మాంశత్వం న నిర్ణీతమ్, తావత్ జీవస్య బ్రహ్మణోऽనన్యత్వం, బ్రహ్మణః తస్మాదధికత్వం చ న ప్రతితిష్ఠతి। కిం తావత్ ప్రాప్తమ్? అత్యన్తభిన్న ఇతి।

కుతః? "జ్ఞాజ్ఞౌ ద్వావజౌ ఈశనీశౌ" (శ్వే.1-9) ఇత్యాదిభేదనిర్దేశాత్। జ్ఞాజ్ఞయోః అభేదశ్రుతయస్తు "అగ్నినా

జీవునికి అధిపుడు అను, చేతనాచేతనములను నియమించుచున్న వస్తువు, వేరైనది అని శ్రుతులు చెప్పుటచే జీవస్వరూపము కంటెను బ్రహ్మస్వరూపము వేరైనది అని తెలియుచున్నది అని వెనుక చెప్పిన సూత్రములలో ఉభయవ్యపదేశముకూడ ఉన్నదని నిర్ణయించుచుండుటచే అంశాంశిభావము నిశ్చయించిన పిదప, ఈ అధికరణములోకూడ ఆవిషయమునే (అంశాంశిభావమునే) నిర్ణయంచుట పునరుక్తముగాదా? అను ఆక్షేపమును వచ్చుచున్నది.

దీనికి సమాధానము ప్రసాదించిరి. – సత్యమ్– నిజమే. వెనుక చెప్పిన సిద్ధాంతమునే, శ్రుతులు జీవుడు వేరు, బ్రహ్మము వేరు అనియు, జీవుడును బ్రహ్మమును ఒకటే అనియు ఒకదానికొకటి వ్యతిరేకముగా చెప్పుటచేత, జీవుడు బ్రహ్మముయొక్క అంశమని చెప్పుటకు సాధ్యము కాదను ఆక్షేపమును ఈ అధికరణములో చేసి, జీవునికి బ్రహ్మాంశమును విశేషించి నిర్ణయించుచున్నారు. జీవునికి బ్రహ్మాంశత్వము ఆక్షేపపరిహారములతో నిర్ణయింపనంతవరకు జీవునికి బ్రహ్మముయొక్క అనన్యత్వము, జీవునికంటెను బ్రహ్మమునకు అధికత్వమును ప్రక్షిప్తము కానేరవు.

దీనిని వివరింతుము– వెనుక ప్రకారవాచిశబ్దములు ప్రకారిపర్యంతము చెప్పునని పూర్వమీమాంసలో "ఆకృత్యధికరణములో" చెప్పియుండుటను బట్టి శరీరవాచిశబ్దము శరీరిపర్యంతము చెప్పునని నిశ్చయించి జగత్తునకు బ్రహ్మమునకు శరీరాత్మభావముండుటచే ఉభయవ్యపదేశము ముఖ్యముగనే చెప్పవలెనని నిర్ణయము చేసిరి. ఇప్పుడు దానిని ఆక్షేపించుచున్నారు. అనగా శరీరవాచిశబ్దము శరీరిపర్యంతము చెప్పుట యుక్తముకాదు. ఎందులకనగా – ఆకృత్యధికరణన్యాయము ఇచ్చట చెప్పుట కుదరదు. ఎందువలన అనగా శ్రుతులలో ఒకదానికొకటి వ్యతిరేకముగా చెప్పుటచే జీవునికి బ్రహ్మశరీరత్వముచెప్పుటకు లేదు. కనుక, జీవునికి బ్రహ్మాంశత్వమును ఉపపాదించుటద్వారా శరీరవాచిశబ్దము శరీరిపర్యంతము చెప్పునని నిర్ణయించుటచే ఉభయవ్యపదేశమును ముఖ్యమగును. అనన్యత్వము, అధికత్వము, రెండును పరస్పరవిరుద్ధమైనవి. వీటిలో విరోధములేకుండ అర్థమును చెప్పవలెనన్నచో, అంశాంశిభావముతోటే అర్థము చెప్పవలెను. "అపృథక్సిద్ధప్రకారత్వం హి అంశత్వం; తత్ర పృథక్సిద్ధేన అనన్యత్వసమర్థనం ప్రకారత్వేన భేదసమర్థన, అపృథక్సిద్ధప్రకారత్వాభ్యాం మిలితాభ్యాం ఉభయవ్యపదేశముఖ్యసమర్థనం ఇత్యర్థః। ప్రభా ప్రభావతోరివ అపృథక్సిద్ధత్వని అంశాంశిభావనిర్ణయేన జగద్బ్రహ్మణోః అనన్యత్వసిద్ధిః విశేషణతయా అంశత్వనిర్ణయేన విలక్షణత్వాసిద్ధిః ఇతి భావః॥"

సి.సూ.॥ అంశో నానావ్యపదేశాదన్యథా చాపి దాశకితవాదిత్వం అధీయత ఏకే ॥ 2-3-42 ॥

సూత్రార్థము:– అంశః= (జీవుడు బ్రహ్మయొక్క) అంశమైనవాడే. ***నానా వ్యపదేశాత్***= (కొన్ని శ్రుతులలో జీవుడు బ్రహ్మకంటెను) వేరైనవాడని ఉపదేశించుటచేతను, ***అన్యథా చ(వ్యపదేశాత్)***= (కొన్ని శ్రుతులలో) వేరు విధముగను (అనగా, బ్రహ్మముతో ఒకటైనవాడుగా ఉపదేశించుటచేతను) ***దాశకితవాదిత్వం అపి***= బ్రహ్మము దాసులు, ఏతవాళ్ళు మొదలైన క్రింది జాతివారుగానుండుటయు ***ఏకే***= కొంతమంది భేదవాదులు, ***అధీయతే***= చెప్పుదురు.

పూర్వపక్షము:– బ్రహ్మముయొక్క అంశము అనిచెప్పువారిని అత్యంతభేదవాది అత్యన్తభిన్నః అని

సిఞ్చేత్" ఇతివత్ విరుద్ధార్థప్రతిపాదనాత్ ఔపచారిక్యః। బ్రహ్మణోఽంశో జీవ ఇత్యపి న సాధీయః। ఏకవస్తు ఏకదేశవాచీ హి అంశశబ్దః। జీవస్య బ్రహ్మైకదేశత్వే తద్గతా దోషా బ్రహ్మణి భవేయుః। న చ బ్రహ్మఖణ్డో జీవ ఇత్యంశత్వోపపత్తిః, ఖణ్డనానర్హత్వాత్ బ్రహ్మణః, ప్రాగుక్తదోషప్రసఙ్గాచ్చ। తస్మాత్ అత్యన్తభిన్నస్య చ తదంశత్వం దురుపపాదమ్।

యద్వా భ్రాన్తం బ్రహ్మైవ జీవః। కుతః? "తత్త్వమసి"(ఛాం.6-10-3), "అయమాత్మా బ్రహ్మ"(బృ.6-5-4) ఇత్యాదిబ్రహ్మాత్మభావోపదేశాత్। నానాత్వవాదిన్యస్తు ప్రత్యక్షాదిసిద్ధార్థ అనువాదిత్వాత్ అనన్యథాసిద్ధాద్వైతోపదేశపరాభిః శ్రుతిభిః ప్రత్యక్షాదయ ఇవ అవిద్యాన్తర్గతాః ఖ్యాప్యన్తే।

దూషించుచున్నాడు. ఎందుచేతననగా – శ్రుతి "జ్ఞాజ్ఞౌ ద్వౌ అజౌ ఈశనీశౌ" (సర్వజ్ఞుడు, అజ్ఞుడు అని ఇద్దరు – అజులు అనగా నిత్యులు. ఒకడు ఈశుడు, వేరొకడు అనీశుడు అనగా నియామ్యుడు.) అనుటచే జీవేశ్వరులకు భేదమును శ్రుతి స్పష్టముగా చెప్పియున్నది. అభేదశ్రుతులు "అగ్నినా సించేత్" (నిప్పుచే తడుపవలెను) అను వాక్యమువలె భేదశ్రుతికి విరుద్ధమైన అర్థము చెప్పుటచే అభేదశ్రుతికి ముఖ్యార్థము చెప్పక గౌణమైన అర్థమును చెప్పవలెను. అనగా, "నరపతిరేవ లోకః" (రాజే లోకము – జనములు) అనినట్లు చెప్పవలెనని భావము. బ్రహ్మముయొక్క అంశము జీవుడు అనికూడ సాధించతగినది కాదు. ఒకవస్తువుయొక్క ఏకదేశము – ఒక భాగము కదా అంశమనగా! బ్రహ్మముయొక్క ఏకదేశము జీవుడు అన్నచో, జీవునియొక్క జ్ఞానసంకోచవికాసాది దోషములన్నియును బ్రహ్మయందును వచ్చును. బ్రహ్మముయొక్క ఖండము జీవుడు అను అంశత్వమును ఉపపత్తిచేయుట కుదరదు – బ్రహ్మమును ఛేదించుట కుదరదు. వెనుకచెప్పిన దోషములును ప్రసంగించును. కనుక, అత్యన్తభిన్నములైన వారిలో అంశాంశిభావము ఏవిధముగను కూడ చెప్పుటకు వీలులేదు. అది నిరుపపాదము.

యద్వా – లేక, భ్రాన్తం బ్రహ్మైవ జీవః – ఇది శంకరులవారి మతము. "తత్త్వమసి", "అయమాత్మా బ్రహ్మ" ఇత్యాది వాక్యములు జీవునికి బ్రహ్మాత్మభావమును ఉపదేశించుటచే జీవుడు భ్రాన్తం బ్రహ్మైవ అనుచున్నారు. వారు నానాత్వమును – అనగా భేదమును చెప్పు శ్రుతులు ప్రత్యక్షముగా కనబడు అర్థమును అనువదించుటచే అనన్యథాసిద్ధ అద్వైతోపదేశపరములైన శ్రుతులచే కంటితో చూడబడువాటివలె అవిద్యాన్తర్గతములుగా చెప్పబడవలెను.

లేదా, బ్రహ్మమే ఉపాధ్యవిచ్ఛిన్నజీవుడు. ఇది భాస్కరుల మతము. శంకరులమతమందు ప్రమాణ,ప్రమేయవ్యవస్థ సిద్ధించదుగనుక ఉపాధ్యవిచ్ఛిన్నమైన బ్రహ్మమే జీవుడు అని చెప్పవలెనని భాస్కరీయులందురు. అందుచేతనే బ్రహ్మాత్మభావవ్యపదేశము చేయబడుచున్నది. ఈ ఉపాధి భ్రాంతిపరికల్పితము అని చెప్పుట కుదరదు. అట్లు చెప్పినచో, బంధమోక్షవ్యవస్థయనునది సిద్ధించకపోవునని చెప్పుదురు.

సిద్ధాంతము:–జీవుడు బ్రహ్మాంశమే. ఎందులకనగా, "నానావ్యపదేశాత్" (వేరువేరుగా చెప్పియుండుటచే), "అన్యథా చ– ఏకత్వేన వ్యపదేశాత్"(ఒకటి అనిచెప్పుటచేతను) అని రెండువిధములుగను వ్యపదేశముండుట చూచు చున్నాము. నానాత్వవ్యపదేశము స్రష్టృత్వ–సృజ్యత్వ, నియంతృత్వ–నియామ్యత్వ, సర్వజ్ఞత్వ–అజ్ఞత్వ (సృష్టించువాడు, సృష్టింపబడినవాడు, నియమించువాడు, నియమింపబడువాడు, సర్వజ్ఞుడు, అజ్ఞుడు అనియు) స్వాధీనత్వ–పరాధీనత్వ, శుద్ధత్వ–అశుద్ధత్వ(స్వతంత్రుడు, పరతంత్రుడు అనియు, కర్మసంబంధరహితుడు– కర్మసంబంధసహితుడు), కల్యాణ–గుణాకరత్వ – తద్విపరీతత్వ(కల్యాణగుణములకు స్థానమైనవాడనియు, హేయగుణములకు స్థానమైనవాడుకాడనియు), పతిత్వ–శేషత్వ (స్వామియనియు– శేషుడు దాసుడు అనియు) మొదలైనవాటిచే, జీవపరమాత్మలను వేరుచేసి చెప్పుటచే

అథవా బ్రహ్మైవ అనాది ఉపాధ్యవచ్ఛిన్నం జీవః। కుతః? తత ఏవ బ్రహ్మాత్మభావోపదేశాత్। న చాయం ఉపాధిః భ్రాన్తిపరికల్పిత ఇతి వక్తుం శక్యమ్, బన్ధమోక్షాదివ్యవస్థానుపపత్తేః – ఇతి –

ఏవం ప్రాప్తేఽభిధీయతే బ్రహ్మాంశ ఇతి। కుతః? నానావ్యపదేశాత్; అన్యథా చ – ఏకత్వేన వ్యపదేశాత్। ఉభయథా హి వ్యపదేశో దృశ్యతే। నానాత్వవ్యపదేశస్తావత్ స్రష్టృత్వ–సృజ్యత్వ, నియన్తృత్వ–నియామ్యత్వ, సర్వజ్ఞత్వ–అజ్ఞత్వ, స్వాధీనత్వ–పరాధీనత్వ, శుద్ధత్వ–అశుద్ధత్వ, కల్యాణగుణాకరత్వ– తద్విపరీతత్వ, పతిత్వ–శేషత్వాదిభిర్దృశ్యతే అన్యథా చ అభేదేన వ్యపదేశోఽపి, "తత్త్వమసి", "అయమాత్మా బ్రహ్మ", ఇత్యాదిభిః దృశ్యతే। అపి దాశకితవాదిత్వమధీయత ఏకే (బ్రహ్మసూక్తే) "బ్రహ్మ దాశా బ్రహ్మ దాసా బ్రహ్మ ఇమే కితవాః" ఇత్యాథర్వణికా బ్రహ్మణో దాశకితవాదిత్వమప్యధీయతే। తతశ్చ సర్వజీవవ్యాపిత్వేన అభేదో వ్యపదిశ్యత ఇత్యర్థః। ఏవం ఉభయ

నానాత్వవ్యపదేశమున్నది. అన్యథాచ అభేదేన వ్యపదేశమస్తి – అభేదముతో వ్యపదేశమును ఉన్నది. చ అనుపదమునకు అపి –అను అర్థమును చెప్పవలెను. అనగా నానాత్వవ్యపదేశమువలె అభేదేన వ్యపదేశముకూడ ఉన్నది అని అర్థము. నానాత్వవ్యపదేశము జీవుడు వేరు, పరమాత్మ వేరు అని వారివారి ధర్మములతో (చెప్పుటవలె) వ్యపదేశముండుటవలె రెండునుఒకటే అను శ్రుతులలో చెప్పబడియున్నది. అనగా, తత్త్వమసి (హే శ్వేతకేతూ! త్వం– నీవు తదసి– బ్రహ్మముగా నున్నావు), "అయమాత్మా బ్రహ్మ" (ఈ ఆత్మ బ్రహ్మము) వంటి శ్రుతివాక్యములచే జీవుడు, బ్రహ్మమును ఒకటే అని అభేదముచే వ్యపదేశము ఉండుట చూచుచున్నాము. "అపి దాశకితవాదిత్వం అధీయత ఏకే"–ఆథర్వణీయులు "బ్రహ్మం దాశాః బ్రహ్మదాసాః – బ్రహ్మ ఇమే కితవాః" అని బ్రహ్మమునకు దాసకితులతో సామానాధికరణ్యమును చెప్పుచున్నారు. దాసాః– తీవరాః– చేపలుపట్టు బెస్తవారు. కితవాః– ద్యూతకృతాః– జూదమాడువారు(వంచకులు). వీరికి ఉత్కృష్టులతో సామానాధికరణ్యము చెప్పినచో, అభేదమనునది ముఖ్యముగాదు, ఔపచారికము అని శంక వచ్చును. అనగా, ఇచ్చట దాశ, కితవాదులతో నికృష్టసామానాధికరణ్యము అభేదముయొక్క తాత్త్వికత్వద్యోతకము. శ్రుత, అధ్యయన సంపన్నుడు సాక్షాత్తు విష్ణువు అన్నచో, స్తుతిపరముగా నుండును. నికృష్టునితో సామానాధికరణ్యముమాత్రము న బ్రహ్మణః స్తుతయే భవతి – అది బ్రహ్మమునకు స్తుతి కానేరదు. విరుద్ధమగుటచేత దాశాదులయొక్క స్తుతికొరకును కానేరదు. నిందించుటకే యగుచున్నది. ఎందుకనగా, వారు స్తుతింపదగినవారుకారు. అందుచే బ్రహ్మమునకు దాశాదిసామానాధికరణ్యము – అభేదము తాత్త్వికత్వమే ద్యోతకము– అభేదమనునది యథార్థముగనే – ముఖ్యముగనే యున్నది, ఔపచారికము కాదు అని తాత్పర్యము. ఇందుచే సర్వజీవవ్యాపిత్వేన అభేదమనునది బ్రహ్మమునకు చెప్పబడియున్నదని అర్థము. ఈవిధముగా, ఉభయ–భేదాభేదవ్యపదేశములకు ముఖ్యత్వము సిద్ధించుటకు ఈజీవుడు బ్రహ్మముయొక్క అంశమని అవశ్యము ఒప్పుకొనవలెను.

నను– భేదవ్యపదేశము ప్రత్యక్షముగా కనబడుచున్న వస్తువులతో చేయబడుచున్నది. బ్రహ్మవ్యతిరిక్త నానావస్తువు అనునది లేదు అని శ్రుతిచెప్పుటచే భేదవ్యపదేశము భ్రమచే కలిగినది. కనుక, అన్యథాసిద్ధమని చెప్పవలెనను ఆక్షేపమునకు పరిహారమును చెప్పుచున్నారు – బ్రహ్మముచే సృష్టింపబడినదియు, ఆ బ్రహ్మముచే నియామ్యము, ఆబ్రహ్మమునకు శరీరము, శేషము, బ్రహ్మమే ఆధారముగాగలదియు, ఆ బ్రహ్మముచేతనే రక్షింపబడునదియు, దానిచేతనే సంహరింప బడునదియు, ఆ బ్రహ్మమునే ఉపాసించునదియు, ఆ బ్రహ్మముయొక్క అనుగ్రహముచే పొందగల ధర్మ, అర్థ, కామ, మోక్షరూప పురుషార్థభాక్త్వాదులు – వీటిచే జీవునికిని, బ్రహ్మమునకును ఉన్న భేదము ప్రత్యక్షాదిగోచరము కానందున

వ్యపదేశముఖ్యత్వసిద్ధయే జీవోऽయమ్, బ్రహ్మణోంశ ఇతి అభ్యుపగన్తవ్యః । న చ భేదవ్యపదేశానాం ప్రత్యక్షాది ప్రసిద్ధార్థత్వేన అన్యథాసిద్ధత్వమ్। బ్రహ్మసృజ్యత్వ–తన్నియామ్యత్వ–తచ్ఛరీరత్వ–తచ్ఛేషత్వ– తదాధారత్వ– తత్పాల్యత్వ తత్సంహార్యత్వ తదుపాసకత్వ తత్ప్రసాదలభ్య ధర్మార్థకామమోక్షరూప పురుషార్థభాక్త్వాదయః, తత్కృతశ్చ జీవబ్రహ్మణో ర్భేదః ప్రత్యక్షాద్యగోచరత్వేన అనన్యథాసిద్ధః। అతో న జగత్సృష్ట్యాదివాదినీనాం ప్రమాణాన్తరసిద్ధభేదానువాదేన మిథ్యార్థోపదేశపరత్వమ్। న చ అఖణ్డైకరసచిన్మాత్రస్వరూపేణ బ్రహ్మణా ఆత్మనోऽతద్భావానుసన్ధానమ్, బహుభవన–సఙ్కల్పపూర్వక వియదాదిసృష్టిమ్, జీవభావేన తత్ప్రవేశమ్, విచిత్రనామరూపవ్యాకరణమ్, తత్కృతానన్తవిషయానుభవ–

అనన్యథా సిద్ధమే. అన్యథాసిద్ధమని మీరు చెప్పునది సరికాదు. అందుచే జగత్సృష్ట్యాదిబోధకశ్రుతులు ప్రమాణాంతరసిద్ధ హేదమును అనువదించక మిథ్యార్థోపదేశపరమని చెప్పసాధ్యము కాదు.

ప్రమాణాంతరసిద్ధమైన బ్రహ్మమును ఉపదేశించుచున్నదని చెప్పుదుమన్నచో, అఖణ్డైకరసచిన్మాత్రస్వరూపమైన బ్రహ్మము ఆత్మనః అతద్భావానుసంధానము అనేకములుగ అగుదును గాక అని బహుభవనసంకల్పపూర్వక వియదాది సృష్టిని, అనేనజీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి ఇతి– జీవభావేన వియదాదులను అనుప్రవేశముచేసి విచిత్రనామరూపవ్యాకరణమును చేసి, దానివలన చేయబడిన అనన్తవిషయానుభవమును నిమిత్తముగా సుఖదుఃఖభాగిత్వము, సుఖదుఃఖభోక్తగాకుండ అచ్చటనేయుండి జీవుడు మొదలైనవాటిని నియమించుటచే తదన్తర్యామిత్వము, జీవభూతుడైన తనకు కారణబ్రహ్మాత్మభావానుసంధానము, సంసారము, మోక్షము వీటిని ఉప దేశించు శాస్త్రమును, చేయువాడైన బ్రహ్మముచే భ్రమితవ్యము – లోకములోనున్నవారు భ్రమింపవలెనని "న ఉప దిశ్యతే" – ఉపదేశించరు. ఇట్లు ఉపదేశించుచున్నట్లు చెప్పినచో, పిచ్చియెత్తినవాడు చేయు ప్రలాపమే యగును. అనగా ప్రత్యక్షాది ప్రమాణములకు గోచరముకాని అర్థమును ఉపదేశించుట పరునికి బోధనార్థమగును. అనగా, ఇంతవరకును తెలియని విషయమును తెలియచేయుటకేయగును. అందుచే ప్రత్యక్షాది ప్రమాణాంతరములచే తెలియని విషయమును చెప్పుచున్న వేదము త్వం– నీవు, ఏవం విద్ధి– ఈవిధముగా తెలుసుకొనుము అని బోధించుచున్నది. కనుక పరమార్థము కానిదానిని భ్రమమును ఉపదేశించుచున్న వేదముచేతనే బ్రహ్మణా భ్రమితవ్యమ్ – బ్రహ్మము భ్రమించవలెను అని చెప్పినట్లయినది. ఇట్లు చెప్పుట– ఉపదేశించుట– యుక్తముకాదు. ఎందులకనగా, అట్టి ఉప దేశము పిచ్చివాడుచేయు ప్రలాపమే యగునుగదా! భ్రమమును పోగొట్టి లోకోజ్జీవనార్థము ప్రవృత్తమైన వేదము ఇంకను అధికమైన భ్రమను కలిగించుచున్నదనుట విరుద్ధమే– వ్యాహతమే అని అర్థము.

అంతే కాదు, అభేదమునకును– అన్యథాసిద్ధియనునది సమానము, తుల్యము. సోయం దేవదత్తః వంటి ప్రత్యభిజ్ఞ ఉన్నచోట అభేదమనునది అన్యథాసిద్ధమగుచున్నది. అచ్చట ఐక్యప్రతీతి యున్నది గదా!

జీవునికిని, బ్రహ్మమునకును అభేదమనునది ప్రత్యక్షసిద్ధముకాదన్నచో జీవునికిని బ్రహ్మమునకును నియామ్యత్వ–నియంతృత్వాది లక్షణభేదముకూడ ప్రత్యక్షగోచరముకాదనుటచే అనన్యథాసిద్ధమగుచున్నది. అయినను, అభేదశ్రుతివిరోధముచేత భేదశ్రుతిబాధింపబడుచున్నదన్నచో, భేదశ్రుతికి విరోధముగా అభేదశ్రుతియే బాధింపబడు చున్నదని ఎందుకు చెప్పకూడదు? అపచ్ఛేదన్యాయముచేత భేదశ్రుతియే బాధింపబడుచున్నదన్నచో అట్లు చెప్పుట కుదరదు. అపచ్ఛేదన్యాయస్థలములో అనియతపౌర్వాపర్యవిరోధము విషయము. అది నియతపౌర్వాపర్యమును గలదిగా

నిమిత్తసుఖదుఃఖభాగిత్వం, అభోక్తృత్వేన తత్రస్థిత్వా తన్నియమనేన అన్తర్యామిత్వమ్, జీవభూతస్య స్వస్య కారణబ్రహ్మాత్మ-భావానుసన్ధానమ్, సంసారమోక్షమ్, తదుపదేశశాస్త్రం చ కుర్వాణేన భ్రమితవ్యమిత్యుపదిశ్యతే, తథా సతి ఉన్మత్త ప్రలపితత్వాపాతాత్।

ఉపాధ్యవచ్ఛిన్నం బ్రహ్మ జీవ ఇత్యపి న సాధీయః, పూర్వనిర్దిష్టనియంతృత్వనియామ్యత్వాది వ్యపదేశబాధాదేవ। న హి దేవదత్తాదేః ఏకస్యైవ గృహాద్యుపాధిభేదాత్ నియంతృనియామ్యభావాదిసిద్ధిః। అత ఉభయవ్యపదేశోపపత్తయే జీవోఽయం బ్రహ్మాణోంశ ఇత్యభ్యుపేత్యమ్ ॥ 42 ॥

॥సి.సూ.॥ మన్త్రవర్ణాత్ । 2-3-43 ॥

"పాఽదోస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి" (పు.సూ.) ఇతి మన్త్రవర్ణాచ్చ బ్రహ్మాణోఽంశో జీవః । అంశవాచీ హి పాదశబ్దః। "విశ్వా భూతాని" ఇతి జీవానాం బహుత్వాత్ బహువచనం మన్త్రే। సూత్రేఽపి అంశ ఇత్యేక-వచనం జాత్యభిప్రాయమ్। "నాత్మాశ్రుతేః"(శారీ. 2-3-14) ఇత్యత్రాప్యేకవచనం జాత్యభిప్రాయమ్; "నిత్యో నిత్యానాం

నీచే చెప్పబడుచున్న భేదాభేదస్థలములో కుదరదు. అపచ్ఛేదన్యాయము అచ్చట వర్తించదు. విరోధాధికరణ న్యాయముచే పూర్వము ప్రబలము అనియు, ఉత్తరము దుర్బలము అనియు జిజ్ఞాసాధికరణములోనే మాచే చెప్పబడినది.

ఇక, సత్ ఉపాధ్యవచ్ఛిన్నబ్రహ్మజీవభావమును దూషించుచున్నారు. ఉపాధ్యవచ్ఛిన్నబ్రహ్మమే జీవుడని చెప్పి సాధించుద మన్నను, అదియు కుదరదు. ఎందుకనగా, వెనుక సూచించి చెప్పినవిధముగా, నియంతృత్వ-నియామ్యత్వాది వ్యపదేశమునకు బాధకమువచ్చుటచే అభేదముచెప్పుట కుదరదుగదా! లోకములో ఒకదేవదత్తునికి గృహాది ఉపాధి-భేదముచేతనే నియంతృ-నియామ్యభావము సిద్ధించుట లేదు. కనుక ఉభయ(భేదాభేద)వ్యపదేశోపపత్తికొరకు ఈ జీవుడు బ్రహ్మముయొక్క అంశము అని అవశ్యము ఒప్పుకొనియే తీరవలెను.

ఈ సూత్రముయొక్క అర్థముకొఱకు - న ఆత్మా శ్రుతేః (2-3-18) అను సూత్రమునుండి ఆత్మా అను పదమును, "పరాత్తు తచ్ఛ్రుతేః" (2-3-40) అను సూత్రమునుండి పరాత్ అను పదమును అనుషంగముచేసికొనవలెను. పరాత్ అనుపదమును పరస్య అని మార్చుకొనవలెను. కనుక ప్రత్యగాత్మా పరస్య అంశః - అపృథక్సిద్ధవిశేషణము అని అర్థము. దీనికి హేతువు నానాత్వవ్యపదేశాత్- భేదవ్యపదేశాత్ అని అర్థము. అన్యథా చ- అభేదవ్యపదేశాత్ అని అర్థము. ఏకే శాఖినః పరస్య దాశకితవాదిత్వమపి దాశ ఇతివదత్ ప్రభృతిరూపత్వమపి అధీయతే- ఆమనన్తి అని సూత్రార్థము.

॥సి.సూ.॥ మన్త్రవర్ణాత్ ॥ 2-3-43 ॥

సూత్రార్థము: మంత్రవర్ణాత్ = మంత్రవర్ణముచేతకూడ (జీవుడు బ్రహ్మయొక్క అంశమే)

ఉభయవ్యపదేశముఖ్యత్వసిద్ధిరూపమైన శ్రుత్యర్థాపత్తిచే అంశత్వము వెనుకటి సూత్రములో కల్పింపబడినది. ఈ సూత్రములో అంశత్వము కంఠోక్తము - భగవానుడి అంశమని శ్రుతియే సాక్షాత్తుగా చెప్పుచున్నదని అనుచున్నారు. "పాదోఽస్య విశ్వాభూతాని త్రిపాత్ అస్య అమృతం దివి" (విశ్వా భూతాని- అచిత్సంశ్లిష్ట- అచిత్తుతో కూడియున్నటువంటి - చేతనములన్నియు, అస్య- పరమాత్మయొక్క, పాదః- ఒక అంశము. అమృతం- నిత్యమైన, అస్య త్రిపాత్- పాదత్రయము భోగ్య. భోగోపకరణ, భోగస్థానరూపమైన అంశము, దివి- అప్రాకృతలోకవిశేషమందున్నది. ఇట్లు ప్రకృతిమండలమునందున్న కృత్స్నజగత్తు- అన్ని లోకములును, పాదః- ఒక అంశము. ప్రకృతిమండలమునకు మీదనున్న అప్రాకృతములైన

చేతనశ్చేతనానాం ఏకో బహూనాం యో విదధాతి కామాన్" (శ్వే.6-13) ఇత్యాదిశ్రుతిభ్యః ఈశ్వరాత్ భేదస్యాత్మనాం బహుత్వనిత్యత్వయోశ్చ అభిధీయమానత్వాత్। ఏవం నిత్యానామాత్మనాం బహుత్వే ప్రామాణికే సతి జ్ఞానస్వరూపత్వేన సర్వేషామేకరూపత్వేఽపి భేదకాకారః ఆత్మయాథాత్మ్యవేదనక్షమైరవగమ్యతే। "అసంతతేశ్చ అవ్యతికరః"(శారీ.2-3-7) ఇత్యనన్తరమేవ ఆత్మబహుత్వం వక్ష్యతి॥ 43॥

॥సి.సూ.॥ అపి స్మర్యతే ॥ 2-3-44॥

"మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః"(గీ.15-7) ఇతి జీవస్య పురుషోత్తమాంశత్వం స్మర్యతే । అతశ్చాయం అంశః ॥ 44 ॥

అంశత్వేఽపి జీవస్య బ్రహ్మైకదేశత్వేన జీవగతాః దోషాః బ్రహ్మణ ఏవేత్యాశఙ్క్య ఆహ-

---

భోగ్యభోగోపకరణభోగస్థానములు పాదత్రయము- త్రిపాత్ - మూడు అంశములు అని అర్థము)అను మంత్రవర్ణముచేతను బ్రహ్మముయొక్క అంశము జీవుడు అని తెలియుచున్నది. పాదశబ్దము అంశవాచి. పాదశబ్దము అంశమను అర్థము గలది. సూత్రమందు అంశమని ఏకవచనమున్నది. మంత్రములోకూడ పాదః అని ఏకవచనమేయున్నది. ఇట్లుండగా జీవబహుత్వమును ఎట్లు చెప్పుట? అన్నచో, విశ్వా భూతాని అని శ్రుతిలో బహువచనప్రయోగముండుటచే అసంఖ్యేయులు అని చెప్పుచున్నాము. కనుక, మంత్రములోనున్న పాదశబ్దము జాత్యేకవచనము. సూత్రములోనున్న అంశశబ్దముకూడ జాతినే చెప్పుచున్నదని గ్రహించవలెను. జీవులలోనున్న పరస్పరభేదము లోకసిద్ధముగనుక, అది శాస్త్రప్రతిపాద్యమని చెప్పకూడదే అన్నచో, భేదముయొక్క స్వాభావికత్వము అలౌకికము. కంటితో చూచి తెలుసుకొనదగినది కాదు. అందుచే, "నాత్మా శ్రుతేః" అన్నచోట ఆత్మశబ్దముతరువాత నున్న ఏకవచనము జాతినే చెప్పుచున్నది. "నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం ఏకో బహూనాం యో విదధాతి కామాన్" (శ్వే. 6-13) ఇత్యాదిశ్రుతులచే ఈశ్వరునికంటె జీవాత్మవేరైనది అని బహుత్వనిత్యత్వములచే చెప్పబడియుండుటచే అంగీకరించవలెను. ఇట్లున్న భేదము, నిత్యత్వము కూడ ముక్తదశలో దేవాదిభేదకాకారము లేకపోవుటచే భేదము ఏవిధముగ తెలియుచున్నది అనగా, వెనుక చెప్పినట్లు నిత్యమైన ఆత్మలకు బహుత్వము ప్రమాణముచే సిద్ధించినదిగనుక జ్ఞానస్వరూపత్వేన సమస్తాత్మలును ఒకే విధముగా నున్నను భేదకాకారము ఆత్మను గురించిన యథార్థమునే తెలుసుకొనినవారి చేతనే తెలుసుకొనబడును. ఇందుచే జీవాద్వైతపరవాక్యములకు ఆకారాద్వైతపరత్వము చూపబడినది. ప్రత్యక్కుగా నుండుటచేతను, పరాక్కుగా నుండుటచేతను ఆత్మ,శరీరములలో భేదమనునది గ్రహింపబడుచున్నది. ఇది ఉపలక్షణము. దీనివలె మిగతరెండుచోట్లను అర్థమును చెప్పుకొనవలెను. 43

॥సి.సూ.॥ అపి స్మర్యతే ॥ 2-3-44 ॥

సూత్రార్థము:- స్మర్యతే అపి- (జీవుడు పురుషోత్తముని అంశమే అని) స్మృతిలోకూడ(గీతలో) చెప్పబడుచున్నది.

"మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః" (గీ. 15-7) (నిత్యసూరులవలె భక్తులును భగవదంశభూతులేనని జీవునికి పురుషోత్తమాంశత్వము)అని గీతలో శ్రీకృష్ణపరమాత్మయే ప్రసాదించియున్నాడు. అందుచేతకూడ జీవులు భగవదంశమే. ఈ అధ్యాయములోనే "ఉత్తమః పురుషస్తు అన్యః పరమాత్మేతి ఉదాహృతః"(గీ. 15-17) అని పురుషోత్తమ శబ్దనిర్వచనముచే క్షరాక్షరములకంటెను వైలక్షణ్యము అంశశబ్దార్థము. దానిననుసరించి, చెప్పవలసినదానిని ఉద్దేశించి, పురుషోత్తమాంశత్వము అని భాష్యమందు ప్రసాదించియున్నారు. 44

॥సి.సూ.॥ ప్రకాశాదివత్తు నైవం పరః ॥2-3-45 ॥

తు శబ్దః చోద్యం వ్యావర్తయతి। ప్రకాశాదివత్ జీవః పరమాత్మనోऽంశః। యథా అగ్ని ఆదిత్యాదేః భాస్వతో భారూపః ప్రకాశోऽంశో భవతి, యథా గవాశ్వశుక్లకృష్ణాదీనాం గోత్వాదివిశిష్టానాం వస్తూనాం గోత్వాదీని విశేషణాని అంశాః, యథా వా దేహినో దేవమనుష్యాదిః దేహోऽంశః - తద్వత్। ఏకవస్త్వేకదేశత్వం హి అంశత్వమ్। విశిష్టస్యైకస్య వస్తునో విశేషణం అంశ ఏవ। తథా చ వివేచకాః విశిష్టే వస్తుని విశేషణాంశోऽయమ్, విశేష్యాంశోऽయమితి వ్యపదిశన్తి । విశేషణవిశేష్యయోః అంశాంశిత్వేऽపి స్వభావవైలక్షణ్యం దృశ్యతే । ఏవం జీవపరయోః విశేషణవిశేష్యయోః అంశాంశిత్వం, స్వభావభేదశ్చ ఉపపద్యతే। తదిదముచ్యతే - నైవం పర ఇతి। యథాభూతో జీవః న తథాభూతః పరః

జీవుడు బ్రహ్మాంశమేనన్నచో, జీవుడు బ్రహ్మముయొక్క ఏకదేశముగనుక, జీవునికి కలుగు సుఖదుఃఖాది దోషములు బ్రహ్మమునకే కలుగును అని శంకించి, దానికి సమాధానమును ప్రసాదించుచున్నారు -

॥ సి.సూ. ॥ ప్రకాశాదివత్తు నైవం పరః ॥ 2-3-45 ॥

సూత్రార్థము:- ప్రకాశాదివత్ తు- (జీవుడు) ప్రకాశము మొదలగువాటి(మణిమొదలైనవాటి)వలె (పరమాత్మకు అంశము అనబడుచున్నాడు). ***పరః***- పరమాత్మ, ***న ఏవమ్***- (స్వరూపస్వభావములలో) జీవునివంటివాడు కాదు.

తు శబ్దము ఈ ఆక్షేపమును నివర్తించుచున్నది. ప్రకాశాదివత్ - ప్రకాశమువలె జీవుడు పరమాత్మయొక్క అంశము. ఈ విషయమందు ఎన్నో ఉదాహరణములను చూపుచున్నారు- అగ్ని, ఆదిత్యుడు- సూర్యుడు- వీరి కిరణ మైన వెలుగుగానున్న ప్రకాశము, ఎట్లు ఆయా అగ్ని, ఆదిత్యులకు అంశమగుచున్నదో, ఆవు, గుఱ్ఱము మొదలైనవాటి యొక్క తెలుపు, నలుపు రంగులు, గోత్వాదివిశిష్టమైన వస్తువులయొక్క గోత్వాదివిశేషణములు, ఎట్లు అంశములో, దేహినః- శరీరముతోనున్న జీవునికి దేవమనుష్యాదిశరీరములు ఎట్లు అంశములో, అట్లే పరమాత్మకు జీవాత్మ అంశము. అనగా, అపృథక్సిద్ధవిశేషణవిశేష్యములైన ద్రవ్యములకు అంశాంశిత్వము చెప్పుటచే శరీరాత్మద్రవ్యములకును అంశాంశిత్వము ఉండునని తాత్పర్యము. ప్రకాశాదులకు అంశము దేనివలన చెప్పబడుచున్నది? అన్నచో, ఒక వస్తువు యొక్క ఏకదేశము అంశత్వమేగదా! అది విశిష్టమైయున్న ఒక వస్తువునకు విశేషణముతో చేరియున్న విశేష్యవస్తువుయొక్క విశేషణాంశమేగదా! లోకములోనున్న విషయమును తెలిసిన పెద్దలు విశిష్టమైన వస్తువులో విశేషణాంశమిది, విశేష్యాంశ మిది అని వివరించి చెప్పుటను వినుచున్నాము. విశేషణ, విశేష్యములలో అంశాంశిత్వము ఉన్నను, స్వభావములో వైలక్షణ్యము - మార్పు ఉండుట చూడవచ్చు. అనగా, బహుళత్వ-సంకుచితత్వ, విరళత్వ-విస్తృతత్వాది స్వభావవైలక్షణ్యము కనబడుచున్నదని అర్థము. ఈవిధముగనే, జీవునికిని, పరమాత్మకును- అనగా విశేషణవిశేష్యములకు అంశాంశిత్వము, స్వభావభేదముకూడ ఉపపాదింపబడుచున్నవి. దీనినే నైవం పరః అని చెప్పుచున్నారు. జీవుడు ఎటువంటి స్వభావము గలవాడో, పరమాత్మ అట్టిస్వభావముగలవాడు కాడు. ప్రభకంటెను ప్రభావాన్ అన్యథాభూతుడుగదా! అనగా వేరు స్వభావస్వాంశభూతమైన జీవునికంటెను పరమాత్మకూడ అర్థాంతరభూతుడు అని అర్థము. ఈవిధముగా జీవునికిని, పరమాత్మకును విశేషణవిశేష్యభావముచే కలిగిన వైలక్షణ్యముతో ఆశ్రితత్వభేదనిర్దేశము కలుగుచున్నది - చేయబడుచున్నది. అభేదనిర్దేశము మాత్రము పృథక్సిద్ధత్వానర్హవిశేషణము- విడిగా ఉండలేనటువంటి విశేషణములకు (అపృథక్సిద్ధములుగా నున్న విశేషణములకు) విశేష్యపర్యన్తత్వమును ఆశ్రయించి ముఖ్యముగనే ఉపపాదింపబడుచున్నది. తత్త్వమసి- నీవు

। యథైవ హి ప్రభాయాః ప్రభావాన్ అన్యథాభూతః, తథా ప్రభాస్థానీయాత్ స్వాంశాత్ జీవాదంశీ పరోప్యర్థాన్తరభూతః ఇత్యర్థః। ఏవం జీవపరయోః విశేషణవిశేష్యత్వకృతం స్వభావవైలక్షణ్యమాశ్రిత్య భేదనిర్దేశా ప్రవర్తన్తే। అభేదనిర్దేశాస్తు పృథక్సిద్ధ్యనర్హవిశేషణానాం విశేష్యపర్యన్తత్వ మాశ్రిత్య ముఖ్యత్వేనోపపద్యతే । "తత్త్వమసి" (ఛాం.6-10-3), "అయమాత్మా బ్రహ్మ" (బృ.6-4-5) ఇత్యాదిషు, తచ్ఛబ్దబ్రహ్మశబ్దవత్ త్వం అయమాత్మేతి శబ్దా అపి; జీవశరీరకబ్రహ్మవాచకత్వేన ఏకార్థాభిధాయిత్వాత్ ఇత్యయమర్థః ప్రాగేవ ప్రపఞ్చితః॥ 45 ॥

॥సి.సూ.॥ స్మరన్తి చ॥ 2-3-46 ॥

ఏవం ప్రభాప్రభావద్రూపేణ శక్తిశక్తిమద్రూపేణ శరీరాత్మభావేన చ అంశాంశిభావం జగద్బ్రహ్మణోః పరాశరాదయః స్మరన్తి, "ఏకదేశస్థితస్యాగ్నేః జ్యోత్స్నా విస్తారిణీ యథా। పరస్య బ్రహ్మణః శక్తిః తథేదమఖిలం జగత్

పరమాత్మగా నున్నావు, అయమాత్మా బ్రహ్మ –ఈ ఆత్మ బ్రహ్మము, ఇత్యాదివాక్యములలో తచ్ఛబ్ద, బ్రహ్మశబ్దములవలె త్వం, అయం, ఆత్మా అను శబ్దములును జీవశరీరకబ్రహ్మవాచకత్వేన ఏకార్థాభిధాయిలు. అనగా తచ్ఛబ్దమును, బ్రహ్మశబ్దమును బ్రహ్మమును చెప్పినట్లే, త్వం, అయమాత్మా అను జీవవాచకములైన శబ్దములును బ్రహ్మమునే చెప్పుచున్నవి. తచ్ఛబ్ద, బ్రహ్మశబ్ద తుల్యార్థములు ఎట్లు? అన్నచో, జీవశరీరకపరమాత్మను చెప్పుటచే ఒకే అర్థమును చెప్పుటచే అవి తుల్యార్థకములని అర్థము. ఈ అర్థమును వెనుక ఆనందమయాధికరణములో చెప్పితిమి. అనగా, ఈ అధికరణములో చెప్పవలసిన సూత్రార్థమును వెనుకనే చెప్పితిమి అని ప్రసాదించుచున్నారు.

ఆనందమయాధికరణములో

"తదేవం పరమాత్మశరీరతయా తత్ప్రకారత్వాత్ అచిద్విశిష్టజీవస్యాపి, జీవనిర్దేశవిశేషరూపా అహం త్వమిత్యాదిశబ్దాః పరమాత్మానమేవ ఆచక్షత ఇతి । 'తత్త్వమసి' ఇతి సామానాధికరణ్యేన ఉపసంహృతమ్; ఏవం చ సతి, పరమాత్మానం ప్రతి జీవస్య శరీరతయా అన్వయాత్ జీవగతాః ధర్మాః పరమాత్మానం న స్పృశంతి, యథా స్వశరీరగతాః బాలత్వ, యువత్వ స్థవిరత్వాదయో ధర్మాః జీవత్వం న స్పృశన్తి। అతః "తత్త్వమసి' ఇతి సామానాధికరణ్యే తత్పదం జగత్కారణభూతం సత్యసంకల్పం సర్వకల్యాణగుణాకరం నిరస్తసమస్తహేయగన్ధం పరమాత్మానం ఆచష్టే। త్వమితి చ తమేశ సశరీరజీవశరీరమాచష్ట ఇతి సామానాధికరణ్యం ముఖ్యవృత్తమ్, ప్రకరణవిరోధస్సర్వశ్రుత్యవిరోధః బ్రహ్మణి కల్యాణైకతానే అవిద్యాది దోషగన్ధాభావశ్చ" అని ప్రసాదించియుండుట గమనీయము. (45)

॥ సి.సూ. ॥ స్మరన్తి చ ॥ 2-3-46 ॥

సూత్రార్థము:- స్మరన్తి చ= (స్మృతులుకూడ (ఇదే విధముగా అంశాంశిభావమును జీవేశ్వరులకు చెప్పుచున్నవి.

వెనుకటి సూత్రములో చెప్పినవిధముగా ప్రభా, ప్రభావద్రూపేణ, శక్తిశక్తిమద్రూపేణ, శరీరాత్మభావముచేతను అంశాంశిభావమనునది జగత్తునకు బ్రహ్మమునకును ఉన్నట్లు పరాశరులు మొదలైనవారు ప్రసాదించియున్నారు. అవి ఏవనగా –

"ఏకదేశస్థితస్యాగ్నేః జ్యోత్స్నా విస్తారిణీ యథా। పరస్య బ్రహ్మణః శక్తిః తథేదమఖిలం జగత్॥"(వి.పు. 1-22-56),

"యత్కిఞ్చిత్ సృజ్యతే యేన సత్త్వజాతేన వై ద్విజ!। తస్య సృజ్యస్య సంభూతౌ తత్ సర్వం వై హరేస్తనుః॥" (వి.పు. 1-22-38)

(ఓ బ్రాహ్మణశ్రేష్ఠుడా! లోకములో ఏ ప్రాణిచేత ఏప్రాణి సృష్టింపబడుతోందో , సృష్టింపబడే ఆ ప్రాణియొక్క

॥"(వి.పు.1-22-56), "యత్కిఞ్చిత్ సృజ్యతే యేన సత్త్వజాతేన వై ద్విజ! తస్య సృజ్యస్య సంభూతౌ తత్ సర్వం వై హరేస్తనుః॥"(వి.పు.1-22-38) ఇత్యాదినా। చకారాత్ శ్రుతయోఽపి - "యస్యాత్మా శరీరమ్" (బృ.57-22) ఇత్యాదినా ఆత్మశరీరభావేనాంశాంశిత్వం వదన్తీత్యుచ్యతే ॥ 46॥

॥ సి.సూ.॥ అనుజ్ఞాపరిహారౌ దేహసంబంధాత్ జ్యోతిరాదివత్ ॥ 2-3-47 ॥

సర్వేషాం బ్రహ్మాంశత్వజ్ఞత్వాదినా ఏకరూపత్వే సత్యపి, బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రాదిరూప శుచ్యశుచి దేహసంబంధనిబన్ధనౌ అనుజ్ఞాపరిహారౌ ఉపపద్యేతే; జ్యోతిరాదివత్ యథాఽగ్నేః అగ్నిత్వేన ఏకరూపత్వేఽపి శ్రోత్రియాగారాత్ అగ్నిః ఆహ్రియతే, శ్మశానాదేస్తు పరిహ్రియతే - యథా చ అన్నాది శ్రోత్రియాదేరనుజ్ఞాయతే; అభిశస్తాదేస్తు పరిహ్రియతే॥ 47 ॥

ఉత్పత్తికొరకు సృష్టిచేయబడిన ప్రాణికి అంతర్యామిగా నున్న భగవానుడే కారణమగుచున్నాడు. కనుక అవి యన్నియు, భగవానుని శరీరమే) ఇత్యాదులు.

దీనికి పూర్వము "అపి స్మర్యతే" (2-3-44) అను సూత్రములో భగవానుని అంశమనుటకు మాత్రము స్మృతివచనము చెప్పబడినది. ఈ సూత్రములో విశిష్టములో ఏకదేశమైన విశేషణాంశము అనే విషయమందు స్మృతి వచనము చూపబడుచున్నది. అనగా ఈ రెండు సూత్రములలోఉన్న అర్థభేదములు చూపబడినవి.

సూత్రములోనున్న "చ"కారముచే "యస్య ఆత్మా శరీరమ్" మొదలైన శ్రుతులును, శరీరాత్మభావములో అంశాంశిత్వము చెప్పుచున్నవి అని అర్థమును గ్రహించవలెను. ఇచ్చట శ్రుతిప్రమాణమును మొదట చెప్పవలెను. అయినను స్మృతియనునది ఉదాహరణమును చెప్పి వివరించియుండుటచే సులభముగా తెలుసుకొనదగినదిగా నుండుటచే స్మృతివచనమును ముందు చెప్పిరి అని గ్రహించవలెను. 46.

ఈ విధముగా బ్రహ్మముయొక్క అంశత్వము, పరమాత్మాధీనప్రవృత్తి, జ్ఞాతృత్వము, సమస్తచేతనులకును సామాన్యమైయుండగా, కొంతమందికి వేదాధ్యయనము చేయుటకు, వేదవిహితకర్మలను వారు అనుష్ఠించుటకును, వారు దాని అర్థమును తెలుసుకొనుటకును అనుమతి యున్నది. కొంతమంది వేదాధ్యయనము చేయకూడదని నిషేధించబడి యున్నది. ఈవిధముగా శాస్త్రము చెప్పుట ఎట్లు కుదురును అని ఆశంకించుకొని, సమాధానమును చెప్పుచున్నారు -

॥సి.సూ.॥ అనుజ్ఞాపరిహారౌ దేహసంబంధాత్ జ్యోతిరాదివత్ ॥ 2-3-47 ॥

సూత్రార్థము:- **అనుజ్ఞాపరిహారౌ**=(వేదాధ్యయనాదులలో కొంతమందికి) అనుమతి, (కొంతమందికి) నిషేధము, ***దేహసంబంధాత్***=శరీరసంబంధముచేతనే. ***జ్యోతిరాదివత్***= అగ్నిమొదలగునవి(ఆశ్రయమును ఇచ్చుట, త్రోసివేయుట) వలెనే.

అందరికిని బ్రహ్మాంశత్వము మొదలైనవాటిచేత సామ్యమున్నను, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు (త్రైవర్ణికులకు) పుణ్యవశముచే ఏర్పడిన శరీరసంబంధముచే వేదాధ్యయనాదులలో అనుజ్ఞ ఇవ్వబడినది. శూద్రాదులకు పాపవశముచే కలిగిన అశుచిశరీరసంబంధముచే వేదాధ్యయనాదులలో అనుమతి నిషేధింపబడియున్నదని శాస్త్రము చెప్పినది ఉపపన్న మగుచున్నది. "అనుజ్ఞాపరిహారౌ ఉపపద్యేతే జ్యోతిరాదివత్ యథా" అగ్ని అగ్నిత్వేన రూపేణ-అనగా అగ్నులన్నియు ఒకటేయైనను, శ్రోత్రియుల గృహములలోనుండు అగ్నిని మనము తెచ్చుకొందుము. శ్మశానాగ్నిని వదలివేతుము. ఈ విధముగానే, శ్రోత్రియుల గృహములలో భుజింతుము. పతితాదుల అన్నమును స్వీకరించక వదలివేయుచున్నాముగదా!47

॥సి.సూ.॥ అసంతతేశ్చ అవ్యతికరః॥ 2-3-48 ॥

బ్రహ్మాంశత్వాదినా ఏకరూపత్వే సత్యపి, జీవానాం అన్యోన్యభేదాత్, అణుత్వేన ప్రతిశరీరం భిన్నత్వాచ్చ భోగవ్యతికరోఽపి న భవతి । భ్రాన్తబ్రహ్మజీవవాదే చ ఉపహితబ్రహ్మజీవవాదే చ జీవపరయోః జీవానాం చ భోగవ్యతికరాదయః సర్వే దోషాః సన్తీత్యభిప్రాయేణ స్వపక్షే భోగవ్యతికరాభావ ఉక్తః ॥ 48 ॥

నను భ్రాన్తబ్రహ్మజీవవాదేఽపి అవిద్యాకృతోపాధిభేదాత్ భోగవ్యవస్థాదయ ఉపపద్యన్తే; అత ఆహ-

॥ సి.సూ. ॥ ఆభాస(సా) ఏవ చ ॥2-3-49 ॥

అఖణ్డైకరసప్రకాశమాత్రస్వరూపస్య స్వరూపతిరోధానపూర్వక ఉపాధిభేదోపపాదనహేతుః ఆభాస ఏవ। ప్రకాశైకస్వరూపస్య ప్రకాశతిరోధానం ప్రకాశనాశ ఏవేతి ప్రాగేవోపపాదితమ్। ఆభాసా ఏవ ఇతి వా పాఠః; తథా సతి హేతవ ఆభాసాః। చకారాత్ 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా"; "జ్ఞాజ్ఞౌ ద్వౌ" (శ్వే.1-6-9), "తయోరన్యః పిప్పలం

॥సి.సూ.॥ అసన్తతేశ్చావ్యతికరః॥ 2-3-48 ॥

సూత్రార్థము:- అసన్తతేః చ= (జీవులు) అణువులై యుండుటచేతను, ***అవ్యతికరః=***(వారి) భోగము ఒకటిగాదు.

సమన్తాత్ తతిః సన్తతిః - విభుత్వము. అనగా అంతటను వ్యాపించి యుండుట. తదభావః - అసన్తతిః- అట్టి విభుత్వము లేకపోవుట. అణుత్వము బ్రహ్మాంశము అనుటచే ఏకరూపత్వే సత్యపి, - ఒకే విధముగా నున్నను, జీవులలో అన్యోన్యము భేదముండుటచే ఒక్కొక్క జీవుడును అణువుగా నుండుటచే ఒక్కొక్క శరీరములో వేరువేరుగా నుండుటచే భోగవ్యతికరః- ఒకనియొక్క సుఖదుఃఖములు వేరొకరికి కలవవు- సంబంధించుటకు మార్గము లేదు. ఒకే ఆత్మ అజ్ఞానముచేతనో, భేదము మొదలగు ఉపాధిచేతనో విడదీయబడినట్లు తోచుచున్నదని చెప్పు అద్వైతుల మతములో జీవునికిని, బ్రహ్మమునకును జీవులలో అంతటను ఒకే సంబంధము గలిగియుండుటచే సుఖదుఃఖవ్యవస్థపోయి, సుఖదుఃఖవ్యతికరాది(ఒకరి సుఖదుఃఖములు ఇతరులకు కూడ కలియుట)సర్వదోషములు ఉన్నవి అను అభిప్రాయముచే స్వపక్షమందు అంశాంశిభావము చెప్పువారి పక్షమున అటువంటి (భోగవ్యతికరమను) దోషము లేదనుచున్నారు. (48)

నను- భ్రాన్తబ్రహ్మజీవవాదముండును అవిద్యచే కలిగిన ఉపాధిభేదముచే భోగవ్యవస్థాదులు ఉపపన్నములగుచున్నవి గదా అన్నచో సమాధానమును చెప్పుచున్నారు -

॥సి.సూ.॥ ఆభాస(సా) ఏవ చ ॥ 2-3-49 ॥

సూత్రార్థము:- ఆభాసాః ఏవ చ=(బ్రహ్మమునకు అజ్ఞానముచే కప్పబడుటను నిరూపించుటకు అద్వైతులు చెప్పు హేతువులు) దోషమున్నవిగనే (శ్రుతివిరుద్ధములుగనుకూడ) ఉన్నవి.

అఖండైకరసప్రకాశమాత్రస్వరూపమైన బ్రహ్మమునకు స్వరూపతిరోధానపూర్వకముగా ఉపాధిభేదమును చెప్పు హేతువు-యుక్తి, ఆభాస ఏవ- ఆభాసమే. అనగా కుదరనిదే అని అర్థము. ప్రకాశకస్వరూపమైన బ్రహ్మముయొక్క స్వరూపతిరోధానము అనునది ప్రకాశనాశమును చెప్పినట్లైనది అని పూర్వమే జిజ్ఞాసాధికరణములో విస్తారముగా చెప్పబడినది. "ఆభాస ఏవ" అని పాఠాంతరమును ఉన్నది.అప్పుడు హేతవః - హేతువులు, ఆభాసాః- ఆభాసములే - హేతువులవలె తోచును. అవి సద్ధేతువులు కావు అని అర్థము. వాటిచే మీ ఇష్టమును సాధించుట కుదరదు. సూత్రములోనున్న "చ"కారము "పృథగాత్మానం ప్రేరితారంచ మత్వా", "జ్ఞాజ్ఞౌద్వౌ", "తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి" ఇత్యాది భేదశ్రుతులకు విరోధముండుటను తెలుపుచున్నది.

స్వాద్వత్తి"(శ్వే.4-6) ఇత్యాదిశ్రుతివిరోధశ్చ। అవిద్యాపరికల్పిత ఉపాధిభేదేఽపి సర్వోపాధిభి ఉపహితస్వరూపస్య ఏకత్వాభ్యుపగమాత్ భోగవ్యతికరః తదవస్థ ఏవ॥ 49॥

పారమార్థికోపాధ్యుపహితబ్రహ్మజీవవాదేఽపి ఉపాధిహేతుభూత అనాది అదృష్టవశాత్ వ్యవస్థా భవిష్యతి ఇత్యాశఙ్క్యాహ-

॥సి.సూ.॥ అదృష్టానియమాత్ ॥ 2-3-50 ॥

ఉపాధిపరమ్పరాహేతుభూతస్య అదృష్టస్యాపి బ్రహ్మస్వరూపాశ్రయత్వేన నియమహేత్వభావాత్ అవ్యవస్థైవ, ఉపాధిభిః, అదృష్టైశ్చ స్వసంబంధేన బ్రహ్మస్వరూపచ్ఛేదాసంభవాత్॥ 50 ॥

॥సి.సూ.॥ అభిసంధ్యాదిష్వపి చైవమ్॥ 2-3-51 ॥

అదృష్టహేతుభూతాభిసన్ధ్యాదిష్వపి ఉక్తాదేవహేతోః అనియమ ఏవ ॥ 51 ॥

అవిద్యోపాధికల్పిత భేదమందును సర్వోపాధులచేత ఉపహితస్వరూపము ఒకటిగనే ఉండుటను ఒప్పుకొని యున్నందున భోగవ్యతికరములు వెనుకచెప్పినట్లుగనే మార్పులు లేక ఒకని సుఖదుఃఖములు ఇతరులకును వచ్చియే తీరును. (జీవులందరికిని సుఖదుఃఖానుభవము ఒకటియే అగును) దీనికి పరిహారము ఏదియు చెప్పలేదు.

పారమార్థిక ఉపాధ్యుపహితబ్రహ్మజీవవాదమందుకూడ ఒకే బ్రహ్మము పారమార్థిక ఉపాధిచే జీవుడు అని విడదీసి చెప్పబడుచున్నది అను భాస్కరపక్షమందుకూడ ఉపాధియైన దేహాదుల సంబంధభేదహేతుభూతమైన - దానికి కారణమైన- అనాద్యదృష్టవశముచే వ్యవస్థయనునది కలుగుచున్నది అని ఆశంకించుకొని, సమాధానమును ప్రసాదించుచున్నారు -

॥సి.సూ.॥ అదృష్టానియమాత్॥ 2-3-50 ॥

సూత్రార్థము:- అదృష్టానియమాత్ = అదృష్టమునకు గూడ వ్యవస్థయనునది లేనందున (భోగమునకు కూడ వ్యవస్థ లేదు)

ఉపాధిపరంపరకు కారణమైన అదృష్టముకూడ బ్రహ్మస్వరూపమును ఆశ్రయించియుండుటచే వారువారు చేసిన పుణ్యపాపముల ఫలమైన సుఖదుఃఖములను వారువారుమాత్రమే అనుభవింతురు అని నియమము చెప్పుటకు కారణము లేనందున- నియమహేత్వభావాత్, అవ్యవస్థనే చెప్పవలసివచ్చును. ప్రదేశభేదమున్నది అన్నచో అఖండైకరసమైన బ్రహ్మస్వరూపము ఛేదించుటకు సాధ్యముకాదుగనుక, వ్యవస్థను చేయుట కుదరదు. అనగా, ఉపాధిగాని, అదృష్టములుగాని వాటి సంబంధముచే బ్రహ్మస్వరూపములో ఛేదమును ప్రదేశభేదమును ఎప్పటికిని ఎవరికిని చేయుటకు సాధ్యముకాదు.(50)

॥సి.సూ॥ అభిసంధ్యాదిష్వపి చైవమ్॥ 2-3-51 ॥

సూత్రార్థము:- అభిసన్ధ్యాదిషు అపి చ = (అదృష్టమునకు కారణముగా చెప్పబడు) సంకల్పాదులలోకూడ, **ఏవమ్**=వెనుక చెప్పిన దోషము ఏర్పడుచున్నది.

అదృష్టహేతుభూతమైన అభిసంధ్యాదులయందుకూడ అనగా అదృష్టమునకు కారణమైన అభిసంధి- నేను ఈ ఫలమును ఉద్దేశించి ఈ కార్యమును చేయుచున్నాను అను భావాదులుకూడ- బ్రహ్మమునకు సామాన్యముగ నుండునవియే యగును. సూత్రములో "చ"శబ్దము అవధారణార్థములో ప్రయోగింపబడినది. అది ఏవమ్ అనుపదముతో అన్వయించుచున్నది.

॥సి.సూ.॥ ప్రదేశభేదాదితి చేన్న అన్తర్భావాత్ ॥ 2-3-52॥

యద్యప్యేకమేవ బ్రహ్మస్వరూపం, తత్ ఛేదనార్హం నానావిధోపాధిభిః సంబధ్యతే – తథాప్యుపాధిపంబంధి బ్రహ్మప్రదేశభేదాత్ ఉపపద్యత ఏవ భోగవ్యవస్థేతి చేత్; తన్న, ఉపాధీనాం తత్ర తత్ర గమనాత్ సర్వప్రదేశానాం సర్వోపాధ్యన్తర్భావాత్ వ్యతికరస్తదవస్థ ఏవ। ప్రదేశభేదేన సంబన్ధేఽపి సర్వస్య బ్రహ్మప్రదేశత్వాత్ తత్తత్ప్రదేశసంబంధి దుఃఖం బ్రహ్మణ ఏవ స్యాత్। పూర్వత్ర "నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసఙ్గోఽన్యతరనియమో వాఽన్యథా", "ఉపలబ్ధివదనియమః"

ఏవమేవ– అనగా ఉక్తాదేవ అని అర్థము. అనగా, అఖండమైన బ్రహ్మమును ఛేదించుట సాధ్యము కాదుగనుక– అచ్ఛేద్యత్వాత్ సర్వప్రదేశమును బ్రహ్మస్వరూపభూతప్రదేశముగనే యున్నదను హేతువుచే అభిసంధి మొదలైనవాటిలోకూడ అనియమ ఏవ– నియమమును చెప్పుట సాధ్యము గాదు అని అర్థము. 51

॥సి.సూ.॥ ప్రదేశభేదాత్ ఇతి చేత్ న అన్తర్భావాత్॥ 2-3-52 ॥

సూత్రార్థము:– ***ప్రదేశభేదాత్*** = (ఉపాధిసంబంధముచే కలిగిన) బ్రహ్మప్రదేశభేదముచే (భోగవ్యవస్థ కుదురును) ***ఇతిచేత్*** = అనినచో, ***న***= కుదరదు. ***అన్తర్భావాత్***= (ఉపాధులువర్తించినచో, సమస్తబ్రహ్మప్రదేశమును వాటిలో) అంతర్భావములుగా ఉండుటవలన.

బ్రహ్మస్వరూపము ఒకటియే. అది ఛేదనానర్హము అనగా విభజించుటకు సాధ్యము కాదు. నానావిధోపాదులతో సంబంధించునది. అయినను, ఉపాధిసంబంధముగల బ్రహ్మప్రదేశభేదముచే భోగవ్యవస్థ ఉపపతిమత్తగుచున్నది. అనగా, ఆయా దేహసంబంధప్రదేశము వేరువేరైనందున ఒకదేహముచే కలుగు భోగము వేరొక ప్రదేశమైన వేరుజీవునికి రాదు అని చెప్పుచున్నామన్నచో తన్న– ఇట్లు చెప్పుట సరికాదు. ఎందుకనగా, ఉపాధులు అచ్చటచ్చట వెళ్ళుటచే అన్ని ప్రదేశములును సర్వోపాధ్యన్తర్గతములు గనుక, వ్యతికరము వెనుక చెప్పినట్లు ఉండుటచే చేయుచున్నది. అనగా, ఒక దేహము ఉన్న స్థలమునకు వేరొక దేహము కదిలి వచ్చుటచే వెనుకటి దేహమునకు చెందియున్న బ్రహ్మప్రదేశము వేరుదేహమునకు చేరినదగుటచే ఒకదేహమునకు ఒక ఉపాధికి సంబంధించినవే అనేకప్రదేశములని అన్ని దేహములచేతను వచ్చు భోగములన్నిటికిని వచ్చును. మరియొక దేహమునకు చెందిన బ్రహ్మప్రదేశము ఈ మరియొకదేహమునకు చేరినదిగానున్నదిగదా! అని అర్థము. ప్రదేశభేదముచే సంబంధమును చెప్పియున్నాముగదా అన్నచో, అన్నియు బ్రహ్మప్రదేశములేగనుక ఆయా ప్రదేశములకు సంబంధించిన దుఃఖములు బ్రహ్మమునకే వచ్చి చేరును.

వెనుక, "నిత్యోపలబ్ధి అనుపలబ్ధిప్రసఙ్గః అన్యతరనియమో వా అన్యథా"(2–3–32), "ఉపలబ్ధివదనియమః" (2–3–36) అను రెండు సూత్రములచే జీవుడు సర్వగతుడు, విభువు అని చెప్పు వేదబాహ్యులపక్షమందు దోషము చెప్పబడినది. ఆభాస ఏవ చ ఇత్యాది సూత్రములచే వేదములనంగీకరించినాత్మైకత్వవాదుల– బ్రహ్మమును జీవుడును ఒకటే అని చెప్పు అద్వైతుల పక్షమందు దోషము చెప్పబడుచున్నది. (52)

ప్రశ్న – సమాధానము

ప్రశ్న– "ప్రకాశాదివత్ నైవం పరః" అను సూత్రభాష్యములో "ఏకవస్తు ఏకదేశత్వం హి అంశత్వం విశిష్టస్య ఏకస్య వస్తునః విశేషణాంశ ఏవ" అని ప్రసాదించిరి. దీనిచే జీవునికి అంశత్వము సిద్ధించదు. విశేష్యమైన పరమాత్మకు విశిష్టవస్తు ఏకదేశత్వావిశేషాత్ విశేష్యమునకు అంశత్వప్రసంగము. పైగా, మమైవాంశో జీవలోకే జీవభూతాః అని విశేష్యభూతమైన పరమాత్మనుగురించి ఏకదేశత్వము–అనగా అంశత్వము చెప్పబడుచున్నది. విశిష్టమును గురించి చెప్పబడలేదు.

(శారీ.2-3-32, 36) ఇత్యాభ్యాం సూత్రాభ్యాం వేదబాహ్యానాం సర్వగతజీవవాదినాం దోష ఉక్తః, అత్ర తు "ఆభాస ఏవ చ" ఇత్యాదిభిః సూత్రైః వేదావలమ్బినామాత్మైకత్వవాదినాం దోష ఉచ్యతే ॥ 52॥

॥ఇతి అంశాధికరణమ్॥

ఇతి శారీరకమీమాంసాభాష్యే ద్వితీయాధ్యాయే తృతీయఃపాదః ॥

ఈశ్వరాంశత్వం హి స్వరసతః ప్రతీయతే అని ముందు చెప్పబోవుచున్నారు. కనుక, విశిష్టవస్తువు ఏకదేశత్వము, అంశత్వము, విశేషణమునకుమాత్రమే అనిచెప్పుట కుదరదని ఆక్షేపము. కొంతమంది పటముయొక్క ఆరంభతంతువులలోను, ఘటావచ్ఛిన్నాకాశమందును, ఉలిచే ఛేదించబడిన పాషాణశకలమునందును, ఇంకను అన్నిచోట్లను అంశశబ్ద- వ్యవహారములో అనుగతమైన ప్రవృత్తినిమిత్తము తదేకదేశత్వమే కనుక, చిదచిద్విశిష్టమే బ్రహ్మశబ్దార్థము గనుక, చిదచిత్తులు తదేకదేశము గనుక, బ్రహ్మాంశత్వము చేతనునికి ఉపపన్నములగుచున్నవి; కేవలవిశేష్యమైన ఈశ్వరునిగురించి, అంశత్వము చెప్పబడలేదు. మమైవాంశః ఇత్యాదిస్థలములలోకూడ విశిష్టాభిప్రాయముచేతనే అంశత్వము చెప్పబడినదని గ్రహించవలెను; అల్పైకదేశమున అంశత్వవ్యవహారముండుటచే జీవాంశత్వము బ్రహ్మమునకు చెప్పుట కుదరదు- బ్రహ్మణః అధికత్వేన - అంతటను వ్యాపించియుండుటచే బ్రహ్మమునందు అంశత్వవ్యవహారమునకు ప్రసక్తియే లేదు; అని చెప్పుచున్నారు.

సమాధానము: - అంశత్వముయొక్క నియామ్యశేషత్వలక్షణశరీరరూపత్వము ఈ అధికరణములో సమర్థింప బడుటచే, విశేషణమునే అంశమని యనుచున్నాము, ముందుముందు, "విశేష్యస్య ప్రధానతయా అంశత్వోపపత్తిః" అని సాయించబడుట గమనీయము,

॥అంశాధికరణము సంపూర్ణము.॥

ద్వితీయాధ్యాయము తృతీయపాదము సంపూర్ణము

శ్రీః

శ్రీమతే రామానుజాయనమః

శ్రీభాష్యమ్

శ్రీభగవద్రామానుజవిరచితే

శ్రీ శారీరకమీమాంసాభాష్యే

ద్వితీయాధ్యాయే చతుర్థః పాదః (ప్రాణపాదః)

ప్రాణోత్పత్త్యధికరణమ్ ॥2-4-1 ॥

॥ పూ.సి.సూ.॥ తథా ప్రాణాః ॥2-4-1 ॥

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమతే అప్పలార్యాయ నమః

శ్రీభాష్యము - సుఖబోధినీవ్యాఖ్యానము

ద్వితీయాధ్యాయము నాలుగవ పాదము (ప్రాణపాదము)

॥ ప్రాణోత్పత్త్యధికరణము ॥2-4-1 ॥

॥పూ.సి.సూ.॥ తథా ప్రాణాః ॥ 2-4-1 ॥

సంగతి:- వెనుకటి పాదములో బ్రహ్మవ్యతిరిక్తమైన ఆకాశము మొదలైనవి అన్నియు కార్యములేగనుక, అవన్నియు సృష్టింపబడుచున్నవే. ఉత్పత్తి యున్నది అని "అసంభవస్తు సతో అనుపపత్తేః"(2-3-9) అను సూత్రములో ప్రసాదించిరి. దీనిచే జీవునికిని కార్యత్వము సిద్ధమైనను, ఆత్మాధికరణములో స్వరూపాన్యథాభావలక్షణోత్పత్తి అనునది లభించదు అని నిరాకరించబడినది. ఆప్రసంగముచే, జీవస్వరూపమును గురించి జ్ఞాధికరణాదులలో విచారించుట జరిగినది. ఇప్పుడు ప్రాణపాదములో జీవోపకరణములైన ఇంద్రియములకును, ముఖ్యప్రాణమునకును ఆకాశాదులకువలె ఉత్పత్తిప్రకారమును విచారించుచున్నారని వియత్పాదమునకును ప్రాణపాదమునకును సంగతి. ఆత్మాధికరణమునకును ప్రాణోత్పత్త్యధికరణమునకును సాక్షాత్తు సంగతి చెప్పబడుచున్నది. ఆత్మాధికరణము తరువాత జ్ఞాధికరణము, కర్తృధికరణము, పరాయత్తాధికరణము, అంశాధికరణము ఇట్లు నాలుగు అధికరణములు ప్రసక్తానుప్రసక్తముగా వచ్చినవి.

ఈ పాదములో ఎనిమిది అధికరణములు ఉన్నవి. వాటిలో మొదటి అధికరణములో కన్ను, చెవి, మనస్సు మొదలైన ఇంద్రియములకు ఆకాశమునకువలెనే పరమాత్మనుండియే ఉత్పత్తి చెప్పబడుచున్నది. ఈ పాదమందు చివరగా చెప్పబడు సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణములో తేజస్, అప్. అన్నాదులకు పూర్వపూర్వతత్త్వశరీరకపరమాత్మ-కార్యతారీతిలో చతుర్ముఖకర్తృక వ్యష్టిసృష్టిలోను, చతుర్ముఖశరీరకపరమాత్మకర్తృకత్వము చెప్పబడుటచే మొదటి అధికరణమునకును చివరి అధికరణమునకును సాక్షాత్సంగతి చెప్పబడుచున్నది. మధ్యలోనున్న అధికరణములు ప్రసక్తానుప్రసక్తముగా వచ్చినవి.

విషయము:- ఇంద్రియముల ఉత్పత్తిని గురించినది.

బ్రహ్మవ్యతిరిక్తస్య వియదాదేః కృత్స్నస్య కార్యత్వేన ఉత్పత్తౌ ఉక్తాయాం జీవస్య కార్యత్వేఽపి స్వరూపాన్యథాభావ లక్షణోత్పత్తిః అపోదితా। తత్ప్రసఙ్గేన జీవస్వరూపం శోధితమ్ । సంప్రతి జీవోపకరణానాం ఇన్ద్రియాణాం ప్రాణస్య చ ఉత్పత్త్యాది ప్రకారో విశోధ్యతే।

జీవవదేవ ఇత్యాహ పూర్వపక్షీ – తథా ప్రాణాః – ఇతి। ప్రాణాః– ఇంద్రియాణి। యథా జీవః నోత్పద్యతే, తథా ఇంద్రియాణ్యపి నోత్పద్యన్తే। కుతః? శ్రుతేః। యథా జీవస్య అనుత్పత్తిః శ్రుతేః అవగమ్యతే; తథా ప్రాణానామపి అనుత్పత్తిః శ్రుతేరేవావగమ్యతే । తథా ప్రాణా ఇతి ప్రమాణామపి అతిదిశ్యతే। కా పునరత్ర శ్రుతిః? "అసద్వా ఇదమగ్ర ఆసీత్॥" "తదాహుః కిం తదాసీదితి। ఋషయో వా తే అగ్రే ఆసన్ *। తదాహుః కే తే ఋషయ ఇతి। ప్రాణా వావ ఋషయః"(శతపథ.

సంశయము:– ఇంద్రియములకు ఉత్పత్తి జీవోత్పత్తివలె స్వభావమందు మార్పు ఉండునా? వియదాదులవలె స్వరూపమందే వికారమును పొందినవా? అని సంశయము.

సంశయము వచ్చుటకు కారణము:– "అసద్వా ఇదం అగ్ర ఆసీత్" ఇత్యాదివాక్యము సృష్టికి పూర్వము ప్రళయకాలములోనే ఇంద్రియములు ఉన్నవని చెప్పుటవలె తోచుచుండుటచేత ఇంద్రియములకు ఉత్పత్తి లేదని చెప్పవలెనని తోచుచున్నది. "ఏతస్మాత్ జాయతే ప్రాణః మనః సర్వేంద్రియాణి చ" అను శ్రుతివాక్యము ఇంద్రియములకు ఉత్పత్తి ఉన్నదని చెప్పుచున్నది. కనుక, శ్రుతులలో వేరువేరువిధముగా చెప్పియుండుటచే ఏ పక్షము యుక్త్యనుసారముగా నున్న పక్షము అని నిర్ణయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

సూత్రార్థము: **(పూ.సూ.) తథా=** జీవునికివలె, **ప్రాణాః=** ప్రాణములనబడు ఇంద్రియములుకూడ (నిత్యమైనవే)

(సి.సూ.) తథా= ఆకాశాదులకువలె ***ప్రాణాః=*** ఇంద్రియములుకూడ సృష్టింపబడినవే.

పూర్వపక్షము:– జీవులకు చెప్పబడునటువంటి ఉత్పత్తియే ప్రాణములకును చెప్పవలెను అని పూర్వపక్షి తథా ప్రాణాః అని చెప్పుచున్నాడు. ప్రాణాః– ఇంద్రియములు. జీవునికి ఉత్పత్తి ఎందుచేత లేదో, అదే కారణముచేతనే ఇంద్రియములకును ఉత్పత్తి అనునది లేదు. ఎందుచేత అనగా– శ్రుతేః – శ్రుతియట్లు చెప్పుటవలన . "జ్ఞా జ్ఞౌ ద్వౌ అజౌ", "నిత్యో నిత్యానాం చేతనః చేతనానామ్" అను శ్రుతులచే జీవునికి ఉత్పత్తి లేదని తెలియుచున్నది. "తథా ప్రాణాః" – అట్లే ప్రాణములకును అనుత్పత్తిని శ్రుతియే చెప్పుచున్నది అని అతిదేశమును చేయుచున్నాడు. ఏ శ్రుతిచే ఇట్లు చెప్పుచున్నాడనగా, "అసద్వా ఇదం అగ్ర ఆసీత్ । తదాహుః కిం తదాసీత్ ఇతి ఋషయో వావతే అగ్రే ఆసన్। తదాహుః కేతే ఋషయః ఇతి । ప్రాణా వావఋషయః" ఇచట కనబడు ప్రపంచము లేకున్నను, అప్పుడు ఏమి యున్నది అను ప్రశ్న రాగా అప్పుడు ఋషులు ఉన్నారు. ఋషులు అనబడునవి ఏవి? ప్రాణములే ఋషులు అని జగత్తు సృష్టింపబడుటకు పూర్వము ఇంద్రియములు ఉన్నవని చెప్పుచున్నది.

*సూచన:– "ఋషయో వావ తే అగ్రే సదాసీత్" అని కొన్ని శ్రీకోశములలోను, "అసదాసీత్" అని కొన్నింటిలోను పాఠభేదమున్నది. శ్రీ. ఉ.వే.కపిస్థలం స్వామి ప్రసాదించిన అధికరణరత్నమాలలో "ఆసన్" అని యున్నది. ఇకమీదట అడిగే ప్రశ్నకు ఈ పాఠము సరిపోవునని ఇచట "ఆసన్" అనియే ప్రచురించుట జరుగుచున్నది.

నను, "అత ఏవ ప్రాణాః"(శారీ. 1–1–24) అను సూత్రములో ప్రాణశబ్దవాచ్యుడు పరమాత్మ అని నిర్ణయింప బడియున్నది. ప్రాణము అన్నచో ముఖ్యప్రాణమే ఉచ్ఛ్వాసనిశ్వాసమునే చెప్పును అనుచున్నాడు పూర్వపక్షి. ఇట్లుండగా,

6-1-1) ఇతి జగదుత్పత్తేః ప్రాక్ ఇంద్రియాణాం సద్భావః శ్రూయతే। ప్రాణశబ్దే బహువచనాత్ ఇంద్రియాణ్యేవ ఇతి నిశ్చీయతే। న చేయం శ్రుతిః, "వాయుశ్చాన్తరిక్షం చ ఏతదమృతమ్"(బృ.4-3-3) "సైషాऽనస్తమితా దేవతా యద్వాయుః"(బృ.3-5-22)ఇతివత్ చిరకాల అవస్థాయిత్వేన పరిణేతుం శక్యా; "అసద్వా ఇదమగ్ర ఆసీత్"ఇతి కృత్స్నప్రపంచప్రలయవేలాయామపి అవస్థితత్వశ్రవణాత్। ఉత్పత్తివాదిన్యస్తు జీవోత్పత్తివాదిన్య ఇవ నేతవ్యా ఇతి॥

ఏవం ప్రాప్తేऽభిధీయతే - వియదాదివదేవ ప్రాణాశ్చ ఉత్పద్యన్తే; కుతః? "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్"(ఛాం.6-2-1) "ఆత్మా వా ఇదమేక ఏవ అగ్ర ఆసీత్"(ఐత.1-1-1) ఇత్యాదిషు ప్రాక్సృష్టేః ఏకత్వావధారణాత్, "ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేన్ద్రియాణి చ"(ముం.2-1-3) ఇతి ఇంద్రియాణాం ఉత్పత్తిశ్రవణాత్ చ ప్రాగవస్థాన

ఇచ్చట ప్రాణశబ్దముచే ఇంద్రియములను చెప్పుననుట ఎట్లు? అని శంకరాగా, దానికి సమాధానమును చెప్పుచున్నారు - ఈశ్రుతిలో ప్రాణాః అని బహువచనప్రయోగముండుట గమనించవలసినది. పరమాత్మ ఒక్కడే. ముఖ్యప్రాణముకూడ ఒకటియే. అందుచేత బహువచనప్రయోగము అసంగతమైయున్నది. అంతేకాక, "ప్రాణం అనుత్క్రామన్తం సర్వే ప్రాణాః అనుత్క్రామన్తి" (శరీరమునుండి బైటకుపోవు జీవుని అనుసరించి ముఖ్యప్రాణము పోవుచున్నది. దానిని అనుసరించి అన్ని ప్రాణములును- ఇంద్రియములన్నియు వెళ్ళిపోవుచున్నవి)అను శ్రుతిలో ప్రాణశబ్దముచే ఇంద్రియములను చెప్పుట చూచుచున్నాము. "తస్య అసతః ఋషయః సప్త ధీరే" అనుచోట ఋషిశబ్దమునకుకూడ ఇంద్రియములలో ప్రయోగమున్నది గనుక, అసద్వా అని ఆరంభించు శ్రుతిలో నున్న ప్రాణశబ్దము ఇంద్రియములను సూచించును.

"వాయుశ్చాన్తరిక్షం చ ఏతదమృతమ్" "సైషా అనస్తమితా దేవతా యద్వాయుః" అను శ్రుతిలో చెప్పబడిన అమృతత్వాదులు వాయువును చిరకాలముండునదిగా చెప్పునే తప్ప నిత్యమని చెప్పుటలేదని నిర్ణయము చేయబడినట్లు ఇచ్చట ఇంద్రియవిషయములోకూడ చిరకాలస్థానీయత్వాభిప్రాయముతో చెప్పినట్లు భావించుకూడదు. ఇచ్చట సృష్టికి పూర్వమే ఇంద్రియములు ఉన్నవని శ్రుతులు చెప్పుచున్నవి. అందుచే నిత్యమనియే అంగీకరించవలెను.

"ఏతస్మాత్ జాయతే ప్రాణాః మనః సర్వేంద్రియాణి చ" అను శ్రుతి ఇంద్రియములకు ఉత్పత్తిని స్పష్టముగా చెప్పినను, శరీరసంబంధముతో జీవోత్పత్తిని చెప్పు శ్రుతికి అర్థనిర్ణయము చేసినట్లే ఇచ్చట అర్థము చెప్పవలెను. అందుచే ఇంద్రియములు జీవుని వలెనే స్వభావములో మార్పుగలదని పూర్వపక్షి చెప్పుచున్నాడు. "తథా ప్రాణాః" అను ఈ అర్థము పూర్వపక్షపరము.

ఇక సిద్ధాంతపరముగా అర్థము- వియదాదులకు చెప్పబడినట్లే ప్రాణోత్పత్తివిషయమందును స్వరూపవికారమునే అంగీకరించవలెను. ఎందుకనగా, "సదేవ సోమ్య ఇదం అగ్ర ఆసీత్"(ఛాం. 6-2-1), "ఆత్మావా ఇదం ఏక ఏవ అగ్రే ఆసీత్"(1-1-1)అని సృష్టినిగురించి చెప్పు వాక్యములు సృష్టికిపూర్వము ఒక్కటియే ఉన్నదని చెప్పుచున్నవి. "ఏతస్మాజ్జాయతే ప్రాణః మనః సర్వేంద్రియాణి చ"(ము. 2-1-3)అను శ్రుతి ఇంద్రియములకు ఉత్పత్తిని స్పష్టముగా చెప్పుచున్నది. కనుక సృష్టికి పూర్వము ప్రళయకాలమందు ఇంద్రియములు ఉండుట కుదరదు.

జీవోత్పత్తివలె ఇంద్రియముల ఉత్పత్తివిషయములో "న జాయతే మ్రియతే వా విపశ్చిత్" "నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం" అని ఉత్పత్తిప్రతిషేధశ్రుతియు నిత్యత్వప్రతిపాదకశ్రుతియు ఉండుటను చూచుచున్నాము. అదేవిధముగా, ఇంద్రియముల ఉత్పత్తిని నిషేధించు శ్రుతి ఒక్కటియు కనబడలేదు.

అసంభవాత్॥ న చ ఆత్మోత్పత్తివాదవత్ ఇంద్రియోత్పత్తివాదాః పరిణేతుం శక్యాః ఆత్మవత్ ఉత్పత్తిప్రతిషేధశ్రుతీనాం నిత్యత్వశ్రుతీనాం చ అదర్శనాత్। "అసద్వా ఇదమగ్ర ఆసీత్"(శతపథ6-1-1) ఇత్యాదివాక్యేఽపి ప్రాణశబ్దేన పరమాత్మైవ నిర్దిశ్యతే; "సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహతే"(ఛాం.1-11-5) ఇతి ప్రాణశబ్దస్య పరమాత్మన్యపి ప్రసిద్ధేః। "ప్రాణా వావ ఋషయః"(శతపథ6-1-1)ఇతి ఋషిశబ్దశ్చ సర్వజ్ఞే తస్మిన్నేవ యుజ్యతే; న తు అచేతనేషు ఇంద్రియేషు॥ 1 ॥

ఋషయః ప్రాణా ఇతి చ బహువచనశ్రుతిః కథం ఉపపద్యత ఇతి చేత్ తత్రాహ-

॥సి.సూ॥ గౌణ్యసంభవాత్ తత్ప్రాక్ శ్రుతేశ్చ॥ 2-4-2॥

బహువచనశ్రుతిః గౌణీ, బహ్వర్థాసంభవాత్; తస్యైవ పరమాత్మనః సృష్టేః ప్రాక్ అవస్థానశ్రుతేరేవ॥ 2॥

"అసద్వా ఇదం అగ్రే ఆసీత్" అని ఆరంభమగు శ్రుతివాక్యమందున్న ప్రాణశబ్దముచే పరమాత్మయే చెప్పబడు చున్నాడు. "సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవ అభిసంవిశన్తి, ప్రాణం అభ్యుజ్జిహతే" (ఛా. 1-11-5) (అన్ని భూతములును ప్రాణివర్గములును ప్రాణములో- పరమాత్మవద్ద లయమును పొందుచున్నవి. వానినుండి సృష్టము లగుచున్నవి) అని ప్రాణశబ్దమునకు పరమాత్మయందు ప్రసిద్ధిని చూచుచున్నాము "ప్రాణా వావ ఋషయః" అని ఋషిశబ్దముకూడ "ఋషయః క్రాన్తదర్శినః" అనినట్లు సర్వజ్ఞుడైన పరమాత్మనే చెప్పును.

తరువాతి సూత్రములో ప్రాణాః అని బహువచనప్రయోగమునకు మాత్రమే సూత్రకారులు నిర్వాహమును చేయబోవుచున్నారు. కనుక, ఇతరసిద్ధాన్తయుక్తులు అర్థసిద్ధమేనని సూత్రకారుల అభిప్రాయము. సూత్రకారుల అభిప్రేతార్థమునే భాష్యకారులు "వియదాదివత్" ఇత్యాదులతో సిద్ధాంతముగా ప్రసాదించియున్నారు.

"తథా ప్రాణాః" అను సూత్రమును ఆవృత్తి చేసి "వియదాదివత్ ఉత్పద్యన్తే" అని సూత్రార్థము- అనగా ఇంద్రియములు వియదాదులవలె స్వరూపమందే మార్పును గలవిగా సృజ్యములగుచున్నవని అర్థము. 1

అయితే, ప్రాణశబ్దము పరమాత్మవద్దకూడ ప్రయోగింపబడియున్నది. ఋషిశబ్దమున్నూ సర్వజ్ఞుడైన పరమాత్మయందే తగును అని చెప్పుట ఉచితము. అయినను, ఋషయః ప్రాణాః అను బహువచనాన్తములైన రెండుశబ్దములకును పరమాత్మయందు అన్వయము కుదరదను ఆక్షేపమును పరిహరించుచున్నారు

॥సి.సూ.॥ గౌణీ అసంభవాత్ తత్ ప్రాక్ శ్రుతే శ్చ॥ 2-4-2॥

సూత్రార్థము:- గౌణీ= (బహువచనశ్రుతి) అముఖ్యమైనది, ***అసమ్భవాత్***= (అంతయు నశించినపిదప అనేకపదార్థములు) ఉండుట అనునది సంభవించదు గనుక. ***తత్ ప్రాక్‌శ్రుతేః చ***= సృష్టికి పూర్వము (పరమాత్మయే ఉన్నాడని) శ్రుతి చెప్పుటచేతకూడ.

పరమాత్మ ఒక్కడే సృష్టికి పూర్వము ఉండెనని సృష్టినిగురించి చెప్పు శ్రుతులలోనే చెప్పుటచేత బహువచన శ్రుతి అనునది గౌణీ, బహ్వర్థాऽసంభవాత్.

పూర్వమీమాంసలో పాశాధికరణములో "అదితిః పాశాన్" అను వాక్యమునుగురించిన విచారములో "పాశైకత్వస్య ప్రమాణసిద్ధత్వాత్ - పాశశబ్దముపైనున్న బహువచనము అవయవబహుత్వపరముగా - గౌణముగా- ఎట్లు నిర్ణయము చేయబడినదో, అట్లే ప్రాణశబ్దోత్తరబహువచనమునుకూడ చేతనాచేతనవిశిష్టబ్రహ్మాంశభూత విశేషణబహుత్వపరముచేసి,

॥ సప్తగత్యధికరణము॥ 2-4-2 ॥

॥సి.సూ॥ తత్పూర్వకత్వాద్వాచః॥ 2-4-3 ॥

ఇతశ్చ ప్రాణశబ్దః పరమాత్మవచనః; వాచః – పరమాత్మవ్యతిరిక్తవిషయస్య నామధేయస్య వాగ్విషయభూత వియదాదిసృష్టిపూర్వకత్వాత్ "తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్ తన్నామరూపాభ్యాం వ్యాక్రియత" (బృ.3-4-7) ఇతి నామరూపభాజాం అభావాత్ తదానీం వాగాది ఇంద్రియకార్యాభావాచ్చ తాని న సన్తీత్యర్థః॥ 3॥

॥ఇతి ప్రాణోత్పత్త్యధికరణమ్॥

॥సప్తగత్యధికరణమ్॥ 2-4-2॥

॥పూ.సూ. సప్తగతేర్విశేషితత్వాచ్చ ॥ 2-4-4 ॥

గౌణముగా అర్థమును గ్రహించవలెను. "బహువచనమిదం పాశనీత్యైవ నేయమ్" (సారావళి-254) "అదృష్టసంస్కారరూప కార్యస్య దర్శనాత్ ప్రలయేపి వాసనాధారతయా ఆత్మా కల్ప్యతే"- అదృష్టసంస్కారముయొక్క స్థితి అను కార్యముండుటను చూచుచున్నాము గనుక, ఆకారణమైన వాసన ప్రళయమందును ఉండియుండవలెను గనుక, దానికి ఆధారమైన ఆత్మ యనునది ప్రళయకాలమందుకూడ ఉన్నదని కల్పింతుము. అదేవిధముగా, ఇంద్రియములు ఉన్నట్లు తెలసినందున ఇంద్రియములనుకూడ ప్రళయకాలమందున్నట్లు కల్పించుచున్నామని అన్నచో, అట్లు ఇంద్రియములున్నవని చెప్పుటకు కుదరదు అనుచున్నారు –

సి.సూ.॥ తత్ పూర్వకత్వాత్ వాచః ॥ 2-4-3 ॥

సూత్రార్థము:- **వాచః**-(పరమాత్మ తప్ప ఇతరవస్తువుల)నామధేయము, **తత్పూర్వకత్వాత్**- (దానికంటె)సృష్టి ముందుగా జరిగినది గనుక (ప్రళయకాలమున ఇంద్రియములు లేవు)

ప్రాణశబ్దము పరమాత్మనే చెప్పును. వాచః- పరమాత్మవ్యతిరిక్తమైన సర్వవస్తువిషయమైన నామధేయములు, తత్ పూర్వకత్వాత్- ఆయా వస్తువులను సృష్టించిన తరువాతనే సృష్టింపబడుచున్నవి. "తత్ హ ఇదం తర్హి అవ్యాకృతమాసీత్ తత్ నామరూపాభ్యాం వ్యాక్రియతే" (బృ. 3-4-7)అని శ్రుతివాక్యము. కనుక, సృష్టికాలమున మొదట ఆకాశాదులను సృష్టించి, ఆ తరువాత వాటికి నామరూపవ్యాకరణము చేసినట్లు చెప్పబడుటచే ఆకాశాదులు సృష్టింపబడిన తరువాతనే వాటికి వాచకములైన నామములు వచ్చినవి. ప్రళయకాలమందు అవిలేనందున వాటి నామములును లేవుగనుక, అప్పుడు ప్రాణము అని అప్పుడున్న పరమాత్మనే చెప్పుచున్నది.

ప్రాణోత్పత్త్యధికరణము సమాప్తము.

॥సప్తగత్యధికరణము॥ 2-4-2 ॥

॥ పూ.సూ.॥ సప్తగతేః విశేషితత్వాచ్చ ॥ 2-4-4 ॥

సంగతి:- ఇంద్రియములు వియదాదులవలె ఉత్పత్తిని అనగా వికారము గలవి అని నిశ్చయించబడిన పిదప ఇంద్రియముల సంఖ్యనుగురించి ఈ అధికరణములో విచారింపబడుచున్నది.

విషయము:- ఇంద్రియముల సంఖ్యనుగురించినది.

సంశయము:- ఆ ఇంద్రియములు ఏడా? లేక పదకొండా అని సంశయము కలుగుచున్నది.

తాని ఇంద్రియాణి కిం సప్తైవ స్యుః, అథవా ఏకాదశేతి చిన్త్యతే। శ్రుతివిప్రతిపత్తేః సంశయః। కిం ప్రాప్తం; సప్తేతి కుతః? గతేః విశేషితత్వాచ్చ। గతిస్తావత్ జాయమానేన

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే–

॥సి.సూ.॥ హస్తాదయస్తు స్థితేऽతో నైవమ్॥ 2-4-5 ॥

న సప్తైవేంద్రియాణి, అపి తు ఏకాదశ; హస్తాదీనామపి శరీరే స్థితే జీవే తస్య భోగోపకరణత్వాత్; కార్యభేదాచ్చ

సంశయము వచ్చుటకు కారణము:– శ్రుతిలో రెండువిధములుగా చెప్పియుండుటచే సంశయము కలుగుచున్నది. అనగా, వాదులయొక్క విప్రతిపత్తిచే (మార్పుచెందిన భావములచే) సంశయము కలుగలేదు అని అర్థము. అనగా, "సప్త ఇమే లోకా యేషు చరన్తి ప్రాణాః" (ముం. 2-1-8) అని శ్రుతి చెప్పుటను గమనించినచో ఏడు ఇంద్రియములు అని చెప్పవలెనని తోచుచున్నది. "దశ ఇమే పురుషే ప్రాణాః ఆత్మా ఏకాదశ"(బృ. 5-9-4) అను శ్రుతి పదకొండు ఇంద్రియములు అని చెప్పుటచే పదకొండు ఇంద్రియములు అని చెప్పవలెనని తోచుచున్నది. ఈ రెండు పక్షములలో ఏది యుక్త్యనుసారముగా నున్నదని సందేహము వచ్చుచున్నది.

సూత్రార్థము:– ***గతేః***= (జీవునితోకూడ)సంచారము (ఏడు ఇంద్రియములకే) చెప్పబడుటచేత, ***విశేషితత్వాత్ చ*** = (ఏడు ఇంద్రియములును ఏవి అని) సూచించి, ఎత్తుకొనబడుటచే, ***సప్త***=(ఇంద్రియములు) ఏడు మాత్రమే.

పూర్వపక్షము:– ఏడు ఇంద్రియములే. "గతేః విశేషితత్వాచ్చ"– ఏడు ఇంద్రియములకే జీవునితో గమనము చెప్పబడియున్నందునను, యోగదశలో విశిష్యముగా చెప్పబడియుండుటచేతను ఏడుమాత్రమే. అనగా శ్రోత్రాది (చెవి మొదలైన) జ్ఞానేంద్రియములు అయిదు, మనస్సు, బుద్ధి,– ఇట్లు ఇంద్రియములు ఏడు. ఇవి ఒకడు జన్మించు నప్పుడును, మరణమును పొంది, ఊర్ధ్వలోకములను పొందుటకు వెళ్ళినపుడును, మరణమును పొంది, ఊర్ధ్వలోకములకు వెళ్ళునప్పుడు జీవునితో కలసియే ఇహపరలోకములలో సంచరించుచున్నవిగా ఏడు ఇంద్రియములే చెప్పబడియున్నవి. తైత్తిరీయోపనిషత్తులో "అంభస్య పారే" అని ఆరంభించు అనువాకములో "సప్త ఇమే లోకా యేషు చరన్తి ప్రాణా గుహాశయా నిహితా సప్తసప్త" (జీవుడు నిద్రించునపుడు హృదయగుహలో భగవానునిచే ఉంచబడియున్న ఇంద్రియములు ఏడులోకములలో సంచరించుచున్నవి. అవి ఏడు. "సప్తసప్త" అను వీప్స పురుషభేదాభిప్రాయముచే చెప్పబడినది. అనగా, ఏడు ఏడు అని రెట్టించి చెప్పుట ఒక్కొక్క జీవునికిని ఏడేసి ఇంద్రియములు ఉండును అని శ్రుతి చెప్పుచున్నది. అనగా జీవుడు పోవుస్థలములన్నిటికిని ఏడు ఇంద్రియములును సంచరించును అని శ్రుతి చెప్పుచున్నది.

॥ సి.సూ.॥ హస్తాదయస్తు స్థితే అతోనైవమ్ ॥ 2-4-5॥

సూత్రార్థము: ***స్థితే***= జీవుడు దేహమందున్నప్పుడు, ***హస్తాదయః తు***= చేతులు మొదలగు కర్మేంద్రియములుకూడ (ఉపకరించుటచే అవిమును ఇంద్రియములే) ***అతః***= కనుక, ***న ఏవమ్***= ఇంద్రియములు ఏడు అని చెప్పుట సరికాదు.

సిద్ధాంతము:– తుశబ్దము ఏడు ఇంద్రియములే అని పూర్వపక్షి చెప్పినదానిని వ్యావర్తించుచున్నది. పదకొండు ఇంద్రియములు. 'హస్తాదయః' –చేతులు, కాళ్ళు మొదలగు ఇంద్రియములు, స్థితే– జీవుడు శరీరమందు ఉన్నపుడు వానికి భోగోపకరణములగుచున్నవి. కార్యభేదాచ్చ – అనగా చక్షురాది ఇంద్రియములు చూచుట, వినుట మొదలగు కార్యములచే జీవునికి ఉపకరణములైనట్లే చేతులు, కాళ్ళు మొదలైన కర్మేంద్రియములుకూడ హవిరాదానాదికార్యములలో

। దృశ్యతే హి శ్రోత్రాదీనామివ హస్తాదీనామపి కార్యభేద ఆదానాదిః। అతస్తేऽపిసన్త్యేవ। అతో నైవమ్ – అతో హస్తాదయో న సన్తీత్యేవం న మన్తవ్యమిత్యర్థః। అధ్యవసాయాభిమానచిన్తావృత్తిభేదాత్ మన ఏవ బుద్ధ్యహఙ్కారచిత్తశబ్దైః వ్యపదిశ్యత ఇతి ఏకాదశేన్ద్రియాణి। అతః "దశేమే పురుషే ప్రాణాః ఆత్మైకాదశః"(బృ.5-9) ఇతి ఆత్మశబ్దేన మనోऽభిధీయతే-

---

ఉపకరణములగుచున్నవి. "హస్తేన అవద్యాతిసదవేణ అవద్యతి స్వధితినా అవద్యాతి" అనుచున్నది శ్రుతి. (పురోడాశమును చేతితో ఎత్తుకొనవలెను, నెయ్యి మొదలైన ద్రవ్యపదార్థమును స్రువముచే తీసుకొన వలెను. మాంసమును స్వదితిచే(కత్తిచే) ఎత్తవలెను). అందుచేతగూడ జ్ఞానేంద్రియములవలె సాత్వికాహంకారమునుండి వచ్చిన కర్మేంద్రియములును ఉన్నందున, వీటి కార్యములు వేరువేరుగా ఉన్నను, కర్మేంద్రియములును ఇంద్రియముల లెక్కలోనివే. అతః తేऽపి సన్త్యేవ అతో నైవమ్- అందుచే హస్తాదులు లేవని భావించవద్దు అని అర్థము. ఇచ్చట అతః శబ్దము కాకాక్షిన్యాయముచే అన్వయించుచున్నది. అనగా, అతః కార్యభేదమున్నందున అవికూడ ఇంద్రియములుగనే ఉన్నవి అనియు, అతోనైవమ్- అందుచే హస్తాదులు ఇంద్రియములు కావని భావించవలదు అనియు అన్వయించి అర్థమును ప్రసాదించియున్నారు.

పధ్నాలుగు ఇంద్రియములు అని చెప్పబడియుండుట అధ్యవసాయ, అభిమాన, చిన్తా, వృత్తిభేదములచే మనస్సే బుద్ధి, అహంకార, చిత్త శబ్దములచే వ్యవహరింపబడుచున్నది అనినందున పదకొండు ఇంద్రియములే. మహత్తత్త్వముచే అనుగృహీతమైన మనస్సు అధ్యవసాయము. అహంకారతత్త్వముచే అనుగృహీతమైన మనస్సు అభిమానము అనబడుచున్నది. పూర్వసంస్కారవిశేషానుగృహీతమనస్సు చిన్తను చేయుచున్నది అనుటచే చింత అనబడుచున్నది. ఇట్లు వృత్తిభేదముచే మనస్సే బుద్ధి, అహంకారము, చిత్తము అనబడుచున్నది. కనుక, బుద్ధ్యాదులు మనస్సులో అంతర్భూతములుగనుక, అన్నియు కలసి పదకొండు ఇంద్రియములే.

కనుక, "దశ ఇమే పురుషే ప్రాణాః ఆత్మా ఏకాదశ"(బృ. 5-9-4) అను ఈ వాక్యముచే ఆత్మశబ్దము మనస్సును చెప్పుచున్నది. "ఇంద్రియాణి దశ ఏకం చ పంచ చ ఇంద్రియగోచరాః"(గీ. 13-5), "తైజసాని ఇంద్రియాణి ఆహుః దేవా వైకారికా దశ। ఏకాదశం మనశ్చాత్ర" (వి.పు. 1-2-47) ఇత్యాది శ్రుతి, స్మృతులు పదకొండు ఇంద్రియములని చెప్పుచున్నవి.

"దశ ఇమే పురుషాః ప్రాణాః ఆత్మా ఏకాదశ తే యథా అస్మాత్ శరీరాత్ ఉత్క్రామన్తి" అని పదకొండు ఇంద్రియములకును గమనము(ఉత్క్రాన్తి) చెప్పబడియుండుట గమనీయము.

అధిక(14)సంఖ్యావాదముకూడ మనోవృత్తిభేదమును మనసులోనుంచుకొని చెప్పబడినది. న్యూన(తక్కువ) (7) సంఖ్యావాదము ఆయాస్థలములలో వివక్షితమైన గమనాదికార్యవిశేషప్రయుక్తముగా చెప్పబడినది.

ప్రశ్న, సమాధానము-

ఈ అధికరణములో శ్రీభాష్యములో సిద్ధాంతసూత్రమందు కర్మేంద్రియములకును జీవునితో గమనమును భావించి "న సప్త ఇంద్రియాణి అపి తు ఏకాదశ.....దృశ్యతే హి శ్రోత్రాదీనామివ హస్తాదీనామపి కార్యభేదః ఆదానాదిః ఇతి।" అని ప్రసాదించియున్నారు.

"ప్రాణగతేశ్చ(3-1-3) దేహాత్ దేహాన్తరం గచ్ఛన్ జీవః శరీరాత్మకభూతసూక్ష్మైః పరిష్వక్త ఏవ గచ్ఛతి। ప్రాణినామపి జీవేన సహ గతిశ్రవణాత్ నిరాశ్రయాణాం ప్రాణానాం గమనాభావాత్ ఇతి సూత్రార్థః" అని సూత్రములో

"ఇంద్రియాణి దశైకం చ పఞ్చ చ ఇంద్రియగోచరాః" (గీ.13-5), "తైజసానీంద్రియాణ్యాహుర్దేవా వైకారికా దశ। ఏకాదశం మనశ్చాత్ర" (వి.పు.1-2-47) ఇత్యాదిశ్రుతిస్మృతిసిద్ధ ఇంద్రియసంఖ్యా స్థితా । అధికసంఖ్యవాదాః మనోవృత్తిభేదాభిప్రాయాః, న్యూనవ్యపదేశాస్తు తత్ర తత్ర వివక్షితగమనాదికార్యవిశేషప్రయుక్తాః॥ 5 ॥

॥ఇతి సప్తగత్యధికరణమ్॥

॥ ప్రాణాణుత్వాధికరణమ్ ॥ 2-4-3 ॥

॥ సి.సూ.॥ అణవశ్చ॥ 2-4-6 ॥

"త ఏతే సర్వ ఏవ సమాః సర్వేఽనన్తాః"(బృ.3-5-13) ఇతి ఆనన్త్యశ్రవణాత్ విభుత్వం ప్రాణానామితి ప్రాప్తే

"తముత్క్రామన్తం ప్రాణోనూత్క్రామతి। ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణా అనూత్క్రామన్తి" (జీవం ఉత్క్రామన్తం ముఖ్యప్రాణోనూత్క్రామతి। ముఖ్యప్రాణముత్క్రామన్తం సర్వాణి ఇంద్రియాణి అనుత్క్రామన్తీత్యర్థః) అను శ్రుతివాక్యమును ప్రమాణముగా గ్రహించిరి. ఇట్లు వీటిచే అన్ని ఇంద్రియములకును జీవునితో గమనము చెప్పబడియున్నది. "అత ఏవ సర్వాప్యను"(4-2-3) అను సూత్రమందుకూడ "సర్వేంద్రియసంపత్తి"ని ఉత్క్రాన్తిదశలో చెప్పియున్నారు.

కాని, వేదాన్తదీపమందు శ్రీభాష్యకారులే "తత్ర శ్రోత్రాదీని జీవేనసహ శరీరాన్తరగమనేపి గచ్ఛన్తి। వాక్ హస్తాదీని కర్మేంద్రియాణి తు స్థితే శరీరే తేనైవ సహ ఉత్పత్తివినాశయోగీని ఉపకరణాని। అతో నైవం ఇత్యన్వయః ఇత్యుక్తమ్॥" అని ప్రసాదించిరి. అనగా, జ్ఞానేంద్రియములే జీవునితో పోవుచున్నవి. కర్మేంద్రియములు శరీరము సృష్టమగునపుడు అవికూడ సృష్టింపబడుచున్నవి. శరీరము నశించునపుడు అవికూడ దహింపబడుచున్నవి. నశించిపోవుచున్నవన్నమాట.

ఈ అర్థము శ్రీభాష్యశ్రీసూక్తికి విరుద్ధముగా నున్నదే అని ప్రశ్న వచ్చుచున్నది.

దానికి సమాధానము - దీనికి సమాధానమును శ్రీన్యాయసిద్ధాంజనమందు శ్రీవేదాంతదేశికులు ఇట్లు ప్రసాదించియున్నారు- "ఇత్థం యాదవప్రకాశమతవత్ కర్మేంద్రియాణాం ప్రతిశరీరం ఉత్పత్తివినాశ అభ్యుపగమేపి తేషాం ఇంద్రియత్వం సిద్ధ్యతీతి కృత్వా, "హస్తాదయస్తు స్థితేఽతో నైవం"(2-4-5)ఇతి సూత్రస్య యోజనాన్తరాభిప్రాయేణ ఏవం ఉక్తమ్। అత ఏకాదశ ఇంద్రియాణ్యపి శరీరాన్తరేష్వపి అనువర్తన్త ఇతి భాష్యకారాభిప్రేతమితి ప్రతీమః ఇతి". యాదవప్రకాశమతపద్ధతిగా కర్మేంద్రియములు శరీరముతో సృష్టింపబడి నశించిపోయినను, హస్తాదులకు ఇంద్రియత్వము సిద్ధించుచున్నది అను యోజనాంతరము భాష్యకారుల అభిప్రాయము. యథార్థముగా పదకొండు ఇంద్రియములును వేరుశరీరములలోనికి పోవుచున్నవనియే భాష్యకారుల అభిప్రాయమని తోచుచున్నదని సమాధానసారాంశము.

సప్తగత్యధికరణము సమాప్తము.

॥ప్రాణాణుత్వాధికరణము ॥ 2-4-3 ॥

సంగతి:-వెనుకటి అధికరణములో ఇంద్రియములకు సంఖ్య నిరూపింపబడినది. ఈ అధికరణములో ఇంద్రియ-స్వరూపపరిమాణము విచారింపబడుచున్నది.

విషయము:- ఇంద్రియపరిమాణమును గురించినది.

సంశయము:- ఇంద్రియములు విభువులా? లేక అణుపరిమాణము గలవా? అని సంశయము.

సంశయము కలుగుటకు కారణము:- "తే ఏతే సర్వ ఏవ సమాః సర్వేఽనన్తాః"(బృ.3-5-13)లో

అభిధీయతే – "ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణా అనూత్క్రామన్తి" (బృ.6-4-2) ఇతి ఉత్క్రాన్త్యాదిశ్రవణాత్ పరిమితత్వే సిద్ధేసతి, ఉత్క్రాన్త్యాదిషు పార్శ్వస్థైః అనుపలభ్యమానత్వాత్ అణవశ్చ ప్రాణాః । ఆనన్త్యశ్రుతిస్తు, "అథ యో హైతాన్

ఇంద్రియములకు ఆనన్త్యము చెప్పబడియుండుటచే ఇంద్రియములు విభువులు అనియే చెప్పవలెనని తోచుచున్నది. "ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణా అనూత్క్రామన్తి"(బృ. 6-4-2) అని ఇంద్రియములకు జీవునితో ఉత్క్రాన్త్యాదులు చెప్పియుండుటచేత ఇంద్రియములు అణుపరిమాణముగలవి అని చెప్పవలెనని తోచుచున్నది. ఈ రెంటిలో ఏ పక్షము యుక్తమైనది అని తెలియనివానికి సందేహము కలుగుచున్నది.

॥ సి.సూ. అణవశ్చ॥ 2-4-6 ॥

సూత్రార్థము:– ***అణవః చ***= (ఇంద్రియములు) అణుపరిమాణము గలవి కూడ.

పూర్వపక్షము:– "తే ఏతే సర్వ ఏవ సమాః సర్వే అనన్తాః"అను శ్రుతిలో ఆనన్త్యము వినబడుచున్నది అందుచే ఇంద్రియములు అనంతములు, సర్వగతములు – అంతటను వ్యాపించియుండునవి – విభువులు. పైగా, ఇంద్రియములను గురించి ఇట్టి పరిమాణములు గలవి అని ఎచ్చటను స్పష్టముగా చెప్పబడలేదు. కనుక విభువులు అనియే చెప్పవలెను.

సిద్ధాంతము:– "ప్రాణం అనూత్క్రామన్తం సర్వే ప్రాణాః అనూత్క్రామన్తి" (బృ. 6-4-2) అను శ్రుతిలో జీవుని అనుసరించి ముఖ్యప్రాణము పోవుచున్నది. దానిని అనుసరించి అన్ని ఇంద్రియములును పోవుచున్నవి. (స్వర్గాదిదేశాంతరములనుండి వచ్చునపుడు వచ్చుచున్నవిగూడ)అని చెప్పుటచే ఇంద్రియములను అణువులుగనే చెప్పవలెను. విభువులుగా నున్నచో ఉత్క్రాన్తి, ఆగతి – పోవుట. వచ్చుట చెప్పుట కుదరదుగదా!

ఇంద్రియములకు చెప్పబడు అణుత్వము జీవునికి చెప్పబడుదానివలె అత్యన్తసూక్ష్మత కాదు. ఇచ్చట చెప్పబడు అణుత్వము పరిచ్ఛిన్నత్వేసతి ఉపలబ్ధ్యర్హస్థూలతారాహిత్యము. అనగా, పరిచ్ఛిన్నముగా నుండుటతోబాటు కంటికి తెలియునంతపెద్దదిగా ఉండకపోవుట. కంటికి తెలియని సూక్ష్మపరిమాణము గలది అని చెప్పుటలో దృష్టి గలది. "వాలాగ్రశతభాగస్య శతథా కల్పితస్య చ జీవోభాగః సవిజ్ఞేయః" అని శ్రుతి జీవుని స్వరూపము అత్యంతసూక్ష్మమైనదని చెప్పియుండుటచే అట్లే అంగీకరించుచున్నాము. ఇంద్రియములనుగురించి అట్లు చెప్పలేదు. ఇంద్రియములకు చెప్పబడు అణుత్వము పరిచ్ఛిన్నత్వేసతి స్వచ్ఛత్వమ్. ఉత్క్రాన్త్యాదులు చెప్పుటచే పరిచ్ఛిన్నపరిమాణమువలెనుండునని చెప్పబడినది. దగ్గరగానున్నవారిచే కంటికి కనబడనివిగా నుండుటచే స్వచ్ఛము– అత్యన్తసూక్ష్మము అని చెప్పబడుచున్నది.

ఆనంత్యశ్రుతి "అథ యో హైతాన్ అనన్తాన్ ఉపాస్తే" (బృ. 3-5-13) అని ఉపాసనము చెప్పబడుటచే ఉపాస్యప్రాణవిశేషణభూతకార్యబాహుళ్యమును చెప్పునట్లు గ్రహించవలెను.

నను– ఇంద్రియములు అణుపరిమాణము గలవి అని చెప్పినచో, దూరముననున్న పదార్థములను ఎట్లు తెలుసుకొనుట జరుగుచున్నది? అన్నచో, వృత్త్యా– వృత్తిః ప్రసరణమ్ అనగా ఆప్యాయకైః – (వృత్తిని పొందించునవి) భూతైః– పంచమహాభూతములచే కలుగునది. ఇట్లు ప్రసరణముచే వ్యాపించుటచేత దూరములోనున్న పదార్థములను తెలుసుకొనుట సాధ్యమగుచున్నది. ఇంద్రియోపాసనపరవాక్యములలో ఇంద్రియములకు ఆనన్త్యోక్తి అనునది ఇంద్రియములు పరిమితములుగా ఉన్నను ప్రతిబంధకములేనిచో అపరిమితమైన విషయములనుకూడ గ్రహించుచున్నవని ప్రదీపప్రకాశాదులలో చూచుచున్నాము. అదేవిధముగా, ఇచ్చటకూడ గ్రహించవలెను. అనగా, ఆయా శరీరములలో

అనన్తాన్ ఉపాస్తే" (బృ.3-5-13) ఇత్యుపాసనశ్రవణాత్ ఉపాస్యప్రాణవిశేషణభూతకార్యబాహుళ్యాభిప్రాయా ॥ 6 ॥

॥సి.సూ.॥ శ్రేష్ఠశ్చ ॥ 2-4-7 ॥

ప్రాణసంవాదే శరీరస్థితిహేతుత్వేన శ్రేష్ఠతయా నిర్ణీతో ముఖ్యప్రాణః, "ఆనీదవాతం స్వధయా తదేకమ్" (ఋ.8-7-17) ఇతి మహాప్రలయసమయే స్వకార్యభూతప్రాణనసద్భావశ్రవణాత్, "ఏతస్మాజ్జాయతే" ఇతి జన్మశ్రవణస్య జీవజన్మశ్రవణవత్ ఉపపత్తేః నోత్పద్యత ఇత్యాశఙ్క్య, ప్రాక్సృష్టేః ఏకత్వావధారణాదివిరోధాత్ "ఏతస్మాజ్జాయతే ప్రాణః" ఇతి పృథివ్యాది తుల్యోత్పత్తిశ్రవణాత్, ఉత్పత్తినిషేధాభావాచ్చ జాయత ఏవ శ్రేష్ఠశ్చ ప్రాణ ఇత్యుచ్యతే। "ఆనీదవాతమ్"

ఇంద్రియములకు ఉత్పత్తిస్థానమైన హృదయాన్తర్వర్తులైన అవి వికారిద్రవ్యములు గనుక, అన్ని దిక్కులలోను ప్రసరించు చున్నవని చెప్పుట యుక్తమేయగును. కనుక, మహత్వము ఉపపన్నమగుచున్నది.

"అథ యోహ ఏతాన్ అనన్తాన్ ఉపాస్తే" (బృ. 3-5-13) అని ఉపాసనలో చెప్పబడిన ఆనంత్యము ఇంద్రియోపాసనమునకు అధికబలము ఉన్నదని ఫలబాహుళ్యవాదమును చెప్పుచున్నది. (6)

॥ సి.సూ.॥ శ్రేష్ఠశ్చ ॥ 2-4-7 ॥

సూత్రార్థము:- ***శ్రేష్ఠః చ*** - ముఖ్యప్రాణముకూడ (ఉత్పత్తి గలదియే అయియుండును)

ఛాందోగ్యములో "యోహవై జ్యేష్ఠం చ శ్రేష్ఠం చ వేద జ్యేష్ఠః చ శ్రేష్ఠ చ భవతి ప్రాణోవా వ జ్యేష్ఠః చ శ్రేష్ఠః చ" (5-1-1) ముఖ్యప్రాణమును జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను ఎవడు ఉపాసింతుడో అట్టివాడు జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను అగుచున్నాడు. ప్రాణమున్న తరువాత ఇంద్రియములు సృష్టింపబడుటచేత ప్రాణము జ్యేష్ఠము, శ్రేష్ఠము అనుటచే జ్యేష్ఠశ్రేష్ఠగుణవిశిష్టప్రాణోపాసనము విధింపబడుచున్నది. ఇందు వాగాదులచే ముఖ్యప్రాణమునకు దానిదాని గుణవత్తును చెప్పియుండుటచే, ముఖ్యప్రాణమునకు శ్రైష్ఠ్యము ఉపపన్నమగుచున్నది. అనగా, ప్రాణసంవాదములో ముఖ్యప్రాణమే ఇంద్రియములకంటెను శ్రేష్ఠమైనది అని ఇంద్రియములే చెప్పుచున్నవి. (దీని వివరణమును సర్వాభేదాధికరణము(3-3-3) లో చూడుడు) కనుక, ముఖ్యప్రాణము శ్రేష్ఠతయా నిర్ణీతము. "ఆనీదవాతం స్వధయా తదేకమ్" అను శ్రుతి మహాప్రళయసమయమందు పరమాత్మ కార్యభూతముఖ్యప్రాణము ఉన్నట్లుగా చెప్పుటచేత "ఏతస్మాజ్జాయతే ప్రాణః" అని ప్రాణమునకు ఉత్పత్తి చెప్పియు, జీవునికి స్వరూపాన్యథాభావోత్పత్తి అనునది లేదనియు, స్వభావాన్యథాభావమే అని చెప్పుటవలె ఇచ్చట చెప్పవలెను. కనుక, ప్రాణములు సృష్టింపబడుతున్నవని చెప్పకూడదను ఆక్షేపము రాగా దానికి సమాధానమును చెప్పుచున్నారు.

సృష్టికి పూర్వము ప్రళయకాలమందు "సదేవ సోమ్య ఇదం అగ్ర ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్"వంటి కారణవాక్యములలో ఒక్కటియే ఉండెను అని చెప్పియుండుటచే "ఏతస్మాజ్జాయతే ప్రాణాః మనః సర్వేంద్రియాణి చ ఖం వాయుస్తేజః ఆపః పృథివీ"(ముం. 2-1-3) అను శ్రుతిలో పృథివ్యాదులతో సమానమైన ఉత్పత్తి చెప్పబడియుండుటచే, ఆత్మకువలె ఉత్పత్తినిషేధకశ్రుతి లేనందున శ్రేష్ఠప్రాణమునకు ఉత్పత్తి యున్నది. ఇందువలన ప్రాణములకును ఉత్పత్తి యనునది జీవోత్పత్తివంటిది అని చెప్పుట వ్యావర్తించబడుచున్నది. "ఆనీదవాతమ్" అని జీవసంబంధియైన శ్రేష్ఠప్రాణమును చెప్పలేదు. పరమాత్మ ఒక్కడే ఉన్నాడని చెప్పుచున్నది. అవాతమ్ అని చెప్పియుండుటచే ప్రళయదశలో వాయువు లేదని తేలుచున్నది. అప్పుడు ప్రళయదశలో స్వధయా - లక్ష్మీదేవితోకూడి భగవానుడు ఒక్కడే ఉండెను. - ఆనీచ్ఛబ్దః

ఇతి తు న జైవం శ్రేష్ఠం ప్రాణమభిప్రేత్యోచ్యతే; అపి తు పరస్య బ్రహ్మణ ఏకస్యైవ విద్యమానత్వముచ్యతే। "అవాతమ్" ఇతి తత్రైవ శ్రవణాత్। పూర్వేణైవ తుల్యన్యాయత్వేఽపి పృథగ్యోగకరణముత్తరచిన్తార్థమ్॥ 7॥

॥ఇతి ప్రాణాణుత్వాధికరణమ్ ॥

అథ వాయుక్రియాధికరణమ్ ॥ 2-4-4 ॥

॥సి.సూ.॥ న వాయుక్రియే పృథగుపదేశాత్ ॥ 2-4-8 ॥

సోఽయం శ్రేష్ఠః ప్రాణః కిం మహాభూతద్వితీయవాయుమాత్రమ్; తస్య వా స్పన్దరూపక్రియా; అథవా వాయురేవ కఞ్చన విశేషమాపన్నః ఇతి విశయే – వాయురేవేతి ప్రాప్తమ్; "యః ప్రాణః స వాయుః" ఇతి వ్యపదేశాత్। యద్వా వాయుమాత్రే ప్రాణత్వప్రసిద్ధ్యభావాత్ ఉచ్ఛ్వాసనిశ్వాసాదివాయుక్రియాయాం ప్రాణశబ్దప్రసిద్ధేశ్చ తత్క్రియైవ। ఇతి ప్రాప్తే– న వాయుమాత్రమ్, న చ తత్క్రియా ఇత్యుచ్యతే; కుతః? పృథగుపదేశాత్ – "ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేంద్రియాణి

బ్రహ్మపరః; స్వధయా స్వేన బ్రహ్మణా ధీయతే ఉపభుజ్యతే ఇతి వ్యుత్పత్త్యా స్వధాశబ్దేన లక్ష్మీరుచ్యతే ఇతి లక్ష్మీవిశిష్టస్య భగవతః పరబ్రహ్మణః సర్గాద్యసమయే స్థితిః ఉక్తా భవతి।

ఇంద్రియములకు చెప్పబడిన న్యాయముతోటే ముఖ్యప్రాణవిషయములోకూడ కార్యత్వమును – ఉత్పత్తిని చెప్పగలిగినను, న్యాయాతిదేశముచేయగలిగినను, ఇచ్చట ముఖ్యప్రాణమును గురించి ప్రత్యేకముగా చెప్పుట, తరువాతి అధికరణములో ముఖ్యప్రాణస్వరూపమును వేరుగా విచారించుటకు సంగతి కొరకు అని గ్రహించవలెను.

ఈ సూత్రము ప్రత్యేకమైన అధికరణము కాదు. అనగా అధికాశంక చెప్పబడినందున ప్రత్యేకమైన అధికరణముగా చెప్పబడలేదు. "ఆనీదవాతమ్" అను శ్రుతితో పూర్వపక్షము చేయబడినది. ఇట్లు మొదటి అధికరణమందును శ్రుతి తోనే చేయబడినది. ఈ సూత్రమందు అధికముగా ఒక ఆక్షేపము చెయ్యబడలేదు అని చెప్పుటవలన ఇతరభాష్యములలోవలె వేరు అధికరణముగా చెప్పబడలేదని తాత్పర్యము.

ప్రాణాణుత్వాధికరణము సమాప్తము.

॥ వాయుక్రియాధికరణము ॥ 2-4-4 ॥

సంగతి:– ప్రాణములకు ఉత్పత్తిని మొదటి అధికరణములో స్థాపించిరి. అందుచే శ్రేష్ఠప్రాణములకును ఉత్పత్తులు సిద్ధించుచున్నవని శ్రేష్ఠప్రాణస్వరూపవిశేషవిచారము ఈ అధికరణములో చేయబడుచున్నది.

విషయము:– శ్రేష్ఠప్రాణముయొక్క స్వరూపవిశేషమును గురించినది.

సంశయము:– శ్రేష్ఠప్రాణము అనబడునది మహాభూతములలో రెండవదిగా చెప్పబడిన వాయువా? వాయువుయొక్క చలనక్రియయా? లేక వాయువే అవస్థావిశేషమును పొందుచున్నదా?

సంశయము వచ్చుటకు కారణము:– "యః ప్రాణః స వాయుః" అని శ్రుతి చెప్పుటచేతను, ఉచ్ఛ్వాస నిశ్వాసాది వాయుక్రియలో ప్రాణశబ్దప్రసిద్ధి లోకములో నుండుటచే వాయువు అనియో, వాయుక్రియ అనియో చెప్పవచ్చునని తోచుచున్నది. సృష్టిప్రకరణములో ప్రాణముయొక్క సృష్టిని ప్రత్యేకముగా శ్రుతిలో చెప్పియుండుటచే వాయువే ప్రాణము అని చెప్పకూడదు అనియు తోచుచున్నది. వీటిలో ఏ పక్షము యుక్తమైనది అని తెలియనందున సందేహము ఏర్పడుచున్నది.

చ। ఖం వాయుః"ఇతి। తత ఏవ పృథగుపదేశాత్ వాయుక్రియాఽపి న భవతి ప్రాణః; న హి తేజః ప్రభృతీనాం క్రియా తైః సహ పృథక్ ద్రవ్యతయా ఉపదిశ్యతే। "యః ప్రాణః స వాయుః" ఇతి తు వాయురేవ అవస్థాన్తరమాపన్నః ప్రాణః; న తేజఃప్రభృతివత్ తత్త్వాన్తరమితి జ్ఞాపనార్థమ్। ఉచ్ఛ్వాసనిశ్వాసాదావపి, ప్రాణః స్పన్దత ఇతి క్రియావతి ద్రవ్య ఏవ ప్రాణశబ్దప్రసిద్ధిః; న క్రియామాత్రే॥ 8 ॥

కిమయం ప్రాణో వాయోర్వికారస్సన్ అగ్నివద్భూతాన్తరమ్? నేత్యాహ –

॥ సి.సూ.॥ చక్షురాదివత్తు తత్సహశిష్ట్యాదిభ్యః ॥ 2-4-9 ॥

నాయం భూతవిశేషః; అపి తు చక్షురాదివత్ జీవోపకరణవిశేషః। తచ్చ ఉపకరణత్వముపకరణభూతైః

॥సి.సూ.॥ న వాయుక్రియే పృథగుపదేశాత్ ॥ 2-4-8 ॥

సూత్రార్థము: ***పృథగుపదేశాత్***=(వాటికంటె) వేరైనదిగా చెప్పబడుటచే, ***వాయుక్రియే న***= (ప్రాణము) వాయువుగాని, దాని క్రియగాని కానేరదు.

పూర్వపక్షము:– "యః ప్రాణః స వాయుః" అని శ్రుతి చెప్పుటచే శరీరమందుండు వాయుమాత్రస్వరూపము ముఖ్యప్రాణము. వాయుమాత్రములో ప్రాణత్వప్రసిద్ధి లేదుగదా అన్నచో, లోకములో ఉచ్ఛ్వాసనిశ్వాసరూపమైన వాయుక్రియలో ప్రాణశబ్దప్రసిద్ధి యున్నదిగదా! అందుచే వాయుక్రియయే ప్రాణమని చెప్పవచ్చును.

సిద్ధాంతము:– వాయుమాత్రము ప్రాణము కాదు. వాయువుయొక్క క్రియయు ప్రాణము కాదు. ఎందుకనగా, "ఏతస్మాత్ జాయతే ప్రాణః మనః సర్వేంద్రియాణి చ ఖం వాయుః జ్యోతిః" అను శ్రుతిలో పరమాత్మనుండియే సృష్టింపబడిన వాటిలో ప్రాణమును, వాయువును వేరువేరుగా చెప్పియున్నారు. అందుచే వాయువే ప్రాణమని చెప్పుట కుదరదు. ప్రాణమును వేరుగా చెప్పుటచేతనే వాయుక్రియ అనిచెప్పుటకును లేదు. తేజస్ మొదలైనవాటిలో క్రియయనునది తేజస్‌మొదలైనవాటితోబాటుగా ప్రత్యేకమైన ద్రవ్యమని చెప్పనందున, ప్రాణమనగా వాయుక్రియ అని చెప్పుట కుదరదు.

"యః ప్రాణః స వాయుః" అని వాయువే వేరు అవస్థని పొందినదై ప్రాణమని చెప్పబడుచున్నది. అట్లైనను, వాయువునుండి వచ్చిన తేజస్సును తత్త్వాంతరముగా చెప్పినట్లు ముఖ్యప్రాణమునుకూడ తత్త్వాంతరమని చెప్పకూడదు. ఎందుకనగా, ఉచ్ఛ్వాసనిశ్వాసాదులలో "ప్రాణః స్పన్దతే" అని క్రియతోనున్న ద్రవ్యములో ప్రాణశబ్దప్రయోగమున్నది. క్రియలో మాత్రమే ప్రాణశబ్దప్రయోగములేదు. "న వాయుక్రియే – వాయుమాత్రం తత్ క్రియా వా న ప్రాణః పృథగుపదేశాత్ – ప్రాణాః జాయతే ఖం వాయుః ఇతి పృథగుత్పత్తిః ఉపదిశ్యతే" అని సూత్రమునకు అర్థము. (8)

ఈ ప్రాణము వాయువుయొక్క వికారమై అగ్నివలె భూతాంతరమా? అన్నచో భూతాంతరము కాదనుచున్నారు. అనగా వాయువే వేరొక అవస్థను పొంది ప్రాణమనబడుచున్నది. అవస్థాన్తరాపత్తి అనునది అగ్న్యాదులవలె వాయుత్వసంబంధము లేకుండనే ఉండవలెను గదా! అన్నచో చెప్పుచున్నారు –

॥సి.సూ. ॥ చక్షురాదివత్తు తత్ సహశిష్ట్యాదిభ్యః ॥ 2-4-9 ॥

సూత్రార్థము:– ***చక్షురాదివత్ తు***= చక్షుస్సు(కన్ను) మొదలగువాటివలె (ఇది ఒక ఉపకరణమేతప్ప భూతముగాదు) ***తత్సహశిష్ట్యాదిభ్యః***= (ఉపకరణములైన)నేత్రము మొదలైనవాటితోబాటుగా చెప్పబడియుండుటచే.

ప్రాణము భూతవిశేషణముకాదు. చక్షుస్సు మొదలైన కరణములవలె – జీవోపకరణవిశేషణము. తత్

ఇంద్రియైస్సహ శిష్ట్యాదిభ్యోఽవగమ్యతే। చక్షురాదిభిః సహ అయం ప్రాణః శిష్యతే ప్రాణసంవాదాదిషు। తత్సజాతీయత్వే హి తైః సహ శాసనం యుజ్యతే। ప్రాణశబ్దపరిగృహీతేషు కరణేషు అస్య విశిష్యాభిధానమాదిశబ్దేన గృహ్యతే, "అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణః (ఛాం.1-2-7), "యోఽయం మధ్యమః ప్రాణః" ఇత్యాదిషు విశిష్యాభిధానాత్॥ 9॥

చక్షురాదివత్ అస్యాపి కరణత్వే (స్యోపకరణత్వే?) తద్వత్ అస్యాపి జీవం ప్రతి ఉపకారవిశేషరూపక్రియయా భవితవ్యమ్; సా తు న దృశ్యతే; అతో నాయం చక్షురాదివద్భవితుమర్హతీతి చేత్ తత్రాహ -

॥సి.సూ.॥ అకరణత్వాచ్చ న దోషస్తథా హి దర్శయతి ॥ 2-4-10॥

అకరణత్వాత్ - కరణం, క్రియా- అక్రియత్వాత్। అస్య ప్రాణస్య జీవం ప్రతి ఉపకారవిశేషరూపక్రియా-రహితత్వాచ్చ యో దోష ఉద్భావ్యతే, స నాస్తి; యత ఉపకారవిశేషరూపాం శరీరేంద్రియధారణాదిరూపాం క్రియాం

సహశిష్ట్యాదిభ్యః- తత్ తచ్చ ఉపకరణత్వం- ఆ ఉపకరణత్వమనునది ఉపకరణభూతమైన ఇంద్రియములతో సహశిష్ట్యాదులచే తెలియవచ్చుచున్నది. శిష్టి- శాసనము, ఉపదేశము- ఛాందోగ్యములో ప్రాణసంవాదమందు "ప్రాణాః అహం శ్రేయసే వివదమానాః" అని చక్షురాది ఇంద్రియములకును ముఖ్యప్రాణమునకును సంవాదము జరిగెనని చెప్పబడినది. అందులో ఇంద్రియములతో ముఖ్యప్రాణమును చేర్చి ఇంద్రియములలో వివాదము నడచునట్లు చెప్పుటచే, ఇంద్రియములలో ప్రాణమునకు శ్రైష్ఠ్యము చెప్పుటచేతను, ఇది భూతాంతరము కాదు. ఇట్లు ఎన్నో శ్రుతులలో చెప్పబడియుండుట చూడవచ్చును. ప్రాణశబ్దపరిగృహీతములైన కరణములలో ముఖ్యప్రాణమునకు విశేషసూచనా పద్ధతిలో చెప్పబడియుండుట సూత్రములోనున్న ఆదిశబ్దముచేత గ్రహింపబడుచున్నది. "యత హ య ఏవ అయం ముఖ్యప్రాణః", "యోయం మధ్యం ప్రాణః"ఇత్యాదిశ్రుతులలో విశిష్టత చెప్పబడియుండుట గమనీయము. వీటిలో ముఖ్యమైనది అని చెప్పుటచే ముఖ్యమైనవాటికి వాటి సజాతీయత్వము సిద్ధించుచున్నది. యథా ఆకాశాది పంచభూత తత్త్వములను వదలకనే శరీరావస్థను పొందుటవలె వాయుత్వమును వదలకనే యున్నను, వాయుత్వాప్రహాణేపి, అవస్థాంతరతను పొంది, జీవోపకరణమగుచున్నది. అని చూపబడినది. జీవోపకరణత్వ అవస్థ వాయుత్వప్రహరణ-పూర్వకముగనే యున్నదని తేలినది. "యః ప్రాణః స వాయుః" అనియు శ్రుతిచే తెలియుచున్నది. (9)

చక్షురాదులవలె ముఖ్యప్రాణముకూడ కరణమే అన్నచో, వాటివలె ఇదియు జీవునిగురించి ఉపకారవిశేష వ్యాపారముతోనున్నదిగా ఉండవలెను. అట్లు ముఖ్యప్రాణము ఉపకరించుచున్నట్లు తెలియుట లేదు. కనుక, చక్షురాదులవలె జీవోపకరణత్వము చెప్పుట కుదరదు అను ఆక్షేపము రాగా చెప్పుచున్నారు -

॥ సి.సూ.॥ అకరణత్వాచ్చ న దోషః తథాహి దర్శయతి ॥2-4-10 ॥

సూత్రార్థము:- ***అకరణత్వాత్ చ న దోషః***- (జీవునికి ప్రాణముచే) ఉపకారక్రియ లేదు అను దోషముకూడ లేదు. ***తథా హి దర్శయతి-*** (శరీరేంద్రియములను నిలుపుట అను) ఉపకారమును శ్రుతి చూపుచున్నది గదా!

జీవునికి ఉపకరించుటచే చక్షురాదులు ఉపకరణములగుచున్నవి. అట్లు ప్రాణము ఉపకరించుటలేదు గనుక, - అకరణత్వాత్, కరణమనగా క్రియ. అక్రియత్వాత్ - ఈప్రాణమునకు జీవునిగురించి ఉపకారవిశేషరూపక్రియ లేనందున చక్షురాదులవలె ప్రాణము ఉపకరణముగాదు అని పూర్వపక్షి చెప్పిన ఆక్షేపము నిలబడునదిగాదు.

"తథా హి దర్శయతి"- శరీరేంద్రియధారణాదిరూపమైన ఉపకారవిశేషరూపక్రియ ముఖ్యప్రాణమువిషయములో

దర్శయతి శ్రుతిః; "యస్మిన్నుత్క్రాన్తే ఇదం శరీరం పాపిష్ఠతరమివ దృశ్యతే, స వః శ్రేష్ఠః"(ఛాం.5-1-7) ఇత్యుక్త్వా, వాగాద్యుత్క్రమణేఽపి శరీరస్యేంద్రియాణాం చ స్థితిం దర్శయిత్వా, ప్రాణోత్క్రమణే శరీరేంద్రియశైథిల్యాభిధానాత్। అతః ప్రాణాపానవ్యానోదానసమానాకారేణ పఞ్చధాఽవస్థితోఽయం ప్రాణః శరీరేంద్రియధారణాదినా జీవస్యోపకరోతీతి చక్షురాదివత్ కరణత్వమ్ ॥ 10 ॥

నన్వేవం నామభేదాత్ కార్యభేదాచ్చ ప్రాణాపానాదయః తత్త్వాన్తరాణి స్యుః; తత్రాహ -

సి.సూ.॥ పఞ్చవృత్తిః మనోవద్వ్యపదిశ్యతే ॥ 2-4-11 ॥

యథా కామాదివృత్తిభేదే తత్కార్యభేదేపి న కామాదికం మనసస్తత్త్వాన్తరమ్; కామః సంకల్పో- విచికిత్సా- అశ్రద్ధా- ధృతిః-హ్రీః- ధీః-భీభిః ఇత్యేతత్ సర్వం మన ఏవ" (బృ.3-5-3) ఇతి వచనాత్। ఏవం "ప్రాణోఽపానోవ్యాన

నున్నదని శ్రుతియే చెప్పుచున్నది. అనగా, ముఖ్యప్రాణము జీవునివిషయములో చేయు ఉపకారవిశేషమును "యస్మిన్ ఉత్క్రాన్తే ఇదం శరీరం పాపిష్టతరమివ దృశ్యతే స వః శ్రేష్ఠః" అని శ్రుతియే చెప్పుచున్నది. ఈ శరీరమునుండి ఏది బయటకు పోయినచో ఈ శరీరము పాపిష్ఠతరమువలె కనబడునో, అదియే మీలో శ్రేష్ఠమైనది అని చతుర్ముఖుడు చెప్పగా విని వాగాదులు బైటకు పోయినను, శరీరేంద్రియములు పూర్వమువలెనే ఎట్టి మార్పును పొందకపోవుటను తెలియపరచి, ప్రాణము బయటకు పోయినపుడు శరీరేంద్రియములు శిథిలమగుటను చెప్పియుండుటచే శరీరేంద్రియధారణ రూపవిశేషక్రియ యనునది ప్రాణమునందు ఉన్నట్లు తెలియుచున్నది.

అనగా, ప్రాణము శరీరమందున్నచో దేహేంద్రియములు శిథిలముకాకుండునట్లు కాపాడుచున్నది. ప్రాణము లేనిచో ఈ శరీరము పాపిష్ఠతరముగా అగుచున్నది అని చెప్పుటచే జీవోపకరణత్వము సిద్ధించుచున్నది. కనుక, ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానాకారములలో అయిదువిధములుగా నున్న ఈ ముఖ్యప్రాణము శరీరేంద్రియములను ధరింపజేయుటచే జీవునికి ఉపకరించుచున్నది. అందుచే చక్షురాదులవలె కరణత్వము సిద్ధించుచున్నది. (10)

నను, ఇట్లైనను, నామములు వేరువేరుగానున్నను, కార్యములును మార్పు చెందియున్నను, ప్రాణాపానాదులు తత్త్వాంతరముకావచ్చును అను ఆక్షేపము రాగా చెప్పుచున్నారు -

॥సి.సూ. ॥ పంచవృత్తిః మనోవద్వ్యపదిశ్యతే ॥2-4-11 ॥

సూత్రార్థము:- **పంచవృత్తిః**= అయిదువ్యాపారములుగల ప్రాణమే **మనోవత్**=(ఎన్నోవిధములైన వ్యాపారములు గల) మనస్సువలె, **వ్యపదిశ్యతే**- (ప్రాణము, అపానము ఇత్యాది)అయిదు పేరులతో చెప్పబడుతున్నది.

వృత్తిభేదమున్నను, కార్యభేదమున్నను కామాదులు మనస్సుకంటెను తత్త్వాంతరమని చెప్పబడలేదు. అనగా, "కామః- సంకల్పః, విచికిత్సా, శ్రద్ధా, అశ్రద్ధా, ధృతిః, అధృతిః, హ్రీః, ధీః, భీః ఇత్యేతత్ సర్వం మన ఏవ" (బృ. 3-5-3) అని శ్రుతిలో కామాదులను మనస్సు అనియే చెప్పుట కనబడుచున్నది. (కామః - విషయాభిలాషః - శబ్దాదులయందు ఆశ. సంకల్పము, విచికిత్స- సందేహము, శ్రద్ధ- కర్మలయందు ఆస్తిక్యబుద్ధి, అశ్రద్ధ- కర్మలయందు ఆస్తిక్యబుద్ధిలేకపోవుట, ధృతిః- ప్రీతి, అధృతిః-అప్రీతి, హ్రీః-లజ్జ, ధీః-ప్రమాణజన్యజ్ఞానము, భీః-రాబోవు దుఃఖమును గురించిన శంకచే కలుగు భయము, ఇవియన్నియు మనః మనఃకరణకమని ఫలితార్థము. అనగా కామాదులకు మనస్సే ప్రధానస్థానము అని అర్థము.

ఉదానః సమానః ఇత్యేతత్ సర్వం ప్రాణ ఏవ"(3-5-3)**ఇతి వచనాత్ అపానాదయోఽపి ప్రాణస్యైవ వృత్తివిశేషాః, న తత్త్వాన్తరమిత్యవగమ్యతే॥ 11 ॥**

॥ ఇతి వాయుక్రియాధికరణమ్ ॥

॥ శ్రేష్ఠాణుత్వాధికరణమ్ ॥2-4-5 ॥

॥సి.సూ. ॥ అణుశ్చ ॥ 2-4-12 ॥

అణుశ్చాయం, పూర్వవదుత్క్రాన్త్యాదిశ్రవణాత్, "తముత్క్రామన్తం ప్రాణోనూత్క్రామతి"(బృ.6-4-2) **ఇత్యాదిషు।**

ధర్మభూతజ్ఞానావస్థావిశేషము కామాదులు. అవి మనసుకంటెను తత్త్వాంతరమే. ఇట్లుండగా, కామాదులు తత్త్వాంతరములు కావు అని ఎట్లు నిషేధింపబడుచున్నది? అను ఆక్షేపము రాగా, దానికి పరిహారము – కామాదిరూపజ్ఞాన-పరిణామహేతుత్వావస్థమైన మనస్సునే కామాదిశబ్దములచే చెప్పబడుటచేత తత్త్వాంతరము కాదని "తత్తదవస్థా జ్ఞానహేతుః మనః ఇతి ఇదం తైః శబ్దైః ఉచ్యతే॥" అని చెప్పుట.

ఇట్లు కామాదులు ఏవిధముగ మనసుకంటె వేరైన తత్త్వములు కావో, అట్లే ప్రాణవాయువే అపానాది సంజ్ఞ అను వృత్తిభేదముచే – స్థలమార్పులచే పొందుచున్నది. "ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన అన ఇత్యేతత్ సర్వం ప్రాణ ఏవ" అను శ్రుతివాక్యముచే – అనగా, "ఏతత్ సర్వం ప్రాణ ఏవ" అని చెప్పబడియుండుటచే ప్రాణమే అయిదువిధములుగా నున్నది అంతేగాని తత్త్వాంతరము గాదు. శ్రుతిలోనున్న "అన"శబ్దమునకు సామాన్యనామకములని అర్థము. అనగా, ప్రాణాపానాదులను 'అన'అని సామాన్యవాచకముతో చెప్పుట కలదని తాత్పర్యము. 11

వాయుక్రియాధికరణము సమాప్తము.

॥ శ్రేష్ఠాణుత్వాధికరణము॥ 2-4-5 ॥

॥ సి.సూ.॥ అణుశ్చ ॥ 2-4-12 ॥

సంగతి:– "శ్రేష్ఠః చ" అను సూత్రములో ముఖ్యప్రాణమునకును బ్రహ్మకార్యత్వము ఇంద్రియములకు చెప్పబడిన న్యాయముతో నిర్ణయము చెయ్యబడినది. వాయుక్రియాధికరణములో ముఖ్యప్రాణముయొక్క స్వరూపమును గురించి విచారించబడెను. ఈ అధికరణములో ముఖ్యప్రాణము అణుపరిమాణము గలది అని నిర్ణయించుచున్నారు.

విషయము:– ముఖ్యప్రాణముయొక్క పరిమాణమును గురించినది.

సంశయము:– ప్రాణము సర్వగతము విభువా లేక అణుపరిమాణము గలదా?

సంశయము కలుగుటకు కారణము:– "సమ ఏభిః త్రిభిః లోకై సమః అనేన సర్వేణ"(3-3-22) అను శ్రుతి ముఖ్యప్రాణము మూడు లోకములలోను వ్యాపించియున్నదని చెప్పబడియుండుటచే విభువుగనే చెప్పవలెనన్నట్లు తోచును. "ప్రాణం అనూత్క్రామన్తం సర్వే ప్రాణాః అనూత్క్రామన్తి" (బృ.6-4-2) అను శ్రుతి ప్రాణమునకు ఉత్క్రాన్తి చెప్పబడియున్నందున అణుపరిమాణముగలది అనియే చెప్పవలెనని తోచును. వీటిలో యుక్తమైన పక్షమేది అని నిర్ణయింపలేనివారికి సంశయము కలుగును.

సూత్రార్థము:– ***అణుః చ*** = (ముఖ్యప్రాణము) అణుపరిమాణము గలది కూడ.

సిద్ధాంతము:– జీవుడు శరీరమును వదలి బైటకు పోవునపుడు ముఖ్యప్రాణముకూడ జీవునితో పోవునని

అధికాశఙ్కాతు "సమ ఏభిస్త్రిభిర్లోకైః సమోనేన సర్వేణ" (బృ.3.3.22), "ప్రాణే సర్వం ప్రతిష్ఠితమ్", "సర్వం హీదం ప్రాణేనావృతమ్" ఇత్యాది శ్రవణాత్ మహాపరిమాణ ఇతి ॥

పరిహారస్తు- ఉత్క్రాన్త్యాదిశ్రవణాత్ పరిచ్ఛిన్నత్వే నిశ్చితే, సర్వస్య ప్రాణిజాతస్య ప్రాణాయత్తస్థితిత్వేన వైభవవాదోపపత్తిః ఇతి ॥ 12 ॥

॥ ఇతి శ్రేష్ఠాణుత్వాధికరణమ్॥ 5 ॥

"తం ఉత్క్రామన్తం ప్రాణో అనూత్క్రామతి" అని శ్రుతి చెప్పుటచే ముఖ్యప్రాణము అణుపరిమాణముగలదిగనే ఉండవలెనని తేలుచున్నది. ఇచ్చట మరియొక శంక- ఇంద్రియములకు చెప్పబడిన న్యాయముతోనే ముఖ్యప్రాణము అణువు అని సాధించవచ్చును. ఇందులకై ముఖ్యప్రాణము అణుపరిమాణముగలది అని సాధించుటకు ప్రత్యేకముగా ఒక అధికరణము అవసరములేదు. అయినను, "సమ ఏభిః త్రిభిః లోకై సమః అనేన సర్వేణ"(3-3-22), "ప్రాణే సర్వం ప్రతిష్ఠితమ్", "సర్వం హి ఇదం ప్రాణేన ఆవృతమ్" అను శ్రుతుల అర్థములను పరామర్శించినచో ప్రాణమును విభువుగనే చెప్పవలెను అను ఆక్షేపము వచ్చును. దీనిని అధికాశంక అనుచున్నారు. ఇంద్రియములకు అణుత్వమును సాధించిన అధికరణములో పూర్వపక్షి చెప్పిన యుక్తియేకాక ఈ ఆశంకకూడ కలుగుచున్నది. అనగా ఆ అధికరణ సిద్ధాంతముపై ఆక్షేపము చేయబడుచున్నది.

దీనికి పరిహారము- ఈ ఆక్షేపము సరి కాదు. ప్రాణమునకు ఉత్క్రాన్త్యాదులు చెప్పబడుటచే ప్రాణము అణుపరిమాణము గలదియే. ప్రాణము విభువు అన్నచో, దానికి ఉత్క్రాన్త్యాదులు చెప్పిన శ్రుతి బాధింపబడును. సరే మరి ప్రాణము అంతటను వ్యాపించియుండునని చెప్పిన శ్రుతికి అర్థమేమి? అన్నచో, సర్వప్రాణులును ప్రాణాయత్తస్థితిని గలవిగా నుండుటచే అంతటను వ్యాపించియున్నదిగా - గౌణముగా - గొప్పది అని చెప్పబడియున్నది. అనగా "యోహవై జ్యేష్ఠః చ"అని ఛాందోగ్యమందు ప్రాణముయొక్క మహిమను చెప్పియుండుటతో ఈ విధముగా చెప్పుచున్నామని అర్థము. శరీరములో వృత్తిభేదముతో ప్రాణాపానవ్యానోదానసమానరూపములలో ఐదువిధములుగా ప్రాణము- వాయువు ఉన్నది. అనగా హృదయమునందుండు వాయువునకు ఊపిరిగాలికి ప్రాణమని పేరు. గుదే అపానః- క్రిందిభాగముద్వారా గాలి వేరగుటకు అపానవాయువని పేరు. వ్యానమను వాయువు అన్ని అంగములలోను ఎల్లప్పుడును వ్యాపించియుండును. ఉదానమను వాయువు కంఠమును ఆశ్రయించి యుండును. సమానమను వాయువు నాభియందుండును.

ఇవియే కాక, నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయ అను అయిదు ఉపప్రాణములు గలవు. ఇవి త్వక్ - చర్మము, అస్తి- ఎముకలు మొదలైనవాటిలో నుండును. "నాగాదివాయవః పంచ త్వగస్త్యాదిషు సంశ్రితాః". ఇట్లు పదివిధములుగా ఉండుటచేత ముఖ్యప్రాణము మహోపకారకముగా నున్నందున సర్వసమశ్రుతిని స్తుతిపరముగా గ్రహించుట యుక్తమగును. 12.

శ్రేష్ఠాణుత్వాధికరణము సమాప్తము.

॥ జ్యోతిరాద్యధిష్ఠానాధికరణము ॥ 2-4-6 ॥

సంగతి:-వెనుకటి అధికరణములలో ముఖ్యప్రాణమునకును ఇంద్రియములకును ఉత్పత్తిని, సంఖ్యను, పరిమాణమును గురించి విచారించబడి నిర్ణయింపబడినది. ఈ అధికరణములో జ్యోతిరాది- అగ్న్యాదులకును జీవునికిని ప్రాణాదివిషయాధిష్ఠానమనునది పరమాత్మాధీనమని సాధించబడుచున్నది.

॥ జ్యోతిరాద్యధిష్ఠానాధికరణమ్ ॥2-4-6 ॥

॥సి.సూ.॥ జ్యోతిరాద్యధిష్ఠానంతు తదామననాత్ప్రాణవతా శబ్దాత్ ॥ 2-4-13 ॥

సశ్రేష్ఠానాం ప్రాణానాం బ్రహ్మణ ఉత్పత్తిః, ఇయత్తా పరిమాణం చోక్తమ్ । తేషాం ప్రాణానాం అగ్న్యాది దేవతాధిష్ఠితతత్త్వం చ పూర్వమేవ, "అభిమానివ్యపదేశస్తు విశేషానుగతిభ్యామ్" (శారీ.2-1-5) ఇత్యనేన సూత్రేణ ప్రసఙ్గాదుపపాదితమ్ । జీవస్య చ స్వభోగసాధనానాం ఏషాం అధిష్ఠాతృత్వం లోకసిద్ధమ్। ఏవమేవైష ఏతాన్ గృహీత్వా స్వే శరీరే యథాకామం పరివర్తతే॥" (బృ.4-1-18) ఇత్యాదిశ్రుతిసిద్ధం చ । తదిదం జీవస్యాగ్న్యాదిదేవతానాం చ ప్రాణవిషయమధిష్ఠానం కిం స్వాయత్తమ్; ఉత పరమాత్మాయత్తమితి విశయే నైరపేక్ష్యాత్ స్వాయత్తమ్ । ఇతి ప్రాప్తే

విషయము:- జ్యోతిరాది- అగ్న్యాదులకును జీవునికిని ప్రాణాదివిషయాధిష్ఠానమును గురించినది. అనగా, "అగ్నిః వాగ్భూత్వా ముఖం ప్రావిశత్ । వాయుః ప్రాణో భూత్వా నాసికే ప్రావిశత్। ఆదిత్యః చక్షుర్భూత్వా అక్షిణీ ప్రావిశత్" ఇత్యాది శ్రుతులు వాక్కు, నాసిక నేత్రము మొదలగు ఇంద్రియములలో అగ్ని, వాయువు ఆదిత్యుడు మొదలైన దేవతలు అనుప్రవేశముచేసిరి అని చెప్పుచున్నవి. కనుక, అగ్న్యాదులు వాటికి అభిమానిదేవతలు. ఈ శ్రుతిలో చెప్పబడిన అగ్న్యాదులను ఈ సూత్రములో జ్యోతిరాదులు అని చెప్పియున్నారు. ఇట్లు ప్రాణములకు అగ్న్యాది అధిష్ఠానము "అభిమానివ్యపదేశస్తు విశేషానుగతిభ్యామ్"(2-1-5)అను సూత్రమున విలక్షణత్వాధికరణమందు ప్రసంగముచే ఉపపాదించిరి. జీవుడు పూర్వజన్మలలోచేసిన పుణ్యపాపకర్మలఫలమును అనుభవించుటకు శరీరాధిష్ఠానము చేయుట అందరకును తెలిసినదే. "ఏవమేవ ఏతాన్ ప్రాణాన్ గృహీత్వా స్వేశరీరే యథాకామం పరివర్తతే" అను శ్రుతియును ఇట్లే చెప్పుచున్నది. ఇటుల వీటిచే శరీరాద్యధిష్ఠానము జీవునికిని, ఇంద్రియాధిష్ఠానము అగ్న్యాది దేవతలకును చెప్పబడియున్నది.

సంశయము:- జీవునికిని, అగ్న్యాదులకును శరీరప్రాణవిషయమైన -ఇంద్రియాది విషయమైన అధిష్ఠానము స్వాయత్తమా? పరమాత్మాయత్తమా? అను సందేహము కలుగుచున్నది.

సంశయము వచ్చుటకు కారణము:- పరమాత్మ సమస్తజీవులకును జ్ఞాన, చికీర్ష, ప్రయత్న విషయములలో శక్తిని ఇచ్చియుండుటచే జీవుడు స్వతంత్రుడు అనియే చెప్పవచ్చుననిపించుచున్నది. జీవుడు పరమాత్మకు శరీరమగుటచే పరమాత్మాధీనముగా శరీరేంద్రియములను ప్రేరేపించుచున్నాడని చెప్పవలెనని తోచుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తముగా నున్నదని నిర్ణయించలేనివానికి సంశయము కలుగుచున్నది.

॥సి.సూ.॥ జ్యోతిరాద్యధిష్ఠానం తు తదామననాత్ ప్రాణవతా శబ్దాత్ ॥ 2-4-13 ॥

సూత్రార్థము:- ***ప్రాణవతా (సహ) జ్యోతిరాద్యధిష్ఠానంతు***= ప్రాణముతోనున్న జీవునితోబాటు, (ప్రాణము) అగ్ని మొదలైన దేవతలుకూడ అధిష్ఠించుట, ***తదామననాత్***- పరమాత్మ సంకల్పముచేతనే. ***శబ్దాత్***- శ్రుతివలన (ఇది తెలియుచున్నది)

పూర్వపక్షము:- భోక్తయైన జీవునికి శరీర,ఇంద్రియ అధిష్ఠానమును, అగ్న్యాది దేవతలకు వాగాది ఇంద్రియములను అధిష్టించుటయు పరమాత్మాధీనము అని చెప్పుట కుదరదు. ఎందులకనగా, జీవునికిని, దేవతలకును శరీరాద్యధిష్ఠాన విషయమందు ఈశ్వరుడు స్వాతంత్ర్యము నిచ్చియున్నాడు. ఈశ్వరుడు సామాన్యముగా - సామాన్యేన- అన్ని జీవులకును జ్ఞాన, చికీర్ష, ప్రయత్నాదులలో శక్తినిచ్చి, స్వాతంత్ర్యమును ప్రసాదించియున్నాడు. అందుచే

ఉచ్యతే–

–జ్యోతిరధిష్ఠానమితి। ప్రాణవతా – జీవేన సహ జ్యోతిరాదీనాం అగ్న్యాది దేవతానాం ప్రాణవిషయమధిష్ఠానం, తదామననాత్ – తస్య పరమాత్మనః ఆమననాత్ భవతి। ఆమననమ్– ఆభిముఖ్యేన మననమ్। పరమాత్మనః సంకల్పాదేవ భవతీత్యర్థః। కుత ఏతత్ ? శబ్దాత్ – ఇంద్రియాణాం సాభిమానిదేవతానాం జీవాత్మనశ్చ స్వకార్యేషు పరమపురుష మననాయత్తత్వశాస్త్రాత్। యథాऽన్తర్యామిబ్రాహ్మణాదిషు "యోऽగ్నౌ తిష్ఠన్ అగ్నేరన్తరో యమగ్నిర్న వేద యస్యాగ్నిః శరీరం యోऽగ్నిమన్తరో యమయతి, స త ఆత్మాऽన్తర్యామ్యమృతః॥", "యో వాయౌ తిష్ఠన్", "య ఆదిత్యే తిష్ఠన్", "య ఆత్మని తిష్ఠన్...", "యశ్చక్షుషి తిష్ఠన్..."(బృ.5.7.5., 7–9–22) ఇత్యాది। యథా చ, "భీషాऽస్మాద్వాతః పవతే భీషోదేతి

భగవానునిచే ఇయ్యబడిన స్వాతంత్ర్యముగల జీవుడు కరణకళేబరాద్యధిష్ఠానవిషయమందు తానే స్వయముగా ప్రయత్నమును చేయుచున్నాడు. కనుక, జ్యోతిరాదీనాం– అగ్న్యాదిదేవతలకును, జీవులకును శరీరాద్యధిష్ఠానము స్వాయత్తమనియే చెప్పవలెను.

సిద్ధాంతము:– ప్రాణవతా – జీవునితోకూడ జ్యోతిరాద్యధిష్ఠానామ్– అగ్ని మొదలైన దేవతల అధిష్ఠానము, తదామననాత్– తస్య– పరమాత్మయొక్క, ఆమననాత్ ఆమననముచేత కలిగినది. ఆమననమనగా ఆభిముఖ్యముచేత మననము– పరమాత్మయొక్క సంకల్పము. దానిచేత కలుగుచున్నది అని అర్థము. అనగా, జీవునితోకూడ అగ్ని మొదలగు దేవతలయొక్క ప్రాణాధిష్ఠానవిషయములలో అనగా ఇంద్రియములను అధిష్ఠించుట పరమాత్మసంకల్పముచేతనే జరుగుచున్నది. ఎందుచేత అట్లు చెప్పుట అనగా, శబ్దాత్– ఇంద్రియముల అభిమానిదేవతలయొక్కయు, జీవాత్మయొక్కయు అధిష్ఠానాదికార్యములు పరమపురుషసంకల్పాయత్తములు అని శాస్త్రము చెప్పుటచే అట్లు చెప్పుచున్నాము.

అంతర్యామిబ్రాహ్మణములో ఎవడు అగ్నియందు ఉండుచు దానిలోపల ప్రవేశించినవాడై, అట్లు ప్రవేశించుటను దానికి తెలియదో, ఆ అగ్నిని శరీరముగా గలవాడును, దాని ప్రవృత్తినివృత్తినియమములను చేయుచున్నాడో అతడే నీకు అంతర్యామి. అతడికి ఆ అగ్నిలోనున్న దోషములు సంబంధించవు అనియు, "యో వాయౌ తిష్ఠన్", "య ఆదిత్యే తిష్ఠన్", "య ఆత్మని తిష్ఠన్", "యశ్చక్షుషి తిష్ఠన్" ఇత్యాది శ్రుతులు అగ్న్యాది దేవతలకు పరమాత్మ అంతర్యామిగానుండుచు వాటిని నియమించుచున్నాడని చెప్పుచున్నవి. అంతేకాక, "భీషాऽస్మాద్వాతః పవతే, భీషోదేతి సూర్యః భీషాऽస్మాదగ్నిశ్చ ఇన్ద్రశ్చ। మృత్యుర్ధావతి పఞ్చమః" (మరుత్తు, ధరణి, పావకుడు, త్రిదశనాథుడు, కాలుడు మొదలైనవారు భగవానుని విషయములో అపరాధము జరిగినచో తమను శిక్షించునను భయముతో వారివారి కార్యములను పొరపాటు లేకుండ చేయుచున్నారు)అనియు, "ఏతస్యవా అక్షరస్య ప్రశాసనే గార్గి, సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః"(బృ. 5–8–9)(ఈ భగవానుని ఆజ్ఞానుసారముగనే సూర్యచంద్రులు వారివారి స్థానములయందు ధరింపబడినవారై యున్నారు) ఇత్యాది శ్రుతులు అగ్న్యాది దేవతలు పరమాత్మాధీనముగనే అతడి నియమనప్రకారము వారివారి కార్యములను చేయుచున్నారని స్పష్టముగా చెప్పుటను చూడవచ్చును.

అనగా, సమస్తజీవులును పరమాత్మయొక్క శరీరములు. కనుక జీవులు పరమాత్మకు నియమేన ఆధేయములై, నియమేన విధేయములై, నియమేన శేషములై యున్నారు. కనుక, జీవులు ఎల్లప్పుడును పరతంత్రులుగనే యున్నారు.

నను– సామంతరాజులకు కొన్ని విషయములలో స్వాతంత్ర్యము ఉన్నట్లే జీవుడు పరమాత్మాధీనముగానున్నను,

సూర్యః। భీషాऽస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ। మృత్యు ర్ధావతి పఞ్చమః"(తై. ఆ. 8-1)ఇతి। తథా, "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః" (బృ.5-8-9) ఇత్యాది॥ 13 ॥

॥సి.సూ.॥ తస్య చ నిత్యత్వాత్॥ 2-4-14 ॥

సర్వేషాం పరమాత్మాధిష్ఠితత్వస్య నిత్యత్వాత్ స్వరూపానుబంధిత్వేన నియతత్వాచ్చ తత్సఙ్కల్పాదేవ ఏషామధిష్ఠాతృత్వం అవర్జనీయమ్। "తత్ సృష్ట్వా తదేవానుప్రావిశత్। తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్" (తై.ఆన.6-2-3) ఇత్యాదినా పరమపురుషస్య నియంతృత్వేన సర్వచిదచిద్వస్త్వనుప్రవేశః స్వరూపానుబంధీ శ్రూయతే। స్మర్యతే చ "విష్టభ్యాహమిదం కృత్స్నం ఏకాంశేనస్థితో జగత్ (గీ.10-42)ఇతి ॥ 14 ॥ ఇతి జ్యోతిరాద్యధిష్ఠానాధికరణమ్ ॥6॥

జీవునికి స్వాతంత్ర్యము ఉండునని చెప్పుటకు వీలులేదు. నియమేన నియామ్యుడై - ఎల్లప్పుడును పరతంత్రునిగనే యుండును అని చెప్పబడియుండుటచే స్వాతంత్ర్యలేశముగూడ లేదు.

జీవుడు జాగ్రద్దశలో ఉచ్ఛ్వాసనిశ్వాసములను చేయుచున్నాడు. అదేవిధముగా, నిద్రలోకూడ ఉచ్ఛ్వాస నిశ్వాసములను చేయుచున్నాడు. స్వాపదశలో నున్న ఉచ్ఛ్వాసనిశ్వాసములు జీవుని అధీనములో లేవు. పరాధీనమైనవని పూర్వపక్షియు అంగీకరించుచున్నాడు. అదేవిధముగా అన్ని విషయములలోను ఎల్లప్పుడును పరమాత్మకు ప్రభుత్వము అనగా నియంతృత్వమున్నది. కనుక, జ్యోతిరాదుల అధిష్ఠానము పరమాత్మాధీనమని సిద్ధించుచున్నది.

పరాయత్తాధికరణములో చెప్పిన సిద్ధాంతమునే ఇచ్చట స్మరించుచున్నారు. ఆ అధికరణములో జీవునికి పరాయత్తకర్తృత్వము సిద్ధించినను ఇచ్చట ప్రాణవత్ శబ్దముచేత జీవుని ఎత్తుకొనుట దృష్టాన్తార్థమని గ్రహించవలెను.

॥సి.సూ.॥ తస్య చ నిత్యత్వాత్ ॥ 2-4-14 ॥

సూత్రార్థము: - ***తస్య***-సమస్తమును పరమాత్మ నియమించుచున్నాడనుట, ***నిత్యత్వాత్ చ***-నిత్యమైనందువలనకూడ.

అందరికిని పరమాత్మాధిష్ఠితత్వము నిత్యమగుటచేతను, స్వరూపానుబంధిగనుకను, నియతము గనుకను, పరమపురుషసంకల్పముచేతనే వీటియొక్క అధిష్ఠాతృత్వము అవర్జనీయము. అనగా అవశ్యము అంగీకరించవలసినదే. "తత్ సృష్ట్వా తదేవానుప్రావిశత్। తదనుప్రవిశ్య సచ్చ త్వచ్చా భవత్" -దానిని సృష్టించి, దానిలో అనుప్రవేశించెను. దానిని అనుప్రవేశించి, అతడు నిర్వికారుడైనను, ఎల్లప్పుడును ఒకే రూపముతోనున్నవాడైయుండు చేతనునిగను, వికారాస్పదమైన అచేతనముగను అయ్యెను-. ఇటువంటి శ్రుతులచే పరమపురుషునికి నియంతృత్వముచే సర్వచిదచిద్వస్తువులలోను అనుప్రవేశము స్వరూపమునబట్టి వచ్చినదని తెలియుచున్నది. అనగా, 'అగ్న్యాది దేవతల స్వరూపము స్వతస్సిద్ధము; ఇంద్రియాది అధిష్ఠానమే పరాయత్తము' అని చెప్పలేదు. వాటియొక్క సత్తయు పరమపురుషాయత్తమని చెప్పుటచే ఇంద్రియాధిష్ఠానము పరమపురుషాయత్తము అని వేరే చెప్పవలెనా? అని అర్థము.

"విష్టభ్యాహం ఇదం కృత్స్నం ఏకాంశేన స్థితో జగత్" (ఈ జగత్తు సమస్తమును నాయొక్క సంకల్పమును అతిక్రమించి వర్తించకుండ ఉండునట్లు నేను నాయొక్క మహిమలోని లేశముచే దానిని వశీకరించి, అధిష్ఠించియున్నాను) అని కృష్ణుడు భగవద్గీతలో ప్రసాదించియున్నాడు. 14

॥ జ్యోతిరాద్యధిష్ఠానాధికరణము సమాప్తము ॥

॥ ఇంద్రియాధికరణమ్ ॥ 2-4-7 ॥

॥ సి.సూ. ॥ త ఇన్ద్రియాణి తద్వ్యపదేశాత్ అన్యత్ర శ్రేష్ఠాత్ ॥ 2-4-15 ॥

కిం సర్వే ప్రాణశబ్దనిర్దిష్టా ఇన్ద్రియాణి, ఉత శ్రేష్ఠప్రాణవ్యతిరిక్తా ఏవేతి విశయే ప్రాణశబ్దవాచ్యత్వాత్, కరణత్వాచ్చ సర్వ ఏవేన్ద్రియాణీతి ప్రాప్తే ఉచ్యతే - శ్రేష్ఠవ్యతిరిక్తా ఏవ ప్రాణా ఇన్ద్రియాణి। కుతః? శ్రేష్ఠాత్ అన్యేష్వేవ ప్రాణేషు తద్వ్యపదేశాత్। "ఇన్ద్రియాణిదశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః"(గీ. 13-5) ఇత్యాదిభిర్హి చక్షురాదిషు సమనస్కేష్వేవ ఇన్ద్రియశబ్దో వ్యపదిశ్యతే ॥ 15 ॥

॥ ఇంద్రియాధికరణము ॥ 2-4-7 ॥

॥సి.సూ.॥ త ఇంద్రియాణి తద్వ్యపదేశాత్ అన్యథా శ్రేష్ఠాత్ ॥ 2-4-15 ॥

సంగతి:- వెనుక "తం ఉత్క్రామన్తం ప్రాణాః అనూత్క్రామతి ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణాః అనూత్క్రామన్తి" అని జీవోత్క్రమణకాలమందు ముఖ్యప్రాణముతోకూడ అన్ని ప్రాణములకును ఉత్క్రమణము చెప్పబడినది. అచ్చట ఇంద్రియశబ్దవాచ్యత్వము సర్వప్రాణములకును చెప్పబడుచున్నదా? లేక ముఖ్యప్రాణవ్యతిరిక్తమైనవాటికే ఇంద్రియశబ్ద వాచ్యత్వమా? అనగా, ముఖ్యప్రాణము (ఉచ్ఛ్వాసనిశ్వాసవాయువు) తప్ప ఇతరవాయువులే ఇంద్రియములు అని చెప్పబడుచున్నవా? వ్యవహారవిశేషనియమార్థము మరియొకసారి ఆరంభించుచున్నారు అని సంగతి.

విషయము:- ఇంద్రియములు ఏవి? అని విచారించుచున్నారు.

సంశయము:- ప్రాణశబ్దముచే చెప్పబడువన్నియు ఇంద్రియములా? లేక ముఖ్యప్రాణముకాక మిగతవన్నియు ఇంద్రియములా?

సంశయము వచ్చుటకు కారణము:- ప్రాణశబ్దవాచ్యత్వము ముఖ్యప్రాణమునకును ఇంద్రియములకును ఉన్నచో అన్నింటిని ఇంద్రియములు అని చెప్పవచ్చునని తోచుచున్నది. "ఏతస్మాత్ జాయతే ప్రాణాః మనః సర్వేంద్రియాణి" ప్రాణమును ప్రత్యేకముగా చెప్పి ఇంద్రియములను వేరుగా చెప్పియుండుటచేత ముఖ్యప్రాణము తప్ప ఇతరములే ఇంద్రియములు అని చెప్పవలెనని తోచుచున్నది. వీటిలో ఏ పక్షము యుక్తియుక్తము అని సంశయము.

సూత్రార్థము:- ***శ్రేష్ఠాత్ అన్యత్ర-*** ముఖ్యప్రాణముతప్ప ఇతరములు, ***తే ఇంద్రియాణి-*** అవియే ఇంద్రియములు. ***తద్వ్యపదేశాత్-*** (వాటిని సూచించుచు)అవి ఇంద్రియములు అని వ్యవహరింపబడుచున్నవి గనుక.

పూర్వపక్షము:- శ్రేష్ఠప్రాణముకూడ ఇంద్రియమే. ఇంద్రియములవలెనే ముఖ్యప్రాణముకూడ జీవునికి మిక్కిలి ఉపకరించుటచేతను, ఇంద్రియములలో ముఖ్యమైనదగుటచేత ముఖ్యప్రాణమని పేరుపొందియుండుటచేతను దేహము నుండి ఉత్క్రాన్తినిపొందు సమయములో జీవునికి ప్రాణసహాయము ప్రత్యక్షముగా కనబడుటచేతను ప్రాణముకూడ ఇంద్రియములలో చేరినదే.

సిద్ధాంతము:- పూర్వపక్షి చెప్పిన ఈ మూడు యుక్తులును సరికావు. శ్రేష్ఠప్రాణవ్యతిరిక్తప్రాణములే ఇంద్రియములు. ఎందుకనగా, శ్రేష్ఠప్రాణభిన్నములైన ప్రాణములు ఏవి యున్నవో "తే ఇంద్రియాణి"-అవియే ఇంద్రియములు. తత్ వ్యపదేశాత్ - శ్రేష్ఠప్రాణము తప్ప ఇతరప్రాణములలోనే ఇంద్రియశబ్దవ్యపదేశము కనబడుచున్నది. "ఇంద్రియాణి దశ ఏకం చ పంచ చ ఇంద్రియగోచరాః" అని ముఖ్యప్రాణముతప్ప చక్షురాది జ్ఞానేంద్రియములు

॥సి.సూ.॥ భేదశ్రుతేః వైలక్షణ్యాచ్చ ॥ 2-4-16 ॥

"ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేంద్రియాణి చ" (ముం.2-1-3) ఇత్యాదిషు ఇంద్రియేభ్యః ప్రాణస్య పృథక్ శ్రవణాత్ ప్రాణవ్యతిరిక్తానామేవ ఇంద్రియత్వమవగమ్యతే। మనసః పృథక్ శ్రవణేఽపి తస్యాన్యత్ర ఇంద్రియాన్తర్భావ ఉక్తః "మనః షష్ఠానీంద్రియాణి"(గీ.15-7)ఇత్యాదౌ। వైలక్షణ్యం చ చక్షురాదిభ్యః శ్రేష్ఠప్రాణస్య ఉపలభ్యతే సుషుప్తౌ హి ప్రాణస్య వృత్తిరుపలభ్యతే। చక్షురాదీనాం తు వృత్తిః నోపలభ్యతే। కార్యం చ చక్షుర్వాగాదీనాం సమనస్కానాం జ్ఞానకర్మసాధనత్వమ్; ప్రాణస్య తు శరీరేంద్రియధారణమ్। ప్రాణాధీనధారణత్వాత్ (త్తు) ఇంద్రియేషు ప్రాణశబ్దవ్యపదేశః

అయిదు- వాక్కు, పాణి మొదలైన కర్మేంద్రియములు అయిదు, మనస్సు ఒకటి అని పదకొండు మాత్రమే ఇంద్రియశబ్ద నిర్దిష్టములు. కనుక ముఖ్యప్రాణమును ఇంద్రియముగా చెప్పకూడదు. 15

॥సి.సూ.॥ భేదశ్రుతేర్వైలక్షణ్యాచ్చ ॥ 2-4-16 ॥

సూత్రార్థము:- ***భేదశ్రుతేః***- ఇంద్రియములను, ప్రాణమును వేరుచేసి చెప్పుటచేతను, **వైలక్షణ్యాత్ చ**- (ఇంద్రియములకంటె ముఖ్యప్రాణము) వేరువిధముగా ఉన్నందునను, (ముఖ్యప్రాణము తప్ప ఇతరప్రాణములే ఇంద్రియములు)

పైగా, "ఏతస్మాత్ జాయతే ప్రాణాః మనః సర్వేంద్రియాణి చ" (ముం. 2-1-3) అని సృష్టిని చెప్పు శ్రుతిలో ప్రాణమునకును, ఇంద్రియములకును వేరువేరుగా ఉత్పత్తిని చెప్పియుండుటచే ఇంద్రియములు వేరు, ముఖ్యప్రాణము వేరు అని స్పష్టమగుచున్నది.

ఇచ్చట ఒక ఆక్షేపము వచ్చుచున్నది. సృష్టిప్రకరణమందు ప్రాణమును, ఇంద్రియములను వేరుగా చెప్పినట్లే మనస్సునుకూడ వేరుగా చెప్పియుండుటచే మనస్సును ఇంద్రియములలో చేర్చుట యుక్తముకాదు. ఈ ఆక్షేపమునకు సమాధానము- భగవద్గీతలో "మనః షష్ఠాని ఇంద్రియాణి"(15-7) అని మనస్సును ఇంద్రియమని స్పష్టముగా చెప్పియుండుట గమనించవచ్చును. మనస్సు అన్ని ఇంద్రియములకును ఉపకారకముగా నుండుటచే దాని మహత్త్వమును తెలుపుటకై శ్రుతిలో వేరుగా చెప్పబడియున్నది.

ప్రాణము ఇంద్రియము కానేరదు అనుటకు మరియొక కారణముకూడ నున్నది. అదియేమనగా - సాత్త్వికాహంకారమునుండి పదకొండు ఇంద్రియములు వచ్చినవని శాస్త్రము చెప్పుచున్నది. వాటితో ముఖ్యప్రాణము (సాత్త్వికాహంకారమునుండి) వచ్చుచున్నట్లు చెప్పలేదు.

ప్రాణమునకు ఇంద్రియములకంటెను వైలక్షణ్యము తెలియుచున్నది. అనగా, సుషుప్తిదశలో - నిద్రించుచున్నపుడు ప్రాణముయొక్క వ్యాపారమైన ఉచ్ఛ్వాసనిశ్వాసములుండుట తెలియుచున్నది. చక్షురాది ఇంద్రియముల వ్యాపారము - చూచుట, వినుట మొదలైన వ్యాపారములు లేవు.

మరియు, మనస్సుతోనున్న ఇంద్రియములు జ్ఞానమును కలిగించుచున్నవి. ప్రాణము మాత్రము శరీరేంద్రియములను ధరించియుంచుటయే చేయుచున్నది. కనుక వీటి కార్యములలోకూడ తేడా కనబడుచున్నది.

ప్రాణశబ్దవాచ్యత్వము రెంటికిని ఉండుటచే ముఖ్యప్రాణము ఇంద్రియములలో చేరినది అని చెప్పుట కుదరదు. ముఖ్యప్రాణాధీనస్థితిని గలదిగానుండుటచే ఇంద్రియములనుకూడ ప్రాణమని చెప్పుచున్నాము. చక్షురాదులకు ప్రాణశబ్దబోధ్యత్వము లాక్షణికము. ముఖ్యప్రాణము ముఖ్యమగును. "త ఏతస్యవై సర్వే రూపం అభవన్। తస్మాత్ ఏతే

తథా చ శ్రుతిః "త ఏతస్యైవ సర్వే రూపమభవన్। తస్మాదేతే ఏతేనాఖ్యాయన్తే॥"ఇతి। రూపమభవన్ – శరీరమభవన్, తదధీనప్రవృత్తయోఽభవన్నిత్యర్థః॥ 16 ॥

॥ ఇతి ఇంద్రియాధికరణమ్॥ 7 ॥

॥ సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణమ్। 2-4-8 ॥

॥ సి.సూ.॥ సంజ్ఞామూర్తిక్లృప్తిస్తు త్రివృత్కుర్వత ఉపదేశాత్ ॥ 2-4-17 ॥

భూతేంద్రియాదీనాం సమష్టిసృష్టిః, జీవానాం కర్తృత్వం చ పరస్మాద్బ్రహ్మణ ఇత్యుక్తం పురస్తాత్। జీవానాం స్వేంద్రియాధిష్ఠానాం చ పరాయత్తమితి చ అనన్తరం స్థిరీకరణాయ స్మారితమ్। యా తు ఇయం నామరూప-

---

ఏతేన ఆఖ్యాయన్తే" అని శ్రుతి చెప్పుచున్నది. రూప మభవత్– శరీరమైనది. తదధీనప్రవృత్తయః– ముఖ్యప్రాణాధీనప్రవృత్తిని గలవిగా అయినవని అర్థము. అందుచే ముఖ్యప్రాణము ఇంద్రియములలో చేరదు.

నామసామ్యముచే ముఖ్యప్రాణముకూడ ఇంద్రియములలో చేరును అన్నచో, "అక్షమ్" అన్నచో ఇంద్రియములకును, జూదకార్యములకును పేరు. అందుచే శబ్దసామ్యముచే జూదకార్యములను ఇంద్రియములని చెప్పుట కుదరదు గదా! ఇంద్రియమని వృక్షవిశేషమునకు పేరు. అందుచే ఇంద్రియములను వృక్షవిశేషములని చెప్పుదుమా? అందుచే ప్రాణము ఇంద్రియములలో చేరినదని చెప్పుట కుదరదు. (16)

ఇంద్రియాధికరణము సమాప్తము.

॥ సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణము ॥2-4-8 ॥

॥ సంజ్ఞామూర్తిక్లృప్తిస్తు త్రివృత్కుర్వత ఉపదేశాత్ ॥ 2-4-17 ॥

సంగతి:–వెనుక మూడవ పాదములో భూతేంద్రియాదులకు సమష్టిసృష్టియును జీవులకు కర్తృత్వమును పరమాత్మనుండి కలిగినట్లు చెప్పబడినది. అనంతరము ఈ పాదమందు జ్యోతిరాద్యధిష్ఠానాద్యధికరణములో జీవునికి తనయొక్క ఇంద్రియాద్యధిష్ఠానముకూడ పరమాత్మాధీనము అని స్థిరీకరించుటకు స్మరింపబడినది. అనగా, దేవతలకును పరాయత్త ప్రవృత్తిత్వము నిర్ణయింపబడియున్నందున జీవులకు కర్తృత్వము పరాయత్తము అని స్థిరమైనది. "దేవానామపి పరాయత్తప్రవృత్తినిర్ణయేన జీవానాం పరాయత్తకర్తృత్వం స్థిరం భవతి। తదర్థం తదేవ దృష్టాన్తతయాస్మారితం ఇత్యర్థః॥" (శ్రుత) "దేవానామపి జీవదృష్టాన్తేన ఇతి శేషః। దేవానాం జీవదృష్టాన్తేన పరాయత్తప్రవృత్తి నిర్ణయేనాపి జీవానాం పరాయత్తకర్తృత్వం స్థిరం భవతీతి మత్వా తదేవ దృష్టాన్తతయా స్మారితమిత్యర్థః" (భావ)

ఈ లోకములోనున్న శరీరముతో చేరియున్న జీవుల కర్తృత్వాదులు పరాయత్తముగానున్నట్లు దేవతల– జ్యోతిరాదుల ఇంద్రియాద్యధీనకర్తృత్వముకూడ పరాయత్తమేనని నిర్ణయము చేసియుండుటచే జీవులయొక్క పరాయత్తకర్తృత్వముకూడ స్థిరమైనది, నిర్ణయింపబడినది అని దానినే దృష్టాంతముగా తలంచిరి. అనగా, పరాయత్తాధికరణములో జీవునికి పరాధీనకర్తృత్వము స్థాపించి జీవుని ఉదాహరణముగా చూపుటచే జీవునికి పరాయత్తకర్తృత్వము స్థిరప్రతిష్ఠితమగునని భావించి దానినే దృష్టాంతముగా చూపియున్నారని తాత్పర్యము. ఇంతవరకు "భూతేంద్రియానాం సమష్టిసృష్టిః" అని ఆరంభించి "స్థిరీకరణాయ స్మారితమ్" అనునంతవరకు శ్రీభాష్యపంక్తులకు అర్థము వ్రాయబడినది.

వ్యాకరణాత్మికాప్రపఞ్చవ్యష్టిసృష్టిః, సా కిం సమష్టిజీవరూపస్య హిరణ్యగర్భస్య ఏవ కర్మ, ఉత తేజఃప్రభృతిశరీరకస్య పరస్య అబాదిసృష్టివత్ హిరణ్యగర్భశరీరకస్య పరస్య బ్రహ్మణః – ఇతి ఇదానీం చిన్త్యతే।

కిం యుక్తమ్? సమష్టిజీవస్యేతి। కుతః? "అనేన జీవేనాత్మనాऽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" (ఛాం.6 –3–2) ఇతి జీవకర్తృకత్వశ్రవణాత్ । న హి పరాదేవతా స్వేన రూపేణ నామరూపే వ్యాకరవాణీత్యైక్షత; అపి తు

మూడవ పాదము నుండి ఈ అధికరణమునకు పూర్వమున్న అధికరణమువరకు పధ్నాలుగు అధికరణములు ఒక పేటిక. వాటిలో భూతేంద్రియముల సమష్టిసృష్టి చెప్పబడినది. ఈ అధికరణములో వ్యష్టిసృష్టిని చెప్పుచున్నారు అని పేటికాసంగతి. "పేటికయా సఙ్గతిః । న తు పేటికయోః సఙ్గతిః సంజ్ఞామూర్త్యధికరణస్య ఏకత్వేన పేటికాత్వాసంభవాత్ (భావ)– వెనుకటి సేటికతో ఈ అధికరణమునకు సంగతి చెప్పబడినది. సంజ్ఞామూర్త్యధికరణము ఒకటిగా నున్నచో అది ఒక పేటికకాదుగదా! కనీసపక్షము రెండు అధికరణములు ఒకేవిధమైన అర్థమును చెప్పునవిగా నున్నచో దానిని ఒక పేటిక అనవచ్చును. ఒక అధికరణము ఒక పేటికకానేరదు. అందుచే వెనుకటిపేటికతో ఈ అధికరణమునకు సంగతి అని వ్రాయబడినది. పేటికలకు సంగతి అని పేటికాసంగతి అనుటలో ఔచిత్యము లేదు.

వ్యష్టిసృష్టి అనునది జీవులకు దాని ఉపకరణములను సృష్టించుటయేగనుక అది పాదసంగతి. వెనుకటి అధికరణములో "ఖం వాయుర్జ్యోతిః"ఇత్యాదుల సమష్టిసృష్టి పరమాత్మకర్తృత్వము అని చెప్పబడినది. ఇప్పుడు వ్యష్టి సృష్టి యనునది జీవాత్మకర్తృత్వమువలె ప్రతిభాసించుచున్నది అను శంకరాగా, ఈ అధికరణము చెప్పబడుచున్నదని సంగతి. అనగా, జీవోపకరణములైన ఇంద్రియములకు, ప్రాణమునకు ఉత్పత్త్యాదులు చెప్పబడినవి. వాటికి జీవునితో (చేరిక) సంయోగీకరణము వ్యష్టిసృష్టి అనే సంగతి చెప్పవచ్చును.

విషయము:– వ్యష్టిసృష్టిని గురించినది.

సంశయము:– నామరూపవ్యాకరణముచేయవలెనని సంకల్పించి సృష్టించబడిన ఈ ప్రపంచసృష్టి – వ్యష్టిసృష్టి, సమష్టిజీవరూప హిరణ్యగర్భుని – చతుర్ముఖబ్రహ్మయొక్క కర్మయా? లేక తేజఃప్రభృతిశరీరకుడైన పరమాత్మ అప్ మొదలైనవాటిని సృష్టించినట్లు హిరణ్యగర్భశరీరకుడైన పరమాత్మ సృష్టించినదా? అని సంశయము

సంశయము వచ్చుటకు కారణము:– "అనేన జీవేన ...నామరూపే వ్యాకరవాణి"(ఛాం. 6–3–2) అను శ్రుతియు, "నామరూపంచ భూతానాం కృత్యానాం చ ప్రపంచనం। వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీనాం చకార సః" (వి.పు. 1–5–63) అను స్మృతియు హిరణ్యగర్భుని కృత్యముగా చెప్పుచున్నట్లు తెలియుచున్నది. వాయ్వాదిసృష్టి పూర్వపూర్వభూతశరీరకుడైన బ్రహ్మముచే సృష్టింపబడుచున్నదని చెప్పబడియుండుటచేతను, త్రివృత్కరణము చేసినవాడే నామరూపవ్యాకరణము చేసినట్లు శ్రుతి చెప్పుటచేతను, హిరణ్యగర్భశరీరకుడైన పరమాత్మయే వ్యష్టిసృష్టినికూడ చేయుచున్నాడని చెప్పవలెనని తోచుచున్నది. ఈ పక్షములలో ఏది యుక్త్యనుసారమైనదో నిర్ణయించలేనందున సంశయము.

సూత్రార్థము:– ***సంజ్ఞామూర్తిక్లుప్తిః*** = నామరూపవ్యాకరణము, ***త్రివృత్కుర్వతః తు*** = త్రివృత్కరణముచేయు పరమాత్మదే యగును. ***ఉపదేశాత్–*** (ఆ పరమాత్మకే నామరూపవ్యాకరణము) ఉన్నటులగా చెప్పబడుటవలన.

పూర్వపక్షము:– వ్యష్టిసృష్టియనునది సమష్టిజీవుడైన చతుర్ముఖబ్రహ్మచేతనే చేయబడుచున్నది. ఎందుచేతననగా, "అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" అను శ్రుతి నామరూపవ్యాకరణమును జీవుడు చేసినట్లుగా చెప్పుచున్నది. కనుక, వ్యష్టిసృష్టిని చతుర్ముఖుడే చేయును.

స్వాంశభూతేన జీవరూపేణ; "అనేన జీవేనాऽత్మనా" ఇతి వచనాత్। నన్వేవం "చారేణానుప్రవిశ్య పరబలం సఙ్కలయాని" ఇతివత్ "వ్యాకరవాణి" ఇత్యుత్తమపురుషః; కర్తృస్థక్రియశ్చ ప్రవిశతి; లాక్షణికః స్యాత్ ॥ నైవమ్; తత్ర రాజచారయోః స్వరూపభేదాల్లాక్షణికత్వం; ఇహ తు జీవస్యాపి స్వాంశత్వేన స్వరూపత్వాత్ తేన రూపేణ ప్రవేశః వ్యాకరణం చ ఆత్మన ఏవేతి న లాక్షణికత్వప్రసఙ్గః। న చ సహయోగలక్షణేయం తృతీయా; కారకవిభక్తౌ సంభవన్త్యాం ఉపపదవిభక్తేః

దీనికి ముందరి వాక్యములో "సేయం దేవతైక్షత" అని యుండుటచే పరమాత్మయే "స్వేన రూపేణ నామరూపే వ్యాకరవాణి" అని ఐక్షత– సంకల్పించెనని చెప్పుట కుదరదు. "అనేన జీవేన" అని యుండుటచే "స్వాంశభూతేన జీవేన ఐక్షత"– తనయొక్క అంశభూతమైన జీవునిచే సంకల్పించబడినది అనియే అర్థము చెప్పవలెను. కనుక సమష్టి జీవుడే సంకల్పించుచున్నాడు. పరమాత్మ సంకల్పించుటలేదు.

ఇక అనేన జీవేన... అను శ్రుతివాక్యముయొక్క అర్థమును కొంచెము విచారించవలెను. జీవేన వ్యాకరవాణి – అని స్పష్టముగా చెప్పియుండుటచేత నామరూపవ్యాకరణకర్తృత్వము జీవునిదే. దీనికి ఒక ఉదాహరణమును చెప్పుచున్నాము– "చారేణ పరసైన్యం సంకలయాని ఇతి నరపతిః అమన్యత" అని చెప్పుట ఉన్నది. అచ్చట శత్రుసైన్యమునందు ప్రవేశించి పరబలమును సంకలనము చేయువాడు చారుడు. అయినను, "సంకలయాని" అని తాను చేయుదునని రాజు భావించుచున్నాడు. ఇచ్చట పరసంకలనకర్తృత్వము ముఖ్యమైనది చారునియందును, గౌణకర్తృత్వము రాజుయందును చెప్పబడుచున్నది. అదేవిధముగా, జీవకర్తృకనామరూపవ్యాకరణము బ్రహ్మమునందు గౌణముగా చెప్పబడుచున్నది.

నను, "హన్తాహం ఇమాః తిస్రో దేవతా..." అను వాక్యములో అహం అని చెప్పిన దేవతగదా నామరూప– వ్యాకరణము చేయుచున్నది. "ముఖ్యే సంభవతి గౌణస్య అన్యాయ్యత్వాత్" అను న్యాయముచే పరమాత్మకే నామరూప– వ్యాకరణకర్తృత్వమును చెప్పవద్దా? అని శంకించనవసరములేదు. లౌకికవాక్యమందు చెప్పబడిన చారుడును, రాజును వేరువేరైనవారు. ఇచ్చట అట్లు కాదు. జీవేశ్వరయోః– జీవునికిని ఈశ్వరునికిని అంశాంశిత్వము ఉండుటచే వీరిని వేరువేరుగా చెప్పుట కుదరదు. అందుచే పరమాత్మయొక్క అంశభూతుడైన జీవుడే నామరూపవ్యాకరణమును చేయుచున్నాడన్నచో పరమాత్మచేయుచున్నాడనియే తాత్పర్యమును గ్రహించవలెను. ఎందువలన ఇట్లు చెప్పుచున్నామన్నచో, శ్రుతిలో జీవేన ఆత్మనా అనియుండుటను గుర్తించవలెను. "జీవేన... నామరూపే వ్యాకరవాణి" అనిమాత్రము చెప్పినచో సరిపోవునుగదా! "ఆత్మనా" అనికూడ చేర్చి చెప్పుటచే "జీవస్య ఈశ్వరకర్తృకస్వాత్మత్వపరామర్శేన జీవకర్తృక సంకలనస్య ముఖ్యతయైవ ఈశ్వర కర్తృకత్వోపపత్తేః"

ఎందుకు ఇట్టి క్లిష్టకల్పనము చేయవలెను? "సహయోగే తృతీయా" అను పాణినిసూత్రముతో ఇచ్చట జీవేన అని జీవశబ్దోత్తరం తృతీయావిభక్తి వచ్చినట్లు చెప్పవచ్చునుగదా! అనగా పుత్రేణ సహ ఆగతః పితా అన్నపుడు సహ అను పదముతో కూడిన పుత్రశబ్దముయొక్క తృతీయావిభక్తి ప్రయోగమున్నది. వారిలో తండ్రి ప్రధానుడు. పుత్రుడు అప్రధానుడు. కనుక పుత్రునితో తండ్రి వచ్చెను అని చెప్పబడుచున్నది. అదేవిధముగా జీవునితో కూడ భగవానుడు నామరూపవ్యాకరణము చేయుచున్నాడు అన్నచో భగవానునికి ప్రాధాన్యమును, జీవునికి అప్రాధాన్యమును చెప్పుటతో ఇద్దరును నామరూపవ్యాకరణము చేయుచున్నారు అని చెప్పినట్లైనది. కనుక జీవేన అన్నచోట సహయోగే తృతీయా

అన్యాయ్యత్వాత్ ।న చ కరణే తృతీయా, బ్రహ్మకర్తృకయోః ప్రవేశవ్యాకరణయోః జీవస్య సాధకతమత్వాభావాత్। న చ– జీవస్య కర్తృత్వం ప్రవేశమాత్రే పర్యవస్యతి; నామరూపవ్యాకరణం తు బ్రహ్మణ ఏవ– ఇతి శక్యం వక్తుమ్; క్త్వాప్రత్యయేన – సమానకర్తృకత్వ ప్రతీతేః। జీవస్య స్వాంశత్వేన స్వరూపత్వేఽపి పరస్వరూపవ్యావృత్త్యర్థః, "అనేన జీవేన" ఇతి పరాక్త్వేన పరామర్శః అతః హిరణ్యగర్భ కర్తృకేయం నామరూపవ్యాక్రియా। అత ఏవ చ స్మృతిషు చతుర్ముఖకర్తృకసృష్టిప్రకరణే నామరూపవ్యాకరణం సంకీర్త్యతే "నామరూపం చ భూతానాం కృత్యానాం చ ప్రపఞ్చనమ్। వేదశబ్దేభ్య ఏవాఽదౌ

అను సూత్రముచే తృతీయావిభక్తి చెప్పవలెను.

ఈ పక్షము సరికాదు. ఉపపదవిభక్తేః కారకవిభక్తస్య బలీయస్త్వాత్ – అనగా ఉపపదవిభక్తిని చెప్పునపుడు సహ, సాకం మొదలైన పదములు చేరియున్ననే వాటితో కూడిన పదమునకు తృతీయావిభక్తి వచ్చును. కారకవిభక్తియనునది అట్లుకాదు. కర్త అర్థములోను, కరణార్థములోను వచ్చు తృతీయావిభక్తియనునది ఇతరనిరపేక్షముగా కలసియే వచ్చును గనుక కారకవిభక్తియనునది బలీయము. అందుచే "సహయోగే తృతీయా" అను సూత్రముచే వచ్చు తృతీయావిభక్తిని అంగీకరించుట కుదరదు.

ఇక ఇచ్చట కరణార్థమందు తృతీయావిభక్తి వచ్చునని చెప్పుటయు కుదరదు. ఇది కారకవిభక్తియే అయినను, "సాధకతమం కరణం" అనుటచే ఏది సాధకతమమగునో అదియే కరణమగును. ఈశ్వరుడు చేయు నామరూపవ్యాకరణ మందు జీవుని సాధకతమత్వము లేదుగదా!

ఈ ఆక్షేపము సరిగాదు. కర్తయైన చేతనునికి (జీవునికి) చేతనాన్తరము అనగా పరమాత్మ ఉపకరణమైనచో అప్పుడు ప్రయోజ్యకర్తృత్వమగును. ఈ పక్షమున చారకర్తృకసంకలనమందు రాజుకువలె జీవకర్తృకమైన వ్యాకరణకర్తృత్వ మందు ఈశ్వరుని కర్తృత్వము అముఖ్యమనియే వివక్షితమగును.

కర్తరి తృతీయా– కర్త్రర్థమున తృతీయావిభక్తి చెప్పినచో అనుపపత్తివచ్చును. ఎట్లనగా– వ్యాకరవాణీతి– వ్యాకరణ– కర్తయైనవాడు తిఙాభిధానాత్। అనగా జీవుడు వ్యాకరణకర్త అన్నచో, అనభిహితే కర్తరి తృతీయా భవతి అని చెప్పవలెను. ఇచ్చట జీవుడు వ్యాకరవాణి అనునది తిఙాభిహితునిగా నుండుటచే జీవేన అని జీవపదోత్తరము తృతీయ కానేరదు.

న చ, జీవేన అనుప్రవిశ్య– అనుటచే జీవునికి అనుప్రవేశమందే కర్తృత్వము. ఈశ్వరునికే వ్యాకరణకర్తృత్వము. కనుక తిఙాభిహితత్వము ఈశ్వరునికే గలదు. జీవుడు అనభిహితుడుగనుక జీవపదోత్తరము కర్త్రర్థమందు తృతీయ సంభవించుననియే చెప్పబడినది. సమానకర్తృకయోః పూర్వకాలే అనే న్యాయముచే ప్రవిశ్య అనే పదమునందున్న క్త్వాప్రత్యయము సమానకర్తృత్వమును చెప్పుచున్నది. భిన్నకర్తృకత్వమందు క్త్వాప్రత్యయము వ్యర్థమగును. కనుక ఈశ్వరునికి క్రియాభిహితత్వము చెప్పినచో జీవునికిని క్రియాభిహితత్వము చెప్పినట్లగును. అందుచే కర్త్రర్థములో తృతీయ చెప్పుట సాధ్యము కాదు. అందుచే సంకలనస్య చార ఇవ వ్యాకరణస్య జీవ ఏవ ముఖ్యకర్తా. కనుక హిరణ్యగర్భకర్తృకము నామరూపవ్యాకరణమనియే చెప్పవలెను.

ఇట్లే చెప్పవలెనని స్మృతికూడ చెప్పుచున్నది. అనగా, హిరణ్యగర్భసృష్టి ప్రకరణమందు నామరూపవ్యాకరణమును అతడే చేయుచున్నాడని స్పష్టముగా చెప్పుచున్నది.

నామరూపం చ భూతానాం కృత్యానాం చ ప్రపఞ్చనం। వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీనాం చకార సః(1–5–63)

దేవాదీనాం చకార సః" (వి.పు. 1-5-63) ఇత్యాది।

ఏవం ప్రాప్తేఽభిధీయతే- సంజ్ఞామూర్తిక్లుప్తిస్తు -ఇతి । తు శబ్దః పక్షం వ్యావర్తయతి। సంజ్ఞామూర్తిక్లుప్తిః- నామరూపవ్యాకరణమ్। తత్ త్రివృత్కుర్వతః పరస్యైవ బ్రహ్మణః; తస్యైవ నామరూపవ్యాకరణోపదేశాత్। త్రివృత్కరణం

(భూతానాం- దేవ,మనుష్య, తిర్యక్, స్థావరముల నామ- పేరు -సురులు, నరులు, మృగము, పక్షి ఇత్యాది జాతుల పేరు రూపము - శరీరము- దేవతలు అనిమిషులనియు, మనుష్యులను రెండుకాళ్ళుగలవారనియు మృగములు చతుష్పాత్తులనియున్న శరీరమును, కృత్యానాం చ ప్రపంచనం - వారువారు చేయవలసిన కార్యములను, చతుర్ముఖుడు వేదశబ్దమునుండి తెలుసుకొని మొదట దేవాదులను సృష్టించెనని విష్ణుపురాణములో చెప్పియుండుట కనబడుచున్నది. కనుక, హిరణ్యగర్భకర్తృకమే నామరూపవ్యాకరణమని పూర్వపక్షి చెప్పుచున్నాడు.

సిద్ధాంతము - నామరూపవ్యాకరణమును హిరణ్యగర్భశరీరకపరమాత్మయే చేయుచున్నాడు. సూత్రములోనున్న 'తు' శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుటను చూపుచున్నది. సంజ్ఞామూర్తిః- నామరూపవ్యాకరణము. తత్ - అది, త్రివృత్కుర్వతః - త్రివృత్కరణము చేయుచున్న పరమాత్మచేతనే చేయబడుచున్నది. అనగా ఎవడు త్రివృత్కరణమును చేయుచున్నాడో అతడే నామరూపవ్యాకరణమును చేయుచున్నాడని అర్థము. ఎందులకనగా, ఉపదేశాత్- త్రివృత్కరణకర్తను నామరూపవ్యాకరణకర్తను ఒకరిగనే శ్రుతిలో చెప్పియుండుటచేత. ఐక్యోపదేశాత్ అని సూత్రమునకు అర్థము.

త్రివృత్కరణము చేయువాడే వ్యాకరణము చేయుచున్నాడు అనునది "సేయం దేవత ఐక్షత। హన్తా అహం ఇమాః తిస్రో దేవతా। అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి, తాసాం త్రివృతం త్రివృతం ఏకైకాం కరవాణి"(ఛాం. 6-3-2). అను శ్రుతినుండి చెప్పినది. ఈ శ్రుతికి మహామహోపాధ్యాయ కపిస్థలం దేశికాచార్యస్వామి వారు ప్రసాదించిన వ్యాఖ్యానమునను సరించి విరివిగా అర్థము వ్రాయబడుచున్నది - సేయం దేవతా - ఏకత్వావస్థాపన్నమై, బహుస్యాం-అనేకముగ అగుదును అని సంకల్పించిన, దేవత-బ్రహ్మము అన్నమాట. ఐక్షత- సంకల్పించెను. ఆ సంకల్పమును వివరించుచు చెప్పుచున్నారు- వెనుక చెప్పిన తేజస్, జలము, పృథ్వి అని ఆయా దేవతలచే అభిమానింపబడిన ఈ మూడింటిని నేను జీవాత్మలను తేజస్, జలము, పృథ్వి అను మూడు భూతములలో ప్రవేశింపచేసి దేవ, మనుష్య ఇత్యాది ఆకారములను, పేర్లను సృష్టించుదును అని వెనుక చెప్పిన బ్రహ్మము సంకల్పించినది అని తాత్పర్యము.

అనేన జీవేన- అని జీవసముదాయమును చెప్పుచున్నది. ఆత్మశబ్దము శరీరపరము. అంతర్యామి బ్రాహ్మణములో జీవాత్మకు పరమాత్మశరీరత్వము చెప్పబడియున్నదిగదా! ఇందుచే 'జీవాత్మలలో తాను ఆత్మగా ప్రవేశించి ఆ జీవాత్మలను తేజస్, జలము, పృథ్వి అను త్రివృత్కృతమైన మూడు భూతములలోను ప్రవేశింపజేసి' అని అర్థము వచ్చుచున్నది.

ఇచ్చట వెనుకచెప్పిన భూతములను, నామములను సృష్టించెదను అని సంకల్పము చేయకుండ, జీవాత్మలైన తన శరీరముద్వారా తాను ఆ మూడు భూతములలో ప్రవేశించి ఆ మూడు భూతములచేతను రూపములను నామములను సృష్టింతును అని సంకల్పించినది ఒక ప్రయోజనమును ఉద్దేశించియే అగును. లోకములో తండ్రి పుత్రునికి నామకరణము చేయునపుడు పుత్రునియందు ప్రవేశించి నామకరణము చేయుట లేదు. కులాలుడు మొదలైనవారు మృదాదులకు ఘటాదిరూపమును రూపమును కల్పించునపుడు ఆ మృదాదులలో ప్రవేశించి రూపమును కల్పించుట లేదుగదా! అట్లుండగ, ఇచ్చట బ్రహ్మము పృథ్వి, జలము, తేజస్సులలో నేను ప్రవేశించి నామరూపములను కల్పింతును అని

కుర్వత ఏవ హి నామరూపవ్యాకరణం ఉపదిశ్యతే– "సేయం దేవతైక్షత హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేన ఆత్మనాऽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి; తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణి"(ఛాం.6–3–2) ఇతి సమానకర్తృకత్వప్రతీతేః । త్రివృత్కరణం తు చతుర్ముఖస్య అణ్డాన్తర్వర్తినో న సంభవతి, త్రివృత్కృతైః తేజోబన్నైః హి అణ్డముత్పాద్యతే, చతుర్ముఖస్య చ అణ్డే సంభవః స్మర్యతే – "తస్మిన్నణ్డేऽభవద్బ్రహ్మా సర్వలోకపితామహః" ఇతి । అతః త్రివృత్కరణం పరస్యైవ బ్రహ్మణః తత్సమానకర్తృకం నామరూపవ్యాకరణం చ తస్యైవేతి విజ్ఞాయతే ॥ కథం తర్హి, "అనేన జీవేన" ఇతి సఙ్గచ్ఛతే॥ "ఆత్మనా జీవేన" ఇతిసామానాధికరణ్యాత్ జీవశరీరకం పరం బ్రహ్మైవ జీవశబ్దేనాభి–ధీయతే; యథా "తత్ తేజ ఐక్షత... తదపోऽసృజత...తా ఆప ఐక్షన్త...తా అన్నమసృజన్త" (ఛాం.6–2–3,4) ఇతి

ప్రవేశమును సంకల్పించుటకు ఒక ప్రయోజనము లేనిచో అట్లు చేసిన సంకల్పము వ్యర్థమగును. అట్లు చేయుటకు ప్రయోజనమేమి యనగా – తాను సృష్టింపబోవు నామములు, రూపములు, ఆ మూడుభూతముల ద్వారా జీవాత్మలలోను జీవాత్మలద్వారా తనకును సంబంధించినవే. తండ్రి కుమారునికి దేవదత్తుడు, యజ్ఞదత్తుడు మొదలైన పేర్లు పెట్టినచో ఆ శబ్దములు ఆ శరీరముద్వారా జీవాత్మను చెప్పుట జీవాత్మ ఆ శరీరములో ఆత్మగా ప్రవేశించుటకొరకే. అదేవిధముగా, దేవుడు, మనుష్యుడు ఇత్యాది నామములు దేవాదిశరీరములద్వారా జీవాత్మలకు సంబంధించి, వారిద్వారా బ్రహ్మమునకును సంబంధించుచున్నవి. ఇట్లు సంబంధించనిచో బ్రహ్మమునకు బహుత్వము సిద్ధింపదు. కనుక "బహుస్యామ్" అను సంకల్పమునకును నామరూపవ్యాకరణమునకును సంబంధములేకుండ అసంగతములగును. ఇదియే ప్రవేశముయొక్క సంకల్పమునకు ప్రయోజనము. ఈ విధముగా దేవాది నామరూపసృష్టిసంకల్పమును చెప్పి, ఆ సృష్టికి ఉపయుక్తమైన త్రివృత్కరణసంకల్పమును చెప్పుచున్నారు.

"తాసాం త్రివృతం త్రివృతం ఏకైకాం కరవాణి" అని తేజస్, జలము, పృథ్వి అను మూడు భూతములలో ఒక్కొక్కదానిని త్రివృత్కృతముగా చేయుదును అని సంకల్పించెను. త్రివృత్కరణమనగా ఒక్కొక్క భూతముతో మిగత రెండు భూతములను కలుపుట. ఒక్కొక్క భూతమును ప్రత్యేకముగా – వేరువేరుగా రెండురెండు భాగములుగా విభజించి, ఒక్కొక్క భాగమును తిరిగి రెండుగా విభజించి, ఒక భూతముయొక్క ఒక సగభాగముతో మిగత రెండు భూతముల ఒక్కొక్క పావుభాగములను కలిపి త్రివృత్కృతమైన తేజస్, త్రివృత్కృతమైన జలము, త్రివృత్కృతమైన పృథ్వి అగుచున్నవి. ఈవిధముగా ఒకదానితో మిగతభూతములు కలియనిచో ఆ మూడు భూతములకును ఆయా దేవాదిరూపములను కల్పించు సామర్థ్యము లభించదు. కనుక, ఆ రూపములను సృష్టించుటకు త్రివృత్కరణము చేయుట అవశ్యమగుచున్నది.

ఇచ్చట నామరూపవ్యాకరణముకొరకు త్రివృత్కరణము చేయవలసియుండుటచే త్రివృత్కరణము ముందు వచ్చినది. నామరూపవ్యాకరణము తరువాతిదైనది. ఒక్కొక్క భూతమును విభజించి మిగత భూతములతో కలిపి త్రివృత్కరణము చేసి, ఆ త్రివృత్కృతమైన భూతములతో దేవమనుష్యాది రూపములను సృష్టించును అని ఈ వాక్యములకు తాత్పర్యము. ఈ వాక్యముల అర్థమును తప్పక తెలుసుకొనవలెను అనుటకే వివరముగా వ్రాయబడినది.

ఈవిధముగా నామరూపవ్యాకరణమును త్రివృత్కరణమును ఒకరే చేయుచున్నారు (సమానకర్తృత్వము) అని ఈ శ్రుతి చెప్పుట గమనించవచ్చును. త్రివృత్కరణమును అణ్డాన్తర్వర్తియైన హిరణ్యగర్భుడు చేయుచున్నాడనుట ఉప పన్నము కాదు. త్రివృత్కృతమైన తేజోబన్నాదులచేతనే అండము సృష్టింపబడుచున్నది. ఆ అండములో చతుర్ముఖుడు

తేజఃప్రభృతిశరీరకం పరమేవ బ్రహ్మాభిధీయతే। అతః జీవసమష్టిభూతహిరణ్యగర్భశరీరకస్య పరస్యైవ బ్రహ్మణః కర్మ నామరూపవ్యాకరణమ్। ఏవం చ, "ప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" ఇతి ప్రవిశతిరుత్తమపురుషశ్చ అక్లిష్టౌ ముఖ్యార్థావేవ భవతః । ప్రవేశవ్యాకరణయోః సమానకర్తృకత్వమప్యుపపద్యతే । చతుర్ముఖశరీరకస్య పరస్యైవ బ్రహ్మణః కర్మ దేవాదివిచిత్రసృష్టిరితి చతుర్ముఖకర్తుకసృష్టిప్రకరణే నామరూపవ్యాక్రియోపదేశశ్చ ఉపపద్యతే। అతః "సేయం దేవతా" ఇత్యాదివాక్యస్య అయమర్థః- ఇమాః తేజోఽబన్నరూపాః తిస్రో దేవతాః అనేన జీవేన - జీవసమష్టివిశిష్టేన ఆత్మనాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి - దేవాదివిచిత్రసృష్టిం తన్నామధేయాని చ కరవాణి। తదర్థం అన్యోన్యసంసర్గమప్రాప్తానాం ఏషాం తేజోఽబన్నానాం విశేషసృష్ట్యసమర్థానాం తత్సామర్థ్యాయ ఏకైకాం త్రివృతం త్రివృతం కరవాణి ఇతి। అతః పరస్యైవ బ్రహ్మణః కర్మేదం నామరూపవ్యాకరణమ్॥17॥

జన్మించును "తస్మిన్ అణ్డే సమభవత్ బ్రహ్మా సర్వలోక పితామహః" (ఆ అండమందు పితామహుడైన బ్రహ్మ సృష్టింపబడి నాడు)అని స్మృతిచెప్పుచున్నది. కనుక త్రివృత్కరణమును పరమాత్మయే చేయుచున్నాడు. త్రివృత్కరణమును, నామరూప వ్యాకరణమును ఒకరే చేయుచున్నారని శ్రుతి చెప్పుటచే పరమాత్మయే నామరూపవ్యాకరణమును చేయుచున్నాడని తెలియవచ్చుచున్నది.

అట్లైనచో, "అనేన జీవేన... నామరూపే వ్యాకరవాణీతి" కథం సంగచ్ఛతే? అనగా జీవుడు నామరూపవ్యాకరణము చేయునని శ్రుతి చెప్పుటలో అర్థమేమి? దీనికి తగినట్లుగా అర్థము చెప్పవలదా? అన్నచో, సమాధానము చెప్పుచున్నాము - "ఆత్మనా జీవేన" అని సామానాధికరణ్యముండుటచే జీవశరీరకుడైన బ్రహ్మమే జీవశబ్దముచే చెప్పబడుచున్నది. దీనికి పలు ఉదాహరణములను చూపుచున్నాము - "తత్తేజ ఐక్షత" (ఆ తేజస్సు సంకల్పించినది), "తత్ అపో అసృజత"(అది అప్‌లను సృష్టించినది), "తా ఆప ఐక్షత" (ఆ అప్పులు సంకల్పించినవి.) "తా అన్నమసృజన్త" (అవి పృథివిని సృష్టించినవి)అనువాక్యములలో అచేతనములైన తేజస్, అప్‌లచేత సంకల్పింప సాధ్యము గానందున, తేజస్సు మొదలైనవాటిని శరీరముగా గల- తేజఃప్రభృతిశరీరకుడైన పరబ్రహ్మమే తేజశ్శబ్దముచేతను అప్‌శబ్దముచేతను చెప్పబడుచున్నదని నిర్ణయము చేసినట్లు ఇచ్చట జీవశరీరకపరమాత్మయే చెప్పబడుచున్నాడు. కనుక జీవసమష్టిభూత హిరణ్యగర్భశరీరకుడైన పరమాత్మయొక్క కర్మయే నామరూపవ్యాకరణము. దీనిచే ప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి అనుదానికి కష్టపడి పరంపరగా అన్వయమును చెప్పి అర్థమును తీసుకొనరాకుండ నేరుగనే ముఖ్యార్థము చెప్పబడినది. అనుప్రవేశమును, నామరూపవ్యాకరణమును సమానకర్తృకము (రెండింటినీ ఒకరే చేయుచున్నాడనుట) ఉపపన్న మగుచున్నది. హిరణ్యగర్భుడు సమస్తదేహములయందును ప్రవేశించుట లేదే! కనుక జీవశరీరకేన ఆత్మనా మయా అనుప్రవిశ్య అని పరమాత్మయొక్క సంకల్పమున్నచో అతడు అంతటను వ్యాపించియుండువాడుగనుక, అతనికి సమస్త శరీరములయందును అనుప్రవేశము ఉపపన్నమే. అందుచే చతుర్ముఖశరీరకపరమాత్మయొక్క కర్మ దేవాదివిచిత్రసృష్టి అని చతుర్ముఖుడు చేయు సృష్టిప్రకరణములో నామరూపవ్యాకరణము ఉపపన్నమగుచున్నది. కనుక, సేయం దేవతా ఇత్యాది వాక్యమునకు ఇది మొత్తముమీద సంపూర్ణమైన అర్థము. ఈ తేజోబన్నాదిరూపములైన ముగ్గురు దేవతలు అనేన జీవేన - జీవసమష్టివిశిష్టేన (జీవసమష్టిపురుషుడు హిరణ్యగర్భుడు అతడితో చేరి) ఆత్మనా - నాచే అనుప్రవిశ్య- అనుప్రవేశము చేసి, నామరూపే (దేవత, మనుష్యుడు అను పేరులును వారివారికి గల రూపములు) వ్యాకరవాణి -

అథ స్యాత్– నామరూపవ్యాకరణస్య త్రివృత్కరణేన ఏకకర్తృకత్వాత్ పరమాత్మకర్తృకమితి న శక్యతే వక్తుమ్; త్రివృత్కరణస్యాపి జీవకర్తృకత్వసంభవాత్। అణ్డసృష్ట్యుత్తరకాలం హి చతుర్ముఖసృష్టజీవేషు త్రివృత్కరణప్రకార ఉప–దిశ్యతే– "యథా తు ఖలు సోమ్యేమాస్తిస్రో దేవతాః పురుషం ప్రాప్య త్రివృత్ త్రివృదేకైకా భవతి, తన్మే విజానీహీతి" (ఛాం.6–4–7), అన్నమశితం త్రేధా విధీయతే। తస్య యః స్థవిష్ఠో భాగః తత్ పురీషం భవతి, యో మధ్యమః తన్మాంసమ్, యోఽణిష్ఠః తన్మనః" (ఛాం.5.1) ఇత్యాదినా। తథా పూర్వస్మిన్నపి వాక్యే "యదగ్నేః రోహితం రూపం తేజస్తద్రూపమ్; యచ్ఛుక్లం తదపామ్; యత్కృష్ణమ్ తదన్నస్య" (ఛాం.6–4–7) ఇత్యాదినా చతుర్ముఖసృష్ట అగ్ని–ఆదిత్య–చన్ద్ర–విద్యుత్సు త్రివృత్కరణం ప్రదర్శ్యతే। నామరూపవ్యాకరణోత్తరకాలం చ త్రివృత్కరణం శ్రూయతే, "సేయం దేవతేమాస్తిస్రో దేవతా

దేవాది విచిత్రసృష్టియు, వాటి నామధేయములను చేయుదును. దీనికై ఒకదానితోనొకటి చేరని తేజస్సు, అప్, అన్నములు(పృథివి) దేవాది విషమసృష్టిని చేయుటకు సమర్థములు కావుగనుక, అవి ఒక్కొక్కదానిని త్రివృత్కృతముగా చేయుచున్నాను అని సంకల్పించెను. కనుక పరమాత్మయొక్క కర్మయే నామరూపవ్యాకరణము.

త్రివృత్కరణముచేయువాడే నామరూపవ్యాకరణము చేయుచున్నాడు అని అంగీకరించినను పరమాత్మయే నామరూపవ్యాకరణము చేయునని చెప్పుట కుదరదు. త్రివృత్కరణమును జీవుడును చెయ్యవచ్చును. ఎందుకనగా అండసృష్టికి తరువాతచతుర్ముఖసృష్టిజీవులయందు త్రివృత్కరణప్రకారము చెప్పబడుచున్నది. "యథా ఖలు సోమ్య ఇమాః తిస్రో దేవతాః పురుషం ప్రాప్య త్రివృత్ త్రివృత్ ఏకైకాభవతి తన్మే విజానీహి" (ఛాం. 6–4–7) (తిస్రో దేవతాః – తేజస్, అప్, అన్నములు పురుషునిచే తినబడునవి. పురుషుని పొంది ఎట్లు మూడువిధములుగా పరిణమించుచున్నవో ఆ పరిణామ ప్రకారమును నానుండి తెలుసుకొనుము) అని చెప్పి "అన్నం అశితమ్ త్రేధావిధీయతే తస్య యః స్థవిష్ఠః భాగః తత్పురీషం భవతి, యో మధ్యమః తత్ మాంసం యో అణిష్ఠః తత్ మనః" (పురుషునిచే భుజింపబడిన జాఠరాగ్నిచే పచనం చేయబడిన అన్నము స్థూలము, మధ్యమము, సూక్ష్మము అని మూడు విధములుగా విడదీయబడును. వాటిలో స్థూలమైన అంశము– అధికమైన అంశము, పురీషముగా(మలముగా)అగుచున్నది. మధ్యమ అంశము మాంస మగుచున్నది. సూక్ష్మమైనఅంశము మనస్సునకు ఆప్యాయకముగా వర్ధకముగా అగుచున్నది.) ఇటువంటి వాక్యములచే పృథ్వి, అప్ తేజస్ వీటిత్రివృత్కరణము చెప్పబడుచున్నది. ఈ విధముగా వీటికి పూర్వమున్న వాక్యమందు "యదగ్నే రోహితం రూపం తేజస్ తద్రూపమ్, యత్ శుక్లం తదపాం, యత్ కృష్ణం తదన్నస్య" (అగ్నిలో ఎర్రగా తెలియుచున్న భాగము త్రివృత్కరణము చేయబడని తేజస్సుయొక్క రూపము– అంశము. తెల్లగా తెలియు అంశము త్రివృత్కరణము చేయబడని జలముల రూపము –అంశము. నల్లగా కనబడు(తెలియు)నది త్రివృత్కరణము చేయబడని అన్నముయొక్క (పృథ్వియొక్క) రూపము – అంశము. ఇట్టి శ్రుతులచే చతుర్ముఖునిచే సృష్టింపబడిన అగ్ని, ఆదిత్య చంద్రవిద్యుత్తుల(మెరుపు) త్రివృత్కరణము చూపబడుచున్నది. అనగా, నామరూపవ్యాకరణము చేసినతరువాతనే త్రివృత్కరణము చెప్పబడియున్నది. అనగా, "సేయం దేవతా ఇమాః తిస్రోదేవతా అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్, తాసాం త్రివృతం త్రివృతం ఏకైకాం అకరోత్" (ఛాం. 6–3–33,34) అని శ్రుతి చెప్పియుండుట చూడవచ్చు. ఇట్లు అండసృష్టి తరువాతనే చతుర్ముఖసృష్టపురుషులలో త్రివృత్కరణోపదేశమున్నందునను, చతుర్ముఖునిచేత సృష్టింపబడిన అగ్ని, ఆదిత్యాదుల విషయమున త్రివృత్కరణమును చూపినందునను నామరూపవ్యాకరణమునకు తరువాత త్రివృత్కరణము చెప్పబడి

అనేన జీవేన ఆత్మనాऽనుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్; తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరోత్" (ఛాం.6-3-33, 34) ఇతి ॥ తత్రాహ -

॥ సి.సూ. ॥ మాంసాది భౌమం యథాశబ్దమితరయోశ్చ ॥ 2-4-18 ॥

యదుక్తమ్ - అణ్డసృష్ట్యుత్తరకాలం చతుర్ముఖసృష్టదేవతాదివిషయోऽయమ్, "తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరోత్" ఇతి త్రివృత్కరణోపదేశ ఇతి - తన్నోపపద్యతే, "అన్నమశితం త్రేధా విధీయతే"(ఛాం.6-5-1) ఇత్యత్ర మాంసమనసోః పురీషాదణుత్వేన అణీయస్త్వేన చ వ్యపదిష్టయోః కారణానువిధాయిత్వేన ఆప్యతైజసత్వ ప్రసఙ్గాత్, "ఆపః పీతాః"(ఛాం.6-5-2) ఇత్యత్రాపి మూత్రప్రాణయోః స్థవిష్ఠాణీయసో పార్థివత్వతైజసత్వప్రసఙ్గాచ్చ। న చైవ మిష్యతే; మాంసాది హి భౌమమిష్యతే - పురీషవత్ మాంసమనసీ అపి భౌమే- పార్థివే ఇష్యేతే, "అన్నమశితం త్రేధా"(ఛాం.6-5-2)ఇతి ప్రక్రమాత్ యథాశబ్దమితరయోశ్చ - ఇతరయోరపి "ఆపః పీతాః", "తేజోऽశితమ్" ఇతి పర్యాయయోః యథాశబ్దం వికారా ఇష్యన్తే। "ఆపః పీతాస్త్రేధా విధీయన్తే" ఇతి అపామేవ త్రేధాపరిణామః శబ్దాత్

నందునను, ఈ మూడుకారణములచే అండసృష్టికొరకుపూర్వమే త్రివృత్కరణముచేసినట్లు చెప్పకూడదు. కనుక, త్రివృత్కరణమును చతుర్ముఖుడే చేయుచున్నాడు. త్రివృత్కరణమును చేసిన చతుర్ముఖుడే నామరూపవ్యాకరణమును కూడ చేయుచున్నాడనియే చెప్పవలెనని పూర్వపక్షిచెప్పగా, తరువాతిసూత్రములో దానికి సమాధానము ప్రసాదించుచున్నారు-

॥సి.సూ.॥ మాంసాది భౌమం యథాశబ్దమితరయోశ్చ ॥ 2-4-18 ॥

సూత్రార్థము:- ***యథాశబ్దం-*** అన్నమశితం అను వేదవాక్యానుసారముగా, ***మాంసాది=*** మాంసము, మనస్సు అను రెండును ***భౌమం=*** భూమియొక్క వికారమే. ***ఇతరయోః చ=*** "ఆపః పీతాః', "తేజోऽశితమ్" అను వేదవాక్యములలో కూడ ఇదే విధముగా (అర్థమును చెప్పవలెను)

"తాసాం త్రివృతం త్రివృతం ఏకైకాం అకరోత్" తేజస్, జలము, పృథివి అను ఈ మూడు భూతములలో ఒక్కొక్కదానిని త్రివృత్కృతముగా చేసెను అను త్రివృత్కృతోపదేశము అండసృష్టి తరువాత చతుర్ముఖునిచే సృష్టింపబడిన దేవాదులను సృష్టించునపుడు చేయబడినదని నీచే చెప్పబడుట ఉపపన్నము కాదు.

"అన్నం అశితం త్రేధావిధీయతే" అనునపుడు మాంసము, మనస్సును పురీషముకంటె అణువుగను, అణీయస్సుగను ఉన్నవని చెప్పబడినవాటికి కారణానుయాయిత్వము - అనగా కారణమును అనుసరించి యుండ వలెను గనుక, అణువుగను, అణీయస్సుగను ఉండుట జలములదిగను, తేజస్సునదిగను చెప్పవలసి వచ్చును. అనగా, అత్రివృత్కరణములైన - అనగా త్రివృత్కరణము చేయబడని పృథివి, అప్, తేజస్సులకంటె స్థూలత్వ, అణుత్వ అణీయస్త్వాంశము ఉండుటచే త్రివృత్కృతములలో ఆయా భూతాంశములకు స్వకారణానుగుణముగా స్థూలత్వ, అణుత్వ, అణీయస్త్వాంశము వచ్చును. కనుక, అన్నమశితం ఇత్యాది వాక్యమందు త్రివృత్కరణము చెప్పబడుచున్నది అన్నచో స్థవిష్ఠం- పురీషము పార్థివము అనియు, అణువైన మాంసము ఆప్యయము అనియు అణీయస్సైన మనస్సును తైజసము అనియు చెప్పినట్లు అగుచున్నది. ఇట్లు చెప్పుట సరికాదు. మాంసము, మనస్సు పృథ్విలో చేరినవే. ఎందుచేత ఇట్లు చెప్పబడుచున్నదనగా, "అన్నమశితం" అని ఆరంభించి "త్రేధావిధీయతే" అని చెప్పబడియుండుటచే చెప్పుచున్నాము. ఈవిధముగా చెప్పనిచో, "ఆపః పీతాః" అన్నపుడును మూత్రము స్థవిష్ఠముగా చెప్పబడియున్నది. స్థవిష్ఠమైన అనగా

ప్రతీయతే; తథా "తేజోఽశితం త్రేధా విధీయతే" ఇత్యపి తేజస ఏవ త్రేధా పరిణామః శబ్దాత్ ప్రతీయతే; అతః పురీషమాంసమనాంసి పృథివీవికారాః, మూత్రలోహితప్రాణాః అబ్వికారాః, అస్థిమజ్జావాచః తేజోవికారా ఇతి ప్రతిపత్తవ్యమ్; "అన్నమయం హి సోమ్య మనః, ఆపోమయః ప్రాణః తేజోమయీ వాక్" ఇతి వాక్యశేషావిరోధాచ్చ। అతః "తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరోత్" ఇత్యుక్తస్త్రివృత్కరణప్రకారః, "అన్నమశితమ్" ఇత్యాదినా న ప్రదర్శ్యతే। తథా సతి మనః ప్రాణవాచాం త్రయాణామపి అణీయస్త్వేన తైజసత్వాత్, "అన్నమయం హి సోమ్య మనః" ఇత్యాదిర్విరుధ్యేత। ప్రాగేవ త్రివృత్కృతానాం పృథివ్యాదీనాం పురుషం ప్రాప్తానాం, "అన్నమశితం" ఇత్యాదినా ఏకైకస్య త్రేధా పరిణామ ఉచ్యతే. అణ్డసృష్టేః ప్రాగేవ చ తేజోబన్నానాం త్రివృత్కరణేన భవితవ్యమ్, అత్రివృత్కృతానాం తేషాం కార్యారమ్భ అసామర్థ్యాత్। అన్యోన్యసంయుక్తానామేవ హి కార్యారమ్భసామర్థ్యమ్; తదేవ చ త్రివృత్కరణమ్। తథా చ స్మర్యతే "నానావీర్యాః పృథగ్భూతాస్తతస్తే సంహతిం వినా । నాశక్నువన్ ప్రజాః స్రష్టుం అసమాగమ్య కృత్స్నశః ॥

అధికమైన భాగము పృథ్వియొక్క భాగమనిచెప్పుటచే మూత్రముకూడ పృథ్వీభాగమని చెప్పవలసి వచ్చును. సూక్ష్మమైన భాగము తేజస్సునకు చెందినదని చెప్పుటచే ప్రాణము తేజస్సుయొక్క భాగమని చెప్పవలసి వచ్చును. ఇట్లు చెప్పబడలేదు. "మాంసాదిర్హి భౌమ ఇష్యతే" – పురీషమాంసమనస్సులు భౌమములే అనగా భూమికి సంబంధించినవే. ఈ మూడును పృథ్వీభాగములుగనే చెప్పబడియున్నవిగదా! "అన్నమశితం త్రేధా" అని ఆరంభములో చెప్పుట గమనించుము. యథాశబ్దమ్ ఇతరయోశ్చ – "ఆపః పీతాః తేజో అశితమ్" అనునప్పుడుకూడ యథాశబ్దమ్ – అచ్చట చెప్పబడియున్నట్లే వికారములను చెప్పవలెను. అనగా, "ఆపః పీతాః త్రేధా విధీయన్తే" అని చేతనునిచే పానము చేయబడిన జలములు మూత్రముగను, రక్తముగను, ప్రాణమునకు పుష్టికరమైన భూతాంశముగను అగుచున్నది. ఈ మూడును జలముయొక్క కార్యములు. "తేజో అశితం త్రేధా విధీయతే" అని చేతనునిచే భుజింపబడిన నెయ్యిమొదలగు పదార్థములు అస్థి(ఎముకలు), మజ్జ, ఇంద్రియమునకు పుష్టికరమైన భూతాంశముగను అగుచున్నది. ఈ మూడును తేజస్సుయొక్క కార్యములు అని శ్రుతి చెప్పుచున్నది. కనుక, పురీషము, మాంసము, మనస్సు ఈ మూడును పృథ్వీవికారములు. మూత్రము, రక్తము, ప్రాణము అప్‌వికారములు అనగా జలములవికారములు. అస్థి, మజ్జ, వాక్కు తేజస్సుయొక్క వికారములు అని తెలుసుకొనవలెను. ఈవిధముగా చెప్పుటచే "అన్నమయం హి సోమ్య మనః, ఆపోమయః ప్రాణాః తేజోమయీవాక్" అని వాక్యశేషములో చెప్పబడుటతో విరోధములేకుండ నున్నది. అందుచే, "తాసాం త్రివృతం త్రివృతం ఏకైకాం అకరోత్" అని చెప్పబడిన త్రివృత్కరణప్రకారము అన్నమశితం ఇత్యాది వాక్యములచే చెప్పబడలేదు. అన్నమశితం అనుటచే త్రివృత్కరణము చెప్పబడినది అన్నచో మనసు, ప్రాణము, వాక్కు అను మూడును అణీయస్సులగుటచే అణీయస్సైనది తైజసత్వముచే – అనగా తేజస్సునకు సంబంధించినవగుటచే "అన్నమయం హి సోమ్య మనః" ఇత్యాదివాక్యములు విరోధించును. కనుక, పూర్వమే త్రివృత్కరణము చేయబడిన పృథివ్యాదులు (అన్నాదులు) పురుషుని పొంది మూడు విధములుగా పరిణమించుచున్నవని అన్నమశితం ఇత్యాదివాక్యములచే చెప్పబడుచున్నవి. అండసృష్టికి పూర్వమే తేజస్సు, అప్, అన్నములకు (పృథివికి) త్రివృత్కరణము చేయబడినది. త్రివృత్కరణము చేయకున్నచో అవి అండమును సృష్టించసమర్థములే కావు. పృథివి, అప్, తేజస్సులు ఒకదానితో నొకటి చేరిననే కార్యమును చేయు సామర్థ్యముగలవగుచున్నవి. అన్యోన్యసంయుక్తమే – ఈ మూడును ఒకదానితో మరియొకటి చేరియుండుటయే

సమేత్యాన్యోన్యసంయోగం పరస్పరసమాశ్రయాః। మహదాద్యా విశేషాన్తా హి అణ్డముత్పాదయన్తి తే॥"(వి.పు.1-2-52, 53) ఇతి। అత ఏవ చ "అనేన జీవేన ఆత్మనాऽనుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్; తాసాం త్రివృతం త్రివృతమేకైకాం అకరోత్" ఇతి పాఠక్రమః అర్థక్రమేణ బధ్యతే। అణ్డాన్తర్వర్తిషు అగ్న్యాదిత్యాదిషు త్రివృత్కరణప్రదర్శనం శ్వేతకేతోః శుశ్రూషోః అణ్డాన్తర్వర్తిత్వేన; తస్య బహిష్ఠవస్తుషు త్రివృత్కరణప్రదర్శనాయోగాత్ త్రివృత్కృతానాం కార్యేషు అగ్న్యాదిత్యాదిషు క్రియతే॥ 18॥

త్రివృత్కరణము. దీనిని వివరించి చెప్పుచున్నారు. "నానావీర్యాః పృథగ్భూతాః తతస్తే సంహితం వినా। నాశక్నువన్ ప్రజాః స్రష్టుం అసమాగమ్యకృత్స్నశః॥"(వి.పు. 1-2-53) "సమేత్య అన్యోన్యసంయోగం పరస్పరసమాశ్రయాః। మహదాద్యా విశేషాన్తా హి అణ్డం ఉత్పాదయన్తి తే॥" (1-2-54)-

(అధికకఠినముగను, అధికద్రవముగను- నీరుగను ఉన్న వేరువేరుగా ఉన్న పృథివీ,అప్(జలము) మొదలైనవి ఒకదానితో నొకటి చేరకుండ బ్రహ్మాండమును, ప్రజను సృష్టించుట సాధ్యముకాదు. కనుక, సమేత్య - ఒకదానినొకటి ఆశ్రయించి- ఒకదానితోనొకటి కలసియే -మహదాది పృథివీపర్యంతమైనవి చేరియే- అండమును సృష్టించుచున్నవి) అని విష్ణుపురాణమున త్రివృత్కరణము చేయకుండ అండమును సృష్టించుట సాధ్యముకాదుగనుక అండమును సృష్టించుటకు పూర్వము త్రివృత్కరణము చేసినట్లు చెప్పియుండుటను గమనించవచ్చును. కనుక, "అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్" అని చెప్పిన తరువాత "తాసాం త్రివృతం త్రివృతం ఏకైకాం అకరోత్" అని త్రివృత్కరణము చెప్పియుండుట అర్థక్రమముననుసరించి - అనగా త్రివృత్కరణాధీనముగా నామరూపవ్యాకరణముండుటచే పాఠక్రమమును మార్చి, అనగా, ముందువెనుకలలో చెప్పబడియుండుటను మార్చి, తేజస్, అప్, అన్నాదులను ఏకైకాం - ఒక్కొక్కదానిని త్రివృతం, త్రివృతం (మూడుమూడుగా చేర్చి,) నామరూపవ్యాకరణమును చేసిరి అని చెప్పవలెను. పాఠక్రమముకంటె అర్థక్రమము బలీయసమైనందున పాఠక్రమమును అర్థక్రమము బాధించుచున్నది.

పూర్వమీమాంసలో "అగ్నిహోత్రమ్ జుహోతి, యవాగూమ్ పచతి" అన్నపుడు యవాగును వండిన తరువాత దానితోనే అగ్నిహోత్రములో హోమమును చేయవలెనుగనుక, అచ్చట పాఠక్రమమును అనుసరించుట కుదరదు కనుక, పాఠక్రమమును బాధించి అర్థక్రమమును అనుసరించి మొదట యవాగును పచనము చేసినట్లు ఇచ్చట పాఠక్రమమును వదలి అర్థక్రమమును అనుసరించుచున్నాము. ఇంకను పలు ఉదాహరణములు శ్రుతప్రకాశికలో చెప్పియుండుట గమనీయము.

అందుచేత నామరూపవ్యాకరణమునకు పూర్వమే త్రివృత్కరణము చేయబడినది. అనగా త్రివృత్కరణము అండమును సృష్టించుటకు పూర్వమే చేయబడినది. అది అండాన్తర్వర్తియైన చతుర్ముఖునిచే చేయబడుట కుదరదుగనుక శ్రీమన్నారాయణుడే త్రివృత్కరణమును చేసియున్నాడు. ఆయనే నామరూపవ్యాకరణమును చేయుచున్నాడు అనునది సర్వము ఉపపన్నము.

ఇట్లైనచో శ్వేతకేతువునకు అండాన్తర్వర్తియైన అగ్ని ఆదిత్యాదులలో నున్న త్రివృత్కరణమును ఉదాహరణముగా చూపుట కుదరదు అని ఆక్షేపించుట యుక్తము కాదు. అండములో నుండు శ్వేతకేతువునకు అండములోనున్న వాటినే ప్రత్యక్షముగా చూపి వానిని తృప్తిపరచవచ్చును. అండమునకు బైటదానిని అతడికి చూపుట సాధ్యము కాదు. కనుక,

స్యాదేతత్ – "అన్నమశితమ్", "ఆపః పీతాః", "తేజోऽశితమ్" ఇతి త్రివృత్కృతానాం అన్నాదీనాం ఏకైకస్య తేజోబన్నాత్మకత్వేన త్రిరూపస్య కథమ్? అన్నమ్ ఆపః తేజః ఇత్యేకైకరూపేణ వ్యపదేశ ఉపపద్యత ఇతి తత్రాహ –

॥ సి.సూ.॥ వైశేష్యాత్తు తద్వాదస్తద్వాదః ॥ 2-4-19 ॥

వైశేష్యం– విశేషభావః । త్రివృత్కరణేన త్రిరూపేపి ఏకైకస్మిన్ అన్నాద్యాధిక్యాత్ తత్రతత్ర అన్నాదివాదః । ద్విరుక్తిరధ్యాయపరిసమాప్తిం ద్యోతయతి ॥ 19 ॥

॥ ఇతి సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణమ్ ॥ 8 ॥

ఇతి శ్రీ భగవద్రామానుజవిరచితే

శారీరకమీమాంసాభాష్యే

త్రివృత్కృతమైన కార్యములలో అగ్ని ఆదిత్యాదులలో దానిని చూచుచున్నాము. అందుచే వాటిని ఉదాహరణములుగా చూపిరి.

ఇక మీరు చెప్పిన ప్రకారము బ్రహ్మాండములోనున్న ఒక్కొక్క భూతమున్ను ఒకదానితో మరియొకటి కలసియుండునన్నచో అన్నింటిని అన్ని పేరులతోను చెప్పగలిగియుండవలసివచ్చును. త్రివృత్కరణము పృథ్వి, అప్. తేజస్ అన్న వేటితో చెప్పబడుచున్నది? అనగా, మూడును చేరియున్నదానిని వేరువేరుగా పేరుపెట్టి ఎట్లు చెప్పుట? అను శంకరాగా దానికి సమాధానమును చెప్పుచున్నారు –

॥ సి.సూ॥ వైశేష్యాత్తు తద్వాదః తద్వాదః ॥ 2-4-19 ॥

సూత్రార్థము:– ***వైశేష్యాత్ తు***– (ప్రతి భూతముయొక్క భాగము) వ్యాపించి యున్నందున, ***తద్వాదః***– ఒక్కొక్కటియు ఒక్కొక్క భూతముగా చెప్పబడుచున్నది.

వైశేష్యమ్– విశేషభావము త్రివృత్కరణముచే ఒక్కొక్కదానిలో మూడును కలిసియుండుటచేతను ఒక్కొక్కదాని ఆధిక్యముచే పృథివి, అప్. తేజస్ అని వేరువేరుగా చెప్పబడుచున్నవి. తద్వాదః తద్వాదః అని ద్విరుక్తి ప్రయోగము అధ్యాయము పూర్తి అయినదని చూపుచున్నది.

॥ సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణము సమాప్తము ॥

శ్రీభాష్యసుఖబోధినీవ్యాఖ్యానములో

రెండవ అధ్యాయము

సమాప్తము.

అత్ర కశ్చిద్విశేషశ్చేత్ కృష్ణమార్యముఖోద్గతః।
దోషశ్చేన్మామకీనోయం క్షమ్యతాం హృదయాలుభిః॥

ఇతి విజ్ఞాపయత్యేషః శ్రీభాష్యాఖ్యాన్వయః శ్రీవాసపదాశ్రయో శ్రీనివాసదాసః॥

శ్రీమాన్ నడాదూర్ పురిశై కృష్ణమాచార్యస్వామిచే ప్రసాదింపబడిన

ద్వితీయస్యాధ్యాయస్య చతుర్థః పాదః

ఇతి ద్వితీయోఽధ్యాయః

॥శ్రీరస్తు॥

ఈ శ్రీభాష్యసుఖబోధిని ద్వితీయాధ్యాయవ్యాఖ్యానము

భగవద్భాగవతాచార్యదాసుడైన

శ్రీభాష్యంశ్రీనివాసరామానుజ

దాసునిచే స్వాచార్యులైన

మహామహోపాధ్యాయ

ఉ.వే.శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి

శ్రీపాదకమలములయందు సమర్పింపబడుచున్నది.

॥శుభమస్తు॥